త్రిరత్నోపాసకి విద్యా పీఠము
Trirathnopasaki Vidya Peetam

కంచి కామకోటి పీఠము

(వ్యక్తిత్వ వికాస గ్రంథము)



పూర్తిలవట్టి త్రీరాములు రెడ్డి

₹ 1.-

CT

సాహిత్య ప్రచారిణి 33. A GSMBOLA3U.

శ్రీ భారతీ విద్యాపీఠము
శ్రీ రామచంద్రాపురము, Y.S.R. జిల్లా.

కంబరామాయణము.

(ఆంధ్రానువాదము.)

ద్వితీయ సంపుటము

(సుందర, యుద్ధకాండములు)

గ్రంథకర్త:
పూతలపట్టు శ్రీరాములరెడ్డి

చిత్తూరు

శ్రీ విక్టోరియా జూబిలి ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1953

మూల్యము 12-8-0.

B

C



కవిచక్రవర్తి కంబకవి

శ్రీరామ.

విజ్ఞప్తి.

ప్రథమ సంపుటము ముద్రణ మంత శ్రమ యొసఁగలేదు. కాలము సుభిక్షమై జనుల హృదయములు విశాలములైయుండెను. మిత్రుల సాయమున నది సులభముగ నెఱవేఱెను. తరువాతి కాలము తాఱుమాఱైనది. వానలులేవు. బావులును శ్రవ్వు కొలఁదిని చిత్రముగా మఱిమఱి నీరడుగంటుచుండెను. చిత్తూరుజిల్లా ప్రజలు పొంద రాని హృదయ విదారక దశను పొందిరి. తినఁగూడు శ్రాగనీరు కఱవయ్యె. పల్లె టూళ్లలో ముప్పాతిక ముప్వీసము జనము గరిజకేంద్రములవలన ప్రాణములు నిలుపుకొనఁగలిగెను. ఇట్టి స్థితిలో ద్వితీయ సంపుటము ముద్రణము తలపెట్టుటయు నపచారమగునని యూరకుండితి. ఇట్లుండ, ఎన్నఁడో కోరియుండిన కాగితములు కల కత్తానుండి వచ్చి దిగినవి. పైస చేతలేని యేను వేయిమ్మునూఱ్ఱాట యేఁబదిరూపిక లెటనుండితెత్తు? వలదని వదలుట యెట్లు? అని డోలాందోళిత మనస్కుఁడనై యుండ నా ప్రాతశిష్యుఁడును గురుభక్తి యుక్తుఁడును ఆప్తుడునై యున్న శ్రీ L. G. వెంకటమునినాయఁడు తన కెన్ని యో చిక్కులుండినను ధైర్యవాక్కులాడి ధనసాహాయ్యముచేసి కాగితములను దించుకొనెను.

అట్టియెడ నెల్లూరఁ బ్రతి వత్సరము జరపు తిక్కన వర్ధంతికి శ్రీ శ్రీ తిక్క వరపు రామిరెడ్డిగారు నన్ను (7—3—53) పిలిపించి నూటపదునాఱు లొసఁగి సమ్మా నించిరి. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మఱునాఁడు కంబరామాయణము నందలి కొన్ని ఘట్టములు చదువఁగోరిరి. విన్నవారందఱు సంతసించి రెండవభాగముకూడ త్వరలో అచ్చగుట మేలని యభిప్రాయము లొసంగిరి. అచ్చటి న్యాయవాదులును సరసులు నగు శ్రీ ఎం. సుబ్బరావుగారు (బి. ఏ., బి. ఎల్., అడ్వొకేటు) ఇట్టి సద్గ్రంథముల కెన్నింటికో సాయపడిన శ్రీ తి. రామిరెడ్డిగారే దీనికిని పూనుకొనఁ గలరని యాశించుచుంటిమనిరి. దానికి శ్రీ రెడ్డిగారొక చిఱునవ్వు కటాక్షించిరి. అది అంగీకార సూచకమో మఱియేమో అప్పటి నామంద బుద్ధికందలేదు.

ఇయ్యది జరగిన మఱి పదిదినములలో మదరాసున, కాకైకుడినాసులు కంబ కవిభక్తులు నగు శ్రీ. సా. గణేశఁగారు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని సంధించిన తఱిఁ దామ్రేఁటఁ నడపుచున్న కంబ తిరునాళ్లకు ఆహ్వానింపఁగా 'నన్ను పిలుచు

కంటె కంబరామాయణము నాంధ్రీకరించియున్న మా శ్రీరాములురెడ్డిగారిని పిలుచుట అన్నివిధముల ప్రయోజనకరము కదా?' యనుడు నాతఁడపరిమిత మోదమంది నాఁడే పెద్దయుత్తరమొండు వ్రాయుచు తంతులపై నన్నువారి తిరునాళ్లకు పిలిపించి యతిథి సత్కారములతోడ నామహాసభలో (28—3—53) 'మహాదాతలు' 'కుబేరులు' అని విఖ్యాతి గడించిన శ్రీ డాక్టరు అళగప్పచెట్టిగారి హస్తముల మీఁదుగా నాకొక్క కనకాంబర మొనఁగి సత్కరించెఁ. ఆసభకు దక్షిణదేశమందంతట నుండియు మహానాయకులు పండితులు కవులు నాలుగైదు వందలకుపైఁగా వచ్చియుండిరి. ఆ యందఱితో నాకు పరిచయ భాగ్యము లభించినది. వేలకొలఁది నిండిన ఆ సభ జరగిన నాలుగు దినములు నన్ను స్వర్గ సభావాసు ననిపించినవి.

ఇంతటి నన్మానమునకు కారకులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారే కద! యని వారికొక కృతజ్ఞతా లేఖ వ్రాయుచు కంబరామాయణము ద్వితీయ సంపుట ముద్రణ మొండు రెండు వారములలో నారంభింప యత్నించుచున్నాఁడనని సూచించితి. ఆయుత్తరమును వారి మామగారగు శ్రీ తి. రామిరెడ్డిగారు తిలకించి రెండువేల రూపికలు (Draft) పంపుచు 'దీని నుంచుకొని ముద్రణ మారంభింపుఁడు. కొఱవడినది మరల నంపెద' మని వ్రాసిన లేకను గాంచి యాశ్చర్యచకితుఁడనై 'లోకము కోరకున్నను ఉపకరించుచుండుట ఘనుల లక్షణము కదా!' యని నన్ను నేన సమాధాన పఱచుకొని యీ ముద్రణము వ్యయశ్రమము నుంతేని లేక నెఱవేర్పఁగలిగితి. కాకైకుఁడి సన్మాన వృత్తాంతము అన్ని ఆంగ్ల పత్రికలును ఛాయాచిత్రములతోడ అన్ని అఱవ పత్రికలును వెల్లడించినవి. అది కాంచి 'తిరువాన్మూరు రెడ్డియార్ ఐక్య సంఘమువారు నా పరిశ్రమము శ్లాఘించుచు నూటయొక్క రూపికలు కానుకగా నంపిరి. అంతకు మున్నగనే చెన్నరాష్ట్ర ప్రధానామాత్యులుగా నుండిన మాననీయులు శ్రీ ఓమందూరు పెద రామస్వామి రెడ్డిగారొక నూట పదునాఱు రూపాయ లంపిరి. ప్రథమ సంపుట ముద్రణానంతరము నూట పదునాఱులు పంపిన రాజపోషకులు

శ్రీమతి ఇనుగుర్తి జానకమ్మగారు, పరమేశ్వర మంగళము.
శ్రీ T. N. విశ్వనాథరెడ్డిగారు, (M. P.) మదనపల్లె.

వేఁబది రూపికలంపిన పోషకులు

శ్రీ L. G. వెంకటమునినాయఁడుగారు, చిత్తూరు.
,, G. బాలగురప్పనాయఁడుగారు, చిత్తూరు.
,, D. రామలింగారెడ్డిగారు, విజయకుమార ఆయిల్ మిల్స్, తిరుత్తని.



విద్యత్పోషకులు

శ్రీ శ్రీ తిక్కవరపు రామి రెడ్డి గారు

నెల్లూరు.

ఇరువది యైదు రూపికలంపిన ప్రోత్సాహకులు.

శ్రీ క. సుబ్రహ్మణ్యపిళ్లగారు, పట్రపల్లి.
,, క. నాగరత్నపిళ్లగారు, పట్రపల్లి.
,, క. నాగరత్నపిళ్లగారు, పుత్తూరు.
,, పెద్దబ్బనాయఁడుగారు, మోదుగలపల్లి.
,, S. నరసింహారెడ్డిగారు, నంతపల్లి.
,, మణియం శ్రీరాములురెడ్డిగారు, పుణ్యసముద్రం.
,, క. సుబ్రహ్మణ్యపిళ్లగారు, పుణ్యసముద్రం.
,, వెంకటసామిరెడ్డిగారు, ద్వారకాపురం.
,, దొరసామిరెడ్డిగారు, ద్వారకాపురం.
,, అగరం రఘునాథరెడ్డిగారు, అగరంపల్లి.
,, ఎ. కృష్ణమనాయఁడుగారు, అగరంపల్లి.
,, గాం. గోవిందశెట్టిగారు, కాణిపాకు.
,, క. సుబ్రహ్మణ్యపిళ్లగారు, కాణిపాకు.
,, జి. శ్రీనివాసులునాయఁడుగారు, కాకర్లవారిపల్లి.
,, జి. నల్లచెంగమనాయఁడుగారు, కాకర్లవారిపల్లి.
శ్రీ గ. చిన్నయ్యనాయఁడుగారు, తిమ్మోజిపల్లి, (కాణిపాకు).
,, మణియం. నారాయణసామిరెడ్డిగారు, చినకాంపల్లి.
,, కరింరెడ్డిగారు, చినకాంపల్లి.
,, రా. చంద్రయ్యనాయఁడుగారు, మూరేడుపల్లి.
,, మొ. చిన్నచిన్నమరెడ్డిగారు, పుత్తూరు.
,, మణియం. మొ. జయరామరెడ్డిగారు, పుత్తూరు.
,, నడిపి. కృష్ణారెడ్డిగారు, పుత్తూరు.
,, కరణం. గంగాధరపిళ్లగారు, రేగల్లు.
,, చ. చెంగమనాయఁడుగారు, గారంపల్లి.

ఏఁబది రూపికలంపిన పోషకులు

శ్రీ ఎట్టేపల్లి. దొరసామిరెడ్డిగారు, చినకాంపల్లి.
,, P. మునిరెడ్డిగారు, పులికల్లు.
,, K. షణ్ముగంగారు, బెంగళూరు.

శ్రీ C. రాజగోపాలపిళ్లగారు, మైసూరు.

,, దేవరాజులురెడ్డిగారు, వెణ్ణంపల్లి మిట్టూరు.

,, D. కృష్ణమూర్తిరావుగారు, బి. ఏ. బి. ఎల్. అడ్వొకేటు, చిత్తూరు.

ఇరువదియైదు రూపికలంపిన ప్రోత్సాహకులు.

శ్రీ టి. నరసింహారెడ్డి, మట్టిపాడు, వాయల్‌పాడు తాలూకా

,, టి. సి. మల్‌రెడ్డి, మట్టిపాడు, ,,

శ్రీ శేషయ్యనాయుడుగారు, మండీ, చిత్తూరు.

,, P. తులసిరెడ్డిగారు, వెణ్ణంపల్లి మిట్టూరు.

,, మణియం తిరుమలప్పనాయుడుగారు, వడ్రాంపల్లి.

,, R. శంకరరావుగారు, బి ఏ. బి. ఎల్. అడ్వొకేటు, చిత్తూరు.

,, G. శ్రీరామరెడ్డిగారు, చింతపర్తి.

,, P. రామనాథరెడ్డిగారు, సింహరాజపురము, రామకృష్ణరాజుపేట.

శ్రీ అప్పిరెడ్డిగారు, నాగేంద్రపురము.

,, నటకల రామనాథంశెట్టిగారు, జవిళి వ్యాపారులు, చిత్తూరు.

,, T. K. T. వీరాచారిగారు, బి. ఏ. బి. ఎల్. అడ్వొకేటు, చిత్తూరు.

,, K. సదాశివశెట్టిగారు, జవిళి, చిత్తూరు.

,, బీరం రామారెడ్డిగారు, పర్లపాడు.

,, గోవిందరాజులునాయుడుగారు, సంతపేట, చిత్తూరు.

,, వాటంబాటి వెంకటరమణయ్యశెట్టిగారు, చిత్తూరు.

,, అ. చిన్నసామినాయుడుగారు, పరమేశ్వరమంగలము.

,, K. చిరంజీవులుగారు, కాగితములవ్యాపారి, 4. బందరువీధి, మదరాసు.

,, G. రఘునాథరెడ్డిగారు, గుండ్లపల్లి.

,, G. V. గోవిందసామినాయుడుగారు, Mg. Agent, S. V. Mills Ltd., ఉడుమలపేట, కోయంబుత్తూరుజిల్లా.

,, N. రామచంద్రశెట్టిగారు, జవిళివ్యాపారులు, చిత్తూరు

,, మిట్టా కృష్ణయ్యశెట్టిగారు, బి. ఎ, అండు బ్రదర్సు, చిత్తూరు.

వీరి యపారాదరమును శ్లాఘించుచు వీరి కితోధి కాయురారోగ్య భాగ్యాదికములొసంగుఁ గాత మని శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నాఁడను.

మదీయ హితైషులు ఆప్తబంధువులునగు శ్రీ డాక్టరు కట్టమంచి రామ లింగారెడ్డిగారు నన్నత్యంత ప్రేమతో మైసూరికిఁ బిలిపించికొని కంబరామాయణము నకు పీఠిక ప్రాసియిచ్చిరి. వారు రెండవ భాగ ముద్రణ ప్రతిని చూడకయే పరమ పద మలంకరించినందులకు మిక్కిలి చింత గలిగెను. కాలము నడ్డుకొన నెవరి వశము? వారి యాత్మ పరమ పదమున నున్నతశాంతి సౌఖ్యమునందుఁ గాతమనుట కంటె చేయఁగల దేమి కలదు?

మహాభారతమును భాసమహాకవి నాటకములను అధ్యాత్మ రామాయణమును కంబకవి చక్కగా ననుసరించెననుటకుఁ గొన్ని యుదాహరణములు కలవు.

భగదత్తుని ఏనుఁగునుచూచి యుద్ధకాండమున ఉన్మత్తుని ఏనుఁగును పిశాచుని గుట్టిమును కల్పించె ననఁదగియున్నది. భాసుని అభిషేకనాటకమున నొకచో వాలి నముద్రమును మథించెనని కలదు. కంబకవి వాలి పౌరుషము నభివర్ణించు పట్టు లందా విషయము నుటంకించి యున్నాఁడు.

పటలములకడ ప్రాయఁబడిన యంకె లా పటలము నందున్న అఱువ పద్యముల సంఖ్యలు.

ప్రథమ సంపుట మందొండు రెండు మార్పులు కావింపఁబడినవి. అవి, 310 పుట ౧౭౨ పద్యమున మొదటి రెండవ పాదములు.

అధికమై యుప్పొంగు ♦ నర్థపాథోరాశి
నీవియ్య తెప్పచే ♦ నీఁదినాఁడు

జ్ఞానార్ణవంబు ననంఖ్యాక సద్గ్రంథ
తతియను నొకచే ♦ దాఁటినాఁడు

అనియు, 333 పుట, ౬౩౧ పద్యము మొదటిపాదమును

నరవిన్నెమ్మది నూరకుండఁ జనదో ♦ సాధింపఁగా రానిదో

అనియు, నాల్గవపాదమును

కృశించి కందితిలలో నీర్ష్యాళువుల్ గెల్తురే?

అనియు మార్చుకొననగును.

ప్రథమ సంపుటమందే మఱికొన్ని అచ్చు తప్పులు, నాతప్పులును.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
(9)	(దక్షిణ) 7	రాలు	రాల్చి
(14)	,, 22	లక్షణమమ	లక్షణమును
(16)	,, 8	నంచెమూ	నంచెమో

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౦౩	౨	దరుణి	దరుణీ
౧౨౪	౫	దాల్చిన	దాల్చిన
౧౩౦	౧౧	సరో	సరో
౧౪౧	౫	శీర్ష	శీర్ష
౧౫౬	౧౯	పనితల	పనితల
౧౯౭	౨౦	నినిచెను	నిలిచెను
౨౦౭	౨౧	(౩౭)	(౭౭)
౨౨౫	౨	ముండింగె	ముడింగె
౨౩౨	౨౫	వాతఁడు	రాముఁడు
౨౪౬	౨౭	మేనిపయి	తత్తనువు
౨౫౫	౨౩	అడిక	అడిక
౨౬౪	౨	ప్రేతి	ప్రీతి
,,	౨౭	నఁగాసి	నరాజి
౨౪౧	౧౦	యుత్త	యుక్త
౨౪౪	౧	తనయుల	తనయల
౨౪౪	౯	నంచయ	సంచయ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౨౯౬	౧౨	బల్కుచుక్	బల్కుచు
౩౦౬	౧౯	ద్ర	ద
౩౨౪	౧	బాగుగా	బాగుగ
౩౫౧	౨౪	ననమూ	నమూ
౩౬౬	౭	దెలియం	దెలియఁ
౩౭౪	౩	లందుడి	లందుండి
౩౭౯	౨౨	మింగ్ర	గ్రమింగ
౩౪౦	౨౩	మరణింస	మరణింప
౩౯౪	౨	కందోయియఁక్	నేత్రద్వయిక్
౩౯౯	౧౩	దుఃఖ	దుఃఖం
౪౧౩	౨	పాయంగ	పాయఁగ
,,	౧౯	దలఁచి	దలంచి
౪౧౪	౨౬	నిర్ఘర	నిర్ఝర
౪౩౯	౨	ఁగారు	నోప్పె
,,	,,	మూఁగెక్	మూఁగక్
౪౬౯	౭	యున్న	యన్న
,,	౩౧	ముబోలుం	ముంబోలు
౪౭౬	౫	గూర్చుం	గూర్చుఁ
౪౭౪	౧౩	వెన్మ	వెన్న
౪౩౪	౬	వీరుఁడేనియొన	పాటివీరుఁడొన
౫౦౦	౩౦	నోమ్మ	నోమ్మ

ద్వితీయ సంపుట మందలివి.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౪౧	౨౪	నెమెయి	నేమెయి
౧౧౫	౨	వరు	సరు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౨౦౪	౧౬	మస	మన
౩౭౬	౩౦	విథు	విధు

ఇట్టివి మఱియు నుండవచ్చు. చదువరులు నన్ను తిట్టుచున్న దిద్ది కొందురుగాక.

పండిత శ్రేష్ఠుల యభిప్రాయములు తెప్పించి ముద్రించు కోరిక నాకు లేదు. అట్లయ్యు నొండు రెండు తప్పని సరిగ వేయవలసివచ్చె. నాకెల్ల విధముల నిట్లు తోడుపాటు చూపి గౌరవించి ప్రోత్సహించిన పూజ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనము లర్పించుచున్నాఁడ. వారికి జగద్రక్షకుఁడగు శ్రీరామ చంద్రమూర్తి ఇతోధిక చిరాయురున్నతు లొసఁగుఁగాత.

ఇట్లు

సుధీ విధేయుఁడు,

పూతలపట్టు శ్రీరాములు రెడ్డి.

Vida

~~viii~~ vi b



డాక్టరు కట్టమంచి రామలింగా రెడ్డి గారు.

శ్రీరామ.

పీఠిక.

జాతిచేత తెనుఁగువారును అఱవవారును ఒక్కరయని శాస్త్రజ్ఞుల సిద్ధాంతము. వీరిరువురకును ఎన్ని యో తరముల క్రిందట సామాన్యమైన తెగ ఒక్కటి యుండెడిది. ఆయాదిమకాలములో దానిపేరెద్దియో అది యెంత విస్తీర్ణముగ మన దేశమందు వ్యాపించియుండెనో నిర్ధారణముగ నిప్పు డెఱుంగఁజాలము. సింధునదీ తీరమున మూడునాలుగువేల యేండ్ల క్రిందట ప్రసిద్ధిగ నుండినట్లు మొహెంజో దారో ఇత్యాదిస్థలముల నిప్పుడు బహిరంగ పఱుపఁబడిన పురాతనవస్తు సామగ్రులు ఇత్యాది చిహ్నములచే ఇది దేశమంతట వ్యాపించియుండిన జాతియని యేర్పడియెడిని. దాక్షిణాత్యము మాత్రము కాదు. ఈ జనము నిప్పటివారు ద్రావిడులని పేర్కొనుచున్నారు. ఈ మహా వృక్షముయొక్క శాఖలలో అనేకములు. ఎన్నియని, ఎంతదూరము ఎన్ని దిక్కుల వ్యాపించినవని, యిప్పుడు నిర్ధారణచేయ వీలులేదు. అయిన, ఒక్కటి మాత్రము నిస్సంశయముగ నిజము. అనఁగా తెనుగువారు అఱవవారు నీశాఖలోని వారని.

ఇట్లు జాతిచేత అఱవవారితో ఐక్యము నెక్కువచెందిన వారయ్యును ఆంధ్రులకు విద్యాది నాగరకతా సంపర్కము ఆర్యులతోనే యధికము. ఆర్యుల అమోఘమైన నాగరకతను గుఱించి విస్తరించి యిటఁ జెప్పవలయుట అనావశ్యకము. వారిభాష, వారివేదములు, ఉపనిషత్తులు, భారత రామాయణాది వీరకావ్యములు, భాసకాళిదాస భవభూతి శూద్రకాది మహాకవుల నాటకములు, వారిసంఘ నిర్మాణము, ధర్మశాస్త్రములు మనదేశము నందితర నాగరకతల సంస్థానమందు నట్లు నిజప్రకాశప్రభావములచే చేసినవి. ఇందున ఆశ్చర్యముగాని విషాదముగాని మనము చెందఁబనిలేదు. సంస్కృత భాషామాహాత్మ్యము దానియందుద్భవించిన మాగధి మొదలగు భాషల మహనీయత లోకమంతయు నాకర్షించియున్నది. ఆర్యులయు వారియందుండి యుద్భవించి నూతన మార్గముల లోకప్రసిద్ధిని వ్యాప్తిని చెందిన బౌద్ధులయు జైనులయు వాఙ్మయము, నాగరకత, వర్ణము మతము మొదలైన భేదములచే అన్యజాతులనఁబడు పాశ్చాత్యులలో సైతము గౌరవాదరణములకు పాత్రములైయున్నవి. ఇంక సమీపస్థులమైన మనవిషయము చెప్పనేల? ఆర్యులలో

సాయుజ్యమందిన జాతులలో ఆంధ్రులొక్కరు. మన దేశములో ఒక్క తమిళులు మాత్రమే తమ విశిష్టతను సంపూర్ణముగా కోలుపోక ఇంకను నిలుపుకొనియున్నారు.

ఆంధ్ర వాఙ్మయములోని రచనలతో ముక్కాలు మ్మువ్వీసము సంస్కృతానుకరణములు, అనువాదములు. భారతము భాగవతము ప్రబంధము లనఁబడు మనువసుచరిత్రాదులు ఇతి వృత్తమునందు సంస్కృతము ననుకరణములు. స్వతంత్రించి వ్రాయఁబడిన గ్రంథములు మనలో చాల తక్కువ. ఒక్క గ్రంథములే కావు. తత్త్వములును ఆధ్యాత్మికాది విచారములును స్వయంభవములైనవి లేవు. ఈ మాటకు అపవర్గములైనవారు నాకుఁదెలిసి యిరువురు మాత్రమ. వేమన్న, పింగళి సూరనార్యుఁడు. అనగా వేమనపద్యములు, కళాపూర్ణోదయము తప్ప తక్కిన మన కృతులన్నియు ప్రతిబింబములు ప్రతిధ్వనులే. వేఱుకావు.

తమిళులు తమ విశిష్టతను అనేకవిధముల నమోఘముగఁ బ్రదర్శించి యున్నారు. కావ్యసృష్టిలో వారు అద్వితీయులైన ప్రతిభావంతులు. తత్త్వశాస్త్రము న శైవసిద్ధాంతమును ప్రతిష్ఠించిన ఆధ్యాత్మిక ప్రభావులు. నీతి బోధనమందు శ్రీవల్లువరు వ్రాసిన కురళను గ్రంథమునకు మించినది ప్రపంచమున నెద్దియులేదని చెప్పవచ్చును. పైవీనికి నిదర్శనముగా కొన్నింటిని స్థాలీపులాక న్యాయముగా పేర్కొనియెదను.

కావ్యములలో శిలప్పదికారము, మణిమేఖల అను వీనికి మించినవి ఉండుట అరిది. తెనుఁగున వానికి సమానమైనవియు లేవు. శతాంశమైనను పోలునవి లేవని మొగమోటము లేక పలికినను నత్యుక్తి కలుగనేరదు. శైవ సిద్ధాంత గ్రంథములలో ముఖ్యములైనవి తేవారములు. నేను చిత్తూరు హైస్కూలులో చదువు చున్నప్పుడు శ్రీరంగసామప్ప అను తమిళ విద్వాంసుని మొట్టమొదటి ప్రధ్యాయునిగా నియమించిరి. వారికి మాతండ్రిగారు కట్టమంచిలో మాయిండ్లలో నొకదాని నివాసమున కిచ్చిరి. బాడుగ పుచ్చుకొనలేదు గాని వారివల్ల మాకుఁ గలిగిన ప్రయోజన మింతింత యని చెప్పఁజాలము. వారు తేవారములు, శ్రీ ఆండాళమ్మ పాశురములు, పెరియ పురాణము మొదలగు గ్రంథములనుండి అప్పుడప్పుడు మాకు చదివి వినిపించెడు వారు. అదియ మొట్టమొదట నాకు తమిళుల విశిష్టతను ఔన్నత్యమును గుర్తించుటకుఁ గలిగిన అవకాశము. పిమ్మట కనకసభాపతిచే వ్రాయఁబడిన వేయేండ్లక్రిందటి తమిళుల చరిత్రము, కృష్ణస్వామయ్యంగారు, మాధవయ్య, దీక్షితులు మొదలగువారు పరివర్తించి తెలిపిన మణిమేఖల, శిలప్పదికారము మున్నగు గ్రంథములవలన తమిళుల భావగాంభీర్యమును కొంతకు కొంత తెలిసికొను వాఁడనైతిని. తంజావూరు పుస్తక భాండాగారములోనున్న ముద్దుపళనిచే తెనిఁగింపఁబడిన ఆండాళమ్మ పాశురములను కొన్నిటిని చదివి ఆనంద తన్మయత్వము

చెంది ఆపాశురములన్నింటిని తెనిఁగింపవలయునని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారిని ప్రార్థింపఁగా వారు అట్లే యొనర్చి ఆంధ్రులకు మహోపకారముతో మహా నంద సిద్ధిని గలిగించిరి.

ఆంధ్రుల చరిత్రములను విమర్శించి చూచినచో ఒక్కవైపరీత్యము గోచ రింపకపోదు. సంస్కృతమునుండి ఆర్యమత గ్రంథములను కావ్యములను నాటక ములను అట్లు తెనిఁగించినవారు ద్రావిడ వాఙ్మయమునేల మనకు ప్రదర్శింపక పోయిరో కారణము మృగ్యము. సంస్కృతమునుండి తెనిఁగించుటేకాదు. తెనిఁగించిన వానిన పునఃపునఃతెనిఁగించుట. రామాయణమునకు శాకుంతలమునకు తర్జుమా లెన్నియున్నవో యోచింపుఁడు. ఇంకను ఎన్నికానున్నవో! అఱవమునుండి ఏల యీరీతిని తుదకు ఆ జగన్మోహనమూర్తియైన మణిమేఖలనైన తెనిఁగించి ప్రత్యక్ష పఱుపక పోయిరో! రుచిలేకయా? స్మర్మలేక పోవుటచేతనా?

సంస్కృతమునుండి అట్లాంధ్రీకరించిన వారు పాళీ మున్నగు ప్రాకృతములనుండి బౌద్ధమత గ్రంథములను తెనిఁగింపరైరి. తుదకు కాళిదాసునకు మార్గదర్శకుఁడైన అశ్వఘోషుని బుద్ధచరిత్రమును గూడ మనవారికి తెనుఁగుచేసి తెలుపరైరి. కారణ మేమియై యుండవచ్చును ఇట్టి నిరోధములకు?

నాకుంజూడ మతభేదమని తోఁచెడిని. ఇది తప్పుగాదు, దోషముగాదు. పాపమునుగాదు. మఱి సహజమును. ఒకేవిధముగఁ జూచిన సద్ధర్మము నైనయది. హిందువులలో దృష్టిని బట్టి మతమేర్పడుటకంటె మతమును బట్టి దృష్టిపోవుట ఎక్కువగ వ్యాప్తము. మతమును బట్టి దృష్టిపోవుట మనలోను అందఱలోను ఎక్కువ అలవాటు. దృష్టినిబట్టి మతము పోవుట తక్కువ. మొత్తము మీఁద ఆంధ్ర వాఙ్మయము మంత్రము లట్లు బ్రాహ్మణాధీనము. అందు వలననేగదా వీరశైవ కవు లైన నన్నెచోడుఁడు పాలు ఁరికి సోమనాథుఁడు మొదలగువారికి మనయందు వ్యాప్తి లేకపోవుట. ఇటువంటిదే యేమో ద్రావిడ వాఙ్మయమును మనము అస్పృశ్యమని తలంపక పోయినను స్పృశింపకుండుటకు హేతువు. హేతువెట్లున్ననేమి? మనకుఁ గలిగిన విఫలత్వము చాల విషాదకరము. తమిళులనుండి అన్నదమ్ములట్లు మనము హక్కుమై దాయభాగముగ ననుభవింప వలసిన శైవ సిద్ధాంతము ఆళ్వా రుల చరిత్రములు పెద్దపురాణము ఇత్యాది జ్ఞానభక్తిరసములను పోఁగొట్టుకొంటిమి. మఱియు వీనికంటె ముఖ్యమైనది ఆనందము. అనగా సాహిత్యానందము. ఆ యానందము నమేయముగఁ బ్రసాదింపఁగల మణిమేఖలాది మహోత్కృష్ట సాహిత్యానందము ననుభవింప నేరమైతిమి. ఇయ్యది మన దురదృష్టము. తమిళు లియ్యకపోవుటచేఁగాదు. మనము గ్రహింపక పోవుటచే.

సాహిత్యమునందు తెనుఁగుభాష ఇతర భాషలతోఁ బోల్చి చూచిన యెడల చాల వెనుకఁబడినదని చెప్పక తప్పదు. ఈ లోటు సంగీతమునందు నష్టపరిహారము సంపూర్ణముగా చెందియున్నది. భాషావేత్తల నిర్ణయ ప్రకారము సంగీతమునకు ప్రశస్తముగ ఎత్తిన భాషలు రెండే. అందొక్కటి తెనుఁగు. రెండవది ఇటాలియన్. ఈ ఫలసిద్ధికి హేతువులు నాలుగు.

మొదటిది మనయందు సరళము లెక్కువగ నుండుట. రెండవది అచ్చు లెక్కువగా నుండుట. మూడవది సంస్కృతమునకు నించుమించు సమానముగా ఏవోకొన్ని అపురూపములగు స్వరములకుఁ దక్కఁ దక్కిన స్వరముల కన్నింటికిని విస్పష్టముగ సూచింపఁగల సంజ్ఞలుండుట. సంజ్ఞాపరిచ్ఛేదమునందు సంస్కృతమునకు రెండవది తెనుఁగు. అజీవ మధ్వానము. నాల్గవది గురులఘువులకుండు భేదమును వ్రాయునప్పుడే విదితపఱచుట. ఇంగ్లీషునందు చెప్పి నేర్చుకొనవలయునేగాని చూచి యుచ్చరించుట అసాధ్యము. ఈ నాలుగు హేతువులవలనఁ గలిగిన ఫలము శ్రవణానందము. దానినుండి కలుగునట్టిది ప్రాణసుఖము.

తమిళ గ్రంథములు తెనిఁగించి మన విద్యావికాసమునకు దోహదమొనర్చిన వారిలో కాలక్రమమునుబట్టి చూచిన ఈ కంబరామాయణము ననువదించిన నామిత్రులు బంధువులునైన పూతలపట్టు శ్రీరాములురెడ్డి ప్రథముఁడుకాఁడు. పూర్వులున్నారు. అనఁగా ఇందు సంతతి పారంపర్యము కలదని కాదు నా యభిప్రాయము. కొన్నియేండ్ల క్రిందటను విశాల దృష్టి విశాల హృదయముగల ఆంధ్రులు కొందఱు తమిళ భాషావిశారదులు కొద్ది తమిళ గ్రంథములు తెనుఁగునకు పరివర్తించి ప్రకటించియున్నారు. మనదోషమో దురదృష్టమో వానికి మనయందు అవ్యాహతకొలఁది ప్రాధాన్యము ప్రాబల్యము కుదురలేదు. ఇఁకముందైన మనము సంస్కృతముతోఁగూడ తమిళమును ఆక్రమించుకొని భాషా పరాక్రమశక్తిని ప్రకటింతుముగాక.

ఇఁక ప్రకృతమునకు వత్తము. పూతలపట్టు శ్రీరాములురెడ్డిలోని విశిష్టత యేమన, ఒకటి వీరనేక ద్రవిడ గ్రంథములను తెనిఁగించియుండుట. వీరికి అజీవముతోడి సంధి బహుళము. వీరాంధ్రులకు మనఃపుష్టికై యొసఁగిన అజీవ నైవేద్యము లివ్వి.

1. శ్రీవళ్లువరుగారి 'కుఱళ్' అను నీతిబోధక గ్రంథములలో లోకఖ్యాతి గడించి పాథమిక వర్గమునకుఁ జెందిన మహోత్కృష్ట నద్బోధక కావ్యము.

2 నాలడియార్ (చతుష్పది) అను పేరెన్నిక గన్న కుఱళును పోలిన నీతిమాల. ఇది వ్రాఁతలోనున్నది కాని యింకను అచ్చుపడ లేదు.

3. నన్నెటి (సన్మార్గప్రబోధిని) ముఖ్యముగా బాలకుల కత్యంతోపయుక్తమైన పాఠ్యగ్రంథము.

4. కొన్నైవేందర్. ఇందలి యితిహాస మేమన శివుఁడు తన జటాజూటమున చాల ప్రీతితో ధరించుకొను పూలఁట యివ్వి! విషయము నీతిబోధ. ఈ అఱవ వారికి, మనకు శృంగారమెట్లో, నీతిబోధ అట్లున్నదని తోఁచెడిని. దౌర్భాగ్యులు! లోక సుఖమునందు మనకుండుఆసక్తిలేనివారు. పరధ్యానము లోకధ్యానము ఎక్కువ. ఇదే కారణమేమో కొంతవఱకు వారు పోరుగువారైన ఆంధ్రులచే జయింపఁబడుటకును మనవారు తంజావూరు మధుర మొదలగు స్థలములందు వారినేలియుండుటకును.

5. కంబరామాయణము. ఈ మహోన్నత గ్రంథము నఱువమున రచించిన కవి కంబుఁడు. ఈయన వ్రాసిన గ్రంథము విషయమునందు లోకారాధ్యము. శైలియందు లోకానందము. అట్లుండియు శ్రీరంగములోని వైష్ణవోత్తములు దీని నంగీకరించుటకు సమ్మతింపలేదఁట! అప్పుడు వారిదాక్షిణ్యము సంపాదింపఁగొన్ని వైష్ణవ గ్రంథము లితఁడు వ్రాసెనఁట! దానిపై వారు దీని నంగీకరించి కంబుని గారవించిరని జనవదంతి. ఇది ఎంతమాత్రము నిజమో చెప్పలేము. ఇట్టి కతలు అనేకుల గుఱించికట్టుట మన ఆగమ సంప్రదాయము. సూత్ర మొక్కటి; మెడలు మెండు.

చిత్తూరుజిల్లాయందు కంబరామాయణము సామెత కెక్కినది. "ఏమిరా! కంబరామాయణము మాట్లాడుచున్నావు" అని పరిహాసము చేసినచో దానియర్థమిది. విపరీతములైన దీర్ఘవర్ణనలు చేయుచున్నావేల? అందును అసంబద్ధములు కథాప్రవాహమున కడ్డులైనవానిని. అనఁగా కంబమహాకవి కొన్ని కొన్నిచోట్ల విషయమునకంటె వర్ణనకే యెక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు తోఁపఁజేయు ఘట్టములు మితము మీఱి యున్నవని ఆరోపణ. ఇదియెంతమాత్రము విమర్శకులు సమర్థింతురో చెప్పలేను. నాకును ఈయారోపణలో కొంతసత్యమున్నట్లు తోఁచెడిని. ఇది నా పొరపాటు కావచ్చును. నా విభ్రాంతి కాఁబోలు! తమిళులకేమో ప్రతి పద్యము ప్రతివాక్యము ఆనందమొసఁగుట నేను ప్రత్యక్షముగఁ జూచియున్నాను. నేను క్రిస్టియన్ కాలేజిలో చదువునప్పుడు రెండవస్టూడెంటు హాస్టలులో నానివాసము. నాసహవాసులలో ననేకులు ద్రావిడులు. అందొక్కరుఁడు కంబరామాయణ పారాయణ పరాయణుఁడు. నాకర్థముకాదు వదలిపెట్టుమని బతిమాలినను విడువక 'మీ తెనుఁగునకు మించినది మా అఱవము' అని నాకు నిరూపించుటకై బలాత్కరించి కంబరామాయణము చదివి ఇంగ్లీషున వివరించెడివాఁడు. ఆవర్ణనా ఘట్టములు నాకెంతవిసుగో వానికంత సుఖము మహానందము. "లోకోభిన్నరుచిర్ భిన్నభావగి"

కంబుఁడు ప్రాసినది అఱవలకు. ఆంధ్రులకుఁగాదు. వారికి సంపూర్ణముగ నచ్చినప్పుడు మనకేమి వాక్కున్నది ఆక్షేపించుటకు? తమిళుల కంబరామాయణ మనఁగా సాహిత్యచక్రవర్తిత్వమునంది కిరీటము దాల్చిన మహత్తు.

శ్రీరాములురెడ్డి పరివర్తనము సంస్కృతమునుండి కావింపఁబడు పరివర్తనముకంటె చాల కష్టమైనది. సంస్కృతమునకు తెనుఁగు పురాకృతముతో సరి సమాన మనదఁగు సమీప సంబంధముగల భాష. జాతిచే మనము ద్రావిడుల మయ్యును విద్యాది సంపర్కములచే అఱవలకంటె ఆర్యులకు సమీపస్థులము. కొన్ని గీతములు అక్కరలు సీసములు తక్కఁదకిన మనచ్ఛందస్సులన్నియు తత్సమములు. ఇఁక భాషయన్ననో అమేయముగా సంస్కృత ప్రతి బింబము. సంస్కృత వృత్తములును, అందలి పదములను మార్పులేకయు కొంత మార్పుచేసియు మన సాహిత్యమునందు కవులు ప్రవేశ పెట్టుట సులభమైనపని. 'గమికర్మికృతైక నీవృతుఁడనై' ఇందు 'డనై' మాత్రమేగదా తెనుఁగు!

"అశ్రాంత శ్రుతి పాఠపూత రసనా విర్భూత భూరిస్తవా
జిహ్మ బ్రహ్మముఖౌఘవిఘ్నిత నవస్వర్గక్రియా కేళినా"

అను దానిని,

వేదాభ్యాస విశేషపూత రసనా విర్భూత భూరిస్తవా
సాద బ్రహ్మ ముఖౌఘ విఘ్నిత నవ స్వర్గక్రియా కేళిచే

అని తెనిఁగించుటలో కవిచేసినది యతి ప్రాసముల కొఱకైన యలంతి మార్పేగదా!

ఆదిని తెనుఁగునకును అఱవమునకును సన్నిహిత సంబంధమెక్కువగ నుండి యుండక తప్పదు. కాలక్రమమున మనజీవితముతో సాహిత్యమును ఉత్తర వాహినిగా మాఱినది. దక్షిణవాహినిగను ఉండి యుండిన రెండు విధములను లాభముచెందిన వారమై యుందుము. గతమునకు వగవనేల? అటుకాకపోయె. అఱవములో ఛందఃపద్ధతి భిన్నము. వారి సాహిత్యములోని భాషయు ప్రకృతి ప్రత్యయ సంబంధములును వేఱు. అక్షరాలు ఎరవలితెచ్చి పెట్టుకొనుటకు సాధ్యము కాదు. మనస్త్రీల కమ్మలు మలయాళస్త్రీల చెవులకువలె! ఇక్కడ నిజమైన పరివర్తన క్రియ ఆవశ్యకము. అట్లనక్షరాలు మార్పులేక వినియోగింపఁజాలము. కాఁబట్టి ఇది నిజమైన భాషాంతరీకరణము. సుగమమైనపనికాదు. దుర్గమము దుస్తరము.

ఇట్టి యా క్లిష్టకళను ఎంత చక్కగా అనాయాసమని తోఁపించునట్లు శ్రీరాములురెడ్డి చేసియున్నాఁడు! అది ఉభయ భాషావేత్తలకుఁగాక యితరులకు నంపూర్ణముగా విదితము కాదు.

సాహిత్యములోను సంగీతమునందుంబలె మనకు వలసిన పరమార్థము సౌఖ్యము, ఆనందము. యాథార్థ్యమంతగఁగాదు. ఈ తత్త్వము ప్రకారము చూచిన యెడల మా శ్రీరాములురెడ్డి కంబరామాయణము స్వతంత్రముగ రచించిన కృతి యట్లు ఐక్యమును వహించి ఏకధారగాఁ బ్రవహించి పాఠకులకు సంతోషోల్లాదకారి యై యున్నది. కంబుని స్మరణలేకయే దీనిని చదివి ఆనందింపవచ్చును. బింబమునకు ప్రతి బింబమాయను విచారణ కవకాశమీయనట్టి ఆనందకరమైన కళ. దీనిని చదివి నప్పుడు చూచినపుడు హృదయమిందే నిమగ్నమై లీనమై యుండుటయ దీని మాహాత్మ్యము. ఇదియే కవితా కళయొక్క సిద్ధియు పరిపూర్ణత్వమును.

శ్రీరాముఁడు సేతువును గట్టి లంకకు మనకు యాన సౌకర్యము గల్పించి నాఁడు గాని యది సంహారక్రియకై. ఈ శ్రీరాముఁడు ఈ భాషాసేతువును గట్టి తమిళులకు మనకు పరస్పర విద్యాజ్ఞాన వికాసములకై సౌకర్యము గల్గించి యున్నాఁడు. ఆసేతువును సముద్రము ముంచి మ్రింగివైచినది. ఈ వాఙ్మయసేతువు ఆచంద్రార్కము శాశ్వతముగ నిలిచి అఱవలకు నాంధ్రులకు నాగరకతా సాంగత్యమును పెంపొందింపఁగలదు.

పద్మప్రభాస,
చిత్తూరు,
2—2—1951.

ఇట్లు,

తే. శ్రీరాములురెడ్డి

శ్రీరస్తు.

ఉదార ప్రశంస.

సీ॥ భువినెఱి జాణల ♦ పుట్టినిల్లను పేరు
పొందిన నెల్లూరు ♦ పుట్టినిల్లు
సార్థకాఖ్యంబయి ♦ సౌధరాజంబు 'సు
దర్శన మహా' లనఁ ♦ దనరుచుండు
పారాయణము సదా♦భారతమ్ము గురుండు
తెలుఁగు తామరచూలి ♦ తిక్కయజ్వ
ప్రతి వత్సరము తిక్క ♦ వర్ధంతి పండిత
సమ్మాన కార్యముల్ ♦ సమ్మతములు

తే॥ ఎంతటి కృతార్థజీవి మ ♦ ఱెంత సుకృతి
తిక్కవర వంశవన లస ♦ ద్వీథి మొలచి
పండ్లతో నిండి పొలుపారు ♦ పారిజాత
వృక్షమయ్యారె శ్రీ రామ ♦ నృపవరుండు. ౧

సీ॥ కరముల వేఁడిమిఁ ♦ గడఁకఁజూపి ధరణి
యలయఁ దపింపఁజే ♦ యని యునుండు
ఇంద్రు వాకిట నిల్చి ♦ యిచ్చమ్మోఁ గొలువంగ
నిచ్చగింపని ధనా ♦ ధీశ్వరుండు
అలఘు జీవనదాన ♦ మమరంగఁ జేయుచో
నడరి గర్జిల్లని ♦ యట్టి ఘనుఁడు
కలఁకయు హెచ్చు త ♦ గ్గులు ప్రపోషమున ను
దయము గాంచని కువ ♦ లయ హితుండు

తే॥ కావ్య చాతుర్య విముఖత ♦ గనని బుధుఁడు
ఆకులత నొందని గుణ ర ♦ త్నాకరుండు
విషమదృష్టి యొప్పని రాజ ♦ విమలమౌళి
ప్రథితయశుఁడు తిక్కవరపు ♦ రామవిభుఁడు. ౨

సీ॥ అతఁడు కవిస్తుత్యు ♦ డితఁడు కవిస్తుత్యు
డనువైన లోకహి ♦ తానురక్తి

నతఁడు భాస్వద్వాంశ్యఁ ♦ డితఁడు భాస్వద్వాంశ్యఁ
డరుదైన విభవ జి ♦ న్మాదికములు
నతఁడు వర్ధిత ధర్మ్మఁ ♦ డితఁడు వర్ధితధర్మ్మఁ
డతిశయ సాధు హి ♦ తాదరములు
నతఁడు ఖండిత ఖరుం♦డితఁడు ఖండిత ఖరుం
డష్టీపర్వాదికా♦పేక్షగతులఁ

తే॥ గాన శ్రీరామ విభుఁడై యీ ♦ కలియుగమున
రామ విభుఁడయి నెల్లూరఁ ♦ బ్రభవమంది
యుండఁగాఁబోలు లేకున్న ♦ నుర్వీఁగలదె?
యిట్టి గుణము లిట్టి కలిమి ♦ యిట్టి యీవి. 3

సీ॥ గర్వంబునకు మూల♦కారణంబులు దండి
గానున్న గర్వ సం ♦ గతుఁడుగాఁడు
విషయ భోగంబులు ♦ వివిధంబులుగ నున్న
నింద్రియ లోలత ♦ నెనయఁబోఁడు
భవ్యవైభవములు ♦ బహుళంబుగా నున్న
దాంభికవృత్తులఁ ♦ దలఁపు గొనఁడు
పనులు సొంతంబులు ♦ పైపయి నలమిన
విద్యావినోదముల్ ♦ విడువఁబోఁడు

తే॥ జీవితంబు తెనుఁగు ♦ సేవకై యందును
తిక్కయజ్వ పూజ ♦ తివిరిసేయ
నర్పణంబు సేసి ♦ నట్టి గుణాఢ్యుండు
ప్రథిత తిక్కవరపు ♦ రామనృపతి. ౫

సీ॥ కోరి యర్థించినఁ ♦ గూర్మి మాటలతోడ
వినుగెత్తు దాఁకఁ ద్రి ♦ ప్పించువారు
రమ్మని పల్కి గృ ♦ హమ్మున నుండక
కనుచాటగుచుఁ దప్పి ♦ కొనెడివారు
తమ పని నెఱవేఱు ♦ దనుక నాసాసలఁ
గొసరి యావల రొప్పి ♦ కసరు వారు
పేరచ్చు పడఁగోరి ♦ పేరాసతో వచ్చి
యిచ్చెదమని పెక్క ♦ సీనివారు

తే॥ కలుగు నీ కలికాలాన ♦ గవుల కష్ట
మరసి వేడకున్నను తజి ♦ యెజీగి యొనగు
రసిక దాతలు భూమి నా ♦ రసిన దొరకు
టరిది తిక్కవరాన్వయ ♦ వర సదృశులు.

సీ॥ పార్టీలు బలియ టీ ♦ పార్టీలు పెట్టింప
వేలకొలది కర్చు ♦ పెట్టువారు
గౌరవ పదవుల ♦ కై ప్రాకు లాడుచు
నప్పుచేసి వ్యయింప ♦ నడరువారు
తమ వారు పస్తులన ♦ దాఱంగ బరదేశ
ములకు సాయపడంగ ♦ మొనయువారు
తన కుటుంబము దిద్దు ♦ కొన లేక యున్నను
దేశంబు దిద్దంగన ♦ దివురు వారు

తే॥ కలుగు నీ కలికాలాన ♦ గవుల కష్ట
మెజీగి భాపోద్ధరణ మెవ్వ ♦ రెంతురయ్య!
కృతయుగం బిప్పుడే యుద ♦ యింపబోలు
ఘనుడవై యుంటి కవి చాత ♦ కముల కీవు.

సీ॥ కాల మెయ్యేన్ని వం ♦ కరలన బోయినన గాని
ధర్మమార్గంబును ♦ తలచువారు
నీచులకే మేల్మి ♦ నెగడుచుండినన గాని
తప్పు త్రోవలబోక ♦ తలగువారు
నుస్థిర ధర్మంబు ♦ నుడిసి నట్లగపడ
నుడియదంచు దృఢత ♦ నడచువారు
అల్ప నుఖంబుల ♦ కాసించి శాశ్వత
విజ్ఞాన నుఖముల ♦ విడనివారు

తే॥ కలరు కోటి కొక్కరు ♦ కలికాలమందు
కోరకున్నను తతిగాంచి♦కోరి సాయ
పడెడి పుణ్యులు కలరె యీ ♦ పుడమియందు
వెలయు తిక్కవరపు రామ ♦ విభు నదృశులు.

ఉ॥ శ్రీయును దాత్మతం జెలగు♦శిష్టుడు నే రచియించు కంబ రా
మాయణ పూర్వభాగమును ♦ మక్కువతోన బతియించి నిత్య భ

ద్రాయత బుద్ధి తిక్కన జ ♦ యంతికి నఁ బిలిపించి సత్కృతుల్
హాయిగఁజల్పి ద్రోవది గు♦ణావలి వీనుల విందుగా వినెఁ. ౯౯

చ॥ విని కడు మోదమంది పెను ♦ వేడుక నా మఱునాఁడు నిల్పి కం
బని కవితావిశేషములఁ♦ద్రాఁతిగ నెమ్మది నాలకించి ప్రే
మను మతి సాగనంపి యొక ♦ మాటయుఁ జెప్పక పంపె వెన్క డ
బ్బును ఘను నీవి యెప్పుడును ♦ మున్న యొఱుంగఁగ రాద యేరికిఁ, ౧౦

తే॥ అచ్చు వేయఁబూనుట తాన♦యరసి రెండు
వేల రూపిక లంపుచు ♦ పిదపఁ గడమ
పదున దనిపెద ననుచు ఁద్రిబే ♦ ముడిని తెలిపె
నరయఁ గృష్ణత్వముం గూడ ♦ నెఱుకపడఁగ. ౧౧

ఉ॥ భూమిజ భోగ భాగ్యములఁ♦బొందిన రాముఁడు తన్నుపోలు నీ
రామవిభుం డితోధిక త ♦ రస్ఫుట సౌఖ్యములుం జిరాయువుల్
శ్రీమహిళా సరస్వతుల ♦ సేవయు శాశ్వత కీర్తి రాజతే
జో మహిమంబు లెచ్చిరిలఁ ♦ జూచుత మెప్పుఁ గటాక్ష దృష్టులన్. ౧౨

ఓం.

శ్రీ రామచంద్రాయ నమః

శ్రీ కంబరామాయణాంధ్రీ కర్త్రభినందనము.

శ్రీ కవిచక్రవర్తి, శతావధాని, విద్వాన్, దోమా వేంకటస్వామి గుప్తగారు.

శా॥ శ్రీమ ద్భూతలపట్టు వంశమునకున్ ♦ శీతాంశు బింబంబు శ్రీ
రామల్ రెడ్డి మహానుభూతి మెయి ది ♦ గ్రంగద్యశోవైభవ
ప్రామాణ్యంబుగ ద్రావిడోక్తిఁగల న ♦ ద్గ్రంథంబు శ్రీకంబు శ్రీ
రామోదార కథన్ యథార్థగతి నాం♦ధ్రంబున్ రహిం దెల్పి యీ
భూమిన్ సర్వదిగంత కీర్తిగనఁగాఁ ♦ బొందెన్ సుపాత్రత్వమున్.

తే॥ కంబరామాయణంబనఁ♦గాఁదుది మొద, లుండనట్టి "బాలాఖాని"♦కొనరుపేరు
గాఢలోక్తిగాఁ దెలుఁగునఁ♦గలదునాను, డియలనుడిలోని నిజము క♦డింది తేట
తెల్లముగఁ దెలియంజేసి♦యెల్లలిఁ గవి, చక్రవర్తి కంబరు ద్రావి♦డ క్రమమున
వెలిఁగె నలవాఙ్మయ విభులఁ♦దెలుఁగువారి, కెంతొతివిరి పూతలపట్టు♦హృద్యవంశ
రాజమూర్తి శ్రీరాములు♦రడ్డి సుకవి, మూళి ద్రమిళాంధ్ర వాఙ్మయ♦మహితుఁడయ్యె
శారదా తదధీశులా♦భవ్యమూర్తి, నెల్లవితముల నరసి ర♦క్షింత్రు గాత.

మ॥ అల మాఘుండు వణిక్కుఁడయ్యు బహు తం ♦ త్రాసీకముం బూని య
య్యలఘుం డగ్రజుఁడంచు నగ్రజులు వా♦యంబొల్చు నందందు శ్రీ
లలియూ చూడికొడు త్త దేవికత య ♦ ల్సానయ్య నిర్మించి రా
యల పేరుంచె నటందు రమ్మొయిసె యే♦డెనో్న దినాల్వోవఁ బూ
తల పత్రెడ్డి ధరామరుండనియె వే♦ధాత్రీ సురుండో యెనన
ర్చి లసద్దక్షిణఁగొంచు రెడ్డికృతిగా ♦ శ్రీరామగాధాది ని
య్యల రాజిల్లఁగఁజేసె నండ్రొ? కవి కా♦లాత్యద్భుతంబెట్లొకో?.

చ॥ తెలిసిన వార మేముగద ♦ తీర్పుగఁ జిత్తురునందు నోలి నీ
వొలయఁగఁ బండితుండవయి ♦ యుండిన న్కూఁలు చెలంగు నీకు న
త్యలఘుతరాపదల్ గొలిపి♦నట్టి రెసంగుదు రివ్వియెల్ల సా
క్షులు నిరతంబునై భవ ద♦కుంఠిత కీర్తిని జాటునయ్య పూ
తలపటు వంశ వారినిధి ♦ ధన్యమణి ప్రభ! సత్కవీశ్వరా!

చ॥ అఱవల కాంధ్రమందుఁ గత♦మబ్బని వైరముఁజేసి యాంధ్రమం
దొరసినపాటఁ బాడమని ♦ యొక్కరెవళ్లొ వచింత్రుగాత నీ
తెఱఁగున నాంధ్రపుం జవిని ♦ దీర్చి యొసంగిన మేటి కెంతయుం
"గరకుడి" యందు గారవ మ ♦ ఖండముగా నొనరించి ఆంధ్ర వ
స్తు రుచిర భక్తిఁ జూపి రిది ♦ చొక్కము నీవల త్యాగరాజు వి
ద్వరు నటు ద్రావి డాంధ్ర జన ♦ వర్గము లాదరముక్ వహింప సు
స్థిరతర కీర్తినొందితివి ♦ చెన్నుగఁ బూతలపట్టు వంశజా!

శ్లో॥ శ్రీరామ నూరీశ్వర మౌళిరత్నం, పాయాత్సదా పూతలపట్టు వంశ్యం
నానా మహాగ్రంథ నిబంధనాఢ్యం, శ్రీరామ మాంధ్ర ద్రవిళోక్తి విజ్ఞమ్.

బెజవాడ,
12—6—53.

దోమా వేంకటస్వామిగుప్త.

అఱవము, తెనుగు, మలయాళము, కన్నడములందు పండితుఁడై వెలసి
మదరాసు యూనివర్సిటీ ద్రావిడోపన్యాసకులుగా నుండిన
శ్రీ. వే. వేంకటరాజులురెడ్డిగారు ఇట్లు వ్రాసిరి.

మహాకవివర్యులు శ్రీరాములురెడ్డిగారి దివ్యసన్నిధానమునకు నమస్కార పూర్వకముగాఁజేయు విజ్ఞాపనము. తాము పరమ కృపతోఁ బంపిన కంబ రామాయణము చేరినది. తమ రామాయణము అఱవ కంబరామాయణము కంటె మిక్కిలి మనోహరముగా నున్నది. సరళమైన శైలియును ప్రసాద గుణమును మీగ్రంథమందు విశేషముగానున్నది. విహారపటలమున మూఁడవ పద్యమందు 'కాంతలార' మున్నగు సంబోధనములు మూలముకంటె మిక్కిలి మనోరమ్యములుగా నున్నవి. మూలగ్రంథమునన్నున్న యభిప్రాయముల నెంత మాత్రమును విడువక యీలాగున పరివర్తనము చేసినవారు నేనెఱిఁగినవఱకు వేఱెవరును లేరు. "முல்லையை க்குறிஞ்சியாக்கி" అనెడి పద్యము మాత్రము తెలుఁగున నిట్టి భూ విభాగములు లేనందువలన మూలగ్రంథాభి ప్రాయమునకు సరిగాలేదు. కొన్ని స్థలములందు మూలముకంటె లెస్సగా నున్నది.

ఆంధ్రులును ద్రావిడులును దేవర వారిని కొనియాడవలయును. అట్లు చేయని యెడల వారు తమ కర్తవ్యమును చేయఁదప్పిన వారగుదురు. తా మొనర్చి యున్న మహత్తరమైన కార్యము నెప్పుడైన నెఱిఁగి కొనియాడఁ గలరు.

నమస్కారములు.

మదరాసు,
7—9—52.

దాసుఁడు
వే. వెంకటరాజులు.

కర్నూలు ఉస్మానియా కళాశాల యందలి

హిందీ తెలుఁగు ఉపన్యాసకులు

జనాబ్ షేక్ దావూద్ సాహెబుగారు ఇట్లు వ్రాసిరి.

నివేదన.

తమిళ దిగంతములను దన మాధురీ విలసనముచేఁ దన్మయత్వమున ముంచి, యచటి మానవులను భక్తి భాజనులఁ గావించి, ఆతోన్మల్బణ రస ప్రవిష్టతచేఁ బరిసర ప్రాంత రస పిపాసుల మనస్సులందు కాంక్షా పల్లవములను తేకెత్తించి యువ్విళ్లూరఁ జేయుచున్న యీ కంబరామాయణ మను కావేరీ ప్రవంతికిఁ గాల్వలు దీర్చి మనయాంధ్ర పండిత దివ్యకర్షకుఁడు ఎడతెగని కృషితో నిజవాఙ్మయ క్షేత్ర మునకుఁ బాటించి యద్భుతమగు నొక యధునాతన కావ్యసస్యమును పండించినాఁడు. సోదర మానవులకు దాని రుచిఁజూప సమారాధన గావింప మహత్తర యత్నము గావించు శ్రీ వూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు భావివర్తమాన లోకమునఁ బసిఁడి వూలతో నభిమాన గంధముతోఁ బ్రఖ్యాతియనెడు ధూప దీపములతో సౌహార్ద మనెడు నైవేద్యముతో నారాధింపఁదగిన ప్రణయ స్వరూపులు.

అయ్యది కావేరీతోయము, నవరస పరిపూర్ణ కుల్యలతో మన క్షేత్రమునకుఁ బ్రవహించి యెఱుఁగదు. మన యుర్వరయాంధ్ర క్షేత్రము. అట్లయ్యు నయ్యది భాషా భావరూపమున గీర్వాణమును, శబ్ద ధ్వని రూపమున ద్రావిడమును, సంగీతాది స్వరవిశిష్టతా రూపమున నన్యదేశ పదార్థములను సేకరించు కొన్నది. మొత్తముఁగాని యఖండ రూపముఁగాని యనువదించు కొనలేదు అన్యభాషా కావ్యములను, ఇది తనలోనికిఁ గేవల సంస్కృతమునుండియే కావ్యాది శాస్త్రముల గ్రహింప నను వదింప ననుకరింపఁగడఁగినది. గీర్వాణమునకు నాంధ్రమునకు వాసనా ప్రాబల్యమున నవినాభావ సంబంధ మున్నది. దీన నేమున్నను అది మాతృభాషా సంస్కృతియే యగును. ఇంచు మించు తెనుఁగున సంస్కృతమంచు లేని క్రొత్తది కానరాదు. అట్లేదేనియున్న రామరాజ భూషణుని కవితా సాధనమే; కథగాదు.

ద్రవిడభాషలలో ముఖ్యముగఁ దమిళమున కొక ప్రత్యేకత యున్నది. గీర్వాణ భాషా గంధము నది తనకుఁ బట్టించుకొనక అభినవాభిజాత్యముతోఁ

బురాతనాత్మాభిమానముతో సముచిత స్వతంత్ర ప్రతిభతోఁ దన సంస్కారమును విలక్షణముగ నెలకొల్పినదిట్టి. ప్రకృత మాంధ్ర వాఙ్మయము అన్య సంస్కృతుల నవగాహన మొనర్చు కొనుటకు వివిధ భాషలనుండి జాతీయములను నానుడులను లోకోక్తులను సామెతలను న్యాయములను గేయములను అనివార్యములగు శబ్ద జాలములను సంగ్రహించుకొని శ్రావ్యసౌభాగ్య సంగీత ధ్వని సౌకుమార్యముల నన్నింటిని ప్రోగొనర్చికొని" ఎల్ల భాసలందు ఎఱుఁగవే భాసాడి-దేశ భాషలందు తెలుఁగు లెస్స" అని తన సహజ గర్వమును విశిష్ట దర్పమును దశ దిశల నెఱపి పలుకుం దీయందనమున, నుచ్చారణ పటుత్వమున, గమన గాంభీర్యమున, శైలీ సౌలభ్యమున, శ్రుతి మాధుర్యమున, సర్వజన శ్లాఘాపాత్రతచే నెఱ జాణయై మనల నానందాబ్ధి నోలలాడించినది. శ్రీరాములురెడ్డిగారీ యుభయ భిన్న సంస్కృతులకు సమన్వయమును సాధించి, ద్రావిడ సంపత్తిని పరిసర ప్రాంతీయు లనుభవించు స్వత్వము గలదని నిరూపింప భగీరథ ప్రయత్న మొనర్చి నేటికి అనువాద రూప మున మనభాగమును మనకుఁ బంచిపెట్టి - తామాంధ్రజాతి సంస్కృతికి దోహద మొనర్చిరి. అక్కతన నిత్యగౌరవమును, భావ్యున్నత స్థానము నలంకరించిరి. ఏతన్మాత్ర కృషియందు సఫలతను భజించిన యీ రామచంద్రునకుఁ గావ్య జగద్ధాత్రికులగు రస పిపాసువులు, ముఖ్యముగఁ బశ్చిమాంధ్రులు ముత్యాల నివాళు లర్పింపకున్న కృతఘ్నులగుదురు. తమ ప్రాంతీయ పురాతన గౌరవమును గోల్పోదురు. అన్యభాషల నున్న యీ యభినవ సారస్వతమును దాని విలక్షణ వైభవమును దమ సాహితీ భండారమునఁ జేర్చుకొన్ననాఁడే గదా మానవ విజ్ఞాన సంపత్తి పెరిఁగి - సంకుచితతా దైన్యమును గోలుపోయి - మనోబలమును ప్రబల మొనర్చుకొను చేతనతా కిరణముల స్పర్శ నందఁగలదు.

సంస్కృతానువాదములు నేఁటిదనుక నధ్యయన మొనర్చుచున్న రసిక సమాజము మాతృకకున్న గౌరవము తెనుఁగున కొసఁగునది కాదు. భాషా సంస్కృతుల విషయమున తల్లి బిడ్డలుగ నున్న యీ యనువాద మాతృకలకే యంతటి విభిన్నత లున్నచో నిఁక దన ప్రత్యేకతనే నిలఁబెట్టుకొన నుబలాట పడు నట్టి తమిళ భాషనుండి తెలుఁగునకు దిగు నీకృతి తీరుతీయములు చెప్పవలయునా ? హాస్యా స్పదము సుమా. అని ప్రప్రథమమున నేనీ గ్రంథనామమును విన్నతోడనే యూహాకల్పన మొనర్చితిని. అయ్యది బహుళః మానవ మనో దౌర్బల్యము కావచ్చును. కాని సంప్రదాయముగా వచ్చు నాయాచారమును దాని కలవాటు పడిన నేను కాదనఁ గలనా ! కవియైనను కాదనఁ గలఁడా ! ఇంటఁ బుట్టినది. కాని యీ నతత ప్రథకు అపవాదము కూర్చినవారీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు మాత్రమె. దువ్వూరి రామిరెడ్డిగారు సైత మసదృశ ప్రతిభతోఁ బారసీక కావ్యము

ననువదించిరి గాని యది త్రిశతికి మించని కావ్యము పానశాల; వీరొక మహాకావ్యమునే యనువదించి యసమ ప్రతిభ చూపిరి.

సర్వసాధారణముగ గీర్వాణవాఙ్మయ మనెడు మున్నీటినుండి యనువాదకల్యలద్వారా ఆంధ్ర కేదారములకు రసములను పాఱించునపుడు అనివార్యముగ యతిప్రాస విశ్రాంతులనెడు మునుములలో విపరీతమగు (ధగణి - వాఖిరి - సలలిత - అరయఁగ - సరవి - విలసిల్లు - ఇల - కడఁక - పృథివి - ధరాతలము - సరస) వ్యర్థపదములను దుబ్బుగడ్డి పెఱిగి కావ్య సస్యశోభకు వీలగునంత నష్టమునుగూర్చి యానందమను పంటను చెడఁగొట్టెడిది. ఈ కృషికుఁడు గడిదేఱి, యనుభవమును సంపాదించి, నన్నుబోలు కృషికులనే యనంతముగా నిర్మింపఁగన్న మేధాబలసంపన్నుఁడు గాన మెలఁకువతో నాకలుపు మొలకలనే పెరుఁగనీయక, పాదములను మునుములను చెదరనీయక, వ్యాకరణచ్ఛందోమార్గ సాధన విశేషముల కావుఁవెట్టి యఖండమగు రామాయణ రాజనములను చక్కఁగఁ బండించినాఁడు. మచ్చునకని పరికించినను ఈ కావు కళ్ళమునందూఁక గన్పట్టదు. ఇంతటి జాగరూకతకుఁ గారణమేమాయని గాఢముగ నాలోచించితిని. ఆచంద్రతారార్కము నిలుచునట్టి మహాకావ్య సృష్టియం దలఁతి యలంతి దోసము లుంట గని రసిక పాఠకలోకము తన్ను మధుర హాస్యము పాల్గావించునని యెఱింగిరి. కావున వీరు ప్రతిభా పారంగతులు.

శ్రీరాములురెడ్డి శిష్యకోటియె వ్యాకరణచ్ఛందోలంకారములకుఁ జక్కని వ్యాఖ్యానములు రచించి సమర్థులని ప్రసిద్ధివహించియుండ నీఁక వీరి పాండిత్యమును గూర్చి వేఱుగా నడుగనేల? ఇదియొక యధునాతన తపస్సు. నూతనకృషి. ప్రాచీన సంస్కారము - సాంప్రదాయిక వ్యుత్పత్తి - మానసిక ప్రతిభ - కాకున్న చోనికాకల మున నింతటి యఖండ గ్రంథము సిద్ధమై యాంధ్రజన సమక్షమునకు వచ్చుట సామాన్యముగాదు. నేఁటిదనుక నింతటి పెద్దపని నెవరును ఈ రూపమునఁ దలపెట్ట లేదు. ఇఁక గవిత్వమునుగూర్చి కొంత చర్చింప వలసియున్నది.

అనువాదముల కవిత సలక్షణముగనుండునుగాని చెవికి నింపు గూర్పదు. శాస్త్రములను పట్టించియుందురుగాని మననునకుఁ బట్టదు. అర్థపల్లి భావతాత్పర్య సౌరభ్యములు రాజమార్గమున వ్యాపింపవు. చదువుచున్న వికారమేదో మనోవీథిం బ్రవేశించినట్లుండును. ఇది కొందఱియనువాదములలోని విలక్షణత. ఇక్కారణముననే యనువాదమును పరిత్యజించి కొంద ఱనుకరణముం బూనిరి. ఏమయినను బిఱ్ఱుగ నీలుగుకొని మూన్నాళ్ళనాఁడు చచ్చిన పీనుఁగువలె నీరసమై నిర్జీవమై భీభత్సశోభతోఁ

ప్రత్యక్షమగుట మనము చూచినది. కొన్ని యెడల యనువాదకుఁడు దిగివచ్చునంత వఱకు దాని యర్థము తెమలదు.

ప్రకృత కంబరామాయణ కవిత ధారాపాతము నిర్దుష్టము. దానికంటె సారళ్యమెక్కువ. అంతకంటె రసస్ఫోరకతలో సద్యఃపానంద ప్రదము. అర్థగాంభీర్య సహితతయయ్యు మధుర మధురస ప్రవంతిక - పండితుల కలభ్యమగు విశిష్టశైలి యిక్కవికయాచితముగ నలవడినది. ఇది సంపాద్యముకాదు. సంస్కారజన్యము. అట నట తమంతట తాము దొరలిన శబ్దాలంకారములు - రసము కొఱకై అప్రయత్న ముగఁ గుదిరిన తెలుగు నుడికారములు, ప్రతిభాసాధ్యములగు గీర్వాణ సమస్తపద గర్జనలు - వింతవింత కూర్పులు ప్రమదావన సౌభాగ్యముం జాటుచున్నవి.

ఇస్లామీయుఁడనగుట నాకుఁ గథయందును రామాయణ కావ్యము నందును విశ్వాసముగల్గి గాదుకాని అనువాదముపట్ల నుభయ సంస్కృతుల సమ న్వయముపట్ల నిక్కవి యెంతటి కృషిసల్పి వ్యుత్పత్తి ప్రతిభలను చాటినాఁడాయని గట్టిగఁ బరికించితిని. హనుమంతునియెదుట కుప్పిగంతులు సాగవనుకొంటిని. ఎచ్చటను జాతీయతను జాఱనీయక సంస్కృతిని మాఱనీయక యధునాతనయుగమునకొక నూతనాదర్శముం జూప నీ గ్రంథము ననువదించినాఁడు. ఈ కవి యసమాన ప్రతిభ దాఁగియుండి యొక్కమాఱు వెలి కుబికినది. కావుననే మా యాంధ్ర సారస్వతము చిరకాలమునుండి మనోలోకము మథనపడుచున్న కొఱంత దీర్చుకొన్నది.

తెలుఁగున వివిధ రామాయణములు పుట్టినవి. భాస్కర - రంగనాథ రామాయణములుతప్ప మిగిలినవి చర్విత చర్వణములు. పౌనరుక్త్యములు. పిష్ట పేషణ సదృశములు-ఒకే ప్రవాహమునుండి యిన్ని కాల్వలు, పిల్లకాల్వలు, గుంటలు, ప్రత్వితీయంబసిలేదు అనుట నా మనోభిప్రాయము. కాని తరములనుండి కొనియాడఁ బడుచున్న యీ తమిళ కంబరామాయణము మహిమాకందళము, బీజాంకుర ఘటితము, ఆంధ్రులకొక ప్రత్యేక సౌభాగ్యమును సమకూర్చినది. ప్రస్తుత యుగ సారస్వతమున వాంఛనీయరసవృష్టి. దీన నామహాకవికావ్యరసాస్వాదన కుతూహలురు మిక్కిలి యానందించి తత్సాహిత్యగత వైశిష్ట్యమును గ్రహించి రసాదిక మార్దవ ప్రకృతుల నవలోకించి హర్షించి గర్వింపఁగలరు. ఇది యావశ్యకకృషి - అన్యభాషా సహజ సంస్కారమును మన సాంప్రదాయిక సంస్కృతితో సరిపోల్చిచూచి యాచితిని గొని యనౌచితిని దిగవిడిచి, దానిని మనదానినిగఁజేసికొన్న యప్పుడేగదా జాతికి జాతీయవిజ్ఞానము పెరుఁగును. అభినవ భావసౌరభము గుబాళించును. అన్య భాషావిశిష్టత సాకారతను భజించి మనవాఙ్మయ మందిరమున శోభించును. అట్టిదే

యారాధ్యము. ఇంతటి విశ్వగౌరవ ప్రయత్నమున సఫలుఁడగు నిక్కవికి నేను హస్తములు మోడ్తును.

ద్రుత ప్రకృతిక విషయమునఁ గవిగారి నిర్ణయము శాస్త్ర సహజము. అజంతమగుతఱి దానికి ద్రుతత్వనామముండిన నుండుంగాక. దానివిూది పరుషములు సరళములగుట వింతగనేయున్నది. భాష్యకారులుసైత విూవిషయమున నిదమిత్థమని నిర్ణయముచూపమి ప్రాచీనతా విస్మృతియనక తప్పదు. నేనీ విషయమున శ్రీరాములురెడ్డిగారితో మనస్ఫూర్తిగ నేకీభవించుచున్నాను. వారి యభిప్రాయము నాహృద్గత ధ్వనియే.

అనన్యసామాన్య ప్రతిభతో నిరంతర నిష్ఠాపూర్వక కృషితో నిర్నిద్ర ప్రవచన సౌభాగ్యముతో నీకావ్యము ననువదించి యాంధ్రుల మన్ననల గ్రహించు శ్రీయుత - వూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు నేఁటియుగమున నద్వితీయులు. ఆకాశ గంగ వడువున ఘుమంఘుమ ధ్వనులతో నాంధ్రభూమికి దుముకుచున్న వీరి కవితలో ధారావాహికయేగాక శాస్త్రమర్యాదలు సంస్కృతి భూషలు సంస్కృత మర్యాదలు త్రిలిఙ్గ పద వివేక విశేషములు తఱచు తమ యునికిని ప్రతిబింబింపఁ జేయుచు నాకర్షించుచున్నవి. ఈ కవిగారి సిద్ధహస్తతకు నోపికకు మనోవైశాల్య విజ్ఞానములకు వేయిమార్లు నేను కృతజ్ఞత లర్పింతును.

ఇట్లు,

షేక్. దాఫ్రూద్ సాహెబ్

హిందీ, & తెలుఁగుపండితుఁడు

ఉస్మానియా కళాశాల

కర్నూలు.

28—3—1953 తేది కావైక్కుడిలో కంబకవి వర్ధంతి సందర్భమున జరిగిన కవి సన్మానము.



1. డాక్టరు అళగప్పచెట్టిగారు సన్మానప్రదాత.
2. పూతలపట్టు శ్రీరాములురెడ్డి ఆంధ్ర కంబరామాయణ కర్త.
3. కున్నక్కుడి స్వాములవారు సన్మాన సభాధ్యక్షులు.
4. సా. గణేశన్‌గారు కంబకవి వర్ధంతి కార్యనిర్వాహకులు.

శ్రీ

విషయసూచిక.

సుందరకాండము.

౧. సముద్ర లంఘన పటలము.		౧
కడలినుండి మైనాకుఁడు లేచుట	...	౫
సురస హనుమంతు నడ్డగించుట	...	౭
అంగారధార హనుమంతుని క్రమింగుట	...	౮
ఆంజనేయుండు ప్రవాళంగిరిం జేరి లంకను గాంచుట	...	౯
౨. పురాన్వేషణ పటలము.	...	౧౦
సూర్యాస్తమయము	...	౧౪
చంద్రోదయము	...	౧౫
హనుమ లంకా ప్రాకారమును సమీపించుట	...	౧౬
లంకాధిదేవత హనుమంతు నడ్డగించుట	...	౧౭
హనుమ అంకను నిగ్రహించి లోని కరుగుట	...	౧౮
స్త్రీల సమూహములో హనుమ సీత నన్వేషించుట	...	౧౯
హనుమ కుంభకర్ణుని గాంచుట	...	౨౧
హనుమ ఇంద్రజిత్తు గృహమును గాంచుట	...	౨౨
అంతర్మందిర పరిఖ నాంజనేయుండు దాటుట	...	౨౩
నిద్రితులగు రక్కసుల హనుమ గాంచుట	...	౨౪
హనుమ రావణుని మేడఁ జేరుట	...	౨౫
హనుమంతుండు విద్యాధరాంగనలఁ గాంచుట	...	౨౭
,, మండోదరిని గని సీతయని భ్రమయుట	...	౨౮
,, రావణుని గాంచుట	...	౨౯
,, రావణుని చంపఁ దెంచుట	...	౩౦
,, సీతం గానమికి చింతిల్లుట	....	౩౧
౩. సీతా సందర్శన పటలము.	...	౩౩
సీత స్థితి	...	,,

సీత రామునిదలంచి పరితపించుట ... 33

రాక్షసస్త్రీలు నిద్రింపఁగా సీత త్రిజటతోఁ దన నిర్వేదముఁ దెలుపుట 3౪

త్రిజట సీత కూఱుట కఱుపుట ... 3౫

,, తన స్వప్నమును సీతకుఁ దెలుపుట ... 3౬

హనుమ సీతను గాంచి యుత్సాహవంతుఁ డగుట ... 3౭

౪. నిందన పటలము ... 3౮

రావణుఁడు సీతను బతిమాలుట ... ౪౧

సీత రావణునిష్కటూక్తు లాడుట ౪౨

౫. స్వరూప సందర్శన పటలము. ... ౪౭

హనుమ శ్రీరాముని రూప మభివర్ణించుట ... ౫౧

సీత యుంగరము గని యానందించుట ... ౫3

హనుమ స్వస్వరూపము జూపుట ... ౫౭

౬. చూడామణి పటలము. ... ౫౯

సీత రామునకు పంపు సందేశము ... ౬౨

హనుమంతుడు సీతకు ధైర్యవాక్కు లాడుట ... ౬3

సీత అనజాళ్లు దెలుపుట ... ౬౭

౭. వన భంగ పటలము. ... ౬౮

౮. కింకర వధ పటలము. ... ౭౪

౯. జంబుమాలి వధ పటలము. ... ౮౦

౧౦. సేనాపతి పంచక వధ పటలము. ... ౮౫

౧౧. అక్ష వధ పటలము. ... ౯౦

౧౨. పాశ పటలము. ... ౯౫

హనుమంతుఁడు బ్రహ్మాస్త్రముచేఁ గట్టువడుట ... ౧౦౦

౧౩. పాశ ముక్తి పటలము. ... ౧౦౧

హనుమంతుడు రావణునకు నీతి గఱపుట ౧౦౭

౧౪. లంకా దహన పటలము. ... ౧౧౪

౧౫. శ్రీ పాద వందన పటలము. ... ౧౧౯

వానరులు మధువనమును పాడుసేయుట ... ౧౨౦

మారుతి శ్రీరామునకు సీతా వృత్తాంతము దెలుపుట ... ౧౨3

యుద్ధ కాండము :: పూర్వ భాగము.

౧. సముద్ర దర్శన పటలము.	...	౧౨౯
౨. రావణ మంత్ర పటలము.	...	౧౩౦
కుంభకర్ణుడు హితము పలుకుట	...	౧౩౪
ఇంద్రజితుని ప్రతాపోక్తులు	...	౧౩౫
విభీషణ నీతి	...	౧౩౬
౩. హిరణ్యకశిపు వధ పటలము.	...	౧౪౧
తండ్రి ప్రహ్లాదుని వివిధోపాయములఁ శిక్షించుట	...	౧౪౨
నృసింహమూర్త్యవిర్భవము	...	౧౫౧
౪. విభీషణ శరణాగతి పటలము.	...	౧౫౫
సుగ్రీవాదులు తమతమ యభిప్రాయములఁ దెలుపుట	....	౧౬౦
హనుమంతుఁడు తనయుద్దేశమును దెలుపుట	...	౧౬౨
శ్రీరాము నభిప్రాయము	...	౧౬౩
శ్రీరాముఁడు విభీషణుని కభయ మొసఁగుట	...	౧౬౬
౫. లంకా వృత్తాంత పటలము.	...	౧౬౯
౬. వరుణ ప్రార్థన పటలము.	...	౧౭౪
వరుణుఁడు రాముఁజేరి శరణు వేఁడుట	...	౧౭౯
౭. సేతు బంధన పటలము.	...	౧౮౧
౮. చార శ్రవణ పటలము.	...	౧౮౬
రావణుఁడు రహస్యమందిరముఁజేరి యాలోచించుట	...	౧౯౦
౯. లంకా దర్శన పటలము.	...	౧౯౩
రాముఁడు సువేలాద్రి శిఖరముఁ జేరుట	...	౧౯౫
రాముఁడు లంకానగర సౌందర్యము లక్ష్మణునకుఁ దెలుపుట	...	,,
౧౦. వానర సైన్యదర్శన పటలము.	...	౧౯౭
౧౧. మకుట భంగ పటలము.	...	౧౯౯
శ్రీరాముని చింత	...	౨౦౧
౧౨. వ్యూహ నిర్మాణ పటలము.	...	౨౦౪
౧౩. అంగద దౌత్య పటలము.	...	౨౦౭

౧౪. ప్రథమ యుద్ధ పటలము. ... ౨౧౨

సుగ్రీవుఁడు వజ్రముష్టిం జంపుట ... ౨౧౫

తూరుపు వాకిటి యుద్ధము ... ౨౧౬

ప్రహస్తుని యుద్ధము ... ౨౧౭

రావణుఁడు రణమున కేగుట ... ౨౧౮

రాముఁడు రణసన్నద్ధుఁ డగుట ... ౨౧౯

లక్ష్మణ యుద్ధము ... ౨౨౨

హనుమ ! దారుణ ముష్టి యుద్ధము ... ౨౨౪

రావణశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట ... ౨౨౮

రామ రావణ ప్రథమ యుద్ధము ... ,,

౧౫. కుంభకర్ణ వధ పటలము. ... ౨౩౨

రావణుఁడు మాల్యవంతునకు రాముని పరాక్రమాదులు తెలుపుట ... ౨౩౩

కుంభకర్ణుని మేలుకొలుపుట ... ౨౩౬

రావణునకుఁ గుంభకర్ణుఁడు హిత ముపదేశించుట ... ౨౩౮

విభీషణుఁడు రామునకుఁ గుంభకర్ణు నెఱిఁగించుట ... ౨౪౧

విభీషణ కుంభకర్ణుల సంభాషణము ... ౨౪౩

కుంభకర్ణుని యుద్ధము ... ౨౪౬

లక్ష్మణ కుంభకర్ణుల సమరము ... ౨౫౦

సుగ్రీవ కుంభకర్ణుల యుద్ధము ... ౨౫౪

రాముఁడు కుంభకర్ణుని గూల్చుట ... ౨౫౬

౧౬. మాయా జనక పటలము. ... ౨౬౨

సీత రావణు దూషించుట ... ౨౬౪

సీత మాయాజనకుం బడయుట ... ౨౭౦

రావణుఁడు కుంభకర్ణ మృతికై విలపించుట ... ౨౭౧

౧౭. అతికాయ వధ పటలము. ... ౨౭౩

దేవాంతకుండు హనుమంతునిచేఁ గూలుట ... ౨౭౪

అతికాయుఁడు లక్ష్మణుచేఁ గూలుట ... ౨౭౩

వరాంతకుఁ డంగదుచేఁ జచ్చుట ... ౨౭౬

ఉన్మత్తుఁడు నీలునిచేఁ గూలుట ... ,,

బలమత్తుఁడు ఋషభునిచేఁ జచ్చుట ... ౨౭౭

సుగ్రీవుఁడు కుంభుని చంపుట ... ,,

నికుంభుని హనుమంతుఁడు కూల్చుట ... ౨౯౯

ధూమ్యమాలిని రావణు నిష్ఠురోక్తులాడుట ... ౨౯౦

౧౮. నాగపాశ పటలము. ... ౨౯౨

ఇంద్రజితుఁడు శపథవాక్యములాడుట ... ౨౯౩

వానర సేనానాయకుల సమరము ... ౨౯౬

ఇంద్రజిత్తు వానరులపైఁ గసిమసఁగుట ... ౨౯౭

ఇంద్రజి ల్లక్ష్మణ యుద్ధము ... ౩౦౦

ఇంద్రజిత్తు నాగపాశముచే లక్ష్మణాదుల బంధించుట ... ౩౦౭

విభీషణుఁడు లక్ష్మణు నవస్థంగని దురపిల్లుట ... ౩౦౯

గరుడుఁడు రాఁగా నాగపాశము వీడుట ... ౩౧౨

యుద్ధ కాండము :: ఉత్తర భాగము.

౧౯. సేనానాయక వధ పటలము ... ౩౧౯

రావణుఁ డింద్రజితుని చక్రరక్షకుల ముక్కులు గోయ నాజ్ఞాపించుట ,,

ధూమ్రాక్షుండు హనుమంతునిచేఁ గూలుట ... ౩౨౪

మహాపార్శ్వుఁ డంగదునిచేఁ జచ్చుట ... ,,

నీల మాల్యవంతుల యుద్ధము ... ౩౨౫

ఋషభ వజ్రదంష్ట్రుల సమరము ... ,,

పిశాచుని యుద్ధము ... ౩౨౬

౨౦. మకరాక్ష వధ పటలము. ... ౩౨౯

మకరాక్షుఁడు రామునితోఁ బోరి మడియుట ... ౩౩౦

రక్తాక్షుఁడు శంఖుఁడు నల పనసులచే నంతమొందుట ... ౩౩౯

౨౧. బ్రహ్మాస్త్ర పటలము. ... ౩౩౦

తనసైన్యముపాటు నింద్రజితుండు కాంచుట ... ౩౩౭

హనుమని సింహనాదము ... ౩౩౩

లక్ష్మణుఁడు రాము ననుజ్ఞంగొని యింద్రజితునితోఁ బోరుట ... ౩౩౪

మహోదరుని యుద్ధము ... ౩౩౮

ఆంజనేయుండు కుంభకర్ణుని వ్రజదండముం గొని దైత్యుల నుఱుమాడుట ... ౩౩౯

హనుమంతుఁ డకంపనుం జంపుట ... ౩౪౦

మారుతి లక్ష్మణుని వెదకుచుఁ బోవుట ... ౩౪౧

ఇంద్రజిత్తు లక్ష్మణాదులపై బ్రహ్మాస్త్ర మేయుట ... ౩౪౪

శ్రీరాముఁడు మరలివచ్చి పాలికలనిం గాంచుట ... ౩౪౫

శ్రీరాముఁడు లక్ష్మణుంగని పరితపించుట ... ౩౪౬

వేలుపుల విలాపము ... ౩౪౮

౨౨. మూర్ఛిత రామ లక్ష్మణ సందర్శన పటలము. ... ౩౪౯

త్రిజట సీత నూఱడించుట ... ౩౫౦

౨౩. సంజీవన శైల పటలము. ... ౩౫౩

ఆంజనేయుండు సంజీవనిం జేఁబోవుట ... ౩౫౬

జాంబవ ద్విభీషణులఁ గాంచి రాముఁడు పరితపించుట ... ౩౫౯

జాంబవంతుఁడు రాముని తేర్చుట ... ౩౬౦

౨౪. హాలాహాన నటన పటలము. ... ౩౬౩

౨౫. మాయా సీతా పటలము. ... ౩౬౪

వానరులు లంకం గాల్చుట ... ౩౬౬

ఇంద్రజిత్తు మాయాసీత తల దఱుఁగుట ౩౬౭

ఇంద్రజి త్తయోధ్య కేగెనని విని రాముఁడు చింతించుట ... ౩౭౧

విభీషణుఁడు తుమ్మెదయై జానకిం గాంచి వచ్చుట ... ౩౭౩

౨౬. నికుంభిలా యాగ పటలము. ... ౩౭౪

హనుమంతుఁ డింద్రజితు నుపాలంభించుట ... ౩౭౬

మేఘనాదుఁడు హనుమనికిం బ్రత్యుత్తర మిచ్చుట ... ౩౭౯

ఇంద్రజి ల్లక్ష్మణ యుద్ధము ... ౩౮౩

మేఘనాదుఁడు విభీషణుని నిందించుట ... ౩౮౪

౨౭ ఇంద్రజి ద్వధ పటలము. ... ౩౯౦

౨౮. రావణ శోక పటలము. ... ౩౯౪

౨౯. సేనా సందర్శన పటలము. ... ౪౦౩

మాల్యవంతుఁడు సేనాపతులకు రామ విక్రమాదులు తెలుపుట ... ౪౦౭

౩౦. మూలబల వధ పటలము. ... ౪౦౯

వేలుప్ర లసుర బలముఁ గాంచి శంకించుట ... ౪౧౦

వానరులు మూలబలముఁ గాంచి పాఱుట ... ౪౧౧

శ్రీరాముఁడు రాక్షసబలము మఱుమాఁడుట ... ౪౧౬

వహ్ని దానవసేనలఁ బ్రోత్సహించుట ... ౪౨౧

రాముఁడు గాంధర్వాస్త్రము సంధించి విడుచుట ... ౪౫౫

౩౧. రావణ శక్తి పటలము. ... ౪౩౦

రావణశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట ... ౪౩౨

౩౨. వానర రణరంగ దర్శన పటలము. ... ౪౩౪

౩౩. రావణ రణరంగ దర్శన పటలము. ... ౪౩౭

౩౪. రావణ రథారోహణ పటలము. ... ౪౪౦

౩౫. రామ రథారోహణ పటలము. ... ౪౪౨

౩౬. రావణ వధ పటలము. ... ౪౪౪

రామునిచే మహోదరుఁడు కూలుట ... ౪౪౫

రామ రావణ సమరము ... ౪౪౭

రాముఁడు రావణుని తలలఁ దెగఁ జేయుట ... ౪౫౫

రావణుఁడు మూర్ఛిల్లుట ... ౪౫౬

రాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణుఁ గూల్చుట ... ౪౫౮

రాముఁడు రావణుని వీఁపునందలి గాయములఁ గాంచి శంకించుట ౪౫౯

విభీషణుని చింత ... ౪౬౦

మందోదరి విలాపము ... ౪౬౨

౩౭. శ్రీరామ నివర్తన పటలము. ... ౪౬౪

హనుమంతుఁడు సీతకు రామ విజయము తెలుపుట ... ౪౬౫

అప్సరసలు సీత నలంకరించుట ... ౪౬౭

శ్రీరాముఁడు సీతను కఠినోక్తు లాడుట ... ౪౭౦

సీత అగ్నిం జొచ్చుట ... ౪౭౨

రాముని పురుషోత్తమత్వమును నలువ వెల్లడించుట ... ౪౭౪

శంకరుఁడు దశరథు నటకుఁ బిలిపించుట ... ౪౭౬

వేలుపులు రాముని మోరిక లాసఁగుట ... ౪౭౮

సీతారామలక్ష్మణులు పుష్పకము నధిరోహించుట ... ౪౭౯

రాముఁడు సీతకు త్రోవలోని చిత్రములఁ జూపుట ... ౪౮౦

భరద్వాజుఁడు శ్రీరామాదులకు విందు పెట్టుట ... ౪౮౨

భరతుఁడు రాముని రాఁకిఁ బరితపించుట ... ౪౮౪

కౌసల్య భరతు సమాధానపఱచుట ... ౪౮౫

హనుమంతుఁడు భరతుని చేరుట	...	౪౮౭
భరతుఁడు రాముని రాక విని యాసందించుట	...	,,
భరతున కాంజనేయుండు రాము నుదంతము తెల్పుట	...	౪౮౯
గుహుఁడు రాముని కానవచ్చుట	...	౪౯౩
భరతుఁడు శ్రీరామాదులం గాంచుట	...	౪౯౪
3౮. శ్రీరామ పట్టాభిషేక పటలము.	...	౪౯౭
సుగ్రీవాదులు నగరునందలి చిత్ర దృశ్యములఁ గాంచుట	...	౪౯౯
రాముఁడు పట్టాభిషిక్తుఁ డగుట	...	౫౦౧
3౯. వీడుకోలు పటలము.	...	౫౦౨

శ్రీరస్తు.

కంబ రామాయణము.

సుందరకాండము.

—: ౧ సముద్ర లంఘన పటలము :— (౯౫)

మ॥ కలఁకం జీఁకటి రజ్జువే భుజగమై ♦ కన్పట్టు చండాన నీ
యిల మాయం జనియించు మోహ నిచయం ♦ బీగుఁ సమస్తంబు నే
విలసత్తేజముఁ గన్న నట్టి పరుఁడే ♦ విల్లంది లంకాపురిఁ
గలనఁ గెల్పు వహించె నండ్రు విబుధుల్ ♦ గణ్య ప్రమాణంబులఁ ౧

ఉ॥ అత్తఱి వీరరత్నము మ ♦ హాబలపుత్రుఁడు దేవలోకమున్
జిత్తము రంజిలంగఁ దన ♦ చేరువఁ గాంచి యిదేమి లంకయా?
మత్తిలినాఁడనే? యనుచు ♦ మాన్యులు వొందెము నాకమిద్ది రా
జోత్తముదేవి యిందరయ ♦ నుండద యంచు మరల్చె భావమున్. ౨

శా॥ లంకాద్వీప వనంబులున్ గనక ♦ మాలా విస్ఫురద్ద్వారముల్
పొంకంబౌ మణిసౌధవీథులును పెం ♦ పుం గాంచు దుర్గంబులున్
శంకాతంకము లేక గాంచుచు జగ ♦ త్సందోహముల్ దిక్కులున్
సంకోచించి వడంక బాహువుల నా ♦ స్ఫాలించె ఝ్ఝేడించుచున్. 3

మ॥ విమలాత్మ్నం డట నూది త్రొక్క గిరియున్ ♦ వేక్రుంగి గర్భంబు చీ
లి మహిన్ ప్రవాలిన ప్రేవులంబలె గుహా ♦ లిన్ దుర్విష జ్వాలికా
నముదగ్ర స్ఫట దంష్ట్రికా భయద దు ♦ ష్ట వ్యాళ సంఘంబు ఝ్ఝే
ళములం ప్రక్కుచు దొర్లుచున్ వెలువడెన్ ♦ లావేది దుర్భేద్యమై. ౨

ఉ॥ నెమ్మదిఁ గందరంబులను ♦ నిద్ర యొనర్చు మృగేంద్రపాళి ర
క్తమ్ములు ప్రక్కుచచ్చటనె ♦ క్రందడఁగన్నశియించెఁ బక్షి సం
ఘమ్ములు సాగరంపు లయ ♦ కాల విఘోషము సిగ్గిలంగ శ
బ్దమ్ము లొనర్చుచుం బఱచె ♦ భానుని కాంతి మఱుంగుపుచ్చుచున్.

చ॥ కరిణులు తోఁకలన్ ముడిచి ♦ గాత్రములన్ గుదియించి కర్ణముల్
పరపగు వెన్నుదాఁక వడిఁ ♦ బ్రాణభయంబునఁ గంపమంద త
మ్మొరయుచు వెంటనంటఁ గరి ♦ యూథము తొండము తోడఁ బాదపో
త్కరములఁ గెల్లగించికొని ♦ దవ్వుల కేగెను గీఁకవెట్టుచున్. ౬

తే॥ అమ్మహేంద్రదాన మించునా♦నతిశయిల్లు, కొమ్ములుం బొడిగా మిడుఁ♦గుఱులు చెదర
వెన్న లగలంగ బెబ్బులుల్♦బెదరి పాఱె, కనులు విప్పని కొదమలఁ♦గవ్వికొనుచు

ఉ॥ భూధరరాజ మప్డు తన ♦ పొల్పు చెడంగ వడంకి క్రుంగ వి
ద్యాధరులెల్లఁ గేల నడి ♦ దంబులతోడను డాల్లతోడ భూ
మిధరమందునుండి వడి ♦ మిగాదికి లేచుట చూడ నొప్పె నా
యోధనమందు కాలి యడు ♦ పుజ్జగిలం బయికేగు వైఖరిన్. ౯

చ॥ శరదము లర్కచంద్రు లుడు ♦ సంతతి నిల్కడ దప్పఁ గ్రుంగి యు
ర్వర దిగఁబడ్డ పర్వతము ♦ వాఁడి నఖంబులు లావు బాహువుల్
మురువుగ నొప్పు వాయుజుఁడు♦మూఁవునఁ గంబమువోలె నుండఁగా
శరధి మునుంగు నోడయను ♦ జానునఁ దోఁచెను చూడ్కి కబ్బమై. ౯

ఉ॥ గైరిక మింగిలీకమును ♦ గందము పుప్పొడి చెందిరంబు నిం
డారఁగఁ బూసికొంచు నచ ♦ లాపగలెల్ల ధరిత్రిపై వడిం
గాఱుట చూడ నొప్పె గిరి ♦ గర్భము ప్రేలఁగఁద్రొక్క రక్తముల్
ధారణిఁ జింది వెల్లువయి ♦ తర్లిన విన్నను వొంది యత్తఱిన్. ౧౦

చ॥ శరనిధిఁ ద్రచ్చు మందరము ♦ చాడ్పున నగ్గిరి రాజ మప్డు ది
ర్దిరఁ దిరుగంగ నందలి యు ♦ త్రిప్రవరుల్ తపముల్ ముగించి చె
చ్చెర విలయంబొకో యనుచుఁ ♦ జింత వహించుచు దేహబంధముల్
విరియక మున్నె తామెగిరి ♦ వెళ్లిరి మోక్షము చేరు వైఖరిన్. ౧౧

ఉ॥ భానుని పోలు కాంతిగల ♦ పర్వత ముబ్బి పటాలుమంచు బీఁ
టూనఁగ సుందరుల్ వడఁకి ♦ యొక్కటఁ గౌఁగిలిఁ జేర ఖేచరుల్
మానుగ వెండికొండ దశ ♦ మస్తకుఁ డెత్తుడు నల్లలాడ శ
ర్వాణి పరిష్వజింపఁ గను ♦ పట్టిన శంభుని పోలి రయ్యెడన్. ౧౨

చ॥ ఒడలిని చేరు మాధవక ♦ మోరిమితోఁ దెలివిన్ వదల్పఁ గిం
కడరిన వేల్పు టింతులు భ ♦ యంపడి యల్కల వీడి యూఁటం
బడసి నిజేశులం గలిసి ♦ పైకి వడిం జనుచుండి విస్మృతిన్
విడిచిన కీరపోతములఁ ♦ బిల్చుచు నంకట మంది రత్తఱిన్. ౧౩

తే॥ నాకులును తాపసులుఁ దక్క♦లోక పతులు, జ్ఞానులును వచ్చి వసుసలై♦పూని నిలిచి
పూవులం జల్లి పావనీ! పోయిరమ్మ, యనుడు హానుమయు వేగిర♦మందె నెడఁద.

మ॥ విజయప్రాభవశీల! శైలనిభహం ♦ వీరా! పొనుంగైన కుం
భజుఁడే త్రావిన వారిరాశి యన నే ♦ మాత్రంబు నాకిద్ది య
క్కజమే దాఁటఁగ నంచు నెంచుచు నల - ట్యస్ఫూర్తిమై దాఁటి భూ
మిజ నాలంకను కాంచి రమ్మనుచుఁ ద - న్మిత్రుల్ ప్రశంసింపఁగన్. ౧౫

ఉ॥ పావని తాల్చినట్టి ఘన ♦ బంధుర రూపము లంక దాఁటనే?
యావలికేని పోవఁ దగి ♦ నట్టిది యంచు మహాద్భుతంబునన్
దేవత లెల్లఁ జూడఁ గపి ♦ ధీరుఁడు మున్నుగ వంగి పాదముల్
లావున నూని త్రొక్కి విపు ♦ లన్ దిగఁబాఱె మహేంద్ర మయ్యెడన్.

ఉ॥ వాలము పైకి నెత్తి బలు ♦ పాదములం గుదియించి నక్షమున్
బోలఁగఁ గ్రుంచి యంసములు ♦ పొంగఁగఁ గంఠము వంచి బాహువుల్
వాలిక ముందు చాఁచి తల ♦ బ్రహ్మపదంబును ముట్టఁ బెంచి నే
త్రాలల లంకపై నిగుడ ♦ దర్పముతో వెస దాఁటె మింటికిన్. 02

తే॥ హనుమ యారీతి నెగయంగ ♦ నతనితోడ, విభుని కార్యంబుకై పోవు ♦ విధము దోఁపఁ
దరువులును పెనుశిలలును ♦ ద్వారదములును, తక్కు ఘన వస్తువులు వియ ♦ త్థలికి నెగసె.

ఉ॥ మారుతవేగుఁడైన హను - మంతుఁడు నింగికి నట్లు దాఁటగా
బోరున వెంటలేచు విట ♦ పుల్ పెనుగుండ్లును తక్కు ప్రాణులున్
వారక దక్షిణం బరిగి ♦ వైళమ లంకను చేరు శక్తి పెం
పారమిఁ ద్రోవఁబడ్డ క్రియ ♦ నంబుధిలోఁ బడియెన్ గుభాలునన్. 01

చ॥ గగనమునన్ వడిం బఱచు ♦ గాడుపు పట్టి మహోగ్రగోర్ధతిన్
మృగములు మ్రాఁకులున్ లతలు ♦ మిక్కిలి సంద్రము పొంగునట్లుగా
దిగఁబడి యెల్లెడం బరవి ♦ ధీరుఁడు రాముఁడు కిన్క నూను ముం
దుగనె పయోధి యందయిన ♦ తోరపు సేతువు వోలె నేర్పడెన్. 20

చ॥ ఉరవడిచేత భేదిలె మ ♦ హోదధి క్రిందటి నాగలోకమున్
విరివిగఁ గాననయ్యె మణి ♦, బృందము కన్నుల మిట్టి పాటుగా
మెఱసెఁ దదున్నతిం గని స ♦ మీరణ పుత్త్రకుఁ డేను నాగరా
డ్వరభువనంబు గాంచఁ దగు ♦ భాగ్యము గాంచితి నంచు మోదిలెన్.

ఉ॥ తెక్కలతో మహార్ణవము ♦ వ్రీలఁగ నేగి సురామృతంబు పే
రుక్కునఁ దెచ్చినట్టి విహ ♦ గోత్తము సత్త్వము నెల్ల వేళలన్
మిక్కిలి పల్కుచుండెడు స ♦ మీరణ భోజులు వెండి తార్క్ష్యుఁడే
యిక్కడ కేగుదెంచె నని ♦ యెక్కువ భీతిలి పాతి రెల్లెడన్. 23

మ॥ లయకాలానలుపోల్కి నేగు కపిజా ♦ ల వ్యాఘ్రు వేగోన్నతిన్
సయిఁపన్ లేక చలించి తూలు తిమి మ ♦ త్స్య గ్రాహ పాఠీన సం
చయముల్ తెట్టెలు దేల నంబుధి మహా ♦ సంక్షోభముం బొందఁ ద
ద్రయ వీచీ నికరంబు మున్నుగనె మోఁ ♦ దం జొచ్చె లంకాపురిన్.

చ॥ సకల చరాచరంబుల ద ♦ శల్ వచియింపఁగ నేల? దిక్కరుల్
కకపికలయ్యెఁ బంతమున ♦ గాడుపు మేరువు నూఁపువేళ నా

సికరము పెల్లగిల్లి కడు ♦ శీఘ్రగతిన్ జలరాశిమీఁదఁ గం
దుకగతిఁ జిట్టునం జరుగు ♦ తోయము దోఁచెఁ గపీంద్రుఁ డేగుచోన్.

ఉ॥ మండలధార నేగు వెలి ♦ మావుపయిం జను వజ్రి కంటికిన్
నిండుగ భారమై పరఁగు ♦ నెవ్వడిఁ గొండలు వారిరాశి భూ
మండల మొక్కయంజగొను ♦ మాత్రముగాఁ గనుపట్టుచుండ బ్ర
హ్మాండములెల్ల నొక్కటగు ♦ నట్లుగ నేగెను పుష్పకంబు నాన్. 32

తే॥ వేల్పులు నుతింప మునులు దీ♦వింప జనులు, మొక్కఁ మారుతి వగమది♦మును కొనంగ
దానవుని కసిదీఱ మ♦ర్దనము సేయ, శివుని విడి చను కైలాస♦శిఖరిఁ బోలె.

తే॥ బ్రహ్మకంటె విజ్ఞాని యౌ♦బ్రహ్మచారి, ధర్మవర్తనుఁ డేగుచోఁ♦దడవునుండి
యెడసియున్న త్రికూటమ♦కొడుకుఁజూడ, మేరు వాశుగగతి నేగు♦తీరుదోఁచె.

చ॥ పలపల బ్రుంగఁదారకలు ♦ స్వర్గము క్రుంగఁ బయోధి పొంగ ది
క్కులు వడి భ్రమంగఁ బెన్నుహాలు ♦ కొండలు పాదగలంగ మేరువున్
వెలవెల చెంగ రాఘవుని ♦ విశ్రుత సాయక మట్టు లేగు క
ర్వలి కొడుకొప్పెఁ గల్పమునఁ ♦ బర్వ ప్రచండ సమీరణుం డనన్.

తే॥ పంక్తికంఠుఁ డింద్రియములఁ♦బదిల పఱచి, తివిరిచేయు తపంబు పూ♦ర్తిగ నశించె
ననెడు సూచన నుత్తర♦మున జనించి,దక్షిణము ఓవు భానుచం♦దమ్మ్ము దోఁచె.

తే॥ క్రూరులు వసించు లంకను♦చేర జంకి, యితర పురముల నుండంగ♦నిచ్ఛ లేక
రాము శరణంబు నొంది మ♦రల వసింప, నరుగు ధర్మ్మనాజ్ఞాచక్ర♦మనఁగ నొప్పె.

తే॥ ఒడలికాంతి పెంజీఁకటి♦నెడలఁ దోలఁ, గనకగిరి సిగ్గిలంగ నా♦కసము నంటు
దీర్ఘభుజుఁ డంతవేళ ను♦దీచి దిశను, వికటముగఁ బుట్టి వచ్చెడు♦విధుని పోలె.

తే॥ వెన్ను నాజ్ఞచే లావు చూ♦పింపఁ గోరి, గిరులు వెన్నంట మొగుళ్ళులు♦కెరలి తూల
జలధులు గలంగ దైత్యుల♦తెలివి చెడఁగ, వడిగ నెగసెడు గరుడుని♦పగిదిఁదోఁచె

చ॥ సురుచిర పుణ్యు లొందుటకు - సూటిగఁ బేర్పుగ నొప్ప, నొక్కఁ బే
చరణమునన్ ముకుందుఁడు వ ♦ శంపడఁ గొల్చిన లోకజాలమున్
బెరయుచు దాఁటి యెల్లరును ♦ బెగ్గడిలంగ మరుత్సుతుండు తా
నురవడిఁ గాలపాశమన ♦ నొప్పిన వాలునఁ గొల్చె నత్తఱిన్. 33

ఉ॥ శ్లోళితముం బొనర్చి వడిఁ ♦ గ్రీడగ నంబుధి దాఁటు వీరు లాం
గూలము చూడ నొప్పె శ్రుతి ♦ గోచరు రాము దయాబలంబుచేఁ
జాలిన యాంజనేయుఁడను ♦ చక్కటిఁ దోడుగఁ గొంచు గర్వ దై
త్యాలికి జంకి వెంటఁ జను ♦ నంతకు పాశముఁ బోలి యయ్యెడన్. 34

తే॥ శౌరి యాజ్ఞచే గరుడుండు ♦ చేరినంత, కనకగిరిఁ జుట్టి గట్టిగాఁ ♦ గవ్వికొన్న

చిలువతేఁడు చలించి కుంఱడలము వీడి, యవలి కేగు బాగున నొప్పెనను మవాలు.

క॥ హనుమఁడు వెడలెడు వేగం, బునఁ బుట్టిన గాలివీవఁబొలుపతి యొండొం
టిని తాఁకి విఱిగి పడి జడ, ధిని మునిఁగె విమాన చయములిదివ్యులు బెగడఁగ.

క॥ వడి నేగు మారుతిం గని, చిడిముడి పడి విబుధు లితనిఁచింతన మేదో?
బెడిదులు గల పురిదాఁకనె, నడచునో కడచునో యటంచునిఁనడిఁకి రెడఁదలఁగ.

తే॥ హనుమ మేని వాయువున దిఱిశాంతములకు,నడరు కడలియుఁగలగుండుఱవడిచెడంగఁ
బొడవువని గ్రంథములఁజెప్పఁబడుచునుండు, తిమి తిమింగిలములుచచ్చిఁతెప్పదేలె.

తే॥ అనదృశాత్మఁడస్లేగుచోఁనలవు వేగ, మొసఁగు నిశ్చల దీర్ఘ బాహువులు రామ
లక్ష్మణులు కరుణాళువులిక్కడఁక ముందు, పోవు పోలిక గనిపించెఁపొలుపు మీఱ

—: కడలినుండి మైనాకుఁడు లేచుట :—

తే॥ మదకరీంద్రముఁ బోలినఁమారుతి యటఁ, బవనునలె నేగ మైనాకఁపర్వతంబు
నడుమలేచెను కలశాబ్ధిఁ నడుమ నుండి, త్రచ్చుతఱి లేచు నై రావతంబు కరణి.

తే॥ వేయి బంగరు శిఖరముల్ ♦వెలయ నతము, పాఱు సెలయేళ్లు తెలివల్లె♦వాటుగాఁగ
నసుర బాధల నడఁగింప♦నబ్ధి నిద్ర, వీడి వెసలేచి వచ్చిన♦వెన్నుఁడనఁగ రగ

చ॥ నెఱిఁ జదువంగలేక విన-నేరక యింద్రియలోలుఁడైన వే
దులు మెడ నిక్కు కైవడిని - తోరపు భారముచేఁ బయోనిధిఁ
విఱిగి మునుంగుచుండు తఱి - వెన్నుఁడు కచ్ఛపమై వహింపఁగా
నురవడిఁ బైకి లేచిన మ-హోన్నత మందర శైల వైఖరిఁ ౨౨

తే॥ నెగయ ననువుగా నొక్కలు-నెగడు చుండఁ, గ్రమకాంతితో గంభీర♦కంధిఁజీల్చి
కొనుచుఁ జని సుధ నాగుల♦కొనరనిచ్చి, లేచునట్టి సుపర్ణుని ♦ లీల యనఁగ.

తే॥ మొదలుతుదియెఱుంగఁగరాక♦మొనయువిష్ణు,కరుణచేఁదొల్తజలమందు♦గలిగిసకల
జగములను సృష్టి సేయంగఁ-జాలినట్టి,యజుని కన్నట్టి యాహార♦ణ్యాండ మనఁగ

తే॥ తన్నుమునునీటఁ గాంచిన♦తండ్రిఁ గనక, సత్కృతులఁ జేయలేనని♦గ్రస్త తలఁచి
యంద మునిఁగి మహాతపం♦బాచరించి, పూర్తి గావించికొని లే చు-పొలుపుదోఁప

ఉ॥ తానిడుమాల లెక్కిడని ♦ తప్పున కోర్వఁగలేని పూని కో
పానఁ బయోనిధిం బడిన♦భాగ్యము లెల్లను వెండి యాయ శ్రీ
శామఁడు పూనునాఁడు కెల ♦ సంబున దివ్యులు దైత్యులుఁ వడిఁ
జానుగఁ జిల్కఁ బొల్కడలిఁ ♦ జయ్యనఁ దోఁచిన చంద్రుఁడో యనఁ.

సీ॥ ఒకవంక నెఱుపు వే♦ఱొకవంక నలుపునౌ, ఘన శరీరచ్ఛాయ♦గడలు కొనఁగ
పవడంపుఁ దీవల♦పఱుపు గాత్రముతోడ, కమనీయ ఘనశిఖ♦రములు వెలయ

గుహాలనక్రములు మే♦లొక్కొని నిశ్వసింపంగ, ముత్తెంపుఁ బుర్వులు♦ మొనసి మొరయు
పటిక బండల మీఁది ♦ పండు మౌక్తికములు, తివిరి చందురు డాలు♦దీలు సేయు
తే॥ రత్నరాశి వెలుఁగు శిఖ♦రములు హస్తముల విధంబునఁ గానరా♦జలధి మునిఁగి
మణుల మొత్తముల్ చే వారి♦కొనుచుఁ బైకి, లేచి వచ్చెడు మానిసి♦లీలదోఁప.
తే॥ సౌధములమీఁద వెలయు ధ్వ♦జంబులట్లు, నిర్ఝర శ్రేణి తెల్లనై♦నెఱసి పఱవఁ
బనిగ వనధివలన వెలి♦వడిన కతనఁ, ద్రుళ్లి దొనలలోఁ బెను మీలు♦త్రొక్కటపడ.
తే॥ శత్రు షట్కంబు ముప్పగ♦సమయఁజేయు, జ్ఞాన మొప్పార శంకలు♦మానువారి
కరణి సర్పముల్ గుహలలోఁగట్ట మొంది, బయల నప్పు డూర్చుచు హాయి♦వడసి నిలువ.

చ॥ అతులిత ధీరుఁడౌ హనుమ♦యద్దమునై నొక యుద్ధిగింజ యొ
క్కతడవ దొర్లులోపల స ♦ కాశమునఁ గగనంబు నంటి ది
క్కతులకుఁ బర్వి నిల్చిన యు ♦ దగ్ర మహీధ్రము నక్కజంబుతోఁ
గొతుకుచుఁ గాంచి యేమిది యొ♦కో యని యించుక చర్చ సేయుచున్.

ఉ॥ ఇయ్యది వార్ధినుండి పయి♦కెక్కి నిలంబడెఁ గారణంబు లే
కియ్యెడఁ బొద మూన్చుటయు-నెగ్గగు నంచెద నిశ్చయించి దా
నయ్యవనీధరం బెగసి-యవ్వల డొల్లఁగ మొమ్ముతో వెసన్
వ్రయ్యఁగఁ దాఁకి యవ్వల ది♦వంబును దాఁకఁగ దాఁకె మింటికిన్.

తే॥ జలధినుండి లేచిన గిరి-వరుఁడు తలరి, యురలి చలియించి చింతించి♦మరల లేచి
మనుజరూపంబుతో నిల్చి♦మా-ననీయ! విన్నపం బొండు వినుమని - వినిచె నిట్లు.

సీ॥ పగవాఁడనుచు మది♦భావింప వలదయ్య, తొల్లి కొండలు రెక్క♦లుల్ల సిల్ల
భువనంబులకుఁ గీడు♦పొనరించు చుండ నిం,ద్రుఁడు వాని యెఱుకలు♦తుంట్లుగాఁగఁ
ద్రెంచిన తఱి వాయు♦దేవుండు ప్రేమతో, నీచోట ననుఁ చేర్చి♦కాచినాఁడు
మిత్ర పుత్రుండవను♦మేల్మి ప్రేరేఁప నా, వలన వేఱగు మేలు♦కలదె యనుచు

తే॥ నరసి యిట వచ్చినాఁడ మ♦హాత్మ! నీవు, రమ్యకాంచనమయ శిఖ♦రంబులందు
కొంత విశ్రాంతి గొని పొమ్ము-కూర్మమీఱి, నేనుధన్యుఁడ నౌదు నీ♦హితమువలన.
తే॥ నీతినిధి రామునాజ్ఞఁ బూ♦నిన కసీంద్రుఁ, డమరులు సుఖింప జానకి♦నరయ వచ్చె
మంచియదను, నీ భాగ్యమ్ము♦మాఁగె ననుచు, వాహినీపతి సెలవిచ్చి♦పంపినాఁడు.
తే॥ తల్లికంటె మేలని నన్ను♦దలఁచి యిందు, కొంతశ్రమ దీర్చికొని విందు♦గొందుగాక
యింటి కేగుదెంచినపుడె♦హితుల సక్క, రింపకున్న వేఱొండేది♦యింపు నింపు.
క॥ అను నాతని నయ వాక్కుల, విని పావని యితఁడు హితుఁడు♦వీమలుఁ డనుచు న
మ్మ్మనమునఁ దలఁచి స్మితుండయి, తను చూడఁగ నెదుట నిలిచి♦తద్దిరివరుతోఁ.

చ॥ శ్రమ మిక యింత లేదు రఘు శ్రీ రామ పదాంబుజ చింతనంబుచే

నమల మనస్క! నాయకుని కా యానతి నాదగు కోర్కి తృప్తిగా
నమరక మున్నె యోగిరము కా నాదటఁ గైకొనఁజాల నీదు ప్రే
మమె ననుఁ తృప్తుఁ జేసె విను-మాన్యత ననున్నయుఁ గొన్న యట్లెకా?
ఉ॥ వేఁడకమున్నె పిల్చి యిడు - వీరుల, వేఁడిన నిచ్చువారలఁ
బోఁడిమి సంస్తుతింప నిడు - పూరుషులందు గుణంబె ముఖ్య మీ
పాడగు దేహమం దిడెడు - పాటికి నెమ్మొకకంబె నున్నదే?
డూడిగ ముండునేమి మతి - యుర్వీని మక్కువకంబె హెచ్చుగఁ? జీవ
తే॥ వడిగ నేగి త్రికూటాద్రి కా పైని లంకఁ, జేరి యేలిక పని పూర్తికాఁచెందునేని
మరలి వచ్చుచో నీ విందుకాపెరిమఁ గొందు, ననుచు సత్యప్రతిజ్ఞుఁడాకాహనుమ వెడలె.

చ॥ గగనమునందు ప్రొద్దు నెద కా గందును రిక్కలు స్ఫర్వివూనముల్
మొగుళులు నొక్కచోఁ గలిసి కా ముద్దగఁజేరఁగనయ్యె వేఱు వే
ఱుగఁ గల వస్తుజాలములు కా ఱువ్వున వీచెడు గాలిచేత నొ
క్క గమిగఁ జేరు నప్పగిది కా గాడుపుపట్టి గమించు నుర్వఁడిఁ. ౬౦

చ॥ జడనిధి నుద్ధతిం జను ప కా జాహితు వేగముఁ గాంచి భాస్కరుం
డడుగిడలేని శైశవము కా నండె మదీయ రథంబు మీఁదికిఁ
దుడుకున దూఁకె నేరి పయి కా దూఁకఁగ నిప్పుడు నిశ్చయించె నీ
జడియని దిట్టయంచు మది కా జంకు వహించుచు నుండెనయ్యెడఁ. ౬౧

ఉ॥ కత్తినిపోలు వాఁడి పలుకాకాంతి నభోమణిచెంత వెల్లఁ బై
కెత్తిన తోఁకతోడ విరి కా యించిన మేను నభంబుఁ గప్పఁగా
నత్తఱి రాహుఁబోలె నతఁ కా డడ్డునఁ జీఁకటి పైని కాంతి రే
కొత్త మహోపరాగ దిన కా మో యన నొప్పె జగంబు చూడఁగఁ.

—: సురస హనుమ నడ్డగించుట :—

తే॥ ముజ్జగంబుల కష్టంబుకాలుజ్జగింప, సమ్మతించి పచ్చిన కపికాచందము సత్త్వ
మెంత కొలఁదిదో యెఱిఁగి రమ్మా యనంగ, సురల యనుమతి నెదుటికికాసురనవచ్చె.
తే॥ బాకి నోరు రక్కసి రూపుకాపడసి వచ్చి, కాల భీకర మూర్తి శాకాఖామృగంబ!
నాకు నామిషంబై వచ్చికానాఁడ వింక, నెచటి కేగెద వని యెట్టకాయెదుట నిలిచె.
క॥ అడరుచు మండెడు నాఁకలి, నడఁపగ మత్కుటిల దంష్ట్రి కా కా కీర్ణంబై
బెడిదమగు కడుపుఁ జొరుమా, విడివడ నోక త్రోవ లేదు కావినుమా యనుడుఁ.
తే॥ ఆఁదుదాన వాఁకలి బాధకానలసి తీవు, దేవదేవు నాజ్ఞను తీర్చికాతిరిగివచ్చి
నీకు నాహుతి యయ్యెదకానిజము విడువు, మనుచు మారుతి నవ్వినయంత నామె.

మ॥ భువనంబుల్ గనుఁగొంచు నుండఁగనె నీ కై పొంగార్చి భక్షించెదం
జవు లూఅంగ నటించుఁ బల్కఁ గపి వం కై శ శ్రేష్ఠుఁ డుద్దండుఁడై
నవుచుఁ నీ యుదరంబు చొచ్చెదను వి కై న్నాణంబుమై నీవు జా
ణప యేనిఁ గసియింపుమా యనుడుఁ గిఁకన్కం బొంది యన్నారియుఁ.

సీ॥ పెక్కండఁములఁ బట్టికైపుక్కిలి గొనఁజాలు, విరివియౌ వదనంబుఁగవిరిసి నిలువ
నదిగని యవ్వీరుఁకడన్ని దిశలఁ బర్వ్వ, నామె నోరే చిన్నఁదనఁగఁ బెరిఁగె
నురసయు మఱిమఱిఁగవిరియుచు నుండ నా,తఁడు తటాలున నూక్ష్మతనుఁడు గాఁగఁ
గుదిసి కడుపుఁ జొచ్చిఁకుఱుచ యూపిరి విడు,నంతలోఁ గుప్పించిఁయవల దాఁటె

తే॥ వేలుపులు మెచ్చి కురిసిరిఁగవిరుల వాన, కార్యదీక్ష ననుమ యోవఁగఁగడఁగ నామె
స్వస్వరూపంబుతో మెచ్చిఁచనఁబ్రతోడ, ముచ్చటించి దీవనలిచ్చిఁపుచ్చె నతని.

క॥ పాడిరి పాటలు కిన్నరు, లాడిరి రంభాదు లుబ్బి కై యభినయములతోఁ
గూడిరి పొగడుచు విబుధులు, వీడిరి దీవించి మునులు కై వేదోక్తులతోఁ. ౬౯

క॥ మందార కుసుమ వాసన, చిందించుచు వీచె గాలి ♦ చెమ్మట వీడఁ
జందముగా విద్యాధర, సుందరులును వాదనమునఁ ♦ జొక్కించి రొగిన్. ౭౦

—: అంగారధార హనుమంతుని ప్రింగుట :—

సీ॥ హాలాహలముఁబోలు ♦ నంగారధారయఁ, రక్కసి యొక జల ♦ రాశి ముంప
వేఱొక్క జలరాశి ♦ విరిసిన తెఱఁగున, లేచి యెవ్వరు నను ♦ లీల దాఁటు
వారంచు గర్జించి ♦ పాదాంగదమ్ములు, మున్నీరు పొంగిన♦మొగిని మొరయ
వేదవేద్యుని ప్రోవ♦వెదకి యుదధినుండి, పొడచూపు మధుకైటఁ♦భులను పోలి

తే॥ క్రొన్నెల బెడంగు చిందించు♦కోఱలొప్ప, నభవు చందాన గజచర్మ♦మమరఁగప్పి
బ్రహ్మగోళంబునకుఁ జను♦ద్వారమనఁగఁ, దెఱపి వదనంబు విప్పి యా♦ తెఱవ నిలిచె.

తే॥ జలధి పాదముల్ గడుగ శీ♦ర్ష ంబు మింటి, సోడుముట్టంగఁ బెరిఁగిన♦చొప్పు గాంచి
యధిక మేధావిమారుతి♦యాత్మఁదలఁచె, దయయు ధర్మంబుమ్రింగిన♦ధైర్య యనుచు

ఆ॥ దాని నోటఁ జొరక♦తప్పించుకొని పోవు, దారి గనక చింతఁ♦దవిలి తేఱి
గుహనుపోలు కడుపుఁ♦గ్రొచ్చి యవ్వలి కేగు, టుచితమంచుఁదలఁచి♦యొయ్యఁబలికె

శా॥ ఛాయా గ్రాహక శక్తి నొందిన గతిఁ♦సాధించుచున్నావు న
న్నీయా చందముల♦ గ్రహించియు బలం ♦ బింతేఁ గనఁ లేవు నో
రే యాకాశముఁ బోలఁ గవ్వికొని దా ♦ రిం బట్టి బంధించి తి
ట్లే యేరీతిఁ జరింతు వెవ్వతవు నీ ♦ వెందుందు తెల్పంగదే?

చ॥ అనవుడు ధైర్య యిట్లనియె ♦ నాఁడుది యన్న తలంపు వీడు డా
సిన యవి జీవముల్ గొనుచుఁ♦జెల్లఁగఁజాలవు కాలుఁడైన నేఁ

దినఁ దలకొన్న ప్రాణులను ♦ తేఁకువతో విడిపింపలేఁ డహో
వనచర! నీవనంగ నొక ♦ పాటియె నాకని నోరు విప్పుచున్ 2౫

చ॥ గుటుకున మింగ మారుతియుఁ ♦ గోరికతోడనె దైత్యగర్భముఁ
దటుకునఁ జేరి వేలుపులు ♦ ధర్మ్మవు చాలఁ దపించుచుండఁగాఁ
బుటుకున వెల్వడెఁ నృహరి ♦ భూరి భయంకర మూర్తి పోలికఁ
బటుకున దాని గర్భమును ♦ వ్రచ్చిన చేతుల నాంత్రరాజితో. 2౬

చ॥ మదవతియైన దైత్య యటు ♦ మాసెను ఓలుచుఁ బ్రేవులెల్లఁ ద
త్పదములఁ జేతులం బెనఁగఁ ♦ బావని మింటికి నెక్కి ముండ్లతోఁ
బొదలు పొద ల్గలట్టి గుహాఁ ♦ బూనికఁ జొచ్చి మహోరగంబులఁ
బొదివి వడిం బయల్పడిన ♦ ప్రోద్ధత వక్షుని తార్క్ష్యకైవడిఁ. 22

తే॥ ప్రేవులంగొని వైళంబ♦వింటి కెగురు, హనుమ ఘన చిరంజీవుల-యందు మేటి
వాలపాశమ్ము తోడ నం-బరమునందు, దిరుగు గాలిపడఁగఁ బోలి♦ తేజరిల్లె. 2౮

క॥ దురపిల్లిరి దైతేయులు, సురలు ప్రహర్షించి యార్చి ♦ సాటసాట విరులం
గురిసి రజుఁడు మెచ్చెను శం, కరుఁ డచ్చెరువందె మునులు ♦ గని రగ్గలికఁ.

తే॥ చెడుగు నోటిని కడుపును ♦ చీల్చివైచె, దనుజ గూలె నభంబున♦హనుమ యేగె
మేరువును మీఱి పెరుఁగు సా♦మీరి వడియు, నెడఁద వడికంటె హెచ్చని♦నుడివె రవియు

తే॥ కవుల యూహలమించి యీ♦కడలియొప్పె,విఘ్న ములవెన్ని యొదవిన♦వీఁగఁ కేగఁ
జేరుదును లంక, చేరిన♦సిద్ధి యొదవు, ననుచు మారుతి చింతించె♦మనమునందు.

చ॥ తిరమగు ధర్మ్మముం గొనక ♦ తెక్కలి దైత్యులు చేయు పాపముల్
భరమయి లోకముల్ బహుళ ♦ బాధల నొందుచునుండెఁ దీఱు చో
ప్పరయగ వేఱు లేదు సక ♦ లాపదలం దొలఁగించు లోక సుం
దరుఁడగు రామచంద్రు శుభ ♦ తారక నామము దక్క నీ భువిఁ.

—: ఆంజనేయుఁడు ప్రవాళగిరిఁజేరి లంకనుగాంచుట :—

ఉ॥ ఊటలు పాఱు తేనియల ♦ నొప్పగు కల్పక వాటి దేవతా
వాటము డాసి మింటఁ జను ♦ వాయుతనూజుఁడు భర్మకూటమా
కోటలు మేఁటలుం గనక ♦ కోరిక లంకకు నేగ కిష్కువల్
దోఁటలు దొర్వులుఁ విరిసి ♦ తోఁచు ప్రవాళగిరిఁ వెస డిగెఁ.

ఉ॥ అంబర వీథికుండి వడి ♦ నాళుగ సూనుఁడు డిగ్గ నగ్గిరిం
ద్రంబు చలించి పట్టుడిగి ♦ తద్దయు నుఱ్ఱుటలూఁగె వస్తు జా
లంబులు నిండఁగల్గి విపు ♦ లంబగు నబ్ధిని గాలివాన చై
దంబున వస్తువుల్ దొరలఁ ♦ దాళక యూఁగెఁ నావ కైవడిఁ.

చ॥ ఇల యడుగున్న యంతకు వ ♦ హించి పునాదిని మేలి పై జగం
బులవఱకుం బెరింగిన య ♦ భూత విచిత్రిత లంక ముందట్
గల గిరిమీఁద నిల్చి యటఁ ♦ గన్నుల మేరకుఁ దేఱి చూచె స్వ
ర్ల్లలన ముఖంబుఁ గాంచు ముకు ♦ రంబన నొప్పిన యమ్మహాపురిన్.

చ॥ ప్రియముగఁ గాంచి ముక్కుపయి ♦ వ్రేలిడి యింద్ర పురంబు దీనికో
ప్పయినది యంచుఁ బల్క మతి ♦ హైన్యమ పెల్పు జగంబు లెల్ల వే
జయము గడించి యెల్ల సుఖ ♦ సంపదలం గొని యేలునట్టి దు
ర్జయుఁడగు రావణుం డిచట ♦ రాజిలుచుండఁగఁ దీక్ష్ణభావుఁడై. ౮౬

చ॥ అమరపురంబు భోగముల ♦ కాలయమంట యథార్థవార్త కా
దమరిక నెల్ల భోగము ల ♦ నంతములై తమ కోరినంత దూ
రము తగనొందుచున్ నిలువ ♦ రంబయి వేసరకుండు నెందు గం
దుమొ యదియే దివంబగు భ్రుఁతుల్ వచియించెడు నర్థ మద్దియే. ౮౭

చ॥ పఱపగు లంక రెండయిదు ♦ వందల యోజన విస్తృతంబుచే
నుఱవగునందు రిందు భువ ♦ నోన్నత వస్తువులెల్లనుండుఁ గీ
లెఱిఁగిన సూక్ష్మబుద్ధులు న ♦ హీనతఁ గాంచఁగఁ గోరినంత పె
ద్దటికము నొందునే కనులు? ♦ దందడి వింతలు మేర నొందునే? ౮౮

—: ౨. పురాన్వేషణ పటలము :— (౩౩౮)

చ॥ మొగుళ్ళుల దాఁటి చంద్రమని ♦ ముట్టెడు మేడలు పైఁడి మేడలో?
సాగసగు రత్న సౌధములొ? ♦ చూడఁగఁ జాలని మించు తిప్పలో?
తోగల విరోధి దీధితుల ♦ తో ఘటియించినవో? మఱేవియో?
తగ నెఱుఁగంగఁజాలని వి ♦ ధంబున నున్నవి నా యెడందకున్.

క॥ అమరావతి మేడలతో, నమరిన దిందొక్క భాగ♦మనఁదగి మిగులం
గొమరారు సౌధములు మల, య మారుతము వచ్చు మాడ్కి♦నడరుచునుండెన్.

ఉ॥ తీయని పల్కులం జెలఁగు ♦ దివ్య మృగాక్షులు మించు తీఁగలన్
బాయక పట్టి పట్టి యొక ♦ పాటిగఁ జీఁపురు గట్టి మేడలన్
మాయఁగఁ జేయు గందవొడి ♦ మాటికిఁ జిమ్మి తొలంచి స్వర్ణదీ
తోయము ముంచి తెచ్చి యటఁ ♦ దోఁగఁ గలాఁపి విదుల్తురెప్పుడున్.

ఉ॥ నృత్యము వేళఁ దాళము గ ♦ ణించెడు గజ్జెలచేత లక్కచే
స్తుత్యములైన కాళ్ల సొగ ♦ సుం గొను వ్రేళ్లు ప్రవాళకాంతులన్
నిత్యము వీవ నెఱ్ఱనయి ♦ నీరదముల్ తమ దేహ సామ్య సాం
గత్యము వీడి యూచెలుల కైశిక ♦ సామ్యము నొందు సయ్యెడన్.౯

ఉ॥ కస్తురి తావి వీచు నవ ♦ కల్ప పరీమళ పుష్పగుచ్ఛ వి
స్రస్త మరంద మాని భ్రమ ♦ రంబు లతృప్తిని పొంది వేగ వి
న్యస్త వినూతన ప్రియము ♦ లై సురలోకము లీలఁ జేరుచున్
నిస్తుల చంద్రశాలలను ♦ నెమ్మదిమై విహరించుచుండెడిన్. ౯౩

చ॥ నిరుపమ, మాధుర్యం జెలఁగు ♦ నీటు మృదూక్తులు కీర శాబకో
త్కరములకు న్నయంబున ము ♦ దంబున నేర్పుచునుండు కాంతలన్
విరివిగ రత్న దీధితులు ♦ విచ్చిన కుడ్యములందు దోఁచు నా
తరుణుల నీడలం దెలిసి ♦ తథ్యముగా వచియింప శక్యమే? ౯౨

ఉ॥ డంబుగ నింద్రుఁ డుండఁగ నె ♦ డంబుగఁ గట్టిన వైజయంత సౌ
ధంబును పోలు నియ్యవస ♦ థంబు లసం గొఱయే యగుం జుమీ
యిఁబుగ నాపచన్ను సరి ♦ యే యన దైత్యుల భోగ భాగ్య సం
ఘంబుల కొక్క మేరయును ♦ కల్గును పోలికయుం బొసంగెడిన్. ౯౫

తే॥ ఎట్టి మేటి రత్నములైన ♦ నీడ్యమైన, కౌస్తుభంబునకున్ సాటి ♦ గాంచనిక్రియ
విశ్వకర్మఁడే స్వయముగా♦ వేడ్కతోడఁ, దీర్చి కట్టు సౌధములకుఁ♦దీటు నున్నె?

తే॥ ఎల్లప్రాణులు చొచ్చి ల♦యింపఁ దగిన, భువననాయకు నుదరంబుఁ♦బోలు లంక
అర్కతేజులు దక్క న♦జాండమందు, తనరు హరులెల్ల నిందున్న ♦వనఁగఁదగును.

తే॥ తరువు లెల్లను కల్పక♦ తరువులె యగు, మేడలెల్లను బంగరు♦మేడలె యగు
దాసదాసీ గణంబు త్రి♦దశ గణంబ; పరుల కరుదిద్ది బహు తప♦ఫలమ యగును.

చ॥ దురమున నోడఁగాఁ దొలఁగఁ♦ద్రోయుటచే దవుదవ్వు దిక్కులం
జరుగుచు నిల్చినట్టి వగు♦సామజముల్ తగ నైదు హస్తముల్
పరఁగు వినాయకుండును వి ♦ భావసుఁ డొక్కఁడు నొంటికంటి పె
న్నరదము నన్న యివ్వి పుర ♦ మంచునఁ జేరనివై యెడంపకున్. ౯౯

తే॥ అమరవరులం దెపండు లం♦కాధిపునకు, సేవసేయక తప్పిన♦శీవికాఁడు
ముగురు మూర్తుల మించియు♦నెగడు నితఁడు, చేయు తప మెట్టిపాటిదో♦ చెప్పవశమె?

తే॥ ద్విరదముల ఘీంకృతులు దుందు♦భి స్వనములు, శరధిఘోషంబు మార్మ్రోఁగి♦
మొరయుచుండు
మధురవాణుల నూపుర♦మంద్ర విరవ, మన్ని రవముల నడఁగించి♦యడరుచుండు.

తే॥ రత్నమయ రథశాలలు♦ రవియు బిడియ, మొందు కాంతులతో వెల్గు♦ చుంటచేత
దీనిముందర మేటియా♦ త్రిదివ జగము, నరకలోకంబువలెనె గా♦ నంగఁబడును.

ఉ॥ అందముఁ ద్రావు చందమున ♦ నారసి యట్టి గుటుక్కుమంచు ద్రిం
గం దమి గొల్పు నంగమునఁ ♦ గ్రాలెడు నిప్పరి నిండుకాంతు లిం
పొందఁగ వీచు ద్వేషగుణ ♦ భూషలు దైత్యులు మేనిరంగు నీఁ

గం దరినేగు చందురుఁడు ♦ కందును నీఁగఁ బయోధి పైఁడిగాఁ. ౧౦౩

చ॥ నగర నిశాంతకాంతి కిర ♦ ణంబులు చీఁకటి మ్రింగుచేఁతకున్
జగములనిండు నంధ తమ ♦ సం బడఁగించు దినేశు చేఁతకున్
దగ నుపమింపరా దటులు ♦ తప్పి వచించుట న్యూనతన్ గనున్
దొగల విరోధి ముందఱి మి ♦ ణుంగుఱు లట్టుల నుండు నియ్యెడన్.

తే॥ గండమును తేనె కస్తురి ♦ కల్పతరుల, ద్రోవ్వీరులు కరిమదమున♦కూడి పాతి
కడలిఁ గలియుటచే నందు♦గలుగు మీలు, షరవు కౌచు వాసన వీడి♦పరిమళించు.

క॥ పొగడుదమ విశ్వకర్మను, బొగడుదమా పంక్తి కంఠు♦పూజ్య తపంబున్
బొగడుదమ యజుని వరములఁ, బొగడ వలంతులమె ౙమయు♦ములుచల మెదియున్.

చ॥ అడవులు తోఁటలున్ మణుల♦హాటకమందు ఖచించి చిత్రకా
రుఁడు తగ నిల్ప నయ్యవి యు ♦ ర్వీతిఁ బూవులు పండులిచ్చు గా
రడము క్రియన్ విచిత్రగతి ♦ రంజిలు నిచ్చటి సోయగంబు వెం
గడమగుఁగాక పొందుటయుఁ ♦ గల్లునె స్వర్గము నీ ధరిత్రియున్.

తే॥ అవని జలమగ్ని గాలియు♦నాకసంబు, తమ మహోన్నతిచే గొప్ప♦తనము గనవు
గోవు రౌన్నత్యమును కనుఁ♦గొనియెనేని, పొన్ను మల యెంత లజ్జించి♦వుల్ల సిలునో?

చ॥ తిరమగు వ్రప కుడ్యముల ♦ దీధితులే మిఱుమిట్లు గొల్పఁగాఁ
దరణి కనుంగవ నొగ్గిచి ♦ తద్దయు సిగ్గిలి యిప్పురంబుపై
నరుగమి నేరకే జనము ♦ లంచురు క్రూరగుణుండు పంక్తికం
ధరుఁ డలుకన్ సహించునని ♦ దద్దఱి పోవఁడ యన్న యూహమై.

తే॥ జన్మవైరులై సత మెగ్గు ♦ సలుపువారు, నిర్జరులెయంచు వారల ♦ నిలువరింప
దానవేంద్రుఁడు కట్టించె ♦ దారికడ్డు, గోడయన నొప్పుచున్నది ♦ కోట పొడవు.

ఉ॥ పోవదు కోటదాఁటి జగ ♦ ముం జడిపించెడు చుట్టుగాలియున్
బోవవు భాను దీధితులు ♦ పోవదు కాలుని దార్ఢ్యబుద్ధియున్
బోవదు ధర్మదేవతయు ♦ భూజనులిచ్చెడు యాగభుక్తి కా
పోవక వేచు వేలుపులు ♦ పోవుదురంటయు వ్యర్థవాక్కగున్. ౧౧౧

చ॥ అనదృశ భంగ సంగత మ ♦ హాంబుధి మధ్యమునందునిల్చి యా
కస మొరయంగ మేర యిడఁ ♦ గానక యున్నతమై పెరింగి యొ
ప్పెనఁగు విమాన సుందరత ♦ నొచ్చిన లంక సనాతనుండు నా
భి సరసిజంబునుండి తగ ♦ వీడిన యండముఁబోలి వెల్గెడున్. ౧౧౨

క॥ పాడెడు వారలు పెక్కం, డ్రాడెడు వా రంతకంటె ♦ నధికులు చెఱలన్
వీడిన వేల్పుల నాటక, మాడించుచు వేడ్క గనుదు ♦ రచ్చటి యసురల్.

ఉ॥ హార్వుగా నటింతు రచట ♦ నమరకాంత లెపుడు గం
ధర్వవనిత లంతకంచెఁ ♦ దరముగా నటింత్రు సై
ముర్వుగా నటింత్రు దైత్య ♦ ముగ్ధలందు వారలక్
బర్వి చూచువారు తక్కు ♦ పడఁతులెల్ల వేడుక. ౧౧౪

చ॥ నవనిధు లెప్పుడు న్నిలిచి ♦ నాఁడెపు భూషణ వస్త్రమాల్య సాం
కవ మృగనాభికాదుల ర ♦ కంబుగ నిచ్చుచు నూడిగింత్ర కం
దువసు వహించి కొల్చునటఁ ♦ ద్రొక్కుట నొందు నుతింప నాల్కయుక్
దవిలి తలంపఁగా మదికిఁ ♦ దట్టము పూనిన దోసమే యగున్. ౧౧౫

చ॥ తలఁచిన యట్లు నల్వయు ము ♦ దంబున నమ్ముఖమందు నిల్చి తా
వలచిన రీతిఁ బద్ధతులు ♦ పాటిగఁ దెల్పుచునుండ, వేలుపుల్
తెలచి నుతించు మేరువునఁ ♦ దేర్చిన మిన్నల వారి తెచ్చి తా
మలచిన యట్లు చల్లి పురి ♦ మానుగ శిల్పి ఘటించె నాఁడగున్. ౧౧౬

తే॥ వాద్య గంభీర రవముల♦వార్ధి రావ, మడఁగెఁ బరమేష్ఠి తనకేలఁ ♦ దడవఁడగిన
పొడవు శిఖర సౌధంబులఁ♦బొలఁతు లెగచు, నగుచు పొగచేత మొగిళుల♦పొగచులడఁగె

చ॥ స్ఫటిక శిలామయంబులగు ♦ సౌధములంపును కల్పకాది రా
డ్వీటపులు గల్గు తోఁటలను ♦ వేఱగు తక్కిన చోటులంచు ను
త్కటముగఁ గల్గువాని క్షమ ♦ దప్రద మత్తత నాడువారె గా
కిటనిటఁ గానరారు మది ♦ నించుక చింత గలార లొక్కరున్. ౧౧౭

చ॥ అసురమృగాత్మలం గలిసి ♦ యవ్వనులందు విహారలీలలన్
విసువక సల్పుచున్ మధువు ♦ వేడుకఁ ద్రావుచుఁ బాడుచుండ సం
తసమున విన్పు మోవిగొని ♦ తన్పుచు సొక్కుచుఁ గిన్కనూనియు
న్న సకులు తేఱ మొక్కు దయ ♦ నల్వఁగ గాంచెడు వారలే చుమీ.

తే॥ స్తనగిరులపైని వ్రాయుచి♦త్రంబులంట, నలుపు మేను♥ నలముచుఁ♦ బొలయువారు
అలుగు పడఁతుల పారాణి♦యంటియున్న, కేశములను రాక్షసవరుల్ ♦కిఱుకువారు.

తే॥ చిన్ని పెదవుల విద్రుమ ♦ శ్రేణిఁబోలె, వాడి చూపుల గములఁగ♦ల్వలనుపోలె
వదన వితతిచేఁ జెందమ్మి వనముఁ బోలెఁ♦జెలువుమీఱినయాలంక♦ చెలులవలన

చ॥ అతిశయ చిత్రమయ్యో ద్రుహి ♦ ణాండము మొత్తము నేటిదాఁక నొ
క్కతలమి భారమెల్లఁ బడి ♦ క్రందుగఁ ద్రొక్కఁగఁ జీలకుండ, నే
వితథముగా శ్రమించి మితి ♦ వెట్టుట యెట్లగు? నెల్ల ప్రాణు లీ
దితిజుల సంచయంబు గణు ♦ తింపఁగ సల్గకుఁ జాల వెన్నఁడున్. ౧౨౦

సీ॥ ఒడలిచే నున్నతి ♦ నొందినవారువీ, ర్యంబున మితిమీఱి ♦ యలసువారు
జగము లయమునకు ♦ సంసిద్ధులగువారు, ఎరబలంబున సాటి ♦ వడనివారు

మాయావ్యూహైన దై ♦ తేయులు వసియించు, లంకకు మేర ప ♦ ల్కంగవశమె?
కాళుల మణివీర ♦ కటకాంగదంబులు, హస్తంబులందు క్రూ ♦ రాయుధములు
తే॥ కనుల నెఱ్ఱిదనంబును ♦ కలుగకుండు, వారలే లేరు; వారల ♦ బదరి యెదల
దలల లత్తుక దగులంగ ♦ దన్నకుండు, మత్తకాశినుల్ దొరకరు ♦ మందునకును.
సీ॥ ఆసక్తిమై దేటు ♦ లలమ నొప్పెడు నవి, యొడలి నీచడరంగ ♦ వెడలునవియు
వెల్లదంశంబులు ♦ నల్లని మేనులు, నెఱ్ఱని శిరములు ♦ నెసగునవియు
మత్తిల్లి కొండల ♦ మాడ్కి నుండునైన, వేదండ తండముల్ ♦ వీక తోడ
దేనియ గూఅ వ ♦ ర్ధిల్లిన యెఱ్ఱని, వెండ్రుకల్ గల దైత్య ♦ వితతిబోలు;
తే॥ స్త్రీలుపురుషులు వినుగుచేఁ ♦ జెదరవీచు, హారములు కుండలములుమా ♦ ల్యమ్ములెల్లఁ
గరుల మదజలమును తుర ♦ గముల నురుగు, నదులగుచుఁ గొనిపోవఁగ ♦ నుదధినడఁగు
తే॥ మధువు సేవించి మొగమున ♦ మందహాస, మమర నసుర కాంతలు వాచి ♦ కాంగికములు
గతులు దప్పక చూప దే ♦ వతల సతులు, సిగ్గుపడి మదిసోల వీ ♦ క్షించుచుండ్రు
తే॥ నాశపఱచు టటుండనీ ♦ నగచ కేంద్ర, బలము లీట వచ్చుటయు నల ♦ వడునుగాక
భూరి భీకర దై తేయ ♦ వీరరక్ష, యడరు నివ్వీట వారడు ♦ గిడఁగ వశమె?
చ॥ మరలి దినాధినాథ కుల ♦ మండనుతో వివరించుచో ధను
ర్ధరులబలంబె యన్నిట వ ♦ రంబగునందునొ? ఖడ్గి వారమే
యురవగునందునో? బరచి ♦ యొప్పిన సేనయె దొడ్డదందునో?
బిరుదు వజీర్ల కూట మది ♦ పెద్దది యందునొ? యేమి యందునో!

—: సూర్యాస్తమయము :—

తే॥ లంకఁ గూఱిచి యిట్లు ద ♦ లంచి హనుమ, మత్తు లిచటికి వచ్చిన ♦ వత్తు రనుచు
మేను క్రుంగించికొని గిరి ♦ మీఁదనుండె, భానుఁడును క్రుంకె నప్పుడు ♦ పశ్చిమాబ్ధి
సీ॥ మనసు పోయిన పోక ♦ లను పోయి జనుల హిం, సించి విత్తమ్మునా ♦ ర్జించువాఁడు
తలఁపు విచక్షణ ♦ త్వము వివేచనము మా, ననవాఁడు సూక్తుల ♦ వినని వాఁడు
కాఁగల చెడుగు లె ♦ క్కగొనని వాఁడు వా, స్తవహీనుఁడగు నొక్క ♦ జనుని కలుచ
విరిసిన పోల్కి ♦ ననురకూటములమాడ్కి, బుసలు వేలిమి నుండి ♦ రేఁచి పంపు
తే॥ కుంభి చర్మంబుఁ ద్రివురాంత ♦ కుండు తీసి, లోకముల కొక హావడి ♦ లేక సేయఁ
గప్పియుంచిన కైవడి ♦ నొప్పి యంధ, కార మజ్జాండ కుహరంబుఁ ♦ గమ్మ్రించె.
తే॥ చిరముగా వేయి నోళులఁ ♦ జిలువ జేఁడు, విడుచు విషము జగంబులఁ ♦ గడి గొనంగ
నెగడి తనవంటి నిప్పుతోఁ ♦ బొగలతోడ, నెదురులేకే చెనన నొప్పి ♦ నిరుల గములు.
తే॥ సముదుదారుఁడౌ రవికుల ♦ స్వామిదేవి, మాననీయ క్రోత్తడి యగు ♦ జానకిఁ గొని
దోర్బలుఁడు రావణుఁడు కారఁ ♦ దోచుకతనఁ, జెడ్డకీర్తి వ్యాపించెనాఁ ♦ జెలఁగెఁ దమము

తే॥ అట్లు చీఁకట్లు పరవ డై ♦ త్యాళి యెల్ల, మంచిపద్ధతిఁ బడసిన ♦ మంత్రబలము
వలన దశదిశల్ జరుగంగ ♦ వలఁతులయ్యుఁ, దమము విరిసిన వేళనే ♦ తరలినారు.

క॥ సహజకూరులు రాక్షను, లహమహమిక సమర నగరి ♦ కరిగెడువారు
త్సహనమున విధుజగమునకు, నహఃపతి తనూజు పురికి ♦ నరిగెడి వారల్.

క॥ సురరిపు సేవకు విద్యా, ధర పన్నగ యక్ష సిద్ధ ♦ తరుణులు బలు తోం
దరపడి మెఱుపుల గములం, బరమున బఱ తెంచు లీల ♦ వచ్చిరి సొరిదిన్. ౧౩౮

క॥ సురనాగ యక్ష విద్యా, ధర కిన్నర భుజగ సిద్ధ ♦ దానవులు వడిన్
వరుసలుగా నే తెంచిరి, పురుహూత విరోధి సేవ ♦ పోఁడిమిఁ జేయన్. ౧౩౯

క॥ ప్రతిమలవలెఁ జేరిన దే, వత లింతగఁ దామసించి ♦ వచ్చితిమి కదే !
దితిజేశుఁడు కినియునె యని, కొతుకుచుఁ బరుగిడిరి కొనిన ♦ కోలము లురలన్.

—: చంద్రోదయము :—

క॥ తనకం దగని యశోహము, తనకి దహింపంగ నల్లఁ ♦ దనమును గొని మాఁ
డిన ధర్మబీజము హానుమ, యనుఁ వానను మొలచుపోల్కి ♦ నబ్జుఁడు పొడమెన్.

క॥ తో తెంచిన శశి రాముని, మూత యరుగుదెంచె దొసఁగు♦తొలఁగిన దంచున్
జేతము తనిసిన ప్రాగ్ది, క్ఫ్రీతరుణీవదన మనఁగఁ ♦ జెలఁగెను రుచులన్. ౧౩౭

క॥ జలనిధి వీచులు వింజా, మరలవలెం జుట్టి పడఁగ ♦ మా వగకొలమే
పొలిసెనని లేచు నింద్రుని, వెలి గొడుగనఁ దూర్పుదెసను ♦ విధుఁ డుల్లసిలెన్.

తే॥ అంబరంబను వాఁడు హి♦మాంశుఁడనెడి, వెండికుండను గొని పాల♦వెల్లి ముంచి
తెచ్చి పోసెననఁగ జ్యోత్స్న♦దిశల వెలసెఁ, జుక్క లాపాల చుక్కల♦చొప్పు దోఁచె.

తే॥ గగనమనుసురభియుదయ♦నగమనియెడు, పొదుఁగునంద్రుఁడనుచనుల్♦వదలినట్టి
వెన్నెలను క్షీరధారలు♦వెలయ జ్యోత్స్న, దృశ్యమపుడు పాలంబోలి♦పృథివిఁబరవె.

తే॥ హనుమపై సురల్ చల్లిన♦యలరులెల్ల, రావణునకుఁ దలంకి ధా♦రణిని పడక
దాఁగకయు జోతిరూపముల్♦దాల్చిమింట, మెఱసెననఁజుక్కలెల్లెడ♦మాఱి వెలసె.

తే॥ మల్లికలమీఁద మధుపముల్♦మలయుచుండఁ, గౌముదీప్రకరంబు చీఁ♦కట్ల గములు
జన్మవైరంబుగొని పర♦స్పరము దాఁకి, పోరు సలిపెడు చందంబుఁ♦బోలియుండె.

తే॥ గ్రథిత రత్న ఖచిత వప్ర♦వలయితంబు, వీగ రక్షితంబగు పుట♦భేదనమున
గొఱగఁ దెల్లనివలువ మా♦యుటనుపోలి, హిమమయూఖుని కరము లె♦ల్లెడలఁబరవె.

ఉ॥ రామ ధనుర్విముక్త శర♦రాజమువోలె మరుత్సుతుండు శ్రీ
రామునిదూత నిర్భయత ♦ రావణ పాలిత లంకఁజేర, నా
రామునికీర్తి కందకము ♦ రాజిలదాఁటి యుదగ్రసాల ము
ద్దామ నిరూఢి దాఁకె ననఁ♦దత్పురిఁ బర్వె నఖర్వ చండికల్. ౧౪౫

తే॥ అంత హనుమంతుఁ డెంతయుఁ♦జింత నేసి, చొరఁగరాని యాలంకఁ♦చొరఁగ నొక్క
నిశ్చయం బొనరించి యా♦నెఱిఁ జనంగ, నమరులు నుతింప నుద్యుక్తుఁ♦డయ్యె నపుడు.

—: హనుమ లంకా ప్రాకారమును సమీపించుట :—

తే॥ కంధి సహజ సిద్ధమగు న♦గ్ర్తగాఁగ, దివ్యలోకము లేడింటిఁ దీడి ♦ పెరిఁగి
విలయమందును చెడకుండు♦లలిఁదనర్చు, పెద్ద ప్రాకారమును సమీ♦పించి నిలిచె.

తే॥ నిలుకడగ మింట వెల్లు గా♦ములు దశాస్యు, నకు భయంపడి లంకపై ♦నడవవనుట
తగదు వ్రపంబు దాఁటుస♦త్వంబులేమిఁ, దొలఁగి చనుచున్నవని కపి♦తలఁచి మెచ్చె.

తే॥ పగ అసంఖ్యాకు లిటనిల్వఁ♦దగిన దనుట, యంతకాదిది బహ్మాండ♦మంత వెలుపు
నంతకంటెను పొడవునై ♦యడరుఁగోట, యహహా! లంకేశ్వరుం డెంత♦యధికుఁడౌర!

తే॥ సింగమును మదగజమునుఁ♦సిగ్గుపడఁగ, నెక్కటీఁ డయి నడచు క♦పీశ్వరుండు
అలవిలేని సేనలు గల్గి♦యమని నోటిఁ, బోలు గోపుర ద్వారంబు♦ముందు గాంచె.

తే॥ కనకగిరిఁ దెచ్చి తోలిచి మా♦ర్గంబుచేసి, నిలిపిరో ? సురపురి కేగు నిచ్చెనయొకో ?
సప్తలోకాశ్రయంబగు♦స్తంభ మొకొక్కొ ? కడలి నీర్వోవఁ గట్టిన♦కలుజొ ? యేమొ ?

తే॥ ఏడులోకంబు లొక్కపై♦యెదిరెనేని, సారిదిగాఁ దక్క లోనికిఁ♦జొరఁగరాదు
అమల వాడుక తెరువిది♦యందమన్న, సైన్య జలధి నప్తక మిందు♦సాగునేమి ?

తే॥ వీరవరులు మాయావులు♦ధీరగుణులు, కత్తులును కోఱ లిరుగడఁ♦గలయ మెఱయ
రెండు వందల వాహినుల్ ♦ కేవలందు, గాచి నిల్చుట పావని♦గాంచె నెదుట.

తే॥ ముసల తోమర కుంత కా♦ర్ముక నిషంగ, వ్రక దండ కులిశ చ్రక♦భల్ల భింది
పాల కంటక ముద్గర ♦ శూల ఖడ్గ, ధారులగు క్రూర రాక్షస ♦ వీరవరులు.

తే॥ గుదియలును పాశములు బరి♦గోల లొడిసె, లలును తళ తళ మెఱయఁ జే♦తులధరించి
రక్తరోములు రోష సం♦యుక్తులగుచు, పూచినట్టి మోదుగులట్లు♦పొలిచినారు

తే॥ గణనకందని దివియల♦కాంతు లిరుల, మింగ యముఁడును బెగ డొంది♦మిడుకునట్టి
గోపుర ద్వారమున వడి♦క్రుంగకడరు, జడధి వడువునఁ గల సైన్య♦చయముఁగనియె

తే॥ ఔర! కలకలమారఁ♦ద్వారమందు, చొరనమర్థుఁ డొక్కఁడు సురా♦సురులయందు
గలఁడొ! కాకుత్స వర్యుండు♦కపివరులును, పోరొనర్ప నేకై వడి♦ముగియు నొక్కొ!

తే॥ కడలిదాటు టరిదిగాదు ♦ కావలియను, కడలిదాఁటుఁ బె యరిది నా ♦ కర్జమందు
పొరపడిన దుర్ఘటంబగుఁ♦బూర్తి సేయుఁ, దడవుపట్టును సమర మే♦తొడరునేని.

ఉ॥ ద్వారమునంద వెల్లెడు ని ♦ ధంబది దుస్తరమై బయల్వడున్
శూరులు చేసి యుంచు దరిఁ ♦ జొచ్చుట నాణెముకాదు గావునన్
సూర మయూఖముల్ చొరని ♦ చొప్పగు వ్రపము దాఁటి యేగెదన్
ధీరత నంచు నా విమల♦తేజుఁడు వోయె మఱొక్క ప్రక్కకున్. ౧౫౯

—:లంకాధిదేవత హనుమంతు నడ్డగించుట:—

చ॥ చిరముగఁ గావలిం గలిగి ♦ చెన్నగు తత్పుర జీవితంబు నాఁ
డరుగుటచే బలిష్ఠుఁడగు ♦ నాళుగ సూనుని గాంచి సూర్య మే
దురముగ క్రమింగవచ్చెడు వి♦ధుంతుదుపోల్కిఁ బురాధిదైవ ము
ద్ధురగతి లంక పేరుగల ♦ తొయ్యలి నిల్చి యదల్చె సన్నిధిన్ ౧౬౦

సీ॥ భుజము లొక్కొనిమిది♦మోములు నాలుగు, నేడులోకంబుల ♦ కెగయుకాంతి
తిరుగుడు రనుగుడ్లు♦త్రిజగముల్ దాఁకిన, మొదలితోఁ గట్టి యం♦బుధిని గలుగు
సత్త్వం బమర్ష మ♦క్షమమును బెడిదంపు, టలికిడి గలుగు పా♦దాంగదములు
చెంది పల్వారు దవ్వు♦నం దోడువత్తురో, యని పాఱఁజూచుచు♦నరుగుదెంచి

తే॥ కారుమొగులునా గర్జించి♦ఖడ్గశూల, పాశకుంత గదాదులఁ♦బట్టి మొగము
పొగలుగక్కఁ గోఱలు పొడ♦వగుచు వెలుఁగ, జముఁడు దిగులూన నడ గొండ♦
సరణి నొప్పి ౧౬౦

తే॥ పంచవన్నె వస్త్రంబు ధ♦రించి నాగ, భయదుఁడగు గరుఁడునివంటి♦పరువుతోడఁ
గ్రొన్నెలంబోలు వంకర♦కోఱలొప్పఁ, గడలి ముత్యాలహారముల్ ♦కాంతులీన.

తే॥ గందమలఁది తారస్థాయి♦కంఠరవము, పొసర భ్రమరముల్ గాంధార♦మునను పాడి
తనివినొందు మందారంపు♦దండ లడరు, ఘన కిరీటమ్ము శిరమునఁ♦గలదియగుచు.

తే॥ వనధివేష్టిత లంకను♦నెనరుతోడఁ, గాచు దేవత యొఱవోలెఁ♦గాచుకనులు
గలది భయదరావంబుతో♦నిలుసిలుమని, యదలుచుచువచ్చెఁ గపియు ర♦మ్మనియెఁ
ద్వరను. ౧౬౨

తే॥ వెడఁగుపని చేసితేల వి♦వేకహీన!, ప్రాణముల నొల్లవో? భయ♦పడవొ? చనవొ?
క్షుద్రమృగమవో నీవిఁకాఁదఁ♦గోపమేల?, తొలఁగిపొమ్మని భర్జించి♦పలికె లంక.

తే॥ ఆసలేని యప్పావని ♦ రోస మడఁచి, నయవిభంబునఁ గార్యంబు ♦ నడపనెంచి
చూడఁగోరిన యీలంకఁ♦జూచునంత, నష్టమేమి నీకబ్బు న♦నంగ నదియు.
పొమ్మనంబోక వాదాడఁ♦బూని తేమి? యెవ్వఁడవు నీవు? లయరుద్రు♦నెనయువార
లేని రానోడుదురు కాంచ♦నిచ్చగించి, నంత నీకు రాఁదగిన దే♦యనుచు నవ్వె.

ఉ॥ నవ్విన లంకఁగాంచి కపి ♦ నాథుఁడు నవ్వఁగ నోరి నవ్వెదే?
యెవ్వరు పంపవచ్చితి; వ ♦ హింపకు సాహస మింక జీవముల్
నొవ్వగ వీడెదేల? విడి ♦ నూల్కొను లాభమదేది? యింతకుం
జివ్వునఁ బాఱకే నిలిచి ♦ చెంగటఁగఁ జూచెదె? యంచు గర్జిలన్. ౧౬౪

ఉ॥ చూడకపోవఁగాఁగలనె? ♦ చూచెదఁగా కనువానిఁ గాంచి హా!
వీఁడొక కోఁతికాఁడు కడు ♦ వేఱొఁడియో? కపటాత్ముఁడో యగున్

వేఁడి గరంబు మ్రింగిన ఫ ♦ ణీంద్రవిభు భూషణముఁబోలె నవ్వుఁచు
న్నాఁడు జముండు నఁగని వ ♦ ణంకుఁ జలింపఁడు నిల్చె గుండునాన్.
ఉ॥ చంపెద వీని నేఁ డటులు ♦ చంపఁగఁ జాలనయేని లంకయే
సంపదతో నశించుటలు ♦ సత్యము యంచెద నిశ్చయించి యో
తెంపరి! జాణవేనియు నె ♦ దిర్చి జయింపుము పోవువాఁడ వా
పెంపగుదారిఁ బోవకిటు ♦ భీతిని చోరుని రీతి డాసితే? ౧౭౦

—: హనుమ లంకను నిగ్రహించి లోని కరుగుట :—

మ॥ అనుచుం గోపము పొంగ శూలమొగి న ♦ త్యంతోద్ధతిఁ వైచినఁ
ఘన విద్యుల్లతనా మిడుంగురులు గ్ర ♦ క్కన్వచ్చు నద్దానిఁ బా
వని సర్పంబును పట్టి చీల్చు ఖగరా ♦ డ్వర్యంబలెం ద్రుంచెఁ గ్ర
క్కున లంకాహృదయంబు ఝుల్లనఁగ లే ♦ ఖుల్ మోదము బొందఁగఁ.

తే॥ శూల మట్టులు నుగ్గయి ♦ క్షోణిఁ బడఁగ, నగ్నివలె మండి లంక ది ♦ వ్యాయుధములఁ
గొనుచుఁ బోరఁగఁ దొడఁగ నా ♦ హనుమ చూచి, నింద కెడమని విజృంచె నన్నింటిఁ
గొనుచు.

తే॥ కైదువులు లేని యాలంక ♦ కనలి యుఱిమి, నగము లచ్చనగాయల ♦ పగిది నాడు
కేలు పైకెత్తి ముష్టి వా ♦ తూలసుతుని, పొడువ నుంకించునంత నా ♦ తఁడును కినిసి

తే॥ చేతు లన్నింటి నొకచేతఁ ♦ జేర్చిపట్టి, వనిత యిది చంప నాఅడి ♦ వచ్చునంచుఁ
బిడికిటం బట్టి వక్షంబుఁ ♦ బొడువ లంక, పిడుగు వడ్డ నాగమువలెఁ ♦ బుడమిఁ గూలె

క॥ పడి బొళ్ళకు బొళ్ళకుమని వె, ల్వడ నెత్తురు గక్కి నలువ ♦ వచన మెడందం
గడు తెలివి గూర్పఁ గరువలి, కొడుకున కాలంక మ్రొక్కి ♦ గురుతరభక్తిన్

తే॥ కమలజుని యాజ్ఞ నీలంక ♦ గాచు దానఁ, గాన నీరీతి నీపయిఁ ♦ గడఁగవలసెఁ
గరుణ మన్నింపు చంపకు ♦ కలదొకండు, విన్నవింపంగఁ దగు వార్త ♦ వినుతచరిత!

క॥ ఈపురము నెంతకాలము, కాపాడుదు ననఁగ నలువ ♦ కపి యొక్కఁడు ని
న్నేఁపుతటి రమ్మ్ని విడి లం, కాపురి కానాఁటినుండి ♦ క్షయమగు ననియెన్.

తే॥ బ్రహ్మయన్నిస్థియయ్యె ధ ♦ ర్మము జయింపుఁ, బాపము నశించుఁ ననుట న ♦
వ్యంపుఁబలుకె?

తలఁచినది యెల్లఁ గొనసాగుఁ ♦ దప్పదయ్య, యేగుమని మ్రొక్కి సెలవంది ♦ యేగె లంక.

ఉ॥ మారుతి సంతసించి ఋజు ♦ మార్గమె ధన్యత గాంచునంచు సీ
తారమణీ హృదీశ పద ♦ తామరసంబు లెడంద నిల్పి ప్ర
కారము దాఁటి లోనెడమ ♦ కాలిడె మున్నుగ నిర్భయాత్మఁడై
క్షీరపయోధిలోన నొక ♦ చేమిటి చుక్క ప్రవేశమందెనా. ౧౭౯

ఉ॥ అంబర చుంబితంబులగు ♦ హాటక మందిర పాళి రత్నసం
ఘంబుల కాంతి జాలములు ♦ గాఢ తమంబును పాఱఁదోలి కే
యింబవ లొక్కరీతి వహిం ♦ చించిన సొగసునుగాంచి దిగ్భ్రమం
బుం బొరసెఁ మరుత్సుతుఁడు ♦ పొద్దిదయించెనకాఁ దలంచుచున్.

చ॥ అరుదగు రత్న సౌధమయ ♦ మై యలకారిన యీపురమ్ము పై
న్నిరులను క్రుంగుచుండుట ది ♦ నేశుఁడు గాంచిన సిగ్గు నొందఁడే!
మెరమెరచెంది యీ ప్రహరి ♦ మీఱఁగఁ జాలక తొంగి చూచి తా
నరిగెను పోలు నెందులకు ♦ నచ్చటి కేనని యెంచి లజ్జమై ౧౮౧

ఉ॥ ఇందలివారు కేలఁ జరి ♦ యింతురు గావున నంతతంబు వె
ల్గొందు స్వభావముంగల న ♦ మున్నత మేరువువంటి సాలమం
దందమునైన రత్నసిచ ♦ యంబులచేత వెలుంగు సౌధముల్
చెందిన లంక యెన్నఁడును ♦ చీఁకటులేవో యెఱుంగలేనిదే. ౧౮౨

చ॥ అమృతము దేవశాపళికి ♦ నర్మిలి నిచ్చిన మందరంబుఁబో
లి మనుకులాధినాథు నమ ♦ లీమన కీర్తిని పోలి వెల్గు కీ
శమణి యిటుల్ చలంచుచు వి ♦ శంకటవృత్తిని వీథులందు తా
గమనముసేఁత యెప్పుదని ♦ కైకొనె నన్నువరూపు నత్తఱిన్. ౧౮౩

తే॥ న్యందనాశ్వగజాదిక ♦ శాలలందు, పసులకొట్టను లంగళ్ల ♦ వాడలందు
కడలిదాఁటిన కాళ్లతోఁ ♦ గడచి విరుల, వ్రాలు భ్రమరంబుపోలిక ♦ వ్రాలిచూచె.

మానిని॥ రిక్కలరోచులు రెక్కొనఁ పెక్కగు ♦ రీతుల సన్మణి భిత్తికల్ల
గ్రక్కిన కాంతులఁ గర్వలిబిడ్డఁడు ♦ కానఁగవచ్చుచుఁ గానకయ్యె
నక్కుచు నిక్కుచు నెట్టిన తెల్లన ♦ నల్లనయై హృదయస్థితుఁడో
నక్కజవేలుపుఁబోలి వెలింగె న ♦ హా! సులభుండయి దుర్లభుఁడై.

—: స్త్రీల సమూహములో హనుమ సీత నన్వేషించుట :—

ఉ॥ కాంచెను వానరోత్తముఁడు ♦ కమ్మని తేనియగాఱు తోఁటలఁ
మించులఁబోలు వేలుపుల ♦ మెల్తలు స్వర్నదినుండి నీరముఁ
గొంచు వహించి తెచ్చి వడిఁ ♦ గుంకుమ పంకమువోవ నార్పఁగా
నంచలు కేకు లట్టు లసు ♦ రాంగన లంబువు లాడుచుండుటల్. ౧౮౬

తే॥ తపముచేఁగాక వేఱుప ♦ ద్ధతిని గాంచు, సత్ఫలములేమి దీనిచేఁ ♦ జాలె బమ్మ
చూడుఁ డాసించువారఱు ♦ సురవనితలు, స్నానమాడువారలు దైత్య ♦ చంద్రముఖులు.

చ॥ క్రమగతిఁ దంత్రులం దిగిచి ♦ కమ్ర కరాంగుళి పల్లవాగ్రముల్
కమలఁగఁ దాళసంగతులఁ ♦ గాచుచు వీణలఁ బల్కరించు న

బ్జముఖుల పాటలక్ విని న ♦ భంబు రవంబని సంభ్రమించి సా
ధ్వసులపయిం దనర్చు జల ♦ దమ్ముల నోళ్ళులు మూయు తొత్తులక్.

ఉ॥ హార్వగఁ గాంచువారు ప్రమ ♦ దాతి శయంబునఁ దాళమేయ గం
ధర్వవిలాసినుల్ జన ను ♦ తంబుగ నాట్యముసేయ దేవతా
పర్వమణి ప్రభక్ విరుల ♦ పందిరి నంచలతెక్కి పాన్పుపై
మూర్వగఁ బవ్వళించి కని ♦ మోదిలు పార్వణ చంద్రబింబలక్.

తే॥స్ఫటిక వేదికలందు భా♦వములఁ దెలుపు, వాలుగనులతో నెడఁ బాటు♦వలనఁ బెరుఁగు
కామసస్యంబునకు నీరు♦గట్టు కరణి, మధువు నానెడు ధై తేయ♦మానినులను.

చ॥ కలువలఁబోలు నేత్రములు ♦ కాంతుల కన్నుల నైజసంపదక్
దెలుపఁగ నోష్ఠబింబములు ♦ తెల్లఁదనంబు భజింపఁ బ్రీతిమై
చెలువలు కాంతులం గలిసి ♦ చిందెడు ప్రేమముఁబట్టి ప్రాపు జో
కలఁగొని మార్చిమార్చి చష♦కంబుల హాలలఁ ప్రాపువారలక్. ౧౯౧

క॥ సురతరువు లొసఁగు లత్తుక, యరుణచరణములను తడవి ♦ యంజనమును సొం
పొరయఁ గనులనిడి కస్తురి, పరిమళములలంది నగలఁ ♦ బట్టిన వారిక్.

చ॥ పులులను పట్టి చీల్వఁగల ♦ పూరుషవర్యుల క్రొత్తనేరముల్
తలఁపుల యెడ్డనొంప నమ్మ ♦ తంబును హాలినినోట క్ష్వేడముల్
వెలువడ నూర్చి కొనులు చ ♦ లింపఁగ నందెలు ప్రకంపుసేయఁ గా
భులఁ దలఁ దన్ననప్పుడు క ♦ లుక్కునఁ బుల్కుల నొందు ధైర్యులక్.

ఆ॥ కనులు కైపువలనఁ♦గడు నరుణములుగా, మొగము వెల్లగాఁగ♦బొమలు ముడిచి
చెమటవాఁ మోము♦చెన్నద్దమునఁగని, ప్రియులకొఱకు వగచు♦బింబముఖుల.

తే॥ చెఱకుగానుగలందు కం♦దరములందు, విరులవనముల మ్లేచ్ఛుల♦వేళ్మములను
కల్లుపాకలఁ బాలేటఁ♦గాంచరాని, జోట్ల యధరామృతము నాని♦చొక్కువారి.

తే॥ మగలపై నల్గి కుచకుంకు♦మంబు చిటిలి, పెటుల విరిదమ్మిపై నోరు♦విడని మొగ్గ
పూచుకరణిఁ గేల్దామర♦మోముదమ్మి, నూని యూఁగుప్రాణములతో♦నుండువారి

తే॥ అల్కఁగొని సుమతల్పంబు♦లందు పొరలి, వలపుకాఁక రేఁపగఁ జూపు♦వాకిలపయి
నుంచి దూతిక చిఱునవ్వు♦గాంచి యుసుఱు, పడయుక్రియ లేచి తత్తఱ♦పడెడువారి

తే॥పెక్కువాద్యముల్ మొరయంగ♦వేల్పుచెలులు, భవ్యగీతముల్ పాడంగఁ♦బ్రీటతోడ
రశన లింతజాఱఁగ నూపు♦రములు ప్రమోయ, నింటివేల్పుల రహి భజి♦యించుచెలుల.

ఉత్సాహ. కుండలములఁ దాఁకు కనులు ♦ కోడెకాండ్రఁ గ్రువ్వఁగా
మెండునగల కాంతు లిరుల ♦ మీఁట మేటి వాద్యముల్
నిండ నీరదములవెంట ♦ నెమ్మిగములపోల్కి వే
తండములుగ భవ్యవస్తు ♦ తతులు దెచ్చువారలక్. ౧౯౨

తే॥ పొలయలుక వీడి ప్రియులతో♦గలయఁబూని, ఱెప్పలను నొఱలను దీసి♦కప్పులనెడి
నేయిపూసి కాంతియు మాయ♦నెగడుకన్ను,లనెడికత్తుల దూయుచై♦ళ్యాంగనలను

చ॥ కినుక వహించుచుం ప్రియులఁ ♦ గీటునఁబుచ్చి మనంబు తెల్సి త
క్కినయవి వారితో జరుగఁ ♦ గీడ్వడి దూపిలి మించుకైవడిన్
దనువులు సంచలింపఁగ ము ♦ దంబతి యంచలఁబోలి మెల్లనం
జెనసి కవాటముల్ మొగుచు ♦ చిత్ర నిభాంగ వికాసినీ తతిన్. 80

సీ॥ కిన్నరకామినుల్♦గీతముల్ పఠియింప, నాగకన్యకలు మఁ♦గళము చదువ
శారదాబ్దముల నే♦పారు సౌదామినీ, తతులన నొప్పి ము♦త్యాల శిబిక
లెక్కి చెల్వలు గొల్వ ♦ నింపుగా నూత్నగృ, హప్రవేశమ్ములఁ ♦ నందువారి
మంగళరవము చె ♦ లంగ సురాళి ను, తింప సన్మ్రోనులు దీ ♦ వింప ముసుల

తే॥ తరుణు లారతులెత్త వి ♦ ద్యాధరాలి, విజయగీతము ల్పాడ స్వ ♦ ర్వేశ్యలాడఁ
జుట్టపక్కాలలోడను♦సొంపుగాఁగఁ, గ్రొత్తపెండ్లిండ్లు నెఱవేర్చు♦కొనెడువారి.

—: హనుమ కుంభకర్ణుని గనుట :—

తే॥ యక్షరాక్షస నాగవి ♦ ద్యాధరాది, కాంతల కలంకులేని మె ♦ గంబులెల్ల,
శంకదీఱఁ గాంచుచు నేగి♦శైలమట్లు, కలఁకలేక నిద్రిలు కుంభ♦కర్ణుఁగనియె.

సీ॥ పెనుపుగా నేడు యో ♦ జనముల వి స్తీర్ణ, మై బిడౌజుని వైజ ♦ యంతమట్లు
తనరిన మంటపం♦బు నడుమ నొకతల్ప, మున నాగరాజన♦వనధి యనఁగ
నిరులకుప్పయనఁగ ♦ వెరవునఁ దలఁపంగఁ, గానికర్మంబులు ♦ కరువు గట్టి
పురుషస్వరూపఁబుఁ ♦ బొందె ననఁగనొప్పి, కుంభకర్ణుండటఁ ♦ గూరుచుండ

ఆ॥ వనధి మునిఁగి లేచి ♦ తనకుఁ దగిన మూఁడు, వగల నడలతోడఁ♦బ్రబసవరజము
పరవు కల్పవనిని ♦ పడిలేచివచ్చిన, మలయపవనుఁ డతనిఁ ♦ గలయ నొరయు.

తే॥ నాకినులు పాదసంవాహ♦నంబు సేయ, వారి పూర్ణేందుఁబోలిన♦వదనములను
గాంచి యచ్చటి చలువపూ♦ల్గరఁగిచెలుల, యొడలిపై నీటితుంపరు♦లురలిపడును.

ఉ॥ ఆతని నాసికాంతరము ♦ లందు బయల్వడి వచ్చు నమ్మహా
వాతము వాయుపుత్రకుని ♦ వాఁకిటికిం గొనిపోయి యంతటన్
లోఁతగు ముక్కులోపలికి ♦ లొంగఁగఁదీయఁగఁ బోవ రోయుచున్
జేతులు వీఁగ నూఁదికొని ♦ చెచ్చెర నాతఁడు దాఁచె నవ్వలన్ 80

ఉ॥ ధూళిచయంబు పైదెనకుఁ ♦ దోడన లేవఁగ బైటికేగుచున్
దాళిక వటిలం దిరుగఁ ♦ దార్చెడు తోరపుటూర్పు లోకహృ
ద్వేళ నెసంగు మారుతము ♦ తేఁకువ నప్పటిదాఁక వీనిహృ
ద్గోళమునందు నెక్కొనిన ♦ తోయము దోఁచుఁ దలంచి చూచినన్.

క॥ పగవాఁడని దోషాకరుఁ,దెగఁజీలిచి నోటఁగవ్వ ♦ తీరున దొగయై
పాగ లెగయు నూర్పుతోనవు, దగులని మొగమందు వజ్ర ♦ దంష్ట్రలు వెలయున్.
తే॥ మంత్ర బద్ధమైన భుజంగ♦మంబుఁబోలెఁ, గల్పవేళ నిరీక్షించు♦కంధిపోలె
నడుమ మెలఁకువలేని వి♦న్ననువు నిద్ర, గాంచుచున్నట్టి యాకుంభ♦కర్ణుఁగాంచి.
తే॥అతఁడు లోకకంటకుఁడగు♦నసురవిభుఁడ,టంచు ముమ్మూర్తులందొకఁ♦డనఁగనొప్పు
నాంజనేయుండు కరుణామ♦యంబులైన, కనులనుండి రాలిచె వహ్ని♦కణము లపుడు
క॥ పదితల లిరువది చేతులు, పొదలవు రావణుఁడు కాఁడు♦పొరపాటున నే
బవరితి నని కోపాగ్నిని, వదలిచి చల్లార్చె జ్ఞాన♦వార్ధి జలముచే. ౨౧౧
మ॥ శ్రవణానందముగూర్చు రాఘవుని వి ♦ శ్వస్తుత్య సుశ్లోక మె
క్కువ వర్ధిల్లఁగఁ జేయు పావని బ్వాల ♦ తోఁకపంబు చల్లార్చి వీఁ
డెవఁడో నేమి యటంచు ముష్టిగొని మా ♦ యింపంగ లోనెంచి మ
క్కువ నిద్రించెడి నాయువున్నదని యా ♦ కూటంబు వీడెఁ వడిఁ.
ఉ॥ రామునికీర్తి రూపముగ ♦ రాజిలు మారుతి పుష్ప వాటికల్
హేమ వినూత్న సౌధము ల ♦ హీన గృహంబులు పాఠశాలలుఁ
రామల గాన నృత్యముల ♦ రంగగు సాలలు దేవళంబులుఁ
స్వామిహితాగ్రగణ్యుఁడు వె ♦ సఁ వెదకెఁ బవు సూక్ష్మబుద్ధిమై.
చ॥ మణిమయ చిత్రదేహాళుల ♦ మ్రోఁగు గవాక్షములఁ సుమంబులఁ
దృణములఁ బూలకాఁడలను ♦ తేఁకువ ధూమముపోల్కి వాయు వ
ట్లణఁగుచు సూక్ష్మరూపుఁడయి ♦ యంతట నిక్కుచు స్థూల రూపుఁడై
యణువున మేరుఁబందు వారి ♦ యట్లు చొరంగ సమర్థుఁడై చనెఁ.
చ॥ ఇదియది యంచునెంచ కట ♦ నెల్ల తలంబుల కేగి శ్రద్ధమై
మదవతులఁ మనోజ్ఞ సుష ♦ మాయుతలఁ బరికించి బుద్ధి సం
పదగల నాగ యక్ష సుర ♦ పార్థివ మాని జనార్థ్య జన్మమై
పొదలిన యవ్విభీషణుని ♦ పుణ్యగృహంబునఁ జొచ్చె నంతటఁ. ౨౧౫
తే॥ స్ఫటిక వేదికఁ విరులచ♦ప్పరముక్రింద, గట్టివారిలోఁ దెలికూపు♦గాంచఁదగని
దంచు నల్లనిరూపంబు♦నవధరించి, దాఁగి తిరుగు ధర్మంబు నాఁ♦దనరువాని.
తే॥ దాసి యతని సుశీలతఁ♦దన సుశీల, తను గ్రహించి నిష్కల్మషుఁ♦డనుచుఁ గినుక
నూనకనిల సూనుండు వే♦ఱొక్కప్రక్కఁ, జొచ్చియొక కోటిమేడలఁ♦జూచెఁ ద్రుటిని.

—: హనుమ ఇంద్రజిత్తు గృహమును గాంచుట :—

తే॥ శశిముఖుల సుధాధరల స♦చ్చటులఁగాంచి, హృదయవేగంబుకంటె ముం♦
పరమపావని పావని♦జరగి జరగి, బలవిరోధి చెఱఁబడ్డ♦తలము చేరె. [దేగుచుండు

తే॥ క్రూరదంష్ట్రుఁ సాయుధుల్ ♦ క్రోధమూర్తు, లురురణోత్సాహయుతులు లో♦
కోక్తులు విడి
కథలఁ జెప్పికొనుచునుండు ♦ కావలీంద్రఁ,దగ నసంఖ్యాకులగువారి♦ దాఁటి చనియె.

మ॥ పొగయుం దూఱఁగలేని స్థానములకుఁ ♦ బోవంగఁ జాల్దాణఁ డా
శుగనూనుం డటఁగాంచె లీలఁ గరిభీ♦తూనుండు పంచాస్యముల్
నగ సంకాశ భుజార్గళీదశకముఁ ♦ మైదాఁచి యొప్పారు న
ప్పగిదిం జెన్నరు మేఘనాదు బలాళి ♦ స్వర్ధాంగనా సంయుతుఁ.

చ॥ బిలమున నిద్ర సెందు నతి ♦ భీషణ కేసరివంటి వీఁడు సో
కుల యొడయండు రావణుని ♦ కూరిమిపట్టియొ? శంభుసూనుఁడో?
తెలియగరాదు క్లేశమున ♦ దెవ్వరమా పెనుపోరు వీనితోఁ
గలుగఁగవచ్చు రేపు మన ♦ కార్ముకవీరుల కంచు నెంచుచుఁ. తే॥

ఉ॥ ఇమ్మగవాని బాసటగ ♦ నేడ్తెఱ నొందిన రావణుండు లో
కమ్ముల గెల్చెనంటయు నొ ♦ కానొక చోద్యమె? శర్వ మాధవుల్
బమ్మయుఁదక్కఁ దక్కుజన♦పాళుల నీతని కీడుగల్గు నం
చిమ్మగఁ బల్కువాని వెడఁ♦గే యని చెప్పఁగవచ్చు గట్టిగఁ. తే॥

క॥ అని ముక్కువిరిఁద (వేలిడి, కొని కాలము నిచటఁగడపఁ♦గొఱలు ఫలంబే
మని హనుమఁ డాస్థలము విడి, చని నెమకెను వేలకొలఁది♦సౌధము లవలఁ.

సీ॥ అక్షకుమారుని♦హర్మ్యంబు పరికించి, యతికాయ భవనంబు♦నందు వెదకి
యోగవరుల సౌధ ♦ వీథు లన్వేషించి, మంత్రుల మేడల ♦ మలసి కాంచి
రాజబంధుల మంది ♦ రంబులు శోధించి, తక్కువారలయిండ్లు ♦ తరిచి చూచి
దానవనాథు నం ♦ తర్మందిరముగనఁ,దలపోసి మూఁడుకో ♦ టులకుఁ, నడుమ
తే॥ నున్న పరిఖ వీక్షించి వా♦యుజుఁడు తాను, జలధిదాఁటిన యవమతి♦సైఁపకిట్లు
న త్తవారిధు లొక్కపై♦చలము మీఱి, వచ్చి చేరెనో యని యబ్ర♦పడియె లోన.

—: అంతర్మందిర పరిఖ నాంజనేయుఁడు దాఁటుట :—

చ॥ పొడవును గాతముఁ వెలుపు ♦ పొందిన కందక మిద్ది యంచనం
గడఁగుదు రేని పల్వారు యు ♦ గప్రళయంబు ఘటించుదాఁక నీ
పుడమిని మొల్లఁ గ్రొచ్చినను ♦ ప్రోవడి సేయఁగలేరు తేనికిఁ
జడిసి పయోధు లేడిటులు ♦ జానుగ నూల్కొని నిల్చెఁ గావలెఁ.

తే॥ అంచితముగ రామునికీర్తి♦యలముచోట్ల, నెల్ల వ్యాపించి నాతఁడి♦క్లైన్న్ని దీని
జడధి దాఁటుటకంటె ని♦మ్మడుగు వడిని, దాఁటినను దాఁట రాదంచుఁ♦దలఁచె మదిని.

తే॥ నాల్గువగల యూగడపల♦నాణెముగను, పిలువఁ దలలెత్తినట్లున్న♦యలల తోడి

నీరుగలిగి రావణుసేన♦తీరుదాల్చు, నగడిత నుతింప వాక్కున♦కలవి యగునె?

తే॥ కరుల మదము హరుల నోటి♦నురుగు వేల్చు, చెలుల కుంకుమపంకంబు♦పొలసుదిండ్లు
సకుల కస్తురి తేనెయుఁ ♦ జందనంబు, గందవొడిగల తావులు ♦ కడలి వీచు.

తే॥ చక్ర బక హంస టిట్టిభ ♦ సారసములు, నీరుకోళ్లు నుల్లంకులు ♦ నారణములు
కలియఁబలికెడి పెలుచని ♦ కలకలంబు, వీనులకు సత మచ్చట ♦ వినఁగవచ్చు.

తే॥ కస్తురియు లత్తుకయుఁ దావి♦గందమగురు, చేరుకతన మునింగెడి♦వారణముల
తోడికలయిక తమిగొల్పు♦తోయమొదవఁ, బిడుల కయ్యగడిత దూతి♦విధముదోఁచు.

ఉ॥ కమ్మని తావితేనియ ను ♦ ఖమ్మగ నిమ్మగఁ గమ్మ తమ్మిమొ
త్తమ్ములు నెమ్మొగమ్ముల ము♦దమ్మ తోలంగి మొగిడ్చె నెమ్మ సీ
తమ్మ ముఖమ్ము తీరున న♦యమ్మ సమమ్ము గణించుచుండు చెం
దమ్ములు రామతీరుఁగని ♦ తామును మోముల మోడ్పకుండునే? ౨౩౧

తే॥ పటికబండలు మలిచి సో ♦ పానములుగఁ, దీర్పఁ దీరమ్ము నీరమ్ము ♦ నేర్పరింప
రాకయుండెను; జడులు వి♦వేకులసభఁ, జేర సులభమ్ముగా వేఱు♦సేయనగునె?

తే॥ మీఁదగిందను శక్ర నీ ♦ లాదికములు, వేఱువేఱు కాంతుల నీన ♦ క్షీరవారిఁ
దొట్టి పాథోనిధులు వాత ♦ ధూతగతుల, నొక్కటై తోఁచుకైవడి ♦ నుల్లసిల్లె.

తే॥అంతహనుమంతుఁ డెంతయు♦సంతసమునఁ, దొలిసముద్రంబుదాఁటిన♦తోయమునఁ నె
ప్రహరి వెనుకఁబడంగ నా♦పరిఖ దాఁటి, యరిదికాఁపగు నంతర్గృ♦హమ్ముచేరె.

—: నిద్రితులగు రక్కసుల హనుమ కాంచుట :—

క॥ యముఁడును దిగులునఁ బొఱి భ, యముఁ గొల్పు సురారివరుల♦కరయఁబడని తో
యమున న్నెమకెను మారుతి, తమి ద్వాదశయోజనములు ♦ తనరిన వీథుల్.

క॥ అడఁగె మధుసేవనమ్ములు, మడఁగెఁ గడలి పగిది నడరు ♦ మాటల రవళుల్
ముడిఁగెను తూర్యత్రయరవ, ముడిగెను కార్మికుల చెయువు♦లొనరె నిదురయున్

క॥ వారువములు గూరికెఁ బ్రొ, కారమ్ములఁ గాచువారి ♦ కటు ఘోషణముల్
మీఱెను కాంతలు కాంతులు, తోరవు బడలికను కూర్క♦దొడఁగి రవశతన్.

క॥ పొలయలుక విడిన పొలఁతులఁ, గలిసి యువకు లనఁగి పెనఁగి♦క్లమమగు నవలన్
గలయిక నలయిక వెలువడఁ, జెలువల వక్షముల ప్రాలి ♦ చెందిరి నిదురన్.

ఉ॥ ఇంపగు హాలఁ ద్రావి కయి ♦ పెక్కినవారును ధూప వాసనల్
నింపిన పూలసెజ్జలను ♦ నీటుగ ప్రక్కుడి కామ సౌఖ్యమన్
మంపు రసంబునాని తలి ♦ మంబులఁ దృప్తిని పొందువారు నై
పెంపులు దక్కి కూలఁబడి ♦ పెచ్చగు నిద్దురఁ బూని రత్తఱిన్. ౨౩౬

మత్త॥ క్రొత్తగి యాడెడి పెక్కురీతుల ♦ దైత్యపర్యుల యాటలుఁ
మూఁగి పాడెడి హెచ్చుతీరుల ♦ ముద్దు గులుకెడి పాటలుఁ
బ్రోఁగి కూడెడి వాద్యరావము ♦ బ్రొగ్గి తగ్గెను దీటులఁ
వీఁగి వేఁడెడి కోడెకాండ్రుర ♦ వేడ్క క్రుంగెను మాటలఁ.

మృగమదంబుచందనమును♦ మేఁగియున్న,ఱొమ్ములందునమలయమా♦గుభముసోఁక
విరహిణుల ఖండితల కనుల్ ♦విడిచె జలము, మనసులెల్లఁ దాపంబుచే♦మాఁడి క్రుందె

ఉత్సా. వైరి క్రుంగినపు డడంచు ♦ వారిపోల్కి దివెల నా
ధారమైన నేయితగ్గు ♦ తఱిసి తీర్చె వాయువుల్
వాఁడజాస్య లొడలికాంతి ♦ వార్ధిఁ గొలువఁ దివురకే
కోరి దెసలఁ గొలువఁబోయి ♦ కూల్చె నిరుల గుంపులఁ. —8—

తే॥ నిత్యకర్మానుసారులై♦నిర్మలులగు, జ్ఞానులును యోగులు సుషుప్తి♦నూనినాము
మదగజములు నిర్భంచె ను♦న్మాదులెల్ల, గునికిరనఁ దక్కువారలఁ♦గొసరనేల ?

తే॥ ద్వంద్వములను నిర్జించిన ♦ దండీమగఁడు, రాజవీథిని చని దైత్య ♦ రాజ నగరి
చెంగలియగడ్తతోఁగోటఁ♦జెంగలించి, దాఁటి లోనికిఁ జనియె ను♦దాత్తదృష్టి.

—: హనుమ రావణుని మేడఁ జేరుట :—

సీ॥ సమరశీలుండగు ♦ సమరారి బంగారు, మేడ రాకాచంద్రు ♦ జాడనొప్ప
రిక్కలగములునాఁ ♦ గ్రిక్కిఱిసి వెలుంగు, నీరజాక్షులయిండ్లఁ ♦ దారసించి
కందునొందకయుండు ♦ కలువరాబింబంబు, డీలుపడఁగఁజాలు ♦ డాలుగేలు
మోములతో యక్ష♦రామా లలామలు, వసియించు నొకవాడ♦వాంఛఁజేరి

తే॥ కాంతు లీనెడు వజ్రాల♦గడియలున్న, కడల నూలికంచెను గాలి♦కంచె సూక్ష్మ
రూపమునధరించితూఁ దెమఁ♦రుత్కమారుఁ, డాసగొలుపు దుష్కర్మముల్ ♦గోసినతఁడు.

క॥ కొందఱు దశకంధరుపై, డెంద మునిచి మోమువంచి ♦ దిగులున నూర్పుల్
క్రందుగఁ బుచ్చుచు నెప్పుల, చిందార్పక యుండి రచటఁ ♦ జిత్రములక్రియ.

క॥ కొందఱు కలగనుగొంటికో, కందర్పున కడలియో యొ♦కం డదియేమో
కందుమనరాదు కనులఁ, జెందమ్మలు ముడ్చి యుటక♦చెలఁగిరి సెజ్జ.

క॥ కొందఱు మరుశరముల పో, టొందిన కుచకుట్మలాంగు♦లూఁగెడి శ్వాసం
బంది వగచి చేయునదే, మందురు చిత్తరువు ప్రాయ♦నగునే యనుచు.

క॥ కొందఱు కన్నీరొలుకుచు, సుందరు రమ్మనవు పోవు♦చొప్పరయవు నీ
కిందలి పని యేమని చెవి, విందుగఁ బలుకుదురు గోర♦పిట్టల తోడ. —9—

క॥ కొందఱు మందానిలమునఁ, గండి వలుంగైన చనులఁ♦గని తము పీడిం
పం దొడరు దనుజవరు భుజ, మందము నెదఁ దలఁచి తలఁచి♦యలయుదురు వగ.

క॥ కొందఱు పెనుమానికములు, చిందిన నిచ్చలపు డాలు♦సెజ్జలఁ బొరఁ జా
లం దినములు నిర్విణ్ణత, వందురి కనఁబడిరి సంజ♦వఱలు శశివలెఁ. ౨౫౧

క॥ కొందఱు తమ భుజములవలెఁ, జిందిలు మంచముల నిద్ర♦సెందెడుచో భీ
తిందార్చు వీణరవమను, పెండే లటఁ జెవులఁ గుట్ట♦బెగ్గిలు వారల్. ౨౫౨

క॥ కొందఱు కనకాద్రి ధనువు, నందగ్నిశరంబు గూర్చు♦నభవుని మల నె
త్తిందనరు భుజము లలఁదిన, చందనము కుచంబులంటు♦చాఱలవారల్. ౨౫౩

క॥ కొందఱు జలధి యుబుక నా, నంద నటన సేయు భవు గు♦ణంబులఁ గైనా
రిం దంతిగ బవరురాగము, లొందఁ బొగడువాని వినుతి♦యొనరుచు వారల్.

క॥ పలుతెఱఁగుల జక్కిను లిటు, వెలయు వసతు లెల్లఁగాంచి♦వృక్షచర లస
త్తిలకము లంకానాథుని, కులపాలిక లున్నయిండ్లఁ♦గోరికఁ జేరెఁ. ౨౫౪

చ॥ హారువుగఁ జీకటిఁ దటివి ♦ యాఱక వెల్లెడు కెంపు దీపముల్
మురువుగ నొప్పు నోవరుల ♦ ముగ్ధలు సల్పెడు నూడిగంబులఁ
బరువుగ వీడఁగా నసుర ♦ పాటలగంధులు కాంక్ష మున్నుగాఁ
దరువుగ నేగఁ దల్పములఁ ♦ దాతి రెడందలతోఁ బెనంగుచుఁ.

తే॥ అగ్నికీలపై మృగనాభి♦యలఁదినట్టు, లలరు జడలలోఁ బొగవలె♦సళులు ముసరఁ
గ్రొవ్విరుల పానుపులను వై♦రులుగ నెంచి,పటిక బండల నారట♦పడెడువారు.

తే॥ తనువు మిన్నుగా ముత్యాల♦దండ బుక్కి, ములుగ జడలు మోదుగురంగు♦
మొగులుగాఁగ
నడుము మెఱుమువుగాఁ గన్నులు♦జడిగ నొసలు,క్రొన్నెలగ సంజవిన్ననాఁ♦గొఱలువారు.

తే॥ పొడవుమేడల వెన్నెల♦ముంగిళులను,చేటికలఁ గూడి కన్నుల♦నీటుగ్రాల
నెఱికురులు వీల రిక్కల♦నెఱిగఁగొనుచు, హావణిలంగ నచ్చనగాయ♦లాడువారు.

తే॥ దేవకాంతలు స్వర్గదిం♦దెచ్చినట్టి, జలము చల్లగాలేదని♦యలిగి మేడ
లలఁత నెక్కి మొగుళ్లను♦తొలిచి కాఱు, నంబువులయందు జలకంబు♦లాడువారు.

ఉ॥ శేష ఫణామణుల్ బలిమి ♦ జీవితనాథుఁడు తెచ్చియిచ్చె నం
తోషమెలర్ప మేమె తగు ♦ తోయలులంచు వచించుకొంచు వి
ద్వేషుల గెల్చి కైకొనిన ♦ దివ్య కిరీట లలంతికాది స
ద్భూషలఁ బన్నిదంబులిడి ♦ పోఁడిమి జూదము లాడువారలుఁ. ౨౬౧

చ॥ కుసుమ వనంబులం బసిఁడి ♦ కూటములందున ముత్తెపందిరిఁ
బసగను సిద్ధకన్యకలు ♦ పాడ మృదంగము నాగకన్య లిం
పెనఁగ వహింప నప్సరస ♦ లీడ్యగతి న్నటియించుచుండ సం
తసమునఁ బూలపందిళులఁ ♦ దారొక్కని వేడుక గాంచువారలుఁ.

చ॥ ఇనుప సలాకవోలె నెద ♦ కెక్కిన మోహ మలంగఁజేయఁ గ
న్గొన లల కొండవాఁగులను ♦ కోఁదగి నిఁదనువీడ నింద్ర ప్రాం
గణముల వీణియల్ గొనుచుఁ ♦ గంతముతోడ లయింపఁగా సుధా
కణములు చింద శ్రావ్యముగ ♦ గానము సేయుచునుండువారలుఁ.

తే॥ ఇంచు నఱచట్టవలువ చఁలించి తొలఁగఁ, గుండలమ్ములు గదలికఁ♦గొరడు లీనఁ
గల్లుఁదావంగ సుడివడు♦కనులతోడ, మేనెఱుంగని నృత్యాల♦మెలయువారు.

తే॥ వినమువంటి మద్యము ర క్త♦మెసఁగఁ ద్రావి,గుజరి పద్ధతిఁ గంఠంబు♦గూర్చి వదరి
ఝుర్ఝురీ వాద్యసరణి హ♦స్తములు దట్టి, యందమే చెడ వెట్టిగా♦నాడువారు.

తే॥ పెరుఁగు రంగైన కల్లు త♦బ్బిబ్బు సేయ, బొబ్బలిడుచు నిట్టూర్పులు♦పుచ్చి కురులు
విరియ నొడలెల్ల వడఁకించి♦వేల్పుసోకె, ననుచు నిచ్చవచ్చిన యట్టు♦లఱచువారు.

తే॥ ఇట్టి పెక్కుతీరులనొప్పు♦నిగురుఁబోండ్లు, యింద్లు వీథులు గనిదాఁటి ♦ యేగిసిద్ధ
సాధ్యవనిత లున్నట్టి వే♦శ్మములఁ గడచి, చేరె విద్యాధరాంగనల్♦చెలఁగువాడ.

—: హనుమంతుఁడు విద్యాధరాంగనలఁ గాంచుట :—

సీ॥ చొఱవిూనురూపొంది♦మెఱయు సీసకము ధ, రించిన శోకుల♦ తేఁడు రామి
కధిక మోహమున మ♦ధ్యంబుకంపెను మనం, బులు చలింపఁగ జీవ♦నులును వాడ
గాయనుల్ దగ జంత్ర ♦ గాత్ర లయలుగల్పి, పాడిన గీతముల్ ♦ పాములట్లు
చెవిఁజొరఁ గలఁగిన ♦ చెలువలు కొందఱు; వాని కోపాగ్నికి ♦ వడఁకి సురలు

తే॥ మునులు బుధులును దిక్కెఁడి♦మొనసి యోర్వఁ, బగవహించి చంద్రుఁడు దైత్య♦
వర్యునందు
ప్రేమగలవారనుచుఁ జూల♦వేఁడి వెలుఁగు, లీన నెడఁదలఁ దపియించు♦నిగురుఁబోండ్లు.

సీ॥ అల్పకాలము కల్ప ♦ మట్లుగ మదిదోఁప, నుడుకుచు మరుభారి ♦ కడలు హారు
మును కౌఁగిలింగొన్న ♦ చనులపైఁజందన, మంటిన యదిగని ♦ యలయువారు
చెక్కిళ్లు ప్రాసిన ♦ చిత్రముల్ ప్రాణంబు, లం జీల్చుచుండఁ గ ♦ లంగువారు
కన్ను లెఱ్ఱగఁజేసి ♦ కాంతు నింక నిటకు, రానిత్తుమే యని ♦ రగులువారు

తే॥ నైన విద్యాధరాంగన ♦ లలఁగుచున్న, వీథులంగని త్రిభువన ♦ వీరుమేడ
వ్రాలి చందురు నోర్చిన♦వదనమలరు, మయునికూఁతురు వసియించు♦మాళిగఁగనె.

ఉ॥ కాంచి యెలర్చి కార్యమును ♦ కోఁదగుఁబూనితియిందు చిత్రమొ
క్కించుక కద్దు మత్ప్రభున ♦ కెక్కటి ప్రాణమయైన దేవి నిం
దుంచినవాఁడు రావణుఁడు ♦ ప్రోన్నతజాతి మహోగ్రసంకృతిఁ
మించిన కౌస్తుభంబువలె ♦ మేటి గృహంబిది యంచు నెంచుచున్ 120

సీ॥ రంభాది జంభారి ♦ బంభర వేణులు, మృదులపాదముల మె ♦ ల్మెల్లనొత్త

మణిరాజ భూషలు ♦ ఫణిరాజయోపలు, వింజామరము లల్ల ♦ విసరుచుండఁ
జెఱకురసంబును ♦ చేదనిపించి గం, ధర్వసుందరులు గీ ♦ తములఁ బాడ
బంధముల్ నీఁగిన ♦ పావనులయ్యు ద, క్కువ వారి కినుకకు ♦ గుతియయైనఁ
తే॥ బొందు కొగ్గొలగ్గో యని♦పొడము శంక, మలయపవనుండు చేటులు♦పిలువనేగి
యాజ్ఞగొని వచ్చుఁబోవును♦య్యాలపగిదిఁ, చనవెయైన సరుదు మాటి♦చనరు బుధులు.

—: హనుమంతుఁడు మందోదరింగని సీతయని భ్రమయుట :—

చ॥ వెలిఁగెడు రత్నదీపికల♦వెల్గుచెడం దన మేనికాంతి ది
క్కులఁ జరియింప నిదిలు చ♦కోరపయోధరఁగాంచి యీ యన
ర్గళ చరణుండు సీతయని ♦ గట్టిగ శంక యొనర్చి పొంగు పే
రలుక శరీర జీవ హృద ♦ యంబుల మూడ్పఁగ నెంచె నీగతిఁ. —౭౭—

చ॥ ఎముకపయిఁ గరహించు నొడ ♦ లెత్తు ఫలంబు వహింపనైతి నా
తమకటులుండనీ; స్వకుల ♦ ధర్మము (పేమలతఁ విదిర్చి స
ద్వామల సతీత్వ మగ్గిసెగఁ ♦ (బేల్చిన జానకి యీమె యన్నచో
నమరిన రాముకిత్తు యమ ♦ రారులు లంకయు నేనుఁ గూలమే?

ఉ॥ ఆయమ సుందరాంగి మను ♦ జాధిపకన్యక, చెప్పఁ బూనుచో
నీయలివేణి యక్షిణియొ! యాసురియో!యగు మీనసేత్ర లా
నాయకు మేనియందము మ ♦ నంబున నొక్కపరిఁ గణింపఁ బం
చాయుధునైన లెక్కిడుదు ♦ రా! మతిమాలి యిటుల్దలంచితిఁ

చ॥ అమల సతీత్వలక్షణము ♦ లారయఁ గొండొక యున్న యీమె దే
హమె యొక యంగదం బొదువ ♦ నందిక నున్నదియంచుఁ దెల్పెడిఁ
సుమయుతవేణి వీడినది ♦ చొప్పులు పల్కులఁ గల్పించు ని
య్యమపతి వేగ తీఱు క్షయ ♦ మందును లంకయు నిశ్చయంబుగఁ

తే॥ అనుచు నూహించి నాసంది♦యంబు నింత, తోడశాంతిలుఁగాకని♦తోలఁగిపోయి
మేరుశృను చిన్నదనదగు♦మేడఁ జొచ్చె, నసుర యెత్తని గిరిఁబోలి♦యలరు ఘనుఁడు.

చ॥ పుడమి చలించె శైలములు ♦ బ్రుంగె వహుడుక్కునుపోలు కౌను శై
వడి భుజముల్కనుల్బ్బములు ♦ పాటలగంధుల దక్షిణాంగముల్
వడఁకె దిశల్ బెడంకెఁ బొల ♦ పంబుగ మించులులేక పల్పులఁ
బిడుగులు రాలె నూరకయె ♦ భేదిలె మంగళ పూర్ణకుంభముల్. —౭౭

ఉ॥ మారుతి కన్నులారఁ గని ♦ మానసమందు దలంచి యింతయున్
జేరికయయ్యె నీపురము ♦ నేగికి; నేకులమందు పుట్టి యె
వ్వారయినఁ గడించిన య ♦ భంబొ శుభంబొ ఫలింపకేగునే ?
కారడవిం జరించినను ♦ కర్మముకంటె బలీయముండునే ?

—: హనుమంతుఁడు రావణుని గాంచుట :—

చ॥ వినుతకలా విశారదుఁడు ♦ విశ్రుత ధర్మ కుశాగ్రబుద్ధి పా
వని యట సైన్యసంతతులు ♦ వాకిటఁ గావలిగాయ క్షీరవా
ర్ధిని పెరవార్ధి పైకొనిన ♦ రీతిని తెల్లని తల్పమందు న
ల్లని జిగి నొప్పు రాక్షస ల ♦ లాముని రావణుఁ గాంచె నయ్యెడ.

సీ॥ బాలనూర్యులు పూర్వ ♦ పర్వతాగ్రస్థులౌ, రాణఁ గిరీటముల్ ♦ రాజిలంగ
నొడలిపై వెలలేని ♦ తొడవులు లేయెండ, గాసి రేయిని పూర్తి ♦ గాఁగ మింగఁ
గనకశిపుఁ జంపి ♦ కనకాద్రి గుహలోన, నిద్రించు బహుశీర్ష ♦ న్మహరి యనఁగ
భర్మమయ స్వర్గ ♦ వాసులౌ వేల్పుల, పడఁతులు పెక్కండ్రు ♦ బారుతీరి

తే॥ పొన్ను కాఁడల చామరాల ♦ పొసఁగ వీవ, నుడియు లేగాలిచేఁ గల్ప ♦ సుమములందు
మధుకణంబులు పడ మేను ♦ మఱిఁగి సీతఁ, దలఁచి నిట్టూర్చి కృశియించు ♦ దైత్యనాథు

ఉ॥ కంతుని క్రూర బాణములు ♦ కంతువిరోధి నగంబునెత్తు బా
హాంతర మందు గ్రుచ్చికొని ♦ యవ్వల డుయ్యుటచేత మున్ను ది
గ్దంతుల దంతముల్ సమర ♦ ధారణి నాఁటఁగనైన యాహవా
క్రాంత తదంతరంబుల ని ♦ రంతరముఁ రసి గాఱుచుండఁగన్.

చ॥ కలపపుఁ బూఁతపై మృదువు ♦ గాఁ బడు చల్లని గాలి దర్పకా
నలమును భస్త్రివోలె జత ♦ నమ్మిన ఘుమ్మని రెచ్చగొట్ట మై
థిలిపయి నంతరింద్రియ గ ♦ తి ప్రతిపత్తులు పర్వవెట్టఁ బా
ములు విడిపోవు పుట్ట యనఁ ♦ బోలిన యుల్లము వట్టి పాడుగాన్. అంత

తే॥ ఉత్సుకత మీఱి పైపయి నుల్లసిల్ల, నాఁడు చేసిన యుగ్ర ర ♦ ణంబులందు
వారివారి ప్రతాపగ మితి ♦ మీఱి కాఱు, సురల కీర్తినాఁ గోఱల ♦ సొబగువాని.

తే॥ పూలపానుపు మాఁడి ని ♦ ప్పుకలు రాల, మయిని బొబ్బలయిట్లు చె ♦ మ్మటలు గ్రమ్మఁ
దేనియలు గాఱు మాలలఁ ♦ దివురు తేంట్లు, కలఁగ నూర్పులు పుచ్చుచు ♦ మలయువాని

తే॥ చక్రివలెఁ దనయెద సీతఁ ♦ జక్కనిలిపి, తలిమమునఁ గల్లకూఁకికి ♦ దవులువాని
నెలఁతపైఁ గల వలపను ♦ నీరుపోసి, యూరుపను సన్నెఁ ప్రౌణముల్ ♦ నూఱువాని.

తే॥ కలఁత మీఱుటచే రూపు ♦ గానరాఁగ, నవ్వు గంభీరముఖుని మ ♦ నంబువొంగఁ
జెలువ ముదమునఁ దనసెజ్జఁ ♦ జేరె ననుచుఁ, జెలఁగి యుబ్బి గగుర్పాటు ♦ చెందువాని.

తే॥ బ్ధిసంఘమ్ము లొక్క ప ♦ ర్వతమునుండి, వేఱుకొండకు శ్రమ నేగు ♦ విధముదోఁపఁ
బొలఁతులు బలిష్ఠజయశీల ♦ భుజము నొత్తి, వేఱు భుజమున కేగు న ♦ వ్యితనువాని.

తే॥ కడలిపైఁ దోఁచు రవినాఁగఁ ♦ గాంతులొలుకు, మణిసదులు గ్రాల జగములు ♦

తనియఁగాచు

హరిహరేంద్రుల చక్రశూ♦లాశనులను, వ్యర్థపఱిచిన గురువక్ష♦మమరువాని.

సీ॥ మాలికాకళముల ♦ మలయు తుమ్మెదలు ది,క్కరుల మదంబుల ♦ నెరయు తేంట్లు
చెలరేఁగి లేచి ప్ర ♦ క్కలప్రక్కలం దాఁకి, రాజులఁబోలి ఘూ♦రముగఁబోరఁ
గలపంబు సిందూర ♦ తిలకంబు లొండొండఁ, గదిసి నిమయవృత్తి ♦ గండడింప
నాశా గజేంద్ర దం ♦ తావళి నాఁటితీ, వ్విన వర్ణంబులఁ నక్ష ♦ మెనయువాని

తే॥ హస్తములఁగల భల్లముల్ ♦ వ్యర్థములని, తలఁకి పదముల వ్రాలు శా ♦ ర్దూవకిరీట
ఘుష్ణణములచేఁ గాయలు♦గాచియున్న, చరణయుగళంబు వెలయు రా♦క్షసవరేణ్యు.

తే॥ వామనునికంటెఁ బిన్నయా♦వాయసుతుఁడు,తలలు పదిచేతు లిరువది♦కలయఁజూచి
తెలియునంత మనస్సున♦తికమించి, కనులు లోకముల్ దహియించు♦కరణి మెఱసె.

—: హనుమ రావణుని చంప నెంచుట :—

ఉ॥ వీని భుజాబలంబు బరు ♦ వేయగు నైన నొనర్చునేమి? యి
వ్వాని యశం బదేమి ఫల ♦ వంతమగున్? రఘురాముగేహినిఁ
బూనికఁ దెచ్చి కొల్వ్వు తల♦బొమ్మికముల్ పడఁదన్ని తొక్కి నే
వీని వధింపనేసి తగు ♦ బీరపు బంటగుఁబట్టు స్వామికిఁ? 3-10

ఉ॥ వేసము పైకిఁజూపి పని ♦ వేఱుగ నెంచుట భృత్యధర్మమే?
మోసముచేసి దేవిఁ గొని ♦ పోయిన చోరుఁడు నేను గాంచియున్
దోసముమీఱి జీవితము ♦ తోడ వసించుఁబొ? వీనిఁ జంపి నా
రోసము దీఱి మాడ్తు నగ ♦ రున బయి మూఁడునదెల్ల మూఁడనీ.

చ॥ అని మది నుత్సహించి కన ♦ లానఁగఁ బండ్లను గీఁటి కేలు నె
ట్టన విడిలించికొంచు నక ♦ టా! రఘునాయకు నాజ్ఞలేదు నా
పని యటు డించి వేఱొకటి ♦ పట్టుట జ్ఞానుల రీతికాదు యో
చన యొనరింపఁ బెక్కు కలు ♦ మంబుల కియ్యది మూలమే యగున్.

చ॥ ఎతిఁగి విసంబు దాల్చిన గి ♦ రీశుని పోలిన శక్తిగల్గు ధీ
వరు లెవ రన్యశక్తిఁ గని ♦ పర్వను గాచుకొనంగనించి యే
ర్పఱుపక పూనువారె? బల ♦ వంతుఁడు నేర్పరి యయ్యు నాతఁడా
తెఱఁగున వేళవేచి వడిఁ ♦ దేఱఁ బయోధి యడంగు చాడ్పునన్.

శా॥ ఆలంబుం జెడరేఁచు నీయలుక నా ♦ యం దే యడంగాఱనీ
హా! లంకాధిపు నొక్కవానరము మా ♦ యం జేసె నన్నన్ జయ
శ్రీ లక్ష్మీవరు రాముకార్ముక కలా ♦ సీమాంత విద్వత్తకే
కాలు న్యూనత గాన నాకు నిది క ♦ ర్తవ్యంబు గాదెట్టులున్.

క॥ చెలులెవ్వరు నీతనితోఁ, గలిసి నిదురసేయువారు ♦ కారీతని మై

పొలము తపించెడి రాఘవు, కలికి సతీత్వాదశ దీనఁ ♦ గానఁగనయ్యెఁ. ర్ధక॥ అని తలఁచి యింక నేఁ దడ, సిన ఫలితము లేదటంచుఁ ♦ జింత నవలికిం
జని యకటా! యిందెందును, జనకజఁ గనునైతి ననుచు ♦ జాలిం బడియెఁ.

—: హనుమ సీతం గానమికిఁ జింతిలుట :—

తే॥ క్రొత్తడి మహాభిజాత నీ ♦ క్రూర దైత్యుఁ, డొకటఁ ద్రుంచెనో భక్షించె♦నో యెఱుంగ
నేవిధమున నెఱుఁగ లేని♦యేను పోయి, యేమి పలుకుదు? మడియుఁటే♦యిందు తగవు

చ॥ కని యరుదెంచుఁ; గాదు మఱి ♦ కాంతనె తోఁగొని తెచ్చునంచుఁ దాఁ
గను లఱచేత నుంచుకొని ♦ కాచిన రాముని మోము నేవిధం
బునఁ గనఁజేర్తుఁ? గార్య మిటు ♦ మూఁడెఁ గపీంద్రులు చావనున్న వే
ళనె మరణింప కిప్పుడిటు ♦ లంకను వ్యర్థుఁడనై మరింతునే?

చ॥ గడువు దినాలు మున్నె కడ ♦ గాంచెను జానకిఁ గాంచనైతి నే
మడిసియు నేమి? యంగద కు ♦ మారకుఁడాది కపీంద్రపాళి న
క్కడనె నిలుండటంచు బలు ♦ కాఱులు పల్కితిఁ జేయనైతి నా
పొడుపుడివోయెఁ బూర్వమునఁ ♦ బుణ్యమె చేయనొకో జగంబునన్?

తే॥ ఏడువందల యామడల్ ♦ గోడ గలుగు, లంకలోన నేఁగాంచని ♦ లవము లేదు
రాము దేవి మాత్రము గాంచ♦నోమనైతిఁ, గడలి దాఁటియు దాఁట నీ♦యడలు కడలి.

తే॥ క్రూరుఁడగు రావణుని గట్టి♦కొట్టి నోళ్లఁ, నెత్తురులు గ్రక్కఁ గ్రుద్ది కా♦న్పింపుమనుచు
జానకిని గాంతునా? లేక ♦ వానితోడ, లంకఁ జిచ్చిడి కరఁతునా ♦ లక్కపగిది.

చ॥ సురల నలంచి భూమిజను ♦ చూపుఁడి యన్నను దుష్ట భీతిచే
సురుఁగుచు సాహసింప రటు ♦ చూపరు తక్కిన వారలెట్లుఁ జె
ప్పరు మయిసోల నన్వాడని ♦ ప్రాణములఁ భరియించి యిందు ధీ
విరహితుఁడైన యేను పృథి ♦ వీవరనందన నెట్లు కాంతునో? 303

ఉ॥ కంక కులాధినాథుఁడటఁ ♦ గాంచుచునుంటిని రాము గేహినిఁ
లంక నటంచుఁ బల్కె విష ♦ లం బదియయ్యెను; లోనె దాఁచు నీ
లంకను వార్ధిఁగల్పి తగు ♦ లఁ వడిఁగట్టిదఁ గానకున్న నే
వంకనొ వాఁగునో వెదకు ♦ వాఁడ మెయిఁ భరియింప నేర్తునే? 304

చ॥ ధరణిజ దొంగిలించి కొని ♦ దైత్యుఁడు పోవుటఁగాంచి రిమ్మహిఁ
నరులు సురల్ నిజంబిది చె ♦ నంటిగఁ జూపఁగనేల? తోల్తనీ
పురి మొదలంటఁ ద్రిప్వి పరి ♦ పూర్తిగ వారిధిఁ గల్పి రావణుఁ
గరములు మస్తకంబు లెడ ♦ గా నుఱుమాడెద నంత మాఁడెదఁ.

చ॥ నువు గిజురంతయే నెడము ♦ నూకక నిండి స్వచిత్త కంజముం
దవిలిన రాముఁబోలి నిర ♦ త పర్ణితిపత్తిని రోసినట్టి యా
పవనజుఁ డట్లు లోఁదలఁచి ♦ పైకటుచూచి శిలీముఖంబు లా
రవ మొనరించు నొక్క వని ♦ రాజిలఁ గాంచి రహించెఁ గాంచఁగన్.

3. సీతా సందర్శన పటలము. (22)

—: సీత స్థితి :—

ఉ॥ చూచితి నెల్ల చోటులను ♦ చూడఁగ లేదిది యిందు నెమ్మదిం
జూచినఁ జింత దీఱునను ♦ చొప్పు మనఁబు వచించు నియ్యెడన్
జూచినమీఁదఁ జూడఁదగు ♦ నూటియుఁ గర్జములేద యిప్పుడిన్
మోచు త్రికూటముం బెఱికి ♦ మొత్తెద నంబుధి నేను సీల్గెదన్. 302

క॥ అని రామదూత వంజుళ, వనిఁజేరెను సురలు విరుల ♦ వాన కురిసి మో
దన మొందిరి; రక్కసుచే, వనిత యచట నున్న తెఱఁగు ♦ పరికింత మిఁకన్.

తే॥ స్థూలమధ్యలు రాకాసి ♦ జోట్లు ఖడ్గ, హస్తలై జడిపింపఁగ ♦ నళ్మమందు
తోఁచి యొండిన మందునాఁ♦దోఁచి సారు, చెడి నడుమువలె వాడి కృ♦శించి యుండె.

తే॥ నెమలి చాయయుఁ గలకంఠ♦మమరు సీత, నిదర్శియని తెప్పమాయుట♦నీఁగి యొండ
మలయు దీపమువలె జిగి♦మాసి పులుల, మధ్యఁ దగులుకొన్న కురంగి♦మాడ్కినుండె.

తే॥ పడుట యేడ్చుట వడఁకుట ♦ యుడుకుటయును
మలఁగుటయు లేచుటయు మది ♦ కలఁగుటయును
క్రుంగుటయు నుర్కిక్క సోలు టా ♦ ర్చుటయు తోలు
టయును తక్క వేఱొక్కండు ♦ చెయిది లేదు.

తే॥ బిలమునుండి వెల్వడి కాలు♦వలుగఁ బాఱి, కుచగిరుల దాఁటి నేలను♦గుంటలు వడఁ
జాలుచాలుగాఁ గురియు భూ♦జాతకనుల్లు, వాన కనులంట సార్థక♦పడియె నచట.

తే॥ పృథివియందు నమంజస♦ప్రేమ గల్లుగు, దంపతీవియోగార్తియే♦తనువుదాల్చె
ననఁగ నొప్పిన సీత న♦ల్లని మొగుళ్లఁ, గాటుకనుగన్నఁ గనులబ్ధి♦గాఁగ నేడ్చు

చ॥ పవడముఁ బోలు హస్త పద ♦ పద్ధతినొప్పు పయోదవర్ణ రా
ఘవుని దలంచుచో వెడఁద ♦ కన్నులు రాల్చిన నీటఁదోఁగి య
వ్యవహిత దుఃఖతాపమున ♦ వచ్చిన యూర్పుల వేఁడి నెండు చ
వ్యవసిత రీతి నొప్పెఁ గమ ♦ లాప్త కులేంద్ర కళత్ర మయ్యెడన్. 307

తే॥ చావ విధిదాఁటు టరిదని♦జంకి వెగచి, కాంతుఁ డొల్లినఁ దనకుల♦గరిమనైనఁ
బ్రబ్బునైవను గమనించి♦వచ్చు వచ్చు, ననుచు దిక్కులఁ గనుచుండు♦కనులతోడ.

తే॥ ఓర్పుగలదియై చంద్రము♦నొడిసి మ్రింగి, వెలివఱచు రావుంబోలి♦పిడుచ గట్టి
యొక్కటైయున్న జడతోడఁ♦జెక్కులిపయిఁ, జేయిచేర్చి విసుగులేని ♦ చింతతోడ.

ఉ॥ మిక్కిలి ధూమమంటి కడు ♦ మేవిన పొల్పగు నొంటిచీరతో
జెక్కలువచ్చు హింసల పి ♦ తిండి మునుంగని సన్న మేనితోఁ
జక్కెర వింటివాఁడు సుధఁ ♦ జక్కఁగ జేసిన ముద్దుబొమ్మ న
ల్పెక్కఁగ ధూమమంటిన ర ♦ హిం గనుపట్టెడి మేనిసొరుతో 3౧౭

—: సీత రాముని దలంచి పరితపించుట :—

చ॥ మఱఁదియుఁ జూడఁడేమొ దశ ♦ మస్తకుఁ డీడకు నన్ను దెచ్చుటల్
పఱపగు నబ్ధిమధ్యమున ♦ భాసిలు లంక నెఱుంగరే మొకో?
యెఱిఁగియు వచ్చు నెట్లనుచు ♦ నేడ్డడ సేయుట మానిరొక్కొ? యం
చొఱలుచుఁ గ్రుంగి క్రుంగి యెద ♦ నొందిన దుస్సహమైన బాధతో.

చ॥ జనకుని వంటి పక్షికుల ♦ చంద్రుఁడు వారలు కాంచునంతలో
ననె మరణించెనొక్కొ? విజ ♦ నస్థలి నాగతి నెవ్వరెట్లు రా
మున కెఱిఁగించువార? లికఁ ♦ బొందుగ నీభవమందు రాఘవుల్
నను గనిపెట్టుటే యరిది ♦ నాదురవస్థితి యిట్లుఁ జెల్లునే?.

ఉ॥ దూఱితి లక్ష్మణాఖ్య నట ♦ దోసము నాక తదుక్తి వించు నీ
వేఱిడి పాఁగయంచుఁ బతి ♦ వీడునొ? నావిధి యెట్టుబుండునో?
దూఱిన పాపకర్మ మిటు ♦ దుర్దశకుం గొనితెచ్చె వట్టి యీ
కోరికలేల!యంచు నలఁ ♦ గుఱ్ నలఁగుఱ్ మలఁగుం గలంగుచుఱ్ 3_౨౦

ఉ॥ వేళకు నెవ్వ రాతనికిఁ ♦ బ్రీతిగ లక్ష్మణుఁ డీచ్చు కందముల్
మూలములుఱ్ ఫలంబులును ♦ ముందట నుంచెడువారు? విందుల
వ్వేళకు రాఁగ నెంత దుర ♦ పిల్లునొ? యంచుఁ దలంచి నేలపైఁ
గాలు కదల్పకుండిన సు ♦ కాసి వహించు దురంత తాపముఱ్. 3_౨౧

ఉ॥ వంచకులుఱ్ దురాత్ములును ♦ పాపులు దైత్యులు సీత నిన్నినా
ళ్లుంచరు నాఁడె చంపి తిని ♦ యుందురు కర్జ మిఁకేది? కానరా
దంచు మదాశ వీడెనొక్కొ? స్వాన్వయ ధర్మమయైన యోర్పుఁ దా
నంచిత మంచుఁ బూనెనొ? క ♦ టా! యిఁక నేమని యందు దైవమా?

తే॥ కన్నతల్లులు తమ్ములు♦క్రమ్మఱిల్లి, వచ్చి తోడ్కొనిపోయిరో? ప్రతిన గడువు
కడవకుండఁగ నగరికే♦గఁడు నిజంబు, వనమునంద యుండు ననుచు♦వనటనొందు.

ఉ॥ వీరులు మున్ను పోరునకు ♦ వీఁకను వచ్చినరీతిఁ బిమ్మటఱ్
దారుటచేత నందు బెడి ♦ దంబగు సంగర మే ఘటించెనో?

యేరహి నెందు నాకొఱకు ♦ నెంత తపించుచునుండువారొ? యిం
దారటవొందు నాయెడఁద ♦ వ్యాధికి మంచెది? యంచుఁ బింతిలుఁ.

తే॥ నీకు లేదు రాజ్యము తమ్ముఁ♦నికె యటంచుఁ, గైక పల్క-ముమ్మడుఁగు మొ ♦
గంబు వెలయు
పురుషసింహుని యప్పటి♦పొలుపు దలఁచి, తలఁచి మదిలోన మిక్కి-లు♦తాప మొందు.

తే॥ అవని పూ ర్తిగ నేలుమా♦యన్న యపుడు, నడవులకు నేగుమాయని♦యన్న యపుడుఁ
జిత్రమున వికసించిన♦చెందొవవలె, వెలయు నెమ్మొగంబును మదిఁ♦దలఁచి తలరు.

తే॥ తాఁకియెత్తుటయే యొక♦తడవుగాఁగ, స్వర్ణదీ జటాధరుఁడు హ♦స్తమున వంచు
మేటి మేర్వంశమగు విల్లు♦మిడిసి రెండు, తుండ్లు గాఁజేయు భుజముల♦దొడ్డఁదలఁచు.

తే॥ విబుధవైరులు పదునాల్గు♦వేలమంది, కవియ మూఁడుగడెలలోనఁ♦గలను ముగియ
రెండుకొనలును వంగు కో♦దండ గరిమఁ, బొగడి పొగడి దూపిల్లును♦వగలఁబొగలు.

తే॥ లోఁతునీట మందాకిని♦లోనఁ గలము, నడపు గోల యా గుహునకు♦నాయనుజుఁడు
నీకు ననుజుఁ డీ జానకి♦నీకు వదిన, యని వచించిన స్నేహా♦ర్యంబుఁ దలఁచు.

తే॥ తండ్రి ప్రేమతోఁ దన్నిచ్చు♦తరుణమందు, తండ్రి చేసున్న తనకే ల♦తండు గొనుట
దర్భవలెఁ బవిత్రంబైన♦దక్షిణ పద, మెత్తియుంచుట దలపోయుఁ♦జిత్తమందు.

తే॥ విరులసరులు తాల్పఁగఁదగు♦శిరమునందు, రత్నమకుటంబు గొనక వి♦రాగియగుచు
జడలు దాల్చు తమ్ముని గని♦జాలినొంది, పరితపించుట దలఁచి తాఁ♦బరితపించు.

తే॥ రాజ్యసంపద నీఁగి య♦రణ్యములకుఁ, దరలు నాఁడు యాచించిన♦ధరణిసురుస
కాలమందల నొసఁగి పే♦రాసమేర, లేమిగని సుస్మితంబైన♦మోముఁ దలఁచు.

తే॥ నరవరుల గండ్రగొడ్డట♦నిరువదొక్క-, తడవ తిరిగి వధించి ర♦క్తమునఁ దండ్రి
తర్పణము సేయు భార్గవు♦ధనువు తోడఁ, దపము బలమును గొను పేర్మిఁ♦దలఁచి తలరు.

తే॥ కాకమగు జయంతున కొక♦కన్ను వోవ, నలుఁగు నేయుట గాక కా♦కులకు నెల్ల
నొంటికన్నొనరించిన♦యుగ్ర జయము, శిరమునందాల్చి మించిన♦చింత సేయు.

తే॥ దుష్టుఁడగు విరాధుని పెను♦దోసములను, ద్రోచి ఘోరశాపమ్మును♦పాచినట్టి
ప్రాణనాథుని శ్రీరామ♦భద్రు భద్ర, గుణములఁ దలంచి యీరీతిఁ♦గములుచుండ.

—: రాక్షసస్త్రీలు నిద్రింప సీత త్రిజటతో నిర్వేదము దెలుపుట :—

తే॥ శీలవతి ప్రియవాక్య సం♦స్కృతియుఁ గలుగు, త్రిజట తక్కఁ దక్కిన చుట్ట♦దితిజకాంత
లర్ధరాత్రంబుగా నిద్ర♦యనెడి చొక్కు-, నీరు ద్రావి మత్తిల్లిరి♦నేలఁబడిరి.

తే॥ అంతఁ దల్లికంటెను ప్రియు♦రాలిఁ ద్రిజటఁ, గాంచి నీవు పవిత్ర గు♦ణాంచితవును
చెలివిఁ గావునఁ జెప్పంగఁ♦దలఁతు నీకు, వినుమనుచు నిట్లుపలికె నా♦విమల చరిత.

తే॥ చెలియ! నాకును మేలొండు♦గలుగునేమి? నాదు పాపంబు లింకను♦మోఁదుచున్నె?
కనులు బొమలు మున్నగునంగ♦కస్ము లెడమ, ప్రక్కనదరె శుభంబేది♦వచ్చునాకు?

క॥ ప్రేమమయుఁడు కౌశికముని, తో మిథిలకు వచ్చునాఁడు♦తోడ్తో నేయే
నేమమున నెవ్వి యదరెనో, యీమాడ్కిని నేఁడుగూడ♦నదరెడిఁ గంటే!

క॥ తెలుపఁగ మఱచితి నిదియును, చెలి వినుమా ధర్మమూర్తి ♦ జీవితనాథుం
డిలఁ దమ్ముఁ డొందవిడిచి వ, నుల కరిగిన నాఁడు వలనుఁ♦నొసలే యదరెఁ

తే॥ గరళనిభుఁడు దశాస్యుండు♦కైతవమున, వనమునందు నాకగపడు♦దినమునందు
వలకెడనె యదరెను వాని♦ఫలము దెలిసె, నిప్పు డెడమవై పదరెడి♦నేమి కలధో?

—: త్రిజట సీత కూఱట గఱపుట :—

క॥ అనుడుఁ ద్రిజట యిట్లనుఁ నొద, విన శకునము నీకు మేలె♦వెలయించును నా
థుని చేరఁగలవు నిక్కము, వినుమా యని ప్రియముమీఱ♦వినిచెఁ మఱియున్.

తే॥ పసిమి నీమేనువొంద జీ♦వంబులింద, బొన్నువన్నియ భ్రమర మిం♦పునను వచ్చి
యించురంగుల తేనియ♦నించుపాట, నీదు చెవినూఁదిపోయెఁ గాం♦చితివె మగువ?

తే॥ కాన దీని యోచింప నీ♦కాంతుఁ డంపు, దూతవచ్చుట నిక్కంబు♦దుర్జనులకుఁ
జెడుగు తొడరుట తప్పదు♦పుడమితనయ! మఱియు వినుమొక్క కలగంటి♦మంచిదద్ది.

తే॥ కలఁతచే నిద్ర లేమిని♦ కలలు రావు, నీకు; నేనొక కలగంటి ♦ నీరజాక్షి!
దుస్స్వభావమా నీపురిఁ♦దోఁచు కలలు, నిక్కములు వినుమని పలెక్క♦నిక్కువముగ.

తే॥ రావణుఁడుతలలను నూనె♦రాచికొనుచు, రాసభపిశాచములు లాగు♦రథముమీఁద
రక్త మాల్యాంబరములు గా♦ప్రమున వెలుఁగ, జరిగె దక్షిణదిశకు ని♦శ్చయముగాఁగ.

క॥ తనయులు బంధులు తక్కిన, యనుచరులును దైత్యవెంట♦నరిగిరి మరలం
గనలేదు తిరిగివచ్చుట, జనకసుతా! భయము విడుము♦జరగుట వింటే. 3౭2

ఆ॥ అమిత శౌర్యవంతుఁ♦డగురావణుఁడు వేల్చు, హోమకుండవహ్ని♦లోకట నాతె
రత్న దీప వితతి♦రాజిల్లు ప్రామేడ, పిడుగు పడుటకతన♦వ్రీలి కూలె. 3౭౮

ఆ॥ పిడులు మదముగార్చి♦భేరి వాయింపకే, పిడుగు పగిది ప్రమోఁగె♦నుడువు లురలె
మెఱుపుతోడి మొగులు♦మింటను లేకయే, పిడుగు లవనిఁబడియె♦బెడిదముగను.

తే॥ ఇరులు తొలఁగ నద్దమ రేయి♦యినుని బింబ, మర్ధభాగంబు కాలిన♦యట్లుదోఁచె
బలియురగు వీరులు ధరించు♦ప్రసవమాలి,కలును మాంసంపుఁ గంపును♦వెలువరించె

తే॥ మఱియు లంకయుఁ గోటలు♦నెరిసె దిశలు, తెలియగంధర్వనగరంబు♦పొలిసె నిండ్లు
విఱిగె మంగళ కుంభముల్ ♦తటోఁగెఁ గలిమి, మ్రింగెఁ జీకట్లు దివియలఁ♦గ్రుంగెఁ దెలివి

క॥ తోరణములు తుండ్లుపడె, వారణములు పండ్లురాల ♦ వసుధం గెడసెన్
వీరణములు వ్రీలెఁ గలి, ప్రేరణమున, గలశజలము ♦ విరిసెను కల్లై.

తే।కలువ జేనిఁజీల్చికొనిరి♦కఱలునువెలలె,పూయర క్తములుగురిసెను♦మొగులుగములు
అసిగదాది సాధనము ల♦న్యోన్యతాడ, నముల భేదిలఁ బోరె ఘో♦రముగఁ దామె.
తే॥ ఐదువల సూత్రములు పరు♦లంటకుండఁ, దమకుఁ దామె తెగుచుఁ బయో♦ధర తటముల
దొరలె నిట్లిప్పు డేర్పడు♦దుర్నిమి త్త, ములు మహాద్భుతములు మఱి♦కలవు వినుము
తే॥ రాజు పట్టపుదేవి శి ♦ రోజ పాశ, మెడలిపడి కీలలంటిన ♦ వడిని కమరెఁ
జేటు నిక్కువమంచు నేఁజెప్పినట్టి, కారణము లివి వింటివే? నీరజాక్షి!

—: త్రిజట తన స్వప్నమును సీతకుఁదెలుపుట :—

తే॥ నేఁడు గాంచితి నొకకల ♦ నియతి వినుము, జంటవీడని బహుబలి ♦ ష్ఠంబులైన
సింగముల జతే యనుపమ♦శిఖరివీఁద, వ్యాఘ్రయూథంబుతోఁ గూడి♦శీఘ్రగతిని.
తే॥ అలవిలేనట్టి పెను మదా♦వళములుండు, వనము వేష్టించి నిలిచి పీ♦డనముచేసి
పీన్గుపెంటలు చేసె న♦వ్వేళ నందు, గల మయూర మెగిరిపోయెఁ♦గటకమునకు.
చ॥ వినుత సుభాషిణీ! వినుము ♦ వేయి దివెల్ వెలిఁగించినట్టి స
న్మణి దివియ్య గరంబున న ♦ మర్చి యొకానొక సుందరాంగి రా
చనగరునుండి వెల్వడుచుఁ♦జక్క విభీషణు మేడఁజేరె నే
మనఁగల దింతయుఁ బవు శు♦భావళి నీకగునంచుఁ జాటెడిఁ. 3౫౮
తే॥ అమ్మహాత్మురాలట్లు హ♦ర్మ్యమునఁ జొచ్చు, నపుడె ననున్ని(ద లేపితి♦వంతు గనదు
కలయనంగ జానకియును♦కరము మోడ్చి, కొఱఁతయును గాన ని(దింపు♦కోమలి! యనె.

—: హనుమ సీతను గానవచ్చుట :—

తే॥ అట్టియెడ శ్రీరఘు(పభుఁ♦డంపినట్టి, కోడెబోలిన మారుతి♦కుసుమ వనముఁ
జూచు చరుదెంచు నాతఁడ ♦ చ్చోటఁజేరి, ధారణీజాత యున్నట్టి ♦ తీరుగనియె
తే॥ దనుజకాంత లప్పుడు మేలు♦కనుచు నమ్మ! తృప్తి లేని యీనిద్ర బా♦ధించె మనసు
ననుచు శూలదండాసి కుం♦తాదులైన, కైదువులఁదాల్చి గములయి♦కదిసినారు.
సీ॥ కడుపున నోళ్ళులు ♦ గలవారు నొసలిపైఁ, గన్నులు గలవారు ♦ కఱకుచూపు
గలవారు పండ్లసం♦దులఁ బీశాచములు నే, నికలు చౌఁగంటులు ♦ నిద్రసేయఁ
దగు బిలంబులఁబోలు ♦ తలనోళ్లు గలవారు, పదిచేతు లొకతల ♦ పరఁగువారు
తల లిరువది హస్త ♦ ములు రెండు గలవారు, వికృత వేషిణులును ♦ భీకరాంగ
తే॥ లద్రులంబోలు చనులు (వే♦లాడువారు, శూల ఖడ్గ చ(క్రాంకుశ♦చ్ఛురిక లొప్ప
విసమెరూపుగాఁ గొనియున్న ♦విధమువారు, భర్గుఁడును బెగ్గడిలఁదగు♦బలమువారు.
తే॥ తురగ గజ సింహ భల్లుక ♦ శరభ ఖడ్గ, మహిష శార్దూల శునక గో ♦ మాయు కిటి పి
శాచ ముఖములవారుపృ♦ష్ఠమున నోరు, గలుగువారలు పొగనోరు♦గలుగువారు,

తే॥ డెందమున కందకుండు క ♦ డిందిబలము, నరసి లెక్కి-డరాని దృ ♦ శ్యములు గలిగి
యింతులయ్యును మగఁటిమి ♦ నెనయువారు, తటుకునన్వచ్చి మైథిలిఁ ♦దటసినారు.

తే॥ అపుడు రామునిసతి పల్కు- ♦ లడఁచి వారి, భీకరాస్యంబులం గని ♦ విహ్వలించె
రాముదూత యున్నత కుజా♦గ్రంబు సేరి, వారి కలకల మాలించి ♦ పఱపెఁ గనుల.

క॥ రాకాసులు పలువురు ఘో, రాకారలు సాయుధులు మ ♦ హా రభసమునన్
నూకికొని గుంపుగొను వా, రేకారణమో యనుచుఁ ♦ బరీక్షించెఁ దగన్.

—: హనుమ సీతను గాంచి యుత్సాహవంతుఁ డగుట :—

ఉ॥ కారుమొగుళ్లఁబోలు ఘన♦కాయుని యచ్యుతు వేరురంబునన్
జేరి మదీయభ క్తికిని ♦ సేవధియై జగదేకమాతయై
శ్రీరమయైన జానకిని ♦ చిత్తము రంజిలఁ గాంచె రాక్షసీ
నీరదముం బెకల్చికొని ♦ నిక్కిన మైథిలియన్ శతహ్రదన్. 3౬-౭

ఉ॥ తాఁకఁగరాని రక్కసులు ♦ తారొక్కని కావలికాయ నూహ్యముఁ
దాఁకిన వాడు పూలతవి ♦ ధంబగు నీమె సముద్రమంతలై
యాకులమందు కన్నుల బ ♦ యల్వడి నిండు తటాక మధ్యమం
దాఁక వహించు హంసిక్రియ ♦ నందుట మత్ప్రభుదేవియే యగున్.

ఉ॥ దమ్మును కూలలేదు వడిఁ ♦ దాటి నశింపను నేను రోసి యి
య్యిమ్మిల దేవిఁగాంచితి వ ♦ హించితిఁ గీర్తి ముడంబు సర్వముఁ
గ్రమ్మఱ నంచు వేడ్క-యను ♦ కల్లు భజించి మదించి యాడి మో
దమ్మునఁ బాడి గంతులిడి ♦ దాఁటెను కొమ్మల సీవలావలన్. 3౬-౯

తే॥ లలి ననింద్యములగు రూప♦లక్షణములు, రాముఁడు వచించినట్టులీ♦రామ కమరె
నౌర!మాయావియైన ద♦శాననుండు, రాము జీవముల్ దాఁచిన♦రాణ యిదియొ!

తే॥ మూఁడుజగముల ధర్మంబు♦మూలమట్టఁ, దొలఁచు పాపి రాఘవు జీవ♦ములనుడీయ
నించి చేసిన దుష్కృతి♦యిద్ది నిక్క, మీమె లక్ష్మియే రాముఁడు♦ పేంద్రుఁడె యగు

చ॥ మసటు వహించు రత్నము క్ర ♦ మమ్మున నున్నది సూర్యకాంతులం
బసచెడు చంద్రుఁబోలినది ♦ మాసిన వేణియె దాల్చియున్న దీ
కునుమ సుగంధి గౌరవము ♦ కోర్కి-యుఁ దత్కృతి రక్షణంబునం
దొసఁగొక యింతలేదు; భువిఁ♦దోరను ధర్మము నాళమొందునే ?

ఉ॥ శ్రీ రఘువర్యు దొడ్డవగు♦చేతులనో ? పొగడంగఁదగ్గ యీ
వారిజగంధి సద్గుణ వి పాకమునో ? ప్రభుయోగ్యసద్గుణో
దారు విదేహరాజు కుల ♦ ధన్యతనో ? మఱి దేనినో ? మనం
బార నుతించువాఁడ? నివి ♦ యన్నియు రూపయి యొప్పె నీమెయై.

చ. అమరులు నొక్కకావలము♦నందరు జ్ఞానులు పాపయుక్తులై
యమరరు ధర్మముక్ జగము ♦ నందు నశింపదు మా ప్రభుండు లో
కమున నొనర్పఁదగ్గ యొక♦కార్యముగల్గునె? యన్నియుక్ భువిక్
సమకఱు సీతగల్గ మఱి ♦ నాదగు సేవయు ధన్యమేకదా? 32౮

తే॥ దీటులేని యీదేవి స♦తీత్వమించు, కంత చెదఁదిన శ్రీరాము♦నలుక యనెడు
కడలి పొంగి కల్పాంతంబు♦గానొనర్చు, ననుచు జడిసితి నీక లోక♦మమరుశాంతి.

చ॥ ఇలువడి యొందిశీలము మ ♦ హేడ్యతఁ బొంది మనోదృఢత్వముం
గలుగు తపంబు పేరిమి ని ♦ కంబుగ సన్నుతిసేయ శక్యమే!
యలఘున నగ్నినిల్చి విష ♦ యంబుల గెల్చి జలాదు లూడ్చియుక్
జలుపు తపస్వులేని 'కుల ♦ సాధ్వుల ముందట నిల్చు వారలే!

చ॥ ఇలపయి నీశుభాంగి జని ♦ యించుటచేఁ దపమూనిపొందు స
త్కుల జననంబు స్త్రీపొడుపు ♦ తోరపు ధన్యత గాంచినట్లి చె
ల్వల ధనమైన లజ్జయుఁ ద ♦ పం బొనరించి పవిత్రయయ్యె నీ
లలి నిట నీమె సత్తప మె ♦ లర్చుట రాముఁడు నోచఁ డారయక్.

తే॥ రాక్షసులు నీతిమాలిన♦రాజసాత్మ, లీమె యొకతయే సాధ్వి మ ♦ ఱేరు లేరు
స్త్రీత్వమును తపం బేకాకి♦నీత్వ మిదియ; చెలువలకె ధర్మఫలమెల్లఁ♦ జెందుఁగాక!

ఉ॥ ధర్మమె కాచుచున్నదొ? య ♦ధార్మికుఁడైన దశాస్యుచేయు దు
ష్కర్మమె కాచుచున్నదియొ? ♦ కాక మహత్త్వ సతీత్వమే తగన్
శర్మ మొసంగునో? అరుదు! శక్యమె యీగతి నోర్వ నేరికిన్?
నిర్మల సీతి నీస్థితి గ ♦ ణింపఁగ సాధ్యమె నన్నుబోఁటికిన్? 32౯

ఉ॥ నెట్టన దైత్యసంపద గ ♦ ణింతమ? నిర్జర సేవితంబ యీ
నట్టిది; వారి దుష్కృతము ♦ లందమ? యిట్టివి! యిందు మానముం
దొట్టి వసించుటన్నఁ గడు ♦ దుర్భర; మిట్టుల నున్న యీమె కీ
పట్టున నేది కష్టమగుఁ? బాపము పుణ్యమునే జయించునే? 3౪౦

తే॥ ఇట్లు పలుపలు విధముల♦నెంచి వృక్ష, మధ్యమున గుబురగు చోట♦మఱుఁగునుండి
హనుమ కాంచుచునుండిన♦యంత నటకు, దాన వేంద్రుండు వచ్చుట♦గాన నయ్యె.

౪. నిందన పటలము. (౯౨)

సీ॥ కూటయుతోన్నత♦కుధరంబు లొకకొన్ని, చెలువార నొకచోటఁ♦జేరెననఁగ
వజ్రాల కుండలా♦వళి చలించుచు నుండు, వింశతి భుజములు ♦ విరిసి వెలుఁగ
సాగకోదయ భాను♦చందాన నొక్కొక్క, మకుటంబు లేయెండ♦మలసికాయ
గంధ మాల్యాదిక♦క్రమ ఘుమం ఘుమల్, దిక్కరీంద్రంబుల ♦ ముక్కునింప

తే॥ ఖడ్గ మూర్వశి మోచి ప♦క్షమున రాఁగ, నడపముం గొని మేనక♦యందియీయఁ
బాదుకలు తిలో త్తమ చేతఁ♦బట్టి తేఁగఁ, జుట్టి [కేవల రంభాది♦సుదతు లరుగ

సీ॥ ఒడళులు వెలిఁజిమ్మ ♦ తొడవుల కాంతులు, చీఁకట్లు గుంపులఁ ♦ జేర్చిచ్రిమ్మగ
నూపురములు కింకి♦ణులు మేఖలలు పెకుర్క, పక్షుల కలకల♦ధ్వనుల నెనయ
తావి నూనియ కర♦దీవియల్ ధరియించి, వడి నసంఖ్యాకలో♦వనిత లరుగ
విష్ణుంబు గలుగఁ గో♦పించి నిద్రను మానె, నాకోపమెంత ద♦వ్వారుగునొక్కొ

తే॥ ధరణిజాత వనము దాఁక♦జరుగునొ? మఱి, యెవరి మీఁదికినేగునో♦యేమిగతియొ?
యనుచు ననిమేష నయనము♦లమరవరులు, మూసికొని చూచుచుండఁగ♦ముదముతోడ

సీ॥ నీల భూధర గళ♦న్నిర్ఝరంబునుపోలి, పట్టో త్తరీయంబు♦పరిఢవిల్ల
జలధిపై బాలభా♦స్కరకాంతి పరవిన, రహి హారరుచులు గా♦త్రమున వెలయ
కారుమబ్బులను వి♦దారించు కొనివచ్చు, నెటిమించునాఁగ జ♦న్నిదము వెలుఁగ
హీరమాణిక్యకే ♦ యూర రోచులు [గహ, తారకౌఘంబులఁ ♦ దాఁకి పోర

తే॥ ధర్మనూపురరుచులు భూ♦భాగమందు, పరవి పణిహారులట్లు ముం♦దరుగుచుండ
బంధు మందహా స జ్యోత్స్న♦పరిధి గట్టి, రాత్రులందును ముఖపద్మ♦రాజివిరియ.

సీ॥ ఒడలి వన్నెకు వేఱు♦పడి డాలు మీఱి మ, ధ్యమున నొప్పారు పీ♦తాంబరంబు
నల్లని పెనుగొండ ♦ నడుమఁబడిన [ప్రొద్దు, పొడుపు నీరెండ నా ♦ నడరుచుండ
[వేళులందలి మించుఁ♦బోలు నుంగరముల, మణులవెల్గులు పూచు♦వనము నెనయ
కల్పాంతమున నిల్చు♦కనకాద్రిపైఁ బొల్చు, [గహముల హార తా♦రములు పోల

తే॥ మస్తకముల శీర్ష కములు♦మలసి యుదయ, గిరిని పన్నిద్దజీనుల ని♦ద్దఱు తోలంగఁ
బదురు భానులొక్కటఁదోఁచు♦పగిదివెలుఁగ, రావణుఁడువచ్చెలోకవి♦[దావణుండు.

సీ॥ కోఱలు వితిగి కే♦కుల పాదములఁబోలెఁ, జందంబు చెడిన ది♦క్సామజములు
భువన భీకరుఁడయి♦పొలిచిన కనక క, శిపుని వరంబుల♦చేవ చెఱుచు
నిశిత దంష్ట్రాభీల ♦ నృహరి పాదాంకముల్, తడవిన గజముల ♦ వడినిబెగడ
జక్కనుల్ నిద్దుర♦సమసిన రంభాది, గణికలును భుజంగ♦కన్యకలును

తే॥ సిద్ధ విద్యాధరానుర ♦ స్త్రీలు వాలు, గంట్లు కువలయ నేత్రలు ♦ కంజముఖులు
కుంకుమాంకితోరస్కలు♦కోమలాంగు, లద్రిఁజుట్టిన నెమిళుల ♦ యట్లు మలయ.

సీ॥ సుషిర వాద్యంబుల ♦ సుస్వరంబుల తోడఁ, బొరలిక లేక సొం♦పుగ లయించు
చామల గాత్రముల్ ♦[శావ్యంబు గాఁగఁ గి, న్నర గీతములు తా♦ళనాదములును
ఝుల్లరుల్ మద్దెలల్ ♦సొరుగా వినిపింపఁ, బాములు నమృతంబు♦బయలుపఱుప
శృంగాటకములందు♦హేమ రత్న విభూష, లందాల్చు హరిణుల♦చందమందు

తే॥ హరిసుమధ్యలు చామర♦లాలవట్ట, ములను దాలిచి జీమూత♦ములనుగాంచి
[పీతి నటియించు నట్టువ ♦పిట్టల వలెఁ, దళుకు బెళుకులఁ జూపుచుఁ♦దరలిరాఁగ.

ఉ॥ వీణలు మీఁటి వైణికులు♦వీనుల విందొనరింపఁ బొందుగా
గాణలు శావ్యరీతిఁ గల ♦ కంఠములం బలెఁ బాడఁగా సుప
ర్వాణులు మర్దళాదికర ♦ వమ్ములఁ గొల్పఁగ దేవతా పికీ
వాణులు శాస్త్రనమ్మతిని ♦ భావములం బకటించి నర్తిల్ల. ౩౮౮

ఉ॥ కాలిన పుంటిలో గొరక ♦ కట్టియ చొన్పిన మాడ్కి దర్పకుం
డోలిని తమ్మిగుమ్మితిక ♦ నొమ్మిక యొమ్మినఁ గుమ్మఁ గౌముదీ
జాలము వేఁడిసేయ ఘన ♦ చందనశైల సమీరణుండు కుం
దాల మరందముఁ గరఁచు ♦ తామ్ర కణంబుల పోల్కి రాల్పగ.

ఉ॥ తంతువుఁబోలు మధ్యములు ♦ తప్పక భేదిలునంచుఁ దోఁపఁగా
గంతులువైచి పైకుఱుకు ♦ గబ్బి చనుంగవ పైఁడి గింప్లు నాఁ
జింతన సేయఁగప్పి చెవిఁ ♦ జేరిన కన్నులుగల్గు స్త్రీల శ్రీ
మంతములౌ కటాక్షములు ♦ మాటికి యొమ్మిన బాహులం బడ్డ.

సీ॥ కల్పకంబులు నిధుల్ ♦ గంధ మాల్యాంబర, భూషణావళిఁగొని ♦ మొనసిరాఁగ
కలశాబ్ధి వీచికల్ ♦ కాటుక కొండపై, మలసిన వనఁగఁ జా ♦ మరలు బెరయ
కందుగానని నిండు ♦ చందురుఁ బోలిన, ధవళాత పత్త్ర ము ♦ ద్ధతిని వెలయ
నడుగు లిడెడు వేళఁ♦గడలి చుట్టిన త్రికూ, టస్థమౌ లంక గుం♦ట వడి యందు

తే॥ వీచికలు పాఱిదిక్కుల ♦ విరిసి పరవ, భుజగరాజును భారంబు ♦ మోవలేక
మెడను క్రుంచఁగ వారిధి♦మేఖలయును, వెన్ను నెటుకున విఱిగి నో♦ర్విడిచి యఱవ.

ఉ॥ తాటక కంఱె నిమ్మడుఁగు ♦ దార్ఢ్యముతోఁ గుధరంబునే నిరా
ఘాటముగా వహింపఁదగి ♦ గాజులు పూనిన కాంతలెట్టి జం
జాటము లేనివారు ఘన ♦ చక్రగదాసి శరాన సర్వలా
ఖేటక కుంతశూలములు ♦ కేల ధరించి బిరాన వెంటరాఁ. ౩౯౩

చ॥ విరియు చివుళ్లు పూవులును ♦ వేళ్లును మొగ్గలు కాఁడ లాకులఁ
హరువుగ నెల్ల యంగములు ♦ హైమములై విలసిల్లు వృక్ష సం
భరిత వనంబు మాఁడువహిం ♦ శ్వాసము పుచ్చుచు సీతయున్న చో
టరసియు దోఁపు వోవు మణి ♦ నారయు పన్నగమట్లు రోయుచున్.

ఉ॥ వచ్చెడు దైత్యరాజుఁగని ♦ వాయుకుమారుఁడు చింతసేసి నేఁ
డిచ్చట వీనివంచనయు ♦ నిచ్చయుఁ జేష్టితముల్ బయల్వడ్డ
జెచ్చెర మీఁదఁజేయఁదగు ♦ చెల్దియు సేర్పడు నంచు రామ నా
మోచ్చరణంబు తోడనట ♦ నుండు ననోకహమందు డాఁగొనెన్. ౩౯౪

ఉ॥ అసురమృగాత్మలంత నెడ ♦ యం జన నన్నులలోన దీపమై
యెసఁగిన రాముదేవి గల ♦ యిక్కకు నిర్జరవైరి చేరె న

వ్యాసుమతిపుత్రి బెగ్గడిలి ♦ వన్నెల చాటులు చేవ కిక్క దీ
మస మెసలారు వేఁగిఁగని ♦ భ్రూలుమెకంబు వితాన బెగ్గిలెఁ. 3౯౫

తే॥ వడఁకి జీవముల్ చలియించు ♦ వనజనయన, మోహమునఁ గ్రుంగి తపియించు ♦
మూర్ఖ దైత్యు
ననుమ యొక సాక్షిగాఁ దన ♦ కనులఁగాంచి, చిత్తమొక్కనిలక్కడలేక ♦ తత్తళించె.

ఉ॥ దేవికి భద్రముల్ సకల ♦ దేవత లిత్తురుగాత! వేదముల్
తావల మొంది వర్ధిలుత! ♦ ధర్మము నిశ్చల మందుఁగాత! శ్రీ
యోవిభవంబు రామునకు ♦ నొందుతమంచనె నా దినేంద్ర దో
షావర నిత్యకీర్తి సువి ♦ చార గుణుం డనుమంతుఁ డత్తఱిఁ.

—: రావణుఁడు సీతను బతిమాలుట :—

తే॥ విసము నమృతంబుగఁ దలంచి ♦ వేఁడువాఁడు, పంక్తికంఠుఁడు డాసియో ♦ పద్మగంధి!
కోకిలా! యెప్డు నాయెడ ♦ గొప్పకరుణ, యమరుతువో వచింపుమ యని ♦ యణఁగిపలికె

తే॥ పురవిరోధినన్నిధినేని ♦ పరువుక్రుంచి, యించుకేని తగ్గని దిట్ట ♦ యెడఁద తలఁపు
బిడియమును తన్ను మిక్కిలి ♦ జడను పఱుప, జంకిజంకి యిట్లనియె నా ♦ జవ్వనికడ.

క॥ ఆకర్ణాయతలోచన!, వే కడచన నిన్ని నాళ్లు ♦ వెడలునో మతియుఁ
నీ కరుణ యిట్టులున్నది, నాకడ నిఁక గెడయు పిదప ♦ నన్నెన సెదవే?

క॥ వనితాతిలకమ! జగముల, మునుకొని వహియించు నాయ ♦ మోహ శ్రీపా
లనమున నీకై కలిగిన, మనసిజ పోరొండు దక్క ♦ మతి కొఱ గంటే! రం౧

తే॥ హేమ పల్లవమా! కీర్తి ♦ యెసఁగు కలిమి, కోరకయు పేక్షచేసితి ♦ ఘోరవనుల
నీ మగండు చావకెడరు ♦ నీఁగి యేగి, పడయునది యల్పమనుజ సం ♦ పదయెకాదె?

తే॥ పెరిమతోఁదపస్వులుశాస్త్ర ♦ విదులుపొందు, ఫలమునించుక నీమదిఁ ♦ దెలియనరయు
దేని నాయాజ్ఞ శిరసావ ♦ హించు సురలఁ ♦ జేరి వసియించుటేకదా! ♦ చిగురుఁబోఁడి.

తే॥ వస్తువులలోన మేలుగా ♦ వఱలు బిడ్డఁ, గోకిలరనంబు వీణను ♦ గోరువంక
నడఁచు మృదుభాషిణీ! నీకు ♦ వెడఁగు బ్రహ్మ, కరుణనడుముతో సృష్టింప ♦ మఱచెనెమొ?

చ॥ పరువము నాయువ్వు మరలి ♦ వచ్చుట భిన్నఘటంబు నీరముల్
మరలి ఘటంబు నించుననుఁ ♦ మాటకు దీటగుఁ; గానఁగాచు చం
దిరిక వితంబునక్ వయసు ♦ తేరకుఁబోయిన సౌఖ్యమందు మె
క్కరణిని? దుఃఖమందె యిటు ♦ కంది కృశింతువె యోవివేకినీ! రం౨

తే॥ తరుణి! బతిమాల నీమది ♦ కరఁగదేని, నిక్కువముగ నాజీవముల్ ♦ నిల్వ వవల
నీసహజ శీల సౌందర్య ♦ నియతికిఁ దగు, సుందరుం డెవ్వఁడున్నాఁడు ♦ చూపు మబల!

తే॥ కలికితనము సందంబుఁ బ్రబ♦గల్భగుణము, మొదలుగాఁ గలవన్నియుఁ♦గుదిరియుండి
నెనరు నీవి ౘాక్షిణ్యంబు♦జనకకులము, నందు నశియించు కారణ♦మరయరాదు.

చ॥ పలుకు శుకంబ! నీవిభుని ♦ పట్టి వధించిన యప్పు డార్తివో
బిలిచిన వానికూయివిని ♦ బిమ్మిటితో విభుఁ జూచు కోరిక
దలఁపున నుంచితే? పిలిచి ♦ దానము సేయఁ గులంబు గోత్రముం
బలుకుమ యన్న యట్లనుట ♦ భావ్యమె యూరయ నిన్ను బోఁటికిఁ.

తే॥ నీవలన నాదు జీవముల్ ♦ పోవునేని, నాసమస్త నంపదలడ్డై ♦ నాశమొందు
వచ్చివర్ధిల్లె నకీర్తి♦వదలి చెఱిచె, ననెడి యపవాదు నొందెదే♦యబ్జవదన!

తే॥ వేలుపులు వేల్పు పడఁతులు♦ కేలుమోడ్చి, నీపదాబ్జముల్ భజియింప♦నేర్పుమీఱు
త్రిభువనప్రాజ్యరాజ్య సు♦శ్రీ లభింపఁ, గాలఁద్రోచెడు నీవంటి♦బేల గలదె?

తే॥ అపయశమునకు వెఱవని♦యసురవిభుఁడు, సకల జగతీజనముల నా♦జనులుఁగాఁగఁ
జేకొనిన నాదుసేవ నం♦గీకరింపు, మనుచుఁ గేల్మోడ్చి చాఁగిలి♦యవనిఁ బడియె.

చ॥ అనలమునందు క్రాఁగిన శ♦రాహతిఁబోలు కటూక్తి లేగుముం
దునె చెవిమాఁడె డెందమును ♦ తోడనె మార్పడెఁ గన్నుదోయి న
ల్లను వెలిగ్రక్కె జీవముల ♦ లక్ష్యమొనర్పక మానినీ గుణం
బును తలమీఱు కక్కసపుఁ ♦ బోటగు మాటల సీత యిట్లనెన్.

—: సీత రావణుని కటూక్తులాడుట :—

మ॥ తృణమా! విందురె నీకటూక్తులు కుల ♦ స్త్రీ లెన్నఁడే నోర్పుమై
గుణమా! సాధ్వీతనంబు కంజె మృదువుల్ ♦ కొండల్ యథార్థంబు; దు
ర్గుణముల్ కీరితిఁ దెచ్చునే? చదువుచేఁ ♦ గొన్నట్టి తెల్వింతయే?
తృణసౌఖ్యంబునకై యశోగరిమ గం♦ గం గల్పఁగా నెంతువే? ౮౧౩

మ॥ ములుచా! మేరువుఁ దొల్పఁగా గగనముల్ ♦ భూమిన్ విదారింపఁగాఁ
జలమార్ణ బదునాల్గు లోకముల వం ♦ చాళించి కూల్పంగ న
జ్జలజాతాప్త కులేసు బాణములు పె ♦ ల్చంజాలు టూహించియున్
దల లొక్కమ్మడిఁ ద్రుంగఁ జూచికొనెదే ♦ దరోద్ధతి బాలిశా! ౮౧౪

మ॥ అతి భీతింగద నాఁడు నీవు బలుమా ♦ యర్థ జింక నంపించి నా
పతి లేనప్పుడు మాయవేషివయి బ ♦ ల్పచ్చెంబుతో దాఁగి వ
చ్చితి జీవింపఁ దలంచితేని విడుమా ♦ శ్రీరామచంద్రుండు దృ
గ్గతుఁడై నిల్చినఁ దేజి చూడఁగలవే ♦ కష్టాత్మ! నీ చక్షువుల్. ౮౧౫

ఉ॥ నాఁడు ఖగేంద్రు చేతనె ఘ ♦ నంబగు మూర్ఛగడించినాఁడ వీ
నాఁడు మహోధనుర్ధరుఁ డ ♦ నల్ప పరాక్రమ లీలలం దగం

బోఁడిమిఁజూప నీదు కర♦మూర్ధము లొందఁగఁ గట్టు చిత్ర చి
క్రోడక లక్ష్యపాళులె య ♦ గుఁ నిజమన్య విధంబుఁ బోలునే? రగఁ

ఉ॥ పందవు నాఁడె యోడితివి ♦ పక్షికులేంద్రున కౌల రుద్రుచే
నందిన చంద్రహానమున ♦ నాతనిఁ జంపితి కాక యున్న చో
ద్రమందవొ? జీవితంబును వ ♦ రంబులు కాలుని చేత కే చుమీ
కొందెడు రామబాణముల ♦ కుఁ గుతీగాక మనంగఁ గూడనా?

తే॥ వరబలము సహాయ బలంబు♦వరబలంబు, నలువ వార్తలు రాముఁడు♦నారిగూర్చు
వఱకెకాని యావల ఫలిం ♦ పంగఁ గలవె?, భానునెదుటఁ జీకట్లును♦ప్రబలునేమి?

శా॥ కైలాసంబుఁ గదల్చినాఁడు మృదుప ♦ త్కంజంబుచే నీ మిడిఁ
ద్రీలం జేసిన శంకరుండు ఫురముఁ ♦ వేకాల్చు నారాచముఁ
లీలం గూర్చిన మేరు కార్ముకము ద్రీ ♦ లెఁ రాఘవస్వామికిఁ
గేలం బట్టఁగ నిల్వ కప్పటి ధ్వనిఁ ♦ గించిజ్ఞ! యూలింపవో? రగఁ

శా॥ తారాద్రిం బెకలించి దిగ్గజములఁ ♦ దాటించి జంకించు నా
కౌరా! యెవ్వరు సాటివారలని వ్య ♦ ర్థాలాపముల్ సేయు నీ
వారామానుజుఁడుండు వేళ నట డా ♦ యం గొంకి డాఁ కొంటి వి
స్సీ! రామాచరణంబులం బడెదవో ♦ సిగ్గింత లేకియ్యెడఁ. రశం

ఉ॥ నీవు కలంగి దాఁగి మన ♦ నెకొక్కను చోటిది యంచెఱింగి మ
జ్జీవవిభుండు వచ్చునెడఁ ♦ జెందిన కోపదవాగ్ని యిమ్మహా
రావముతోడి వారిధిఁ బు ♦ రంబు దహించి యడంగునో? దశ
గ్రీవ!జగంబులెల్ల నుడి ♦ కించిన జీవముతో నడంగునో? రశం

చ॥ చెడుగరులైన రక్కసుల ♦ జీవములం గొనియే యడంగునో?
దుడు కొకరుండు సేయ గుణ ♦ ధూర్వహు కోపముచే నజాండమే
చెడ నగు నేమొకోయనుచుఁ ♦ జిత్తమునఁ భయమందుచుఁటి నా
యెడఁదకు ధర్మముఁ శశి ది ♦ నేశులు సాక్షులు సత్యమూ నుడుల్.

ఉ॥ అందముచెందు సిఫుడమి ♦ యందలి జీవులు వేలుపుల్ భయం
బందఁ జరించు బాలిశ! దు ♦రా త్మ! సమంచిత చేష్టపీడి యీ
దుందుడుకేల గొంటి వీఁక ♦ దోరుట నిక్క మజేశ విష్ణు సం
క్రందన సన్నిభుం డనియె ♦ రాఘవు నెంచెదు నీ మనఁబునఁ?

చ॥ ఇనకులు మానవుండనుచు ♦ నెంచెద వేసి మహాబలిష్ఠు న
ర్జును నొకమానవుండె కద ♦ రూపడఁగించెను వానిచేవయుఁ
మనమున నెంతుకాదె? జన ♦ మాన్య చరిత్రుని రాము సత్త్వముఁ
ఘనమగు దూరదృష్టి నెఱుఁ♦గందగు దీవును గర్వపర్వతా!

చ॥ పలువతనంబుచే నసమ ♦ భాగ్యము గోల్పడనున్న మూఢ! వా
రలు నొకయిర్వురే యని ని ♦ రాకృతి సేయుదు వేని సర్వలో
క లయము వేళ నొక్కకఱ ♦ కంఠుండ కాఁడె సమాప్తి సేయు నా
పలుకులలో నిజమ్ము పిద ♦ ప బవరాన నెఱుంగఁగా నగున్. ౪౨౫

తే॥ గుణకిణాంకిత భుజులు న♦కుంఠిత జయు,లగు హిరణ్యాక్షుఁడును హిర♦ణ్యకశిపుఁడును
పూజ్య పద్ధతుల్ వీడిన♦ప్పుడును పరుల, యాంధ్రమయెడ మేరదాఁటకే♦యరిగినారు.

చ॥ స్థిరులయి నిల్చువారలును♦చెట్టలుచేసి నశించువారలుఁ
సురలొ? నిశాటులో? తెలియఁ ♦ జూడుము సర్వ జగంబు లోఁగి నా
కురవడి సేవసేయు మహి ♦ మోన్నతి నందితి నందువేని య
ప్పరువు తపఃఫలంబొ మఱి ♦ పాపఫలంబొ? తగఁ గ్రహింపుమా. ౪౨౬

ఉ॥ భాగ్యము నీకొసంగిన క ♦ పర్దియు సంతతముఁ భరించు స
ద్భాగ్యము సుస్థిరంబగు త ♦ పఃఫలమందుట చేతఁగాదె? త
ద్భాగ్యము నీఁగఁగా సుతులు ♦ బంధుజనంబులతోడఁగూలు దు
ర్భాగ్యముఁ గోరి ధర్మమును ♦ పాడొనరించితి వేల దుర్మతీ! ౪౨౭

ఉ॥ వీర్యము సర్వదా జయము ♦ వీకునఁ గల్గిన వారలేని దు
ష్కార్యము సేయువారలును ♦ కారుణికత్వము వీడువార లై
శ్వర్యము లోవ నాశిలుట ♦ సత్యము; కామముఖారి వర్గ జి
ద్వీర్యులు గాక దుఃఖముల ♦ వీడినవారు మఱేరు? దానవా! ౪౨౮

సీ॥ రాముండు దండకా♦రణ్యంబు చేరుచో, ద్రవిడభాషకుఁ ద్రోది♦తనియఁజేయు
మని మొదలగుమహా♦త్ములు వచ్చి దుష్ట రా,క్షసులకృత్యములు దు♦స్సహము లయ్యెఁ
దపములు సాగవా♦దనుజులఁ బరిమార్చి, పాలింపు మమ్ము నీ♦వలన వారు
నీల్గుట నిక్క మ♦నిరి నేను వింటిని, తగినట్లి నీ యన♦త్కర్మ మమరె

తే॥ నీబలము జీవితంబును♦నియత బలము, నెఱిగఁ దెలిపిన పిదపనే ♦ నీచెలియలి
ముక్కుకోఁత నీతమ్ములఁ♦జక్కడుచుట, రవ్వయేని యోచింపవో♦రాముబలిమి.

చ॥ ఎఱుకువలేని మూర్ఖ! నిను ♦ హేళనసేయుచు నీకరంబులఁ
విఱిచి ముఖంబులఁ రుధిర ♦ భీషణ ధారలు గ్రక్కఁ గ్రుద్ది పై
జెఱనిడు కార్తవీర్యుని వి ♦ శిష్ట భుజంబులఁ ద్రుంచు భార్గవుం
డుఱుకుచు వచ్చి రామునకు ♦ నోడుట నీవు వినంగ లేదొకో? ౪౩౦

సీ॥ కఱచి చంపెడు క్రూర♦కాలాహియైనను, మంత్రంబునకు లొంగి♦మడఁగియుండు
నిదితగు నిది తగ♦దిది పోలు నిదికూడ, దని మందలించి స♦జ్జన పథంబు
కఱపెడు వారు నీ♦కడ నెవ్వరును లేర, యున్నట్టి వారొ నీ♦వన్న దెల్ల
సరియని మోమోట♦సంస్తవనము నేయు, క్రించుతై నిన్ను ము♦గించువారె

యింక నీకు ముగింపు గా♦కెవ్విధమున, ముగియు నదియునుకలదె ధ♦ర్మ్మవు చెడంగఁ
గర్క-శాత్మ! చెట్టు చెడెడు♦కాలమునకు, గుక్క-మూతి పిందెలు పుట్టు♦కోపునిదియ.

మ॥ ధరణీజాత వచించు పాడి వినినం♦త న్నేత్రముల్ గ్రక్కె నె
త్తురుల-త మించులపోల్క- వెల్లె దశవ ♦ క్త్రుం డన్ని యాస్యంబుల-త
గిరుఁయుం జూర్ణముగాఁగ గర్జిల వడం ♦ కెఁ భూమియుం గోపమా
స్మర విక్రాంతిని మాఁటిపోయె వివరిం ♦ పఁ శక్యమే తత్ స్థితిఁ ? ౪33

చ॥ నెగసిన లజ్జయు-త దెసల ♦ నెక్కొ-ని కొల్చు భుజంబు లగ్నుల-త
బొగలను గ్రక్కు- కన్నులును ♦ భూరిభయంకర రీతిఁగ్రాల నీ
మగువను జీల్చి మ్రింగెద న ♦ మాంతముగా నని నీల్గి కోపమో
హగతులు పోరు సల్పఁ గది ♦ యం జనఁ బోవును పోవఁ డొక్క-టఁ-త.

తే॥ హనుమయప్పుడుమాస్వామి♦నినిదురాగ్ర,హమునసీచుండుతాఁకుట♦కరుగుమున్నె
నలఁచి వీనిని చంపి య♦వ్వలఁ జరింపఁ, దగిన చందము చూచుకొం♦దమని తలఁచె.

ఉ॥ ఎక్క-టియైన వీని తల♦లే డ్తెఱి గ్రక్కు-న నూడఁద్రుంచి వే
యిక్క-డలి-త మునుంగఁ బురి ♦ నిట్టులె కాల నడంగఁ ద్రొక్కి- యే
నొక్కఁడ పూతశీలను ర ♦ ఘూ త్తము దారను మోచికొంచుఁ బే
రుక్కు-నఁ బోవుటే యుఱవు♦నొప్పని చేతులు నల్చుచుండఁగ-ఁ.

క॥ అండమ్ముల నుద్దండతఁ, దుండములుగఁ జెండఁదగిన♦ధూర్తుని కోపం
బండజయాన పయింగల, మెండు వలపుటేఱు పాఱ♦మెల్లన నాఁ-ఁ. ౪32

చ॥ నలఁచెద నంచు నల్గితిని ♦ నల్పఁగఁజాలక యుంటిఁ దొయ్యలీ!
పలికితి కొన్ని యయ్యవి సు♦బద్ధములే యగుఁగాక యిమ్మహిఁ-త
చులుకనయంచు నొక్క-టియుఁ ♦ జూడఁగ డెప్పరం మంచు నొక్క-ఁడుం
గలఁడె? జయంబు నోటమియుఁ ♦ గ్రాలె విహార విలీలలై తగఁ-ఁ.

చ॥ ఒక పలుకాలకింపు మిట ♦ నుగ్మలి! రాముని చంపి నిన్ను నే
నకుటిల లీలఁ దెచ్చిన ర ♦ యంబునఁ బ్రాణము వీడితేని యే
నకట! మరింతు నిక్క-ముగ ♦ నట్లగుటం గికురించి తెచ్చితిఁ-త
వికచ సరోజలోచన! భు ♦ వి న్నను బాఁ-కెడు వాఁడుఁ గల్గునే? ౪3ఁ-త

మ॥ హరిణంబంచుఁ దలంచి యేగిన మను♦ష్య ప్రాకృతుల్ నన్ను తా
రరయంజొచ్చిరయేని యిచ్చటికి రా ♦ నంకించి యుంకింప రా
నరులం గూరిచి కుందికుంది యెదురఁ-త ♦ లాభంబె? నా చేఁతకుఁ-త
సురలైనం బుయిలోటగాక తగదం ♦ చుఁ-త వైరముం గొందురే?

చ॥ అగుదురుగాక నన్ను సమ ♦ రాంగణమందు జయించునట్టిరే
యగుదురుగాక నాశమును ♦ నందని వారలయై త్రిమూ-ర్తులుఁ-త

జగముల నేలు నింద్రుఁ డని ♦ శం బుడిగం బొనరింప నేనె ము
జ్జగములఁ గీర్తినించితి ని ♦ జంబుగ నెవ్వరి కిట్టు లబ్బెడిఁ ? ౪౪౧

సీ॥ అలికుల వేణిరో ! యజహరి హరులయు, సురలయు బలములు ♦ స్రుక్కునట్లు
జగముల నిండిన♦జయము వ్యర్థంబుగ, నీకొఅకై యొక ♦ నింద నొంద
నిష్ఫల వ్రతముల ♦ నియతిఁజేయుచునుండఁ, బలహీన నరులఁ జం ♦ పంగఁజాల
వారి నిచ్చటికి నే ♦ వారక రప్పించి, సేవలు గొందుఁ గాం ♦ చెదవు గాక
తే॥ అల్పగుణ మల్పకార్యంబు♦లల్పఫలము, గలుగు నల్పుల కడ నీఁకు♦గానఁబడిన
తెలివి బలము నా యెడఁజూడఁ♦దెలియ కాదొ?, వారినొ కి కేలఁగొని తెత్తుఁ♦గోరిచూడు

చ॥ కనిసిన పక్వజన్మ్ములగుఁ ♦ గావుత నాకిటు నినొ్నసంగు మే
ల్పని దలఁపంగఁ జంపఁడగు ♦ వారె? విలాసిని! వారి నాశమే
మనమున నెంతువేని యది♦ మానుగ నీకు శుభంబయేని నా
కనుమతి యిమ్ము చేసెద ర ♦ యంబున నయ్యది యెంత కార్యమో ?
మ॥ అవురా ! యింతగవేఁడ సమ్మతిల వ ♦ ల్పాయుష్కురాలా ! యయో
ధ్య విలాతిం భరతాదులం గెడపి క ♦ ల్పాంతాగ్ని నాఁ బేర్చి కా
ల్చి విదేహంబొగి నశ్రమంబున మృగా ♦ క్షీ ! నీదుప్రాణంబులక్
జవులూర్క వెడలించి మ్రింగఁదగు నా ♦సామర్థ్యముం గానవో? ౪౪౪

చ॥ అని పిలయాంతకాలు క్రియ ♦ నల్గి కరాచురి వంకఁజూచి నా
కును వశమందవేని యటఁ ♦ గొందును ప్రాణము రెండు నెల్లలో
ననువెదియో మనంబున న ♦ యంబుసఁ జూడుము బుద్ధిమంతు లో
ప్పిన నెఱిఁగాంచుమంచు జడి ♦ పించి తలంచిన యట్లదల్చుచున్. ౪౪౫

తే॥ దీనిఁ దర్జించి భర్జించి♦ తెలియఁబలికి, వశపఱచి తేకయున్న మీ♦పాలి విషమ
యగుదునని గటువము మొగ♦మడర రక్క, సీంద్ర కసుర రాజు తెలియ♦ఁజెప్పిమరలె.
తే॥ వంక్తిముఖుఁడేగ రాహువు♦వట్టి విడుచు, మందుదొరను వెన్వెంట ని♦మబ్బుగములు
క్రమ్మ్రిక్రియ దైత్యకాంతలు♦క్రమ్మికాఱు, లన్ని విధములఁ దలఁచి న♦ట్లఱచినారు.
తే॥ముందునిలిచి చక్షువులసి♦ప్పుకలురాల, జూఱచుఱం జూచి కుంతముల్ ♦శూలములను
చూపి చంపుఁడు చంపి న♦ జ్జగను కొంది, యొల్చి తినుఁడని కొందఱ♦దల్చినారు.
సీ॥ నలువ మన్మఁడు లోక ♦ నాయకుఁడు సహ్రస, శాఖాన్వితంబగు ♦ సామవేద
పారగుఁడును మహా♦ప్రజ్ఞుండు పాపముల్, తుదముట్ట ద్రోచిన♦దొడ్డవాఁడు
నీకేమి చెడుగు గా♦న్పించెనే రావణుఁ, డంచిత ప్రేమ చూ♦పించుచుండఁ
బోఁగాలమే యిట్లు♦పుండునఁ గోలఁ జొ, న్పించి నట్టులు ప్రలా♦పించి తీవు
తే॥ అతని కోపాన లోకంబు ♦ లంతరించు, నీళ్ళు నీవార లెల్లరు ♦ నీల్గునట్టి
చెడుగు తెచ్చుకొంటి వీ కేమి♦ చెప్పఁగఁదు? సుదతి! యని కొందఱాడిరి♦మృదులభణితి

చ॥ మెలఁతరో! పుట్టినింటికిని ♦ మెట్టిన యింటికి నింగలంబవై
పలువ తనంబు మై నిటులు ♦ పాడొనరింపఁగఁ బూని తేల? నీ
నిలుగుట నిశ్చయంబు కల ♦ దెల్లను తేటపడంగ నింతగాఁ
బలికితి మిందుపై మనసు ♦ వచ్చిన రీతిఁ జరింపుమా యనక. ౪౫౦

మ॥ వధియింపం గసుకించు క్రూర దనుజ ♦ వ్యాపారముల్ దేవతా.
మథనుక్ దానవ చక్రవర్తి నెదిరెక్ ♦ మర్దింపుఁడీ చంపుఁడీ
కథ లింకేలని దూఱు వాక్యములు ర ♦ క్షస్త్రీనుల యాకారముల్
విధిపోల్ దానవు నానతిం దలఁచి న ♦ వ్వెక్ సీత నిర్విణ్ణయై.

ఉ॥ అయ్యెడ డాయుచుం ద్రిజట ♦ యమ్మరొ! స్వప్న ఫలంబు పూర్వమే
నెయ్యము మీఱఁ దెల్పితిని ♦ నీవిటు లంగద నొంది తేని యో
తొయ్యలి! నీస్థిరత్వమొక ♦ దోసము నొందెడి నూఱడిల్లు మం
చొయ్యనఁ బల్లునంతఁ దగ ♦ నుమ్మలికించుట మానె సీతయుక్.

చ॥ ప్రభునకు జంకి యప్పగిదిఁ ♦ బల్కఁగఁ గార్యమె రూపునొందె నా
రభసము సేయువారు వివ ♦ రంబుగ రాఘవపత్ని సీతకుక్
శుభముల నొప్పుగాఁ ద్రిజట ♦ జోస్యముఁబోలె వచింపఁగాఁ గరం
బు భయము గొల్పుటక్ వదలి ♦ పూనిన కోపము మాని రంతటక్.

స్వరూప సందర్శన పటలము. (౧౧౭)

చ॥ అవనిజఁ గాంచదగ్గ సమ ♦ యం బిడె తర్జన భర్జనంబులక్
దవిలిన దైత్య కాంతలును ♦ దాయరు నిద్రకుఁ గోరినంతనే
యెవరును నిద్రవోరని క ♦ పీంద్రుఁడు మాయ ఘటించె దాన మృ
త్యువు తలదాఁకినట్లు మయి ♦ దుం గొని యెల్లరు వ్రాలి రయ్యెడక్.

చ॥ చిరము తపించుచుక్ వనరు ♦ సీత యొకప్పుడు నిద్రవోని యా
సుర వనితాలి నిద్రిలుట ♦ చూచి మనోవ్యథ నోర్వలేనిదై
విరియు నుపాయముక్ దలఁచి ♦ వే కనఁ జాలనిదై భయంబుచే
విరవిరవోయి క్రుంగి రఘు ♦ వీరునిపైఁ గల ప్రేమఁ జింతిలుక్. ౪౫౫

మ॥ మనమా! దుర్విధి రామచంద్రు నిటకుక్ ♦ మన్నించి తోడ్తెచ్చునే?
ఘన కోదండ గుణారవంబు గురు ని ♦ ర్ఘాతంబు నా వచ్చునే?
తన కిడ్డేసి విమోచనంబు గలదే? తథ్యంబు వాక్రుచ్చుమా
యనుమానింపక చూడు నావలని భా ♦ గ్యాధిక్య మెట్లున్నదో?

సీ॥ వెడఁగు నిశాకరా! వెల్లని వెన్నెలా!, నన్నేల యుడికించి ♦ నలఁచువారు
తఱుఁగని రాతిరీ! తగ్గని చీఁకటీ!, నామీఁద నలుగుట ♦ న్యాయ మగునె?

పితీవలార! చి ♦ చ్చుఱ వీచు వడగాలి, తోడుగా నీరీతిఁ ♦ దొలుతు రేల?
నీరదశ్యాముని ♦ తో రహి విహరించు, మీరు నాస్థితి దెల్ప ♦ మేరగాదో?
తే॥ ఎంచి రాఁడని యతని వే♦ధించువారె?, ఆమహాత్ముఁడు రాకుండఁ♦డని యుదార
కరుణఁగూర్చి యేఁ బెక్కు దుఃఖముల కోర్చి, ప్రాణముల వీడకుంటి నీ♦వఱకుఁ దమిని.
సీ॥ వలదు వృక్షాకీర్ణ♦వనులకు రాఁ దలం, పకు కొన్ని నాళ్లలో ♦ మరలి వత్తు
నిలుమంటి నిండిన ♦ నెనరిదియేని ని, న్నెడఁబాసి దిక్కులే♦కిట్టు లలయు
ప్రాణంబులను బాధ ♦ పఱచుచు నూరకు, పేక్షించి యుండుట♦యీడ్యగుణమె?
యింతేల నీతండ్రి ♦ చింతించి చింతించి, నీకొఱకయి మగ ♦ ణించునట్లు
తే॥ లోక మెల్లను దుఃఖంబు ♦ లోన మునిఁగి, తుది గనని ప్రోవ విలపింపంద్రోచి యేగి
కానఁ జేసు కట్టిఁడివి నన్ ♦ గాతు వనుచు, విశ్వసించెదు నాకంటె♦వెడఁగు లెవరు?
ఉత్సా. మను నపేక్షగొన్న జీవ ♦ మా! వివేకమా! వెఱ్ఱి
నను భజించి లజ్జలేక♦నలఁగుచున్న వారు నా
థుని మొగంబు గాంచు దనుకఁ ♦ దొలఁగ రేమి? నేను నిం
దను భరించి బ్రదుకు మీకుఁ ♦ దగవుగానె దోఁచెనే? ౪౫౯
తే॥ పలువిధంబులుగా నిట్లు♦పలవరించి, ప్రాణ మొక్కటి కలదేని♦బాము గలదు
దాని వీడిన నన్ని యుఁ♦దలఁగఁగలవు, కీర్తియును నిల్చు ననుచుఁ బం♦కేజనయన.
తే॥ చూడఁగలమను నాసచే ♦సురిఁగి యోర్చి, ప్రాణముల తీపియెంచి కా♦పాడుచుంటిఁ
బలుదినంబు లిచ్చటఁ జెఱి♦వడ్డ నన్ను, ప్రేమఁ బావనుఁ డంగీ క♦రించునేమి?
తే॥ పరులు వలచిన పిమ్మట♦బ్రతికియుండి, పలువిధంబుల ప్రల్లద♦ములను వినియు
బ్రతుకు నింత కాలంబు భా♦రముగఁ గడపు, కఠిన రాక్షసుల్ నాకంటెఁ♦గలరె యొరులు?
చ॥ జనముల నోళ్లనుండి పలు ♦ చందన మొందిన నింద మోచి కుం
దొనరని యాభిజాత్య మొఁగి ♦ యోరిమి లజ్జయు నార! యెంత సం
తనగఁ బొసంగి యున్నయవి! తక్కటి క్రొత్తడులందు నావలెఁ
బెనిమిటి వీడి ప్రాణములఁ ♦ బ్రీతిని దాల్చిన వార లుందు రే? ౪౬౩
మ॥ పరవేశ్మంబునఁ జేరుదాని మరఁగం ♦ బాటించి కైకొంట స
త్పురుషశ్రేష్ఠుల కర్హమే యనుచుఁ జే♦ తో నాయకుం డిట్టు లొ
ప్పరికించెం గద యాత్తఁ డాఱడి వడఁ ♦ బన్నంబులం బొంది దు
ర్భర జీవంబుల నేను నిల్పుకొను టే ♦ భాగ్యంబు గైకొంటకో? ౪౬౬
తే॥ ఎపుడు నిందలపాలైతి♦నపుడె జీవ, ములను విడువంగఁదగు నేను♦భువి జనములు
ప్రువ్వఁదిట్ట గౌరవమును♦పోలిసి పోవ, బ్రతికియుండుట స్వర్గంబు♦పడయుకొఱకె?
ఉ॥ ప్రేమము లేని వీరులఁ బ♦విత్ర చరిత్రుల రాఘవేంద్రులఁ
భూమిని గొప్ప యట్టు వడిఁ ♦ బొందినఁ బొందెడుఁగాక దుస్తర

స్తోమములైన దుఃఖములఁ ♦ జూడని యున్నత వంశ్యనై గుణ
స్తోమము నొందు నా వనట ♦ దీర్ప్ప నదెవ్వరు నేనుగాకిలన్? ౪౬౬

కళి కపట మృగము వెంబడిఁ బ్రాణపతిఁ దటిమి మఱఁదిఁ దిట్టి♦నాన చెడఁగ నై
త్య్య పురము చేరిన మనుగడ, విపులకు బరువగుచు వెతల♦విత గాకున్నే?

ఉ॥ వీరులు రామలక్ష్మణులు ♦ వీకున నింద తోలంపఁగోరి యా
ర్వీరము వూని గెల్చిన స ♦ రే మరణించిరయ్య సకే భువిన్
వేరిమినొంది యిల్వాడిని ♦ వీసరచేసి మెలంగు నేను దు
ర్భరముగా వహించు సడి ♦ వారల నొందునె యెన్నఁడేనియున్?

తే॥ మానహాని గల్గెడుచోఁజ♦మర మృగంబు,వంటి గుణమబ్బు సత్పతి♦వ్రతల యెదుట
మగనిఁ బాసి మాయావుల♦నగరమందు, బ్రబికెనంచు జగము నవ్వ♦బ్రబుకఁదగునె.

మ॥ తత కల్యాణ గుణాలయుండు ఘనకో♦దండంబు చేనంది ద్రై
త్యతతిన్ మూలముముట్టఁ ద్రుంచియును కా ♦ రాగారముక్తిఁ గలం
కిత నంటం దగదన్నచో నతని సం ♦ దేహంబు వాయంగ నే
గతి మద్భాషణమా సతీత్వమును తా♦ర్కాణింతు నప్పట్టునన్? ౪౭౦

ఉ॥ కావునఁ జచ్చుటే తగిన ♦ కార్యము వేఱొక దారిలేదు నా
చావునకున్ నిరోధలగు ♦ చానలు మత్సుకృతంబుచేత ని
ర్దావతులైరి మంచితతి ♦ దక్కిన దంచును మాధవీ లతా
ప్రావరణ స్థలంబునకు ♦ రామ కళత్రము పోయె మెల్లనన్. ౪౭౧

చ॥ హనుమయుఁ జూచె నామె హృద♦యంబు నెఱింగె భయంబు పైకొనన్
జెనకి నిరోధముం జలుపఁ ♦ జెందెను జంకు; జగన్నియంత రా
ముని వరవుండ సాహసము ♦ పూనకు మమ్మరో యంచు సీత వె
న్కనె చని యడ్డుగా నిలిచి ♦ కైమొకుళించి వచించె నివ్విధిన్. ౪౭౨

శా॥ అమ్మా! రాముఁడు పంప వచ్చితి నసం ♦ ఖ్యాకుల్ కపుల్ నావలెన్
నెమ్మి న్నిన్ను గనంగఁ బెక్కెడలకున్ ♦ వే పోయియున్నారు లో
కమ్మల్ రోసెడువారు పూర్వకృత భా ♦ గ్యప్రోన్నతింజేసి లం
కమ్మీపాదసరోజ దర్శనమునన్ ♦ గణ్యుండనైతిన్ ధరన్. ౪౭౩

శా॥ తల్లీ! యిచ్చటి యిట్టి నీ యునికి చిం ♦ తా వ్యాకులుండైన శ్రీ
ఘల్లాబ్జాక్షుఁ డెఱుంగఁడమ్మ! నిజ మీ ♦ భూలోక వైత్యాన్వయం
బెల్లం గూఁకటివేళ్లతోఁ దునిసి పో ♦ కీమాడ్కి నిల్చుండుఁ బో
తెల్లంబై తగుసాక్ష్యమూ మఱి నిబ ♦ ద్ధింపంగ వేఱేలొకో? ౪౭౪

శా॥ సందేహింపకుమా సతీతిలకమా! ♦ సర్వేశ్వరుం డంపుచోఁ
జందంబారఁగ నమ్మఁ బంపిన యభి ♦ జ్ఞానంబు వార్తాళియుఁ

డెందం బుల్లసిలంగ నున్నయవి సా ♦ టింపంగ హస్తామృతా
స్పందప్రక్రియఁ దెల్లమాఁ దెలియు మెం ♦ చం బోకు వేఱొండుగఁ.

తే॥ ఇట్లు పలుకుచు విసతుఁడై ♦ యెదుట నిలువఁ, గరుణఁ గాంచి యీతండు ర♦క్క
సుఁడు గాఁడు
విజితవిషయుండు శుద్ధుండు♦వినయపరుఁడు, వాణీ సంస్కృతసుగు మహా♦ప్రాజ్ఞ వరుఁడు.

చ॥ దనుజుఁడై యీనుగాక మఱి ♦ దైవతమే యగుఁగాక కానిచో
వనచరుఁడైనుగా కితని ♦ వల్ల నపాయమే వచ్చుఁగాక మే
లొనరునుగాక నాపతి మఁ ♦ హోన్నత నామము నుచ్చరించి నా
మనము గరంచి జీవముల ♦ మన్నె శుభోదయ మున్నె యింతకున్?

చ॥ అని తలపోసి సీత కను ♦ లారఁగఁ గాంచి కృపన్ మనంబు పొం
దిన దితఁడెన్న వంచకుల ♦ తీరగు పల్కులవాఁడు కాఁడు భా
వనములతోడి వాక్యముల ♦ బొప్పము లుర్వఁ దపించుచున్నవాఁ
డని తలపోసి నీవెవఁడ ♦ వయ్య యొఱుంగ వచింపుమా యనెన్.

శా॥ దేవీవాక్యముతోడ హస్తములు నె ♦ త్తిందాల్చి శ్రీరామ భూ
దేవేంద్రుండు వనంబులో నిను మహా ♦ ర్థిన్ రోయుచున్ వచ్చి చా
యావామాపతిపట్టి వానరకులా ♦ ధ్యక్షుండు నిర్దోషి సు
గ్రీవాభిఖ్యునితోఁ నొనర్చె దృఢమై ♦ త్రిక్ బుశ్యమూకాద్రిపై. ౪౭౯

ఉ॥ ఆతనియన్న వాలి యొక ♦ యప్పుడు రావణు చేవక్రుంగ ని
ర్భీతిని తోఁకఁ జుట్టికొని ♦ వీఁకను దిక్కులఁ జుట్టినట్టి వి
ఖ్యాత యశుండు వేలుపుల ♦ ప్రార్థన మందర మంథ దండముల్
భ్రాఁతిగఁ బాఁపఁ బ్రాడఱుగఁ ♦ బట్టి మథించిన దోర్బలిష్ఠుఁడుల్. ౪౮౦

ఉ॥ అంత బలాఢ్యు వాలి నొక ♦ యమ్మునఁ గూలఁగనేసి రామభూ
కాంతుఁడు కీశరాజ్యము వి ♦ కర్తన సూనునకుం బ్రియంబునన్
నంతనగాఁగ నిచ్చె నట ♦ శ్వానముఁ బోలిన యేను వానికిన్
మంతిరినౌదు మారుత కు ♦ మారుఁడఁ బేరున నాంజనేయుఁడన్. ౪౮౧

సీ॥ డెబ్బది వెల్లువల్ ♦ డీకొని జగములఁ, జేతుల నెత్తెదు ♦ చేవగలిగి
జడనిధి నవలీలఁ ♦ గడచు సామర్థ్యంబు, వినుదాఁకఁ బెరిఁగెడి ♦ వీకుగలిగి
శ్రీరామభద్రుండు ♦ చేయఁదలంచిన, సంజ్ఞలఁ గని యట్లు ♦ జరపువార
లేదు జలధులందు ♦ నేడు దీవులయందు, నాకంబునందును ♦ నాగమందు

ఆ॥ కలయవెదకి నిన్ను ♦ గాననిచో నండ, గోళములను దాఁటి ♦ లీలఁబోయి
నెమకి చూచి రాఁగ ♦ నెల గడువుంగొని, పోయి యున్న వారు♦పూతచరిత!

చ॥ నిను దశకంఠుఁ డెత్తికొని ♦ నింగిని పోయెడినాఁడు నీవు చే
లను ముడివైచి భూషణము ♦ లం బడవైచితి వాని మాకడ్
గని గుఱుతించి రాఘవుఁడు ♦ క్రచ్చఱి నన్గొని వేఱుచోటికిం
గొని కొని పల్క యామ్యదిశ ♦ కుం జనఁబంచెఁ గుతూహలస్థితిన్.

ఉ॥ నీవట జార్చు భూషలను ♦ నీపతి చూచిన నాఁటి తద్దశన్
నే వివరింప నైతి యగు ♦ నే? మఱి నీవు గ్రహింపలేవె? యు
మ్మా! వెయి యేల? నీదయిన ♦ మంగళ సూత్రము నేఁటిదాఁక సు
శ్రీవహమై రహించుటయుఁ ♦ జెల్వగు భూషణకార్య మే ఘనమిా.

తే॥ వాలి ప్రియపుత్రుఁ డుత్సాహ♦వంతుఁ డగుచు, రెంకు వెల్వలఁ దోడను♦గండు మిగిలి
యామ్యదిశ కరుదెంచి న♦న్నతఁడు లంక, వెతకఁ బంచి నాఁ డనుచు మా♦రుతి వచింప

తే॥ మీర లేని కౌతుకమున♦మీఱి సీత, మేను పూరింప జీవించు♦మికియుఁ గలదె?
యని పలికి బాష్పములు రాల్చి♦యాంజనేయ, ఆర్యు చెలువ మిట్టులు గను♦దనుచునమఁగ

—: హనుమ శ్రీరాముని రూప మభివర్ణించుట :—

మ॥ ఉపమావస్తువులెల్ల నచ్చట మహో♦న్యూనత్వముం బొందవే?
యుపమాతీతము రాము మేను జననీ! ♦ యూహింతుగా కట్టులే
యుపమాన క్రమ హేతు భూతములచే ♦ నొప్పారఁగా నంచు న
య్యుపవర్గాధిపుఁ బల్కి నిట్లనిలజుం ♦ డాపాద మస్తంబు దాన్. ౪౮౭

చ॥ ఉపమగ నెల్లిదామరల ♦ నుత్తమనిష్ఠులు పల్కువార ల
య్యుపమను రామపాదముల ♦ కొప్పుగఁ గొంటిమయేని నీచనూ
నుపమితి దానికంటె మఱి ♦ యుర్వర నున్నె? ప్రవాళకాంతి నీ
లపు జలజమ్ము కైవడి క ♦ లంకు వహించును వాని ముందఱన్. ౪౮౮

తే॥ పల్లవిత కల్పకలికా ప్ర♦వాళ లతల, నుపమ గొని యేమియును ఫల♦మొందఁబోదు
బాలభాను మయూఖముల్♦కాలిఁ వ్రేళ్లన్, కుపమగా నొప్పినను గొంత♦యొప్పవచ్చు.

తే॥ చిన్నవై పెద్దవై పొచ్చె ♦ మెన్న లేని, బంతి జాబిల్లి బిల్లికల్ ♦ వసుధ లేవు
నిలక యగుకాంతి వజ్రాలు♦కలవి కావు, కాన వ్రేళ్లకు సాటి జ♦గానఁ గాన.

తే॥ నేల నడవని కాలి మీఁ♦గాళ్లు లడవు, లందు దిరిగినఁ బు స్తంబు♦ననువు సెందు
నిఖిల లోకంబులకు శర♦ణీయములగు, నతని పదముల వర్ణింప ♦ నలవి యగునె?

తే॥ కంబు చక్రంబులం దాల్చి♦గాలిఁ గ్రోలు, పాఁపపడకఁ బరుండిన ♦ వాఁడెయైన
జంఘలకుఁ దూణమూపంబు♦నవతుచేసి, పలుకఁబూనిన నయ్యది ♦ పసగ నున్నె?

తే॥ ధర్మమూ ర్తియౌ తార్క్ష్య నం♦దంపు మెడను, దొరసి దిజ్మదావళ పీన♦తుండములును
సిగ్గిలఁగ నొప్పు తొడలకుఁ జెనయికరయ, భూమియం దొక్కఁడైనను♦పొందు పడునె?

తే॥ తమ్మితో నవ్వజగములు♦తనరు హేతు, వైన నాభికి వలముది♦యైన గంగ
సుడులు పొగడలు సుంతయు♦సూటిగావ, యుపమ యెందుండి తెత్తు సీ♦యుర్వియందు.

క॥ అతిసుందర మరకత ప, ర్వతమును వెనుదీయ వెడఁద ♦ వక్షమ్మున ను
న్నతినుండ ఘన తపము సం, గతిఁ జేసిన లక్ష్మికంటెఁ ♦ గలరే పుణ్యుల్ ?

తే॥ బంభరములు చెందమ్మిలక్♦భ్రమను ముసర, వట్టివలయి పీనములయి♦వఱలు దీర్ఘ
బాహువులకు వేలుపుగౌరు♦బలుపుచేయి, పోలు నొకకొంత వేఱొందు♦వుడమి లేదు.

ఉ॥ పచ్చని క్రింది పత్రములు ♦ భాసిల నెట్టని పంకజాతముల్
విచ్చినరీతి నొప్పు చెయి ♦ వ్రేళుల యందలి గోళ్లు దుష్ట సం
పచ్చరితుక్ †సురారివిభు ♦ వజ్రశరీరము నెట్లు తుండ్లుగా
వ్రచ్చెనొ యన్న సందియముఁ ♦ బాపఁగఁజాలుఁ బతివ్రతామణీ !

ఉ॥ గట్టివికావు కాంతులును ♦ గల్గవు సంగర జైత్రలక్ష్మిఁ జే
పట్టవు మేరుకార్ముకము ♦ భగ్నముగా గొనయమ్మి నీడ్వవుక్
నిట్ట యశంబు నొందవు జ ♦ నింపవు రెండు సమానరీతులక్
గట్టుల నెట్లు పోల్పఁదగుఁ ♦ గాంతుని బాహు విలాస లీలకుక్ ? ౫౮

తే॥ శేషశయను నెడమచేతి♦చిందమొండు,పొదలఁ గడలిశంఖమ్ము లేఁ♦బోఁకమ్రాఁకుఁ
గంతమున కుపమించు వెం♦గలుల పలుకు, లియ్యకొనఁగ మావలనఁ గా♦దింతయేని.

క॥ శ్రీరాము నెమ్మొగముతో, నీరజములఁ బోల్తమన్న ♦ నేత్రంబులక్కుక్
వేరుపమ దేనిఁ జూపుదు, నీరజుఁడును దఱుఁగుచుండు♦నెఱి నెలనెలక్కుక్. ౫౯౦

చ॥ ఇనకుల వార్ధి చంద్రమని ♦ యెట్టని నోటికి నీరుద్రావి వి
చ్చిన యెఱదమ్మిఁ బోల్ప నది ♦ సిగ్గిలు దేవ సుధాభమైన చ
ల్లని నుడిలేని దంత విర ♦ శంబగు హాసము లేని విద్రుమం
బును గొని పల్కఁ-చో జగము♦ మూర్ఖత నాపయి మోపకుండునే ? ౫౯౧

సీ॥ వెలయ మొలచు ధర్మ♦బీజాంకురంబులా !, యమృతబిందు శ్రేణి♦యా ? వచింప
నత్య భూమిజ ని♦శ్చల కోరకంబులా !, యమృతాంశు శకల సఁ♦ఘముల? తలఁప
ముత్తెంబులఁగా? తక్కు-♦మొల్ల మున్నగునవా ?, ఎదియని తెలుపుదు ♦ రదనపంక్తి
సుక్షేత్రమునఁ బుట్టు ♦ సురరాజమణికాంతి, మరకతమును పోలు♦మావి చిగురు

తే॥ కొసరి కొసరి వేఁడఁగఁజాలు♦కోమరుకాంతి, గలుగు రాము మైచాయకుఁ♦గలదె
సవతు ?

తొండరియింద్రగోపముఁ బట్టు♦తొండయైన,నాసికకుఁ బోల్పఁదలఁచుట♦నయముకాదు.

ఉ॥ దండకలో ఖరాదు లెడఁ ♦ దక్ వడఁకింగఁ బీశాచపంక్తి కో
దండము వేలుపుల్ మునులు ♦ ధగ్ధము వేగము లెల్ల విద్రిష

† హిరణ్య కశిపుని

త్తండము దుంపతోఁ దెగెఁ గ ♦ దా యని మోదముతో నటింపఁగాఁ
గొండొక వ్రాలు కన్బొమల ♦ కుఱ దగుపోలిక నీవ్రఁగాంతువే? ౫౦3

తే॥ అష్టమిఁాందుఁడు సహజ చి♦హ్నాంబు వృద్ధి, తఱుఁగుటలు పుట్టు క్రుంకుటల్ ♦ తొఱఁగునేని

చీకటఱ నిశ్చలుఁడయి ♦ చెలఁగునేని, రాము నెన్నొసటికి సాటి ♦ రాఁగలంతు.

తే॥ పొడవులై నెఱులై నీల♦ములయి విరిసి, కొనలు వంకరలై వ్రాలి♦కుసుమములును
తావిపొగయుఁ గోరకపుట్టు♦తావివీచు, కురులు జడలయ్యె మొగుళుల♦క్కొమరుగలవె?

ఉ॥ లచ్చియు భూమిదేవియుఁ ద ♦ లంపునఁ బొందఁగఁ దగ్గయట్లుగా
నిచ్చ నిశేడు దీవుల ♦ వహింపుమ యన్నపుడుఱ విలాతి లే
దచ్చుగఁ గానకేగుమసి ♦ యన్నపుడుఱ దడఁబాటులేని యా
క్రచ్చటు పోక గిబ్బయెడఁ ♦ గద్దన వారణ మేడ్వకుండునే? ౫౦౬

తే॥ ఇట్లు పలుకు పల్కులు విని♦యింగలమున, మైన మట్టులు కరఁగుచు♦మఱుఁగుచుండు
సీతఁగని తల్లి! నీపతి♦చెప్పినట్టి, యానవాళ్లును వినుమని♦యనియె నిట్లు. ౫౦౭

చ॥ అడవుల క్రోవలందు నడ ♦ యాడుట కష్టతమంబు పట్టుగాఁ
గడపు దినంబు లింద యెస ♦ కంబుగఁ దల్లుల కెల్లసేవలఱ
నడపుచునుండు మన్న తరు ♦ ణంబున వాడిన మేనితో నొకే
యుడిచిన చేలతోఁ గినుక ♦ యెప్పుఁ గుఱంగట నిల్చి టాడుమా. ౫౦౮

చ॥ ధరణిపునాజ్ఞ నౌదలను ♦ దాలిచి పేరిమి సమ్మతించి రా
జ్యరమను వీడి యేగు సమ ♦ యంబున జానకి కోటవాకిటఱ
దటియకమున్నె యింత కడు ♦ దవ్వొకో కాన! మఱెంత దూర మం
చరుదుగఁ బ్రశ్న సేయుటయు ♦ నాదటఁ దెల్పుదుగాక మారుతీ! ౫౦౯

ఉ॥ నావిభు నూఱడింపు వచ ♦ నంబులఁ దేఱితి మానసంబు నం
దేవగయైన చింత వహి ♦ యింపను చిల్కుల గోరువంకలఱ
నావలెఁ జూచు కొండనుచు ♦ నాచెలియండ్రకుఁ బ్రేమతో సుమం
త్రా! వచియింపుమంచుఁ దగ ♦ నాడిన పల్కులు జ్ఞప్తి సేయుమా. ౫౧౦

చ॥ మఱిమఱి పల్కనేల? హను ♦ మా! యిది యిమ్ము మదీయనామ ము
చ్చెరువుగ హీరరత్నములఁ ♦ జెక్కిన యుంగర మంచు సద్గుణో
త్తరుఁడు ప్రియంబుతో నొసఁగెఁ ♦ దల్లిరొ! కైకొను మంచుఁ జూపె వా
నరవరుఁ డంత మైథిలియు ♦ నర్మిలిమైఁ గని నంగుళీయమున్. ౫౧౧

—: సీత యుంగరము గని యానందించుట :

తే॥ ఇచ్చెంకుపాల వ్రా♦యంకువ్రీఁదఁ గాంచి, పొందిన థ్రిల్ దేనఁ♦బోల్పరాదు?
చచ్చిన వారలు ♦ జన్మ సాఫల్యంబు, గాంచిన సంతృప్తిఁ ♦ గాంచె ననియె!

మఱచిన వారలు ♦ మఱచిన సంగతి, సభ జ్ఞప్తిగొని పొందు ♦ చంద మనియెు!
విడిచి యేగిన జీవ ♦ వితతి మరలి వచ్చి, బొందిఁ జేరిన నొందు♦నంద మనియెు!

తే॥ వీడు మణిఁగన్న సర్పంబు♦వీఁక ననియెు?, తొలఁగు నిధి నొందు మానవు♦తోయ మనియెు ?

లేక లేక బిడ్డను గన్న ♦లీల యనియెు ?, తొలఁగు నిధి నొందు మానవు♦తోయ మనియెు?

తే॥ అందికొనియెను ముమ్మ్రొన♦నలమికొనియె, నెత్తిని ధరించెఁ గన్నుల♦నొత్తికొనియె
బాహు లుబ్బెను కృశియించె ♦ బాళి గొనియెఁ, గుందె నిట్టూర్చెఁ దెలిసి వా ♦
క్రువ్వఁదరమె? [యడరిచూచుఁ

తే॥ మూరుకొను నక్కునం జేర్చు♦మొగిని తడవు, నశ్రువులఁ దుడ్చుకొని యట్టె♦
బలుకనుంకించు నేమియుఁ♦బలుకకుండు, మేను పొంగార దానిసి♦మ్రింగఁజూచు.

క॥ మించుం బోలిన యొడలునఁ, గాంచన సంకాశ రుచులు♦గాన్పించె నటన్
మించిన రాముని యుంగర, మంచితమగు స్పర్శవేధి♦యగునేమొ కదా!

తే॥ క్షుధితునకు మంచి భోజ్యంబు♦చొప్పుదోఁచె, గేస్తునకు మంచి విందబ్బు ♦ క్రియఁ
దలిర్చె
మరలఁ ప్రాణంబు రప్పించు♦మందుఁ బోలెఁ, బడఁతి కారామభద్రుని♦భద్రముద్ర.

తే॥ జీవములు నెమ్మదిం జెంది♦చెలఁగుసుదతి, కన్నులముదశ్రువులుమొమ్ముఁ♦గడుగుచుండఁ
బ్రాణ మొసఁగితి వు త్తమా! యనుచు మరల, ననియె నిట్టులు మృదుమధు♦రాక్షరముల.

చ॥ జగముల సృష్టి సేయు నల♦స్రష్టకుఁ గారకుఁడైన రాము దూ
తగఁ జనుదెంచి జీవములఁ♦దద్దయు నిల్కడసేయు నీకుఁ బొం
దుగ నొనరించు ప్రత్యుపకృ♦తు ల్గలవే తలిదండ్రు లట్టి పు
ణ్యగుణ! కృపానిధీ! యిహప ♦ రాధిక సౌఖ్యము లిచ్చి తియ్యెడఁ. ౫౭౮

ఉ॥ దిక్కొకయింతలేని బలుఁ♦దీనకు దిక్కయి దుఃఖమూడ్చి యి
చ్చెక్కుడు మోదమిచ్చిన కఁ♦పీంద్ర! చిరాయువు నొందుమయ్య! యేఁ
జొక్కపు మానసంబు గల ♦ జోటినయేని యజాండ గోళముల్
ప్రక్కెడువేళ నేటివలె ♦ శోభిలుచుందువుగాక మారుతీ! ౫౭౯

ఉ॥ ఎచ్చటనున్న వాఁ డినకు ♦ లేశుఁడు తమ్మునితోడ నిన్ను దా
నెచ్చటఁ గన్నవాఁ డరి గ♦జేంద్ర మృగేంద్రున కేరు దెల్పి రే
నిచ్చట నున్క నాకుఁ దెఱఁ ♦ గేర్పడఁ బల్కఁగదయ్య పావనీ!
సచ్చరితాగ్రగణ్య! యన ♦ జానకికిం గపివర్యుఁ డిట్లనున్.

శా॥ మారీచుండు దశాస్య ప్రేరణమునన్ ♦ మాయామృగాకారుఁడై
శ్రీరాము న్వడిగొంచు దూర మరుగన్ ♦ జింతించి రాముం డొకే

క్రూరాస్త్రంబున నేయ వాఁడు నిను సం ♦ క్షోభింపఁ జేయంగ నా
ర్తారావంబు చెలంగ మొట్టియిడె న ♦ ట్లమ్మా! జగత్పావనీ! ౫౬౧

శా॥ ఆకంఠధ్వని లక్ష్మణుండు విని స ♦ త్వం బెంచి రాకుంటకై
కాకుత్థ్సుండు శరాసనోగ్రరవముం ♦ గావించె నట్లయ్యె న
స్తోకంబౌ విధియోగమే గెలిచె నెం ♦ దుం గల్ల కంఠస్వరం
బేకాకొందదొ యేమొ? త్రోవ ననుజుఁ ♦ వీక్షించెఁ దా వచ్చుచున్.

సీ॥ కాంచి లక్ష్మణు ముఖా ♦ కారచిహ్నంబుల, చే లోని తలఁ పవ ♦ లీల నెఱిఁగి
జరిగిన వృత్తంబు ♦ సౌమిత్రిచే నంత, నాలించి వడిఁ బర్ణ ♦ శాలఁజేరి
నీసౌరుమేను గా ♦ న్పింపమి జీవముల్, చెదరిన గతి సొమ్మ ♦ సిల్లె విమల
కరుణామయుండు దుఃఖంబొంద వేఱొక్క, కత మింతకంటెను♦గలదెభువిని?

తే॥ అవల నేమను వెదకి ప్ర♦త్యక్షముగను, రమణఁ గాంచితి నీకుభ♦ద్రమగుఁగాక
ప్రభుఁడు రాముఁడు జీవముల్ ♦ పాయలేఁడు, కారణంబును నీవును♦గాంచలేవె?

ఉ॥ నిక్కువ ప్రాణమై చెలఁగు ♦ నీవు తొలంగ ననత్య జీవముల్
చెక్కినయట్లు నిల్చు రఘు ♦ శేఖరు చిత్తమునంద యిప్పుడున్
జెక్కుచెమర్చు కంటి విఁకఁ♦జేటొనఁగూడుట యెట్లు? నీవు ని
ట్లిక్కడనుండ నాతఁ డట? ♦ నేగతి నేయుచి వీడు నమ్మరో! ౫౬౨

తే॥ అట్టి రాముఁడు కొండలు♦నడవు లేళ్లు, వెదక యంత్రప్రతిమ లోలె♦వెడలి చనుచు
జగము కీర్తింపఁ దనజీవ♦సమితి వీడఁ, గాచియున్న జటాయువుఁ♦గాంచెఁ ద్రోవ

సీ॥ అతని మేనింగాంచి♦యడలుచుఁ దండ్రి! నీ, కిట్టి దుస్థితి యెట్టు♦లెనసె ననుడు
నిను రావణుఁడు దొంగ♦నియతిఁ దెచ్చుట తెల్పు,చున్నంతలో నల్క♦మిన్ను ముట్ట
జగములనెల్ల మ♦చ్చరవహ్నికీలల, బూది గావింతు నం♦చూఁది నిలిచి
కోదండమును గాంచు♦కొమరు జటాయువు, వీక్షించి యొక యవి♦వేకి చెడుగు

తే॥ సేయ జగముల నాశంబు♦సేయఁదగునె?, శాంతినొందుము తొందర♦చనదు తండ్రి!
ధర్మచరితుఁడ వని సమా♦ధాన పఱుప, రామచంద్రుండు కోపభా♦రంబు వీడి.

ఉ॥ ఎచ్చట నుండువాఁడు? మఱి ♦ యేభువనంబున నిల్చువాడు? వాఁ
డెచ్చటి కేగినాఁడు? దను ♦ జేంద్రుడు పోయిన దారియేది? నా
కిచ్చుపడంగ దెల్పు జన ♦ కా! యన నాతఁడు చెప్పబూని నో
ర్విచ్చుడుఁ ప్రాణముల్ నెగసె ♦ వీరవరేణ్యులు వంది కుందఁగన్. ౫౬౩

తరల. తలరి మిక్కిలి రామచంద్రుఁడు ♦ తండ్రికిం దగు నంత్యక
ర్మలు సురావళియున్ ప్రభమింపఁ గ ♦ మంబుగా నెఱి వేర్చి యా
ఖలుని రోయుచుఁ బర్వతంబులు ♦ కానలున్ ప్రభమియించుచున్
దెలివినొందక నిన్ను గానమి ♦ దీనకై గడియించుచున్. ౫౬౪

తే॥ పోవు త్రోవలు కస్నీట♦బురదగాఁగ, వహ్ని మైనంబు కరఁగిన♦ వహిని మనసు
కరఁగ రాముఁడు మఱచెడి♦కలవరించు, పలవరించును మిక్కిలి ♦ పనవి పనవి.

తే॥ జనులలోఁ గర్మముల దాఁటు♦జాణలెవరు? వీరలక్ష్మి వసించెడు ♦ వినుతిభుజుఁడు
మతి కలంగ సర్పంబు ను♦మ్మొతను దాల్చు, చిత్తజాతవైరివలె ను♦న్మత్తుఁడయ్యె.

ఉ॥ నీ వనమందు మాపటను ♦ నిక్కముగా మునిఁగెఁ మదీయ రా
జీవదళాక్షి కల్లయని ♦ చెప్పెదవే? మదిరాక్షి రోసి నా
కేవగనైన నీపలుకు ♦ నీయక తక్కితివేని నీవు గో
దావరి! నిప్పవై మఱిఁగి ♦ తప్పక మాఁడెద వీక్షణంబునన్. ౫౩౦

ఉ॥ పర్వతరాజమా! వడిని ♦ బాలకురంగమనేత్ర నేత్ర సం
పర్వముగాఁగఁ జూపు మటు ♦ పాయక చూపవయేని నీవృథా
గర్వము సర్వముం జెడఁగఁ ♦ గాలిచి బూదియొనర్ప మన్మహా
ఖర్వ శరం బొకండె యొడి ♦ కంబుగఁ జాలుఁ జెడంగఁ జూతువే? ౫౩౨

ఉ॥ బంగరులేడి మాయలను ♦ పన్నుటచే హరిణాక్షి నేఁడు నా
కుం గనరాక పోయినది ♦ క్రూరకురంగములార! నాదు త
న్వంగిని చూపరేని కథ ♦ నాత్మునఁడనై మిము దుంపతోడఁ ద్రుం
గం గసిదీఱఁ జంపెద ను ♦ కర్మము గాకిది ఘోరకర్మమే! ౫౩౩

తే॥ డెంద మగల నీరీతిఁదాఁ ♦ గుందికుండి, రాఘవుఁడు వాడుచుండ ని ♦ ర్మలమనస్కు-
తమ్ము చల్లని వాక్సుధా ♦ ధారచేతఁ, జిత్త మొక్కింత తేటయై♦చింతవీడె. ౫౩౪

తే॥ కీశకుల శేఖరుండు సు ♦ గ్రీవుఁ డుండు, ఋశ్యమూకంబు చేరి ♦ నృపకుమారు
లచట నెల్లప్రాణుల మనో ♦ వ్యథ తోలంగ, మిత్రకుల మిత్రపుత్రుల♦మైత్రికుదిరె.

సీ॥ శ్రుతులచే జ్ఞానవి ♦ శ్రుతులచే నిజరూప, మెఱుఁగరాకుండు లో ♦ కేశ్వరుండు
తనకుఁ గల్గిన దుఃఖ♦మునకు హేతువును మా, యెదలు పుండ్లుగఁ జెప్పి♦యుదిలగోనఁగ
సీతొడవులఁ జూప ♦ నాతండు మూర్ఛిల్లి, మావచనంబుల ♦ మరలఁ దెలిసి
యరసి సీతొడవుల ♦ నమృతంబు చల్లిన, నాఅని పెనునొవ్వి ♦ నందినాఁడు

తే॥ ఆమనోవ్యథ మున్నె తా♦నందియున్న, నపుడు మఱిమఱి క్రొత్తలై♦యడరె మేను
మది సమాశ్వాస పడఁజూప♦మఱియుఁ బెరిఁగె, నేమిచెప్పుదు రామునిఁ♦యెడఁద వనట.

సీ॥ ఆపర్వతంబున ♦ కావలిగిరి నున్న, వాఁడు శైలనిభుండు ♦ వాలి యనెడు
కపిరాజు నీదుఃఖ ♦ తతికిఁ గారకుడఁగు, పంక్తికంఠుని దన ♦ వాలమందు
వేలాడఁగాఁ జుట్టి ♦ పృథివీధరంబుల, వననిధులం దాఁటి ♦ వచ్చినతఁడు
వాని నొక్క శరాన ♦ వడిఁ గూలఁగా నేసి, తన మిత్రుఁడగు మిత్ర♦తనయునకును

తే॥ రాజ్య మొసఁగి సేనలఁ గూడి♦రాఁగఁ బనిచి, వచ్చు దాఁక నాలుగు నెలల్ ♦వానలేగ
మాల్యవంతంబునందు ల♦క్ష్మణునితోడ, జరపె నాలుగు యుగములు♦జరపులీల.

తే॥ కపిబలంబు చేరినది దిఁ క్తతులు వెనుకఁ, బడఁగ వెదకంగ వారలఁబంపి నన్ను
దక్షిణంబున కంపె నాఁతరలి రాక, కిదియ హేతువు జనకరాఁజేంద్రశనయ !

చ॥ చనవున సిట్లు రామ నృప ♦ చంద్రుని తీరు మరుత్సుతుండు ప
ల్కిన విని భర్తృ దుఃఖ మగ ♦ లింపఁగ డెందము నొచ్చియుఁ ముదం
బును కుతుకంబు నొక్కఁదెసఁ ♦ బొందుచు మూలగయుం గరంగ నా
హానుమని నీ యపారమగు ♦ నంబుధి నెట్లు తరించి తీవనఁ. ౫౩

వ॥ జననీ ! రామ పవిత్ర పాద సరసీ ♦ జాతంబు లుల్లంబునం
దనిశంబుఁ జపియించు ధీవరులు మా ♦ యా సాగరంబుం దరిం
చిన చందంబున మీకృపా మహిమచేఁ ♦ జేకూరు చేవఁ దరిం
చిన వాఁడీ కపియన్న శంక యెు మదిం ♦ జెందంగఁ జింతించుచుఁ.

చ॥ కదుకొను నాణిముత్తెముల ♦ కంకెను వెన్నెలకంకె మిన్నయా
రదనరుచుల్ చెలంగిన ధ ♦ రాసుత మారుతీఁగాంచి నాయనా !
పొదఁడవు నీవు దొడ్డది స ♦ ముద్రము దాఁటఁగ నెట్టులయ్యె నె
మ్మదిని తపోబలంబుననో ♦ మంత్రబలంబుననో వచింపుమా. ౫౮

—: హనుమ స్వస్వరూపమును జూపుట :—

తే॥ అనుడుఁ గేలోగ్గిడ్చి హనుమంతుఁ ♦ డంబరంబు, దాఁకఁ బెరిఁగి మతియుఁ బోవఁ♦
దల దగులునో
యను భయంబున వినతుఁడై ♦తనదు రూపు, తోఁపఁ జూపె జానకి శంక♦తొలఁగి పఱవ.

తే॥ పొగడఁదగు గురుత్వము పంచ♦భూతములకుఁ
గలదో? కపి వర్ణ్యనియందు ♦ గలదో? యెంచు
గలదు? నిజము నూహింపంగఁ♦గలమె? యనుచు
[దోపులాడంగఁ దగిన దా ♦ రూపమహిమ.

క॥ పెరిఁగిన బంగరు గిరిఁగల, తరువుల ఖద్యోత వితతి ♦ తనరె ననఁగ వా
నరవరు రోమంబులలో, గుగుతరగతి మెఱసె ఋక్ష ♦ కూటము లరయఁ.

క॥ కనులను జ్ఞానంబును కడ, చిన రూపము గొన్న హనుమ ♦ చెవి కుండలముల్
ఘనముగ గ్రహముల వెలిఁగెడి, దినకర శశధరుల తోడ ♦ దీకొని నిలిచెఁ.

చ॥ జగములఁ గొల్చి నిల్చిన భు ♦ జంగము తల్పుఁడె యోర్పుతోడఁ గీ
డగు నొక వానరంబని య ♦ నాదరముం బొనరింపరాని య
క్కగ శిఖిరాణిఁ బోలు కపి ♦ చంద్రుని యున్న తీఁగాంచెనేని లో
కగురుత యొక్కవానికె స్వ ♦ కంబుగఁ గాదని యెంచి సిగ్గిలుఁ.

తే॥ అన్నిలోకజాలములందు ♦ నన్నిదిశల, నన్నిప్రాణులు గాంచె నా ♦ హనుమనపుడు
పొసఁగఁ బైలోకములనున్న ♦ పుణ్యగుణుల, నందఱిను దన కన్నుల ♦ నతఁడు గాంచె.

తే॥ పరవి పెరిఁగిన మారుతి ♦ పాదయుగళి, నణఁపఁగా లంక సంద్రంబు ♦ నంచు మునిగెఁ
బొరలి ప్రబ్బెఁ దెల్లని యలల్ ♦ భూమిమీఁద, మీలు తళతళ మెఱయుచు ♦ మిట్టఁబడియె.

చ॥ గరితలమిన్న యైన జన ♦ క ప్రభుపుత్రిక వాయుపుత్రుఁ ద
చ్చరణ సరోజ యుగ్మమును ♦ సైతము గాసఁగలేక సోఁకు లీ
ల్గిరయని యుత్సహించి సుబ ♦ లీ! భవదీయ మహోగ్రరూప బం
ధురతను చూడఁగా జడియు ♦ దుర్ వడిగా నుపసంహరింపుమా. ౫౮౯

తే॥ అయ్య! నీయనంతాకృతి ♦ నరయఁదగిన, న త్త్వమొందదు జగ ముష ♦ సంహరింపు
మనుచు జానకి విభు పరి ♦ ష్వంగ సౌఖ్య, నమ ముదము గాంచి పరవశ ♦ త్వము భజించె.

తే॥ అంతఁ జిత్తమనుచు సమీ ♦ రాత్మజుండు, వెంటనే చూడదఁగు నొక ♦ పిన్నరూపు
దాల్చి వినతుఁడై యాయమ ♦ దాసి నిలువ, నిట్టులను మణి దీపంబు ♦ నెనయుసీత.

సీ॥ పవన జవన వీర! భువిఁ గులాద్రులతోడఁ, బ్రిదులక తలను ధ ♦ రించి తన్న
లీల న్వర్గముఁ బెకఁ ♦ లించి యెత్తితివన్న, లోకంబు లన్నింటి ♦ జోక మోచు
శేషుని డాపలి ♦ చేత నీడ్చితివన్న, వనధిని నడచియే ♦ వచ్చితన్న
భవదీయ మహిమకు ♦ ఫలవంతమగు గొప్ప, పనికాదు లజ్జనే ♦ పాదుకొలుపు

తే॥ నీజలధి దాఁటి వచ్చుట ♦ యేమిగొప్ప, విభుని కరుణయు యశమును ♦ పెక్కుకల్ప
ములు తిరంబుగ నెలకొనఁ ♦ బూనిసేయ, నీవ యొక్కండవై యుంటి ♦ నియతచరిత.

సీ॥ ఈలంక నీపేర్మి ♦ కేడు మున్నీళ్ళుల, కవల నుండమియుఁ ద ♦ క్కువయె గాదె
ఇట్టిదే విజ్ఞాన ♦ మిట్టిదే నీమాన, మిట్టిదే శమము ని ♦ ట్టిదియె దమము
కార్యంబు నిట్టిదే ♦ వీర్యంబు నిట్టిదే, తెల్వి యిట్టిదె యిట్లె ♦ తెల్విఫలము
తలఁపు నిట్టిదె నీతి ♦ మెలపు నిట్టిదె మతి, గెలుపు నిట్టిదె యిట్లె ♦ కీర్తిగరిమ

తే॥ ఎల్ల సుగుణముల్ నీకిట్టి ♦ వే యటన్న, నింక లోకపాలకులయి ♦ యెసఁగుచుండు
నజహరామరాదుల నద్దు ♦ ణాళియందు, హీనులే యగుదురు కదా ♦ మాననీయ!

సీ॥ మెఱుపుకోఱలు మేర ♦ మీఱిన బలమొందు, కర్బురావళి వృద్ధిఁ ♦ గాంచినప్పు
డమ్మహావీరున ♦ కనుజుఁడొక్కఁడు తక్కఁ, దోడు లేదను చింతఁ ♦ దోఁగుచుండు
వీడితి నాశంక ♦ వీడెఁ బ్రాణాపద, కొదువలేదని తృప్తి ♦ పొదలె నివుడు
నీయట్టిమహినూథ్యు ♦ సాయమబ్బినమీఁద, నీరక్కసులు లంక ♦ యేమియగునో?

తే॥ ఇంక నేమరణించిన ♦ నెగ్గులేదు, నన్ను నలఁచిన రాక్షసా ♦ న్వయము తూలె
నేఁడె చెఱివీడె నాథుని ♦ నేఁడె గంటి, యశమె గాక నిందయునాకు ♦ నబ్బునేమి?

సీ॥ అనియిట్టు లామోద ♦ మున నాడు జానకి, పాదంబులకు మ్రొక్కి ♦ పావనియను
నమ్మ! రాముని దాసు ♦ లగు కపివర్యులు, కడలి యిసుక కంటెఁ ♦ గలరు హెచ్చు

వారలలో నొక్క ♦ వనచరుండను భవ, దాజ్ఞలఁ బలమోచు ♦ నడియఁడేను
ఏడుపదుల వెల్వ ♦ లెట్టపో గది సము, ద్రంబందు నీరు మొ ♦ త్తమ్మొ నొక్క
తే॥ చేతఁ ద్రావంగఁ జాలునే ♦ సేనకెల్ల, రాక్షసుల లంక కానంగ ♦ రాకపోవు
కతన నింతవఱకు నిల్వఁ♦గలిగెఁగాక, తెలియు పిమ్మట నింకను♦నిలుచునేమి?
సీ॥ కమలా ప్తపుత్రుఁడం♦గదుఁడుమైందుఁడుద్వివి, దుఁడు నీలుఁడునుకుము♦దుందునలుఁడు
వృషభుండు శంఖుండు♦వినతుండు గవయుండు,శరభుండు ధూమ్రుండు♦జాంబవంతుఁ
డుగ్రుండు కుముదాక్షుఁ♦డురుబలుఁడగు శత, బలి గవయాక్షుండు♦పనస కాంబ
దధిముఖ గంధమా♦దనులు దుర్ధర్షణా, దులు సైన్యనాయకుల్ ♦దుర్జయులును
తే॥ రామబాణమువలెనె కార్యంబు గొండ్రు, జగములెల్ల నొక్కటిచేయఁ♦జాలువారు
వారి లెక్కింప దానవ♦వర్గమెల్ల, సలుగకైనను జాలదు♦జనని ! నిజము. ౫౫

౬. చూడామణి పటలము. (౫౯)

తే॥ దుఃఖితయు రాము ప్రాణముల్ ♦దొరయునదియు, శ్రీసమానయు నగుసీతఁ♦జెఱ
వెడల్చి
గొంచుఁ బోవుటే తగుకర్జ♦మంచుఁ దలఁచె, నట్టి హానుమ కుపమ సెప్ప♦నైతియగునె?
తే॥ బంటువార్తను వినుము కో♦పంబు వలదు, రావణుని గెల్చు టరిది కా♦ర్యంబుగాదు
నిన్ను నీపతి కడఁజేర్చి♦నెమ్మిమీఱి, మీఁపదంబుల భజియింతు♦నేపు గనుము.
చ॥ అతి మృదురోమముల్ గల మ♦దంనముపై వసియించి నెమ్మదిఁ
వెతవిడి నిద్రపో మ్మనిల♦వేగముతో నెడ నిల్వ కేగి నీ
పతి గల మూల్యవంతమునఁ♦బ్రన్న వ్రాలెద నీకు భద్ర మ
బ్బుత భవదీయ సేవకుని ♦ పోఁడిమిఁగాంచుము తల్లి! లెమ్మోఁక ౫౫
ఉ॥ దైత్యులు కాంచి యడ్డుపడఁ♦దప్పును కార్యమె యంనువేమొ? సం
స్తుత్య బలంబుతో నరుల ♦ దోర్బలముల్ నశియింపఁ గూల్చి నా
యత్యుగుకోప మార్చికొని ♦ యప్పుడ తేటఁదనంబు గాంతు సం
ప్రత్యయ ముంచు మమ్మకొ! భ ♦ వత్ప్రతి గాంచియు సైఁపనేర్తునే?
చ॥ పెలుచన లంకతోడఁగొని ♦ వే చనుమన్నను కెల్లగించి యేఁ
జులుకన నొక్కచేతఁ గొని ♦ చుట్టిన దైత్యుల నొక్కచేతఁ బెఁ
జలమున నద్గుచేసి రఘు ♦ నాయకు పాదసరోజ సన్నిధిం
దొలఁకక డించువాఁడ నిది ♦ దొడ్డగు కార్యము కాదు చేయఁగఁ.
చ॥ మరలుచు లోకమోహనుని ♦ మందట మీయమృతంబుఁ బోలు సుం
దరి దితిజేం(ద్రువైచు చెఱ ♦ దప్పు నుపాయము లేక మిక్కిలిం

బరిపరి రీతులఁ మనసు ♦ మాఁడఁ దపించుచు నున్నదన్న నా
వెరవరి దాత్యమేమి యొద ♦ వించినదా? వచియింపు మమ్మరో!

ఉ॥ గాయములేని పీనభుజ ♦ కాండముతో నటకేగి శాత్రవ
స్వీయ బలంబు నేర్పుఱచి ♦ చెప్పఁగ నెట్లగుఁ? దోడికొంచునే
నాయమఁ దేరలే దకట! ప్రాణము మాత్రము గాచుకొంటి మీ
నాయికఁ గాంచి పల్క జత♦నం బొనఁ గూడద యందునా? యట్ల్.

ఉ॥ రక్షితసాలమైన నగ ♦ రంబును కాలిచి బూదిచేసి యీ
రాక్షసవర్గముం బద క ♦ రంబులతో నలిగాఁగఁద్రొక్కి నే
యీక్షణమందె సర్వము న ♦ దీశుని పొట్టను పెట్టి రావణుం
దక్షతఁ జంపుమన్న వడిఁ ♦ ద్రమ్మెద నాజ్ఞ యొసంగు మమ్మరో!

ఉ॥ శ్రీరఘువీరశేఖరుఁడు ♦ చెల్వుగ నిప్పుడె నిన్ను గూడి ముఁ
గూరిన తాపమెల్ల విడి ♦ కోరికతోడఁ బసన్న విస్ఫుర
చ్ఛ్రీరమతోఁ జెలంగి మఱి ♦ చెన్నటి దానవ వంశమెల్లఁ బో
కారిచి లోకజాలముల ♦ కష్టములం దొలఁగించు టొప్పుగున్. ౫౬౫

ఉ॥ ఇందుల కొక్కయడ్డు వచి ♦ యింపఁగఁ దగ్గది లేద యట్టి భా
గ్యేందిర నాకు లభ్యమగు ♦ నిమ్మొల నీవు దలంచితేని రా
ముం దగఁజేరి దుఃఖములఁ ♦ బోకడఁపెట్టి సుఖింతువమ్మ! న
న్నుం దయఁజూచి మూఁపుపయి♦నూల్కొన నెక్కుమ యంచు మ్రొక్కినన్.

తే॥ పూనిక యుక్తవాక్యంబులఁ♦బొసఁగఁ బలికి, తల్లికడ నిల్చి లేఁగనాఁ♦దనరి నిలుచు
హనుమఁ గాంచి నిర్దుష్ట వా♦క్యముల మృదుల, షక్కి నిట్లనిపలికె నా♦పద్మగంధి.

శా॥ అన్నా! నీకిది దుష్కరంబగునె? యో ♦ గ్యప్రౌఢి నీశక్తికిఁ
మన్నింపందగు భంగి నెంచితివి సా ♦ మర్థ్యంబు మెచ్చయ్యె నీ
కన్నఁ దిక్కుట లేరు లేరయిన ము ♦ గ్ధాత్వంబుచే నిట్టి నీ
పన్నాగం బసమంజసం బనుచుఁదె ♦ ల్పం బూనితిఁ మారుతీ! ౫౬౯

ఉ॥ అంబుధి మధ్యమందు దను ♦ జావళి క్రన్ననఁ జుట్టు ముట్టి క్రూ
రంబుగ నస్త్రశస్త్రముల ♦ రాయిడి చేసిన వారితోడ ఘో
రంబుగఁ బోరెదో? మఱియు ♦ రక్షణచేసెదో నన్ను? రెండు నం
తంబునఁ గష్టమే యొసఁగఁ ♦ దప్పును కర్జ మొకండ వౌటచే. ౫౬౯

చ॥ మఱియొకమాట రాఘవు స ♦ మంచిత కార్ముకవిద్య యూడికం
బొరయును చావ మాఱడిని ♦ పొందును పక్వపు టోగిరంబుఁ గు
రుక్షరములు దొంగిలించుకొనఁ ♦ గోరిన రీతిగ నొప్పుఁ గార్యమున్
వెరవరియైన నీవును ప ♦ విత్ర మనంబున నిట్టు లెంతువే? ౫౬౦

శా॥ ఘోరాయోధనమందు రాఘవు మహా ♦ కోదండ పాండిత్య మే
పారఁ, వేల్పులు చూచుచుండ, నను చౌ ♦ ర్యప్రౌఢి సాధించుచుం
గారాగారమునందు కూర్చిన మహా ♦ కష్టాత్ము కన్నుల్ సమి
ద్భూభరంగంబునఁ గాకముల్ పొడువ నం ♦ తోషించి వీక్షించెదఁ.

ఉ॥ రాముఁడు లక్ష్మణుండును దు ♦ రంబునఁ గార్ముక హస్తులౌచు స్వ
స్థసైమముఁ జూపి దైత్యుల వ ♦ ధింపఁగ ముక్కిఁడిఁ బోలి రాక్షస
స్వామినులెల్ల దైన్య విధ ♦ వాత్సము లొందినఁగాక నాయెడఁ
రామతనంబు నానయును ♦ రాజిలునే ? గురుతఁ గడించునే ? ౫౭౨

చ॥ కనకమయ ప్రతికూటమునఁ ♦ గ్రాలెడు లంకయె నేను చూడ దై
త్య నికర శల్య సంచయ యు ♦ తంబుగ నిల్వదయేని జీవితం
బును సుచరిత్రముఁ గరిమ ♦ ముఁ మహిమాన్వితమూ సతీత్వముఁ
జనులకు నెవ్విధిం దెలుపఁ ♦ జాలుదు నీవ వచింపు మారుతీ ! ౫౭౩

శా॥ ఈ రక్షో నిలయంబ కాదు మతి యీ ♦ యీ దేడు లోకంబులఁ
శ్రీ రామాస్త్రసువోలెఁ గాల్తు నివుతై ♦ చిందఁ సతీత్వాగ్నిచే
నా రామప్రభు నేర్చినట్టి విలువి ♦ ద్యా ప్రౌఢికి న్యూనతఁ
గూరంజేసిన దాన నౌదు ననియే' ♦ కోపక్రియఁ మానితిఁ. ౫౭౪

తే॥మఱి జితాక్షమునిన్ను స♦మ్మానయ్యుఁడనుచు,జగము వినుతించు;రాముపత్నిఁబుద్ధ
దక్కఁ మేను దాఁకుట నాకుఁ♦దగదు నీకు, రాముకీర్తికి భంగ మో♦ర్వంగఁదగదు.

తే॥ ఉదరి నను రావణుఁడు తాఁకి♦యుండు నేని, వానిమేన నిన్నాళులు♦ప్రాణమున్న
ప్రాణములు త్రుటిలో వీడు♦ననియెవాఁడు, నేలఁ గెల్లగించికొని వి♦న్వీది నేగె.

తే॥ తన్ను చేర నిష్టపడని♦తరుణిఁదాఁకి, నేని శీర్షముల్ తెగి యిల♦పైని గూలు
ననుచు నలువ యిచ్చిన శాప♦మరయ నాదు, ప్రాణముల నిన్ని నాళ్లు కా♦పాడెనయ్య.

తే॥ అట్టి శాపంబు గలదని♦యరసి సత్య, వంతుఁడగు విభీషణు పుత్రి♦పరమసాధ్వి
ప్రేమ నాయెడఁ గలదియా♦ప్తిజట చెప్పె, నాకు భయము దీర్చెడు జత♦నంబుతోడ.

క॥ అది కలుగుటచే ధర్మము, వదలదనుచు నిశ్చయించి ♦ పతి శౌర్యంబుఁ
మదినమ్మి నిష్కలంకత, పదిలమ్ముగఁ దెలుపనుంటిఁ ♦ ప్రౌఢమ్ములతోఁ. ౫౭౮

ఉ॥ అచ్చటినుండి రావణుఁ డ ♦ హమ్మతి ధాత్రిఁ బెకల్చి తెచ్చి నాఁ
డిచ్చటనుంచె లక్ష్మణుఁ డ ♦ హీన గుణుం డొనరించి నట్టి యీ
పచ్చని యాకుటింటిని కృ ♦ పామతిఁ జక్షువులారఁ గాంచి నా
యెచ్చెములేని మానస మ ♦ హోన్నతి నమ్ముము నీవు పావనీ! ౫౭౯

ఉ॥ ఇచ్చటువీడి యెచ్చటికి ♦ నేగెదు దాననుకాను రాము మే
నచ్చముగాఁగఁ బోలు నమ ♦ లాంబువు లున్న సరోజసద్మముఁ

జొచ్చెద వే చలించెదు న ♦ సుప్రకరంబుల నిల్పఁగోరి యు
ద్యచ్చరితుఁ రఘూత్తము ము ♦ దంబునఁ బొందెదు నాస నొక్కటక.
తే॥ కాన నియ్యది యుక్తఁబు ♦ గాదు నీవు, వేదనాయకు నెదుటికి ♦ వేగపోవు
చెన్నఁ గార్యమనుచు సీత♦యిట్లు పలుక, విని మహామతిమంతుఁ డి♦వ్విధివచించె
తే॥ కలుగు సందేహ తాపముల్♦తొలఁగ హనుమ, రామచంద్రునకుం దగు♦రాణినైతి
తల్లి! నీ తపోనిష్ఠ చం♦దమ్మామేలు, మేలనుచు నుత్సహించుచు♦మించి పొగడి.
ఉ॥ చింతిలకమ్మ! యిచ్చట వ ♦ సించుట నిక్కము కొంతకాలమే
సంతమసంబు రావణు వ ♦ శంబున నిండిన లోక మెల్ల ని
శ్చింతఁ బ్రసన్నతం బొదలఁ ♦ జేయుము చింతిలుచున్న రాము భూ
కాంతునకుఁ వచింపఁదగు ♦ కార్యము నానతి యిమ్మనఁ వెనఁ

—: సీత రామునకుఁ బంపు సందేశము :—

మ॥ హనుమా! యింకొకమాసమే యెటులో నేఁ ♦ ప్రాణంబుతో నుండెదఁ
వెనుకఁ రాముని యానసుమ్మి యసువుల్ ♦ నిల్పంగఁ జూచిఁ నిజం
బనుమా నావచసంబు లవ్విభునకే ♦ యంగంబునం బల్కఁ దా
నెనరుం బూనునో యాప్రకారమున వి ♦ న్నింపందగుం బావనీ!
మ॥ అతిలోకుండగు రాఘవేంద్రునకు భా ♦ ర్యారత్న మొక్కర్తు దు
ర్గతిపాలై తపియింపఁ జల్లని కృపా ♦ రంభంబు లేకున్న భూ
పతివంశస్వము క్షత్రధర్మమును గా ♦ పాడంగనైనఁ వరిం
చితిఁ ప్రార్థించితి నంచుఁ దెల్పుము కపి ♦ శ్రేష్ఠా! దయావారిధీ! గుఁ
తే॥ లలిత గుణ శీలుఁడైన మా♦లక్ష్మణునకుఁ, దేటపడఁగ శ్రీరాము నా♦దేశమునను
నన్ను గాచుచునుండఁగా♦నడుమఁ దొడరు, చెఱను విడిపింప విధియని♦చెప్పుమయ్య.
చ॥ ఒకనెలతోడ నేనిచట ♦ నూను వ్రతంబు సహూప్తి చెందు నం
తకు మును రాముఁ డిచ్చటి కు ♦ దాత్తమతిం జనుదేరలేనిచో
నకలుషమైన గంగదరి ♦ నాతని కెందలిరాకుచేతఁ ద
ప్పక తిలతర్పణం బొనరు ♦ పం బతిమాలితి నంచుఁ బల్కుమా. గుఁ
మ॥ వరధర్మాధికృతుండు రాఘవుఁడు నా ♦ పైనించుకంతేనియఁ
గరుణాభావము లేకయే మఱచినఁ ♦ నామీఁద నిండారు ప్రే
మరసాత్మల్ ముగురత్తవారలకు మీ ♦ మన్నించు వైదేహి తా
జెఱలో లంకను ప్రుంచుచోఁ గరము మో ♦ డ్పెక భక్తి నంచాడుమా.
చ॥ మిథిలకు వచ్చి నన్నచట ♦ మీఱతిన ప్రేమఁ బరిగ్రహించుచో
బుధులు వచించు మార్గమునఁ ♦ బోయెద రెండవ కన్యహస్త మీ

(షధిత భవంబునం దొడరి ♦ పట్టను నెమ్మనినైన నెంచ నం
చధిక ముదంబుతో ననుట ♦ యార్యునకుఁ వినిపింపు మారుతీ! ౫౯౦

ఉ॥ చిక్కులఁబొంది యిచ్చటనె ♦ జీవములం ద్యజియింతునేని వే
ఱొక్క భవంబునందయిన ♦ నుత్తమవీరు పవిత్ర దేహాముఁ
డక్కడ దాఁకు నిష్కలుషి ♦ తంపు వరంబును కేలుమోడ్చుతో
మిక్కిలి కోరుదాన నని ♦ మేదిని భర్తకు విన్నవింపుమా. ౫౯౧

చ॥ నలువుగ రాజ్యపాలన మొ♦నర్ప నసర్ఘమణుల్ ఖచించు తా
వళములఁ దాల్చు భద్రమద ♦ వారణ రాజముపై రహించి వీ
థులఁ దగనేగు వేడుక కు ♦ త్సాహలినై కన నోచకుండు నే
నెలసి వృథా వచించి ఫల ♦ మేమి? పురాకృత మిట్టులుండఁగన్. ౫౯౨

తే॥ తన్ను గూర్చి జనంబులు ♦ తలరుచుంట, తల్లిచింతయు భరతుండు ♦ తనకుఁగాఁగ
ననుభవించు నొవ్వియు నెంచి♦యచటి కేగుఁ, గాని యిచటికి నెట్లు రాఁ♦గలుఁగు నతఁడు.
తే॥ తల్లిదండ్రులకును బంధు♦తతికి నాదు, కేలుమోడ్పు లందింపు సు♦గ్రీవుతోడ
రాముతో నయోధ్యకుఁ జని♦ రాణచెడిన, పురికిఁ బట్టము గట్టఁ గై ♦ మొగిచెననుము.

—: హనుమంతుడు సీతకు ధైర్య వాక్కులాడుట :—

తే॥ వెగడుపడి యిట్లు పలుకు పృ♦థ్వీజఁ గాంచి, తల్లి యింకను దుఃఖానఁ♦దలరెదేల?
యనుచు మృదు మధురములు స♦మంజసములు, నైన గంభీర వాక్కుల♦ననియె హనుమ.

క॥ స్రుక్కెదు నీవీలంకనె, స్రుక్కక రాముండు బ్రతికి♦చొచ్చు నయోధ్యన్
జక్కని మకుటము దాలుచు, నెక్కడి మాటలివి! చింత ♦ యేటికిఁ దల్లీ!

చ॥ విడివడి పోవ మానవులు ♦ వేడ్క వహించెడు కారయంబె క్రొ
త్తడితన మించుకేనియును ♦ తాఁజని నిన్ను గలంచు పంక్తికం
ధుఁడు తనశీర్ష ముల్ భువిని ♦ డుల్లక కాచికొనున్ రఘూత్తముల్
వడి ననినుండి పాఱుదురు ♦ పాతక మిట్లును సిద్ధిఁ బొందునే? ౫౯౨

ఉ॥ అన్నుల మిన్న! యెల్లరము ♦ నక్కటికం బిసుమంత లేక నిఁ
బన్నము నొంద జేయు బలు ♦పాపులఁ గూల్పక మాశరీరముల్
మన్ననఁ గాచికొంచు నృప ♦ మాన్యుని ముందఱి కేగ నాతఁడున్
గ్రన్నన వింటితోఁ దన పు ♦ రమ్మునకున్ మరలం దలంచునే?

క॥ భరియింపరాని వెతలం, బరితాపము నొందనీక♦ప్రాభవమును మా
కిరవుగ నొసఁగిన నృపతికి, మరల న్నినొన్నసఁగకున్న ♦ మహితులమె కదా!

చ॥ వ్రతులగు మానివర్యులను ♦ వ్రచ్చి భుజించెడు దైత్యపాళి శో
ణిత పలలాంత్రరాసుల గు ♦ ణించి పిశాచ సృగాల గృధ్ర సం

తతులు గ్రసింపఁ జంపక వృ ♦ థా విలుపూని యయోధ్య కేగన౬
ప్రతిన యొనర్చు వానికొక ♦ పాటియె యీపని? రాజనందినీ! ౬౦౦

క॥ అడఁగని పగవారి చెఱం, బడు నిను గైకొనక వదలి ♦ మరలితి మేనిఁ
జడులును పెద్దలు పిన్నలు, నడరి హసింపరొకో? తల్లి! యదియొక బ్రతుకే?

క॥ క్రొత్తడియగు గృహిణి మదో, న్మత్తులు తాఁకుటకు మున్ని ♦ నాళిలె నంచుం
జిత్తము మదిమది మరలిన, యుత్తము విక్రమ మదెంత♦యెప్పారునొకో?

క॥ జెడితిం జెడితి నసువులం, చెడఁబాసితివేని నిశిత ♦ విశిఖమ్ములచేఁ
దొడిఁబడ సకల జగమ్ములఁ, బొడిపొడి సేసినను కొడిమె♦పోవునె తల్లీ? ౬౦౩

క॥ మునుపే మజ్జగములఁ గల, దనుజులఁ బరిమార్తు ననుచుఁ ♦ దలపడు నతఁడో
జనకజ! నీస్థితి యెటిఁగిన, వెనుకను నెమ్మది వహించి♦పోఁగునె? తల్లీ! ౬౦౪

క॥ ఊరక రాని యమర్షము, క్రూరుల జీవములమాత్ర ♦ గొని శాంతిలుచో
వేరేది దాని కాహుతి?, ధారణియుం దివియుఁ గ్రుంగి ♦ తాటి సమయదే?

క॥ లయకాల వహ్నివోలెఁ, రయమున భువనముల సాగ ♦ రముల నివుటు చే
సియె వీడుఁగాక యడఁగునె? నియమిత రామాస్త్ర వితతి♦నీస్థితి విన్న౬. ౬౦౬

క॥ దేవారాతులఁ ద్రుంచెను, కావలముల మాన్చె నుజన ♦ గణములఁ గాచెఁ
ధీవరుల కొనఁగె సద్గతి, శ్రీవరలక్ష్మి యను కీర్తి♦చెలఁగఁ దలఁపవో? ౬౦౭

ఉ॥ నీవలనఁ జగంబులు వి ♦ నిశ్చల వృద్ధి భజించునమ్మ! శో
కావలినే గ్రహించి శ్రమ ♦ లంది యొకించుక కాల మిట్టులే
త్రోవుము లోక మంగళము ♦ తూఁకొని చేసెడు వారె పెక్కులా
హావడు లొందువారు భువి ♦ హాయికి నోర్చుట భావ్యమేకదా!

తే॥ రోయఁదగు లోక కంటక♦రుధిర పూర, మునను ప్రేతభూతాదులు♦మునిఁగి క్రీడ
సేయ దాఁగిన సురలు హ♦ర్షించి పొంగు, సత్కృతిని నీవు చూడంగఁ♦జాలవేమి?

మ॥ ప్రళయాంభోద తటిన్మహారుచుల ని ♦ ర్ఘాతంబులం బోలె రా
మ లసద్భీకర బాణరాజి దనుజ ♦ క్ష్మాపాల సైన్యంబులఁ
దొలువం గా జెడు నట్లపూరము పయో ♦ ధు ల్నిండి ఘూషింప వీ
నుల విందారఁగ నుత్సహింపుము విన♦న్లోనాళ్లలోఁ దల్లిరో! ౬౦౯

చ॥ కరువ్రులు జాఱు నట్లసుర ♦ కాంతలు కడ్పుల మోఁదికొంచు వం
దురుచును దుఃఖబాష్పములఁ ♦ దోఁగుచుఁ ద్రెంచిన తాలికూటువల్
గిరులయి మింటి నంటి వడి ♦ ఖేచర లోకవిమానముల్ చనఁ
దెరువున కడ్డమై నిలువఁ ♦ దేకువఁ జూడఁగ నుత్సహింపుమా. ౬౧౦

తే॥ నింగి కానఁబడక కప్పి♦నిండు భూత, ములును కంకగృధ్రము లస్ర♦జలధి మునిఁగి
దైత్యవనితల బాష్ప న♦దంబులందు, స్నానమాడుట గాంచ ను♦త్సాహముంచ

ఉ॥ వీణల మించి గాత్రములు ♦ వెల్వడ మర్దళముల్ ధ్వనింపఁగా
జాణలు వేల్పుసానులు ప ♦ సంపుగ నాట్యము సేయుచోటులక్
బ్రీణస ముల్లసిల్లఁ గపి ♦ వీరులు వీరరవంబు సేయుచుక్
శ్రేణిగ మోదనృశ్యమున ♦ రేఁగుటఁ జూడఁగ నుత్సహింపుమా. ౬౧౩

చ॥ కొడిమలు మీఱి నైచ్యములు ♦ గూరిన క్రూరుల మేలు వీలఁగా
వెడలెడు రక్తవాహినులు ♦ వే కొని పోయెడు కొండలట్టి పె
న్బశుగుల కప్పతిప్పలు సు ♦ పర్వులు వెక్కసమంది చూడఁగాఁ
గడలిని నిండి పొర్లుటను ♦ కాంచఁగ నీమది నుత్సహింపుమా. ౬౧౪

తే॥ అవనిజా వహ్ని రామశ ♦ రానిలమున, నల వ్రికూటమ్ము కంపటి ♦ యందు పెఱిగి
క్రూర దానవు లనెడి బొ ♦ గ్గులను కాల్ప, లంకయను పైఁడి కరఁగుట ♦ లక్ష్మి! కనుమ

తే॥ భువన కంటకుఁడగు దశ ♦ ముఖుని తలల, వ్రాలి పుణ్యఫలముఁ బోలి ♦ పావన మగు
నీశరీరంబుఁ గాంచిన ♦ నేత్రపంక్తి, నొల్చి కాకులు దినఁ జూడ ♦ నుత్సహింపు.

చ॥ మును సురవైరి కోడి బిడె ♦ ముంగొని మాఱు మొగంబుగొన్న ది
ఘ్నన గజ వాల సన్నిధి ది ♦ గాలు మనంబడ రాఘవాంక మా
ర్గణములు పంక్తికంఠుని శి ♦ రంబులఁ ద్రెంచి తోలంగఁద్రోవఁగా
గుణవతియైన యోజనని! కోరికఁ గాంచఁగ నుత్సహింపుమా. ౬౧౨

ఉ॥ ఖంబు చెమర్చెనేమొ యని ♦ గాదిలి నష్టపు డల్ల వీచు శ్వే
తాంబరముం బలెఁ వెలయు ♦ నట్టి ధ్వజావళి యొప్పు లంకలో
నంబుల వర్షముం గురియ ♦ నల్లరి సేయుచు లేచు భూతముల్
పంబిన ధూళిలో వికృత ♦ భంగుల నాడుట గాంచు మమ్మరో!

ఉ॥ నల్లని రేయి వ్రిమ్మరుల ♦ నల్లల వెల్లువలెల్ల వార్ధి జొ
బ్బిల్లి తలంబులేమి నటు ♦ వెక్కసు మల్లుటయుఁ సమ స్తమున్
వ్రెళ్లు యుగాంత వేళలను ♦ తృప్తి వహింపని మృత్యు మూర్తియుఁ
గొల్లగ మెక్కి వ్రక్కుటయుఁ ♦ గూరిమిఁ గాంచెదు గాక తల్లిరో!

ఉ॥ వేలుపుబోట్లవంటి యలి ♦ వేణులతో ననురాళి క్రీడలం
దేలు సుగంధ కల్పనన ♦ దీర్ఘికలఁ గపిమూఁక వక్ర లాం
గూలము లొండొకళ్ల వడిఁ ♦ గూరిచికొంచు వినోద లీలలం
బోల మునుంగుచుండుటలు ♦ పోఁడిమిఁ గాంచెదుగాక తల్లిరో! ౬౧౦

ఉ॥ పెక్కులు పల్కనేల? రఘు ♦ వీరుని దివ్య శరాళి లంకలో
నెక్కొను దైత్యకాయముల ♦ నిల్వక యవ్వల దుస్సి సోఁకు లె
య్యెక్కడ నుందు రయ్యచటి ♦ కేపున నేగఁ వ్రిలోక వాసులౌ
రక్కసి మూఁక లెల్ల సమ ♦ రంబునఁ గూలుటఁ గాంతు వమ్మరో! ౬౦౯

చ॥ ఒకనెల తీఱు లోపలనె♦యుమ్మలికంబు రవంతయేని పొం
దక సుఖియింతు వమ్మ త్వరి ♦ తంబున నేఁ జని రాముఁ గాంచుటే
యొక తడ వంత మీఁద నిట ♦ కొందఁగ రాఁ దరితీపు గల్లునే?
యొక ఋణమేని భూరమణుఁ ♦ డొప్పరికించునె యింకఁ దల్లిరో! ౬౨

తే॥ ప్రాణ మున్నదని వచించు♦నంతెకాని, తన శరీరము తాఁకి మాఁ♦డని సుమములు
చివుళ్ళులును లేవు పేలాలు♦ చెదరకుండు, తరువులును లేవు వల్లు లం♦తకును లేవు.

తే॥ తెలివి తేటలుండినఁ గదా♦తివురు వంత, మొగులు పిడుగులతోడఁ బై♦దగులుచున్నఁ
నైదుతలల సర్పము మొమ్మ♦నంటి కఱచు, చున్న నెఱుకగల్గదు రాఘు♦వోర్వీపతికి.

తే॥ చిలుకఁబడు దధికై వడిఁ♦గలఁతనొంది, యెడను తడఁబడు ప్రాణంబు♦లింద్రియములు
గందనగు పైత్యమును వియో♦గంపు వంత, యెంత కలదో లెక్కగ వచి♦యింపనగునె?

తే॥ ఇట్టి శోచనీయస్థితి♦నెనయు రాముఁ, డుండె సుఖముగ ననుమాట♦యొప్పుకాదు
పలుకునవి యెల్లఁ గరతలా♦మలకముగను, చూపెదను చూచెదవు గాక♦సుగుణచరిత!

శా॥ తల్లీ! నిర్మలుఁడైన దాశరథి యు ♦ ద్దండుండు సుగ్రీవుఁడుఁ
దెల్లం బారఁగ నీదువార్త విని తృ ♦ప్తిం జెందు మున్నే కపుల్
ప్రోల్లాసంబున వాఁడిదాఁటి నగరం ♦ బుం జుట్టి హుంకారముల్
మొల్లంబొప్ప నొనర్చుచుంట విని స ♦ మ్మోదింతు నిక్కంబుగన్ ౬౭

శా॥ దేవీ! లెక్కిడరాని వానరులు ప్రో ♦ ద్దీప్తిన్ దగన్ రేపె లం
కావాటిన్ వడిఁజేర మధ్యమున నా ♦ కాశంబునం దార్యపై
శ్రీవిష్ణుంబలె నా భుజంబులపయిం ♦ జెన్నారు రామప్రభున్
నీవింపారఁగఁ గాంతుగాక కను లు ♦ న్మేషస్థితిం జెందఁగన్. ౬౮

ఉ॥ అంగదు మూఁపుమీఁద నుద ♦ యాద్రిపయిం గనుపట్టు బాల భా
నుం గనులీల లక్ష్మణుఁ గ ♦ నుంగొని మోదము నొందెదమ్మ! పో
రుం గొన వానరేంద్ర నికు ♦ రుంబము నాయితమై చెలంగు నీ
యంగదయుం దొలంగు నురి ♦ యాటయు నీఁగు వియోగముం జెడున్.

ఉ॥ ఈమెయి నీవు పల్క గదు ♦ విచ్చిన మాసములోనె వచ్చి శ్రీ
రాముఁడు నీచెఱన్ విడుగ ♦ రం బొనరింపఁడయేని నిందచే
రాముఁడె రావణుండగును ♦ రావణుఁడున్ మఱి రాముఁడే యగున్
శ్రీమహిళామతల్లి! కొద ♦ చెందెదవేల? వహింపు నెమ్మదిన్. ౭౦

తే॥ తొడరి మోదకరములు ని♦ర్దుష్టములును, పొరుపోచితములు నగు♦పలుకు లాంజ
నేయుడాఁడఁగ నుప్పొంగి♦నెమ్మది గొని, యుర్వీతనయ యిట్లని పలె్క♦నుత్సుకతను

—: సీత యూనవాళ్లు తెలుపుట :—

శా॥ అయ్యా! యేగెదుగాక వైళముగ (శ్రేయఃపాళి నిన్నొందుఁగా
కయ్యెయ్యపిఘ్నములం దరించెదవుగా ♦ కార్యంబు శ్రీరాముతో
నెయ్యంబారఁగ నానవాళ్లడరు వా ♦ నిం బ్రీతి వాక్రుచ్చు మా
యియ్యాదం దొలఁగించు భారమది నీ ♦ దే కాదె (ప్రాభంజనీ! ౬౩

శా॥ ముందటఁ జిత్రకూటమున ♦ (ముక్కఁడికాకము వాఁడి ముక్కుతో
డం దగ నాయురమ్మునఁ గ ♦ డంగి పుటుక్కునఁ గాటు సేయ నే
గుందఁగఁ జూచి నెత్తుగని ♦ కూర్మివిభుం డొకపూరిఁ గొంచుఁ (బ్రేఁ
పొందఁగ (బహ్మమంత్రమున ♦ నుగ్రత నేయుడుఁ గాకి భీతియై. ౬౩

చ॥ కొదుకుచు సత్యలోకమున ♦ కుం జని ధాతయు రొప్పి (త్రోలనా
(ప్రదరము వెంటనంట వడిఁ ♦ బొటుచు శంభుని డాసి యాత్రఁడుం
బదరఁగ మళ్లి దిక్పతుల♦వల్లను రక్షణమొందలేక యె
య్యాదియును దోఁప కేడ్చు నెడ ♦ నాత్మల వేల్పులు పిచ్చలించుచున్.

ఉ॥ ఇంద్రసుతా! జయంత! యిటు ♦ లేల చరించితి నీతిమాలి ని
న్నింద్రుఁడె కాఁడు సర్వభువ♦నేంద్రులు చేరియుఁ గావనేర్తురే?
రుద్ర యశస్వి శ్రీరఘువ♦రక్ష శరణంబని చేరు మా దయా
సాంద్రుఁడె కాచు నిన్ను రభ ♦ సంబునఁ బొమ్మని పల్కనాతఁడున్.

చ॥ భయమునఁ బాటివచ్చి రఘు♦వర్య! భవత్పద పంకజంబులే
దయగల వంచు నే నభయ ♦ దానము వేఁడితి నన్న సత్కృపా
శ్రయుఁడు క్షమించి వానిదగు♦చక్షు వొకండు (గహించి యస్త్రమా
పయి నుపసంహరించుటలు ♦ పావని! నాథునకుఁ వచింపుమా.

తే॥ నీ చరణములే శరణముల్ ♦నిఖిలనాథ!, యనఁగ దొసఁగు మన్నించితి♦నవనియందు
కాకి రెండుకన్నుల కొక్క♦కంటిపాప, యుండు నీవల్ల ననుటయు♦నొగి వచింపు.

తే॥ (మొక్కి సెలవంది కాకంబు♦పోయె దివికి, సురలు పువ్వుల వానలు♦కురిసినారు
దీని సౌమిత్రి సుంతయుఁ♦దెలియఁడయ్య, యింపు పలుకులతో వచి♦యింపు మిదియు.

ఉ॥ (ప్రేముడిఁ జెంచు నాచిలుక ♦ పిల్లకు నెవ్వరిపేరు పెట్టుదుఁ
శ్రీ మహితా! యన న్మిగులఁ ♦ జిర్నగవార మదీయమాత స
త్ప్రేమమయాత్మయా కయిక ♦ పేరిడుమా యని నాఁడు పల్క నా
యామెత గూర్చు వాక్యముల ♦ యాదరముఁ బిసిపింపు మారుతీ!

ఉ॥ ఇన్నియుఁ బల్కఁబోఁద వచి ♦ యింపఁగఁ దగ్గది యొండు లేద యం
చెన్ని ధరించు వస్త్రమున ♦ నింపుగఁ గట్టిన మానికంబు పై

నున్న జగంబు క్రింది జగ ♦ మొప్పుగఁ గల్గిన కాంతి సంతతిన్
గ్రన్న జయించు దాని నటఁ♦గైకొనె మారుతియున్ భ్రమింపఁగన్.

తే॥ హనుమ యచ్చెరు పాటొందిఁ♦యరయసాగె, సప్తలోకంబుల తమంబు♦సమసిపోయె
రవియు భయపడ కీనగ♦రంబు చేరె, నేమి! యని దైత్యులును శంక♦నెనసినారు.

ఉ॥ శోకమునొందు జక్కవలు ♦ స్రుక్కుట వీడి ముడింగియున్న ప
ద్మాకరమందు పంకజము♦లన్ని యెలర్చెను సూర్యకాంతముల్
తూకొని నిప్పు లుమ్మినవి ♦ దుఃఖముతో ముకుళించెఁ గల్వలున్
వే కనుపట్టి నయ్యెడ ర ♦ విప్రభఁ దోఁచెడు చిన్నె లన్నియున్.

చ॥ మృదువగు కేశపాశమను ♦ మేఘముపై గ్రహరాజుఁబోలి య
మ్మోదిత మనోజ్ఞసంహనన ♦ ముంబలె రాగమునొంది రాగ సం
పదగల రామపాదముల ♦ బొగున వెల్గు శిరోమణిం గనా
స్పదయగు సీత చూపెఁ గనె ♦ వాయుసుతుండు ప్రమోదమందుచున్.

చ॥ వెదకుచు వచ్చి జీవముల ♦ విందుగ నిచ్చిన పుణ్యమూర్తి! నా
కిది యొక కంటిపాపవలె ♦ నింబుగ నుండుఁ జిరంబు వల్లలో
విదులక చుట్టియుంచితి న ♦ భిజ్ఞగఁ గైకొను మంచు సత్యవా
క్పనయగు సీతయిచ్చెఁ గడు ♦ భక్తిని గాదుపుపట్టి చేకొనెన్.

ఉ॥ కైకొని వస్త్రమందు దుసి ♦ క్రమ్మక యుండఁగ ముడ్చి వీడికోల్
కైకొని మ్రొక్కి ముమ్మఱు వ ♦ లంగొని చాఁగిలి లేచి దీవనల్
కైకొని ధీరవాక్యములు ♦ క్రమ్మఱఁ బల్కి మఱీ మఱీ నుతుల్
కైకొని యుబ్బి గంతులిడి ♦ గంధవహాత్మజుఁ డట్లు క్రమ్మఱెన్. ౬౫౫

2. వనభంగ పటలము. (౬౦).

చ॥ వనమును గూర్చి యుత్తరవు ♦ వైపునకుం జననెంచి దొడ్డ రూ
పును ధరియించినట్టి కపి ♦ ముఖ్యుఁడు స్వల్పకృతిం బొనర్చి యేఁ
జనట వివేకలక్షణమె? చర్య్యన నచ్చటికేగి రాఘవుం
డును ముదలించు వాని కొకఁ♦డుఁ సరి పల్కమి దూత లక్షమే?

ఉ॥ ఏపునఁ గాలుసేత్తులనె ♦ యెల్లర నీచులఁ ద్రొక్కి చంపి లం
కాపురి వాఢి నూఁకి జన ♦ కప్రభు పుత్రిని గొంచు రాఘవ
శ్రీపదపద్మ సన్నిధిని ♦ చేర్చనయేని తలంప నెవ్వఁడున్
లోపములేని యుత్తమ గు ♦ ణుండగు దూతుఁడ నౌదు నిద్ధరన్.

ఉ॥ వంచకుఁడైన రావణుని ♦ వాలముచే దశ మస్తకంబులున్
మించిన చేతు లిర్వదియు ♦ మిడ్కఁగ నక్కఁగఁ గట్టి కారలో

నుంచిన వాడఁగాను గడు ♦ నుద్ధతిఁ దాఁకి జయింపలేదు మా
ప్రాంచిత రామ భానుజ ప ♦ రస్పరమైత్రి ఫలించు నెట్లగున్? ౬౮౮

చ॥ బలయుతమైన యా యసుర ♦ వర్గముఁ గాడ్పడఁజేసి కూల్చి దో
ర్బలు దశకంఠుఁ బట్టికొని ♦ క్రమ్మఁగ మోఁది యతండు కన్నులం
బులుకునఁ జూచుచుండ మయ ♦ పుత్రి శిరోజములం గదించి వె
ల్వలగొన నీడ్చితెచ్చి చెలి ♦ వేయుట దోసముఁ గూర్చుకార్యమే?

ఉ॥ వీరల హింస చేసి పృథి ♦ వీభరమున్ రఘువీరు భానమున్
దీఱ సడల్చి దూతకృతి ♦ తీరుగఁ బూర్తి యొనర్చుటే తగం
గారియ మంచు భావమున ♦ గట్టి యొనర్చి దితి ప్రజాతతిన్
బోరొనరింప నేపు విధ ♦ ముం దలపోసె మనంబు లోపలన్. ౬౯౦

తే॥కడఁగి యిప్పుడే యివ్వనిం♦గాసుపఱుతుఁ,బఱుచు పెనుదొనిచెవిఁబడఁ♦బలలభుజులు
కోపులై యెదిరింపంగఁ గూల్చువాఁడ, నిదియ తగిన యుక్తి యనుచు♦నించె మదిని.

చ॥ పొదివిన దైత్యులన్ మరలి ♦ పోవఁగ నీయక కూల్తుఁ గూలిరే
నెదురఁగ రావణాసురుఁడు ♦ నేపున దుస్సహ సైన్యయుక్తుఁడై
కదలును వచ్చెనేని కడు ♦ కావరముం జెడ మస్తకంబులన్
జిదురలు చేసి నాకసి న ♦ శింపఁగ నెమ్మదిన.ది మల్లెదన్. ౬౯౩

చ॥ అని తలపోసి రేవగలి ♦ కాష్ఠ్యాలు ప్రిమ్మరు మేరుశైలమున్
జెనయు భుజార్గళుండు మను ♦ చెన్నుగఁ గొమ్మున భూమినెత్తు నా
ఘనకిటిఁ బోలి దొడ్డ యడ ♦ గైకొని వేలకువేలు కావలిన్
గనిన యశోకికా వని న ♦ గంబులఁ గాళులఁ ద్రొక్కి ప్రీలఁగన్.

తే॥ విఱిగెఁ జీలెను,వాలెను♦పెల్లగిల్లె,నడఁగెఁ బొడియయ్యె మడఁగెఁ బె♦ల్లనిసె నెగసెఁ
జెదరె మండెను మాఁడెను♦ప్రిదిలెఁ బేలె, బొగ్గులగుచు ఛిన్నాభిన్న♦ములుగ రాలె.

తే॥ కొన్ని వేళ్లతో లేచెను♦కొన్ని కాలెఁ, గొన్ని మొగుళులలోఁ జేరెఁ♦గొన్నిచీలె
కొన్ని మున్నీటఁబడిపోయెఁ♦గొన్ని తేలెఁ,గొన్ని దేవలోకముఁదాఁకెఁ♦గొన్ని తూలె.

తే॥ చుట్టి విసరిన మబ్బుల♦నుడిసి కొన్ని, దిక్కరుల కాకు మేఁతగా♦దిగువ ప్రాలె
నడుగు పట్టి వీచిన కొన్ని♦యాకసంబు, దాఁటి యం(దు నందనమును♦ప్రాన్ము చేసె.

తే॥ వాలి యులలచే జలధి కల్లోల మయ్యె, దైత్యుల విశాల సౌధములు♦ధరణిఁ గూలెఁ
గులగిరులు తుమురయ్యెను♦కుసుమచయము, పట్టు దప్పి రొక్కలతోడఁ♦బడి యడంగె.

చ॥ పొడవగు వేళ్లతో నడరు ♦ భూజములన్ వడిఁ బెల్లగించి ప్రో
క్కుడుపడి లోకముల్ ప్రిదుల ♦ గోటున వైచిన కొన్ని దిక్కరుల్
పిడుగులకు నందియాయఁ దమ ♦ బెట్టిదమా రదనాంతరంబునన్
బెడఁకుచు ప్రేలు తుండముల ♦ వీఁక ధరించిన రీతి భాసిలెన్. ౬౯౮

ఉ॥ క్రూరుసి పంక్తికంధరుని ♦ కోమల వృక్ష వనంబులోనివో
సౌరభ పుష్పసంచయము ♦ జక్కుల పర్వతమందు దేవతా
వారములుండు స్వర్గమునఁ ♦ బద్మదళాక్షులు మూఁగి వచ్చి యిం
పారఁగ నొళ్లునిండఁ జిదు ♦ మూడిరి యొండొరు మించి వేమఱక.

తే॥ కనకగంధ్న మయంబుల్లై ♦ క్రొత్త తరులు, దిక్కులకు మించులంబోలెఁ ♦ దిరుగుచుండెఁ
గొన్ని సూర్యకాంతులఁ బోలెఁ ♦ గొన్ని నడుమఁ, దాఁకిరాలురిక్కలవలె ♦ ధరణిఁగూలె
తే॥ పక్షులునుజుంటియీఁగలు-భ్రమరములును, మొగ్గలుఁజివుళ్లుఁ దేనెయుఁ-బూలుపండ్లు
కడలిఁబడ మీలు మ్రింగుచు ♦ మిడిసియాడెఁ, బచ్చి చెట్లంతలోఁ బడఁ ♦ బచ్చడయ్యెఁ.

క॥ చెదరిన పూవులఁ దాలిచి, సదమల గంధంబు వీచి ♦ జలధులు వేల్పుల్
సుదతులతోఁ గ్రీడించు ప్ర, మదావన సరోవరముల ♦ మూడికి నొప్పెన్.

మ॥ హనుమంతుండు పెకల్చి వైచు మణిహే ♦ మాంచత్ప్రభా వేదుల్ల
ఘన భూజ వ్రజముం బొదళ్లు పెనుపొ ♦ క్కఁజొచ్చి నిండారుటఁ
జనముల్ డాఁటియె పోవఁగాఁదగు ననం ♦ జాల్నంద మవ్వేళఁ గా
లి నడఁ దాఁటఁగఁ దగ్గదయ్యె ననఁ జా ♦ లెఁ జూడ్కి కబ్బంబుగన్.

తే॥ గ్రీష్మభానుని పోలి య ♦ గ్రిమమరీచు, లడర మింటి కెగసి యుర ♦ వడిని మరలు
తరులవలన దానవుల సో ♦ ధములు తుమురు,లయ్యె నళనిచేఁ గుధరంబు ♦ లవియునట్లు.

తే॥ హనుమ పెకలించి వైచిన ♦ యగచయంబు, క్రిక్కిఱిసి మబ్బువలెఁ దోఁప ♦ గినుకచేత
రావణుని వనమెల్ల స్వ ♦ ర్గంబుచేరఁ, బంపు క్రియదోఁచె నప్పటి ♦ యతని చెయ్మి

ఉ॥ తేనియ తుంపురుల్ చెదర ♦ దిక్కటి పక్షులు రంభసేయఁగా
సూనచయంబు నిండుకొన ♦ శోభిలు రత్నమయావనీజముల్
మానుగ మింటఁ గ్రిక్కిఱిసి ♦ మంజుల కాంతులు కత్తులట్లు సిం
గాణులరీతిఁ గ్రాలి వడి ♦ గఁ జనె మేటి విమానపంక్తినాఁ. ౬౬౬

ఉ॥ వారణరాజముం జెనయు ♦ వాయుకుమారుఁడు చుట్టివైచు భూ
మీరుహముల్ సుడింబడుచు ♦ మింటను నిల్వక క్రమ్మఱిల్లి పై
వారిధి వ్రాలుచుండుటలు ♦ వఱిలి తోయదముల్ పయోధిలో
నీరము నానఁగా దొడఁగి ♦ నిండుగ వ్రాలిన లీలఁ గన్పడెఁ. ౬౬౭

ఉ॥ పాపముచేసి మధ్యమ భు ♦ వంబున జన్మముఁగాంచి జ్ఞానుల్లై
తాపములఁ జయించి విను ♦ తంబగు ముక్తిని పొందువారి యు
ల్లోపున నూడ్చి పైకెగుర ♦ నేసిన కల్పకజాల మప్డు స్వ
ర్గోపరి భాగమేగి మఱి ♦ యొండెను మున్నటి స్వస్థలంబులఁ. ౬౬౮

తే॥ గుతిగ మణికుట్టిమంబులఁ ♦ గూలఁదన్ని, చదిపి చవికలు దీర్ప్తికల్ ♦ చదునుచేసి
కుడ్యములను క్రీడాద్రులఁ ♦ గుదియ ♦ ద్రొక్కి, చేయ దుస్సాధములనెల్లఁ ♦ జేసివైచె

తే॥ సాల సర్జకాదులఁ ద్రోచి♦ఫూలతోడఁ, జంపక శ్రేణి గెలఁకి ప♦జ్జను గలట్టి
మూత సాలంబు లూడ్చియఁ♦చోటఁ జెలఁగు, ఫలతరూత్కరం బెల్లను♦పాడుచేసె.

ఉ॥ కంతు వసంతు మోములవి ♦ కాసము లెల్లఁ గృశింప నా వనూ
మంతుని పాదముల్ దగుల ♦ మంజుల పుష్పవనంబు తారు మా
తెంతయు నొందఁ జందన మ ♦ హీజము లింధనభంగిఁ గాల న
య్యంతర భాగమెల్లఁ బొగ ♦ యై నివుఱై కనెఁ గాడు పోలికన్. ౬౭౧

క॥ రొదసేయుచు భ్రమరంబులు, చెదరఁగ భూజములు గలసెఁ♦జేడ్పడి మంటన్
మదవతుల నృత్యశాలలు, కదిసిన విరి లతలతోడఁ♦గాలెఁ బడడుగాన్. ౬౭౨

చ॥ తలరెడు ఫూలకొమ్మలు ల ♦ తావితతుల్ పికముల్ రహించు క్రొం
దలిరులు గల్గు మావులును ♦ తావులఁ జిమ్మచు నల్లిబిల్లిగా
నలమిన తీఁగలం జెలఁగి ♦ యందము చింద నమర్చు ద్వారముల్
పులుగులతోడ గుల్మముల ♦ పుంజములుఁ జెడె నుగ్గు నూచమై. ౬౭౩

ఉ వైచు ప్రవాళ వల్లరులు ♦ వారిదపంక్తిని మించు లట్లు చు
ట్టేచిన కొండలంబడి ర ♦ హించె మహీధ్రము వంటి యేనుఁగుల్
మోచిన మోము పట్టములఁ ♦ బోలి హిరణ్మయ చూత శాఖికల్
వే చని యందు దంతులకు ♦ వేడుక యోగిరమయ్యె నయ్యెడన్. ౬౭౪

తే॥ పిట్ట లఱచు శబ్దంబులు ♦ వృక్షచయము,విఱుగు నవ్వడి మారుతి♦పెలుచఁజేయు
సింహానాదంబు పెనురోద ♦ సిం దదించి, యండగోళంబులం దాఁటి♦యవలికేగె.

క॥ కూలెను పాటల కుజములు, వ్రీలెను వర గోఁగులును ద్వి ♦ రేఫ రవంబుల్
మూలెను విహగ రుతంబులు, గ్రాలెను రోదనముగాఁగఁ♦గడలిం బడుచున్. ౬౭౬

క॥ అడఁగెం బొడవగుమేడలు, మడఁగెం బందిళ్ల లతలు♦మఱి వృక్షంబుల్
పడియెం గావేరీనదిఁ, జెడియెం గంగాజలంబు ♦ చేరఁగఁ డేకుల్. ౬౭౭

క॥ అందము చిందెడు కొలఁకులు, చందనముం గలిపినట్లు ♦ చెడెఁ బంకముగాఁ
బెందరువులు కూలిన యా, సందర మొక పూలతోట♦చందంబయ్యెన్ ౬౭౮

ఉత్సా. సిందువార వారమేగి ♦ చెదరి చేరె వారిధిన్
చందనములు జీవ్వుమంచు జరగి♦దైత్య సౌధముల్
పొందు మేల్కవాటములను ♦ పొడిచి విఱిచె నుగ్గుగా
నందు రక్క సీఁకు జడిసి ♦ యఱచి పఱచి యేడ్వఁగన్. ౬౭౯

ఉ॥ ఆకసమందు మించి నెలుఁ ♦ గారెడు రిక్కలఁ బోలి నందన
ప్రాకట వృక్ష పుష్పములు ♦ పైఁబఱుపై విలసిల్లెఁ దింత్రిణుల్
ప్రేకనఁ జుట్టి చుట్టి కడ ♦ లిం దిగఁబాఁదఁగ శంఖ కీటముల్
వ్యాకులమంది ముత్తెముల ♦ నయ్యెడ రాల్చుచుఁ బాఱె భీతిమై

తే॥ ఆకసమునకు వీచిన యందమైన, కొమ్మలం గల్లు మణిమయ ♦ కుజము లచటఁ
దివిరి దైత్య వినాశ దుఁర్దిన నిమిత్త, మైన యింద్రధనువు వోలెఁ♦గానఁబడియె

మ॥ చతురంభోధులలోఁ బడక్ విసరు నా♦చాంపేయ వల్లీ తతుల్
చితుకంబొఱుచు రాలుచుండుటలు వీ ♦ క్షింపక్ దిగం బొచ్చుచుక్
సిత జీమూత వితానముల్ జలములక్ ♦ సేవించు వారాశి నా
తతరీతిం బ్రసరించు భానుకర సం ♦ తానంబునా భాసిలెక్.

తే॥ వ్రాఁకులం ద్రిప్పివైవఁ బు♦రంబునందు, లాయములు రథశాల లా♦లాన శాల
లాటవట్టులు పానశా ♦ లాదికములు, నేలమట్టంబులై పేరు ♦ మాలికూలె

తే॥ వ్రాఁకులును కొండలును తా♦రుమాఱుఁగాగ, వైచుటంజేసి బంగారు♦ప్రహరులెల్ల
జిలిపడ మేడలగ్గిచేఁ♦జిటిలి పెటిలి, యతల కుతలమై పుర మెల్ల♦నడలు గుడిచె.

చ॥ అవనిజకై వగం బొగుల ♦ నట్లుడికించితి విష్ణు నాకు శా
త్రవులగు వారు నవ్వఁ బ్రబ ♦ దావన నాశము సేయుచుండ గా
రవమునఁ గాంచుచుంటివని ♦ క్రోఁగి చిరాకు గడించునంచు దా
నవపతి కల్కి డాఁగొన న ♦ నక్ హరిణాంకుఁడు డాఁగెఁ బైదెసక్.

చ॥ కనకము రత్నరాజి రవి♦కాంతములుక్ శశికాంతనుల్ మణుల్
మునుకొని వెల్గు వ్రాఁకులుగఁ ♦ బొల్చిన యీవనవృక్ష సంతతుల్
హానుమఁడు పెల్లగించి కకు ♦ బంతర దేశములం బడంగ వై
చిన కతనక్ జగంబు విల ♦ సిల్లెను పట్ట పగంటి చాడ్పునక్.

చ॥ మెకములు భీతిమ్మో జెదరి ♦ మిక్కిలి భ్రాంతి వహించి యార్చుచుక్
గకవికచెంది వ్రాలె నెఱి ♦ కల్ గల పక్షులు కొన్ని పాఱెఁ గొ
న్ని కడలిఁ జెట్లతో నడఁగె ♦ నిచ్చలు పాఱిన వెల్లఁ గొంత మే
రకుఁ జని తత్తఱిల్లి ధర ♦ వ్రాలెను పక్షములక్ విదుర్చుచుక్.

ఉ॥ పువ్వులతోడ భాసిలిన ♦ భూజములక్ హానుమంతుఁ డుగ్రుఁడై
తివ్వున వీవ నత్తరుల ♦ వ్రేలెడు గూఁడులతో విహంగముల్
త్రెవ్వక కొన్ని చేరినవి ♦ దివ్యపదంబు నతం డనుగ్రహం
బువ్వున నూనెనేని మఱి ♦ యుక్ దగనెట్టి ఫలంబు గూర్చునో!

తే॥ రాక్షసులు కాచుచున్న యా♦రామమందు, శ్రమల నొంది తపించు భూ♦జాతయున్న
వృక్ష మొండు మాత్రము నిల్చె♦విలయవేళ, విష్ణుఁడు పరుండు వట వృక్ష♦విధముదోఁప.

ఉ॥ మిక్కిలి కాంతిగల్గు నొక ♦ మేటి శిరోమణి భూమిజాత కా
నిక్కడ నానవాలుగఁ బ్రి ♦ యేశున కొందఁగ నిచ్చి పంచె నిం
కొక్కటియేని భూషణము ♦ నొందద యంచుఁ దలంచి సాగరుం
డక్కటికంబుతోఁ బనిచె ♦ నన్నవిధంబునఁ దోఁచె భానుఁడున్

చ॥ ననిచిన యవ్వానం బటులు ♦ నాశముచేసి మరుత్సుతుండు పొ
ల్పున విలసిల్లె నొక్కఁడయిఁ ♦ పోఁడిగ లోకములెల్ల గొల్చి ని
ల్చిన జగదీశు పోలికను ♦ క్షీర మహోదధి మధ్యనొప్పు మం
థన నగముం బలెం బ్రళయ♦దాహ రుషానల నేత్రు కైవడిఁ. ౬౯

ళా॥ ఈలీలఁ వనమెల్లఁ గూల్చి హానుమం ♦ డేపారు నవ్వేళ నై
త్యాలోలాక్షులు లేచి హా యనుచు న ♦ త్యంతంబుగా నుల్లములో
ప్రీలఁ మేరువులోలె నిల్చు నతనిఁ ♦ వీక్షించి వీఁడెవ్వఁడే?
బేలా! కాంచితి వేమె? యన్నఁ గని పృ ♦ థ్వీజాత దానిట్లనుఁ.

చ॥ కొడిమెలు సేయు రక్కసులు ♦ కూడని మాయలు చేయుచుండ నా
చెడుగరులే యెఱుంగ మఱి ♦ చెప్ప సమర్థులు గాక యన్యులుఁ
నుడువ సమర్థులే? మునుపు ♦ నూల్కొని దైత్యుఁడు జింకయై కనం
బడ వలదంచు లక్ష్మణుఁడు ♦ పల్కిన సత్యమ యంచుఁ గోరితిఁ. ౬౩

చ॥ అని జనకాత్మజాత పలు ♦ కాడఁగ నొమ్ములు మోఁదికొంచు న
వ్వనితలు నేలయుం జదలు ♦ వారిధులుఁ వడఁకొందఁ బొఱిఁగా
హానుమయుఁ జెంత స్వర్ణమయ ♦ మై పొలుపారెడు హోమ మండపం
బును గని దీనిఁ గూల్తునని ♦ పూనికఁ జేతులు సాఁచి పట్టుచుఁ. ౬౪

సీ॥ కనులఁ జూడను గాదు ♦ కాలువెట్టనుగాదు, స్తంభముల్ లెక్కింపఁ♦దరముగాదు
నిసులంచు జీఁకటుల్ ♦ నెఱయవు ధరణియుఁ, గడఁగి మోయుటయన్నఁ♦గానిపనియె
యాకాశమంటు హే♦మాద్రియు సిగ్గిలి, మదినొచ్చి పుండగు♦మాడ్కిఁ బెరిఁగి
క్రమముగా వర్ధిల్లి♦కళల సంపాదించి, దుగ్ధంబుఁబోలు కాం♦తులను కురియు
తే॥ శీతకరుఁ దాఁకు కందను ♦ చీఁకటులను, వారి తినునట్లు వింశతి♦ బాహునాజ్ఞ
బ్రహ్మదేవుండె స్వయముగా ♦ బంగరు గొని, మానుగాఁ గట్టినట్టిదా♦మండపంబు.

సీ॥ స్తంభంబులెల్ల ర♦త్నమయంబులగుఁ జుట్టు, ప్రక్కలు మొత్తమ్ము♦స్వర్ణ తార
మయములు వెనుక సం ♦ ప్రథిత మహోపల, మయములు రవికిని♦మండనములు
దశకంధరుఁడు మున్ను♦తారాద్రి నెత్తుట, విన్న మారుతి యది♦వెలితి పఱుప
మేరువునే తోఁడి♦మీఁదికెత్తినయట్లు, దీర్ఘ బాహులతోడఁ♦దివిరి యెత్తి
తే॥ లంకపై వైచె మేడలు♦క్రుంకె నిప్పు, మిడుఁగులు లేచి కొన్నింటి♦నడరి కాల్చెఁ
బూఁడి క్రమ్గిరి కొందఱు♦పొలసుదిండ్లు, చెడుగరులకు వచ్చెడునవి♦చెడుగులెకద!

సీ॥ అయ్యశోక వనంబు♦నరసి కాపాడెడు, షడ్మతుద్వైవతములు♦సాశ్రుపూర్ణ
ముఖపద్మములవస్త్ర♦ములతోఁ దుడిచికొంచు,దుఃఖాగ్ని ♦మనసులఁ♦ద్రొక్కి కాల్ప
వీలి నెత్తురుకాఱు♦పెను దేహములతోడఁ, దడఁబడి పెనఁగు పా♦దములతోడఁ
బురమెల్ల గగ్గోలు♦పొరయ రోదించుచుఁ, బరుగున రావణా♦సురుని దటిసి

తే॥ చరణములఁ బడి దానవ♦సార్వభౌమ! వనము నేఁడు కావఁగలేని♦వారమైతి
మొక్కఁబెనుకోఁతియారామ♦మూడ్చివిఱువ,నగ్గిఁబడువస్త్రముంబోలె♦నవిసెఁద్రుటిని.

కవిరాజ. పలుకఁగఁ దేలికయూ పని గాదిది ♦ పాద కరంబులతోఁ గసవ్రక్
నలుసులు దూసియుఁలే కఱునట్టు లొ ♦ నర్చి మహా క్రతు మండపమ్మ్రక్
బెలుచ నగల్చి వెసక్ విసరెం బుర ♦ వీథుల మేడలు కొన్నియ పో
నిలువ సమస్తము నాళమొనర్చె వ ♦ నేచర మక్కట! యిక్కరణిక్.

చ॥ అనవిని రావణుండు పరి ♦ హాసముతో నొకకోఁతి చొచ్చి యా
కనక తరూత్కరంబుఁ గడఁ ♦ కక్ విదళించి మఱాగ్నిశాల భూ
మిని పడఁద్రోచి గొప్ప కడి ♦ మి న్నగరంబును కాడుసేసెనే?
దనుజుల పేర్మిమెచ్చుఁదగుఁ! దప్పి వెడంగులు నిట్టు లందురే? ౬౯

చ॥ అనవుడు వారలిట్లనిరి ♦ యయ్యారొ! యాప్లవగంబు మేను మో
చిన ధరణి న్నుతింపఁదగు ♦ శిష్ట గణార్చితులౌ త్రిమూర్తులం
దున నొకఁ డీతఁడన్న నది ♦ తోఁచును న్యూనతగాఁగ నక్కపీం
ద్రుని కడిమిక్ గణింప నెవ ♦ రుం బనియేమిఁకఁ గాంచ నేర్పడుక్.

ఉ॥ ధారణి చీలి యానెఱియ ♦ దందడిఁ గంధి జలంబు నిండ ది
గ్వారణముల్ సురాసురులు ♦ కక్కిరిబిక్కిరిగాఁగ దైత్యనా
రీ రమణీయ గర్భములు ♦ వ్రీలఁగ రోదసి బూరటిల్ల న
మ్మారుతి హుంకరించె దశ ♦ మస్తకుతో నటు వారు పల్కిరో.

౬ కింకరవధ వటలము. (౬౧)

చ॥ కులగిరి గహ్వారంబున న ♦ ఘోర మహాశని పాత ఘోషమ్రక్
జలనిధి ఘోషణంబు శివ ♦ చాప విదారణ భీషణారవం
బిల సరిపోలు నారుతి స ♦ మిద్ధ మణీమయ శీర్షక స్ఫుటా
కలిత దశాస్య మస్త దశ ♦ కం బదరక్ వడిఁ జొచ్చె వీనులక్. ౭౮

మ॥ చిఱునవ్వించుక యోర్వలేమి యలమం ♦ జింతించి యాకోఁతి యం
బరవీథిక్ మఱి యెట్టులుం జనని తే ♦ వక్ జుట్టుముట్టాడి దు
ర్భరమా పోరొనరించి యేని త్వరగా ♦ బంధించి తోతెండు పొం
డురవౌ సేనలతోడ నంచు సుభట ♦ వ్యూహంబులం బంపఁగక్. ౭౦౩

తే॥ శూల కుంత తోమర భిండి♦పాల ముసల, పరశు పట్టిసాదులఁ దాల్చి♦కఱకుసోఁకు
మూఁక లయకాలమున వార్ధి♦పొంగి లేచు, కరణి నడరి బయలుదేఱఁ♦గపిని పట్ట

సీ॥ ఆలంబుపేరు వి ♦న్నంత మద్యముకంఱె, నతిశయోత్సాహంబు♦నందువారు
అడవికంఱెను పరపై న వారలు పెను, ఘోషచే జడధికి♦గొప్పవారు

గిరికంటె నున్నత♦వర దృఢదేహాలు, యశమున నాకస♦మందువారు
దేవదానవకీర్తి ♦ దీధితులను తమ, హుంకృతిచేతనే ♦ యూడ్చువారు
తే॥ స్వల్పనైరంబు నిర్లక్ష్య ♦ సరణి విడుట, యాపదలకు మూలంబని ♦ యరసి దాని
కోతివలనఁ దీర్చుకొనఁగఁ♦గుందిసిగ్గు, పడినహృదయంబు గలవారు♦ బాహుబలులు.
సీ॥ కత్తులు గలవారు ♦ కవచముల్ గలవారు, వీరచిహ్నంబుల ♦ వెలయువారు
వసుధ నడఁగ ద్రొక్కు ♦ పదములు గలవారు, కడలనంటెడు కేలు♦గలుగువారు
గగనమంటెడు మస్త ♦ కంబులు గలవారు, కాళ్లతో నులలను ♦ గడపువారు
పిడుగులకంటెను ♦ పెడబొబ్బ గలవారు, వారి కరుల మ్రింగు ♦ నోరివారు
తే॥ క్రొన్నెలంబోలు కోఱలఁ ♦ గొఱలువారు, గుణకిణాంకిత భుజులు మా♦ర్గణ నివిద్ధ
పాద పాణి వక్షఃస్థల ♦ భాగులైన, వారు దివ్యభూషణముల ♦ నఱలువారు.
ఉ॥ కేల గదాది సాధన వి ♦ కీర్ణ మయూఖము లెండగాయఁగా
లీలఁ బోవలేమి నద ♦ లించుచు బొండని త్రోవ ముందు వా
రేలొకో సాగరంచు బయ ♦ లీదుచు నూకుచుఁ ద్రుళ్లి నేలకున్
వ్రాలుచు నట్లు వ్రాలుటకు ♦ వైనము లేక శ్రమంబు నొందుచున్.
ఉ॥ సాధనముల్ తటిత్తులుగఁ ♦ జాపము లింద్ర శరాసనాలుగాఁ
గ్రోధముతోడి యూరుపులె ♦ ఘోరమరుత్తుగ మేనులెల్ల ధా
రాధర పంక్తిగా నడరి ♦ రక్కసి మూఁక యుగాంతకాల పా
థోధరపాళి తారసిలు ♦ తోయమునం జనుదెంచె నత్తఱిన్ 2౦౮
చ॥ సురుచిర భూజయుక్తమయి ♦ శోభిలు నివ్వని నెల్లఁగూల్చి భా
స్వర మఖ మండపంబు నొగిఁ ♦ బగ్గము పాడుగఁ జేసినట్టి దొం
టరియగు కోతియట్లె! వికట ♦ టంబుగ నున్నది నిర్జరారి వి
స్ఫురచురు శౌర్యముల్ మన య ♦ శోవిభవంబులు గాల్పనే యిఁకన్?
మ॥ అని అంపిల్లుచు నాయుధ ధ్వనులు శిం ♦ జారావముల్ సింహ గ
ర్జనముల్ దంతుల ఘీంకృతుల్ తురగహే ♦ షల్ గూడి పెన్ మ్రోఁతయై
తనరన్ దర్జన భర్జనంబులఁ గపిం ♦ దట్టుండు కొట్టుండు చం
పినఁ జంపుండని యార్చి రయ్యమర వి ♦ ద్వేషుల్ వడిం బోవుచున్
సీ॥ వీథులలోఁ జన♦వెరవింతగానక, యెగసి మింటనె పోవ♦నెగడువారు
బొమలు విండులు నొక్క♦పోలికగా వంచి, పొగయు నిట్టూర్పులు♦పుచ్చువారు
ఒకరి నొండొకరు త్రో♦చికొని ముందేగుట, గని వీరుఁడే! యసి♦కనలువారు
లంకలోఁ దమకుఁ బో♦లఁగఁ జాలినంత తా, వమరదే యని పెద్ద♦యఱచువారు
తే॥ తూణములనుండియమ్ములు♦దూయువారు,నొఱలనుండికత్తులనూడఁ♦బెఱుకువారు
నెఱసి చోటింతలేక క్రీ♦క్కిఱియువారు, కుటిలదంతముల్ పటపట♦గొఱుకువారు.

సీ॥ అల్పతపస్వులౌ ♦ నవులు ♦ పోరఁగలేక, పాఱుచో నవ్విన ♦ వారువీరు
ధనదుని కీర్తి పాఁ ♦ తఱవేయ నలకను, పాడొనరించిన ♦ వారు వీరు
దురము సేయుట లేక ♦ దురద పుట్టిన కేలఁ, బోరుగోరి తిరుగు♦వారు వీరు
పూర్వయుద్ధంబుల♦ముక్కాఁకలం దీఱి, వీరమద్దెలఁ గొన్న ♦వారువీరు
తే॥ కొండలం బలెఁ జలియింప♦కుందువారు, సమరదోహలులు కృతాస్త్రి♦లమరవరులఁ
బెక్కుసారులు గెల్చిన♦వీరవరులు, పుడమి నడుము విఱుగునట్లు♦నడచినారు.

ఉ॥ కొండలఁ ద్రోయుఁ డన్న వడిఁ♦గుంభిని గూలఁగ ఁద్రొక్కుఁడన్న మా
ర్తాండుని నేల కీడ్వుఁడన♦నబ్ధులఁ వెసఁ బిండుఁడన్న నొ
క్కండొకఁడే సమర్థుఁడయి♦క్రాలు మరుత్సమ వేగవంతు లు
ద్దండబలుల్ రణక్రమ వి ♦ దగ్ధులు సాహస శౌర్యధుర్యులున్ ౭౧౩

ఉ॥ పాదరజమ్ము స్వర్గపుర ♦ వాసుల కన్నులుగప్ప శౌర్యమే
మోదము తోడ రూపమును ♦ పొందిన చందము దోఁప మత్త నా
గాదన సంఘముం బలెను ♦ వ్యాఘ్ర కదంబమువోలె నీల మే
ఘోదయ మట్లు దైత్యులు మ ♦ హోద్ధతి నేగిరి బాణవేగులై. ౭౧౪

చ॥ మిడుఁగులు కన్నులం దొరల ♦ మిక్కిలి యూర్పుల ధూమమొప్పఁగాఁ
దొడిబడు నాయుధంబుల ద్యు ♦ తుల్ మిఱుమిట్లు గడింప రక్కసుల్
పిడుగులఁ బోలె నార్చుచును ♦ వీఁకున నుబ్బుచు గంతులేయుచున్
సుడిసిరి చూచి పాడగు న ♦ శోక వనంబు మనంబు కాడ్పడన్. ౭౧౫

ఉ॥ భానుఁడు పూర్వచర్య మదిఁ ♦ బాఱఁగ భీతిలి మింటఁదాఱఁగా
మానుగ రేఁగి వర్ధిలిన ♦ మారుతి కాహళ తూర్య శంఖ భే
రీ నినదంబు మ్రోఁగ విని ♦ రేఁగి సశాచరు లాజి సేయఁగాఁ
బూనిక వచ్చుచుండుటలు ♦ పోలునటంచుఁ దలంచి మోదిలెన్.

చ॥ వనమును గూల్చుటే తగిన ♦ పద్ధతియంచుఁ దలంచె మున్ని యా
పని యనుకూల మార్గమును ♦ పట్టుటచేఁ బెనుపోరు గల్గె నీ
దనుజుల తోడ నియ్యదియె ♦ కాఁ దలపోసిన వైనమాట నె
మ్మనమున మోదమంది హను ♦ మంతుఁడు వారలఁ గాంచెఁ దేఱుచున్.

చ॥ పగటనె రాత్రి తోఁచు చెలు ♦ వంబగు నల్లని సోకుమూఁక యా
పగతుఁడు వీఁడె వీఁడె వెసఁ ♦ బట్టుఁడు కొట్టుఁడు కట్టుఁడంచుఁ దెం
పుగ నటుచొచ్చి వాఁడిమియుఁ ♦ బోఁడిమి వెల్వడ నార్చిరెల్ల భూ
గగన ధరాధరంబులును ♦ కంధియు లంకయు బిట్టు కంపిలన్. ౭౧౮

సీ॥ జలనిధి బెడిదంపు ♦ టులివు కీడ్పడ శంఖ, భేరీరవములు గా ♦ వించువారు
గుహలఁబోలిన నోళ్లు♦రహిఁ దెఱచినవారు, పొగ రేఁగు చూపుల♦నెగడువారు

భుజగేంద్రు మెడయును♦భుజము లొక్కటిగాఁగ, నడఁగంగఁ బుడమిపై ♦నడచువారు
బహువిధాయుధ మహా♦ప్రభలు వంశాటవి, నలమినగతి వెల్గ♦నడచువారుఁ
తే॥గసిమసంగి యూలము సేయఁ♦గడఁగినంతఁ, బావనియు నొక పెనుపాద♦పంబు మిత్రు
పగిదిఁగని కేలఁదాలిచి♦వాలి కడలి, నడిమి మందరమన వాఁ♦డుమ నిల్చె.

ఉ॥ కొండల ప్రీల్చునట్టి పిడు♦గుల్ నహితంబు వడంకు పోటు దో
ర్దండ బలంబునం దరు వ ♦ రంబున రక్కసి పిండుఁ దాఁపఁగాఁ
గొండల వాఁగులం బలెనె ♦ కొండలఁబోలు భుజాలు ప్రచ్చి యం
దుండి మహాస్ర ధార లిల ♦ నోడిగిలం బడి చచ్చి రుక్కుఱ్. 2-90

తే॥కొందఱతనిపైఁగైదువుల్ ♦గూర విసరి,పొట్టలవియఁబండ్లనుపోవ♦ మొగము లగలఁ
ద్రొక్కఁబడి రక్తమాంసముల్ ♦దుక్కిగాఁగఁ, జడిసి రూపఱఁ జచ్చి రా♦స్థలమునంద

చ॥ ఒరపిడిచేత రాఁజిన మ♦హోజ్జ్వల వహ్ని యెసంగి వెండ్రుకల్
చుఱచుఱఁ జూఁడఁ గంతములు ♦ స్రుక్కఁగ గన్నులువోవ మూఁపులుఱ్
విరవిరవోవ వీఁపులఁను ♦ ప్రీలఁగ నిట్టటు వోవలేక దు
ర్భరమగు తాపముం బొరసి ♦ పాసిరి కొందఱు జీవితంబులఱ్. 2-91

క॥ అక్కుఱఁ దన్నఁగ నెత్తురు, స్రక్కుచు వొమ్ములును పగుల♦ బాహులు విఱుగన్
స్రుక్కుచు విలవిల వోవుచు, ముక్కుచుఁ గొందఱు నలంగి ♦ ముగిసిరి భీఁకుల్.

ఉ॥ పొందుగఁ జెంతఁ గానఁబడు ♦ భూధ్రము మీఁదికి వైవ నందుచేఁ
గొందఱు నాకలోకమునఁ♦గొందఱు గుహ్యక పట్టనంబునఱ్
గొందఱు వ్యోమమందు మఱి ♦ కొందఱు సందరమందుచేరి యే
చందమునఱ్ నివర్తిలఁగఁ♦జాలక యిల్లిరి పోవు ప్రోవలఱ్. 2-92

తే॥ కాళ్లుచేతులు విఱిచి య♦క్కడనెవైవ♦ త్రొక్కలూఁగిన కొండల♦రీతిఁబడిరి
తివిరి వాలంబునం జుట్టి♦ త్రిప్పివిడువ, గిరగిరం దిర్గిఁ రుర్వీ బొం♦గరములట్లు.

ఉ॥ కొందఱ ఖడ్గముల్ విఱిగెఁ ♦ గొందఱ చాపగదాదు లుక్కుఱెఱ్
గొందఱ బాహువుల్ తెగియెఁ♦గొందఱ మోములు నల్లి రూపఱెఱ్
గొందఱ పండ్లురాలె మఱి ♦ కొందఱ కాళులువోయె మధ్యముల్
కొందఱ కుక్షి నెమ్మొకలు ♦ కొందఱకుం బొడియయ్యె నయ్యెడఱ్.

ఉ॥ కొందఱ చర్మముల్ చినిఁగెఁ ♦ గొందఱ వర్మము శీర్ణమయ్యె వే
కొందఱ మేలు చీలె మఱి ♦ కొందఱ దేహము లయ్యె నజ్జుగాఁ
గొందఱ మస్తముల్ చిదిసెఁ♦గొందఱ కాయము లయ్యె బజ్జిగాఁ
గొందఱ గాత్రముల్ మునిఁగెఁ ♦ గ్రొత్తగ నొత్తిలి పాఱు నెత్తుటఱ్.

సీ॥ కాలఁ గొందఱ రాఁచి♦ కేలఁ గొందఱఁ దాఁచి, వాలుతోఁ గొందఱ♦వైచి వైచి
చూపులఁ గొందఱఁ♦దాఁపులఁ గొందఱ, రాపులఁ గొందఱ♦వ్రాల్చి వ్రాల్చి

లాగి కొందఱఁబట్టి♦మేఁగి కొందఱఁ జుట్టి, సాఁగి కొందఱఁ గిట్టి♦చదిపి చదిపి
తరువులఁ గొందఱఁ♦ఖరువులఁ గొందఱ, బరువుల గొందఱ♦నుఱిచి నుఱిచి

తే॥ వాని యాయుధముల తోడ♦వ్రచ్చివ్రచ్చి, వేర్చి యొకనిపై నొక్కనిఁ♦వ్రేసివ్రేసి
కఱచి విఱిచి నులిమి ఱక్కి♦చఱచి చెఱచి, తిరిగి పఱచి రాకాసులఁ♦దివిరి చంపె.

ఉ॥ తాఁకినవారిఁ దాఁకుచును♦దాసిన సోఁకుల మూఁక దాయుచున్
నూఁకిన వారి నూఁకుచును ♦ నూర్చిన వారలఁబట్టి నూర్చుచున్
దూఁకిన మీఁద దూఁకుచును♦తూల్చిన దైత్యులఁ గొట్టి తూల్చుచున్.
గాఁక నెదుర్చు వారలను ♦ గాఁక నెదుర్చుచుఁ గూలఁద్రోయుచున్.

చ॥ మఱిఁగినఁ జంపు దాఁకినను ♦ మానకచంపుఁ దలంపఁ జంపుఁ గ
న్నుఱిమినఁ జంపుఁ బైకెగుర ♦ నుప్పరమందును చంపుఁ బాఱినన్
దొఱఁగినఁ జంపుఁ దూఁకొనిన ♦ తోడన చంపు వియత్పథంబునన్
దఱిమినఁ జంపుఁ దారొక్కి యు ♦ దగ్ర మహాగ్రహ భీషణాకృతిన్.

చ॥ మెదడును క్రొవ్వు మాంసము స ♦ మిద్ధర రక్తముతోడఁ బంకమై
నదులుగఁ బాఱి యెల్లెడఁ గ ♦ నంబడ లంక యె వాయుసూను బె
ట్టిదమగు పోటుచే వెత ఘ ♦ టింపఁగ రక్తము బొళ్కు బొళ్కు మం
చదవద గ్రక్కుచున్నదన ♦ నయ్యె రణస్థితియే యఘోరమై. ౭౩౧

చ॥ కరములఁబట్టి వాలమునఁ ♦ గట్టి పదంబులఁ దన్ని నివ్వడిన్
దరువుల పైకి వ్రేయఁ బడి ♦ దైత్యులు గానుగ లోని యించు వై
ఖరిని నలంగి పాలవలెఁ♦గాఱిన రక్తము పాఱి సంద్రమున్
గరగను నించి చుట్టు నధి ♦ కంబుగఁ బొంగె సురాళి మోదిలన్.

చ॥ అసురుల దేహముల్ విసర ♦ నంబరవీథిని పోయి కొక్కెముల్
కొసరి చలించు మేడలును ♦ గోపురముల్ వర మండపంబులున్
వసుమతిఁ గూలఁజేసినవి ♦ వారణరాజములన్ నలంచె ర
క్కసులను మోఁదె గుఱ్ఱముల ♦ గాత్రములన్ ధరఁజేర్చె నజ్జగన్.

ఉ॥ కొందఱు వారియిండ్లఁ బడఁ ♦ గూల్చెను వారల మేను దూదిగాఁ
గొందఱు వైచె వారి యెల ♦ కూనల వారి నరాజి త్రుంపగాఁ
గొందఱనిచ్చె భార్యలకుఁ ♦ గ్రొత్తగఁ బెండిలియైన వారికిన్
గొందఱనిచ్చె దారకులు ♦ గోరిన వారికి వారి తండ్రులన్ ౭౩౮

చ॥ అరుగులమీఁద నిండ్లపయి ♦ నంగడి వీథులయందు దొడ్లలో
దొరువులయందు వాడల చ ♦ తుష్కములన్ నడుత్రోవలందు నం
బరమున నూతులన్ దిగుడు ♦ బావులఁ బెద్ద జలాశయంబులన్
శరనిధియందు నిండె శవ ♦ నంచయ మా హనుమండు వైవఁగన్.

ఉ॥ వాలి మరుత్సుతుం డొకఁడె ♦ వారక దైత్యులఁ గూల్చుచుండఁగాఁ
గాలుఁడు వాని కింకరులు ♦ కాళులు నొవ్వఁగ మోచు ప్రాణముల్
నేలను వాయు మేఘ రజ ♦ నీకర భాస్కర మండలంబులం
దోలిని నిండె వ్యోమచరు ♦ లోరకు నోర కొచుంగుచుండఁగన్. 23౬

తే॥ బవర మిట్లుసాఁగఁగ మతి♦భ్రష్టులైన, వారివైఖరిఁ గోపించి♦వారిదముల
భాతిఁబర్విన రాక్షస♦వరుల నడుమ, మారుతసుతుండు మార్తండు♦మాడ్కినుండెఁ

తే॥ వ్యాపనముఘూర్ణనంబురా-వంబునల్లఁ,దనముతోమీలఁబోలుకుం-తములు మెఱయు
కతనఁ గర్బురుల్ సంద్రంబు♦కరణినుండ, నడుమ మందరమట్లు వా♦నరుఁడు తిరిగె.

తే॥ దండఁజేరి చచ్చిన సోఁకు♦పిండు నడుమ, నమృతముంగొనివచ్చుచో♦నహులువెంట
నంట నడుమనుండిన విహ♦గాధినాథుఁ, బోలియుండె నభస్వ త్సు♦పుత్రుఁ డచట.

క॥ దనుజ సముదయము లిభముల, యనువున వర్తిల్లి నడువ♦నాతఁడు తద్వా
రణ మస్తక మస్తిష్కం, బును గొను కేసరి కిశోర♦ముఖ్యత నొప్పెన్. 270

సీ॥ వైచుటచేతను ♦ వీచుటచేతను, కొట్టుటచేతను ♦ కోఁతచేతఁ
గ్రుచ్చుటచేతను ♦ వ్రచ్చుటచేతను, పొడుచుట కతమున ♦ విడుచుకతన
నఱుముట వలనను ♦ తఱుముట వలనను, తొలుచుటవలన మే ♦ లొలుచువలనఁ
జీల్చుటం జేసియు ♦ వ్రాల్చుటంజేసియుఁ, బట్టుకతమ్మున ♦ నెట్టుకతనఁ

తే॥ గలిగినట్టి హానుమ మేని♦గాయములకుఁ, గొలతయిడరాదు లెక్కింప♦నలవికాదు
రాక్షనులుసేయు భీకరా♦రవముకంటెఁ,బొగడు వేల్పుల రవములె♦మిగులనెగడె.

తే॥ ఆయుధంబులు పెక్కుకో♦ట్లైనవాని, వలనఁ గల్గిన పెనుగాయ♦ములును వేలు
వులునుతత్కాంతలునుచల్లు♦పుష్పములును,భేదమెనయనియనువున♦వెలయుచుండె.

క॥ తిరుగుటచే నెగయుటచే, నఱకుటచే దూఁకుకతవ ♦ నసురులు పొలివో
యిరిగాని హానుమ శ్రమలం, బెరసియుఁ జెమరుపఁడు నూర్పు♦విడువఁడుపెలుచన్.

ఉ॥ రాక్షసరాజు పంపఁగ గ♦రాదుల పోలికఁ బోరికేగు వా
రీక్షణ సేయుచుండ నశి ♦ యించుట గానము నిన్నదాఁక నా
దక్షులు చచ్చి స్వర్గము ము ♦ దంబునఁ జెందిరి కాని యోడ రా
నీక్షితి వారిఁబోలు మగ ♦ లెవ్వరు కల్గరు కల్గరారయన్ 278

మ॥ అనికిన్ వచ్చినవార లీల్గుట వనా ♦ ధ్యక్షుల్ పరీక్షించి ముం
దునకుం జంకెనకాళ్లు వెనక్కు దడం ♦ ద్రోవంగ నీడ్వంగఁ గ్ర
న్నన రక్షఃకుణపాళిఁ ద్రొక్కికొనుచున్ ♦ జన్దెలిచి దైత్యేశ్వరుం
గని భీతిం బలుకాడకే వణఁకునన్ ♦ గైసన్నతోఁ దెల్పఁగన్. 279

శా॥ వారల్ పొందిన భీతియే తనకుఁదె ♦ ల్పన్ సర్వవృత్తాంతమున్
ఘోరప్రేక్షణుఁడై కనుంగవల న ♦ గ్నుల్ గ్రక్కఁ దైత్యేంద్రుఁ డా

పోరం గింకరవర్గముల్ మడిసెనా ? ♦ పోరాటముల్ మానెనా ?
పాఱంజొచ్చెన ? యేమి యయ్యె ? ననుచుం♦బ్రశ్నింప నవ్వారలున్. 2రక

తే॥ వారు బెగ్గిలి పాఱిన♦వారుగారు, ప్లవగ మని యలక్ష్యంబున ♦ వదలలేదు
తెలిసి కల్ల సాక్ష్యంబిచ్చు♦ములుచకొలము, మాఁడ్కిఁ గోఁతిచే వారలు♦మాఁడిరనుము.

మ॥ తనయాజ్ఞ దరిఁజేరి సేవ లను వొం ♦ దం జేయు దిక్పాలురం
గని లజ్జించుచు రావణుండు వన ర ♦ క్షాదక్షులం గాంచి కూ
రిన చందం బిది యంచెఱుంగక విచా ♦ రింపంగఁ బ్రాలాల్మి నో
రను వెల్వడ్డదియెల్లఁ బేలెదరె దు♦ర్భాంతాత్మలై ముంగలన్. 2రఴ

తే॥ అనుడు వా రడలున నేమి♦యనఁగలేక, వడఁకుచు న్నిల్వ కోఁతి యీ♦పగిదిచేతఁ
మీరు విన్నదా ? కన్నదా ? నీరునమల, కంతయును దెల్పఁగోరెద♦ననఁగ వారు.

ఉ॥ ప్రక్క కొదింగి నిల్చి భయ ♦ భావమునం దనువుల్ కుదించి నే
డక్కట ! నేమిసెప్ప దను ♦ జాధిప ! కోఁతియొకండె కింకరుల్
క్రిక్కనకుండఁ జావ నొక ♦ వృక్షముకై కొని త్రిప్పి త్రిప్పి య
మ్మక్క ! సమస్తముం జదిపి♦యచ్చట నున్నది పాఱ దెయ్యెడన్. 2౫౦

—: జంబుమాలి వధ పటలము :—

మ॥ వనపాలోక్త విధానము న్వినిన దే ♦ వద్వేషి కోపించి ప్ర
న్నన బిట్టూర్చుచు జంబుమాలిఁ గని ైసై ♦ న్యశ్రేణితో నేగి కో
తిని గర్వం బడఁగించి పట్టుకొని వే ♦ తెమ్మొట్లు నాప్రాలకున్
ఘనమోదంబును నాకుఁ గూర్పు మిది నీ ♦ కార్యంబనన్ దైత్యుఁడున్

ఆ॥ మొక్కి లెక్క లేని♦మూఁకలో నన్ను నీ, పనికిఁ దేర్చిపంపు♦భాగ్య మొదవె
ధన్యుఁడైతి ననుచు♦దైత్య కోపంబెరూ, పొందెననఁగ నేగె♦యుద్ధమునకు

మ॥ తనసైన్యంబులతోడఁ బంక్తిముఖుఁ డొం ♦ దం బంపు సైన్యంబుతో
జనకుండంపిన సేనతోడను సుహృ ♦ త్సైన్యంబుతో నేగి నే
డని సేయంగల భాగ్యమబ్బె ననుఁ న ♦ త్యానందవృత్తిం బ్రహ
స్తుని పుత్త్రుండగు జంబుమాలి నడచెన్♦దోపాటు లగ్గింపఁగన్ 2౫3

సీ॥ పిడుగుల మొగుళులఁ♦బెనచి ప్రాణముఁ ద్రోసి, నిలిపెనా నొప్పు న♦నేకపములు
ఉఱుములు మెఱుములు♦నొక్కటిగాఁ జేయఁ, బరఁగిన వననొప్పు♦నరదములును
గాలిని నాలుగు♦కాళ్లుగా నొనరించి, ధరనిల్పె నన నొప్పు♦హరి చయములు
వజ్రంబు వినుము హృ♦ద్వ్రపువులు గాఁగొని, క్రాలిన వననొప్పు♦కాల్బలములు

తే॥ గుహాలనుండి పులులు వచ్చు♦కోపుదోఁప, ఖడ్గ శర శరాసన తూణ♦ఘనగదాది
సాధనంబులు మెఱయంగ♦జంబుమాలి, సైన్యములు సాగె మేదినీ♦చక్రమదర.

తే॥ చిఱుకటారు లీఁటియలునుఁసిడము లంబు, దంబు నొరయంగనైన రం♦ధ్రములనుండి
కాఱు జలములు రజముతోఁ♦గలిసిప్రణము, లందుగాఱుర క్తంబునా♦నతిశయిల్లె.
తే॥ నేమిరవములు శంఖధ్వ♦నియుఁ దురంగ, హేషణములువివిధవాద్య♦ఘోషణములు
కింకిణుల విండ్లరుతులు ఘీం♦కృతులు మిగులఁ, గలిసివేల్పుల పలుకులఁ♦గలఁతపడి చె.
తే॥ కనకమయమైనలంకాన♦గరము ప్రిదిలి, యెగురు ధూళిపైఁబడఁ గొండ♦లెల్లస్వర్ణ
గిరిని పోలెను తక్కిన♦పురవరములు, నాక లోకంబు బోలి వి♦న్నాణమొందె
తే॥ రక్కసులసేనఁ బదివేల♦రథములుండె, వాని కినుమడిత్తై యుండె♦వారణములు
వానికిమ్మడిత్తై యొప్పె♦వారువములు, వానికిబ్బడి యయ్యె గా♦ల్బలము లెన్న.
ఉ॥ అందఱు నాటి తేఱిన మ♦హాహవ యోధులు మాయలందు పే
రందినవారు నేత్రముల♦ యందు మహోగ్రత చూపువారు చే
వం దనరారువారు తత♦ వక్షములం గవచంబు దాల్చినా
రెందును సాటిలేని విజ♦యేందిరఁ జేకొనినారు నిచ్చలున్. ౭౫
తే॥ వారణారోహణక్రియా♦ ప్రథితు లస్త్ర, శస్త్రవిద్యాప్రవీణులు♦ చతురమతులు
వ్యూహనిర్మాణచతురులు♦సాహసులును, నిర్మితివంశ్యులు తరణి స♦న్నిభులువారు
తే॥ రథగజాధికోహకులశి♦రంబులపయి, నెగిరిపోవు మనోవేగ♦మెనయువార
లాశ్వికులు వారిగుఱ్ఱమ్ము♦లట్టివయగు, వివిధగతులనెఱింగిన♦జవనహరులు. ౭౬
చ॥ అరయఁగ జంబుమాలి చతు♦రంగబలంబులు చుట్టిరాఁగ ని
ర్జరులు భయంపడం గనులు♦ చండ్ర మిడుంగురు లట్లు వెల్గఁ బె
న్నరదము మీఁదఁ గొండపలె♦ నాతఁడు గ్రాలఁగఁ గంకటంబు పే
రురమునఁ గారుచిచ్చువలె♦ నుజ్జ్వలమై వెలయఁ వెసం జనెన్. ౭౭
చ॥ రణమొనరింప రక్కసులు♦ రారొకొ? యేలొకో తామసంబు ప
ట్టణమున నున్న వీరుల క♦డంక నశించెనొ యింతకం చవా
రణగతి మారుతాత్మజుఁడు♦ క్రన్న నశోక వన ప్రధాన తో
రణ ముఖసీమ దానవుల♦ రాకఁ బ్రతీక్షణ సేయఁగాఁ జనెన్. ౭౮
చ॥ స్ఫటిక శిలా హిర్మ్యణయ వి♦భాసుర సౌధ విశేషకాంతి చేఁ
కటులఁ జెదర్పఁగాఁ జకచ♦ కల్ గల రత్న మయూఖ జాలకం
బటనట వన్నెచిన్నె లెస♦ లారఁగ మారుతి యందుఁ దోఁచెఁ జొ
క్కటమగు వేవెలుంగు నడు♦ కంధిని భాసిలఁ దోఁచు రీతిగన్. ౭౯
చ॥ పిడుగులతోడ మేఘములు♦ ప్రేలఁగ సంద్రము కొందలింప ము
ప్పుడరిన దంచు పర్వత గు♦ హాంతర సీమల సర్పముల్ వినం
బెడలఁగఁ గ్రక్క రక్కసు ల♦ హీనభయంబు భజింప వేల్పు పిం
డడలఁగ నాంజనేయుఁడు మ♦హారవముం బొనరించె నయ్యెడన్. ౮౦

తే॥ దిగ్గజములు విశ్రాంతిఁ బొందెను జముండు, దద్దయిల్లె బుక్కంబులు♦ధరణిరాలెఁ
బర్వతంబులు భూమియు♦బ్రద్దలయ్యె, నలఁగెఁ గడలియు హనుమ బా♦హప్పళింప.
తే॥ అంతదైత్యులు కదలి పె♦ల్లార్చి పీన్గు, పెంటలును రక్తవాహినుల్♦పెరిఁగివారి
నాఁకపెట్టుటవలన నా♦హనుమఁజేర, ననువుదోఁపక మిక్కిలి♦యడిచిపడిరి. ౭౬౭
తే॥ జంబుమాలి సైన్యము విభ♦జనముచేసి, రెండుప్రక్కలఁబంపి యా♦దండ తాను
రథికుఁడై దాయ హనుమ వా♦రలనుగాంచి, సంతసింపఁ బూరించె భు♦జంబులంత

చ॥ అమలిన దీప్త దీపశిఖ♦యందమునొంది వెలుంగు నూర్ధ్వ పుం
డ్రముగల ఫాలమే మొదటి ♦ రాణువగా నఖరాజి నిట్ట రో
మములు చెలంగు బాహువులె♦మధ్యమసేనగ వాలు వెన్కసై
న్యముగఁ బొసంగఁ బావనియ♦నాయితమయ్యె రణంబుసేయఁగన్.
ఉ॥ కాహళముల్ చెలంగ నెస ♦ కంబుగ వాద్య విరావమొప్ప మా
యాహవ దోహలుల్ బవ వి ♦ ధాయుధ వర్గము నాంజనేయుపై
నోహరి సాహసిక్ వయిచి ♦ రుద్ధతి నాతఁడు చూచి లోక వి
ద్రోహులు కుందఁ దూల్చె నొక ♦ దోరణగంబముతోడ నన్నిటిక్.
ఉ॥ దోరణగంబముక్ సమర ♦ దోహలుఁడై కొని తాను దిగ్గుటల్
పోరుట గానలేక వెఱఁ ♦ బొందుచు గుంపులు గూడుచుక్ విడం
బాఱుచుఁ దాఱుచుక్ మరలి ♦ పైకొనుచుక్ దిరుగాడు విద్విష
ద్వీరులఁ గాలనడ్మమున ♦ విందులుగాఁ జనునట్లు మోఁదుచుక్. ౭౭౧
తే♦॥ ఏయునవి క్రుమ్మినవి యగు♦నాయుధముల, నెడమచేత నలంచుచుఁ♦గుడికరమున
పోరు సాగింప నంజనీ♦పుత్రకుండు, దొరలె రథములు గజములు♦తురగములును
తే॥ మోఁదుదిన్న యేనుంగులు♦మీఁదిపెక్కై,ములనుదంతములనుతొండ♦ములనుచెవులఁ
గాళ్ల మద జలంబులను ఘీం♦కారములను, కినుక లెల్లను పోఁగొట్టు♦కొనియె నప్పుడు
తే॥ వీరు లెక్కివచ్చిన రథ♦వితతి నొగలుఁ, ప్రక్కలును శిఖరములు చ♦క్రములు కింకి
ణులునుధ్వజములు వారువ♦ములునునలఁగి, మహిని చెదరిపడియె హనూ♦మంతుచేత.
ఉ॥ కొన్నిటి కుత్తుకల్ దెగియెఁ ♦ గొన్నిటి పొట్టలు వ్రీలెఁ ప్రేవులుక్
గొన్నిటి కీఁగెఁ గొన్నిటి.య ♦ కుంఠితవేగము క్రుంగెఁ గాళ్లు వోఁ
గొన్నిటి ముచ్చలే విఱిఁగెఁ ♦ గొన్నిటి యెమ్ములు వ్రస్సె నుగ్గుగాఁ
గొన్ని నశించెఁ గొన్నివడెఁ ♦ గొన్ని యడంగెఁ దురంగబృందముల్
ఉ॥ కొందఱు విహ్వలించుచును ♦ కొందఱు కుందుచుఁ గొంద ఱేడ్చుచుం
గొందఱు దిగ్భ్రమంగొనుచుఁ ♦ గొందఱు పోరుచుఁ గొంద ఱార్చుచుం
గొందఱు పాఱుచుం బొరలి ♦ కుప్పలు గూలుచుఁ జచ్చుచుండఁగాఁ
గొందఱు దవ్వునుండి కని ♦ కొంకుచుఁ బాఱిరి తిర్గిచూచుచుక్ ౭౭౬

ఆ॥ కరులచేతఁ గరుల ♦ హారులచే హారులను, కాల్బలములతోడఁ ♦ గాల్బలముల
స్యందనములతోడ ♦ స్యందనంబులఁ గూల్చెఁ, గదనమందు హానుమ ♦ కసిమసంగి.

ఆ॥ కాళ్లు తలలు తునిఁగెఁ♦గంధరంబులు తెగె, భుజము లూడిపడియె♦బురదయయ్యె
మెదసు నెత్తు రురలి♦మదగజావళులందు, మునుక వేసి యల్లి♦మునిఁగిపోయె.

తే॥ దనుజవరులను వక్రదం ♦ తములతోడఁ, గరులతో విండ్లతోడ ఖ ♦ డ్గములతోడఁ,
గడిమితో గర్జనలతోడఁ♦గఱుకుతోడ, నలఁగఁ(ద్రొక్కి-చంపెను మరు♦న్నందనుండు.

చ॥ మిడుఁగులు ముంచుగాఁ జెదరి ♦ మేఁగ జరించెడు వాయుపుత్రుఁ డా
సిడములచెంత నేనుఁగులఁ ♦ చెంత రథంబులచెంత గుఱ్ఱిపుం
దడములచెంత ఁబద్ద సము ♦ దాయముచెంత మఱేడఁ జూడ న
క్కడఁ గనవచ్చె నచ్చెరువు ♦ గాఁ గనువారల కుగ్రవేగుఁడై. ౭౮౦

తే॥ కరుల తలలపై వీరవ♦క్కములమీఁద, వారువముల వీఁపులపయిఁ ♦ దేరులపయి
విలయకాలాశనియొ నాఁగ♦వెలసి దుమికె, హానుమ నజ్జునజ్జుగ నవి♦నవసిపోవ.

మ॥ జగతిఁ నిశ్చలరీతి వర్తిలు నృపా ♦ జ్ఞాచక్రముం బోలె ము
జ్జగముల్ పొంపిరివోవు సజ్జనుల వి ♦ జ్ఞానప్రభంబోలె బా
డిగకుఁ దేహము నొప్పగించు ధనచే ♦ టీ చిత్తముం బోలె నా
శుగపుత్రుం డెటఁ జూడఁ దానయయి సం ♦ శోభిల్లె రంగస్థలిఁ. ౭౮౭

మ॥ భగవద్భక్తులు సర్వదా హరిని సం ♦ భావించి సారూప్య మొ
ప్పుగ సాధించెదరన్న యర్థమును సం ♦ పూర్ణంబుగాఁ జూపుచుఁ
గగనంబందున ధాత్రియందునను ది ♦ గ్భాగంబులఁ ముందరఁ
దగ డెందంబునఁ గానిపించెను మరు ♦ త్సంజాతుఁ డయ్యెయెడఁ. ౭౮౩

మ॥ ధ్వజరాజద్రథపంక్తి రథ్యములతో ♦ దాచేత మత్తద్విప
వ్రజముఁ వేఱొకచేత గుఱ్ఱముల ను ♦ గ్రక్రోధులై పోరు ఘ
ణ్యజనాళిం బద సంప్రహూతముల భ ♦ గ్న ధ్వంసముల్ చేసి య
క్కజుఁడై పేర్చె యుగాంతకాల లయ కే ♦ ళం బొల్చు రుద్రుండనఁ.

తే॥ చక్రఖడ్గతోమర పర ♦ శ్వధరథాశ్వ, గజ లసచ్ఛత కేతన ♦ కాండమెల్లఁ
గుప్పలై కూలి నెత్తుటఁ ♦ దెప్పదేలె, పూచి విలసిల్లు పెను జల ♦ పూరమట్లు.

తే॥ దొరకు నాయుధములఁ గొని♦తొడరియేయఁ, దెగిన తలలును కొండలఁ♦బగులుతలలు
నెగురుతలలు నొండొంటికిఁ♦దగులు తలలు, తటపటాయించె సంగర♦స్థలమునందు.

తే॥ జమునికరణి విజృంభించి ♦జంబుమాలి, కుపితసింహాంబు కగిషుటం♦గూల్చి(తోయ
మిగిలియున్న యూథపమట్లు♦మెఱసి తేన, వంటి కన్నుల నిప్పుకల్♦వఱలఁ దాఁకె

ఉ॥ పీనుఁగు లడ్డదిడ్డముగఁ ♦ బెంటుగఁ గూలిన సంగరస్థలిఁ
జానుగ స్యందనం బరుగఁ ♦ జాలని తీరు నెఱింగి వేఱుగాఁ

బో నెడలేక యుండియును ♦ పోరునకుం ద్వరసేసెఁ బావ మా
డానవవీరు దుస్థితి వి ♦ ధంబది యొప్పెను శోచనీయమై ౭౮౪
ఉ॥ పూచిన కింశుకాకృతిని ♦ పొల్చిన పావని జంబుమాలితోఁ
జూచిన న్యందనమొక్కటి ♦ సొమ్ముగ నాయుధ మొక్కటయ్యె నిఁ
గాచుట కేగుదెంచిన ని ♦ కాయముఁ గావక యొంటివైతి ని
న్నేఁచుట నీతిగాదు మతి ♦ యేగుము వీడెద నన్న దైత్యుఁడున్ ౭౮౫
శా॥ కారుణ్యామృతమూర్తి వీ వదియు ని ♦ క్కంబిష్టు నాపైని దై
వాఱం జూపితి మేలుమేలు భళి యె ♦ వ్వాఁడంచు నన్నెంచితో
పోరాటంబున కేను జంకుదునె పో ♦ పొమ్మంచు దర్పించుచున్
క్రూరాస్త్రంబులు పెక్కులేసి యొడలం♦గ్రుచ్చెం గ్రుధామగ్నుఁడై. ౭౮౦
ఉ॥ మూగుతి జంబుమాలిఁ గని ♦ మాయురె యాయుధహీనుతోడ వే
పోర వలంతి వౌదనుచుఁ ♦ బూనిన దోరణ గుంజఁ ద్రిప్పి దే
వారి శరంబులఁ జల క ♦ ణావలి వాయువు దూల్చు లీలఁ బెం
దూరమునం బడంగ వడిఁ♦దూల్చి హసింపఁగ వాఁడు హుంకృతిఁ ౭౮౧
చ॥ అదలిచి తేరు వాయుసుతు ♦ నండకుఁ దోలఁగఁ దెర్వలేమి నం
గదగొని కిన్క వాయుజుని ♦ కాయము మొత్తము నొవ్వఁ గర్కశ
ప్రదరములేసి చేతఁ బొల ♦ పంబగు దోరణగుంజ తున్కలై
చెదరఁగఁ గొట్టి యార్చెఁ గపి ♦ శేఖరుఁ డంతట చేఁగి యుద్ధతిఁ ౭౮౨
ఉ॥ లెక్కకుమీఱి పైఁబడు శి ♦ లీముఖముల్ గణియింపకోర్చి పే
రుక్కున వాని తేరిపయి ♦ క్రుగతరాకృతి నుద్గమించి వి
ల్లక్కసుతోడ లాగి గన ♦ యమ్మునఁ గొంతు దగిల్చి నెత్తురుల్
గ్రక్కుచుఁ గూలి చావఁగ స ♦ రాలున నీడ్చెను దోర్బలంబునన్ ౭౮౩
ఉ॥ ఆవలఁ దేరినుండి దిగి ♦ యారథముఁ రథచోదకుం దురం
గావళి నుగ్గునూచముగఁ ♦ గాల్చినుద్రొక్కి విదిర్చి తోరణ
స్థావరగుంధ మొక్కెను స ♦ దాగతి పుత్త్రుఁడు తీఱువృత్తముఁ
గావలివాండ్రు కాంచి కలఁ ♦ కం జని రంతయుఁ దెల్ప తేనికిఁ. ౭౮౪
చ॥ పరుగున శోక విహ్వలత ♦ వచ్చి దువారములందు చూచు న
త్తరుణులు భర్తృదేహముల ♦ దారుణరీతిగ నీడ్చుకొంచు నె
త్తురు వఱిదల్ రహింపఁగని ♦ దుఃఖము చెందిరి లంక యెల్ల ను
ర్భరమగు నాలగోడుగను ♦ బాలురగోడుగ నయ్యె నయ్యెడన్ ౭౮౫
ఉ॥ వీగిన కావలీంద్రు దను ♦ జేంద్రుని సన్నిధిఁ జేరి తెల్పఁగా
వీఁగుచు వెక్కసంపడుచు ♦ వెక్కుచునుండఁగ భీతియేల? మీ

కేగతి గాంచినారొ? యన ♦ నిట్లని పల్కి జంకి వారు దే
వా! గతియించి కెల్ల రొక ♦ వానరుచే మన జంబుమాలితో. ౭౯౬

ఉ॥ ఆపలు కాలకించి దను ♦ బాధిపుఁ డుల్లము మండఁ గన్నులఁ
దేపకు రక్తబిందువులు ♦ దీర్ణత రాలఁగ నిట్టులయ్యెనే
నాపని? సేనవచ్చి జత ♦ నంబునఁ బట్టిదఁ గోఁతినన్నసే
నాపతు లేవు రిట్లనిరి ♦ నాయకు కోపము సుంత శాంతిలఁ. ౭౯౭

౧౦. సేనాపతి పంచక వధ పటలము. (౬౭)

సీ॥ సార్వభౌమా! నీవు ♦ సాలీఁడులం దిని, మనుకోతితోఁ బోరఁ♦జనెదవేని
పర్వహీనతచేత ♦ వనటిన సెలయేళ్లఁ, గల పర్వతంబుల ♦ కరణి నున్న
దిక్కరుల్ క్రమ్మఱఁ ♦ దివిరి సాగరదాన, సీధువు లొప్పారఁ♦జెలఁగకున్నె?
ఉరుజవ సత్త్వుండు ♦ గరుడుఁ డుద్ధతి మన, కములపై నేగెడు ♦ కరణిఁగాదె?

తే॥ అల్ప వానరుపై నీవ♦యడిగినంత, నీభుజబలంబుఁ జింతించి ♦ నిసియుఁ బవలుఁ
గొదుకు తారాద్రి తనదు సం♦కోచవృత్తి, మాని యెప్పటి సంస్థితి ♦నూనకున్నె?

సీ॥ ఈవ యాకోఁతిపై ♦ నేగితివేని ని, న్నెదిరించి ఫలమేమి ♦ యొదవకుండ
నీపేరు వినుటకు ♦ నోపక భీతిల్లి, పాఱు త్రిమూర్తుల♦వదనములకు
మందహాస రుచులు♦కందళింపవె? దీన, ఫలము సుంతేనియుఁ ♦ గలదెనీకు?
నదిగాక నీ వస ♦ హాయుఁడవైతంచుఁ, బరులు తలఁపఁ దగ్గ♦పని యదేల?

తే॥ మున్ను కొందఱఁ బంపితి♦మో ఱకులను♦ఇప్పు డుచితంబుఁ బాటించి, యెలమినించి
మమ్ము పంపుమా యనుచు న♦మస్కరింప, లెస్సయని సమ్మతించె ని♦లింపవైరి

తే॥ అఖిల జగముల కాధిప♦త్యము వహించి, నంత నంతసమంది సే♦నాధిపతులు
వలసినంత బలముగొని♦బవరమునకు, నేఁకరినవారు రండని♦యెఱుక పఱుప.

తే॥సంద్రముంబలెఁ దెరలెను♦సైన్యసమితి, మొగుళులంబలెదుందుభుల్ ♦మ్రోఁగెఁ బెలుచ

కారుమబ్బుల మెఱపుల♦కరణిమెఱసె, నసురల కరంబులందలి♦యాయుధములు

తే॥ గగనముం దాఁకు పొడవైన♦కాళ్లుగలవి, నింగి వాఁక యలలఁబోలె♦నెగడునవియు
నైనశుకేతుముల్ చచ్చిన♦యసురకీర్తు, లట్లు గాలికిఁ దటపట♦లాడుచుండె.

తే॥ పసిఁడి గఁడపెండరములు♦బాణపూర్ణ, తూణ కవచాదుల ధరించి♦రాణనొప్పి
యరదములకు గుఱ్ఱాలకు♦హస్తిఘటకు, స్వేచ్ఛకొలఁది వేడుకగఁ గై♦సేసినారు.

ఉ॥ ఏఱులఁజేసె వాగ్గము మ♦దేభ గళన్మదధార లేఱుల్
దేరులు త్రొక్కి దమ్మగను ♦ తీర్చెఁ దురంగ ఖుర ప్రహూతముల్

మాఱిచె దుక్కిగా మరల ♦ మావుల చొంగలు చేసె రొచ్చుగాఁ
దోరము క్రింది వారల గ ♦తుల్ విపిధంబులు భూతలంబునన్.

తే॥ స్యందనధ్వని హరుల హే♦షలును కరుల, ఘీంకృతులు తూర్యవాదన♦భాంకృతులును
సింహనాదమ్ములొక్కటై♦చేరియెసఁగి, కడలిఘోషంబుకంటెను♦మ్మడుఁగుమీఱె

క॥ వీఁబదివేల రథంబులు, నేఁబదివే లిభచయంబు ♦ నిమ్మడి తేజుల్
ధీబలయుతమై లక్షకుఁ, బైఁబడిన పదాతిసేన ♦ బయలన్ వెడలెన్

సీ॥ సేనాపతులు చీరఁ ♦ జెచ్చెరరాఁ ద్రోవ, లేక క్రిక్కిఱిసిన ♦ మూఁకయందు
కైదువు లొఱసెడు ♦ కతన నెల్వడిన యిం, గలములు మొగుళులఁ ♦ గాల్చుచుండ
మదగజ ఘంటికా ♦ మాద్యద్వి రావంబు, పిడుగుల కంటెను ♦ భీతిఁగొలుప
నిప్పులవలె నున్న ♦ నేత్రముల్ భూషామ, ణులు మబ్బువిడు రవి ♦ చెలువుదోఁప

తే॥ మద మతంగజంబులపయి♦మావులపయి, నరదములపయి వెడలు వీ♦రాళిఁగాంచి
చెలులు లోహాభిసారంబు♦సేయవచ్చి, పతులఁ గనుఁగొని యుల్లముల్♦పల్లటిలఁగ.

చ॥ వెడలిన వార లొక్కరును ♦ వెన్కకురారు ప్లవంగవీర్యమో
బెడిదము పోవకుండనుడు ♦ వీరు లుపేక్షయొనర్పఁ జెల్వులున్
బడిబడిపోయి కీశునకె ♦ ప్రాణము నిత్తము భర్తృయోగ మె
య్యెడలను వీడకుండు నని ♦ యేగిరి కొందఱు కొందలంబునన్.

సీ॥ కాలమేఘముకంటె♦ఘన దేహములవారు, పంచభూతంబులే ♦ యంచితముగ
రూపుగొన్నవి యన ♦ రూఢికెక్కినవారు, మహితసైన్యాంబుధి ♦ మధ్యగతులు
పంచసేనాపతుల్ ♦భాస్వద్రథము లెక్క, పంచ భాస్కరులు నాఁ ♦ బరిఢవిల్లి
పంచేంద్రియంబుల ♦ పగిది నెల్లర కుప, ద్రవము లెల్లప్పుడుఁ ♦ దడవువారు

తే॥ వజ్రివజ్రము వరుణుని♦పాశము యమ, దండమును వ్యర్థపఱచు దో♦ర్దండులెదుట
మొనసి పెక్కు వాద్యంబులు♦మ్రోఁగుచుండ,నారి మొరయించుచుబయలు♦దేఱినారు

తే॥ తారకుని కూల్చినట్టి కు ♦ మారునెక్కి, రింత యాఁకలతోడ వి ♦ రించియంచ
తెక్కలను పేనినట్టి నూ ♦ త్రికల వీర, పట్టములను ఫాలంబులఁ ♦ గట్టినారు.

తే॥ రావణుని వక్షముం దాఁకి♦వ్రస్సిపడిన, దిక్కరుల రదనములఁ జి♦త్రింపఁబడిన
కుండలములు గలారు ది♦క్కుంభివదన, పట్టములనె నొసళ్లకుఁ♦గట్టినారు. ౬౧౧

తే॥ నవనిధీశుని లంకాధి♦నాయకుండు, గెలిచి యలకాపురము కొల్ల♦గొలుపునాఁడు
తేర్చిమూట గట్టుకొనిన♦దివ్యభూష, ణములఁ దాల్చి వెలుంగు నఁ♦గముల వారు

తే॥ అమరవిభుఁ డోడిపాఱ వె♦న్నంటి తఱిమి, వెల్లచౌదంతి వాలంబు♦వెనుకకీడ్చి
పట్టి జాణవయేని వే♦పాఱుమనుఁ, నిలువఁబెట్టిన ఘన భుజ♦ బలులువారు.

తే॥ బ్రహయాజ్ఞ చే నమవర్తి♦ప్రాణములను, గొనుచు భవదాజ్ఞ దాఁటినాఁ♦డనుచులంక
జనులుపల్క విభునియాజ్ఞ♦శమనుఁబట్టి, కట్టి బంది నుంచిన పరా♦క్రములువారు.

తే॥ కరువలంగేరు పీనవ♦క్షులవారు, ఉదధియలల నాసించు బా♦హువులవారు
జమునిమించి తత్కార్యంబు♦జరపువారు, కొలిమి సిప్పలవంటి క♦న్నులుగలారు.

మ॥ విలయోత్పాతముగాఁగ బాడబము పృ ♦ థ్వీభాగముఁ గప్పినఁ
బలువాతోద్ధతి ఘోరమై పరవినఁ ♦ వారాసు లుప్పొంగినఁ
జలదశ్రేణి భువిం గలంప నడగఁ ♦ స త్త్వంబుచే వాని యు
గ్గలికఁ మాన్ప సమర్థులుఁ శ్లథగుణ ♦క్లాంతి వ్యథాదూనులుఁ. ౯౧౬

తే॥ వెడలితోరణంబునుసమీ♦పించిచుట్టి, వాహినులవ్యూహముగ నిల్పి♦పతులునిలువ
వారి పనులను కనుల నే♦పారఁగాంచి, హానుమ యొకసారి గర్జించె♦ననురు లడల.

తే॥ దళమొ యధికంబు మొనగాండ్ర♦బలమొ పెచ్చు, పావనియొ యొంటియయ్యె నే♦
పగిది ముగియు
ననుచు నింద్రాదిదేవత♦లాకసమున, జంకుకొంకును పొంది రా♦సమయమందు.

తే॥ వచ్చిరీరక్కసులు జము♦వాతఁబడఁగ, ననుచు మారుతి చుట్టు సై♦న్యములఁగాంచి
తనభుజంబులఁగసి మది♦వనజనేత్రుఁ, గొని మహోత్సాహమున లేచి♦కొప్పరించె.

తే॥ కోతియొక్కటి జరిగిన♦ఘోరసమర, మందు జయమంది వేలుపు♦లొందుకీర్తి
గ్రుంగఁజేసిన రాకాసి♦కూటువల న, డంచెనే యని కుంది న♦క్తంచరాళి.

తే॥ నందనమునుండి తెచ్చివ♦నంబునందు, రావణుండు నాటించు తో♦రణముమీఁదఁ
గాతుకంబునఁబెరిఁగెను♦గగనమంట, భువనభీకరుఁడై వాయు♦పుత్రుఁడపుడు. ౯౨౧

తే॥ వర్ధిలిన మారుతిని కని♦భ్రమమునొంది, విమతులై బొమల్ ముడివై చి♦వింట్లువంచి
నిశిత నారాచముల నాంజ♦నేయు మీఁదఁ, బరపి రయ్యెడ శంఖరా♦వంబుప్రబల.

తే॥ తక్కురక్కసు లగ్గులు♦గ్రక్కువాఁడి, కైదువులనేసి రవి కపి♦కాయు మంటి
దురదవోవ గీజినగతి♦దొరయ హానుమ, కొంతసేపు కనుల్ మూసి♦కొనియెసైఁచి

తే॥ మఱియుఁగొట్టవచ్చినయంత♦మారుతియును, తక్కువారలుపోరరాఁ♦దరుణమొసఁగి
యెదుటివారలవడిమడి♦యింపఁదలంచి, యందుగలయుక్కుకంబంబు♦నందికొనియె.

తే॥ కంబమును గొని వైచిన♦కైదువులను, వీరులను వారువంబుల♦వారణముల
రథచయంబుల బలు దుమా♦రంబు రేఁగఁ, జితుకఁగొట్టి క్షణంబునఁ♦జెలఁగియార్చె

తే॥ రథసమూహంబువిఱిచిచ♦క్రములఁగొంచు, దంతులఁజదిపివానిదం♦తములఁగొనుచు
ననురులం జంపి వారి క♦రాసులఁగొని, చీల్చె నశ్వచయంబు నా♦శ్వికులతోడ.

తే॥ రెండుపెద్ద తేర్లు ♦ రెండుచేతుల నెత్తి, రెండు కరులు చదిసి ♦ వ్రీలవైచె
రెండు కరులనెత్తి♦ రెండు గుజ్జంబుల, నలఁగఁగొట్టె వీర♦నాద మొసర ౯౨౨

ఆ॥ పెద్దకొండ యొండు♦పెకలించి కొని వేయి, పొడవుతేరు లడఁగఁ♦బూడ్చివైచెఁ
బెద్ద సాల మొండు♦పెకలించికొని వేయి, నాగసముదయంబు♦నలియఁ గొట్టె.

తే॥ ద్వీపములం దన్ని తేరులఁ♦దిరుగవైచి, తేజుల నలంచి పిడుగుల♦యోజ దుమికి
వీరవరుల శిరంబులు♦వీఁపు లగల, నలఁచి పొడిచి ఱొక్కఁ కఱచి♦పొలియఁ జేసె.

తే॥ వేగముగఁ బాఱు రథముల ♦ నాగములను, వింటికిని దిగంతములకు♦విసరివైచె
స్వారిగుట్టంబులను వాని♦పైని మగల, బలిమి నొక్కటిగాఁజేసి♦నులిమివైచె.

చ॥ ఎగురఁగ వైవఁబడ్డ ద్వార♦దేంద్రము లంబుధిలోనఁ గూలుచుఁ
దగఁ దెఱ చాపతో మునిఁగి♦తాఱు కలంబుల భంగిఁ దోఁచె న
ల్లిగసిన స్యందనావళులు ♦ హేమమణి ప్రభ లుల్లసిల్ల నం
దగపడె నప్పుడే పొడము ♦ నంబుజమిత్రు రథంబు వైవడిఁ. ౯౩౧

ఉ॥ మారుతి మింటికిఁ బిసరు ♦ మావులు రక్తము గ్రక్కుచుఁ మహా
వారిధిఁగూలి వహ్ని విడు ♦ బొడబ సంఘముఁబోలె వాలుతోఁ
దీరుగ దిర్దిరం దిరుగఁ♦ద్రిప్పుచు వైవఁగఁ బడ్డ రక్కసుల్
ఘోరికఁ ద్రిప్పఁబడ్డ తఱి♦గొండక్రియం దిరుగాడి రంబుధిఁ. ౯౩౨

తే॥ వడిగఁబాఱిన రక్తప్ర♦వాహతతులు, హనుమ విసరివైచిన ద్వార ♦ దాదికములు
కడలిఁ బడుటకు మున్నుగాఁ♦గడచిచేరె, గొప్పధ్వనితోడఁ బంతంబు♦గోరినట్లు.

సీ॥ ఘనతోరణ ద్వార♦మున కిరుప్రక్కల, నెలకేకవంటి కో♦ఱలను గుహలఁ
బోలు నోళ్ళులు రక్త♦మును నిప్పులను గ్రక్కఁ, జంకెన చూపుల♦చక్షువులును
బొమముడి వీడని♦మొగములు పెదవులఁ, గొఱుకుచు నున్నట్టి♦కఱకు పండ్లు
గల రక్కసుల పీనుఁ♦గులు గగనంబును, దాఁకు కొండలమూడ్క♦వీఁకఁ బెరిఁగి

తే॥ చూచు వారల చూపులు♦సురిఁగిపోవఁ, గాంచువారల మనసులు♦కరఁగిపోవ
మకర తోరణ ద్వారమ్ము♦మఱుఁగుపడఁగ, నిండిపోయెఁ బెఱలు గని♦బెండుపడఁగ

చ॥ తఱువులు కంబముల్ గిరులు ♦ దండిగ నుండఁగ దండపాణియుం
దరుణము వేచి పాశియయి ♦ దండనె యుండగఁ గోపమూర్ఛలై
దురమునకు న్నిశాచరులు ♦ దూఁకుచు నుండగ దుస్సహాంపు దు
ర్మరణముగాక పల్క మఱు ♦ మాటయు వేఱొకరుండు గల్గునే? ౯౩౩

క॥ భవునకు శూలమువైవడిఁ, బవనసుతునిచేతి కొక్క♦పరిఘము దొరకఁ
దవిలి కసిమసఁగి దానవ, నివహముఁ బరిమార్చె నొక్క♦నిమిసములోనఁ.

క॥ సేనాపతి పంచక మే, నా నివహంబట్ల సమసి ♦ నం దెలిసిన లం
కా నగరమెల్ల గగ్గోఁ, లూనఁగ దళపతులు కినిసి ♦ యుల్లము నొవ్వఁ.

చ॥ శవములఁ ద్రోచికొంచుఁ జన ♦ సాగిన నెత్తుటిలోనఁ జక్రముల్
దవిలి నిదానమై చను ర ♦ థంబుల నేవురు డాసి యార్చుచుఁ
బవనజుపై ననేక శిత ♦ భల్లములేసి యలంప నిశ్చలుం
డవు హనుమంతుఁ డంత నొక ♦ స్యందన చక్రము లూడఁ దన్నుడుఁ.

సీ॥ రథము పాడగుడు దుర్ధర్షణుఁ డాకాశ, మున కేగ హనుమండుఁకినిసి యొక్క
యినుపకంబముతోడఁ నేసె వాఁడును దానిఁ, దనవింటితో నొడ్డిఁతలఁగఁజేయ
సింగిణి విఱిగెఁ గొండం గొని వాఁడేయఁ, బదరక యినుప కంబుతోడఁ
జదిపి దుర్ధర్షణుఁజంప నానల్వురు, కాలాగ్ని కీలలఁకగణి మండి
తే॥ కన్నులను పొగల్వోల్వడఁగార్ముకముల, బాణవర్షము గురిసి పావనిని పొదువ
నతఁడు పెనుబండవైవ వారడఁచివైచి, వికటహాసంబుతో విల్లువీఁగినారు ౮౬౯

ఉ॥ వారల బాణముల్ హనుమ ♦ వక్షము తంగు మనంగఁ దాఁకి ని
స్సారము లౌచు వెన్కలకు ♦ స్రగ్గె మరుత్సుతుఁ డంతఁ గిన్కవ్మో
గూరఁగ డాసి యొక్కరథ ♦ కూబరముం బదిలించి పట్టి యా
హారవమొప్ప దోర్బలత ♦ నంబరవీథికిఁ దిప్పి వైచుడున్. ౮౭౦

ఉ॥ రాక్షసుతేరు నింగి కెగు ♦ రం గని లోపలనున్న యా విరూ
పాక్షుఁడు లాఘవంబున న ♦ హార్యముకైవడి వాయునూనుపై
కక్షముఁడై వడిం దుముక ♦ నాతఁడు నాగముమీఁదికేఁగు హా
ర్యక్షము మాడ్కి వానిపయి ♦ కామిక దాఁటి నలంచెఁ ద్రొక్కుచున్.

చ॥ నలిగులిమై యతండు మర ♦ ణంబు భజింపఁగఁ దక్కు ముప్పుర
త్యలఘుతర ప్రకోపమున ♦ నార్చుచు వానర! యెందువోయె దీ
తులువతనంబు సాగదని ♦ తూపులు కోపులుగాఁగ నాట దో
ర్బలమున నేయునంతటఁ బ ♦ భంజనపుత్రుఁడు దేఁగి హుంకృతిన్.

ఉ॥ ఆక్షణమరద డాసిన శ ♦ తాంగయుగంబును రెండుకేల ని
ర్లక్షముగాఁగఁ బట్టి యత ♦ లంబునకుం గొనిపోవుచుండ యా
పాక్షుఁడు భానకర్ణుఁడు త ♦ దంతరమంద తోలంగఁ గాంచి గ
ర్వాక్షయ మొంద వైచెను క ♦ రంబుల నుడిన రెండు తేకులన్. ౮౭౩

చ॥ ఖరువులు సారథుల్ నలఁగఁ ♦ గార్ముకముల్ విఱుగంగ వార లు
ద్ధురతర రోష భీషణతఁ ♦ దూకొని మల్లరణంబు సేయఁగా
నురవడి భాను ప్రింగుటకు ♦ నుద్ధతి వచ్చెడు రాహుకేతువుల్
పరిగొను వైఖరిం బొదివి ♦ పట్టుడు మారుతి వాలు పెంచుటన్. ౮౭౪

ఉ॥ కంఠములన్ బిగించి యొడి ♦ కంబున నొత్తుడు నుక్కిబిక్కియై
కుంఠిత సత్త్వుడై ధరణిఁ ♦ గూలి నశించిరి రాహుకేతు లు
త్కంఠతఁబట్టి వీడఁగ వి ♦ కర్తనుఁ డయ్యెడ వెల్లు పోలిక
శుంఠలు చావఁగాఁ బవన ♦ సూనుఁడు శోభిలె సంగరస్థలిన్. ౮౭౫

తే॥ మిగిలియున్నట్టి ప్రభుసుఁడు ♦ మీఁదిరాఁగ, ఘనతరాకృతి నూనిన♦గాలికొడుకు
కరువమీఁదికి దుముకు సిం♦గంబుమాడ్కి, వానితల నలిగులిగాఁగ♦నూనిదుమికె.

ఉ॥ వంచన దుష్కృతంబులు స్వ ♦ భావముగా జనహింససేయు న
క్తంచరు లెల్లరఁ బడియఁ ♦ దత్పతు లేవురు చావఁ జింతలం
గ్రుంచెడు దుఃఖసంతతులు ♦ ఘోరత శేంద్రియ పంచకంబు ని
శ్చంచలతఁ గుదించి చను ♦ జ్ఞానిక్రియఁ హానుమండు భాసిలెఁ. ౯౭౭

తే॥ సమరమున నొక్కరైననుఁ♦చావుదప్పి, మిగులకుండుట దళపతుల్ ♦మిడికి యటుట
కన్నులారంగఁ గని భయ♦కంపితులయి, తడయఁ జంపునో యనియెంచి♦దవ్వునుండి.

సీ॥ వనపాలకులు వడి ♦ వడి నేగి రావణు, శుద్ధాంతసౌధంబు ♦ చొచ్చియచట
మైథిలిపైఁ బ్రీతి♦మమ్మ గన్నె త్తియుఁ, గాంచఁడంచు నెడందఁ ♦ గలఁతచెంది
యున్న కాంతలఁ జూచి♦యుడుకుచు దూషించు, చున్న ప్రభునిగాంచి♦యుల్ల మెరియఁ
గర్ణరంధ్రంబులు ♦ గాఁడ సేనలును సే, నాపతు లేవురు ♦ నాశమొంది

తే॥ రయ్య! యొకకోఁతిచే నది♦యడవినట్లు, గాదు లయకాలుఁడగు ననుఁ♦కంప మమ్ము
విడువ వచ్చితి మింకను ♦ వీఁకవచ్చు, వారు లేరా యనుచు నుండె ♦ బద్దకించి.

—: అక్షవధ పటలము :—

మ॥ అను పల్కుల్విని దానవేంద్రుఁ డొడలఁ ♦ వ్యాపించు రోషంబుచే
ఘన హారంబులు మాఁడ నార్చి యటులా ♦ కానిమ్మ! తద్వానరం
బును నేనే యెదిరించి పట్టెద రథం ♦ బుం దేరఁగాఁ బల్కఁడీ
యన నక్షుండు నమస్కరించి యనియెఁ ♦ వ్యాహార గంభీరిమఁ ౯౫౦

మ॥ అది ఫాలాక్షుని నందియా? హరికి వా ♦ హంబా? భుజంగేంద్రుఁడా?
పదరఁ దిక్కరులం దొకండొకో? మహా ♦ ల్పంబైన యాకోఁతిపైఁ
బ్రబరంబుల్ గొని తేరిపైఁగడఁగి పో ♦ ర న్నీవు పోఁ జూచుటా?
ఇది నీబోఁటికి యుక్తకార్యమగునే? యీయక్షుఁడుం జచ్చెనే? ౯౫౧

మ॥ మును వృద్ధశ్రవుఁబట్టి తెచ్చుటకు నిం ♦ బుఁ డంబు పెంపార మా
యనఁ బంపించి కొఱంత గూర్చి తది యిం ♦ పైనం దొలంగింపుమా
నను శాఖాచరు మీఁదికైనఁ బనుప ♦ న్నాణెంబు గాదయ్యెనే?
అనుమానింతువె? నక్క యుప్పతిలునే♦హార్యక్ష గర్భంబునఁ? ౯౫౨

క॥ చిచ్చుఱి కంటియె మనకొక, పొచ్చెము గూర్పంగఁ బ్లవగ ♦ మూర్తిం గొని వా
వచ్చినయేనియు నేఁగొని, తెచ్చెద నీమెచ్చు గొనెద ♦ దితిజాధీశా! ౯౫౩

మ॥ అవనిం గోఱల గ్రుచ్చియె త్తిన వరా ♦ హస్వామి యాఁగాక దా
నవ సంహారముసేయఁ గంబమున జ ♦ న్మంబంది వంచించు మా
నవ సింహంబగుఁ గాక పోరిన నజాం ♦ డం బావలం దాఁటినఁ
దవులం గట్టియె తేకయుండిన ననుఁ ♦ దండింపు దై త్యేశ్వరా! ౯౫౪

చ॥ అని యిటుపల్కి యాజ్ఞయిడు ♦ మంచు నమస్కృతిసేయు పుత్త్రకుం
గని రథమెక్కియే నిలుము ♦ కార్ముకముం గొని పోరుసేయు మా
వనచరుఁ డాయఁబోకు మెటు ♦ వచ్చిన యేని నియుద్ధ పద్ధతిం
జనకుము పోయి రమ్మనుడుఁ ♦ జక్రసహాయుఁడు వాఁడు వెల్వడెన్.

చ॥ మునుపటి యుద్ధమందు సుర ♦ ముఖ్యుఁ డొసంగిన దార్ఢ్యమైన తే
రను తగ రెండువందల గు ♦ ఱాలను గట్టిన దాన నెక్కె దీ
వన లిడి రెల్ల దానవులు ♦ వాద్యరవంబులు మిన్ను ముట్టె వా
హినులును వాహినీ పతు ల♦హీన సముద్రము వోలె నుబ్బఁగన్.

సీ॥ వనధిని మకరంబు ♦ లను లెక్కవెట్టుచో, వారణంబుల లెక్క ♦ పఱుపవచ్చుఁ
గడలి మత్స్యంబులు ♦ గణనకుఁ దెచ్చుచో, స్యందనంబుల లెక్క♦సలుపవచ్చు
జలధి యిసుక రేణు ♦ వుల నెంచనైనచోఁ, గాల్బలంబుల నెంచఁ♦గడఁగవచ్చు
శరధి వీచీ సము♦త్కరమెన్నఁ దగినచో, నచటివాజుల లెక్క ♦ యరయవచ్చు

తే॥ నన నసంఖ్యాకమై యొప్పె♦నందుమఱియు, దావ కీలలఁ బోలిన♦తన యనుంగు
కాండ్రు పండ్రెండువేల ర♦క్కసులుచుట్టి, యరుగు దేరంగఁ జనియె దే♦వారిసుతుఁడు.

తే॥ ప్రగ్గడల కుమారులు దళ♦పతులసుతులు, వేల్పుపడఁతుకలకు నుద్భ ♦ వించినట్టి
రావణుని కొడుకులు చేరి♦రథములందు, నాల్గులక్షల వీరులు♦నడచివారు.

చ॥ ముసల ముసుండి శూల ఘన ♦ ముద్గర తోమర చక్ర కుంత ప
ట్టిస ధనురాది సాధన ప ♦ టిష్ఠులు కైదువు లెండగాయ ధూ
ళి నముదయంబు పై కెగుర ♦ లేఖుల లోకమువోలె భూమియుం
బసిఁడి మయంబుగా వెలుఁగ ♦ బంధురవైఖరి సాగి రయ్యెడన్

సీ॥ కాకులు గ్రద్దలు ♦ ఘన పిశాచంబులు, కాలుండు సంచిత ♦ కర్మచయము
వెన్నంటిరా నన్ను ♦ మిన్నల దృష్టులు, కలువ పూసరముల ♦ కరణి నెఱియ
విధవల యేడ్పు ను ♦ దధి ఘోషమును వాద్య, సేనారవంబులు ♦ చెవుడు పఱుప
పోయిన వారలు ♦ పోవుచు కాని క్ర, మ్మఱి రంచుఁ దమ సతు ♦ లఱిచుచుండ

తే॥ దర్పరణదోహలత్వముల్ ♦తఱుముచుండ, నీర్ష్యయునుకీన్కతమకము♦న్నేగుచుండ
వాహినీరాజి బలసి రాఁ♦బంక్తివదన, తనయుఁ డయ్యెడ సంగర♦స్థలికి నడచె.

చ॥ రవి కిరణాళిఁ గప్పె బహు ♦ రత్న విభూషణ కాంతి పంక్తి కై
దువుల వెలుంగులన్ మఱిఁగెఁ ♦ దోరపు భూషలఁ గ్రాలు డాలుఁ దా
నవ ఖర దంష్ట్రికా సుషమ ♦ నాఁడెపు వాలుల యొప్పుఁ గప్పుఁగాఁ
బవలును రాత్రియుం గలిసి♦ భాసిలు చందము దోఁచె నత్తఱిన్.

సీ॥ కుదిరలు రథములఁ♦గునుకుపా టొందంగ, నెడమ కన్నులు కేలు♦నెడఁ జలింప
రక్తవర్షంబు ని♦ర్జలదంబు గురియుంగఁ, బిడుగులు పైనుండి♦పెటిలి పడఁగఁ

బరఁగఁ గృతాంతుండు♦భావి నాలోచింపఁ, గంక గృధ్రంబులు♦కడకుఁ దిరుగ
భూతగణంబులు♦పొంగి నాట్యముసేయ, ఖేచరుల్ మిగుల సం♦కోచమొంద
తే॥ నొక్క వెల్లువ సేన త♦నొ్నలసిరాఁగ, భువన భీకరుఁ డగుచు వై♦భవము తోడ
వచ్చు దశముఖ సుతు నక్షు♦వాయుపుత్త్రుఁ, డించుకంత దూరాన గ♦ణించికాంచి.

ఉ॥ వచ్చెడువాఁడు రావణుఁడొ ♦ వాని కుమారకుఁ డింద్రజిత్తొ కా
వచ్చు మదీయ పుణ్య ఫల ♦ భాగ్యము నేఁడు ప్రసన్నమయ్యె నీ
వచ్చు రణంబు కీర్తియును ♦ వచ్చును రాముని మెచ్చు వచ్చు నా
కచ్చుగ నంచు మోదిలి భు ♦ జార్గళముల్ తగఁ గాంచి వెండియున్.

ఉ॥ శ్రీరఘు వీర శేఖరుని ♦ సీతను చిత్తమునందు నిల్పి కై
వారముచేసి నాతపము ♦ పండఁగ సిద్ధముగాఁగ నుంటి నా
చేరువఁ గాలుఁడుం బదటు ♦ సేయుచుఁ గాచియె యున్న వాఁడు నా
కారియ మిప్పుడే యదను ♦ గాంచి ముగించెద దాపురించుడున్. ౮౬

మ॥ పదిశీర్ష ంబులు లేవు గానఁ దలఁపం ♦ బొలస్త్యుఁడా కాఁడు మా
య దల్పిరం బురుహూతుఁ గెల్చిన మను ♦ ష్యాదుండొకో కాఁడు దు
ర్మదుఁ డెవ్వాఁడొకో నుందరుండగుఁ గుమా ♦ రస్వామియుం గాఁడు పెం
పొదవం గాటుకకొండ యట్టిఁడు మహో ♦ ద్యోగుండు వీఁడెవ్వఁడో?

మ॥ అని సంతోషము నంది తోరణముపై ♦ నాసీనుఁడై యున్న పా
వని నక్షుండు గణించి చూచి యిదియా ♦ భంజించి యుద్యానమున్
దనుజానీకముఁ గూల్చినట్టి ప్లవగేం ♦ ద్రం బంచు నిర్లక్ష్య భా
వనతో నవ్వుఁగఁ గాంచి సారథి యిటుల్ ♦ వాక్రుచ్చె నయ్యక్షుతోఁ.

శా॥ ఈ లోకంబునఁ గల్గు వింతలు సదా♦వీక్షింపుచున్ నేటికిఁ
లీలామాత్రముగాఁ దలంపఁదగ దా ♦ లింపందగున్ వాలియుం
బోలం జూచిన నొక్క కోఁతియె గదా ♦ పొంగార్చె మీతండ్రి నా
పాళంబుం దగ జ్ఞప్తి నుంచుకొని సం ♦ భావింపు మియ్యాలమున్. ౮౭

ఉ॥ సారథి వాక్కులన్ విని ని ♦ శాచర రాజ కుమారుఁ డిట్లనున్
వారక మాపురంబునకు ♦ వచ్చియు నూరక పోక యిట్టి వ్యా
పారము చేయు దీని నిట ♦ ప్రవ్చ్చటతో మదమర్ష మింత చ
ల్లాఱదు రోసి రోసి ప్లవ ♦ గావళి వంశమె రూపు మాపెదన్. ౮౮

శా॥ కానిండంచు స్వసైన్యముం దఱుమ లం ♦ కానాథ పుత్త్రుండు త
త్సేనల్ మారుతిఁ జుట్టుముట్టి బవరు హే ♦ తిప్రాతముల్ వైవఁగా
భూనాక స్థలు లల్లలాడెను మరు ♦ త్పుత్త్రుండు తప్పించు కొం
చేనుంగుల్ రథముల్ హయంబులను మా ♦ యించెం బద క్రీడచే.

ఆ. ఎండు గడ్డివీఁదఁ నెరగలి పడినట్లు, లనురవరుల వీఁదఁ హానుమ యడరె
వారి ప్రాణములనుఁ వారి కొంపోవఁ గిం, కరులు చాలఁ గలరెఁ కాలునకును? ౮౭౦

ఉ॥ వచ్చుట కాయితంబయిన ♦ వారును వచ్చుచు నున్నవారు ముఁ
వచ్చినవారు లెక్కయిడ ♦ వైనము గామి యటుండఁ బోరిలోఁ
జచ్చినవారుఁ జచ్చుచును ♦ చచ్చియుఁ జావక కూలువారు నై
పెచ్చుగ నెమ్మిలేని మయి ♦ వీఁక నలంగిరి దైత్యులయ్యెడఁ. ౮౭౧

ఉ॥ మిక్కుటమైన శోణితము ♦ మీఱి ప్రవాహముగాఁగ దానిలో
నుక్కుతి వీలి కూలిన మ ♦ దోత్కట వారణముల్ తురంగముల్
మిక్కిలి పంకిలంబుగ గ ♦ మించెను మారుతి నాఁడె లంకలోఁ
గొక్కిరి మూఁకఁ గాలునకుఁ ♦ గొల్ల యొసంగిన రీతి దోఁపఁగఁ. ౮౭౨

ఉ॥ కొందలు చచ్చుచుండ మఱి ♦ కొందలు ముందఱి కేగుచుండఁగాఁ
గొందలు పాఱుచుండఁగను ♦ కొందలు దవ్వుల నిల్చి చూచుచుం
గొందలమందెఁ దేరులనిఁ ♦ గూలె మదావళ రాజియంచు వే
ర్మ్రుందెఁ దురంగపాళి యని ♦ మాఁడెఁ బదాతి యటంచుఁ బల్కఁగఁ.

చ॥ చిలికెడు కుండలోని దధి ♦ చెన్నున నొప్పె నిశాచరావళుల్
చిలుకుచునుండు కవ్వమను ♦ చెల్వున నొప్పె మరుత్కుమారకుం
డిలఁగల జీవసంచయము ♦ లెల్లను సోఁకులె గాఁగఁ దోఁపఁగా
విలయ సముద్ర మట్లయిరి ♦ వీఁకను మారుతి బాడబాగ్నిగాఁ. ౮౭౪

ఉ॥ వచ్చెడువారు పైపయిని ♦ వచ్చుచునుండఁగ వెంటవెంటనే
చచ్చుచునుండ నొక్కరును ♦ చావక తప్పినవారు లేమిచే
హెచ్చుగ భీతినొంది యెడ ♦ యీఁగిరి పాఱిరి తక్కువారు వి
వ్వచ్చమె రూపుగొన్న క్రియ ♦ భాసిలి యక్షుఁడు తాఁకె మారుతిఁ.

ఉ॥ అక్షుఁ డెదిర్చె నొక్కదిన ♦ మందె నిశాచర రాజి నుద్ధృతిఁ
లక్షలకొద్ది చంపిన వ ♦ లంతి యొకం డెదురయ్యె దీని మా
యక్షుల మాయరాని విధి ♦ నందిన మేము కనంగనయ్యె మా
కక్షమ మయ్యె నంచు సుర ♦ లందలు మూసిరి కేలఁ గన్నులఁ.

ఉ॥ అయ్యెడ నక్షుఁడేసె వడి ♦ నగ్నులఁ గ్రక్కుశిలీముఖంబులఁ
దయ్యక వాయుజుం డినుప ♦ దండముతోఁ నెగఁదట్టి నుగ్రుఁడై
దయ్యముఁ బోలు నాయినుప ♦ దండము నుగ్గుగఁగొట్టి దైత్యజుం
డొయ్యనఁ గేల బాణముల ♦ నూడ్చుచుఁ బావనియేగె మందలఁ.

చ॥ అరదము మీఁదికిం దుమికి ♦ యాతని సారథిఁజంపి వాజులఁ
ధరఁ బడఁదన్న నక్షుఁడు ను ♦ దగ్రతరాస్త్రము లేసి కీశు పై

న్నురము భుజంబుల న్నలఁచె ♦ నుక్కున మారుతి లెక్కసేయ కు
ద్ధురతర కోప భీషణతఁ ♦ దోరపు వింటిని పట్టి గట్టిగన్. ౮౭౮

తే॥ పట్టుకొన్న వింటిని దన♦బలిమి లాగ, పెళ్లుమంచు రెండుగ నది♦విఱిగిపోయె
చిక్కటూరితో నక్షుండు♦చీల్పఁ బూన, వీకఁ బట్టి దానిని లాగి♦విఱిచివైచె.

ఉ॥ విల్లు కటారియున్ విఱుగ ♦ వీకున దైత్యకుమారుఁ డంతటన్
మల్ల రణంబుసేసి పరి ♦ మార్పుగ మారుతిఁ బట్టుఁ బట్టుడున్
గొల్లగ వాఁడి రోమములు ♦ గ్రువ్వగ వాలము వెంచి వాని మే
నెల్లెడ సందులేక బిగి ♦ యించి తటాలున నెక్కి వానిపై. ౮౭౯

ఉ॥ చెంపలఁ గొక్కి దంతములు ♦ శీర్ణముగాఁగ మెఱుంగు లట్టు లా
కంపిత దేహమందు మణి ♦ కాంచన భూషలు రాల నాంత్రముల్
జంపుగ జాఱఁ గ్రుమ్మి రభ ♦ సంబునఁ గంఠము వంచి క్రుంచి వి
ల్వంపుగ మేను వంగఁ గటి ♦ భాగము జానువు నూఁది త్రొక్కుచున్.

చ॥ సమరతలంబు సన్నికలు ♦ జాఱిన నెత్తురు నీరు గాత్రమే
యమరిన నానఁ బ్రాలు తన ♦ హస్తమె పాత్రముగాఁగ జీవముల్
యమునకుఁ జెంద నూఱె నని ♦ లాత్మజుఁ డడ్డుని మిన్నుమన్ను వా
రమర మనుష్యవర్గ మర♦యం గని విస్మృతి చెందకుండఁగన్. ౮౮౦

సీ॥ కొందఱు నెత్తురు ♦ చిందు గాయములతో, డాఁగిరి భూత భం ♦ డారములను
కొందఱు భీతిచేఁ ♦ గుంది మ్రందిరి పోవు, వెరవు దోఁపక చాల ♦ విహ్వలించి
కొందఱు సాధన ♦ బృందంబు దిగజాఱఁ, బోయిన పోకగాఁ ♦ బోయినారు
కొందఱు మీఱలై య ♦ కూరమును జొచ్చి, రావులై కొందఱు♦త్రోవలందు

తే॥ పూరి మేయసాగిరి కంక♦వారమగుచుఁ, దిరుగసాగిరి కొందఱు ♦ ధరణిసురుల
రూపములు కొంద ఱూనిరి♦పూపచనుల, పడుచులై కొంద ఱిరిగిరి♦పతులఁగనుచు.

సీ॥ కొందఱు వారలే ♦ కూడని వారలు, మేము గామనిరి సా ♦ మీరితోడ
గొందఱు సతిసుతు ♦ లొందంగ నలమిన, మేమఱ చుట్టాలము ♦ గాము సురల
మని దూరమేగిరి ♦ మనుజుల మనిరి కొం, దఱు తేఁటులైరి మం ♦ దార వనిని
కొందఱు దిగ్భ్రమఁ♦గొందలించిరి కొంద, ఱరసి దంష్ట్రికలను♦ విఱిచికొనుచుఁ

తే॥ వెంకుర్రికలను నల్లనగఁ గా♦వించుకొనుచు, వేషముల మార్చికొనిరి చు♦ర్భీతిచేతఁ
గొంద ఱెదురగు వారిని♦గూడఁ ద్రోచి, పరుగులెత్తిరి పోవుచో♦ఱెఱుఁగరాక.

సీ॥ కుండలకర్ణలు ♦ కుంకుమపంక ప, యోధరల్ మధుర ర ♦ సాధరలును
క్రొమ్మడుల్ వీడి ప♦దమ్ములఁ బెనఁగ ఱో, మ్ములు మోదికొంచు నె♦మ్ములు నలంగఁ
బలవించు రోదన♦ధ్వని లంకయే గాక, భువి దివిఁ గడచుచుఁ♦దివిరి నిండ
బాలభాస్కరుఁ బోలు♦వదనంబు లొప్పారు, పతుల పాదంబుల♦పైని వ్రాలి

తే॥ తూలి సోలులోలాక్షుల♦తుఱుములూడి,తమయుఁదమపతులయు శరీ♦రములఁగప్పఁ
దచ్చిరోజంబులకు ర క్త♦ధారలకును, సుంతయేనియు భేదంబు♦చూడలేదు.

తే॥దురమునందుచచ్చినతమ♦దొరలమీఁదఁ,బ్రతిమలంబోలుచెలువలు♦పడుచునూర్పు
పుచ్చుచును జెప్పలార్పక♦మొట్టి యిడిరి, తనువు వేఱగు కతనఁగా♦మొన్నయు నిద్ది?

తే॥ అసువులను రోయు దేహంబు♦లట్లు పరుగు, లిడిరి రాణివాసము వార♦లెల్లఁగుణప
నివహమున వెదకిరి [పేమ♦నిగుడు కతనఁ, బతులఁ జేరి రంభాదులఁ♦బదరినారు.

క॥ తరలాక్షి గోల యొకతుక, మురమున నటియించు నట్ట♦తోఁ దచ్చిరముఁ
సరి నిలిపి [మ్రొక్కి వేఁడెను, వరుఁ జూపుము నీకుఁ బుణ్య♦ఫలమగు ననుచుఁ.

క॥ చెలువ యొకర్తుక నాథుని, తల నైకొని యెగురుచుండఁ♦తనువును గని మే
నలసెను రమ్మని పిలుచుచు, నలమి బిగియఁ గవుఁగిలించె♦నారట పడుచుఁ.

ఆ॥ వెదకి పతుల మేలు♦సుదతులు గనిపెట్టి, కడఁకఁ [బాణములను♦విడిచినారు.
దితిజనాథుఁ జేరి♦బుతు దేవతలు కడ, చనిన వృత్తమెల్ల ♦ వినిచినారు.

తే॥ మయుని తనయ మండోదరి♦మందగమన,తుఱుమువీడంగ బాష్పబిం♦దువులు గనుల
జాఱఁగా వచ్చి తననాథు♦చక్కఁ జేరి, కడుపు బాఁదుకొనుచు నేడ్చెఁ♦గళవళించి.

తే॥ లంకలో నున్న కాంత లె♦ల్లరును వచ్చి, యేడ్చి రురలిరి ద్రై త్యేంద్రు♦నెదుట; లోన
ముదము నొందియు నెలుపల♦గదురనీక, తెరలి చాలఁ గుందిరి బుతు♦దేవతలును

౧౨. పాశ పటలము. (౬౩)

తే॥ శక్రుగెల్చిన యురు కీర్తి♦శాలి తమ్ము, మరణవార్తను విని మది♦మలఁగి మండి
కనుల నిప్పులు రాల జ♦గంబు లడల, రోష భీషణుఁడై చల♦ద్భ్రికుటి యడర.

క॥ మది యెరియఁగ మిడుఁగుఱులం, జెదరుచు నిట్టూర్పు లుబ్బి♦చెలఁగఁ బురంబుల్
పదటునఁ గలిపిన రు[దుని, పదురున నెఱిఁ జూడరాని♦పద్ధతి లేచెఁ.

చ॥ అమర జగంబు పైసరుదు ♦ సంకెడు వేయి పిశాచ పంక్తు లం
దముగ నమర్చి కట్టిన ర ♦ థంబు పయిఁ వెస నెక్కి వీర వా
క్యములు వచించుచుఁ జన ని ♦ కాయము భీతిలి పాఱ సింహా నా
దము లొనరించుచుఁ జనియె ♦ దారుణ చర్యల నాచరించుచుఁ.

ఆ॥ వీర మద్దియలును ♦ వీర కింకిణులును, భేరు లులిసె నశని♦బృంద మడల
నింద్రు నసువు లూర ♦ కెగసిపోవఁగ నని, బలిసె నని త్రిమూర్తు♦లలఁగి మలఁగ

ఉ॥ తమ్ము మృతిం దలంపఁగనె ♦ ధారలు ధారలు గాఁగ వేఁడి బా
ష్పమ్ములు గాఱ నొక్కయెడ ♦ వాసము లేక తరూత్కరంబులం
దిమ్ముగ గంతుచుండు నొక ♦ యెల్లిదమా ప్లవగమ్ముచేత నా
తమ్ముఁడు గూలెనా ? సమసె ♦ దానవనాథుని కీర్తియుం గదా ?

చ॥ అని తలపోయుచుఁ జరుగ ♦ నాతనితోఁ జను విల్లువీరులఁ
ఘన గదలఁ ధరించి చను ♦ కర్బురులఁ గుధరంబు రెండుగాఁ
చనుమఁగఁ జాలు దోర్బలులఁ ♦ దోరపు లెక్కలఁ దెల్పలేము స్యం
దనములు వారువంబులును ♦ దంతిఘటల్ పదిరెండు వేలగున్. ౯౯౮

చ॥ మఱియును సైన్యనాయకులు ♦ మానుగఁ జేరుచునుండఁ గన్నులఁ
విరివిగ బాష్పముల్ కినుక ♦ పెచ్చుగ నించిన యింద్రజిత్తు త
త్తఱమున వచ్చి చేరెఁ దన ♦ తండ్రి వసించు కన ద్వితాన సుం
దరతర సౌధముఁ గనక ♦ దండ భటాలి మహా నిరోధముఁ. ౯౯౯

ఉ॥ చేరి నిశాచరేంద్రునకుఁ ♦ జేతులు మోడ్చి యనుంగుఁ దమ్ముఁడై
యారటమందఁ బంక్తిముఖుఁ ♦ డాదట నాతని గౌఁగిలించి క
న్నీరొలికించెఁ జెంతఁ గల ♦ నీరజ నేత్రలు దుఃఖమొంద న
వ్వారలఁ దేర్చి యవ్వలకుఁ ♦ బంపి సురేంద్రజితుండు తండ్రితో. ౯౦౦

చ॥ ఇతరుల చేవఁగూర్చి యొక ♦ యించుకయైనఁ దలంప కిట్టి దుఃఖ
మితమతి వౌట యేమిటికిఁ? గీశుని చేవయు నేర్పు పెంపు నూ
చితమయి యుండియుం జనుఁడు ♦ సేయుఁడు పోరని పంపి పంపి నీ
దితిజ బలంబు నెల్లఁ గడ ♦ తేర్చిన వాఁడవు నీవ కావొకో? ౯౦౧

ఉ॥ కింకరు లాదిగాఁగఁ జని ♦ గీటడఁగం జనినార కాక యీ
వంకకుఁ గ్రమ్మఱిల్లిన దె♦వండు శరీరముతోడ నయ్య! మీ
నాంకుని పోలు సూనుని వ ♦ నాటుని వాతను పెట్టి చూచెదే?
యింక జయింపమా? యనుట ♦ యేటికి? నయ్యది తెల్వికార్యమే?

ఉ॥ దిక్కరులఁ జయించితివి ♦ తేకువ నెత్తితి శంభు భూధరం
బుక్కున లోకముల్ గెలిచి ♦ తొక్కఁ బ్లవంగముకై తపించుటల్
చక్కటియే? వహింపుము ప్ర ♦ శాంతము వానరుఁబట్టి యేనె నీ
చక్కిఁకి దెచ్చెదఁ బరవ ♦ సంబున నుండుమయంచుఁ గ్రమ్మఱెన్.

ఉ॥ ఓడిన చీఁకటుల్ మరల ♦ నుగ్రతపం బొనరించి చేవతోఁ
గూడిన మేను లొంది రవి ♦ ఘోర కరంబులె భూషణాలిగాఁ
బోఁడిమిఁ దాల్చి శత్రు పల ♦ ముఁ రుచిచూచిన శాత ఖడ్గముల్
నాఁడెముగా ధరించిన వ ♦ నందగి వచ్చెఁ జమూ సమూహముల్. ౯౦౫

ఉ॥ మావులు తేరులుం గరులు ♦ మత్తులు చేరిన దైత్య సైనికా
రావము వార్ధిఘోషముఁ గ ♦ రంబు జయింపఁగ వీర ఘోర సే
నా వనరాశి మధ్యమున ♦ నాణెముగా వెలుఁగొందు మేరువఁ
గైవడి నొప్పె వీరవర కర్మము ♦ నూనిన మేఘనాదుఁడుఁ. ౯౦౬

చ॥ జనములు వేల్పులుఁ మునులు ♦ జంకు వహింపఁ బ్రయాణ భేరికా
నినదముతోడ లేచు రజ ♦ నీచర నాథ కుమారుఁ డప్పు డ
య్యనువునఁ బోరినట్టి యని ♦ లాత్మజు ధైర్య పరాక్రమంబులఁ
మనమున మెచ్చె శాత్రవు ను ♦ మాళము శూరులు మెత్తురే కదా!

సీ॥ శవమయమైన యీ ♦ సంగరస్థలి గొప్ప, రక్తపంకమున న ♦ రాజు లొనరఁ
గదలుచుండుటచే న♦గంబుల నదులు కా, ననములు గల భున♦నంబుఁ బోలి
వెలయుచున్నదిగదా? వీరవర్యులు లోక, ముల జయించిన దైత్య♦కులమువారు
పెక్కండ్రు నశియించి♦రొక్క వానరుచేత, నేమి చోద్యం బిట్టు♦లెన్నఁడయ్యె?

తే॥ నింక రాముఁడే తమ్ముతో♦నిటకు రాఁగఁ, బ్రజ్ఞలం బల్కఁ యే వీర♦బలము గొనుచుఁ
గలన నెదిరించి విజయమ్ము♦గాంచువార, మనుచుఁజింతించె. గొంత సే♦పసురకొడుకు.

సీ॥ కనులఁ బోలినవారు♦మనముఁ బోలినవార, లలవు బలము గల్గి♦యరయువార
లైయట నీల్గిన♦యసురవరుల నసం, ఖ్యాకులఁ గని నిల్చి♦యాడు గజుచి
కోలను వ్రణమున♦గ్రుచ్చిన క్రియ నొచ్చి, తపియించి రోషంబు♦దర్పమొంది
వనమున నత్తకు ♦ నొనరిన యవమతి, ఖరదూషణాదుల ♦ కాడుపాటు

తే॥ ప్రాణధనమైన తమ్ముని♦పఱుచుపాటు, తక్కువారల మరణంబుఁ♦దలఁచి తలఁచి
నరులచే నొక్కకోఁతిచే♦జరిగె నింత, ప్రాభవం బేటికని చాలఁ♦బరితపించె. ౯౦

సీ॥ మరణించు దైత్యులు♦మండెడు చోటుగాఁ గనిపించు నట నీడ్వఁ♦గాని కుణప
పర్వతంబులు నట్టు♦పఱుపంగ జరగు ప్పు, రందరజిత్తు నూ♦అంగఁ బడిన
యనుజు కళేబర♦మును తన కన్నులు, కరఁచిన తామ్రంబు♦కరణి వెలుఁగఁ
గినుకతోఁ గని తార♦కుని నెత్తు రనఁదగు, వెల్లువ బీభత్స♦విధముదోఁప

తే॥ ఖర నృసింహ నఖర దంష్ట్రి♦కా విదారి, తోగ్ర కనకకశిపు తను♦వ్యుత్క్రమంబు
కరణిఁ గనఁబడఁ దన తేరు♦నురక నిలువఁ, జేతి ధనువును జాఱ ని♦శ్చేష్టుఁడయ్యె.

ఉ॥ నీరును నిప్పు నెత్తురును ♦ నేత్రములఁ వెలివాఱ దుఃఖ దు
ర్వార మనస్కుఁడై యసుర ♦ రాజ నిదేశము మీఱి చంపఁగా
నేరఁడు కాలుఁ డీ జగము ♦ నేరదు తండ్రికి లోఁకువౌట నీ
వే రహి నెందు దాఁగితివొ ♦ యించుక నేరను కాదె తమ్ముఁడా! ౯౧౦

చ॥ అని సహియింపలేక మతి ♦ యల్లల నాడఁగఁ గుందువేళఁ గో
పన గుణమొండె కాదె పరి ♦ భావ వికారములెల్ల మాన్పఁ? న
య్యనువున నింద్రజిత్తు వగ ♦ యంతయుఁ బైకొను మేకు క్రింది మే
కును వడిఁగ్రుంచు వైనమునఁ ♦ గోపముచే మఱుఁగయ్యె వ్రేల్మిడిఁ.

ఆ॥ అట్టి తరుణమంద ♦ యరదంబుపై నున్న, యింద్రజితుని గాంచె ♦ నీరసమునఁ
ద్రిపుర దాహమునకు♦దీకొని లేచిన, యుగ్రుఁబోలి హనుమ ♦ వ్యగ్రుఁడగుచు

ఉ॥ వచ్చెడువాఁడె గావలయు ♦ వాసవు గెల్చిన జోదు మున్ను నే
నచ్చుగఁ గాంచినట్టి విజ ♦ యంబు సరాలున వీనిఁదెచ్చె నేఁ
డిచ్చట గెల్చుటో యటుటో ♦ యెన్నఁగ నొక్కఁటె తక్కియుండు నా
క్రచ్చును దీఱవచ్చె నిది ♦ గాదె మహోదయ వేళ నాకగున్. ౬౧౩

ఉ॥ వీఁడు నశించెనేని యది ♦ విశ్రుత రావణ నాశహేతువౌ
వీడును జానకిఁ విడుచు ♦ వేల్పులఁజేఁడు మనోవిభీతియుఁ
వీడును దైత్యసంఘ మవి ♦ వేకపుఁ జేష్టల లంక యిప్పుడే
వీడెను రక్ష రావణుని ♦ పేరిమి గెల్చినవాఁడ నయ్యెదఁ. ౬౧౪

చ॥ అని తలపోయుచుండ దను ♦ జావళి మూవ్వులుఁ దేరులుం గరుల్
మొనయుచు మూఁడులోకముల ♦ మున్మ్రొఱు లోరిచి కాఁక దేఱు మే
ఘ నినదు ముంగలై భయద ♦ గర్జనముల్ పొనరింప నంజనీ
తనయుఁడు కోపగించి యొక ♦ తాలము గైకొని కొప్పరింపఁగఁ.

సీ॥ తాఁచిన కరులును♦త్రోచిన కరులును, పొరలిన కరులును♦మరలు కరులు
దొరలిన కరులు పై♦నురలిన కరులును, త్రుళ్లిన కరులును♦ త్రెళ్లు కరులు
విఱిగిన తేరులు ♦ తఱిగిన తేరులు, ముడిగిన తేరులు ♦ నుడిగినవియు
జెదరిన తేరులు♦నదగిన తేరులు, పగిలిన తేరులు ♦ నగలి నవియు

తే॥ నుగ్గులై బొగ్గులై యిగ్గ ♦ ముగ్గఁ బడిన, యిరుసు లూడిన చక్రంబు♦లిలకుఁగ్రుంగి
వాలి కూలిన యవియునై♦వారణములు,స్యందనంబులు నలఁగె నా♦సమరభూమి

సీ॥ తలలు నలఁగి కుత్తు♦కలు వ్రేలవైచి క, న్నుగ్రిడ్లు చెదరి కాళ్లు ♦ కుదియఁగూలి
నడుములు విఱిగియుఁ♦గడుపులు తఱిగియు, ఱొమ్ములు పగిలియు♦ నెమ్మి లగలి
కీళ్లూడి నెత్తురు ♦ బొళ్ళున ప్రక్కి కు, ప్పలుగూలె బవరాన ♦ వారువములు
పట్టువడినవారు ♦ గిట్టి పడినవారు, క్రుంగఁబడినవారు ♦ మ్రంగువారు

తే॥ కఱచి వాలంబుతోఁ జుట్టి♦చఱచి తన్ని, మెడల నుల్చి తోళ్ళులనొల్చి♦కడుపుఁబ్రీల్చి
నడుము విఱిచి శిరము వ్రచ్చి♦నలఁచుచుండఁ, గూలినారు న క్తంచర♦కోటులెల్ల.

చ॥ గుడుసుగ విండ్ల వంచి విడు♦కోలలు తక్కిన యాయుధంబులుక్
బడి హనుమాను మేనిపయి ♦ వ్యర్థములయ్యె నయశ్శలాక లు
గ్గడువుగ క్రాఁగి డాకలిని ♦ గాల్పని తీరున నెట్టి లేచుచుక్
మిడుఁగురు లుప్పతిల్లి ధర ♦ మీఁదఁ బడెక్ నశియించె వానితోక్.

చ॥ అదిగని యింద్రజిత్తు మది ♦ యట్లుడుకక్ జ్వాలదగ్ని సంయుత
ప్రదరము బాంజనేయు పయి ♦వైవఁగ నయ్యవి కాలి మాఁడుచుం
జెదరుట గాంచి యొంటిమెయి ♦ నిల్చిన దోర్బలశాలి నవ్వుచుక్
బెదరక రమ్మి రమ్మనుచుఁ ♦ బిల్చుచు డాసె మహోగ్రమూర్తియై.

ఆ॥ పిడుగులెల్లఁ బెటిలి♦పడఁ బురంధర శిర, మదర శేషు శిరము♦లటమటింప
నండ కుహార మడలి♦యల్లలనాడఁ డం, కృతి యొనర్చె గడఁక♦నింద్రజిత్తు.

ఆ॥ అండగోళమెల్ల♦నడలి బ్రద్దలువాఱఁ, గొండ లదరి దొరలఁ♦గువలయంబు
దిశలు పగులఁ దెగయుఁ♦దెగ నార్చె శ్రీరామ, దూత యప్పళించి దోర్యుగంబు.

ఆ॥ మేలుమేలు మిగుల♦మెచ్చితి నీవంటి, వీరులెవరు తెంపు పెంపునందు?
నేఁడు ముగియ వచ్చె♦నీజీవితపు మితి, యనుచు మేఘనాదుఁ♦డార్చియార్చె.

చ॥ తులువల జీవితంబులకు ♦ నుష్ట విచేష్టలకుఁ గళంక దు
ష్కులములకుఁ సుకార్య విని ♦ షూదన ధృష్ట మహాయుధాళికిఁ
జెలఁగె ముగింపుకాల మది ♦ చేయఁగ వచ్చితిఁ జూడు నన్ను నా
బలమున కెల్ల లేదు బల ♦ వైరిని గానని నాంజనేయుఁడుఁ. ౯-౨౩

ఆ॥ పరఁగ వీనికున్న♦బలమందు నమ్మిక, తోలతునంచు వాఁడి♦తూపు లేసి
యురము శిరము నొంచి♦విరివిగ నెత్తురు, వఱలఁ జేసె నింద్ర♦వైరి యంత.

ఆ॥ చిన్నతల్లి పలుకు♦శిరసావహించి రా, జ్యంబు వదలి ధర్మ♦మందు నిలుచు
రాము కీర్తివోలె♦రహి నాకసము నంటఁ, బెరిఁగి నిలిచె హనుమ♦భీకరముగ.

తే॥ భూరి దశదిశా యుతములౌ♦భువనములకు, నాయకుండగు హరిహయు♦నలఁచికట్టి
నట్టి మేఘనాదుఁడు గాలి♦పట్టి రూపు, పూర్తి గనలేక దిగ్భ్రాంతిఁ♦బొంది నిలిచె.

ఆ॥ దీర్ఘ భుజము చాఁచి♦దితివంశ్యుఁ డేసిన, యలుఁగు లొడిసి పట్టి ♦ యతని నేసి
వానిరథము తురగ♦పంక్తితో సారథిఁ, జావమోఁదె రామ♦సేవకుండు. ౯-౨౭

ఆ॥ పవన జవన వాజి♦నివహంబుఁ బూంచిన, వేఱు తేరి నెక్కి♦విదిత బలుఁడు
పవనసుతుని మీఁద♦బహువిధ చక్ర స, న్నిభ శరంబు లేసి♦నించి కప్పె. ౯-౨౮

ఉ॥ మారుతి మేనినంటి పలు ♦ మార్గణముల్ తగ వ్రేలుచుండ న
మ్మ్లాతిన సాయకావళుల♦మేను విదిర్చి తోలంచి ధీరతం
దేరికి దాఁటి లోకములఁ♦దేకువ గెల్చిన వానివిల్లు దో
స్సారముచే వడిం దిగిచి ♦ చాఁగఱలాడె నిలింపు లుబ్బఁగ.

ఉ॥ పెళ్ళున చేతి విల్వొఱుగు ♦ భీకర శబ్ద మడంగు నంతలోఁ
దుళ్ళుచు నింద్రు నోర్చిన గు ♦ ద్ధుర సంగరమందు గొన్న పె
నిప్పల్లు ధరించి రావణియు♦నిండు తెగఁ శరరాజిఁ గూర్చి వే
వెల్లిగ నేయ మారుతియు♦వెక్కసపాటున సోలి యంతలో. ౯-౩౦

ఉ॥ లేఖలు సంతసిల్ల వడి ♦ లేచి మహోద్ధతి నార్చి యుల్లస
ద్వ్యాఖరి నొక్కసాలము జ ♦ వంబునఁ గైకొని వేర్చి లోక జీ
వాఖిల భీకరంబుగ సు ♦ రారి శిరంబును చూచి వైచెఁ ద
చ్ఛాఖలఁ జిక్కనొచ్చి వివ ♦ శత్వము నొంది యతండు తేఱుచున్.

చ॥ పటపట పండ్లు గీటుచు ను♦పర్వులు దిగ్భ్రమ చెంది నిల్వ ను
త్కట గిరి కైవడి న్నిలుచు ♦ గాడుపు పట్టి యొడల్ చలించి లం
పటగొనఁ బుంఖపుంఖ మను ♦ బంధముగాఁ గొన రింగు రింగునన్
జటపట శబ్దముల్ పఱవ ♦ సాయక జాలము లేసి నొంపఁగన్. ౯-౩-౨

చ॥ శిరము నురంబు బాహువులు ♦ చివ్వన గ్రుచ్చుచు నొంప నొచ్చి యు
ద్ధురతర రోష భీషణత ♦ దూకొని శ్రీ రఘు వీర బాణ వై
ఖరిఁ జని మారుతాత్మజుఁడు ♦ కర్బురు తోడను వాని తేరి నం
బరమున కేగ మీటి ఘున ♦ బంధుర గర్జ యొనర్చి మించఁగన్. ౯-33

క॥ కనుమూసి తెఱచునంతనె, ఘనుఁ డింద్రజితుఁడు శతాంగ♦గతుఁడై మిన్నె
ల్లను గాంచి నెత్తు రొలుకుచుఁ, దనుకుచు ధరమీఁద బడెడు♦తత్సమయమునన్.

తే॥ ఎక్కుటకుఁ దేరు నెదిరింప♦నుక్కు లేమి, మదిని కుములుచు నప్పం క్తి♦వదనసుతుఁడు
వేఱుమార్గంబు గానమి♦మాఱులేక, చంపు బ్రహ్మాస్త్రమును ప్రయో♦గింపఁదలఁచె

—: హనుమంతుఁడు బ్రహ్మాస్త్రముచేఁ గట్టువడుట :—

మ॥ విరి పువ్వంబులు ధూప దీపములు నై ♦ వేద్యంబు ధ్యానంబుతో
స్థిరభక్తి మది నర్చనల్ సలిపి దృ ♦ గ్దృశ్యాది శశ్వచ్చరా
చర సృష్టిం దగఁజేయు ధాతృశరమున్ ♦ సంధించి భూనాక భీ
కర లీల హనుమంతు బాహువుల ల ♦ క్ష్యం బుంచి యేసెన్ వడిన్.

ఆ॥ అమరు లడల వచ్చి ♦ యయ్యమోఘాస్త్రంబు, నర్పరాజ రూప ♦ సరణి మెఱసి
ఖగకులాధి పతియుఁ♦గదిరి దిగ్భ్రమఁ జెందఁ, బవన సుతుని కేలు♦పట్టి చుట్టె.

మ॥ బల సంపన్న శరీర మావిధమునన్ ♦ బ్రహ్మాస్త్ర బద్ధంబుగా
విలయాంతోగ్ర విధుంతుద గ్రసిత ని ♦ ష్వీర్య ప్రభాయు క్తి మై
నిలకుం ద్రెళ్లిన చంద్రుఁడో యనఁగ ను♦గ్రేక్షాంశుఁ డవ్వేళ నొ
త్తిలి వెన్నంటిన ధర్మదేవతయు నా ♦ కృం బొంద భూమిం బడెన్.

మ॥ వనవాటీ బహిరంగణంబున జగ ♦ త్ప్రాణ ప్రమోదుండు త
ద్ఘనపాశంబు విరించనాస్త్రమనియున్ ♦ దన్మోక్తి, దా నేర్చియున్
వనజాతాసను వాక్యముం దలఁచి ని ♦ ర్బంధంబు నంగీకృతిన్
గనుల న్మూసెను డాసె నింద్రజితుఁడున్ ♦ గాతూహల స్వాంతుఁడై.

మ॥ అసువుల్ దక్కినఁ జాలునంచు వడి ము ♦ స్నత్యంత భీతాత్మలై
దెసలం దూఱిన దైత్య లప్పుడు మహా ♦ ధీరాత్మలై డాసి వె
క్కసమై చుట్టిన నాగపాశమును వీఁ♦కంబట్టి యాడించుచుం
గసి దీఱం గని తిట్టి రార్చిరి మహా ♦ గాంభీర్యముల్ సూపుచున్,

ఉ॥ కోతిబలంబు క్రుంగె నని ♦ కూతలు వెట్టుచు గంతులేయుచుం
బ్రీతి వహించు లంక యొక ♦ భీకర వారిధి పొల్పుదోఁచె న
వ్వాతసుతుం గవించు నహి ♦ వాసుకిఁ బోల నిశాచరుల్ సుర
వ్రాతముఁ బోల నొప్పెనఁగె ♦ వాయుజుఁ డయ్యెడ మందరాద్రినాఁ.

మత్త. నాగపాశ నిబద్ధ మారుతి ♦ నవ్య కాంచన దేహముఁ
బాగుగా గమనించి చూడఁ బ్ర ♦ భంజనుండు కదల్పఁగా
భోగిరాజు కదించి చుట్టిన ♦ భూరి భూధరమో యనఁ
రాగిలెఁ స్థిర చిత్తతఁ రుచి ♦ ర ప్రభా లస దంగితఁ. ౯౪౩

చ॥ పురుషులు చెల్వలుం గలిసి ♦ మూఁగిరి దిక్కులు భూతలంబు నం
బరమును సందులేక వడి ♦ వాయుజుఁ గాంచిరి పొంగియార్చి ర
ప్పుర మపుడొప్పె మున్ను సుర ♦ ముఖ్యుఁడు పట్టువడంగ నైన నం
బరమును సంతసంబు వెఱ ♦ పాటును పొంది రహించు క్రెవడిఁ.

౧౩ పాశముక్తి పటలము (౧౪౦)

సీ॥ వయుఁడు నటకుఁడు ♦ ప్రవేయుఁడు పొడువుఁడు, చీల్వుఁడు ప్రేవులఁ ♦ వేల్వుఁ డనుచుఁ
ద్రెంపుఁడు త్రుంపుఁడు ♦ తినుఁడు మ్రింగుఁడు కొంది, పచ్చడి సేయుఁడు ♦ బ్రదికెనేని
మన జీవితంబులు ♦ మాఁడు ననుచు డాసి, పురుషులు తరుణులు ♦ మునరి కసరి
యిందాఁక నుసుఱుండ ♦ నిత్తురే యనుచును, తలను రోఁకండ్లతో ♦ దంపుఁ డనుచు

తే॥ నగ్నిలోనై చికాల్పుఁడీ ♦ యనుచునంజు, కొనుఁడియుంచు నేలనురాచుఁ ♦ డనుచుఱాలు
కట్టి కడలిఁ ద్రోపుండని ♦ నెట్టుఁ డనుచు, వారివారికిఁ దోఁచిన ♦ పగిది ననిరి.

క॥ నాతఁడిని నాయన్నల, నాతమ్మల నొప్పగించి ♦ నడువు మనుచు వీఁ
డీతీరు రాఁగతము స్వ, ర్గాతుల దీకనుచు వారిఁ ♦ జంపుం డనుచున్. ౯౪౬

ఉ॥ కొండలవంటి దార్ఢ్యము న ♦ కుంఠిత సత్త్వము గల్గు భర్తలఁ
గొండొక వీడియుండ మిఁక ♦ గోడుగ నేడువనేల కోతి పె
న్మండము ద్రొక్కి నిల్చి పెడ ♦ మోములఁ నూడ్తము తాళిబొట్టులఁ
ముండలమైతి మంచు వెత ♦ ముచ్చిరు చెల్వలు పల్వురయ్యెడఁ. ౯౪౭

తే॥ ఈడ్చుకొని పోవువారికి ♦ నెదురు వచ్చు, లంక జనములు నేయు కో ♦ లాహలంబు
పతులు మరణింప విలపించు ♦ సతులకెల్ల, నించుకంత సహూశ్వాస ♦ మెనయఁ జేసె.

ఉ॥ వీరుల గారులఁ హరులఁ ♦ బెంపగు తేరుల నెత్తివైవ బృం
దారకనాథ వజ్రహత ♦ ధాత్రిధరంబులమాడ్కిఁ బడ్డ సిం
గారము గల్గు వీథుల న ♦ గారములఁ గని సంతసిల్లుచుఁ
మారుతి పోవుచుండె నల ♦ మానుష భోజను లీడ్చి త్రోవలఁ. ౯౪౯

ఉ॥ చీమల కూటువల్ ముసరి ♦ చెట్టును చుట్టిన యట్లు సంగర
స్థేమము నొందు బాహువులు ♦ దివ్య భుజంగ నిబద్ధమాట కా
తామణు లారఁ గానక వి ♦ తాకున నీకపి వచ్చె నీడ క
మ్మా! మన కేది దిక్కనుచు ♦ మాసిరి చేష్టలు కొంద అత్తఱిన్. ౯౫౦

చ॥ పలువురు చూచి నివ్వెఱగు ♦ పాటున నేడ్చిరి విహ్వలించుచున్
పలువురు వెక్క నేమిగతి ♦ పట్టునో యంచొగిఁ బాతి రవ్వలన్
బలువురు పాఁపఱాళ్ళు లొక ♦ పాటిమె యంచు వచించి రొయ్యనన్
బలువురు కీరితించి రల ♦ వాయుజ వీర విహార లీలలన్. ౯౫౧

ఉ॥ కొందఱు పిచ్చలించి కని ♦ క్రూర భుజంగమ పాశ మీ మరు
న్నందను మేనఁ బూసరము ♦ నాఁకెముగాఁ బెనవైచినట్టు లిం
పొంద వెలుంగుచుండెను స ♦ మున్నతి నాస్యము సత్ఫలంబులన్
డెందములందు తేఱిచి ఘ♦టించుట మేలని యూడి రయ్యెడన్. ౯౫౨

తే॥ రాజుకడకుఁ గొంపోవుట ♦ రాణకాదు, క్రుంగి వీడుంట కట్టుల ♦ లొంగికాదు
వెనుకయాలోచనము వేఱు♦ నెతలుగలుగు,ననుచువాయుజుఁగని మ్రొక్కి♦యణఁగినారు.

తే॥ వైన తేయుని మించిన♦ బాహుబలులు, దైత్య లేఁబది వేలు గం♦ధవహుతనయుఁ
గట్టినట్టి పాశంబును♦పట్టి లాగి, కొనుచుఁ బోవుచుండిరి వేడ్క♦కొనలుసాగ.

క॥ అంతకుఁడు బల పరాక్రమ, వంతుల దైత్యుల నడంప ♦ స్వాకృతిత్రో రా
స్వాంతమున జడిసి యావహి, వింతగు రూపంబు గొని క♦వించెనో యనుచున్.

చ॥ దనుజ చిరంటికల్ ఘన సు ♦ ధా ధవళంబగు సౌధ వీథుల్
మునుకొను చంద్రశాలలను ♦ ముంగిళులందున దిడ్డియందు వా
దనములు గల్గు చోటుల ము ♦ దం బలరారఁగఁ జూడవచ్చి యా
వనచరుఁ డెందు వాఁ డితనిఁ ♦ బంపిన దెవ్వరొ యండ్రు నివ్వెఱన్.

తే॥ మడఁతి సీత పాతివ్రత్య♦ మహిమచేత, రేఁపఁగా ఖండపరశు వీ♦కృత్రిమంపు.
రూపుగొని యందమైన లం♦కాపురంబు, మాలుపంబూని వచ్చెఁ గాఁ♦బోలుననిరి.

తే॥ అమరకాంతలు విద్యాధ♦రాంగనలును, భుజగకన్యలు చక్కఁరఁ♦బోఁడులైన
సిద్ధవనితలు మత్తకా♦శినులు జక్కఁ, నులును కలకలమని వచ్చి♦యెలసిచూచి.

తే॥ వారిధిని యోగనిద్ర నొ♦ప్పారుచక్రి, సృష్టికర్తయై వెలయు♦శివిరించియుఁ బగ
పూని తమతమ రూపములే♦మాని యొక్క, దేహముంగొని భూమికి♦దిగిరో యనిరి.

ఉ॥ దైత్యులు దైత్యకామినులు ♦ దక్కఁగఁ దక్కిన యక్ష కిన్నరా
దిత్య భుజంగ సిద్ధ సుద ♦ తీమణు లెల్లరుఁ గాంచి డెందమం
దత్యనురాగలై కనుల ♦ నశ్రులు నించిరి ధారణీ సుతా
నిత్యహితంబు గోరుటనో? నిర్మల ధర్మము నాశ మాటనో? ౯౬౦

క॥ వీరుఁడు మారుతి యిదియే, కారణముగ నిట్లి వేఁకు ♦ గాక చనుచు లం
కా రమణుం గాంచుట నా, కారయ లగ్గనుచు నెంచి♦యటులే యరిగెఁ. ౯౬౧

ఉ॥ నాజనకుండు వాయు కరు ♦ ణఁ రఘురామ పదారవింద హృ
త్పూజను తల్లి రాముసతి ♦ పూర్ణమతిఁ దయసేయు దీవనఁ
జేజె లొనంగు నద్వరము ♦ చేతను వారిజగర్భ నస్త్ర మి
యోజనె త్రెంచికోఁగలను ♦ ప్రోద్బల పద్ధతిఁ జేయ నియ్యెడఁ. ౯౬౨

తే॥ రాక్ష సేంద్రుని సంధించి ♦ రాజిత గతి, నెల్ల రెఱుఁగంగ రఘురాము♦నీడ్యశక్తి
సంభవించు పరిస్థితుల్♦చక్కఁదెలుప, దిటవు చెడి జానకిని వీడఁ♦దివురవచ్చు.

ఉ॥ అంతియకాక వాని సచి ♦ వాప్త చమూబల సంపదాళియుఁ
సంతనగా నెఱుంగనగుఁ♦జక్కటి దెల్పఁగవచ్చు రావణ
స్వాంతము జాడయుఁ దిటవు ♦ సంస్థితి గానఁగవచ్చు వాఁడు త
త్స్వాంతము దాఁచినఁ మొగము ♦ తప్పక చెప్పఁదె యెల్ల రీతులఁ ?

తే॥ వాలి నిధనంబు మతి సాల♦భంజనంబు, వానర బలంబు రవిజు న♦వార్యగరిమ
తెలియఁ దెలుపఁగవచ్చును♦ తెలిపినంత, మదికి నాటినఁ జెడుగులు♦మానవచ్చు.

ఉ॥ కావున నేగుఁటే తగిన ♦ కార్యము రామ పరాక్రమ స్థితుల్
రావణుఁ డాలకించి తగు ♦ రాణఁ జరించిన లెస్స కాదయే
నావలఁ గొంచెకొంచెముగ ♦ నబ్బిన దానవసేనఁ గూల్చి ధా
త్రీవరుఁ జేరుఁటే తగిన ♦ తీరని మారుతి యేగె వారితో. ౯౬౬

ఆ॥ గొప్పసేన తన్ను♦గొలిచి రా వృషభంబు, పగిదిఁ గట్టువడిన♦వాయుసుతుని
రాజ సౌధమునకు♦రాణతోఁ గొంపోయె, నెల్లవారు చూడ♦నింద్రజిత్తు. ౯౬౭

క॥ దూతలు మున్నుగ వెసఁ జని, దై తేయప్రభుని గాంచి ♦ తలిరుచు భక్తిఁ
వాతూలి కట్టువడె జల, జాతాసను నస్త్రమునఁ బొ♦సంగఁగ ననుడుఁ. ౯౬౮

తే॥ వినిన యతఁ డుత్సహించి య♦వ్వినుచునారి, కిచ్చె దిగ్గజ రదనంబు♦లీడ్చికొన్న
తారహారంబు తనఱొమ్ము♦సూర చంద్ర, రహిత గగన స్థలంబను♦రహి వెలుంగ.

తే॥ అమిత కౌతూహలమున బొ♦హాలి వొంగ, గందొవలు వికసింప లం♦కావిభుండు
సత్వరంబుగ మీ రేగి చంపకుండఁ, గోఁతి నిటకుఁ దోడ్తేరఁ బ♦ల్కుఁడని పంపె.

క॥ వార్తాహరు లరిగి విభుని, వార్తను తనయునకుఁ దెలుపఁ♦బరవిన యది య
వ్వార్తపురమెల్ల నది పిని, యార్తిని మదిగుంది సీత♦యమిత వ్యథచే. ౯౭౧

ఉ॥ కావలిగల్లు నీవనముఁ ♦ గాడుగఁ జేసెను పట్టవచ్చు దై
త్యావళిఁ గూల్చెనంచు విని ♦ యప్పటి కప్పుడ సంతసించితిఁ
బోవని యిట్టి యాపదల ♦ పాలగుటం దలపోయ దుర్విధుల్
పోవవు నన్ను వీడి యని ♦ బుద్ధిఁ దలంచెద నంచుఁ గుందుచుఁ ౯౭౨

ఆ॥ ఒడలు ధూళిఁ బ్రుంగ♦నొడిదంపుఁ జిత్తంబు, పొగచు కరణి నొప్పి♦భూమిపుత్రి
చెడుగు మృగయుచేతఁ♦జిక్కిన పోతంబు, కొఱకు నేడ్చు నాంసి♦కరణి వగచె.

తే॥ మింటి నంఱుడి పొడవగు♦మేను గలిగి, సర్వ విద్యల నేర్చిన♦చదురు గలిగి
జలధి దాఁటిన యలవును♦బలువు గలిగి, యక్కటా! చిక్కితివె యొక♦యసురచేత

చ॥ తగవె జయించు నిక్కమను ♦ తద్జ్ఞుల పల్కులు పొల్ల యయ్యె నీ
దగు బలశక్తి లిక్కరణి ♦ నాతెనె? పాపమె గెల్పు నొందెనే?
జగతిని ధర్మమే నిలువఁ ♦ జాలక తాతెనె? యక్కటక్కటా?
నెగుళులపై నెగుళ్లు లిటు ♦ నిల్వునఁ గాల్చునె నన్ను నిచ్చలున్? ౯౭౫

ఉ॥ ముద్రిక నిచ్చి ప్రాణములు ♦ ముచ్చట నిల్పిన నీకుఁ బ్రీతివై
భద్రములం జరాయువును ♦ పల్కితి నయ్యది తప్పదంచు నీ
క్షుద్రుల గీటడంప భుజ ♦ శూరతఁ జూపఁ దలంచి యిట్లు సో
పద్రవ మార్గగుండవయి ♦ ప్రభ్బు గడించితి వాయునందనా! ౯౭౬

మత్తం. ప్రాణదాతవు నీవు నాపడు ♦ పాటు లచ్చటఁ దెల్పి నా
ప్రాణనాథుని తోడి తెత్తువు ♦ రాముఁ డాజిని రావణ
ప్రాణముల్ తొలఁగించి నాచెఱఁ♦బాపునే యని యో జగ
త్ప్రాణనందన! నమ్మియుండఁగఁ ♦ బాడు చేసితి వన్నియున్. [వడిన

తే॥ అనుచుఁ బలువార్త లాడుచు♦మనసు కరఁగఁ, ప్రౌఢములు చలింపఁగఁ గేవు♦కట్టు
గోవువలెఁ దపించుచు ప్రమంగి ♦ కోమలాంగి, సీత మేదినిపై సొమ్మ♦సిల్లి వ్రాలె

ఆ॥ అట మహాత్ముఁడైన♦యంజనీ పుత్రకు, నితియఁ గట్టినట్టి ♦ యింద్రజిత్తు
తొలి తపఃఫలమునఁ♦దొడరి జగంబుల, గెలిచినట్టి యసుర♦కొలువుచేరె. ౯౭౮

సీ॥ ముల్లోకములఁ వెల్లు♦ముద్దు చంద్రుండనఁ, గుచ్చి యెత్తిన వెండి♦కొండ యనఁగ
ముత్యాల గొడుగు న♦మున్నతి వెలుఁగఁ జ, క్రవి శూలంబుల♦వ్రణ వితాన
మతివల నఖ రేఖ♦లలరారు వింశతి, బాహుల నంగద ♦ ప్రభలు వెలయ
నురుకోప వహ్ని చే♦నూర్పుల పొగలచే, వడగాలి వడదెస♦నడరె సనఁగ

తే॥ మరకత ద్యుతి ప్రతతితో♦మణుల శోభ, నరకమున కేగి దాఁగిన♦యిరులమింగ
శేషుఁ డన్ని దిక్కులకును ♦ శిరము లలరఁ, ద్రిప్పి పేరోలగంబున♦నొప్పెననఁగ.

ఉ॥ తేర్చి ఖచించినట్టి మణి ♦ దీప్తులు కాసియ నుండి పర్వఁగా
బేర్చి దివాకర ద్యుతిఁ గ ♦ వించు విభూషలు బాహుకీర్తుల
దీర్చి వెలుంగ వారినిధి ♦ దివ్య సువర్ణ గిరీంద్ర శృంగముల్
మార్చి కిరీట పంక్తిగ న ♦ మర్చి ధరించిన చెల్వు దోఁపఁగన్.

ఉ॥ చెందిర వన్నె మీఱు కటి ♦ చేలము కచ్ఛముతో వెలుంగఁ దా
రేందు నర ప్రకర్ష మురు ♦ హీర మణి ద్యుతి నెచ్చరింపఁగా

డాంధ తమంబు సాంధ్య రవి ♦ నంతరమందు ధరించి తారకా
బృందము భూషగాఁగఁ జలి ♦ వెల్లును ఛత్రముగా ధరించెనొ.

తే॥ సారునకు వేదములకు గం ♦ భీరమకును, తావలంబగు మొగములు ♦ దశదిశలకు
దృష్టులం ద్రిప్పు నపుడెల్ల ♦ దిగిభ పాల, కులకు ధ్రువ శేషులకు భీతి ♦ గొలుపుచుండ.

సీ॥ లోకైకనాయకు ♦ కాకుత్థ్సు దేవిని, కాంచిన పిదప నా ♦ గంబునుండి
సత్యమ్ముదాఁక నీ ♦ జగముల తరుణులు, పురుషులవలెఁ దోఁచు ♦ పొలుపు నిలువ
వానర హరి హర ♦ మానవావళి తక్కఁ, బెరవారు కేలోడ్చి ♦ బిరుదులాడ
వేణు వీణాదిక ♦ వినుత రవంబుతో, రంభాదు లించు న ♦ ర్తనము సలుప
లయకు ననుగుణంబుగ మద్దె ♦ లయు ధ్వనింప, హస్తములు నేత్రములు బొమల్ ♦
హారువుమీఱ
మునులు సైతము ముక్తిపై ♦ మనసు రోసి, యీడు మేనకపైఁ జూడ్కి ♦ లలర నిలుప

సీ॥ ఒక మోము పొలయల్క ♦ నూనిన సతి ముఖా, బ్జాత మరంద మా ♦ సక్తి నాన
ఒక మోము తనతోడ ♦ నొగిఁగూడి యలసిన, చెలి యధరామృత ♦ మొలసి యూన
ఒక మోము తనియ గీ ♦ తికఁ బాడు కామినీ, తారుణ్య మోహమ్ము ♦ తంబు నాన
ఒక మోము నర్తన ♦ మొనరించు మగువల, యభినయ రస సుధ ♦ నాస నాన

తే॥ ఒక మొగము వేల్పులకు నాజ్ఞ ♦ లొసఁగుచుండ, నొక మొగము మంత్రణంబుల ♦
నొనరఁ జలుప
నొక మొగముఘోరపాపచి ♦ హ్నికల వెలుప, నొక మొగము జానకీరూప ♦ మూహ సేయ.

తే॥ ధరణిజాత నతీత్వమ ♦ శరధి నీఁది, దరిని చేరు పెట్టని యొక ♦ శిరము దలఁప
మలయజస్తనుల్ తనచుట్టు ♦ నిలిచిచూపు, ముకురమునఁదనసొరొక ♦ మొకముచూడ.

చ॥ తొలఁటను తేనెకై చను మ ♦ ధువ్రతమట్లు ధరాత్మజాతపై
పరుగులు వాఱు డెందమును ♦ భావనసేసి తపించువారు చ
న్నీరులను బొమ్మ బిందువులు ♦ నెట్టన రాలఁ గృశించువారు నొ
తెఱవల చూపు తూపులు ప ♦ దింబది బొమలమీఁద వ్రాలఁగ.

ఉ॥ పుప్పొడిఁ బూసికొంచు మధు ♦ వుం దగఁ ద్రావుచుఁ దమ్మిమొగ్గ ల
ట్లొప్పిన చన్నుదోయి పయి ♦ నొందిన చందనమందు డిందుచున్
గుప్పున వచ్చు తెమ్మెరలు ♦ గొప్ప ప్రతిక్రియ సేయు కైవడిన్
విప్పగు పుష్పబాణ శర ♦ విద్ధ మహా వ్రణరాజిఁ దూఱఁగన్.

తే॥ వాలుగంటుల యూనన ♦ పద్మములకు, భాస్కరుంబోలు వాఁడై సు ♦ పర్వ వరుల
కేలుఁ దామరలకు శశిఁ ♦ బోలియున్న, వైశ్రవసుఁ గాంచె ముంగల ♦ వాయుసుతుఁడు.

ఉ॥ కాంచి భుజంగముం గను ఖ ♦ గప్రవరుం బలె నుగ్రమూర్తియై
సంచిత కర్మబంధముల ♦ జ్ఞానముచే బలె నాగపాశముం

ద్రెంచి విదిర్చి మైథిలికిఁ ♦ దీఱని శోకము గూర్చినట్టి న
క్తంచర నాథుఁ ద్రుంతునని ♦ తత్తఱమందుచు వెండి యిట్లనున్ ౯౯౦

శా॥ నిద్రం బొందిన వాని యూవి గొనుటల్ ♦ నింద్యంబుగా నెంచి యీ
క్షుద్రున్ వీడితి రేయి నిప్పుడొ యిటం♦గొల్వున్న వాఁ డేల య
మ్మాద్రిన్ మానుట వీనిఁ జంపి జనక ♦ త్రాణాథ సంజాతకున్
భద్రంబుల్ సమకూర్చి రామునకు నొ ♦ ప్పుంజెప్పుచే యుక్తమా. ౯౯౧

ఉ॥ రామునిదేవిఁ గైకొని జె ♦ ఱిం బదిలించుటఁ జూచుచున్న దై
త్యామరపాళి యిష్టు కను ♦ లారఁ గనుంగొన వీని శీర్షముల్
దామెనగట్టి యీడ్చికొని ♦ తామరసాక్షుని చెంతకేగ కి
ట్లేమని రిక్త హస్తముల ♦ నేగుదు? నేమని విన్నవించెదన్? ౯౯౨

చ॥ వెదకుచు వచ్చినట్టి యొక ♦ వీర వనేచర ముత్సహించి తా
మది గొను మానినీ మణులు ♦ మస్తములం దగ మోఁదికొంచు ది
క్పదముల కేగఁ బంక్తిముఖు ♦ బంధుర వక్త్రము లుర్వీఁ గూల్చి బె
ట్టిదముగ సింహనాదము ఘ ♦ టించిన దన్న యశంబు పిన్న యే?

చ॥ ఎదుటనె కాంచి దానవ కు ♦ లేశ్వరు జీవము లుజ్జగించి ప్ర
ల్లదములు గొన్ని పల్క మర ♦ లం జనినాఁడనయేని అవ్వయే
కుమరు; నెదిర్చి గెల్వ కిలఁ♦గూలిన యేనియుఁ గీర్తిగాక వే
ఱొదవునె? యెట్టులైనను ఋ ♦ భోన్నతి గల్గుట నిక్క మివ్విధిన్.

తే॥ నాగపాశంబు తెగిపడ♦నగము మీఁది, కుఱుకు మగ సింగముం బలెఁ♦గఱకు టసుర
పైకి లంఘింతునని తల♦పడుచు సుంత, తగదనుచుఁ గూడ వగచె నా♦ఋగ సుతుండు.

మ॥ అమరారాతి వధింపఁదగ్గ సులభుం ♦ డౌనేమి? సాహాయ్య మై
న్యములం జూడ నలంతిఁ బోవఁ డితనిక్ ♦ నక్తంచర శ్రేణి వం
శముతోఁ ద్రెంపఁగ రాఘవుండె తగు; నెం ♦ చక్ సాహసోద్యోగి శ్రే
యసులం గాంచునె? మించిపోవునొకొ దై ♦ త్యాధీశుఁ డింతింతలో?

మ॥ గెలువన్ శక్యముగాదు వీనికి ననున్ ♦ గీర్వాణులుం దోడ్పడన్
బలవంతుండగు వీని నేనును జయిం ♦ పం గాదు డీకొన్న చో
దలఁపం బెక్కు దినంబు లేగు; ధగజా ♦ ధ్యక్షుండు నారాకకై
తలఁకున్ శంకిలు నట్లు సేయుటలు స ♦ త్కర్మంబొకో దూతకున్?

చ॥ జగములు సంతసిల్ల భువి ♦ శాశ్వత ధర్మము పూని నిల్ప న
ప్పగతుని రావణాసురుని ♦ బాహులు శీర్ష ములెల్ల మేదినిం
దెగివడఁ గూల్తు నేనని ప్ర ♦ తిజ్ఞ యొనర్చిన రాము వాక్యముల్
తగ విని యిట్టి నేతకును ♦ తారొకొను టెటి హితంబు నాకగున్?

ఉ॥ మున్మరమైన సంగరము ♦ పూని యొనర్చుచుఁ గాలమెల్ల వ్య
ర్థమ్ముగఁ ద్రోచుచుండిన ధ ♦ రాసుత పక్షము లొక్క రెండె ప్రా
ణమ్ముల నిల్పు దాన నని ♦ నాథుని పేరఁ బ్రతిజ్ఞసేసె నే
నిమ్మొయినైన నాజనని ♦ యీల్గుట నిక్కము నిక్క మక్కటా! ౯౯

తే॥ కాన బవరంబు తగినది♦కాదు నాకు, దౌత్యమే యిందు చూడ ను♦త్తమ మటంచు
నిశ్చయించి రాఘవదూత♦నిర్భయమున, రావణుని కొల్వు లోనికి♦రాణఁ జనియె.

ఆ॥ దానవేంద్రుఁ గాంచి♦తగ నింద్రజిత్తు పా, వనిని చూపి వీఁడు♦వనచరుండు
కాఁడు హరుని వంటి♦కడిమి గలాఁడు వ, నంబుఁ జెఱచి యక్షు♦నలఁచెచెననుడు.

మ॥ కన నుంకించిన నేత్ర తారకలఁ బ♦ల్కిం బూను నాస్యంబునఁ
ఘన ఖద్యోతము లుప్పతిల్లి హనుమ♦ద్గాత్రంబు గాల్పంగ నూ
ర్చిన నిట్టూర్పుల ధూమజాలము వెసం ♦ జిత్రంబుగా నూత్న బం
ధనమై క్రాల దశాననుండు పలికెన్ ♦ దర్పంబుతోఁ జూచుచున్.

చ॥ కులిశివొ శూలివో హరివొ ♦ గూఢ పదాధ్యుఁడవో యముండవో
జలజహితుండవో శిఖివొ ♦ శక్తి ధరుండవో పొట్టి మానివో
పలువలు మాను లిప్పగిదిఁ ♦ బంపిన కృత్తివొ ధాత లంక ని
ట్లలమఁగఁ గొత్తగాఁ బడసి ♦ యంపిన యుద్భట ధైర్యమూర్తివో?

—: హనుమంతుఁడు రావణునకు నీతి గఱపుట :—

చ॥ ఎవఁడవు నీవు? వచ్చుటకు ♦ హేతు వదెయ్యది? పంపినట్టి వా
రెవరు? నిజంబు తేల వచి ♦ యింపుము నావుడు నాంజనేయుఁ డీ
పవిది వచించు నీవనిన ♦ వారల నెవ్వఁడఁ గాను రాజ పుం
గవుఁ డనమాన ధన్వి పసి♦వైి యిట వచ్చిన దూత రావణా! ౧౦౦౪

చ॥ అతఁ డివఁ డంచు వేని యజ ♦ రాదు లజాదులు మాని బృందముల్
తత నుగుణాధ్యులుం బవ మి ♦ ధంబులఁ జర్చ యొనర్చి నేయఁగా
జత పడకుండు నక్కజపుఁ ♦ జక్కటి దీర్ఘఁగ దీక్షపూని యు
ద్ధతిమెయి నుద్భవించిన యు ♦ దార జగత్పరి రక్షకుండగున్. ౧౦౦౫

చ॥ బలము తపఃఫలంబు పరి ♦ వారము ధాత్రివరంబులున్ యశః
కలిత గురుత్వముఁ జయము ♦ గర్వము శౌర్యము ధైర్య కార్యముల్
కలిమియు దుష్టచేష్టలు న ♦ కాండముగా నొక యమ్మతోన యి
య్యిలఁ గలుపం గలట్టి ధను ♦ రింద్రము చేకొనినాఁడు రావణా! ౧౦౦౬

ఉ॥ కాఁడతఁ డాది తేయుఁడును ♦ కాఁడసురుండును కాఁడు దిక్కులుల్
కాఁడల వెండికొండయును ♦ కాఁడు త్రిమూర్తులు కాఁడు దిక్పతుల్

కాఁడు మునీంద్రులుఁ జదలు ♦ కాఁపుల వున్నెము శంబరాదులం
దాడన సేయు నా దశర ♦ థ క్ష్మితిపాలుని పట్టి రావణా! ౧౦౦౭

ఉ॥ జ్ఞానము సర్వశాస్త్రములు ♦ సత్తపముల్ నకలంబు మానుగాఁ
దానెది నిశ్చయించు మదిఁ ♦ దత్పలమే యొసఁగుఁ జగత్త్రయిఁ
మానవమాత్రుఁడా యతఁడు ♦ మైనడి ధర్మము వేద శాస్త్రముల్
వూని నుతించుచుండు పరి ♦ వూతుఁడు నిర్మల ధర్మ మూర్తియుఁ.

సీ॥ వేదంబులందును ♦ వేదశిరస్సుల, యందుఁ బూర్తిగఁ జూడ ♦ నందకుండు
విజ్ఞానమునకును ♦ విజ్ఞాన మగువాఁడు, ముగురు మూర్తులకును ♦ మొదలివాఁడు
మూఁడు కాలములకు♦మూఁడు గుణములకు, మూఁడు తావులకును♦ మొదలివాఁడు
గజరాజుఁ గాచిన ♦ కరుణామయుఁడు సుర, ప్రార్థనంబును విని ♦ వారికొఱకుఁ

తే॥ జక్ర శూల కమండలు ♦ సాధనముల, వదలి విలుదాల్చి ప్రాతవౌ ♦ వటదళంబు
వెండికొండను గమలంబు♦వీడి క్రొత్త, దగు నయోధ్యా పురంబున ♦ నవతరించె.

మ॥ తన పాదాబ్జముల న్నిరంతరము చి ♦ త్తంబందు ధ్యానించు న
జ్జన హృద్వాసుఁడు ధర్మ పద్ధతుల సం ♦ స్థాపించి తాఁబోవు తె
న్నున లోకంబు చరింప దుర్జనతతిఁ ♦ నుగ్గాడి నన్మార్గ వ
ర్తనులం గావ జనించె నాతఁడు జగ ♦ త్రక్షామతిఁ రావణా! ౧౦౧౦

తే॥ అతనిదాసుఁడహనుమంతుఁ♦డంద్రునన్ను,ధరణిజనురోయఁజను హరి♦ వరులయందు
వచ్చె దక్షిణదిశకు మా♦వాలిసూనుఁ, డతఁడు పంప వచ్చిన వాఁడ♦ననుడునతఁడు

ఉ॥ వాలి సుతుండు నిన్ననుప ♦ వచ్చిన దూతవొ నీవు? ధీరుఁడౌ
వాలికి సేమమే? ప్రభుత ♦ పద్ధతిగా నెఱవేఱుచున్నదే?
పోలఁగఁ దెల్పుమా యనుడు ♦ పూత చరిత్రుఁడు రామదూత వా
తూల సుతుండు దంతములు ♦ తోఁపఁగఁ బక్కున నవ్వి యిట్లనున్.

ఉ॥ ఏల భయంబు రాక్షస కు ♦ లేశ్వర! డెందము నిల్వరింపు మ
వ్వాలి దివంబుచేరె రఘు ♦ వర్యుని శాత శరం బొకంట న
వ్వాలి మరించునాఁ డతని ♦ వాలును తోడనె పోయెఁ గ్రమ్మఱిం
జాలదు మాకు నిప్పుడు త్వి ♦ షాంపతి పుత్త్రుఁడు రాజు నావుడున్. ౧౦౧౩

తే॥ వాలి నొక కోలచే నేల♦కూలనేసె? రాముఁ డిపుడేడ నున్నాఁడు♦ రాము దేవి
వెదక నంగదుం డరుదేరు♦విధ మెట్లు? తెలియఁ గోరెద ననుచు వై♦ తేయుఁ డడుగ.

మ॥ ధరజాన్వేషణ తత్పరత్వమునఁ గాం ♦ తారంబులఁ వచ్చు భా
స్కర వంశోద్భవుల రామలక్ష్మణుల వే ♦ డ్కఁగాంచి సుగ్రీవుఁ డ
క్కఱతో స్నేహముచేసి తాఁబడిన దుఃఖంబుల్ ప్రసంగింపఁగాఁ
గరుణాళుండయి రాఘవుండు తునిమెం ♦ గాపేయ రాజ్యప్రభున్. ౧౦౧౫

మ॥ రుమతో రాజ్యరమ రఘూత్తముఁడు కా ♦ రుణ్యంబుతో నిచ్చి మి
త్రముతో నాలుగు మాసము లక్కడపి చే ♦ ర వచ్చియున్నట్టి సై
న్యములం గాంచి ధరాత్మజ వెదక నా ♦ నాదిక్కులం బంప నే
మముతో నేమిట వచ్చినార మిదియే ♦ మాకార్యముల్ నావుడున్.

ఉ॥ మీ కులనాయకుం దునిమి ♦ మీ కపకారము చేసినట్టి ని
శ్శ్రీకునితోడఁ గూడి కుల ♦ శీలము బూదిని గల్పికొంటి ర
స్తోక యశంబుఁ గోలుపడి ♦ తోరపు నిందను మోచినారలే
కాకయు నిట్టులౌటయు జ♦గత్ప్రసిద్ధమె యొండెనంటకా? ౧౦౧౭

ఉ॥ అన్నను చంపఁగాఁ గొలిపి♦యట్టు లొనర్చిన వానితోడనే
మిన్నక మైత్రి చేసికొను ♦ మీప్రభు పంపున నాకుఁ దెల్పఁగా
నున్నది యేది? నీవు దను ♦ జోక్కరముం బొరిపుచ్చ నేలరా?
నిన్ను వధింప జంకకును ♦ నిక్కము తెల్పుము వానరాధమా! ౧౦౧౮

ఆ॥ అనుడు సద్గుణాఢ్యుఁ♦డౌ హనుమంతుడు, పంక్తిముఖుఁడు పల్కు♦పల్కుల విని
యించుకంత వగచి♦యిట్లను మాధ్యస్థ, నీతి దెలుపుటుచిత♦రీతి యనుచు. ౧౦౧౯

తే॥ దూతయై వచ్చినది రవి♦సూతి హేతు, వునఁనె యుక్తంబులును ధర్మ♦వులును నీతి
మంతములు హితములును సం♦భావ్యములును,గలుగు పలుకులు గలవుపెం♦పలరవినుము

ఉ॥ జీవితమున్ విభావితగఁ ♦ జేసితి వించుకయేని రాజ ధ
ర్మావధి గానకుండితి వ ♦ హా! పలుగాకులు నేయు నైచ్యముల్
హావిరిఁ జేసి తిప్డు దిగఁ ♦ బాతెడు వేళయు వచ్చె నైన నో
రావణ! నాదు మాటవిని ♦ రాజ్యము నేలుము కొంత కాలమే. ౧౦_౭౧

ఉ॥ మిక్కిలి కష్టపెట్టినను ♦ మీఱని నిశ్చల మానినీత్వమున్
జొక్కము గాఁగఁ గల్గినది♦శుష్కముగంపెఁ బవిత్ర జానకిన్
జిక్కులపాలు చేసితివి ♦ చిక్కని యింద్రియసాళి గెల్చి పెం
పెక్కఁ దపించి తత్ఫలము ♦ నిట్టులు నాశము సేయ టొప్పునే! ౧౦_౭_౭

తే॥ వఱదఁ బోయెను నీగౌర♦వంబు నేఁడె, యించుకంత శేషించిన♦నీతియు రేపె
నిర్జరుల జయించితి ననీ♦నిష్టనీల్గు, గర్వ మగ్గలమాట నీ ♦ కరణి జరిగె.

ఉ॥ పాపము పుణ్యముగ్ గెలిచి ♦ పైకొన లేదను నార్యవాక్యముగ్
బాపమతిం దలంపక త ♦ పఃఫల సంపద లెల్ల జానకిన్
దాపము పాలుచేసి వితథం బొనరించితి వట్టి కృత్యముల్
నీపయి మాత్రమే చనునె?♦నీ యసురాన్వయమెల్లఁ గాల్పదే? ౧౦_౭౨

చ॥ తగవు తొలంగినట్టి వల ♦ తాపముచే మతి పాడుగాఁగ నీ
జగతిని నిందనొంది మతి ♦ చచ్చి యధోగతి నొందినట్టి పీ

నుఁగుల గణింపఁగాఁ దరమె? ♦ నూల్కొని యొక్కఁడు బొగుపడ్డ వా
డగపడునేమి? లోకముల ♦ నారసినఁ బరమేష్ఠి వంశజా! ౧౧౦_౫౫

ఉ॥ కాంచన కాంచనాంగులెడఁ ♦ గామముగాక మహాంధకార మొ
క్కించుక వేఱు గల్గునని ♦ యెన్న రుదార దయాగుణా న్వితుల్
కాంచన కాంచనాంగులెడఁ ♦ గామము వీడుట గాక వేఱుగా
నంచితమైన తెల్విగల ♦ దంచుఁ దలంపరు తత్త్వ విద్వరుల్ ౧౧౦_౫౬

తే॥ మరులుగొని పరదారపై ♦మనసునిల్పి, యెల్లిదంబొంది బిడియంబు♦కొల్లవిడిచి
మిసిమిమేనుకార్న్యము నొందఁ♦బ్రబ్బునొందు, నీచ పురుషత్వమున మేల్మి♦నగడునేమి?

చ॥ శరధి పరీత భూతలము ♦ జానుగ నేలిన రాజులందు నీ
కరణిని నీతిమంతులును ♦ కానరు వేదము లభ్యసించి యు
త్కురుతర ధర్మముం దెలిసి ♦ యున్నతి నొందిన నీవ యిట్లు వెం
బరవలె నీతిమాఱఁ దగ ♦ వా? తలపోయుము సుంత రావణా! ౧౧౦_౫౭

తే॥ ప్రియము లేని యొకర్తును♦ వేఁడి తెగడు, వడిన పిదప జీవములతో♦బ్రతుకుకంటె
ముక్కు తెగి మనుదశయును♦మురువు గలదె, యనుచుఁ బలుకుటయును యుక్త♦
మగునె చెపుమ?

తే॥ జగములనశింపఁ జేయంగఁ♦జాలినట్టి, భుజములును శిరంబులు వేయి♦పొసఁగియున్నఁ
గావఁజాలునే యవి యూరిఁ♦గాల్ప రేఁగు, నగ్నిలోఁ బడు వలువల♦ట్లగును గాక.

తే॥ మెచ్చి త్రిపుర దాహకుఁడు నీ♦కిచ్చినట్టి, గొప్పవరములు దప్పినఁ♦దప్పుఁగాక
పాడి తప్పని శ్రీరామ♦భద్రుశరము, తప్పునని మదిఁ దలఁచుట♦తప్పు తప్పు.

చ॥ చెదరఁగనీక కావఁదగు ♦ సిగ్గుచెడంగ నహీన రాజ్య సం
పదలు నశింప నీచగుణ ♦ పద్ధతి నన్య సుమాంగి నిట్లు నీ
యెద వలపింతువే మఱియు ♦ నెల్లిదపుం బనులందు చాల బె
ట్టిదుఁడయి యాఱితేఱితి క ♦ డింది యవాంత్రము లబ్బు రావణా!

ఉ॥ పుట్టినవారు పుట్టు చెడ ♦ ముక్తిని సొందినవారు వేల్వులన్
నెట్టి తరించినారలును ♦ నిర్మలబుద్ధులు నీవు తప్ప నే
కట్టిఁడులేని రామపద ♦ కంజయుగంబును విస్మరించు వా
రెట్టులు నెందుఁ బుట్టరిఁక ♦ నెవ్వరుఁ బుట్టనుపోరు రావణా!

ఉ॥ పంబిన రాజ్య సంపదను ♦ బంధు జనంబును జీవితంబులన్
వెంబర విత్తువై చెడఁగ ♦ వీడెద వేల? విదేహకన్య చి
త్తం బుపశాంతి నొంద విడి ♦ దాశరథిన్ శరణంబు వేఁడు వ్య
ర్థంబుగఁ జావనేల? యని♦ తావక మిత్రుఁడు తెల్పె నావుడున్. ౧౧౩౪

తే॥ కొండలంబట్టి తిరుగాడు♦క్రోఁతికాదె? తెలుపఁబంపె నీతాకు నీ♦తులను నాకు
మేలుమేలని వికటంపు♦లీల నవ్వి, నపజయం బెన్నఁ డెఱుగని♦యసురవిభుఁడు.

తే॥ కోఁతి మాటలు మనుజుల♦గురు జయంబు, తోనకుఁగాక యట్లుండనీ♦దూతవగుచు
వచ్చినాఁడవు వనమును♦భంగపఱుప, నేల రక్కసులను చంప♦నేల యనుడు. ౧౦౩

తే॥ నిన్ను చూపు నారెవరు లే♦కున్న కతన, రాక్షసేంద్రు దర్శనము దు♦ర్లభ మటంచు
వనము పాడుజేసితిఁ జంప♦వచ్చువారి, నాత్మరక్షణార్థము చంపు♦ననువువలసె.

తే॥ మరలఁ బాశబద్ధుఁడనై తి♦దరిసెనంబు, కొఱకు నన రావణుఁడు పండ్లు♦కొఱికి వీనిఁ
జంపుఁడన సూనరులు లేచు♦సమయమందు, వీడుఁడని యడ్డువచ్చె వి♦భీషణుండు.

ఉ॥ అన్నకుఁ గేలుమోడ్చి నయ ♦ మూరఁగ నిట్లను వేదశాస్త్రసం
పన్న! తపఃఫలంబున భు ♦ వంబులు సృష్టియొనర్చు ధాతయున్
మన్నన సేయఁగాఁ దగిన ♦ మార్గ మెఱింగి త్రిలోక రాజ్యముఁ
గొన్న మహోయశుండ వొక ♦ కోఁతిని దూతను చంపఁ బూనెదే?

చ॥ అవని నజాండగోళముల ♦ కావల లోపల సత్యధర్మముల్
తవిలిన యెల్ల చోటుల ను ♦ దార గుణాశయులందు చూడగా
యువతులఁ జంపినట్టి జను ♦ లుందురు గాని నిబద్ధి రాయబా
రి వధముసేయు పార్థివ వ ♦ రేణ్యుల నెందును గాన మింతకున్. ౧౦౪౦

చ॥ పగఱి పురంబుచేరి తమ ♦ పంపిన వారల వార్తఁ దెల్పి యా
పగఱికుఁ గల్గు కిన్కలకుఁ ♦ బొల్పుడి సత్యము ధైర్యవాక్కులన్
సొగసుగఁ జెల్పఁబూను మతి ♦ శూరుల నిష్కపట ప్రబుద్ధులన్
దెగఁ దలపోయ నెల్లిదము ♦ తీఁగలు వాఱదె లోక మెల్లెడన్? ౧౦౪౧

మ॥ పెరవారంపిన దూతఁ జంపునెడ వి ♦ ద్వేషంబు శాంతించునే?
పెరుగం బొచ్చునుగాక శాత్రవులకున్ ♦ వృత్తాంతముల్ సేరమిన్
నురుఁగంబొఱిక శత్రుశేష మిల ని ♦ ల్చుంగాన నీతిజ్ఞు లీ
తెరువుం ద్రొక్కరు నింద్యమం చరసి దై ♦ తేయేంద్ర చూడామణీ!

ఉ॥ వీరులు నీతిమంతులు వి ♦ వేకులు ధీరులు రామలక్ష్మణుల్
వారక ముక్కుగోసి తమ ♦ వార్తలు దెల్పుఁగఁ జుప్పనాక నీ
చేరువ కంపినా రటులు ♦ శ్రేయము నాత్మను కోరెదేనియున్
ధీరత నిన్ను దెల్పుఁ జను ♦ దేరఁగ వీడుము నేఁడు మారుతిన్ ౧౦౪౩

ఉ॥ నావుడు లెస్సవల్కితివి ♦ నాణెముగాఁ గపిఁ జంపరాదు నిం
దావహమంచు వాయుసుతు ♦ నారసి నీవు బిరాన నేగి యా
కావరులన్ వనేచర ని ♦ కాయము తోడను తెత్తుగాక దో
సేవకులార! రండితని ♦ చెన్నగు వాలముఁ గాల్చి యంతటన్. ౧౦౪౪

చ॥ పురము జనంబు లీ కపిని ♦ పోలఁగఁ జూడఁగఁ ద్రిప్పి త్రిప్పి యీ
నరుదుల దాఁట వీడుఁడని ♦ చయ్యన రావణుఁ డాడ నింద్రజి
త్తురవడి నాగపాశముల ♦ నూడ్చెను మోఁకులఁ దెచ్చి కింకరుల్
తరముగఁ గట్టి లాగిరి ము ♦ దంబునఁ గేకలు వెట్టు చుద్ధతిన్. ౧౦౮౬

క॥ తేరుల గౌరుల కుదిరల, దారము లుయ్యెలలఁ గట్టు ♦ దారంబులు వే
కూరిచిరి నాఁడు పురమున, దారము కఱవయ్యె వాయు♦తనయుని కతనన్

చ॥ వరములుగాఁగఁ గొన్నవి సు ♦ పర్వులనుండియుఁ దక్కువారలన్
చురమున నోర్చి కైకొనిన ♦ తోరపుఁ బాశము లప్పనంబుగాఁ
బరఁగిన వెల్లఁ దెచ్చి ముడి ♦ వైచిరి కట్టిరి దార కంఠ బం
ధురతర సూత్రరాజములె ♦ త్రుంగక తక్కెను నాఁడు వారిచేఁ. ౧౦౮౭

చ॥ క్రమమును మీఱి తెంచుకొను ♦ కష్టములేకయె నాగపాశముల్
దమకముతో విదిర్చి దీక ♦ దైత్యుల మోదము నొక్క వ్రేల్మిడిన్
జమరుదునా ? యటేల! రభ ♦ సంబున వీరలు తోఁకగాల్చు ను
ద్యమమున లంకగాల్పుమను ♦ దారిని నేర్పుట గాదె యీరయ్య ?

చ॥ అని తలపోసి తా నదను♦కై కనుపెట్టుచు వారుగట్ట దీ
నునిపలెఁ గ్రుంగి ప్రక్కలకు ♦ నొవ్వఁగ నీడ్వఁగ నోర్చి బ్రహ్మవి
ద్యను ప్రకృతిం జయించియు న ♦ తంబు జగజ్జన సంగ్రహార్థమై
యనువుగ లొంగు నుత్తము ర్వి♦యఁ హనుమంతుఁడు లొంగె వారికిన్.

సీ॥ మోకులఁ బట్టి యా♦ప్రముక్కడుల్ ముందటి, కీడ్వ నీడ్చినయట్లు♦ లేగుచుండ
దశముఖ మందిర♦ ద్వారంబు వెలుపలి, కమ్మారుతిని దెచ్చి♦యతనివాలు
నిండ బేలికలు చి♦నింగిన వలువలు, పాగాలు పెద్ద దో♦వతులు చుట్టి
చమురు నేయియుఁ బోసి♦సంపూర్తిగా ముంచి, నిప్పువెట్టి రగిల్చి♦నిగుడఁజేసి

తే॥ కోయనుచు నార్చి పెద్ద మో♦కులను పట్టి, సోకు లీడ్వంగ సాయుధుల్♦సూరెలందు
నడవఁ దేర నడచు గతి♦నడచె హనుమ, చూచు వారెల్లెడల నిండి♦చూచుచుండ.

సీ॥ వనితతో మాటాడి♦వనభంగ మొనరించి, కర్బురవరులఁ బె♦క్కండఁ జంపి
మనుజుల దిటవును♦మన రాజునకుఁ దెల్పి, వచ్చిన కపి తుదిఁ♦దెచ్చుకొన్న
సిలుఁగులఁ♦గనుల వీ♦క్షింతురు రండని, ప్రతిగృహ ద్వారంబు♦పజ్జ నిలిచి
తప్పెటల్ గొట్టుచు♦దనుజులు కొందఱు, ముందుగాఁ జనుచుండ♦మూఁగె జనము

తే॥ వేర్చి రార్చిరి కొందఱు♦భీతి గొనిరి, కొందఱేగి మైథిలికి వా♦క్రుచ్చినారు
వాఁడె దపియించెఁ బలవించె♦వ్రాలె నూర్చె, జూత వేదుని ప్రార్థించె♦జనకజాత.

ఉ॥ శ్రీరఘురాముదూత నిటు ♦ చెన్నఁటి సోఁకులు కష్టపెట్ట ని
ష్కారుణికుండవై కనుట ♦ కర్జమె నిర్మల ధర్మసాక్షివై ?

ధారిణి నేఁ బతివ్రతల ♦ ధర్మము దప్పని దాననేని యీ
మారుతికిఁ హిమాంశుక్రియ ♦ మానుగ నుండుము వహ్ని ! మొక్కెదఁ.
తే॥ కుందరదనయౌ సీత యూ♦చందమునను, పలుక భయమంది మనమునఁ♦ బావకుండు
మేను చలిచే గగుర్పా సా♦మిూరి వాల, మెమ్మెలం దాఁకఁ జల్లనై ♦యెసఁగె నప్పుడు.
సీ॥ పెక్కులాడఁగనేల ? ♦భీకర బడబాగ్ని, భూమియందు గల జ్వా♦లాముఖాగ్ని
అమరలోకపుఁ గరా♦ళాగ్నియు మునుల (తే, తాగ్నులు రుద్రు నే♦త్రానలంబు
నరసిజగర్భుని ♦ కరతల వహ్నియు, నర్వాగ్నులును భువిఁ ♦ జల్ల నయ్యెఁ
బిడుగులు చల్లనై ♦ వెలసె జ్యోతిర్మండ, లంబు హిమంబు క్ర♦మంబునొందె
తే॥ కరువఁ గప్పిన కరణి మైఁ♦గప్పినట్టి, యగ్ని కాల్పక యెలయుట ♦ యనిలసుతుఁడు
తల్లి జానకి క్రొత్తడి♦తనమువలన, శీతలం బయ్యెనని సంత♦సించె మదిని.
చ॥ తొలుతటి రేయి తెల్వియెయిఁ ♦ దూఱని చోటులఁ జూపనెంచి కా
వలయు నొకండొకండుగనె ♦ వాడల వాడల మూఢ డానవుల్
తలకొని త్రిప్పుచుండఁ దొలు ♦ తం జను నింద్రియపాళి వెక్కలఁ
మలపున నేగు బుద్ధిక్రియ ♦ మారుతి యేగుచుఁ గాంచె నన్నిటిఁ. గంగి
చ॥ కడపటి వీథిలో నిలిచి ♦ కావలులం గికురించి యేను వీ
డ్వఁడ నదనిద్ది యంచు మదిఁ ♦ బావని భావనచేసి గట్టిగా
వడమును పట్టుకొన్న బవు ♦ బాహులు మిన్నున (వేల లేచి య
చ్చెడుగఱులఁ విదిర్చె వడిఁ ♦ జెట్టునఁ బండులు దుల్చు కైవడిఁ. గంగిఁ
తే॥ విద్రువ రక్కసుల్ భుజములు♦విఱుగ నేలఁ, గూలి మాలిరి పాశ బం♦ధాలతోడ
మింటఁ గానంగ వచ్చె సా♦మిూరి సర్ప, వర్గ పరివృతుండగు ఖగ♦వర్యుఁబోలి.
తే॥ పగఱి త్రిపురముల్ గాల్చిన♦భవుఁడు నతని, సాధనంబులు మిగుల ల♦జ్జను వహింప
పావులకుఁ గాఁపురంబు లం♦కావురంబు, వహ్ని కొసఁగంగఁ దన పెను♦వాలు విడిచె
శా॥ వాలం బప్పుడు వాలె బన్నములు స ♦ ల్పంబూను దైత్యాలితోఁ
బ్రోలిం గాల్చెద నంచు రోష కలిత ♦ ప్రోత్తుంగ కాలానలా
భీలంబైన పరశ్వథంబు గిరిశుఁ ♦ వెన్నంటు చందంబునఁ
జ్వాలాదీర్ఘ కరాళ మాలికలతో ♦ సర్వాంక పోద్వేలమై. గంగిఁ
తే॥ ప్రోలి నన్ని దెసల నొక♦త్రుటిని గాల్చు, కతన వాలంబు పురములఁ♦గాల్పమేరు
ధనువు తెగ తెగలాగి యు♦ద్ధతి మృడుండు, విడుచు వైష్ణవాస్త్రంబన♦వెలసెనప్పుడు
సీ॥ కల్పాంతమందు లో♦కంబులఁ గాల్ప నె, క్కుడు కంటిమంటల♦నడర విడుచు
చెయిది నభ్యాసంబు♦సేయుటఁబోలి య, కుంఠిత బలుఁడు కా♦కుత్థ్సుదూత
గర్వితుఁడైన రా♦కాసుల పురము గా, ల్పఁగ నెంచి తనదు వా♦లంబు పెంచి
మణి కనకాంచితే♦మయముఁగ సురశిల్పి, శిల్ప చాతుర్యంబు♦నిల్పియున్న

తే॥ గొప్ప సౌధంబులను పెను♦కుధరములకు, వజ్రపాతంబుఁబోలి యు♦వ్వాయుసుతుఁడు
వాడవాడకుఁ దిరుగుచు♦మేడమేడ, పైకి లఘించుచుఁ దగిల్చె♦వాలుచిచ్చు.

చ॥ కటికు నిశాచరావళుల ♦ కార్యముచేఁ గ్రతువుల్ త్యజింప దు
ర్భరమగు నాఁకట న్నలఁగు ♦ పావకుఁడుఁ హనుమంతు వాల మా
దరువుగఁ జేసికొంచుఁ బురిఁ ♦ దత్తఱి మ్రింగఁ దొడంగె నగ్రుఁ డా
దరమున విందువెట్టఁ బ్రమ ♦ దంబున లోకము మ్రింగు చాడ్పునన్.

౧౪ లంకాదహన పటలము. (౬౪)

తే॥ భీకరాగ్ని సుందర సౌధ♦వీథులందు, ధ్వజములం గాల్చి పిదప లో♦పలనుచొచ్చి
మేలుకట్ల దహించి కం♦బాల నలమి, కప్పాలం డుల్చి బూడిద♦కుప్పచేసె. ౧౦౬-౩

తే॥ రత్న తోరణ ద్వార వా♦రముల ముసరి,వస్తు జాలంబుఁ గాల్ప లో♦పలి జనములు
వెలికి రాలేక యీవ లా♦వలకుఁ దిరిగి, యలసి సొలసి రోదనచేసి♦యుడఁగి రల్లి.

తే॥మణి కనక వేశ్మ కాంతులు♦మలసి వీవ, మండుచున్న యిండులు మతి♦మండనివని
తెలియఁ జాలక యన్నియుఁ♦ దీఁడిరించి, రగులు కొనెనని యేడ్చిరి♦మగువ లరసి.

తే॥ఫుల్ల మకరంద తుందిల♦పుష్ప కీర్ణ, సుందరోద్యాన కేకులౌ♦మందగమన
లెల్లయెడలఁ బొగలు గ్రమ్మ♦నేది త్రోవ,యనుచుఁ దెలియక పలవించి♦రడలునిండ.

తే॥ స్త్రీల కొప్పులఁ బురుషుల♦సిగలయందు, మిడుఁగుఱులు చేరి చిటపట♦నడరియొడలి
మీఁద విరియఁ గేశములకు♦మిడుఁగుఱులకుఁ, దారతమ్యంబు తెలియక♦తల్లడిల్లి.

తే॥ బ్రహ్మవిద్యచేఁ బ్రకృతి సం♦బంధమూడ్చి, స్వస్వరూప విజ్ఞతనొందు♦జనుల పోల్కిఁ
దద్గృహాగ్ను లాజ్ఞప్తి బం♦ధముల వీడి, స్వస్వరూపంబులొందిన♦సరణి మండె.

క॥ ఆ పొగల గములు వామన, రూపములై యలమి యెసఁగె♦రోచోంతరముల్
శ్రీపతి వామన రూపం, బేపున ముజ్జగము లలమ♦నెసఁగిన మాడ్కిన్. ౧౦౬

క॥ తెల్లిన యేనుఁగులెల్లను, త్రుళ్లుచుఁ దమమేన నిప్పు ♦ తోట్టగిలంగం
దోళ్ళాడి యొఱగి యెమ్మెల, గూళ్లై యైరావతంబు♦కొమరుందాల్చెన్. ౧౦౭

క॥ మంచువలె నడరి ధూమము, మించఁగ నగ్నులును తోట్ట♦మిడుకుచు నెనుముల్
పాంచ స్నేహ నికాయము, సంచున లోఁతైన కడలి♦జలములఁ జొచ్చెన్.

క॥ మిడుఁగుఱులు చిటపటించుచుఁ, బిడుగులవలె నెల్ల కడల♦విరిసి పడుటచేఁ
గడలి జల ముడికె నందుం, దొడిఁబడి జలచరము లవిసి♦తుప్పలు దూలెన్.

ఆ॥ కాఁగి కాఁగి కరఁగి♦కనక పదార్థముల్, వఱద పాతిపాఱి♦వనధిఁ జేరి
కమసలీఁడు కరఁచి♦కడ్డీలు చేసిన, కొమరు చూల్చి మరలఁ♦గోపులయ్యె. ౧౦-౭౩

తే॥ క్షణములో లోకములఁగాల్పఁ♦జాలినట్టి, బెట్టిదపుఁ జిచ్చుచే రత్న♦వేశ్మసమితి
వనములం బలె బొగ్గుల♦వఱుకుఁ గాలి, నిలిచెనే ! పైఁడిమయమాట♦నిలయ మండ.

తే॥అమితముగఁ బొగ లగ్ని వృ♦క్షాదిజగముఁ, గటికి చీఁకటు లలమె లం♦కాపురమున
నాపతాకా రథాంతమై♦స్యందనములు, కాలి బూడిద కుప్పలై♦గాలిఁ గలసె.
తే॥ పానశాలలలో నిల్చి♦పావకుండు, ముక్కఁడులు ద్రావు మద్యంబు♦క్రోలె విడక
యు త్తములు దుష్టులం గూడి♦యుండి నేని, చెడుగు పనుల నభ్యాసంబు♦ సేయరొక్కొ!
ఉ॥ లంకను మ్రింగి మండు నక♦లంక మహోజ్జ్వల వహ్ని వీవ న
ల్వంకలఁ జుట్టియున్న పెను♦వారిధి నీరము త్రెళ్లఁ గ్రాఁగె నా
ఝంకవజీరు జ్వాలికలు♦జిహ్వాలు చాఁపఁగ నీరదంబులక్
గంకణరాజి యత్తెసరు♦కై వడి గ్రాఁగి ధరాస్థలిం బడెక్. ౧౦౨౨

తే॥ ఒడలి నలమిన యగ్ని చే♦నుడికి నింగి, కెగసి రాక్షస్త్రీలు ద♦వ్వులయఁ జూచి
యడవిలోఁ బాఱు వెల్లువ♦యని తలంచి, యెండమావులకడకుఁ బ♦రిత్తినారు
తే॥ మధువసంబుల నిప్పులు♦మలసి రగులఁ, బూలతోఁ గూడియుండిన♦ముసరుఁ దేటు
లంటుకొని వచ్చు దగ్గటి♦మంటఁజూచి, యెట్టి దామరలని యెంచి♦యెగసిపడియె.
తే॥ నాథుఁ డొక కోతిచేఁగూలె♦నాఁ డైనను, జీవితము చెడె వీథులఁ♦జేరరాదు
ఇంటఁ జచ్చుటే తగవని ♦ యెంచి కొంద, ఱసుర కాంత లా నిప్పున♦నడఁగినారు.
తే॥ పూలు మూఁడి పల్లవములు♦బూది యగుచు, దళము లెరిసి కెమ్మలు మండి♦ఫలము
లుడికి
కొమ్మలును పలవలు వేళ్లు♦గూడఁ గాలి, తోఁటలయ్యెను బొగ్గుల♦కూటువలుగ.
తే॥ వనదముల మించుకొని లేచు♦ననల కీల, లలమి స్వర్గముం గాల్చుట♦వలనఁ గరఁగి
కాఱు బంగారు ధారల♦తీరు చూడ, స్వస్తరువు వేళ్లు విడిచిన ♦ చందమొందె.
క॥ భీకర కీలలు లేవ ను, ధాకరుఁడుం గలఁగి యమృత ♦ ధారలు కార్వన్
రాకానుల కొని మేనులు, జోకగ జీవంబు లొందెఁ♦జోద్యముగాఁగన్.
క॥ ఇనబింబము దాఁకఁగ లే, చిన యనలము వలనఁ గాల♦జీమూతంబుల్
గనగన మండెడు బొగ్గుల, యనువుగ నినుఁడొప్పెఁ గరఁగు ♦ నపరంజి యనన్.
తే॥ కాళ్లఁ (తాళ్లను గాల్చి తోఁ♦కలను గాల్చి, మూఁపులం గాల్చి తోళ్లూడ్చి♦
మొగముముట్ల
గాల్వ భద్ర లక్షణ తురం♦గమ్ము లురలి, కుప్పగూలెను నిప్పులు♦కొప్పరింప.
తే॥ జమునిఁ మ్రింగఁ జాలిన నిశా♦చరులు నెగసి, పోవఁజాలక మితిమీఱి♦పొగలు గ్రమ్మ
నూపిరాడక మ్రింగుచు♦ నుక్కిబిక్కి, యగుచుఁ గూలి నాశిల్లి రా♦యగ్నియండె.
చ॥ అసుర లతాంగులన్ బలిమి ♦ నంటి సువస్త్రము లూడ్చి పైఁటలం
దసుకున జార్చి పైనలమి ♦ తక్కక కొప్పులఁ బట్టుచున్ విభా
వసుఁడు భుజంగు పోల్కి నెగఁ ♦ బ్రాఁకఁగ దిగ్భ్రమనొంది చేష్టలున్
వసమఱి లోఁకువై విలయ ♦ భావము నంది కరంగి రచ్చెలుల్. ౧౦౨౩

చ॥ పొడమెను దొండపండుననను ♦ ముత్తెపు బంతు లనంగ నొప్పి సొం
పడరిన విస్మితంబు గల ♦ యంగన లొందిన యల్క తీరఁగా
విడివడియుండి చేరుతఱి ♦ వెన్నెల నాఁజను చేల గాలఁగాఁ
దొడిఁబడి మోద వారినిధిఁ ♦ దూఱుక తూఱిరి దుఃఖవారిధిఁ. ౧౦౮

చ॥ చిలుకలు పంజరంబులనె ♦ చిక్క తపింపఁగఁ గంటినీరు చ
న్నులపయి మిట్టిమిట్టి పడ ♦ నొచ్చుచు నాథులఁ గొంద అంగనల్
వలగొని కౌఁగిలించికొని ♦ వారిదమంనునఁ జంచలా లతల్
మలిగిన కైవడిఁ బొగల ♦ మాటున మున్గిరి దూపటిల్లుచున్. ౧౦౯

తే॥ పెద్ద మేడలు గాలఁగ♦వింటి కెగయు, మగువ లయ్యెడఁ బొగలలోఁ♦దగులుకొనుచుఁ
దెర మఱుంగునఁ దోఁచు పా♦త్రికలఁ బోలి, కానఁబడి కూలి మాలిరి♦కడఁక చెడఁగ.

తే॥అగురు చందనాదికములఁ♦యందు పొడము, తావియలముకొనం బ్రమ♦దావనములు
ప్రళయ వహ్ని నుడుకు నకూ♦పారమట్టు,లుడికి బొగ్గయి మసియయి యుర్వీ గూలె.

తే॥ లోకముల మ్రింగఁజాలిన♦భీకరాగ్ని, విస్ఫులింగ ప్రకీర్ణమై♦విరియఁ గల్ప
కములయందు కాలిన వివి♦కాలకున్న, విఖ్యాయని యెఱుఁగంగరా♦కెనసెఁ బొగలు.

తే॥ కసిమసనఁగి మునిన పొగల్♦కడలినీటి, నింకఁజేయ మీ లవ్వలి♦కేగ మొగులు
గములు తెలియక గిరి శిఖ♦రముల వ్రాలి, రాలు పూలునాఁ బలపల♦రాలిపడియె.

తే॥ అతిశయంబుగ ధూమంబు♦లడరుకతన, వెండికొండ నీలాద్రియై♦వెలిఁగె హంస
గములు కాకులె యయ్యెఁ బొ♦ల్కడలి తక్కఁ, కడలులం బోలె నితరంబుఁ♦దడవనేల?

చ॥ బెడిదపుఁ జిచ్చు మేనులనఁ♦వేఁచఁగ జర్మములూడఁ దప్పికో
దుడుకునఁ బాటి రక్కసులు ♦ దున్నహా తాపము దీఱు కోర్కమ్మో
గడలిసి చొచ్చి మున్గుతఱిఁ ♦ గానఁగనయ్యెను వారికేశముల్
జడలును పర్వి యెల్లెడల ♦ సంద్రమె మండుచునుండు చందమై. ౧౧౫

ఉ॥ కొండికవానిఁ జంక నిడు ♦ కొంచు మఱొక్కనిఁ జేతఁగొంచు నిం
కొండొక బాల వెంటఁబడి ♦ యుమ్మలికించుచు రాఁగఁ జుట్టముల్
గుండెలు బాఁదుకొంచుఁ గడు ♦ గోడుగఁ జుట్టును రా శిరోజముల్
చుండఁగ నుల్మి కొం చసుర ♦ జోటులు వోయిరి వార్ధి దూఁకఁగన్.

తే॥ చాప ముద్గర కుంతాది♦సాధనములు, కరఁగి పాళలై క్రమ్మఱఁ ♦ గార్ముకులకు
వలయు వస్తువులకు ననుగలముగాఁగ, నేరుపడియె మహాయుధా♦గారములను.

మ॥ మగయేన్గుల్ తమదేహముల్ కమరుచున్ ♦ మూఁడంగ నాలానముల్
నిగళంబుల్ పెకలించి త్రెంచికొనుచు ♦ న్నివ్వంద గంధంబుతో
రగులం బోలున యంచు వాఁలములఁ గ ♦ ర్ణద్వంద్వ మల్లార్భ కా
త్తుగఁ దొండమ్ముల నెత్తికొంచుఁ బఱచెన్ ♦ దొట్రిల్లి గీపెట్టుచున్.

మ॥ చదలం బోవఁగనీక ధూమ వితతుల్ ♦ సంధిల్లఁగాఁ బుల్లు లం
గదతోఁ దోయధిఁ గూల వాళ్చరము లా ♦ నందించి భక్షించె ది
క్కొదియుం గానక నొచ్చి వచ్చి శరణం ♦ బిమ్మన్న దీనావళిఁ
మది శంకింపక చంపి సంతసిలు ధ ♦ ర్మభ్రష్టు చందంబునఁ. ౧౦౯

మ॥ జలముం గ్రావి వసుంధరం దడవి భూ ♦ జశ్రేణులం గాల్చి కొం
డలఁ గొల్లాడుచు మ్రింగి కాంచనగిరిఁ ♦ డాకొన్న కాలానలుం
బలెఁ జండంబుగఁ బేర్చి ప్రజ్వరిలి య ♦ వ్వాల ప్రభూతాగ్ని యొ
త్తిలి యాపోవక యాక్రమించె దనుజా ♦ ధీశాను శుద్ధాంతమున్. ౧౧౦

ఉ॥ వేలుపుబోటులుఁ బెర వి ♦ భీత మృగాక్షులు దిక్కు దోఁప కే
లీల మొగఁబుఁవోవు నటు ♦ లే పరుగెత్తిరి సేవసేయు దే
వాలి కకావికం గలఁగి ♦ యార్తత నూడనిఁబాడె దైత్యకా
న్తాలి దివంబుఁ గొల్లయిడు ♦ నాఁటి దశన భజియించి యత్తఱిన్.

ఉ॥ కస్తురియుం గలాపములు ♦ కల్పసుమంబులు కాలి ధూమముల్
నిస్తుల లీలఁ బర్వ మధు ♦ నిర్గత మేఘముఁ బోలు దివ్య ది
వ్యస్తక దేవతా లస ద ♦ నంత సువాసిత కేశ పాశముల్
ప్రస్తుత భంగిగా మతియుఁ ♦ బబ్బె గుమంగుమలాడు వాసనల్.

తే॥ దావ వహ్ని శైలము గ్రమ్మ ♦ శేవ దోఁప, నెవ్వారిని చేరనీయక ♦ యేస కేఁగి
కాల భయదాగ్ని యేడు లో ♦ కములఁ గాల్చు, కరణి మేడ నిలువు లేదు ♦ గాల్చివై చె

శా॥ ఔన్నత్యంబు విశాలముఁ దిటవు నే ♦ డంతస్తులుఁ బ్రబ్బినల్
విన్నాణంబు చెలంగు రావణు లస ♦ ద్వేశ్మంబు చొక్కాటపుఁ
సొన్నంబై తనరారుటఁ గరఁగి య ♦ చ్చుం బోలి హేమాద్రి యు
త్పన్నం బయ్యెనొ దక్షిణంపు దెస న ♦ వ్యస్ఫూర్తి నా రాజిలెఁ.

ఆ॥ దానవేంద్రుఁ డవుడు ♦ దారలతోడఁ బు, ష్పకము నెక్కి తప్పి ♦ బదుకఁ గలిగెఁ
దలఁప నార్వ ననువు ♦ దెలియని చందానఁ, బొలుపు గలుగు లంక ♦ బూదియయ్యె.

తే॥ పట్టపగలింటి వేవెల్గు ♦ పగిది మండి, యసుర వర్యుండు సోఁకుల ♦ నట్టిచూచి
విలయకాలంబు డాసెనా? వేఱు హేతు, వుండునే లంక గాలఁ దె ♦ ల్పుండి? యనుడు.

ఉ॥ అన్నలఁ దమ్ములఁ గురుల ♦ నాప్తుల బంధుల నాలు బిడ్డలఁ
బ్రబ్బని వస్తునంపదలఁ ♦ బొసి యలంగుచునుండు దుఃఖ సం
పన్నులు దేవ! యీ కనలు ♦ వానర వాలముఁ గాల్చు మంటచేఁ
గ్రన్ననఁ గాల్చివైచెఁ బ్లవ ♦ గంబనఁ బంక్తిముఖుండు మండుచున్.

ఉ॥ కోతికి నింతశక్తి యొడఁ ♦ గూడుట యెన్నఁడు గాన మీన్పురిఁ
బ్రాతిగ మ్రింగి త్రేనుపులఁ ♦ గ్రక్కుచునున్నది యగ్ని! సాధ సం

ఘాతము మఁడి బూదియయి ♦ గాలికిఁ బోవుచు నుండె! నిర్జర
వ్రాతము నా పరాక్రమము ♦ రట్టొనరించి యలర్చి నవ్వదే?

మేఘనిస్వనము॥

కాల్చిన యగ్నిని ♦ కాంచి వెదకి తే, డుల్చెదఁ బండ్లను ♦ డొక్క యొలిచెదఁ
జీల్చెద డాడలఁ♦జేవ దొలఁచెదఁ, ద్రవ్వెద దేహము♦వీడకుఁ డతనిఁ.

అరవిందము॥

పురము గాల్చిన♦ముక్కడి క్రోఁతిఁ, దెరలం బట్టుఁడు ♦ త్రెంపుఁడు వాలుఁ
సురుఁగం దంచుఁడు♦సున్నము గాఁగఁ, బరఁగఁ ద్రిమ్గుఁడు♦పంతము మీఱఁ.

ఇంద్రమణి॥

అని యసుర విభుం♦డానతి యొనఁగఁ, దనుజ వరులు రౌ♦ద్రస్థితి తోనఁకఁ
విని సెలవనుచుఁ ♦ వీరవచనముల్, మొనసి నుడువుచుం♦బోయిరి పెలుచఁ.

పంక్తి॥ మేర గణింపక ♦ మీఱిన యా, వీరులు తూపులు ♦ విండ్లును సం
భారముగాఁ గొని ♦ వాయుజుతోఁ, బోరొనరింపఁగఁ ♦ బోయి రటఁ.

పంక్తి॥ సారథులం ద్వర ♦ సల్పుచుఁ బె, న్నీరధి పొంగిన ♦ నీటునఁ బెం
పారఁగ నేడుగు ♦ రాథ్యులు సా, మీరిని పట్ట గ ♦మించి రటఁ.

దోదకము॥

సింగిని ధాత్రిని ♦ నిండిరి వ్రాఁతిఁ, బొంగిరి చుట్టుచుఁ♦బోయిరి కోఁతిఁ
ముంగలఁ గాంచిరి ♦ మూఁగిరి త్రిప్పఁ, ఠంగని నారుల ♦ టంకృతు లొప్పఁ.

తే॥ మిగులఁ గనలిన దనుజులు♦మిగిలి తగిలి, పట్టు పట్టుఁడు కట్టుఁడు♦కొట్టుఁడనుచుఁ
జూతు రేల యనుచు డాసి♦చుట్టినారు, కాంచెఁ జిఱునవ్వుతో వారి ♦గాడ్పుపట్టి.

తే॥ చుట్టి డాసిన వీరులు♦చుమ్మ చుట్ట, మండుచున్న లాంగూలంబు♦మలయుఁ జుట్టి
బిగియ నీడిచి పైకెత్తి♦పృథివి మీఁద, మోఁది మోఁది తదాయువుల్♦మూఁడఁజేసె.

క॥ మారుతి మోఁదఁగఁ జచ్చిన, వీరుల రక్తంబు చెదరి ♦ వీథులలో నే
పారిన చండానల మొక, తీరున నొకవంక నాఁకెఁ ♦ దేమ యెలర్పఁ. ౧౧౧౨

తే॥ కంటఁబడు వారిలోపల♦గెంటుకొనక, మిగిలియున్నట్టి మెఱికల♦పగిది నొప్పు
దనుజ లొక్కుమ్మడిం దాఁక ♦ హనుమఁ డంత, యమునికంటెఁ గ్రూరుండయి♦
యడరి చంపె

క॥ జీమూత సన్నిభులు బల, సామర్థ్యంబులు చెలంగు♦సైనికు లిలుగఁ
జేమములు చెడఁగఁ దక్కిన, యామినిచరు లడలి పాఱి♦యడఁగిరి కడలిఁ.

క॥ తడిపెను వాలము పావని, జడధియు నుడుకంగఁ మునుఁగు♦జనములు చావఁ
నుడుకున నాయకు లేడ్వురు, బిడియము చేటనుచు నెదిరి♦ వేసి రిలుఁగులఁ.

క॥ విలువిద్దె నేర్పు చూపిన, బలియుర నేడుగుర నొక్క♦పాదపమునఁ గ
ర్వలి కొడుకు గొట్టె వారలు, పొలిసిరి గ్రుడ్లుఱుక నాల్క♦మొదలికిఁ దునుఁగఁ.

క॥ మింటఁ జనెడి విద్యాధరు, లంటిన పెనునిప్పు లంకఁయంతటఁ గాల్చెఁ
బంటించి కాల్పదది వా, ల్గంటి ధరాజాత యున్న♦కానన మనుడుఁ.

హంసశ్రేణి॥
సంతోషించెఁ♦శ్వసన సుతుండుఁ, స్వాంతం బారఁ♦జనియెను కాంచఁ
శాంతిం బొందెఁ♦జరణ సరోజా, క్రాంతుం డయ్యెఁ♦గలికి యెలర్పఁ.

తే॥ కాంచె జానకి కాంచిన♦క్షణములోన, నారటిల్లిన మానస♦మూఱడిల్లెఁ
జెప్పవలసిన దేమిఁక? సెలవు గొనుచు, మరలె మారుతి తలికి న♦మస్కరించి.

తే॥ పావనుండగు పావని♦తావు విడిచి, మరలె వంచకుల్ కాంచిన♦మన్ని గొందు
రనుచుఁ గాఁబోలు నగ్ని యు♦నందునుండి, చూడ్కికిం గనరాక ది♦చ్చు మొగమయ్యెఁ.

౧౩ శ్రీపాదవందన పటలము. (౯3)

తే॥ వడిగఁ జనవలెనని చేరు♦వం గలట్టి, పర్వతంబును భానుని ♦ పగిదిఁజేరి
హనుమ భువనోదరుండగు హరి విధమునఁ, బెరిఁగి రాముని మదిలోన♦నెరఁగి యెగసెఁ.

చ॥ ఎగసి హిమాద్రి పుత్రు నెడ♦కేగి జనించిన వార్త విన్చి యా
శుగగతి నేగుదెంచి తన ♦ చొప్పు ఫణంబుల నిక్క నెత్తు వ్యా
ళ గణము పోల్క నెత్తి మెడ ♦ లం దిలకించుచుఁ గీశులుండు త
న్నగమును చేరి దూఁకె జత♦నంబున మారుత పుత్రుఁ డత్తఱిన్, ౧౧-౭౭

క॥ నోరులు తడఁబడ నేగిన, కారియ మీఁడేఁటె నన్న♦కౌతుకమునఁ బె
ల్లారవము నేసెఁ బోతము, బారూఢిం దల్లిఁగన్న♦యట్లయి కోఁతుల్. ౧౧-౭౮

సీ॥ కొందఱు డాసిరి♦కొందఱు మ్రొక్కిరి, కొంద ఱేడ్చిరి మేలు♦కొంద అనిరి
కొంద ఱాడిరి మఱి♦కొందఱు పాడిరి, కొందఱు మ్రింగెడు♦కొమరు చనిరి
కొందఱు కౌఁగిలి♦గొనిరి కొందఱు మూఁపు, పైఁగొని యిటునటు♦పరుగులిడిరి
కొందఱు నీమోము♦కొమరు తేటఁదనంబె, తెల్లంబుగా గెల్పు♦దెల్పె ననిరి

తే॥ కనియు పండ్లును మధువును♦గందములును, దెచ్చి యిచ్చిరి కొందఱు♦తివిరి కిసల
మంజరుల వీచి యతని క్లే♦మంబు దీర్చి, రొక్క కొందఱు పాదంబు♦లొత్తినారు.

క॥ కరచరణంబుల నురమున, శిరమునఁ గరతలములందు♦చెందిన వ్రణముల్
పరికించి మనములందున, బరితాపము నొంది రఘు♦భరిత నయనులై. ౧౧౩౦

తే॥ మొదట నంగదునకు మ్రొక్కి♦పిదప జాంబ, వంతున కెఱఁగి తక్కిన♦వారి నుచిత
రీతి మన్నించి మారుతి♦నృపుని దేవి, పంపినట్టి మంగళములఁ♦బలికి యంత. ౧౧౩౧

తే॥ లేచి కేలోగ్గడ్వ నందఱు♦లేచి నిలిచి, కౌతుకంబున సటియించి♦గాడ్పుపట్టి
యేగినది మొదలుగ మఱి♦యింత దనుక, జరిగినది తెల్ప వేఁడిరి♦చనవుతోడ.

మ॥ తెలిపెఁ మారుతి జానకీ హృదయ పా ♦ తివ్రత్య దార్ఢ్యంబు తాఁ
దెలియఁ దేవికిఁ బల్కుటాదిగ మణిం ♦ దీపింపఁ దానిచ్చు న
క్కొలఁదిం దెల్పె దురంబు సాగుటలు ర ♦ క్షో వారముం గూల్చుటల్
దెలుపండయ్యెను తన్ను దాఁ బొగడికోల్ ♦ తీయంబు గాకుండుటఁ.

చ॥ అది విని వారు నీకచట ♦ నల్పులు దైత్యులతోడ సంగరం
బొదవుట మేని గాయములె ♦ యొప్పుగఁ జెప్పెడి లంకఁ గాల్చుటల్
కదిరిన ధూమ జాలములె ♦ గట్టిగఁ దెల్పెను వారి బల్మియుఁ
ముదితను తేరకుండుటయె ♦ పొందికఁ దెల్పెను గాదె పావనీ! ౧౧౩౪

శా॥ కర్తవ్యం బిఁక నేదియుంచు నడుగఁ ♦ గణ్యుండు శ్రీరామ భూ
భర్తం గాంచి యయోనిజాత సుగుణ♦ప్రఖ్యాత యౌ సీత యే
వార్త ల్దెల్పఁగఁ బంపె నయ్యవి మహా♦భక్తిం బ్రశంసించి రా
మార్తిం దీర్చుట యుక్తమౌనని జగ♦త్రాణ ప్రియుం డాడుడుఁ.

తే॥ లెస్సయని వానరావలి♦లేవ వెడలి, రామవిభు ధనుర్మోక్ష శ♦రంబు రీతి
గగనవీథిని చనుచు భా♦స్కరుఁడు నడిమి, సీమఁజేర రా మధువన♦సీమ దిగిరి.

ఉ॥ త్రాణము లింక లేవనుచు ♦ వాడినవాని నొసంగు నో జగ
త్త్రాణ కుమారకా! గడువు ♦ దాఁటినదంచుఁ దలంచి భీతిచేఁ
ద్రాణచెడంగఁ బస్తుపడి ♦ తాతితి మాఁకలి మేరమీఱె నం
త్రాణము సేయుమూ యన న♦తండొగి నంగదు డాసి యిట్లనుఁ.

—: వానరులు మధువనమును పాడుసేయుట :—

తే॥ నీదుసేన లాఁకటఁ గ్రుంగి♦నీరసించె, వీనికిం దగు ఫలములు♦ తేనె నలయు
ననుడు నతఁడును వలసిన♦యంత గొనుఁడి, యనఁగ వనచరు లుత్సాహ♦మందియార్చి.

సీ॥ కీఁచుకీఁచని పెడ♦కేకలు వెట్టుచు, నొకరికి ముందుగా ♦ నొకరు చనుచు
తేనెపెరలు వ్రేలు♦తీయ మామిళ్లున్న, మధువసంబును చేరి♦వ్రాఁకులెక్కి
కొమ్మల విఱుచుచుఁ♦గూలంగఁ ద్రోచుచు మధుపంబులంబోలి♦మలసి మునరి
కడుపారఁ దేనియ♦లడరంగఁ గ్రోలి త్రే, న్చుచుఁ జిట్టుమని యుమ్మ్ల♦చును కడంగి

తే॥ చల్లుకొని వెక్కిరించుచుఁ♦గొల్లగొనుచు, నుత్సహించుచు వ్రేలుచు♦నూఁగుచును గ
దించి దాఁటుచుఁ దోఁకలె♦త్తికొనిపరుగు, లిడుచు దాఁటుచు నంటుచు♦నెలమినాడి.

సీ॥ ఒకఁడురాల్చినపండ్ల♦నొకఁడుకైకొను వాని, నొకఁడులాగునువాని♦నొకఁడుమ్రింగు
నొకఁడుకైకొను తెనె♦నొక్కఁడొడిసికొను, నొకఁడందునోరుంచు♦నొకఁడుత్రోచు

వాలుగేలును గాఁగ♦లీల వ్రేలుదురు వీ, డంగఁ గూలుచు లేచి♦యంగవింత్రు
ఆనంద మానంద♦మని యాడుదురు కేక, లిడుదురు పడుదురు♦వడిగ లేతు
తే॥ రిట్లు కోలాహలంబుగా♦నెనఁగుచుండఁ, గావలీంద్రు పరీక్షించి♦కనలి వచ్చి
యుగ్రశాసను సుగ్రీవు♦నోజ వినరొ? జీవముల నొల్లరో? దుష్ట♦చేష్ట విడరొ?.

చ॥ అని యదలించియుఁ ఫలము ♦ నయ్యెడఁ గాంచక వారలేగి య
వ్వనచర చేష్టలుఁ వనము ♦ పాడొనరించుట ధిక్కరించుటల్
గొనకొని మేటియౌ దధిము ♦ ఖుం గని సర్వము పోలఁదెల్పి వా
రి నడఁచు శక్తి యేల? యెది ♦ రించెడు చేవయు లేదు నావుడుఁ. ౧౧౯౧

తే॥ ఎవ్వ రొక్కఁడి వారలొ? యెటఁగి నారె?, తెలుపుఁడీ చూపుఁ డన వారు♦పలికిరిట్లు
లంగదుం డాదిగాఁగ వి♦ద్యాప్రవీణు, లైన వానర వరులె పో♦యురుగుఁ దెంచి

ఉ॥ అంగదు నాజ్ఞ చేతఁ గలి ♦ యం బడి కొమ్మలఁ ద్రుంచి పండులఁ
ద్రుంగఁగ రాల్చి తేనియలు ♦ తోట్టు పెర ల్విదిలించి పాడు చే
యం గని మేము డాసి ప్లవ♦గాధిపు నాజ్ఞను తెల్పి పొండనఁ
జెంగక మమ్ము దూఱి యటి ♦ చేతుల మోఁదిరి దేవరా! యనఁ.

చ॥ దధిముఖుఁ డుగ్రుఁడై తొడరి ♦ తక్కటి వారలఁ గూర్చుకొంచు న
మ్మధువనిఁ జొచ్చి వాలి మృతి ♦ మర్కట పోత మెఱుంగ దేమొ? యీ
దధిముఖు ముందునా వితథ ♦ దర్పము చూపుట? యంచుఁ ద్రోల నా
ప్రథిత బలుల్ బలీముఖులు ♦ పాఱిరి యంగదుఁ డున్న చోటికిఁ. ౧౧౯౪

ఉ॥ దేవ విభుండు వాలికి న ♦ తి ప్రియమార నొసంగ నెప్పుడుఁ
గావలిగాచు మేము కడఁ ♦ కం బనిసేయఁగ నిగ్రహించి సు
గ్రీవుని చండశాసనము ♦ కీడొనరించెదె? యింత ధైర్యమే?
జీవితమెల్ల నేటికె న ♦ శించెన? ప్రాణము లింత చేదొకో? ౧౧౯౫

సీ॥ అని పెనుగుండు చే♦కొని దధిముఖుఁ డార్చి, వారిపై వైవంగ♦వాలి సుతుఁడు
పాషాణముం దట్టి♦వైచి వానింబట్టి, కొని ప్రభుతోఁ జెప్పి♦కొనుమ యనుచు
మోము నెత్తురు గ్రమ్మ♦ముష్టి ఘాతం బిచ్చి, దధిముఖు వనినుండి♦తఱిమివైచి
వానివారలఁబట్టి♦మేను లిఱియఁగట్టి, నలఁగఁబొడిచి నెత్తు♦రొలుక విడిచి

తే॥ మీరు మీ మొనగానితోఁ♦జేరిపోయి, తెలిపికొనుఁడు దిక్కగుచోటఁ♦దేఱిచూతు
రేని మీ ప్రాణములు పోక♦మానవనుచుఁ, దఱుమ హారలువడఁకుచఁ♦బఱచినారు.

తే॥ ప్లవగములు వసంతములాడు♦పగిదిఁ దేనెఁ, గొల్లలాడి చల్లికొనుచుఁ♦గోసినట్టి
ఫలములనునాయకులకుఁగా♦నక్కలుగనిడుచు, నెండ వేఁడి తగ్గెదుదాఁక♦నుండె నచట.

తే॥ శూలికేనియు నరుదైన♦లీలయనఁగఁ, దోఁచు దుష్కరంబులు రామ♦దూత తీర్చి
యిచట నిటులుండ నితనికై ♦యెదురుచూచు, చుండెనుత్కంఠ భానుకు♦లోద్భవుండు.

ఆ॥ రవిసుతుండు జనక♦రాజపుత్రిని గాంచి, యరసి రండటంచు♦హనుమదాది
వసచరాలిఁ బంపి♦మనుకులాధ్యక్షుని, డెందములర నూఁఱ♦డించుచుండె. ౧౧౮౯
ఆ॥ భానుసుతుఁడు ప్రస్ర♦వణగిరియందుండి, యనునయోక్తు లెన్నో♦యాడుచుండ
రామవిభుఁడు పెక్కు♦ప్రాణంబు లొందిన, తీరుగాఁగ సోలి♦తేఱుచుండె. ౧౧౯౦
ఆ॥ అరయ మూఁడు దెసల♦కరిగిన వానర, వరులు వచ్చి సీత ♦ దొరకదన్న
వార్త కలఁప రామ♦భద్రుఁడు హవనిం, దలఁచి సుంత జీవ♦ములను నిలిపె.
ఆ॥ వనటఁ గుంది భాను♦తనయుని గని మన, యతనమెల్ల విఫల♦మయ్యె నింద
సుస్థిరముగ నిలిచె♦నుడిసెను ప్రాణముల్, మనియు నేను వారు♦గొనున దేది ?
తే॥ గడువు పెట్టిన దినములో ♦ కడచిపోయె, నరయ నేగినవారలో ♦ మరలిరారు
చిక్కలేవేనిఘటియింపఁ♦జిక్కినారొ?మరణమొందిరో?మఱియేమి♦పొరసెనొక్కొ?.
తే॥ ధరజ మరణించె ననువార్త♦మరలివచ్చి, తెలుపుకంపెను చచ్చుటే♦తెఱఁగటంచుఁ
జర్చచేసి ప్రాయోపవే♦శంబు చేసి, రేమొ? వెదకుచునే యుండి♦రేమొ! తెలియ.
తే॥ రక్కసులఁ గని కోపంబు♦మిక్కిలిగొని, ముమ్మరంబుగ జగడించి♦ముగిసినారొ ?
వంచకులమాయఁజిక్కి♦తప్పించుకొనఁగ, లేక చెఱఁజిక్కియచటఁదూ♦లిరొ?మఱేమొ?.
తే॥ గడువు దినములలోన♦క్రమ్మఱమికి, వగచి తనువులపై నాస♦డిగిచి తపము
సేయఁబూనిరో? మఱియేమి♦సిలుఁగు గలిగె? నేమి నీమదిఁ దోఁచు? ది♦నేంద్రతనయ
తే॥ అనుచుఁ బరితపించుచునుండు♦నవసరమున, మోము నెత్తుటితో దధి♦ముఖుఁడువచ్చి
కీశనాథుని సన్నిధిఁ♦గేలుమోడ్చి, వినయ భయ సంభ్రమంబులు♦పెనఁగొనంగ.
తే॥ దేవ! నేఁటితో మధువన♦స్థితి నశించె, ననుడు నాతని రక్తసి♦క్తాననంబుఁ
గాంచి జరిగినదేమి? కా♦వించువార, లెవరొ? తెల్పుమ యనఁగ వాఁ♦డిట్టులనియె.
సీ॥ అంగద జాంబవ♦దాంజనేయ కుముద, నీలాదు లేతెంచి♦లీలఁ బేర్చి
మన మధువనము పా♦డొనరింపఁ దొడఁగిరి, వలదని వారించు♦వారిఁ దతిమి
వాలిసూనుఁడు మిమ్ము♦తేలికగాఁ బల్కి, తన్నాశమునకుఁ బ్రో♦త్సాహమొసఁగఁ
నేనొక శిలగొని♦యేయ నంగదుఁ డడ్డి, తనకరమున దానిఁ♦దట్టివైచి
తే॥ దావపావకువలె మండి♦దఱిసి నన్ను, తాఁచి క్రుమ్మి నెట్టుచు నీవు♦త్వరగఁ బోయి
దిక్కుగలచోటమొఱనివే♦దించుకొనుమ,యనుచునాడవచ్చితి దేవ♦యనుడునతఁడు.
తే॥ సంతసంబున శ్రీరామ♦చంద్రుఁ గాంచి, వసుమతీజాత యుత్తమ♦వ్రతముతోడ
జీవములతోడ నున్నట్టి♦చెలువు దెలియఁ, బలుకుచున్నవి వారల♦తులువపనులు.
తే॥ శుభచరిత్రను బాగుగాఁ♦జూచినాకు, వార లమ్మధువనమును♦పాడుచేసి
తేన లానుట జనకపు♦త్రికను గన్న, కుతుకమునఁనె యీ నిక్కంబు♦కుందు విడుము.
తే॥ అనుడు శ్రీరామవిభుఁడించు♦కంత తనిసి, యేమి తెల్పుదురో వార♦లేగుదెంచి
యని ప్రతీక్షించె నుత్కంఠ♦నర్కసుతుఁడు, దధిముఖుని గాంచి పలికె నా♦దరముమీఱ.

సీ॥ అంగదుండు చెడుగు♦లాచరింపఁడు పాప, నియు జాంబవంతుండు♦నీచమతులు
కారు వారలు రామ♦కార్యంబు తలమోచి, భువియెల్ల ధారణి♦పుత్రి వెదకి
యామెను గొనిపోవు♦నసురుల నాశంబు, గావించి వచ్చిరి♦కడఁక చెడక
కనుక వా రేమిచే♦సినఁ జెల్లుబడి యయ్యె, నదిగాక చిన్న రా♦జంగదుండు

తే॥ అతని నీవెదిరించుట♦యధర్మగునె? ముందు వెనుక లెఱుంగక♦మొనసితింక
మేలు కోరెదవేని య♦వ్వాలిసుతుని, శరణు వేఁడుమ యదె సమం♦జస మనంగ.

తే॥ ముడుఁగు మేనితో వాడిన♦యెడఁదతోడ, వదనమును మూసికొని వన♦పాలకుండు
ప్రభునకుం జూఁగిమ్రొక్కి♦త్పరిజనముల, తోడఁగ్రమ్మఱి మధువనిఁ♦దూఱునంత.

తే॥ అతనిఁగని యంగదుండు క♦ట్టలుక పొంగ, మరలఁదొడరినచో వీని♦మన్ని గొంచు
ననుచు మనమునఁ దలపోయు♦నంత వాఁడు, శరణు శరణ మనుచుఁ బట్టుఁ♦జరణములను.

తే॥ ఎఱుక మాలి చేసిన తప్పు♦మఱచికాను, మనుచు వేఁడఁగ నంగదుఁ♦డతనినెత్తి
మిమ్ముపఱిచినయదియును♦మీరుమఱవుఁ,డనుచునోదార్చియంతట♦హనుమఁగాంచి.

చ॥ గడువు తొలంగె నంచు గతి♦గానని దుఃఖ పయోధి మున్గు మా
కుడుపమువోలె సాయపడి♦యోపికఁ గాచిన యట్లు రాముఁడుఁ
గడ గనకుండు దుఃఖముల ♦ గాసిలకుండఁగఁ దేర్చు ముందుగా
నడువుమ యంచుఁ బల్క రఘు ♦ నాథుని గానఁగ నేగె నాతఁడుఁ.

క॥ సూర్యసుతుఁ డుడిగెఁ గోపము, సూర్యుండును గ్రుంచికొనియెఁ♦జుఱుకుఁదనము నిం
కార్యుని గానఁగఁ బోవుట, కార్యంబని నడచెఁ గపి ని♦కాయంబెల్లఁ.

క॥ అట రాముఁడు రవిసుతు వి, స్ఫుట ఘక్కిం గాంచి వచ్చు♦పుణ్యులు సీతఁ
బటిమం జూచితి మందురొ? యెటఁ గన మందురొకొ! యే మెమొ! యెఱుఁగంగలవే?

తే॥ అనుచు నాతనిఁ బ్రశ్నించు♦నంతలోన, హనుమ దక్షిణ భానూద♦యంబు పగిదిఁ
గానవచ్చె రాఘవుఁడు ను♦త్కంఠతోడ, నతని ముఖ బింబ మెగదిగ♦నరసి చూచె

—: మారుతి శ్రీరామునకు సీతావృత్తాంతము తెలుపుట :—

ఉ॥ మారుతి చేరెఁ జేరి యల♦ఘూన్యపదంబుల ప్రొక్కలేదు పం
కేరుహ సద్మముఁ దొలఁగ ♦ నీఁగిన యిందిర సీత దిక్కు నై
వారము సేసి భూస్థలిని ♦ వ్రాలి నమస్కృతి సేసి కేలు మో
డ్పార ఘటించి పల్కు విన ♦ యంబున మంగళ వాక్యజాలముల్.

ఉ॥ జాడలచేత నింగితము ♦ చక్కఁ నెఱింగెడి రామచంద్రుఁ డా
గాడుపు పట్టి చేష్టలను ♦ గాంచెను జానకి భద్రయుక్తయే
యూడిక లేక యొప్పు సతి ♦ నారసె సీతఁడు నిక్కువంబు నే
నోడక గెల్వఁగంటి నని ♦ యుత్సహనంబు భజించె నయ్యెడఁ. ౧౧౭౨

తే॥ హనుమ చెయ్యూలే కొలతగా♦హరువుగాఁగ, జరిగినది యెఱింగిన రామ♦చంద్రు కనుల
నీరు నిండె బాహువులుబ్బె♦నెంజిలి చనె, వలపు నిండారె; మారుతి♦పలికె నిట్లు.

మత్త॥ కాంచినాఁడ సతీత్వ భూషను ♦ గణ్యవర్తన జానకిన్
గాంచినాఁడ మదీయ దైవముఁ ♦ గన్నులారంగ లంకలోఁ
గాంచినాఁడను శంక వీడుము ♦ కాంచుమా మది నెమ్మదిన్
గాంచితిన్ మఱి మాటలాడితిఁ♦గ్రమ్మఱిల్లితి రాఘవా!

ఆ॥ మీకుఁ దగిన దేవి♦మీ తండ్రి కోడలు, జనక రాజతనయ ♦ యనఁగఁ దగిన
గారవంబుతోడఁ ♦ గ్రాలుచు నున్నది, నీకు భూషణంబు ♦ నాకుఁదల్లి.

సీ॥ బంగారుతో సాటి ♦ బంగారమే తక్క, నన్యంబు జగతి లే♦దనఁగ నొప్పి
తన సాటివారలు♦తాఁదక్క జగముల, నరసిన లేరు లే♦రనఁగఁ దనరి
తన కన్నివిధములఁ♦దగియున్న నిను పోలు, ఘనుఁడు నీకంటెలేఁ♦డనఁగ నమరి
నన్ను పోలిన వారు♦ నాకంటె లేరను, నాణెంపుఁ గీర్తిని♦నాకొనంగె

తే॥ ధరణి జాత ప్రపూత క్రో♦త్తమ్ముల పంట, లోక దీపంబు నిఖిల లో♦కైకమాత
భువనవంద్య క్షేమప్రద♦భూరి సుగుణ, రాశి కరుణామయాత్మక ♦ రామచంద్ర!

సీ॥ నీవు జన్మించిన♦నీకులంబును నీకుఁ, దగినదిగాఁ జేసి ♦ ధరణి తనయ
జనకుని కులమున♦కనుపమ విఖ్యాతి, నాచంద్ర తారార్క ♦ మమర నిలిపి
తన్నెడఁ బాపిన ♦ దనుజుని కులమును, మెప్పుగా సమవర్తి♦కొప్పగించి
యిల్లు వాకిలి వీడి ♦ యిక్కట్టులం బడు, వేల్పుల కొలము జీ ♦ వింపఁజేసి

తే॥ నా కుఁలంబున నాకు మా♦న్యత నొసంగె, నింతకంటె నాయమ చేయ♦నేది గలదు?
చేయవలసిన దెల్లను♦చేసి యుంచె, దానిఁ గాపాడుకొన నీకుఁ♦దరుణ మిచ్చె.

ఉ॥ చూచితి లంకలో భువన ♦ సుందర దేవతయైన జానకిన్
శ్రీ చెలువారు జన్మ కుల ♦ శీల మహత్త్వము భూరి శాంతమున్
బూచు తపఃఫలం బనఁగఁ♦బోలిన భవ్య పతివ్రతాత్వమున్
బైచన నేచి లోకనుత ♦ పద్ధతి నుద్ధతిఁ దాండవింపఁగన్.

ఉ॥ ఆయమ కన్నులందు మన ♦ మందును వాక్కునయందు దర్పకుం
డేయఁగ నైన గాయముల ♦ నెక్కడఁ జూచిన నున్నవాఁడ వ
శ్యాయతనేత్ర నిన్ను విడ♦నాడిన దంచు వచింపఁబూనుటే
న్యాయముగాఁగఁ దోఁప దది ♦ యర్యమ వంశ పయోధి చంద్రమా!

చ॥ తపమె స్వయంబుగాఁ దప ము ♦ దగ్రతఁ జేసి యపూర్వ రూప మా
తపము ఫలంబుగాఁ గొను వి ♦ ధంబున నున్నది భూమిజాత ర
క్తపుల పురమ్మునం గనక♦కల్ప మహీరుహ వాటి లక్ష్మణుం
డుపమరి కప్పియుంచిన తృ♦ణోత్కర భవ్య కుటీరమందునన్. ౧౧౮౦

చ॥ వలవని సుందరాంగులను ♦ బల్మిని దాఁకితి వేని నీతలల్
వలవల వ్రక్కలై పుడమి ♦ వ్రాలఁగఁ జచ్చెద వంచు నుగ్రతన్
జలజ భవుఁ డొనంగె మును ♦ శాపము గావున సీత యున్న భూ
తలమును పెల్లగించికొని ♦ తల్లె నిశాచరుఁ డార్య సన్నుతా!

ఉ॥ తొయ్యలి నాతఁడంటఁ డను ♦ స్తుత్య వచస్సు నజాండ గోళముల్
వ్రయ్యవు శేషు శీర్షములు ♦ వ్రక్కలు గావు సముద్ర నీరముల్
క్రుయ్యవు సూర్యచంద్రులును ♦ గూలదు లోకము మాయదింక నీ
వొయ్యన వీనిఁ గాంచి నిజ ♦ మొప్ప నెఱింగెదు గాక రాఘవా! ౧౧౯-౫

సీ॥ శోకాకులితచిత్త♦కాకుత్థ్సదేవి పా, తివ్రత్య మహిమంబు♦ తేఱుకతన
బ్రహ్మాది విబుధుల♦భార్య లొప్పిదమగు, క్రొత్తడి తనమున♦గురుతగనిరి
శివుని సామేన వ♦సించు నుమాదేవి, శిరమునఁ గూడ వ♦సింపఁదగియె
పంకజాలయ విష్ణు♦వక్షమంటే కాక, వేయి తలల మీఁద♦వెలయఁదగియె

తే॥ పురుషులకు గౌరవముదక్కఁ♦బుడమియందుమానినులకును మానంబు♦మానమయ్యె
మనసు నిలుకడ యందుట♦మానినీత్వ, మహిమ యెల్ల వారలకు న♦మ్మాన్యమయ్యె

శా॥ లంకాపట్టణ మెల్లెడం దిరిగి యిం ♦ డ్లుం జొచ్చి శోధించి యా
తంకం బేమియు లేక రావణుని శు♦ద్ధాంతంబు గాలించి యా
వంకం గల్గు నశోకవాటి నడుమ♦ బాష్పావగా వీచికా
పంక క్షాళిత శుష్క గాత్రిని మహా ♦ భవ్యాత్మికం గాంచితిన్. ౧౧౯-౧౨

మ॥ అకటా! దేవి యనేక రాక్షసుల మ ♦ ధ్యంబందు భూతంబు లం
జిక నొందం గల గర్వ గర్జనముతోఁ ♦ జేకూర్చు నిబ్బందు లో
పికయే చేడియ రూప మొండె ననఁగాఁ ♦ బెంపొందు శాంతంబుతో
నొకటుం డెప్పర మోర్చుచున్నయది నీ ♦ యుద్యోగ మీక్షించుచున్.

చ॥ గురు గుణముల్ స్వభావగతిఁ ♦ గూరిన యుత్తమ సాధ్వి నీపయిన్
హరువుగ నుంచు నత్యతిశ ♦ యాంచిత భావముఁ గన్నులారఁగాఁ
బురికొని కాంచఁగా జగతిఁ ♦ బుట్టుటచే నొకరుండ వీవ పో
పురుషుఁడవై జనించుటకుఁ ♦ బోలిన భాగ్యము నొంది తిమ్మహిన్.

చ॥ దనుజపురంబునం దతుల ♦ ధైర్యము నొందుచు నూర్పు పుచ్చుచున్
బొనుపడి జీవ సంచయము ♦ ప్రుంగుచు నయ్యోలలూఁగ ధైర్య సే
వనములు సేయుచుండెడు సు ♦ పర్వ లతాంగులు మున్ను చూడకుం
డిన నిపు డోర్చునాఁ దృణకు ♦ టిం గనువారలు సాధ్వి తత్త్వముల్.

ఉ॥ దేవిని గాంచఁగాఁ దగిన ♦ తేకువ కాలము వేచియుండఁగా
రావణుఁ డయ్యెడం దొడరి ♦ ప్రార్థనచేసి నమస్కరించి యిం

తోవడి దేవులాడియును ♦ తొయ్యలి వానిఁ దిరస్కరింప నా
పైవడి వాఁడు మైథిలిని ♦ ప్రాణము తీయఁగఁబూనె రాఘవా! ౧౧౫౪

ఉ॥ దేవి పతివ్రతాత్వమును ♦ దీటు గడింపని నీ ప్రసాదమ్ము
గావలియైన ధర్మమును ♦ కావఁగ రాక్షసకాంతలఁ బభూ
తావహ రోష భీషణత ♦ నారసి యామెకు బుద్ధిసెప్ప నా
జ్ఞా విధి సేసిపోయెఁ దద ♦ నంతర మేనును చెంది నెమ్మదిన్. ౧౧౫౫

ఉ॥ నాదగు మంత్రశక్తి కత ♦ నఁ దనుజాంగన లెల్లఁ గూర్కఁగా
మేదినిపుత్రి యత్తఱిని ♦ మేకొని ప్రాణము వీడఁ దీవియల్
మీఁదుగఁ గట్టి కంఠముఁ ద ♦ మిం గొని కూర్పఁగఁ బోవునంతలో
నీదు పవిత్రనామమును ♦ నే వచియింపుచు డాయఁబోయితిన్. ౧౧౫౦

చ॥ జడిగొని బాష్పముల్ గురియఁ ♦ జాల వెతంబడు భూమిజాత న
న్నొడికముతోడఁ గాంచి యిది ♦ యుత్కట రాక్షసమాయ యంచుఁ దా
నెడఁదఁ దలంచియున్ వపువు ♦ నీఁగెడు వేళను రామనామమున్
గడఁకను పల్క యడ్డుపడి ♦ కాచితి వెవ్వఁడ వీవు తెల్పుమా. ౧౧౫౧

చ॥ అనవుడు నేను వూని యడి ♦ యాలము లెల్లను దెల్ప నామియున్
దనుకఁగ నాలకించి తమ ♦ దాసుని చిత్త విశుద్ధిఁ గాంచి పెం
పున నడుగంగఁ బూనునెడ ♦ ముద్రిక నిచ్చితిఁ జెప్పనేల? త
న్మనమున కద్ది యాయు విడు ♦ మందుగ నొప్పెను జానకీశ్వరా! ౧౧౫౨

చ॥ క్షణమున రెండు చూచితిని ♦ సాహసలోచన యంగుళీయమున్
గొని తన యొమ్మునం దడఁచి ♦ కొన్నది నీయెడఁబాటుచేతఁ గ్రాఁ
గిన మది తాఁకుచేతఁ గరఁ ♦ గెఱ మఱి చేతము చల్లఁగాఁగ నం
దనుకఁ గరంగినట్టిది య ♦ వ్యాస్థితి నొందినదయ్య! వెంటనే ౧౧౫౩

మ॥ అపవిత్రుల్ గల పట్టనంబునకుఁ బెం ♦ పారంగ నేతేరఁగా
నపవిత్ర స్థితి నొందె నంచుఁ దన హృ ♦ ర్వాపూర్ణ బాష్పావలిన్
వ్యపనోదం బొనరింప నార్చె నొడలున్ ♦ వర్ధిల్లె నేత్రంబు లా
రుప కుత్కంఠను గాంచె ముద్దులిడె నూ ♦ ర్పుల్పుచ్చె సమ్మోదిలెన్.

సీ॥ పావని నిన్నెడఁ♦బాయుట మొదలుగా, జరిగిన యదియెల్ల♦సారిదిగాఁగ
నెఱిఁగించి తల్లి! నీ ♦ వెట నుండునది యెఱుఁ, గక యింతకాలంబు♦కడచిపోయె
నని నీవు పడు వెత♦లను దెల్ప నామెయు, సాంత్వన మొంది యి♦చ్చటఁ గలట్టి
స్థితిగతు లాలించి♦ దేవియు నచ్చటి, తన స్థితియును నాకుఁ♦దనరఁ దెలిపి

తే॥ యింక నొకనెల జీవించి♦యెట్లో యుందు, నినకు లేశుండు కరుణ వ♦హింపఁడేని
పిదపఁ దనయూన జీవము♦ల్విడుచుదాన, ననుచు నీపాదములకు వం♦దన మొనర్చె.

తే॥ ముదిత తన చేలకొంగున ♦ ముడిచియున్న
ఘన శిరోరత్న మానవా ♦ ల్గా నొసంగెఁ
గన్ను లలరఁ గాంచుమ యని ♦ గాడ్పుపట్టి
జానకీజాని కొసఁగె హ ♦ ర్షము తలిర్ప.

సీ॥ కాంచినయంత రో♦మాంచమయ్యెను మేను, కన్నీరు మున్నీరు♦గాఁగఁ బరవె
భుజములు వక్షంబు♦పూరించెఁ జెమరించె, నూపిరి లోపల♦నూఁబడిల్లెఁ
గామంబు మేలమెల్ల♦సోమించి వర్ధిల్లెఁ, దాపంబు దూపిల్లి♦రూపుమాసె
మోదాబ్ధి మది మున్గె♦ఖేదంబు వడి క్రుంగెఁ, దెలుపంగఁ దరమె యా♦తీరు లెల

తే॥ చేతనున్న చూడామణి ♦ ప్రాఁతచనవు
తోడఁ జూడంగ జానకి ♦ తోల్లిఁ దన్ను
ముదముతోఁ బట్టు కేలె య్య ♦ మొగిఁదనర్చె
ధర్మ సంస్థాపకుండగు ♦ దాశరథికి.

తే॥ అప్పు డంగదాదులు వచ్చి ♦ యనఘులైన
రామలక్ష్మణులకు దిన ♦ రాజ సుతున
కెఱిఁగి తమ కార్యమునఁ గృత ♦ కృత్యులగుటఁ
బూర్ణచంద్రాభ వదనులై ♦ పొలుపు గనిరి.

తే॥ అవల సుగ్రీవుఁ డలరుచు ♦ నవనిజాతఁ
సులభురాలయ్యె మనమిఁకఁ ♦ జూడ ననుడుఁ
గడచెఁ గాలంబు మతియును ♦ కడపవలెనె?
యనుచు రాఘవుఁ డనఁ ద్వర ♦ గొనుచులేచి.

చ॥ తరలఁగ వచ్చు సేన యనిఁ ♦ తప్పెటతోఁ గపివర్గమెల్లఁ ద
త్తఱపడి లేవఁ జూటిరి ము ♦ దంబుగఁ గొందఱు కీశు లంత నొ
త్తరముగ వాహినుల్ గదలె ♦ దర్పముతో వనరాశి పొంగి యా
కరణిని లేచి వచ్చెననఁ ♦ గాఁ దగి దక్షిణ దిఙ్ముఖంబుగన్. ౧౨౦౦

తే॥ తగిన రీతిని ప్రొగాఁ బ్ర ♦ స్థానభేరి
శత్రువులనుండి చెడుగులు ♦ జరుగకుండ
నడపుమా సేనలను దగు ♦ నడవ చూపి
యనుచు నీలు నాజ్ఞాపించె ♦ నర్క కులుఁడు.

చ॥ హానుమఁడు కేలుమోడ్చి యిది ♦ యల్ప వనేచరమంచు నెంచ క
త్యనఘుమతిన్ మదీయ భుజ♦మందు వసింపుము మోతునంచు వం
దన మొనరించి వేఁడ గుణ♦ధాముఁడు రాముడు మంచిదంచు నా
తనిపయి నెక్కె మారుతి యు♦దార గుణంబుల నగ్గలింపఁగన్. ౧౨౦౨

మ॥ అకలంకాత్మక! నాభుజంబుల పయిం♦బ్రౌర్థింతుఁ గూర్చుంపుమా
సుకరస్ఫూర్తి వహింతు నంచు వినతిం♦జూపించుచుఁ వేఁడు వా
లి కుమారుం దగనిక్కి లక్ష్మణుఁడు నో♦లిఁ సైన్య సందోహముల్
ప్రకటానర్గళ రీతి నేగెఁ దగు త్రో♦వ న్నాయకుల్ చూపఁగఁ. ౧౨౦౩

తే॥ గరుడ వృషభ పృష్ఠము లెక్కి ♦ ఘనులఁబోలి
హనుమత్సై నంగదునిసై వి ♦ హారరీతి
రామ లక్ష్మణు లిరువురు ♦ రమణ నేగ
సురలు దీవించి చల్లిరి ♦ సుమ చయంబు. ౧౨౦౪

తే॥ ఊరి త్రోవల నడచిన ♦ నొత్తిడి యగు
నంచు రాముఁ డాజ్ఞాపింప ♦ నలరుఁ దేనె
పండ్లు కందముల్ లభియించు ♦ పర్వతముల
త్రోవ నడచెను గీశ సం ♦ దోహమెల్ల. ౧౨౦౫

తే॥ రాక్షసుల సత్త్వములను ప ♦ రాక్రమముల
వాయు సూనుండు తెలుపంగఁ ♦ భ్రాంతి వినుచుఁ
జాలదూరంబు నడచెను ♦ శ్రమ మెఱుఁగక
కపి సమూహంబు రామ ల ♦ క్ష్మణులతోడ. ౧౨౦౬

తే॥ పొడవు త్రోవను భాస్కర ♦ పుత్త్రితోడ
రామలక్ష్మణుల్ ప్లవగ వ ♦ ర్గంబు తోడ
నడచి కనిరి పంక్తిండవ ♦ నాఁడు తమకు
దారి యొసఁగక నిలిపిన ♦ దక్షిణాబ్ధి. ౧౨౦౭

శ్రీ శ్రీ శ్రీ



శ్రీ రా మ.

కంబ రా మా య ణ ము.

యు ద్ధ కాం డ ము :: పూ ర్వ భా గ ము.

మ॥ విమలంబై యొకటన్న నొక్కటయి వై ♦ విధ్యంబనం బెక్కులై
సుమహత్తై తగునన్న నొనరుచు నె ♦ చ్చోఁగాదనం గానిదై
రమణ నేఁడన నేఁడెయై కలదన ♦ రాజిల్ల నున్నట్టిదై
యమరంగా నెటునమ్మి యేవిధమున ♦ ధ్యానంబు గావింతుమో? ౧

౧ సముద్ర దర్శన పటలము (౧౧)

మ॥ జలనిధి తీరభూమిఁ గపి ♦ సైన్యము చేరఁగ నుత్తరంబున
విలయము వేళ నాశిలని ♦ పృథ్వీధరంబు పయోధి భూమియుం
జులుకన లేచి యాకసము ♦ సూటిగఁదాఁకెను దక్షిణంపు భూ
స్థలియు మహీధరంబొదిఁగి ♦ తాఁ తె రసాతల మంటసిల్లఁగన. ౨

ఉ॥ చిందము వోలు స్వచ్ఛగుణ ♦ శీల మహీజను పాయు పిమ్మటన
బంధుగులైన తామరస ♦ వర్గము కూరికి మోడ్పు సెందు వే
ళం దన కన్ను మూయని ద ♦ త్కమలాక్షుఁ డపారవాహినీ
బృందము తన్ను చుట్టి చరి ♦ యింపఁగ నయ్యెడఁగాంచె వారిధిన. 3

చ॥ అలల సమూహమే విభవ ♦ మైన పయోధి వియోగ మొంది చి
క్కులఁబడి స్వీయతల్పమున ♦ కూరిమిచేఁ జనుదెంచు మాయి ని
శ్చలుఁ డగునంచు బుష్పములఁ ♦ జల్లి యమర్చిన సెజ్జఁబోలె నా
తలమున ఫేన మౌక్తిక వి ♦ తానముఁ జల్లుచుచుండెఁ దెమ్మెరన. ౪

చ॥ బలితపు దుఃఖవార్ధిఁ బడి ♦ బాష్ప జలంబులఁ దేలు సీత నె
వ్వలఁబడి వేఁగుచుంట నప ♦ వాదునకున్ స్మర శాత సాయకా
వలికిని లక్ష్యమైన రఘు ♦ వర్యుని సుందర బాహు యుగ్మమున్
గొలిమిని లేచు నిప్పుకల ♦ కోపునఁ గాల్చెను వార్ధి తుంపురుల్. ౫

చ॥ గుఱుతిడరాక క్రుక్కిన ర ♦ ఘుప్రభుఁగాంచి మనంబు నుంతయుం
గరఁగక భేదబుద్ధిఁ గడఁ ♦ కన్ రొదసేయు మహోబ్ధి నుండి పై

విరియుచునుండు వీచికలఁ ♦ బేర్మి మునుంగుచు లేచి వచ్చుతె
మ్మెర సురపొన్న పుప్పొడిని ♦ మేవక పోవ దొకొక్క సారియున్. ౬

చ॥ పొగడువడఁ శరాసనము ♦ పూనిన బాహులు జానకీ విభో
గ గురుత రార్తిచేఁ గృశతఁ ♦ గాంచి మహీధర సన్నిభంబులై
నెగడుచు నుండు రామ ధర ♦ ణీధవు చెంగట సీత నోటి సో
యగము వహించి కాలుని క్రి ♦ యం గనుపట్టెఁ బ్రవాళ వల్లరుల్. ౭

ఉ॥ మత్తగజేంద్రయాన జన ♦ మాన్య చరిత్ర వసించుచోటు నీ
కిత్తఱి దవ్వులేదనుచు ♦ నిచ్చ గమింపఁగ మాన వీర్యముల్
చిత్తము లాగ మిక్కిలి కృ ♦ శించెడు రాముని చంప నెంచి యో
ముత్తెమ! దైత్య సంగతిని ♦ పూనెదె? జానకి నవ్వుచూపెదే? ౮

ఉ॥ కన్నకుమార్తె శాత్రవుని ♦ కారఁ దగుల్కొని వంతఁ గుందుచున్
గన్నగచాట్లు గొన్నయది ♦ గా యని దుఃఖమునొంది మిక్కిలిన్
గన్నుల నీటి ముత్తెములు ♦ గార్చి కరళ్లను కేలనెత్తి తాఁ
బన్నుగ రామపాదములఁ ♦ బట్టిన యట్ల పయోధి గన్పడెన్. ౯

చ॥ వసుధయె సన్నెకల్లుగ ని ♦ వంబను నీరము చల్లి వార్ధిలోఁ
బొనఁగిన ద్రవ్యముఁ మెదిపి ♦ పొందిక ఫేనము పేరి గందమున్
విసిగి తపించు సూర్యకుల ♦ వీరుని తాపమువోవఁ బూయఁగా
లన దురు వీచికా కరము♦లఁ వడి నూతిన తీరు గన్పడెన్. ౧౦

చ॥ స్తనములు గల్లు కోకిలము ♦ చందము నొందినసీత దుఃఖము
బొనుపడఁ జేయఁ వేల్పులకుఁ ♦ బూర్ణసుఖంబుల నీయ హస్తమం
దున శరచాపము ల్గొనుచు ♦ దుర్దమలీలను దాడిసేయు రా
ముని గని వార్ధి సంతసము ♦ పొంగ నటించిన సారు గన్పడెన్. ౧౨

ఉ॥ వారిధి డాసి రాఘవుఁడు ♦ వారిధి కంటెను మించి మానమ్ము
గూరిమి దుఃఖముల్ మిగులఁ ♦ గూడఁగఁ జేయఁగఁ దగ్గ చెల్వియున్
వారక చిత్తమందు తలఁ ♦ పం దొడఁగెం; ద్రిదశారి లంకలో
మారుతి చన్నమీఁదఁ దన ♦ మంత్రులతోఁ దలపోసి యవ్వలన్. ౧౩

౨ రావణ మంత్ర పటలము. (౧౧౮)

ఉ॥ శిల్పిని మామఁగాంచి కడు ♦ శీఘ్రమ ప్రస్థను గూడి లంక ముఁ
బొల్పుగ నున్న తీరునకు ♦ ముమ్మడుఁగై విలసిల్ల మీ మనఃక
ల్పనము ల్బయల్పడఁ ద ♦ గఁ ఘటియింపుఁడి యన్న వారలుఁ
వేల్పులు భ్రాంతినొందఁ దమ ♦ నేరుపుచూపి సృజించి రత్తఱిన్. ౧౩

క॥ బంగారము మణి సంతతి, రంగారఁగ వెలుఁగు తన పు ♦ రము త్రిదివము క
న్నం గొమరగుటం గాంచి మ, దింగల కోపంబు మానె ♦ దితిజాధిపుఁడున్. ౧౪

చ॥ పరఁగఁ ద్రిమూర్తులందు తొలి ♦ వాఁడగు బ్రహ్మయె ముందు నిల్చి సుం
దరతకు మేరచూపి ఘన ♦ తం దగు శక్తియు నిచ్చె ధర్మముల్
కొఁలవడ లోక జాలములఁ ♦ గూల్చుచుఁ జేయుచుఁ బెక్కుసార్లు చే
దిరిగిన వానికిఁ సాగసు ♦ దేఱని కార్యము లున్నె యిద్ధర? ౧౫

క॥ అరుదుగఁ గట్టిన నగరము, నరుదుగ వీక్షించి నిర్జ♦రారి యజుం బే
రరుదుగ నర్చించి మయున, కరుదగు వస్తువుల నొసఁగె♦నాదరణమునన్. ౧౬

తే॥ మొఱుపువంటి యలల మిఱు♦మిట్లు గొలుపు, కెంపు తాకంబముల దీ ప్తి♦కెరలుచున్న
మండపమున సింహాసన♦మధ్యపీఠి, నిండుకొలువు దీరెను నాఁడు♦నిర్జరారి.

తే॥ సురసతులువై చుచుండు వీ♦చోపు వలనఁ, గదలు పూమాలఁదాల్చిన♦త్రిదశవైరి
సచివు లనుభవవృద్ధులు♦సైన్యపతులు, బంధువులు చుట్టియుండ రా♦వణుఁడు కాంచి.

తే॥తలఁచు కార్యంబు తగిన ప♦ద్ధతిని తెలిపి, వృద్ధ మంత్రుల తలఁపులు♦వేడ్కఁ దెలియ
వెలఁదులను పిన్న వారల♦వేలుపులను, ప్రకృతి జనముల నెల్ల న♦వ్వలికిఁ బంపె.

తే॥ ప్రాభవంబుచే నాజ్ఞ చే♦బంధురముల, తోడ గాలిని సైతము♦తొలఁగఁ బంపి
యనుభవజ్ఞులు వాక్యజ్ఞు♦లైన సచివ, వరులతోడ నాలోచనా♦పరతనొప్పె.

తే॥ వీరులై బహుశ్రుతులయి♦ప్రేమచూపి, గొన్న వారయ్యుఁ దమ్ములు♦కొడుకులట్టి
యాత్మబంధులఁదక్క వే♦ఱైన జనుల, నెల్లరను వెలికంపె స్వ♦హితము గోరి.

ఆ॥ జగము లెల్ల నొక్క♦ మొగినెత్తి వచ్చిన, నలఁపఁదగిన వీర♦నాయకులను
కడలఁ దిరుగుచుండఁ♦గాపుంచె మృగపక్షి, చయము చేష్ట మానె♦జంకునొంది.

తే॥ ఒక్కకోఁతిచే గౌరవ♦ముర్వీ గలిసెఁ, బాఁతనము బలగర్వముల్ ♦పాడుపడియె
నింతకంటె వేఱొండేది♦యెసఁగు సిగ్గు, చేటనుచుఁ బ్రెగ్గడల తోడఁ♦జెప్పఁదొడఁగె.

ఉ॥ అగ్గియె కొల్లవెట్టఁ గపి ♦ యక్కట! యొక్కటి నిప్పువెట్టఁగా
బొగ్గుల కాడె యయ్యెఁ బుర ♦ ముఁ జయభూతి వెలార్చు పెక్కెముల్
బుగ్గిగఁ దూలె బంధులును ♦ పుత్త్రులు మిత్రులు గూలి నార లి
ట్లుగ్గడువయ్యె నిందగొని ♦ యుంటిని నేను శవంబు పోలిక. ౨౪

తే॥ బావులను నిండి నెత్తురు♦పాఱుచుండె, నగ్నియింకను ప్రోలఁ జ♦ల్లాఱ లేదు
అగురు పొగవీచు మగువల♦యలకలందు, చుండు కంపు కొట్టుచునుండెఁ♦జూచినారె?

ఉ॥ ఏవో విశేషకార్యముల ♦ నీడ్యతఁ జేయకయున్న మాన నీ
భూవలయంబునం బొడమి ♦ పుట్టనివారలలో గణింపఁ బా
లై వగఁగుంది నిందయు న ♦ పాఖ్యయుఁ గైకొనినార మాజిలోఁ
జానము వానరుం బొదివి ♦ చంప మిఁ కేమి యొనర్పనేర్తు మో? ౨౬

తే॥ అనుచు రావణుఁ డాడంగ♦నంతరంగ, మందు నొచ్చి సేనాపతి♦యప్పుడు లేచి
కేలుమోడ్చి నామనవిని♦గేలి గొనక, వినఁగ వేఁడెద నని యిట్లు♦విన్నవించె.

ఉ॥ దేవరవా రెఱుంగనివి ♦ తేటిచి చూచినలేవు ధాత్రి మా
యావిధి మానసీయుల న ♦ రాధ్యుల వంచనచేసి జానకీ
దేవినితెచ్చు సేఁత యది ♦ ధీరులపద్ధతి గాదటంచు నాఁ
డే వివరించినాఁడ గణి ♦ యింపక తెచ్చితి రీబెడఁదలఁ. 2౮

చ॥ చెలియలి మోము సారుచెడఁ ♦ జేసి మహాబలులఁ ఖరాదులఁ
గలుషముతోడఁ జంపు కడు ♦ కావరులఁ గసిదీఱ భూమికిఁ
బలి యొనరించి పక్షులకుఁ♦భారణసేయక పాలనంబు దు
ర్బలమయి కూలెనంచు మది ♦ వందుట పోలునె నిన్ను బోఁటికిఁ? 2౯

ఆ॥ చంపఁదగిన చోర♦సంతతి దొరకినఁ, జంప కూరకుంట♦చనదు పతికిఁ
బగఱ గొప్పబలముఁ♦బరికించి పరిమార్ప, కొదిఁగి యుంట పౌరు♦షోచితంబె? 3౦

తే॥ జయము బల విక్రమములు య♦శమ్మగురుత, వేఱుపుల గెల్పు చేతనా? విక్రమంబు
వీడి యోర్చుట చేతనా? వెలసెమీకుఁ, దెలుపుఁడయ్య నిశ్చయముగఁ♦దేటపడఁగ

క॥ పగఁజంపి తృప్తివొందుట, తగవుగఁ దలపోయకిట్లు ♦ తగుసౌఖ్యములం
దగిలినఁ గపి వనితో నిది, తెగునే? తోలుదుమె యెదురు♦తిరిగిన దోమఁ? 3౧

ఉ॥ పోయిన కోఁతి వెంబడినె ♦ పోవుచు దానిని పంపువారి వే
రాయువులం గ్రహించి మది♦నందిన దుఃఖము తీర్ప కివ్విధిఁ
వాయిడి (పేలుచున్న మన ♦ వన్నెయు వాసియుఁ గ్రుంగకున్నె ? పై
నేయది యుక్తమో? యెఱుఁగుఁ ♦ డీ యని యాతఁడు కూరుచుండఁగఁ. 3౨

తే॥ ఒనర సభఁగాంచి పల్కె మ♦హోదరుండు, సైన్యపతి పల్కుచందంబు♦సర్వవిధులఁ
జక్కనైయుండు; నాపల్కు♦సరణి వినుము, తప్పులున్న మన్నింపుము♦దైత్యరాజ!

క॥ అడఁగిరి వేల్పులు యక్షులు, మడఁగిరి పన్నగులు వైరి♦మర్దన ! విడువం
దొడఁగిరి గర్వము లోకులు, కడఁగిరి వడఁకంగ నెదుటఁ♦గన్న త్రిమూర్తుల్.

తే॥ అఖిల జీవంబులం జంపు♦యముఁడుఁ గూడఁ,దనకు నీవ యముఁడవని♦తలఁచి జంకి
నీమహాజ్ఞలఁ దలఁదాల్చి♦నెగడుచుండు, నింతకంటె గౌరవ మింక♦నేది కలదు? 3౪

మ॥ భవుతోడఁ రజతాద్రి నింగి దగులఁ ♦ బాహా బలాధిక్యతల్
మివులం దాలిచి సామగానమున పే ♦ ర్మిఁ శర్వు మెప్పించు దా
నవ వీరా! భవదీయ శౌర్యమహిమఁ ♦ మాతోడఁ గ్రుంగించి యె
క్కున ప్రౌఢోక్తుల నొక్కవంది పగిదిఁ ♦ గ్రోతిం బ్రశంసింతువే? 3౫

ఉ॥ కంటికిఁ గానరాక త్రిజ♦గంబులఁ దప్పి చరించువారు దు
ష్కంటకులై యజేయులయి ♦ కానఁగవచ్చిరె? దోర్బలాఢ్యులై

యెంటని వారిపట్లు వడి ♦ యోచన సేయఁగఁ దగ్గ తీరు చె
న్నంటుల పట్లఁ జేయఁ దగు ♦ నా? యిదిపోలునె నిన్ను బోఁటికిఁ?

ఆ॥ సంకటమ్ము వచ్చెఁ ♦ జూవేది? బ్రదుకేది? యనఁగ నేల? నన్నె ♦ యంపి తేసి
వనచరులను నరుల ♦ వధియించి నీపగ, రూపు మాపి వత్తు ♦ రూఢిగాఁగ. 3౯

క॥ అనుచు మహోదరుఁ డాడఁగ, విని కన్నుల నెత్తు రొలుక ♦ వీక్షించుచు రు
ద్రనిభుండు వజ్ర దంష్ట్రుఁడు, దను జేంద్రుని దిక్కుదిరిగి ♦ తాత్పర్యమునన్. ౮౦

చ॥ మనుజులు వానరుల్ మిగుల ♦ మాన్యత చూపఁగఁ దగ్గవారె? యో
దనుజ వరేణ్యులార! చని ♦ దర్పముతో వెసఁబట్టి మ్రింగుఁ డం
చనుమతి యిచ్చి యిచ్చటనె ♦ హాయి వహించుట మాని యిట్లు మీ
మనమునఁ జింతిలం దగునె? ♦ మాపయి నమ్మిక మీకుఁ బుట్టదో? ౮౧

ఆ॥ ఆజ్ఞ మీఱువారి ♦ నప్పుడ తెగటార్చి, లోకములను మీకు ♦ లోఁగఁ జేయు
నేను మిమ్ము మీఱి ♦ యెన్నఁడు నడచితి? నుత్తరువు నొసంగ ♦ కుండు టేల?

ఆ॥ అనుడు నుండు మనుచు ♦ నావ్రజదంతు నా, క్షేపణంబు చేసి ♦ భూపు మొగము
గాంచి దుర్ముఖుండు ♦ కడు నల్పువలె నుండ, నేల! యనుచు మతియు ♦ నిట్టులనియె,

తే॥ దిక్కరులు దుర్బలంబులై ♦ తేజు మాసె, వేల్పు లఁడిగిరి రజతాద్రి ♦ బెండువడియె
నట్టి నీకు నృపులు కపు ♦ లధికులైన, మెచ్చఁ దగినదే నీ బల్మి ♦ యిచ్చకొలఁది!

తే॥ బాగుగాఁ జూడ నీ తీరు ♦ బలవిహీను, లైన వారల తీరగు ♦ నయ్య నిజము
పగఱు బలవంతులే యైనఁ ♦ బ్రాణరక్ష, ణంబుకై వారి కడఁగి యుం ♦ డంగఁ దగునె?

క॥ మనుజులు నెలుఁగులుఁ గప్పులును, మన కాహారములు; వాని ♦ మార్కొన దిగులుఁ
గొనుదుమయేనిఁ జగమున, మనకంటె వివేకులెవరు? ♦ మగ లెవ్వారల్? ౮౬

తే॥ ఒక్కకోఁతి సంద్రము దాఁటి ♦ యూరఁజొచ్చి, నిప్పు వెట్టి పల్వురఁ జంపి ♦ నెగడి మరలె
రాక్షసులమైన మనకుఁ బు ♦ రంబు వీడి, దాడిసేయుట తగదేమి? దానవేంద్ర!

తే॥ మన పురికి వచ్చి సౌధముల్ ♦ మంటఁ గలిపి, సైన్య బల పరాక్రమమునే ♦ సరణిఁ దెలిసి
ప్రాణములతోడ మరలిన ♦ వారలెవరు, గలరు జగమునఁ గోతి యై ♦ క్కుండు దక్క?

తే॥ తగవు కర్తవ్య జయములఁ ♦ దలఁచి తీరు, మానముగఁ జేయఁ దగ్గది ♦ మనుజవర్యు
లున్న కడ కేగి వారల ♦ యుసుఱు లూడ్చు, పద్ధతియె యొప్పు నన మహా ♦ పార్శ్వుఁడనియె

తే॥ కోఁతి యొక్కటి పురి నాల ♦ గోడు బాల, గోడుగాఁ జేసి పోవఁ గ ♦ న్గొనుచునున్న
మనము పొందక నిజముగ ♦ మానియున్న, వేదతనమేది! నిలిపిన ♦ పేర్మి యేడ?

తే॥ మొదటిపోరున బలహీన ♦ పురుషులొక్క, కొంద ఱా కోతిచేతులఁ ♦ గూలినంత
తక్కువారల చేవయుఁ ♦ దఱిఁగెనేమి? లంకతో శౌర్యమును కాలి ♦ క్రుంకెనేమి?

తే॥ పంపినారలో మనుజులు; వచ్చినదియొ, తరుచరము; చేసినది పుర♦దాహమయ్యో
దానికై దైత్యవర్యులు♦ తలరిరన్న, నింక నేమేమి తొడరునో♦యెన్ననగునె?

తే॥ ఇచట నిలిచి మాటాడుట♦కిష్టపడను, వెంటనే యేగి వారల ♦ పేరు లేక
చేసి తనివారఁ దినుటయే♦చేయఁ దగిన, కర్జమిఁక వేఱు యోచనల్♦కానివనియె.

తే॥ ప్రభువు జంకి కర్తవ్యంబు ♦ ప్రశ్నచేసె, నేగి తలకొక్క దిక్కుగా ♦ నీల్గు టింకఁ
గొదువ! యని విసుగొంది యం♦గదను మండి, చాలునఁ బిశాచుఁడను ని♦శాచరుండు.

తే॥ ఇంతగా విభు పేర్మి శం♦కింతుమేని, కార్య మిదియేని మనకంటె♦ఘనులు వారు
మనము తక్కువ వార మే♦యనుచుఁ బలికె, సూర్య శత్రువనెడు దైత్య♦వర్యుఁడొకఁడు.

క॥ మన మాలోచించెడు నది, మనుజులఁ గూరిచియె కాన ♦ మనచేవయుఁ బా
లన శక్తి చెడియె నను వి, న్నన కిది చాలునని యజ్ఞ♦నాశకుఁ డనియెన్.

తే॥ జ్వలిత నేత్రుఁడౌ శివుపైకి♦జరుగుటన్న, నవ్వఁ దగియుండుఁ గపి పైకి♦నరులపైకి
వెడలుకంటెను వార లి♦వ్వీడు నేరు, నంత కోర్చియుండమని ధూ♦మ్రాక్షుఁడనియె.

తే॥ తక్కువారలు పాము చందమున బునలు, కొట్టి యిదియె లెస్సనుచు వాక్రుచ్చినారు
పిదప నెల్లర వారించి♦వినతి తోడ, నిలిచి కుంభ కర్ణుం డిట్లు♦పలుకఁ దొడఁగె.

—: కుంభకర్ణుఁడు హితము పలుకుట :—

తే॥ వెనుకముందారయఁగలేని ♦పిన్న లెల్లఁ, బలుకుకంటె నూరకయుంట♦ పాడియగును
తమ్ముఁడని యెంతువేని హి♦తమ్ము దెలుపు, వాఁడఁ గటువేని మన్నింప♦వలతు నిన్ను

ఉ॥ పుట్టితి బ్రహ్మవంశమునఁ ♦ బోఁడిమి వేదము లభ్యసించి య
ప్పట్టున విద్యకుం దగిన ♦ ప్రజ్ఞయు శీలము నొందినాఁడ వీ
కట్టిఁడిసేఁత నీకు నవుఁ ♦ గాదనఁజేల? విరాళి వహ్నిపైఁ
బుట్టి నిఁకింత మాత్రయును ♦ పొందకయున్నె ఫలంబు దానిచే? ౬౦

ఉ॥ అందముచిందు లంక యెరి ♦ యంగఁ బ్రభుత్వమె కూలినట్లు నీ
డెందమునం దపించితి క ♦డిందిగ రాముని దేవిఁ దెచ్చు నీ
చందము మంచిదేమి? ములు ♦ చల్ కడుసాపులు పొందఁదగ్గ యీ
నిందకు మించి రోయఁదగు ♦ నీచత ధాత్రి నొకండు గల్గునే? ౬౧

చ॥ నగరము రూపు మాసెనని ♦ నాన వహించెదు ధర్మపత్నిఁ బా
సిగువలు నీపయిఁ రుచిర ♦ మందతర స్మితకాంతు లూన్పఁ న
న్యగరిత కాళ్లపైఁ బడుచు ♦ నోర్వక యామెయుఁ బ్రువ్వఁదిట్ట నో
ర్పుగొని సహించుచుండుటయు♦రూఢ యశంబు నొసంగఁ జాలునే? ౬౨

శా॥ ఏనాఁడిట్టు లధర్మరీతిని కృపా ♦ హీనుండవై క్రొత్తడిఁ
మానంబార్పఁగ నీచపద్ధతుల సం ♦ భావించుచుం దెచ్చితో

యూనాఁడే మన వన్నెవాసి తతిఁగెఁ ♦ హాస్యంబు చేకూరె లో
కానఁ దుష్కృతముల్ పొనర్చి యశమున్ ♦ గాంక్షింపఁగాఁ బోలునే?
చ॥ అకలుషశీలయూ నొకని ♦ యంగనఁ దెత్తము కార నుంతమున్
బ్రకటిత కీర్తిఁ గోరుదము ♦ వాక్కుల శౌర్యము వెల్లడింతమున్
వికలత గూర్చు కామమునఁ ♦ బ్రీతి వహింతము మానవాలికిఁ
గకవిక లౌదమున్ జయముఁ ♦ గాంక్ష యొనర్తము మేలుమేలగున్. 32

ఉ॥ పెద్దలుసేయు కార్యముల ♦ వీఁడితి వంశవినాశ కార్యముల్
పెద్దగఁజేసి తా పయిద ♦ లిడ విడిపించుట యెల్లిదంబుగా
బుద్ధికిఁదోఁచెఁ గాన నిఁక ♦ భూపకుమారులు వచ్చి కీర్తియున్
దొడ్డకుఁబోవఁ జంపినను ♦ దోసమె? నిందయు రాదు ధాత్రిపై. 34

చ॥ వనమున నొక్కఁడే ప్రబల ♦ వాహినిఁగూలిచి తమ్మునుఁజంపి రేఁ
పెను పెనువైర మియ్యదియు ♦ వెల్తిగనున్నది యింక ముఖ్యమా
పని సమరంబు సేయుటకు ♦ వాహిని సిద్ధముచేసి యుంచుటే
మనకు హితంబు; వేఱొకటి ♦ మాన్యత గూర్పదు చింతచేసినన్. 33

తే॥ మనుజు లల్పులేయైనను♦వినుము వారు, వచ్చుదాఁక నో ర్తమయన్న♦వారితోడ
సమరులును లోకములు నొక్క♦టైన యెడల, మనకు నాపద తప్పదు♦దనుజ నాథ.

తే॥ సేన మితిమీఱు వారికిఁ♦జేరుమున్ని, వనధిదాఁటి నేఁడే నర♦వానరులను
అవలికేఁగనీయక చుట్టి ♦ యవియఁజేయు, కర్జమే ముఖ్యమని కుంభ♦కర్ణుఁడనియె.

చ॥ అనవుడు దానవేంద్రుఁ డను ♦ జా! కడులెస్స వచించి తీవు నా
మనమున నున్నవాని ననుఁ ♦ మానములేక గ్రహించి తెల్ల; వే
రనుకొనుటేల? నేఁడె విజ ♦ యధ్వజ సుందర సైన్యరాజితోఁ
జని పగఱిఁ వధించి పెలుఁ ♦ చం జనుదెంచుట మేలు లెండనఁ. 35

—: ఇంద్రజితుని ప్రతాపోక్తులు :—

తే॥ అంత మేఘనాదుఁడు లేచి♦యనియెఁ దండ్రి! నీవ వైళమ దండెత్తి♦నీచజనులఁ
జంపఁ దగినంత స్థితి యేమి♦సంభవించె? మాబలంబులు కృశియించి♦ మాఁడెనేమి!

క॥ భవుఁడును సహస్రసదళ సం, భవుఁడు ప్రసాదించి యొసఁగు♦పాశాదికముల్
మివులఁగల దనుజు లుండిరి, తవిలి యలయుచుండు నొకఁడు♦దానుఁడ నుంటిన్ 20

ఆ॥ మూఁడు లోకములును♦మొదటి వేలుపుతోడ, నెదిరినేని గెలుపు♦నిత్తు నీకుఁ
గాదయేని కొడుకు♦గాను నిజము పులి, కడుపునందు మేఁక♦పొడమునేమి? 21

చ॥ వనచరు లాడిఁ గూలఁగఁ గ ♦ బంధము లెల్లెడ నాట్యమాడఁగా
మనుజులు చింతిలఁ జన న ♦ మాజము జాలి వహించు తీరుతో

జనకజ యేడ్చుచుండఁ గడు ♦ జాల్మిల రాఘవులఁ వధించి నేఁ
డనువుగ వారి శీర్షములఁనర్మిలిఁ గానుక యిత్తుఁ జూడుమా. 23

ఉ॥ చుండు ముఖంబు రోఁతవడఁ ♦ జూచెడు కోఁతులు మన్మహోగ్ర కో
దండ విముక్త చండ నిశి ♦ త ప్రవరంబులు ముంచి నొంచఁగాఁ
బండు లిగిల్చి దిక్కులకుఁ ♦ బాఱుట గాంచి మనంబులోపలఁ
నిండుగ మోదమంది వెస ♦ నీఁగెదు నీదగు చింత చూడుమా. 24

చ॥ కరిఘటలుఁ రథంబులకుఁ ♦ గట్టఁ దురంగములుఁ బదాతులుఁ
బొరపగు పూర్వజన్మ కృత ♦ పుణ్యము రాజ్యములేని శత్రులా ?
విరివిగ గూన్తులైన యట ♦ వీచర వర్గముఁ గూడి గెల్తురా ?
సరినరి యట్టులైన దను ♦ జవ్రజ శౌర్యములేల కాల్పనే ?. 25

తే॥ పాంచ భౌతికమై యొప్పు♦ప్రాణి కోటి, నెల్లఁ గూఁకుడు వేళ్లతోఁ♦గెల్లగించి
నరులు వానరులను వేరు♦ధరణిలేక, చేసి గాక క్రమ్మఱఁగ నా♦సింపఁ జుమ్ము 26

తే॥ అనుచుఁబదములఁబడిలేచి♦యంజలిఁగొని, సెలవు వేఁడఁగ నిఖిలదు♦ష్కృత్యములను
గెలిచి తత్త్వజ్ఞుఁడై లన♦తీర్థ గను వి, భీషణుం డొడుగఁచి యి♦వ్విధి వచించె

—: విభీషణ నీతి :—

చ॥ నెఱి వివరించి పల్క జత ♦ నించిన కుట్టిఁడ ! మూర్ఖబుద్ధివై
నెఱిఁగిన వారిఁబోలె వచి ♦ యింపఁ దొడంగితి రాఁగలట్టి కీ
డెఱిఁగితే? ముందువెన్కలొక ♦ యించుక యూరయ కిట్టు లిచ్చెవై
వెఱి మొఱి పల్కులాడి యొద ♦ వింతువె కార్యము పిల్ల చేష్టలన్ ? 27

ఉ॥ గ్రుడ్డి యొకండు చిత్తరువు ♦ కుంచియతో లిఖియించు తీరుగా
నెడ్డె తనంబునం బలుక ♦ నెంచితి కార్యము చంద మారయన్
దొడ్డ గుణంబులున్ తలఁపు ♦ తోరము కార్య విచక్షణత్వముల్
బిడ్డలకున్ బలంపడునె ? పెద్దల కూటమి నుండఁబోలునే ? 28

చ॥ విమల గుణమ్ములన్ వెలసి ♦ విశ్రుత సత్య పథానువర్తులై
యమరిన పెద్దలేల ? యను ♦ రావళిలో గుణ శీల సంపదల్
క్రమమునఁ బొందుచేతనొ ? తి ♦ రంబుగ వంచన చేతనో ? పరా
క్రమమునఁనో ? మహత్త్వమును ♦ గాంచిరి కొంచఱు నీవ చెప్పుమా?

తే॥ నిర్జగుల మాయచే గెల్చు♦నేర్పు నీకు, నిచ్చినది తపంబో? మతి♦యేదొ?చూడు
కలుషముల నీఁగి ధర్మమా♦ర్గమునఁనడచు, వారెనుమ్ము నీ కొసఁగిరి♦బలము నలఘు.

తే॥ పాప శీలురు జగములఁ♦బరిభవిల్లి, బ్రహ్మ ముఖ్యామరులఁగెల్చి♦పరుసు మురఁ
బాపములఁ జేసి తుదిఁ గూలి♦పడిరిగాక, తిరముగా స్వర్గ మేలిన♦ధీరులెవరు ?

తే॥ పూర్వమును తరువాతను♦బుద్ధి నిలిపి, చెడుగులం ద్రోచి మోక్ష సం♦సిద్ధి గన్న
పెద్దలెందఱు గలరు భా♦వించి చూడ, వారిలో నొక్కరే జెడు♦వారు గలరె?

తే॥ ఎఱుక లేని బాలుఁడ వౌట♦నిట్లుపలికి, తంచు బలయుతు సుతు మంద♦లించి యవల
రావణుం గని పల్కు న♦ర్థంబు గేలి, సేయ కాలింతు వేని వ ♦ చింతు ననుచు.

ఉ॥ తల్లియు నీవె తండ్రియును ♦ దైవము నన్నయు నీవె చూడఁగా
నెల్ల సుఖంబు లీవగుడు♦నింద్రసుఖంబుల నొందుచున్న సం
పల్లలితార్థమా పదవి ♦ పాడఱఁ జేసెద వంచు మించి చిం
తిల్లెద దుష్కృతంబులకుఁ ♦ దీఱికయున్నె నుఁ దేంద్ర భోగముల్? ౮౫

చ॥ చదివినదానికిఁ ఫలము♦సచ్చరితంబున లేదయన్న ని
ష్ఠాదవిన కార్యమందు తగు ♦ యోచన శక్తియు లేదయన్న నో
ప్పిదమగు కార్యనిశ్చయ వి ♦ వేచన లేకయయున్న నానుడుల్
తుదివఱ కాలకించి మఱి ♦ దోసము దోఁచినఁ గోపగింపుమా. ౮౬

క॥ జానకి యను పేరొందిన, మానవతి పతివ్రతాగ్ని ♦ మాడ్చిన యది లం
కా నగరము గాకున్న నొ, కానొక వానరము కాల్చెఁ♦గా యనఁజనునే? ౮౭

క॥ ఎవరెటు యోచించిన గా, రవమును పోఁగొట్టు కొనుట♦రమణుల వలలో
దవిలి; యటుగాక యున్నను, భువికై; యివి రెండు గాక ♦ పుడమింగలదే?

క॥ శరధిపరిఖమగు లంకా, పురి కధిపు తపఃఫలంబు♦పూర్తిగఁ జెడుటల్
నరతరుణి కొక తెక్కె యని, పరులాడఁగ విని సహింపఁ♦బొల్పడ నగునే? ౮౯

క॥ ఉరుతపము చేసి యజుచే, వరములఁ గొనునాఁడు మనుజ♦వర్యులచే నో
టొరయక గెల్వొందుటకున్, వర మడుగవు పొసఁగు నెట్లు♦వారింగెలువన్?. ౯౦

క॥ మనుజుల వలనన్ మన మొం, దిన వానిని చింతసేసి♦తెలుపఁగ వలెనే?
విను వేయికేల వానిం, జెనసి నిలువ కడఁగి తిపుడు♦చేయుట గలదే? ౯౧

చ॥ పొడవయి యంబరస్థలము ♦ మొట్టిన తారగిరిం బెకల్చు నా
డడరి చతుర్భుజుండగు మ ♦ హాత్ముఁడు నంది యొసంగు శాప మి
య్యెడ ఫలియింపఁగాఁ దొడఁగె♦నింతకు హేతువు వాలిచే బలం
బెడలి కృశించునాఁడె గహి ♦ యించితఁ బెద్దలవాక్కు తప్పునే? ౯౩

ఉ॥ నిప్పునఁగూలి ప్రాణముల ♦ నీఁగిన క్రొత్తడి యిచ్చు శాపముల్
దప్పికొనంగ నేర్తు మొకొ? దండడి దుఃఖము నీకుఁ గూర్తు నం
చప్పుడు పల్కు వేదవతి ♦ యంబుజసద్మ యయోనిజాతయై
యిప్పుడు సీతగాఁగ జని ♦ యించె నిజంబిది దానవేశ్వరా! ౯౩

కు॥ దశరథుఁడను నరపతి తన, వశమున నీజగము నడవ♦వర్తించి మహా
యశుఁడయి శంబరుఁ జంపి త్రి, దశపతికిని స్వర్గమును ప♦దంపడి యొసఁగెన్. ౯౪

సీ॥ వృషభ రూపుండైన♦యింద్రుపై జనిదైత్య,కులము రూపడంచు క♦కుత్స్థ నృపుండు
ఉర్వి గోవుగఁ జేసి♦యోషధుల్ పిదికించి, జనులఁ గాచిన పృథు♦చక్రవర్తి
జలనిధిం ద్రవ్విన ♦ సాగరులును గంగఁ, గ్రిందికిఁ దెచ్చు భ ♦ గీరథుండు
పొడమిన కులమునఁ♦బుట్టి జగంబున, శత్రులఁ దునిమి వి ♦ శ్రాంతి నొంది

తే॥ ధర్మముం గాచి న్యాయప♦థమున నిలిచి, యబల కొనఁగిన వరము లే♦దనఁగలేక
సత్యమునకుఁ బ్రాణము వీడు♦జన శరణ్యు, దశరథుని పుత్త్రకులు వారు♦దానవేంద్ర!

క॥ వార లసామాన్యులు ముని, వీరులకును వేలుపులకు♦వేఁతై యెఱుఁగం
గా రాని వారు మన క, ర్కారంభముచేత నులభు ♦ లైరి మనుజులై. ౯౬

తే॥ బ్రహ్మతోడ స్పర్ధించి ప్ర♦పంచ మొండు,సృష్టి చేయంగఁ బూను కౌ♦శికుఁడు పూర్వ
మభవువలన నొందిన యమో♦ఘాస్త్రములను,వారికొనఁగె యజ్ఞము గాచు♦పట్టునందు

తే॥ దేవ దానవులకుఁ బోరు♦దివురునాఁడు, గరుడు నెక్కి విష్ణువుగొన్న ♦కార్ముకమును
పుర విదాహంబు సేయు శం♦కరు శరమ్మునఁ, గుబ్జుఁడైన యగస్త్యుచేఁ♦గొన్న వాఁడు.

చ॥ అతని శరాహులో జగము ♦ లన్నిటి లేహన సేయు దిక్కులఁ
జతనముతోడఁ గొల్చును వి ♦ సంబును గ్రక్కును ఘోరదంష్ట్రికా
యుతములు తూణ భూకముల ♦ నుండు మహోత్స్మల హింస సేయు దు
ర్మతులను దక్కఁ దక్కగల ♦ ప్రాణుల నాహుతి సేయ నొల్లవు.

చ॥ ధనువులు రామలక్ష్మణులు ♦ దక్కఁ బరుల్ గదలింప లేరు శిం
జినులును చేవయుం జెడవు ♦ శ్రేష్ఠము లౌ మనవింట్లు పెద్దవై
నను తమ విండులఁ విఱువ♦నాటఁగ లేవవి కల్పకంబులో?
కనుపు వెదుళ్లో? మేరువులొ? ♦ కాక కులాచల సత్త్వ మూర్తులో? ౧౦౦

తే॥ వాలి వక్షంబు పగిలె భు♦వంబుఁ గ్రమ్మ్న, నేడు మద్దులు గూలె వై♦త్యేంద్రులైన
ఖర విరాధులు మడిసిరి♦కదన మైనఁ, బగఱు తెగి మాలుటయె కాక♦బ్రతుకుఁగలదె?

ఉ॥ కాంతులకెల్ల నెల్లయగు ♦ కార్ముక వీరులు రామలక్ష్మణుల్
స్వాంతములం జలింపక వి ♦ శంకట వృత్తిని తోడులేకయే
మంతురు లోక జాలముల♦మానుగ సోఁకులమూఁక దుంపతోఁ
ద్రెంతు రటంచు నమ్మియె త♦తిం గని మానులు వేఁడి రిమ్మెలన్. ౧౦౨

చ॥ మనసునఁ జింతచేఁ గుమిలి ♦ మాఁడుచు నీయెడఁ బల్క జంకి యీ
దనుజులు రేఁబవల్ నిదుర♦తక్కి కృశించుచుఁ గల్వరింత్రు నె
మ్మనములఁ జింతసూని గతి ♦ మాలిన వేల్పులు సీత యన్విషం
బును గొనువారు నిశ్చయము ♦ బ్రుంగెదరంచు మదించినారలున్. ౧౦3

ఉ॥ కీరితి మాయ నోర్పుగొని ♦ కీడ్వడి చిర్నవు మాని తేజమున్
దేరకుఁ బోవఁ గాంతి చెడి ♦ దీనతఁ బ్రాణము మాత్ర మొంది చిం

తారతీఁ గుందుచుం బగటి ♦ తమ్ములదాయను పోలియున్న వా
రారయఁ బూర్ణిమా విధుని ♦ యందము నందిన వారు నిర్జరుల్. ౧౦౪

చ॥ ధరణిని దాఁటి యావలికిఁ ♦ దాఱిన కాలుఁడు దేవ యక్ష కి
న్నర ఫణి ముఖ్యులెల్ల రఘు ♦ నాయకు దేవి వి దేహపుత్రి యీ
పురిఁ జెఱ నున్న దంచు ♦ విని ♦ మోదమునొంది భయంబు వీడి చె
చ్చెర నపుడప్పు డిందలి వి ♦ శేషము లారయుచుండ్రు శ్రద్ధమై. ౧౦౫

చ॥ చెడు శకునంబు లెన్నియొ వ ♦ చింపఁగరానివి కానవచ్చె నో
క్కెడఁ బగయూని యోటువడి ♦ యేడ్చిన వేల్పులు దాన వేంద్రు లిం
దెడనెడఁ గాన వత్తురు మ ♦ దేభ తురంగము లిప్పు డింద్లలో
నెడమ పదంబు వెట్టి చరి ♦ యింపఁగ వచ్చెడు రాక్షసేశ్వరా!

చ॥ వరలెను జిహ్వాకల్ దనుజ ♦ పాళికి నక్కలు సంచరించె మం
దిరములలోఁ జిరంటికల ♦ తీరగు ముంగురులందునఁ విష
త్కరముగ మిక్కిలిం గమరు ♦ కంపు బయల్పడె నింతకంటె దు
ర్భరతర సూచనల్ గనఁగ ♦ వాంఛ యొనర్తువె రాక్షసేశ్వరా! ౧౦౭

సీ॥ ఖరుఁడు దూషణుఁడు త్రి♦శిరుఁడు మారీచుండు, వాలి విరాధుండు♦కూలు తీరు
నారసి చూడంగ ♦ సారంగ పాణియుఁ, జక్రపాణియు వారి♦సములె? చెపుమ
వారితోఁ గూడిన♦వానర వరులు దే, వతలు వారలతోడ♦వైరమేల?
ఇది మంచి పని యని ♦ యెంచుట తగవె? నీ, కీర్తి భోగంబులు ♦ కీడు పడును

తే॥ ప్రాభవము ప్రాలు నపవాదు♦పైకి వచ్చు, నెల్లిదంబగు బంధులు♦హితులు సుతులు
చెడెడి చేఁతలు తగదయ్య! సీత వీడు, మింతకంటెను మేలు నీ♦కెదియు లేదు.

ఉ॥ మేలు దలంచి తమ్ముఁడిటు ♦ మేవడి నాడిన పల్కులఁ రణా
భీలుఁడు రావణుండు విని ♦ పెద్దగఁ జేతులు దట్టి వక్ర దం
ష్ట్రాలి వెలుంగ నేత్రముల ♦ నగ్నికణంబులు రాలఁగా భుజా
పాళి యురంబు గ్రక్కదలఁ ♦ బక్కున నవ్వి గణింప కిట్లనున్.

ఉ॥ మేదుర రీతిమై హితము ♦ మీఱి వచించెద నంచుఁ బూని యు
న్మాదుని పోల్కిఁ బల్కితివి ♦ మాయురె! నన్ను మనుష్యులంట! పెం
పేదక గెల్తురంట! విని ♦ యెవ్వరు నవ్వక యుండు వార! లీ
పేదతనంబు గల్గినది ♦ భీతినొ? ప్రేమనొ? యెందు చేతనో?

తే॥ మనుజ పశువుల గెలుపొందు♦మాడ్క యడుగ, లేదటంటి దిగ్భ్రమ్తుల♦లీల గెలుచు
నాఁడు కైలాసగిరి నెత్తు♦నాఁడు నేమి, వరము లొందితిఁ దెల్పంగ♦వలతు నిన్ను.

తే॥ ఇంచుకైన యోచింపక♦యిట్లు వ్యర్థ, వాక్కులాడితి గాక కో♦పంబు గొన్న
త్రిదశు లేమైరి తెలియవే? యిది యటుండ, నిమ్మ నీకంటె మానవు♦లెచ్చువారె?

తే॥ పలుకఁ దగిన వాక్ప్రతి♦దెలియవీవు, జయము నొకసారియైన ని♦ర్జరులు గొనిరఁ!
నింగి నత్తంగ ధరణిఁ జీ♦ల్పంగ నేర్తు, నన్ను నరులు గెల్తు రనుట♦న్యాయమగునె!
తే॥ దేవవరములచే నైన♦తేజమందు, వేని హరి హరులను మున్ను♦దేన గెలిచి
నాఁడఁ దెల్పుము! పితికి త♦నంబు లేల! నన్ను నరులు గెల్తురని యె♦న్నంగఁ దగునె!
తే॥ నందిశాపంబు గలదని♦యందువేని! కలుగు శాపంబులకు లెక్క♦గలదె! యేమి
చేసె! నింద్రాదు లిపుడు నా♦చెడుగు గోర, కుండ్రె! పిల్లి శాపంబుల♦కుట్లు తెగునె!
తే॥ కనకనభను నర్తించెడు♦కాలకంఠు, వలన వరము నొందుట మున్నె♦తెలియనైతిఁ
గానవాలి కోడితిని ని♦క్కంబె! యైనఁ, దక్కకపులు గెల్తు రటంచుఁ♦దలఁచి తేమి?.
క॥ హరిహరులైన ను వాలిని, దురమున నెదిరింప వారి ♦ దోర్బలము కపీ
శ్వరుఁ జేరు దాని నెఱిఁగియె, నరుఁడు మఱుఁగునుండి కూల్చె♦నారాచమునన్.
చ॥ చివికిన చాపమ్ము విఱిచి ♦ చేవ తొలంగి పగుళ్లువాఱు సా
ల విటపవర్గముం దొలిచి ♦ లభ్యపదం బొక తూఁగయు క్తిఁ బో
వ విడిచి కానలం బడి యు ♦ పాయము పన్నఁగ నాలిఁ గోలు పో
యి వెతల డిందు మానవుని ♦ యీ వొకరుండవె మిత్తు విచ్చనై
తే॥ అనుచు నజ్ఞాని యని విభీ♦షణుని పలికి, లెండు దాడిసేయుదము రా♦రండటంచు
నుదుటు గొను నన్నఁగని యూర♦కుండలేక, వెండి నుడివె నీరీతి వి♦భీషణుండు.
శా॥ అన్నా! రాఘవుఁ డప్రమేయుఁడు జగ ♦ ద్వ్యాప్తుండు నిర్ద్వంద్వుఁ డా
పన్నానీకశరణ్యుఁ డర్థిజన క ♦ ల్పప్రాయుఁ డాద్యుండు భ
క్తి న్నాకేశులు కోరఁగా దనుజుల ♦ గీడ్వాటు సేయంగఁ బు
ట్టి న్నాపైఁ గరుణించి మానుమని ప♦ట్టిం బాదముల్ ఖిన్నుఁడై ౧౨౦
మ॥ దనుజేంద్రుండు వచించు నిట్టు లనుజా! దైత్యారి లోకేశ్వరుం
డనెదా మోఁబకు నెన్నిసారులో రణ ♦ వ్యామోహినై తాఁక నో
డినవాఁడై యెట డాఁగెనో యెఱుఁగరాఁ ♦ డే! వాఁడు నిర్భీతుఁడై
మనుజాకారము దాల్చి వచ్చెనొకొ? నఁ ♦ బ్రమందింపఁగా నియ్యెడ?
మ॥ అమరేంద్రుం జెఱనుంచుచో దివముఁ గొ♦ల్లాడించుచో దిగ్గజేం
ద్రములం బట్టి రదంబులం బెఱుకుచో ♦ దైత్యద్విషుం దోలుచో
సమరంబందున శత్రులం దునుముచో ♦ సాధింపఁగాలేని బా
ల్యము నందుండెనొ! యేమిగాఁ దలఁచెనో ♦ యంబేదయై! తెల్పుమా.
క॥ హరిహర విరించనులు సుర, వర నర నాగులు నడంగి♦వర్తింపఁగ నేఁ
దిరముగఁ ద్రిజగము లేలుట, నరుఁ డీతఁడు పుట్టకుంట ♦ నా! తెలుపఁగదే!
మ॥ బలవంతుండగు శౌరి వేయిశిరముల్ ♦ బాహా సహస్రంబు ని
య్యాలఁ గొల్వందగు పాదముల్ గలుగు రూ ♦ పెన్నంగఁ బిన్నంచు ని

చ్చలు యోచించి నిశాచరావళికి భ ♦ క్ష్యప్రాయమై యున్న దు
ర్బలమా మానవ రూపముం గొనియెనే !♦పలాఁడవే తమ్ముఁడా ! ౧౨౪

మ॥ భవుడుఁ విష్ణుఁడు సంగరాంగణమునఁ ♦ భ్రాంతాత్ములై పాఱుచో
నెవులుం బూనిన నందిపై గరుడుపై ♦ నే వీఁపునం బూన్చు బా
ణ విశేషంబులు భ్రాదినీ సమములై ♦ నాయొద్దనే యుండ మా
నవులా నన్ను జయించువారలు ? జగ ♦ న్మానన్యా ! భ్రమం బొందితే ?

తే॥ రావలదు నీవు మాతోడ♦రణముసేయ, లంక పెద్దది పెను విశా♦లంబు గలది
భయపడక యుండుమని పల్కి♦పరిజనములఁ,గాంచియొకసక్కెముగనవ్వుఁ♦గనలుతోడ

తే॥ అప్పు డా విభీషణుఁడు ద♦శాస్యుఁ గాంచి, పలికెసీకంటె నతిశయ♦బలము గలుగు
వారు బంధులతో వెన్ను♦వలన మున్ను, చెడిరి వినుము వారలకథ♦చెప్పు వాఁడ.

—: హిరణ్యకశిపు వధ పటలము :—

చ॥ అకలుషమూర్తి బ్రహ్మ శ్రుతు ♦ లన్నియు నేర్పుఁ దపంబు మెచ్చి కో
రికల నొసంగె శంభుఁడు వి ♦ రించి రమేశుఁడు దొడ్డ భూత పం
చకము వహించియుండు గురు ♦ సత్త్వము లెల్లను తాల్చి యా హిర
ణ్యకశిపు దానవేంద్రుఁ డమ ♦ రాది విరోధుల గెల్చె వేల్మిడిన్. ౧౨౭

చ॥ కమలజ శౌరి శంకరులు ♦ కాంచి భరించి నశింపఁజేయు నీ
కమలజ గోళ మొక్కటియె♦కాదు గణింపఁగరాని పెక్కు గో
ళములఁ గలట్టి ప్రాణు లవ ♦ లంబముగాఁ దననామమే నదా
విమల మనస్కులై తగ జ ♦ పింపఁగఁ బాలన సేసె బల్మిమై. ౧౨౮

తే॥ రెండు దిగ్గజములఁ గేల♦రెంటఁబట్టి, యీడ్చి చేరంగ విసుచు లోఁ♦తెన్నరాని
కడళ్లు లేడింటి నొక యంజఁ♦గడచునట్లు, దాఁటిపోవుచునుండు నా♦దనుజవిభుఁడు.

ఉ॥ వండలి వెట్టుచుం బొరలి ♦ పాఱు తరంగిణులెల్లఁ జిన్నవం
చండకుఁబోఁడు మేఘముల ♦ యంబువు చల్లన గాదటంచు వా
డండు పయోధి యుప్పని క ♦ డంగి యజాండముఁ దూఁటుచేసి వే
ఱండములోని వారిధి ప ♦ యస్సు చొరం జలమాడు నంచునన్. ౧౨౯

ఉ॥ నాగభువంబుఁ జేరి యట ♦ నాగ వరాంగుల తోడ నింపుమై
నోగిరమాని నాకమున ♦ నుండి దినంబును వుచ్చి రాత్రియం
దేగి విరించి లోకమున ♦ కిమ్మొగ నచ్చటఁ గొల్వుసేయు ను
ద్యోగి సమస్తలోక భయ ♦ దుండు నిశాచరరాజు నిత్యమున్. ౧౩౦

చ॥ ఇనుని రథంబునెక్కి యట ♦ నేడ్తెఱఁ ద్రిమ్మరుచుండు శీత భా
నుని చవికం గ్రహించుచు వి ♦ నోదముగాఁ బయనించు దిక్పతుల్

మునుకొని సేయు కార్యములు ♦ పూర్తిగఁ దానె యొనర్చు మేరు భూ
మిని కొలువుండి బ్రహ్మవలె ♦ మేకొని పాలనసేయు వీరుఁడై. ౧౩3

తే॥ పంచభూతాధిదేవతా♦పదవులెల్లఁ, దాన కైకొని సకల భూ♦తముల కార్య
ములను మేఘుని పనుల ని♦మ్మగ నొనర్చు, సర్వశక్తుఁడై యామినీ♦చర విభుండు.

క॥ కమలాక్షుని నామస్మర, ణము నిఖిల జగంబులందు ♦ నడపక తన నా
మమె జపియింపఁగఁ జేయుచు, నమరుల భాగము హవిస్సు♦నతఁడే కొనియెన్.

శా॥ ముమ్మూర్తుల్ తమకార్యపాళి సతత ♦ మ్మిం జేయలే రన్న చో
నెమ్మిం దక్కిన వారి కార్యముల వ్రా ♦ న్కిం జెప్పఁగానేల? యో
గమ్మిం బూనిన మానులుం బదవులం ♦ గాసిల్లి కోల్పోయి ని
త్యమ్మున్ దానవ సార్వభౌము పదముల్ ♦ దక్కొండు పూజింపరున్.

మ॥ అమరుల్ నేరిచి పల్కఁజుండుదురు ♦ త్వన్స్వామికిన్ మేలు! ని
త్యము వేదంబులు సర్వశాస్త్రములు నే ♦ యాద్యున్ జగద్వంద్య త
త్త్వము వాక్రుచ్చెడు నాహిరణ్యకశిపున్ ♦ దాత్పర్య మేపార స్తో
త్రములం జేయుచు మ్రొక్కుచుందుమని యు ♦ ద్యద్భక్తియై నిచ్చలున్.

తే॥ త్రిదశు లసురులు క్షీరాంబు♦ధిని మథింపఁ, దెచ్చు మందరగిరి తన♦దీర్ఘ బాహు
వులను దాల్చి తనదగు ♦ బలముచూపఁ,దగిన దండము కాదని♦తలఁచి విడిచె.

క॥ రవి యుదయాస్తాచల గిరు, లవి చూడ హిరణ్యనేత్రు ♦ నన్నకు సొబగౌ
జెవి పోఁగులె యగు నాతని, జవ నత్త్వము లుగ్గడింప ♦ శక్యమె? యరయన్.

ఆ॥ అప్రమత్తుఁడైన♦యాహిరణ్యకశిపుఁ, డడుగు మోపెనేని ♦ యహి వడంకు
నిలుచునేని శిరము♦నింగిని దాఁకు భూ, తాలి వెంటఁ దవులు♦నంగ లిడిన. ౧౪౦

సీ॥ స్త్రీలచేఁ బురుషుల♦చే నపుంసకులచే, బృథివిఁ జరాచర ♦ వితతిచేత
దృశ్యవస్తువుల న ♦ దృశ్య వస్తువులచే, సురలచేఁ దక్కఁ ♦ చరులచేత
నజ హరి హరులచే♦నగ్నిని గాలిని, వుడమిని చదల నం ♦ బువుల నింట
వెలుపలఁ బ్రాణంబు♦గలవాన లేని వా, నను లేలఁ బగలఁ జా♦వొనరకుండు

తే॥ నస్త్రశస్త్రాదులను వాని♦కటుటలేదు, మునుల తిట్టు లాదిక్కు♦నఁబోవలేవు
శమనుఁ డాదెనఁ జూపులఁ♦జాఁపలేఁడు, వాని యుసుఱు గొనఁగఁ జాలు♦వారలెవరు?

తే॥ చావఁ డభిచారములకును♦జనకుఁడేని, యొంటరిగ వచ్చి చంపిన♦నుసుఱువోదు
సకలలోకంబులందున♦సాటిలేని, మేటి ప్రభువయి యతఁడొక♦పాటినుండు. ౧౪౨

సీ॥ ఆ హేమ కశిపున ♦ కరుదుగాఁ బుట్టిన, ధీరుఁడు జ్ఞానుల ♦ మేరుపూస
శ్రుతులకంకెను శాస్త్ర♦మతులకంకెను నత్య, సూక్తికంకెను పరి♦శుద్ధ గుణుఁడు
సర్వేశ సంబంధ♦సంపూర్ణ విజ్ఞాని, శీలవర్తనులలో♦మేలుబంతి
భూతదయను తల్లిఁ♦బోలిన సుగుణుండు, యుగముల దాఁటు నా♦యువు గలాఁడు

తే॥ జగము లెల్లను పూజింపఁ♦దగినవాఁడు, లలిత మోహన మూర్తి ప్ర♦హ్లాదుఁడనెడు
తనయుఁ గని సంతసించి వి♦ద్యను గడింపు, మనుచు నొక దేశికుని యొద్ద♦నప్పగించె.

తే॥ అంధుపోలిక నున్న వాఁ♦డస్మదీయ, చరిత మీతనికిం దెల్పి♦చక్కఁజేసి
కన్ను దెఱపి తెమ్మని పంపఁ♦గరుణతోడ, నొజ్జగొనిపోయి నేర్పంగ♦నుత్సహించి.

సీ॥ ఓం నమో దనుజ కు♦లోదధి చంద్రాయ, హేమ కశిపవే మ♦హేశ్వరాయ
యనుమన నతఁడు ర♦యంబునఁ జెవులను, మూసి మీపద్ధతి♦పోసఁగలేదు
వినఁగఁజాల ననుచు♦వేద శిరోర్థమా, నిత్యవస్తువు పేరు♦నియతి నుడివి
చేతంబు కరఁగ ని♦శ్చేష్టుఁడై రోమ హ, ర్షణమొప్పఁ గనుల బా♦ష్పములు జాఱ

తే॥ నొడలు మఱచి నటింప నా♦బుడుతఁగాంచి, చెనఁటి! నిను గాక నన్నును♦చెఱచె దేమి?
వేలుపులకును పలుకంగ♦వీలుకాని, పలుకు పలికితె యని వడ♦వడ వడంకె. ౩౪౫

సీ॥ తత్త్వ విజ్ఞాన ని ♦ ధానంబు ప్రహ్లాదుఁ, డిట్లను నన్ను నీ♦డేర్చుకొంటి
జనకు నీడేర్చితి ♦ నిను గడతేర్చితి, నెల్లలోకముల నీ ♦ డేర్చునట్టి
నారాయణుని దివ్య♦నామంబు ప్రణవంబు, తోఁ జేర్చి పలుకుట♦దోసమగునె?
నాఁగ నీతండ్రి స♦నాతనులగు సుర, లకుఁ ద్రిమూర్తులకు నా♦యకుఁడుసుమ్ము

తే॥ అతని శ్రీనామమును జపమర్థిఁ జలుపు, విప్రుఁడైన నాకంటెను♦విజ్ఞుఁడగుదె?
యెనర నీపేరు మఱిమఱి♦యుచ్చరించి, నన్ను చెఱుపకుమయ్య! నా♦యన్న కాన!

తే॥ అనుచు గురుఁడు వేఁడంగఁ ద్రి♦హ్లాదుఁ డనియె, సకలలోక నాయకు పేరు♦సన్నుతింతుఁ
గాక యెండెఱుంగను నేర్వఁ♦గా నొకండు, లేదు నిక్కచ్చి పఱిచిన♦లేదు ఫలము.

చ॥ శ్రుతులకు నెల్లఁగాఁ దెలియు ♦ శుద్ధ పరాత్పరుఁ డెల్లవేళ సం
గతమతి నాయెదన్నెలవు ♦ గాఁ గొని పాయకనిల్చె వేఱు సం
స్తుతమగు వాక్యముం గలదె? సూనృతముక్ సుకృతంబు సుస్థిర
స్థితిగల క్రొత్త వాక్యములఁ ♦ దెల్పును నేరిచికొందు భక్తిమై. ౧౪౬

తే॥ శిష్టు లేదైవమును విమ♦ర్శించి పలుకు, వార లుపనిషత్తులు దెల్పు♦వస్తు వేది?
కర్మ ఫలములు నశియింప♦ఘనులు వేని, నామమును జపియింతు రా♦నందమునను?

ఉ॥ వేదము లభ్యసించి క్రతు♦బృందము లెన్నియొ యాచరించి సం
పాదిత తత్త్వ విజ్ఞతను ♦ వాంఛిత సిద్ధి భజించినట్టి వి
ద్వాదయితుల్ జపించు జగ♦దాశ్రయు నామము పల్కనాఁడ నీ
వాదట నేర్చినట్టి శ్రుతు♦లందున వేఱొక వస్తువున్నదే? ౧౪౭

చ॥ వనబిల పర్వతంబులను ♦ వాసముచేసి మృగాజినంబులన్
గొని ధరియించి యాకులను ♦ కోరికతో భుజియించి శీర్ష ముం
డన మొనరించి పెక్కులు జ♦డల్ ధరియించి శ్రమంబులోర్చి కై
కొను ఘనులొందు భాగ్యమును♦కొంటిని వేఱొక టున్నె కోరఁగన్?

తే॥ భక్తులకు సేవసేయు పా♦వనులు శాస్త్ర,విషయ మెఱుఁగక యున్నను♦వేదసార
మైన యర్థ ద్వయంబు మే♦లరసియుండ్రు, వారె కవులు తత్త్వార్థ వి♦ద్వరులునిజము.
తే॥ అవనినుర! నాకు బ్రహ్మరు(దామరులకు, నరయరాని యేకైక నా♦యకుఁడు నన్ను
చేరెఁ గామిత సంసిద్ధిఁ♦జెందినాఁడ, నీవు నతని భజింపు మే♦లెనయఁగలవు.
చ॥ అనవిని విప్రుఁడేది బదు♦లాడఁగ లేక యెదం గలంగి నా
కును చెడు కాల మబ్బె నిఁక♦గుట్టఁడు బొగుపడండు తామసిం
చినఁ జెడునంచుఁ బాతి విభుఁ ♦ జేరి యనెఁ ; సమయోచితంపు వ
ర్తనము మహీసురావళుల ♦ దగ్గఱకంచెను గల్గునే భువిఁ ? ౧౫౮
తే॥ ప్రభువరా ! నీ సుతుండు క♦ర్మద్వయంబుఁ, ద్రెంచు పలుకులు నాకు బో♦ధింపసాగె
నింమ్మకైనను వినఁడు కా♦వించు బోధ, వేఱుమార్గంబు లేదని♦విన్నవింప. ౧౫౯
తే॥ మనకుఁ దగనిది క్రొత్తది♦తన తెలివికిఁ, దోఁచినట్టిది బాలుఁ డే♦తోయమునను
పలికెఁ దెలుపుమాయనవిప్ర♦వరుఁడువడఁకి, కేలు మోడ్చియిట్లనియెజం♦కెనయలంప.
తే॥ దానవేంద్ర! నాశ్రవణరం♦ధ్రములయందు,క్రూరవిష సర్పములఁబోలెఁ♦దూఱినట్టి
వాక్యములఁ దెల్పినరకంబు♦పడయఁజాల, నాలుకయు మొట్ట మొదటికే♦వ్రీలునని యె.
తే॥ వానిఁ దోడితెండని రాజు♦భటులఁ బంప, వారు చని తోడితేరఁగా♦భక్తవరుల
జనకుఁ డగు విష్ణునామంబు♦సంస్మరించి, యొడలు మఱచు కొడుకు తండ్రి♦కడకువచ్చి
ఉ॥ మ్రొక్కిన సూను మూర్ధమును ♦ మూర్కొని మేని కలాపమంటఁగా
నక్కునఁ జిక్కఁ జేర్చి యొడి ♦ యందునఁ బ్రేమడి నుంచుకొంచు నీ
వెక్కడ నేర్చితో విన న ♦ హింపని వాక్కుల నాడితంచు నే
నక్కజమంద నీ గురు కు ♦ లాధ్యుఁడు పల్కె నదేదొ తెల్పుమా ?.
తే॥ అనుడుఁ దనయుఁడిట్లను శ్రుతు♦లభ్యసించు, నెడలఁ దొలుత వచించు లో♦కేశు పేరు
జన్మదుఃఖముల్ దొలఁగింపఁ♦జాలుపేరు, పలికినాఁడ నంతకు మేలు♦గలదె? యరయ.
తే॥ అనఁగఁ దండ్రియిట్లను, గురుఁ♦డరసి యుక్త, మే వచించు నట్లుండనీ♦యీ వు పలుకు
పేర దెయ్యది తెల్పుము♦వినఁగవలతు, ననుడుఁ గొడుకు ప్రియంబున♦ననియెనిట్లు.
సీ॥వలచిన పురుషార్థ♦ముల నిచ్చును త్రివర్గ, మును దాఁటఁ దోడ్పడి♦ముక్తి నొసఁగు
నక్షయం బౌద్యంబు♦నజ హరాదులకు స, దా చింతనీయం బు♦దారతమము
నత్యలోకము దాఁక♦సకలలోకంబుల, స్థావర జంగమ♦సమితియందు
దెందంబునం గల్గు♦తెలివిచే ధ్యానింప, నలవియైయుండు న♦ష్టాక్షరముల
తే॥ మహిమ వివరింప నరిదియౌ♦మఱచువారు,నిజము జీవచ్ఛవములు వి♦న్పింతుఁబూత
నామమోంనమోనారాయ♦ణాయయగును, అసదృశంబైనమంత్రమి♦య్యదియెతండ్రి !
మ॥ భవ వారాశిని పూర్వ కర్మమను నా ♦ వర్తంబు నందుండి జం
తువులం దీరము చేర్చు నావ జిగి దొం ♦ తుల్ గూర్చు మైమర్వు న

ద్భవికంబుల్ పొసఁగించు నామము మునీం ♦ ద్ర స్తుత్యుఁ వేద శీ
ర్ష వధూ మస్తక రత్న మీ విమల మం ♦ త్రం బన్య దుస్సాధముఁ.

శా॥ నీకు న్నాకు సమస్త జీవులకు గ్లా ♦ ని న్మాన్పి భవ్యంబు ల
స్తోక ప్రాభవ మొప్ప నిచ్చునదియం♦చుఁ విజ్ఞులే పల్కు వా
క్యోభావముతోడ నంచుఁ దనయుం ♦ డిమ్మాడ్కి భాషింప రా
క్షదాకారుండయి చూచి దానవకులా ♦ ధ్యక్షుండు దట్టించుచుఁ. ౧౬౨

శా॥ ఓరీ మోఱకు! నేటిదాఁక నొకడే ♦ నొక్కప్డు నా ముంగలఁ
ధీరత్వంబునఁ బల్కలేఁడు పలుకఁ ♦ దీండ్రించి నాయాజ్ఞ దు
ర్వార ప్రక్రియఁ గాల్చినైచుఁగద యె ♦ వ్వారిట్లు బోధించి రె
చ్చో రూఢంబుగ నేర్చితో తెలుపుమా ♦ శుంఠా! వడి స్నిక్కుముఁ.

క॥ అజహార ముని దివిజాధిపు, లజ్రసము మదీయ నామ♦మర్థి జపింప్రా
రజమున వారలుఁదెలుపరు, నిజముగఁ జూదలఁచి యెవఁడు♦నేర్పుఁ దెలుపుమా?.

క॥ కదసము సేయఁగఁ బలుమా, తెదిరించియు వితిగి గరుడు♦నెక్కి యుదధి నె
ల్లిదముగఁ జేరి యివల రా, కొదిఁగిన యాపంద నామ♦మెసఁగునె మేల్మిఁ?

మ॥ మన వంశంబున వారలెందఱో మహా ♦ మాయావియా విష్ణు వం
చనచేఁ గూలిరి నాదు తమ్ముని జగ ♦ జ్జాలంబులం గర్భమం
దునఁ దాల్పం దగువానిఁ బోత్రియయి యా ♦ చుట్టుండె చంపెఁ ధరి
త్రిని సర్పంబును మూషికం బలరు భ ♦ క్తిం గొల్వ మేలౌనొగో? ౧౬౬

చ॥ సకల చరాచరంబులకుఁ ♦ జావును పుట్టువు గూర్చువాఁడ నే
నొకరుఁడ నెందులేఁడు మఱి ♦ యొక్కఁడు కార్యముచేతఁగాక తో
పికల నెఱుంగు నొక్కఁడి వి ♦ వేకము? నేర్పిన వాఁడెవండు? వా
నికి మఱి నీకు జీవితము ♦ నిక్కము డాసె నిఁకేల చెప్పఁగ?. ౧౬౭

చ॥ శ్రుతిహిత కార్యముల్ సలుపు ♦ శూరులు మేల్పడుచుండువారు; దు
ర్గతులకుఁ బోవుచుండ్రు చెడు ♦ కార్యములే యొనరించువారు; ని
శ్చితము జగత్స్వభావమునఁ ♦ జెడ్డది మంచిది రాజు నాజ్ఞచే
గతులు వహించు నాది తుది ♦ గల్గదు లోకమునందు దేనికిఁ. ౧౬౮

ఉ॥ గొప్ప తపంబుచే నమర ♦ కోటి త్రిమూర్తులు మేల్మినొంద నే
నొప్పుగ వారికంటెఁ దప ♦ ముత్కటరీతిఁగఁ జేసి మించఁగా
నిప్పుడు తాము మేల్పదపు ♦ లెల్లను ముందటఁ గోలుపోయి నా
రప్పటినుండి వారి పను ♦ లన్నియు మానిరి చుల్కనౌటచే. ౧౬౯

ఉ॥ జన్నములుం దపంబులును ♦ శత్రుల కక్షయ సౌఖ్యదంబులౌ
ట న్నెఱిఁగించి వానిని క ♦ డంక నొనర్పఁగనీక మాన్పిరిఁ

బన్నుగ వార లిప్పుడు త ♦ పంబు మఖంబులు లేమి స త్త్వసం
పన్నత డింది దిక్కుఱిరి ♦ పాయక నిన్నెటు కావనేర్తురో?. ౧౭౦

తే॥ కించ! నీతప్ప నిపుడు మ♦న్నించినాఁడ, వ్యర్థవాక్కుల నింకిటు♦లాడఁబోకు
గురులవాక్కులు శేయంబు♦గూర్చుననుచు, నమ్మిపతియింపుమనెహిర♦ణ్యకశిపుండు

తే॥ చదువులకునెల్లఁ జేమిరి♦చందమగుచుఁ, గ్రతువులకు శ్రుతులకుఁగట్ట♦కడపటిదగు
నెతి యొకండు దెల్పెదను మ♦న్నించి యరయు, మనుచుఁ దెలుపంగఁదొడఁగెఁ
బ ♦ హ్లాదుఁడిట్లుం.

తే॥ విత్తులేక వృక్షము పుట్టి♦వెలయఁబోదు, భ్రాంతి గొలుపు నజ్ఞానంబు♦వదలి సత్య
మెఱుఁగఁ దలఁచినఁ దెల్పెద♦హెచ్చరికను, తెలియుమా దీనిఁగరతలా♦మలకముగను.

మ॥ తనలోనుండి సమ స్తలోకముల ను ♦ ద్యల్లీల సృష్టించి యం
దున వెవ్వేఱుగఁ బెక్కురూపముల జం ♦ తుశ్రేణియై వానిలో
నన శైలంబును నువ్వులంబలెనె యు ♦ న్నాఁడైన భేదంబులం
గొనఁ డా యాద్యుని తొంటియున్కి తరమే ♦ గుర్తించి వాక్రువ్వఁగ?

తే॥ వస్తు తత్త్వంబు విభజించి♦పలుకు సాంఖ్య, యోగములు రెండు త్రోవలా♦యునికి
పూర్తి
గా నెఱింగిన వారికిఁ♦గాక యాది, పురుషు నుచ్చస్థితి నెఱుంగఁ♦దరమె? తండ్రి!

సీ॥ వేదాంతశాస్త్రముల్ ♦విజ్ఞానమయుఁడని, తనరఁ దెల్పెడు పర♦తత్త్వ మతఁడు
తమ్ము దామెఱిఁగిన♦తద్జ్ఞు లీయర్థంబు, నెఱుఁగుదు రజ్ఞాను♦లెఱుఁగలేరు
తెలియనివారు ము♦క్తిని కాంచలేరు ప్ర, త్యక్షాది సుప్రమా♦ణాదులఁ గొని
కొలువంగరాని యా♦కూటస్థుఁడగువాని, మాయ నెఱుంగ నె♦మ్మాడ్కిఁగాదు

తే॥ త్రిగుణరూపుండు త్రిజగదా♦కృతి చరాచ,రాది రూపుఁ డేకాకృతి♦నందియుండి
భిన్నరీతులఁ దోఁచు న♦ద్వ్యభుఁ డనుగ్ర,హించు కర్మముల్ చులుకన♦నెఱుఁగనగునె?

క॥ క్రియలును ఫలములు ఫలదా, తయుఁ గర్తయు భోక్తయైన♦తత్త్వంబును ని
శ్చయముగ నెఱిఁగిన చతురులె, నియతిఁ భవ జలధి దాఁట♦నేర్తురు తండ్రీ!

క॥ తపములు మంత్రములు జపము, తపఃఫలము కుడుపు నగుచు♦ద్రష్టయు దృగ్దృ
శ్య పరి జ్ఞానంబులు నగు, నపరుని మాయాబలంబు♦నగునే తెలియఁ? ౧౭౮

మ॥ తొలి కర్మంబులకుఁ ఫలానుభవముల్♦తొల్తం బ్రసాదించు న
వ్వలి కర్మంబులకుఁ ఫలంబు నవలఁ ♦ బ్రాపింపఁగా జేయుఁ ద
త్ఫలముల్ ముందులు వెన్కలై వెడ తడం♦బాటొందుటల్ తప్పియుం
దొలఁగం బాఱుట లేదు చిత్రముగ నొం ♦ దుం గర్మ సంబంధముల్.

తే॥ పాప పుణ్య కర్మంబుల♦ఫలము లెల్లఁ, బరిమితంబులు పరమేశు♦భక్తితోడఁ
దలఁచు ఫలములు కొఱఁతలే♦కలరుచుండు, నింతకంటెను మేలేది♦యెఱుఁగఁ గలదు?

ఆ॥ యాగములను తుదినిఁయోగేశ్వరునకొక, వేల్మి వేల్చుచుండ్రుఁవిజ్ఞులెల్ల
నది చరాచరంబులందు చేరుననుచు, శ్రుతులు దెలుపు ఫలముఁసూటి యదియ.

సీ॥ ఆ పరబ్రహ్మమేఁయానంద లీలకై, మూల ప్రకృతినుండిఁ మొట్ట మొదటఁ
గార్య రూపంబైనఁచర్యా ప్రపంచంబు, సృష్టి గావించె విఁచిత్రరీతి
శాస్త్రంబులందు చఁర్చా ప్రసంగంబులౌ, నర్థంబులన్నియుఁనాద్యమైన
ప్రకృతియొనంగినఁవికృతులచేనైన, భేదంబులే కానిఁవేఱుకావు

తే॥ బ్రహ్మ మొదలగు నీ జీవఁరాసులెల్ల, బంధురంబైన తన్నాభిఁపంకజమున
నతిశయంబైన బీజంబుఁనందయొక్క, భాగముననుండుఁ బూర్తియాఁబ్రహ్మకనెఁ

చ॥ అసదృశుఁడప్రమేయుఁడజుఁ ♦ డాచ్యుఁడు మేరయె లేనివాఁడు ని
ర్వ్యాసనుఁడు కన్నులం గలఁడు ♦ పర్విన చూపులనుండు విజ్ఞ మా
నసముల నిండియుండుఁ గగఁనంబున భూమిని సర్వభూత హృ
ద్వసతులలోన బాహ్యమున ♦ భాసిలు సర్వ జగత్ప్రపూర్ణుఁడై. ౧౪౩

క॥ తలఁపునఁ బలుకులఁ జేతల, గలఁ డింద్రియములను గలఁడుఁగలఁ డోంకారో
చ్చలిత స్వర సంధులలోఁ, గలఁడు త్రికాలములఁ గలఁడు ♦ కలఁ డసురేంద్రా!

క॥ అరిషడ్వర్గము భక్తుల, దరిఁజేరఁగనీక కాచిఁదరిఁజేర్చెడు స
త్కరుణానిధి నామమె త, త్పరులకు భవజలధి దాఁటఁదరణి మహాత్మా! ౧౪౫

క॥ వటబీజ న్యాయంబున, విటతాటములేని మహిమఁవెలసిన హరి యు
తటకాలము స్థానమ్మును, పటు సాధన శీలములును♦ఫలమును తండ్రీ! ౧౪౬

క॥ వీణియ సుస్వరముం బలె, నాణెయమగు శీల మడరుఁనారాయణు వి
న్నాణంపు మహిమ సర్వాం, గీణంబగు నంటకుండుఁగించిత్తైన. ౧౪౭

సీ॥ ఏకాక్షరంబయిఁయెసఁగు నోంకారంబు, నందాద్యకారమైఁప్రాణమైన
యక్షరార్థంబగుఁనాదిదేవుఁడు జ్ఞాన, మునకు జ్ఞానంబుగాఁనొనరువాఁడు
నిఖిల లోకములందుఁనిండారియుంటచేఁ, బొగయు నిప్పునుపోలెఁనెగడువాఁడు
నవ్యమాలా సుమఁనస్సులఁ బోలిన, వివిధ మతములందుఁవివిధగతులఁ

తే॥ దరిచి వాదించువారలుఁతనరుకతనఁ, గలుగు పలుభేదములు గాకఁగలదె యతని
కిన్ని భేదంబు లింతేలఁయెంచిచూడ, కడలి కలలకు భిన్నతఁగలదె? తండ్రి!

తే॥ ఇట్టి యసమాన విభవు నీఁవెల్లిదంబు, చేసి సంపదాయువులనుఁక్షీణపఱచి
కొందువే యని చింతింతుఁగొదవలేక, వినుతి చేసి ధన్యుఁడనైతిఁననివచింప.

—: తండ్రి ప్రహ్లాదు వివిధోపాయముల శిక్షించుట :—

మ॥ విని వైతేయ కులేంద్రుఁడుగ్రుఁడయి నిఁర్భీతిఁ వినాదించు వు
త్రుని ధాత్రీస్థలి ద్రొబ్బి నేత్రముల ఖఁద్యోతంబు లుర్వంగఁ జూ

చిన భూగోళము కంపిలెఁ గ్రహములుం ♦ జీకాకులయ్యెఁ గిరుల్
వణఁకెఁ సవ్వడి లేకయుండె సభయుం ♦ బంకించె బ్రహ్మాండముఁ.

ఉ॥ ఇంతకు మించి నాకుఁ బగ ♦ యేదియులేదు శరీరమండె దు
ర్దాంత రుజా ప్రరోహము వి ♦ ధంబునఁ బుట్టి నెఱుంగనేల యీ
భ్రాంతుని చిత్తవృత్తి? హరి ♦ భక్తుఁడనంచు వచించువాఁడు ని
శ్చింతముగాఁ దెగం బొడిచి ♦ చీల్చుఁడు త్రుంపుఁడు చంపుఁ డుగ్రత్వకిఁ.

చ॥ అని దనుజేంద్రుఁ డాడ హృద ♦ యంబున నక్కటికంబు సుంతయుం
జెనయని రక్కసుల్ ప్రభుని ♦ చిన్నికుమారు మృగేంద్రు లేన్గు గు
న్నను గొనిపోవు లీల జత ♦ నంబున వాకిటి కీడ్చి తెచ్చి యొ
క్కనువున వాఁడి కత్తులు గ ♦ దావళి వీచిరి పిచ్చలించుచున్. ౧౯౨

తే॥ సదయుఁ బ్రహ్లోదు నదయులు♦సరగఁజుట్టి, వైచు కైదువుల్ జగదీశ♦భక్తవరుని
శాత్రవులు తిట్టు తిట్టులఁ♦చందమగుచు, నిష్ఫలంబు లయ్యెను రజ♦నీచ కేంద్ర!.

ఉ॥ కాలిచి వైచి క్రుమ్మి కడి ♦ కండలుగాఁ దెగ నేసి రెండుగాఁ
జీలిచి త్రోచు కైదువులు ♦ చేడ్పడి భేదిలి నుగ్గునూచమై
బాలునిమేనిపై దురద ♦ పాపిన కోపున నొప్పె నాతఁడున్
దీలక సోలిపోక హరి ♦ దివ్య పదంబుల నిల్పె నాత్మలో. ౧౯౩

ఉ॥ అంతట దానవుల్ చని ను ♦ రారికి నంతయు విన్నవించి యా
వంతయు నొవ్వఁ డాయుధము ♦ లన్నియుఁ జూర్ణములయ్యె నన్న బ
ల్వింతగ నాలకించి పడ ♦ వేయుఁడు నిప్పులగుంటలో ననఁ
గంతులు వైచుచుం జనిరి ♦ కట్టిడి దైత్యులు సంతసంబునఁ. ౧౯౪

తే॥ పెద్దగుంటలోఁ గట్టెలు♦పేర్చి చమురు, పోసి నిప్పు రగిల్చి యా ♦ బుడుత డాసి
పట్టి త్రోసిరా మంట శ్రీ♦వరుని కరుణఁ, జందనము చందమునఁ జాలఁ♦జల్లనయ్యె.

ఉ॥ సోఁకులు తైల వస్త్రములు ♦ చుట్టి రగుల్ప మరుత్తనూజు పెం
దోఁకకు మైథిలేంద్ర సుత ♦ దుర్దమ తీక్ష్ణ సతీత్వ వహ్ని చే
నాఁకయి వేఁడి చల్లనయి ♦ నట్టులు రక్కసి మూఁక రౌల్చు నా
భీకర వహ్ని బాలునకుఁ ♦ బేరిన మంచును పోలె నయ్యెడఁ. ౧౯౭

ఆ॥ అవల వారలేగి♦యసురేంద్రునకుఁ దెల్పఁ, మండిపడుచు జగము♦మాడ్చు వినము
గలుగు నవఁలఁ దెచ్చి♦కఱపింపుఁడని యాజ్ఞ, యిడఁగ దనుజ భటులు♦వడిగఁ జనిరి

తే॥ అట్టనాగంబు లసురేంద్రు♦నాజ్ఞవచ్చి, వినము లుమియుచు హరిభక్త♦వీరు మేనఁ
గోఱలూనంగఁ గఱచెఁ గు♦మార వరుఁడు, మదిని వెన్నుని నన్నుతి♦మానఁడయ్యె.

ఉ॥ డగ్గఱి నున్న వారలు వ♦డంకుచు నెత్తురు గ్రక్కఁ సాంద్రమై
క్రొమ్మిన నీరదంబునను♦క్రొన్నెల చొచ్చినలీల మేనిలో

నిగ్గడి కోఱలూనికనుఁనీఁగి పదింబది తుండులై ధరణ్
మ్రగ్గెను వానిలో విసము ♦ మా అమృతంబు స్రవించె వింతగన్. —౨౦౦

తే॥ దనుజు లావింత తమ ప్రభుఁవునకుఁ దెలుప, రాక్షసేంద్రుండు కనలి యై♦రావతంబుఁ
దెచ్చి త్రొక్కింపుఁ డన వారు♦త్రిదశరాజు, నడుగ నాతండు భయమున నట్టి♦
యెనఁగె.

తే॥ కాలు సేతుల ఱొమ్మునఁ గంతమందు, నిటియఁ శాశంబులం గట్టి♦యేన్గు నెదుట
దొరలఁ జేయఁ బ్రహ్లాదుండు♦దొడ్డబుద్ధి, నిట్లు వాక్రుచ్చెఁ జొదంతి♦నెసఁగఁ గాంచి.

క॥ భుజగకులాధిపశయనుఁడు, భుజగారిధ్వజుఁడు భుజగ♦భూషనుతుఁడు మా
గజరాజుఁ గాచినాతఁడు, త్రిజగద్వంద్యుండు నామ♦దిం గలఁ డన్న్క్ —౨౦౩

క॥ దంతి తలత్రాల్చి యాగుణ, వంతునకుఁ ద్రొక్కి మరలెఁ♦బ్రభు భటు లావృ
త్తాంతముఁ దెలుపఁగ మండుచు, నంతకువలెఁ గనలి దాని♦నడుపుం డనియెఁ.

క॥ రక్కసులు చంప డాయుడు, నక్కరి ప్రహ్లాదు నురము♦నంటఁగఁ బొడిచెఁ
మిక్కిలి యనంటి బోదెల, ముక్కలవలె వితిగె మేన ♦ ముట్టిన దంష్ట్రల్.

క॥ దనుజులు వడివడిఁ జని జరి, గిన వార్తం దెలుప వేసఁ♦గిని మండెడు నూ
ర్యుని పోలె మండి జనకుఁడు, తనయుని వనరాశిఁ ద్రోవ♦ద్దైత్యులఁ బంపెఁ.

ఉ॥ ఈ దనుజేంద్రుఁ డెట్లయిన ♦ నీతని చంపక మానఁడంచుఁ బ్ర
హ్లాదుని పట్టి యొండొక య ♦ హార్యముతోఁ జతగట్టి యగ్గభీ
రోదధి మధ్యమందు సుగు♦ణోత్తరుఁ ద్రోచిరి భక్తవర్యుఁ డా
శ్రీదుని పాదపద్మములఁ♦జింతన సేయుచు నుండె నిచ్చలున్. —౨౦౨

క॥ జడధి యొక మడువువలె నే, ర్పడ గిరి కలపగుచుఁ దుంబి♦ఫలముపగిది నా
బుడుతను తేల్పుఁగ నాతఁడు, కడలిని వటపత్రశాయి♦ కరణిని వెలసెఁ.

మ॥ కరుణావారిధి! యప్రమేయ మహిమా♦ గంభీర! లోకేశ్వరా!
దురహంకారినొ? దుష్ట మానసుఁడనో? దుర్వంశ జాతుండనో?
యరయం జాలవొ? భారమొ? తగఁ బరీ♦క్షార్హుండనో? మాధవా!
వరదా! దీనశరణ్య! యన్య మెఱుఁగఁ♦భక్తావనా! ప్రోవవే. —౨౦౯

క॥ వంచకుల వంచకుండవు, చంచలమతినైన నన్ను ♦ సంశోధింపఁ
బ్రాంచ త్పద్ధతి యగునే, పంచముఖాదులకు నెఱుఁగఁ ♦ బడవు మహేశా!

మ॥ పరమేశు న్నిను పొందఁగాఁ దగు మహో ♦ పాయంబె విజ్ఞాన మం
చరయం గల్గిన తత్త్వవేత్తలును ని ♦ న్నందంగ లేకుండి బ
మ్మెరకుఁ లోఁగిరి నేనొ పాపిని మదా ♦ త్మీయుండ వై తేయుఁడఁ
శరణం బంటిని దీనవత్సలత నీ ♦ స్వమ్మయ్యొ మన్నింపవే! —౨౧౧

క॥ స్థిరుఁడను నే నితరము ల, స్థిరము లహం బ్రహ్మమని వ♦చింతురు పలుకం
జొరవయగుఁ గాని పలికిన, కరణి జరగునే ప్రపంచ ♦ కర్మము లెల్లన్ ? ౨౧౨

మ॥ జగదాద్యంబగు వస్తు వున్నదనుచుం ♦ జర్చింప లేదంచు రెం
డగు రీతుల్ వచియింపుచున్ శ్రుతులు భి ♦ న్నార్థంబులై యొప్పు భూ
రి గుహాంతస్థము ధర్మ తత్త్వ మది గు♦ర్తింపంగ దుస్సాధ మి
ట్లగునే నీకు నిగూఢ పద్ధతిని మా ♦ యా నాటకం బాడఁగన్ ? ౨౧౩

మ॥ తెలియన్నేరని నన్ను బోఁటులు విధా ♦ తృండంచు రుద్రుండుగాఁ
బలుకం జెల్లునె ? కాయలాకులు పువుల్ ♦ పండ్లుం గొమల్ బీజమం
దలి వైనట్టులు నర్వ దేవతలు నీ ♦ తత్త్వంబునం దోఁచు వా
రలు నీ వాదిమ బీజమై వెలయు దీ ♦ రాద్ధాంతమే నిక్కమా ౨౧౪

క॥ వెలువడి నీనుండి జగము, పలుభేదము లొందినంతఁ ♦ బరఁగునె వేఱై ?
పలు భూషలు పలు పేరులు, గలవైనను కనకమగును ♦ గాకేమి యగున్ ?

క॥ తలిదండ్రులక్రియఁ బ్రేమను, కలిగించితి వీవు వెలయఁ ♦ గల హృదయంబే
కలవాఁడను భవ దుఃఖం, బుల నొనఁగిన నీవ తీర్వఁ ♦ బోలుదు తండ్రీ !

క॥ అని వినుతించుచు నుండిన, తనయుని స్థితియెఱిఁగి దనుజ ♦ దయితుఁడు వానిం
గొని తెమ్మని హాలాహల, మును పోలిన విసము నొసఁగె♦మున్నగఁ ద్రావన్.

క॥ విషధర శయనుని భక్తుఁడు, విషముం గొని త్రావె భవుని♦విధమున నది ని
ర్విషమై సుధ యయ్యెను ని, ర్విషయునకున్ విషము ఫలము♦వృథ గాకున్నే ?

క॥ రక్కసులు గదల మోఁదఁగ, నుక్కఱిఁడును కందికుందఁ♦డుల్లంబునఁ దా
నొక్కొక ముకుంద నామము, చెక్కు చెదరకుండ నిలిచి♦చింతన చేయున్. ౨౧౯

ఆ॥ సాటిలేని మాయఁ♦జావకుండెడు నుపా, యమ్ము నైజముగ నె♦యమరినాఁడు
వీని నేన చంపి♦విశ్వంబులో నప, ఖ్యాతిఁ దొలతునంచు♦నతని డాసి. ౨౨౦

మ॥ అసురేంద్రుం డదలింపఁ దండ్రికి సుతుం♦డత్యర్థియై మొక్కి నా
యసువుల్ నీయవికావె ? యైనను జగ♦ద్వ్యాప్తుండు నారాయణుం
డెసకంబారఁ దలంచినన్ జరగు గా ♦ కిట్లైన్ని చందాల నీ
రసచేఁ బూనిన నౌనొకో భువన సం ♦ త్రాణుండు తా నుండఁగన్ ?

శా॥ చూపం జూడఁ దలంపుఁగొన్న దనుజే ♦ శుం డంత మూఢాత్మకా !
నాపేరే జపియించుచుం బ్రదుకుచు ♦ న్నారైన మున్మూర్తులో ?
ప్రోపుం గోల్పడినట్టి వేలుపులొ ? యా ♦ భోగీంద్రుఁడో ? మానులో ?
యేపాటిం గలవారొ ? తెల్పు జగముల్ ♦ సృష్టించు నానేర్పరుల్ ?

సీ॥ అనిన తండ్రికిఁ బుత్రుఁ♦డను లోకములనెల్ల, సృష్టించినాఁడు లె♦క్కిడఁగరాని
ప్రాణులఁ గల్పించి♦వాని యన్నిటిలోనఁ, బూవులఁ దావి నూ♦వులను నూనె

పోడిమి నిండి యు♦న్నాఁడు మానాయకుఁ, డతఁడు నాకనులకు♦నరయఁదగిన
కరణి నెల్లెడలను♦కానవచ్చెడువాఁడు, చూడుమా చూచెడు♦చొప్పుదెలుప
తే॥ నమ్మకున్నావు నిజము నీ♦తమ్మునాఁడు, జీవములఁ గొన్న యాహారి♦నీవుచూడ
దగినయంత చుల్కనయయి♦తనరువాఁడె?, సర్వజీవాంతరాత్మయౌ♦సత్యమూర్తి.

ఉ॥ మూఁడు గుణంబు లాతనివె♦మూఁడు పనుల్ మఱి మూఁడు మూర్తులున్
మూఁడగు నేత్రములో స్థితులు♦మూఁడును మూఁడు జగాలు వానివే
మూఁడగు కాలముల్ దెలియు♦ముఖ్యుఁడతండె సమస్తసాక్షియౌ
ప్రోడ యతండె సత్యమిది♦ముమ్మఱు సత్య మనంగ నాతఁడున్. ౨౨౪

మ॥ వినరా మూర్ఖ! సమస్త లోకముల వె♦వ్వేఱైన వస్తు వ్రజం
బున నొక్కండె కలం డటంచు మిగుల♦మూర్ఖించుచున్నావు నీ
వను మాటల్ నిజమైన దొంగయగు నా♦యబ్జాక్షు నీ కంబ మం
దునఁ జూపింపుము పిమ్మట♦దగిన యు♦ద్యోగంబు గావింతమున్.

సీ॥ అనుఁడు జగన్నాథుఁ♦డణువున నున్నవాఁ, డణు శతాంశంబున♦నణఁగినాఁడు
మేరువం దున్నాఁడు♦మింట నున్నాఁడు నీ, వాక్కునఁ గలఁడు స్తం♦భమునఁ గలఁడు
చూడంగ వలతేని♦చూచెదుగాకని, ప్రహ్లాదుఁ డనఁగఁ గ్ర♦వ్యాదనాథుఁ
డోరి! నీయనుకూలు♦నొప్పుగ నీ స్తంభ, మంద చూపుము చూప♦కుందువేని
తే॥ కరి శిరంబును హరి చీల్చు♦కరణి మెఱసి, నిన్ను నీఖడ్గమునఁ♦ జీల్చి నెత్తురాని
మ్రింగి వైచెదనని పెను♦మేఘమట్లు, గర్జనము చేసెఁ దగ్గన♦భర్జనముల. ౨౨౫

మ॥ జనకా! నాయసుఅంత చుల్కనగునే? సర్వేశ్వరుం డీవు కో
రిన యాతావులనెల్లఁ గాసఁబడఁ కా♦ శ్వేరంబునం డాఁగి యుం
డెనయేనిఁ బ్రదుకంగనొల్లఁ దనువు♦న్నేనే విసర్జించెదఁ
దన దాసుండను కానటంచుఁ దుదిఁ బం♦తంబాడఁ బ్రహ్లాదుఁడున్.

—: నృసింహమూర్త్యావిర్భావము :—

తే॥ అసురనాథుండు మేలు మే♦లనుచు నవ్వి, హస్తమున నొక్కకంబంబు♦నంటఁజఱచేఁ
బెలుచ దిక్కులు గోళముల్♦బీటలెగయ, సింహగర్జన మందుండి♦చెలఁగెనపుడు.

మ॥ అరవిందాసన శంకరాదులును ది♦వ్యాబ్జంబు లెన్నేనియున్
స్థిరభక్తిం దపమాచరించియును వీ♦క్షింపంగ లేనట్టి శ్రీ
హరి నవ్వుఁ బిని యుబ్బి గంతులిడి ప్ర♦హ్లాదుండు కేలొగ్గి త
త్పరుఁడై పాడెను వేడె నేడిచె గసు♦ర్వాటొందఁ జొక్కన్నగౌ.

చ॥ పటపట పండ్లు గీటి సుర♦వైరి యదల్చుచు నవ్వినట్టి నీ
విట నట డాఁగినాఁడవుర♦యీతఁడు పల్కిన కేశవుండవా?

కిటివయి తమ్ముఁ జంపితివి ♦ కీడ్పడి జంకి పయోధి దాఁగి తి
ప్పటికి మగండవైన వెలి ♦ వాఱుము రమ్మని కాలుద్రవ్వఁగన్. ౨౨౦

శా॥ స్తంభం బవ్వుడు పెళ్లునం బగిలె ది ♦ గ్జాలంబు లూటాడ సం
రంభుండై హరి వెల్వడె న్మనుజ హ ♦ ర్యక్షాకృతిన్ వాని పా
దాంభోజంబులు భూమినుండఁ బయి లో ♦ కాలిన్ వెసం దాఁటి యా
యంభోజాసనుఁ డడ్డపె పుట్టిన విధం ♦ బందెం దదీయస్థితుల్. ౨౨౧

ఉ॥ లెక్కయిడంగరాక పొద ♦ లెఱ శిరముల్ కరముల్ సురారి కొ
క్కొక్కని కొక్కమోము కర ♦ యుగ్మము కన్నులు మూఁడువారిధుల్
గ్రుక్కగొనంగఁజాలు పెను ♦ ఘోర ముఖంబులు గల్గి యెల్లరన్
జిక్కఁగఁబట్టి నొక్కుచును ♦ జిందఱవందఱ చేసె నుగ్రతన్. ౨౨౨

తే॥ విలయకాలవహ్ని నిమించి♦ వెలిఁగెజూలు,విలయవాయువులనుమించి♦ వెలసెనూర్పు
అవ్వి రెండు నృసింహుని♦యందనిలిచెఁ, గాని చిత్రము జగములఁ♦గాల్పలేదు.

చ॥ పొదిఁగి ప్రిదిల్చి పిల్లలను ♦ పోషణ చేసెడు తల్లి కోడి యా
పద తఱి పొక్కలం దడఁచి ♦ పట్టుగఁ గాచెడు లీల నండమల్
కుదురుగ లోనఁదాల్చి వెలి ♦ గూర్పు వసించెడు జీవులెల్ల న
య్యదన నృసింహు నాస్యమున ♦ యంద యడంగె భయంబు డిందఁగన్.

చ॥ నలువను దొట్టి వచ్చిన స ♦ నాతన ధర్మపథంబు సుంతయున్
వలవని దుష్ట రాక్షసుల ♦ వారలఁ జేరిన వారిఁ గూల్చి సా
ధుల నుదరంబునంద యిడి ♦ దొడ్డకృపామతిఁ గాచె; సజ్జనుల్
తొలుత సిలుంగు లొందఁ దుదిఁ ♦ దూకొని సౌఖ్యము గాంతురే కదా!

సీ॥ దంష్ట్రలఁ జీల్చి కొం♦దఱఁ జంపె గొందఱ, నండ కటాహంబు♦నంటవై చె
ధరణిని రాచెఁ గొం♦దఱఁ గొందఱను మేరు, గిరికిఁ దాఁకఁగఁ బట్టి♦తిరుగవై చెఁ
గొందఱ జలరాశి♦యందు పాఱఁగవై చెఁ, గొందఱఁ బడబాగ్నిఁ♦గూల్చికాల్చెఁ
జుఱచుఱఁజూచికొం♦దఱ త్రుళ్లడంచెఁగొం, దఱ హుంకృతిని తూలి♦ తెరలనడఁచె

తే॥ రెండుగాఁజీల్చెశిరములు♦ చెండెఁజర్మ, మొలిచెనలఁచెఁ బేవులఁజుట్టి♦ మెలియనూడ్చె
కన్నుగ్రుడ్లను పెఱికెను♦కాళ్ల నఱకెఁ, జెలఁగి లయరుద్రుభంగి నృ♦సింహమూర్తి.

తే॥ దంతి రథ వాజి భటుల ను♦ద్ధతినిమ్రింగుఁ, దోయధిఁ జలంబు చేపల♦తోడఁ ద్రావు
మేఘములఁ బిడుగులతోడ♦మ్రింగివైచు, ధర్మదేవతయును చాల♦దద్దఱిల్ల. ౨౩౭

తే॥కొందఱనుకులగిరులపై ఁ♦గూలమోఁదుఁ,గొందఱనుచక్రవాళాద్రిఁ♦గూలమోఁదుఁ
గొందఱనుగోళకుడ్యంబు♦గూలమోఁదుఁ,గొందఱదిగంతములుదాఁటి♦కూలమోఁదు

తే॥ శిరములం గిల్లి కొందఱ♦దొరలఁద్రోచు, నిప్పు వుట్టంగఁ గొందఱ♦ నేలరాచు
జలము నింగి కెగురఁబట్టి♦జలధి వైచుఁ, దోఁచినట్టి తెఱంగులఁ ♦దూల వీచు.

తే॥ జగములను మూఁట నసురుల♦మిగులనీక, కడఁకఁ జంపి ధైర్యాంగనా♦గర్భములను
నాశ మొనరించి యట వారి♦నలుసులేమి, బయటి యండంబులకుఁ గేలు♦పరఁగఁజాఁచె.

క॥ నరసింగఁడు ప్రహ్లాదుని, హిరణ్యకశిపువును దక్క♦నెల్లరఁ దునుమఁ
గురుకోపంబున రాక్షస, వరుఁ డుఱుముచు నతనిఁగాంచి♦హారని కడిమిన్. ౨౮౧

తే వజ్ర ఖడ్గంబు నొఱనుండి♦వఱల దూసి, డాకరంబున దొడ్డ ఖే♦టకముఁదాల్చి
యమరు లులుక సంద్రంబులు♦నద్రు లదర, నార్చి పేర్చి యౌడుగఱచి♦యతనిడాసె.

మ॥ అమరస్తుత్య యశోభిరామ ఉడగు ప్ర ♦ హ్లాదుండు తండ్రీ! జగ
ద్రమణుం గాంచియు నించుకంత హితముం ♦ దర్కింప వేమయ్య? డెం
దమునం దప్పులఁ ద్రోచి కాచు భువనా ♦ ధ్యక్షుఁ రమానాథు ప్రమె
క్కుము మేలొందెదు పాప జాలము తొలం♦గుఁ లెమ్మనఁ రౌద్రుఁడై

ఉ॥ పిల్లను గ్రుడ్డు గేలి గొను ♦ వీఁక వచించెదు చిత్రమైన యీ
కల్ల మెకంబు చేతులను ♦ కాళ్లను త్రుంచి వధించి యంత నిఁ
ద్రెల్లఁగ జంపి యవ్వలనె ♦ తీవ్ర తరాసిని వాల్తు నాయెడఁ
మెల్లన వాలుటల్ గలదె ♦ మెల్తుక లక్క వహించి నప్పుడున్. ౨౮౨

సీ॥ అని కాలుసేతుల♦నడిదంబున నొనటఁ, బొగలు నిప్పులు గ్రక్క♦నెగడి డాయ
దనుజమాయలఁ దల♦దన్నిడి మాయల, యందు నేర్పరియౌ ము♦కుందుఁ డంత
గణకుల కరిది ల♦క్షణములు గల కాలు, సేతులతో వానిఁ♦జేర్చిపట్టి
బెడిదుఁడై నిర్భీతిఁ♦బెనుపారిన హిరణ్య, కశిపుండు మేరు న♦గంబుఁ బోల

తే॥ ఖర నఖరముల తోడభీ♦కర విరావ, గర్జతో నృసింహుఁడు పాల♦కడలి పొంగి
బ్రహ్మలోకంబు దాఁకంగఁ♦బరవు పగిది, నొప్పి మేరువు ముంచిన♦చొప్పుదాల్చె.

మ॥ భుజముల్ ఖడ్గములుం గిరీటమును సం ♦ శోభిల్లి పైనున్న తో
యజ గర్భాండ కటాహ కుడ్య మొరయఁ ♦ వ్యాపించి జ్యోతిర్గ్రహ
వ్రజముల్ మేరువుఁ జుట్టు చందమున దీ ♦ ప్యద్రత్న భూషాలి యా
రజమై రాజిల దానవేంద్ర చరణా ♦ గ్రం బెత్తి త్రిప్పెఁ వడిఁ. ౨౮౩

తే॥ వ్రేలుచుండిన పోఁగులు♦రెండు చెదరి, పడినవై యిప్పు డుదయా స్త♦పర్వతములు
గాఁగ వెలసె నంబలి పద్మ♦రాగ కాంతి, యే కచా సాంధ్యరాగమై♦యెసఁగుచుండు.

ఆ॥ ఉగ్రమూర్తియైన♦వ్యగ్రు నృసింహు క, రాగ్ర ఖర నఖరము♦లానినంతఁ
గర్భ కేంద్రు వజ్ర♦కఠిన వక్షమునుండి, నల్ల బయలు వెడలె♦వెల్లిగాఁగ. ౨౮౪

శా॥ హాయమేయ జగన్నియామకుఁడు దు ♦ ర్మానిఁ నిలింపద్విషుఁ
సాయంకాలమునఁ దదీయ నగరిఁ ♦ రత్నప్రభా దేహళిఁ
మాయింపం దొడసైనఁ జేర్చికొని సే ♦ మంబుల్ జగంబొంద నై
తేయ శ్రీ కిరవైన వక్షము సము ♦ ద్భేదించి చంపెఁ వెసఁ. ౨౮౫

తే॥ కనఁగరాక దాఁగిన మూఁడు♦నెనిమిదియును, వేయి కన్నులు గలవారు♦వెండి దిక్ప
తులును ఋషులును గుంపులై♦కలిసి వచ్చి, చేరి రేకంటితోఁజూచు♦వారమనుచు.

తే॥ కాంచఁ గాంచఁగ నెల్లెడఁ♦గానపచ్చు, కాలుసేతులు మోములు♦గాఁగ నిండి
మనసుచే వాక్కుచే జ్ఞాన♦మహిమచేతఁ, గడ యెఱుఁగలేని రూపంబు♦కనిరి జడిసి.

తే॥పండ్లసందులే దిక్కులు♦పట్టవచ్చు, ననఁగఁదగు మొగములు కోటు♦లగుచు వెలయు
నారసింహు రూపము కను♦లారఁగాంచి, బ్రహ్మ తత్క్రతి నీరీతిఁ♦బ్రస్తుతించె.

తే॥ నిన్ను సృష్టించు కొనువాఁడు♦నీవ యనెడు, సత్య మీరూపమున నిష్టు♦స్పష్టమయ్యె
నిట్టులైనచో♦ బ్రాణుల♦సృష్టి సేయ, నన్ను పుట్టించు టేటికో ? నారసింహ ! అ౫3

తే॥ బుద్బుదంబుల కరణి నీ♦భువన వితతి, ప్రబలు నీయంద యెల్లరూ♦పములు నీవ
యిట్టి రూపంబు నొకదాని♦నీవు పూన, నాది మధ్యాంత రహితత్వ♦మమరు టెట్లు ?

తే॥పరఁగి యేకమై నామ రూ♦పములు పెక్కు, లందుదువునీవతోలిహేతు♦వగుచునుండ
నెవరి సృజియింతు ? కాచెద♦వెవరి ? నేరి, సంహరింతువు ? తెలియంగఁ♦జాలనయ్య!

శా॥ నీవే నన్ను సృజించినాఁడవు తొలిఁ♦ నిన్నుండి నీ సత్కృపా
భావం బబ్బుటచే జగంబుల సృజిం♦ పఁ గల్గినాఁడఁ, జగం
బీవే కర్తవు నీవె భర్తవును నీ♦ వే హేమ మీవౌదు వం
దావిర్భావము నొందు భూషణము నే♦ నౌదుఁ జగన్నాయకా !

క॥ అని వినుతించుచు బ్రహ్మాయుఁ, బినాకియును దిక్పతులును♦వేల్పులు మునులుఁ
వినతులయి కేలు మోడ్పుఁగ, వనజాక్షుం డుగ్ర కోప♦వర్తన మానెఁ అ౫2

తే॥ జగము లెల్లను నేఁడె నా♦శంబు నొందు, ననుచు వడఁకెడు దివ్యులఁ♦గని ప్రసన్న
మూర్తియై నరసింహుఁడు♦పూర్ణ కరుణ, తనర హస్తమం దభయ ము♦ద్రను వహించె.

సీ॥ అందఁబులకు నెల్ల♦నాభరణంబు న, మ్మ జీవులకు సం♦పదయుఁ దోడు
నీడయుఁ గారుణ్య♦నిలయ లోకజనని, యమృతంబు తోఁబుట్టు♦వమృత హస్త
పద్మాలయను హరి♦పజ్జకుఁ జనుమని, ప్రార్థించి వేల్పులు♦పంప నృహరి
తావి గుబాళించు♦తలిరువంటిది యగు, కమలను నెనరున♦గారవించె

తే॥ మునులు వేలుపు లంతట♦మూఁగి వేఁడ, వారిఁ గరుణించి ప్రహ్లాదుఁ♦జేరఁజీరి
వారుకొస వత్స! నీభక్తి♦మేర మీఱె, దీనికిం బ్రతికృతి యెద్ది♦తెలుపుమయ్య!.

సీ॥ నీ యెట్ట యెదుటనే♦నీతండ్రిఁ జంపఁగా, నిశ్చలబుద్ధితో ♦ నిలిచితయ్య !
ప్రాణముల్ వెదకు కై♦ఏడి నొడల్ చీల్పఁగా, దుఃఖమింతయు లోనఁ♦దొడరవయ్య!
నీకులంబున వారి♦నీఱుగాఁ జేయఁగా, నొక్కింత యాటాట♦మొందవయ్య !
నీవంశమునఁ బుట్టు♦నిర్జర వైరులు, దుష్టులైనను వారిఁ♦ద్రుంపనయ్య !

తే॥ నీవు నాభక్తవరుఁడవై♦నెగడుకితన, వలయు మేలేదియో తెల్ప♦వలతునయ్య !
దాంతివై భవ జలధిని♦దాఁటితయ్య! యనుచుఁ ప్రేమతోఁ బలుకఁ ప్ర♦హ్లాదుఁ డంత.

శా॥ ఓ కారుణ్యపయోధి! నీకరుణ నె ♦ న్నో మేళ్లు నేనొందితిక్
లోకంబందునఁ బొందఁగాఁ దగిన మే ♦ లుం గల్గునే యొండు? నా
కే కష్ట ప్రభవంబు నిచ్చిన సరే ♦ యింపారు నీభ క్తి య
స్తోకంబై విలసిల్లునిమ్ము మది సం ♦ తోషింతు మానాయకా. ౨౬-౧

సీ॥ అంజలి ఘటియించి♦యట్లు వేఁడిన దైత్య, తనయుని గని హరి♦తనిసి యనియె
పంచభూతములు న♦శించిన సర్వదా, స్థిరుఁడవై నావలెఁ♦జెలఁగుచుండు
భ క్తవములు నన్ను♦ప్రార్థించి పడసెడు, ఫలము నిన్నర్థించి♦పడయఁ గలసు
లోకత్రయము నీకు♦లోఁబడియుండు నా, భ క్తులెల్లరును నీ♦భ క్తులగుదు

తే॥ రసురులకె కాదు సురలకు♦నధిపుఁ డగుదు,వితర దుర్లభ మిది చుమ్ము♦శ్రుతులు ధర్మ
సత్యములు కరుణయు శీల♦సమితి సుఖము, నిన్ను సేవించుచుండఁగా♦నెగడఁగలవు.

క॥ అని వర మొసఁగుచుఁబ్రహ్లా, దున కభిషేకంబు సేయఁ ♦ దోడ్తోఁ బనులం
బొనరింపుఁ డనుచు వేల్పుల, కనుమతి యిడె నెల్లవార ♦ లానఁదింపన్. ౨౬-౩

చ॥ సురపతి ముఖ్యు లెల్లరును ♦ సూటిగఁ గార్యము లొగ్గిసేయఁ దా
మరసభవుండు హోమము ♦ మంబుగఁ బూర్తి యొనర్చుచుండ నా
గరకులు సన్నుతింప సుర ♦ కాహళ దుందుభి ఘోష మొప్ప నా
సిరివరుఁ డుల్లసిల్లి యభి ♦ షేక మొనర్చె సురారి సూతికిన్. ౨౬-౪

క॥ మును జరిగిన చరితం బిది, మనమున నా వార్త సుంత ♦ మన్నింపక త్రో
చినఁ జెడుగులు తప్పని సరి, యనుచు విభీషణుఁడు పలుక ♦ నన్నయుఁ గినుకన్.

౭. విభీషణ శరణాగతి పటలము. (౧౫౫)

తే॥ విని విమర్శింపఁ జాలక♦వీఁగి నిజము, తెలియనేరక భేద బు♦ద్ధిని గ్రహించి
కనులఁ బొరాణి పూసిన♦కరణి నెట్టి, చేసి నిప్పుక ల్గురియుచుఁ♦జెప్పఁదొడఁగె.

తే॥ మృత్యువిజయ తపోబల! మేటి బలము, గలిగి నాతఁడగు హిరణ్య♦కశిపు నర్థి
జనులఁ గాచెడు హరి చంపె♦నని తలంచి, యతని యెడ భ క్తిగొంటి వీ♦వయ్య! లెస్స!

క॥ కని పెంచిన జనకుని ఱొ, మ్మును మాయలమారి చీల్చ♦మోదించిన యా
తనయుఁడు మన శత్రువునెడ, నెనరూనిన నీవు సములు♦నిజము మఱేరీ? ౨౬-౭

క॥ ఆ రామలక్ష్మణులతోఁ, బోరి మడియ నాదు రాజ్య♦భోగంబులఁ బెం
పారఁ గొనఁ దలఁచితే? పితృ, మారకుబలె నీవు భ్రాతృ♦మారకుఁ డగుచున్.

సీ॥ ఇది ఫలియింప నే♦రద యైనఁ బేరాస, మునుపె వారల యెడ♦నెనరుఁ గొంటి
మనుజులవలె నీవు♦దనుజులయెడ గొప్ప, యోర్వలేని విరోధ♦మూనియుంటి
వెమ్మలు కరఁగ్గు ప్రే♦మమ్ము రాఘవులందు, దెలుపుచు నుంటి స్తు♦తించుచుంటి
వానంద బాష్పమ్ము♦లధికమ్ముగా వారి, వినుతించు నప్పుడెల్ల♦విడుచుచుంటి

తే॥ శరణమగుదురు వారలా♦నరుల కడకుఁ, బొమ్మ్ని కర్తవ్యమదియ ని♦జమ్ము నన్ను
గెలుచు వెరవు నాలోచించి♦తెలిసికొంటి, నీకు మించిన శత్రుండు♦నాకుఁగలఁడె?

ఉ॥ నాఁడొకకోఁతి వచ్చి వన♦నాశము సేయుడుఁ జంపుఁడంచు నే
నాడఁగ దూతఁ జంపుటలు♦న్యాయము గాదని పల్కినాఁడ వా
నాఁడె భవిష్యదర్థము మ♦నంబున నెంచియె యడ్డుకొంటివో
నేఁడది వెల్లడించితివి♦నీ కృతకంబు ఫలానుమేయమా. —౨౧౧

చ॥ అరులకు భీతిఁజెంది తటు♦లౌటను పోటరి కావు నిక్కమా
నరులకు భక్తిఁ జూపి పెను ♦ నమ్మకముంచితి వంచకుండవై
పురుషుని తోడ వచ్చు గుణ ♦ పుంజము లెల్లను మార్చుకొంటి నీ
గరుసగు చెల్మికంబె భుజ♦గంబు మెడం గొనుటెన్న మేలగున్. —౨౧౨

తే॥ జగము నిందకు జంకి నిక్♦జంపకుంటి, నదరుటింకను మానవు♦వడిగ నన్ను
విడిచి పొమ్మ్ని పోవక వెండి♦నుడువఁబూను, దేని నిన్ను చెండాడక♦మాన ననుడు.

క॥ తలపోసి యేమి చేయం, గలనని తమ్ముండు మిక్కి♦లతితో గగన
స్థలమున నిలిచి విడక నయ, కలితములగు వాక్యములను♦క్రమ్మఱి ననియెన్.

క॥ బ్రదుకం దలఁచిన యన్నా!, మదిమది సుఖసంపదలను♦మనఁదగియుండన్
వదరల పలుకులఁ జెడియెదు, బ్రదుకు గలదె నీతిచెడిన♦ప్రాణుల కెందున్?

చ॥ సుతులును బంధు మిత్రులును ♦ స్తోత్రము చేసెడు బుద్ధిహీనులున్
హితులును శూర కేసరులు♦నెల్లరు రామ శరాళిచేత భూ
పతితులు గాఁగఁ జూచి మఱి♦ప్రాణము వీడఁ దలంచినాఁడవే?
హితము వచించు నన్ను గణి♦యింపక శత్రువుగాఁ దలంచితే? —౨౧౫

ఉ॥ తేరుపఁ జూచితిన్ హితము ♦ దెల్పి సహింపక నీతిమాలి న
న్నూరక దూఱులాడితి హి♦తోక్తులు నీచెవిఁ దూఱవయ్యెఁ; ని
న్నారము పూర్వమున్ గరిఁచె♦నాకి వ్రతమ్మ్ను కోలుపోవు చొ
ప్పారయనయ్యె నొక్క చెలి♦కై కులనాశము దెచ్చికొందువే? —౨౧౬

క॥ మన్నింపుము నాతప్పుల, నన్నా! సెలవిమ్మ్ని పోదు♦నని వెడలుటయున్
ప్రగ్గన మంత్రులు నలువురు, తన్ను విడక వెంటనంటి♦తరలిరి ప్రీతిన్ —౨౧౭

క॥ అనలుఁడు సంపాతి హరుం, డనిలుండను వారితోడ♦ననువుగ నాలో
చనచేసి విభీషణుఁ డ, య్యినకులుతో నెయ్యమాడ♦నేగె ముదమునన్. —౨౧౮

క॥ ఇంబుగ వనధిఁ గడచి దీ, పంబులు విలసిల్ల దుర్గ♦వారాన్నిధి య
ద్బంబులు వూచె ననెడు చం, దంబున వికసిల్లు కపిక♦దంబముఁ గాంచెన్. —౨౧౯

క॥ ఒక ప్రక్కను గపి సంఘము, నొక ప్రక్కను జీవకోటి♦నుంచి గణింపన్
దుకము మిగులు వానర సై, న్య కదంబమె యనుచు మఱియు♦నతఁడిట్లనియెన్.

సీ॥ ధర ధర్మమార్గ సం♦స్థాపకుఁడగు దాశ, రథి యెడ నామనో♦రథము పాఱె
కీర్తిదంబగు శుద్ధ♦వర్తనంబునఁ గాక, యే మార్గమున నేగ♦నిచ్చగింప
సోదరుండగు నాదు ♦ సూక్తి గైకొనని మా, యన్న చే వీడంగ♦నగదనైతి
నీయదనందు నేఁ♦జేయంగఁ దగిన దె, య్యది వచింపుఁడు మీర♦లనుఁగులార!

తే॥ యనుడుఁ బుణ్యపురుష! బుర♦స్కార్థ దాయి, యైన శ్రీరాము దర్శించు♦టధికపు ఖ్య
మనుచు శాస్త్ర విజ్ఞానులౌ♦తనదు హితులు,పలుక నాతఁడు సమ్మోద♦కలితుఁ డగుచు.

మ॥ శుభదంబౌ ఫణితిఁ వచించితిరి మీ ♦ సూక్తుల్ హితంబయ్యె మా
కభయం బిమ్మని వేఁడఁ బోవుదము సీ ♦ తాధీశ్వరుం డర్థి దు
ర్లభుఁడే ? వేఱొక తీరు సేసినను ♦ త్రోలన్నేర్తుమే దుష్ట దై
త్యభవంబుల్ ? మన కిద్దియే యిపుడు క ♦ ర్తవ్యంబు చింతింపఁగఁ.

మ॥ మును దర్శింపఁగ లేదు విన్నయదియుం ♦ బొల్వార దెన్నండు నె
మ్మనమం దిట్టులు ప్రేమగల్గఁ గతమే ♦ మాత్రంబుఁ గాసంగ రా
దనయంబుం దలఁపఁ శరీరము గగు ♦ ర్వందుఁ గరంగుఁ మనం
బినరాజన్యుఁడు దైత్యదేహి కరి యం ♦ చీమాత్ర చింతించెదన్ ఱొర

తే॥ అయిన సర్వజ్ఞుఁ డీమాత్ర♦మరయకున్నె ?, దైవభ క్తి ధర్మము నీతి♦తప్పమియును
భూతదయయుబ్రహ్మవలనఁ♦బూర్వమునఁ నె,పడయువరములుఫలియించు♦నెడయువచ్చె

తే॥ మేలె పల్కితి రీరు స♦మీక్షచేసి, శ్రీశు పదములఁ బొంది య♦భీష్టములను
గొంద మిప్పుడు చీఁకటి♦గొఱలు కతన, నుదయమునఁ గాంతమని వని♦నుండునంత.

తే॥ కడలి దాఁటు నాలోచన♦గలుగఁ గలువ, కంటి జానకిఁ దలఁచి దుఃఖమున మనసు
చలన మొందుచునుండభా♦స్కరుఁడుపొడమె, రాముఁడునువచ్చె వార్ధితీ♦రంబుచేర.

తే॥ తమమునం దటఁ గల యుప్ప♦ళముల నైక, తములఁ బున్నాగములఁ దమా♦
లములఁ గంజ
ములను కలువల వేడ్క♦మై♦నలరు హంస, మిథున సంతతిఁ గాంచెను♦మిహిరకులుఁడు

తే॥ పసిఁడి రంగు నిండారిన♦వనచయములు, సికత వేదికా స్థలుల నె♦ట్టుకొని వచ్చి
కెరటములుచేర్చు మణిసము♦త్కరము మదికి, నింపుగూర్పఁగఁ గనె జాన♦కీశ్వరుండు.

ఉ॥ అందలి సుందరుల్ మెఱుపు ♦ నందము చిందెడు భూషణావళుల్
చందముగా ధరించిన ప ♦ సందగు వ్రేళ్ళులు రాయ బాష్పముల్
క్రందుగఁ గాఱుటఁ సుడియు ♦ కాల్వలఁ బూడ్చుచుఁ గాలివ్రేళ్లఁ భూ
మిం దగ గీచు గీఁతలును ♦ మిక్కిలి గల్గు వనంబులం గనెఁ. ౨౯౦

తే॥ ఇంచు గేదంగులందుండి♦హిమకణములు, జాఱఁ బెంటులఁ జేరి వ♦క్షుముల నదిమి
కొనుచుఁ దూఁగెడి హంసల♦గుంపుగాంచి, యుల్లమున నొచ్చి గొప్ప ని♦ట్టూర్పుపుచ్చె.

తే॥ తిన రుచించుమీలను పట్టి♦ తేరఁ జనిన,గండు పులుఁగువచ్చెడు దిక్కు♦గాంచి యింపు
మీఱఁ గూయు నారణపక్కి♦తీరుగాంచి, చింతగొనియె శ్రీరాముఁడు♦చిత్తమందు.

తే॥ ఒక్క-పెట్టపై వలపూని♦యుల్లమందు, మచ్చరము పెచ్చుపేఁగ దీ♦మసముతోడ
రెండుపుంజులు పోరాడుచుండఁ జూచి, కనుబొమల ముడివెట్టి రా♦ఘుపవరుండు

తే॥ ఆడ నిండిన నెయ్యంపు♦టల్క-యందు, గెలుపు గొనలేని యొకహంసి♦కలయికందు
జయము నొందుట గని రామ♦జనవిభుండు, పవడముం బోలు నధరంబుఁ♦బంటనొక్కె.

తే॥ డాసి హనుమదాదులు సమా♦శ్వాసపఱుప, చింతవీడి తెలివి తెర♦చేరు పిచ్చి
వానికైవడి నాచోటు♦వదలిపోయె, శ్రీవిభుండు సీతా♦చిత్తుఁడగుచు.

తే॥ ప్రాజ్ఞులైన వానర మిత్ర♦వరులు బలిసి, రాఁగ నడచు వాహిని కొక♦ప్రక్క నిలిచి
శంక లేని మదిని విభీ♦షణుఁడు కడఁకఁ, గాంచుచుండి యిట్లనియె రా♦ఘవుఁడు వినఁగ

క॥ నీకంటెను సుశరణ్యము, నాకెద్దియు లేదు రక్ష♦ణం బీవె యనఁ
గాకుత్థ్సుఁడు విని మిత్ర వ, నౌకసుల మొగమ్ములరసి♦యుల్లస నయ్యెన్.

క॥ శరణము తండ్రీ! యని యిపు, డరుదుగ వచియించు వార♦లరయంగా నే
తరమునవారలొ మీమీ, యరసిన తెఱఁగెంత వట్టో♦యరయుద మనుడున్.

తే॥ అచటనవ్విభీషణుఁ గాంచి♦యనురలిందు, చేరిరిక్కఁబట్టుకొనుఁడు హిం♦సింపుఁడుగ్ర
గతులఁ జంపుఁ డనుచుఁ గపి♦గణము వారిఁ, దర్జనముల భర్జనముల♦దాసిచుట్టి.

తే॥ పాడి దేవతయే వీనిఁ♦బట్టితెచ్చె, నితఁడు పాపాలపుట్ట లం♦కేశ్వగుండు
మన తలంపులు నేఁడె చ♦య్యనఫలించె, తెరలకుండని వారి నె♦దిర్చినారు. 300

క॥ తలలు పది చేతు లిరువది, గలుగవు దౌర్భాగ్యునకును♦గతియించెనొకో!
తెలియ మనువారు మాత్రోఁ, దలపడు మని త్రోసికొనుచు♦దాసెడు వార్ధి.

క॥ పట్టి పెడతొక్క లీడిచి, కట్టి నలఁగఁ బొడిచి రాము♦కట్టెదుటికిఁ బో
నెట్టుదమ యనెడు వారును, తిట్టుచుఁ జెడుమనుచు నెదురు♦తిరిగెడి వార్ధి.

క॥ గగనమునకు నొకత్రుటిలో, నెగసినఁ జేయునది యేమి? యిప్పుడు వీనిం
దెగటార్తము రూపజఁ జిదు, కఁగఁ బొడుతము తామసింపఁ♦గాదను వార్ధి.

తే॥ పలు విధమ్ముల నీరీతిఁ♦బలుకుచుండ, గణన కెక్కు నైంద్ర వ్యాక♦రణ విశార
దుండు హనుమంతుఁ డంప మైం♦దుండు ద్వివిదుఁ, డనెడు వానర వీరు లా♦తనిని డాసి.

తే॥ ధర్మపద్ధతు లెఱుఁగు మైం♦దద్వివిదులు, వానరుల నవ్వలికిఁ ద్రోచి♦పదరవలదు
వీరి మోములు వంచనా♦దూరము లగు, ననుచు వారలతోడ ని♦ట్లనిరి యవల.

క॥ మీరెవ్వ రిటకు వచ్చిన, కారణ మదియేది? రణము♦కాంక్షించితిరో?
వేరొక తలఁపు గలదో? మీ, తీరులు మదిదాఁచకుండఁ♦దెలుపుఁ డనంగన్.

మ॥ అనలుం డిట్లను ధర్మవర్తనుఁడు స ♦ త్యాచార సంపన్నుఁ డీ
ఘనుఁ డజ్జాసన పౌత్రుఁ డార్యహిత స ♦ త్కర్ముండు వేరఁ విభీ
షణుఁ డీరాఘవ పాదపద్మములు వాం ♦ ఛం గొల్చి జన్మంబు పా
వనతం గాంచఁగఁ గోరి వచ్చెఁ గరుణా ♦ వష్టంభులారా! వెసఁ. 302

ఆ॥ పాడి తప్పకుంట ♦ పరమాత్మ పై భక్తి, సత్యవాక్య నిష్ఠ♦శమ దమాదు
లబ్జభవుని వలన♦నరుదైన తపమున, వరముగాఁగఁ గొన్న ♦ వాఁడితండు. 303

ఆ॥ ప్రజ్వరిల్లు నగ్ని ♦ వస్త్రంబునం జుట్టి, నట్లు లోకనాథుఁ ♦ డైన రాము
పత్నిఁ గార నిడితి ♦ వదలి బ్రదుకు గను, మనుచు హితము దెలుప ♦ నన్న కితఁడు.

తే॥ విగత సద్బుద్ధి దానవ ♦ విభుఁడు కినిసి, తమ్ముఁడవు గాన బ్రదికితీ ♦ తావునుండి
తొలఁగి పొమ్ము పోవేని మృ ♦ త్యువు నిజంబు, పలువ! యని పల్క నీతండు ♦ వదలివచ్చె.

ఆ॥ అనుచు ననలుఁ డాడ ♦ ననుజుని సేనను, గాంచి హెచ్చరికను ♦ గనుచునుండుఁ
డేను రాఘవునకు ♦ నీవార్త దెలిపెద, నంచుఁ బలికి మైందుఁ ♦ డచటు వీడి. 304

తే॥ పాడియుఁదపంబుజ్ఞానంబు ♦ ప్రహారులుగను, గౌరవంబు శాంతంబును ♦ ద్వారములుగ
కరుణయను దేవళంబునఁ ♦ బరఁగు లోక, మోహానుని పద కంజాత ♦ ములకు నెఱిఁగి

తే॥ తెలువ వలసిన దొకవార్త ♦ గలదు దేవ! ఏమి ఫలియించునో మాకు ♦ నెఱుఁగరాదు
వంచకుండగు రావణు ♦ వదలి యతని, తమ్ముఁడగు విభీషణుఁడు మీ ♦ దరికి వచ్చె.

తే॥ పట్టి కట్టుఁడు కొట్టుఁడు ♦ వ్రచ్చెఁ డనుచు, మన చమూబృంద మాతనిఁ ♦ జెనయ నేను
వారి నదలించి వచ్చిన ♦ మీర లెవ్వ, రేమి పనియన నొక మంత్రి ♦ యిట్టులనియె.

తే॥ తనకు వ్యతిరేక గుణుఁడగు ♦ దశముఖుండు, మనసు పోయిన త్రోవనె ♦ చనెడుకతన
దగిన శరణ ముదారుఁడౌ ♦ దాశరథియె, యనుచు నాశ్రయింపఁగ నిట ♦ కరుగుదెంచె.

తే॥ ధర్మమార్గ వర్తనమును ♦ దైవభక్తి, నత్యనిష్ఠయు ఘన తప ♦ శ్శక్తిచేత
వీత దానవగుణుఁడు వి ♦ భీషణుండు, బ్రహ్మపలన వరంబుగాఁ ♦ బడసినాఁడు కిఁక.

చ॥ అలఘుపతివ్రతామణి కు ♦ లాంగన రాముని ధర్మపత్ని ని
ట్లలయఁగఁ గారలో నునుప ♦ నక్షయసంపద లీను లంక యె
మ్మెల గిరులౌను నీమకుట ♦ భూషిత మస్తక సంఘముల్ ధరా
స్థలి దొరలు న్నిజంబని హి ♦ తంబు వచింపఁగ నన్న కిక్కమై. 308

తే॥ ఇటు విరుద్ధవాక్కుల వచి ♦ యింతువేని, చంపువాఁడఁ బొమ్మవలి కీ ♦ క్షణమునందె
యనుచుఁ దఱుమఁగొట్టంగ మి ♦ మ్మాశ్రయింప, వచ్చినాఁడఁట! యిదికల ♦ వార్తయనుడు.

తే॥ రక్షణీయుఁడొకాఁడొయీ ♦ రావణాను, జుండు మీసూక్ష్మమతులకు ♦ నూటిగాఁగఁ
దోఁచువిధము దెల్పుఁడుమి ♦ త్రులరుమీర, లనినరఘువర్యుఁగనిరవి ♦ తనయుఁడనియె

—: సుగ్రీవాదులు తమ తమ యభిప్రాయములఁ దెలుపుట :—

తే॥ విధికి మించిన వాఁడవు♦ వేదశాస్త్ర, పారగతుఁడవు నీవిట్లు♦ప్రశ్న సేఁత
మావలన నెఱుగుఁటకౌనె! మమ్ము గౌర, వించుటకుఁగాక యాగమ♦వినుత చరిత!
తే॥ ఐన వచియింతు నెఱిఁగిన♦యంతవట్టు, వినుము విని సరియైన చోఁ♦గొనుము పిదప
భావి ఫలితమ్ము తీర్మాన♦పఱచి నీవ, తెలిసికొనఁగల్గుదువు దయా♦కలితచిత్త!
ఉ॥ అన్నను వీడి వచ్చుటిది ♦ యారయ వైరముచేఁగాదు వ్యా
పన్నత నొందికాదు తన ♦ ప్రాణము గాచికొనంగఁగాదు పే
రెన్నిక గల్గునంచు నెద♦నెంచియు గాదొక కీడుచేసి కా
దున్నతుఁ డొక్కఁడుండు కలఁ♦డో ఖలులైన నిశాచరావళిక్? 3-౭

తే॥ తల్లిదండ్రుల గురుల బాం♦ధవులఁ బ్రభుల, శత్రువులు చుట్టు ముట్టిన♦సమయమందు
చేయి విడిచి వచ్చుట యెట్టి♦శీలమయ్య! హేయమగుఁగాక సజ్జన♦హితము నగునె?
తే॥ వలయు పనులందు నింపగు♦పలుకులాడి, రణము సేయ వలయునెడఁ♦బ్రౌఢమైన
వీడవలసిన పద్ధతి♦వీడి శత్రు, పక్ష మొందు వాఁడొక ధీర♦వర్యుఁ డగునె?
ఉ॥ జ్ఞానము ధర్మముం దనకు ♦ సమ్మతపద్ధతి నుండవచ్చు న
వ్వానికి భంగముల్ దొరయు ♦ పట్టున వేసరి సన్న్యసింపఁగా
బూనుట భావ్యమైనపని ♦ మూర్ఖులు సైతము నవ్వ శత్రు ప
క్షానకు వచ్చి చేరుటది ♦ సజ్జన సమ్మతమే? యనింద్యమే? 3-౫

తే॥ అన్న సుఖియింపఁ దానుసౌఖ్యంబు లంది, ముట్ట వచ్చిన తఱిఁ దోడు♦పూనకిట్లు
వీడివచ్చు నీతడు తగు♦వేళ రాఁగ, నెవ్వరికిఁ దోడుపడునని♦యెంచవచ్చు? 3-౬
తే॥ వృద్ధుఁడైన మారీచుఁడు♦విభునియాజ్ఞ, చెడుగెయైనను విధిలేక♦చేయఁబూనె
రాజధర్మ తత్త్వ జ్ఞుఁడై♦రాజు వీడీ, వచ్చెనని నమ్మి చే యాయ♦వచ్చునేమి?
తే॥ యమునితోలోక మెల్ల నే♦కముగనగుచుఁ, దాఁకిననుమాఱుకొనఁగసి♦ద్ధముగనున్న
వార మోరామ! మనప్రక్క♦వచ్చితోడు, పడునెశత్రుతమ్ముఁడు?నమ్మ♦వచ్చునేమి?
తే॥ అనురులనుసమూలముగ ను♦క్కడఁచిధర్మ, మొనరనిలిపెడు గౌరవ♦మూనియున్న
మీరువీనిఁదోడుగఁగొన♦మీగురుత్వ, మునకెపెనులోటుగాఁదోఁచు♦ననకులాఢ్య!.
తే॥ బందుగులు హితులును వీడు♦పట్టునందుఁ, గూడియున్నెడ సంపదల్♦కొల్లలోవు
నపుడు విందారగించెడు♦నపుడు నొక్క, పద్ధతిగ నుండువార లే♦పరమహితులు.
తే॥ కపట నాటక మాడంగఁ♦గడఁగి వీఁడు, వచ్చెఁగాక శరణమొంద♦వచ్చినతఁడు
కాఁడు శత్రుఁ జేర్చుకొనఁగఁ♦గాదు వీని, తీరు సంశయాస్పదమని♦తెలియఁబలికె.
తే॥ అందుపై బవుశ్రుతులలో♦ననముఁడైన,జాంబవంతుని గని రామ♦చంద్ర విభుఁడు
నీ యభిప్రాయ మేమని♦నెనరు దోఁప, నడుగ ధర్మపద్ధతి నిట్టు♦లాతఁడనియె.

చ॥ పగఱను చేర్చుకొన్న నెటు ♦ వంటి మహాత్ములె యైనఁ గీడులం
దగులుట నిక్కువంబు పగ ♦ ధర్మపదుండని చూతు రేని వం
శగత దురాగతంబు విడి ♦ జాఱునె యెన్నఁటికేని? లోక మీ
పగిదిని సమ్మతింప దిది ♦ పార్థివ పద్ధతి గాదు రాఘవా! 333

ఉ॥ క్రూర విరోధు లెప్పుడును ♦ కోరుచునుందురు మిత్రభేదముల్
దారి గనంబడం జెడుగు ♦ దార్తుఁడు వేళ గ్రహించి పోరికిఁ
ధీరత నెత్తుచుండుదురు ♦ తేఁకువతో జయముఁ గడింతు రి
ట్లారయ దుష్టసంగతి న ♦ యంబు నొసంగునె? రాఘవేశ్వరా! 33౮

తే॥ వేదములయు యాగములయుఁ ♦ బేరు మాపి, శిష్టులకు వేల్పులకు బల్మిఁ ♦ జెడుగుఁ గూర్చు
పాపులగు రక్కసులు మన ♦ పజ్జఁ జేరి, సజ్జనాచారములఁ గొనఁ ♦ జాలువారె?

చ॥ శరణము సొచ్చి రం చభయ ♦ సంపద పెంపుగ నిచ్చి కాచుచో
దొరకొన వీరి మోసమున ♦ దోసము లెయ్యవి సంభవించినఁ
భరమయి ప్రాణముల్ విడువ ♦ వచ్చిన నప్పుడు వీరి వీడినఁ
తిరమగు నిందయౌఁ దగవు ♦ దేవతయుఁ దొలఁగుఁ రఘూత్తమా!

తే॥ ఎక్కువగఁ దెల్పనేల? మీ ♦ రెలమి తోడఁ, గాఁటనుండ బంగరు లేఁడి ♦ గాఁగ వచ్చి
మోసపుచ్చు మారీచుని ♦ మునుపు రాక, వీని రాకయు నొకతీ రె ♦ వీరవర్య!

తే॥ అనుడు బహువిధ శాస్త్ర సి ♦ ద్ధాంతములను, చక్కఁగా విని యెఱిఁగిన ♦ సైన్యపతిని
నీలుఁ గని నీయభిప్రాయ ♦ నిశ్చితంబు, దెలుపుమన నాతఁ డిట్లని ♦ పలుక సాగె.

సీ॥ కూడని వారలఁ ♦ దోడుగాఁ గొను పద్ధ, తులు గొన్ని కలవు రా ♦ ట్టిలక వినుము
తమవంశమున వారి ♦ సమయించు వారల, కడ కెల్లిదమ్మగ ♦ నడచువారు
వనితల విషయాన ♦ వైరంబు గలవారు, పగఱచే ధనము గో ♦ ల్పడినవారు
మఱవఁగూడని యవ ♦ మాన మొందినవారు, దాయలవలన బీ ♦ దలగువారు

తే॥ సంగరంబున వెన్నిచ్చి ♦ శరణు చొచ్చు, వారు పరుల మిత్రుల బాధ ♦ పఱచువారు
ప్రక్క రాజులచేఁ గీడు ♦ పడయువారు, వైరి సోదరులైనఁ జే ♦ పట్టఁదగును. 33౯

సీ॥ పగఱఁ జేరఁదగిన ♦ భంగంబు లొందని, వారును శాత్రవ ♦ భయుడ బలులు
చేరిన నదను వ ♦ చ్చినఁ దొలఁగంగఁ దీ, ర్మానించు కొనియుండ్రు ♦ గానఁ దగదు
ఈ విభీషణు రాక ♦ కిందేది కారణ, మగునని యూరయఁ ♦ దగును మనకుఁ
గాల దేశములు నృ ♦ పాల నీతియుఁ జూడ, విసిగిన వాని స ♦ ద్వృత్తియొకఁడె

తే॥ కాంచినమ్మంగఁ దగదుని ♦ క్కముగనిదియ,నాయభిప్రాయమనఁగ వా ♦ నరులుతక్కు
వార లుచ్చావచంబుగఁ ♦ బలికి తుదకుఁ, బగను చేపట్టఁ దగదని ♦ పలికినారు. 33౦

—: హనుమంతుఁడు తన యుద్దేశమును దెలుపుట :—

సీ। సర్వసామాన్య వి♦జ్ఞానంబున కతీతుఁ, డైన శ్రీరామ భూ♦జాని యవల
మతిమంతుఁడగు హాను♦మంతుని గని బహు, శ్రుతుఁడ ! నీ తలఁపున♦చొప్పువినఁగ
నెంతు నీవారెల్ల♦రేక వాక్యులె యయి, రను నూచకంబుగ♦నరయునంత
నాలోచనమున వీ♦రజ్ఞానులైనను, దగు గౌరవింప బొం♦ధవ్యరీతి
తే ననుచుఁగృతమతి మారుతి♦యవనతాంగుఁ,డగుచుహ స్తములుకుళించి♦యాననమున
కడ్డముగఁ జేయియిడి పెద్ద♦లందఱొక్క,పద్ధతిగఁ బల్క మీఁద నేఁ♦బలుకవలెనె ?
తే॥ కృతమతులు మంత్రులెల్ల రీ♦రీతి తీర్చి, పలుకు దెన్న భావ్యంబగు♦ఫక్కయైన
నితఁడు దుర్గుణుఁడని సంశ♦యింపఁజాల, దీనికిం దగు హేతువుల్ ♦దెలియ వినుఁడు.
క॥ వంచకుల వక్రవదనము, లంచించి పరీక్ష సేసి♦యరయఁగ వచ్చున్
వంచనము వారు దాఁచిన, నంచిత హృదయంబు మోము♦నం దెడలించున్.
క॥ పగవారు శరణుచొత్తురె ?, పగటుం జేకటులు కానఁ♦బడునే ? మదిలోఁ
దగులుకొను చౌర్యమునకున్, మొగమే యద్దమయి స్పష్ట♦ముగ వెలిపుచ్చున్.
తే॥ వాలి స్వర్గలోకముచేర♦నేలయెల్లఁ, దమ్ముఁ డొందఁగఁజేయు నీ♦ధనువుబలము
జయము శీలము సర్వమ్ము♦చక్కనెఱిఁగి, రాజ్యకాంక్షచే నితఁడు చే♦రంగ వచ్చె.
తే॥ దనుజమనుష్యాలనమునకుఁ♦దాళలేమి, తమ్మునకు రాజ్యమిచ్చు ను♦దారబుద్ధి
సత్య వాక్పాలనము ధర్మ♦సంస్థితియును, తీరుగా నెఱింగియె మిమ్ము♦చేరవచ్చె.
తే॥ ఇతఁడు కాలదేశంబుల♦నెఱిఁగి నీవు, వాలిఁ జంపుట దెలిసి రా♦వణునకింక
నాశమే నిజమని లోక♦నాయకుఁ డగు, నిన్ను చేరఁగోరియె వచ్చె♦ననవీడి.
క॥ దానవ నైజము మాయలు, వాని నెఱుఁగు వలఁతు లిపుడు♦వశులైరి జయం
బే నిక్కువమగు ననకిఁక, దీనికిఁ జింతింపనేల ? ధీరవరేణ్యా ! 3౮౮

చ॥ దనుజులు మానసంబులను ♦ దాఁచిన క్రూర గుణవ్రజంబులఁ
గనుఁగొన దుష్కరంబ యగుఁ ♦ గాక నృశంసులు వీరిలోన నుం
డినఁ దగ నుండవచ్చును క ♦ డింది మగంటిమి గల్గు వైరిచేఁ
దనుకఁగ బన్న మొందిన క ♦ తమ్మున నయ్యవి యెన్నఁగూడునే ? 3౮౯

మ॥ నను ద్వైత్యేంద్రుఁడు చంప నాజ్ఞయిడ న ♦ న్నంగాంచి యాతండు దూ
తను చంపించుట పాడిగాదు మఱి త ♦ త్కార్యంబుచేఁ బూర్తిగాఁ
జనునే శాత్రవ శేషమంచు నబలా ♦ జాతిఁ బలంబేది యుం
డినవారిఁ వధియింపరాదనుచుఁ జా ♦ టించెఁ సభఁ ధీరతఁ. 3౯౦

తే॥ రాత్రి నీవిభీషణు మందిరమున కేగి, నప్పుడు దరువాత నాత్రోవ♦నరిగి నప్పుడు
మంచిశకునంబులయ్యెనా♦మదికిసించె, మఱియునితనిగూఱిచికొంత♦యెఱిఁగినాఁడ.

తే॥ సజ్జనానర్హమైన మాంసంబు నింద్య, మైన మద్యంబు నితని గృహంబునందు
కానరావు దైవార్చనల్ ♦ దానధర్మ, విధుల నొప్పారె సుకృతాత్మ♦వేశ్మమనఁగ.
తే॥ ధరణిజాత దుఃఖింప నీ♦తని కుమారి, పాపి యసురకు బ్రహ్మశా♦పంబు కలదు
నిన్ను బలిమిమై దాఁకంగ♦నేరఁ డనుచు, డిందుపడవలదని యూఱ♦డించుచుండె.
మ॥ దనుజాధీశుఁడు పొందినట్టి వరముల్ ♦ దర్పంబు మోసంబు త
క్కిన దుర్జాతిగుణంబులఁ వెలికిఁ ద్రగ ♦ క్కింపంగఁ దానోపు నీ
ఘన కోదండ విముక్త శాత శర సం ♦ ఘాతం బమోఘంబుగా
నని యూహించియె వచ్చినాఁడు రఘురా ♦ మా! భక్త చింతామణీ!
చ॥ తన వరముల్ గుణంబులు కృ ♦ తార్థత నొందఁగఁ జూచి యందుపై
ననితర సాధ్య కార్యముల ♦ నారసి యాపదవేళఁ గావుమా
జనవర! యంచు వచ్చిన ని ♦ శ్చరునైనను పోవ వీడినఁ
వననిధి బావి నీటిఁ గని ♦ వారని శంక యొనర్చి నట్లగున్. 3౫౫
చ॥ అరులకుఁ జేరువారలు స ♦ హాయులు కారని యీ విభీషణుఁ
దొఱఁగిన చో నయజ్ఞు లిల ♦ దొడ్డగ సవ్వరె? యన్నదమ్ములౌ
పురుషులకారె వైరమున♦పూనుచు నుండ్రొక వెంట కోసమై
యిరవిది తెల్పితిం బిదప ♦ నిష్టము వచ్చినయట్లు చేయుఁడీ. 3౫౬

—: శ్రీరాము నభిప్రాయము :—

చ॥ అను హనుమంతు వాక్యముల ♦ నారసి దేవ సుధం గ్రహించు చొ
ప్పున మది నుల్లసిల్లి కడుఁ ♦ బోఁడిమితోఁ గొనియాడి తక్కువా
రిని గని యీతఁ డాడినది ♦ కృత్యము మీరలుఁ జర్చసేయుఁడీ
వనచరులార! నా తలఁచు ♦ పద్ధతి యియ్యదియే నిజంబుగన్. 3౫౭
ఉ॥ నిర్వహణ ప్రభావమును ♦ నెక్కొన వచ్చిన వేళయున్ మనః
పూర్వక రాజ్యకాంక్షయును ♦ ముఖ్యములై తగియుండె వీని ని
ర్గర్వము మెచ్చఁ దగ్గది తి ♦ రంబుగ నిల్చిన కార్య దీక్షయుం
బర్విన బుద్ధి గొప్పయవి ♦ పాప మొకండును లేనివాఁడగున్. 3౫౮
ఉ॥ మారుతి పల్కులెల్లను స ♦ మంజసముల్ పలుమాట లేటికిన్
వేరగు తీరుచే గెలుపు ♦ వీడినఁ బ్రాణము లేగినన్ జయం
బేరహిగల్గినన్ బవను సు ♦ రేశ్వర భోగములబ్బినన్ సరే
కోరికమీఱి నన్ శరణు ♦ గోరినఁ గాచుట నా వ్రతంబగున్. 3౫౯
చ॥ శరణము గోరి నాతఁడొక ♦ శాత్రవుఁడైనను క్రొత్తయైన ము
ష్కర గుణుఁడైన మాత్సర్య పిశాచ ♦ భూతకుఁడైనను భ్రాతృ హంతయే

శరణమునొంది పిమ్మటను ♦ జాటిన దాన యశంబకాక దు
ర్భరమగు దుర్యశంబు మన ♦ పాఁ బొసంగునె యెన్నఁడేనియున్!. 3౬౦

చ॥ ఇనకులచంద్రుఁడైన శిబి ♦ యిచ్చెను మేను కపోతపక్షి కా
ఘనుని యశంబు నేఁటికిని ♦ గల్గదె? నాశరణమ్ము గోరి యొ
ప్పిన సుఖమొంద వచ్చిన వి ♦ భీషణు చేవిడునాఁటికంటె నా
యన కపటంబుచే మరణ ♦ మందిన నాఁడొకదా కృతార్థుఁడన్?. 3౬౧

ఉ॥ హాలహలంబు మ్రింగి యమ ♦ రావలిఁ గాచిన శంభువృత్తముం
బోల నెఱుంగరో? యిడుమఁ ♦ బొందిన వానిని వీడువాఁడు భా
గ్యాలిని దాఁచువాఁడు శర ♦ ణార్థిని గావనివాఁడుఁ గాంచఁగాఁ
జాలెడువారె ధర్మఫల ♦ సంపదఁ బిమ్మటఁ జింతనొందినన్. 3౬౨

ఉ॥ దారను బుట్టఁబెట్టికొని ♦ తన్మును పట్టఁగ నున్న బోయకుం
బేరిమి నగ్నిఁగూర్చి చలి ♦ వీడిచి యాఁకలి బాధవోవ నా
హారముగాఁగ దేహము స ♦ మర్పణసేసిన పిట్ట సత్కథన్
ధీరులు మేలుమేలని ను ♦ తింపరె నేఁటికి మంచి వేళలన్?. 3౬౩

క॥ కరి మకరముతోఁ బోరఁగ, సరిరాక యలంగి నొచ్చి ♦ శరణార్థిని శ్రీ
వర కావవె యన విష్ణువు, కరుణించిన కథను మఱువఁ♦గలరే సుజనుల్?. 3౬౪

చ॥ కరుణను సృష్టిచేసి తగఁ ♦ గాచెడు విష్ణువు సర్వలోకముల్
చరములు స్థావరమ్ములును ♦ సత్యము ధర్మము తత్పలంబుల్గ
గర మరుదారఁ దానయయి ♦ కావఁగఁ గోరిన వారిఁగాచు శ్రీ
వరుఁడు గాఁగ నొప్పెనన ♦ వార్తల నాడఁగనేల దీనికిన్?. 3౬౫

తే॥ తక్కువగ జీవితంబును♦ దాన యొసఁగి, యవలఁ జావ భీతిలి యభ♦యంబువేఁడఁ
గాలుఁ గాలమర్దించి మృ♦కండసుతుని, మృతిని మాన్పఁడె శంభుండు♦ మేలుగూర్చి?.

ఉ॥ దిక్కొక్క యింత లేదనుచు ♦ దీనత జూనకి యేడ్వ నీకు నే
దిక్కయి యుంటిగా యని యె ♦ దిర్చి సురారి కులేంద్రు దోర్బలం
బుక్కుఱఁ జేసి ఘోర కద ♦ నోర్వి యశస్కరరీతిఁ బ్రౌఢముల్
దక్కిన పక్కిరాయని వి ♦ తంబది మాకును పాటి కాదొకో?. 3౬౭

చ॥ శరణము వేఁడువానిఁ దన ♦ చందమునం గయికోనివాఁడు మేల్
మఱచినవాఁడు నిష్కలుష ♦ మానసమందునఁ దత్త్వచింతనం
బరమరలేక చేసి భువ ♦ నాధ్యుఁడు లేఁడను నాస్తికుండుఁ బెం
పతి మరలంగలేని నిర ♦ యంబునఁ గూలెడు వారు నిచ్చలున్. 3౬౮

చ॥ పనివడి దేవమానుల కు ♦ పద్రవముల్ పొనరించు రావణున్
జెనకి దురంబునందు పది♦శీర్షములన్ దెగవైతునంచు నే

ననుట విదేహకన్య కొఱ ♦ కా? మునులెల్లరు వేఁడఁ బద్దుగా
నసిన వచస్సు తప్పఁగల ♦ నా? యని మానులు తప్పనేర్తురే?. 316

చ॥ తలఁచిన కార్య మొక్క నుప ♦ థంబున సంతనగాఁగ సాగనీ
యలవడకుండనీ కృపగ ♦ లట్టి జనాళికి మేల్మి గూర్పఁగాఁ
గలిగిన కార్య మింతకును ♦ కల్లునె? కావుమయంచు వేఁడు న
ల్పులకయి జీవము ల్విడుచు ♦ పుణ్యులు ధారణి నెంద ఱుందురో? 320

ఉ॥ కావునఁ గావుమా యని యె ♦ కం డభయమ్మ్మును గోరినప్పుడే
త్రోవక కాచుటే తగవు ♦ త్రోవ సమంచితు లీరు నాయెడ
వావిరి ప్రేమచే నిటులు ♦ పల్కితి రైనను తప్పులేదు సు
గ్రీవ! బిరాన నీవ చని ♦ ప్రీతిని తేవలయున్ విభీషణున్. 320

తే॥ శంక సుంతయు లేక ప్ర♦సన్నమైన, మనసుతో రాముఁ డిట్లు ప♦ల్కినఁ గపీంద్రుఁ
డెడఁద తేటదనంబుతో♦నేగె నతనిఁ, బిలుచుకొని వత్తునని మోద♦కలితుఁడగుచు.

ఉ॥ వచ్చు కపీంద్రుఁ గన్గొని య ♦ పార కృపారసధాముఁడైన యు
ద్యచ్చరితుండు రాముఁడు న ♦ మంచిత రీతిని నిన్నుతోడి తే
నిచ్చను రాజు నంపె నని ♦ యెఱ్ఱ ద్వివిదుండు విభీషణుండు దా
నెచ్చు ముదఁబుతోడ నెదు ♦ రేగె వికస్వర మానసంబుతో. 323

చ॥ చిరముగఁ జేరియున్న మదిఁ♦జేరరు శుద్ధగుణంబులేని వా
రరుదుగఁ జేరినంతఁ గలి ♦ యం గల వారలు శుద్ధ మానసుల్
త్వరగ మనంబు లొండయినఁ ♦ దారొకొన నిర్వురు రేయియుం బవల్
దరికొని చేరునట్లు సము ♦ దారతఁ జేరిరి కోఁగిలింతలన్. 328

ఆ॥ తరణి వంశజులకుఁ ♦ దగినపద్ధతిని ము, దాన నీకు నభయ♦దాన మొసఁగు
రామవిభుని పాద♦రాజీవముల నాశ్ర, యింప వెడలుమనియె♦నిన సుతుండు. 32౫

ఆ॥ ఎడఁదవలెనె యొడలు♦కడుఁజల్లనయ్యె దా, నికిని మించి గగురు♦నెఱు సెఁ గనుల
నంతకెక్కుడయ్యె♦నానంద బాష్పముల్, ప్లవగనాథు పలుకు♦చెవులఁబడఁగ.

శా॥ పారాణిం దలపంగనే యొఱుపులౌ ♦ పాదంబులం గల్గు సీ
తారామం బెడఁబాపు పాపమతికిం ♦ దమ్ముండనౌ నన్ను నిం
పారం జేరఁగఁ బిల్చెనే? యభయ మే♦ పారం బ్రసాదించెనే
శ్రీరాముండు? కృతార్థుఁడైతి హరుఁడ ♦ ర్థిన్ మింగు శ్లోకక్రియన్.

ఉ॥ రాముని మానసంబునఁ ది ♦ రంపుఁ దలంపిది యయ్యెనేని త
ప్రేమము నిట్టిదైన నవి ♦ పేకి దశాస్యుఁడు నా హితోక్తులన్
దామసవృత్తిమైఁ గొనక ♦ తక్కి చెడెన్ జెడితిన్ మహోద్ధతిం
దామరసాప్తుఁడింకఁ బ్రభ ♦ దంబున లంకపయిం జరింపఁడే? 32౮

తే॥ త్రోవరాని కీడులు నేయ♦దొడ్డవారు, నైజమగు కృపాళుతను మా♦నంగఁగలరె?
మందరము నాటి మిడుఁగుఱుల్♦చిందునట్లు, చిలికినను సురలకు సీదె♦జలధి సుధను.

చ॥ ముని హితుఁడైన రాఘవుఁడు ♦ మోదముతో ననుఁ సమ్మతించి చే
కొని యిఁక నెప్పుడుం జెడని ♦ కూరిమి నాకభయం బొసంగె నే
మనఁగలవాఁడ? గీడు లన ♦ యంబును మాయలతోడఁ జేయు నీ
దనుజభవంబు వీడితిని ♦ తప్పెను నారకముం దరించితిఁ. 3౨౦

చ॥ అనవుడు సూర్యపుత్రుఁడను ♦ నయ్య! రఘుప్రభుఁ డొడ్డెయంచు స
ద్గుణములు దుర్గుణంబులును ♦ కోరికి నారయు వాఁడయయ్యొ న
ర్థిని తనప్రాణముంబలె మ ♦ తించు దయాళువు నిన్ను కాంచు నా
స నెదురు చూచువాఁడగు వె ♦ సం బదమా యని వెంబడింపఁగఁ.

తే॥ వడికిఁ దరువులు గిరులును♦వడఁకునొంద, నీలగిరియు మేరువు వచ్చు♦నెటి గహింప
వినుత పూర్వపుణ్యులు కపి♦దనుజ విభులు, చెలఁగి సాలభంజను కడఁ♦జేరినారు.

—: శ్రీరాముఁడు విభీషణున కభయ మొసఁగుట :—

సీ॥ ఇల నాకసంబున♦కెగుర వైవఁగఁ జాలు, బలయుతులగు కపి♦వరులు గొలువ
పొడవైన విల్లు చేఁ♦బూని మేరువుక్రియ, వహియించి సౌమిత్రి♦ప్రక్కనిలువఁ
బాలకడలి చుట్టి♦పరవ వికచ పద్మ, యుత నీలవార్ధి నా♦నొప్పు వానిఁ
జతురబ్ధి వేష్టిత♦సర్వసర్వంసహా, నాయకుఁడగు నర♦నాథ సుతుని

తే॥ వేలుపుల వేఁడికోలునఁ♦బాలవెల్లి, పాఁపపానుపు వీడి యి♦వ్వసుధ కేగు
దెంచు శ్రీశ్వరుఁబోలెఁ దో♦తెంచువాని, విశ్వ మోహనాకారుఁడై♦వెలయువాని.

సీ॥ భ్రూలతక్రియ వంపు♦పొలుపారు వీచికా, తతుల పరంపరల్♦తాఁకుచుండ
ధరియింపఁదగిన ము♦క్తాలవాలమై డాలు, సవరించు సైకత♦స్థలమునందు
ధవళిమమై యున్న♦తలమును తనమేని, కాంతులు నీలిమ♦గాఁగఁజేయ
నర్ధేందుఫాల సీ♦తాంగన కనుపాప, వలె నొప్పిదంబుగ♦వెలయువాని

తే॥ రతనపున్విల్లులేని నీ♦రదముభాతి, రత్నహారముల్లేని యు♦రంబువాని
నరయఁ దరిఁతాడు లేని మం♦దరముకరణి, బాహువురిలేని భుజములఁ♦బరఁగువాని.

తే॥ అమృతవృష్టి మానుచుఁ గరు♦ణామృతంబు, గురియు నిందు చందవు మోము♦
పరఁగువానిఁ
దండ్రి యిచ్చిన మకుటంబు♦తమ్ముఁ డొందఁ, దల్లి యిచ్చిన జడలత్రోఁ♦దనరువాని.

తే॥ఎలమి దర్శించి యెడలెల్లఁ♦బులకరింపఁ,గనుల నీరుకాఱఁగ మది♦కరఁగ నిలిచి
కాంత మినుమును లాగిన♦కరణి నామ, నంబు నీడ్చు నీతఁడు లోక♦నాథుఁడనుచు,

సీ॥ ఎట్టిని కనులతో♦నెలరారి కనువాఁడి, యాత్మల లాగు నీ♦లాఁదిదే మొ?
రక్తాంబుజంబులు♦రాణఁ బుష్పించి క్రొ, మ్మించుఁ బోసిన కాల♦మేఘు మే మొ?
తనియంగఁ గరుణామృ♦తంబు వర్షించుచుఁ, బొలుపుమీఱినధర్మ♦మూర్తిదే మొ?
యననొప్పు శ్రీరాముఁ♦గనులారఁ గంటిఁ, గంటిఁ గలుచు మా♦యంగఁగంటి

తే॥మిడుఁగుఱుం బుర్వు పగిదిని♦ మెఱయు భవ ప, రంపరల నీఁగఁగాఁ బద్మ♦రాగమకుట
మునువిసర్జించిపాదుక♦ల్లోనినయితనిఁ, గొలువఁబంపునన్న యుఁజాల♦కూర్మికాఁడె.

తే॥ తాపసులకును నీఁగఁగాఁ♦దరముకాని, భవరుజం బాపు మందునాఁ♦బరిఢవిల్లు
రాఘవుఁడు తానెవాఁడినా♦రాచములను,పరపిచంపరక్కసు లెంత♦భాగ్యయుతులో?

చ॥ రతనపు బొమ్మికంబు పయి ♦ రాజిలు చేతులతోఁ దరుల్ శిలల్
మెతుకనయై కరంగ మితి ♦ మీఱిన భక్తిని తన్ను రాఘవుం
డితవుగఁ జూడ నొగ్గుచు మ ♦ హీస్థలిఁ జాఁగుచుఁ జేరి మ్రొక్కి వాం
ఛిత మణు లిచ్చి వాగ్విక్రియఁ ♦ జెన్నరు తత్పద కంజ సన్నిధిన్. ౩౮౯

చ॥ తోలఁగెను జన్మ బాధలని ♦ తోఁచు మొగం బెలరార నుబ్బుచున్
వెలువడ మోద బాష్పములు ♦ పృథ్విని పడ్డము సోక మ్రొక్కి జి
ష్ణులు కరుణన్ విభీషణుని ♦ శీర్షము దాఁకుచు రాఘవుండు పెం
పొలయఁగఁ గూరుచుండుమని ♦ యొప్పగు దీవును కేలఁ జూపుచున్.

ము॥ భువనంబుల్ రవిచంద్ర తారలు మహా ♦ భూతంబులున్ భవ్య రా
ఘవ నామం బది యెంత దాఁక నిలుచున్♦స్కన్నఁబు గాకుండ సం
స్తవలీలన్ భరియింపు మంతదనుకన్ ♦ దైతేయ రాజ్యంబు నం
చు వచించెన్ గరుణాళుఁడై ప్రతిదళులున్ ♦ సూరుల్ ప్రశంసింపఁగన్.

ము॥ అకలంకాత్మకుఁడైన రామ కరుణా♦వ్యాపారముం గాంచియో
ప్రకటాత్ముండగు నవ్విభీషణుని ధ ♦ ర్మప్రపోన్నతిం గాంచియో
యొకటన్ రెంటిని కాంచియో జగతి భూ ♦ తౌఘంబు సంతోష తా
రకమయ్యెన్ రఘురామ భూవరుని వా ♦ క్కన్న యప్పట్టునన్.

ఉ॥ దాసుఁడు ధన్యుఁడయ్యెనని ♦ దండము వెట్టిన యవ్విభీషణున్
డాసిన లక్ష్మణుంగని క ♦ డంకను నిద్దుర మాను తండ్రి! సం
త్రాసము పాసినట్టి మన ♦ తమ్మునకున్ మకుటాభిషేకమున్
జేసి ప్రమోదమానసుఁగఁ ♦ జేయుమ యంచు ననుజ్ఞ యీయఁగన్.

చ॥ అదను నెఱింగి కార్యఫల ♦ మారయునట్టి విభీషణుండు స
మ్మదమున రాముఁగాంచి జన ♦ మాన్య! తఱుంగని శ్రేష్ఠసంపదల్
ముదమున నిత్తువే నసుర ♦ ముఖ్యభవంబు తగుల్ తొలంగఁగా
నొడవుచుఁ గైకపుత్రునకు ♦ నున్నతి నిచ్చు కిరీట మీయవే! ౩౯౨

సీ॥ అనుడు శ్రీరాముఁడి♦ట్లను విభీషణ! మున్ను, వరసోదరులము న♦ల్వురమె యుంటి
మావల గుహునితో♦నేవురమైతిమి, పదపడి వానర♦ప్రభునితోడ
నార్వురమైతి మీ♦యదనున నీతోడ, నేడ్వురమైతిమి♦ యింపుమీఱి
నీతండ్రి దశరథ♦నేత కాంతారంబు, నాకిచ్చి సుతులచే♦నలువునొంది

తే॥ వెలసె ననిపల్క విన్న వి♦భీషణుండు, నన్ను మీసోదరులలోన♦నెన్నుకతన
బానినలయందు మేటినై♦పరఁగినాఁడ, ధన్యుడైతిని భయములు♦శూన్యమయ్యె.

మ॥ అని సందేహము వీడి రామపద చి♦హ్నంబై లసద్రత్నశో
భనమై యొప్పిన హేమశీర్షకము నొ♦ప్పందాల్చి భానూదయం
బునఁ బూర్వాద్రి యెలర్చు లీల వెలసెన్♦ బుణ్యుండు సౌమిత్రి త
క్కిన కీశాదులు మోదమందిరి దివిన్♦ గీర్వాణు లగ్గింపఁగన్. 3౯౬

క॥ విరిసోనలు వర్షించెను, శరధులు ఘోషించె మేఘు♦నముదయ ముఱిమ్మెన్
సుర దుందుభి శంఖాదులు, మొరసెఁ బసిఁడి కురిసె గంద♦పొడియును రాలెన్.

చ॥ అమృతము లొల్కు పల్కు లల♦ రారెడి జానకిపట్ల ధర్మమున్
సమయుటచేఁ గృశించిన ప్ర♦శస్తగుణంబును నేఁడు గౌరవం
బమరఁగఁ గాంచె నంచు విధి♦ హర్షమునొందె దశాస్య మష్ట కా
ర్యములును సంపదల్ పొలిసె♦నంచు నెలర్చెను ధర్మదైవముల్. 3౯౭

తే॥ శత్రురాజ్యసంపద విభీ♦షణుని పొందు, టింబుగా నెల్ల రెఱుఁగఁ బా♦థేంబునందు
మెఱవడిం జేయుఁ డీవును♦మిహిరసూనుఁ, డనుచు రాముఁ డాజ్ఞాపింప♦నాక్షణమున.

క॥ గుణనిధి విభీషణుని ల, క్ష్మణుఁడు రవిసుతుండు పెను వి♦మానంబునఁ బే
రణితో ముదమున వానర, గణములు మోవఁగ మెఱవణి♦గావించి రొగిన్.

ఉ॥ ఏ జగదీశు పాద రజ ♦ మెల్ల ముముక్షులు పొందఁగోరు వా
రా జనవంద్య పాదముల ♦ నారసి బ్రహ్మ యజింపఁ బుట్టు గం
గా జలమందు మున్న నర ♦ కంబును పొందరు తత్పదంబులే
రాజిలఁ జాల్చు వారెనయు ♦ ప్రాజ్యపదంబు వచింప శక్యమే? ౪౦౧

తే॥ సురలు మానులు దానులు♦సోమయాజు, లాత్మవిజ్ఞులు దేవర్షు♦లమరవరులు
తక్కుపెద్ద లీదైత్యుచం♦దమున మేల్మి, నొందినట్టి వారెవ్వరీ♦యుర్వీఁగలరు?

చ॥ మెఱవడియైన యప్పిదప ♦ మెల్లన నాతఁడు వచ్చి భక్తిమై
నెఱిఁగినఁ గేలనెత్తి వసు ♦ ధేశుఁడు దీవనలిచ్చి నిల్వఁగా
నుఱవగు తావుచూపె నట ♦ నుగ్రకరంబులచేత వారలం
బఱచితి నంచు లాగికొనె ♦ భానుఁడు స్వీయ మయూఖజాలముల్. ౪౦౩

—: లంకా వృత్తాంత పటలము (౨౩) :—

తే॥ సాంధ్యకృత్యముల్ రాముఁడు ♦ సలిపికొనియె
మనసుతపియింపఁబూవిల్లు ♦ మదనుఁడెత్తె
నాకసంబెల్ల నెఱ్ఱన ♦ యయ్యె మఱి జ
గమ్మునం జిమ్మ చీఁకటుల్ ♦ క్రమ్మనయ్యె.

తే॥ దిక్కులఁ డాగియుండిన♦తిమిర సమితి, జలధి జలము భూమిని ముంచు♦చందమునను
పరవె నిండు కొలఁకు పూచు♦పగిది మిన్ను, తేజరిల్లె నక్షత్ర దీ♦ధితుల వలన.

తే॥మహిత వివిధ సుందర వేణి♦మహి తనూజఁ, దలఁచి తపియించు రాముని♦నలఁగఁ జేసి
నిసులఁ బూచు మల్లికలు రా♦ణించు వనము, బుక్కయుతమైన గగనంబు♦రీతినొప్పెఁ.

చ॥ తన యెనలేని నెమ్మొగము ♦ తామర నీటుగఁ జూపి నన్ను చు
ల్కనయొనరించి గెల్చిన యి ♦ లాతనుజాత విభుఁ జయింతు నే
నని పెను కందుతోఁ గినుక ♦ నబ్జుఁడు వెన్నెల కత్తి దూసి చో
ర నికర భీతిదుండయి బి ♦ రానఁ గనంబడెఁ దూర్పుదిక్కునఁ. ౪౦౭

తే॥ గోచరముగాక యెచ్చోట♦గూఢరీతి, నున్న స్త్రీఛాయ యేరీతి♦నున్నఁ జాలుఁ
బట్టెద నటంచుఁ జంద్రుండు♦పరవునట్లు, వెన్నె లనియెడి పెనువల♦విసరివైచె రంగ

ఉ॥ మేలయి యొప్పు నాయొడలి ♦ మేదురవర్ణము గొంటకాక కీ
శాలిని రేఁచి నన్నును ర ♦ యంబునఁ గట్టఁ దలంచి రాముఁ డీ
లీలసు డాసినాఁడని చ ♦ లించి యయుత్సుకతఁ దరంగలఁ
గేలఁ దటంబు మోఁదుచును ♦ కేరినరీతి నెలర్చె నబ్ధియుఁ. ౪౦౯

తే॥ ప్రాతదై ఘోష మొనరించు♦వార్ధి ముదిమి, గొన్న మేనెల్లఁ దోలొల్చు♦
కొమరు దోఁచు

సికతవేదులఁ బొలు పొ♦సిన విధానఁ, బండువెన్నెల లెల్లెడఁ♦బరవఁదొడఁగె.

తే॥ మల్లికా విష దంష్ట్రలు♦మధుప దుర్గ, మెట్టని కసులు శైల వి♦హ్వాతియుఁ గలుగు
పులయ మారుత వ్యాఘ్రంబు♦మలయఁజొచ్చె, బెట్టు ధ్వనితో వియోగ హృ♦
ద్భేదకముగ.

తే॥ వాలి యురమును ఖరు ఱొమ్ము♦ సాలములను, తొలిచినట్టిశ్రీరాముని♦లలితవక్ష
మందు మదను నమ్ములతోడ♦నిందుకిరణ, జాలమను శాతఖడ్గంబు♦జాఱఁదూఁతె.

తే॥ ఒడలుచూచుఁబుడమిపట్టి♦యెడఁదఁదలఁచుఁ, గష్టములనెంచి చింతించుఁ♦గడలిఁ
జూచు

దొంగయై చెలిఁ గొంపోవు♦ధూర్తులంక,దిక్కుచూచు రాముఁడు వింటి♦దిక్కుచూచు.

ఉ॥ చందము చిందు మేలినగ♦చందము నందము నొందుసీత మై
యందము డెందమందు పెను ♦ పండఁ దలంచి తపించి విభ్రమం

బొందిన రాఘవుండు పొలు ♦ వుం దలపించెడు మూ క్తికంబులం
జెందిన పద్మరాగమనఁ ♦ జెల్లు ముఖంబును విస్మరించునే? ౪౧౪

తే॥ ఇట్లు పరితపించెడు రాము♦నినసుతుండు, డాసి కర్తవ్యమును తల♦పోసి చేయఁ
దగిన నీవిట్లు చింతింపఁ♦దగునె? హితుని, పిలిచి యోచింపు మన రఘు♦వీరవరుఁడు.

తే॥ అంతఁ గొంత తెప్పిఱి మది♦చింతవీడి, యల విభీషణుఁ దోడి తె♦మ్మనుడు నతఁడు
పిలువ రాక్షసత్వము మాని♦వినుతపథము, నొంది నాతఁడు శ్రీరాము♦నొద్దఁజేరె.

తే॥ వికసితాంబుజాత వనంబు♦విధముదోఁచఁ, వార్ధి వేంద్రుండు తన పాద♦పద్మములకు
ప్రమొక్కిన విభీషణాఖ్యుఁ గూ♦ర్చుండఁబెట్టి, మృదుల ఫణితి నిట్లనె ప్రేమ♦మీఱఁ బలికె.

తే॥ రావణుని స్వీయబలము దు♦ర్గంపు బలము, నంగబలమును మారుతి♦యచటఁ జూపు
విక్రమంబును నే విన♦విశదరీతిఁ, దెలుపుమా యన నాతండు♦నిలుచునంత. ౪౧౫

తే॥నలదుకూర్చుండియే తెల్ప♦వచ్చుననఁగ,నప్రముఁడై యంజలిఘటించి♦నయముమీఱ
నడుగు ప్రశ్నములకు సంశ♦యంబు నీఁగఁ, దగు సమాధాన మిట్లు ప♦ల్కఁగఁదొడంగె.

తే॥హానుమతండ్రియౌ వాయువు♦కనకశిఖరిఁ, బాఁపజేఁడూని యుండ లే♦పంగఁ బ్రతిన
చేసి యలత్రికూట శిఖర♦మీసమీప, జలధిలోఁబడవై చె నా♦స్థలమె లంక. ౪౧౦

తే॥యోజనంబులు నూఱు లోఁ♦తొలయుచుండు, నేడునూఱులౌ నాకోట♦గోడవెలుపు
పొడవు గలదు జ్యోతిశ్చక్ర♦మునకు మించి, బలసియుండు లంకను చక్ర♦వాళ మట్లు.

తే॥ప్రహరిపనితనమును యంత్ర♦పద్ధతియును,బురుజులును తక్కుఁగలయవి♦పొగడిచెప్ప
మనసువిసుగొందుఁబరిఖ యే♦వనధియగును, మీరుచూడఁగలరు దాని♦మేల్మినింక.

సీ॥ ఉత్తరద్వారమం ♦ దుండు వీరులు రెండు, కోటులు కాలాంత ♦ కునకు సములు
పడమటి వాకిట♦వారి కిమ్మడుఁగగు, వారు మృత్యువుఁ బోలు♦శూరవరులు
దక్షిణద్వారానఁ♦దగఁ బదునాఱు కో, టులు జము పంతంబుఁ♦గలఁచువారు
తూర్పు గవని వారు♦తొమ్మిది యేఁడు కో, టులు దిక్కరుల నేల♦నలఁచువారు

తే॥ నింగిఁ గన్నులు మాయక♦నిలుచువారు, గండు గలవారు ముప్పది♦రెండుకోట్లు
పగఱు నిర్జరు లెప్పుడో♦వత్తురనుచు, ధరణిపైనుండ్రు లెక్కకు♦దాఁటువారు.

తే॥ ప్రహరిలోపల వెలుపల♦బలసి కాచు, వారు తేఁకువగలవారు♦మారుతంబె
కుదుపుగాఁగల్గి పెను గాలి♦పడగలవలె, విన్ను వీథిఁ దిరుగువారు♦వేయికోట్లు. ౪౨౪

తే॥ నగర రక్షణ దుర్గముల్ ♦సాగసుమీఱి, మూఁడు గలవు వానిని గూర్చి♦పొగడనేల?
వానిఁ దొంబది కోటు ల♦వార్యబలులు, చెలఁగి యేయిం బవళ్లు ర♦క్షించుచుండ్రు.

తే॥ రాజసమ్మాన మొంది వి♦క్రమమునంది, ధర్మదూరులై శత్రువుల్ ♦తాఁకువేళ
వంచనము లేక సాహాయ్య♦పడెడువారు, పదియు నాఱు నూఱుల కోట్లు♦పరఁగుచుండ్రు

ఆ॥ విసముకాదు ఘోర♦వీక్షణ మనఁదగు, కనులవారు తిరుగు♦పనులవారు
అంతిపురము చుట్టు♦నఱువది నాలుగు, కోటు లసుర వరులు♦క్రూరగుణులు ౪౨౭

తే॥ నగర రక్షణ దుర్గముల్ ♦సాగసుమీఱి, మూఁడు గలవు వానిని గూర్చి♦పొగడనేల?
వానిఁ దొంబది కోటు ల♦వార్యబలులు, చెలఁగి యేయిం బవళ్లు ర♦క్షించుచుండ్రు.

తే॥ రాజసమ్మాన మొంది వి♦క్రమమునంది, ధర్మదూరులై శత్రువుల్ ♦తాఁకువేళ
వంచనము లేక సాహాయ్య♦పడెడువారు, పదియు నాఱు నూఱుల కోట్లు♦పరఁగుచుండ్రు

ఆ॥ విసముకాదు ఘోర♦వీక్షణ మనఁదగు, కనులవారు తిరుగు♦పనులవారు
అంతిపురము చుట్టు♦నఱువది నాలుగు, కోటు లసుర వరులు♦క్రూరగుణులు ౪౨౮

ఆ॥ వదరి వదరి మఱియు♦వర్ణింప ఫలమేమి?, యుర్వీ బంక్తివదనుఁ♦డుంచియున్న
సేన లోకముల న♦శింపఁ జేయఁగఁజాలి, వేయి వెల్వలగుచు♦వెలయుచుండు. ర-౭౯

క॥ ఒక్కమ్మడి లోకమ్ములఁ, నుక్కునఁ బెకలింపఁజాలు♦నురుబలు లసురుల్
మొక్కలులు మణుల వాకిటఁ, గుక్కలవలెఁ గాచువారు♦కోటుల కోటుల్. ర-౭౯

తే॥ పరఁగుఁ దేరులు పదివేల♦పద్మసంఖ్య, అంతకంటె రెండంతలు♦దంతిబలము
అంతకంటె రెండంతలు♦హరుల బలము, అంతకంటె లొట్టియలు రెం♦డంతలగును.

తే॥ నగరికోట యిట్టిదియ సే♦నాబలంబు, నిట్టి దీశ్వరుచేఁ గ్రత్తి♦నెసఁగఁ గొన్న
రావణునకుఁ దోడగునట్టి♦రక్కసులును, తపము ఫలముగా వర బలో♦ద్ధతి గలారు.

చ॥ యుగములు చెల్లఁగాఁ జెడక ♦ యుగ్రతపం బొనరించినాఁడు పెఁ
జగడము లొండు దక్క మఱి ♦ సత్కృతు లేవియు లేనివాఁడు సే
న గలుగువాఁడు వక్ర రద♦నంబులు గోళ్లును లేకయుండు ను
గ్ర నృహరిఁ బోలు వాఁడొకఁ డ ♦ కంపనుఁ డబ్ధిని ద్రావు జాణఁడుఁ.

తే॥ మేషవాహను గెల్చిన♦మేటి యొక్కఁ, డున్నవాఁడు నికుంభుఁడఁ♦బిన్నవాఁడు
కోపశీలుండు తొమ్మిది♦కోట్ల మత్త, గజ తురంగ రథాదులు♦గలుగువాఁడు.

తే॥ సిద్ధులను చెఱసాల నుం♦చిన ఘనుండు, కుంభుఁ డనెడి దైత్యుఁడు పది♦కోట్ల బలము
తనరువాఁడు కల్పాంత మా♦ర్తాండుకంటె, వేఁడి గలవాఁడు దున్నహా♦వీరవరుఁడు.

తే॥ కరి పిశాచ తురగ ఖర♦కాండయుక్త, రథము లొక పదికోట్లు ప♦రంగువాఁడు
తల్లినైన వంచనముచేఁ♦దాఁటుమాఱు, పఱుపఁజాలు నేర్పరి మహో♦దరుఁడు గలఁడు.

ఉ॥ కొండలనుండు రెండు పది ♦ కోటులసేనకు నాయకుండు నే
డుండెడు వాఁడు రేపు గలఁ ♦ డోయను నానుడి సార్థకంబుగా
మెండుగఁ గన్న వారలను ♦ మ్రింగుచునుండును యజ్ఞనాశకా
ఖ్యుండు భయంకరుండు బలి♦యుండు సురావలి గెల్చె వేమఱుల్. ర౩౬

తే॥ నరసురాదుల వెవ్వేఱు♦పఱిచి నిలుప, నొక్క దినమునఁ దినఁజాలు♦నుక్కడిం(డు
సాయుధులు రెండుకోట్లతో♦నమరువాఁడు, సూర్యశత్రుఁడు క్రూరదృ♦ష్టులు గలాఁడు.

తే॥ రునులు సుమనస్కులును త్రిమూ♦ర్తులును చేరి, వలకుఁలం జూచి మాటాడ♦వలసినట్టి
బెట్టిదుఁడు మహాపార్శ్వుడఁ♦వికృతకోపి, కలఁడు పదునాఱు కోటుల♦బలము వాఁడు.

తే॥ తలకుఁ బైప్రక్కసూర్యుచం♦దంపు మోము, గలుగువాఁ డెనిమిదికోట్ల♦బలము వాఁడు
వజ్రదంష్ట్రుండు జమునకుఁ♦బైని జముఁడు, శూలపాణి కసాధ్యుండు♦సుకృతవైరి.

తే॥ చంచలత లేనిపదికోట్ల♦సైన్యములకు, దొర యసాహాన్యబలుఁడసా♦ధ్యుండుయక్ష
సిద్ధసాధ్యగుహ్యాకులహిం♦సించినాఁడు, మదయుతుఁడుపిశాచాఖ్యుఁడు♦న్మత్తుఁ డొకఁడు.

తే॥ చదురగల చతురంగముల్ ♦పదియు నాల్గు, కోట్ల సైన్యములకు నాయ♦కుండు కొండ
లదర గర్జించువాఁడు తి♦ర్యక్ప్రచారుఁ, డధికకోపి దుర్ముఖుఁడను♦నసురవరుఁడు.

తే॥ నాయఁకుఁడు పదికోట్ల సే♦నలకు ఖడ్గ, యుద్ధమునఁ బ్రసిద్ధుండు వి♦ద్యుద్దృశుండు
మాపె విద్యాధరులకీర్తి♦మహిమ లెల్ల, ఘనబలుండు విరూపాక్షుఁ♦డనెడువాఁడు.

ఆ॥ శవ సమూహాముల శ్మ♦శానంబునకుఁ బోవ, నీక పట్టి పండ్లఁ♦నిఱుకువాఁడు
పద్మసంఖ్య సైన్య♦పతి ధూ ర్తవరుఁడు ధూ, మ్రాక్షుఁ డొక్కఁడుం డ♦హార్యబలుఁడు.

తే॥ మందరముఁ బోలువారు దుర్మానయుతులు, కడలిఁబోలిన సైన్యంబు♦గలుగువారు
వారి పేర్వెన్న లోకము♦ల్వడఁకుచుండు, రణ శిరుండు వ్యమత్తుఁడ♦రక్కసీంద్రు.

తే॥ ఇట్టి యుద్ధవీరుల లెక్క♦యిడఁగరాదు, వీరికంటె నిమ్మడి సేన♦వెలయువాఁడు
సమరదోహలుఁడు సమ స్త♦సై న్యములకు, నధిపుఁడు ప్రహ స్తుఁడను నిర్జ♦రాంతకుండుం

తే॥ ఇంద్రుచౌధంతి దిగ్భ్రమ♦మెనసి యేడు, సంద్రముల దాఁటి యవలికిఁ♦జావుపరువు
వెట్ట దిక్కున కొకరుగా♦వేలుపులును, పరుగులిడ శరవర్ష ంబు♦గురిసె వాఁడు.

ఉత్సా॥ తఱిమి వెల్లదంతి నాల్గు ♦ దంతములను వేరుతోఁ
బెఱికి వానితోడఁ గొట్టి ♦ వేల్పు లెల్ల దెసలకుఁ
బెఱిచి పఱువ నరుణ నగము ♦ వెట్టియెత్తి తిరుగు నా
కరణిఁ దిరిగి నతఁడు కుంభ ♦ కర్ణుఁ డధిపు తమ్ముఁడో. ౪౪౭

ఉత్సా॥ చంద్ర రవులఁ జెఱనువై చె ♦ జయము వానిసొమ్ము తా
నింద్రుఁబట్టి కట్టువాఁత ♦ లిప్పుడుం గనంబడుఁ
సాంద్రకీర్తి గొన్న వాఁడు ♦ చాల మాయలొప్పు వాఁ
డింద్రజిత్తు రావణునకు ♦ జ్యేష్ఠసుతుఁడు భూవరా! ౪౪౮

,, చెనకి పాడివేల్పు తన్ను ♦ చెఱచునంచు నించఁడుఁ
వనజభవుని వలన విల్లు ♦ వరముగాఁగఁ బడసె వే
ఱనఘుఁ డింద్రుఁ డొకఁడు లేమి ♦ నన్న పేరు దాల్పలే
దనఁగనొప్పు నింద్రజితున ♦ కవరజుఁ డతికాయుఁడో. ౪౪౯

తే॥ ముగురు మూర్తు లెదిర్చిన♦ మొక్కవోని, యరిది నత్త్వంబుగలుగుదే♦వాంతకుండు
త్రిశిరసుఁడు నరాంతకుఁ డనఁ దిరుగువారు, రావణుని ముద్దు కొమరులు♦రాఘవేంద్ర!

సీ॥ అసురేశునకు సహా♦య బల మిట్టిది వాని, దార్ఢ్య మెఱింగి నం♦దాఁక వినుతు
నజుని పుత్త్రుండగు♦నల వులస్త్యుని పట్టి, సుకృతియౌ విశ్రవ♦సుని సుతుండు
బలు తపంబున బ్రహ్మ♦వలనను హరు వల, ననువరాలొంది యు♦న్నతి గడించెఁ
బంచభూతంబులు♦పాంచభౌతికములు, నతని స్వాధీనంబు♦లై యడంగుఁ

తే॥ భార్వతీ పరమేశ్వరుల్♦భక్త పాల, నంబు పొంబె వేంచేయఁగ♦నలువుమీఱు
వెండికొండను పాదుతోఁ♦బెల్లగించి, నింగి దాఁకంగ నెత్తిన♦తుంగబలుఁడు.

తే॥ దిగ్గజంబుల దంతముల్♦దివిరి భుజము, లందు డిగ లెక్క సేయని♦యతిబలుండు
సుర గరుడ యక్ష సాధ్య కిం♦పురుషనాగ, వరులు దెసచెడి పాఱంగఁ♦దఱిమినాఁడు.

తే॥ మణి కిరీట మస్తకములు♦మహిని కూలఁ, గాలకేయుల కులములఁ♦దూలఁజేసె
రావణుని పేరు విన్న మా♦త్రాన నిపుడు, నచటికాంతల గర్భంబు♦లవియుచుండు.

మ॥ ఘన రాజ్యేందిరయుఁ మహానిధులు లం♦కారాజ్య సర్వస్వముఁ
ఘనతం గోల్పడి బెబ్బులిం గనిన జిం♦కంబోలెఁ బొల్లాడి భీ
తిని రాజ్యంబును పుష్పకంబు నెడగా♦దీనత్వముం బొంది యా
ధనదుం డిప్పుడు దాఁగినాఁ డలకలో♦ద్వైశ్యన్వవాయాంతకా! ౨౫౨

ఉ॥ త్రాణచెడంగ వీఁపుపయి ♦ రక్తము లొల్కెడు వుండ్లఁ జూచుచుఁ
బాణ విభూత జాత హతిఁ♦బొల్పడి యోర్వక యంతకుండు స్వ
ప్రాణములఁ హరించుననిఁ♦పాటి దినంబులు లెక్కగొంచు గీ
ర్వాణ విరోధి నామమె జ♦పంబొనరించుచు నుండు రాఘవా! ౨౫౩

క॥ తరణి వటుకేల చెప్పఁగ, నరుణుని కన్నులును చొచ్చి♦యరయవు లంకఁ
వరుణుఁడు పాశముఁ గొల్పడి, శరణముకై వడిగఁ బాటి♦జడధిం దూఱెఁ. ౨౫౪

ఉ॥ కొండలు పిండిసేయ రణ ♦ కోవిద కర్కశ బాహు దండముల్
కొండొకయు న్నలంగని య♦కుంఠిత విక్రమశాలి రావణో
ద్దండ పరాక్రమంబు తుది♦దాఁక వచింపఁ దరంబె? నీదు కో
దండవిముక్త బాణ శర♦దంబుసఁగాక నశించునే యెటుల్? ౨౫౫

సీ॥ పావనిచేఁ గోట♦వాకిటి తోరణ, స్తంభంబుచే బల♦దర్పులైన
దనుజులు చదిసి చ♦చ్చినవారు సంద్రంపు, టినుకకంటెను లెక్క-♦కెచ్చువారు
తదితరుల్ వ్యాఘ్రంబు♦తఱుమంగఁ బాతిన, జింకలక్రియఁ జెల్ల♦చెదరినారు
రక్త మేదో మాంస♦రాసులు ప్రేవుల, ప్రోవు లెల్లెడలను♦తావుకొనియె
తే॥ వీఁకతోఁ దాఁకు నక్షుని♦వింటితోడఁ, బట్టి నేలకు రాచిన♦ప్పటి యసహ్యా
పలల మస్థిమ్ము శోణిత♦పంక మింక, నాఱకున్నది పర్ణించి♦తీఱునేమి? ౨౫౬
క॥ అమరుల నగరముతో మా, నము చూఱలు చేసినట్టి♦నాయకులను సై
న్యములను చుట్టంబుల ప్రా, ణములఁ జెఱచె దంతి చెదల♦నలఁచిన భంగిన్.

చ॥ ఎనుబది వేల సైనికు ల ♦ హీన బలాఢ్యులు కింకరాభిధుల్
హనుమని తాఁకఁగా మిగుల♦నాఁకలిగొన్న మృగేంద్రు కైవడిన్
గినిసి పరాక్రమించి వడిఁ♦గేలను కాలను వాలుతోడఁ గూ
ల్చెను త్రిపురాసుర ప్రతతి♦లీలను రుద్రుఁడు త్రుంచువైఖరిన్. ౨౬౦

ఆ॥ జంబుమాలి గొప్ప♦సైన్యంబుతో వచ్చి, యంపవాన గురిసి♦హానుమ భుజము
నొంచ నితఁడు వాని♦యంచిత ధనువుచే, తనె కృతాంతు వేశ్మ♦మునకు నంపె.

తే॥ కనక దుర్గ వేష్టితము లం♦కాపురంబు, నందు నలఁగి తలలు పోయి♦నట్టివారు
లెక్కలేరు హానుమ గాల్పు♦లేచినట్టి, యగిని రక్తప్రవాహంబు♦నిగురఁజేసె.

తే॥ నాఁడు దాల్చిన విరులు చం♦దనము నగలు, వస్త్రములు మార్చకుండి న♦భంబునంద
యేడు దినములు నిలిచె లం♦కేశ్వరుండు, నగరి కాలిన తెఱఁగును♦బొగడనేల?
తే॥ నగరిఁగూర్చి కోటలఁగూర్చి♦తగినరీతి, వినిచితిని లంక కాలిన♦పిదప తేని
యాజ్ఞచే బ్రహ్మ మునుపటి♦యట్లు సృష్టి, చేసియున్నాఁడు జానకీ♦చిత్త నిలయ!

ఉ॥ ఆలమునం దెదిర్చిన ఖ♦రాదులఁ గూల్చుటచేతఁ గాద య
వ్వాలి నమోఘ బాణహతి♦వ్రాల్చుటచేతను గాద సంగరా
భీలుఁడు వాయునూతి త్రొలి♦వేల్పుల మూఁకలఁ గూల్చుటల్ పురిం
దేలిక నగ్ని కావహతిగ♦ దీల్చుట నమ్మిక గొల్వ వచ్చితిన్. ౪౬౫

ఉ॥ స్నేహముచే నెలర్చిన వి♦శిష్టగుణుండు విభీషణుండు సం
దేహము లేని తేవ నిగ♦ దించిన పల్కుల నాలకించి వై
దేహిని పాయు హేతువున♦ దీల్పడి సన్ననయైన భావపుల్
దేహముతోడ నుబ్బ జగ♦ తీపతి మారుతిఁ గాంచి యిట్లనున్. ౪౬౬

సీ॥ వీరవరేణ్య! వి♦ద్వేషి సైన్యంబులో, సగముపైఁబడ నీవ♦చంపివైచి
రావణపురము పూ♦ర్ణంబుగాఁ గాల్చి నీ, ఘనపరాక్రమము నే♦వినుచునిండ
శుకవాణి జానకిఁ♦జూచి తోడ్కొని రాక, మరలుట చూడ నా♦శరబలంబు
తెలిపింపఁగోరి యి♦త్తెఱఁగున వచ్చితి, వని మనంబున నెంచి♦తనిసినాఁడ
తే॥ నీవు చూపిన మగఁటిమి♦నిండియున్న, వైరి నగరాన మఱికొన్ని♦వీరకృత్య
ములు నొనర్తుము గాని నీ♦పొగడు నెదుట, భానునెదుటి దీపమువలెఁ♦బ్రబలఁగలవె?
తే॥ మద్బలంబును రావణు♦మహిత బలము, నీదిగాఁ జేసికొంటివి♦నిపుణచరిత!
వనజభవుపద మిూజన్మ♦మునకుఁ బిదపఁ, బడయుమా నీకుఁగాఁగ నే♦ర్పఱచినాఁడ.

చ॥ అని రఘురామమూర్తి పలు♦ కాడఁగ నంజలిచేసి యంజనా
తనయుఁడు సిగ్గునొంది వసు♦ ధాస్థలిఁ జూచుచు నూరకుండె నె
మ్మనముల నుబ్బి ముక్తిగొను♦ మాన్యులభంగిని మోదవార్ధిలో
మునుఁగుచు నోలలాడి రిన♦ పుత్త్రుఁడుఁ దక్కిన కీశబృందముల్. ౪౬౭

—: ౬. వరుణ ప్రార్థన పటలము :— (౮౫)

సీ॥ ప్రథిత విజ్ఞాన సం♦పన్న! విభీషణ! కడలి కట్టునకు లోఁ♦బడునయేని
మూఁడు లోకములును♦ భుజ బలంబున నడ, చుటయు నాశంబు సే♦యుటయునరుదె?
ఉత్సాహవంతమై♦యున్న యీమన సేన, జలధి దాఁటుట యెట్లో♦ తెలుపుమనఁగ
మఱువడియున్న నీ♦మహిమంబు నెఱుఁగఁడీ, శరధి మీకులము సా♦గరుల వలనఁ
తే॥ద్రవ్వఁబడెఁ గానఁ బ్రేమ వ♦రం బొసంగు,మనము దాఁటంగ మార్గమి♦మ్మని సముద్ర
వేడు టుత్తమపద్ధతి♦విమల హృదయ!, యని విభీషణుఁ డాడంగ♦నాత్మ నలరి.

తే॥ లెస్స వచియించి తంచుఁ దా♦లిమిని పొగడి, అర్క-సుత విభీషణ పవ♦నాత్మ జాదు
లెల్లఁ గ్రేవల రా నాప♦గేశతీర, మునకుఁ జనునంత నినుఁడును♦పొడమెఁ దూర్పు.

తే॥ వేఁడి వెలుఁగుచేఁ జీకటుల్♦విరియునంత, షోడశ కలాప్రపూర్ణుఁడౌ♦సుందర శశి
యరయ రావుపు ప్రింగి వె♦ల్వఁజుచున్న, చందమునఁ దోఁచెఁ గాంతులు♦
సమసిపోవ.

మ॥ యువతీరత్నము సీతఁ బెచ్చుటకునై ♦ యుర్వీశ సింహుండు రా
ఘవ చంద్రుండొక ప్రోవ యిమ్మనుచుఁ గాం♦క్ష వేఁడఁగాఁ గోరి శా
స్త్ర విశిష్టంబగు పద్ధతిం జలుపు ద♦ర్భప్రస్తరంబందు వే
డ్క వసించెఁ జపియించె శ్రద్ధ వరుణాం♦కంబైన సన్మంత్రమున్

ఉ॥ మేనఁ బరాగముం బొలయ♦ మిక్కిలి యెండ మొగంబుపైఁ బడ
జానుగఁ గన్ను మోడ్చి యొక♦ జాము యుగంబుగఁ దోఁప నేఁడు నా
ళ్లూని వసించి తోయములు♦ నోగిర మంటక వేఁడ నీరధీ
శానుఁడు సంతసింపఁడు ప్ర♦ సన్నుఁడు గాఁడును పల్క-రింపఁడున్. ౪౭౪

మ॥ బలవంతుండయి యీ నదీశ్వరుఁడు నన్♦ భంగించుచున్నాఁడు ని
శ్చలితుండై యవుఁ గాదనండు మది నా♦ సంతాపముం గానఁ డీ
లలి భీష్మించుచు దాఁగినాఁడని కృపా♦ లంకారుఁ డా రాముఁ డ
గ్గలికన్ జూచెదనంచు వంచె బొమ లు♦ గ్రక్రోధ దుర్వీక్షుఁడై. ౪౭౫

ఉ॥ కోరనివారెయైన నొక♦ కోరిక నొక్క-నియొద్దఁ జేరుచున్
గోరికిఁ దెల్పఁగాఁ బిసిని♦ గొట్టు స్వభావగుణంబు వీడునే?
వారిధిఁ ద్రోవ యిమ్మనినఁ♦ బల్కఁడు చూడఁడు మేలుమేలు! నా
శూరత వీనికింత రుచి♦ చూపెదఁగాకని నవ్వోఁ గిన్క-మై. ౪౭౬

అ॥ దైత్యుఁ డపహరింప♦దారను గోల్పోయి, పరువుచెడిన వింటి♦బరువు మోసె
ననుచు నెంచి చుల్క-ఁ♦దనము చేసినవాఁడు, గావలయును జడధి♦కరుణమాని

తే॥ తోడుపడికొంటపొగడిత♦తోడఁగొనుట,బలిమిగైకొంట యనుమూఁడు♦పద్ధతులె జ
గంబునం గల్గు;వేఁడియు♦గౌరవంబు, పాడిచెడ డాఁగెఁ బలికియు♦ఫలముగలదె?

తే॥ అడవులంబొచ్చి కాయలు♦నాకులుదిని,యొడలుపెంచువాఁడనియెంచు♦జడధి గొప్ప
తనము నల్పమానవుశ క్తి♦తగ్గుహెచ్చు, లెఱుఁగుదురు గాక వేలుపు♦లెల్లనింక.

ఉ॥ నింద యటంచు జంకి ఘన ♦ నిష్ఠను వేఁడఁ దిరస్క-రించి న
న్నెందును గాక చూచిన న ♦ దీశ్వరు లేడ్వురు మండి మూఁడఁగా
డెందమునందు పుట్టిన క ♦ డింది భయంబునఁ బంచభూతముల్
నందడిఁ ప్రాణభిక్ష గొని ♦ సాగఁ జరింతురు గాక వానరుల్. ౪౭౯

ఉ॥ మోక్షము నొందినట్టి ముని ♦ ముఖ్యులె యైనను చూచు వేడ్కతో
నీక్షితిఁ జేరిరేని ధన ♦ హీనత గాంచిన యంత గౌరవ
ప్రేక్షణముల్ సహింపఁ గన ♦ రెవ్వరు; కుట్టకయున్నఁ దేలె? భో
గక్షములెందునే నివుఱు ♦ గప్పిన నిప్పును లెక్కగొందురే! ౪౮౧

చ॥ వనచరులెల్లఁ గాల్నడనె ♦ వారిధి దాఁటుము రింక లక్ష్మణా!
ధనువిటు తెమ్మ యంచుఁ గడు ♦ దారుణ కోప పరీతచిత్తుఁడై
కనఁ దన తమ్ముఁడెట్లనగు ♦ కన్నులతో ఘనచింతతో శరా
సనము నొసంగ రాఘవుఁడు ♦ నవ్వడిగాఁగ గుణంబు నెక్కఁడే. ౪౮౨

ఆ॥ ధనువు నెక్కువెట్టి♦గొనయమ్మ లాగఁగాఁ, గలిగినట్టి పేరు♦టులివు హారుని
కొమ్మ యొందు ప్రణయ♦కోపంబు సడలించె, జగము లొక్కసారి♦సంచలించె.

ఉ॥ మేలగువానిలో మిగుల ♦ మేలగు తూపులు వర్షధారలం
బోలి యుగాంతకాలమున ♦ భూమి జలంబులఁ ద్రావు భాస్కరుం
బోలి పురారినేత్రమును ♦ పోలి మహాలయ కాల పావకుం
బోలి నముద్రమెల్ల నొక ♦ మూర్తము లోపలఁ గమ్మె దండడిన్.

సీ॥ కులశైలములకంటె♦బలమైన కోదండ, మును మండలాకార♦ముగను వంచి
నిఖల చరాచర♦నికరంబుఁ బ్రళయ వే, ళను కాల్చు నగ్ని కీ♦లలకు మించి
నగములు మత్స్యముల్♦నాగు లింధనముగా, తదితరంబులు చిన్న♦చిదుగులుగను
కడలి నీరము నెయ్యి♦గా రామబాణాగ్ని, గొఱల వారిధి యగ్ని♦కుండమయ్యె

తే॥ నేడు జలధులలోఁ బొగ♦లెగయఁగా న, భంబుఁ గప్పుచుఁ జక్రవా♦ళంబు నవలి
చిమ్మచీఁకటిఁ బోఁగొట్టి♦బమ్మగోళ, మగ్ని గోళమయయ్యెఁ బో♦యనఁగఁ జేసె.

క॥ నెఱిఁకులు చుఱుక్కు మనఁగాఁ, జొఱమీలును చొక్కి యొఱఁగ♦సురతరున్నులు చి
చ్చఱ పిడుగులక్రియఁ బడు తుం, పఱచే మాఁడంగ రామ♦బాణము లడరెన్.

క॥ మిడుఁగుఱులతోడి జ్వాలలు, పొడమఁగ బొగ్గులయి రాలె♦మొగుళుల గములున్
జడధి బడబాగ్నివలెఁగా, వడిఁ గమరె నటించు వేల్పు♦పడఁతుల కురులున్. ౪౮౨

తే॥ లెక్కయిడరాక నెత్తురుల్♦ప్రక్కతేలె, మకర నికరంబుబును పెక్కు♦మడిసి తేలి
కెరలెఁ దిమి తిమింగిల తిమిం♦గిలగిలములు, రామశరములు వారాశిఁ♦ద్రచ్చికాల్ప

తే॥ బూది యెగయంగ నగ్నులు♦పుట్టి కొండ, లన్నియుం గాల వేకోట్లు♦యంపగములు
చొరఁగ నదులతో బురదతో♦శరధి మాఁడఁ, బాఁపఁజేని తలలు గాన♦వచ్చెనందు.

తే॥మాటదప్పిన యొకదొడ్డ♦మనుజకులము,సరణి నిర్మూలమయ్యె మ♦త్స్యముల కులము
స్తంభములతోడ నావలు♦జరగునట్లు, వీఁపుపై బాణములతోడ♦వెలసె మీలు.

తే॥ శ్రేణులై సిత శరములు♦చెలఁగుకతనఁ, గొన్ని యుడుకుచుమాఁడిబొగ్గులయి బూది
యయ్యె నల్లతో బాణాగ్ను♦లలముకతనఁ, గంది యొప్పె సంధ్యాకాల♦గగనమనఁగ.

తే॥ రామ శితసాయకాగ్నులు♦ప్రావనీర, మున్న దో లేదో యననొప్పు♦నుదధి యొక్క-
ప్రమిదఁ బోలఁగ నేతిలోఁ♦గ్రాఁగినట్టి. వానిఁబోలెను జలచర♦పతతి చూడ.
తే॥ శిత శిలీముఖములు ర క్త♦సి క్తముఖము, లగుచు జలమెల్లఁ ద్రావ ర♦త్నాళిబయలు
పడఁగ జడనిధియుడుకు చా♦ర్పంగరాని, మిడుఁగుఱులఁ జెదర్చుచునుండె♦మితముమీఱి
తే॥ ఎల్ల యెడ బయలుగ జల♦మింకిపోవ, సంబరువునై చి దుంపలు♦శాకములును
వరుగులుగఁ జేసి యుంచిన♦కరణినొప్పెఁ, గ్రొవ్వినట్టి మత్స్యములును♦కూర్మపతతి.
తే॥ ఉలివుతో వచ్చు బాణమ్ము♦లొండొకండు, దాఁకి వెదురుటడవిఁబోలె♦దవము రేఁప
నెల్లజంతువు లుడుకుచుఁ♦దెల్లుచుండె, నవ్వి ప్రక్కిన శోణిత♦మలలుపాఱె
ఆ॥ కొండగములనుండు♦కుజములు తుండ్లయ్యె, కడలి జలము పైనిఁ♦బడుచునుండ
మండుచుండెఁ జమురు♦మఱిమఱి చల్లంగ, నాఱకుండ మండు♦నంగమునను.
తే॥ రామవిభుఁడు పరపు శర♦స్తోమ మజుని, యస్త్రమట్టు లమోఘంబు♦లగుచుమనను
కంటె వడియయిమిడుఁగుఱుల్♦గలుగఁజేయ, గొప్ప పద్మాకరముక్రియఁ♦గొఱలె శరధి.
తే॥ ఉత్తములు కోపగించిన♦నొదవు మేలె, యనుట నిచ్చోట దృష్టాంత♦మయ్యె వార్ధి
యుప్పుకడలి యనెడిపేరు♦తప్పి శుద్ధ, జలధియయ్యెను శ్రీరాము♦చలము కతన.

చ॥ క్రమముగ నండగోళములు ♦ గర్భమునం గొని కాచు విష్ణు నం
శమగు రఘూద్వహుం డసదృ ♦ శ ప్రదరంబులచేఁ బయోధి తో
యముల నశింపఁజేయు టొక ♦ యబ్రమె? లోకములఁ జలంబు నీ
రములను వహ్ని మ్రింగునను ♦ ప్రాక్తనవాక్యము నిల్పె గట్టిగఁ. ౪౯౯
చ॥ చిరముగ వార్ధిలోనన వ ♦ సించుచు శ్రీశుని పాదచింత ని
బ్బరముగఁ జేయుచుండు ఋషి ♦ వర్యుల కెగ్గొక యింత లేద; యు
ద్ధురముగ నన్నిదిక్కులను ♦ ధూమ సమూహము పర్వ దట్టమై
తరణి గుఱాలు నల్లనయి ♦ దారి తడంబడ నిల్చె దిగ్భ్రమఁ. ౫౦౦
చ॥ దురమున భీకరుండయిన ♦ తోయజనేత్రుఁడు మా యవస్థ దా
నరసియు లెక్కసేయని య♦నార్యుని పోలిక నుండెనంచు నం
బరమున సంచరించు జల♦పక్షులు పెంటులఁ బొసి చింతమ్మోఁ
గరఁగుచు నిప్పుముట్టి యెఱ ♦ కల్ గమరం బడి చచ్చె నంబుధిఁ.
ఉ॥ ఓరువు వీడ హేతువయి♦యొప్పిన వారిధి నిప్పు నిండఁగాఁ
బేరిచి వేణుకాననము♦వీఁక వహింప వచింపఁ బోలునే?
తోరఁపు బేర్పులై యడరు ♦ ధూమ సమూహము చుట్టుకొంటచే
నాతిచెఁ గన్నుదోయి నమ ♦ రావళి మేనులు చెమ్మరింపఁగఁ. ౫౦౪

సీ॥ పూలపై నను పోవఁ♦జాలని మృదుపద, కంజాత జానకి♦గతులకోడి
యువమతి నొందిన♦హంనలెల్లను వహ్ని, నెఱియని త్రోవ గా♦న్పింపకుంటఁ

బఱవఁ జాలనివయి♦వరుణుని కీర్తి కై, వడి జడధింబడి♦యడఁగి పోయె
మొగుళ్ళులు మండెడు ♦ నగముల కై వడి, నింగి నిల్వఁగలేక ♦ క్రుంగిపడియెఁ
తే॥ జచ్చి చచ్చి కూలఁగఁ గొన్ని♦చావకుండుఁ, గొన్ని పులుఁగులు గుడి దిరు♦గుచును పొగలు
గ్రమ్మగ్రుడ్లు పెట్టిన చోటు♦గానలేక, ముత్తెములఁగాంచి భ్రాంతిచేఁ ♦ బొదుగఁజేరు.

మ॥ జలజాతేక్షణు రామచంద్రు నరుగా♦సామాన్యగా నెంచియే
చులుకం జూచితి మింతవచ్చె ననుచుఁ♦శుష్కించుచుం బెక్కు సి
ల్లులకుఁ లోనయి పండ్లిగుల్చుచును ది♦క్కుల్ దోఁప కల్లాడుచుఁ
జలశాఖా మృగసంచయం బడలెఁ బ♦శ్చాత్తాపముం బొందుచుఁ.

ఆ॥ దుష్టకార్యములను♦తూఁకొని చేయుచు, సంద్రమందు దాఁగి♦సంచరించు
చుండునట్టి వార♦లుగ్ర మాంసాశను, లట్టి యుడికి తెట్టె♦గట్టినారు. ౫౦౫

తే॥ గొప్ప పైఁడి విమానముల్ ♦కుండ లవిసి, పిదపఁ గరఁగుచుఁ బడినవి♦వేల్పుఁటేటి
దండిజలము తుంపురులతో♦వండుగట్టి, యెండె నుడు గణ ముడుకుచు♦నిలకురాలె.

తే॥ చేవ గలవి నిప్పులు రేఁచు♦తేవ గలవి, పద్ధతిం జనునవి తప♦స్సిద్ధి గలవి
పెక్కురూపముల్ గొనునవై ♦విశిఖ వితతి, కంధి జీవన మానె న♦గస్త్యఁబోలి.

క॥ వనధిఁ బొడము నగ్గిని పై, త్యుని పురిలోఁ బ్రహరి కరఁగ♦నుప్పరిగలు మం
డినఁ గని పౌరులు పదపడి, హనుమానుఁడు వచ్చెననుచు♦నడలిరి పెలుచన్. ౫౦౯

తే॥ ఉదయభానునివలె వెలుఁ♦గొందుచుండు, మలఁతికూటంబుబంగరు♦మాడ్కిఁగరఁగి
శోణితము పడనయ్యెఁగిం♦శుకము కరణిఁ, బొనుఁగువడి ప్రవాళంబులు♦బొగ్గులయ్యె.

తే॥ కులగిరులవంటివగు కొన్ని♦గొప్పమ్రాలు, నెలవు నెమ్మదిచెడి లోఁతు♦నీటి కేగి
జలముకంటెను వహ్నియే♦చల్లనైన, దంచు భూమిపైఁబడి త త్త♦ళించుచుండె.

తే॥ కడలి కలగుండు వడ నుద♦కములఁ ద్రావి, మతియు నీరు లేకుంటచే♦మనుజులెల్ల
దిగ్భ్రమమునొందఁ బాతాళ♦తిమిరచయము, తలఁగనేగె నారాచముల్ ♦తపనుభంగి.

తే॥ అంబుధులలోని యుప్పునీ♦రంబుఁ ద్రావి, చాల దగయెత్తి శ్రీరామ♦సాయకములు
త్రావ నీరులేమిని యండ♦తతులఁ దొలిచి, కొనుచు వడినేగె నందలి♦వననిధులకు.

ఉ॥ లీల నయోముఖంబులు శి♦లీముఖము ల్గల రామబాణముల్
వాలి సముద్రముల్ బయలు ♦ వాఱఁగఁ జేయఁగ రత్నసంతతుల్
చీలిన భూమి గర్భమునఁ ♦ జిందెడు రక్తము రీతి వెల్వడెన్
మ్రోలును నాగజాలములు ♦ మేవిన ప్రేవుల తేవఁ గన్పడెన్. ౫౧౩

తే॥ అంబువులు వట్టిపోవ ర♦త్నాకరములు, భాగ్యశాలి మణులు నించు♦భవనములను
పోలె నారనములు చింద♦ములకుఁ బొడుచు, కొనఁగ నయ్యవి యబకల♦కొమరుదాల్చె.

తే॥ వేలకొలఁది చీలికలయి♦విద్రుమములు, మౌక్తికంబులు రత్నముల్♦మలసె జగతి
గొప్పవారు కోపించినఁ♦గోపగింపఁ, బడినవారు మేలొందక ♦ చెడుదురేమి?

క॥ సలసలఁ గ్రాఁగిన యాజల, ములఁ జచ్చిన జీవవితతి♦ముక్తిని పొందెఁ
జలజాక్షునిచేఁ జచ్చిన, యలుపులకును ముక్తి దొరకు ♦ టరుదే తలఁపఁ?

తే॥ అనల శరములు మిక్కిలి♦యలఖికొనఁగ, ధారణీదేవి నీలంపుఁ♦జీర విడిచి
యెఱ్ఱపూల రంగులతోడ♦ నెలమి గులుకు, చీర నడుమునఁ గట్టిన♦చెన్ను దోఁచె

తే॥ విజయ శీలుఁడౌ రాముని♦విశిఖ వహ్ని, ప్రావినట్టి కడలి వీడి♦తావు వేఱు
వెదకికొన లేచుక్రియ విజృం♦భించె బడబ, యితర పాండితి మెచ్చు పం♦డితులె యరిది.

తే॥ జగము నడఁగించుకొని యాక♦సంబు గూడ, నలమి బడబాగ్ని యప్పుడు♦విలయ వేళ
లోకముల నాశ మొనరింప♦వీఁక లేచు, పెను మహార్ణవ మట్టులు♦పెఱిగి లేచె.

తే॥ ఊర్ధ్వముఖమైపు రాణించి♦యుడుకు చూపఁ, గ్రతుభుజులు లేచిసత్యలో♦కంబు దనుక
నెడలు చుండిరి వేడిమి♦తోడఁకనీక, యింక భూజనములఁ గూర్చి♦యేమిచెప్ప?

తే॥ జగము సిలుగొందునని యెంచఁ♦జాల నిపుడు, వరుణునిచటికిరప్పించు♦వాఁడ ననుచు
నధిక కోప సంయుక్తుఁడై♦యవని విభుఁడు, చెలసి బ్రహ్మాస్త్రమును కుడి♦చేతఁ గొనియె

క॥ వడఁకిరి వేల్పులు మొగుళులు, పిడుగుల వెడలించెఁ బుడమి♦బీటలు వాఱెఁ
తడఁబడి జీవులు వెలవెల, పడియెఁ నదులెల్ల నింకి♦వండలి గట్టెఁ. ౫౨-౨

ఆ॥ అండగోళమునకు♦నావలి జలధులే, యుడికెనన్న భూమి♦నున్నవానిఁ
జెప్పనేల? మఱిఁగె♦శివుని జటాగంగ, యజు కమండలు జల♦మల్లనుడికె.

ఆ॥ లోకనాథుఁడైన♦కాకుత్థ్స వర్యుని, యరయలేక నుసలె♦వరుణుఁ డిట్టు
లితనికంచె మూర్ఖు♦లెవరని ప్రాజ్ఞులు, తలఁచి చింతనొంది♦తల్లడిలిరి. ౫౨-౨౨

చ॥ తలఁపునఁ జేసి తొట్టతొలు ♦ తఁ దనుదానె సృజించికొంచు న
వ్వల జగముల్ సృజించి పరి♦పాలనసేయు విభుండు కోప మ
గ్గలముగఁ బూనె నింక ప్రభు♦కం గలవారమి? యంచు నెల్ల ప్రా
ణులు తపియింపసాగె వరు♦ణుఁ డిట్ట శపియించుచుఁ ప్రాణ భీతిచే. ౫౨-౨౩

—: వరుణుఁడు రాముఁజేరి శరణు వేఁడుట :—

మ॥ పొగచేఁ జూడఁగలేని నేత్రములతోఁ ♦ బుంఖానుపుంఖంబులై
తగులం బాఱిన మేని బాణములతో♦నైవాఱు జ్వాలాళితో
దిగు లిగ్గాడు మనంబుతో వణఁకుతో♦దీల్పడ్డ కేల్మోడ్పుతోఁ
దగు వేడ్కోలులతో సముద్రపతి సీ♦తానాథుఁ జేరెన్వడిన్. ౫౨-౨౫

తే॥ కడలి కడపలనుంటి లెం♦కనగు నేను, గాన నీపిల్పు వినలైతిఁ♦గరుణఁజూడు
మనుచు నిప్పులపై నడ తెంచు♦జనుని పగిది, నలలపై వచ్చె నడచుచు♦జలధి యేఁడు.

మ॥ సురుఁగ్గ మాఁడిన మోముతో వెగపుతో ♦ శోకంబుతో నన్యధా
శరణం నాస్తి యటన్న వాక్యములతో ♦ శంకించుచుఁ గ్రుడ్డి వై
ఖరిఁ దొట్రిల్లుచుఁ గ్రుంగు పాదములతోఁ♦గాన్పించు నబ్ధీశుఁ డ
క్కరుణావారిధిఁ గాంచి యిట్లనియె ను♦త్కంపంబు హెచ్చిల్లఁగ్గ.

సీ॥ లోకేశ నీవె యీ♦జోకఁ గోపించిన, మాకేది శరణ మీ♦లోకమందు
నీకసాధ్యం బేది? నిన్నెదిరించు స, త్త్వము మాకుఁ గలదె? ని♦త్యప్రకాశ
నీరధు లీవ య♦గ్నియు నీవ విలయంబు, నీవలననె కదా♦నెగడుచుండు
లోకంబులును నీవ♦లోకాంతరస్థ భూ, తంబులు నీవ త♦త్త్వంబు నీవ

తే॥ జగములను పొడమించి ర♦క్షణముసేసి, యుద్ధరమునఁ బదిలంబుగ♦నుంచుకొందు
నీవు కినిసిన లోకముల్ ♦నిలువఁగలవె? సర్వలోకాంతరాత్మక♦శరణు శరణు.

తే॥ దిగ్భ్రమకుఁ గారణంబగు♦తిమిరవనముఁ, గిరణ ఖడ్గంబుచేఁ ద్రెంచు♦తరణిలోన
నుండు జ్యోతివి బ్రహ్మాదు♦లొందఁ గలుగు, పొక్కిలి గలట్టి ప్రా క్తన♦పురుష! శరణు.

తే॥ సర్వ భూతాంతరాత్మక♦శరణు శరణు, సకల భూతకారణ భూత♦శరణు శరణు
సాధు జనచయ సంత్రాణ♦శరణు శరణు, సామజేంద్ర సంరక్షణ♦శరణు శరణు.

తే॥ తల్లియును తండ్రియును సమ♦స్తంబు నీవ, మోక్ష నరకము లాద్యంత♦ములును నీవ
యేను దాస దాసుండ ని♦న్నెఱుఁగఁగలనె? నిన్ను నీవ యెఱుఁగకుందు♦నిష్కలంక!

ఉ॥ నేరక పిన్న వార లొక ♦ నేరము చేసిరయేని పెద్దవా
రోరిచి బుద్ధి చెప్పఁదగు ♦ నో జననాయక! కావుమంచు మే
ల్గారము సూర్యతేజ నిభ♦మైన దొకండు ధరిత్రినుంచి యా
సారసనేత్రు పాదముల ♦ సన్నిధి వ్రాలె నిలాతలంబునన్. ౫33

తే॥వ్రాలి మంటలతోడి గా♦త్రంబు చూపి,పిచ్చుకపయి బ్రహ్మాస్త్రంబు♦విడువఁ దగునె?
యనుచు వేఁడ రాముని కోప♦మంతరించె, పొంగు పాలలో నీర్వడు♦పొలుపుదోఁప.

క॥ గోపము వీడితి భయమును, తాపంబును విడుము భక్తి♦తాత్పర్యములం
బ్రాపింప వేఁడ రాకిటు, కోపింపఁగ వచ్చు కతము♦కోరెదఁ దెలియన్.

చ॥ అన వరుణుండు రాముఁగని ♦ యార్య! భవత్సతి శాంతరూప యా
జనకజ చెందినట్టి యగ ♦ చాట్లును నీవును కోరి పిల్చుటల్
మును వినసైతి నేడవ స ♦ ముద్రమునం గల మీలు కయ్యముం
బెనుపఁగఁ దీర్ప నేగితి ఋ ♦ మింపుము హేతువు వేఱు లేదఁకన్. ౫3౬

తే॥వరుణుపల్కుచేరాముఁడు♦కరుణచెంది, యైననగుఁగాక యీయ మో♦ఘాస్త్రమునకు
దేని లక్ష్యంబు చూపెదు♦తెలియఁబలుకు, మనిన బ్రతికితి నని యాతఁ♦డనియె నిట్లు.

తే॥ అనఘ! విను మరుకాంతార♦మనెడి దీవి, యందు దైత్యులు పలుకోటు♦లమరినారు
జగములకు నాకుఁ బీడలు♦సలుపుచుండ్రు, వారిపై నీ మహాస్త్రంబు♦వదలు మనఁగ

క॥ పూతుఁడు శాస్త్ర జ్ఞానా, తీతుఁడు రాముండు విడిచెఁ♦దివిరి శరంబుల్
ఘాతుకులను పరిమాఱిచి, సీతాపతి కడకు నదియుఁ♦జేరె క్షణమునన్. ౫౩౯

క॥ పరిశీలన గుణమొప్పఁగ, నెఱి దప్పకయుండు జనికి♦నెగడునె కీడుల్?
వరుణునిపైఁ బొడమిన కఱి, కరి దుష్టులు రాక్షసులకె♦కష్టము గొలిపెన్. ౫౪౦

తే॥ చాలదూరము పోయి ము♦ష్కరులఁ జంపె, శాంతమూర్తులౌ పెద్దల♦శాపమట్లు
రామచంద్రు నమోఘ శ♦రంబు జగతి, ధర్మమె బలీయమనుట సా♦ర్థకముగాఁగ.

మ॥ జలధీశుం గని రాముఁడిట్టులను ర♦క్షఁ వేఁడ మన్నించితిన్
బలుదుష్టుల్ దితిజాళి నాకగడు గూ♦ర్పంబూని పాథోధియున్
ఫలుకాల్వన్ దమ కోటగాఁగొని మహా♦మోదంబుతోఁ జేయు తొం
గలి నృత్యంబులు మానునట్టు లొక మా♦ర్గం బీయవే మాకనన్. ౫౪౧

సీ॥ జగముల వ్యాప్తికి♦ సరుదులు లేనట్లు, లోఁతునకును వెడ♦ల్పునకు మేర
లేదు నీరింక నె♦న్నోదినంబులు వట్టు, నంతకాలము నిల్వ♦నైతిగాదు
బండకైవడి ఘనీ♦భావ మొందుదునన్న, మలఁగి నాలోని ప్రా♦ణులు నశించు
నాపై నిడిన వృక్ష♦నగ శిలాదికములఁ, దొలఁగనీయక తేల్చి♦నిలుపువాఁడ
తే॥ సేతు వొకఁడు నీవేర నా♦శ్రితముమీఁద, సమర నీసేన నడపింపు♦సమరభీమ!
రామ! సద్గుణధామ! దు♦ర్జనవిరామ!. శుభదనామ! మునిస్తోమ♦సూక్తిసీమ!

సీ॥ అని వరుణుఁడు పల్క♦విని సంతసమునంది, కాకుత్స్థ వర్యుండు♦కడఁకతోడ
నీమహా సత్కార్య♦మే చేయుదము వార్ధి, శ్రేష్ఠత మనచే న♦శించెనేని
తక్కిననాల్గు భూ♦తములును చులుకఁద, నంబు నొందును గాన♦నయముమీఱ
పర్వత ఘనవృక్ష ♦ వారంబులం దెచ్చి, కట్టుఁడు సేతువు ♦ గట్టిగాఁగ
తే॥ ననుచు వానర వరులకు♦నాజ్ఞ యొసఁగి, యిరవునకు నేగ రాముని♦కరుణతోడి
వీడికోలు గైకొని యబ్ధి♦విభుఁడు ఓయె, నుత్సహించిరి వనచరు♦లుదధిఁగట్ట.

—: ౭ సేతు బంధన పటలము :— (౭౧)

తే॥ వానరేంద్రుఁడు రాక్షసే♦శ్వరుఁడు జ్ఞాన, సిద్ధులగు కపివరులు మో♦చించి నలుని
పిలిచి సేతుబంధనము గా♦వింపు మిదియ, యిపుడు ముఖ్యక ర్తవ్యమం♦చెఱుకపఱుప
క॥ పలుమాట లేల మేనువు, నలునును సమమగు తెఱంగు♦నాణెంబుగ నీ
జలధిం గట్టిద విరివిగ, శిలలు తరులు గిరులు దేరఁ♦జెప్పుఁడి కపులకున్. ౫౪౬
క॥ అని నలుఁడన నజుపుత్త్రుఁడు, వనధిని పూడ్పంగ రండు♦వనచరులారా!
యని చాటింపఁగ వచ్చిరి, గొనకొని యొండొకరు త్రోసి♦కొని యుత్సుకులై.
తే॥ రామ లక్ష్మణ వానర♦రాక్షసేంద్రు, లరుదుగాఁ జూచుచుండ వ♦నాటు లెల్ల
భుజశిరంబులపై గిరుల్♦మోచి తెచ్చి, రుదధులాఁ జొక్కటింబూడ్చ♦నొలయుకరణి.

క॥ కొన్ని పెకలించుచుండఁగఁ, గొన్ని ప్లవంగంబు లీడ్చి♦కొనివచ్చెను వే
కొన్ని శిరంబుల మోచెను, గొన్ని కడలి దించెఁ గొన్ని♦తూఁతలు వెట్టెఁ ౫౮౯
క॥ కొన్ని దొరలించెఁ గొళ్ళులఁ, గొన్ని కరతలములఁ దెచ్చెఁ♦గుందాడుచు వే
కొన్ని తమ వాలములతోఁ, బన్నుగ నీడ్చికొని వచ్చెఁ♦బటుతరశక్తిన్ ౫౯౦
క॥ అనఘుఁడగు నలుఁడు వడిగాఁ, గొని తెండని త్వరపఱచుచుఁ♦గొండల నొకచేఁ
గొని వరుసలుగాఁ బేర్చుచు, వనధిని కల్లోలపఱచి♦వడఁకం జేసెఁ ౫౯౧
క॥ †కరుణాకరుఁడగు విడుపరి, శరణార్థుల రహి భరించు♦చందమునఁ గప్రుల్
తొరతొరఁ దెచ్చిన కొండల, భరియించె నలుండు కార్య♦భరణ నిపుణతఁ ౫౯౨
తే॥ చంద్రముఁడు కాళ్ళఁ దడవెడు♦శైలములను, కెల్లగింపఁగ మేఘుపం♦క్తియును చెదరె
నందు దిరుగు యక్షిణులును♦యక్షవరులు, పడుచు లేచుచుఁ దడఁబడి♦పరుగులిడిరి.

ఉ॥ పాదగలించి గొప్పగిరి ♦ పంక్తుల వీచుడు నొక్కటొక్కటిఁ
మోఁదఁగ నిప్పుకల్ పొడమి ♦ మునొక్కనీ మాలిక లొచుఁ బోవఁగా
వేదనచెంది వెండి రఘు ♦ వీరుని భీమ శరాగ్ని వచ్చె నే
మో దరికొంచు నంచు భయ ♦ మొందె సముద్రవిభుండు చూచుచున్.

తే॥ కొండనగలించికొనిగ వా♦క్షుండు తెచ్చి, గుభిలుమనవైవనంబుధిఁ♦గొఱలు మొక్తి
కములు జలబిందువులతోడ♦గగనీ వీథిఁ, జేరి నక్షత్ర మండలిఁ♦గేరి వెలిఁగె.

చ॥ కరులు వసింపఁగాఁదగిన ♦ కందర లున్న మహీధరంబులఁ
శరధిని వైచుచుండ రభ ♦ సంబున మింటికి లేచు ముత్తెముల్
వరుసలుగాఁగ నేర్పడుచు ♦ వారిద పంక్తికి జల్లియయ్యె న
ప్పరుసు జలేజమిత్రునకు ♦ వైచిన పందిరిఁబోలె నయ్యెడఁ. ౫౯౬

తే॥ వెదురుగుములున్న కొండల♦విసరివైవ, నెగయు జలబిందువులఁ దడి♦యెనయువలువ
లంగముల కంటుకొనఁ గాంచి♦యమర వనిత, లెడఁదలందున నాన వ♦హించినారు
తే॥ పెను తరులతోడి కొండలఁ♦బెల్లగించి, జలధి వైవఁగ బిందువుల్♦చాల దవ్వు
పోయి మరలుటచేత వే♦ల్పుల జగమ్ము, వాన కురిసిన చందానఁ♦బరిఢవిల్లె.
తే॥ కడలి మద వారణంబులు♦పడుచునుండ, వాని మొసళ్ళులు గాంచి కా♦ల్పట్టిలాగఁ
దొండములనెత్తిగీపెట్టి♦తొల్లి గజవి, భుండు హరిఁగూర్చి మొఱవెట్టు♦పోల్కనొప్పె.
తే॥ అలరులును తేనెవాఁకలు♦నగురుచంద, నములుతక్కుగందంపుద్రవ్యములుమిన్న
గప్పుచుం బడి దట్టంబు♦గాఁగఁ బర్వ, శరధి నీచు వాసన వీడి♦పరిమళించె. ౫౯౯
తే॥ ఉత్తములకుఁ బూర్ణ వినాశ♦ముప్పతిలిన, నైజమైన యుదారగు♦ణంబు విడరు
ఫలతరులతోడిశైలముల్♦జలధిఁగూలి,మత్స్యములకుఁ దేనెలుపండ్లు♦మాంస మొసఁగె.

---

†తిరుక్కణ్ణియ్ నల్లూరి జటప్ప నీకే శరణమని వచ్చిన వాని భరించునట్లు. అని మూలము.

తే॥ కమ్రఫలములఁ దినఁ గాంక్ష♦గలిగి నోరు, తెఱిచుకొని పేదలట్లు వా♦శ్చరములుండ
బురదలోఁబూఁడుకొనిపో యె♦గిరులు కొన్ని, యూచకులకీక దాఁచులో♦భాలిఁబో లె.

ఉ॥ గాలిపటంబు కైవడిఁ ద ♦ గం దిరుగాడు ప్లవంగముల్ మహా
శైలములం బెకల్చి రభ ♦ సంబుగ నంబుధివైవ దంతులన్
బోలఁగ నోట వైచుకొను ♦ బుద్ధి భుజంగము లుండి చచ్చె మూ
ర్ఖాలి దొసంగెసంగు తఱి ♦ నైన వివేకము చెంద నేర్తు రే? ౫౬3

తే॥ తొండములఁ బెనవైచి దం♦తులును తమ్ము, పట్టవచ్చు నక్రమ్ములఁ♦గిట్టి పొడువఁ
గరులు మకరులు పోరాటఁ♦గలిగినట్టి, విరవ మొప్పారెఁ జెవులు గిం♦గిరులుపోవ.

తే॥ నిప్పు లురలంగఁ దాఁకుచు♦నీరధిఁ బడు, భూమిధర శిఖరము లల్ప♦పుణ్యముగల
జనములం బలె స్వర్లోక♦మునకు నెగసి, నిలువలేక క్రమ్మఱిన వ♦న్నియఁ జెలంగె.

తే॥ శరభ సింహ శార్దూలముల్ ♦ శరధిఁ జొచ్చి, మీలచే నోడి గుటుకున♦క్రుంగఁ బడియె
నున్న చోటు వీడిన నెట్టి♦యున్న తులును, బన్న మొందుదు రల్పుల♦వలనఁగూడ

తే॥ బుద్ధి పూర్వకంబుగఁ దోడు♦పొనరకున్న, ను త్తముల సొత్తు బీదల♦కొదవుచుండు
మింటికెగసిన చేఁపలు♦వెంట నెగయు, కొండ తేనె ద్రావి కపుల♦కొమరుకొవ్వె.

తే॥ మంచునీటిని చిందించు ♦ మలలనుండి, దవమునించు వెదుళ్లు చిం♦దంగఁజేయు
ముత్తెములకు వారిధి ముత్య♦ములు వలమురి, చిందములును ప్రేమంబున♦విందుచేసె.

ఉ॥ అంబరచుంచితంబులగు ♦ నద్రులఁ దెచ్చి కపీంద్ర సంఘముల్
డంబుగవైవ నందలి జ♦డంబులు పొంగి ధరిత్రి ముంపఁగా
నంబుధి పంబు భూస్థలియె ♦ యయ్యె ధరాస్థలి నంద్రమయ్యె లో
కంబున దుర్ఘటం బొకటి ♦ గల్గునె? తారక నామఁ డెంచినన్. ౫౬౯

తే॥ దట్టముగఁ బడు కొండలం♦దలి మృగేంద్ర, శరభ శార్దూల సంఘము♦ల్దిరుగుకతనఁ
దీరభూమి యధిత్యక♦తీరుదాల్చె, నిఖిలనాథుండు తలఁపఁ గా♦నిడియుఁ గలదె?

తే॥ మేను తినని వే యిచ్చట♦మిగులఁగలుగు, నంచుఁ దిండి మానినవి మృ♦గాదులెల్ల
మెకములంటని నీర్వామి♦మీలచేతఁ, దినఁగఁ బడనివి లేవు ధా♦త్రీస్థలమున.

తే॥ క్రూరమృగములై నను పెంచు♦వారియెడలఁ, దౌలు ప్రేమను వీడంగఁ♦జాలఁగలవె?
తమ్ముసాకు కొండలవీడి♦తరలమన్న, చందమునఁ బడె మెకములు♦జలధియందు.

తే॥ తపము సుకరముగాఁ జల్పఁ♦దావలములు, ఫలదములు చల్లనివి యైన♦పర్వతముల
విడువలేక తోడనె పడఁ♦దొడఁగినారు, బంధములఁ ద్రెంచినట్టి తా♦పసులుకూడ.

తే॥ పడెడు కొండలయందున్న ♦పలల భుజులు, తలలఁ గేలుంచుకొనిచింత♦యలమికొనఁగ
లంక కీగిరి కాణాచి♦లంకె వీడి, జన్మభూమి యేరికిని దు♦స్త్యజము కాదె? ౫౬౨

తే॥ మునిఁగినట్టి మలలమీఁద ♦మునుఁగకుండు, శిఖరములఁ జేరి యుండిన♦సింహ శరభ
వితతి గొప్ప సేతువునకు♦వింతయైన, మాలిక లమర్చు తీరున♦మలయుచుండె. ౫౬౩

ఆ॥ వైచు పర్వతములు♦వనధిని మునిఁగెను, చాలవనుచు మరల♦శైలములను
శ్రమము లెక్కయిడక♦చని తెచ్చియిచ్చుచు, నుండినారు కొంద♦ఱుత్సుకతను.

ఆ॥ భూమిదేవి వీఁపు♦పెద్ద రంధ్రము పడఁ, బెల్లగించి తెచ్చు♦పృథ్వీధరము
లందునుండి జాఱు♦సవాళులు ప్రవేలె ధరిత్రి, ప్రేవులవలె గిరుల♦వేళ్లవలెను. ౫౭౭

తే॥ పద్మరాగమయాద్రుల♦ప్రక్క నీల, రత్నమయమహీధ్రములు పే♦ర్పంగఁ బడఁగ
నెనఁగె రిక్తకంధుఁడు సము♦ద్రేశ్వరునకు, రఘువరుండిచ్చు రత్నహా♦రం బనంగ.

తే॥ స్థిరనివాసంబు నాత్మకుఁ♦దెలియవెదకు, యోగులంబలెఁ దోయధి♦నురలినట్టి
కొండచిలువలువడిఁ బాతి♦గుహలఁ జేరె,నడఁగునేయెన్నఁడును కాణ♦యాచిమరులు.

తే॥ సేతు మహిమకు నొప్పుగాఁ♦జెప్పఁదగిన, వేఱు కారణమొండు భా♦వించుటేల ?
రామ దూతవైచిన గిరి♦వ్రజమువలన, స్వర్గముంజేరె మీలును♦జల కణములు.

తే॥ నీలుఁడేపున వైచిన♦నీలనగము, జలధి యడుగు వఱకుఁదాఁకి♦ జలము పొరలి
నేలముంప జీవులు పాఱు♦లీల గొప్ప, కలకలంబును పుట్టించె♦గాటముగను. ౫౮౧

క॥ మైందుఁడు వైచిన గిరిచే, సందరము జలంబు లాక♦సం బొరసి పడన్
దొందరపడి దిగ్గజములు, మందరగతిఁ దిరిగెఁ జెదరి♦మల్లటపడుచున్. ౫౮౨

క॥ పూనిక లక్ష్మణుసి శరము, లైనను తొలగింపరాని♦యద్రిని బలభీ
తూనుని కొమరుఁడు తెచ్చి య, నూనగతిన్ వైచె మతియు♦నుదధి గలంగన్.

క॥ హనుమని భుజమును పోలిన, ఘనగిరి భల్లూకరాజు♦కడిమిం బెకలిం
చెను వనధివైచెఁ దుంపురు, లనువొందఁగ నెగసి పడఁగ♦నమరుల త్తలలన్. ౫౮౪

క॥ శైలము కుముదుఁడు వైవఁ గు, శీలవు లాస్యమున కనువు♦చెడక ధ్వనించెన్
దమనగరఁ దుంపురులు వడ, నమరుల కమృతాశ క్రొత్త♦యై యుదయించెన్.

తే॥ పనసుఁ డేపున వైచిన♦పర్వతములు, పిడుగులంబలెఁ బడుచుండ♦వెగడు కుడిచి
యోర్వలేక స్వజీవిత♦ముజ్జగింప, నిరశనవ్రతముం బూనె♦నురగవిభుఁడు. ౫౮౬

తే॥ లెక్కలేని భల్లూకము♦లొక్కమొగిని, పెక్కుమలలను వైవ నొం♦డొక్కదానిఁ
దాఁకి పుణ్యహీనునిప్రయ♦త్నంబు పోల్కిఁ, గకవికలుగాఁగఁ బడిపోయెఁ♦గడలియందు
తే॥ బహుళ యోజన విస్తృతి♦పరవియున్న, యొక తిమింగిల పృష్ఠంబు♦వికలముగను
కొండ యొక్కండు పడ నది♦క్రుంగి యవలి, కేగఁ గొండయు జడధియు♦నిమ్మొదప్పె.
తే॥ నేర్పుతోడ నలుఁడు శిలా♦నిచయములను, పొందికగ నిడి విఱిచి చే♦ర్పుగను చేసి
మలలఁ బేర్చి యినుక చల్లి♦తలలుగాన, రాక కేలఁ దడవి యెత్త♦రంబు నదుము.
తే॥ వానరులు తెచ్చు భూధర♦పంక్తులెల్ల, నినుప కంబంబులం బోలి♦యెసఁగు కేలఁ
గొనెడు నంతలోఁ దునుకలై♦కుఱుచలగుచు, నలరు నట్లుగఁ గాళ్లతో♦నలఁచి యడఁచు

తే॥ లీల శైలముల్ మోచు వలీముఖములు, పోవఁ జోటు లేకుండ సముద్రమందె
గాక తలలమీఁదనె యొకటగట్టిసేతు, వొనరి యున్న చందంబునఁ నొప్పుమీఱఁ.

తే॥ పెద్దకొండలఁ దాల్చిన పెక్కుకపులు, వరుసలై నిల్వఁ దక్కినవారు పోవఁ
దోవలేమిఁగొండలతోడఁ దోయధిఁబడి, యీఁది తెచ్చియిచ్చుచునుండి రెసకమిసఁగ.

తే॥ పొడవు కొండల మోవంగఁ దొడఁగి కాళ్లు, సంచలింప నాఁకలిగొన్న శైలచరము
లల్లి మోచు మలల దించి యందు గలుగు, మధువు దండిగఁ ద్రావిమె మఱచిసొక్కి.

తే॥ అన్ని దిక్కులఁ బరవిన యగచరాలి, చొచ్చువారు మరలువారు వచ్చువారు
నగుచు నెంత దూరము సేతువయ్యెననఁగఁ, గొంద అందురు సగము చేఁకూడె ననుచు.

తే॥ ధాతిధరముల యందున్న ధాతువులును, పేటులందున్న పెండేనె పెరలుఁ దరుల
మంజరులు తీరమందెల్ల మలసియుండఁ, దద్భయంకరాంబుధి మధూదధిని పోలె.

తే॥కష్టములు రేఁగి మిక్కిలి కలఁచుచున్న, నోర్పుమీఱ గుటుంబము గాచు నుత్తమువలె
గొప్ప భూమిధరములు పెక్కులుగలంపఁ, గలఁగఁడయ్యెను సుంతైన జలధి తేఁడు.

తే॥ పరవియున్న ప్రవాళ వల్లరులు మునుఁగ, నుదధి వైచిన కొండల నుండి చెదరి
దరులఁ బడియున్న పెక్కుర తాళలకాంతు, లింద్రధనువుల కైవడి నెనఁగుచుండె.

ఆ॥ వానరం బొకండు వటవృక్షమును పెక, లించికొనఁగ నట్ర వసించు పులుఁగు
లాదరువుగ నున్న యధిపుఁడు మరణింప, నడలు బంధులట్లు లఱచుచుండె.

తే॥ పాంథవిశ్రాంతికెడమయి పరఁగుచుండు, మావిమ్రాఁకులువనధిలో మఱుఁగువడఁగ
రక్షకులు గతియింప నిర్గతికులయిన, సేవకులకియఁ దుమ్మెదల్ చెదరిపోయె.

క॥ చెల్లాచెదరై తుంపురు, లెల్లెడ వ్యాపించుచుండు టీక్షింపఁగ సొం
పిల్లు పయోనిధి పూఁడఁగ, మెల్లఁగ వేఁటెడకు జాఱు మీలం బోలెన్. ౬౦౦

క॥ వలపుగొని ముసరుచుండిన, యళిబృందము సంభ్రమున మహావులతో దం
తులు గూల విడిచి మరలెను, వలపెద లేకుండు పణ్యవనితలకరణిన్. ౬౦౧

క॥ ధరనూనిన వేళ్ళులతో, నురలింపఁగఁ బడి సిలుంగులొందినవయ్యన్
వరసతుల క్రియను తీవలు, తరువుల విడకుండి శర నిధానమునఁ బడెన్. ౬౦౨

క॥ జలకణము లెగుర నవ్వలి, జలధియు నుప్పయ్యె నశనిచల్లనయయ్యెన్
జలదములు గురిసె నుప్పని, జలముల వేవెలుఁగు కూడఁ జలి వెలుఁగయ్యెన్.

తే॥ పరిమళించు పర్వతముల వలన నెగురు, పసిఁడివంటి తుంపురులు గప్పఁగ నెలర్చి
వడిగఁ బైకి లేచిన తీఁగ పగడములు తు, ఱంగలించెను మింటి మొఱుంగు లట్లు.

తే॥ పన్నిదంబులు వైచుచుఁ బరుగులిడుచుఁ, బ్లవగ లడవులఁ గల పాద పముల గిరుల
వెదకివెదకి తెచ్చి కడలి విడుచుకతన, మొక్కలును చూడఁ గనరాక పోయెధరను.

తే॥ నెఱవు కీరితి పఱపు వా♦నరుల పఱపు, గిరుల పఱపును వనములపఱపు డాలు
ధరణిఁ బఱపుటంబోలి చి♦త్తముల పఱపు, విరియ నొక శరధి పఱపు♦ తెఱఁగు దోచె

తే॥ అనయఁ బగళులు మూఁడేగు♦నంతలోఁ, గూటముం జేరె సేతువక్రోఁతు లపుడొ
నర్చు కోలాహలము గగ♦నంబు బ్రద్ద, లుగ నొనర్చె; నియ్యది వేఱు♦గగన మేమొ!

తే॥ వేఱ యుపమ లుత్ప్రేక్షలు♦ వెదక నేల?, ప్రభుఁడు రాముఁడు సీత యా♦పదలఁ దీర్ప
నాపయిం బడాజ్ఞములుంచి♦నడచుఁగాక, యనుచు శేషుఁడు నిల్చె నా♦నలరెఁగట్ట.

తే॥ సత్యవతియగు లంకయ♦ నరసిజాక్షి, దైత్యు లొనరించు చెడుగులు♦ తాళలేక
జలజనేత్రుని చేసాఁచి♦పిలుచు కరణిఁ, జెలఁగె రణజయ హేతువు♦ సేతు వపుడు

తే॥ తనదు ప్రియ పుత్రి పడు బాము♦లసు తలంచి, సైఁపలేక భూదేవి హా♦స్తంబు చాఁచి
సీతయున్కఁ జూపిన దనఁ♦ జెన్నుమీఱె, బంధవారిధి వారధి♦పాప రోధి. ౬౧౦

తే॥ కడలిపై సేన రాముండు♦నడపవలసి, యుండ నేను కాకెవరిప్పు♦డొదవు వార
లనుచు విష్ణు పాదోద్భవ♦యవనికి దిగి, నట్టి చెలువున వంతెన♦యమరెఁ జూడ.

తే॥ మలలయందుండు రత్న రా♦సులు జ్వలింప, వానరులు గట్టు జలనిధి♦బంధనమ్ము
వేవెలుం గ త్తమిల్లిన♦ వేళలందు, మెఱుపుఁదీఁగల కైవడి♦ మిఱియుచుండె.

తే॥ కపులు పూర్తిగా వంతెన♦గట్టు పిదప, వనచకేంద్రుండు రాక్షస♦వల్లభుండు
తక్కువార లావిషయంబు♦తనియఁ దెలుపఁ, జనిరి కుతుకంబుతో రాము♦సన్నిధికిని.

తే॥ డాసి సేతువు నూఱామ♦డల పొడవును, వెలుపు పదియామడలుగాఁగ♦ వెలసెననుచు
శ్రీరఘూత్తము చరణ రా♦జీవములకు, మ్రొక్కి విన్నవించిరి మోద♦పూర్ణులగుచు.

౮. చారశ్రవణ పటలము (౬౬)

ఉ॥ వారధియైన వార్తవిని ♦ వారిద వర్ణుఁడు మేరమీఱు ము
ద్వారిధిఁ దేలి వారల న ♦ పార కృపారస మూరఁ గౌఁగిలిం
జేరిచి మేనులం డడవి ♦ సేతువుఁ జూడఁగఁబోదమంచు దు
ర్వార విరోధి రాక్షస వి ♦ రాముఁడు రాముఁడు లేచెఁ గ్రన్నన.

క॥ ప్రాలేలవు కడలి కెగుటను, సేనావారిధికి దిగిన♦జీమూత మనఁ
మానుగ నిలుచుచు సేతువు, జానకిఁ గన్నట్లు గాంచి♦సంతసమందెన్. ౬౧౬

సీ॥ పలు తరఁగలచేతఁ♦గలగుండు పడుచుండు, జలధి నిండంగఁగొం♦డలను వేర్చి
వారధి నిర్మించు♦నేరుపు మెచ్చయ్యె, దీని లోఁ తెంతయో♦ తెలియవశమె?
నలువ నిర్మింప నె♦న్నాళ్లకు ముగియునో, చూలంక యేడు సం♦ద్రాల కవల
నున్నను నలుఁడింకఁ♦గొన్ని దినాలలో, నిక్కంబుగాఁ గట్టి♦నిల్పఁగలఁడు

తే॥ అనుచుఁగొనియాడి కారువు♦నర్మిలి మెయి, నలమి నాఁడువరుణుఁడిచ్చు♦హారమొసఁగి
యింక జయమునిశ్చయమని♦ యెఱుఁగఁబలికి, బయలు దేఱఁగద్వారప♦బరమవిభుఁడు.

ఉ॥ మున్ను విభీషణుండు బవు ♦ మోదముతో నడవంగ జ్ఞాన సం
పన్నుఁడు వాయుసూతి కపి ♦ వర్గము వెన్కలరాఁగ లక్ష్మణుం
డవ్వను వెంబడింప మద ♦ హస్తి క్రియన్ రఘురామ భూవరుం
డున్నడతెంచె వంతెనఁ గ ♦ డుంగడు సంతసమంది చూచుచున్. ౬౧౮

ఉ॥ చారు చిరత్న రత్నములు ♦ చందనముల్ చరణాలఁ గ్రువ్వఁగా
హారి వనంబులెల్ల నల ♦ లట్టులు ప్రక్కల నుల్లసిల్లఁ గా
వేరిని పోలియున్న కడు ♦ విస్తృత సేతువుపైఁ గపీంద్ర సం
చారము రామచంద్రునకు ♦ సమ్మతిఁగూర్చె ననేక భంగులన్. ౬౧౯

తే॥ కొండప్రక్కలఁ గల తిను బండములను, వారుకొని మోచితెచ్చుట♦నలనజలధి
నడచు కతనను ప్లవగపై ♦న్యంబుచూడ, గొప్ప కావేరి వఱదనాఁ♦గొమరుమీఱె.

చ॥ నడవఁగఁ బల్లము ల్వడిన ♦ నాఁడెపు జాడలలోఁ దరంగముల్
నడుమను తూఱుచుండ జత ♦ నంబున సంగర రంగమందు ప
ర్వీడు తురగాల నెక్కి చను♦రీతి మనోహర లీలలన్ వడిన్
దడములు పోవసాగెఁ గను♦దమ్ముల విందుగ సందడించుచున్

తే॥ ఇఱుకు గానున్న చోటుల♦నేగలేక, యోరలం బోయి పడనున్న ♦వారిఁబట్టి
చేయి యూఁత యొసఁగి దరిఁ♦జేర్చినారు, కరుణ నిండిన కపివరుల్ ♦కడఁక చెడక.

క॥ పలువురు ప్లవగులు రాఘవు, తలపై నాతపము వేఁడి♦తగిలెడి ననిజో
బ్బిలు జొంపములగు తరు శా, ఖల గొడుగులక్రియను పట్టి♦కడపిరి త్రోపన్.

క॥ కాకుత్థ్సు మేను వాఁడగ, నీక ననిచియున్న విటప♦నిచయమ్ములతో
జోకగఁ జామరలవలెం, జేకొని వీచిరి చెలంగి ♦ సేనానాథుల్. ౬౨౨

తే॥ జానకీదేవిఁ జేరంగఁ♦జనుటఁ దలఁచి, యుత్కమైన మనంబుతో♦నుర్వివిభుఁడు
బలసి వచ్చు సేనలతోడ♦జలధి దాఁటి, యవలి దరిఁజేరె వేల్పులు♦హర్ష మొంద.

చ॥ సురలును మానులుం గడఁక ♦ స్రుక్కక గొప్ప తపంబుచేసి య
త్యుర్వరుఫలమొందు హేతువున ♦ నుద్భట వానరసేనతోఁ బ్రియా
వరజునితో నరుంధతియు ♦ భక్తిని మ్రొక్కఁగఁ దగ్గ సీత ము
చ్చిరు నగరంబు పొంత విడి ♦ సెక్ రఘువీరుఁడు వేసువేల్పై. ౬౨౬

క॥ శ్రీరాముఁడు మనసేనా, వారమ్మున కెల్ల వలయు♦పద్ధతి విడుదుల్
నేరుపుతోఁ దీరుపుఁడని, యూరఁగ నీలునకుఁ దెలుప♦నతఁ డగుననుచున్. ౬౨౭

చ॥ నలునకుఁ దెల్ప నాతఁడును ♦ నాల్గుముఖంబులుగా నమర్చి సే
నలకును దండనాథులకు ♦ నాణెము లేర్పడ వేఱు వేఱుగా
నెలవు లమర్చి దైత్యకుల ♦ నేతకు భాస్కర సూతికిం గుతూ
హలమున రమ్యమైన నిల ♦ యంబులు దా సవరించె నెవ్వడిన్. ౬౨౮

తే॥ రామలక్ష్మణులకు మధ్య♦రమ్యములగు, జాలు మలిచి కట్టలు గట్టి♦పూ లతలను
గప్పి దర్భలఁ బఱపి చో♦క్షముగఁజేసి, యెలమి నిట్లు స్కంధావార♦మెల్లఁదీర్పఁ.

తే॥ లోకరక్షకు జానకీ♦లోలు నెల్ల, వారు మనసుచే వాక్కుచేఁ♦బ్రస్తుతించి
యెఱిఁగి తమతమ విడుదుల♦కేగినంత, రాముఁడును తనవీడు చే♦రంగ నరిగె.

ఉ॥ వ్యాపన శీలులైన కపి ♦ వర్యులు కొండలు తెచ్చివైవ ని
ల్పోపక యబ్ధి వాఃకణము ♦ లుప్పర వీదికి వచ్చి విద్రుమ
శ్రీ పెనుపారు నంశువుల ♦ చెన్ను తొలంగఁగఁజేసె నంచుఁ దా
నీపరిఁ దానమాడుటకు ♦ నేగిన కైవడి నేగె భానుఁడుఁ. ౬౩౧

క॥ దార రహితుఁడై యుండెడు, శ్రీరాఘవు నేయఁగోరి♦చిత్తజుఁ డెక్కుఁం
గూరిచిన చెఱుకు విల్లున, వారుణిఁ గనుపించె లేత♦పలివెలుఁగంతఁ. ౬౩౨

ఉ॥ నీరజ పుష్ప రేణువులు ♦ నిండఁగ నూఱుచు మంచు బిందువుల్
చేరిన మందమారుతము ♦ చేతను రేయను దావవహ్నిచే
మార శిలీముఖంబను స ♦ మాఖ్యవహించు కృతాంతుదూతచే
ఘోరతర ప్రతాపమును ♦ గోరికఁ జూపె విధుండు గొబ్బునఁ. ౬౩౩

ఉ॥ కోపము చూపినఁ మిగులు ♦ కోమలికం బెడఁబాయకుండు సు
శ్రీ పెనుపారు మోముగల ♦ సీత యెడంపడ నిద్ర సౌఖ్యముఁ
ద్రోపడియున్న రాఘవుని ♦ దోష్ణాలి వెన్నెలపాటుఁ కేకియుం
బైపడి వీడఁగా వెడలు ♦ పాప భుజంగము లీల నేర్పఁడిఁ. ౬౩౪

తే॥ లంక డాయుటచే రాము♦లలితగాత్ర, మతిశయోత్థిత సంతాప ♦ మధిగమించె
నెట్టినోరు నల్లనికను♦లెనయు నగ్ని, కాల్చె దవ్వులనే డాయఁ♦గాల్పకున్నె ?

చ॥ తన చెడువేళ డగ్గటిన ♦ దానవనాథుఁడు రావణుండు పం
పిన కొటికాండ్రు వానరుల ♦ వేషమునం జనుదెంచి పాళియం
బునఁ దిరుగాడుచుండఁ దన ♦ పూర్వులు చేయు తపఃఫలంబు చేఁ
పిన లలి వచ్చి యుండిన వి ♦ భీషణుఁ డొయ్యనఁ గాంచె వారలఁ.

తే॥ వానరులవలె సేనలో♦వఱలుచుండు, వారిఁ గనిపెట్టి నప్పుడే♦ప్రాజ్ఞవరుఁడు
కలశ వారాశిలో నీటి♦కణము పడిన, వేఱుపఱచి త్రోచెడు హంస♦విధముగాఁగ.

తే॥ పరఁగ నణువై మహత్తయి♦పరవి నిండి, విద్యలకుఁ గట్టువడి తిరో♦వృత్తిఁ దనరు
జీవు నీశ్వరుఁ గనుల ద♦ర్శించినట్టి, యోగిరీతి విభీషణుఁ♦డొప్పె నపుడు.

చ॥ కడఁకను దెల్ప వానరులు ♦ కాళ్ళులు నేతులు గట్టి వారలం
బిడికిటి పోట్లచే నొడలు ♦ భేదిల నెత్తురు గ్రక్కఁ గ్రుద్దుచుఁ
వడివడి రాఘవేశ్వరుని ♦ వద్దకు నీడిచి తెచ్చి చూపఁగా
నెడఁద దయారసం బతిశ♦యింప నతండును గాంచె వారలఁ. ౬౩౮

చ॥ కని పగవారలంచుఁ గినుఁకక్ వహింయింపక నింద్యమైన చొ
ప్పున నగచాట్లు వానరులు ♦ పూన్చిరె యంచు దయాంబురాశియై
కని పగవారెయైన నొడిఁకంబు చెడక్ శరణంబు వేఁడ నొ
ప్పని పని సేయఁగా దగునె? బంధములక్ విడిపింపుఁడీ యనక్. ౬౮౦

చ॥ మనమున మార్దవంబుగల ♦ మాన్యుఁడు రాముఁడు గూఢచారులక్
గనులను నీరు చిప్పిలఁగఁ♦గాంచినఁ జూచి విభీషణుండు శ్రీ
వనజదళాక్ష! రావణుఁడు ♦ పంపఁగ వచ్చినవారు వీరు వీఁ
డనయుఁడు సారణుండగు శు ♦ కాఖ్యుఁడు వీఁడగు నంచుఁబల్కఁగన్.

ఉ॥ వంచకులైన వేగులు కృ ♦ పారసధాముని రాముఁగాంచి యో
యంచితరూప! వానర బ ♦ లాతిశయంబు నెఱింగి గెల్వముం
గాంచుట దుర్ఘటం బనుచు ♦ గారడముల్ పచరించి మమ్ము చం
పించఁగ వచ్చినాఁ డితఁడు♦వెడ్డరి నిక్కము నమ్ముమీ యనక్. ౬౮౨

ఉ॥ భేదము గూర్తురా యని వి ♦ భీషణుఁ డప్పుడు మోహనప్రతి
చ్ఛేదక మంత్రముక్ బఱన ♦ సేయఁగ గుట్టు బయల్పడెఁ వడిఁ
బాదరసంబుసోకి తెలి ♦ పాఱిన పైఁడి పుటంబు వెట్టఁగా
నాదిమ వర్ణముం జెనయు ♦ నట్టులు వారు యథాస్థితిం గొనక్. ౬౮౩

తే॥ భీతిచే వడఁకుచునుండు♦వేగులఁ గని, దీనరక్షకుఁడైన యా♦దిత్యకులుఁడు
మోమునక్ మందహాసంబు♦ మొలకలెత్తఁ,నలుకు వలదు వచ్చిన పని♦ తెలుపుఁడనఁగ.

తే॥ వారలేమియుఁ దోఁపక♦నోరు మిడుక, శ్రీకరా! లోకమాతయా♦సీత తనకు
మృత్యుపని యెఱుంగని దాన♦వేశ్వరుండు, పంప వచ్చిన వంచనా♦పరులమయ్య!

తే॥ అనుడు రాముఁడిట్లను మీర♦లలుకులేక, చూడఁదగు వాని నెల్లను♦చూచియవల
మీ దశాస్యుని కడకేగి♦మేము తెలుపు, పలుకులెల్లను మఱువక♦పలుకవలయు.

సీ॥ మేరలేకుండు లం♦కారాజ్య సంపద, కీ మా విభీషణుఁ♦డీశుఁ డనుఁడు
మకరాలయంబును♦మలలచేఁ బూడ్చి పెం, పెచ్చుంగ వనచరుల్♦వచ్చిరనుఁడు
నిన్ను నీవారిని♦నీఱుగాఁ జేయఁ బ్ర, తినగొన్న వీరు లే♦తెంచి రనుఁడు
భోగానుభవమును♦భూరి విక్రమ వైభ, వంబులు పూర్తిగాఁ♦బాసె ననుఁడు

తే॥ ఆలు బిడ్డల బంధుల♦ననుఁగువారి, నింపు దీఱఁగ నివుడ వీ♦క్షింపు మనుఁడు
అన్ని యాసలఁ దెగఁగోసి♦యనికి వచ్చి, ప్రాణముల నాశరాళికి♦వదలు మనుఁడు

ఉ॥ గుత్తులుగాఁగ మంత్రములు ♦ గూడినరావణ! లంక వార్ధిలో
నొత్తిలి కానరాక పడి ♦ యుండుటచే నుసుఱుల్ భరించి పె
న్మత్తున దారపుత్ర హిత ♦ మంత్రులతో మనఁగల్గి తింక నే
యెత్తులు చెల్లవంచు వచి ♦ యింపుము తప్పక రాక్షసేశుతో. ౬౮౫

క॥ హరిహర హిరణ్యగర్భులు, గరుడోరగ సిద్ధసాధ్య ♦ గంధర్వాదుల్
దురమున నినుగాచిన నీ, శిరములు నాశరము లురలఁ♦జేయు ననుండీ. ౬౮౯

మ॥ తన తండ్రిఁ వధియించు హేతువున ను ♦ ద్యత్క్రోధుఁడై భార్గవుం
డనిలో బంధులతోడ నర్జునుని సం ♦ హారంబు గావించు తీ
రున నీవారల నాజిలోఁ దునిమి నీ ♦ క్రొవ్వారు రక్తానఁ ద
ర్పణముం జేసెదఁ బక్కఁజేని కని నో ♦ వ్యం బల్కుఁడీ మీరటఁ.

ఉ॥ మాయలమారివై తపసి ♦ మానిని యొంటిగఁ గాన నుండ న
న్యాయము మీఱఁ గొంచుఁ జెఱ ♦ యందు వసింపఁగ వైచు నీచు నిఁ
న్యాయముతోఁ సమూలముగ ♦ నాశముచేసి దురాన నారకా
ఖ్యాయతకారయందు తిర ♦ మారఁగ నుంచెదనంచుఁ దెల్పుఁడీ

తే॥ వేరు కోరిక లున్న చోఁ♦గోరికొనుఁడు, ప్రాణభీతి మానుండు మా♦వారలెవరు
మిమ్ము బాధింపకుందురు♦మీరు పోవుఁ, డనఁగ బ్రదికితిమని వార♦లరిగినారు.

—: రావణుఁడు రహస్యమందిరము చేరి యాలోచించుట :—

ఆ॥ వరుణుఁ డొందు భయము♦వారధి నిర్మించు, నేర్పు కపులు వచ్చు♦నెటియువినిన
రావణుండు సగము♦రాతిరివేళ నే, కాంత మందిరంబు♦నందుచేరె. ౬౯౩

ఆ॥ రమ్మనంగఁ దక్కఁ♦దెమ్మెరయును రాని, మంతనంబు సేయు♦మందిరమున
నున్న స్త్రీలు పురుషు♦లొగి నవ్వలికినేగ, నతఁడు హితులతోడ♦నందు చేరె.

ఆ॥ విజ్ఞ లక్షణంబు♦వెలయునివారు మూ, కులును చెవిటివారు♦గూనివారు
కుబ్జులైన వారు♦గూడి యచ్చట దీప, ములను మోచికొంచు♦నిలిచినారు. ౬౯౫

తే॥ వినత దానవ మస్తక♦విమల మకుట, రత్నదీపిత చరణుండు♦రావణుండు
పగఱు నర వానరులు పురి♦పఱిగడందు, చేరినారు కార్యంబు చ♦ర్చింపుఁడనుడు.

తే॥ మాల్యవంతుఁ డిట్లను దశ♦మస్తకునకు, రామబాణాగ్నిచే నబ్ధి♦రాయఁ డుడికి
నడిఁకి హోర మొక్కండు కా♦నక నొసంగు, తీరు విన నామనంబు వే♦ధించుచుండె.

తే॥ చీలికలుగాఁగ జలనిధి♦చీల్వఁబడఁగఁ, జూపులంబలెఁ బడు రాము♦తూపులకును
భంగపాటొంది భయమంది♦వనధిరాజు, త్రోవ యిచ్చుట నామది♦దొలుచుచుండె

తే॥ కానవచ్చిన వెల్లఁ బె♦కల్చి తెచ్చి, సృష్టి మల లింక లేవనఁ♦జేసినట్టి
కపులు భుజ మప్పళించుట♦కడలి నడర, నీక యడఁచుట నామది♦నేఁచుచుండె.

తే॥ వలఁతులైన వనచరేం♦దులలవు మెఱయఁ, దెచ్చి యిచ్చు మలలఁ జేతి♦తీఁటనోవ
నొక్క కపి యందుకొని యబ్ధి♦నుంచు నెన్నఁ, గడుపు చేవెట్టి కలఁచిన♦కరణియయ్యె

క॥ కాల్చినది చూచిసేతువు, దాల్చినయది చూచి కాన ♦ దానవవరుల
మాల్చినది చూచి యెదుర, న్నిల్చిన యదిచూచి తలఁచు♦నియతియుఁ దగునే ?

తే॥అనుచుమాతామహుఁడుపల్క♦ననురవిభుఁడు,కనులనిప్పులురలనౌడు♦గఅచిచూచి
మేలుమేలు నీయోచన♦ చాలమేలు, తమ్ముతోఁ బొమ్మనీపంద♦తనము మెఱయ.

ఆ॥ అనుచుఁ బరుషవాక్కు♦లాడ నాతఁడు మూర్ఖు, పట్ల హితము హీన♦పఱచు నిజము
సత్యవాది బవుళ♦జన విరోధియకాదె, యనుచు మానమూనె♦నంతమీఁద.

సీ॥ దండనాథుఁడు లేచి♦దర్పంబుతోఁ జూచి, నఱువదేఁడులు దాఁట♦నరులొ మరులొ
యనుమాట నిజమాయె♦వినుము తాతా! కపు, లగడిశ దాఁటిన♦యలవు తక్క
దిక్పాలకులు భీతి♦తిగువ నక్కుచువచ్చి, సేవించుచుంట వీ♦క్షింపవేమొ?
పండ్లిగిలించుచుఁ♦బరువెత్తు కోఁతులు, మలల మోచిన వంచుఁ♦దెలుపుచుంటి

తే॥ గౌరి భయమంది పురవైరిఁ♦గౌఁగిలింప, రణజితై రావణుండగు♦రావణుండు
వెండిమల జల్లివేళ్లతోఁ♦బెల్లగించి, నింగిదాఁక నెత్తుటయు నె♦ఱుంగవేమొ?

చ॥ జరిగిన వానిఁగూర్చి యెల♦నంబుగఁ జర్చలు సేయనేల? ము
ష్కరులగువారు కొందఱు వి♦శంకట దుర్విధి చంపఁబూని యా
కరణిని త్రోవ సంగర ము♦ఖంబున జావఁగనించి సింహ కం
దరమునఁ జొచ్చు గొఱ్ఱెల వి♦ధంబున వచ్చిరి యంచు నుండఁగన్

తే॥ వేత్రహస్తుఁడౌ కంచుకి♦వేగవచ్చి, 'దేవరం జూడ వేగు లే♦తెంచిరనఁగ
లోని కంపుఁడనుచు విభుఁ♦డానతీయఁ, జిత్తమని వాఁడు చారులఁ♦జేరఁదెచ్చె.

తే॥ వానరులఁ దలంచిన యంత♦వడఁకువారు,పలుకు నవుడెల్ల నెత్తురు♦లొలుకువారు
చారు లా దశాస్యుం డున్న ♦నరస కరిగి, పాదములకడ సాగిలఁ♦ బడుచు లేవ.

తే॥ప్రాణములఁ గొనఁ బెదవు ల♦ల్లార్చుచుండు, యమునివంటి రావణుఁడు న♦యంబు మెఱయఁ
దరుచరులఁ గూడియున్న సో♦మరుల తెఱఁగు, లెఱుఁగఁ బలుకుఁడియన్న వా♦రిట్టులనిరి

ఉ॥ దాసులమైన మేము వసు♦ధావర సేనను పూర్తిచూచు వే
రానను వానరాకృతుల♦ నంచితరీతి గ్రహించి పోయియ్య
దోసముతో విశాలమగు♦ తోయధి విస్తృతి గాంచ బల్మిమై
నాసలఁజుట్టి వచ్చిన ఖ♦గాధిపుకైవడి లేము దేవరా! ౬౬౯

ఆ॥ జలధి వేల గానఁ♦జాలనిచింత తో, లంగఁ బర్వతములఁ♦గ్రుంగఁ బేర్చి
నప్పు డార్చి లేచు♦నంబుకణంబులే, వచ్చి తెలుప లేదె? పలుకవలెనె?. ౬౭౦

ఉ॥ కుట్టినఁ దేలు కుట్టమిని♦ కుమ్మరివుర్వనునట్లు వేఁడిన
నెట్టన గానరాఁడు నది♦ నేత యటంచుఁ బతంగవంశజుం
డట్టి భుజంబులన్ శర శ♦రాసనముల్ తగఁ గాంచినంతనే
బిట్టుడికెం బయోధి కడు♦ భీతములయ్యె జగంబు లన్నియున్.

క॥ నీతమ్ముఁడు శ్రీరాముని, ప్రీతికిఁ బాత్రమయి పొందెఁ ♦ బేర్మిని లంకా
శ్రీ తరుణిని సూర్యేందులు, భూతంబులు రాముపేరు♦పొలిచెదుదనుకన్. ౬౭౨

క॥ దూతగ వచ్చిన హనుమని, ఖ్యాత బలము తెలిసియున్న♦కతమదియుండన్
సేతువు గట్టిన నేరుపు, నీతఱి తలపోసి వెఱ వ♦హింపఁగనేలా ? ౬౭౩

తే॥ వేల్పు లమృత పానము సేయు♦వేళయందు, సూర్యచంద్రులు రాహువుఁజూపినట్లు
నీదు తమ్ముండు వానర♦నికరమునకు, మమ్ము గుర్తించి తెలిపె యు♦త్న మ్మ్మితోడ

తే॥ దేహమెల్లను నలఁచి వే♦ధించికట్టి, యీడ్చికొనిపోయి పగలింటి♦యినునిభంగి
వెలుఁగుచున్నట్టి జానకీ♦విభుని యెదుట, నిలిపినారు వానరవరుల్ ♦నిర్జరారి ! ౬౭౪

ఉ॥ పావనుఁడైన రాముఁడు కృ ♦ పాళుఁడు గావున మమ్ము గాంచి స
ద్భావముతో వదల్చి మఱి ♦ పంపుచుఁ జిర్నగ వంకురింపఁగా
రావణు మున్ను పొందిన వ ♦ రంబులు తోడ్పడవంచు నాజి దై
త్యావళి చావు నిక్కమని ♦ యూడెను దైత్య కులాబ్ధి చంద్రమా ? ౬౭౫

తే॥అనుచు రాముఁడు దెలుపువా♦క్యములు సైన్య,బలము దెల్పిదొసంగులు♦తొలగుఁగాత
మసురవిభుఁడు చిరాయుష్కుఁ♦డగుత మనుచు, విజయ గీతంబు పాడిరి♦విపులభ క్తి

—: ౬. లంకాదర్శన పటలము :— (౪౮)

ఉ॥ శాపమువంటి మేటి శర ♦ చాపములన్ ధరియించినట్టి యా
తాపసవేషు లీ జలధి ♦ దాఁటి పురంబునఁ జొచ్చుచుండఁగా
నోపికతోడ వేఱొకటి ♦ యోచనసేయఁగఁ బోలదన్న లం
కాపతిఁ గాంచి సైన్యపతి ♦ క్రమ్మఱ నిట్లను ధీరపద్ధతిన్. ౬౭౬

ఉ॥ సీతను వీడినన్ భయము ♦ చెందెనయంచు విరోధులం దప
ఖ్యాతి ఘటిల్లు సంగరము ♦ గల్గిన వైరము తీఱవచ్చు దు
ర్నీతుఁడు నీదుతమ్ముఁ డొక ♦ రీతిని సంధి పొనంగనీఁడు చు
మ్మీతఱి యిక్కపాటొదవ ♦ నీయక యోచన సేయఁగాఁ దగున్.

తే॥ మనము దండెత్తవలయు శ్ర♦మమ్ములేక, పగఱె యిచటికి వచ్చిర♦వ్యాంఛతోడ
వలసినట్టి శైలము వయి♦వానగురిసె, నింతకును మించి యనుకూల♦మేది మనకు?

ఉ॥ రక్కసి వేయి వెల్లువల ♦ రాణువ ప్రాణముఁ దీయఁబూనుచో
ద్రిక్కక నూఱు మృత్యుమయ ♦ దేవతలైనను వచ్చి కావలెన్
దక్కువయేది నీవిచట దా ♦ రుణభంగిఁ గన ల్వహించినన్
గుక్కలు సింగముం గనిన ♦ కోపునఁ గోఁతులు పాఱకుండునే ? ౬౭౯

ఉ॥ వచ్చిన వానరావళులు ♦ వచ్చిన త్రోవనె పాఱి తోయధిం
జొచ్చి నశింప దైత్యకుల ♦ శూరుల తోడుత నేను పోయి పె

న్మచ్చరమూని సేయు కద ♦ నంబును కాంచెదుగాక యూనతిం
బుచ్చము దేవ! నన్నని చ ♦ మూపతి యుత్సహానోక్తులాడఁగన్.

తే॥ మాటలంగాక పోరునఁ♦బోటుచూపు, టు త్తముల లక్షణంబగు♦నుర్వీయందు
కాఁగలది కాకమానదు♦కాదె యనుచు, మాల్యవంతుఁడు వాఁకుచ్చె♦మతీయునిట్లు.

తే॥ జలధివేష్టిత భూతల♦చక్రపర్తి, దశరథ సుతుండు జానకీ♦ధవుఁడు శింశు
మార చక్రంబుకంటెఁ బై♦నారనుండు, దేవదేవుఁడె యని మహా♦ధీరులండ్రు.

తే॥ అతని తమ్ముఁడు పరత త్త్వ♦మంచునుండి, వీడకుండియు వీడిన♦విధము తోఁచి
ప్రాణులం బలు తెఱఁగులఁ♦బరిఢవిల్లు, విష్ణుశయనమే యని త త్త్వ♦విజ్ఞు లండ్రు.

తే॥ కులగిరులలోని సార మొ♦క్కొట గడించి, నలువ యూరాముని శరాస♦నంబుచేసె
నల్లెత్రాడు శేషుఁడు నిశి♦తాస్త్రతతులు, కాలచక్రంబు సైతంబు♦గడచునండ్రు.

తే॥ అంగదుసు రేశుఁడనిసీలు♦నగ్నియండ్రు, వాయువనిరుద్రుఁడనియండ్రు♦వాయుసుతుని
నతఁడపిమ్మట బ్రహ్మయే♦యగు నటండ్రు, సకలవనచరుల్ దేవతా♦శములవారు.

చ॥ నలువ పదంబు మారుతికి ♦ నల్వుగ నిచ్చిన రాఘవుండు పై
త్యులఁ దుదిముట్టఁ గూల్చుటకె ♦ యొప్పుగ నివ్విధి వచ్చెనన్న యీ
పలుకులు పల్వురాడుదురు ♦ వారి గుణాదులఁ బట్టియో నిజా
కలనముచేతనో తెలుపఁ ♦ గా ఫలమేమది నీవెఱుంగవే? 180

చ॥ నిజము నెఱింగియో తెలివి ♦ నేర్పుననో మఱి భీతిచేతనో
యజహర పూజ్యుయైన యమ్మ ♦ తాగ్రజ పద్మిని లోకమాత భూ
మిజ యని పల్కుచుందు రది ♦ మిథ్యయొ సత్యమొ తెల్పనేల? బే
రజముగ నెల్లిదంబుగ ని ♦ రాకృతి సేయఁగరాదు రావణా!. 181

చ॥ అడవుల కేగుదెంచుటయు ♦ నక్కట వేల్పుల ప్రేరణంబుచేఁ
బొడమిన కార్యమండ్రు సుర ♦ ముఖ్యులు వేఁడఁగ మాధవుండు కే
రడమున నీవుపొందిన వ ♦ రంబుల లోటు నెఱింగియే ఱిటుల్
పుడమి నరాకృతిం బడసి ♦ పొల్చె నటండ్రు మహాత్మ లెల్లరున్. 182

చ॥ పలుమఱు దుర్నిమిత్తములు ♦ పట్టనమందునఁ దోఁచుచుండె న
య్యిల తనుజాత నారయఁగ ♦ నేడ్తెఱవచ్చిన దూత తాఁక నీ
నెలవున నున్న దేవతయు ♦ నీఁగినదంచురు కల్లె యుద్ధముం
బొలుపుగ మేలుగూర్చు పని ♦ ముఖ్యముగాఁ దలపోయు రావణా!

మ॥ భవకోదండ విఖండనంబున స్వస ♦ త్వంబుఁ బయల్వాచ్చు రా
ఘవ బాణంబులకుం బలాశనులె ల ♦ క్ష్యంబైన వారండ్రు దా
నవ రాజేంద్ర! విభీషణుండు గురుక ♦ న్నన్మించు విజ్ఞాని గా
రవ మొప్పారఁగ మున్ను తెల్పియె కదా ♦ ప్రాపించె సీతావిభున్,

మ॥ వినుమా యియ్యవి యెల్ల నే దెలియుటఁ ♦ వెండిఁ హృషీకేశుచే
మును నావారలు కూలుటఁ మనుమఁడఁ ♦ ముద్దుఁ మనోవేదనం
బును నన్నిమ్మడిఁ గష్టపెట్టఁగ శుభం ♦ బుం గూర్చు పల్కాడెదఁ
దనయా! సీతను వీడుమా యనుచు నొం ♦ దఁ మాల్యవంతుండనఁ.

చ॥ పకపక నవ్వి రావణుఁడు ♦ బొంతిగ నీవను పల్కులెస్స! త
క్కు కఱుదులుండనీ నరులు ♦ కోఁతులు పట్టుగ నింతకాల మె
య్యొకటియుఁ జేయలేక వెఱ ♦ పొంది మఱుంగుల డాఁగు దేవ నా
యక మణులంట! నే నపజ ♦ యంబును పొందెదనంట! వింతగుఁ! ౬౯౪

చ॥ అతగుల మానవేశ్వరుల ♦ నల్పులు కీశులే కాదు తోడుగా
నితర మృగంబులన్నియు న ♦ హీనవిధిం గలియంగనిమ్మ నఁ
క్షితిపయిఁగాదు నాగులు వ ♦ సించు భువంబునైన నఁ దాఁకనీ
క్షితిజకు నైనచో జుణిఁగి ♦ చెంగుదునే ప్రళయంబు గల్గినఁ. ౬౯౫

చ॥ చెడుగులకుం బ్రతిక్రియలు ♦ సేయునవై భువనంబులం గడుం
గడిమిని గెల్చి నిర్జర ని ♦ కాయము వీఁపుల దుస్సినట్టి వై
యడరిన మన్మహోగ్ర నిశి ♦ తాస్త్రము లక్కట కోఁతిమూఁకపై
వెడలఁగఁజాలవంచు నొక ♦ వేటఁడియైనఁ దెగించి పల్కునే? ౬౯౬

ఉ॥ శూలియు నొక్కక్రోఁతియయి ♦ నూటిగ నన్నెదిరించి నిల్చినఁ
గేలిగ నెల్లవారు నగఁ ♦ గీడ్పడి పాఱునుగాక గెల్చునే?
మేలగు నా శరావళులు ♦ మ్రింగఁబడంగ జగంబు మ్రింగఁగాఁ
జాలిన వారిధిం బొడమ ♦ చండతరంబగు హాలహాలమే?. ౬౯౭

చ॥ బవరమునందు మున్నొడఁగి ♦ పాఱిన చక్రియు వెండివచ్చి యు
క్కివ్వుఁడయి తాఁకినంత నను ♦ గెల్వఁగ నేర్చునె? మద్ధను ర్విము
క్త విశిఖ సంతతుల్ శశి వి ♦ కర్తన ఋక్ష గణంబు మాడ్చుచుఁ
నివుడ భరింపఁగా నుదధి ♦ నీటను పుట్టిన కౌస్తుభంబొకో? ౬౯౮

తే॥ జిష్ణుఁడొక కపి రూపొంది ♦ చెలఁగె నన్నఁ, దాను వైచిన వజ్రాయు ♦ ధంబుచేత
బొక్కలూడి లేవక పడి ♦ నక్కియుండు, కొండ లౌనొకో మద్భుజా ♦ దండపాళి.

సీ॥ అని దశాననుఁడు గ ♦ ర్వాంధుఁడై నగుచు వీ, రాలాపములఁ దగ ♦ నాడుచుండ
మనసులే దూతలై ♦ మునుపేగు నభిసారి, కల మనంబులు చాలఁ ♦ గలఁతనొందఁ
జక్రవాకంబులు ♦ సంతోష మొందంగఁ, బద్మినీ వదనంబు ♦ పరిఢవిల్లఁ
గనకశిఖరి దాఁకఁ ♦ గమ్మిన యిరులు ప్ర, వాహజలము తగ్గు ♦ పగిదిఁ దొలఁగె
తే॥ నిట్టిదని తొంగి చూడని ♦ యినుఁడు నాఁడు, రాము దాఁపున బంగరు ♦ ప్రహరిఁజూచు
కోర్కి తన డెందమునయందు ♦ గుదురుకొనఁగ, మెల్లమెల్లన లంకపై ♦ మెదలసాగె.

—: రాముఁడు సువేలాద్రి శిఖరముఁ జేరుట :—

మ॥ సుదతీరత్నము సీత లంకఁ గలదం ♦ చుం డెందమందున్న పె
ల్లిదమా ప్రేమము రోఁప నందమగు ప్రో ♦ లిం గాంచు సాకంబునఁ
నిదురఁ వీడిన లక్ష్మణుండు వెనుకఁ ♦ నిర్భీత కీశవ్రజం
బెదురం బక్కలరాఁ గకుత్థ్స కులజుం ♦ డెక్కెఁ సువేలాద్రిపై. ౨౦౧

ఆ॥ కదన వీరవరులు♦కలసి ప్రక్కలరాఁగ, రాజయుగళి తోడి♦రామవిభుఁడు
పెక్కుపులులు చుట్టి♦ప్రక్కల రా మృగ, రాజ మద్రినెక్కు♦రాణదోఁచెఁ. ౨౦౨

చ॥ పుడమి సమస్తముఁ జలధిఁ ♦ బూఁడినకైవడిఁ గ్రమ్మ చీఁకటిఁ
దొడిఁబడ లంకయుఁ బొదలు ♦ తోరపు సంపదలు న్నశించు పో
బడి దెలుపంగఁ దూర్పుమల ♦ పై నుదయించుటమాని తాఁ మువా
ర్వడ వలదిక్కు దోఁచు కతి ♦ భానునిపోలెను రాముఁ డత్తఱిఁ. ౨౦౩

చ॥ అసమ మహీధ్రములఁ వయిచి ♦ యబ్ధిని దాఁటిన రమ్య మేరు శై!
ల సదృశ ధీరుఁడొ కపికు ♦ ల ప్రభు లందున నుల్లసిల్లె రా
ఘస కుల కాలుఁడైన ధర ♦జా హృదయాంబుజ భాస్కరుండు మే
ల్పసిఁడి నగంబుపై వెలయు♦పచ్చలు నిండిన కూటమోయనఁ. ౨౦౪

చ॥ జనకజ పేరుపొందిన ని ♦ జంబగు ప్రాణము వీడ జంటఁ బా
సిన కురరింబలెఁ వగవు ♦ చే విలపించెడువాఁడు సేతువుం
గనుఁగొను పిమ్మటఁ గినుకఁ ♦ గన్నుల మానినవాఁడు రాఘవుం
డనువుగఁ గాంచె లంక నయ ♦ నాంబుజ యుగ్మముతో వెఱంగుతోఁ.

—: రాముఁడు లంకానగర సౌందర్యంబు లక్ష్మణునకుఁ దెలుపుట :—

మ॥ అనుజన్మా! గమనించితే మన యయో ♦ ధ్యం బోలు సౌందర్య ప
ట్టనముల్ వర్ణనసేయుచో సుకవి కూ ♦ టంబుల్ సురేంద్రస్థలిఁ
గొనుచున్నా రుపమాన వస్తువుగ నొ ♦ క్కొండేని లంకాపురిఁ
గొనమిం జూడఁగ గొల్తెదాఁచె యని వా ♦ క్రువ్వందగుఁ లక్ష్మణా!

సీ॥ దోసంబులేక వి♦ద్యోతించు నపరంజి, మయమైన స్థలముల♦మణి గణములు
ఖచియింపఁ బడి రవి♦కాంతులు సిగ్గిల, దీప్తిమయంబుగఁ♦దేజరిల్లి
వ్రాయ నలవి కాని♦వైఖరి నొప్పారి, మిన్నంటుచుండు న♦మ్మేడలందు
కల శిల్ప మొకయింత♦కనులపండువుగాఁగఁ, గాంతమన్నను వీలు♦గాకయుండె

తే॥ నధిక రత్నదీప్తులు నింగి♦సంటుచుండ, ధ్వజ పటాంచితమగు లంక♦పవననూనుఁ
డుంచు నిప్పుచే నిప్పుడు♦మించి మండు, చున్న తీరున దోఁచుచు♦నుండెఁ గంఠె.

చ॥ మొగుళ్ళులు గ్రమ్మి యున్నతిని ♦ మూసిన పచ్చలమేడలఁ ధగ
ద్ధగమను కాంతు లెల్లెడ ను ♦ దంచితలీలలఁ బర్వ మంచి వెం
డి గదులు హంసలట్లు వుర ♦ డింపఁగఁ బచ్చని యాకుజొంపముల్
నెగడి సరస్సునం దలరి ♦ నిండిన తమ్ములఁబోలుఁ జూడుమా! ౭౦౯

మ॥ అనలజ్వాలలవంటి తేజములతో ♦ నంగారు మాణిక్యముల్
మునుఁగం జెక్కిన కంబముల్ గల గృహాం♦బుల్ కాంతులఁ జిమ్మఁగా
ఘన సంఘంబులు మింటఁబోవునవి లం ♦ కాపట్టనం బన్న కొ
ల్మిని గ్రాఁగించిన యొట్టినో నినుప ప ♦ ళ్లెంబుల్ బలెఁ దోఁచెడిఁ.

తే॥ కరులు కాళ్లతోఁ ద్రవ్విన♦కనకరజము, పైనిఁ జల్లికొనుటచేత♦వన్నెమీఱి
స్వర్ణగిరులవైళరి మెల్లఁ♦జనుచునున్న, వింతతీరులఁ గాంచితే ♦వినుతచరిత!

ఉ॥ అందపుఁ బైఁడికాఁడ లల ♦ రారెడు చామరలందునుండి ఘ
ట్టొందిన గాలిచేఁ గదలు ♦ నున్నమిత ధ్వజముల్ వియ త్తలం
బందు చరించు వారిదము ♦ లందలి మైల తొలంగఁ జేయుచుఁ
బొందిక నంచపిండువలె♦ ♦ బొల్చెడి వింతలఁ గాంతె తమ్ముఁడా! ౭౧౧

ఉ॥ ఈనగరంబు నూలిడిన ♦ యేపున శ్రేణులుగాఁగ నొప్ప మే
లైన కడాని చిత్రముల ♦ నందము చిందెడు సౌధపాళియుఁ
మానగు తారహారమున ♦ నాయకరత్నముగా దశాననస
్థానమెలర్ప నబ్ధిపతి ♦ దాల్చిన హారముగా వెలింగెడిఁ. ౭౧౨

తే॥ మించి గృహ రత్నకాంతులు♦మీఁదఁబడఁగ, వీథులందేగు గుట్టము♦ల్వింతరంగు
లీన నైజవర్ణము జాతి♦యెఱుఁగరాక, యింద్రధనువులకైవడి♦నెసఁగుఁగంచె.

తే॥ చెఱకు విలుకాని సైతము♦చిక్కువెట్టు, పటికఱాల మేడలు వేఱు♦పర్ణముపడ
నెఱుఁగనగుచుఁదక్కిన యప్పు♦డెఱుఁగరాక, నీటిచేఁగట్టఁబడిన సం♦దియము దోఁచు.

తే॥ పండువెన్నెలఁ బోలిన♦నిండుకాంతు, లొలయుచున్న ముత్యాల ఘఁ♦దిళుల నడుమఁ
జెక్కఁబడినట్టి పచ్చలు♦క్షీరవార్ధి, పైని శయనించు వెన్నుని♦మేనిఁబోలు.

తే॥ వీరసింహమా! తారక♦వితతిఁ దాఁకు, మేడలం దొక్కవేలుపు♦మెఱుఁగుఁబోఁడి
గాసెనం దీయ ముకురంబు♦గాననయ్యె, రాహు వెరగొని వీడిన♦రాజుకరణి.

తే॥ ధ్వజములొప్పారు మలల చం♦దమునఁదోఁచు, సౌధములలోనిమాణిక్య♦దీధితులను
మావిచివుళులె యని భుజిం♦పంగఁ గోరి, పొడవు మెడల జాఁచెడునప్ర♦ములనుగాంతె

తే॥ కైశ్యవాసనకై కంబు♦కంఠు లిడిన, అగురు ధూపమెల్లెడఁ గ్రమ్మి♦యెగయుకతన
దంతిచర్మధారిని పోలి♦తనరుచున్న, పగడపు న్మేడలం గంచె! పావనగుణ!

తే॥ విశ్వకర్మ నిర్మితములై♦వివిధగతులఁ, జెలఁగి లోభులౌ రక్కసుల్♦చేర్చియుంచు
పాపపుం బొక్కసంబుల♦పగిదినున్న, నీలరత్న సౌధంబుల♦నెసఁగె గంచె! ౭౧౯

తే॥ హరిణ నిభ భీత దృష్టులయందము చెడి, పతి వియోగముచేఁ జాలఁబరితపించి
మొగులుగను నెమిళులకూటములనుపోలె, దేవసతులుమనలఁగాంచుతీరుగాంతె?

తే॥ సురలు సురకాంతలును మనచొప్పుగాంచి, మంచిదినములు వచ్చిన వంచునెంచి
గొప్ప లంకాపురంబును కూల్చి పాడు, చేసి పాఱెడి క్రియనున్న చెన్నుగంబె?

చ॥ తెలిపిన తీరు వెండియును తెల్పకయుండెడు తీరు దోఁపఁగాఁ
బలు తెగలన్ దశాననుని పట్టణపు న్నెఱి నిట్లు తమ్ములోఁ
బలుకుచు నుండునంత దశ వక్త్రుఁడు రాముని సైన్యసంఘముఁ
దలకొని చూడఁగోరి చనిఁ దత్వర గోపుర శీర్షభూమికిన్. ౭౨

—: ౧౦ వానరసైన్య దర్శన పటలము :— (3౫)

సీ॥ సీతయందలియాస చేఁ బచ్చవిల్కాని, శరము లుచ్చిన బాహు లిరువదియును
శిరములు పది గొప్ప శిఖరము లలరారు, పెనుపర్వతంబు నొప్పిదముతోఁప
వలపుచేఁ గృశియించు బాహువు లాలంపుఁ, దలఁపు మాత్రన నుబ్బి బలుపువిూఱ
దశముఖుఁ డుత్తర ద్వార గోపురమునై, నధిక వైభవమున నలరి యవుడు

తే॥ కలశెములె శిఖరంబులు గాఁగ గోపు, రంబె మేరువుగాఁ బన్ని దంబు సేయు
ననిలు గెల్వఁగ శిఖరంబు నదిమిపట్టి, నిలుచు పాఁపరాయని మదిఁ దలఁపఁజేసె.

సీ॥ దశదిశలను వాని దాపుల సీడల, మ్రింగు ఛత్రము తల మీఁదఁగ్రాలఁ
జామర వాయు వి స్రస్తోత్తరీయంబు, కొండకాల్వవలె న క్కునను వ్రేల
రంభాదిసతులు ధ రాజాత కెక్కు డం, దము గలిగించుచు దాసిరాఁగ
బాల్కడలి జనించు పదునాల్గువేల కా, మిను లింపుగాఁ బాడు కొనుచురాఁగఁ

తే॥ బాలచంద్రు లిర్వంద్రొక పర్వతగుహా, లందునుండి వెల్వడులీల నలరు దంష్ట్ర
కల వెలుంగు నగలకాంతిఁ గలిసియెలయ, రావణుం డొప్పె నీలాద్రి రాజుపోలె.

తే॥ కుండలములు దాల్చిన యొక కొండనుండి, శబ్దమే లేక వర్ష ంబు జాఱుతీరు
ననుకరించు వీనులయందు నల్ల కలువ, లోలకములు మిక్కిలి కాంతు లొలయ వ్రేల

ఆ॥ సీత సీత యనుచుఁ జిత్తంబు తపియించు, చుండుకతనఁ బాల నునుఱు క్రుంగ
సామవేద సుధను చల్లుచు వీణతో, నారదమని పాడ నాఁకెమొగను ౭౬

ఆ॥ క్రూర చాప ఖడ్గ ధారులు హరుకంబె, నలవు బలము కలుగు నసురవర్య
లంగరక్షకులుగ నధికంబుగాఁ బ్రోవి, మైక మెక్కు కనుల మలసిరాఁగ

తే॥ జగములం ద్రవ్వి యెత్తంగఁ జాలువారు, నగరి లంకయుఁ బుట్టిన నాఁటినుండి
వేరు పొందినవారు నిర్భీతులు నగు, యక్షవరులు కైవారంబు లలరఁజేయ.

క॥ భూచరులు గగనచారులు, నై చెలఁగుచు దుందుభి మురజాదికముల ని
ర్మోచనముగ మొరయించుచు, నేచు కడలి యులివు చెడ న నేకులు రాఁగన్.

తే॥ విసము భీతిల్లు నట్టి చూ♦పెసఁగుచున్న, నాగ కన్యకా మణులును♦నానయొంద
నరసురాంగనల్ పంచమ♦స్వరమునందు, పరభృతంబుల కైవడిఁ♦బాడుచుండ.

తే॥ మేఘ గంభీరరవముల♦మించువారు, నిడుపు టంగీలు కలవారు♦నిర్జరేంద్ర
భీకరులు వేత్రహస్తులు♦వెనుకముందు, హెచ్చరికతోడ దూరాన♦నేగుచుండ.

తే॥ కంఠ గంభీరరవము న♦కుంఠిత భుజ, గిరుల వాసించు చందనా♦కీర్ణ మోద
వాయువుల మోచికొని గంధ♦వహుఁడు దారి, మించి తనరాక మున్నె తెఁ♦గించుచుండ

తే॥ అగ్ని నేత్రులు చంచలు♦లధిక బలులు, సూక్ష్మబుద్ధులు వినతియై♦చొప్పు దెలుపఁ
దోరణ ద్వార శిఖరమం♦దారనిలిచి, వేదవేద్యుని దానవ♦విభుఁడు కాంచె. 233

తే॥ బొడుగఱచిన రావణు♦నక్షులందు, నుండి మిడుఁగుఱుల్ చిటపట♦మండిరాలెఁ
బెను విరావంబు దిక్కు♦లవినఁగవచ్చె, మనసు మాఁడె నెడమ కేలుఁ♦గనులునదరె.

తే॥ ఇట్లు పెక్కు దుశ్శకునంబు♦లెసఁగుచుండ, రామభూవిభుఁ గాంచిన రా♦వణుండు
దున్నిరీక్ష్యుఁడో సూర్యు నె♦దుర్చ రాహు, పోలిక నుడుకుఁదనంబుతో♦బొందెఁగినుక.

తే॥ పరవియున్నట్టి యాకపి♦వరులయందు, రాముఁడితఁడని తన శరీ♦రంబె తెలిపెఁ
దక్కువారల నెఱిఁగింపు♦త్వరితగతిని, యనిన విభునకు సారణుఁ♦డనియె నిట్లు.

తే॥ ఇతఁడు లంకాధిపుని చెల్లె♦లీమెయనుచు, విన్నయంతనే తన కేల♦నున్న కత్తి
చేత దర్పితుఁడై ముక్కు♦చెవులుగోసి, లజ్జ నీకుఁ గల్గించిన♦లక్ష్మణుండు. 232

తే॥ ధర్మగతి తక్కఁ దక్కిన♦తానములకుఁ, గనుల బోనీయకుండెడు♦కర్మఠుండు
కడలికొక చక్రవాళంబు♦కరణినుండుఁ, దపసుల కసాధ్యమా నిద్రఁ♦దవిమినాఁడు.

తే॥ లక్ష్మణుని కేలు తనదు కే♦లంధరించి, యున్న ఘనభుజుఁ డండంబు♦లదరునట్లు
వాలితో ననిచేసిన♦వలఁతికాఁడు, కీశ కుల వరేణ్యుండు సు♦గ్రీవుఁ డధిప!

సీ॥ వానిప్రక్కనె యున్న♦వానితండ్రియె వేలు, పులు కోరఁ గలశాబ్ధిఁ♦జిలికినతఁడు
ఆ నడచెడువాఁడె♦యర్కుని చెంగట, నెగయుచు విద్దెల♦నేర్చినతఁడు
ఇలను గోఅలతోడ♦నెత్తిన వెన్నుని, సాటివాఁ డంబుధి♦దాఁటినాఁడు
అతనిచేతలు నీవు♦నరసినవే కదా, అట నిలుచున్న వాఁ♦డగ్గినుతుఁడు

తే॥ దండపాశ శూఁలంబులు♦తనరకున్న, భయదమైన యొడలి రంగు♦పరఁగకున్నఁ
గార్యముంబట్టిశత్రువ♦ర్గంబులితని, జముఁడెయనిపల్కఁ♦చుంద్రురా♦క్షసకులేంద్ర!

ఉ॥ వేరుగ నిల్చినాతఁ డతి♦విశ్రుత కీర్తి నలుండు వార్ధి జేఁ
డూరక గర్వమొంది తన ♦ కొప్పుగఁ ద్రోవ యొసంగఁడంచు సీ
తారమణుండు పొందిన క్రు ♦ ధా బడబానల మాఱుమున్నె యీ
వారిధి బంధనంబు గరు ♦ వంబుగఁ జేసెను రాక్షసేశ్వరా! 239

చ॥ అరయఁ ద్రికాలవేది యసు♦రాములు లంబుధిఁ ద్రచ్చువేళ ద
గ్గఱఁ దగ నుండి నాతఁడు జ♦గంబులఁ గొల్చిన నాఁడు విష్ణువ్ర
గురుతర భక్తితోడ వల ♦ గొన్న మహాత్ముఁడు వృద్ధుఁడయ్యు ని
ద్ధరణి సమస్త మిత్తఁగల ♦ దట్టుఁడు భల్లుకరా జితండగున్. ౭౮-౭

తే॥ నీలశైలంబు ప్రక్క♦నిల్చు రెండు, పైఁడికొండలవలె నీలు♦ప్రక్కనిలిచి
రామలక్ష్మణులం బలె♦రాజిలు కపు, లమర వైద్య పుత్త్రులు వార♦లసురనాథ!

సీ॥ ఆదూరమునఁ గాన♦నగువాఁడు కుముదుండు,కుముదాక్షుఁడట నిల్చు♦కొన్న వాఁడు
గవయుఁ డీతండగు♦గవయాక్షుఁ డాతఁడు, బ్రహ్మరుద్రులఁబోలు♦బంటుఁగన్న
సజ్జనహితుఁడు కీ♦సరియగు నాతండు, నరసింహు బోలిన♦మురభుఁడతఁడు
పెక్కుకొండలఁ బేర్చి♦పెట్టి యెత్తఁగఁజాలు, శరభుఁ డీతఁ డితఁడు♦శతబలియగు

తే॥ మూఁడుకన్నులు లేని త్రి♦పురదహనుఁడు, పననుఁ డనువాఁడు దురమను♦వబ్బమెల్ల
జరుపఁ బూనినవాఁడు ఋ♦షభుఁడు వాని, యెదుటివాఁడు సుషేణుండు♦హితగుణుండు.

సీ॥ కపిరాజు డాపలఁ♦గలభంబు కైవడి, నొప్పినవాఁడు మ♦హోద్ధతుండు
కొండల నొకచోటఁ♦గూర్చి భూమధ్యంబుఁ, గ్రుంగింపఁ జేసిన♦గురు బలుండు
దధి ముఖుఁ డనువాఁడు♦తత్సన్నిధి గానఁ, బడువాఁడు శంఖుండు♦ప్రథితయశుఁడు
కడలి మీలను లెక్క♦యిడవచ్చు వారిధి, యిసుకను లెక్కించి♦యెఱుఁగవచ్చు

తే॥ చుక్కగమినైన లెక్కించి♦చూడవచ్చు, వానరుల లెక్కయిడ నేరి♦వలనఁగాదు
దనుజ చంద్రమ! మేము గాం♦చిన తెఱంగు, విన్నవించితి మన దైత్య♦విభుఁడు కినిసి.

ఉ॥ చేలఁ జరించుచుఁ వికృత♦చేష్టలఁ జేయుచు నుండు కోఁతులఁ
బోల నుతించుచుంటి వది♦పోలునె? జంకలు కోటి గూడి బ
ద్ధాలస శీర్ణ వార్ధక మృ ♦ గాధిపుఁ దాఁకి జయింపనేర్చునే?
యేల వృథా వచింప? ననిఁ♦యెల్లిద మాడుచు నవ్వె ఫక్కునన్.

౧౧. మకుటభంగ పటలము. (౫-౭)

తే॥ రావణుం డట్టులుండ శ్రీ♦రాముఁ డిచట, రావణానుజుఁ గాంచి పు♦రంబునుండి
మనలఁజూచువేడుక ద్వార♦మునకు వచ్చి, నట్టినారి గుణాదుల♦నరయఁ దెలుపు.

చ॥ అనుడు విభీషణుండు ధర♦జాధిపుఁ గాంచి వచించు బంధు లౌ
ఘను లను నాఱు నూడ్చి నర♦కంబున నాటఁగ స్వీయవంశమున్
గొనకొని మిక్కిలిన్ బుర♦గుంటగఁ జేసిన నీచకర్మి పా
వన కులకాంతలన్ జెఱను♦వైచిన రావణుఁ డాతఁడే చుమీ. ౭౮-౮

చ॥ అనుచు మఱొక్కనింగుఱుచి♦యూడ దొరంకొను మున్నె భాస్కరుం
గనిసిన పండటంచుఁ దిను♦కాంక్షను దాఁటిన వాయుసూను మా

డిక్కిసి కపిరాజు కన్నుల తో ♦ డింబడి దూఁకఁగ విస్ఫులింగముల్
మునుకొని దాఁటె రావణుని♦మూర్ధము లంఘ్రులఁ దన్ను కోర్కిమై
తే॥ కోఁతి జేఁడు సువేలాద్రి♦కొమ్మ్నవీడి, రావణుండున్న పెనుగోపు♦రంబుమీఁద
దాని బలమడంగఁగ దూఁకెఁ♦దరణి యుదయ, గిరి విడిచి యస్తగిరిఁ జేరు♦కరణిదోఁప.

చ॥ అరయగఁ బల్లమందు వడు♦నంబువులంబలె ధాత్రిఁగూలి కుం
దొరయు త్రికూటముం జలన ♦ మొందఁగ దూఁకిన నూర్యసూతి ముఖ్
ధరణిజ దుఃఖమొందఁ గని ♦ దానవుపైఁ దన డెందమట్లు పె
న్నురవడి దూఁకినట్టి విహం♦గోత్తము పోలిక నొప్పె నత్తఱిఁ. ౭౫౧

ఉ॥ నీరదగాత్రు తామరస♦నేత్రు రఘుధ్వజజైత్రు రాముఁ జె
న్నారఁగఁజూడ గొప్పవగు♦నక్షులు గల్గుటకుఁ మనంబులో
మీఱిన యుబ్బుగొన్న దివి♦మెల్తలు పిడ్గు పడంగఁ బొఱు మా
యూరములట్లు దిక్కునకు♦నొక్కరుగాఁ బరువెత్తి రోటమై. ౭౫౨

తే॥ ఇన కుమారుండు రావణు♦నెదుటనల్ల, మల యెదుటఁ దెల్లమల యొండు♦నిలుచునట్లు
దిగఁగ హాలాహలము లేవ♦దిగులుగొనక, నిలుచు హరుచందమున నిల్చి♦నిర్జరారిం
తే॥ వచ్చుకార్యమేమని కపి♦వర్యు నడుగ, మాఱుపలుక కాతఁడు దశ♦మస్తు నొడలు
పదరఁ దన బలిష్ఠంబగు♦బాహువతని, తొమ్మ్నినం దిగఁబడునట్లు♦క్రుమ్మ్నినంత.

తే॥ వృక్షసాంద్రమహారణ్య♦విధముగాఁగఁ, బెరిఁగియున్న బాహులతోడఁ♦బిడుగుపోల్కి
దెసలు ప్రతిరావములతో డ♦దిమ్మ్నిపుట్టఁ, గినుక ద్వైత్యుఁడు పొడిచె ను♦గ్రీవునురము
క॥ కొట్టినచోటున నెత్తురు, పుట్టఁగఁ గపిరాజు కోప♦పూర్ణనయనుఁడై
కిట్టి పదితలల మోముల, గట్టిగఁదాఁచెను కడిం♦దికాల్ గేల్.

తే॥ తన్ని నట్టి సుగ్రీవుపా♦దములు రెండుఁ, బట్టికొని క్షణమున దృఢ♦బలము చూపి
మదగజమును హార్యక్షుంబు♦మాడ్కి నసుర, విభుఁడు గోడకుఁ జేరిచి♦విసరి తాఁచె.

తే॥ తాఁప భానుజుఁ డొడికానఁ♦దప్పికొనుచుఁ, గొట్టినట్టి రావణుమేను♦క్రుంగునట్లు
నేలకుం(దోచి కందరఁ♦బోలు నోటఁ, (గక్కఁ బొడిచి నెత్తురుపట్టి♦కడఁకఁ(ద్రావె.

ఉ॥ కాటుకకొండవంటి ఘన ♦ కాయము గల్గిన రావణుండు చొ
క్కాటపు నెత్తు(ద్రావు ఘన ♦ కర్మ్నిని దేహముఁ బాఁపజేఁడు మేల్
హాటకశైలమూనిన న♦యంబునఁ బట్టి బలంబుతోడ ది
క్కూటన గంబుపై నుదుకు ♦ కోపునఁ (ద్రిప్పి మిడుంగుఱుల్ వడన్.

చ॥ త్రిపురములన్ దహించుతఱి ♦ నేగిన రుద్రునిమూఁది పొంగి యు
క్కపికులకాంతుఁ డట్లు తన♦కాయముఁ (డిప్పిన వాని తొమ్మ్నిన
దపుకున వాఁడిగోళ్లు దిగ ♦ దాయఁగ (గ్రుద్ది దశాస్య మధ్యముం
(దపగొనఁ బట్టి త్రిప్పి వడిఁ♦దాఁచెఁ గడంక నగ్తలోఁ బడన్.

ఉ॥ రావణుఁడుం బదంపడి తి ♦ రంబుగ నచ్చటి కెక్కివచ్చి సు
గ్రీవునిపట్టి త్రోచి దరి ♦ కిం జనుదెమ్మని పంతమాడ నా
త్రోవనె యాతఁడొక్కె వడి ♦ దోర్బలు లిర్వురు బీఱువోక యొ
క్కేవడిఁ బోరిపోరి పడి ♦ యీఁగిరి యొక్క యగ డ్తలోనికిన్. ౭౬

శా॥ ఇరువురు కుడయెడమలుగాఁ, దిరుగుచు డాయుచును డాయఁ♦దిగుచుచుఁదొలఁగం
జరుగుచు నడఁగుచు లేచుచుఁ, బోరిపోరి శ్రమదీర్చుకొనుచుఁ♦బోరిరి కడిమిన్.

క॥ అగడిత యను పెనుకడలిన్, సాగసుగఁ జిలుకంగ నొక్క♦సుడి యేర్పడఁగా
నగచరపతి వాలిక్రియన్, దగఁ గవ్వపుఁగొండపగిది♦దనుజుండొప్పెన్. ౭౩

తే॥ చెఱకుగానుగనుండి పా♦ల్దొరఁగురీతి, గాయములనుండి ర క్తంబు♦కాఱుచుండ
వార లెగసిరి పక్షుల♦వలెనె మింటఁ, బురజనంబులు భీతిల్లి♦పరువులెత్త. ౭౪

తే॥ గగనమందు పోరాడెడు♦కపివరుండు, కట్టెయొడలున్న రాక్షస♦కాంతు పెక్కు
బాహువులచేత నదుమంగఁబడుచుఁ బరిధి, చుట్టియున్నట్టి నడుమింటి♦సూర్యుఁబోలె

తే॥మింటఁగోపంబుతోఁ బోరు♦మిహిరసుతుని, మైకళుకు దన భుజముల♦మఱుఁగుపుచ్చు
పంక్తికంఠుఁడొప్పెనుదిన♦ప్రభునికాంతి, మఱుఁగుపడఁ జేయుదొంతుల♦మబ్బుమాడ్క.

క॥ నూపురములు త్రొయ్యఁ జెలులు, కాఁపురములు వీడిపాఱఁ♦గలఁత వడుచు లం
కాపురము చెడఁగ దాఁకొం, గోపురమడఁగ న్నృసింహు♦కోపునఁ గపియూథ

తే॥ మెఱుపనెడి దంతములు గల♦మేఘమొక్కఁ, డసదృశంబగు పిడుగు వె♦న్నాడుతీరు
తోఁప త్రింగివై చెదనని♦దుడుకుతోడ, వచ్చి రావణుఁ డాతనిఁ♦బట్టికొనియె.

సీ॥ దాసిన రావణుఁ♦ద్రోసి నేలకు రాచి, సుగ్రీవుఁ డార్వన♦సుర విభుండు
యంత్రంబుక్రియ లేచి♦యాతనినెత్తి య, వ్వలికి దవ్వుగ బాఱి♦వైవ నతఁడు
చెండువలెనె లేచి♦చెలఁగె నాపోరున, ధరణి బీటలువాఱెఁ♦దరులు విఱిగె
గోడలు వ్రీలెను♦గొండలు చలియించెఁ, బ్రాకార మెల్లెడఁ♦బగిలి చెడియె

తే॥ గాలిపడగలవలె మింటఁ♦గ్రాలుచుండు, వారి దేహస్థితులు దాసె♦వదలెఁ గలిసె
నెడసె విసరిరి పొడిచి రం♦చెఱుఁగ లేక, రక్కసులు నోటగొనిరి దు♦రంబుసేయ.

—: శ్రీరాముని చింత :—

తే॥ ఇట్లు వారికి సంగ్రామ♦మెసఁగుచుండ, నీల నీరద వర్ణుండు♦నీతిమేర
ప్రాణమిత్రుఁడౌ సుగ్రీవు♦రాక గనక, తలఁపులెల్లను కలఁగఁ జిం♦తను భజించి.

మత్త॥ ఈవు లేక యసూత్కరంబు వ ♦ హించి యేనొక కార్యమ్ము
దావుకో జరుపంగ నేర్తునె! తత్త్వవిత్తమ! మిత్రమా!
దేవతాళికిఁ గూర్చినాఁడవు ♦ తీవ్రదుఃఖము నీదు కో
పావిలంబగు డెందమిట్లు జ ♦ యంబు దైత్యుల కిచ్చెఁగా! ౭౭౧

మత్త॥ మాయలాని నిశాచరేంద్రుని ♦ మాయఁజిక్కి తి తప్పిరా
నేయుపాయములేదొకో! యిట ♦ కీవు రామిని క్రూర వై
తేయపాళి జముంచియుం గల ♦ దే సుఖంబు! వియోగినై
మాయుచుండఁగఁ బ్రాణమిచ్చిన ♦ మానసీయ! సుహృద్వరా! ౨౨౨

ఉ॥ కోరిక యొక్కటైన మఱి ♦ కూడిన దొక్కటియయ్యె నక్కటా!
ధారణికిఁ భరంబుగ వృ ♦ థా బ్రదుకఁ మది నిచ్చగింప దే
వారియు నిఁ వధింపఁ గడు ♦ నాఅడి చేరఁగ నన్నుఁ గూడ నీ
ఘోర రణంబునందు తెగఁ ♦ గూల్చినవాఁడవు నీవ కావొకో? ౨౨౩

ఉ॥ నేఁడిటులీవు బ్రుంగ నిట ♦ నిల్చి సురారులఁగూల్చి ప్రాణముల్
వీడుదునేని యాపదల ♦ వేళలఁ దోడయినట్టి మిత్రుఁ గా
పాడఁగలేకపోయెనని ♦ పామరలోకము నిందసేయదే?
నీడనుపోలె నన్ను విడ ♦ నేరని చెల్వుఁడ! యట్లొనర్తువే? ౨౨౪

ఉ॥ ప్రాణముపోవునట్టి పని ♦ వట్టితి నాపయినున్నప్రేమచేఁ
ద్రాణ యొసంగి జీవములఁ ♦ దార్చి సుఖంబులఁ గూర్చి నాకు సం
ప్రీణనముం బొనర్చిన య ♦ మేయ గుణాకర! సైన్యమెల్ల వి
న్నాణముగాఁగఁ బ్రమ్మలిన ♦ నామది నంగద పాయనేర్చునే? ౨౨౫

మ॥ అని శ్రీరాముఁడు దుఃఖమొంద నట వీ ♦ రాగ్రేసరుల్ గెల్పు ని
ల్పును లేకుండఁగఁ బోరుచుండ నిఁక మే ♦ లుంగూర్చుఁ జూవైన నం
చును లంకేశ్వరుఁడెంచ శీర్షకములఁ ♦ శోభిల్లు రత్నంబులఁ
దినరాట్పుత్రకుఁ డూడఁదీసికొని ప్రీ ♦ తింజేరె సీతాపతిఁ ౨౨౬

ఉ॥ చింతఁ దపించుచున్న రఘు ♦ శేఖరు పాదసరోజ రేణు వ
త్యంతము శీర్షమంటఁగ న ♦ మర్పణసేసెను తన్మణీగణం
బంతట నెల్ల వారలకుఁ ♦ బ్రాణము లవ్వల వచ్చినట్లు పె
న్నంతసమబ్బె నుబ్బె మది ♦ చక్షుల బాష్పముగ్రమ్మె నిమ్ముగఁ. ౨౨౭

ఉ॥ ఎమ్మెలదాఁకఁ జీలిన క ♦ పీంద్రుని గాయములందు వచ్చు ర
క్తమ్మును రాక్షసేశ్వరుని ♦ తాఁకిన హైన్యమువోవ రాఘవుం
డిమ్ముగఁ గాఁగిలించి నయ ♦ నేంద్రియముల్ వెడలించు బాష్పపూ
రమ్మునఁ దానమార్చి యను ♦ రాగముతో వచియించె నివ్విధిఁ. ౨౨౮

తే॥ నన్ను నీ వెడఁబాయుట ♦ నామనంబు, భేదన మొనర్చుకేక దా♦ప్రేమపూర్ణ!
ఒడలు స్తంభించె మది చేష్ట♦లుడిగె జీవ, ములును తల్లడిల్లెను దిగు♦లలమిఁ గొనియె. ౨౨౯

మ॥ కరుణాహీనుఁడు రావణుండు నిను వీఁ ♦ కం జంపి యున్నేని త
ద్గురుదోషంబుఁ దలంచి క్రూర శర నం ♦ దోహంబుచే మూలము

ట్టజి రక్షోన్వయమెల్లఁ గూల్చినను నా ♦ ప్రాణంబులం గాచికో
ధర జీవింతునయేని యోడుటయె గా ♦ దా! మిత్రవాంఛాశయా!

మ॥ ఒకచిత్తంబున నెంతుమేని యశమున్ ♦ యోగ్యత్వముం బ్రాయి యో
ర్మికి సత్త్వంబు నొసంగునట్టివికదా ♦ మేలంబు గారంబు సీ
వకటా! యెంచ కిహంబు మోక్షమును మా ♦ యంజేసెదే? యూరకే
యొకటింగోరి మటొండు చేసితివి నీ ♦ కొప్పారునే యీవిధుల్? 207

శా॥ సంతాపస్థితిగొల్పి యింతదనుకఁ ♦ జాలంబునే సేయుచో
వంతం గుందెడు సీతచే ధరణిచేఁ ♦ ప్రాణంబుచే నాకిటన్
సుంతైనఁ సుఖమబ్బునే? యసువులఁ ♦ స్రుక్కింప లోకంబు వి
శ్రాంతిం గోరక నన్ను వెన్కొనుము కా ♦ ర్యంబిట్టులుం గూడునే?

తే॥ పిల్లతనపుఁజేష్టల నింక ♦ వీడు మనుచు, మందలింప రామునికడ♦మందటిల్లి
శిశము వంచిన సింగంబు♦కరణినుండి, యిట్టు లనియెను సుగ్రీవుఁ♦డీలగొనుచు.

శా॥ కాటంజేసిన గృధ్రరాజుపనియుం ♦ గావింపలేనైతి నా
నాటం జేసిన బోయరాజుపనియున్ ♦ గావింపలేనైతి నీ
నాటం జూనకి యొందుచున్న చెఱయున్ ♦ దప్పింపలేనైతి ని
ష్ఠూట రావణుశీర్షముల్ పడియు న ♦ ర్పింపంగలేకుంటిఁగా. 208

మ॥ బలియుండైన విరోధి ప్రాణములతో ♦ భాసిల్లుచున్నాఁడు కీ
శులకుం బోలిన చేష్టఁజూపి తుద కి ♦ చ్చోఁగ్రుంగి నీకీర్తికిం
గలుసుంగొల్పితి నావిరోధి ననిలో ♦ ఖండించి రాజ్యంబు నా
కొలయుంగూర్చిన మీకె మీపగఱ నే ♦ నొప్పించితిఁ లేకిన్నై. 209

తే॥ దిక్కరుల దంతములకంటెఁ♦దక్కువయ్యె, నాభుజంబులు నీదుబా♦ణములకంటె
ముందుగానేగి ముష్కరు♦ముగియఁజేయు, వాంఛనేగి వ్యర్థుండన్నై♦వచ్చినాఁడ.

తే॥ శాస్త్రబలుఁడగు నీదూత♦చనియెనర్చ, సమరమున నస్త్రబలమును♦శస్త్రబలము
బాహుబలము శత్రులు చూప♦వాలుబలము, చూపె నాకాలిబలమిటఁ♦జూపినాఁడ.

తే॥ అనుచు వినతశిరస్కుఁడై♦యర్కవంశ్యు, సన్నిధిని రవినుతుఁడున్న♦సమయ మరసి
అతనిఁగని రాముఁ డెఱుఁగంగ♦నసుర నేత, యగు విభీషణుఁ డిట్లు ప♦ల్కాడఁ దొడఁగె.

చ॥ పెకలిచి తెచ్చు రత్నములు♦బెట్టిదుఁడౌ దివిజేంద్రవైరి మ
స్తక మకుటాగ్ర సన్మణి క♦దంబము కావున వానికంటె ను
త్సుకతనుకూర్చు వస్తు వికఁ♦జొప్పడునే దనుజేంద్రుకీర్తి పా
దు కలఁగఁజేసినాఁడవు సు♦దుష్కరమియ్యది యెట్టివారికిన్ 210

చ॥ నలఁచి భుజంగమేంద్రుని ఫ♦ణామణు లూడఁగఁదీయవచ్చుఁగా
కలఘు ధనుఃకళాచణు ద ♦ శాననుమస్తక రత్నరాజముల్

బలిమిఁ బెకల్చి తెచ్చిన చ♦లంబు మగంటిమి రుద్రమూర్తి కే
నలవడునేమి? కీర్తికర♦మైనది యింతకు మించి కల్గునే? ౭౯౦

చ॥ హరుని శిరంబునం దమరు♦నంబుజునైనఁ బెకల్పవచ్చు శ్రీ
హరియురమందు కౌస్తుభము ♦ నైనను బల్మిఁ గొనంగవచ్చు నా
కరణి పనుల్ మగంటిమివి ♦ గావు డశాన్యు కిరీట రత్నముల్
పరువడి తీయుటన్న సుల♦భంబగుకార్యముకాదు మిత్రమా! ౭౯౧

చ॥ మెఱుపులఁబోలు కాంతులను ♦ మించిన యంగద బాహువీర! సం
బరమునఁ జంద్రహాసము ను ♦ మాపతినుండి గడించినట్టి ని
ర్జర రిపు మస్త రత్నములు ♦ రాముఁడు నిల్పు జయేందిరా పదాం
బురుహ మలంకరించుటకుఁ ♦ బూనికఁ దెచ్చిన యందియల్ చుమీ!

చ॥ అనుడు దినేశవంశ్యుఁడను ♦ నయ్య జయేందిర చంచలాత్మ యై
కనువుగ గెల్వముఁ శుభము ♦ లందవు మేలును కీడువచ్చుఁ గా
వున నిటు సాహసించి యటఁ ♦ బోవలదంటిని నీవు చేయు ని
ప్పని సులభంబె భూమిఁ గొన ♦ పంట ధరించిన పోత్రికేనియిన్?

మ॥ జయశీలుండగు దైత్యరాజ మకుటా ♦ చ్ఛ స్ఫార రత్నావళుల్
భయముఁ వీడి పెకల్చెఁ బుత్రుఁడని నఁ ♦ బొధించునో యంచు సం
శయుఁడై యయ్యెడ డాఁగువానివలె భా ♦ స్వంతుండు క్రుంకఁ విని
ర్దయులౌ వారికి జంకకుందు రెవరీ ♦ ధాత్రిఁ జగత్సేవకుల్?

తే॥ రాతిగాఁగ రావణ శిరో♦రత్నచయము, దీపములవలె మిక్కిలి♦ తేజరిల్ల
నగచరేంద్రుని విజయంబుఁ♦బొగడి యులరి, రామచంద్రుండు తనశిబి♦రంబు చేరె.

ఉ॥ ఎన్నఁడు నిట్టి భంగములు ♦ నించుక యొందని రావణుండు తఁ
బన్నగ నిర్జరావళి నె ♦ పంబిడి కాంచెనో యంచు సిగ్గుతో
నన్నలచూపులెల్ల మగ♦లన్నల చూపులె యూచునుండఁ ద
త్సన్నయశంబుమాడ్కి దిగె ♦ ధారణికి న్నడపీన్గు వైవడిఁ. ౭౯౬

౧౨. ప్రాహ నిర్మాణ పటలము. (౨౮)

క॥ మాన నిహత మర్మ్మండగు, దానవ విభు మోము ముడుఁగుఁ ♦ దామరవలెఁ గా
మానగు సౌధమునకుఁ జని, పానాదికములను వీడి ♦ పడకకుఁ జేరెఁ. ౭౯౭

సీ॥ వాఁడి కోఱలచేత ♦ వీపు మణులచేత, నిట్టూర్చు పెనునోళ్ల ♦నియతిచేత
తలల విరివిచేత♦దా మోదరుని వీడి, పాలకడలినుండు♦పాముపోలె
నుండ జననికంటె♦మెండుగ నలవాటు, పడిన వారలనైన♦భమలుపుచ్చు
శార్ఙ్గాలుఁడను వేగు♦సరగున నటకురా, ద్వారపాలకుఁడు దై♦త్య విభుఁ జేరి

తే॥ వైరులను డాసి వారల♦పనులెఱింగి, రమ్మనిన గూఢచారి ద్వా♦రంబుచేరె
సెలవె! యనఁ దల పంకించి ♦ చేతిసైఁగ, సేయఁ గంచుకి వానిని♦చేరఁబిలిచె.

తే॥ ఎఱిఁగినట్టివృత్తమువచి♦యింపుమనఁగఁ, బభునిమోముజూడనుతాప♦పడుటదెలిసి
జంకుచును వేగుమెల్లఁ దాఁ♦జన్న మొదలు, గాంచినది పద్ధతిగఁ జెప్పఁ♦గాఁదొడంగె.

తే॥ పదియునేడు వెల్వాలతోడఁ♦బవనసుతుఁడు, మొనసి పడమటివాకిలి♦ముట్టఁజనియెఁ
బదియునేడువెల్లువలతోఁ♦బ్లవగరాజు, నుంచుకొనియె రాముఁడుతన♦యొద్దనధిప!

తే॥ పదియునేడు రాణువలతో♦వాలికొడుకు, దక్షిణంపుగవని ముట్టఁ♦దరలినాఁడు
పదియునేడు చేరువలతోఁ♦బరవి నీలుఁ, డరిగెఁ దూరున్నువాకిలి♦నాక్రమింప.

తే॥ వాహినీద్వయమును పోరు♦వారికెల్లఁ, బండ్లు గాయలు తేర నే♦ర్పఱిచె నీదు
తమ్ముఁ డన్ని గవంకులఁ♦దనరు స్థితుల, నరసి తెలుపుచునుండున♦ట్లాజ్ఞయయ్యె.

మ॥ అని శార్దూలుఁడు పల్క రావణుఁడు రౌ♦ద్రాకారుఁడై రేఁగి పం
డ్లను దర్పమ్మున గీటుచుఁ బగఱిఁ జం♦డ ప్రక్రియఁ రేపె తు
త్తునియల్ సేసి రణాంగణంబున మహో ♦ త్తుంగంబుగా లేచు ధూ
ళిని క్రుంగించెద రక్తపూరమున నా ♦ లీనంబుగాఁ జూడుమా. ౨౦౩

మ॥ తరుసాంద్రంబగు నీలశైలముపయిం ♦ దారొక్కన్న లేయెండ వై
ఖరి రక్తంబుల డాలు మైనొలయ లం♦కానాథుఁడవ్వేగు నం
పి రయంబారఁగ రేపు వృత్తిగల వూ ♦ విల్కానిచే మాఁడు వూ
సరముల్ మాటిచి యేగె మంతనముకై ♦సన్మిత్ర వర్గంబుతో. ౨౦౪

సీ॥ బయలై యయ్యాది యని♦బమ్మెర గొలుపు ప, టికరాలచేతఁగ♦ట్టింపఁబడిన
సౌధంబునందు పి ♦ శాచగణంబులఁ, జుట్టుకావలిగాఁగ ♦ సొరిది నిలిపి
కర్తవ్యమును చక్కఁ♦గా విమర్శించి వ, చించు నుత్తమ కుల♦శీలవరులఁ
గని మహాద్వారంబు♦లను కోఁతిమూఁకలు, ముట్టడించెను పెను♦పోరుగలిగె

తే॥ వచ్చినది వలదన్నను♦వదలఁబోదు, తలఁచి చేయంగ♦దగినది♦ తెలుపుఁడనిన
వారిలో నికుంభుండను♦వాఁడులేచి, పంక్తికంఠు మోమును కాంచి♦పలికెనిట్లు.

ఉ॥ డెబ్బదివెల్లువల్ ప్లవగ ♦ డింభకముల్ మనకోట ముట్టుచుఁ
నిబ్బర మొందియుండెనని ♦ నీవిటఁ జింతిలుచుంటివేల? మే
లబ్బెను వేయివెల్లువలు ♦ హాళిగ సైన్యము వారికోరికల్
దబ్బఱ సేయఁ గాంక్షగొని ♦ తత్తఱ మందుచునుంట గాంచవో? ౨౦౬

చ॥ ముసల గదాది సాధన న ♦ ముత్కరముల్ ధరియించి వచ్చి రా
క్షసు లెదిరించి నిల్వఁ ద్రిద ♦ శప్రకరంబులె కేలుమోడ్చి వే
దెసలకుఁ బాఱుచుండు నన ♦ దిక్కఱి ప్రాలెడు కోఁతిమూఁక యు
క్కసుగొని వట్టిచేతులను ♦ కాంచు జయంబది మెచ్చఁగాదగున్. ౨౦౭

తే॥ అనిరణోత్సాహవాక్యంబు♦లాడునతని, మాన్చిమాల్యవంతుఁడుచాల♦మనసునొంచి
వేధ మొనరించు కామమ్ము♦వేరుతోడఁ, జెఱచె ననియెంచి యీరీతిఁ♦జెప్పఁబూనె.

సీ॥ మననగరముచొచ్చి♦యనలంబు దరికొల్పి, నీఱుచేసిన యాంజ♦నేయుచేత
శరములుండెనో శరా♦సనముండెనో వట్టి, కాలును కేలును♦వాలుగాక
మలలట్టి యీదశ♦మస్తకంబులనున్న, మణులఁ గొంపోయిన♦వనచరునకు
శూలముండెనో భిందిపా♦లముండెనో గొప్ప, వాలముండెనో తలఁ♦పంగపలదె?

తే॥ రామచంద్రుని బాణముల్♦రాకమున్నె, యుర్విజనొసంగిసాయుధీ♦యుల మనాయు
ధీయులను శరణనుచుఁ బ్రా♦ర్థించుటొక్క, యిమ్మొదక్కవేఱొక రక్ష♦కమ్మొకలదె?.

ఉ॥ నాశముగూర్చునున్నవిధి ♦ నాలుకఁదిప్పుచునుండఁ జూచి లం
కేశుఁడు తాతపల్కులకు ♦ నీక్షణము ల్కడుఁగెంపుచేసి నా
కీశని దాపురించెఁ జన ♦ విచ్చు కతమ్మున నంచు దుష్కృధా
వేశము గొల్పు పల్కులను♦ వీడుము నా నతఁడూనె మూనమ్ము. ౮౧౧

తే॥ అనిని తలసూపు కాలకే♦యాదుల మద, మడఁగఁజేసినవీర! ప్ర♦హస్త! యారి
తేజియున్న సైన్యముల ని♦న్నూఱు వెల్లు,వలను కొనుచుఁ దూర్పు గవని♦వలనికరుగు.

తే॥ దురమునఁ గృతాంతు మోదంబు♦తూలపుచ్చు, బల! మహోదరా! మన మహా♦
పార్శ్వతోఁడ
రెండువందల వెల్వాల♦నండగఁ గొని, దక్షిణపుఁ గోట వాకిటి♦దండ నిలుము.

ఉ॥ ఇచ్చటఁ బ్రజ్ఞలాడ ఫల♦మేమియుఁ గల్గదు మేఘనాద! నాఁ
డచ్చుగ వాయుసూనుని ప♦రాక్రమముం దగఁగాంచితేకదా!
నచ్చినవారితోడ జత ♦ నంబున రెండగు వంద వాహినుల్
చెచ్చెరఁ గొంచుఁ బశ్చిమము ♦ చేరుము వారలకంటె మున్నుగన్.

మ॥ అరుదా జీవితమెల్ల వేల్పులకుఁ గ ♦ ట్టోషుంబులం గూర్పనే
యరిగె న్నీసరివీరులెవ్వరు విరూ ♦ పాక్షా! యలంతుల్ వనే
చరులం గూల్పఁగఁబోవు టెల్లిదమగున్ ♦ జర్చింపఁగా నీకు ను
ద్ధురమౌ మూలబలంబుతోడఁ బురము ♦ ద్యోగంబుతోఁగావుమా.

ఉ॥ ఇమ్మొగ సత్యలోకమున ♦ కీవలనున్న జగంబులందున
ముమ్మరమైన పోరులను ♦ ముక్ జయమందు శతాంగ వారణా
శ్వమ్ములుఁ గాల్బలంబు లిరు ♦ వందల వెల్వాలఁగొంచు నేనె ము
ఖ్యమ్మొగ నుత్తరంపు దెసఁ ♦ గాచెద నంచు వచించి పంచిన. ౮౧౩

సీ॥ జగము కళంకమొం♦దఁగ హేతువైన త, మంబు రూపొందు క♦ల్పంబుమాయ
సర్వదా సుఖులయి♦సంచరించెడు సుర, గణములు మాత్రమా♦కాదుకాదు

ఇహభోగములఁ ద్యజి♦యించిన మౌని ని కాయంబు మాత్రమా♦కాదు కాదు
అడజడి కూడుగా♦గడియ యుగంబుగాఁ, గల సీతమాత్రమా♦కాదుకాదు
తే॥ కడకు రాముఁడు మాత్రమా♦కాదుకాదు,కర్బ కేంద్రుండుమాత్రమా♦కాదుకాదు
ఎల్లవార లానందాన♦నుల్ల సిలిరి, తిమిర మడఁగుచు భల్లునఁ♦దెల్లవాఁ. ౮౧౬

మ॥ కరుణాహీనుని చండశాసనము నీఁ ♦ గఁ లేక యల్లాడు చి
ల్లర జేఁడుల్ తలయొగ్గి యుండఁదగు వే ♦ శ్ర సార్వభౌముండు ము
ష్కరులం గూల్పఁగవచ్చుచోఁ గనెడు వీఁ ♦ క్ర లోక ముత్కంతతో
వెరవారం గనుచుండ వెల్వడెఁ దమో ♦ విద్వేషి వ్యోమంబునఁ. ౮౧౭

చ॥ తెలతెలవాఱుచుండఁగనె ♦ దిక్కుల ముంపఁగఁ బాదధూళి పే
రులివు నముద్రఘోషణము ♦ నొత్తఁగ వానరసైన్యనాయకుల్
తెలిపిన పద్ధతిం బ్లవగ ♦ ధీరులు మిక్కిలి యుత్సహించుచున్
దలకొని మట్టి గొక్క మొగి ♦ దానపనాథు పురంబు వాకిళుల్. ౮౧౮

తే॥ చుట్టి యండంబు లగలంగఁ♦జుక్క లురల, నార్భటింపఁగ సౌమిత్రి♦యగచ కేంద్రుఁ
డొనఁగముంచుగా నడవ దీ♦వనలు మఘువ్రఁ, డొసఁగ జానకీపిభుఁడాజి♦కెసఁగనడచె.

తే॥ పాతకుండగు రావణు♦పట్టనంబు, దైత్యసేనయఁ కడలిచేఁ♦ద్రావఁబడిన
కరణిఁ గనిపించెఁ గపిసేన♦కవియుతీరు, దాని శ్రీరాఘ్ధిచుట్టిన♦వైనమయ్యె.

ఉ॥ లెక్కకు మీఱియుండిన ని ♦ లింప విరోధుల గుంపు లగ్గమా
ఱుక్కునఁ గోఁతిమూఁక నెగ ♦ డెఁ వల మీలకుఁ బన్నుకైవడిఁ
మిక్కిలి వాతఘాతమున ♦ మీఱి సముద్రము లేడు రేఁగఁగా
నక్కుచుఁ ద్రొక్కుఁడౌ జగ మ ♦ నంగఁదగెఁ దనుజేంద్రసైన్యముల్.

౧౩ అంగద దౌత్య పటలము. (౪౨)

ఉ॥ జంకొకయింతలేని కపి ♦ చంద్రులతో రఘువర్యుఁ డుద్ధతిఁ
లంకను ముట్టడించి యక ♦ లంకను సీతను దొంగిలించు ధూ
ర్తంకిలిసేయరామి హృద ♦ యంబున భావనసేసి దైత్య కూ
లంకష మాక్తికంబనఁ జె ♦ లంగు విభీషణుఁ గాంచి యిట్లనున్. ౮౨౨

క॥ ఒకదూతను లంకేశ్వరు, నికటంబునకంపి ధార ♦ ణీజను విడ నొ
ప్పికొనెదొ? యని సేసెదొ? యని, ప్రకటించుట రాజనీతి♦పద్ధతి యనఁగన్. ౮౨౩

ఉ॥ మేలని యవ్విభీషణుఁడు ♦ మెచ్చె విభాకరపుత్రుఁ డిద్దియే
పోలును సద్గుణాఢ్యులగు ♦ భూపులకంచును సమ్మతించె బా
ణాలిని గాక వాక్యముల ♦ నల్పుని వేడుట కూడదంచు సం
శీలుఁడు లక్ష్మణుండు నిర ♦ సించుచు వెండియు నన్న కిట్లనున్. ౮౨౪

చ॥ చెడుగులొనర్చె వేల్పులకు ♦ శీలఁగులాంగన సీతఁ గారలోఁ
బడ నునిచెఁ ముసీంద్రులకు ♦ బాధలు వెట్టెను ప్రాణి కోటికిఁ
బెడఁదలుగొల్పె లోకముల ♦ వీకున నేలఁగ నింద్రభోగముల్
చెడనొడిసెఁ జరించె బహు ♦ చేష్టలఁ ద్రోవలుకాని త్రోవలఁ.

తే॥ సిలుగులం గూర్చి మిగుల వం♦చించి నీకు, సతివియోగంబుగూర్చెన♦య్యతివకడ్డు
పడు యుగాంతంబుఁ జూడఁజొ♦ప్పుచిరాయు,వొప్పు తండ్రి జటాయువు♦నుక్కడంచె.

ఉ॥ రావణుఁ డిప్డు నీవలపు♦రాణిని వీడెనయేని వాని ర
క్షావిధిఁ గాతువేని త్రిజ♦గంబుల నీదగు పేరునిల్చు కా
లావధి లంకనేలు మను♦జా! యను వాక్యము రిత్తవోవదే?
యేవగ నిల్చుఁ దాపసుల ♦ కిచ్చిన నీ యభయప్రమాణముల్? ౮-౭౭

చ॥ నెఱియును గౌరవంబు మది ♦ నిల్పి వచించిన యాప్రతిజ్ఞలఁ
మఱచితివేమి? లంకఁగల♦మానిత సంపదలెల్లఁగాంచి యి
త్తెఱఁగునఁ జేటుగూర్ప మది ♦ తీరద యేమి? యనేక రీతులం
దటిమి తలంచినఁ దురమె ♦ నామదికిం దగునంచుఁ దోఁచెడిఁ.

సీ॥ అనుడు రాఘవుఁ డిట్టు♦లను లక్ష్మణా! నేను, మదిలోన నేదియు♦మఱవలేదు
నిక్కంబుగాఁ దుది♦నెగడునదియుఁ బోరె, కాన నాసడి మన♦ముానసేల?
గురుశుక్రులాదిగా♦గురుధర్మశాసకుల్, పలికిన పద్ధతుల్♦దొలఁగఁడగునె?
వీరవర్యుల కేని♦విజయ హేతువు క్షమ, రాచపాడియుఁ క్షమ♦రాఁ నొందు

తే॥ మరలమారుతిఁబంపుట♦యురవుకాదు, పగఱకును చుల్కనగు ఁగాన♦వాలిసుతుఁడె
పోయి రాఁదగువాఁడు పా♦పులు కలంగి, విక్రమించిన నోర్చి రా♦వెరవరియగు.

తే॥ అనుచు నెల్లవారలు సరి♦యన్న పిదప, నంగదునిపిల్చి నీవేగి♦యసురయెదుటఁ
బలుకవలసిన యర్థంబు♦నలుకులేక, తెలుపుమన నాతఁ డుత్సాహ♦ధీరుఁడయ్యె.

మ॥ తెలివిఁ జానకి వీడి జీవముల ర ♦ క్షిఁ గాచికోల్మోలొ? కా
కిల నీ మస్తకముల్ దినేశకులు.ను ♦ ప్రాగేష్వాస నిర్ముక్త భా
త లసత్కూర్మ శరమ్ములం దెగిపడఁ ♦ దర్పించి యాయోధన
స్థలి కేతెంచుట మేలొ? రెంట నొకటిం ♦ దర్కింపుమంచాడుమా. ౮-౩౧

ఉ॥ మోదముకై యడంగి వెఱ ♦ పూని వసించుట ధర్మమార్గముఁ
గాదు పరాక్రమ క్రమము ♦ గాదు మగంటిమిగాదు మేలిమిఁ
గాదు విరోధివక్షమునఁ ♦ గాఁడ శరంబుల నేయుశక్తి నిం
పాదిగఁ గల్గెనేని పొలు ♦ పార నెదుర్చుమ యంచు నాడుమా. ౮-౩౨

చ॥ అని పనుపంగ మారుతికి ♦ నవ్వల నెన్నఁగఁదగ్గవాఁడ వీ
వను గరువంబు గల్గెనని ♦ యంగదుఁ డార్యుని పాదపద్మ వం

దన మొనరించి యంబర ప ♦ థంబున సింగము దాఁటుభంగి రా
ముని శరమట్టు లేగె సుర ♦ ముఖ్యులు కాంచి ప్రశంస సేయఁగన్. ౮33

ఉ॥ ఉగ్ర నిశాచరావళుల ♦ యుక్కుఱఁజేయఁగ క్షీరసాగరో
దగ్ర భుజంగతల్పమునఁ ♦ దందరమూని యయోధ్యయందు సు
వ్యగ్రమతిం జనించిన కృ ♦ పాళుని యాజ్ఞను వాలిపుత్రకుం
డుగ్ర మయూఖుఁడుం గనని ♦ యున్నతదుర్గముదాఁటి యుద్ధతిన్. ౮34

ఉ॥ రావణు కొల్వు చేరి నగ ♦ రస్థ జనుల్ హనుమండె వచ్చెనం
చీవల నావలం బరుగు ♦ లెత్తుచు బంధులఁ జేరుచుండ నే
నావలిఁ గాంచుచున్ హితుల ♦ యార్యుల మంత్రుల యుక్తవాక్యముల్
భావనసేయు దైత్యకుల ♦ వర్యుని గాంచె సభా స్థలంబునన్. ౮35

ఉ॥ ఱాలును చెట్లు గల్గె జల ♦ రాశిని పూడ్చితిమన్న గర్వముం
బోలఁగఁ గల్గెఁగాక తల ♦ పోయఁగ రాఘవుకార్ముకంబు నే
ఱాలకు గోచరింప నెడ ♦ దన్భయమందునుగాక క్రొత్తగాఁ
గాలుఁడు పుట్టినేమి దశ ♦ కంఠుని ప్రాణము దీయ నేఁటికిన్? ౮32

ఉ॥ భూషలులేకయున్ సొగసు ♦ పొందిన జానకిమోఁది యాసయన్
దోషముఁ బాపి రావణుని ♦ ద్రుంచెడువార లెవండు? సర్పవి
ద్వేషిబలెం బయిం దుమికి ♦ పేర్మిమణుల్ గొని తెచ్చినట్టియా
భూషసుతుండు చూడఁ బరి ♦ పూర్ణ బలాఢ్యుఁ డటంచు నెంచెదన్.

తే॥ అంగదుం డిట్లు తలపోసి♦యగ్ని విషము, కాలుఁడను మూఁటిచేఁ బద♦కరములొంది
యున్న కడలినాఁ జను దశా♦స్యుండు వఱలు, సింహపీఠికదగ్గఱఁ♦జేరి నిలిచె.

చ॥ నిలిచిన యంగదుం దనుజ ♦ నేత శ్రీరేఖణపంక్తిఁ జూచి ని
శ్చలమతి వచ్చుహేతువది ♦ చక్కఁగఁ దెల్పుము నీవెవండ వీ
పొలదిను సేవకుల్ గనక ♦ మున్నె శుభంబగు వార్త లుండినన్
బలుకుమ యన్న నాతఁడును ♦ పక్కున నవ్వి వచించె నివ్విధిన్. ౮36

ఉ॥ సండిన భూతపంచకము ♦ నేత సమస్త జగత్ప్రభుండు మా
ర్తాండకులుం డయోనిజ ధ ♦ రాత్మజభర్త జితేంద్రియుండు కో
దండధరుండు వేదముల ♦ దాఁటిన వస్తువు ధాతతాత శ్రీ
దుండగు రామచంద్రవిభు ♦ దూతగ వచ్చితి నేను రావణా! ౮37

ఉ॥ అంగదుఁ డిట్లుపల్క నజుఁ ♦ డా! హరియా! హరుఁడా! వనాటులన్
సంగడికాండ్రఁ జేసికొని ♦ సంద్రపుఁ గాల్వను పూడ్చివచ్చి సీ
తాంగన నిచ్చునేమొ కరు ♦ ణాత్మకుఁడై యని పంపినట్టి యా
వెంగలియో ముకుందుఁడని ♦ వీకున దానవనేత నవ్వుచున్. ౮38

చ॥ నెలను వియన్నదిక్ నొసటి ♦ నేత్రముఁ దాల్చిన రుద్రమూర్తియుఁ
మెలుపుగ శంఖచక్రములు ♦ పూనిన విష్ణుఁడు లంకలోనికిఁ
దలఁకెడువారు వచ్చుటకు ♦ దర్పముతో నొకమర్త్యకై భయా
కులుఁడవు గాక వచ్చు మొఱ ♦ కుండ వదెవ్వఁడవో వచింపుమా. ౨౪౩

తే॥ అనుడు నిను తనవాలున♦కంటఁగట్టి, వసములందెల్లఁదిరిగిన♦వాఁడు సురల
కొఱకు క్షీరవారాశిని♦తరిచినట్టి, యగచరేశ్వరు పుత్త్రుండ♦నంగదుండ. ౨౪౪

క॥ అన రావణుఁ డిట్లను నీ, జనకుఁడు నామిత్రుఁ డీవు ♦ చనుడెంచుట మే
లెనసెను నరునకు దూతగఁ, జనునయ్యా రాఁగ మేము♦చచ్చితిమె? కటా!

ఉ॥ నీకిపుడే యొసంగితి వ♦నేచరరాజ్యము తండ్రిఁ జంపు లుం
టూకుని వెంటఁ జేతులు మ ♦ డంచి మొగంబును వ్రేలవైచి ని
శ్శ్రీకునివోలె గారవము ♦ చేటుగ నెల్లిద మొందుటేల? నీ
తా కమలాక్షిఁ గొంటినటు ♦ తప్పక గొందును నిన్ను పుత్త్రుఁగ.

చ॥ మనుజులు నేఁడె చత్తు రను ♦ మానము మానుము మానసంబునఁ
వనచరరాజ్య మీదినమె ♦ పట్టము గట్టెద సింహ పీఠిపై
దనుజ నిలింప వానర క ♦ దంబము సన్నుతి సేయుచుండ న
త్యనుపమ భోగసం♦పదల ♦ నందుము కల్పముదాఁక వేడ్కనై. ౨౪౭

చ॥ అనవిని వాలిపుత్త్రుఁడు భు ♦ జార్గళముల్ వదనమ్ము లొమ్ము ప
ట్టనమును సంచలింప నగి ♦ టక్కరి! యెంతటి మాటలాడె దీ
దనుజులకెల్ల నిందు మృతి ♦ తప్పనిదంచు నెఱింగికాదె నీ
యనుజుఁడు నిన్ను వీడి సుఖ♦మందఁగ వచ్చెను మమ్ము చేరఁగన్. ౨౪౮

ఉ॥ నోటికి వచ్చినట్లు పెడ ♦ నుడ్గులు ప్రేలుచు నన్ను లోఁగొనఁ
గాటపు యత్నముం జలుపఁ ♦ గా వశమాటకు బేలఁగాను నీ
యాటలు సాగవింక నృపుఁ ♦ డంపఁగ వచ్చుట నీచకార్యమే?
నీటుగఁ గుక్క యీయఁ గొను ♦ నే మృగరాజు మృగాధిపత్యముఁ?

చ॥ అనవిని రావణుండు కడు ♦ నల్కను లేచియు నీచు వానరుఁ
దునుమఁగ నాయుధంబు గొన ♦ న్యాయత గల్గదె యంచు నాయువుఁ
జినఁగిన మర్త్య నమ్మి మృతిఁ ♦ జెంద మనోరథమయ్యెనేని వ
చ్చిన పని తెల్పుమన్నఁ గపి ♦ సింహము దానవుఁ గాంచి యిట్లనున్. ౨౪౯

ఉ॥ ఇంకను నెమ్మది న్నెనరు ♦ నీఁగని రాముఁడు నిన్ను గాంచి నీ
లంకఁ గలట్టి నీ కుల బ ♦ లంబుల నాశము గోరి పోరికిఁ
జంకి మరింప భీతిలిన ♦ సాగునె? నిప్పులు మ్రింగి యేడ్వఁగా
నింకునె? సీత వీడు మది ♦ యించనిచో నని వీడు ప్రాణముల్. ౨౫౦

శా॥ నీయవ్వ్ మడియించుచో మఖమునఁ ♦ నీమామ నుగ్గాడుచో
దాయన్వచ్చిన నీనుచెల్లియలి సౌం ♦ దర్యంబు పోకార్చుచో
నీయాజ్ఞ న్నెఱవేర్చు తమ్ముల ననిఁ ♦ నిర్జించుచో రాని పం
దా! యీనాఁడిఁకఁ జూపు పౌరుషము క ♦ ద్దా? దాఁగి జీవింతువే?

చ॥ బదనిక సంతతంబు పర ♦ పాదప భుక్తి గ్రహించుభంగిఁ బె
ల్లిదమగు కల్పు సస్యతతి ♦ లేబరముం బొనరించుమాడ్కి దు
ర్మదులయి ప్రాణివర్గముల ♦ మాడ్చుచునుండిన నీదు బంధులఁ
గదనమునందు చంపుతఱిఁ ♦ గావఁగరా విపుడేని వత్తువే? 313

ఉ॥ తమ్ముని నన్ను వంచన వి ♦ ధమ్మున దవ్వులకంపి దారఁ జొ
ర్యమ్మునఁ గొంచుఁబోవు కలు ♦ షాత్ముఁడు పోరొనరింప వచ్చునే?
నెమ్మది సీతఁగాంచి రజ ♦ నీచరులఁ నమయించి పుత్తుఁ బా
దమ్మున రాచి మారుతి ము ♦ దమ్మున లంకను కాల్చినఁ సరే. 314

ఉ॥ వేగుల భీతిమాన్చి విడి ♦ పించినయప్పుడు వార్ధిరాయఁడుఁ
జాఁగిలి మ్రొక్కినప్పుడును ♦ సమ్మతి లంకను తమ్ముఁడొందుచో
సాగరబంధనమ్ము వడి ♦ సాగెడునప్పుడు రాని ఫందయిం
కేఁగతివచ్చు యుద్ధమున ♦ కేడ్తెఱ డాఁగక యాఁటదింబలెఁ. 315

చ॥ చెఱఁగలవేల్పు చెల్వాలు హ ♦ సించుచుఁ జూడఁగ నల్వలంకులఁ
బఱపుగ నున్న నాగ నుర ♦ పద్మదళాక్షులముందు నిన్న భా
స్వరసుతుచే వడిఁ మకుట ♦ భంగమునొందియు సిగ్గుమాలి వెఁ
దఱుముచురాని భీరుకుఁడు ♦ ధైర్యముతో దురముం దలంచునే?

చ॥ అని తెలియంగఁ బల్కుమని ♦ యార్యుఁడు పంపెను మేలుగోరిఁ
జనకజనిచ్చి రామ పద ♦ సన్నిధి గ్రావాలి సుఖంబునొందు మా
పని తగదందువే వెడలఁ ♦ బాఱుము నావెనువెంట నిప్పుడే
యనిమొనఁ బుత్ర బాంధవ హి ♦ తానుజవర్గముతోడఁ జావఁగఁ. 312

ఉ॥ నీటను మంట మింట నగి ♦ నిం జనియించిన ప్రాణిసంచయం
బోట భజింప సంగరము ♦ లోజ నొనర్చిన నీవు నేఁడు నీ
వీటనె చేరి శాత్రవులు ♦ వీరరవంబులతోడఁ బిల్వఁగా
నేటికిఁ గాంతయట్ల చరి ♦ యించెదు రమ్మిఁకఁ జావ రావణా! 317

క॥ అను నంగదు పలుకులు విని, దనుజేంద్రుఁడు జగము ద్రిమ్గు♦ దారుణ కోపం
బున వీనిని పట్టుఁడు ధా, త్రిని మోఁదుఁడు చంపుఁడని వి♦ధించె నలువురక.

క॥ నలువురు తను పట్టఁగ వా, రలతో వాలిసుతుఁ డుప్ప♦రమున కెగసి వా
ర్ధల తలల గిల్లి రావణు, తలకెమరుగ వైచి త్రొక్కి♦తగ నిట్లనియెఁ. 310

క॥ పొగలెగచు చగ్గులుమియుచు, వెగడొందఁగ వెడలు రామ♦భీమాస్త్రంబుల్
నెగడి నెఱయుటకు మున్నే నగరి విడిచి పాతిపొండు♦నాల్గు దెసలకున్. ౮౬౧
తే॥ అని పలికి చిందు నల్లమై♦నలమికొని క, లాపముం బోలెఁ గోలాహ♦లముగ నార్చు
చబ్బ బింబంబు దిగినట్టి♦యనువుదోఁప,నంగదుఁడు వచ్చి మ్రొక్కి రా♦మాంఘ్రులకును
తే॥ రావణునితలంపెదియని♦రాముఁడడుగఁ,బూర్తిగాఁ దెల్పిఫలమేమి? మొఱకువాఁడు
శిరములు పదియు రణభూమి♦దొరలుదాఁక, వలపు మానఁజాలఁడనియెఁ♦వాలికొడుకు.

౧౪. ప్రథమ యుద్ధ పటలము. (౨౫౬)

తే॥ రణము తప్పనిదనియుఁ బ్రా♦రంభమయ్యె, ననియు నూచింప మురజవా♦ద్యములు మ్రోఁగె
సైన్యములఁగాంచి శ్రీరామ♦జనవిభుండు, మొగ్గరములతోఁ గవఁకులఁ♦బొదువుఁడనియె
ఆ॥ వార్ధిఁ బూడ్చి మున్ను♦వాడుకపడియున్న, కేలతోడఁ దరులు♦గిరులు తెచ్చి
నగరి చుట్టునున్న♦యగడిత పూర్తిగాఁ, బూడ్చివేయుఁ డిదియ♦మొదటిచేత.
తే॥ తరువులను వైచి రానీక♦తడయఁజేసి, లగ్గపట్టి వ్రపంబుల♦నగ్గపఱచు
కొనుఁడు వేరెత్తి సంగ్రామ♦మునకుఁ బిలుఁడు, వెనుకదీయకుఁడో కపి♦వీరులార!
క॥ అను శ్రీరాముని యానతిఁ, గొని క్రోల్పులులట్లు చెలఁగి♦కుధరచరులుఁ దాఁ
పున నుండు తరుల గిరులను, గొని పూడ్చిరి వనధిఁబోలి♦కొఱలెడు పరిఖన్.
క॥ ఎనిమిదవ వనధియన నొ, ప్పిన సైన్యము పరిఖఁ బూడ్ప♦వెడలు జలము రా
మునకున్ సాయపడిన య, చ్చున వాకిండ్లందు తూఱి♦చుఱ్ఱెను నగరిన్.
క॥ గెలుపుగల దనుజు కీరితి, మొలకలతోఁ బెల్లగించి♦ముంచిన క్రియ మొ
గ్గలతోడి యబ్ధినుల దుం, పల తోడఁ బెకల్చి పూడ్చి♦వైచిరి ప్లవగుల్. ౮౬౯
క॥ నీరములఁ గవ్వలు దుముకఁగఁ, దారంబులఁ బాడు తేంట్లు♦తబ్బిబ్బువడన్
నీరజములఁ గల హంస కి, శోరంబులు బెదర మీలు♦స్రుక్కుచుఁ ద్రుళ్లెన్.
క॥ ఇందీవరములు మొగుడఁగ, నిందితుఁడగు దనుజకీర్తి♦నేటికి జలధిం
జెందెనని కనులు మోడిచి, కందక మేడిచిన పగిది♦గన్పట్టె నటన్. ౮౭౧
క॥ తమ్ములు పెకలింపంబడఁ, దుమ్మెదలును రొదలు చెడఁగఁ♦దొలఁగి పఱచె హిం
సమ్ములు ముక్కులఁ దమయం, డమ్ములుగొని క్రోవ తడఁబ♦డఁగ వడిఁ బాఱెన్.
క॥ శిలలు మలలు గుమురగు తరు, వులు దట్టముగాఁగ నిండి♦పూఁడుటచే నం
దలి జలము పొంగి పలు శా, ఖల నదులై పాఱి కడకుఁ♦గడలిం గలిసెన్.
క॥ కొండలు వైచుకొలఁది సుడి, గుండంబులఁ బూఁడి నీటఁ♦గొంచెముగాఁ బై
నుండి కనఁబడెడు తోయజ, షండము లెన సెక మునుంగు♦సతుల మొగములన్.

క॥ గౌరవములకు న్నిలయం, బౌ రావణు పెద్దపరిఖ ♦ నగచర బలముల్
దోరుపఁగాఁ దోఁచెను నం, సారికిఁ బేదఱిమి కలిమి♦చంచల మనుచున్. 202

క॥ అగడితఁ బూడ్చిన కోఁతులు, జగడించిన దనుజ బలముఁ♦జక్కాడుచుఁ బై
కెగసి బురుజులను చేరుచు, మొగుళ్ళులు చెదరంగ మోద♦మున గర్జించెన్

క। బలువౌ కనకాచలమని, తలఁపండగి యాకసంబు♦దాఁకెడు దుర్గం
బులపై నెక్కిన వనచర, బలములు తెల్లని ధ్వజాళి♦పగిదిం దోఁచెన్. 222

చ॥ రతనపుఁ డెంకియైన గిరి ♦ రాజము మేరువు త్రాసుగుండుగా
జతనునఁ దూఁచఁగా సమత ♦ సాగు వనేచర బృంద మొక్కటన్
మితి యెడమీఱి మెట్టఁగ న ♦ మేయ భరంబు సహింపలేకయే
కుతికిలఁగ్రుంగె నాప్రహరి ♦ కూల్పఁగ నక్కజ మూర్ప్క త్తఱిన్. 223

క॥ మురజముల మోయు మదకరి, వరములపై వెలయు డాలు♦వరుసలచే నం
బరము మఱుఁగయ్యె ధూళిం, గుఱుచయ్యెం దెసలు దనుజ♦కోటి వెడలఁగన్.

ఉ॥ భేరుల మ్రోఁత సంబరము ♦ భేదిలె గర్జనచేసె సింగముల్
హారములుం జలించె నట ♦ దశ్వ గళస్థిత కింకిణీ రుతుల్
తేరుల గంటలుం గలిసి ♦ దిగ్బధిరత్వము సేసెఁ దోడుగా
వారణ కంఠ ఘంటిక ల ♦ వారిత రీతిని వైచెఁ దాళముల్. 220

చ॥ కులములతో సమూలముగఁ ♦ క్రూరులు దానవులెల్లఁ గూల ను
జ్జ్వలగతి దేవ మానవుల ♦ సంఘము తావుకొనంగఁ గాల మ
త్యలఘుగతి న్నిమిత్తముల ♦ నారయఁ దెల్పుచునుండ వానరా
వలియుఁ గుతూహలం బడర ♦ వచ్చిన సోఁకులతోడ డీకొనెన్. 217

క॥ వానరసేనలు కరదం, ష్ట్రా నఖ తరు గిరులతోడఁ♦జలమునఁ బెనఁగెన్
దానవసేనలు పోరెను, బాణ ముసల ఖడ్గ కుంత♦పరశు గదలతోన్ 218

క॥ అమ్మలచేఁ బాషాణము, లమ్మలు నురు తరులచేత♦నతిముఖి యయ్యెన్
ఇమ్మగ దూసి వెడలు కుం, తమ్మలచేఁ దెగిన తరులు♦ధరణిం గూలెన్. 213

తే॥ కదనమునఁ గప్పులై వ్రాచిన♦కఠినశిలలు, తగిలి పైత్యులశిరములు♦పగిలి రుధిర
పూరములతోడ మెదడును♦ముక్కలందు, చెవుల నోటను వెలువడి♦చెదరిపడియె.

తే॥ చీఁకటులె యోడిపాఱుమై♦చెన్నుగలుగు, పొలసుదిండులశరములు♦పొడువఁగాఱు
రుధిరధారలలో వాన♦రులు మలంగి, కేలఁగల తూలతో ధరఁ♦గూలినారు. 214

ఆ॥ కోటకొనలనుండి♦కోఁతులువైచిన, తూలు పిడుగులట్లు♦రాలుకతన
తూలు తగిలినట్టి రాకాసివీరుల, నొక్కరైన బ్రదికి ♦ యుండరైరి.

ఆ॥ మిహిర తేజమట్లు♦మిఱుమిట్లు గొలుపు క, న్నులు గలట్టి రక్క♦సులు కడంగి
వైచినట్టి చూఁపు♦లేచిన కపుల తో, మ్ములకు దవులఁ బహరి♦వెలికిఁబడిరి.

తే॥ కపులు మిక్కిలి కోపులై ♦ కఱచి పొడిచి, మెడల నులిమియు గోళ్లతో ♦ నొడలు బరికి
కాలఁదన్ని వాలంబుల ♦ లీలఁజుట్టి, కొట్టి పెక్కండ్ర సోకులఁ ♦ గూల్చినారు.
తే॥ వంచకులగుచై త్యులువీచి ♦ వైచియేసి, కొట్టి పొడుచుచు మూఁగఁగాఁ ♦ గోతిమూఁక
తగ్గి కాలును కేలును ♦ తలలు మెడలు, తునిసి వేఱయి నెత్తుట ♦ మునిఁగిపోయె.

ఉ॥ చిట్లునఁ జిమ్ము నెత్తుటను ♦ చెన్నగు బంగరుకోట చూడఁగా
నెట్టినయై ప్రవాళగిరి ♦ యేపునఁ జుట్టినరీతి నేర్పడెన్
వట్టుగ నెత్రుటేళ్లు శవ ♦ పర్వతపంక్తుల నడ్డుదిడ్డుగా
బిట్టున నీడ్చికొంచుఁ గడు ♦ భీకరలీలఁ జనెం బయోధికిన్. ౪౯౦

తే॥ హరిహయుండేని సాధింప ♦ ననువుపడని, లంకపైఁ బలుజాతుల ♦ కంకగృధ్ర
వాయసాదులు గుమిగూడి ♦ వఱలుకతనఁ, గ్రొత్తపందిరివైచిన ♦ కొమరుదోఁచె
తే॥ నిప్పులంబోలి వెలుఁగొందు ♦ నెత్రుటేఱు, లనెడి సంజమింటను తమి ♦ యను కబంధ
పంక్తిచేతులెత్తికొని యా ♦ వలకునీవ, లకుఁ బరుగువాఁటి నర్తించె ♦ వికటలీల. ౪౯౨
తే॥ భయదమైపాఱు రక్తప్ర ♦ వాహమందు, మునిఁగినట్టి పక్షుల పక్ష ♦ ములను తగిలి
పడిన కణములచేఁ బలు ♦ వన్నెలున్న, తీఁగలన్నియు నెట్టనై ♦ తేజరిల్లె. ౪౯౩
తే॥ చేవతగ్గి రక్తము మేనఁ ♦ జిమ్ముచుండ, నిలువలేక ప్రాకారమ్ము ♦ తొలఁగవిడిచి
ప్లవగములు కనకాద్రిపై ♦ భాగము విడి, ప్రక్కలకు దిగు సంద్రంబు ♦ పగిది దిగియె.
తే॥ ప్రహరియందును బారుజుల ♦ వాకిళులను, తక్కువానరుల్ పట్టిన ♦ తలములందు
రాక్షసబలంబు పైఁబడి ♦ ప్రబ్బికొనియెఁ, గోతిమూకలు వెఱచి ది ♦ క్కులకుఁ బాఱె.
క॥ నక్తంచరు లొత్తుటచే, రక్తాంబువు లీది వాన ♦ రంబులు పోవన్
శక్తు లుడిగి పడిఁ గొని యట, ముక్తాంబకములను కొన్ని ♦ ముడిఁగెను త్రోవన్
క॥ కోటంబట్టిన వానర, కోటి బలము తగ్గ నసుర ♦ కోటి కడంకన్
బాటించియార్వఁ దద్రుతి, వాటముగా నెగసె విలయ ♦ వారిధి రుతినాఁగన్.
తే॥ పటహ కాహళ శంఖ త ♦ మ్మట మృదంగ, పణవ భేరీ ప్రముఖ విరా ♦ వములు చెలఁగఁ
జెవులు చిల్లులుపోయె వీ ♦ చీకలాప, యుత పయోధి సంక్షోభంబు ♦ నతకరించె.
తే॥ కమలగర్భుని నాల్గుమొ ♦ గములనుండి, సకలలోకముల్ వెలివడ్డ ♦ సరణినపుడు
దనుజసేనాసముద్ర మ ♦ బ్ధంబునొరయు, నాల్గువాకిండ్లనుండియు ♦ నడచె వెలికి
తే॥ మత్తగజఘటల్ నడతెంచు ♦ మలలపోల్కి, నడచి పెక్కెంబులకుఁదగు ♦ ల్వాడిన లతలు
కొమ్మలును త్రుంగిపడఁ ద్రోసి ♦ కొనుచువచ్చె, బిచ్చికిం దోడు భూతంబు ♦ రెచ్చినట్లు.
క॥ వారణ మదజలములచేఁ, గూరిన పంకమున వీయ ♦ ఘోరానిల సం
చారము కరణిం బరుగిడు, తేరులు వన్నియల ధూళి ♦ తెరలఁగ లేపెన్. ౪౦౧
తే॥ ముట్టడించిన కపులచేఁ ♦ గొట్టఁబడిన, గట్టి కోటయ వలువను ♦ గట్టినట్టి
లంకయనుచెలి ద్రావిన ♦ వంక జేసి, యలలనఁగనొప్పి వెలువడె ♦ హాయచయములు.

తే॥ జరిగినట్టి దినంబులఁ♦బెరిఁగినట్టి, చీఁకటుల మొత్తమొక్కచోఁ♦జేరియుండి
నడచివచ్చినచందాన♦వెడలఁజాఁజె, దనుజసైన్యంబు ధాత్రియు♦దద్దఱిల్ల. ౯౦౩

తే॥ రేఁగి వెలివడ్డ పెంధూళి♦శ్రేణులైన, తలలమీఁది శేషుని మోఁత♦తగ్గునట్లు
విన్న ముట్టడింపఁగఁబోవు♦విధము నండ, భిత్తి వెనుబడ దిక్కులఁ♦నొత్తి యలమి

తే॥ క్రమ్మ్మొని యసురులు నెట్టు♦కతనఁ గవులు, విచ్చి వికవికలైనొచ్చి♦విసిగి కలఁగి
గుట్ట కొకరుగఁ దిట్టకొ♦క్కొరుగఁ బఱచి, యొదిగి చేరిరి సుగ్రీవుఁ♦డున్న యెడను.

ఉ॥ చేవచెడంగ విక్లమము ♦ చెంది ప్లవంగులు పాఱిరాఁగఁ గ్రూ
రావిల మానసుల్ దనుజు ♦ లంతట నంతట వెంబడింప సు
గ్రీవుఁడు కాంచి దంతములు ♦ గీటుచుఁ జెంతఁగలట్టి యొక్కపెఁ
రావి యగంబు బీఁకికొని ♦ రక్కసి పిండు నెదిర్చెఁ బోఁడిమిఁ. ౯౦౬

క॥ ఒక్కొక్క రక్కసి పిండున, కొక్కొక్క సుగ్రీవుఁడగుచు♦నురడించి తొల్లి
వెక్కసమై కనవచ్చిన, యక్కురువలిపట్టివోలె♦ననిమొనఁ దోఁచెఁ ౯౦౭

క॥ కరి తురగ పదాతులకుం, జరణంబులు విఱుగఁ దొరలి♦చనఁ దేరులు నె
త్తురుఁ బేర్లు విరియఁ గపిపతి, కరలుచుఁ గైనున్న తరువు♦గిరగిరఁ ద్రిప్పెఁ. ౯౦౮

ఆ॥ ప్రభువు ముందు చొరఁగఁ♦బ్లవగవీరులు కసి, మసఁగి తెంపుమీఱ♦మరలివచ్చి
క్రూరదానవులను♦కొఱికి చీలిచి తన్ని, ఱక్క విసరివైచి♦ద్రుంచినారు ౯౦౯

ఆ॥ లెక్కయిడఁగ రాదు♦లీల తూలను ఱువ్వఁ, బ్రౌణములను పిడిన♦రక్కసీంద్ర
లెక్కయిడఁగ రాదు♦లీల ధనుర్ముక్త, బాణవితతిఁ గూలు♦బలిముఖముల. ౯౧౦

ఆ॥ ముమ్మరించినట్టి♦పోరున వానరుల్, బలము చూపి తూలు♦వైవ మదము
తూలి కూలు రాక్ష♦సాలి జీవంబులు, దక్షిణాశ నిండెఁ♦దలము లేక ౯౧౧

క॥ పాడెఁ బిశాచ సముత్కర, మూడెఁ గబంధములు మింట♦నఱచెఁ బతత్రుల్
కూడె జలధి నదనంబులు, చేడె లచట వెదకినారు♦చెలువుల మేనుల్ ౯౧౨

క॥ ఏనుఁగుల మేనులెల్లెడఁ, బీనుఁగులై పడియె సంప♦వెల్లిని మునిఁగెన్
వానరసైన్యము లొక్కఁడ, వానఁ దడియు ప్రజల తేవ♦వఱలెం జమువుల్.

క॥ అలుక వహించిన వసచర, బలగురు ఖర నఖర దీర్ణ♦పలలాశి తనూ
గళ దస్ర పూరముల క, వ్వల నీచును కాఱి కనుల♦బరువయ్యెనటన్. ౯౧౪

—: సుగ్రీవుఁడు వజ్రముష్టిం జంపుట :—

తే॥ అసురబలము క్షీణింపఁగ♦నరసి తక్ష్మ, వారు పాఱఁదొడంగిన♦వజ్రముష్టి
కాంచి యుగ్రుఁడై తేరిపై♦నగ్గదమూఁక, వ్రాలుచుండఁ గడలినావ♦పగిదివచ్చి

తే॥ ఎదిరి బాణవర్ష ము గురి♦యించి కపుల, జెదరఁగొట్టె దిక్పతులును♦బెదరిపఱువ
భాస్కరసుతుండు నొచ్చియు♦వాని నుగ్ర, వీక్షణంబుల మిడుఁగుఱుల్♦వెడలఁజూచి

ఆ॥ తేరిమీఁది కుఱికి♦వారువంబులఁ జంపి, సారథి తలఁ దునిమి♦చండగతిని
విండ్లు తూణములునుఁ♦విఱిచి వానిశిరమ్ము, పట్టి యూడఁబెఱికి♦పాఱవైచె. ౯౧౭

తే॥ కొండ దొరలినవడిఁ దేరి♦నుండి దొరలి, వజ్రముష్టి భూమింబడ♦వానిసేన
పదరి లంకాపురము♦తోవఁ♦బట్టిపాఱె, వనచరావళి ఘోషించే♦వార్ధిపోలె

—: తూరుపు వాకిటి యుద్ధము :—

తే॥ విలయ వారాశి యుప్పొంగు♦లలనిఁ గాగి, దనుజసైన్యంబు పూర్వాది♦ద్వారమందు
ముట్టియున్నట్టి ప్లవగ స♦మూహాములను, తాఁకి పెనుపోరు గావించె♦దర్పమొప్ప.

తే॥ కాలకూటంబువంటి రా♦క్షస గణంబు, శూల కుంత తోమర భిం♦దిపాల ఖడ్గ
శర గదాదులు వర్ష♦ంబుచందమునను, కురియఁ గాలువాలులు తెగెఁ♦గ్రోఁతిగమికి.

తే॥ కొండలును పెనుమ్రాకులుఁ♦గొంచుఁదెచ్చి, వనచరులు చండ పవనంబు♦పగిదివీవ
సోఁకుమూఁకలోర్వఁగలేక♦క్రుక్కిఱికూలెఁ, గరులుహరులునుధరఁజాప♦కట్టుగఁబడె.

తే॥ దర్పమున దనుజులు శూల♦దండచక్ర, తోమరాది సాధనములు♦తోడఁ బోర
తఱుచు మైగాయములు నోళ్లు♦తెఱవ నిలువ, లేక పెనుకకుఁ దగ్గె వ♦లీముఖములు.

తే॥ నీలుఁ డొకగొప్ప నీపావ♦నీరుహంబు, వేళ్లతో లేపికొని ఘోర♦విలయపవను
భంగి వీవఁగ రాకాసి♦బలము కుప్ప, తిప్పలై రణ ధారణిఁ♦ద్రెళ్లిపడియె

తే॥ రథములునురథికులునుసా♦రథులురథ్య, ములునుశరభముల్ పంచాస్య♦ములునువార
ణములు నేలకు దొరల వ్ర♦ణములనుండి, వెడలు రుధిరంబు వఱ్ఱాయి♦కడలినించె.

తే॥ పొలికలను బీడుగాఁగ న♦స్రాలసుదిండి, పటలములు పాఱఁజూచి కుం♦భానుఁడనిడి
సైన్యపతి సహింపక శరా♦సారపూర్వఁ, డగుచుఁ గీశవారంబులఁ♦దగిలి నొంచె.

చ॥ అదిగని యెల్లుబంట్లు కొడ ♦ యండు హిడింబుఁడు చండకోపుఁడై
కదిసి కరంబునం బెను న ♦ గంబును గైకొని వైవఁ దేరిపైఁ
బొదలు పతాకఁదొట్టి హయ ♦ ముల్ రథచోదకుఁడుఁ శతాంగముఁ
జదిసెను వాఁడు భూమికి వె ♦ సఁ డిగియెం గపులెల్ల భీతిలఁ. ౯౧౬

తే॥ డిగ్గి వజ్రమువంటి పి♦డికిలితోడ, ఱొమ్మునొడుచు కుంభాను మూ♦ఱుగనుమోఁది
రత్నమకుటంబుతోడిశి♦రంబుద్రాల, వాని కేలు హిడింబుఁడు♦పట్టికొనియె. ౯౧౭

తే॥ ఒడిసి నడుముపై రెండుకా ♦ ళ్లూఁది యెక్కి
తలనుపొడువ నాల్కయు గ్రుడ్లు ♦ వెలికిఁ బిదుక
సగము తలయుఁ గంఠమునకు ♦ దిగఁబడంగఁ
బ్రాణములఁబాసి దొరలెఁ గుం ♦ భానుఁడవుడు. ౯౧౮

—:ప్రహస్తని యుద్ధము:—

తే॥ తనదుదండనాథుఁడుతన♦యెదుటఁబోలియ,నలసుమాలినూనుండుప్ర♦హస్తుఁడలుక
పింటి నెక్కు-వెట్టి గుణంబు♦వీనులదర, మొరయఁజేసి హిడింబుపై♦మోహరించెం

ఆ॥ భుబఘులుబ్బఁ బ్లవగ♦ముఖ్యులు బెగడొంద, విల్లు గుదుసుపడఁగ♦వి స్తరించి
యంపవాన గురియ♦నగచరుల్ మొగతప్పి, యోర్వలేక వెనుక♦కొదిఁగినారు.

ఆ॥ శరము లొడలినిండ♦నెరవ హిడింబుండు, విహ్వలింప సేన♦వీఁగుటయును
కని కపర్ది వోలెఁ♦గనలి నీలుఁడు ప్రహ, స్తుసి యెదిర్చి పేరు ♦ కొనుచుఁ బిలిచి.

ఆ॥ ఒకఁడు తెచ్చుచున్న♦యొక తిట్ట గొని చేవ, చూపి యొడిసి వైవ♦సోకు మూఁక
పఱచి విఱుగ నచట♦బయలయ్యె దానిఁబ్ర, హస్తుఁ డమ్మలేసి♦యడఁచివై చెం

ఆ॥ మరల నీలుఁడొక్క-♦తరువును గొనివాని, విల్లు పడగ తేరు♦విఱుగఁగొట్టి
వారువములఁ జంపి♦సారథిఁ జదియించి, సింహనాద మొనరఁ♦జేయునంత. ౯33

తే॥ విరథుఁడైన ప్రహస్తుండు♦వీఁక చెడక, దండముంగొని లంఘించి♦ధరణికి దిగి
పరిధి వీడిన భానుని♦పగిది మెఱసి, దుర్నిరీక్ష్యుఁడై నీలుని♦తొడరి తాఁకె ౯3౨

ఆ॥ ఔదు గఱచి కనుల♦నగ్నులు ప్రక్కు-చుఁ, దాఁకు దనుజవీరు♦నాఁకపఱచి
వానిఁబట్టి యెగుర♦వైచె నాకసమున, కమరులడలి కాంచి♦యవలఁబాఱి. ౯3౩

ఆ॥ వైవవాఁడు మెలఁకు♦వను నొవ్వకుండఁగ, ధరకు దిగుచు సురలు♦తత్తళింప
దండముగొని మోఁదె♦గండని నీలుని, నేత్రములను నోట♦నెత్తురొలుక. ౯3౪

తే॥ మోఁదఁ జలనమందక కపి♦ముఖ్యుఁ డడరి, వాని దండ మొడిసికొని♦పాఱవైచి
నేఁటితోఁ దీతితని ప్రతాపు♦నెత్తురెల్లఁ, బొళుకు బొళుకని ప్రక్క-ుంగఁ♦బొడిచె శిరము.

తే॥ శోణితము ప్రక్కు-చును ప్రహ♦స్తుండుకడఁక, చెడక నీలునివక్షంబుఁ♦బొడువనతఁడు
కినుక నట్లచేయఁగ నిర్వ♦రును వదలక, పోరి రెచ్చుతక్కు-వ లింత♦పొందకుండ.

తే॥ వాలమున నీలుఁడవ్వల♦వాని యొడలు, కదలనీయక చుట్టి వ♦క్షంబు పగుల
గాఢముష్టిఁ బొడువవాఁడు♦కందరాద్రి, పగిది వదనంబు దెఱచి జీ♦వముల వీడె.

తే॥ సైన్యనాథుండు పడఁగని♦చదల వేల్పు, లెలమిఁబొడి విరులు గురి♦యించినారు
రక్తరోమముల్ వికృతదం♦ష్ట్రలు జ్వలించు, మబ్బుబ్రిమ్మరు లుడ్డాడి♦మరలినారు.

తే॥ దక్షిణద్వారమున కేగు♦దనుజవితతి, నేఁచి యేడాటలాడించి♦యేడు నదుల
నీరు ప్రవించి దళవాయి♦నిహతుఁజేసి, యంగదుం డార్వ హతశేషు♦లచటువిడిరి.

తే॥ పోటుబంటుల మేటిదు♦ర్ముఖుఁడు రేఁగి, పశ్చిమద్వారమున గాడ్పు♦పట్టి చేతు
లనెడి జమువాతఁ బడిపోయె♦ననుచరులును, మరలలేదొక్క-ైనను♦పురముఁ్రోవ

తే॥ అంత నాలుగు దిక్కు-ల♦యందు జరుగు, దురముగాంచి రా నరిగిన♦దూతలేగి
దశముఖునితోడ జరుగువృ♦త్తాంతమెల్లఁ, దెలియబల్క-ోకతమునఁ♦దేటపడఁగ.

క॥ వడి భవదాజ్ఞాచక్రము, నడఁబోలిన సైన్యముఖ్య♦నాయకుఁడు ప్రహా
స్తుఁడు తన బలములతో భువిఁ, బడియెను తజ్జీవములు ది♦వంబున కరిగెన్. ౯౨౮

క॥ శూలకరులు దనుజులు కాం, తాళముతో నడచి దక్షి♦ణద్వారమునన్
వాలికొడుకుచే ధారణి, పాలై రని నడపు మన సు♦పార్శ్వం డీల్గన్. ౯౨౯

తే॥ ఉత్తరపు గవఁకున కేగి♦యున్న వజ్ర, ముష్టియును ఘడమటితట్టు♦ మొనయు దుర్ము
ఖుండు నేఁబదివెల్వ ల♦కుంఠితబలు, లడరి పెనుపోరు గావించి♦యడఁగినారుం. ౯౩౦

ఆ॥ మంటవై చు ఘృతము♦మూడ్క నవ్వార్తలు, ప్రభుని మనము మిగుల♦రగులఁ జేయ
నుండియుండి యేమి♦యును దోప కెడనెడ, వేఁడి యూరుపులను♦విడుచుచుండి.

ఉ॥ తూరుపు వాకిట్ సమర ♦ దోహలు సైన్యపతిం బ్రహస్తుతోఁ
బోరిన వీరుఁడెవ్వఁ డది ♦ పోలఁగఁ దెల్పుఁడి యన్న వారలున్
గౌరవకీర్తుల్ దిశలఁ ♦ గప్పిన నీలుఁడు వహ్నిపుత్రుఁ డం
గారము పూఁదఁగాల్చిన ర ♦ కంబున సేనల రూపుమాపఁగన్. ౯౩౫

మ॥ విలయాదిత్యనిభంగి నేఁగి సమరో ♦ ద్వేగంబు చూపించి బి
ట్టలుకం దాఁకి ప్రహస్తుఁ డుగ్రతర బా ♦ ణాసారముం గూర్ప మాం
సల దమ్యంబు జడిం జరించుకియ రో ♦ సంబార నీలుండు ని
శ్చలరీతిన్ జరియించె నిర్వురకు మ ♦ ష్టాముష్టి యయ్యెం దుదిన్.

ఉ॥ అంత దురంత దుస్సహా మ ♦ హాశనిఁ బోలిన నీలు ముష్టిచే
నంతకు నింటి విందయి ప్ర ♦ హస్తుఁడు వోయెఁ దదీయసేనలో
నింతకు మేము దక్క మఱి ♦ యెవ్వరుఁ గ్రమ్మఱలే దనంగ దు
ర్దాంత పరీత రోషుఁడయి ♦ రావణుఁ డాశలు మండఁ జూచుచున్. ౯౩౯

ఉ॥ వింటికిరే వింతహా ర్త యిది ♦ వీనులఁగాల్చె మనస్సు మాడ్చె వే
గంటిని గెల్చినట్టి రణ ♦ కర్కశు నొక్క ప్లవంగుఁ డాజిలో
గెంటునె? యెల్క పిల్ల హతి ♦ కిం గనకాద్రి ధరిత్రి దొల్లెనే?
మంటను గొల్పు మిడ్డు లొక ♦ మాత్రముగాఁ దలఁపంగ రాదెటన్.

—: రావణుఁడు రణమునకేగుట :—

చ॥ అని యొకకొంత చింతిలి ద ♦ శాస్యుఁడు బాణ కృపాణ పాణులన్
గని రణభూమికిం బదఁడు ♦ కంటు సమ ప్తము దీర్చికొంద మే
నును తగ వత్తునంచు వడి ♦ నూత్న కలాప మలంది మేలి భూ
షణ కుసుమాంబరాదులు భృ ♦ శత్వరఁ దాలిచి యొక్కఁ దేరిపై.

సీ॥ ఆ తేరు వేయి హ♦యంబులఁ గలయది, శరనిధి యంతటి♦పరపుగలది
సురలోక మంతటఁ♦దిరిగినయది యిం(దుఁ, డోడి నొచ్చిన యప్పు♦డొసఁగినయది

యిష్టదేవత రుద్రు♦నెలమి ధ్యానించి డా, పలిచేత నున్నట్టి♦ప్రథిత ధనువు
శింజినీ రవ విశే♦షంబున యమునియా, యుపాఖ్యలమును గూడ♦నూడ్పఁగలది
తే॥ మఱియుఁ గేల ధరించిన♦మహిత సాధ, నములు దిగధీశ దార్ఢ్య వ♦క్షములఁ దాఁకి
మొక్కఁవోనివి తొడిఁగిన♦బొందడంబు, వజ్రమయమై యభేద్యమై♦వఱలిన యది.
తే॥ వీవఁబడు చామరములచే♦విరిసి వార్ధి, నీరు నురుగుగట్టఁగ రజ♦నీచరుండు
రమణ ముక్తాల గొడుగు శి♦రమునఁ గ్రాలఁ, బూర్ణ శశిక్రిందఁగల జల♦ముచనుఁబోలె
తే॥ పటహములు మ్రోఁగె వానర♦బలము కలఁగి, పనవ నిర్జరుల్ చెమ్మటఁ♦పట్టి నుసల
నండభి త్తిక లగల శం♦ఖాది సమర, వాద్యములు మొరసెను జీవ♦భయదరీతి.
క॥ వీరులు హరులును కరులును, తేరులుఁ గ్రిక్కిఱియ నడచు♦దితిజుల నడుమన్
వారిధులు పొంగి చుట్టిన, మేరువుక్రియ రావణుండు♦మిగిలి వెలింగెన్: (౨౫౬)
తే॥ ఏడుతంతుల వీణ రూ♦పెసఁగు ధ్వజము, విలయకాలుని నాలుక♦లలినిఁ గ్రాల
దనుజ వారాశి నేటికిఁ♦దాటఁగలిగె, ననుచుఁ జూడవచ్చిన సుర♦లడలిపాఱ.
తే॥ కనులకోపాగ్నిచేఁ బొగల్♦గ్రమ్మి నల్ల, సోఁకుమూఁకల యెఱ్ఱని♦జుంజుఱైన
వెండ్రుకలు తెల్లఁబాఱి దా♦పించు బంధు, సంఘములు గాంచి మిక్కిలి♦సంశయింప
క॥ అరదంబుల భటకరముల, ద్విరదంబుల మిగిలి సిడము♦తెట్టువ లొరయన్
మరుదంబు శైవలిని ఘన, శరదంబులఁ గల జలంబు♦నమయఁగ వట్టెన్. (౨౫౭)
తే॥పూని వాడియాయుధములు♦మోచికొనుచు, వేలకొలఁది పిశాచముల్♦వెంటరాఁగ
గంటలులియఁ దేరులు వెంటఁ♦గదలిరాఁగఁ, గదనరంగంబునకుఁ బం♦క్తి♦వదనుఁడరిగె.
తే॥ రావణుఁడు గొప్పసేనతో♦రణముసేయ, వచ్చెనని రామునకుఁ గపి♦వరులు దెలుప
భూమిజకు నేఁడు కారా వి♦మోచనంబు, గలుగునన్న యామోదంబు♦గాంచె నతఁడు.

—: రాముఁడు రణ సన్నద్ధుఁ డగుట :—

తే॥ కర్మముల యెల్లఁగాంచిన♦ఘనులు దివ్య, దృష్టిచేఁ గాంచుటకు ముఖ్య♦దృశ్యమైన
రామచంద్రుండు నారచీ♦రను దిటంబు, గాఁగఁజుట్టి మధ్యంబునఁ♦గ్తిఁజెక్కి.
తే॥ జగములం గొల్వఁజాఁచిన♦చరణములను, పడుకు నొక పడఁతిగఁ జేయు♦పాదములను
భక్త హృదయంబులను వెల్గు♦పదములందు, చెలువు.పనిగల వీరమ♦ద్దెలు ధరించి.
తే॥ ఒత్తుగాఁ జుక్క లలరిన♦యుప్పరంబు, పగిది వెలుఁగొందు కవచంబు♦బిగువుగాఁగఁ
దొడిగె శ్రీవత్సమలరు న♦య్యెడను లక్ష్మి, యెడయు కతన నొవ్వ దనుచు♦నెంచెనేమొ!
తే॥ శర్మద కరాంబుజములకుఁ♦జర్మ కవచ, మెనయఁజుట్టిన యొప్పిద♦మెంచిచూడ
నీవి మ్రోఁకుఁ గొమ్మల నెడ♦మాయకుండ, నల్లత్రాఁచు చుట్టిన లలి♦నుల్లసిల్లె.
తే॥ రేలఁబగళుల నొక్కటే♦రీతి వెలయు, తామరలఁ దేఁటులుండు చం♦దమునఁనొప్పి
శ్రేణులై యొత్తుగా నున్న♦వ్రేళ్లకంత, గోధికాచర్మ కవచంబు♦గూర్చినాఁడు.

తే॥ బవాళపద్ధతుల్ గలిగిన♦భాషలందు, నారితేటి శాస్త్రంబుల♦ననుసరించు
నుగుణులగు కవీంద్రుల వచ♦స్సులను పోలి, పొల్చు నక్షయ తూణముల్♦దాల్చినాఁడు.

తే॥ మొగులునం దోఁచు మెఱుపను♦పగిది మెఱయు,వీరపట్టంబు నుదుటను♦వెలయఁగట్టి
మలయు లేఁగాంతి గల వన♦మాలతోడఁ, దులసిమాలయు రణమాల♦తో ధరించి.

తే॥ సకలలోకంబులును చరా♦చరచయములుఁ, దాను వేఱుగానున్న ప♦ద్ధతియు నిట్టి
దనుచు నూహింప మనము స♦మర్థుల మొకో? అతఁడు చేకొన్న విల్లు వే♦ఱగునె తనకు?

తే॥ సురలు నరులును మోదించి♦విరులు చల్ల, గొప్ప వానరసేనతోఁ♦గూడి రామ
విభుఁడు పాలకడలితోడ♦వెన్నుఁ డరుగు, దెంచి ప్రత్యక్షమైన రీ♦తిగను దోఁచె.

తే॥ ప్రళయవేళను రుద్ర రూ♦పంబునొంది, జగములను నాశ మొనరించు♦పగిదినొప్పి
విపుల సేనాముఖంబున♦విల్లుదాల్చి, నిలిచియున్న లక్ష్మణుని స♦న్నిధిసి చేరె.

తే॥ అంత దక్షిణ దిఙ్నాథుఁ♦డగు యముండు, తనదుకృత్యంబు త్వర నెడ♦గొనక నడప
నుభయసేనలు కలసి యొం♦డొంటిఁ దాఁకె, వనధి వనధి యెదిర్చిన♦వైనమడర.

తే॥ అన్ని దెసల దంష్ట్రాల కాంతు♦లలమికొనియెఁ, బడియెఁ గనక రాసులపోల్కిఁ♦గపి శవములు
దనుజ కుణపముల్ సెల తెట్టు♦లనఁగనొప్పె, వింత వాన కురిసినట్లు♦వెల సె దురము.

తే॥ తెగియెఁ దలలు ప్రేవులు జాఱెఁ♦దేరు లురలెఁ, గెడసె ఖరువులు కరులును♦మడిసె సమర
మేదినియుఁ బీనుఁగులచేత♦మిట్టయయ్యె, నెల్ల దెసలకు నెత్తురు♦ఱేట్లు పాఱె.

క॥ ఘోరాకారులు వానర, వీరులు హస్తములఁ బొడువ♦విటతాటముగా
వారువము లురలె రాక్షస, వారముల యురమ్ము లగలెఁ♦బడగలు విఱిగెన్.

క॥ తతసేతువు తెగు లలి శో, ణితవాహిని విరియ దనుజ♦నేత యడరి యు
ద్ధతగతిని శింజినీ టం, కృతి యొనరుప బెదరి చెద రేఁ♦గీశచయంబుల్. ౯౭౬

క॥ పిడుగు బెడిదంపు ప్రోఁతకు, నడఁగి యొదుఁగు సర్పరాజి♦యనువునఁ బ్లవగుల్
పడి రేడ్చిరి పాఱిరి తడఁ, బడిరి వడఁకి రురలి రాస♦నదలిరి భీతిన్. ౯౭౭

క॥ నిర్దయుఁడగు దనుజేంద్రుని, దుర్దమ గుణరవము దివము♦దూఁటింపఁగఁ ప్రదా
సార్దితులై రసుకులె యన, నిర్దేశములేల ప్లవగ♦నిచయము పాటుల్?

తే॥ ఖేచరులు పరువిడి తల♦దాఁచుకొనిరి, లక్ష్మణుండును ప్లవగ వ♦ల్లభుఁడు దనుజ
పతి విభీషణుఁడును తగు♦పగిది యురయ, నిలిచి రితరులు పాఱిరి♦నివ్వెఱపడి.

చ॥ అవనిఁ బెకల్పఁజాలిన బ ♦ లాఢ్యుఁడు రావణుఁ డీడ్చు శింజినీ
రవమునఁ బ్రహ్మాండ వివ ♦ రంబును తల్లడమందె భీతిమై

దివిజులు కల్పకాల నము ♦ దీర్ణ మహోశని యంచుఁ బాతి రీ
పవిది నరామరాదులకు ♦ బాధలుగూర్చుట తారకాణగా. ౯౮౦

క॥ చండగతిఁ బడెడి పిడుగనఁ, గొండనొకటి వైచెఁ బ్రొద్దు♦కొడు కద్దానిఁ
మండెడు కినుకను దశవద, నుండొక బాణమున నుగ్గు♦నూచము చేసెఁ. ౯౮౧

క॥ అందులకు భానుసూనుఁడు, డెందంబున రోసి వసుమ♦తీ గర్భము ప్రీ
లం దరు వురవడిఁ బెకలిచి, యందికొనియె హస్తమున న♦హంకృతితోడ.

క॥ చేపట్టిన పెను కుజమును, తూపులచే రావణుండు♦తునుకలు సేయ
గోపంబున సుగ్రీవుఁడు, దీపించుచు నొక్కగిరిని♦తేఁకువ వైచెఁ. ౯౮౩

క॥ దాని నొకమ్మునఁ దునియలు, గానేసి వనాటులెల్లఁ♦గలఁగుచుఁ బఱవఁ
బూని విలు గుడునువడ నొక, బాణపు మొదలంటి తూఱ♦భానుజు నేసెఁ.

క॥ ఆవేఁడియమ్మ చొర ను, గ్రీవుండు కలంగెఁ గలఁగి♦కీడ్పడు మున్నే
పావని తత్స్థితి యెఱిఁగిన, కైవడిఁ జని యడ్డుపడియె♦క్షణకాలమునఁ. ౯౮౫

చ॥ తెలిసిన మూర్ఖ! కీశ జగ♦తీపతి క్లేశము తీఱునంతలో
పల నను దాఁకి వీఁక బవు♦ భంగుల సంగరముం బొనర్తె ముం
గల! నని వాయుపుత్రుఁ డడు♦ గంగఁ గృపాళుత మున్ను వీడినఁ
వలనఱి వెండిఁ జచ్చుటకు♦ వచ్చితివే యని రావణుండనెఁ. ౯౮౬

ఉ॥ శైల మొకండు మారుతి వె♦ సంగొని వైచిన దానివీఁది మే
ఘాలియు మాఁడి నింగి కెగ♦ యంగని పంక్తిముఖుండు సాయక
జ్వాలలచేత బూది సలు♦ పఁ మఱియొక్క నగేంద్ర మెత్తి యు
ద్వేల బలంబునఁ విసరి♦ వేసె దిశల్ వడి రింగు రింగనఁ ౯౮౭

తే॥ పిడుగుకంటెను వడిగాఁగ♦ వెడలి శిఖరి, దనుజ నమ్మిల నొకలెక్క♦గొనకవీఁతి
వాని భుజములఁ దాఁకి శా♦పంబువోలె, బాహుపురులతో నదియును♦భగ్న మయ్యెఁ.

ఉ॥ ఇంచుకనొచ్చి రావణుఁడు♦ హేలగ వేఱొక శైల మెత్తి తా
టించఁగనున్న వాయుజుఁ గ♦డింది బలంబున నారి లాగి పా
టించి యురంబుగాఁడ నిగి♦డించిన నొవ్వక గాడ్పుపట్టి యం
కించి కుజంబు వైచి యడఁ♦ గించెను సారథి పంచజీవముల్. ౯౮౯

తే॥ మఱొక చోదకుఁ డంతలోఁ♦దటికి నడప, నసురనాథుండు వంద సా♦యకము లేసి
ఎరియు మోదుగుపలెఁ గళే♦బర మొనర్ప, నుంతనొచ్చి కర్వలిపట్టి♦సొమ్మసిల్లె.

ఉ॥ ప్రేలుచు కాలు ప్రమాఁకులను♦వీచుచు గోళులతోడఁ బండ్లతో
నాలము సేయు ప్రకోతులసి ♦ యక్కటికఁ మదినూని వీఁడుచో
నేలిద మింత యయ్యె నిఁక ♦ నే ధనువుంగొని యాజి నిల్వఁగాఁ
దూలక మీరు ప్రాణముల ♦ తో జయముం గొని యేగువారలే! ౯౯౧

చ॥ అని వికటంబుగా నగి యు ♦ గాంత వలాహక భంగిఁ గ్రమ్మ మా
ర్గణ గణ వర్షముం గురియఁ ♦ గాల సమీర మహేరితాబ్ధి మా
డ్కిని కలగుండు పొందుచును ♦ కీశులు పర్వీడ లక్ష్మణుండు నా
ఘన శరపాళి వీనిఁ గడి ♦ కండలు సేసెద నంచు డాయుచున్. ౯౯౫

—: లక్ష్మణ యుద్ధము :—

మ॥ లయ కాలాంబుద ఘోషణంబుక్రియ లీ ♦ లన్నారి క్రమోయింప దు
ర్భయ సంతాపము లొంది మాయలను దు ♦ ర్వ్యాపంబుగాఁ గొన్న దు
ర్నయ దైతేయులు సింహగర్జనము నా ♦ ర్ణవిన్న మత్తేభ సం
చయ భంగిం'గడు విహ్వలించిరి రణో ♦ త్సాహంబు చల్లాఱఁగన్.

మ॥ తన సైన్యంబుల తీరుగాంచి యమ నే ♦ త్ర భ్రూనిభంబైన ల
క్ష్మణ బాణాసన రావముఁ విని మదిఁ ♦ జంకొంద కీ నీచుఁడుఁ
మనుజుండే యని నవ్వి రావణుఁడు స ♦ న్మాణిక్య దీప్తి ప్రభా
జనకంబుల్ ముకుటంబు లున్నతములై ♦ సాఁగఁ బడిఁ గర్జిలెఁ.

చ॥ పడియెడు వానచిన్కలొక ♦ పద్ధతి లేకయ క్రాలులీల నొ
త్తడిగల లక్ష్మ ణాశుగ క ♦ దంబము తేరుల గుంపుమీఁదఁ ద
త్తడులపయిఁ మతంగజ వి♦తానముపై దనుజ వ్రజంబుపై
నడర రణాంగణంబు రుధి ♦ రాశయమై కనుపట్టి నెల్లెడఁ. ౯౯౯

తే॥ కరుల మదజల ముఖములఁ ♦ గాఁడినట్టి, సెలలు వెనుకటి కాళ్లలో♦ వెలలి యరుల
వక్షములఁ దొళ్చి తేరుల♦యక్షములను, విఱిచి నిలువక యటనుంటి♦ వెలికినేగు.

తే॥ పగఱు రేఁపినకరులువా♦ర్వములుసమయ,వ్యూహమమరినయసురసం♦దోహమడరి
మొనసి కైదువులను లోక♦పుణ్యఫలము, వంటి శ్రీరాము తమ్మునిపై♦నివైచె.

ఉ॥ వైచి విరోధి మానవుఁ డ ♦ వార్య పరాక్రము దానవేంద్రుపై
నేచుఁచు డాసెనేని మన ♦ కేటికి బీరములంచుఁ బల్కుచున్
దాఁచక యిచ్చుచుండెడు ను ♦ దారుని చుట్టును మూఁగు వేదలా
యాచకులట్లు దానవు ల ♦ హమ్మతి లక్ష్మణు చుట్టుముట్టఁగన్. ౯౯౮

చ॥ ఎడపడకుండ దానవుల ♦ నేసి సురారుల వాఁడికైదువుల్
వడిఁ బడఁద్రుంచి తప్పిపడు ♦ వాని భరించె సుమిత్రపట్టి ; యు
గ్గడువుగఁ బ్రాణము ల్గొనఁగఁ ♦ గాలుఁడుఁ జేదఅనొందె రక్తముల్
కడలిని చేరనీక యన ♦ కట్టగ నేర్పడె నాజిఁ బీనుఁగుల్. ౯౯౯

ఉ॥ త్రుంగెను వీరమస్తములు ♦ త్రుంగెఁ గరంబులు వ్రేళ్లు పాదముల్
త్రుంగె నురంబులుఁ గటులు ♦ త్రుంగెను శూలములుఁ నరాజులుఁ

ద్రుంగె శరాసనంబులును♦ద్రుంగె శరంబులు భూణ తూణముల్
ద్రుంగెను తక్కుకైదువులు ♦ ద్రుంగెను దానవ శౌర్యసారముల్. ౧౦౦౦

ఉ॥ ద్రెవ్వె శతాంగ సంఘములు ♦ ద్రెవ్వెఁ దురంగము దీర్ఘ కంఠముల్
ద్రెవ్వె మతంగజాంగములు ♦ ద్రెవ్వెఁ బదంబుల వీరమద్దియల్
ద్రెవ్వెఁ బ్రనూనమాలికలు ♦ ద్రెవ్వె హిరణ్మయ వజ్రవర్మముల్
ద్రెవ్వె ధ్వజ వ్రజంబులును ♦ ద్రెవ్వె సముత్సుకతా విరావముల్. ౧౦౦౧

చ॥ తరమిడి సంగరావనిఁ బ ♦ దాతి వితానము గూల దానిపైఁ
దురగ నికాయముల్ తునిసి ♦ తూలఁగ వానిపయిఁ మదేభముల్
దొరల మదేభరాజిపయి ♦ దొంతరలై పెనుతేరు లుర్లఁగా
శిరములు వానిపైఁ బడఁగఁ ♦ జీమకునేని యెడంబు లేదటఁ ౧౦౦౨

చ॥ వడివడి లక్ష్మణుండు శర ♦ పంక్తుల నెత్తుట కూర్చు టేర్చుటల్
విడుచుట యేదియుం దెలియ ♦ లేక నిలింపులె మిట్టినూచి రా
విడిచిన భూణముల్ దనుజ ♦ వీరుల మేనులఁ జొచ్చి పోక విం
గడముగఁ గానరైరి మతి ♦ కాంచిన దచ్చటి పీన్గురాసులే!

తే॥ చండకోపు లసురులేయు♦శక్తి శూల, పరశు పట్టిస కుంత తో♦మర గదాది
వివిధ సాధనములు భిన్న♦భిన్నములయి, పడియెఁగాని తప్పినది క♦న్నడఁగలేదు.

చ॥ సమర ధరిత్రిఁ జేరిన య ♦ సంఖ్యములైన మదేభముల్ తురం
గమములు కేతన స్ఫురిత ♦ గాంగ రథంబులు వ్యాఘ్ర ఖడ్గ సిం
హాములును తక్కు జీవములు ♦ నమ్మలఁ గూలెనకాక సుంత స
క్రమమున నిల్చినట్టివియుఁ ♦ గ్రమ్మఁగినట్టివి లేవ యయ్యెడఁ. ౧౧౦౩

మ॥ తనవారల్ తలలూడి కాళ్లు తెగి హ♦స్తంబుల్ సగంబై రణా
వనిఁ గూలం బెఱవారు డాఁగి పతి వో ♦ వం బంచబంగాళమై
మొనయఁ నిల్వమి లక్ష్మణుండు విజయా ♦ మోదంబుతోఁ బేర్చుటం
గని రక్షోధిపుఁ డట్లులం దసహనో ♦ గ్ర క్రోధముం జూపుచున్. ౧౧౦౪

మ॥ జవనాశ్వంబులఁ బూన్చినట్టి రథముఁ ♦ సంగ్రామ రంగంబునం
దవలీలం బఱపించి బిట్టలుక డా ♦ యంబోవ నిర్భీతి రా
ఘవు తమ్ముండును గాంచి యోరి జగదొం ♦ గా! యింక నేమార్పు నీ
కవునే? యంచు నిశాత బాణములచే ♦ నంగంబు నొప్పింపఁగఁ. ౧౧౦౫

ఉ॥ ఏసిన తూపులెల్ల శపి ♦ యించిన సంచునఁ దాఁక సోఁకు బా
ణానన మొక్కువెట్టి కొన ♦ లంటఁగ నీడ్చి శిలీముఖంబు లు
ద్యాసిత రీతిగాఁ బఱపి ♦ తచ్ఛరముల్ నడుమఁ హరింప ని
ట్లే సమరాన నిల్వమని ♦ యేపున లక్ష్మణుఁడేసెఁ దూపులఁ. ౧౧౦౬

తే॥ వర్ష ముంబోలెఁ బఱపిన♦బాణచయముఁ, దొలఁగఁజేసి సౌమిత్రిని♦తూణమందు
శరము లెత్తనీయక చేసి♦మెఱసె ధర్మ, మెల్లఁజదివియు మఱచు లం♦కేశ్వరుండు

—: హనుమ ద్రావణ ముష్టియుద్ధము :—

ఉ॥ అత్తతి సొమ్మదేటిన మ ♦ హాబల నందనుఁడడ్డువచ్చి దు
ర్మత్తుఁడ! నీచమాయలను ♦ మానుము పండువుగూర్తు నిష్ఠు నీ
కెత్తిన కాలదండమిది♦యేడ్తెఱ గల్గిన వాఁడవేని నీ
చిత్తము వేఱువంకలకుఁ ♦ జేర్పక చూడుము నన్ను రావణా! ౧౦౧౦

చ॥ గెలిచితి మూఁడులోకముల ♦ గెల్చితి దిక్కులనెల్ల ద్రవ్విడిన్
గలఁచితి వింద్రుకీర్తి కల ♦ కాలము చెల్లద యొక్కతీరుగా
నలఁచెదఁజూడు నేఁడిట వి ♦ నాశము తప్పదు నీకు నంచు న
గ్గలికముతోఁ ద్రివిక్రముని ♦ కైవడి లాయుచుఁ గేలు సాఁచుచున్.

శా॥ చాపాద్యాయుధవిద్యలెల్లను విశే ♦ షస్ఫూర్తి సాధించి తీ
వ్రోపారంగ భుజంబు లిన్ని యతిశా ♦ యిత్వంబునం బొంది దో
ర్వ్యాపారాంచిత సత్త్వముఁ గలిగి వి ♦ క్రాంతిఁ విజృంభించి న
న్నేఁప న్నిల్చితి నిల్వు మన్నిటిని మా ♦ యింతుఁ వెఱఁ ముష్టిచే

చ॥ పలుకులచే ఫలంబు గను ♦ పట్టదు దిగ్గజ శంభుశైలముల్
బలుఁడి నోర్చు ధీర! యొక ♦ పాటిది కింగిరి కోఁతి ముష్టికిఁ
న్నిలుతువె! నిల్చితేని విను ♦ నీ పిడిపోటున కిత్తు తొమ్మ్ము నీ
బలమున కోర్తుఁ గాని మఱి ♦ వాఁడిమి చూపఁ దలంప నీయెడఁ.

చ॥ అనవుడుఁ బంక్తికంఠుఁ డని ♦ లాత్మజు పల్కుల నన్నుతించి నీ
గొనములు మెచ్చుఁగూడుఁ బలు ♦ కుల్ మగపాడికిఁ దగ్గయట్టి వీ
యనువున నీవుగాక మఱి ♦ యన్యుఁడు నాయెదురఁ వచించునే?
ఘనమగు నీదు కీర్తికి జ ♦ గంబులె కొల్వఁగఁ గొల్తకోలతా! ౧౦౧౪

చ॥ అసదృశ వీరపుంగవుఁడ ♦ వాయుధ మొక్కటి లేక ద్వైత్యులఁ
వసమఱిఁ జంపినాఁడవు త ♦ పంబునఁ బొందిన చాపఖడ్గముల్
వెసలు భ్రమింపఁబట్టి వెను ♦ తేరున నెక్కిన నాదు సన్నిధిఁ
నుసలక పల్కి నిల్చిన ఘ ♦ నుల్ నినుపోలెడు వార లుందురే? ౧౦౧౫

చ॥ క్రతుభుజు లాదిగాఁగఁ ద్రిజ♦గంబులఁ దిక్కులు దక్క నెవ్వరుఁ
బ్రతుకఁగఁ గోరువారు బవ♦రంబున నన్నెదిరించి నిల్తురే?
కొతుకక నిల్చి వక్షమునఁ ♦ గుమ్మ్ము మటంచు వచించి తిట్లు ధీ
రత నివి పల్కఁగాఁ దగిన ♦ ప్రజ్ఞలుగావు మహాబలాత్మజా! ౧౦౧౬

తే॥ చేతు లిరువది కీర్తిగాంచినవి కలవు, శయము లొకరెండె నీకుఁ గేసరికుమార!
కఱుదులాడితి జయమింతకంటెఁ గలదె? తగిలి నీతోడఁ బోరుట తగవుకాదు.
తే॥ దిక్కులం గెలిచిన కీర్తి తెఱఁగుమాయ, నింతకంటె వేఱొండునాకిలను గలదె?
బాలు నక్షు నేలంబెట్టికాలరాచి, నట్టివైరి నామున్నిట్టులాడుచుండె?
ఉ॥ పగ్గెలు పల్కినాఁడ విటుపల్కుట సాజమె మాఱ్తెఁ గాలమున్
ప్రగ్గిన మాఱుపల్కినఁ బొసంగెడు లాభములేదు అట్టుచే
సిగ్గిలి నిన్నిదుర్వ నిరసించుచునుంటి జగంబు చూడఁగా
మొగ్గక వచ్చి నీదు పిడిపోటునఁ గ్రుమ్మును మొమ్ముచూపెదన్.
తే॥ అసురవిభుఁ డిట్టులాడ మేలనుచు హానుమ, లీలఁ దేరిపై కుఱికి నేత్రాల మిడుఁగు
లురల సరులతోఁ గవచంబునొడలు పొడిగఁ, బడఁగ వక్షమ్మునఁ బొడిచెనువజ్రముష్టి.
తే॥ కొండ లిసుకయై రాలిన కొమరుదాల్చె, పెనుఁగువలెనై మెదడునచ్చివెలికినుఱికెఁ
దలలు పదియును మెడలపైనిలువ లేక, వ్రాలె నసురుల జీవముల్వాలెఁదోడ.
ఉ॥ జాఱెను వీరచాపములుజాఱె గుణంబులు జాఱె ఖడ్గముల్
జాఱ్ర మనస్థిరత్వమును జాఱె జయాశయ ముత్సుకత్వముల్
జాఱె శరీర దార్ఢ్యమును జాఱెఁ దెగింపును జాఱెఁ దేజమున్
జాఱెఁ బరాక్రమంబు దనుజ ప్రభు మొమ్మున నిప్పు జాఱఁగన్.
తే॥ ముష్టిపోటుచే నురమున మున్ను వెఱిగి, నాటియుండిన దిజ్మద నాగదంత
ములును దశవదను యశంబువలెనె వాని, వీఁపునఁ దుస్సి పుటుకున వెలికిపచ్చె.
చ॥ చిరిఁగిన కంకటంబున ఖ చించిన రత్నచయంబు రిక్కల
ట్లురవడి దిక్కులం బఱచె నుల్లమునందలి ప్రాణవాయు సం
చరణము తగ్గ రావణుఁడు శైలము తల్లడమందు భంగి ని
బ్బర మొకయింత లేక గరు వంబు చెడం జలియించె మిక్కిలిన్. ౧౦-౭౪
చ॥ అమరులు సంతసిల్లి కడు హర్ష రవంబులు నేసి న్వర్ణ పు
ష్పములను చల్లి దీవనలు సల్పిరి రక్కసు లీర్ష్యనొంది రు
ల్లముల ముదాతిరేకమున లంగలు వేయుచుఁ గీశరాజ పం
క్తిముఖుని కీర్తి మాసెనని కేకలువైచెసుమై గగుర్పుతోన్. ౧౦-౭౫
తే॥ వహ్ని నైజగుణము ప్రాణవాయు గుణము, ననుభవించి యెఱింగిన ఘనులు, వేఱు
తనువునం జొచ్చి క్రమ్మఱఁ దమ తనువున, జేరుకరణి రావణుఁడు మూర్ఛిల్లి తెలిసె.
తే॥ తెలివినొంది యూరుపుపుచ్చితెరలి నోట, మాటరాక యుటమిచూచిసాటిలేని
మేటిమగని మారుతిఁగని మిడుకకింక, మద్బలంబును చవిచూడుమా కపీంద్ర!
చ॥ జగతిఁగలట్టి సర్వబలశక్తులు నీయెడఁగల్గు! నీవ పో
మగల మగండవౌదు హను మంత! కృతాంతుని చూచివచ్చితిన్

దుగినుఁడె వచ్చి నీవు భయ ♦ దుఃఖములొందెదవన్న సుంతయున్
బెగడని యేను నీవలన ♦ భీతి నెఱింగితి సంచలించితిన్. ౧౦౨౪

ఉ॥ నిక్కము నన్ను గెల్చిన సు ♦ నిశ్చల విక్రమ శాలివైతి; వే
ఱొక్కటియేల? నిల్వుము స ♦ ముత్కట మత్కర ముష్టి ఘాతముల్
దక్కక సైఁచి జీవములఁ ♦ దాల్చితివేనియు నింతదాఁక ని
న్నిక్కడితో సుతించిన స ♦ మస్తము నిశ్చయమంచు నమ్మెదన్. ౧౦౨౫

చ॥ అనుడు మరుత్సుతుండు బిడి ♦ యంబును పొందెద నీవు జీవివై
ననుగని మాటలాడు కత ♦ న్ జయమొందినవాఁడవే చుమీ
మొనసి మదీయ ముష్టి హతిఁ ♦ బొంది మరింపక నిల్చి నా బలం
బును వినుతించు దిట్టరిని ♦ మున్నొకసారియుఁ జూడ నెచ్చటన్. ౧౦౩౦

ఆ॥ అప్పుడీర్చికొనుమ♦యని యొమ్మ్మి చూప ద, శాననుండు పెదవు♦లంటఁ గొఱికి
నిడుదకేలు మిగులఁ♦బొడవుగాఁజాఁచి పా, వని యురమ్ముఁ బొడిచె♦బద్ధముష్టి.

ఆ॥ విలయమంచుఁ జెడని♦విజ్ఞానమతి జగ, త్ప్రాణసుతుఁడు పం క్తి♦వదనుబలము
మునుపుగన్న రజత♦భూధ్రంబుకైవడి, వాని పోటువలనఁ♦బల్లటిల్లె. ౧౦౩౩

ఉ॥ తూలఁగ వాయుసూతి దివి♦తూలెను ధర్మము తూలె సత్యముం
దూలెను సద్గుణావళియుఁ♦దూలెను కీర్తియుఁ దూలె వేదముల్
తూలెను నీతియున్ దయయుఁ♦దూలె దపంబును తూలె భూమియుం
దూలెను బంచభూతములు ♦ తూలెను తూలె సమస్త సత్కృతుల్.

క॥ అక్కడఁగల కపివరు లపు, డొక్కొక్క రొక్కొక్కక నగము♦నొగిఁదెచ్చి వడిన్
రక్కసులపైనిపై బయ, లెక్కడఁ గనరాక ముసరి♦యేసిరి కడిమిన్. ౧౦౩౮

క॥ బలసంపన్నులు ప్లవగులు, విలయాబ్దముభంగి నింగి♦పిక్కటిలఁగ న
ద్రుల వైవ వియచ్చరు లొ, త్తిలి చెచ్చెర నవ్వలికి నొ♦దింగిరి భీతిన్. ౧౦౩౯

తే॥మింటఁ జోటు లేకొండొండు♦గెంటికొనుచు,నవ్వలికిఁబోక నిలిచె నా♦యద్రిచయము
తరణి మఱుఁగయ్యె జగముల♦నిరులుమ్మిం గె, రక్కసులు తగ్గిరని సురల్ ♦క్రమ్మిరవల.

తే॥కొండ లొకటిపై నొక్కటి♦కూలి విఱుగ, మిడుఁగుఱులు లేవ మెఱుపులు♦మెఱయఁ
లట్లుదాఁకి శిలావృష్టి♦యట్లు రామ, భద్రు దివ్యాస్త్రవర్షంబు♦పగిదిఁ గురిసె. [బిడుగు

తే॥ కర్బురుల సేనుసైన్యంబు♦కలఁగి చెదరి, మలఁగె మింటిరిక్కలతో వి♦మానపంక్తి
రాలె మిడుఁగులచే నబ్ధి♦క్రాఁగి మ్రాలు, తేలి సోకుల కనుగ్రుడ్లు♦లీలనుండె.

ఉ॥ లోకము నేఁడె కూలెనని ♦ లొగ్గడిఁ గల్గిన రావ మెల్లెడం
బ్రాకఁగ రావణుండు విని ♦ పట్టని రోషభరంబునన్ సురా
స్తోక యశోవిభూతులను ♦ చూఱలు వెట్టిన దొడ్డవిల్లు బిం
బాకృతిదోఁపఁ దూపు లొల ♦ యం బఱపించి చెదర్చె నన్నిటిన్.

ఉ॥ అమ్మ్నలు విండ్లు తుండ్లుగ హ ♦ యమ్మ్నలు వ్రుందఁగ వారణమ్ము ల
ప్పమ్మ్నలుగాఁగ సింహ శర ♦ భమ్మ్నలు వ్యాఘ్రము లా రణస్థలిఁ
దమ్మ్నగఁజేసి కుప్పలుగఁ ♦ దార్కొను పర్వతముల్ కుజంబులుఁ
దుమ్మ్నయి గాలిలోఁగలియఁ ♦ దూఱె దశాస్యుని యంపవాసచే ౧౦౮౦

క॥ ఔరా! తీరగు శరసం, చారము! గిరి యొకటి లక్ష♦శకలము లయ్యెఁ
సారగు కర లాఘవ మ, య్యా! యని విద్రిచికొనిరి♦హస్తము లమరుల్

తే॥ పంక్తిముఖుచేవ పగ్గము♦పాడుచేయ, హారులు వైచిన గిరులఁ ద♦చ్ఛరము లడరి
వ్రుంచి యన్ని దెసల వార్ధి♦ముంచివైచె, నేల నెత్రు గప్పెను మేల♦ధూళిగప్పె.

క॥ వానరులతోడ నేఁడే, మానిసు లిర్వురను భూపు♦మాపెద ననుచుఁ
దానవవిభుఁ డుగ్రుండై, పూనెం బది యెడమ కేలఁ♦బొరిఁ బదివిండ్లఁ ౧౦౮౩

క॥ పది దీర్ఘ బాహువులతో, బది ధనువులవంచి పదులు♦పదులుగ నమ్మ్నల్
వదలి దశదిశలు కడలియుఁ, గదిరి శరమయముగఁ బంక్తి♦కంఠుఁ డొనర్చెఁ

క॥ పొలిసెను కపిసైన్యము కు, ప్పలుగా నాకుప్పలపయి♦వ్రాలె వనదముల్
పొలికలను రక్తమయమై, వెలసెను సాయంతనంపు♦విన్ను విధమునఁ ౧౦౮౫

సీ॥ నిలువంగలేఁడయ్యె♦నీలుండు నడవలేఁ, డయ్యె నలుఁడు లేవఁ♦డయ్యె గజుఁడు
కాలుఁ గానఁగలేదు♦గవయుఁ డంగదుఁడును, జీవించునా యను♦స్థితి భజించె
చలియింపలేఁడయ్యె♦జాంబవంతుఁడు కొఱి, మాలి పడియె గంధ♦మూదనుండు
గువ్వరీతి ముడింగి♦కుడికిలె శతబలి, పనసుని మెడ తూలి♦పడుచునుండె

తే॥ మఱియుఁగల గొప్పవీరులు♦నెఱఁకులంటఁ, దేజు మాసిరి కూలిరి♦తికమకపడి
పాఱి రదిగని సౌమిత్రి♦భయదరోష, భీషణాకృతితో విజృం♦భించి నడచి

తే॥ రావణుఁడు వైచినట్టి శ♦రప్రకర్ష, మడఁచి వాని యహంకార♦మడఁగఁ బది శ
రాసనమ్ములఁ బదితూపు♦లేసిత్రుంచి, దనుజు లదరంగ సింహ నా♦దమ్ముచేసె.

తే॥ వేఱుపులు చాల మోదించి♦కేలుతట్టి, విరులు చల్లిరి మునులు దీ♦వించినారు
ధర్మదేవత యుత్సుక♦త్వమున నాడె, మెచ్చె లంకేశ్వరుండు సౌ♦మిత్రి నేర్పు.

తే॥ మేలు సంగరోత్సాహంబు! మేలువిద్య!, మేలు రణకార్య పద్ధతి! మేలు తెంపు!
మేలు కర లాఘవంబును! మేలు నేర్పు! మేలనుచు మెచ్చె నుక్కువై♦వ్రేలుచేర్చి.

ఉ॥ దండకలో ఖరాదుల మ♦దంబు నడంచిన రాఘవుండు నా
ఖండలు వ్రేల్మిడిఁ రణ ము ♦ ఖంబున గెల్చిన నాసుతుండు ను
ద్దండ శరాసనంబు బెడి ♦ దంబుగఁ దాల్చిన యేను దక్క బ్ర
హ్మాండమునందు లేరు సమ ♦ రావని నీ సరివచ్చు దిట్టరుల్

—: రావణశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట :—

తే॥ అనుచు వింటిచే గెలువంగ♦ననుఖుగాద, టంచు వీనిని విడువరా♦దంచు నసుర
ధాత యొసఁగిన శక్తి హ♦స్తమునఁ గొనుచు, వై చె లక్ష్మణుపై నెల్ల♦వారు బెగడ.

ఉ॥ వైచిన శక్తి లక్ష్మణుని ♦ బాణ నికాయములెల్ల లీలగాఁ
బూచిక లట్లు త్రుంచుచును ♦ పోయి యురమ్మున నాఁకె దాని పై
శాచిక శక్తిఁగన్న గుణ ♦ శాలి దురమ్మున వ్రాలి మూర్ఛిలెఁ
మోచిన చింతతోఁ గపులు♦ముచ్చిరి రార్చిరి సోక్చు లుబ్బుమై ౧౦౫

తే॥ ఎల్లసురలును దమసొమ్ము♦కొల్లవోయి, నట్లు వెలవెలపోయి ర♦త్యాహితమున
మునులు విసిగిరి ధర్మ చిం♦తనమునందు, ధరణి దిరిగెను మూర్ఛడెఁ♦దరణికాంతి.

తే॥ దీని కితఁడు జంకఁగ లేదు♦ప్రెల్ల లేదు, మూర్ఛవోయినాఁడని దశ♦ముఖుఁ డెఱింగి
యితని మేను గైకొని లంక♦కేగెదనని, క్రూరచిత్తుఁడై దిగివచ్చెఁ♦దేరినుండి.

తే॥ బావ లిర్వదింటను కవ్వి♦పట్టి మున్ను, తారగిరి నెత్తుటకు సిగ్గు♦మీఱి నిప్పుడు
మేరుగిరి నెత్తఁబూనిన♦తీరుదోఁప, నెత్తె బలమెల్లఁ జూపి పం♦డ్రీలకఱచి. ౧౦౫౫

తే॥ తాను పీతాంబరుండను♦జ్ఞానగరిమ, మానకున్న హేతువున రా♦మానుజుండు
శివ నగంబును చలియింపఁ♦జేసినట్టి, హస్తముల కెత్తరాని వాఁ♦డయ్యె నప్పుడు.

క॥ దశముఖుఁడు కడలిఁ బోలెను, దశముఖ హస్తంబు లబ్ధి♦తరఁగలఁ బోలెన్
దశరథ సూనుఁడు సాగర, శిశు వనఁదగు శశిని పోలి♦చెలఁగెం జూడన్, ౧౦౫౨

తే॥ఎత్త యత్నించి కదలింప♦నిమ్మువడక,యూర్పువిడువ వేఱొక్క-చో♦నున్న హనుమ
కని తటాలున వచ్చి రా♦వణుని గెంటి, యవ్వలికిఁ గొనిపోయె రా♦మానుజన్మ.

ఉ॥ పావని జ్ఞానులం దధిక ♦ పావనుఁ డౌటను లక్ష్మణాఖ్యుఁ డా
శ్రీవరుఁడౌటచే మఱియుఁ ♦ బ్రేమబలంబును దొడ్డదాట సం
భావిత భక్తిచేతఁ బసి ♦ పాపను తల్లి వహించు కైవడిం
గైవడిఁ గొంచుఁ బోయె♦రఘు కాంతుని సన్నిధికిన్ రయంబునన్. ౧౦౫౯

—: రామ రావణ ప్రథమ యుద్ధము :—

తే॥ జానకీవిభు డాసి ల♦క్ష్మణుని దించు, నంత నతఁడును తెలివంది♦యులరి లేచె
రాముఁ డప్పుడు లయకాల♦భీము భంగి, నడరి రావణుతోఁ బోరు♦నడప నడచె.

తే॥ దంతిమీఁదికి లంఘింపఁ♦దలఁచు సింగ, మట్లు రాముఁడు వచ్చుట♦యసురవిభుఁడు
గాంచి రాఘవు నెదుటికిఁ♦గనక రథము, పోవనిచ్చె నుత్సాహంబు♦పొదలుచుండ.

క॥ రణకోవిదుఁడగు దానవ, గణనాథుఁడు తేరిమీఁదఁ ప్రాలఁగ సమరాం
గణమున రాముఁడు నేలం, గణఁక నిలుచు టనువె? యనుచుఁ గదలె హనుమఁడుఁ.

తే॥ తనకు మునొన్నసంగిన గంగఁదలను దాల్చి, పావనుండైన శంభుండు పావితతి
మలయుచోఁ బదచారియౌమామఁ గాంచి, యూరకుండుట తఁపంగమేరయౌనె?

తే॥ అసమరీతి రణముసేయనసుర తేరి, పై వెలయ నేల నీవుంటపాడిగాదు
సేవకుఁడనగు నాభుజశిఖరియందు, కూరుచుండుమ యని వేఁడుకొనియె హానుమ.

తే॥ మంచిదనిరామవిభుఁ డెక్కెనంచితముగఁ,గొండపై నెక్కుసింగంబుకొమరుదోఁప
గనిన బిడ్డను మోచినజనని పగిది, హానుమ యలరె సురాలి దీవనలు చేసె.

తే॥ అలత్రివిక్రమ రూపంబునరసియున్న, హానుమఁ డతిశయానందంబునందఁగాంచి
శ్రీహరికి వాహన శయనశ్రీలఁ దాల్చు, గరుడి లజ్జించె శేషుండుశిరము వంచె.

ఉ॥ మారుతి క్షీరవారిధి క్ర మంబున నొప్పెరఘూద్వహుండు నా
క్షీరపయోధిశాయి యనఁ జెన్నగు నన్నను యోగనిద్రకుం
దారఁడు; వాయుసూతి శ్రుతితండము వేదశిరోర్థ మా ధరా
జారమణుండనంగఁ దగు సామ్యము చొప్పడు నిశ్చయంబుగన్.

తే॥ మఱియుఁ జూడంగ నాహానుమంతుఁ డొప్పె, నకలలోకమూలంబగుప్రకృతినాఁగ
రామభూపాలుఁడొప్పెఁదత్ప్రకృతి శక్తి, కరయ మూలకారణ విరాట్పురుషుఁడనఁగ

తే॥ వనజజాండంబు లెల్ల గర్భమునఁ గొన్న, దాశరథికిఁ గావలయు పద్ధతులఁ దిరుగు
మారుతి భుజాగ్రదేశంబుమేరుశిఖరి, నెనసె నన్న న్యూనోపమమే ఘటించు.

తే॥ ధర్మ దేవత మోద నర్తనముచేసె, ఋషులు కేలెత్తి దీవనలిచ్చినారు
బ్రహ్మరుద్రాది దేవతల్రణము చూడ,వచ్చి మింట మూఁగిరి రఘువరుఁడు కదియ.

తే॥ సంగరోన్ముఖుఁడగు రామచంద్రుఁడపుడు, కేలఁగోదండగుణము లాగిన రవంబు
దివియు భువియు సమస్తంబుతివిరి మింగు, రుద్రమూర్తి సేయు మృగేంద్ర
రుతముఁ బోలె.

తే॥ యక్షులును రాక్షసులును పాణాసిలములు, వీడకున్నను నిలుకడయూడి నాల్క
లెండఁ గలఁగిరి మలఁగిరియండచయము, నెలవు దప్పి బ్రహ్మాదుల తలలు నాడె.

సీ॥ విద్రుమ వర్ణముల్విలయాగ్ని నిభములు, జలధి నీటిని ద్రావఁజాలినవియు
దిక్కులఁ గొలువంగఁదివురునవియు మింటి, మంటిని తొలువ సమర్థములయి
యడరు నేడమ్ములనసురవిభుండేసె, వాని నేడమ్ములవనజ నయనుఁ
డేడేసి తుండ్లుగానెడలించి యొక్కసా, రిగ నైదు తూపుల మొగిఁ దొడింగి

తే॥ పరప దశకంధరుఁడు నైదుశరములేసి, నడుమనే త్రుంచి మఱిపది తొడుఁగులంట
నీడ్చి విడువంగ నూర్యకులేశ్వరుండు, విశిఖ దశకమ్ములచే వానివిఱిచివైచె.

తే॥ దగ్గఱగనున్న రావణుదండువైచు, నాయుధమ్ములన్నిటిని పెక్కమ్ములేసి
వెండివైచినఁ బొడిచేసివీరమస్త్ర, కావళుల నొక తిట్టగాఁబ్రోవుచేసె. ౧౦౭౪

తే॥ సైన్యనాథులేసిన యస్త్ర♦జాలములను, రావణాశుగమ్ముల వాన♦రావళిపయిఁ
జెదరనీయక తొలగించి♦శిత శరముల, నంగపతుల మస్తములు దు♦ల్లంగనేసె.

చ॥ ఘనతర రామబాణముల ♦ కంచెను డెందముకంచెఁ దొందరన్
జను హనుమానుఁ డీధర నె ♦ సంగెడివాఁ డనునంతలో నభం
బునఁ గనుపట్టు రావణుని ♦ ముందరఁ దోఁచు నెడంద లుడ్కఁ న
ద్దనుజుల కన్నులందు బెడి ♦ దంబుగ వెక్కసమై కనంబడున్. ౧౦౨౬

ఉ॥ ఆడఁదొడంగె నట్ట లను ♦ వందఁగ వేడుకతోఁ బిశాచముల్
పాడఁదొడంగెఁ గంకములు ♦ ప్రబ్బి వియత్తలమెల్లఁ జుట్టి త్రో
పాడఁదొడంగెఁ బీనుఁగుల ♦ యంగములం గొని నెత్తు తోయధిం
గూడఁదొడంగె రామ శిత♦ఘోర శిలీముఖ రాజి పర్వఁగన్. ౧౦౨౭

తే॥ చక్రములు ఖండములయియ♦క్షములువిఱిగి, ఖరువు లురలి ధ్వజంబులు♦కెరలి తేరు
బారు లెడసి తార్మాఱుగఁ♦బడియెఁ గరులు, తుండములు తెగిపడెఁ గొండ♦పిండులట్లు

తే॥ బండ్లువోవ విండ్లును పోవఁ♦బండ్లు వోవఁ, గరులువోవ హరులువోవఁ♦గంకటములు
పోవ శౌర్యంబుపోవ గ♦ర్భరులు తుదకుఁ, దలలువోవఁ గూలిరి రణ♦స్థలమునందు.

తే॥ సుతనుమధ్యలు రణభూమిఁ♦బతుల శిలలు, కరుల హరుల తలలు నొక♦కరణినుండఁ
దెలియనేరక తచ్ఛిరం♦బులను చేర్చి, కొనుచు నేడ్చి యేడ్చి యచటఁ♦గూలినారు.

చ॥ అడఁగెను సింహనాదము ల♦హంకృతు లాఁగెఁ జిరాకు చూఁపులున్
ముడఁగెను ధూళియున్ డిగియె♦మందటిలెక్ బహుళాయుధా రవం
బుడిగెను టంకృతుల్ కడచె♦నుత్కట ఘీంకృతులీఁగె హేషలున్
ముడిఁగెను సైన్యముల్ దనుజ♦ముఖ్యుఁ డొకండయి నిల్చె నాజిలో. ౧౦౨౯

తే॥ నాల్గు విధముల సేనలు♦నలఁగి తునిఁగి, యొడుదుడుకుగాఁగఁ గొండల♦వడువుదోఁప
నున్న శవరాసులను కాంచి♦యుడికి యసుర, వరుఁడు బుసకొట్టసాగె స♦ర్పంబుపగిది.

తే॥ నారి నాకర్ణముగ లాగి♦ఘోర శరము, లేసి రాముని భుజముల♦గాసిపఱుప
నతఁడు చిఱునవ్వుతోడ సు♦రాంతకు ధను, వైచు తుండ్లుగ విఱిచె నై♦దంబకముల.

తే॥ వేఱువిల్లందుకొని యెక్కు♦పెట్టునంత, రామవిభుఁ డదియును త్రుంచి♦రాక్షసేంద్రు
పవన జవన తురంగమ♦పంక్తిఁ గూల్చి, సారథిని చంపివైచె ని♦ర్జరులు పొగడ.

తే॥ అసురమతియు వేఱొకకై దు♦వందికొనెడు, నంతలోనడుమనత్రుంచి♦స్యందనమును
గొడుగుతోడధ్వజముతోడఁ♦గూల్చివాని, దృఢతనుత్రాణమునుగూడఁ♦ద్రెంచివైచె.

తే॥ వేఱువేఱు తేరులు వచ్చి♦చేరుచుండ, నొక్కనీయక నడుమ మా♦యించుచుండె
రాఘవుఁడు; రావణుండును♦రౌద్రమూర్తి, యయ్యెమృత్యువునటియించు♦నాజియందు.

తే॥ రత్న ఖచితమ్ములైన శీ♦ర్షకములపయిఁ, బది లక్షోరిలఁ బఱుప భా♦స్వరునివీఁది
కెగయు హనుమనికై వడి♦నేగి విశిఖ, దశక మవ్వాని దోర్చె సం♦ద్రమునఁ బడఁగ.

తే॥ మణులకాంతులు దిక్కులమలయు చుండ, జడధిఁబడినవై త్యేంద్రు శీర్షకములపుడు
నిగుడు చండ ప్రభంజననిహతిచేతఁ, గూలు మేరువు శిఖరాలలీలఁ దోఁచె.

క॥ రాముని నిశాత బాణము, లా ముకుటములఁ గొనిపోయియబ్ధిని విముటల్
ధామనిధిఁ గొంచు రావుపు, దీమసమున జలధిఁ ద్రోచుతెఱఁగున నొప్పెఁ.

క॥ అపజయ మెన్నఁడు నెఱుఁగని, కృపణుఁడు మకటముల నీఁగికీర్తియుఁ జెడఁగాఁ
దపన నిశాకరు లలరని, యపకృష్టాహార్నిశముల యనువున నొప్పెఁ. ౧౦౯౦

తే॥ మకుటములఁ గోలుపడు దశమస్తకుండు, ప్రతిభటాభీల గురుత నున్నతుఁడైనఁ
బ్రబలమలాత్మకుఁడైన నుకవి శపింపఁ, బ్రథితకీర్తిని కోల్పోవు ప్రభువుఁబోలె.

ఉ॥ క్రిందికిఁ జూచు కన్నులును కీడ్పడు మోమును రిత్తకేలు వే
లం దిగి యూడమట్టి యన లంబు శరీరముతోడ నున్న వై
త్యేందు డధర్మచారులకు నిట్టిదె పాటని లోకులెల్లఁ బ
ల్కం దలవంచి నేలపయిఁగాలను రాచుచు నిల్చె నచ్చటన్. ౧౦౯౭

తే॥ అట్లు నిలిచిన రావణునరసి ధీర, వరుఁడు సుగుణుండు రాముండు వట్టికేల
నున్న వాఁడని చంపంగనుల్లమందు, తలఁప కిట్లని పల్కె నౌదార్యఘణితి ౧౦౯౩

ఉ॥ ధర్మపథంబు ప్రొక్కక య ధర్మవిధంబున సంచరించు చు
ష్కర్మలు వేల్పులైనను య శంబు జయంబును గాంచ శక్యమే?
దోర్మద ముజ్జగిల్లెనె? వి ధూత బలుండవు నిన్ను చంప నీ
యర్మిలివారిఁ గూడుకొని యందుము సౌఖ్యము లెల్ల నేటికిన్. ౧౦౯౮

శా॥ సీవంశస్థులతోఁ గుమారకులతో స్నిగ్ధాళితో వెండియుం
జేవంగల్గిన సేనతోఁ దొడరి యు త్సేకంబుతో నెల్లి ర
మ్మా వేళం బెనుపోరునం దలసి నీయేపుం ప్రపూర్ణంబుగా
నావంకం గనిపింపవైతి వది గా నంగోరియే వీడితిన్. ౧౦౯౯

మ॥ సమరోత్సాహము గల్గునేని కడఁకన్ సైన్యంబుతో రమ్ము ప్రా
ణములం దాఁపఁ దలంతువే జనక క న్యం దెచ్చి యొప్పించి రా
జ్యము సీతమ్మునకిచ్చి కొల్వు మతనిన్ జొక్కంటకున్ వేఱు మా
ర్గము లే దెన్ని విధాలఁ జూచినను ని క్కంబిద్ది లంకేశ్వరా? ౧౦౯౬

మ॥ దురమే సేయఁదలంతువేని బలసం దోహంబు చేకూర్చుకొం
చిరవారక శ్రమదీర్చికొంచు వడి నా యిత్తంబుగా రేపె నీ
శిరముల్ నాశరపాళి కాహుతిగ న ర్పింపంగ రమ్మింక ని
ల్వరముక్ లేదు నిజంబు మాయలును చె ల్లంబోవు రక్షోధిపా!. ౧౦౯౭

తే॥ నేఁడుకాంచితే గాలికినెగయు దూది, పింజలట్టులు నీసేనవిఱిగి కలఁగి
కూలుటలు నేటికేగి రే పాలమునకు, రమ్మనుచుఁ గరుణాళుఁడై రాముఁడనఁగ.

౧౪ కుంభకర్ణవధ పటలము. (౨౬-౩)

సీ॥ దిగ్గజంబుల పోటు♦తిపిరి యోర్చిన యొమ్మ్ము, కైలాసమెత్తిన♦ఘన భుజములు
జగడాల తపసి మె♦చ్చఁగఁ బాడు నాలుక-యు, శివుఁడిచ్చు కత్తియు♦శీర్షకములు
శౌర్య సంపదయును♦సంగరస్థలి వీడి, త్రిజగంబు లేలిన♦దితిజ విభుఁడు
తలయెత్తనీని యు♦త్తలపాటుతో భంగ, పాటుతో బిడియంచ్చ♦బరువుతోడ

తే॥ భటులఁ గన్నెత్తి చూడక♦పజ్జఁ జేరు, సుతులఁ బేమను కాంచక♦సతులఁ గనక
పరవి యున్న సేననుగూడఁ♦బాటిగొనక, వెంటవచ్చు వారలను భా♦వింప కేగె.

తే॥కమలవదనలకనులు ఖ♦డ్గములపోల్కఁ,గట్టములె కూర్చినతులవా♦క్యములురామ
బాణములవలె నొంచెఁ జె♦ల్వల పయోధ, రములుతన భుజములవలెఁ♦బ్రమదమిడవు

తే॥ మంత్రములు తెల్పునృద్ధులు♦మందయాన, లైన భార్యలు సైన్యనా♦యకులు బంధు
హితులు ప్రతిమలవలె నిల్వ♦దితిజవిభుఁడు, దంతివలె నేగి చేరె నం♦తఃపురంబు

తే॥ అచట నొక పైఁడిపీఁటపై♦నమరి చింత, యించుకంత కుదించి యో♦చించి పిదప
గంచుకిని పిల్చి వేగ వే♦గరులఁ దోడి, తెమ్మనుచు నాజ్ఞయిడ వాఁడు♦తీవ్రగతిని.

తే॥ వెడలి వాయువేగుఁడుమరు♦త్తుఁడుమనోగ, తియుమహామేఘుఁడాదిగాఁ ♦ దెలివి
దూతలనసంఖ్యజనములఁ♦దోడితేర, వారలకు రావణుం డాజ్ఞ♦వఱలఁ జేసి. [గలుగు

తే॥ వీడుదీవులయందు మ♦హీధరములఁ, జక్రవాళంబుమీఁదను♦సర్పభువన
మందుగల రాక్షసుల వడి♦నరుగుదేర, నాజ్ఞ దెలిపి తో తెండని♦యనిపి వారి.

చ॥ క్రమముగ నాజ్ఞమోచి యుడి ♦ గంబులు నేయు త్రిలోకవాసుల్ఁ
దమవిభు భావమిద్ధియని ♦ తత్పరతఁ గమనింపలేక డెం
దములఁ దపింప రామ శర ♦ దారుణ వేదన నోర్వలేక నా
గము తనసెజ్జఁ జేరుక్రియఁ ♦ గర్బురనాథుఁడు చేరె శయ్యకున్. ౧౧౦౫

ఉ॥ సుందరియైన జానకి వ ♦ సుంధరపుత్రిక నిండియున్న యా
డెందమునందు నిండుగ వి♦డెంబు గడల్కొనఁ దోడఁ జింతయున్
గ్రందుగఁ జేర నించుకయుఁ ♦ గట్టిడి కూరుకురాక లోపలఁ
గుందుచు భంగపాటు వెలి♦గొల్పఁగ గొప్పగ నిశ్వసించుచున్. ౧౧౦౬

ఉ॥ పాతిన వేలుపుల్ నరులు ♦ పల్చన నవ్వుమురంచు శాత్రవుల్
మీఱఁగ నవ్వు వారనుచు ♦ మెట్టుకు సిగ్గు వహింపఁబోఁడు లం
కారమణుండు సీత నగుఁగా ♦ యని మిక్కిలిగాఁ దపించె నా
నారులు నవ్వ సైఁపనగు ♦ నా మగవారికి నిల్వరంబునఁ? ౧౧౦౭

ఆ॥ అంత నసుర తాత♦యగు మాల్యవంతుండు, వృద్ధు మేను విల్లు♦విధము వంగ
రావణునకు నగు ప♦రాభవంబును విని, వచ్చి కూరుచుండీ♦వానిపజ్జ ౧౧౦౮

ఉ॥ వాని పరిస్థితిన్ దిగులు ♦ వాఁ డెగాదిగఁ జూచి చూచి యు
క్షీణ తపోనిధీ! కడిమి ♦ చేఁప్పడ ముమ్మరమైన పోరునం
దూనితి నోటునంచు దిగు ♦ లొందిన కృశించెదే? యేమియయ్యె? నా
మానవు లెట్టిరో? తెలుపు ♦ మా విన నామది తత్తఱించెడిన్. ౧౧౧౯

ఉ॥ మనసును మేను కన్నులును ♦ మండఁగ శర్కరయైన ద్రాక్షయై
నను రుచి గానలేని పహి ♦ నాలుక యొండఁగ దైత్యనాథుఁ డి
ట్లనియెను తాపసాకృతుల ♦ నందిన మర్త్యులతో రణంబు కూ
రెను మన వంశగౌరవము ♦ వీలెను నాస్థితి గోడిగంబుగాన్. ౧౧౨౦

—: రావణుఁడు మాల్యవంతునకు రాముని పరాక్రమాదులు తెలుపుట :—

క॥ తాతా! రుద్రుఁడు మొదలుగ, నాతత లోకముల వార ♦ లందఱు పెలుచన్
నాతోడైన సుమిత్రా, జాతుని బాణముల కాగఁ♦జాలరు వింటే. ౧౧౨౧

చ॥ సమరమునం దగణ్యమగు ♦ సైన్య కదంబము రూపుమాపుచో
దమథముమాన్చి యోటమిని ♦ దార్చెడుచో నిలి మట్టి యుండలన్
దమకముతోడ మంథరకుఁ ♦ డాలఁగ నేసిన నాఁటి లీల చం
దమునన యుండెఁ గాని భయ ♦ దస్థితిఁ దాల్పఁడు రాముఁ డయ్యెడన్.

ఉ॥ రాక్షససేన దట్టమయి ♦ క్రాలిన లక్ష్యము దప్పకుండు రా
మాక్షయ బాణసంఘము శ ♦ తాంగ తురంగ మతంగజాదులన్
బక్ష శిరోధి మధ్య కర ♦ పాదములన్ వడిఁ గ్రుంచుఁగాక యే
కక్షణమైన నేయెడను ♦ గాఁడుచు డుయ్యక యందు నిల్చునే?. ౧౧౨౩

ఉ॥ రాముని చేతినుండి ప్రప ♦ రంబులు వెల్వడు పిమ్మటన్ జగ
త్తోమముఁ జొచ్చుఁగాని వెను ♦ ద్రొక్కువు కల్పము దాఁటవచ్చుఁ ద
ద్భీమ శరప్రభూతములు ♦ వీడవు దిక్కులఁ గాల్చు మాఱు ప
ల్కేమనఁ గాల్చు వైర మెద ♦ నెంచినఁ గాల్చు లయాగ్నిఁ గాలుచున్.

ఉ॥ మేరువుఁ జీల్చుమన్న వడి ♦ మింటిని రంధ్రము సేయుమన్న నీ
ధారణి ప్రచ్చుమన్న జల ♦ దంబుఁ జెదర్పుమయన్న వారిధిన్
నీరముఁ ప్రాపుమన్నఁ దన ♦ నిస్తుల సాయకపాళి శక్తికిన్
నేరుపుగాఁగఁ దోఁప వవి ♦ నిల్చునో నిల్వవో వాని ధాటికిన్?. ౧౧౨౫

ఉ॥ అమ్మల నెత్తికొంట గొన ♦ యమ్మునఁ గూర్చుట యేయుటల్ విలా
సమ్మగఁ దోఁచెఁ గాని కెల ♦ సంబుగఁ గాంచెడు వేల్పులేని స్వ
ల్పమ్మును గానరైరి కర ♦ లాఘవమున్ శర లాఘవంబుఁ ప్రౌ
ఢమ్మునఁ గ్రోలుఁడీ చనుఁడ ♦ నం దన సైన్యము వోలె వెల్వడున్.

క॥ ధరణిజ నాథుని శర సం, చరణమ్ములు సుకవి వాక్య♦చరణ గుణాలం
కరణ ధ్వనులం గలిగియు, విరమణములు లేక విబుధ♦వినుతికి నెక్కెఁ. ౧౧౧౭

చ॥ భవుని త్రిశూలముఁ మఘవు ♦ వజ్రము వెన్నుని చక్ర మాజిలోఁ
జవి గనినాఁడ భేదము ని ♦ జంబుగ నెక్కువ యున్నదయ్య! రా
ఘవ శరవేగముఁ సయింపఁ♦గాక యె క్రుంగితి నేనుగాక వే
ఱెవ రిఁకఁ దచ్ఛరాలిఁ గను ♦ లె త్తికనం గల వార లీధరఁ? ౧౧౧౮

తే॥ రుద్రు బాహాష్టకంబు నిం♦ద్రుని భుజద్వ, యంబు విష్ణుని బావు స♦హస్రకంబు
నితని యొక వేలి బలిమికి♦నీఁడురావు, తాళఁజాలవు తాఁకి య♦థార్థ మిద్ది.

తే॥ వీరు లెంద తేనియు నుగ్ర♦విష్ణులైనఁ, గా ర్తవీర్యుఁ బోలిన వారు♦కారు నిజము
అట్టి యర్జునుఁడును రాము♦ననుజు పాద, ధూళికిని పోల్ప సాటి కాఁ♦జాలఁడయ్య!

చ॥ త్రిపురములఁ దహించుతఱి ♦ శ్రీగలుఁ డూనిన విల్లు దాని ముం
దెపుడును వేడ్కఁ కేని ధరి♦యింపఁగ నొప్పదు దానికొక్క వే
ఱుపమితి పల్కఁ లేదు శ్రుతు ♦ లొక్కెఁడఁ దప్పినఁ దప్పుఁగాక యా
తపన కులేంద్రు చాపము వ ♦ దల్చు శరంబులు తప్ప నేర్చునే? ౧౧౨౧

సీ॥ వెలలుచో నాల్గుమో♦ములవేల్పుఁ బోలును, చెదరుచోట సహస్ర♦శీర్షుఁబోలుఁ
బగఱఁజేర యుగాంత♦భైరవుఁబోలు నా, చిలుకుల పనులు వ♦చింప నరిది!
నా బలగర్వముల్ ♦నశియింపఁ జేసిన, నన్న వేఱొక సాక్ష్య♦మెన్న నేల?
వాఁడు పట్టినవిల్లు ♦ పడమటిదో? తూర్పు, దో? దక్షిణంపుదో? యుత్తరపుదో?

తే॥ మూలలందలిదో? విశాల♦భూమిఁ గలదో?, మింటిదో సమ స్తంబును♦ మేవినదియొ?
యెఱుఁగఁజాలకుంటిని కుడి♦యెడమలందు, నిక్క మేవంకనుండెనో ♦ నేర నిఁకను.

మ॥ వసుధాధీశుని వాహనం బనిలుఁడో♦వై శ్వానరుండో విభా
వసుఁడో కాలుఁడో కావలెం దెలియఁగా ♦ వచ్చుం బ్లవంగంబుగా
వెన నకోఁతి యొనర్చు చేత లురగ♦ద్వేష్యుండుఁ గావించునే?
యసమానోన్నతి నొంద దద్దియన నా ♦ యజ్ఞత్వముం దెల్పదే?

చ॥ కదనతలంబుఁ జేరి యెఱుఁ ♦ గందగు నక్క అలేదు గౌరవా
స్పదయగు ధాత్రి కీడయిన ♦ జానకి రాముని మేనుగాంచి భీ
తిదమగు వాని వీర విహ్వా ♦ తింగని యుండుట మన్మథుండు నే
మొదలుగ నెల్లవా రతివ ♦ ముందఱిఁ గుక్కలు గాక యన్యులే?

క॥ నాశము గలిగెడి వేళను, శ్రీశ విరించన మహేశ్వ ♦ రేంద్రాదులచే
నాశిల్లక యుత్తమ వసు, ధేశు నొకని వైరిగాఁగ♦నెనసితిఁ దాతా! ౧౧౨౫

చ॥ అనవిని మాల్యవంతుఁ డను ♦ నన్న! వచించితి మున్ను నీకు నేఁ
జనవున వానిఁగైకొనవు ♦ చాలఁ జిరాకును గొంటి వా యకో

పనుఁడు విభీషణుండు తెలు ♦ పఁ వినికుంటివి కారణంబు లు
న్నను పరికింప కుంటి వీఁక ♦ నాతరమా వివరింప శ్రేయముల్ ?
చ॥ కటువులుగాఁగ నున్నను సు♦ఖంబులఁ గూర్చెడు పద్ధతుల్ విశం
కటగతిఁ జర్చచేసి యొడి ♦ కంబుగ నిక్కపు బంధులాడ నో
క్కటియుఁ జెవిం గదింపక ము ♦ ఖస్తుతి చేసెడు మూర్ఖ వాక్కులం
బటిమగ విన్చు నీ గతిని ♦ పాడొనరించుచు నుంటి సర్వముల్. ౧౧౨౭

తే॥ అనుడునవ్వలనున్న మా♦యావిమిన్న, యగుమహోదరుఁడెడసొచ్చి♦యతనినుతివి
చూచినొచ్చిన ప్రభు నిట్టు♦లేఁచఁదగునె?, యనుచునుత్సాహకరముగా♦నాడఁదొడఁగె

ఉ॥ మేలు దలంచి మంచిదని ♦ మేవడిగొన్న యనంతరంబు గె
ల్పే లభియింపనిమ్ము మఱి ♦ యెడ్డనిచే ననువుల్ త్యజింప నో
చే లభియింపనిమ్ము తమ ♦ యెన్నిన పట్టున నిల్చుటే మహా
శీలుల లక్షణంబు వెను ♦ చెంగిన నిందయు కౌరవంబగున్. ౧౧౨౮

తే॥ అల త్రివిక్రముఁడును త్రిపు♦రాంతకుండు, పోరి యోడిరి వైభవ♦స్ఫూర్తి చెడఁగఁ
జంచలీకృత కైలాస♦శైల? నరుల, తోడి పోరున కీవు వె♦న్నాడు దేమి? ౧౧౨౯

చ॥ గెలిచిన వార లోడెదరు ♦ గెల్చెద రోడినవార లొక్కచో
గలిమిగలారు క్రుంగెదరు ♦ కల్మి వహింతురు లేనివారలున్
బలమున కొక్కయెల్ల కను ♦ పట్టునె? యల్ప తపః ఫలంబుచేఁ
దొలఁకెడు రామలక్ష్మణుల ♦ దొడ్డగఁ బల్కెదు బట్టు పోలికన్. ౧౧౩౦

ఉ॥ సీతను వీడితేని యొక ♦ చెట్టయు రా దటు వీడకున్న చో
నీతముగాఁగ జీవముల ♦ నీఁగిన నీఁగఁగవచ్చు వేఱు సం
పాతము గల్గునేమి? స్థిర ♦ బంధుర గౌరవ మింకిపోవఁ జిం
తా తలిమంబుపైఁ బొరలి ♦ తాపము నొందినఁ దప్పిపోవునే?. ౧౧౩౧

ఉ॥ ఊరక యిట్లు మున్వోనుక ♦ లుయ్యల లూఁగుచునుండ లంకలోఁ
బౌరులతోడ మమ్ము ఫల ♦ పాదపబృందము వోలె రాము దం
డారడ మెప్ప నార్పదె? జ ♦ లార్ణవమందొక కొంత నీరముల్
సూరుఁడు త్రావ నంతయును ♦ శోషిలె నంచడలంగఁజెల్లునే?. ౧౧౩౩

మ॥ మును ముమ్మార్తులు వేల్పులోడి పఱివర్ ♦ ముల్లోకముల్ నీమహా
జ్ఞను పాలించుచునుండఁగాఁ దృణముపై ♦ నట్టాడు త్రాలేయముం
జెనయంజాలని మానవాధములు వా ♦ సిం బెద్ద కొండాడి నీ
యనుఁగుందమ్మని కుంభకర్ణు బల గ ♦ ర్వాదుల్ డిగం బూన్చెదే?

తే॥ కుంభకర్ణు రప్పించి సం♦రంభ మెప్పఁ, బంపుదేని యతసిఁ గాంచి♦పాఱి డాఁగు
వారు; నిలిచినచో వారి♦ప్రాణములను, తీసికొని రాఁగలండు ధై♦తేయచంద్ర !.

ఉ॥ నావుడు రావణుం డతని ♦ నర్మిలిమెచ్చి కుమార! వైభవ
శ్రీ విలసిల్లఁ బల్కితివి ♦ ప్రేమకు మేరయుఁ గల్గునేమి? ర
క్షో వన పాలకుండ వని ♦ సొక్కఁ సమాహితచిత్తుఁడయ్యె; వి
ఘ్నావలి వచ్చునేమి నడు ♦ మంతరమందు వినాశవేళలన్? ౧౧౩౬

—: కుంభకర్ణుని మేలుకొలుపుట :—

మ॥ ఇది మేలంచు వచించి రావణుఁడు మీ ♦ రింపారఁగా నేగి యె
వ్విధమైనం దగఁ గుంభకర్ణు నిదురన్ ♦ వేత్తోలి తోడ్తొండన.
బదఁడంచున్ యమదూత లట్టు లసుర ♦ ప్రాతంబు నిద్రాళు నిం
టి దరిఁ వాకిట నిల్చి లెమ్మనుచుఁ దా♦టింపంగ వాద్యంబులన్. ౧౧౩౭

ఉ॥ లేవని కుంభకర్ణుఁ గని ♦ లెంకలు లోనికిఁ జొచ్చి తేఁకువన్
గేవలఁబోయి తోమర వ♦రిష్ఠ గదాదుల మస్తకంబుపైఁ
జేవ యెలర్ప మోఁదియుఁ గృ ♦ శింపసి నిద్దుర గాంచు దానవున్
సేవకు లంతఁ గన్గొని వ ♦ చించిరి చీఁడఱి యగ్గలింపఁగన్. ౧౧౩౮

శా॥ నిద్రాదేవికి ముద్దుకూన! విను ని ♦ ర్నిద్రుండు కాలుండు నీ
నిద్రాభంగము చేసినాఁ డలుపమా ♦ నిద్రాళుతన్ వీడి పె
న్నిద్రం బొందుము కాలుమందిరమునన్ ♦ నిండారు ప్రేమంబుతో
భద్రంబుల్ సమకూర్చె నగ్రజుఁడు నీ ♦ పాండిత్యముల్ మెచ్చుచున్.

మ॥ కొఱలేకుండిన దానివాలి బ్రదుకుల్ ♦ క్షోభంబులం బొందఁగాఁ
గొఱవిం జేకొని నెత్తి గోఁకికొను మూ ♦ ర్ఖుంబోలె మీయన్న యి
క్కొఱగామల్ పొనరించి దీర్ఘమగు కూ ♦ రుక్ నీకుఁ జేకూర్చె ని
క్కొఱయా నిద్ర యిఁకేల లెమ్మనుచు ర ♦ క్షోవీరు లుంకించుచున్

ఉ॥ నొచ్చిన కేలు మిక్కిలిగ ♦ నొవ్వఁగఁ గొట్టియు మేలు కాంచమిన్
గచ్చఱఁబోయి రావణుని ♦ గాంచి ప్రభూత్తమ! తమ్ము నియ్యెడన్
జెచ్చెర లేప మావలనఁ ♦ జెల్లదటంచు వచింపఁగా నతం
డెచ్చుగ దంతిమూఁకలఁ బ ♦ యిం బఱపించుచు లేపుఁ డీయెడన్.

తే॥ వారణములు త్రొక్కినను లే♦వకయయున్న, మీకుఁగల నేర్పులంజూపి♦ మేలు కొలుపుఁ
డనుచు వేవురు మల్లుర♦ననుప వారు, ప్రభునిచింత నీతఁడు తీర్చ్ప♦వలఁతి యనుచు.

చ॥ తలఁచుచు నిద్రలేపఁ జని ♦ ద్వారముతీయఁగ వాని శ్వాస మ
త్యలఘువుగాఁగ వీవ జడు ♦ లందు దగుల్వడి లోనికేగుచున్
వెలి కరుదెంచుచుం దగులు ♦ వీడమిఁ జేతు లొకల్లొకల్లు ని
ట్టలముగఁ బట్టికొంచును ది ♦ టంపు బలంబున దాఁటి రంకిలిన్.

చ॥ ఇతనిని లేపు మార్గమిఁక ♦ నేదని నోటిని ముక్కుఁగాంచి భీ
మతులయి తాఁకఁగా వెఱచి ♦ మందలఁ గాహళ శంఖరావముల్
శ్రుతుల కడం గదించుచు ము ♦ సుండి గదాదులతోడఁ గాలు గే
లు తల నలంగ మోఁదియుఁ గ ♦ లుక్కున కుండుట గాంచి వేసటన్.

తే॥ ప్రభునియు త్తరువొంది తు♦రంగములను, తోలి త్రొక్కింప నది తల్లి♦జోలపాడు
కరణి నూఁగింప నా కుంభ♦కర్ణుఁ డంత, గుట్టు వెట్టి గాఢంబగు♦కూర్కు నొందె.

తే॥ అసురులంత నేలికయొద్ద♦కరుగుదెంచి, చేయఁదగిన యుపాయముల్ ♦చేయఁబడియుఁ
గేలు నొచ్చె వారులు త్రొక్కి♦సోలిపోయె, నేమియును లాభ మగపడ♦చెట్లు ననుడు.

తే॥ కరులుహరులు తేరులుద్రొక్కఁ♦గదలకున్న, కుంభకర్ణ శూలములతోఁ♦గ్రుమ్మి గదల
మోఁదియైన మీకుం దోఁచు♦నేదియైనఁ, జేసి నిద్దుర లేపి పి♦ల్చికొని రండు.

తే॥ రి త్త రాకుఁడు పొండని♦త త్తఱింప, దనుజు ననుమతి నాతని ♦ యనుజుఁ జేరి
గూబలంట శూలములతోఁ♦గ్రుమ్మిక్రుమ్మి, ముసలములతోడ దంచఁగా♦నుసలిలేచె.

చ॥ తలఁపునకంటె మించిన యు ♦ దగ్రశరీరుఁడు కుంభకర్ణుఁ డ
మ్మెలపునఁ జచ్చినట్టి యొక ♦ మేటరి ప్రాణములొందు క్రైవడిన్
మెలఁకువ గాంచి లేచెఁ దల ♦ మింటిని తాఁకఁ ద్రివిక్రమేశ్వరుం
బలెఁ దనమేను దిక్కులకుఁ ♦ బర్వఁగఁ గన్నులు వార్ధి మించఁగన్.

క॥ త్రిజగంబులు వడఁకఁగ ది, గ్గజములు చలియింప రవియుఁ♦గలఁగంబొందన్
గుజగుజలువోఁ ద్రిమూర్తులు, గజిబిజి సురలొందఁ గుంభ♦కర్ణుఁడు లేచెన్.

ఉ॥ ఆఁకలి మీఱ మేలుకని ♦ యన్నము చాలమిఁ బేద మోముతో
సోఁకులు వండియున్న దిను ♦ సుల్ పలువందల బండ్ల యన్నముల్
మేఁకలఁ దొట్టి యేనుఁగులు ♦ మీలును మద్యము పండ్లు మెక్కి యా
హ్లాఁకలి రేఁప దున్నలు స ♦ హ్రసము లాన భుజించి తేఁకువన్.

క॥ బెడిదముగఁ గనులు విచ్చెను, పిడుగుల నొకచేతఁ బట్టి ♦ పిండిగఁ జేయన్
జడనిధి వండలిసేయన్, గడిగా రవిఁబట్టి త్రిమ్మఁగ♦నా నగు లీలన్. ౧౦౫-౫

సీ॥ కూర్చుండియుండ ర♦క్షోధీశు రావణు, నిలిచినంత పొడవు♦నెగడువాఁడు
కడలి యలలవంటి♦కనుబొమ లల్లలవాఁడు, వరి వెన్నువంటి వా♦ల్పరగుఁవాఁడు
ర క్తమాంసములు చ♦ర్మము లెమ్మొలును చింద, జవిరి జవిరి తినఁ♦దివురువాఁడు
మీఱిన యాఁకలి♦తీఱ నాయుధము ల, నమలి వికావిక♦నవ్వువాఁడు

తే॥ కఱకు శూలంబు కేలను♦గలుగువాఁడు, సగము కాలి నిల్చిన తాడి♦పగిదివాఁడు
మదము గలవాఁడు స్తబ్ధరో♦మములవాఁడు, ఒడలి విఱుపులు త్రేఁపులు♦విడసివాఁడు.

తే॥ ఇంద్రు పండ్లురాల్చిన చేతు♦లెత్తి ప్రహరిఁ, దనరు బురుజుల మెల్లనఁ♦దడవువాఁడు
శక్తి చేతఁదాల్చినవాఁడు♦చవికి సింహ, శరభ మాంసముల్ దిననోరు♦తెఱచువాఁడు.

తే॥ పడకయను వారినిధినుండి♦పైకిలేచు, తనదు నిడుపైన మేనిపై♦జెనకి యలము
బాడబాగ్నికీలలో యనఁ♦బరఁగు నిడుపు, జేగుతైన రోమంబులఁ♦జెలఁగువాఁడు.

తే॥ బెనల గెలిచిన దశకంఠు♦నెనకమునకు, జంకి చండ మయూఖుండు♦జాతవేదుఁ
డడఁగి యుండఁ దగిన గుహా♦లనఁగ నిద్ర, కప్పి వీడని లోఁతగు♦కనులవాఁడు.

తే॥ వారణంబులు చరియించు♦పర్వతగుహ,వంటి దోరములో గల ముక్కు♦వఱలువాఁడు
కొండ చిలువలు నిద్రింపఁ♦గూడుసట్టి, పెద్ద శ్రవణ రంధ్రంబులఁ♦వెలయువాఁడు.

తే॥ ఐన కుంభకర్ణుని గని♦యన్న గారు, పిలుచుచున్నారు మిమ్మని♦విన్న వించు
సేవకులతోఁడ జనె దశ♦శీర్షుఁడున్న, మందిరమునకు నగరానఁ♦గ్రందువుట్ట.

తే॥ పెద్దకొండ పరుండిన♦విధము దెలియఁ, జాఁగి తమ్ముఁడన్నకు మొక్క♦వేగమొత్తి
గ్రుచ్చి కాఁగిలించికొనె ర♦క్షోవిభుండు, కొండ కొండను తడవిన♦కొమరుదోఁప.

తే॥ప్రక్కఁగూర్చుండనిడుకొని♦రక్తమద్య,ఘటఘటలుకొన్ని తెప్పించి♦కాంక్షనొసఁగి
పలల మిచ్చి తెల్లని పట్టు♦వస్త్రములను, రత్నభూషణముల నపా♦రముగఁ బెట్టి.

తే॥ ఇంద్రుఁ డైరావతంబుతో♦నీగిపాఱు, వేళఁ దప్పి జాఱిపడిన♦వీరపట్ట
మమర ఫాలభాగమున లం♦కాధినాయ, కుండు తమ్మున కర్మిలిఁ♦గూర్చికట్టి.

తే॥ మొఱపుకైవడి మేనెల్ల♦మొఱయుచుండఁ, జెందిర మలందిన గజంబు♦చెలువు దెలుప
మొగులుఁబోని దేహంబున♦బుగులుతావి,చందనముఫూసెఁ దనదుహా♦స్తములతోడ

తే॥ వినము కసిమసఁగినరీతి♦విన్నుత్రోవ, యొరయ నిల్చిన తమ్మునిం♦యురమునందు
భవుఁడు పేమతోనొసఁగిన♦వహ్నిఁబోలి, వెలుఁగుకవచంబు దొడిఁగెను♦విబుధవైరి.

ఆ॥ ఎడమకన్ను బొమయు♦నెడమ భుజంబును, కంప మొందఁ గుంభ♦కర్ణుఁ డంత
నన్నఁగాంచి సంగ♦రాలంకరణమేల, సేసె దనఁగఁ బంక్తి♦శిరుఁడు తెలిపె.

క॥ నరపతి సుతు లిరువురు వా, నరసేనలతోడ వచ్చి♦నగరమ్మును పెం
పఱ మొట్టి యెవ్వ రెన్నఁడుఁ, బొరయని విజయమ్ము గొనిరి♦పొరిగొను వారిన్.

—: కుంభకర్ణుఁడు రావణునకు హిత ముపదేశించుట :—

ఉ॥ నావుడుఁ గుంభకర్ణుఁడు ఘ ♦ నంబగు యుద్ధము సంభవించెనే?
పావనియైన జానకికి ♦ బన్నము లింకను నీఁగలేదొకో?
దేవ మనుష్య లోకముల ♦ దీపిత రాక్షసకీర్తి మాసెనే?
యీవగ దాపరించెనె స ♦ మిద్ధ కులంబునకుఁ వినాశముల్?. ౧౧౬౬

చ॥ సమరము డాసెనే? యదియు ♦ జానకి కోసమె సంభవించెనే?
కమలదళాక్షిపైఁ జెడుగు ♦ కామము వల్దని మున్నెయంటి నే
త్రముల విసంబు గల్గిన పృ ♦ దాకువుఁ బోలిన ధాత్రిపుత్రి పైఁ
దమి విడకుంటివో? విడక ♦ తక్కటయుఁ విధిక్పత్యమేయగుఁ. ౧౧౬౭

చ॥ వసుమతిఁ గెల్లగించి సుల ♦ భంబుగ నెత్తఁగవచ్చు లోకముల్
కసిగొని మ్రింగవచ్చు రఘు ♦ కాంతుని సంగరమందుఁ గెల్వ మా
నసమున నెంచుటల్ జనక ♦ నందిని మేను పరిష్వజింపఁగాఁ
బొసఁగునటంచు నెంచుటను ♦ పోలును రాక్షస వంశ భూషణా !.

చ॥ గెలుపును గల్లునే ? మఱియుఁ ♦ గీడ్పడుఁగాక పులస్త్య ధాతృ స
త్కులమున మేలిమిఁ జెడఁగఁ ♦ గోరి యొనర్చితి భూగుణంబుచే
జల గుణమున్ విభిన్నమగు ♦ జానున నుత్తమ వంశ కీర్తి నీ
వలన నశించె సర్వమును ♦ పాడుపడెం బలుభంగులం గటా! ౧౧౬౯

క॥ ఇచ్చితి జయము మఘవునకు, గ్రొచ్చితి పల్లంబు బందు♦గులకు నీ్నకుఁ
దెచ్చితి పలువగలఁ జెడుగు, వచ్చితి చానిచ్చఁ దొలఁగు♦పద్ధతి గలదే ? ౧౧౭౦

తే॥ మంచి ధర్మపద్ధతుల శ్రే♦మించిచేసి, వన్నె మున్ను గూర్చితి బల♦భాగ్యములకు
నట్టి ధర్మంబు నీవయి♦యడఁచివైవ, నంచితంబుగ నెవ రుద్ధ♦రించువారు ? ౧౧౭౧

చ॥ త్రికరణశుద్ధి యుల్ల సిలి ♦ దీన శరణ్యత ధర్మవర్తనల్
ప్రకట పరోపకారమును ♦ భాసిలు పుణ్యులమ్రోలఁ గల్ల బూ
టకములఁ బాపమందును వ ♦ ర్జితనంబు వహించినట్టి మో
అకులు జయింపనేర్తురె ? తో ♦ అంగునె ధర్మ మధర్మ పీడచే. ౧౧౭౨

చ॥ మఱియొకమాట విన్నఁ గడు ♦ మంచిదెయౌ వినవేని లెస్స యొ
డ్డొఱకములేల ? యున్నది ప ♦ యోధిని డాఁటిన కోఁతి,సీతయుం
జెఱువడె వాలి వక్షమును ♦ చీల్చిన బాణముకద్దు దైత్యులుం
గొఱవడకుండఁగా మనముఁ ♦ గూడితి మేది కొఱంత యొన్నఁగన్ ?

శా॥ సీతాదేవిని వీడి రామ పద రా ♦ జీవంబులన్ వ్రాలి వ్ర
స్పీత ప్రాభవమొందు నీయనుజు ను ♦ స్నిగ్ధుండవై కొల్చి త
చ్ఛ్రీతోన్మోదన రీతి వర్తిలుము ; నీ ♦ సేనాతతిం బంపి త
ద్వ్రాతంబుల్ నశియింపఁ జింతిలుట భా ♦ వ్యంబౌనె ? లంకేశ్వరా !

తే॥ పేర్చి దళములఁ బూర్తిగాఁ♦గూర్చికొంచుఁ, గదనరంగంబునకుఁ జని♦కడిమిఁజూపి
శత్రుల జయించుటో లేక♦సమయుటో తగుఁ, గాక యిది యుక్తమగునె లం♦కాపురీశ!

తే॥ అనిన విని రావణుండు ని♦న్నక్కఱపడి, పిలుచుచెన్న భవిష్యత్తు♦దెలుపఁగాదు
వెడలి యల్పమానవులఁ జ♦క్కడఁపఁగాని, నీహితము లెస్స! తెలిసె న♦త్యాహితంబు.

క॥ విడిచితివి పౌరుషంబును, కుడిచితి వుదరంబు నిండఁ♦గుదురుగ నింకన్
నడవుము చల్లనియెడ కటఁ, బడి నిద్దురపొమ్ము రేలు♦పవళ్ళులు ప్రీతిన్. ౧౧౭౭

తే॥ మానవులకుఁ గేలొగ్గిన♦మస్కరించి, గూనిమ్రానిమనుకలకుమ్రొ♦క్కులనొనర్చి
బ్రతుకు మనుగడ తిండికై♦బ్రతుకునట్టి, నీకు నీతమ్మునకుఁ దగు♦నాకుఁ దగునె?

శా॥ ఓరీ సేవక! సాయుధంబగు రథం ♦ బొంటించి తెప్పింపు దు
ర్వార ప్రోద్ధతి దేవ నాగ నర వ♦ర్గంబెల్ల నొక్కుమ్మడిన్
జేరన్వచ్చి మనుష్య వానరులకున్ ♦ జేడ్పాటు గాకుండఁగా
బోరన్ రండని యెల్లవారలకుఁ దె ♦ ల్పుండీ మదీయాజ్ఞచే.

చ॥ అని పయనంబుకై తోడఁగు ♦ నన్న పదంబుల వ్రాలి శూలముల్
మినమినలాడఁ గైకొని ప్ర ♦ మింపుము గెల్పునె పొంది వత్తు నే
నని వచియింపఁజాల విధి ♦ యార్చుచు గెంటుచు నుండెఁ జావు త
ప్పని సరి చత్తునేని జన ♦ పాలక నందిని వీడు మేలగున్. ౧౧౮౦

తే॥ ఇంద్రజితుఁడును లక్ష్మణు♦నిషువుచేతఁ, బడుట నిక్కము సేనయో♦పవనధూత
భూతియగు; భావిశుభములఁ♦బొందు తెఱఁగు, చర్చచేసి యంచితరీతిఁ♦జలుపుమన్న!

క॥ నను గెలిచిరేని పిమ్మట, నిను గెలుచుట నిజము; పిదప♦నెమ్మి దలఁచి సీ
తను వీడననుట వెడఁగగుఁ, బనిగొని విడుఁకున్న నీ త♦ప్పఁగల మన్నా!

తే॥ నేర్చి నేరక తొలినుండి♦నేఁటిదాఁక, నేనొనర్చు తప్పులు గల♦వేని నైఁపు
మన్న! నీయెదుటికి వచ్చు♦టరిది యింక, నెలనె? యని కుంభకర్ణుండు♦వెలలఁ బాఱె.

తే॥ నిలుచు రావణు కన్నుల♦నీరె కాక, నెత్తురును చిందె నచ్చటి♦నెమ్మి బంధు
గులును మిక్కిలి తపియిం♦చుమిలినారు, కుంభకర్ణుండు పోయెను♦కోటదాఁటి.

తే॥ శూలధారియై చను మహా♦శూరుతోడ, వెడలుఁగాక సైన్యంబసి♦విభుఁడు పలుక
దనుజ బృందంబు వెడలె వా♦ద్యములతోడ, మింట సురలతలల ధూళి♦మేవుకొనఁగ.

తే॥ స్యందనములపై మాతంగ♦బృందముపయి, గాలిబంటుల కేలను♦గాలు కేత
నమ్ము లాజిని లేచు ర♦జమ్ము దివిసి, మైలపఱుప వానిఁ దుదుచు♦లీలనొప్పె

తే॥ ఆయుధంబు లొండొంటి రా♦యంగ లేచు, నిప్పుకలు వీరుల కనుల♦నిగుడు మిడుఁగు
ఱులును మిక్కిలి వెలువడి♦యలముకతన, వేడిచేత జీమూతముల్ ♦మాఁడిరాలె.

చ॥ కరులు తురంగముల్ రథ ని ♦ కాయము దండడియై కడల్కొనన్
ద్వరపడి ముంగల న్నడచు ♦ దండును వెన్కల నేగు సేన క్రి
క్కిఱిసి కుదించి మధ్య నిటి ♦ కింపఁగ లోపలి మూఁక నేలపైఁ
జరణము లూనలేక యెల♦సంబున వే చనె నంతరంబునన్. ౧౧౮౫

ఆ॥ వేయి శరభములును♦వేయి సింగంబులు, వేయి భూతములును♦వేయి కరులు
కట్టఁబడిన దిగిభ♦గణమిూడ్వలేని తే, రెక్కి కుంభకర్ణుఁ♦డేగుదెంచె ౧౧౮౬

ఆ॥ పరశు చక్ర భింది♦పాల గదాసి తో, మర నిషంగ చాప♦దర ఖరోగ్ర
ముసల శూల శస్త్ర♦ముద్గరాదులఁ దాల్చి, దనుజసేన నడచె♦ధరణి యదర.

ఆ॥ వరుస వరుసలుగను♦వడివడి చేనూని, యంది యిచ్చు రాక్ష♦సాలి మద్య
పాత్రములను పక్వ♦పఱిచిన మాంసంబు, నినుచు బండ్లతోడఁ♦జనియెవెంట

సీ॥ పెక్కండ్రు పనివాండ్రు♦వేవేగ బడిబడి, యిరుగేల వారి యం♦దిచ్చుచుండ
గుహను చొప్పించు నం♦గున నోట నించుచుఁ, గుంభకర్ణుఁడు రణ♦క్షోణిఁ జేర
వీని యీకొలపని♦వాసర వితతితోఁ, బూర్తియై నిలుచునో? పొడవుకొనునో?
వీని కడుప్పునిండఁ♦బ్రాణివర్గములెల్లఁ జాలియుండునె యను♦శంకపొడము

తే॥ చరణ ముంచినచోఁటెల్ల♦శవ మయఁబు, వీని మూలాన సమవర్తి♦వేఱుక్రొత్త
దారియెఱిఁగెనుయముఁడెప్రఁ♦త్యక్షమయ్యెఁ, బొఱుఁటెట్లనియమరులు♦పరుగులిడిరి

తే॥ సర్పరాజు శిరమునుండి♦జాతి భూమి, తోడ మేరువు వచ్చిన♦తోయ మొప్ప
కనక రథమెక్కి వచ్చు నా♦ఘనశరీరుఁ, గుంభకర్ణుని శ్యామలాం♦గుండు కాంచె.

తే॥ ఘన పతాకయందున వీణ♦గానరాదు, సింగ మున్నది వాని వి♦చిత్రతనువు
చిత్తవేగముతోడఁజూ♦చినను పూర్తి, కాదు రాక్షసకూస్పుఁడీ♦ఖరుఁ డెవండొ?.

చ॥ ఒక్క భుజంబుఁదొట్టి మఱి ♦ యొక్క భుజం బగుదాఁకఁ జూడఁగా
నిక్కము కొన్ని నాళ్లు పయ ♦ నించును కాళ్లు జనించినట్టి గ
ట్టొక్కటి యిట్లు వచ్చెనొకొ? ♦ యుద్ధము సేయఁగఁ గోరివచ్చు వె
ఱ్ఱొక్కఁటఁ డంచెదం దలఁపఁ ♦ బోలదు ఘోర శరీరుఁ డెవ్వఁడో?.

మ॥ ఉదయాద్రి మొలతెంచు భాను కిరణో♦ద్యోగంబు మట్టార్చి పె
ల్లిదమా చీకటి నించు వీని తనువు♦లెస్సం బరీక్షించి నె
మ్మది భీతిల్లి ప్లవంగముల్ దెసలకుం♦బర్వెత్తె నీసైన్యముల్
జెదరం దోలఁగ రావణుండు గొను నా♦భీల క్రుధాటోపమో?

—: విభీషణుఁడు రామునకుఁ గుంభకర్ణు నెఱిఁగించుట :—

మ॥ అని శ్రీరాముఁడు ప్రశ్న సేయ విని లం♦కాధీశు తమ్ముండు ప
ల్కును మాయన్న కృతాంతతుల్యుఁడు లయో♦గ్రుం బోలు వాఁడంబుజా
సను గన్నాతఁడు యోగనిద్ర మదిలోఁ జాలింప దైత్యాళి నీ
ల్గును; వేల్పుల్ మరణింతు రీయసుర కూ♦ర్కు-న్వీడి కన్విచ్చినన్.

తే॥ లేప రేని కల్పముదాఁక♦లేవకుండు, నిమురపోతు గాలికి మించి♦కదలువాఁడు
యమునకు యముండు హరిహయు♦నాజిఁ దతిమె, రోషశీలుండు కుంభక♦ర్ణుఁడనువాఁడు.

సీ॥ పైనున్న యింద్రుండు♦పడకుండఁ జొచ్చంతిఁ, దేకుఁన గిరగిరఁద్రిప్పినాఁడు
శ్వాసనుఁబట్టి నలంచి♦సారంబు దీయంగఁ, బిడుచువాఁడు జలధి♦నడచువాఁడు
చేవకుఁ దగు దృఢ♦చిత్తం బు గలవాఁడు, బ్రహ్మచే వరములఁ♦బడసినాఁడు
శూలిని మెప్పించి♦శూలంబు గొనినాఁడు, సురల వీఁపులె సదా♦చూచువాఁడు

తే॥ ప్రబలి తాటియాకుల గాలి♦పడగవోలెఁ, దిరిగినాఁడు జగంబులఁ♦ద్రిప్పినాఁడు
ఇంతదాఁకను నిద్రయం♦దీతఁ డుంట, వలన జీవించియున్నది♦ప్రాణి వితతి.

తే॥ పాడితెరువు గాదిది దీని♦వలన మనకుఁ, బ్రాణహాని నిశ్చయమని♦యన్న తోడ
రెండు మాఱులు పలికె నీ♦తండు దాని, వెడఁగు దైత్యుండు పెడచెవిఁ♦బెట్టినాఁడు.

తే॥ సాధ్యమైనంతవఱకును♦సామమునఁనె, హితము బోధించి తుదకింత♦యేని వినమి
విసుగుచెంది మృత్యువు శిరో♦వీధి నిలిచె, ననుచుఁబల్క నీయెదుటికి♦నరుగుదెంచె

తే॥ అని విభీషణుఁ డాడ వ♦నాటవిభుఁడు, వీనిఁ జంపిన లాభంబు♦గానఁబడదు
వచ్చునేని చేర్చికొని యు♦వ్వల వలసిన, పనులు గావింత మిది నీకుఁ♦జనునఁ గాదె?.

తే॥ అనుడు నతనియొద్దకుఁ♦బోవ నర్హుఁడెవ్వఁ, డనుచు రాముఁడు పల్క న♦ల్లిన నేగి
కలుపుగోలుతనంబునఁ♦బలికి వచ్చు, నేని తోడ్తెత్తు ననె రావ♦ణానుజుండు.

తే॥ మంచిదని రాముఁడన దైత్య♦మూన్యుఁ జేగి, యతనిరాకను విని మోద♦మందుకుంభ
కర్ణు పాదముల్ తన మ స్త♦కంబు సోఁక, జాగి మ్రొక్క నతఁడు నె త్తి♦కౌఁగిలించె.

—: విభీషణ కుంభకర్ణుల సంభాషణము :—

చ॥ కనుల ముదశ్రు బిందువులు ♦ గాఁ శిరంబును మూరుకొంచు మె
ల్పున నురమూనఁ జేర్చి యొడ ♦ లుం బలుమాఱులు దువ్విదువ్వి స
జ్జన తిలకాగ్రగణ్య ! శుభ♦సంతతులెల్ల నొకండ వొంది తం
చును ముదమందు నాతలఁపు ♦ శోషిల వచ్చితివేల యజ్ఞతన్ ?

ఉ॥ నీ వభయంబు నొందుటయు ♦ నిర్జరు లేనియుఁ జెందరాని సం
భావిత సౌఖ్యముల్ చెడని♦పద్ధతిఁ గాంచుట వీనులారఁగా
నే విని పొంగి పోయితి గు ♦ ణీ ! జమువాతను చిక్కియున్న మా
తావున కేలవచ్చి తమ్మ ♦ తంబును రోసి విసంబుఁ గోరితే ? ౧౨౦౬

చ॥ చెడి కృశియించుచున్న కుల ♦ శిష్ట గురుత్వము నీ కతంబునన్
దొడిఁబడకుండ వర్ధిలును ♦ తొల్లిటి కైపడి నంచు మోదనం
బడర వహించు నాతలఁపు ♦ లాఱడి వోవఁగ నాల్కయొండ ని
య్యెడ కరుదెంచితేల మది ♦ యెంతయుఁ దాపము నొంద నక్కటా !

మ॥ తనప్రాణంబులు వోవునట్టి దశ యు ♦ త్పాదిల్లినన్ లోక పా
వనుఁడౌ రాఘవుఁ డాశితావళిని త్రో ♦ వఁ సాహసింపండు ము
న్నె నశించెఁ మరణంపుభీతి యిపుడా ♦ నిత్యాత్మ సేవించుటన్
జననోద్విగ్నత వోయె నింక నెదియో ♦ సాధింప నీ వచ్చుటల్ ?

సీ॥ సద్ధర్మమూర్తి శ్రీ ♦ జానకీనాథుని, కలిసి సేవించు భా ♦ గ్యంబు నోచి
పాపకారణములై♦పరఁగు నజ్ఞానంబు, నన్యథాత్వము సంశ ♦ యంబు ననెడి
మూఁడు దుర్గుణముల♦మూలంబుతోఁ ద్రెంచి, భవ దోషముల నెల్లఁ♦బాఱఁదోలి
నిర్మలమూర్తివై♦నెగడు నీవింకను, పరదారలను గోరు♦దురిత మతుల

తే॥ బంధువులఁగాఁ దలఁతువే? బ్రహ్మవలన, నీతి ధర్మంబు జ్ఞానంబు♦నిర్మలతయు
నమృతజీవితమును పొంది♦యన్న! తుదకు, మన కులాచార వాసన♦మాన వేమి?

మ॥ దనుజధ్వంసి ధరాత్మజాధిపుఁడు కో ♦ దండంబు నెక్కుఁంచి హే
చ్చిన కోపంబున మాకుఁగా నటఁ బ్రతీ♦క్షించెఁ దదీయానుజుం
డును కీశాలియుఁ జంపనెంచిన యముం ♦ డు న్నిల్వఁ ద్రోవంగనే
రని మాదుర్విధి కాచియున్నది కుమా ♦ రా! యేల నీవచ్చుటల్?

తే॥ నీవు రాము శరణుచొచ్చి♦నిలువవేని, రాక్షసుల మేము రామ శ♦రవ్రజమున
నాశమొందంగ నుదక దా♦నమ్ము నేయ, నొక్కఁడైన లేకుండుట♦యొప్పునయ్య!

ఉ॥ లంకకు నీవు వచ్చుట క ♦ లంక వహించిన దైత్య వంశముల్
క్రుంకినమీఁద నెమ్మదిఁ గ ♦ కుత్థ్స మహోన్వయుతోడనే చుమీ
శంకిల నేల? యక్షయ య♦శస్కర నంపద లందుమయ్య! నా
కంకిలి పల్క కింకఁ జను ♦ మా యన నన్నకుఁ దమ్ముఁ డిట్లనున్.

చ॥ వెడఁగగు నాయెడం గరుణ ♦వీ డని రాముఁడు నీవు వచ్చినన్
విడువఁడు ప్రేమఁజూపుఁ బగ ♦ వీడు భవాంబుధి దాఁటఁ జేయుఁ బెం
పడరఁగ నాకొసంగిన స ♦ మస్తము నిచ్చెద లంకతోడ నా
యెడఁ గరుణించి రమ్ము శుభ ♦ మింతకు మించియు నున్న చూడుమా?

ఉ॥ తప్పికొనంగరాదు నయ ♦ ధర్మవిశారద! పాటి దాఁగఁగా
నెప్పు గనంగరాదు మర ♦ ణించుట నిక్కము రిత్త చావఁగా
నొప్పునదేది? సత్పథము ♦ యొందఁగఁదగ్గది నీకు నింతఁగాఁ
జెప్పెడి పాటి వాఁడనె? వి ♦ శిష్ట గుణాకర! యెంచి చూడుమా.

చ॥ చెడుగులె యెల్ల వేళలను ♦ చేయుచునుండిరయేని వారు తో
బొడమిన వారలంచు బుధ ♦ పుంగవులంచును బంధులంచు నె
గ్గడి పడి యోర్వనొనె సత ♦ తంబును ధర్మ పథానువర్తికిఁ?
బొడవగు నింటి దీపమని ♦ ముద్దిడ మాతిని కాల్పకుండునే? 393

ఉ॥ ఉత్తమకార్యముల్ మిగుల ♦ నోర్పునఁ జేయఁగ నింద యబ్బునే?
క్రొత్తగు దుఃఖజాలములఁ ♦ గూర్చును సంసృతియంచు నిచ్చలున్
బొత్తులఁ దల్లిదండ్రులను ♦ పుత్త్రుల భార్యల వీడువారు పె
న్బత్తిని ధర్మముఁ విడరు ♦ వారికి నవ్వియ యిచ్చు మోక్షమున్.

చ॥ చెడు గొకరుండు సేయ నటు ♦ సేయని వారును వానితోడనే
యడఁగుట మేలొ? కీడొ? వెర ♦ వార వివేకిత గల్గువాఁడవే
నుడువుము కన్నతల్లి నెటి ♦ నూఁకుటచేఁ గద భార్గవుండు చ
క్కడఁచెఁ; భవుండు బ్రహ్మాతల ♦ నక్కట! త్రుంచె దొసంగు గల్గుటన్.

ఉ॥ ఆజుడి యొంద నారకము ♦ నం దడఁగందగు చెడ్డ కార్యముల్
వీఱిడి చేయువాఁ డనుచు ♦ విజ్ఞులు చేయుదురే ? శరీరమం
దాజుని పుండునందు చెడు ♦ నంగముఁగోసి తొలంచి కారముం
దూఱిచి మాడ్పఁగాఁదగును; ♦ తోయధి నింగువ గల్పు టొప్పునే ?

ఉ॥ అన్నను కావఁదగ్గ వెర ♦ వారయ లేద యధర్మ వృత్తముం
గ్రన్నఁ దొలంతమన్న నది ♦ కాదిక దిక్పతులెల్ల నవ్వఁగా
బన్నము లొంది ప్రాణములఁ ♦ బాయఁగవచ్చును గౌరవంబునం
దెన్నిక నుండవచ్చు మఱి ♦ యేది యొనర్పఁగ వచ్చుఁ దెల్పుమా !

ఉ॥ లోకములెల్ల గెల్చితివి ♦ లోఁగొని పాలన సేయలేదు భూ
లోకమునందు నిద్దురను ♦ లోలతఁగొల్చితి నేఁటిదాఁక న
ట్లాకలితోడ నాయువును ♦ యీవనముల్ వృథగా గతించె నేఁ
డీ కరణిఁ ద్యజింపఁదగు ♦ నే యనువర్గ మధర్మవృత్తికై ? ౧౨౨౦

చ॥ నెనరున రాఘవుండు కరు ♦ ణింపఁగ నిద్రయు వీడి సౌఖ్య భా
జనమగు జీవితంబుగొని ♦ సార్వజనీనముగాఁగ రాజ్య పా
లన మొనరింప నర్హుఁడవు ♦ లభ్య పదంబిది కూడివచ్చె నా
మనవిని వ్యర్థపుచ్చక స ♦ మంచితరీతి ననుగ్రహింపుమా. ౧౨౨౧

సీ॥ ధర్మ సంస్థాపనా♦ర్థంబు విష్ణువు రాముఁ, డై జనించెను భాస్క♦రాన్వయమున
నాదిదేవుఁడె యీాయ♦నపవాదు గల్గునే ?, యెల్లిదమూనె ? రా♦యిడియు నున్నె ?
నీచుల పద్ధతుల్♦సేఁగి విబుధ సంఘ, నియమముల్ గొని నీవు♦నెగడు దేని
రాక్షసాన్వయ మహా♦వృక్షంబునకు వేఁళ్ళు, పురువు దశాస్యుండు♦పాలియు పిదప
తే॥ నీ కుమారులతోడను♦నా కుమారు, లన్న కొడుకులు సౌఖ్యంబు♦లరయువారు
మన పుల స్త్య వంశంబు ని♦ర్మలినమగును, తెలియవే యింతమాత్రంబు♦ధీరచరిత !

సీ॥ మునులు ప్రేమింతురు♦దనుజ విరోధులౌ, నురలు ప్రేమింతురు♦నూ డడంగు
శాత్రవులే నీకు ♦ జగతి లేకుందురు, పిండెలు పుట్టిడి ♦ వేళయందు
పూలు త్రుంచుట దొడ్డ♦పురుషుల పనియౌనె ? జానకీపతియై నై♦సర్గికమగు
కరుణచే నాయెడఁ♦గల ప్రేమచేత ని, న్నర్థించి పిల్వ న♦న్నఁపినాఁడు
తే॥ రాముఁ జేరుటె మేటి క♦ర్తవ్యమగును, కాన ధర్మంబుఁ గడపక♦కడఁకతోడ
వచ్చి మేలొందుమని వాని♦పాదములను, వినమితుండయి పట్టి వి♦భీషణుండు.

ఆ॥ శిరము భూమి సోఁక♦నెరఁగి కాళ్ళులు పట్టి, కొన్న పిన్నతమ్ము♦గ్రుచ్చియెత్తి
యక్కఁ చేర్చి కనుల♦నశ్రములొల్ రాల్చుచుఁ, గుంభకర్ణుఁ డిట్లు♦కుదురఁబలికె.

చ॥ జల లిఖితంబు వంటి సుఖ ♦ సంపద లందఁగఁగోరి యెల్లవే
ళలఁ దగఁబెంచి పోరికి న ♦ లంకృతిచేసి జయేచ్ఛచేత న

న్నెలమిని పంపు నన్నకు వ ♦ హించిన ప్రాణము లీయకుండ శ
త్రులకడఁ జేర నాకొనరు♦దుఃఖముఁ దీర్తువయేని పొమ్మిఁకన్. ౧౨౨౫

తే॥ చెడని ధర్మమార్గము చిరం♦జీవితయును, ధాత వరమునఁ బడసిన♦తండ్రి ! నీవ
జగములకుఁ బ్రభుండవు నీకె♦తగినదదియు, సమర మరణంబె నాకు య♦శస్కరంబు.

ఉ॥ యోచనలేని యొక్క ప్రభు♦వొప్పమిసేయఁ దలంచెనేని యా
లోచన సెప్పి దిద్దు టది ♦ లోకమతంబు వినండయేని వీ
రోచిత వృత్తినుండి విభు ♦ నోరెము· మెక్కిన వార లాజిలో
దాఁచక ప్రాణముల్ విడుట ♦ ధర్మము; వీడుట కీర్తిమార్గమే ? ౧౨౨౬

చ॥ చెలువుగ దేవదానవులు ♦ సేవలుసేయఁగ మూఁడు లోకముల్
బలిమిని గెల్చినట్టి రిపు ♦ వారణ సింహుడు రామబాణ ని
ర్దళిత తనూజ బంధు హిత ♦ తండముతో మరణించుచుండఁ ద
మ్ముల నొకచేని తోడ్పడక ♦ పూర్తిగ నీఁగుట భావ్య మూనొకో ?

చ॥ ఎదురొక యింతలేక విజ ♦ యేందిర నెల్లెడఁ గొంటచే భయం
బెదగొనియున్న శాత్రవులు ♦ హేళనసేయ నుమా మహేశ్వరుల్
పొదలు నగంబు నెత్తిన ప్ర ♦ పుష్ట భుజంబులు కాలపాశ బ
ద్ధ దశ భజింప నొంటిగఁ గృ ♦ తాంతుని సద్మము నేరఁబాడియే?

చ॥ బలితపు రాగికోటలను ♦ భాసిలు పట్టణ సంప దుద్ధతిం
దెలిసి మదగ్రజానువులఁ ♦ దీసిన విద్విషు సంస్తుతించుచున్
గలనిని మార్గణాహతిని ♦ కాయలుగాచిన యొమ్ముతో వడిన్
వలకడజేని దుర్మదముఁ ♦ బాపిన యేనును ప్రొక్కనేర్తునే ?. ౧౨౩౦

సీ॥ హనుమంతు నంగదు♦నర్కసుతుని వీర, మనుజులౌ రామల♦క్ష్మణుల నీలుఁ
గాయలు కసరుల♦కై ప్రాఁకులాడు వా, నర ఋక్షవరులను♦నుఱుముచేసి
ప్రాలేయహరుఁడైన♦భాస్కరుకై వడిఁ, గదన రంగంబునఁ♦బొదలువాఁడ
హాలాహలముఁ గన్న ♦యమగులవలె హరి, సేనలు దెసలకుఁ♦జెదరిపాఱఁ
తే॥ గడలి స్థితిదప్ప నగ్నియు♦గాలి పజివ, విలయమంచు జగంబులు♦విహ్వలింప
శూలమును కేలఁగొని తాటి♦గాలిపడగ, పదురునం దిరిగెదఁ జూడు♦మెదురులేక.

తే॥ కలఁగి పాఱక సమర రం♦గంబునందు, నిలుచు వా రెట్టివారైనఁ♦జెలగివైతు
నాదు పలుకుల మన్నించి♦వాదు విడిచి, భానుకులుల స్నేహంబు గా♦పాడుకొనుము.

ఉ॥ తమ్ముఁడ ! యేగు మాజి తుది ♦ దాఁకిన పిమ్మట రాము వేఁడి త
త్సమ్మతి సంగరస్థలిని ♦ చచ్చినవారికి శాస్త్రయుక్తి నీ
తమ్ముగ నౌర్ధ్వదైహిక వి ♦ ధానముల న్నెఱవేర్చి మమ్ముపే
రిమ్మున నారకంబునకు ♦ నేగఁగనీయక యుద్ధరింపుమా. ౧౨౩౩

తే॥ కాకమానదు కాఁగల♦కర్మ ఫలము, నిలిచి కనువిచ్చి కాచిన♦నిలువఁబోదు
కలరె నీకంటె విజ్ఞాన♦ఘనులు? చింత, సేయవలదు మాఁయెుడఁ; జిరం♦జీవి వగుము.

చ॥ అని మఱి చేరఁదీసి ప్రియ ♦ మూరఁగఁ బ్రేమను బాష్పపూర్ణ వీ
క్షణములఁ జూచిచూచి పెలు ♦ చం దెగె నేటికి సోదరత్వ మి
ట్లని పనవంగఁ దమ్ముఁ డడ ♦ లాఁపఁగనేరక వ్రాలె నన్నపై. ౧౨౩౫

ఉ॥ నోరు మొగమ్ము డెందము క ♦ నుల్ వడినెండె శరీర జీవముల్
తాఁటి తపించె నిర్వారకుఁ ♦ దక్కక వాడు పెరుంగ మేలు చే
కూరదటంచు నగ్రజుని ♦ కోరి యనుజ్ఞను వేఁడి సేనలుం
బేరిమిఁ గేలుమోడ్పుఁగ వి ♦ భీషణుఁ డయ్యెడనుండి క్రమ్మఱెన్. ౧౨౩౬

ఉ॥ చౌర్యము గల్గు మమ్ముఁ దన ♦ జాతి గుణంబులు వీడి వేద వి
ద్వర్యుఁడు మా విభీషణుఁడు ♦ బాల్యము సైతము ద్రోసెనంచు నే
చర్యయు లేక క్రుంగిన వి ♦ చారముతోఁ గనునీరు రక్త సాం
కర్యము నొంది వెల్లువలు ♦ గా నటనిల్చెను కుంభకర్ణుఁడున్. ౧౨౩౭

ఉ॥ వచ్చి విభీషణుండు రఘు ♦ వర్యుని పాద సరోజ యుగ్మముల్
హెచ్చిన భక్తి మ్రొక్కి ధర ♦ ణీశ్వర! చావఁదలంచువారికిన్
నచ్చునె ధర్మచింతనలు? ♦ న్యాయము సౌమ్యము నేర్పుచూపి పె
న్మచ్చిక చేసితిన్ మనసు ♦ మూఱిదు పోదు కులాభిమానముల్. ౧౨౩౮

తే॥ అంచుఁబలుకంగ శిరము పం♦కించిరామ, చంద్రుఁడనియె నీయెదుటనె♦జాలిమాలి
యాజి నీయన్నఁ జంపు ట♦న్ధర్మమనుచు, మంచిదేయంటి; విధికిని♦మాఱుగలదె?

—: కుంభకర్ణుని యుద్ధము :—

తే॥ అనుచు మెల్లన ననుచుండ♦నసురసేన, వనచరావళిఁదఱిసి పో♦రునకుఁ దిగువ
నెగసినట్టి రజము నిండ♦నీరరాశి, ఘోష మడఁగె దద్విధము కా♦కుత్థ్సుఁ డెఱిఁగె

ఉ॥ పాఱెఁ దురంగముల్ కరులు ♦ పాఱె రథంబులు పాఱెఁ గొండలుం
బాఱెను నెత్తు వెల్లువలు ♦ పాఱెఁ గబంధము లెల్లచోటులన్
మీఱి నటించె భూతములు ♦ మిక్కిలి గంతులు వైచెఁ డెక్కిమల్
తాఱెను కంక గృధ్రములు ♦ తారె వియత్తల మెల్ల నిండుచున్. ౧౨౪౧

సీ॥ ఎమ్ములు మెదడు మాం♦సమ్ము రక్తము క్రొవ్వు, నలినలిగాఁగ దా♦నవులు పడిరి
శిరములు భుజములుఁ♦తరులుఁను గిరులును, పొడిపొడిగాఁ గపుల్♦కెడసి పడిరి
ఏసిరి రక్కసు ♦ లేసిరి వనచరుల్, వినరిరి దనుజులు ♦ వినరె హాయులు
నలఁచిరి దైత్యులుఁ♦నలఁచిరి ప్లవగులు, తిట్టఁ దిట్టిరి కొట్టఁ♦గొట్టినారు
తే॥ చీల్వఁ జీల్చిరి చెలగంగఁ♦జెలగినారు, క్రుమ్మఁ గుమ్మిరి కొఱుకంగఁ♦గొఱికినారు
హెచ్చుతక్కువ లేకుండ♦నెసకమెసఁగ, రణము సల్పిరి ఖేచరుల్♦భ్రాంతినొంద.

ఉ॥ వానను తోలు గాలియును ♦ వాయువుతాఁకుస కోర్చు వానయుఁ
మానగు తారకాణగ స♦మంబుగఁ బోరెడు పోరుగాంచి శ్రీ
మానిని నిర్జరేంద్ర పుర ♦ మార్గముఁ ద్రొక్కఁగనీని శూలముం
బూనిన కుంభకర్ణుఁడు న ♦ ముద్ధతి వచ్చె సమిద్ధరిత్రికిఁ. ౧౨౪౩

తే॥ విలయ వాతంబునందుజీ♦వులు భ్రమించు,ననువుదోఁపధూళినిదగు♦లోకనియు నెత్రు
చేఱులం జక్రముల వార♦ణేంద్రములను, తగులుకొని నేలఁగూలెను♦తరుచరాళి.

సీ॥ శైలముల్ వైచుచు♦స్యందనాగ్రమునకుఁ, బఱి తెంచు వానర♦ప్రతతిఁ బట్టి
మొనసి యొండొకటితో♦మోఁదునుతన్ను, నలఁచును ద్రుంగును♦నమలి యుమియుఁ
ద్రెంచును చీల్చును♦త్రిప్పి యెగురవైచుఁ, బిడిచి రక్తము మేనఁ♦దడవికొనును
నేల నడఁచివైచి♦కాల రాచును నీట, ముంచును నిప్పున♦నుంచుఁ గ్రుంచుఁ

తే॥ దేరునకుఁ గొట్టు జలనిధిఁ♦జేరవైచు, దిక్తటంబులఁ దవులంగఁ♦దివిరివైచుఁ
బొదల ద్రోఁకులఁబడవైచుఁ♦గుదియనైచుఁ, బర్వతంబులఁ బడవైచుఁ♦బొఱిగొనైచు.

ఉ॥ ఖేచరపాళి భీతిఁ గలఁ ♦ గెఱ మలఁగెఱ దొలఁగెఱ వియత్థ్సలిఁ
వేచెను కంకగృధ్రములు ♦ పీనుఁగులం దిన మూఁకమూఁకలై
మోచిన కొండలెల్లఁ బొలి ♦ వోయెఁ గృతాంతుఁడు సాధ్వసంబునం
జూచెను కుంభకర్ణుఁడు వ ♦ సుంధరఁ గోఁతులఁ జక్కడంపఁగన్. ౧౨౪౬

చ॥ విసరుట కొక్క ఱాయియును ♦ వృక్షముఁ జిక్కదు నేఁడె తెచ్చుకొం
డెసకమునఁ శుభంబు లుడ ♦ యించెను రండని వానరౌఘముల్
వెసఁ గొని తెచ్చి కొట్టినవి ♦ వేసిన ఱాలు గిరుల్ కుజంబు ల
క్కసపడకుండ దైత్య్య భుజ ♦ కాండము లోర్చె నహాయనఁ సురల్.

ఆ॥ విసరుఱాలు మట్టి♦పెళ్లలుఁ దరుగిరుల్, నుగ్గునూచ మగుచు♦ద్రుగ్గిపడఁగ
వైవ నివియులేక♦వానరుల్ పండ్లీల, కఱచి డాసి త్రుళ్లి♦తెఱలినారు. ౧౨౪౮

ఉ॥ కొందఱు గుంపుగూడి యొక♦కొండను ద్రావలెడి పిట్ట తెట్టిలఁ
చందమునంది వానిపయిఁ ♦ జయ్యన నెక్కుచుఁ గేలునొవ్వఁగాఁ
గందఁగ గ్రుద్ది అక్కి పెడ ♦ కాటులు వైచి ఫలంబులేక చే
యం దగ నెద్దియుం గనక ♦ యంతటఁ బొతిరి మూలమూలకున్.

తే॥ నీలుఁడొక గొప్పమల నప ♦ లీలనెత్తి, నిప్పు లురలంగ గిరగిరఁ♦ద్రిప్పివైవ
శూలమున దానిఁ బొడిచేసి ♦ లీలనవ్వోఁ, గుంభకర్ణుండు వానరుల్♦కుతిలపడఁగ.

తే॥ అవల నొకగిరివైచియు♦వ్యర్థమైనఁ, గపులు గలఁగుదురని శతాం♦గమున కెదురు
నడచి పిడుగును మించిన♦పిడికిలిగొని, కుంభకర్ణుని పొడిచెను ♦ కుతలమదర.

ఉ॥ చేతులు కాలునొచ్చి తన ♦ చేతలు వ్యర్థముగాఁగ నీలుఁ డు
ద్ఘాతము సెంది కూలఁ దన ♦ దాపలికేలను తాఁచె దైత్యుఁ డా

భూతముచేత నీలు నను ♦ కాండము తల్లడమందె నాయుధో
పేతుఁడుగావి శూలమున ♦ వ్రేయఁడు నిర్జరవైరి పాడిమై. ౧౭౫౭

చ॥ అదిగని యంగదుండు రభ ♦ సాతిశయంబున వార్ధినుండి బె
ట్టిదమగు కొండఁదెచ్చి పుర ♦ డించి నిశాచరుఁ డీల్గెనంచు స
మ్మదమున వానరావళులు ♦ మానుగ గంతులు వెట్ట వైచె న
ప్పుదిలుఁడు తాఁచె దానిఁ దన వామభుజంబున దైత్య లార్వగ్ర.

తే॥ తాఁప నకొక్కండ ముక్కలై ♦ధరణిఁ బడియె, నేది తెరువని హరులు పెం♦ పేది పఱవఁ
బారిమె ముందుంచు పాదంబు♦ వెనుకఁదివక, యక్కసును తానుగా నిల్చె♦నంగదుండు.

తే॥ కుంభకర్ణుఁ డంత నమోఘు♦ ఘోరనిశిత, వ్రజదండ మెడమచేతఁ♦బట్టివై చెఁ
బ్రాణములు వీడఁగలవని♦పలికి దాని, నంగదుడు పట్టుకొనె వేల్పు♦లభినుతింప.

క॥ పట్టిన దండముఁ ద్రిప్పుచు, దిట్టండగు కుంభకర్ణ తీపి ♦ యుసుఱులక్
నెట్టన గొనియెదనని పిడు, గట్టులు మిడుఁగుఱులు సెదర ♦ నతనిం డాసెన్.

చ॥ కదిసిన వాలిపుత్రకుని ♦ కర్బురవర్యుఁడు గాంచి చావఁగాఁ
బదరెడు వానఁ బోఁదుఁడవొ ? వాలిసుతుండవొ ? లంకయందు ని
ప్పు దవులఁబెట్టి రాక్షసుల ♦ పొంకమడంచిన వాయుజుండవో?
కొదుకక తెల్పుమా? యనఁగఁ ♦ గోరిక నంగదుఁ డంత నిట్లనున్.

మత్త॥ వాలపాశముతోడ రావణుఁ ♦ బట్టి దిక్కులఁ ద్రిప్పు నా
వాలిపుత్రుఁడ రామభక్తుఁడఁ ♦ బంతమారఁగ నిన్ను నా
వాలమందునఁ జుట్టి రాఘవు ♦ పాదసన్నిధిఁ జేర్పఁగా
లీల వచ్చినవాఁడ నం చద ♦ లించి పల్కఁగ దైత్యుఁడున్. ౧౭౫౮

చ॥ మఱుఁగున నిల్చి నీజనకు ♦ మ్రందఁగఁజేయు మహోపకారికిం
బెరసిన నూడు దీర్చి మఱు ♦ మేలొనరింపవయేని లోకు లె
ట్టెఱిఁగిరమ్ముతో హసింపరె? వ్ర ♦ వీణతఁ జేసితి మంచికార్యమే
తెఱఁగరు లైన శూరులు ను ♦ తింపరె దీనికి నిన్ను ? బాలకా!

మ॥ వడి నీలావును వానరుల్ పొగడ నక్♦వాలంబుతోఁ జుట్టి వెం
బడిఁ గొంపోవఁగఁ గాదుగాని సుమనో ♦ వక్షస్థలుల్ గ్రుమ్మ వె
ల్వడు శూలాగ్రమునందు గ్రుచ్చికొని వ్రే♦లక్ మింటిపైకెత్తి ని
న్నడరక్ లంకకుఁ గొంచుఁబోవుటకె నీ ♦ యభ్యాగమం బర్భకా!

ఆ॥ అనుచు నుతిమిచూచి♦యా కుంభకర్ణుండు, చేతవ్రేయ నూఁతు ♦ చిదురలగుచు
వ్రజదండ మవనిఁ♦బడిన నంగదుఁడును, కినుక నాఁపలేక ♦ కేలుసాచి ౧౭౬౧

ఆ॥ పొడిచి కూల్తు ననుచు♦మెడవంచి దుముకంగ, ననురవరుడు శీర్ష♦మడఁగఁ బొడిచె
వానిపోటుతోడ ♦ వాలిపుత్త్రుఁడు సోలి, నేలఁగూలె నాంజనేయుఁ డడ్డె.

ఉ॥ వెండియుఁ గుంభకర్ణుఁడు క♦పిప్రభు పుత్త్రుని ఱొమ్మునగాఁడఁ జే
నుండిన శూలమ్ము విసర ♦ నుజ్జనసేసెడు నంతలో నగం
బొండు వహించి వాని శిర ♦ ముగ్రత మోఁదుచు సింహనాద ము
ద్దండతఁ జేసి వాయుజుఁడు ♦ దాశరథి స్తవ మాచరింపఁగన్. 1-193

క॥ తలపై మఱియొక తలవలెఁ, జెలఁగు మలను చేతఁగొనుచుఁ ♦ జిందఱతోఁ గ
ర్వలిసుతు ఱొమ్మున సమ్మెట, వలెఁ దగులఁ వైచి దనుజ ♦ వర్యుం డార్చెన్

ఆ॥ అపుడు కీశవీరు ♦ లంజక యంగదుఁ, గొనుచుఁబోవ గొప్ప ♦ కొండఁ గొనుచు
హానుమ కుంభకర్ణు ♦ నదటున నీక్షించి, పన్నిదంబు చఱచి ♦ పలికె నిట్లు.

క॥ వైచెద నీపై దీనిని, నీచేవయు నెల్లవారు ♦ నియతి నెఱుఁగఁగాఁ
దోచితివేనియు నీతో, నేచి దురము సలుప కవలి ♦ కేగెదఁ జుమ్మీ. 1-194

క॥ అన విని దనుజాధీశ్వరు, ననుజుఁడు రదనముల కాంతు ♦ లడరఁగ నగి నీ
పెనుమల నను సోలించిన, నని గెలిచినవాఁడ వగుదు ♦ హానుమా! వినుమా!

చ॥ అనుటయుఁ బిన్ననవ్వు నగి ♦ యాశుగపుత్త్రుఁడు నీవు చేవ గ
ల్గిన దనుజుండవేని తమ ♦ కింపక నిల్వుము నిల్వలేనిచోఁ
జనుము రణస్థలిఁ విడిచి ♦ చయ్యనఁ బ్రాణముతోడ నంచు వై
చినఁ జలియింప కల్లి నిలి♦చెఁ భుజమొందఁగఁ జూపి దైత్యుఁడున్.

చ॥ తిరుఁడయి నిల్చి బాహుల వి♦దిర్చిన నమ్మల వేయి వ్రయ్యలై
ధరణిని రాలఁ గాంచి నయ ♦ దాంతుఁడు మారుతి వీని చేవకుం
బరిమితి లేదు రాఘవుని ♦ వాఁడి శరంబులె చీల్పఁజాలుఁ గ
ర్కురుని భుజాంతరంబు నని♦పోయెను దవ్వుగ వీడి యాస్థలిన్. 1-195

సీ॥ డెబ్బది వెల్లువ♦లుబ్బునఁ దాఁకి చ, చ్చినవారు పోవ శే♦షించియున్న
వానరు లందొక♦రేనియు మిగులక, క్రూరుని శూలమ్ము♦కొఱ్ఱునందు
కెడయుదు రని యొక♦గడియలో జగములు, కలఁగునం చమరులు♦తలఁగినారు
తాఁకినవారిలో♦దర్పించి గెలిచిన, వారు నొప్పించిన♦వారులేరు

తే॥ కదనరంగంబునం గుంభ♦కర్ణుఁ డడరి, యొక్కఁ కపిజాడయైన లే♦కుండఁ జేసి
బట్టబయలున విహరించి♦పౌరుషమునఁ, గీర్తికిం గ్రొత్తఁదనము గ♦ల్గించె నాఁడు.

తే॥ దుర్దముండగు కపివీర♦మర్దనుండు, కుంభకర్ణుండు తిరిగిన♦గొప్పబయలు
మున్నగస్త్యుఁడు గ్రావఁగాఁ♦జెన్నుతఱిగి, యడఁగినట్టి పయోరాశి♦ననుకరించె.

మ॥ యమరాడ్భీకరుఁడైన దైత్యుఁడు మహో ♦ హంకారుఁడై కీశ బృం
దము చావంగని రామలక్ష్మణులు యు ♦ ద్ధక్రీడఁ గాంక్షించి రం
గమునందే కలరా? యెచ్చెగిరి? మఱో ♦ క్కిం డున్నదే లంక? ద
ర్పమునఁ గారొకో? యంచుఁ దా భుజము లా ♦ స్ఫాలించుచుం గర్జిలెన్.

—: లక్ష్మణ కుంభకర్ణుల యుద్ధము :—

తే॥ తరులు గిరులును శూలును♦తగ్గిపోయెఁ, గోఁతిమూఁకయు సగముపైఁ♦గ్రుంగిపోయె
ననుచు ఖచరులు చింతింప♦విని చిరాకు, గొనుచు సౌమిత్రి తన్ను పే♦రొక్కనుచుఁ దాఁకె

మ॥ రణరంగంబున నిల్చి లక్ష్మణుఁడు ధ ♦ ర్మం బెక్కు గావించుచున్
గుణరావం బొనరించె నూడిపడ ర ♦ క్షోదార కంఠస్థలీ
గుణ సంఘుంబులు కర్ణభేరు లగలన్ ♦ క్షోణీధరంబుల్ ప్రతి
ధ్వణముల్ సేయఁగ భూతజాలము మహో ♦ త్కంపంబునం బొందఁగన్

చ॥ పరపిన లక్ష్మణ ప్రదర ♦ వారము నింగిని భూమిఁ గప్పుచున్
దెఱపి యొకింతలేక కడు ♦ తీవ్ర దురంత రుషా క్షుధార్తమై
యెఱకలతోడ నోట వడి ♦ నింగల ముమ్ముచుఁ బోయిపోయి య
మ్మొఱకుల రక్తముల్ వెగటు ♦ పుట్టఁగఁ ద్రావెను కెక్కి క్రక్కుచున్.

తే॥ తలలఁ ద్రెంచుచు నవ్వాల♦దాఁకొఁ గొన్ని, తలల నొందిన రీతిని♦తనరికొన్ని
కడలకుం గొనిపోయెను♦కరుల దూసి, యసురులం దూసి యవ్వలి♦కరిగెఁ గొన్ని.

తే॥ మెఱుపుగుంపుల్ కైవడి♦మెఱయు పైఁడి, మొనలతూపులు పఱచి య♦మ్మొనను గలుగు
దనుజ ముఖ కంఠ భుజ భుజాం♦తర మహోరు, జాను జంఘా చరణ పృష్ఠ♦సమితినఱకె.

సీ॥ మొదలనుండిన వారి♦మూములఁ దూఱి వె, న్కలఁగలవారి వీఁ♦పులను దూసి
భేరుల కన్నులఁ♦దూఱి కాహళముల, నాళంబులం బొఱి ♦ కాళ్ళెపట్టు
వారి చేతులఁద్రుంచి♦వారణ కంఠముల్, తఱిఁగి తేరులఁ గూల్చి♦నటికి హారులఁ
జూచిన కన్నులఁ♦జొచ్చి యేచిన కంఠ, ములఁ ద్రెంచి కడుపులఁ♦గలఁచి వ్రచ్చి

తే॥ దంతములు రాలవాలహ♦స్తములు వ్రీలఁ, గాళ్లువిఱుగఁగన్నులు వోవఁ♦గరులగిరుల
కరణి దొరలించి సౌమిత్రి♦కాండచయము, లెల్లెడం దామయై యిట్టు♦లేపుమీఱె.

ఉ॥ నేలను మింటిపై జరుగ ♦ నేర్చిన వారువముల్ నిరంతర
జ్వాలలు గ్రక్కుచున్ వెడలు ♦ బాణ పరంపర నాట బమ్మెరం
గూలెను కొన్ని చుట్టికొని ♦ కొన్ని మడంగెను చాఁపకట్టుగాఁ
దూలెను కొన్ని నెత్తుటను ♦ దోఁగుచు వ్రాలెను కొన్ని ధాత్రిపై

ఉ॥ పెక్కు శిలీముఖమ్ము లొగిఁ ♦ బెక్కు విధమ్ములఁ దాఁకి నొంపఁగా
స్రుక్కెను రథ్యపాళి రథ ♦ చోదకు లీల్గిరి స్యందన స్థితుల్
మ్రక్కిరి రక్తవాహినులు ♦ ప్రబ్బి రథమ్ములఁ ద్రోచుచుండఁగా
నొక్కటఁ బోవుఁ బోవ మొక ♦ యోజయుఁ డెన్నను లేక యయ్యెడన్.

తే॥ విధిని పోలిన నారాచ♦వితతి గ్రుచ్చు, కొన్న వియుఁ ద్రెంచినవియును♦కూల్చినవియు
రక్తఘటమువంటివి రక్త♦సిక్తమైన, తలలు మస్తిష్క పంకంబు♦పొలుపుదాల్చె.

తే॥ పొడిచి త్రోచిన♦వడువునఁ బడిన తలలు, తుడుములం బడు జల్లుల♦తోయ మొండె
సర్వ లోకనాయకుని వి♦జయ మహోత్స, వమున కుంచిన మొలకల♦పాలిక లన.

క॥ శరములు నొసళులఁ దగులం, గిరగిర వడిఁదిరిగి కరులు ♦ గీపెట్టుచు వా
నరసైన్య మసురసైన్యము, నరయక యరిగిన దెపోక♦యై యొడచొచ్చెఁ. ౧౨౮౩

ఉ॥ ఆమని మీన కేతసుని ♦ యందము నొందిన సుందరుండు శ్రీ
రాముని తమ్ముఁడేయు ప్రద♦రమ్ములు త్రుంపఁగ యామినీ చర
స్తోమము లేసినట్టి పలు ♦ తోయము లందిన కైదువుల్ రజం
బై మహిరాలె రిక్కలు ర ♦ యంబున రాలిన చెన్నుదోఁపఁగన్.

తే॥ కఅకుటమ్ములు శ్రేణులై ♦కరుల హారుల, తలలఁ దూఱి తోఁకలడుప్పి♦యిలనుగూల్చి
సిడము లూనిన దడములఁ♦జెండి యరద, ములను దొలిచి జరీన న♦వ్వలికినేగె.

మ॥ తలఁగించుఁ సుఖదుఃఖ సంచితముఁ ద ♦ త్త్వజ్ఞాన మంచాడు పె
ద్దల వాక్యంబునఁ బాపముం దొలఁచు శు♦ద్ధస్ఫార వీరత్వమ
లలితార్థం బుపలక్షణా విధిని సం ♦ లక్షింపఁగా నయ్యె నై
త్యులకు న్నాక వరాంగనా సుఖ విభూ♦తుల్ మించి చేకూరుటన్.

ఉ॥ పాపులు రక్కసుల్ భయద ♦ వాత్యవలెం జెలరేఁగి రాఁగ నా
తూపులు వహ్నిగుచ్ఛముల ♦ తోయమునం బురడించి పైఁబడం
గోపులుగాఁగఁ గూలిపడి♦కుత్సితులెల్లరుఁ జేరుచుండఁగా
నేపున నిండకుండు దివి ♦ కెచ్చుగఁ బల్క నొకండు గల్గునే? ౧౨౮౨

ఉ॥ ఒక్కరి పాదముల్ మఱియు ♦ నొక్కరి చేతులు వేఱు పొట్ట లిం
కొక్కరి శీర్షముల్ దొరకు ♦ నొక్కొక యంగము లక్ష్మణాస్త్రముల్
చిక్కిన యంతవ ట్టురులు ♦ చిక్కని యెద్దడిచే వడిం గొనెన్
ఒక్కొకచోట యాచకుఁ డొ ♦ కొక్క పదార్థముఁ గూర్చుకైవడిన్.

ఉ॥ కొందఱి ముక్కులన్ మఱియుఁ ♦ గొందఱి వీనులఁ గొంద ఱంఘ్రులన్
గొందఱి దీర్ఘహస్తములఁ♦గొందఱి కన్నులఁ గొన్న బాణముల్
పొందిక విద్యయున్ ధనము ♦ భూస్థలిఁ బెంచు కవిప్రకాండ సం
క్రందన వాగ్విరాజిత ని ♦ రంకుశ ధార విధాన వర్తిలెన్

చ॥ అనువుగ ధర్మదేవతకుఁ ♦ బ్రాణముఁ బోలిన లక్ష్మణుండు గు
ప్పిన విశిఖాలిచే నసుర ♦ వీరులు దూఁగి క్షుణంబు నిల్చినన్
గనఁబడు మిత్తియే యని క ♦ కావికలై పరుగెత్తి సంగరా
వని విడిపోయి రవ్వలికి ♦ వారని నెత్తురు టేఱులం బలెన్. ౧౨౮౦

మ॥ సమరోర్వి మరణించినట్టి జనముఁ ♦ సౌమిత్రి దోర్వీర్య దు
ర్దమ పాండిత్యముఁ గన్నులారఁ గని యం ♦ తం గుంభకర్ణుండు లో

కములం దెన్నఁ బురాంతకుం డయిన శ్రీ ♦ కంఠుండు సౌమిత్రియే
సమతం బొందని మేటి ధన్వులని యి ♦ చ్చంబల్కెఁ బల్తోయముల్.

తే॥ గాలియెడఁదలకంఠె వే♦గంబుగలది, జయ విలక్షణ సింహ ధ్వ♦జంబుగలది
అన్నిదిక్కుల కేగున ♦ ట్లైన తేరు, వడిగఁ దోలించి లక్ష్మణు ♦ కడకువచ్చె.

క॥ అసురుఁడు రథ స్థితుండయి, కసిమసఁగిన నేలనుండి♦కయ్యము సేఁతల్
పొసఁగదని వాయునూనుఁడు, కొసరి నిలిచి తనభుజములఁ ♦ గూర్చుండుమనన్.

తే॥ కొదమసింగము గిరినెక్కు♦కొమరుదోఁప, నెక్కె సౌమి(త్రి వానరు♦లెలమి విజయ
నాదములుచేసి రమగులు♦మోదపడిరి, హనుమ మూఁపు రథముకంఠె♦ననువుమీఱె

తే॥ వెండికొండపై బంగరు♦కొండయట్లు, హనుమమూఁపుపై లక్ష్మణుఁ♦డలరునంతఁ
గడిమికిం దగు విలు కుంభ♦కర్ణుఁ డూని, యెక్కువెట్టి గుణధ్వని♦యెనఁగఁజేసె.

ఉ॥ రాముని తమ్ముఁడీవు మఱి ♦ రావణు తమ్ముఁడ నేను మింట సం
గ్రామము చూడ వేలుపులు ♦ కాంక్షను వచ్చిరి ధర్మపద్ధతిన్
హామిక మీఱి గౌరవ బ ♦ లాతిశయంబులు వెల్లడించుచున్
భీమగతిం దురంబు జర ♦ పింతము వీరులు మెచ్చునట్లుగన్. ౧౨౯౬

ఉ॥ మా కులభూషణం బయిన ♦ మానిని ముక్కును గోసినట్టి వీ
రా! కలుషాత్మ! యీచెలి న ♦ హంకృతిఁ గొప్పుఁ గదించు హస్తముల్
గాకులు మెక్కఁ(ద్రుంచెద న ♦ ఖండ పరాక్రమశాలి వైనచో
లోకులు మెచ్చుఁ గాచికొను ♦ లోపములేకని కాఱులాడఁగన్. ౧౨౯౭

చ॥ బలమె శరీర మండె నన ♦ భాసిలు లక్ష్మణుఁ డల్లనవ్వి నీ
పలుకులకున్ నదుత్తరము ♦ బాణము లిచ్చునుగాక (పల్లదం
బులకు సు వీర్యసంపదలు ♦ (బుంగఁగ నుత్తరమీయ మీవలెం
బలుకఁగ నేర్వలే దనుడు ♦ బాఢ రుషా కలితాత్ముఁడై వడిన్.

ఉ॥ కన్నుల నిప్పుకల్ దొరఁగ ♦ గాటముగాఁ బరికించి ఖేచరుల్
మిన్నగలెం బెడిల్లు మని ♦ మేదిని కొండలు పిండియయ్యె నం
చెన్ని కలంగ వింటఁ బదు ♦ నెన్మిది తూపులు గూర్చి యేయఁగా
నన్నిటి నేసి కూల్చెఁ గమ♦లాప్తకులుం డచలాభ ధీరుఁడై. ౧౨౯౯

తే॥ అంతఁ గుంభకర్ణుఁడు నిర్జ♦రాంతకంబు, (బహ్మదత్తంబు బహుళరూ♦పకమునైన
ఘోరశర మభిమంత్రించి♦కూర్చియేసెఁ, జతురుఁడవ యైన మరలింపఁ♦జాలుదనుచు.

తే॥ కన్ను మేర దూరంబది♦కాండవృష్టి, గురియఁ గాంచిన సౌమి(త్రి♦కొండొకవడి
నరసి యొక దివ్య శరమున♦నటికివైవఁ, బెక్కు తూపులతో నది♦పుడమిఁబడియె

ఉ॥ వాఁడిమి వేగముం గలుగు ♦ బాణములం బదిరెంట మారుతిం
భోఁడిమి తగ్గనేసి యిరు ♦ ముల్కుల లక్ష్మణు నొవ్వఁజేయుచున్

వేడిమిమీఱి నూఱులుగ ♦ వేలుగ నొక్కొకసారి గూర్చి యా
తేడి మొలంకువం గనిన ♦ దిట్టరి కప్పె క్షణంబునన్ దిశల్. ౧౩౦-౨

చ॥ దిశలను గప్పు బాణవిత ♦ తిం (బతి బాణములేసి లక్ష్మణుం
డసమునఁ దూల్చి నెవ్వడి ర ♦ థాంగములన్ విఱుగంగఁ గొట్టి క
ర్కశ విశిఖంబులం బరపి ♦ రథ్యములైన పిశాచ వాజి సిం
హ శగభ వారముం జదిపి♦యయ్యసురో త్తముఁ గొట్టి నొవ్వఁగన్. ౧౩౦౩

మ॥ పరివేషంబు నశించి నట్టి తెఱఁగై♦భగ్నంబుగాఁ గూలె న
య్యరదం బప్పుడ చచ్చె సారథియు ని♦ష్వాసంబు నింద్రాయుధ
స్ఫురణంబున్ మదిఁ గొల్పి త్రుంగె విబుధుల్♦పూరించి రథ్యంబులన్
శరముల్ త్రుంచెనో ? మంత్రమో ? యనుచు నా♦శంకించి రప్పట్టునన్.

మ॥ విరథుండై విగతాస్త్రచాపుఁడయి య ♦ వ్వీరుండు ధైర్యానుజుం
డురు కోపంబున వేఁగి లక్ష్మణు నసు ♦ వ్యూహంబు నేఁ డాని నం
గరముం బూర్తి యొనర్తునంచుఁ గొనియెన్ ♦ దర్పించి ముల్లోకముల్
పరఁగన్ గెల్వఁగ నిల్పి చిహ్నమనఁగా ♦ భాసిల్లు శూలంబొగిన్.

క॥ వనధివలె వేఁగి రావణు, ననుజుఁడు లంఘించె ధరణి ♦ యదరఁగ వానిం
గని సౌమిత్రియు మారుతి, ఘన భుజములనుండి దిగియె♦గరువం బెలయన్.

తే॥ తమ్మునకుఁ దోడుగా మున్ను ♦దశముఖుండు, పంపుసేనకు నినుమడి♦పంపనపుడు
తత్పృతన సాయుధంబయి♦తరలివచ్చి, యల సుమిత్రా కుమారు ము♦న్న లనికొనియె.

క॥ వానరులు కలఁగఁబాఱఁగ, దానవ చక్రంబు వచ్చి♦తలపడఁ గని రా
మానుజుఁడు చొచ్చి కలఁచుచు, మానక యెనరేఁగె మారి♦మసఁగిన కరణిన్.

ఉ॥ మోదుగువంటి కేశచయ ♦ ముల్ నయనంబులు నొప్పుచుండు (క
వ్యాదుల శీర్షముల్ కరుల ♦ హస్తములున్ దురగాంఘ్రులున్ రథాం
గాదులు దొర్లుచుండ రుధి ♦ రాపగలెల్ల శవంబు లడ్డు క
ట్టె దగులంగఁ (ద్రెంచికొని♦యంబుధిఁ జొచ్చెను వన్నె మాఱఁగన్. ౧౩౦౬

తే॥ చక్ర తోమర శూలాది♦సాధనములు, యామినీచరుల్ వైవ రా♦మానుజుండు
నడుమనే కూల్పఁ దున్కలై♦పడిన వాన, విఱిగి కూలిన కైదువుల్♦పెక్కులయ్యె.

తే॥ హార కుండల మకుట కే♦యూర కటక, వితతి లక్ష్మణ సాయక♦విద్ధమగుచు
ఖండఖండంబులై మింటి♦కడకు నెగసి,యినహిమాంశుబింబతిమా♦రొక్కి వెలింగె.

క॥ సిడములు వింజామరములు, గొడుగులు కేడెములు పీలి♦గొడుగులు విండుల్
సుడిసెడు నెత్తురుటేఱులఁ, బడ నీఁదెడు భూతగణము♦(ప్రక్కలఁ(దోఁచెన్.

—: సుగ్రీవ కుంభకర్ణుల యుద్ధము :—

తే॥ లక్ష్మణునకు దానవసేన♦లకును మిగుల, ముమ్మరంబగు పోరిట్లు♦మొనయుచుండఁ
గుంభకర్ణుండు గని కిక్కఁ♦గొప్పరింప, భానుసుతుఁడు వానికి నడ్డు♦పడియెఁ గడిమి.

తే॥ అసురభుజములు విఱిగిన ♦వని తలంపఁ, దగిన తీరున ఘన పర్వ♦తంబువైవ
దానినుండి భూమికి జాఱు♦నేనుఁగులను, సేనలోని యేనుఁగులు భం♦జింపఁదివిరె.

తే॥ కొండచిలువలు పెక్కులం♦దుండి జాఱి, మదకరులఁ గవ్వికొనె నట్టి♦మలను పట్టి
కరతలంబున నక్కుంభ♦కర్ణుఁడుంచు, కొనియె దాన రాకాసుల♦గుంపుమనియె.

తే॥ అలవిలేని బలుఁడు రావ♦ణానుజుండు, కోతిజోడ ! నీవైచిన♦కొండ యిదియె ?
యనిపరిహసించి పిసికి యు♦ప్పనుచునూఁదె, వేల్చు లదిగని మిక్కిలి♦వెఱగొనంగ.

తే॥ భానుసూనుఁడు మఱియొక♦పర్వతంబు, వెదకుచుండ రావణుతమ్ముఁ♦డుదుటుతోడఁ
జంపుమనఁ దపస్వుల శాప♦నరణినడరు, తన త్రిశూలమ్ము గుఱిచూచి♦తూఁకవైచె.

ఉ॥ కాంచిన వారలెల్లఁ గపి ♦ కాంతుఁడు క్రమ్మఁదెను క్రమ్మఁదే గావఁదే
యంచును మొఱ్ఱవెట్ట వడి ♦ నాశుగపుత్త్రకుఁ డడ్డువచ్చి యే
తెంచు త్రిశూలముం దిగిచి ♦ తేకువ జానువునూఁది వంచి శా
వించెను తుండ్లుగా; నిడుమ♦వ్రీల్పని దాసుఁడు దాసుఁడే భువిన్ ? ౧౩౯

తే॥ జానకీదేవి సౌందర్య♦మూని రామ, విభుఁడు మిథిలలో శివువిల్లు♦విఱుచునాఁడు
పుట్టినట్టి రావమె నాఁడు♦పుట్టె గాఁడ్పు, పట్టి దైత్యుని శూలంబు♦పట్టి విఱువ.

మ॥ తన శూలంబు వృథాచనంగ హనుమ ♦ ద్దార్ఢ్యంబు చింతించి నీ
ఘన బాహాబల మన్నిచోటుల నమో ♦ ఘుంబై మహాకార్యముల్
పొనరింపం దగియుండ నుద్భటుఁడవై ♦పొల్పారుచున్నావు నీ
కెన యెవ్వారలు ? పోరుదేని విను నీ ♦ యిష్టంబ కావించెదన్. ౧౩_౨౦

తే॥ అనిన కుంభకర్ణుని గని ♦ హనుమ పలుకుఁ, గలఁకు గావింపనని తొ ల్లఁ♦బలికి పిదపఁ
బోరు నీతోడఁ బూనుట♦తీరుగాదు, వలదటంచుఁ దొలంగి య♦వ్వలికిఁ జనియెఁ.

క॥ శూలము విఱుగఁగఁ బెర కర, వాలము లేకయును కలఁత♦వడక నిలిచె హిం
సా లాలసుండు వానిం, దూలఁగఁ గపిరాజు వొడిచె♦దోర్బల మెసఁగన్. ౧౩_౨_౨

క॥ నొవ్వక రావణు తమ్ముఁడు, నవ్వి మదము నేఁటితో న♦ణంగు ననుచుఁ దా
నువ్వునఁ గేలం జాఁచుచు, నవ్వలికిం బోవనీక♦యడ్డముపట్టెన్. ౧౩_౨౩

క॥ ఇరువురు వలయాకృతిగాఁ, దిరుగుచు దొరకుచును దొలఁగఁ♦డిక్కుచును పర
స్పర ముష్టుల నోళ్లను నె, త్తురు గక్కుచు సొలపులేక♦తుంగని కడిమిన్. ౧౩_౨౪

క॥ అదలించుచు హుంకృతులం, గదలించుచు బలిమిఁ బోరు♦కడఁకం దనుజుం
డదిమెను సుగ్రీవు నతం, డెడ నొవ్వఁగ సొలసి స త్త్వ♦హీనుండయ్యెన్. ౧౩_౨౫

ఆ॥ దురము ముగియు నేటి♦తో నాయకుఁడు లేని, సేన చెదరు ననుచుఁ♦జింతచేసి
సైశ్రవసుఁడు ప్లవగ♦వర్యుని గొని లంక, దెసకు నడచెఁ గపులు♦దిగులువడఁగ.

తే॥ ఒకటఁ దల్లిని డేగ త♦న్ను కొనిపోవ, నడలు పక్షిపిల్లలవలె ♦ హరిగణంబు
బెగ్గలించుచుఁ జేతులు♦పిసికికొనుచు, నూర్పుపుచ్చుచు నేడ్చె దై♦త్యులుచెలంగ.

తే॥ చెమటపోసి నాలుక యెండ♦నమరులెల్ల, విన్నఁబోయిరి మనసుల♦విసిగికొనుచు
నెడఁద లెరియంగ నుత్సాహ♦మడుగువట్టఁ, గ్రుంగి తపియించి కుమిలెఁ బ్ల♦వంగకులము.

తే॥ మనసు నుడికించు కోపంబు♦గొనిన కుంభ, కర్ణు డప్పుడు రావుపు♦కరణి నుండె
భాస్కరసుతుండు గ్రసియింపఁ♦బడిన చంద్రుఁ,బోనివాఁడయి తేజోవి♦హీనుఁడయ్యె.

తే॥ దానవుని కటిమేసిపై♦భానుసూను, మేను తగ్గుచు హెచ్చుచు♦మేఘమందు
డాఁగుచును వెలివడుచును♦డాలుచూపు,కలువఁజేని బింబంబనఁ♦గాసఁబడియె

క॥ తనతో దుర మొనరింపన, యని పంతము లాడినట్టి ♦ హనుమానుం డా
దనుజన్మఁ బ్రతిఘటింపక, వెనుచనియెను మనసు పెక్కు♦విధములఁబోవ.

క॥ వనచరవిభుఁ దనమూఁపు ప, యినుంచుకొని కుంభకర్ణుఁ♦డేగుచునుండ
మనకింకఁ బ్రభుఁ డెవండని, యినకులు పాదముల వ్రాలి♦యేడ్చిరి ప్లవగుల్

తే॥ నీల నీరద శ్యాముఁడు♦నిప్పుకంటె, నెఱ్ఱనైన కన్నులతోడ♦నిషుధిఁ దొడిగి
ధనువు సజ్యంబు గావించి♦త్వరితగతిని, త్రుటిని పటి తెంచి నగరి వా♦కిటికివచ్చె.

క॥ నానెయ్యుని నాప్రాణము, జానునఁగొని కోటదాఁటి ♦ జరగిన మోసం
బౌనని రాఘవుఁ డమ్మల, వానం గురియించి వాని♦పథ మరికట్టెఁ. ౧౩౩౪

క॥ శరములు గగనము గప్పఁగ, మఱుఁగయ్యెను దిక్కు లెండ♦మలయదు లోనఁ
జరుగఁగలేవయ్యె వియ, చ్చరములు సైతంబు దాఁటి♦శర దుర్గమ్మున్. ౧౩౩౫

తే॥ నెవ్వడిం జను నయ్యామి♦నీ చరుండు, తెరువు విడువక కుప్పలు♦తిప్పలగుచుఁ
గడకు నిండిన బాణదు♦ర్గంబు చూచి, దీని దాఁటంగ నరుదని♦తిరిగి కాంచె.

తే॥ కాంచి పద్మాకరము కాలుఁ♦గేలు మొగము, కనులు కలుగఁ బూచి సొబగు♦
ధనువునూని
నడచి వచ్చెనా యన నొప్పు♦నలువుకాని, బురుష మోహాను శ్రీరామ♦భూపుఁగాంచె.

ఆ॥ మూసియున్న నోరు♦పొగల వెల్వఱిచెను, పెదవు లదరెఁబొమలు♦వికృతి నందెఁ
గనులు నిప్పు లుమిసె♦గర్జనమునఁ గొండ, లగల మాటు మ్రోఁగె♦నవని వడఁకె.

ఉ॥ వాలి కబంధులం జెనయు♦వాఁడని యెంచి కపీంద్రుఁ గావఁగాఁ
బోలును నన్నెదిర్చితివి ♦ పోరునఁ గీరితి రాదటంచు నే
మ్రొలుపలేదు నీయనుజు ♦ మారుతి వానరనాథు; నిన్ను యీ
యీలమునం జయించి యశ ♦ మందఁగ నారయుచుంటి నెల్లెడ. ౧౩౩౯

చ॥ వెదకుచుండ నీబలము ♦ వీఁగి దిగంతము దాఁకఁబాఁతె వే
యొదిఁగెను నీదుతమ్ముఁడు మ ♦ హోద్ధతితో నెదిరించి వాయుజుం
డదరెను వాలిపుత్రకుఁడు ♦ నంకిలినొందెను చేవడక్కి మూ
ర్ఛ దొరయు వీని నెత్తుకొని ♦ సాఁగఁగ వచ్చితి వీవు దిట్టవై. ౧౩౪౦

చ॥ వనచరుఁ గావఁగాఁ దలఁచి ♦ వచ్చితివేమి? మదీయ భాగ్యమే
గొని యిటు తెచ్చెఁ గావలయు ♦ గొజ్జగ నిన్ను నలంచి యన్నకుం
జెనకిన వేదనం దొలఁగఁ ♦ జేసెద దివ్యులు చూచుచుండఁ గో
తిని గొనియున్న పట్టు విడఁ ♦ దీసిన సీతయు వీడు బంధముల్. ౧౩౪౧

చ॥ అనవుడు రాఘవుండు దర ♦ హాస వికాసిత సుందరాస్యుఁడై
యను దనుజాధమా! వినుము ♦ ప్రాణహితుం గొనిపోవు బావునుం
దునుకలు సేయనేని ఘన ♦ దోర్బలమేటికిఁ? జాపమేటికిఁ?
మొన వెనుదీయు వాఁడనయి ♦ ముట్టను కార్ముక మింతయేటికిఁ?

తే॥ అనుచుఁ గుంభకర్ణుండంప ♦ యాఁకఁ ద్రోవఁ, బూనఁ రెండమ్ములను నొసల్ ♦ పొడువనేసె
నుదుటి యమ్ములతో నెట్టి ♦ నొసలితోడ, దైత్యుఁ డరుణోదయముఁబోలి ♦ తనరె నపుడు

తే॥ ఫాలమున శోణితమ్ము ప్ర ♦ వాహమట్లు, కాఱఁ దడిసి చల్లనగాఁగఁ ♦ గపివరుండు
నిదుర మేలొక్కన్న చందానఁ ♦ గదలి లేచె, దిమ్మదిరుగంగ దైత్యుండు ♦ సొమ్మసిల్లె.

మ॥ నొసట న్నాటి వెలుంగువాని రవి సూ ♦ నుం డొప్పవీక్షించి యి
య్యసమాస్త్రంబులు రామ సాయకము లం చాత్మ్ర విలోకించి చు
ట్టెసలారంగని సర్వలోకములకుఁ ♦ హేత్వర్థమై యున్న శ్రీ
వసుధాధీశ్వరుఁ గాంచి జేయనుచుఁ జే ♦ నం బొంది యా వెంబడిఁ.

తే॥ అసురమానంబు లజ్జయు ♦ నడుగుతోడ, నూడ నాసికయును చెవి ♦ నూడఁబీఁకి
కొనుచుఁ గపిరాజు మింటిత్రో ♦ వను బిరాన, వచ్చి తనవారలకు మోద ♦ మెచ్చఁజేసె.

క॥ రవణించెఁ గపి సమూహము, రవణించె మహోద్రు లంబు ♦ రాశియు మొగుళుల్
రవణించెను వేలుపుగమి, రవణించెను పాడివేల్పు ♦ రంజిల్లు మదిఁ. ౧౩౪౨

క॥ వచ్చిన వానరనాథుని, హెచ్చిన మోదమున జాన ♦ కీశుఁడు కాంచెఁ
గచ్చఁబు మైథిలి చెఱవిడి, వచ్చిన తఱి నొందునంత ♦ పండుగు నొందెఁ.

తే॥ నొసలు పగిలించి ప్రక్కల ♦ దుసికిలిచన, రాముఁడు శరంబులేయఁగ ♦ రాక్షసుండు
చేవచెడఁగ నుగ్రీవుండు ♦ చెవియు ముక్కు, నూడఁగొఱికి కొంచేగఁ గా ♦ కున్నఁ దరమె?

తే॥ దనుజు ననుజుండు తెలివొంది ♦ వనచరుండు, కరతలమున వాఁడవ్వలి ♦ కరుగుటయును
చెవియు ముక్కు వోవు నెఱతింగి ♦ చింతనొంది, చెలియలిఁ దలంచుకొని చాల ♦ సిగ్గునొందె

తే॥ నిర్ఝరమువోలెనొడలశో ♦ ణితము వెడలఁ, గుంభకర్ణుండు ధాతుయు ♦ క్కుధర మొందు
వృష్టి గురియంగ నీఁదతో ♦ వెల్లువలను, బయలు పఱచిన చందానఁ ♦ బరిఢవిల్లె.

తే॥ పరపతిని కోరి వంచన♦పఱచినట్టి, చెల్లెలికి ముక్కుచెవు లూడె♦సిగ్గుచెందఁ
బరసతిని గోరి వంచన♦పఱచువాని,తోడులకు నట్టు లౌటలో♦దోసమున్నె ?
తే॥ తనకుఁ గలిగిన దుస్థితిఁ♦దలఁచుకొనుచు, రోసి దైత్యుండు చెంతరా♦కాసులఁ గను
నిక్కి ఖచరులఁగాంచును♦ముక్కుఁగాంచు, మునుపుగొన్న వాసినిగాంచు♦భూమిఁగాంచు

—: రాముఁడు కుంభకర్ణుని కూల్చుట :—

చ॥ చెలియలి ముక్కుఁ♦బోయె నని ♦ చింతిలు జ్యేష్ఠుఁడు కాంచుమున్నె నా
చెలియలు తగ్గ యన్నవని ♦ సిగ్గఱి డగ్గఱి చూచుమున్నె నా
చెలువఱు మోము రాముఁడు హ♦రింపుచుఁ గాంచెడు మున్నె వారికిఁ
జెలువఱఁ గర్ణనాసికలఁ ♦జెక్కెదఁ గాకని యూగవహోగ్రుఁడై. 513

చ॥ వడి నొక వాలు పల్క♦యును ♦ వారక కైకొని చేఁత చాల దం
చెడముగఁ బొఱివైవ నుడు ♦ బృందము రాలెను ఖేచరాళి పే
రెడఁదలు ప్రేవులుం గలఁగె ♦ నేచిన యీసునఁ గర్ణ నాసికల్
వడవడ నెత్తు జార్చె బహు♦భంగుల దైత్యులు పల్లటిల్లఁగఁ. 514

తే॥ మూఁడువేల పిశాచముల్ ♦ మోచితెచ్చు, వజ్ర ఖడ్గంబు వలకేల♦వారుకొనియె
వేయి భూతముల్ మోచిన♦విపుల ఖేట, కంబు నెడమచేతం గొనఁ♦గనలు తొణఁక.
తే॥ కొండఁబోలిన కుంభక♦ర్ణుండు కేడె, మెలమి నంకించి వైచి చు♦క్కలను రాల్చెఁ
గాల నేలను తాఁచి పా♦తాళభోగి, శిరములును ధరణియుఁ ప్రగుంగఁ♦జేసెఁ బెలుచ.

క॥ వీచిన ఖేటక ముఖమున, లేచిన పెనుగాలి కపుల ♦ లేపి దెసలకుం
ప్రోచిన లోఁతగు కడలియు, నేచిన మిట్టయ్యె ఖచర ♦ బృందము పఱిచెఁ
క॥ ఇతరు లెఱుఁగుటకు మున్నే, మతిమంతుఁడు రామవిభుఁడు ♦ మరలంగొట్టెఁ
శితశరమున నదిమ్ము మహా, ద్భుతముగఁ బలులాశి నా స్త ♦ మునకే మరలెఁ
క॥ డాలును నడుమనె ప్రక్కలఁ, గాలుం బో ల్దనుజవరుఁడు ♦ కాలం దన్నెఁ
గాలికిఁ గలఁగిన జలనిధి, పోలికఁ గపిసేన కలఁగి ♦ పొనుపడి చెదరెఁ 515

క॥ పోరున నెదురై పడు కపి, వారంబును ప్రత్రుంచి ర క్త ♦ వాహిను లడరఁ
గూరిచి తిరిగెడు డాలును, శ్రీరాముఁడు విఱుగఁగొట్టె ♦ శిత భల్లమునఁ
ఆ॥ పాఁపజేసి యుచ్చి ♦ పంకంబు గావించు, డాలువోయె నదను ♦ డాయదింక
వీసి నిపుడ చంపు ♦ విడువకుమని ప్రోత్స, హించె జాంబవంతుఁ♦డినకులేశు.
క॥ వానర సేనానాశము, దానవ విజయంబు బలము ♦ దర్పము భూజా
జాని గని యమునిఁ జేఁడే, వీనియెదుట నుంతు సనుచు ♦ వీఁకం దాఁకెఁ
తే॥ వాఁడివడిగల పదుమూఁడు♦బాణములను, రాముఁ డేసెను రణవిశా♦రదుఁడు కుంభ
కర్ణుఁ డవ్వాని ప్రగ్గయిఁ♦కల విధమున, రాలి పడఁగొట్టె దన కర♦వాలుచేత.

తే॥ బలిమిఁ దొడరిక వేసంగి ♦ భానుఁబోలు, తీక్ష్ణ శరముల రాముఁడు♦తివిరియేయ
నవియుఁ దునుకలై చెదరంగ♦నసుర కొట్టుఁ, జేతివాలంపుఁ బిడితోడ♦హేతులెసఁగ.

క॥ దరహసిత వదనుఁడై శ్రీ, వరుఁ డొకబాణమ్ము లాగి♦బలిమిని వీడ
గరుడుఁడు సర్పముఁ ద్రుంచిన, కరణిని త్రుంచె నది♦వాని కర ఖడ్గంబున్. ౧౩౬౬

తే॥ విలయవహ్ని యాఱఁగ నూర్పు♦విడుచు కుంభ, కర్ణుఁ డప్పుడు తనచేతి♦ఖడ్గమస్లి
యున్నదన వేఱుఖడ్గంబు♦నూని ముగిసె, ముగిసె రాఘవుఁడని యెదు♦రుగను నడచె.

తే॥ చేతఁబట్టి పట్టక మున్నె♦శిత శరమున, నరిగ కరవాలు రెండును♦విఱుగఁగొట్టి
కంకటము చొరఁగ్రూరాంబ♦కంబులేసి, యొడలు చలియింపఁజేసె న♦ప్పుడమి జేఁడు.

క॥ చారులచే జరుగు సమా,చార మెఱిఁగి రావణుండు ♦ సత్వరమున జే
వారులఁ బెక్కురఁ బంపెను, వారక తమ్మునకుఁ దోడు♦పడ నవ్వేళ. ౧౩౬౯

తే॥ దానవుని చంప నిదె మంచి♦తరుణమనుచు, మదిని రాముఁడుతలఁచిన♦యదనునందె
వచ్చె సేనయుఁ; జెడుగులు♦వచ్చినపుడ, వచ్చి తోడ్పడు సత్కర్మ♦ఫలములట్లు.

తే॥ నాల్గు విధములొందినపదు♦నాల్గుకోట్ల, బలముచ్చి దానవునికా♦పాడఁ దొడఁగె
వడిగ రండని రాముడు♦వారిఁ బిలిచి, తాఁకె మేను పూరింప ను♦త్సాహగరిమ.

తే॥ కాలమితియుఁ గాలుఁడు బహు♦కష్టము లను, మూఁడు మూలహేతువులె ము♦
న్మొనలుగాఁగ
మూఁడులోకంబుల జయింప♦మూలమైన, శూలమును కుంభకర్ణుఁ డ♦చ్చుగ ధరించె.

సీ॥ మండలీకరణ కో♦విదుఁడై రాముండు, భండనమున వీడు ♦ భల్లములకు
అట్టలు నటియించు♦టా కాదనుచు భ్రమాని, మొద్దులనుచుఁ గొండ♦బద్దలనుచు
నమరులు తలఁపంగ ♦ నాడెఁ గబంధముల్, శిరముల కుప్ప ల ♦ చ్చెరువు నించె
వ్రయ్యంగఁబడనివి ♦ ర క్తంబుచే నీడ్వఁ, బడనివి తలలతో ♦ వెడలునవియు

తే॥ నిలిచియున్న వియును తూలి♦నిలుచునవియు, జీవములతోడ దురమునఁజెలగు ♦
నవియుఁ
బాఱిపోవునవియుఁ గానఁ♦బడవు వెదకి, చూచినను మందునకు రణ♦క్షోణియందు.

తే॥ మొగము లగలంగఁ బేవులు♦దిగఁ బడంగ,రదనములు వ్రీలమూవటిం♦డ్రకఁను మించి
సుడిసి కూలునవియె కాక♦చూడఁజూడ, మేదముతోఁబోవు హస్తు ల♦మ్మహిని లేవు.

తే॥ చక్రములు వ్రీలఁ డెక్కెములు♦జాఱి నిరుసు, లూడ ముఖభాగములు సొంపు♦
వీడ హారులు
గూల రక్త మేదో మాంస♦జాలమందు, మునిగినవి కాక తిరుగు న్యం♦దనము లేదు.

చ॥ పదములు కంఠముల్ తునిసి♦వ్రస్సిన పొట్టలతోడ హేషలుం
గుదివడ హత్తి పీనుఁగుల ♦ ఖొండల కొమ్మలఁబట్టు నెత్తు పె

ల్లిదముగఁ బొఱిఁగా సుడుల ♦ లీనములై పరుగాడుఁ గాక యొ
ప్పిదముగ నంగరస్థలిని ♦ వెళ్లు తురంగము లేదు చూడఁగఁ.

ఉ॥ రామని యస్త్రనైపుణి తి ♦ రంబు నిరూపణ చేయు టెట్లగున్
నేమముతో రణంబుగను ♦ నిర్జరుల్ గలసం గనంగలే
కామెతసేయఁ జూచి రసు ♦ రాలికి స్వర్గమునందు, భ ర్తలఁ
బ్రేమను రోయు కాంతలును ♦ వేసరి కాంచిరి నెత్తుటేళ్లనే. ౧౩౨౨

మ॥ తపనుం గాంచిన మంచుపోల్కిఁ జెడియెఁ ♦ దై తేయసైన్యంబు వే
లుపులుఁ మిక్కిలి యుల్లసిల్లి రసురుల్ ♦ దుఃఖింపఁగఁ లోక సం
తపనుండౌ దనుజేంద్రు తమ్ముఁడొకఁడై ♦ దర్పంబుతో నిల్వఁగాఁ
గృప యేపారఁగ రాఘవుండు గని ప ♦ లెఁం బెంపు దీపింపఁగఁ

మ॥ వినుమా సాయుధసేన గూలె ననిలోఁ ♦ బెంపేది యొక్కండవై
కను మేలున్నదె? మా విభీషణునకుం ♦ గారంపుఁ దోఁబుట్టువౌ
టను గావించెద జీవదానమును వీ ♦ టం జేరెదో? క్రమ్మఱుం
జనుదెంతో? మఱి యిప్పుడే రణమునం ♦ జత్తో? వివేచింపుమా!

ఉ॥ తక్కుఁలు వీడలేక పిన ♦ తమ్మునిచేఁ బిలిపింప రాక లోఁ
జిక్కితి కాలు నానతికి ♦ జీవితకాలము రాజ్యభోగముల్
దక్కనివయ్యోఁ దెల్పి ఫల ♦ దంబగునే భువి మూర్ఖబుద్ధికిఁ?
దక్కక నీమదిం గలుగు ♦ దానిని దెల్పుము రావణానుజా! ౧౩౨౦

చ॥ అనవుడుఁ గుంభకర్ణుఁ డను ♦ నర్కకులంబున నుద్భవించి పెం
పున జయ శీలముల్ నయము ♦ పోఁడియుఁ బొడియుఁ గల్గు మీరు మా
యనుజకు ముక్కు గోసితిరి ♦ యట్టులె నాకు నొనర్చినార లే
యనువున నీమొగంబు గొని ♦ ప్రాణముతోడుత నుందుఁ జెప్పరే?

శా॥ మాచే వేల్పులు చుస్థినిం బొరయ దు ♦ ర్మానంబు పాటించుచుఁ
నీచత్వంబిది సీత వీడుమనుచుఁ ♦ నీతుల్ ప్రపంగించియుఁ
నాచే నన్నకు నొవ్వికూడదను వి ♦ న్నాణాంబుతో వచ్చియుఁ
మీచే నిట్లయి వెండియుఁ మరలఁగా♦నేరఁ ప్రదాహీనతఁ. ౧౩౨౩

శా॥ మీ మ స్తంబుల దీర్ఘ బాహువుల భూ ♦ మిం గూల్చి మాయన్నకుం
బేమంబారఁగ సీత నిత్తు ననుచుఁ ♦ బీరంబుతో వచ్చి సు
త్రామాదుల్ కని కేరడింప వినమ ♦ ద్వక్త్రంబుతోఁ జెల్లెలిఁ
సోమింపం దనుజేంద్రు నన్నిధికి న ♦ శ్రుల్ గార్చుచుం బోదునే?

శా॥ ఈవిట్లాడఁగనేల? ధీరుఁడవు గా ♦ వే? మానముం బొందవే?
సేవాధర్మ మెఱుంగవే? యలుపుఁలుం ♦ జిత్తంబునఁ మెత్తునే?

నావాక్యంబులు విన్మి మీశిరములఁ ♦ ఖండించియుం బిమ్మటఁ
దేవారాతి పురంబుఁ జేరఁదగునే ♦ తేజో విహీనుండనై ? ౧౩౮౮

మ॥ అనుచుఁ శూలము డా కరంబునకుఁ దా♦ నంకించుచుఁ ధాత్రి క
డ్పునఁ బ్రేవుల్ పెకలించులీల వలచే ♦ భూద్రంబుఁ గైకొంచు రా
మునకుఁ నూటిగవైవ నాతఁడును దు ♦ మ్మ్రోం డిందసీకుండఁగాఁ
దునియల్ చేసి త్రిశూలముఁ శకల సం ♦ దోహంబుగా ప్రేలిచెఁ. ౧౩౮౯

మ॥ కడలిం ద్రావఁగ మిన్ను గూల్ప ఘన ని ♦ ర్ఘాతంబులం గాల్పగాఁ
బుడమిం జీల్పఁగ మేరువుం దొలువఁగా ♦ భూలోకముం దాఁటఁగా
నడర న్నేర్చిన రామబాణతతి యా ♦ ర్యానాయకుండిచ్చు మై
తొడుగుఁ ద్రీల్పఁగఁ జాలదయ్యె మదికిం ♦ దొడ్డయ్యెఁ దచ్చిత్రముల్

ఉ॥ రాము నమోఘ బాణములు ♦ రాజ కిరీట నభేద్య వర్మముఁ
సేమముచేతఁ దాఁకియును ♦ చీల్పని హేతు వెఱింగి యంత సు
త్రామనుతుండు రాఘవుఁడు ♦ రౌద్రమహాస్త్రము మంత్రయుక్తమై
భీమబలంబునం దిగిచి ♦ భేదిలనేసెఁ గప్పుల్ చెలంగఁగఁ. ౧౩౯౨

క॥ ఆపగిది మఱువు చెడఁగాఁ, గోపంబున నినుపకట్లఁ♦గుదియంగొని యా
టోపమున రావణానుజుఁ, డేపడఁచెద నంచుఁ గాలి♦నిలకుం దాంచెఁ. ౧౩౯౯

తే॥ పరవినవి వేయిపడునవి♦పరఁగ వేయి, తొలుచునవి వేయిపొడుచుచుఁ♦బొలుచు వేయి
యిషువు లీరీతి ముసర లె♦క్కిడక భీము, బలుఁడు తిరిగెను తర్జన♦భర్జనముల.

తే॥ వీనిచే దండముండిన♦సేన బ్రదుక, దనుచు నొకపెట్టఁ బదియమ్మ్ల♦లంటనేసి
తుండములు సేయ వాఁడుమా♦ర్తండుడాలు, గలుగుడాలునుక త్తియుఁ♦గడఁకఁదాల్చి.

తే॥జడియఁ జేయఁగఁగోఁతుల♦దడముకలఁగి, పిక్కబలముచూపిన రాము♦విభుఁడు కాంచి
దనుజు బావుదండం బడి♦దంబుతోడఁ, దెగిపడఁగనేసెఁ బ్లవగు లు♦త్సేక మొంద.

తే॥తుదకుదుష్కర్మములునిఁ చె♦దుఃఖములను, ముదమునిండించెసత్కర్మ♦ములునిజంబు
లంకకును రావణునకు బ♦లంబుపేరి, చేయు తెగ రాక్షసులు కాంది♦శీకులైరి.

తే॥ తెగని చేతితోఁ దెగిన చే♦తిని భరించి, గర్జనముతో ననురవైవఁ♦గప్పులు దాని
క్రిందఁ బెక్కండ్రు మడిసిరి♦కికురుమనక, దుష్టుచెంత నెట్లుండిన♦దోసమె కద ?

చ॥ కడఁకను రాముఁ డక్కపి ని ♦ కాయముఁ గాచుచునుండఁ గాలుఁడే
కడిగొనఁ జూఱలాడుక్రియఁ ♦ గ్రందుగఁ గూలుట గాంచి సైన్యముల్
మడియును వీనిచే నిమిష ♦ మాత్రములోనని త్రుంగకుండఁ బై
నడరిన చేతికంశుఁ దెగి ♦ నట్టి కరంబున కల్కి రెల్లరుఁ. ౧౩౯౪

ఉ॥ తక్కిన వానరుల్ చెదరి ♦ తాఱుఁగ దూఁకెడి రక్త నిష్ఠురుల్
మిక్కిలి పీన్గులం దిగువ ♦ మింటఁ జరించు సురాళి భీతిమై

దిక్కతి పాఅ లంకఁగల ♦ ధీరులుఁ దక్కినవారు దిగ్భమం
జిక్కఁగ రక్కనుండు రఘు ♦ శ్రేష్ఠరుమీఁదికి దాఁకె గ్రద్దనఁ. గిరిగి

చ॥ మఱియొక చేయిగూడఁ దును ♦ మందగు నంచు సురాళి కోరఁగా
వెఱపున డాఁగియున్న జము ♦ బిమ్మిటిదీఅ నిజేత రాఘవుం
డఱనెల తూపులఁ దనుజు ♦ హస్తముఁ ద్రుంచి పయోధిలోపలఁ
మఱియొక సేతువో యనెడు ♦ మాడ్కిఁ బడం జనఁ గొట్టిదిట్టయై.

క॥ భుజకీర్తి పాఁపఁజేఁడుగ, భుజమే కవ్వముగ వేలు♦ప్పులు మును జలధిఁ
గజిబిజిఁ జిలుకఁగఁ గొను నా, రజనుగు మల యనఁగఁ గలఁచి♦రాయిడిచేసెఁ.

తే॥ జలధివై చుటచేతఁ బ♦క్షములతోడఁ, బరుగువాఱుటచే రాము♦పంపుసేత
చేతి శరములు గరుడుని♦చెనసెఁ గుంభ, కర్ణ భుజము మందరగిరి♦కరణినొప్పె.

మ॥ కనకా ద్రీంద్రముఁ దొల్చి తమ్మటముగాఁ ♦ గావించి మేఘుంబుఁ గొ
డ్పునుగాఁజేసి త్రివిక్రముండు కడఁకఁ ♦ మ్రోఁగింపఁగా లేచు పెం
దొని నా గర్జిలు కుంభకర్ణుఁ డొగి మే ♦ దోమాంస చర్మాస్థి లొ
క్కనువై దమ్మ్రగఁ జేయ వానర నికా ♦ యుంబుం గలంచె న్వడిఁ.

మ॥ కరువై యొక్కటఁ బంచభూతములు త్రుం ♦ గంజేయఁగా రాని పె
న్నురువుం గైకొని ఘోరమై యమరి ప్ర♦ణోత్తేపముం జేయు వాఁ
డును కుప్య ద్యముఁ బోలువాఁడు రిపు ధై ♦ర్యోత్సాహ సంహారి యౌ
సురవిద్వేషి పదంబొకండు తునిమెఁ ♦ సూర్యాన్వయుం డయ్యెడఁ.

తే॥ దంతములు రిక్కలంబోలెఁ♦దనరివెలుఁగఁ, గ్రొన్నెలంబోలి వెల్లనై♦కోఱ లలర
నెత్తురున నెఱ్ఱనగు నోరు♦నిగుడఁదెఱచి, యొంటికాలను డాసెను♦కుంటు చసుర.

తే॥ ఒంటికాలితో నాకస♦మంటఁ గెరిఁగి, ప్రక్కవారిని నోటితోఁ♦బట్టి మ్రింగి
వాత్యవలె సుడియుచుఁ బైకి♦వచ్చువాని, రెండవపదంబు రఘువ♦ర్యుండు నఱకె.

చ॥ కరములతోడఁ గాళ్లు తెగి ♦ కాశ్యపి క్రుంగఁగ దొడ్డకొండ వై
ఖరిఁ బడు కుంభకర్ణు ఘన ♦ కాయమునందున రెండువేల యం
పఱ వడిఁ దూఱిపోవ నొక ♦ మాత్ర చలింపక నోటనొక్క భూ
ధరముఁ బెకల్చి యూఁదె భయ♦దంబుగ వానరసేన నీల్గఁగన్. ౧౪౦౩

తే॥ పెద్దకొండను నాల్క♦తోఁ♦దద్దయెత్తి, పొలికలను మూఁడఁగా శ్వాస♦బలముచేత
విసరివైవ రాముఁడు కేలు ♦ విదిరిచికొనె, వీని బల మపారంబని♦వింతనొంది.

మ॥ దనుజుం డంతటఁ జింతనొంది యవురా ♦ దైత్యారి విల్విద్ది నే
ర్పునకుఁ వేవురు రావణుల్ గలిగినఁ ♦ బొందారఁగాఁ జాల రే
నను కాల్సేతులు కోలుపోయితిఁ దుదిం ♦ దోడ్పాటు సూపంగ నే
యనువుం దోఁప దిఁకేమనంగ నగు దు ♦ ష్టాశా మహాకోగముఁ?

తే॥ అన్నకీఁకఁ దోడుపడు నాస♦యడుగువట్ట, దిక్కులకుఁ జాఁటు నెత్తురు♦దిక్కుచూచి
ఎదుట నిలిచిన శ్రీరాము♦నెనఁగఁజూచి, కుంభకర్ణుఁ డీట్లని పలెక్కఁ♦గోప ముడిగి.

మ॥ ఒక పారావత పక్షికై యొడలి మాం ♦ సోత్కర్ష భాగంబు ను
తుకతం గోసి తరాజునం దిడు యశో ♦ ధుర్యాన్వయుంబందు పొం
దిక నొప్పారిన రామచంద్ర ! విను వై ♦ తేయాపధర్మంబు లో
ప్పక మీ పాదము లాశ్రయించు ననుజుం ♦ బాలింపుఁడీ వేఁడెదన్.

ఉ॥ క్షత్త్రియరూపముం గొని జ ♦ గంబున వ్రుక్కిన సత్యధర్మముల్
ధాత్రిని నిల్పఁబూనిన స ♦ దాతన దేవ ! మదీయ జాతికిం
బాత్రతములౌ నధర్మములఁ ♦ బాల్పడకుండిన నాదు తమ్ము నీ
పుత్రునిగాఁ గృపం దలంచి♦పోషణసేయఁగఁ గేలు మోడ్చెదన్ గరంబా

ఉ॥ నిన్ను జయింప నెంచు రజ ♦ నీచరనాయకుఁ డీ విభీషణుఁ
బన్నుగఁ జెట్టఁగోరు పగ ♦ వాఁడని యెంచినవాఁడు తమ్ముఁడం
చెన్నక చిక్కినేని వధి ♦ యింపఁగలం డవధానబుద్ధివై
దిన్నగఁ గావుమంచు మతి ♦ తేపకు వేఁడి నమస్కరించెదన్. ౧౪౯

తే॥ దుర్గుణుండు రావణునకు♦దొరకనీక, నీదు తమ్ముని హానుమంతు♦నియతితోడఁ
దోడుగానుంచి సతతంబు♦వీడనీక, యుండునట్లుగఁ గృపసేయు♦మో గుణాఢ్య !.

మ॥ వినువీథిం గను దివ్యులుం దపసులుఁ ♦ విగ్రుండు వీఁడంచు వే
డ్కఁను వీక్షింపకమున్నె నీశరమునఁ ♦ గంఠంబు ఖండించ పృ
థ్వీని త్రోపాడక సాగరంబునఁ బడఁ ♦ వేయింపు మీ యిద్దియే
నిను నేఁగోరు వరం బటంచుఁ గరుణా♦సిర్ణిద్రుఁ ప్రార్థింపఁగన్. ౧౪౧

మ॥ వరముం గోరఁగఁ ద్రోవరాదని యొకే ♦ భల్లంబునం ద్రుంచి త
చ్ఛిరముఁ నంద్రమునందు ద్రోచి మునుఁగం ♦ జేసెఁ రఘుస్వామి యా
శరధి న్నీరము నాల్గుదిక్కులకు హె ♦ చ్చఁ లేచెఁ దర్వాత నా
చెరమల్నిండ మునింగి కాడ్పఱచెనా ♦ శీర్షంబు శైలంబు నాఁ. ౧౪౨

కే॥ పాడిరి రంభాదులు సుర, లాడిరి వీడిరి భయంబు♦నవనీ జనముల్
కూడిరి ప్లవగులు రాఘవు, వాడిరి రక్కసులు తోడు♦పాడగు కతనఁ. ౧౪౩

౧౬ మాయా జనక పటలము. (౯౫)

మత్తే॥ కుంభకర్ణుఁడు సంగరస్థలిఁ ♦ గూరు సక్రమ పద్ధతిఁ
రంభఁ గూడఁగఁబోయె నయ్యెడ ♦ రానణుం డొక వంచనా
రంభుఁడై కడు కావరంబున ♦ రామ లోఁగొన నెంచి సం
రంభ మొప్పుగఁజేసె మాయల ♦ రాశి యొక్కఁడు తోడ్పడన్. ౧౪౪

తే॥ పంక్తి మస్తకుండు రహస్య♦భవనమందు, కూరుచుండి మహోదరుఁ♦గూర్మిఁజూచి
నేఁడు సీతను పొందినా♦నెగులు దీర్చు, కొను నుపాయ మొక్కటి దెల్పు♦మనుచుఁగోర.

ఉ॥ ఎంచి యుపాయ మొండు వచి ♦ యించెద జానకి తానుగాఁగ మ
న్నించి వరించుఁట్లు జత ♦ నించెదఁ జూడు మరుత్తుఁబిల్చి కా
వించెద వానికిఁ జనకు ♦ వేషము వానిని కట్టితెచ్చి చె
ప్పించెద నంతమీఁదఁ జెలి ♦ తప్పక నిన్ను గ్రహింపదే ప్రభూ! గరగఒ

చ॥ అని యతఁడాడఁ బంక్తిముఖుఁ ♦ డాదట వానిఁ గవుంగిలించి నీ
వనినదిలెస్స వాని వడి ♦ నచ్చటికిం గొని తెమ్మనుంచుఁ దాఁ
జనియెఁ గుల ద్వ్యయంబునకు ♦ జానగుదివ్వె పతివ్రతా మణిఁ
జనకజ నిట్లు లోఁ గొనఁగఁ ♦ జాలెదనంచు విమోహచిత్తుఁడై. గరగఒ

తే॥ మకుట పంక్తులు లేయొండ♦మలసికాయ, నిరులఁదోలు నంగదములు♦దరులమెఱయు
సరులు కటిమల సెలయేటి♦సరణిఁ దోఁప, మదగజంబు సిగ్గిలఁ బంక్తి♦వదనుఁడరిగెఁ.

ఉ॥ దీపము వేఱుదీపమును ♦ దెచ్చెడు లీలల నొప్పి చంచలఁ
ద్రోవుడు సేసి మేఖలల ♦ తోడఁ గృశత్వము నొందు మధ్యమున్
తేపకు సంచలింపఁగ మ ♦ దించు పయోధర భారవేదనఁ
దావున దేవకన్యకలు ♦ తత్పరతఁ వడిఁదేర దీపముల్. గరగఎ

ఉ॥ రాగముతోడ మూట లధ ♦ రంబు ప్రవాళముతోడ స్త్రీల మే
ల్బాగులనెల్ల నొక్కయెడ ♦ లాలితరీతిని దెచ్చి బ్రహ్మ సం
యోగము గూర్చె నా నలరు ♦ నుర్వీజ కొక్క బెడందగూర్చ ను
ద్యోగముసేసి దైత్యవిభుఁ ♦ డుగ్మలిఁ గాంచి మనంబు చల్లఁగాఁ.

చ॥ అట నొకపైఁడి పీఁట నల ♦ రారి వెలందుల నాలకన్పి దో
స్తటములె లేమలంబలె ని ♦ సంగఁగ డాపలి యూరు పీఠి మీఁ
దటఁ గుడికాలుసేర్చి యడి ♦ దంబు నొఱం దగిలించి రావణుం
డిటులను వేఁడికో లెడఁద ♦ నేచి మొగంబునఁ దొంగలింపగఁ. గరతఅ

ఉ॥ ఎన్నఁడు నీదులెంకపయి ♦ నీడిత సత్కృప యుప్పతిల్లు నిం
కెన్నఁడు భానుతోఁజనక ♦ యిందుఁడు వేఱయి యుల్లసిల్లు నిం
కెన్నఁడు మారుబాణముల ♦ యేపు లడంగు మదీయ భాగ్యమా!
మన్ననసేసి కావు మను ♦ మానసము మాను మనంబు లోపలఁ. గరతతఆ

ఉ॥ వంచితుఁడైన యేను చెలి ♦ వాలకమై విషయుక్తమూ సుధఁ
మించి భుజింపఁ గోరితిని ♦ మీదట నాఁటికి నాఁటికెంతో క్షీ
ణించి మనస్సు సర్వమును ♦ నీఁగెను నీపయిఁ జింతనంబు చా
లించి మరింప జంకెదఁ జ ♦ లించెద మాటికిఁ దత్తఱించెదఁ. గఒరతఅఇ

ఉ॥ సోలితి నోడితిఁ శరణు ♦ సొచ్చితి వేఁడితిఁ గావుమంచు నా
పాలిటి భాగధేయమయి ♦ వంతలఁ గూర్పఁగనేల ? చల్లనౌ
గాలియె కాల్చెఁ బుష్పములు ♦ కాటులు వైచెను చందనం బహిం
బోలెను కష్టముల్ తెలిసెఁ ♦ బోణిమి నెయ్యావి సేయఁజాలవో ?

ఉ॥ కోరిన స్త్రీలనెల్ల నొక ♦ కోమలిఁజేసి యభిఖ్య లెల్ల నీ
వేరుగఁ జేసి నా కనుల ♦ వేఱొకచోటికిఁ బోకచేసి యా
మారుని శేఁచి తన్నిశిత ♦ మార్గణ ఘాతము లెల్లఁ గూర్చి న
న్నూరక యేల కాడ్పఁతు ♦ ఓ శరణంబని వేఁడుచుండినన్. ౧౫౬–౩౬

ఉ॥ శంకరుఁ డాదిగాఁగలుగు ♦ సర్వజనంబులు భీతినొంద న
ల్వంకల గెల్చి లోకములఁ ♦ బాలన సేయు వలంతి నేను మీ
నాంకుని కగ్గమై యొకవ ♦ రాంగి పయిం దలకొన్న ప్రేమయే
డింకఁగఁ జేయ నాదగు క ♦ డింది మగంటిమి పొచ్చెమొందదే ?

ఉ॥ వాడి కృశించు జీవములు ♦ బాధల నొందుచుఁ బెక్కు నాళ్లుగా
నాడిక నొందఁ గుక్క బ్రదు ♦ కంచు వచింపదె లోక మెల్ల వె
న్నాడక ? పండిత ప్రభు ల ♦ నంగదశల్ పదియంచుఁ జెప్పిరే
నోడక పల్కవాఁడ శత ♦ మో వెయియో యని యంబుజాననా !

మ॥ పరఁగఁ ధర్మమె ప్రేమచే నొనఁగు సౌ ♦ భాగ్యంబ! మజ్జన్మ సం
తరణీ ! నాయభిమానముం జెఱుప నీ ♦ తారుణ్యసంపత్తి యే
కొఅయుఁ లేని శవంబుపోల్కినయితిఁ ♦ గుంభస్త నీ ! యింక నీ
వరదివ్యౌషధసేవచే బ్రదుకఁగా ♦ వాంఛించితిం బ్రోవవే. ౧౫౭–౩౭

మ॥ నిజమూహింతము తార పెఁ వలపునఁ ♦ రేరాయనిం బొంది భా
వజ సౌఖ్యంబులఁ దేలదే ? చెడియెనే ? పాపాల పాలయ్యెనే ?
త్రిజగన్మోహిని ? నా మనోరుజల వే ♦ తీర్పంగదే! వేరు మం
దు జగంబందునలేదు నీవెగతి వా ♦ దుల్మాని ప్రార్థించెదఁ. ౧౫౮–౩౮

క॥ అనుచు దశాస్యుఁడు వక్షం, బును బాహువులిర్వది పది♦ముకుటంబులు భూ
మినిచేరఁ జాఁగిలంబడి, యెను మడఁతుల కేరికేని ♦ యెదలు ద్రవింపఁ.

—: సీత రావణుని దూషించుట :—

మ॥ మృదుశీలాత్మక సీత లేడి పులి బా ♦ రింబడ్డ యట్లొ కడుం
బెదరెం గంపము నొందె ప్రాణపడియెం ♦ బెగ్గిల్లె నట్లయ్యు వీఁ
డదయుండై నను చంప వచ్చిన నరే ♦ యూఁగాక మద్భావముల్
మది నే దాఁపఁగఁ జాలనంచుఁ దృణముఁ ♦ మాఱొడ్డి తానిట్లనున్.

శా॥ నీ చేష్టల్ కడునింద్యముల్ కృపణముల్ ♦ నిక్కంబు దుష్టాత్మ! యీ
నీచోక్తుల్ వచియింపఁగాఁ దగవు దు ♦ ర్నీతుల్ చెడంద్రోచురా
నీ చుట్టాలును నీవు నేఁటిదనుకఁ ♦ నిట్టాళ్లు నా నుండఁగా
నాచెన్నారు పతివ్రతాత్వ ఫల ము ♦ న్నఁ మండనా? మాఁడనా?

మ॥ తరుణీ ధర్మము నేను కాచి ఫలమే? ధర్మంబు స్థాపింపఁగా
ధరణీభారము మాన్ప రామవిభుఁ డు ♦ ద్దండించియుఁ లాభమే?
విరివారం బడనోళ్లు నీకుఁ గలుగఁ ♦ విడ్డూరంపుం బల్కులఁ
భరమయ్యుఁ విననుండఁగాఁ బలుకవో! బాధింపవో? చంపవో?

మ॥ తపనుఁ వెన్నుని కార్తికేయు శివు ధా ♦ తఁ జిష్ణుఁ జండాంశు ని
స్తృపులంజేసి జయించినాఁడనని ప్ర ♦ జ్ఞ ల్పల్కుచున్నావు నా
తపముల్ పండిన పండుఁ శ్రీరఘుకులో ♦ త్తంసంబు దుర్వార బా
ణ పథి న్నిల్వఁగ లేక పాఱితివి మా ♦ నంబొండు నీ కున్నదే? ౧౪౩౪

శా॥ బన్నంబందుచుఁ బస్తులం బడి యశో ♦ భాపంబు వోనాడి నా
న న్నుగ్గాడి నికృష్టనై నిటుచు దా ♦ నంగాను నిర్దుష్ట భా
స్వన్నానాగుణ భూషణుండగు రఘు ♦ స్వామిఁ మహా వాంఛతోఁ
గన్నారం గను భాగ్యమబ్బు ననువే ♦ డ్కం దాల్చితిం బ్రాణముల్.

శా॥ ధీరోదాత్తుఁడు లక్ష్మణుండు రణ ధా ♦ తిఁ నిన్ను వెన్నిచ్చి యీ
సారిం బాఱఁగనీక యడ్డి నిలుపఁ ♦ శ్క్నా భర్త నీ శీర్షముల్
వీరత్వంబునఁ గూల్చి నీయనుఁగులఁ ♦ వేఁటాడి యేకైక దో
స్సారుండై వెలయంగఁ గాంచు ఘనకాం ♦ క్ష న్నిల్పితిం బ్రాణముల్.

మ॥ కరుణాజీవము కంజనేత్రములు జో ♦ కంగల్గి హస్తంబులఁ
శరముల్ విల్లు ధరించి యెల్లర హృద ♦ బ్జాతంబులఁ లాగు క
ర్బుర బృందార్క వనాంతక ప్రబల జీ ♦ మూతంబు గాకొండు గాం
చి రహింబొందదు మానసాంబుజమునఁ ♦ సీతామయూరం బొగిఁ

మ॥ కడఁకఁ జానకి యిట్లన న్నమలి మ్రిం ♦ గందగ్గ కోపంబుతోఁ
పుడమిం దాఁచుచుఁ బంక్తికంఠుఁ డను నో ♦ పూఁబోఁడి! నఁ గెల్చి నీ
బెడఁదల్ పాపిన మీఁద రాఘవునితోఁ ప్రేమంపు జీవంబు లొ
క్కఁడుగా వాదెదుగాక యంచు నగె ని ♦ ర్ఘాతంబు చందంబునఁ

చ॥ నరసుర నాగ శ్రావసులు ♦ నా క్రుధకుం గుతి యైనవార లె
వ్వరు మని వారు? వెన్నునిగ ♦ భావన సేయుచు నీవు మోదముం
బొరయుచు నుండు మానవుఁడు ♦ పూర్తిగ నీమది నాటియుండుచో
మురియలు చేసి తీరుదును ♦ ముగ్ధవు నా బలముఁ గణింతువే? ౧౪౩౬

ఉ॥ కోతులు వార్ధిఁ గట్టినవి ♦ కోటను పట్టుగ ముట్టడించె దృ
గ్భీతిగఁ బోరె రక్కసుల ♦ గీటడఁచెం గొఱ యేమి యంచు నీ
చేతములోన సమ్మదము ♦ చెందెదవే? శలభంబు లగ్నిలోఁ
బాతము సెందు లీలఁ బడ ♦ వా? మతి నాదు ప్రతాప కీలలన్. ౧౪౪౦

మ॥ చని సాకేతమునందు రాజకులముల్ ♦ సంపూర్తిగాఁ బట్టి బం
ధనముల్ సేసియె తెండు తప్పినఁ దలల్ ♦ దర్పించి ఖండించి తెం
డని యాదేశ మొసంగి పంపితిని దై ♦ త్యవ్రాతముల్ దద్విధం
బున నీతండ్రి వసించుచుండు పురికిం ♦ బుత్తెంచితిం గోమలీ! ౧౪౪౧

చ॥ అని యసురేంద్రుఁ డాడ జన ♦ కావని నాథుని పుత్రి నన్ను వం
చనమున నిట్లుసేయు గుణ ♦ శాలికిఁ జేయఁగ రాని దుండునే?
జననిని చంపు పాపికిఁ బ♦జల్ సొరకాయలు గారె? యంచు న
గ్నిని వడి మ్రింగి క్రక్కు కర ♦ ణిం దపియించెను నిశ్వసించుచున్. ౧౪౪౨

ఉ॥ నన్నటులార్చి క్రిప్పు విధి ♦ నమ్మిన బంట్లని మిమ్ము క్రిప్పఁగాఁ
బన్నుగఁ గష్టజాలములఁ ♦ బాల్పడఁ జేసెడు మీ రలంతులే?
అన్ని యధర్మముల్ మదికి ♦ న్యాయముగాఁగనె మీకుఁ దోఁప నే
మెన్ని ఫలంబు సుంత వహి ♦ యించునె? దుష్టుల కేవి ధర్మముల్? ౧౪౪౩

సీ॥ అని కన్నులందు ని♦రంతర ధారఁగా, బాష్పము ల్గార్చుచుఁ♦బరితపించు
నుగ్మలి యెదుట మ♦హోదరుండు మరుత్తు, జనకునిగాఁజేసి♦వెనుక కీడ్చి
చేతు లిజియఁగట్టి♦చేడ్పడఁ దెచ్చి ని, ల్వఁగఁ గాంచి సీత కే♦లను విదిర్చి
నేత్రముల్ మోఁదికొ♦నియె నిప్పు ద్రొక్కిన, విధిని పాదంబులు♦విహ్వలించె
తే॥ మానసంబు శరీరంబు♦మాడ్కి వేఁగె, నిలను పడియెను పొరలె గొం♦తె త్తియేడ్చెఁ
బలవరించెను వడఁకెను♦కళవళించె, నేమి సేయంగఁగలుగు న♦య్యిగురుఁబోఁడి?. ౧౪౪౪

ఉ॥ హాయను దైవమా యను మ ♦ హాపద రాదగునా యనుఁ వళం
బా యను ధర్మముం జెడియె ♦ నా యను సత్యము మాఁడి బూది యా
నా యను మాయలే బలిసె ♦ నా యను నాపద నుండి ముక్తి లే
దా యను లోక మెల్ల విల ♦ యంబు భజింప శపింతునా యనుఁ. ౧౪౪౫

మ॥ జనకా! నాకొఱకై యనేక దురవ ♦ స్థల్ నీకుఁ బాటిల్లెనే?
నను గన్నందుల కిద్దియా ఫలము? ధ ♦ న్యత్వంబు ప్రాప్తించె! నే
మనుదానఁ మనుదానఁ గాను బహుదుఃఖ ♦ భావాప్తి బంధుప్రజం
బునకుం గూర్చినదాస నాయభిజనం ♦ బుఁ మెచ్చవచ్చుం గదా? ౧౪౪౬

ఉ॥ పెట్టి భుజించినాఁడవు వి ♦ వేకముతోఁ ప్రభు ధర్మ పద్ధతుల్
నెట్టన యాచరించితివి ♦ నేర్చితి శత్రుల రూపడంపఁగఁ

బట్టుగఁ బెక్కు జన్నములు ♦ పారము ముట్ట నొనర్చినాఁడ వీ
కిట్టని బాధలొందఁ బరి♦కించితిఁ గన్నులు కాలిపోవఁగ్ 1525

క॥ పలువిధముల నీరీతిం, బలవించుచు సొమ్మసిల్లి♦పడుచుఁ బొరలుచుఁ
డలఁకుచుఁ దలరుచుఁ గురరిం, బలెఁ గరుణంబుగను మరలఁ♦బలవర మొందెన్.

తే॥ పాడి దప్పని పార్థివ♦వంశమందు, పొడము నీవు పుత్రికలకుఁ♦బుట్టినింటి
వారు చేయంగఁదగు కార్య♦పద్ధతులకు, రామిఁ జూడఁగోరియొ యిటు♦రాక తండ్రి!

ఉ॥ మాయల మందిరంబగుచు ♦ మ్రాల్చు చెఱం బురుడించు సంసృతిం
బాయఁగలేక యార్తులయి ♦ ప్రార్థన సేయఁగఁ గాచువాఁడు నా
రాయణుఁ డండ్రు విజ్ఞులు ధ ♦ రాస్థలి నా చెఱఁదీర్చి ప్రోచు వా
రేయెడలేరు నాకొఱకు ♦ నెన్దిన నీ చెఱఁ దీర్పు మెవ్వరో? 1526

చ॥ చెడుగులతోడఁ జేరమిని ♦ చెందెను వైరము దీనికంటె నీ
కడిమిని వీరనాకమును ♦ కాంచిన మేలగు; రాజులందు గా
మిడి వను పేరుతో సడిని ♦ మీఁతి వియ్యది నన్ను పుత్రిగాఁ
బడయు ఫలమ్ము సుమ్ము! సుత ♦ పట్టున నెవ్వరు ప్రమంది రీగతిన్?

చ॥ పలుపులచేతఁ గట్టువడి ♦ భారము మోయుచు దున్ని మోఁదులం
బలువుగఁ బొంది పంకమున ♦ మగ్నత నొందు వృషంబువోలె నే
నలయుచు సుంటిఁ బట్టువడి ♦ నప్పుడె చావమి విక్రయించితిన్
నలువుగ మిమ్ము నారకము ♦ నం బడి క్రమ్మఱ నాకుఁ గల్గునే?

చ॥ చెఱవడి శత్రునాశమును ♦ చేసి ముదంబును పొందుదాననా?
గుఱుతుగ రామపాదములఁ ♦ గోరిక సేవ యొనర్చుదాననా?
చెఱపన చేటనై చెడుగు ♦ చేసితిఁ దండ్రి కులంబుఁ గూల్చితిన్
గొఱవిగఁ గాల్చితిం బతి యు ♦ కుంఠిత వంశ విశేష కీర్తులన్. 1527

చ॥ వనమున జీవితేశునకు ♦ వారని వైర మొకండు కూర్చితిన్
జనకుఁడు బంధితుం డయిన ♦ జూనుగఁ జూచుచునుంటిఁ బాతకం
బున విలయంబులే కలిగెఁ ♦ బుట్టిన యింటికి మెట్టి నింటికిన్
బనుపడి జీవితంబు నెడఁ ♦ బాయ! నీఁకెవ్వరి కొంపఁ గూల్చనో? 1528

చ॥ క్రతువు లొనర్చి నన్నరుదు ♦ గాఁ గని పెంచిన తండ్రి బాహువుల్
కుతిలపడంగఁ గట్ట భువిఁ ♦ గూలి యవస్థలఁ బొందుచుండ ని
శ్చితమతిఁ జూచు నేను రఘు ♦ శేఖరు జీవితనాథు నిట్టి దు
స్థితి గనకుండు మున్నగన ♦ జీవముఁ విడఁజాలనే మొకో?. 1529

సీ॥ జననులారా! వృద్ధ♦జనులార!.సోదరు, లార! జనకు దుర్వి♦చార మెఱుఁగ
రేమి? నాపలె మీకు♦నిడుములు గల్గెనే? రా రేల? మరణించి♦నారలేమి?

మేరువునెక్కి స్వ♦ర్మేదినిఁ బట్టిన, నంకించి చూలంక♦యందు చొరఁగ
నుకరంబు గాదు త♦ప్పక వారు చంపిన, వంచనల్ చేసిన♦వార్తఁ దెలుపు
తే॥ వారలెవ్వరు గలరు మీ♦వలన వేఱు, హానుమయొక్కఁడున్నాఁడె? య♦ట్లైన నఁదెలియ
వచ్చుఁ దెలిసియుఁ జేయంగ♦వచ్చునేమి! త్రిప్పి దుర్విధి యిట్లు వే♦ధించుచుండ

చ॥ జనకుని దెచ్చినట్టి నెఱ ♦ జాణ తపంబున మేనువాడఁ జి
క్కిన సుగుణాఢ్య సబ్భరతుఁ ♦ గీడ్పడఁ దెచ్చుటలోన శంకయుం
దనుకునె? యట్టులైన గుణ ♦ ధాముఁడు రాముఁడు చాలకాల మె
ట్లును బ్రతుకంగఁబోఁ డనుజు ♦ లుం బడిచత్తురు గుండె వ్రీలఁగన్.

ఉ॥ సేతువుగట్టి లంకఁ బరి ♦ చేసి యనేకుల దుర్ని శాటుల్
బాతకులన్ వధించెనని ♦ పల్కిన వార్తల నాలకించి నా
చేతమునం బ్రమోదమును ♦ చెండితి దుర్విధి యిట్లుచేసె వి
ఖ్యాత తపోవ్రతంబులకుఁ ♦ గల్గిన సత్ఫల మిద్దియే చుమీ! ౧౭౫౮

చ॥ అని పలవించి రామవిభు ♦ నర్మిలి ప్రాణము సొమ్మసిల్ల రా
వణుఁడును లోన సంతసిలి ♦ వారిజలోచన దుఃఖ మోర్వఁ జా
లనిదయి తల్లడి జీవితము ♦ లఁ జెడనీయక కోరి కాచి తా
నును సుఖ మొందునంచు మది♦నూహ్యాన జానకిఁ గాంచి యిట్లనున్

ఉ॥ సుందరి! నిన్ను పొందఁదగు ♦ చొప్పులకై తలఁపంగరాని యి
బ్బందుల నుంచినాఁడ మగు ♦ వా! యవి యెల్ల క్షమించి నన్ను నీ
కుం దగు బంటుగాఁగఁ గయి ♦ కొమ్మ విదేహ ధరాధినాథుఁ జం
పం దలపెట్ట నా భయము ♦ మానుము నమ్ముము నా వచస్సులన్.

ఉ॥ వంతల పాలుసేయు వల ♦ వంతలఁ బొందువేని చెప్పెదన్
జింతలఁ బాపి నీ జనకుఁ ♦ జేర్చెద నింద్రుని సింహపీఠిపై
నంతకు మించి కోరిన జ ♦ యంబునఁ గొన్న సమస్తరాజ్య మొ
ప్పింతును కాలఁ జూపు పని ♦ వేడ్క శిరంబునఁ జేయుచుండెదన్

చ॥ వలసిన లంక నిచ్చెదను ♦ వారని సేవధులెల్ల నిచ్చెదన్
లలిత విమానమిచ్చెదఁ గ ♦ లంగక యిచ్చెదఁ జంద్రహాసమున్
దలఁపునఁ గోరె దెయ్యవి ము♦దంబున నయ్యవి యెల్ల నిచ్చెదన్
గలికిరో! డెంద మిచ్చెదను ♦ కాదన నీదగు డెంద మిచ్చినన్.

చ॥ పవడముఁ బోలు నోట నొక ♦ పల్కు ప్రియంబుగఁ బల్కి తేని నే
దవిలి మహేంద్రు శీర్షక ము ♦ దగ్రత దివ్యులు గొల్వఁ దెచ్చి శా
స్త్రవిధి విదేహనాయకు శి ♦ రంబున నుంచెద సర్వ దిక్పతి
స్తవముల దేవ కామినుల ♦ దాస్యముఁ గూర్చెద మేల్మి నించెదన్.

ఉ॥ తండిరిఁగన్న తండ్రికిని ♦ తండ్రి విరించియె వచ్చి కూర్మి నీ
తండిరి కోరు కోరికల ♦ దాఁపక యిచ్చు యముంపు దాన దా
నుండయి సేవసేయు సుధ ♦ సోదరి లక్ష్మివి నీవు కానిచో
నిండు మనంబుతో సిరియె ♦ నీకును దాన్యము సేయు నమ్మువిూ.

తే॥ తండ్రికిం గూఁతురైన మా♦త్రాన ఫలమె? పొందఁదగుమేల్మిజనకుండు♦పొందవలదె?
పరఁగఁ ద్రైలోక్య రాజ్య సం♦పదల నొసఁగి, యీవును సుఖింపుమనసీత♦యూసడించి.

శా॥ ఈ సౌభాగ్యములెల్ల నొందఁగలవాఁ ♦ డింద్రుండె నిక్కంబు లం
కా సామ్రాజ్యము నా విభీషణుఁడె వీఁ ♦ కంబొందు విష్ణ్వంశమై
వాసిఁ భాసిలు రాము బాణముల నీ ♦ వక్షంబు భేద్యంబు నా
కా సర్వేశుని పాదపద్మములె సే ♦ వ్యంబుల్ జగన్నాశకా! ౧౭౬

క॥ బెడిదములగు రామాస్త్రము, లడరి యురముఁ జీల్చి రొయిడలి ♦ నంతయుఁ బెను జ
ల్లెడగాఁ బొడుచుచు ధర్మముఁ, గడు నేర్పంగలవు నీకుఁ♦గర్కశ హృదయా!

తే॥ కాకములు చంచువులతోడఁ ♦ గనులు వొడిచి, తోఁడఁగలవు; నీవక్షమ్మునఁ♦
దోయజాక్షు
శరము లగలింపఁగలవు; పి♦శాచ సమితి, తినఁగలదు నీ శవమ్మును♦తృప్తితోడ.

తే॥ క్రూర దంష్ట్రాయుతంబైన♦ ఘోర మస్తకములు కలనరాఘువ సాయ♦కములవలనఁ
ద్రుంపఁబడియె రమ్మనుచు మా♦ఱుతి వచించు, వార్త నేఁట తేపట విన♦వచ్చు నిజము.

ఉ॥ మాత సుమిత్ర వీర వర ♦ మాతగఁ జేసిన లక్ష్మ ణాస్త్రముల్
నీ తనుజాతు ప్రాణముల ♦ నీఱుగఁ జేయఁగ వాని మేను సం
ప్రీతిని కుక్కలీడ్వ ననిఁ ♦ ద్రెళ్లి తె పుత్రక! యంచు నీవు దుఃఖాతురుఁ డౌచు తోలుటయె ♦ యర్మిలి నే వినఁదగ్గ పల్కగున్.

ఉ॥ క్రూరుఁడు రావణుం డటులు ♦ నోమలి పల్కుట లాలకించి పె
న్నీరసయె త్తి దంతముల ♦ నీడిచి గీఁటుచు సీతపైఁ బడఁ
దారున లేవఁగా నెదురు ♦ దాసి మహోదరుఁ డీమె తండ్రియే
తూఱి వచింప నమ్మతిలుఁ ♦ దొందర యేలని క్రమ్మఱించుమఁగ

తే॥ చచ్చినట్టులుండిన మాయ♦జనకుఁ డపుడు, మెల్లఁ దలయె త్తి యిట్లను♦తల్లి! వీవి
వేఁడికోలును త్రోవంగ♦నాడి తేని, కులముతో నన్ను గూల్చిన♦కొలయగుఁ జుమి!

చ॥ సిరియును లోఁగి పెక్కురను ♦ చెందదె యుమ్మడిగొడ్డు పోలిఁక
వెరవిఁడి! నీకునై యుసురు ♦ వీడుచునుంటిని బందివై వృథా
మరణము నొంద నేల? మది ♦ మన్ననచేసి సురేంద్రనాథుఁడై
పరఁగిన వీనిఁ జేకొనుము ♦ పాలనసేయుము మమ్ము మేలుగఁ.

చ॥ కరుణను నన్ను నాకులము ♦ గగ్గులకాడుగఁ జేయకుండ ని
బ్బరమునఁ బ్రోచి యగ్గలపు ♦ భాగ్యములఁ గమకూర్చి నీచెఱిఁ
విరియఁగఁ జేసికొంచు ఘన ♦ విశ్రుత సౌఖ్యము లెల్ల వేళలం
బొరయుమ యంచు నయ్యలరుఁ♦బోఁడి పదంబుల వ్రాలె గ్రక్కునన్.

చ॥ చెవులకు హస్తముల్ కదియఁ ♦ జేరిచి జానకి నిశ్వసించి యె
క్కువ దిగులూని దుఃఖమును ♦ కోపముఁ బైపయి నగ్గలింప మై
రవులఁగఁ దండ్రియేని తన ♦ ప్రాణము లెచ్చుగ నిచ్చగించి యీ
పవిదిని పల్కఁ డీయ్యది సు ♦ బద్ధము గాదను నిశ్చయంబుతోన్. ౧౪౭౫

—: సీత మాయాజనకుం బదరుట :—

చ॥ తగవు నశింప శీలము కొ ♦ దంబడ క్షాత్రము కూలిపోవఁగా
జగతిని నిందమోవ ఘన ♦ సత్యము చావఁగ సచ్చరిత్రముల్
తెగులుగొనంగ గౌరవము ♦ తీఱఁగ బుద్ధియు మాఁడఁగా నిటుల్
తగిలి వచించు నీవు నొక ♦ తండ్రివె? ధూర్తుఁడ వౌదు దుర్మతీ! ౧౪౭౬

చ॥ కులము నశించినన్ గతులు ♦ గూలిన నాపద లెన్నివచ్చి త
న్నలఁచిన గుండె వ్రయ్యలయి ♦ నం దలవోయినఁ బాడిపేరుముల్
వెలలఁగ మానముం జెడఁగఁ ♦ బేరును లోకులు తూరుపెత్త రా
జులు మనువారె? స్వీయకులఁ ♦ బూదన! యీరయ నీవుఁ దండ్రివే?

చ॥ జనకుని యట్లు తోఁప వొక ♦ జ్ఞానమ వీవు నిజమ్ము తండ్రివై
నను రఘురాము వింటికి ఘ ♦ నమ్ముగ దీవన లిచ్చి యాతఁడే
నిను విడిపించునేని చెఱ ♦ నీఁగుము తక్కినయేని చావు మ
న్య నియతి లేద యంచుఁ దగ ♦ నాడక యీగతిఁ గాఱులాడెదే?

ఉ॥ నీవును నీదు చుట్టములు ♦ నీ సకలంబును మాఁడి బొగ్గులై
పోవునుగాక నీతి పథ ♦ ముక్త మటీఁదప్పి చరింపనేర్తునే?
శ్రీవరుఁడైన రామవిభు ♦ సేవకురాలగు నేను నీచనై
జీవములుండ రావణుని ♦ చెంగట మానమువోఁ జరింతునే?

ఉ॥ రామ విభుండు దక్క నను ♦ రాగముతోఁ ననుఁ డాయువారు ర
క్షోమరులైన దీపశిఖఁ ♦ బొచ్చిన కీటములట్లు మాఁడరే?
యేమని యెంచితో ననుఁ? మృ ♦ గేంద్రుని గూడిన సింహి యెన్నఁడేఁ
బ్రేముడిఁ బాడుగంటలఁ జ ♦ రించెడు నక్కను గూడియుండునే?౧౪౭౯

ఉ॥ క్రూరబలుండు రావణుఁడు ♦ కోమలి పల్కఁ కఠోర వార్తలన్
దోరపుఁ గిన్కతోడ విని ♦ తోయలి! నీవు తలంచినట్లు యె

ప్పారును కాఁగలట్టి దెస ♦ లారకపోవదు వీనిఁబట్టి నీ
వారయుచుండఁ ద్రుంతునని ♦ యత్తఱి ఖడ్గము వేగ యెత్తుడున్.

ఉ॥ చంపఁగలేవు న న్నితనిఁ♦జంపఁగఁజాలవు నిన్ను నీవునుం
జంపుకొనంగలేవు భువ ♦ నంబులఁ గూల్పఁగలేవు రాముఁడే
చంపెడువాఁడు నీకు మొగి ♦ సాయపడంగల నీదుబంధులన్
లంపటలెల్లఁ బూర్తిగఁ దొ ♦ లంగఁగ నట్ల గొనువాఁడు కీర్తితోన్.

చ॥ అని ధరజాత పల్కుతఱి ♦ నడ్డము వచ్చి మహోదరుండు పా
వనతర దేవభోగి! యొక ♦ పట్టున నీకయి వేఁడఁగాక యీ
జనకుఁడు నీకొనర్చిన దొ ♦ సం గొక యింతయు లేదు వీనిఁ జం
పిన వెనుకైన సీత పల ♦ వింపడె నీకు నధీనయౌ తఱిన్ ? 1253

చ॥ అని మొన రామభద్రుఁ దెగ ♦ టూర్పును సర్వము నీకుఁ జక్కనౌ
నని వచియింప దైత్యవిభుఁ ♦ డప్పని మాని తోలంగె నంతలో
వనచరు లార్చుటల్ విబుధ ♦ వర్యుల కేకలతోడి చప్పటల్
విని మదిలోఁ గలంగె రణ ♦ వృత్తము తత్తఱపాటు గూర్పఁగన్. 1254

తే॥ ఇన కులేశుల గుణరావ♦మెక్కుఁడయ్యె, నమర వానర కలకల♦మతిశయించెఁ
గుంభకర్ణుని సైన్యంబు♦గూల నాతఁ, డొంటిమై యుండెనని దైత్యుఁ♦డుమ్మలించె.

—: రావణుఁడు కుంభకర్ణ మృతికై విలపించుట :—

ఉ॥ తొక్కులు గట్టికొంచు నెస ♦ రేఁగి వడిన్ వడి వచ్చి దూత లా
రక్కసితేని కర్ణ వివ ♦ రంబుల డాసి మహా రణంబునన్
మొక్కలులైన వానరుల ♦ మొత్తము మొత్తముగా వధించి పై
నుక్కుతి రామబాణముల ♦ నుర్వరఁ దమ్ముఁడు కూలెఁగా! యనన్.

తే॥ వరిధి గల భాస్కరుంబలెఁ♦బైఁడి సకుల, చే నలంకరింపఁబడిన♦శీర్షకములు
జగతిఁ బడఁ బెల్లగిలిన వృ♦క్షంబు పగిదిఁ, గూలె రావణుఁ డవ్వార్త♦కుములఁజేయ.
తే॥ ఉర్విఁ బుట్టుకఁదొట్టి వి♦యోగ దుఃఖ, మెన్నఁ డెఱుఁగని లంకా మ♦హీశ్వరుండు
తనకునై ఘోర రణమునఁ♦దమ్ముఁ డిలిగె, నంచు వినినంత గొంతెత్తి♦యంగలార్చె.
సీ॥ త్రిదశ పద్మాకర♦మద గజేంద్రమ! యింద్ర, వరకీర్తి పూర్ణేందు♦వారిదంబ!
అబ్జజపౌత్ర! శూ♦లాయుధహస్త! యీ, చెడువార్త నేఁడు నా♦చెవులు వ్రీల
విననయ్యె నిన్నంపి♦వెనుక నాప్రాణముల్, గాచికోఁ దలఁచిన♦ నీచు నేను
నీస్థితి విన్నచో♦నిర్జరనాథుఁ డై, రావణ మొక్కఁ స్వ ♦ ర్గంబు చొరఁడె?
తే॥ విమతి సన్ను నీవే యిట్లు♦విడిచి పోవ, నెవరెవరితోడఁ బుట్ట ర♦హింతువారు?
యెదుటి కీతేర భీతిల్లి♦యెదురఁగువారు, చూచి తొమ్మిపైఁ జేతు లుం♦చుకొని రారె?

తే॥ స్నాన మాడెడి తటి నీకు♦స్వర్ణశిఖరి, మడమ రుద్దికొనెడు చిన్న♦పడుకై యగును
అట్టి నినొన్నిక మనుజుని♦యలుఁగు కూల్చె, సనెడి మాటయే నామఁ♦కలఁతగూర్చె.
తే॥ శూల చక్ర వజ్రంబులు ♦ సోకి యొడలి, పైని రోమంబునేని రా ♦ ల్పంగలేదు
అల్ప మనుజుని మృదుల సా ♦ యకము త్రుంచెఁ, గుక్క సింగంబు నెదిరించి ♦
కూల్చె నౌర! ధర్మ
సీ॥ తోడఁబుట్టువు ముక్క♦త్రుంగ మారీచుండు, బ్రుంగ లంకయుఁ బట్టు♦గ్రుంగ భీమ
బలుఁడు తమ్ముఁడు వ్రుంగ♦బదుకుచు నొకచెలి, సౌందర్యమున కాసఁ♦జెందినాఁడ
నినకులున్నైన నా♦తని తమ్ము నైన సే, నానినైనను గపి♦నాథునైన
నంగదునైన మ ♦ హాబల సుతునైన, జాంబవంతుని నేని ♦ చంపి తనుచు
తే॥ వినఁగ నోచనైతి నిదేటి♦వింతచావు, రాలు తేలెను బెండ్లు నీ♦రమున మునిగెఁ
నేమి చెప్పంగఁగలదింకఁ♦దామసింప, కరుగుదేరంగఁ దలఁతు ని♦న్ననుసరించి.
చ॥ అతివలు కాళ్ళులొత్త మల ♦ యానిల మొయ్యన వీవ నూన సం
గత తలిమంబున న్నిదుర ♦ గాంచెదు సోదర! ప్రేత భూత సం
తతులు నటించుచుం గటు రు ♦ తంబులు నేయు మురంబునఁ రజో
యుతమగు భూమి శయ్య నెటు ♦ లొందితి నిద్దుర మేను వ్రాల్చుచున్.
తే॥ దిక్కులందున నీవు కీ♦ర్తిని రహింపఁ, జేయ మధువాని భోగముల్ ♦చెందుచుంటి
నీవు ఎోవంగ నేనెట్లు♦నిలుచువాఁడ? వత్తు నీవెంటఁ దామసిం♦పను నిజమ్ము.
తే॥ అనుచు మిక్కిలి పలవించి♦తనదు కీర్తి, కారణంబెల్ల రిల్లెఱుఁ♦గంగఁ జేసె
సీత తననోరు చలియింపఁ♦జెంగలించి, మేనఁ బులకలు గ్రమ్మంగ♦గ్లాని విడిచె.
తే॥ గాత్ర ముప్పొంగెఁ గార్శ్యంబు♦కడకుఁ జనియె, మనసు తెలివొందె జీవముల్ ♦
మరలివచ్చె
సిరియె సేవసేయఁగఁదగు♦శీలచరిత, సీత యెలమికిఁ బొలిమేర♦క్షితిని గలదె?
తే॥ కాంతు లలిత రూపము కుంభ♦కర్ణు ఘోర, తనువుగాంచి భీతిల్లి త♦త్తఱిలి యవలఁ
గెడసెఁ గుంభకర్ణుండను ♦ నుడువు విన్న, సీత వూరించె వేఱొక♦సీత యనఁగ.
తే॥లోకములఁ గూల్తు లోక పా♦లురను ద్రుంతుఁ, జావకున్నఁ ద్రిమూర్తులఁ♦జావకుండు
మందు దిన్న గీర్వాణుల♦బందివైతు, ననని చిరాకు మిక్కిలి యొందె♦ననురవిభుఁడు.
మ॥ తనువుఁ వీడిన నాదు తమ్మునకు ను ♦ ద్దామక్రియఁ రామ ల
క్ష్మణ రక్తంబునఁ దర్పణంబు నొగి ము ♦ మ్మాఱుల్ మనశ్శాంతికై
యొనరింపంగలవాఁడ నంచు సమరో ♦ ద్యోగంబునం బోయె రా
వణుఁ డాచోటును వీడి మంత్రులు సఖుల్ ♦ పంటించి వెన్నాడఁగన్.
తే॥ కాక కంక గృధ్రంబులు♦కలయఁదిరుగు,పొలికలనఁ గుంభకర్ణుండు♦పొలిసె ననుచుఁ
గుంది యీజనకుని వేఱు♦బంది నుంచుఁ, డంచు నేగె మహోదగుఁ♦డార్తిమెయిని.

తే॥ పూలు తావియు లేక దు♦వ్వుటలు లేక, యెంటి తిరిగైన కేశంబు♦లొప్పు సీత
కడకుఁ గడఁకతో ద్రిజటయఁ♦కాంత వచ్చి, యూఱడించుచు నిట్లని♦ తేఱఁ బలికె.

తే॥ నీ జనకుఁడంచు నీదు స♦న్నిధికి వచ్చి, మలసి నతఁడు మరుత్తుఁడఁ♦మాయలాఁడు
నిక్కమది యని నమ్మకు♦నీరజాక్షి! దనుజ మాయలు పెక్కులు♦తలరనేల?

తే॥ త్రిజట పల్కులయందు మై♦థిలికి నమ్మ, కంబు గల్గుట నామె దుఃఖమ్ము వీడె
సందియము వీడె మనసునఁ♦గుందు వీడె, నెప్పటట్టులు రామా ప్తి♦యెదుగుచూచె.

౧౨ అతికాయ వధ పటలము. (౨౭౬)

తే॥ ఉగ్రమై వెల్గు విలయాగ్ని♦యుడుకునట్లు, మండుకోపంబుతో రావ♦ణుండు కొలిచి
యిరుకెలంకులవచ్చు మం♦తిరులఁజూచి, రౌద్రమూ ర్తియై యిట్లు వా♦క్రువ్వఁ దొడఁగె.

తే॥ అనువుగలవారు పగఱియు♦క్కడఁచువారు, బలియురని పంప శాత్రవ♦బలమడంచి
మరలి రాలేక యూరక♦మరలివచ్చి, నిలుతురేల? సిగ్గిలరె? యూ♦వలికిఁబొండు.

చ॥ గతియొకయింతలేక ప్లవ ♦ గంబుల డంబుగఁ గూర్చుకొన్న దు
ర్మతులను చంపివత్తుమని ♦ మాఱట రుద్రులఁబోలె నేగి పె
ద్దతనముతోడఁ దమ్మునకు ♦ సాయమునేయక పాతివత్తురే?
యతగులు మీరు ప్రాణముల ♦ నంటి చరింతురె యెల్లకాలమున్?

చ॥ మునుపు జయించితిఁ జగము ♦ మొత్తము నేలితి శౌర్యసంపదఁ
గొనకొని మీరు నాదు మఱుఁ ♦ గుం గొని గౌరవ సౌఖ్య కీర్తులం
గని చరియించినా రిపుడు ♦ కార్యము గల్గిన మీబలంబు వం
చన మొనరింపకుండ నను ♦ జాతము లిచ్చియుఁ జేయు టొప్పదే?

తే॥ అంతకర్ష్లమేముకా♦మందురేని, యట్లు చెప్పుఁడు నేనేగి♦యముఁడులేక
ప్రాణ మానఁదగిన శ క్తిఁ♦బరపి నరులు, వీఁపు చూపఁ జేసెద భూత♦వితతి యదర.

తే॥ మతియునొకమాటయరుదైన♦దురమునందు, గెలువఁగోరిననేగుఁడు♦చలముమీఅ
నిలుగుటే నిజంబని మీరు♦తలఁతురేని, వలవ దెయ్యది మీకోర్కి♦తెలుపుఁడనుడు.

తే॥ బ్రహ్మకోపించినను జయిఁ♦పంగరాని, శూరు డతికాయుఁ డపుడు సి♦ష్టురతతోడఁ
గోపమును సిగ్గు మల్లడి♦గొనఁగఁబలికె, రావణునితోడఁ దనపరా♦క్రమము మెఱయ.

ఉ॥ జంకిన జంకనీ నరులు ♦ జంభ విభేదియు నిర్జరావళుల్
జంకిన జంకనీ యజుఁడు ♦ చక్రియు రుద్రుఁడు తక్కువారలన్
జంకిన నీవు నీకయి వె♦సన్ బిడియంబు వహింతుగాక నే
జంకితినంచు నెంచుటయుఁ♦జక్కటికాదు భవన్మనంబునన్. ౧౫౧౧

తే॥ దానవులయందు ఘనబల♦దర్పితులను, గెలిచి గెలుపును నీకుఁ గ♦ల్గింపలేదె?
నీవును వడంకఁ బోరిన♦నిర్జరులను, క్రుంచి సారెనాఁ ద్రిప్పి యూ♦డించలేదె?

ఉ॥ కైదువు కేలనుండ ధరఁ ♦ గాల నలంపఁగఁబడ్డ యక్షుఁ డం
బేదల సాయకంబులకు ♦ బిద్దిన గద్దతి కుంభకర్ణుఁడుఁ
బేదల సత్త్వకీర్తులను ♦ భీతిని నమ్మిన యా విభీషణుం
డో దనుజేంద్ర! నాకు సము ♦ లో? తలపోయుము నీమనంబునఁ.

తే॥ నీదుతమ్ముని ప్రాణముల్ ♦ నీఱు సేయు, వానితమ్ముని జీవముల్ ♦ బాఁతిదీసి
రాము వడఁకింపఁజాలిన ♦ భీమ రణము, సేయనేని నీ కొడుకనఁ ♦ జెల్లుఁజుట్లు! ౧౫౧౮

క॥ మున్మరముగఁ బోరి ప్లవం, గమ్ములఁ ద్రుగించి దళము ♦ కాండ్ర నలఁచి బీ
రమ్మున నిరువురు నరుల క, రమ్మి లితియఁగట్టి తెచ్చు ♦ త్రాణం గనుమా.

క॥ బంటులతోఁ బొమ్మందువొ, యొంటరివై పొమ్మటందు ♦ వో సెలవిమ్మా
పంటింప కేగి వాగల, దంటతన మడంతు ననిన ♦ దనుజేంద్రుండున్.

క॥ ముదమంది లెస్స పలికితి, కదనమ్మున లక్ష్మణాఖ్య ♦ ఖండించినచోఁ
బదపడి మఱునాఁడే నే, సదమద మొనరింతు రామ ♦ చంద్రు దురమునన్. ౧౫౧౨

ఆ॥ మూఁడుకోట్ల క్రొత్త ♦ మొన రథ గజ తురం, గములు తోడరాఁగఁ ♦ గదనతలము
సేరఁ బొమ్మటంచుఁ ♦ జీరి దీవించుచు, నెలస మతిశయింప ♦ సెలవొసంగి. ౧౫౧౩

తే॥ నిర్జరుల కసాధ్యులు మహా ♦ నిష్ఠుర బల, ఘనులు కుంభ నికుంభు ల ♦ కంపనుండు
తేరి రక్షకులుగ వచ్చు ♦ వారు పవన, జవన హయ శతాంగంబుపై ♦ సరగఁజనుము.

తే॥ తేరు లొక వేయి యొక కోటి ♦ వారణములు, కోటి వారువములు తోడఁ ♦ గూడి వచ్చుఁ
గదలుమన నతికాయుండు ♦ ముదమునంది, కార్ముకమ్మూనిపసిఁడి కం ♦ కటముదొడిఁగె.

తే॥ కఠినరావముల్ గల వీర ♦ గణము బలయ, వివిధ సాధనముల కాంతి ♦ యింత గొలుప
వీథులెల్లఁ గ్రిక్కిఱియంగ ♦ వెడలె దండు, పాదరేణువుల్ రోదసిఁ ♦ బరవి నిండ.

సీ॥ గిరిదరీ సుప్తకే ♦ సరులు మేలుకొనంగ, గజ బృంహితంబు ల ♦ గ్గలముగాఁగ
కపి నికాయంబుల ♦ కర్ణభేరులు వ్రీల, భేరీ రవంబులు ♦ బోరుకొనఁగ
జీవసంతతి గుండె ♦ చెదరంగఁ బంచధా, రాగత హయహేష ♦ లలమికొనఁగ
త్రుక్కి శేషు నొడలు ♦ మిక్కిలి బడలంగ, స్యందన నేమి ని ♦ స్వనము లులియ

తే॥ కాలిబంటుల ఘన ఘోర ♦ గర్జనముల, దారణస్థితి గగనంబు ♦ బూరటిల్లఁ
బాదవిక్షేపముల భూమి ♦ పల్లటిల్ల, నడచె వడిగాఁగ దైత్య సై ♦ న్యబు లనికి.

తే॥ మున్ను మదగజంబులు వడిఁ ♦ బోవుచుండ, వెంటఁబడి పోవుచుండెడు ♦ పిడులునాఁగ
ధ్వజము లొలయు శంపాయుత ♦ వారిదములు, కదలుచుండెను వెనువెంట ♦ గములు గట్టి.

తే॥ అంకుశము పోటుగొన్న సా ♦ రంగములకుఁ, బక్కలఁ మదతోయంబు ♦ పాఱుకతన
దారి బురదయై దిగఁబడఁ ♦ దత్తడములు, నేనుఁగులు నేగె నట్టేట ♦ నీఁదుపోల్కి.

తే॥ భానుతోడఁ బరిధి యేగు♦పగిది నడచె, స్యందనంబులు తోయద♦చయముఁబోలె
నడచె వారణములు నేల♦నడవవయ్యెఁ, బరుగువాఱుచునుండెఁ♦తురగసమితి.

క॥ గిరి సముదయములు నడచిన, తెఱఁగునఁ దఱుచగుచుఁ బెద్ద ♦ తేరులు నడవఁ
గరువంబున నతికాయుం, డిరవుగ నని సేయఁదగిన♦యిక్కువ చేసెన్.

క॥ శ్రీరామ మదగజేంద్రము, వీరవిహారంబు సలుపు♦పృథివిని గని వె
వ్వేఱై పదములు తునిఁగిన, వీరుని పినతండ్రిఁ గాంచి ♦ విలపించెఁ గడున్.

క॥ ఇది యమ్ములచేఁ దిప్పయి, పొదలినయదిగాదు దిగిభ♦ముల తనువు స్నీ
రదమును శరనిధియును గా, దిది తండ్రి శరీరమనుచు♦నేడ్చెం బెలుచన్.

తే॥ అకట యిట్టిదుస్థితిఁ జూడ♦నరుగుదెంచి, నాఁడ నుసుఱులతోనున్న ♦నరుల మున్న
తునుమకుండుటచే నింత♦దొసఁగువచ్చె, నూరకుండుట నాకింక ♦ నొప్పుగాదు.

క॥ అని కినిసి యిట్లుకావిం, చిన రామునితమ్ము నిట్లు ♦ చెలగి చెలగి రా
ముని దుఃఖము గనినం గద, మన యంగద నీఁగు ననుచు♦మదిఁ జింతించెన్.

తే॥ మహిషుఁడను దూతఁ బిల్చినా♦మాటగాఁగ, లక్ష్మణునికడకేగి యా♦లలినిపలుకు
తమ్ముకై దురపిలు తన♦తండ్రినెగులు, దీర్ప నతికాయుఁ డాజి కే♦తెంచెననుము.

తే॥ చింతచే మదికలఁగి కృ♦శించుచున్న, తండ్రి నిందుసభను రాము♦తమ్ముఁ డాడిఁ
గాళ్లు తెగి యురలంగఁ దాఁ♦గాంచునట్లు, శపథములు పల్క వచ్చెను♦నరగ ననుము.

క॥ దురిత మిదియని తలంపను, వరశూరుల కిదియె ధర్మ♦పద్ధతి యనుచుం
దెఱఁగొప్పఁ బలికి యతనిని, దురమునకుం దెమ్ము పొమ్ము♦తోరంపు వడిన్.

క॥ నరులును యుయుత్సువులు నగు, నిరువుర వడిఁజేరి కలన♦నెదిరెంచెడు వా
రిరవుగ జను నోటంజొరఁ, బరుగిడువారనుచుఁ దెలియఁ♦బలుకుము మహిషా!

క॥ వానిఁ గొనితెచ్చి విడిచితి, వేని ముదమునంది నీకు♦నిచ్చెదఁ బతిగాఁ
జీనాంబరములు మేలగు, మాణిక్య విభూషణములు♦మహియు నొసఁగెదన్.

క॥ సౌమిత్రిఁ దోడితెచ్చినఁ, బ్రేమంబున ఖచర నాగ♦విద్యాధర కాం
తామణుల నిత్తు నీవఱి, కీమహిఁ ద్రావని సురాదు ♦ లిచ్చెద నీకున్.

క॥ రవిమండలముంబోలిన, యవి వేల్పులు కానఁ బెట్టి ♦ నవి యక్షేశుం
డవిరళముగ నిచ్చినయవి, తివిరి యొసఁగువాఁడ రత్న♦దీవ్యద్భాషల్.

సీ॥ దానధారలఁ దుమ్మ్రో♦దలు మూఁగు మదగజం, బులు నూఱు వేలు నీ♦కెలమినిత్తు
రత్నకాంచనమయ♦రథములు పదివేలు, వన్నెవన్నెల వార♦వముల నిత్తు
ధనరాశి నించిన♦ఘనశకటంబులు, కోరికమీఱఁగా ♦ గొసరకిత్తు
దాసదాసీజన♦తండంబు లొకవేయి, వలసినచోటఁ గా ♦ వలసినంత

తే॥ నేల యేలంగనిచ్చెద♦నీవుపోయి, లక్ష్మణుని దోడితెమ్ము నీ♦సూక్ష్మమతిని
దగిన తెఱగునఁ బలికి క♦ర్తవ్యమెట్లుఁ, జెడకయుండఁ జూడుము పొమ్ము♦శీఘ్రగతిని.
తే॥ అనుడుమహిషుడొంటరియయి♦యరిగియెదురు, వచ్చురాముని గనినంత♦వానరవరు
లలుక లేవ నుత్సాహంబు♦గొలుపునర్థ, మొండు గలదని మహిపాసు♦కుండుపలుక.
తే॥ రాయబారివైవచ్చె ని♦రాయుధుండు, రేఁగవలదని వారి వా♦రించి విభుఁడు
వానిఁగని నీవువచ్చిన♦పని విశేష, మయ్యెనేని తెల్పుము యన♦నసుర చూచి.
తే॥మాప్రభుఁడు దెల్పఁబంపిన♦మాటయొండు,గలదు లక్ష్మణుతోఁ బల్క♦వలయుననిన
వినెద వాక్రువ్వుమని రామ♦విభునితమ్ముఁ, డనుడు మహిపాసురుండును♦వినిచెనిట్లు.

శా॥ నిన్నే ఘోరరణంబునం జెనక న ♦ న్వేషించుచుఁ వచ్చి యిం
దున్నాఁడం బ్రతియొడ్డు శౌర్యమున్ది నీ ♦ కున్నేని వే రమ్మ తం
డ్రినొప్పించిన నొవ్విదీఱ నిను గం ♦ డ్రింతుం దురంబందు మీ
యన్నం బిమ్మట నొంతుఁ బంతమిది ప్ర♦త్యగ్రంబుగాఁ జేసితిన్.౧౫౭ర త

మ॥ అనినఁ రాముఁడు నవ్వి యిట్టులను న్దై♦త్యశ్రేణితోఁ బోర నా
యనుజుం డెప్పుడు సజ్జుఁడై యలరు ధై ♦ ర్యస్ఫూర్తి శోభిల్ల నా
నినకా దాతనితండ్రి వచ్చినను మ ♦ న్నించుఁ రణంబిచ్చు ర
మన్మమా మానము శౌర్యముఁ భుజ బల♦ వ్యాపారము ల్లల్లిఁన.

మ॥ అన నాతోడనె పంపుఁడంచు మహిషుం ♦ డాడంగ మేలంచు ల
క్ష్మణుఁ బ్రేమంబునఁ గౌఁగిలించికొని రా ♦ మస్వామి పొమ్మన్న స
ద్గుణభూషుండు విభీషణుం డనియేఁ గా ♦ కుత్థాన్వయా! యి త్తఱిన్
మనతోఁ గూడియె తమ్ముఁ డాదనుజుఁ జం ♦ పం దగ్గ కార్యంబగున్.

సీ॥ సత్యవిక్రముఁడగు♦సౌమిత్రితోన య, ద్ధంబుసేయఁబ్రతిజ్ఞఁ♦దాల్చినాఁడు
తపమొనరించి వి♦ధాతచే వరములు, గాంచి వేలుఫుల జ♦యించినాఁడు
కైలాసమెత్తిన♦ఘనుఁడు మేరువునెత్తఁ, బ్రేమతో వీనిని♦పెంచినాఁడు
వలయు సాధనములు♦పనిలేకయే కేలఁ, బాలవెల్లిం జిల్కఁ♦ జాలినాఁడు

తే॥ విలయమునను నశింపక♦వెలయుచుండు, ప్రథిత దిగ్గజములఁ ద్రోచు♦బాహుబలము
తోడఁ జక్రవాళంబునే♦త్రోవఁజాలు, దోర్బలము సమానమె ? దళ♦త్తోయజాక్ష!
తే॥ చిరము ఫాలాక్షుతోడను♦దుర మొనర్చి, శూల మతఁడు వైవఁగ దానిఁ♦గేలఁబట్టి
యీవు విడిచిన శూలమా♦యిది? యటంచు, నుల్లసములాడె నెఱఁకుల♦నుచ్చిపాఱి
తే॥ పగఱి లోకంబు వేల్పుల♦నగరిఁగాల్చి, తటిని విష్ణువు వైచు సు♦దర్శనంబు
నిష్ఫలముగా నొనర్చిన ♦ నేర్పులాఁడు, వీని సామాన్యుగాఁగ భా♦వింపరాదు.
తే॥ అమరులేసిన వివిధ ది♦వ్యాస్త్ర సమితి, పంబి రాకుండ నుగ్గునూ♦చంబుచేసి
వారి సామర్థ్యముల వ్యర్థ♦పఱచినట్టి, చండ కోదండ విద్యా వి♦శారదుండు.

తే॥ శంకరుని శిష్యుఁడనితర♦సాధ్యనవ్య, మహిత శస్త్రాస్త్ర విదుఁ డధ♦ర్మంబు దక్క
వేఱొయెఱుంగఁ డశూరుల♦వీఁకదాఁకఁ, డసమకీ ర్తికాముఁడు మాయ♦లాజిఁగొనఁడు.

సీ॥ మాయా విశారదుల్♦మధుకైటభులు తొల్లి, సురలోకమును చొచ్చి♦చూఱలాడి
విబుధుల హింసించి ♦ విధివశంబున నొక్క, దినమున శ్రీరమా ♦ ధిపునిగాంచి
సమరమిమ్మనికోరి ♦ సమ్మతింపఁగ వారు, బహురూపములఁ గొని ♦ వచ్చిపోరఁ
జక్రియు వారితోఁ ♦ జాలకాలంబు మ, ల్లాడంగ వారలు ♦ హరినిగాంచి

తే॥ మమ్మెదిర్చి పోరిచ్చిన ♦ మహితధైర్య, శాలి జగముల నీవలెఁ ♦ జాలువాఁడు
లేఁడు మేమేడులోకాల♦లీలమింగి, క్రక్కఁగల బలియుర మాజి♦కర్కశులము.

తే॥ ఇరువురను మమ్ము డీకొని♦యిన్ని నాళ్లు, పోరితివి మెచ్చితిమి నీవు♦కోరు వరము
నొసఁగువారము కోరి మే♦లొందు మనినఁ, జక్రి కోరె వారల గెల్చు♦సరవిఁ దెలుప.

ఉ॥ నీతొడయందు చత్తుమని ♦ నిర్జరవైరులు తెల్పునంతఁ గం
జాత విలోచనుండు భువ ♦ నంబు సమస్తము నొక్క యూనవం
దే తెఱఁగొప్పఁ జేర్చ నసు ♦ రేంద్రులు వేర్పడి లొంగినారు త
ర్వాత గదాప్రహారమున ♦ భ్రమందిరి లోకము లుల్లసిల్లఁగన్. (1)

మ॥ మధుమేధన్ను ధరాతలంబు నెఱయం ♦ బర్వంగ సిద్ధాత్రి త
ద్విధిచే మేదినియయ్యె ధర్మపథముల్ ♦ ద్రిక్కాడకున్నట్టి య
మ్మధువే యవ్వలఁ గుంభకర్ణుఁడగుచుల్ ♦ మాఁడెఁ భవత్సన్నిధిన్
మధుతమ్ముం డతికాయుఁడయ్యె రఘురా ♦ మా! దీన చింతామణీ!

ఆ॥ తగ విభీషణుండు ♦ దైత్యుల చరితంబు, దెలుప నిట్లు మోమునఁ ♦ దేటపఱచు
మొలకనవ్వుతోడ ♦ జలజాతనేత్రుండు, పలికె జలద నినద ♦ భాషణములు.

సీ॥ కోటిరావణులైన ♦ గూడ సురాసురుల్, వచ్చి లక్ష్మణుఁదాఁకి ♦ బ్రదుకువారె?
యితఁడు కోపించిన ♦ నేనేల? హరియేల? హరుఁడేల? యింద్రాది ♦ రాదులేల?
దివ్యాస్త్రములుఁ తప ♦ స్తేజోబలంబులు, సౌమిత్రి కినుకకుఁ ♦ జాలునవియె?
కేల విల్లంది న ♦ నీలోకములనెల్ల, క్షణమున నివుఱుగఁ ♦ జలుపఁగలఁడు

తే॥ మేదినీసుత మాటలు ♦ మీఱలేక, తొలఁగిపోవుటచేఁగదా ♦ దుష్టరాక్ష
సుండు నేటికి జీవించి ♦ యుండువాఁడు, కాకయున్న నాఁడే జముఁ♦గాంచువాఁడు.

చ॥ తొనఁకకపొమ్ము నీవితని ♦ తో నతికాయు శిరంబు తూపుతోఁ
జని గగనంబుఁదాఁకి పడఁ ♦ జయ్యన గ్రద్దలు కాకులుం దినం
గనియెదుగాక కంబువులఁ ♦ గంబులతో నెదిరింపఁ బోలునే?
దనుజుల గెల్వవచ్చినది ♦ తక్కక యెవ్వరితో నెఱుంగవే? (2)

మ॥ తలఁపఁ రుద్రుఁడో చక్రపాణియొ సుమి ♦ త్రాసూనుఁడో కాక యి
య్యిల నెవ్వా రతికాయుఁగూల్పఁగలవా ♦ రెన్నంగ వేవేల సే

నఁట వైత్యానుజుతోడ రాఁ జదిపె నిం ♦ కం జంపువాఁ డీతఁడే
గెలుపుం గాంచెడువాఁడు నీతఁడగు శం ♦ కింపంగ నీకేటికిఁ? ౧౫౫౭

తే॥ క్రదలుమనరాఘవునకుల♦క్ష్మాణుఁడు (మొక్కి, దీవనలుగొని తనతోడ♦ధీరులైన
కపివరులు విభీషణుఁడును♦కడఁక నడవఁ, గదలి యతికాయుఁడున్న రం♦గంబుఁజేరె.

తే॥ దక్షిణపయోధిమోది కుఁ♦త్తరపయోధి, వచ్చి చొచ్చినతీరునఁ♦బ్లవగ సేన
మోహరించిన సోఁకుల♦మొగ్గరమును, చీల్చుకొని చొచ్చి యురవడిం♦జెంగలించె.

తే॥ వచ్చినెత్తుచేఁ దేమయై♦పంకమైన, తలము సింహనాదమ్ములు♦చెలఁగ శేఁగు
సైన్యఘట్టన దుక్కియై♦సరగ లేచు, రజమునింగి నెట్టినచేసి♦ప్రబ్బుకొనియె. ౧౫౬౦

తే॥ శంఖ కాహళ దుందుభి♦స్వనము లెల్ల, వీర సింహనాదములతోఁ♦జేరి యవల
శింజినీధ్వనితోడను♦చెలఁగి జలధి, నోరు మూసికొనఁగఁజేసె♦బోరు కలఁగి. ౧౫౬౧

ఆ॥ రక్కసులు నశింప♦రక్తంబు సెలయేళ్ల, మాడ్కిఁ బఱవ నాకు♦(మాఁకులట్లు
కేతనములు (తుంగఁ♦గీశులు కొండల, నెక్కుపోల్కిఁ గరుల♦నెక్కినారు. ౧౫౬౨

తే॥ శాఖలనెడు దంతమ్ములు♦క్షౌద్రమనెడు, మదజలంబును విలసిల్లు♦క్ష్మాధరంబు
లనెడు నేన్గుల వైవఁగ♦హస్తిహస్తి, పోరు చందమై మదకరుల్♦పుడమిఁగూలె.

తే॥ గట్టిగాఁబట్టుఁ బొడిచెను♦కఱచెరక్కిఁ, ద్రుంచెఁ గపినికాయంబులు♦తురగములను
రక్తపూరంబులో మెడల్♦(వ్రాలుఁ గాళ్లు,పైకిఁదిరుగఁ దన్నుకొనుచుఁ♦బడియె హరులు

తే॥ వనచరాఖేటమున మద♦వారణములు, వాత్యచేఁ దూలు వారిద♦పంక్తులట్లు
తూలి(వీలిన దంత నం♦దోహమందు, ముత్యములు పటపట రాలి♦పుడమిఁ జెదరె.

తే॥ వజ్రపుం గంబములఁబోలు♦పాదహతులఁ, గేలఁ గాలపాశముఁబోలు♦వాలహతుల
దానవగణంబు లురలెను♦తత్క్షోర, కుంతభూతంబులం గపి♦కులము దొరలె.

తే॥ చేతులకుఁ జిక్కు(వ్రాఁకులు♦శిలలుపాము, లేనుఁగులు గుఱ్ఱములుగద♦లీఁకెలు రథ
శకలములు విసరుటచేత♦సాంద్రమగుచుఁ, బరవేఁ గాంతారమట్లు పై♦భాగమెల్ల.

క॥ వనచరవీరులు వైచిన, పెనుగిరితరు లంబరమునఁ♦బెలుచై వన రా
శిని దిగు మొగుళ్ళుల వడువున, దనుజబలముమీఁదఁబడి స♦దమదము నేసెన్.

తే॥ పాఱి యీవలావలకును♦జాఱిపడిన, పాఱుఁబోతు రాకాసుల♦పరశు ఖడ్గ
ముద్గరాదిసాధనముల♦మురియఁజేసి,గుధిరపూరంబులం బడఁ♦(దోచినారు. ౧౫౬౯

తే॥ వీరులగు వానరులు రక్త♦పూరమందు, యీఁదులాడుచుఁ దిప్పలై♦యెలయుకరుల
నెక్కి రవియు నీడ్వఁగఁబడి♦యేటిజేనిఁ, జేరి దరిగానలేక గా♦సిల్లినారు. ౧౫౭౦

తే॥ కాళ్ల నిలువనీకీడ్చు రక్త♦ప్రవాహ, మందు పొడుగుకోలల నూని♦కొందఱొగ
వారితోఁకలఁ దక్కిన♦వనచరాళి, పట్టికొని యీఁదు చవ్వలి♦పట్టుచేసె.

తే॥ సోఁకులును విజృంభించి ము♦సుండి శూల, ముద్గరాదుల మోఁదంగ♦ మొగపు దక్కి
దిక్కులకుఁ బాఱి నదిగని♦లక్కమనుఁడు, కనలుగొని వారి కుత్సాహ♦గరిమఁ గూర్చ.
క॥ జము నుద్యోగంబునకుఁ, దమయత్నమ్మునకుఁదోఁడు ♦ తనరిన తన చా
పము గుణమును బలువిడి లా, గి మహోరావంబు లేఁప ♦ గీడ్పడ జగముల్.
తే॥ పంచభూతముల్ తమ తొలి♦ప్రకృతియందు, లీనమైనను బ్రహ్మయీ♦ల్గినను విలయ
కాలమందును నాళంబు♦ గానకుండు, పణనముంబోలె నాధ్వని♦పరిఢవిల్లె. ౧౫౭౪
తే॥ వాఁడితూపులువిడువంగఁ♦బడియెఁబడిన, యమ్మలసురులపెనుమేను♦లందుమతీఁగె
గుణపములు సందు లేకుండఁ♦గుప్పలుపడె, వానినుండి రక్తము పాతి♦వార్ధిఁజేరె.
తే॥ కరుల కరముల ఖురువుల♦కాళ్లద్రెంచి, రథిక శిరములఁ ద్రుంచి వ♦ర్గములు పెంచి
వివిధచిత్ర రూపఁబులు♦వెలయఁజేసె, లక్ష్మణాస్త్రముల్ విధిపోల్కి♦లాఘవమున.
తే॥ ఏండ్లు తుండించి శక్తుల♦విఱుఁగఁ గొట్టి, గవచములఁ జీల్చి విపులవ♦క్షములఁ దొల్చి
గుఱ్ఱముల ద్రాల్చి తేరులఁ♦గూల్చిఁ యేనుఁ, గులను పీనుఁగులంజేసి♦కోల లడరె.
తే॥ దంతిదంతముల్ తెగి నభోం♦తరముచేరి, విదియచంద్రుల పగిదిని♦వెలయుచుండెఁ
గరములూడినయవి రక్త♦శరధినుండి, భూమిఁ బైకెత్తెడు వరాహ♦మూర్తినెనసె.
తే॥ రెండు నెలరేకలను నోటఁ♦ద్రెంచికొనుచుఁ, గుండలములను రిక్కల♦గుఁపుతోడ
గగనమండలమే దిగు♦కరణిఁ దోఁచె, రక్కసుల తలల్ వడఁగ ధ♦రాతలమున.
తే॥ రథికబృందంబు మరణింప♦రథములురలి, పడియెఁ బదవి చెడం గర్మ♦ఫలముచేత
మిఁటనుండి యొడ్డగిలంగ♦మంటఁజాతి, పడు విమాన సమూహంబు♦పగిదిఁదోఁప.
తే॥ వీడఁగారాని సుఖదుఃఖ♦వితతిఁద్రెంచి, యమరలోకంబు గైకొంటి♦మని తలంచి
యధిక కౌతుకంబున నొడ♦ళ్లాడె ననఁగ, నట్టలాడెను రణభూమి♦నిట్టలముగ. ౧౫౮౧
తే॥ ఒక్కపదివేలు మరణింప♦నొక కబంధ, మాడుసను శాత్రునూక్తి స♦త్యంబయైన
నాఁడు కోటికి నెక్కుడై♦నర్తనంబు, చేసె సౌమిత్రి చాతుర♦చెప్పఁదరమె! ౧౫౮౩
క॥ కరి భట తురగాదుల నె, త్తురు సెలయే ళ్లట్లుపాతి ♦ తోయధిఁజొచ్చెక
అఱవఱలై యతిముతియై, పటిపటియై యున్న పరియుఁ♦బలుచంబాత్రక.
సీ॥ గొలుసులలోఁ దగు♦లొక్కన్న కాళ్లులతో ద్వి, పమ్ములఁదోలు క♦బంధవితతి
తురగంబులు నటింప♦దొరలక వానిపై, తీవి నర్తించు మొం♦డెముల గుంపు
తలలూడినను గుఱి♦తప్పక యెప్పటిఁ, బ్రబరంబులను వీడు♦రథిక చయము
పరుగులెత్తుచునుండ♦శిరములు తెగిపోవఁ, బరుగు వీడని వీర♦భటకులంబు
తే॥ సీత పేరిటిమృత్యువుఁ♦జెడఁగఁగోరి, తెచ్చుకొన్న దైత్యులు తండ్రి♦తెరలఁగొడుకు
మడియ నల్లుండు గూల మ♦న్మండచావ, నన్నదమ్ము లురలఁ♦దాము నడఁగినారు.
క॥ శరములఁ దునుఁగుచుఁ ద్రుళ్లెడు, శిరములఁ గవ్వికొనిపోవఁ♦జేరినగ్రద్దల్
చరణాయుధములపోల్కిఁ, జరియించెం గొంచుఁబోవ♦సాధ్యములేమిన్. ౧౫౮౫

క॥ వేలై కోట్లై యగ్ని, జ్వాల లుమియు లక్ష్మణాఖ్యు♦శర సంచయ మా
భీలంబై పదుచుండఁగఁ, గాలభటుల కపుడు పొడవొఁ♦గాళుల తీపుల్ గొఁ౮౬

క॥ మేరువుఁ గదలింపంగల, వీరులు జ్వాల దస్త్రములను♦విగత ఘన తనూ
భారులయి దివికి దుముకఁగ, వారలఁగని పొందినారు♦ప్రమదంబు సురల్ గొఁ౮౭

సీ॥ దారుకుండనువాఁడు♦దర్పించి తేరు దో, లించి లక్ష్మణు నెదిఁ♦దించి నిలిచి
శరవృష్టి గురిసి యం♦బరమెల్లఁ గప్పిన, వాని నన్నింటి నె♦వ్వడిగఁ ద్రుంచి
సౌమిత్రి ఘోర ని♦శాత శరంబున, వాని శిరము ద్రెంచి♦వసుధఁగూల్చె
కాలుండు కలికుండు♦ కాలజంఘుఁడు మరు, త్తుండు మాలియను నైదుగురు రేఁగి

తే॥ పాశ శూల పరశు భిందిపాల ముసల, ముద్గరాదుల వైవ నా♦పురుషవుంగ
వుండు వానినన్నిటిఁ దగఁ♦జెండి వారి, తలల నొక్కొక్క యమ్ములచేఁ♦దఱిగివైచె.

సీ॥ అదిగసి రోషించి♦యతికాయు సేనాధి, పతులు వారణ కదం♦బంబు రేచి
పరిగొని కైదువుల్♦పఱపి వానరతతి, నటునిటు పోనీక♦యూఁచి నలఁప
వనచరుల్ చేతి క♦బ్బినవానిఁగొని వైవఁ, బొలనుదిండులు లోనఁ♦బూఁడినారు
సౌమిత్రి శరములఁ♦సారంగ యూథంబు, నవలికిఁ జననీక♦యలఁచి కొట్ట

తే॥ నంగములు పెక్కుతుండ్లుగాఁ♦ద్రుంగిపడఁగఁ,జదికిలంబడె నొకకొన్ని♦చచ్చెఁగొన్ని
దిరిగె గిట్టినఁగొన్ని మఁ♦స్తిష్కపంక, మంద యొఱవలుగాఁగూలి♦యడఁగెఁగొన్ని.

తే॥ ఒక్కతొడుగున వెడలుమఁ♦హోగ్రశరము, లొక్కపెట్ట సామజముల♦నుర్విఁగూల్చె
మావతుల జీల్చెఁజోడోళ్లఁ♦మహిని డుల్చె, రక్షకుల మాల్చె బంట్లబీ♦రముల ద్రావ్రాల్చె.

తే॥ కైదువులు విఱిగెను యోధ♦గణము తఱిఁగె, కంకగృధ్రజంబుకములఁ♦కఱివు దీఱె
మావటీండ్రఁగోల్పోయిన♦మదగజములు, కలఁగి యొండొంటితోఁబోరు♦సలుపసాగె.

ఉ॥ కొన్నిటి పాదముల్ తునుఁగఁ ♦ గొన్నిటి తుండము లైదు తుండ్లుగాఁ
గొన్నిటి వాలముల్ తెగఁగఁ ♦ గొన్నిటి ప్రేవులు జాఱఁ గన్నులుం
గొన్నిటి కీఁగఁ గొన్నిటికిఁ ♦ గ్రొవ్వు దిగంబడ వచ్చు దంతులుఁ
గ్రన్ననఁ జచ్చుదంతులును ♦ గా బహు భీకరమయ్యెఁ జూడఁగన్.

తే॥ కరిఘటలు గూలుచుండఁ రా♦క్షసబలమ్ము, లించుకయుఁ బయిలోడక♦యెడము లేక
యాయుధంబుల వైచుచుఁ♦హస్తివితతి, ననువుగా నడ్డుగొనిపోఁ♦నగ్గలించి ౧౫౯౩

తే॥ శరదములు భాస్కరుని గప్పఁ♦చందమొంది, సామజంబులు లక్ష్మణుఁ♦సరవి ముట్ట
శక్రధనువుఁబోలిన శరా♦సనమునుండి, యతఁడు కురియించె బెడిదంపు♦టంపవాన.

సీ॥ మోములుచీల వీఁ♦పులు వ్రీలఁ దుండముల్, పటియలై ధారణిఁ♦బడియెఁ గొన్ని
పొరలుచు దొరలుచుఁ♦దెరలుచు ఘీంకృతుల్, నెఱపుచు ధాత్రి పైఁ♦దెరలెఁగొన్ని
అర్ధచంద్రాస్త్రంబు♦లలమిన ఫాల భా, గములతో మేదినిఁ♦గడచెఁగొన్ని
వనధిలోఁ బడెఁగొన్ని♦వనమునఁ బడెఁగొన్ని, పర్వతముల మీఁదఁ♦బడియెఁగొన్ని

తే॥ ఘోరశరములు కన్నుల♦గ్రువ్వ స్వపర, భేదమెఱుఁగక తమవార♦విఱిచెఁగొన్ని
లక్ష్మణుఁడు దంతులంగూల్చు♦లక్ష్యశుద్ధి, లాఘవము వేల్పులకును తె♦ల్పుంగఁగాదు.

తే॥ ఏనుఁగుల కళేబరముల♦నెనఁగు నెత్తు, రేఁయు లాపీన్గు తిప్పల♦మీఁఱ లేక
కరులవీరులఁ దేరుల♦హరుల నెల్లఁ, ద్రోచికొనిపోయె నిలువక♦తోయనిధికి.

తే॥ లక్ష్మణాస్త్ర చయంబుచే♦లక్షకరులు, గడియలోఁ గూలఁ దెలిసి లం♦కా విభుండు
మిగిలియుండిన కోటి యే♦నుగులఁ బంపె, నతనిమీఁదికి నీరస♦మతిశయింప.

తే॥ ప్రాణములతోడఁ ద్రాణయు♦నధికమదము, గలవియగుసామజంబులు♦కవిసియతని
మీఁది కురికిన దొకటియు♦మిగులలేదు, డాయఁగాలేదు డాసియుఁ♦బాయలేదు.

తే॥ముప్పదాఱు యోజనములు♦పొలసివచ్చు,కరిఘటలు రాఁగ లోకంబు♦గజమయుంబ
యయ్యెనని వేల్పులనిరి వి♦హాయసంబు, ధూళిమయమయ్యె భూమి ని♦ర్ధూళియయ్యె.

తే॥ శాకినీ ఢాకినీ భూత♦సంచయంబు, తుదియు మొదలును గనరాని♦మహగజేంద్ర
రాశిఁ గని మునుమిడక తూ♦ఱంగ దొరకు, వానిఁగొనిపోయెఁ గొండల♦పగిదిమోచి.

క॥ ఒకశరమున కొక కరి లె, క్కకురాఁ బదివేల కరులఁ♦గడిమిం ద్రుంపన్
గిరు లదరె మొగుళ్ళు లడలెను, శరనిధులుం గలఁగె దిగ్గ ♦ జములును వడఁకెన్.

తే॥ గుణరవము లేచెఁబర్వత♦గుహాలయందు, నిదుర సెందు సింగంబుల♦యెదలు గలఁగఁ
బిడుగు లడరిన వడువున♦విశిఖవితతి, పడియె వేదండ తండ కుం♦భంబు లగల.

శా॥ ఆవేళ ద్రనుజేంద్ర నందనుని స్సై♦న్యంబెల్లనొక్కుమ్మడిన్
వేవే కేకలువెట్టుచున్ మిగులు కుం♦భిప్రాతముల్ రేప కా
ద్రావేశంబునగాంచి వీరవిహృతి ♦ వ్యాపార లోలాత్మకుం
డై వచ్చెన్ వయిళంబ కేసరి సుతుం♦డా లక్ష్మణాస్త్రంబునన్. 03

మ॥ నరసింహుం డితఁడంచు కాంచిన సురల్♦నక్తంచరుల్ భీతిలన్
హర కోదండ విభంజనాంఘ్రియుగమున్♦హస్తించి చిత్తంబునన్
హరిదండంబును బోని తాళవిటపి♦హస్తంబునం దాల్చి హుం
కరణం బొప్పుగఁజేసె దానవుల కు♦త్కంపంబు నిండారఁగన్.

మ॥ యముఁడున్ భూతములున్ మొగుళ్లు నొకరూ♦పై వచ్చెనా నొప్పి స్నై
లములం గూల్పఁగ వాలు వజ్రమను లీ♦లన్ వాలి సంహార కా
లమునన్ రేఁగెడు రుద్రుమాడ్కి రిపు వి♦క్లాంతి క్రమాభీలుఁడై
చమరెన్ గాలను గేలఁ దాళమున నా♦సారంగ యూథంబులన్.

సీ॥ త్రోక్కుటచేఁగొన్ని♦ఱుక్కుటచేఁగొన్ని, కాలనుగొన్ని మోఁ♦కాలఁగొన్ని
వాలమ్మునంగొన్ని♦తాలమ్మునంగొన్ని, ఫాలమ్మునంగొన్ని♦కేలఁ గొన్ని
నలఁచి కొన్నింటిని♦మలఁచి కొన్నింటిని, విఱిచి కొన్నింటిని♦కఱచి కొన్ని
యీడ్చి కొన్నింటిఁ దో♦లూడ్చి కొన్నింటివే, చీల్చికొన్నింటి మై♦నుల్చికొన్ని

తే॥త్రుంచికొన్ని వంచుచుఁగొన్ని ♦క్రుంచికొన్ని, యొకకొటొకకొటిపై నేసి♦యొకకొకొన్ని
వాలుంకృతింగొన్ని సమయించి♦యుత్సహించెఁ♦గేసరిసుతాఖ్య సార్థక♦మై సనంగ.

తే॥ నేలకుం దాఁచికొన్ని వా♦ర్నిధినిగొన్ని, లంకలోఁగొన్ని దెసలకుఁగ్రుంకఁగొన్ని
ప్రేపుప్రోవు లురలఁగొన్ని♦త్రిప్పికొన్ని, నదమదము సేసి యొస కేఁగె♦శ్వసననసుతుఁడు.

తే॥ వాలమునుకొండ చిలువనా♦వంచువంచి, మావటీండ్రతోఁ గరుల నం♦బరము సేర్చు
విలయకాల రుద్రుండను♦వీఁకఁ దనరి, శవమయముచేసె నా రణ♦స్థలముఁ ద్రుటిసి.

తే॥కలఁచిమాంసమేదోవ్రపం♦కంబునందు, పెక్కుగజములఁగడిమిమైఁ♦ద్రొక్కివైచె
మిగత తన భాగమనుచు సొ♦మ్మిఁతి వాని, ఘోరసాయక రాజిచేఁ♦గొందివైచె.

తే॥ అన్ని దెసల నేన్గులు పీన్గు♦లగుచు నురలఁ, జిక్కి రక్కసుల్ ప్రుక్కిరి♦ప్రుక్కకుండు
వార లిఱుకుకొనిరి తక్కు♦వారు వెన్ను, చూపుచును చూచుచును పాఱఁ♦జొచ్చినారఁ.

—: దేవాంతకుండు హనుమచేఁ గూలుట :—

తే॥ అసురులశ్లాటఁ గన్న దే♦వాంతకుండు, తేరుఁ దోలించి కిక్కమై♦మారుతిపయి
వాఁడి యమ్ముల నురమ్మునఁ♦గాఁడనేసి, సింహనాదంబు దనుజులు♦చెలఁగఁ జేసె

క॥ పావని యొకతరువుంగొని, వైవఁగ ననురుండు దానిఁ♦బఱియ లొనర్చెన్
దీవరముగ మఱియొక గిరి, వైవ నతఁడు దాని నడుమ♦భగ్నముసేసెన్ ౧౬౧౨

తే॥ గరుడుమాడ్కి నదాట్టున♦నరదమునకు, దాఁటి మారుతి దైత్యుని♦ధనువు నూడఁ
దీసికొని రెండుగాఁగ భే♦దింప వాఁడు, మరల హనుమని గొట్టిఁదో♦మరముతోడ.

తే॥ తివిరి యనుమఁ డొడిసి పట్టి♦త్రిప్పివైవ, దానిచే సారథియుఁ దేరు♦ధరణిదొరలె
యవల శూలంబుఁగొన్న దే♦వాంతకు శిర, మూడఁబెఱికివైచెను కపు♦లుల్లసిల్ల.

చ॥ అది తన కన్నులారఁగని ♦ యూ యతికాయుఁడు రౌద్రదృష్టితో
నదలిచి తేరుదోలుమని ♦ యామున మారుఁతిఁదాఁకె సేనలున్
జెదరినవెల్ల నిల్కడను ♦ చెంది పదంపడి నచ్చె దైత్యుఁడుం
బదరుచు నాంజనేయుఁగని ♦ పల్కె బయోధర భీషణధ్వనిన్. ౧౬౧౩

మ॥ అసమాన ప్రతివీర నిర్మథన బా ♦ హా దక్షు మా యక్షు ని
ష్వసుధన్ రాచి పయోధిదాఁటి చని నీ ♦ ప్రాణంబు దక్కించుకొం
టి సమిద్ఘోరతలంబునన్ గడిమిమైఁ♦డీకొన్న దేవాంతకున్
వెనఁ దున్మాడితి వద్దిగాంచి యని గా ♦ వింపంగ విచ్చేసితిన్. ౧౬౧౪

శా॥ నేఁడే మృత్యువు దాపరించె వినుమా ♦ నీపాలికిన్ నిక్కమీ
నాఁడే పూని వధింపకున్న మఱి యే ♦ నాఁడున్ సమీపింపఁ బె
క్కేడాగోడము లాచరించితివి ని ♦ న్నేడాటలాడింపకే
వీడంజాలను పాఱిపోక నిలుమా ♦ వీరుండవే యైనచో. ౧౬౧౫

ఉ॥ మేరు సమాన ధీరుడు స ♦ మీరసుతుం డతికాయు వార్తకుం
గేరుచు నవ్వి వీరుఁడవు ♦ క్రించుఁదనంబు లిఁకేల? నాయెడ
గ్రూరత చూపఁగాఁ ద్రిశిరుఁ ♦ గూడ సహాయత గోరుకొమ్మ్ నీ
యీరసముల్ ఫలింపవని ♦ యెల్లిదమాడఁ ద్రిశీర్షుఁడుఁ వడిఁ. ౧౬-౧౫

చ॥ తెరలక నిల్వుమం చరుగు ♦ దెంచి మరుత్సుతుఁదాఁక నాతఁడుఁ
దురమొనరింప మీఁ రె వలఁ ♦ తుల్ వెడఁగుల్ చపలాత్ములంచు సం
బరముగఁ బల్కఁ దానవుల ♦ పాలి యముండగు వాయుసూతి భీ
కరగతి వచ్చెఁ దానరుగు ♦ గాలికి వారల నాల్కలెండఁగఁ. ౧౬-౧౯

ఆ॥ వచ్చి వానితేరి♦పైకి లఘించి చే, వమెయి వానిఁబట్టి ♦ వసుధఁద్రోచి
కాలరాచి ప్రతిన♦పాలించి పడమటి, గవనుచేరె సేనఁ♦గాచుకొఱకు. ౧౬-౨౦

మ॥ త్రుటిలో దాఁటె నిఁకేమిచేయనగు నీ ♦దుష్టాత్మ నంచా త్త సం
కటుఁడై యయ్యతికాయుఁ డశ్రువులు వే ♦ కాఱంగ నిశ్చేష్టుఁడై
కటమున్ కేలువడంక నిల్చి యితఁ డు ♦ గ్రక్రోధుఁడై నిల్వఁగా
నిటలాక్షుండు నెదుర్వఁజాలఁడని ని♦ర్ణీతిం బ్రశంసించుచున్. ౧౬-౨౧

మ॥ ఒకకార్యంబున పూని వేఱొకఁ డెదన్ ♦ యోచించుచున్ నిల్క గా
ళ్లకు మేల్చిన్నియగాదు లక్ష్మణు నన ♦ ల్ప స్థైర్య శౌర్యాదులం
బ్రకటోగ్రాజని గానఁగోరి యిటు లొ♦ప్పన్ వచ్చితిం దేరు ని
ల్పక పోనిమ్మని తూణయుగ్మ మొకతే ♦ వన్ దిద్దుచుం గ్రన్నన.

—: అతికాయుఁడు లక్ష్మణుఁజేఁ గూలుట :—

శా॥ నేమిధ్వానము వార్ధి ఘోషమును గ్రే ♦ ణింపఁ ధనుర్నాదముల్
జీమూతధ్వనిఁ గ్రిందుసేయ దెసలుం ♦ జేడ్పాటుగా శంఖ భే
రీముఖ్యస్వన మొత్తరింప రణధా ♦ త్రి న్నిల్చు నత్తుంచరున్
భీమప్రోద్ధతి లక్ష్మణుండు చెనకెఁ ♦ వేల్పుల్ ప్రశంసింపఁగన్. ౧౬-౩౩

తే॥ త్వరితగతి డాసి వాలిపు♦త్రకుఁడు దనుజుఁ, డరదముననుండ నిల నిల్చు♦టనుపుగాదు
క్రించుఁడన యైన నాపై ర♦హించి యెక్కు, మనుచు వేఁడఁగ సౌమిత్రి♦యనుమతించి

తే॥ వానిభుజములపైఁ దన♦పదములుంచి, యెక్కినిల్చె; వెన్నుని మాయ♦నెక్కిరింత
యీడితనికంచు వేలుపు♦లిచ్చ మెచ్చి, విరులు కురియించి పొగడి దీ♦వించినారు.

తే॥ వాలికొడుకు పెండే రేగు♦వలనికేగుఁ, బెరుఁగఁ బెపుఁగు వింటికి నేగ♦వింటికేగు
నడఁగ నడఁగు నెల్లేగిన♦నట్టులేగుఁ, బ్రభుని హృదయం బెటెంగి త♦త్పద్ధతిఁ జను.

తే॥ అంగదునినేర్పుఁగని వాన♦రాధిపతులు, సంతసించియార్చిరి సము♦త్సాహ మెసఁగ
కరిఘటలమీఁద రథ తురం♦గముల మీఁదఁ, గురిసె లక్ష్మణసాయక♦కుంభవృష్టి.

తే॥ మురజములు మ్రోసెరథనేమి ♦ మ్రోగెదురగ, హేమలెనలా రేగించినీ ♦ ఘోషమడర
కరులు ఘీంకృతుల్ హెచ్చెశం ♦ ఖములు మొరసెఁ, గండే డర్జన భర్జన ♦ గర్జనములు.

ఉ॥ కూలెను వారణంబులును ♦ కూలె రథంబులు కూలె నశ్వముల్
కూలెను కాల్బలాంబులును ♦ కుప్పలు తిప్పలుగాఁగఁ గాలుఁడున్
సోలెను తద్రణస్థలిని ♦ చూడఁగలేక సునిత్రపట్టి దృ
గ్జాలము పోవుచోటులకు ♦ సాయక బృందము పోయి నాటఁగన్. ౧౬-౨౯

మ॥ అతికాయుం గని లక్ష్మణుండనియె వి ♦ ల్లమ్ముల్ తగంబూని ద
ర్పితబుద్ధిన్ సమరంబుసేయ నిటకున్ ♦ వేవచ్చి యిట్లుంటకున్
గతమేదో తెలిపింపుమా యొకఁడవై ♦ కయ్యంబు గావించెదో?
పృతనావారము గూలఁ దండ్రి పగిదిన్ ♦ భీతుండవై పాతెదో? ౧౬-౩౦

మ॥ అన ధీరుం డతికాయుఁ డిట్టులను సై ♦న్యంబెల్లనాకేల? నీ
వును నేనే యనిసేయువార మిట వే ♦ ల్పుల్ తక్కువారున్ రణం
బును వీక్షించుచునుండ నాకడిమి పెం ♦ పున్ సొంపు శోభిల్లఁగా
నిను గూల్పంగలవాఁడ నందులకెగా ♦ నేఁడిట్లు పిల్పించుటల్? ౧౬-౩౧

ఉ॥ రాముఁడె కావనిమ్మ్ర్రి పు ♦ రద్విషుఁడే నిను కావనిమ్మ్ర్రి ను
త్రాముఁడె కావనిమ్మ్ర్రి సిరి ♦ రాయనితోడుగ లోకసప్తకం
బోమగనిమ్మ్ర్రి నీయసువు ♦ లుద్గతి నొందును నేఁడు ఘోర సం
గ్రామమునందు నిల్వుమని ♦ గర్వమయుండయి యొత్తె శంఖముల్

చ॥ అదివిని లక్ష్మణుండు దర ♦ హాసము చేయుచు నీవుపల్కు బె
ట్టిదు లిటరారు గెల్చినను ♦ డిందిన నేనొకరుండనే చుమీ
వదరక నన్ను గెల్వఁ బెర ♦ వారల గెల్చినవాఁడవౌదు నా
యెదురను నిల్వుమం చొక మ ♦ హేషువు వక్షము నాటనేయఁగన్

చ॥ వెదురయియున్న కాలునకు ♦ వేగ గుణంబు దగిల్చి ద్రైత్యుఁ డా
ప్రదరము నంతరంబుననె ♦ వ్రయ్యలుచేసి సహించి కాచుకో
మ్మదరక యంచుఁ గ్రూర గర ♦ శాగ్నులు గ్రక్కు శిలీముఖంబులన్
బదియును నూఱుగాఁగఁ దన ♦ వారలు సంతసమంద నేయుడున్. ౧౬-౩౨

తే॥ వాని శరముల నడుమనే ♦ వ్రక్కలించి, లక్ష్మణుండేసె నాఱుకో ♦ లలఁ గుబేరు
నోర్చి వెలసిన యతికాయుఁ ♦ డుగ్రుఁడగుచు, నన్నితూపులతో వాని ♦ నడఁచివైచె.

మ॥ పురుషశ్రేష్ఠుఁడు లక్ష్మణుండు గుణ మా ♦ పూర్ణంబుగా లాగి కా
ద్ర రసావేశము మీఱి తోఁపఁ బది నా ♦ రాచంబులం జొన్పి మై
మఱువుం జించి నిశాతసాయకములన్ ♦ మైసోలఁగానేసి య
త్తఱిఁ దత్సేనల రూపుమాపె నొకఁడుం ♦ దక్కంగ నీకుర్వఁడిన్. ౧౬-౩౬

ఉ॥ వెంటనె తేజివాఁడు తన ♦ వీరకదంబము భూపుమాయుటన్
గంటికి బర్వ్వగాఁగ నెడ ♦ గానక యమ్ములు పర్వి నిండుటల్
మంటలుగ్రక్కఁ గాంచి బహు ♦ మాత్రముగా శరవృష్టి మఁంచి ము
క్కంటి యుగాంతవేళ నెన ♦ కంబుగ నేచినమాడ్కి శోఁగఁగన్. ౧౬-౩౨

ఉ॥ ఆకనమెల్ల నమ్ములు ది ♦ గంతము లమ్ములు భూమినమ్ము ల
మ్మాఁకలనేన నమ్ములు న ♦ ముత్కటమై యెటఁజూడ నమ్ము ల
స్తోకముగాఁగ నిండి వడిఁ ♦ ద్రోవఁగసాగెఁ బరస్పరంబు ని
శ్శ్రీకములయ్యె నగ్ను లద ♦ రెక్ గగనంబు ధరిత్రి శైలముల్. ౧౬-౩౩

చ॥ మునిఁగిన తోకఁమూఁక తుది♦ముట్టకయే తలయెత్తనేర్చునే?
కినిసిన లక్ష్మణుం డితని ♦ గెల్చునె? యీయతికాయుఁ డంత్యకా
లునికడ నేర్చెనో కొల సి ♦ లుంగులు కూర్చుట? వీనినేర్పు నే
మనఁదగు? నంచు భీతిలి వి ♦ యచ్చరు లేగిరి దవ్వు దవ్వుగన్. ౧౬-౩౪

ఉ॥ అంగము బాహులందు మెడ♦యందును వక్షమునందు నంప పిం
జం గతి గానరా బహుళ ♦ సాయకముల్ వడి నాటి లక్ష్మణుఁ
ముంగలి గానసీక శర♦ముల్ నిగిడించి దరంబునొత్తి మిం
టంగల వేల్పుమూఁకలు వ ♦ డంక నొనర్చె మృగేంద్రనాదముల్. ౧౬-౩౫

తే॥ సెలయనంగనంగదుమేన♦ సెలలుగ్రుచ్చి, సెలయుటలు లక్ష్మణుండు వీ♦క్షించికౌద
మూర్తియై శరవర్షంబు♦ముసర వాని, ధనువు విఱిచి సారథిని ర♦థ్యములఁ జంపె.

ఉ॥ వేఱొక తేరిపై కుఱికి ♦ వేఱొకవిల్లు ధరించి తాఁకు నా
కారి కుమారుపై రఘు వ ♦ రానుజుఁ డగ్నిశరంబు నేయఁగా
మాఱుగఁ గర్బురుం డనల ♦ మార్గణమేసి సహించుకొమ్మ్ము పొం
గాఱఁగనీయకంచు దుర ♦ హంకృతి నార్చెఁ గపు ల్గలంగఁగన్. ౧౬-౩౭

ఉ॥ హెచ్చును కుందు గానఁబడ ♦ నీయక రెండును పోరుచుండఁగా
హెచ్చిన లక్ష్మణాస్త్రము ల ♦ హీనజవంబున దైత్య వక్షముం
గ్రుచ్చుచు వీఁపునన్వెడలఁ ♦ గుప్య దుదంచిత సింహమో యనన్
రెచ్చి సురారియుఁ దిటవు ♦ వీలక మాఱొనరించెఁ జేవమై. ౧౬-౪౩

చ॥ మఱియును లక్ష్మణుండు శిత ♦ మార్గణముల్ వెసనేసి వాని ముం
దఱి గలవారి వెన్కఁగల ♦ దైత్యులు చూడఁగదగ్గయట్లు చిం
దఱలుగఁ జేయఁగా నసుర ♦ ధైర్యము వీడక భీణవర్షముం
గురియుచునుండె వానరుల♦కూటము డగ్గఱఁ జెంగకుండఁగన్. ౧౬-౪౪

ఆ॥ అపరిమితముగాఁగ ♦ నస్త్రంబులను వారి, విడుచు రాముతమ్ము ♦ వీనులకడఁ
జేరి వీని శమనుఁ♦జేయుము బ్రహ్మాస్త్ర, మునన యనుచు ననిలుఁ♦డనియె నల్ల

తే॥ మంచిదని సంతసించి ల ♦ క్ష్మ్మణుఁడు కడఁగి, తొడిగి మంత్రపూర్వకముగ ♦
[దుహిణశరము
నేయ నది యుగ్రుఁడగునతి♦కాయు శిరము, మింటఁగొనిపోయె నంతకు♦నింటికడకు

క॥ కష్టములు తొలఁగెనని సుర, లిష్టంబున విరులు గురిసి ♦ యెసఁగిరి చింతన్
దుష్టులు దైత్యులు పాఱిరి, శిష్టులుఁ గీశవరు లుల్ల ♦ సిల్లిరి మిగులన్ ౧౬౪౭

చ॥ జయము గడించి లక్ష్మ్మణుఁడు ♦ సమ్మతి నంగదునుండి క్రిందికిఁ
రయమున డిగ్గె నాతని ప ♦ రాక్రమలాభముఁ గాంచినట్టి ప్ర
త్యయమున నింద్రజిత్తు నిఁకఁ ♦ దప్పక నాశమునొందు నన్న ని
శ్చయమున నవ్విభీషణుఁడు♦చాలఁ బ్రశంస యొనర్చె నయ్యెడన్. ౧౬౪౮

—: నరాంతకుఁ డంగదుచేఁ జచ్చుట :—

ఉ॥ సుందరవక్త్రుఁడైన సుర ♦ నూదన పుత్రకుఁ డీల్గెనంచు నీ
చందన గంధిలంబగు వి ♦ శాల సువక్షముఁ జూచికొంచు వి
ల్లందముగాంచి పొంగుచు న ♦ యంబున నెచ్చటికేగెదింక నీ
యందము చందము న్నిలువ ♦ వంచు నరాంతకుఁ డగ్గలించుచున్.

చ॥ మిడుగుఱు లక్షులందు మిఱు ♦ మిట్టులు గొల్పుచు రాలఁ గిన్కయుం
దొడిఁబడి లేవ ధారణికి ♦ దూఁకి నరాజియు ఖేటకంబుఁ బెం
పడరఁగఁ దాల్చిరాఁ గపు ల ♦ గౌఘము వ్యోమము గప్పవైవఁ బు
ప్పొడివలె దూడిపింజలటు ♦ పోడిమిఁ దూల్చుచు డాయవచ్చినన్

చ॥ కని యొక వృక్షరాజముఁ బె ♦ కల్చి కరంబునఁ బూని వాలి నం
దనుఁ డెనరేఁగి రామవిభు ♦ దారుణ సాయకమట్లు తాఁకకుఁ దాఁ
కిన క్షణమందె యంగదుని ♦ కేలధరించిన వృక్షముఁ సరా
లునఁ దెగనేసె నొక్కత్రుటి♦లోనఁ బరుల్ గనలేని నెవ్వడిన్. ౧౬౫౧

తే॥ అంత రిక్తహస్తుండయి♦యంగదుండు, వెనుక కేగుట పాడికా♦దని తలంచి
పైకి లంఘించి చేరిచి♦పట్టి వాని, కాలు గే లడిదంబును♦కదలనీక.

ఉ॥ పట్టినవాని సాహసము ♦ పట్టుగ వేల్పులు కాంచి చేతులం
దట్టుచు నార్చి రంగదుఁడు ♦ దారుణముష్టి వధింపకే వెసం
బట్టెను లాగి కొంచుఁ దెగ♦వాఱఁగ దేహము నిట్ట నిల్వ్సనం
బట్టుగఁ జల్చివైచే గను ♦ పడ్డ సురారులు విహ్వలింపఁగన్. ౧౬౫౩

—: ఉన్మత్తుఁడు నీలునిచేఁ గూలుట :—

తే॥ పిడుగులనె మ్రింగఁజాలిన♦బెట్టిదుండు, పేర నున్మత్తుఁడనువాఁడు♦పెలుచఁ గేఁగి
తప్పఁగ్రావి యుమ్మెతదిన్న♦మొప్పి పగిది, మత్తుఁడై మత్తకరి నెక్కి♦యొత్తరించె.

సీ॥ గాలిగాకున్న నీ♦లీల వేగమదేడ?, జలధి గాకున్న నీ ♦ శబ్దమేడ?
శమనుండె గాకున్న♦జనహింస యెటులగుఁ?, బిడుగు గాకున్ననీ♦చెడుగుగలదె?
కోపమేరూపు గై♦కొనక యీ వడియేడ?, జలదంబుఁ గాకున్న♦స్తనిత మేడ?
అల గజాసురుఁడె గాఁ ♦ డైన భీకరమేడ? నడగొండగాకున్న♦నడచుఁజేడ?

తే॥ అనుచుఁ గనుగొన్న వానరు♦లడలి బడలి, జడిసి బెడిసి పడుచు లేచి♦కడల దాఁకఁ
ఒరుగువాఁ విజృంభించి♦తిరుగఁదొడఁగె, మత్తుఁ డున్మత్తు ఁడెక్కిన♦మదగజంబు.

తే॥ వానరులువై చు పర్వత♦పంక్తులెల్ల, మూవఁతుల యొడిసెలలకు♦మూఁగుగావు
కపులువై చు పెందరువు లీఁ♦గలను దోలఁ, బనికిరావయ్యెఁ జెఱుకుగాఁ♦బనికివచ్చె.

సీ॥ కాళ్లక్రిందంబడి♦కసకసయైనవి, వాలంపుఁవేటున♦నీలిగినవి
తుండంపు విసరునఁ♦గొండలఁబడినవి, కొమ్మల క్రుమ్మునఁ♦గూలినవియు
నై మలమనుకులు♦సొమ్మతిశరముల, దనుజు లొందినపాట్లు♦తప్పకొందఁ
గాంచి నీలుఁడు పెను♦కాంతాళమున నొక, సాలవృక్షముగొని♦లీలఁద్రిప్పి

తే॥ కొనుచురాఁగ నున్మత్తుఁడు♦కోలనై దు, పరపి సాలమ్ము ఖండించి♦వైవ వేఱు
కొండయొందు నీలుఁడు గుఱి♦గూడ నేయఁ, దునుకలుగఁజేసెఁ బదునైదు♦తూపులేసి.

తే॥ మరలనొక కొండవెడకంగ♦మరలునంత, మరలనీయక నాగంబు♦మందరమును
చుట్టినట్టులా నాగంబు♦చుట్టి నీలు, నట్టు లిట్టులు కదలనీ♦యక కడింది. ౧౬౫౫

ఉ॥ సాహసముక్ బలంబు వ్యవ ♦ సాయము కౌతుకముక్ దిటంబు ను
త్సాహము ధైర్యముం గడిమి ♦ సర్వ మడంగెన యంచు సేన సం
దేహము నొందునంతఁ గపి ♦ ధీరుఁడు దారుణముష్టి దేవ సం
దోహము మేలుమేలని ను♦తుల్ పొనరింపఁగ వచ్చె శీర్షముక్. ౧౬౫౬

తే॥ నేలకుం దాఁటి నీలుండు♦నిలుచుసంతఁ, బొరలునెత్తుట నేనుంగు♦పూఁడిపోవ
మింటనిలిచి యున్మత్తుండు♦మించియర్ధ, చంద్రసాయకంబులను వ♦ర్షముగ గుప్పె.

తే॥ నీలుఁ డూడఁదీసిన వజ్ర♦నిభ రదముల, నసురసేయ నాతఁడు నొక♦యమ్ముచేత
వానినడఁచివేఱొకతూపు♦తోన నీలు, నురము నాటఁగనేసి బీ♦ట్టఱచి యంత.

తే॥ వేఱు దంతిపై నెక్కి యొ♦ప్పారవచ్చె, వచ్చినం గని నీలుండు ♦ వానిమీఁది
కెగసి వింటితోఁడను వానిఁ♦దిగిచి యిభము, ముందునుంచె నుంచఁగ♦నది♦మున్మరించి.

తే॥ క్రుచ్చి కొమ్మ్మలతోఁ గాలఁ♦ద్రొక్కి కరము, తోడనెత్తి విసరివేయ♦దుండగీఁడు
తప్పి చావక కోపంబు♦తటమటింపఁ, దనగజంబుము తానె చిం♦దఱలుచేసె.

తే॥ అంత నీలుఁ డున్మత్తు ను♦రోంతరమున, బలిమిఁ బొడువంగ నెత్తురు♦బొళుకు బొళుకు
మనఁగఁగ్రక్కుచుగ్రుడ్లుము♦దునకునుఱుక, విలవిలందన్ని కొనుచును♦పృథివినొఱఁగె.

—: బలమత్తుఁడు ఋషభునిచేఁ జచ్చుట :—

సీ॥ అన్నచావుంగని♦యత్యాగ్రహంబున, బలమత్తుఁడను మహా♦బలుఁ డొకండు
మృత్యువె తన్నిడ్వ♦మించి యసత్యంబు, కంటె ఘనంబైన♦యెంటతోడ
నరభసమునఁ బిశా♦చములు పూన్చిన తేరి, పైనెక్కి జగములు♦భయమునొంద
నఱచుచుఁ బిడుగుల♦తెఱఁగున వడివడి, శరములేయుచు వన♦చరులఁ దఱుమ

తే॥ ఋషభుఁ డెదిరించి కడు వాంక♦రించి నిలువ, మనుచు నదలింప ద్రై తేయుఁ♦
డాలిగొనుచు

నీవు పిన్నవాఁడవు చేవ♦నిన్ను గెలిచి, కలుగు దొడ్డపేరెయ్యది♦తొలఁగుమనుచు.

తే॥ మంతుకెక్కిన యాహాను♦మంతుఁ బిలువు, రామునమ్మని పిలువుమా♦రణజితులను
చంపు పిదప మీపైఁగోప♦గింపఁదగును, పొమ్ముపొమ్మన ఋషభుండు♦పోలఁజూచి.

చ॥ పీనుఁగులఁ భుజించి మను♦పీనుఁగులంగొని నోటిక్రొవ్వుతో
మానుగ గెల్వవచ్చితివె? మందుఁడ! రోగమునొంది మందు సుం
తేనియ రోయకుండు మతి ♦ హీనుఁడ! లక్ష్మణుఁడేలరా? మరు
త్సూనుఁడునేల? నన్గెలుచు♦దోర్బలముండినఁ జూత మవ్వలన్. ౧౬౬౭

ఉ॥ పాఱక నిల్వుమంచు వెఱ ♦ పాఱక పల్కఁగఁగాంచి ద్రైత్యుఁడున్
పాఱెదవంచు నెంచితిని ♦ పాఱక ధీరునిమాడ్కిఁ గాఱులన్
మాఱుగఁ బల్కుచుండిన న ♦ మానుషలీలల నాటలాడెదన్
మోఱికు! పోకుమంచు విలు ♦ మోపును బొమ్మలు లీల వంచుచున్.

సీ॥ పది తొమ్మ్మి నాటంగఁ♦బరపి పదింట దే, హంబెల్ల రక్తము♦యంబునేయ
ఋషభుఁడు కడుఁజెల♦రేఁగి రక్కసుతేరు, బలిమిమై జలధిలోఁ ♦ బడఁగవైవ
బలమత్తుఁడును నీటఁ♦దలక్రిందుగాఁబడి, యిలుగక కలనికి♦నెగసిరాఁగ
నెగడెదవే యని♦నిశి నెదిరించిన, పగలు నా ఋషభుండు ♦ వానిఁబట్టి

తే॥ బావబలమునలఁపంగఁ♦బచ్చిరక్త, మొడలనవరంధ్రముల వెలు♦వడియె;వాఁడు
మిడుక కట్టులే జీవముల్ ♦ వెడలఁ బుడమిఁ, బడియె విల్లంది న నగంబు♦పడిన పగిది.

—: సుగ్రీవుఁడు కుంభుని చంపుట :—

మ॥ కినుకన్ వేఱొకచోటఁ జేవమెయి సు ♦ గ్రీవుండు కుంభుండు త
ద్రణ రంగమ్మునకే వినూతన మహా ♦ ద్ధత్యంబు సేకూర్చుచున్
దనుజుల్ వేల్పులు వానరుల్గని ప్రమో♦దంబుం భయంబొంద వీఁ
కను పైపై విజిగీషులై పెనఁగి రా♦కంపింప భూభాగమున్. ౧౬౬౦

క॥ కేసరులఁబోలి కిట్టుచు, మాసరముగ రుధిర మడర♦మలయుచు గాసిన్
వేసరక వీరగుణములు, భాసురముగఁ బోరి రుగ్ర♦బల దర్పములన్. ౧౬౬౧

క॥ కుంభుఁడు దండము ద్రిప్పుచు, నంభోరుహ మిత్రసూను♦నడిచె నతఁడు సం
రంభమున నొక్కతరువున, స్తంభింపఁగనేయ రెండు♦ధర విఱిగిపడెన్ ౧౬-౭౨

క॥ సహియింపక చంపెదనని, మిహిరసుతుం డదను పొంచి ♦ మీఱి నిలువ తే
ని హితము కోరిన నీలుఁడు, మహీరుహము నొండు తెచ్చి♦మానుగ నిచ్చెన్. ౧౬-౭౩

క॥ దానిఁగొని వూనికతోడను, వానరనాయకుఁడు వాని ♦ వక్షము పగులం
గానడిచె బలముకొలఁదిని, దానవతతి కలఁత చెంది♦తడఁబడి పాఱన్. ౧౬-౭౪

క॥ దెబ్బదినిన కుంభుఁడగిని, గుబ్బతిలన్ వజ్రహతిని♦కూలు నగవు నా
గొబ్బునఁ బడెనని వానరు, లుబ్బినతఱి లేచి దనుజుఁ♦డుడుకుచు నెదలో. ౧౬-౭౫

క॥ భుజములపైఁ గొట్టిన నం, బుజమిత్ర సుతుండు నొచ్చి♦పోఁడిమిమై బా
ణ జవంబునఁ బఱచుచుఁ గ్రతు, భుజువైరియురంబు ముష్టిఁ♦బొడిచెం బెలుచన్.

క॥ అలపును సొలపును కానక, గెలుపోటము లేర్పఱించి ♦ కించిత్తేనిం
దెలుప నశక్యంబగుక్రియఁ, జలమున విజయాభిలాష♦జగడించి రొగిన్. ౧౬-౭౭

క॥ పిడికై మదగజములురెం, డెడయక పోరెడి వితాన♦నిరువురుఁ బెలుచన్
బొడుచుచుఁ బొడువుమనుచు నెడ, విడుపెఱఁతయు లేకయుండ్రి ♦ విజయశ్రీకై.

క॥ అమ్మాడిక్కని ముమ్మరముగఁ, ద్రమ్మిన సమరమ్ము జరుగఁ ♦ గమ్మరి దిమ్మో
నమ్మెటపోటన దనుజు ను, రమ్మును కపిరాజు గుమ్మె ♦ వ్రయ్యలుగాఁగన్

తే॥ అపుడునారక్కసుండు న♦న్నాలిగొందు, వా యనుచునవ్వ సుగ్రీవు ♦ నైదుతలల
పాముబోలిన హస్తమ్ము♦వానినోటఁ, జొచ్చి యనువులెడల నాల్కఁ ♦ బుచ్చివైచె.

—: నికుంభుని హనుమంతుండు కూల్చుట :—

తే॥ అన్నగతిగాంచిన నికుంభుఁ♦డాగ్రహించి, కదలె దెచ్చటికని కపి♦కాంతుఁ గదియ
నంతవానికి నంగదుఁ♦డడ్డుపడియె, నిరువురకు ఘోరముగఁ బోరు♦జరగె నపుడు.

క॥ శూలముగొన్న నికుంభుని, వాలిసుతుఁడు తాఁకెఁ దాల ♦ పాదపకరుఁడై
నీలగిరిపైకిఁ గాంచన, శైల మ్మురవడిని దూఁకు♦చందము దోఁపన్. ౧౬-౮౩

క॥ శూలము దనుజుండెత్తఁగ, నాలో నంగదుఁడు మడియు♦నని జడియుచు వా
తూలసుతుఁ డేచి జ్వాలా, మాలా భీలాగ్ని కరణి♦మండుచుఁ దాఁకెన్.

క॥ తాఁకి మరుత్సుతుఁ డమరా, నీకప్రభు వజ్రమనఁగ ♦ నెగడిన ముష్టిన్
రాకాసి నికుంభుని తల, జోకం గడుపునకు డిగ్గఁ ♦ జొప్పించి చనెన్. ౧౬-౮౭

క॥ మిగిలిన దనుజులకుఁ గపులఁ, దగిలెడి సత్త్వంబులేమిఁ ♦ దత్తఱపడుచున్
దిగులూని పఱవ వెనుకం, దగిలి కపీశ్వరులు సదమ♦దము చేసిరొగిన్. ౧౬-౮౯

క॥ పరుగిడి గవని నరుగు తొం, దరచేఁ ద్రొక్కఱ్ఱువడుచు♦దనుజులు పెక్కుం
డ్రురలిరి శిబిరములకుఁ జని, కెరలిరి పెక్కండ్రు పుండ్లు♦కెలయుట కతనన్.

క॥ నోరెండఁగ నిలుకడచెడి, నీరిండని వేఁడి యనువు♦నీగినవారల్
దారి గనలేనికియఁ గ, న్నీరొలుకఁగఁ జచ్చు యామి♦నీ సంచారుల్. ౧౬౮౨
క॥ నింగికెగసి చని యసువులు, క్రుంగఁగ నటనుండి మలల ♦ కోపునఁబడు వా
రంగము లవియఁగఁ బ్రేవులు, తొంగ ధరకు వ్రాలు నపళ♦దులు పెక్కండ్రుక్.
క॥ పరిచితులఁగాంచి దయ నీ, శరములఁ దీయుఁడన వారు♦సడలింప నసూ
త్కరము విడుచువారలు నుం, దిరముల బంధులకు గుర్తు♦తెలియనివారల్.
క। హారు లురలఁగఁ దడఁబడుచుం, గరులు దొరల ధరణిఁబడుచుఁ♦గాలెడు మలల
స్లోరిసెడు నరదంబులలోఁ, దిరుగుడువడి తెచ్చువడుచుఁ♦దెరలెడివారల్. ౧౬౮౦
సీ॥ గాయమ్ములొందిన♦కాయమ్ముల బరువు, మోవఁగాఁజాలక♦మూల్గువారు
వానరవేషులై♦దాసవు లరుదేరఁ, దమవారె మోఁదఁగా♦సమయువారు
కనువిచ్చి యిండలు♦కడ దిగువారు చు, ట్టల జల మిమ్మని ♦ తెలచువారు
వ్రాగి చచ్చినవారు♦వ్రాగ నుంకించి యు, స్లే తేటిచూచుచు♦నిలుగువారు
తే॥ పుత్త్రులను మోచికొని వడిఁ బోవువారు, ప్రాణములు వ్రోవలో విడఁ♦బాఱవైచి
కనులు చెడ దారిదప్పి వ్రో♦క్కటము పడుచు, నడవలేక యట్టులె పడి♦ముడుఁగువారు
క॥ ఆ తెఱఁగుగాంచి పాతిన, దూతలు తడఁబడుచు వడిగఁ♦దో తెంచి సురా
రాతి పదంబులపైఁ బడి, యేతీరునఁ దెలుపుటనుచు♦నేడ్చిరి పెలుచన్. ౧౬౮౪
క॥ జరిగిన దేమని రాక్షస, వరుఁ డడుగఁ వారు మీరు ♦ పంపిన సేనన్
మరలిరి కొంద ఱనంగాఁ, తెఱఁగు వడదు నీదు సుతులు♦తీఱిరి దేవా! ౧౬౮౩
తే॥ అనుడు బాష్ప ప్రవాహ మ♦నర్గళముగ, విడిచి దుఃఖంబు మానంబు♦వీర మధిక
చింత కరుణ మదము కిన్క♦చిక్కఁగొనఁగ, రావణుఁడు భంగయుత వారి♦రాశిఁబోలె.

చ॥ కడలనుగాంచు వేలుపులఁ ♦ గాంచును వచ్చిన నిందఁ గాంచుఁ జే
యడిదముఁ గాంచు నగ్గలిక ♦ హస్తముల న్నలఁచుఁ ముఖంబు చే
డ్పడ వడినూర్చు నేడ్చు నగు ♦ వందురు సిగ్గిలుఁ గుందుఁ గూలు వ్రమా
న్పడు వెగడొందు బెండువడు ♦ వావిడుచుఁ వనరుం గుమారిలున్.

చ॥ పుడమిఁ బెకల్పుఁగాఁ దలఁచు♦వ్యోమముఁ గూల్పుఁ దలంచుఁ వ్రాణుల
బొడిసొడి సేయఁగాఁ దలఁచు♦బోటుల నెల్లరఁ వ్రుంపనెంచుఁ బె
ల్జడిముడిపాటుగాంచు మతి ♦ చేష్టలుదక్కును పుంటివీఁదఁ ని
ప్పిడిన తెఱంగునఁ మది వ ♦ హించును పొక్కును ఓలు బెగ్గిలుఁ

—: ధాన్యమాలిని రావణు నిష్ఠురోక్తులాడుట :—

ఉ॥ అచ్చట నున్నవారు పలు ♦ కాడక యూర్పులుప్పుచ్చ కెడ్డలో
ముచ్చిలుచుండ నచ్చటికి ♦ మూర్తి వహించిన దుఃఖమో యనఁ

వచ్చిన ధాన్యమాలిని స్వ ♦ భర్తృపదంబుల వాలె గ్రక్కునం
బొచ్చెములేని ప్రేమమయుఁ ♦ బుత్రకుఁ గోల్పడు కుందు నోర్వమిన్.
ఉ॥ గాజులు హారవల్లులును ♦ కంకణముల్ మెరయంగ ఘుల్ల పం
కేజ సుగంధి వక్షమును ♦ కేలఁ దొడింబడ బాఁదుకొంచు ని
స్తేజపు మోమునై ఁదుఱుము ♦ శీర్ణతనొంది పడంగ జాలికే
భాజనమైతి నంచు ధర ♦ నై ఁ బొరలాడె భుజంగికైవడిన్. ౧౯౯

చ॥ ఇతరుల కేని దుఃఖమది ♦ యెట్టిదొ నేరని కోమలాంగి దుఃఖ
తయయి నర్వలోకములు ♦ కీడ్పడఁ గ్రుంగినరీతి నెంచుచున్
బతి వదనంబు గాంచుఁ దన ♦ పట్టిని మ్రింగితివంచు నేడ్చు నా
వెత లుడుపంగ నేరు పృథి ♦ వి౦ గలరంచుఁ దపించు నార్తియై. ౧౯౯

మ॥ బలవద్వీరుల దోర్బలం బని నడం ♦ పఁ గ లేవొ ? నీవీర్యముఁ
జలధిం బూఁడెనొ ? నీబలంబు చెడెనో ? నాపల్కు లింతేని వీ
నులఁ జొప్పింపవొ ? నమ్మతింపవొ వినఁ ? గూయిఁ విచారింపవో ?
కలఁకంబాటిన కంటిపాప మరలం ♦ గాన్పింపవో ? కానవో ? ౧౨౦౦

మ॥ పురుహూతుం బవరంబునం గెలుచు స ♦ త్పుత్రుం గనెఁ ధన్య యీ
తరుణీరత్న మటంచు నెల్లరును స్తో ♦ త్రం బొప్పుగాఁ జేయఁగా
గరువంబొందినదాన నాకొడుకు లో ♦ కంబెల్ల హాహా యనఁ
నరుఁ డొక్కఁడు వధించెనే ? విధియు దు ♦ ర్న్యాయంబు పాటించెనే ?

చ॥ కడచనె మున్నె యట్లుఁ డతి ♦ కాయుఁడొ యిప్పు డడంగె వీరులున్
మడిసిరి కుంభకర్ణుఁడును ♦ వ్రమొండెఁ గుమారులలో సజీవియా
కొడుకొక యిం(ద్రజిత్తె యిఁకఁ ♦ గూలును రేపట నంతమొఁద నొ
త్తిడి యొకరుండవే కడిమి ♦ దిగ్విజయం బొనరింప కుందువే ? ౧౨౦౨

తే॥ గిట్టినట్టి సోఁకుల బ్రతి♦కింపఁగలవె ? బుద్ధిచెడి కామివగు నీవు♦వుడమిమొఁద
బట్టగట్టుక యింకను♦బ్రదుకఁగలవె ? సీతవలన మిగిలియున్న♦చెట్ట గలదె ? ౧౨౦౩

చ॥ అనుపమ నీతిశాలి సుగు ♦ ణాకరుఁడైన విభీషణుండు ప
ల్కిన పలుకుల్ గణింప కవ ♦ గీర్ణ బలాఢ్యుని కుంభకర్ణు నా
తనయుని శత్రు శాత శర ♦ తండము పాలొనరించి నెమ్మదిం
గని పయి రాజ్య మేలుదువె ? కాకులు గూబలు కూయుచుండఁగన్.

చ॥ అని పలురీతులం బలికి ♦ యన్నువ పిట్ట విధంబునన్ విలా
పన మొనరించి క్రేపు నెడఁ ♦ బాసిన ధేనువుభాతిఁ గుందుచున్
వనరెడు ధాన్యమాలినిని ♦ నాక శుభాంగులు కేలమొఁద నొ
య్యనఁగొని రాణివాసమున ♦ నాదటఁ జేర్చిరి కుస్తరించుచున్. ౧౨౦౪

తే॥ లంకలోఁ గల యసురు లెఁల్లరును స్వీయ, పుత్త్రుఁ డీల్గిన చందానఁబొగిలినారు
వేల్పు చెలులును నెనరునఁవెక్కి-నారు, తక్కు-వారల చింత లెఁత్తంగనేల?
తే॥ కోసలము వీడి కాననకుఁగొనలేయు, డేగుతఱి జనించిన దుఃఖమెనసె లంక
నగరమందు గల్గిన దుఃఖనాద మపుడు, పున్నమను వార్ధి ఘోషంబుపోల్కి నెగడె.

౧౮ నాగపాశ పటలము. (౩౦౦)

తే॥ తలకు నొక వేసముగ దైత్యతరుణు లేడ్వఁ, గాంచి కారణ మెఱుఁగక కళవళించి
యింద్రజితుఁడు శంకించి దైత్యేంద్రుకడకు, నడచె నురవడి నశని చందమున నపుడు.

మ॥ దెసలం గెల్చిన రావణుం డిపుడు కీర్తిం బూర్తి గోల్పోయెనో?
అసువు ల్వీడెనొ? మున్నువచ్చి పుర దాహం బొప్పుగాఁజేయు గా
డ్పు సుతుం డంబుధితోడ లంక నివు డున్మూలింప యత్నించెనో?
అసమానంబగు దుఃఖ మొంగుటకుఁ గా ర్యంబేమి ఘటిల్లెనో? ౧౨౦౯

ఉ॥ ఏమి ఘటిల్లె నేఁడు వచి యింపుఁడి యం చెదురైనవారలఁ
బేమరు ప్రశ్న సేయఁ బల వించి పడంకిరి కాని తెల్పమిఁ
దామది సంకటంపడుచు దారుణవేగముతోడఁ బోయి క
న్నామితగాఁగఁ గాంచె మది యంతట నెమ్మది చెంద రావణుఁ.

ఉ॥ కాంచి కలంక శీతి కర కంజములఁ ముకుళించి యీ తట
స్థించిన దుఃఖ కారణము తేటపడం దెలుపుండియన్న న
క్తంచర నాయకుం డనుఁ గృ తాంతుఁడు నీయనుజుం గ్రహించె ని
ష్కుంచితులైన కుంభుఁడు ని కుంభుఁడు నయ్యతికాయుతోఁ జనఁ.

మ॥ వర ధానుష్కుఁడు మేఘనాదుఁ డటఁ ద ద్వార్త వినం గన్నులం
గురు కోపాగ్ని ని విస్ఫులింగములు గ్ర కుక్ వాతెఱుఁ మాకొనుఁ
దురపిల్లుఁ విదిలించు హస్తములఁ గుం దుఁ దూపిలుఁ గర్జిలుఁ
సురుగం దిక్కులు చూచుఁ జంపె నెవఁ డం చుం గాలఁ దాఁచుఁ భువిఁ.

ఉ॥ రామునిఁ తమ్ముఁడుం బ్లవగ రాజు మరుత్సుతుఁ డంచుఁ దెల్పఁగా
నేమని పంపినాఁడవు న ద్రేంద్రుల శక్తి యెఱింగియుండి యు
ద్దామ బలుండనైన ననుఁ దార్కొనఁ బంపక వాఁడఁ బంపి నీ
వే మరణంబు గూర్చితివి ద్వేషులు చంపి రనంగఁ జెల్లునే? ౧౨౧౩

మ॥ సమరాజేయుని నాదు తమ్ము ననిలోఁ జక్కాఁడు క్రూరాత్ము ర
క్తము తద్రంగమునంద తద్ధరణియే ద్రావంగనీకున్న చో
నమరాధీశున కైదుమార్లు బల శౌ ర్య స్థైర్యముల్ వీడి యు
ద్ధమునం దోడుచుఁ బాఱువాఁడ నగుదుఁ ద్రైత్యేంద్ర చూడామణీ!

ఉ॥ క్రూర నగాకసావళి న ♦ కుంఠిత శూరతఁ గొందికొంది సా
మిూరి శిరంబు ప్రచ్చి కసి ♦ మిూఱఁగ లక్ష్మణు కాలుసేతులం
గోరికఁ ద్రుంచి చిత్రవధఁ ♦ ప్రొవ్వక తక్కిన సమ్ముఖంబునన్
మోరల నెత్త జంకు సుర ♦ ముఖ్యులు మిక్కిలి నవ్వకుందురే? ౧౭౧౫

చ॥ కడలిని దాఁటి జానకిని ♦ కాంచి వనంబును పాడుచేసి నీ
కొడుకును నేలరాచు నొక ♦ కోతిని దూతయటంచుఁ జంపకే
వెడఁగరి వౌచు వీడితివి ♦ వీడుట యింతకుఁ దెచ్చె బంధులం
గొడుకులఁ గోలుపోయితివి ♦ గోడివడెన్ సుఖ జీవితాయువుల్. ౧౭౧౬

—: ఇంద్రజితుఁడు శపథ వాక్యము లాడుట :—

మ॥ ఇఁకఁ జింతించియు లాభమేమి? మతి ని ♦ న్నేమన్న మేలేది? వా
రక యాలోచన చేసియున్ ఫలమె? సంగ్రామంబునం దమ్ము నం
బక సంభూతము పాలుచేసిన గుణ ♦ భ్రష్టాత్ము సౌమిత్రిఁ జం
పక లంకాపురిఁ జేర నేబదుకు సం ♦ భావింపఁ జిత్తంబునన్. ౧౭౧౭

శా॥ నాగాస్త్రంబును ఖడ్గ పాశుపతముల్ ♦ నాణెంబుగాఁ గాచుచున్
భోగంబుల్ గొని కాలముం గడపు నా ♦ పోరం దదస్త్రంబు లు
ద్యోగ ప్రోద్ధతి నాకుఁ గానివయిన ♦ దుర్మృత్యువుం గొందు నీ
రాగ ప్రక్రియ సర్వముఁ విడిచెదఁ ♦ బ్రాయోపవిష్టుండనై. ౧౭౧౮

మ॥ అతికాయ ప్రియజీవ హారకు నుప ♦ ర్వాదు ల్గనఁ సంగర
క్షితిలోనుండి వియత్పథాన యమరా♦ర్డ్రేహంబునం ప్రీతినై
నతిథి ప్రక్రియ లందఁగాఁ బనుపకే ♦ వ్యర్థుండనే యైన నీ
సుతుఁడం గానిఁక విల్లు మోఁతకొఱకో? శోభాకృతిం జూపనో?

చ॥ అని శపథంబులాడు సుతు ♦ నక్కునఁ జిక్కఁగఁ జేర్చి రావణుం
డనునయ మార నిట్టులను ♦ నయ్యవు నీకు నసాధ్య కార్యముల్
పనిగొని చూచినం గలవె? వారని పుత్రిక చింత దీఱ నీ
వనిఁ బగఱఁ వధింపఁగల♦వంచు హృదంతరమందు నమ్మితిఁ. ౧౭౨౦

తే॥ అనుచుఁ బలికిన తండ్రికిఁ♦దనయుఁ డెఱిఁగి, తూణములు నభేద్య కవచ♦ బాణ ఖడ్గ
దృఢ శరాసనాదికములు♦తీరుగాఁగఁ, దాల్చి బయలుదేఱెను భయ♦దంపు తీవి.

తే॥ కమలజుఁడు చింత యించుక♦గలుగకుండ, వజ్రగిరిగొని కావించి♦వ్రజి కిచ్చె
నాధనువు వాని గెల్చిన♦యదనునందు, మేఘనాదుండు గొనియె న♦మోఘగరిమ.

తే॥ఇంద్రుఁ జెఱనుంచినప్పుడె♦యింద్రజితుఁడు,కడఁకఁగైకొన్న వేనిషం♦గములుగూడఁ
దఱుఁగుఁగాక యంబుధి యవి♦తఱిఁగిపోవ్ర♦యమునిగుహాఁబోలి నట్టివా♦యంపదొనల

తే॥ తొల్లి యమరు లొనర్చిన♦దురము వేళ, కొండ విలుకాఁడు నలువ తఁ♦క్కుఁగలట్టి
యధికు లొసఁగిన పెక్కు♦ది♦వ్యాయుధముల, నపుడు కై కొనె రావణి♦యనువుకొఱకు.

తే॥ పొలుచు క్రొత్తలంకాపురిఁ♦బోలినయది, శరభములు వేయి వేయి కే♦సరులుపూన్పఁ
బడినయది వేల్పులకు భంగ♦పఱుపరాని, దైన తేరెక్కె♦ దైత్యేంద్రు♦నగ్రసుతుఁడు.

తే॥ కనక రథమన్నఁజాలునే ? గరుడునకును, వృషభమునకును భయదమై♦ వెంట నడచెఁ
గాక యొక్కనాఁడును ముజ్జ♦గంబులందు, ముందునడచిన యదికాదు♦పొడవు తేరు.

తే॥ చతురతం జూపి బవరంబు ♦ సలిపి వఱి, బలముక్రుంగ బంధించిన ♦ వలఁతివచ్చె
వచ్చెనని పిశాచాదులు♦వలచియాడు, గుఱుతువడ్డ యెక్కుంబుచేఁ ♦ గొఱలు తేరు.

చ॥ బలయుత కాలకేయ వర♦వాహిని గగ్గులకాడుగా వడిఁ
న్నలఁచిన చక్రముల్ త్రిదశ♦నాయకు పృష్ఠము గాయమొందఁగాఁ
జలిపిన మొగ్గలం గలిగి ♦ జానగు తేరది దిగ్గజంబులఁ
గలఁచుచుఁ బాఱఁదోలినది ♦ గా వివరించుట గౌరవార్హమే ? ౧౭౨

తే॥ అఖిలసురుల వీఁపుల గాక♦యాననములఁ, గనని యింద్రజి త్తట్టి స్యం♦దనమునెక్కి
తేరు లొక వేయి చుట్టిరా♦వీరసమర, దోహలత తేటమోమునఁ♦దోఁప నరిగె.

తే॥ వానితో నడచిన సేన ♦ వరుసలెక్క, పెట్టి తెలుపంగఁ దరమౌనె ♦ వినుతచరిత
విదుఁడు వాల్మీకి నల్వది♦వెల్వలనుచుఁ, దెలిపె వేఱేరు లెక్కించి♦ తెలుపువారు ?

సీ॥ ధూమ్రనేత్రుఁడు రణ♦దోహలుండగు మహా, పార్శ్వుండు తేరి కా♦వలియొనర్ప
ఛత్రంబు పైనొప్ప ♦ శంఖాది రవములు, భూనభోంతరముల ♦ బోరుకొనఁగ
లక్ష తేరులు చుట్టి ♦ రక్షయై రా వాని, కినుమడి గజములు♦ వెనుక నడవ
మోహరించిన గుఱ్ఱ♦ముల గుంపు వెంటరాఁ, గాలిబంటులు ముందు♦గాఁగ నరుగ

తే॥ వీరవర్యుండు లంకాధి♦విభుని కొడుకు, శస్త్ర విద్యాని మాయా వి♦శారదుండు
దురము లం దారి తేఱిన♦దోర్బలుండు, జిత దిగీశుండు సంగ్రామ♦సీమఁజేరె. ౧౭౩౧

మ॥ అతికాయుండు వధింపఁగాఁబడిన ప♦ల్కాలించి కోపంబుతో
దితిజాధీశుఁడో గోత్రభిజ్జితుఁడో యే♦తెంచె రణక్షోణికిఁ
గృతహస్తుల్ రణకర్కశుల్ రిపులఁ గా ♦ రింపగ నౌనంచెదం
గుతుకంబారఁగ లక్ష్మణుండు నిలిచెఁ♦ఘోరాహవ శ్లాఘ్యులిఁ.

శా॥ వీరశ్రేష్ఠుఁడు లక్ష్మణుండు కని దో♦ర్వీర్యోద్ధతిఁ భూరి తూ
ర్యారావంబులతోడ వచ్చె నెవఁడా♦హంవీరుఁడన్నఁ మహో
దారుండైన విభీషణుండను మహా♦త్మా! ధీరమల్లుండు పా
కారిం గెల్చిన శూరుఁ డింద్రజితుఁడఁ♦ఖ్యాతాభిధానుం డిలఁ. ౧౭౩౩

ఉ॥ వాహిని నాయకుల్ ప్లవగ♦వారము రక్షణసేయ నెల్లరఁ
వ్యూహముగాఁగ నిల్పి బల♦యుక్తిని పోరుటమేలు నేఁడు నం

దేహము లేదు విగ్రహము♦తీవ్రతరంబగు నిర్ణయించి ని
ర్వాహక పద్ధతి న్నడప ♦ భావ్యమగుం దలపోయు లక్ష్మణా! ౧౭౩౪

సీ॥ కీర్తిభూషణ! మన♦కీశ నాథుండును, జాంబవంతుండు కే ♦ సరి సుతుండు
వాలిపుత్రుండును ♦ నీలుండు తదితరుల్, నీతోడ నిలువంగ ♦ నిర్ణయింపు
లెక్క-లేని సురలు ♦ ప్రక్క-బలము గాఁగ, నిలిచిన యింద్రుండు ♦ నిలువలేక
యమృత బలంబున ♦ నసువుల దక్కించు, కొని పైటఁబడి ప్రబది♦కెను నిజమ్ము

తే॥ వాసవుని రెట్టలం గట్టు♦వాఁతలిఁకను, మాయ లేదు మాయవు హాను♦మంతుఁగూడఁ
గట్టినాతండు తగ వాని♦కార్మ్మికంపు, విద్ది నేర్పును వర్ణింప♦వీలుగలదె? ౧౭౩౫

తే॥అనుచుఁబలుకంగలక్ష్మణుఁ♦డనుమతించె,నంతమతిమంతుఁడగుహాను♦మంతుఁడెదను
చింతచేసి సౌమిత్రిపై ♦జిష్ణుజితుఁడు, వచ్చెనని పదటంబున♦బయలుదేఱె ౧౭౩౬

తే॥ శమనుఁడును కనుల్మూయంగఁ♦జాలియున్న, దనుజ సేనా భయంకర♦త్వంబు గాంచి
యింద్రజితుని సాహసకార్య♦మెఱిఁగి గాలి, పోలికన వచ్చి చేరెను♦గాలికొడుకు.

తే॥ అచ్చటనె మున్నె యుండినాఁ♦డంగదుండు, తక్కు దళపతు లచటికి♦దాసినారు
సేనలం ద్రిప్పఁ గపిరాజు♦చేరినాఁడు, వరుసలుగఁ దీరి నిలిచెను♦వనచరాలి. ౧౭౩౮

క॥ కోపావేశము పొంగఁగ, నేపారుచు నెదుర నెదుర ♦ నేగెడి సేనల్
దీపించు రెండు జలధులు, కోపున యత్నించి తాఁకు♦కొమ్మరై తోఁచెన్. ౧౭౩౯

క॥ కనులు మనసు గలిగిన ఫల, మును సంపూర్తిగనె నేఁడు♦పొందఁగనగు నం
చనువుగ స్వర్గము బీడుగ, వనితలతో నిండి రమర ♦ వర్యులు నింగిన్. ౧౭౪౦

తే॥ రెండువాఁగు లొండొంటితో♦ రెచ్చితాఁకు, నెడల వీరగర్జనలు ఘీం♦కృతులుహేష
లబ్జఘోషముల్ వివిధ తూ♦ర్యన్ము లడరి, వేలుపుల మూసికొనఁజేసె♦వీనుదోయి.

క॥ పట్టుఁడు కట్టుఁడు కొట్టుఁడు, తిట్టుఁడు నఱకుండు తినుఁడు♦ప్రతెంపుఁడు పొడువుం
డిట్టలముగ నేయుం డను, నిట్టి రవము శింజతో జ♦గము వడఁకించెన్. ౧౭౪౨

క॥ తగులుటచే నంగంబులు, పగులుటచే మేన నుచ్చి ♦ పాఱుటచేతన్
నొగులుటచేఁ గూలుటచే, నెగులునఁ జలియించె ధాత్రి ♦ నిలుకడ చెడఁగన్

తే॥ ముసల ముద్గరాదులచేత♦మురియు తలలు, ఖర కరాసులచేఁ దెగి♦దొరలు తలలు
కదనరంగంబు నిండంగఁ♦గపుల వపువు, లురలె నటియించె విలవిల♦ధరణిఁదన్నె.

క॥ పచ్చడియగు మస్తకములు, విచ్చిన మేనులను నెత్రు♦వెల్లువలం దా
కచ్చుగ మండెడు నడవిని, పచ్చి విటపములను పోలి♦పఱపై యుండెన్ ౧౭౪౫

తే॥ కఱకు రాకాసులంబట్టి♦కాలఁదన్ని, కేలనెత్తి నేలకుమోఁది♦తోళ్ళు లొలిచి
మెడలు కొఱికి త్రోచియు రాచి♦నడుము విఱిచి, యతిశయోత్సాహ మంది
పె ♦ ల్లార్చెఁ గపులు. ౧౭౪౬

తే॥తలలు ద్రెంచికాళ్ళు ద్రుంచి♦తఱిమినఱికి, యీఁ కెలందూఁటిపోటుల♦నెసకమడఁచి
కోఁతిమూఁకలఁ బెక్కింటిఁ♦గూలఁద్రోచి, పొలసుదిండుల తండముల్♦చెలఁగియూర్చె.
తే॥ కోఁతులనుపేరఁ జను యపు♦దూతలపుడు, వాలపాశంబు లురివైచి♦వ్రేలనెత్తి
వ్రాలమోఁది దిగ్దిరఁద్రిప్పి♦నేలఁదాఁచి, పెక్కువిధముల వారి యూ♦పిరులఁగొసిరి.
తే॥ కాంతి నిలయమై నిప్పులు♦గ్రక్కుకనుల, కోఁతిమూఁకలు తరులతోఁ♦జేతులు తెగ
మేన బాఁకులు తూఱంగ♦మిడిసిపడియె, వారికుత్తుకట్ గొఱుకుచు♦వారితోడ
తే॥ పడవసేయు భల్లుకములు♦పిడుగులట్లు, మెఱసి చని యేనుఁగులఁ జీల్చి♦మెదడునాని
తృప్తిగా శోణితము ద్రావి♦ప్రాప్తలాభ, మున ముదంబంది జఠరాగ్ని♦నణఁచికొనియె.
తే॥ రూపమున బలమున విని♦రూఢినొందు, ప్లవగములు దొడ్డతేరుల♦పైకి మత్త
కరులపైకి హరులపైకి♦శరులపైకి, నాయుధములపైఁ దలలపై♦నరసి దుమికె.
తే॥ పీనుఁగుల తిప్పలందుండి♦వెడలు రుధిర, వాహినులు పీనుఁగులఁ గొని♦వనధిఁ జేరి
యచటి జలచరములకు నా♦హార మొసఁగెఁ, దెచ్చియిచ్చు నుదారుని♦తెఱుఁగునూని.
తే॥హనుమ కరములఁ గిరులచే♦నఱివాతైన, యసురసేనలోఁ డొక్కుముల్♦హరులువిండ్లు
గదలు కుంతముల్ తేరులు♦కరులు ముక్కు, మొగము గనరాని తీరున♦మురిసిప్రవ్వె.
తే॥ అంగదుఁడు వృక్షముల మోఁద ♦ నడుసునందు, పూఁడుకరులును హరులును ♦
పొలసు దిండ్లు
నైనయెడ యముఁ డింతయు♦నదరులేక, తప్పినా జీవులని కేలఁ♦ద్రవ్విచూచె.
తే॥ నాల్గు విధముల సేనలు♦నలఁగి కుప్ప, గూరిన రణస్థలిం గని♦గొప్పబుషులు
పూర్వదేవానురాజితోఁ♦బోల్చి చూచి, దీని కది సరిగాదని♦తెలిపినారు. ౧౭౫౫
చ॥ ఎడయక సోఁకుమూఁక తల ♦ యెత్తెను వానరసేన వీఁపులం
దడపుచుఁ బొఱిఁబొచ్చెఁ గపి ♦ నాయకు లడ్డమువచ్చి పోరినం
జడిసినవారు క్రమ్మఱిని ♦ జూడను కాంచి హసించి దూఱినం
బెడమటలేదు వెల్లినదె♦వేడ్కఁగఁ బోయినతీరె పోకగఁ. ౧౭౫౬

—: వానర సేనా నాయకుల సమరము :—

క॥ శూలము పరశువు చేకొని, వాలిన లయ రుద్రుఁబోలి♦పాదప కరుఁడై
నీలుఁడు నిలిచిన చోటనె, కాలుఁడు పాశము గడించి♦కడఁక స్నలిచెన్. ౧౭౫౭
మ॥ జముఁ డధికార కార్యమును ♦ జూడగ వీడితినంచు భీతిలన్
గుముదుఁడు శత్రుసైన్యములఁ ♦ గుప్పలుగూల్చె నతండు వాయువో
యమృతమొ యగ్ని యో యనఁగ♦నార్చెను ముంచెను మాడ్చె రెండు హ
స్తముల నొనర్చె నిట్టులన ♦ సారెకు వర్ణన సేయ నెట్లగున్ ? ౧౭౫౮

చ॥ ద్రుమముల రాముతూపు తొలి ♦ తూపరమునించిన దేడుచెల్లు; లో
కమునఁ బ్రసిద్ధిచెందిన న ♦ గమ్ములు నేడు; యడంచి మోఁదుటల్
తెమలక యుప్పాటల్ తలఁపు ♦ తీపగు నా బుషభుండు వైచు వృ
క్షములకుఁ బర్వతంబులకుఁ♦గాంచఁగ లెక్కయెలేదు భూస్థలిన్. ౧౨౫౯

చ॥ కరులును తేరుల్ హరులు ♦ గల్గి భుజంగముఁబోలి క్రూరులై
వఱలిన రేయి ద్రిమ్మరుల ♦ వర్గము లెల్ల నశించు నేఁడనం
దరువులు త్రిప్పిత్రిప్పి బెడి ♦ దంబుగఁ జంపెను జాంబవంతుఁ డ
ద్దిర! ముదియొందియుం బులుసు♦తింత్రిణి వీడునె? చేవ సోచ్చదే ౧౨౬౦

మ॥ కరి పాతీనములుల్ దురంగమ తరం ♦ గంబుల్ చలత్స్యందనో
త్కర నౌకల్ బహుళాయుధ ప్రకర మ ♦ త్స్య గ్రాహముల్ గల్గు శ
ర్బరవార్ధిన్ బనసాఖ్య మంబర మొగిం ♦ గ్రోధాహి పాశంబుతోఁ
దరువంజొచ్చె జయేందిరా వర సుధా ♦ ద్రవ్యానుభోగాప్తికై. ౧౨౬౧

సీ॥ వనదంబులం జీల్చి♦కొని యూర్ధ్వలోకముల్, డాయు సంపాతి జ♦టాయువులన
మైందుండు ద్వివిదుండు♦మలసిరి డేగలు, పారువంబులఁ జంపు♦పగిది దోఁప
గవయుండు కోలఁకును♦కలఁచు గజంబునా, దనుజసైన్యంబు ను♦ద్దనడిఁ గలఁచె
నిల్పిన కాలు గ♦దల్పక కేసరి, ద్వైత్యేభ కుంభముల్♦త్రవ్వుచుండెఁ

తే॥ గపికులేంద్రులు కదన మీ♦కరణిఁ జలుపఁ,♦ బాతినట్టికోతులఁలు వచ్చి♦పోరఁదొడఁగె
నిర్జరారుల సైన్యంబు♦నిలుకడ చెడె, నింద్రజిత్తదిగని కోప♦మినుమడింప. ౧౨౬౨

—: ఇంద్రజిత్తు వానరులపైఁ గసిమసఁగుట :—

తే॥ బాహులుప్పొంగదిక్కులు♦పర్వతములు, చెవుడుపడనారి మ్రోయించి♦చిందఁ మొత్తి
వేలుపులు జగములు కప్పుల్♦వెగడు పడఁగ, సింహనాదంబు సేసె ను♦త్సేక మొప్ప.

తే॥ అశనులును సిగ్గిలఁగ మ్రోఁగు♦నహి విషాభ,శరము లిన్నియుఁ చెన్నంగ♦నెఱుకపడని
యట్లు మితిమీఱి పరపి వి♦యత్తలంబు, నవనితలమును బాణమ♦యంబు చేసె

క॥ కపివరు లేసిన తరువులు, నుపలంబులు విఱిగి పొడిగ♦నుర్విని రాలెన్
గపుల తల లెగసి పడియెం, దపతపమని ధరణిమీఁద♦దండడి యగుచున్. ౧౨౬౫

క॥ మితిమీఱి వెడలు శరములు, కుతికల నురముల నొడల్లఁ♦గూరుచు డుయ్యన్
దత బలులగు వనచరపతు, లతిశ్రమము నొంది తూలి♦రవనిం బడుచున్. ౧౨౬౬

తే॥ ఒక ముహూర్తకాలములోన♦నొక్క వెల్వ, చితికి చెదరి బీభత్సమై♦చెడుట తోడఁ
గొండలండేరఁ బోయిన♦కోఁతుల తల, లురల మలల వైచుచు మేను♦లుర్వీఁబడియె.

తే॥ తలలు త్రెంచిదాఁటినబాణ♦తతులు ఫణుల,కరణిఁ బాతాళమునఁజేరె♦ధరణియెల్ల
మిట్టపల్లము సమమను♦మేరలేక, బట్టబయలుగా రక్తంబు♦పఱచె వడిని. ౧౨౬౮

చ॥ తొలఁగక చూచుచోఁ గనులఁ♦దూఱుచు నిల్వఁగ నొమ్ము గ్రుమ్మచుం
దొలఁగఁగఁగఁ దాఁటుచోఁ బదులఁ♦బడుంచు చదల్చిన నాల్క లూడ్చుచుం
దొలఁగిన వీఁపు గ్రుచ్చుచు వి ♦ దుర్చు శరీరములెల్ల వచ్చుచుఁ
దలఁచు నెడందపైఁ బడుచుఁ ♦ దారొక్కనె నింబది బాణ సంహతుల్.

మ॥ శరవర్షంబున మధ్య నేర్పడిన దృ♦శ్య్రశ్రేణి నొండైన ని
ర్జరులుఁ రీతిఁగఁ జూడలేరయిరి నా♦రాచంబులంగూర్చి యే
యు రుతుల్ దక్క వినంగలేరయిరి మృ♦త్యు క్రూర భీతిఁ వనే
చరు లల్లాటముతోడఁ బొఱుటలె కాం♦ చంబాలి రంతంతటఁ. ౧౨౨౦

మ॥ ఎదురైనట్టి వనేచరుల్ తునుకలౌ ♦ టీక్షించి యుత్సాహులై
యెదిరింపంగలవారు లేమిఁగని లం ♦ కేశాగ్రసూనుండు దు
ర్మదుఁడై యూరక నిల్చె దూరగతుఁడౌ ♦ మార్తండపుత్రుండు బె
ట్టిదుఁడై సాలమొకండు చేకొనుచు ము ♦ ష్టిఁ వానరుల్ మోదిలఁ.

మ॥ తమసేనం జెదరించుచుం దొలఁగు నిం ♦ ద్రద్వేషిఁ దా డాసి వ్ర
య్యని రక్షావిధిఁ జుట్టుఁ గ్రమ్మికొను క్ర ♦ వ్యాదుల్ భయభ్రాంతులై
వెనుకంద్రొక్కఁగ సాలముఁ విసరెఁ ద ♦ ద్వీర్యంబు మేలంచుఁ బా
టిన శాఖామృగ పూగముల్ మరలి పే ♦ ర్చెఁ సంగరోద్వృత్తిమై.

మ॥ తన చుట్టుంగల సైన్యముల్ చెదరుటఁ ♦ దైత్యేంద్ర పుత్రుండు రో
గిన కిన్కఁగని మేలుమేలనుచు నా ♦ ల్గింటం బదింటం బలం
బున ఫాలంబును వక్షము న్నొగులఁగా ♦ మార్చిల్లఁ గా నేసి చే
తి నగంబుఁ బబుముక్కలై యెగురఁ గ♦త్రించెఁ బ్రకర్షమ్మగఁ.

ఉ॥ అయ్యెడ వాయునందనుఁడు ♦ హాలహాలంబు విధాన రోఁగుచుఁ
జయ్యన నప్పళించుచు భు ♦ జంబుల నెట్టిదురం గడంగి యీ
కయ్యము దీనితో ముగియుఁ ♦ గా! యని వేలుపు లార్వ రక్కసుల్
బ్రుయ్యఁగ నేసె నొక్కగిరి ♦ భూతము లార్వఁగఁ గోతు లుబ్బఁగఁ.

మ॥ ఇభజి ద్వీక్రముఁ డింద్రజిత్తు నగి భూ ♦ భృద్రాజముఁ దూల్చి యా
రభటిఁ మారుతిఁ గాంచి యిట్లను శర ♦ వ్రాతంబుఁ బాటింపకే
రభసంబార శిలా ద్రుమంబుల సమి ♦ ద్రంగంబునం గెల్తువే
ర! భళీ! చంపకమాన నిన్నన జగ ♦ త్ప్రాణాత్మజుం డిట్లనున్.

మ॥ వెడఁగా! మాకడ నున్నవారలు ధను ♦ ర్విద్యా ప్రవీణుల్; మలల్
పడుకుల్ ప్రాఁకులతోడఁ బోరుటకు నేఁ ♦ ప్రాప్తించితి న్నీకు; నీ
కదు క్రౌర్యంబును నేఁట రేపట నడం ♦ గంబాఱుఁ గ్రొవ్వేలరా?
కడఁక న్నేర్చిన కొన్ని పద్ధతు లిటం♦గాన్పించెద న్నిల్వరా. ౧౨౨౬

శా॥ నాతోఁ బోరెదో? లక్ష్మణ ప్రభునితో ♦ నాణెంబుగాఁ బోరెదో?
నీ తండ్రిం దలదన్న వచ్చిన జగ ♦ న్నిత్యాత్మ్నతోఁ బోరెదో?
నీతంత్రమ్ములు సాగవింక ననిలో ♦ నిర్వ్యూఢ న్నిల్చి పైఁ
బ్రేతాధీశుని చూడఁబో మ్మిదియె ప్రా ♦ ప్తించు న్నిజం బియ్యెడన్.

మ॥ అనుడున్ శక్రజితుండు రోషమున నౌ ♦ రా! ప్రల్లదీఁడా? వృథా
చనఁ డీ రావణి నాదు తమ్ము ననిలోఁ ♦ జక్కాడి దర్పించు ల
క్ష్మణు నాజిన్ వధియింతు నన్న ప్రతిన ♦ సాధింపఁగాఁ బూనినాఁ
డను నాతో నెదిరించుటన్న నిలఁ జె ♦ ట్లుం గట్లఁ బొరాడుటా?

మ॥ విలు చేఁబూని యొకండనే నిలిచి మీ♦విల్వీరులన్ మిమ్మునుఁ గా
కులకుం బారణ చేసెద న్నిజము మీ ♦ కున్ శక్తి లేదేని వే
ల్పులఁ బాతాళ నివాసుల న్నరులఁ బ్రౌ ♦ ఢుం గూర్చుకొం డాజి మీ
తలలం ద్రెంపక గెల్వ్నైకొనక నా ♦ తండ్రిం గనం బోదునే? ౧౭౯

తే॥ అనుచు విలుగొని డెబ్బది ♦ యమ్ములేయ, మేన గుత్తులుగా నవి ♦ మేవుకొనఁగఁ
గొండవలెఁ జలింపక వాయు♦జుండు నిల్చి, కేల నొకగిరి గొని పల్కె♦ గేలిగాఁగ.

చ॥ మదకరు లెన్ని యేని యొక ♦ మాత్రపు సింగము మ్రోల నిల్చునే?
పదరక లక్ష్మణుం డిటకు♦వచ్చెడు దాఁకను పోరు దేని నీ
ప్రదరము రాకమున్నె యిది ♦ ప్రచ్ఛను నీయురమున్ వలంతివే
నదరక కాచికొమ్మనుచు♦నార్చుచు వైచె దళంబు ఘూర్ణిల్ల. ౧౭౯౧

చ॥ అలవు జలంబు గల్గిన మ♦ హాబల నందనుఁ డేసినట్టి య
మ్మల పొలదిండి వక్షము న ♦ మాంతముగా వడిఁదాఁకి ప్రయ్యలై
పలపల రాలె దిక్కులను ♦ వహ్నిని క్రాఁగిన యుక్కుదుంప దా
కలి పయి ప్రేయు నమ్మెట వి ♦ ఘాతమునం బటివోవు కైవడిన్.

తే॥అత్తఱిని మాయియగు నింద్ర♦జిత్తు రేఁగి, హనుమ ఱొమ్మున భుజముల♦నంటిదూసి
పోవ విష లిప్తమైన తూ♦పులను వేయి, పరపి డాయనీయక చలిం♦పంగఁ గొట్టె.

తే॥ పవనుఁ డడరి కలంపఁగాఁ♦బైఁడికొండ, లోపలనె కలగుండ్రైన♦కోపుదోఁప
వెడలి మేనిపై రక్తంబు♦వెల్లిగాఁగ, నించుకంత సామీరి యో♦చించునంత.

తే॥ నీలుఁ డెడసొచ్చి జాల్వాలు♦నింగినంట, నురవడిని సూటిగా వైచె♦నొక్కకొండ
నడుమనే దానిఁ దుండ్లుగా♦నఱికివైచి, శక్ర విద్వేషి వికటహా♦సంబు చేసె.

ఉ॥ ప్రాణముతోడనున్న పెర ♦ వానరు లాసలు వీడఁగా సుప
ర్వాణులు భీతినొందఁ గపి ♦ వాహిని నాథుని దేహ మెల్లెడన్
బాణ విపాత ఘాతమున ♦ వారక రక్తము గ్రమ్మ నాతఁడున్
ప్రాణ యొకింత లేక ♦ ధర ♦ ప్రాలె నడుంకుచు విహ్వలించుచున్,

ఉ॥ మేరువె యంచుఁ గాదనుచు ♦ మీఱి వచింపఁగఁదగ్గ కొండలఁ
వారక తెచ్చి యంగదుఁడు ♦ వైచెను రావణిమీఁదఁ జేతి వి
ల్లూరకయుండునే? చెనక ♦ నోపునె? తుండులుగాక యుండునే?
తోరపు వింటిచే నవియు ♦ చుగ్గయి నుగ్గయి పిండియై పడెఁ. ౧౭౯౭

ఉ॥ పుట్టలఁజేరు నాగముల ♦ పోలిక దీవ్రతరాస్త్ర సంతతుల్
గట్టిగ నొమ్మున నొనట ♦ గాళులఁ జేతులఁ గాఁడఁ దత్తఱిఁ
బట్టుగఁ బండ్లు గిట్టికొని ♦ బాధ సహింపఁగలేక యంగదుం
డట్టె ధరిత్రిపై సొలపు ♦ నందఁగఁ గాంచి సురారి యంతటఁ. ౧౭౯౮

తే॥ తక్కు వానర వీరుల ♦ తనువులంట, బాణవర్షము గురియించి ♦ పఱవఁ దోల
నిలుచు నిలువున వడఁకుచు♦నిలిచినారు, తక్కువారలు దెసలలోఁ♦దారినారు.

:— ఇంద్రజి ల్లక్ష్మణ యుద్ధము :—

చ॥ అదిగని లక్ష్మణుండు కడు ♦ నల్క విభీషణుఁ గాంచి వాహినుల్
సదమదమయ్యె నాయకులు ♦ ప్రగ్గిరి కార్యము మించె యత్న మో
యదవదలయ్యె నింద్రజితు ♦ నాజికిఁ బిల్చి వధింపకున్న చో
నిదివఱకైన పాట్లు ఫలి ♦ యించునె? వీసర వోవదే యనఁ. ౧౭౯౯

ఉ॥ వీనిని తాఁకి వేలుపులు ♦ వీఁపులు చూపిరి కాని యొక్కరుం
బూని జయింపలేద జగ ♦ ముల్ కడు కష్టములొందె వీనిచే
మానక వీని నిష్ఠు పరి ♦ మార్చి జగంబులఁ గాచి లోక స
మ్మానితకీర్తి నొందుమని ♦ మాని విభీషణుఁ డాడు నంతటఁ. ౧౭౯౯

ఉ॥ ఇంద్రజితుండు లక్ష్మణుని ♦ యెట్టెదుటం గని వాఁడె వీఁడు నే
డింద్రపదంబు గోరె నిపు ♦ డిచ్చెద వీనిని చుట్టు ముట్టుఁడీ
సాంద్రతరంబుగా ననుడు ♦ సైన్యము రేఁగి ధరిత్రిఁ జుట్టు నా
సంద్రము పోల్కిఁ జుట్టె రభ♦సంబున నార్చుచు నొక్క పెట్టునఁ.

చ॥ బ్రదుకిఁకలేదు నీకని కృ ♦ పారహితాత్ములు స్యందనంబులఁ
మదకరులఁ గుఱ్ఱాలను క్ర ♦ మంబున రేపుచు మీఱి నన్నిటిఁ
జిదురుపలై పడంగ వెసఁ ♦ జించుచు లక్ష్మణుఁ డస్త్రరాజి బె
ట్టిదముగ నేసి వారల ప ♦ టిష్ఠతఁ గ్రుంచె సుపర్వ లుబ్ధుఁగఁ.

చ॥ వడఁకె జగంబు ధారణియు ♦ బ్రద్దలువాఱె శర ప్రకర్షముల్
పిడుగులఁ గేరెఁ బీనుఁగుల ♦ పెంటలు మీఱె నసృక్ప్రవాహముల్
జడనిధిఁదూఱె రాక్షసుల ♦ నత్త్వము తూఱె బలీముఖంబు ల
య్యెడ శ్రమ దేఱె నింద్రజితు ♦ నెడ్డ బిడెంబును కూర్ప దండిగఁ.

చ॥ ఎడపక లక్ష్మణుం డలుఁగు ♦ లేయ నురంబుల నాఁటె డాళులక్
బుడమిని రాల్చె రక్తమున ♦ ముంచె గజమ్ములఁ గ్రుచ్చె వాజులక్
గెడపెఁ బదాతి వర్గమును ♦ కేలును కాళ్లును ద్రుంచెఁ గాలుకై
వడి లయకాల రుద్రువడిఁ ♦ బార్థివ నందనుఁ డేచె నాజిలోన. 1262

చ॥ మితిచెడి కూలు పీనుఁగుల ♦ మేకొని లెక్క యిడంగ నిర్జరుల్
మతిఁ దలపోసి కాదనుచు ♦ మాని శిలీముఖ వృష్టిఁగాంచి యి
వ్రితమును చూడఁ గాదనుచు ♦ వీరుని కార్ముకమందు నప్త హా
రుతములు సప్తమేఘములు♦రూఢిఁ జెలంగు నటంచు వింతగన్. 1263

తే॥ ఒక్క యేనుఁగు మోమున♦నొక్కకోల,యొక్క గుఱ్ఱము మోమున♦నొక్క యలుఁగు
ఒక్క కాల్బంటు మోమ్మున♦నొక్క శరము, గాఁగఁ దెలిసె లక్ష్మణ పృష♦త్కమ్ములచట.

ఉ॥ పుట్టుకతోడ గొప్ప యురు ♦ పుక్ బొలదిండియుఁ గల్గి తెక్కలుం
బుట్టిన వోటఁ గంకముల ♦ పోఁడిమి లక్ష్మణ బాణరాజముల్
నెట్టన యొక్క యొక్క రజ ♦ నీచర సంస్థిత గాత్రమందు ము
క్కొట్టఁగ వ్రాలియుండె మఱి ♦ యొక్క నిశాచరు పోల్కి యొందఁగన్.

తే॥ ఇంద్రజిత్తు రోషమునఁ బో♦రెసఁగఁజేయ, ముప్పిరై దువెల్లువల శ♦ఫులు మరించె
లక్ష్మణాస్త్ర జాలమున నా♦లమునఁ గూలు, నసుర శవములలో నవి♦యడఁగిపోయె.

ఉ॥ చేతులు త్రెవ్వి కాళ్లు తెగి ♦ చిందఱ వందఱ యయ్యి బొందడాల్
మూతులు వోయి యూంత్రములు ♦ ముందట జాఱి బలంబు తాఁకి క
ట్టెతులు మాలి యాయుధ వి ♦ హీనములై పడఁ దక్కు నిర్జరా
రాతులు పాఱి రాసలకుఁ ♦ బ్రాణము తీపను పల్కు నిల్చుచున్. 1270

తే॥ నీరువట్టిన కడలిలో♦నిలిచినట్టి, మందరమువలె నొకఁడేని♦మాట తోడు
లేని మేఘనాదుఁడు తత్తఱిం♦చి బొమలు, ముడిచి తేరిపై లక్ష్మణు♦మొనయవచ్చె

ఉ॥ మారుతి డాసి వీఁడు రథ ♦ మధ్యగతుండయి యుండ నేల నీ
వారుట యొప్పు చూపదు మ ♦ దంసగతుండవు గమ్ము నీవనం
గారవలీల లక్ష్మణుఁడు ♦ గాడుపుపట్టి భుజంబు నెక్కి బృం
దారకు లుల్లసిల్ల జల ♦ ద ద్వ్యయమో యనఁ దాఁకి రిద్దఱున్. 1273

ఉ॥ కాళికఁబోలి యొక్కరుఁడు ♦ కాలుని పోలి యొకండు భూరి భూ
గోళము దద్దఱిల్లఁ గుల ♦ గోత్రము లల్లలనాడఁ డంకృతుల్
మేళన మొందగా విశిఖ ♦ మేదుర నాదము పిక్కటిల్లె న
వ్వేళ ముఖమ్ములం గొఱికె ♦ భీకర లీలల నమ్మ లమ్మలన్. 1303

క॥ పిడుగులఁ బోలిన బెడిదపుఁ, దొడుగులు మఱి తొడుగు లేయఁ♦దునుఁగుచురాల
దొడిఁబడి జగములు వడఁకుచుఁ, గడలి నడిమి నావవోలెఁ♦గళవళమందెన్

క॥ అరదంబును మారుతియును, పోరిపోరిఁ దిరుగంగ లంక♦పూర్తిగ నదరెఁ
శరములు క్రమ్మటచేఁ దెలి, యరు లక్ష్మణుఁ డింద్రజిత్తు♦నమరుల కరయఁ. ౧౪౦౫

చ॥ కర శర లాఘవంబు లొక ♦ కైవడి నుండను స్థేమముఁ మహో
ద్ధురమగుఁ బోరు తీరు బహు ♦ దుస్సహమాఁ గనఁజాలమంచు ఖే
చరులు వచింప నేత్రగత ♦ చర్యకు సైతము శంకగూరె నే
కరణి వచింపనౌ జరుగు ♦ కార్యము లిట్టివ యంచు గట్టిగఁ. ౧౪౦౬

చ॥ జరిగిన దొక్కఁటే నెఱుఁగఁ ♦ జాలక యేమి ఘటిల్లె? నెవ్వరీ
కరణి దురంబు పూర్వము జ ♦ గంబునఁ గాంచిరి? మున్ను లే దనం
తరమును కల్గఁబోదు కను ♦ దమ్ములు తెప్పలు లేనివయ్యుఁ గాం
చు రుటము గానమైతి మని ♦ స్రుక్కిరి వేల్పులు వారిఁ గానమిఁ. ౧౪౦౭

ఉ॥ వేలకొలంది భల్లములు ♦ వీరుఁడు రావణి మీఁతి యేయఁగా
వేలకొలంది భల్లముల ♦ వేగమ లక్ష్మణుఁ డేసి త్రుంచెఁ బై
వేల ఫణీంద్ర బాణముల ♦ వెంటనె రావణి యేసె మాఱుగా
వేల ఫణీంద్ర బాణములు ♦ వీకున లక్ష్మణుఁ డేసి త్రుంచుడుఁ. ౧౪౦౮

తే॥ లక్ష యమ్ముల నింద్రారి♦లాగి యేయ, లక్షతో వాని నడఁచెను♦లక్ష్మణుండు
కోటి తూపుల రావణి♦కూర్చి పరపఁ, గోటితో వాని సౌమిత్రి♦కొట్టివైచె.

సీ॥ కంకపత్రమ్ములఁ♦గఱకు రక్కసుఁడేయఁ, గంకపత్త్రిముల రా♦ఘవుఁడు వైచె
నర్ధచంద్రాస్త్రమ్ము♦లసుర యేయఁగ నర్ధ, చంద్రాస్త్రములనె ల♦క్ష్మణుఁడు వైచెఁ
గోఱలఁబోలిన♦కోల లతండేయ, నీతండు నట్టివే ♦ యేర్చి యేసెఁ
బాఱల మొనలున్న♦ప్రదరంబు లమరారి, యేయ నట్టివ యేసె♦నృప సుతుఁడు

తే॥ తమ్మి మొగ్గలఁ బోలు న♦స్త్రముల నైత్యుఁ, డేయ నట్టివ సౌమిత్రి♦యేసి త్రుంచె
వజ్ర ముఖ బాణములను క్ర♦వ్యాదుఁ డేయ, నట్టివే యేసి యడఁచె రా♦మానుజుండు.

సీ॥ త్రిశిరశ్శరంబులొ♦త్తిలి యిద్ద ఱేయంగ, నవి తాఁకి పొడియయ్యె♦నంబరమున
నంజలి యనెడి సా♦యకముల నిరువురు, వేనవే లేయంగ♦వితిగె నవియుఁ
గుంజర శ్రేవములక♦పింజకోలల నిర్వ్వి, రేసి రయ్యవి తాఁకి♦యిల నడంగె
రావియాకులఁ బోలి♦రాజిల్లు తూపుల, నిరువు రేయఁగ నవి♦యెడలి దొరలె

తే॥ నిట్టు లేయుచు విఱుచుచు♦నెసక మెసఁగ, లోకములె యంపగములకు♦లోనుగాఁగఁ
జేసి యార్చిరి పొంగిరి♦చెలఁగి రుబ్బి, రడరి రలరి రొప్పిరి తని♦వందరైరి. ౧౪౧౧

ఉ॥ రావణి కల్ప మేఘములు ♦ హ్రాదినులం గురియించి ముంచు నా
కైవడి నేసి వాఁడి గొర ♦ కల్ వడిఁ గర్కటి వ్రీలునట్లు ల
ప్పావని మేను చేసి నర ♦ వర్యుని కంకటమందు గ్రుచ్చె బా
ణావలి వేనవేలుగ వి ♦ యచ్చరు లందఱు పిచ్చలింపఁగ. ౧౪౧౨

తే॥హానుమ యొడలి రక్తముగాంచి♦యమరులెల్ల,నింద్రజితు చేయి మించిన♦దంచునెంచి
వదనములఁ ద్రిప్పికొని కేలు♦విదిరిచికొని, వెగడుపడి రీతఁ డ్రైక్రైక♦వీరుఁ డనుచు.

మ॥ రణ పాండిత్యము మీఱఁ గ్రూర విశిఖ ♦ వ్రాతంబులం గూర్చి ల
క్ష్మణుఁ డశ్వంబులఁ గూల్చి దైత్య సిడముఁ ♦ ఖండించి కేరించి రా
వణి మైమర్మ్మును చించి సారథిని చం ♦ పంగొట్టి వెన్వెంటనే
గణనాతీతములైన బాణములఁ ద ద్గాత్రంబు భంజించుడుఁ. ౧౪౧౭

క॥ సారథి గూలినఁ డెక్కెము, వారువములు పడిన మేను♦వ్రస్సిన రణ దు
ర్వారుండై లంకేశ కు, మారుఁడు చలియింప కిట్లు♦మదియించె మదిఁ ౧౪౧౮

మ॥ నరుఁడే యీతని సాటి; కాదయినచో ♦ నారాయణుండే యగుఁ
గిరిశుండొఁ బరమేష్ఠియౌ; దృఢమతిఁ ♦ గీశాళితో డిగ్గి మా
పురిలో మమ్మొదిరించి నిల్చు మనుజుఁ ♦ మున్నెన్నఁడుం గాన మ
చ్చెరు వీసాహస మీచణత్వము రణ ♦ స్థైయత్వ మీ బీరముఁ. ౧౪౧౯

తే॥ అనుచు వేఱొక తేరెక్కి♦యసురవరుఁడు, నిప్పు లురలంగ నిట్టూర్చి♦నేయి పోయు
నిప్పువలె మండి మిక్కిలి♦నెగడి క్రూర, విశిఖతతి దండడిగ గుప్పె♦విన్ననిండ.

తే॥ శ్రేణులై కుప్పలై పాఱ♦శితశరముల, లక్ష్మణుం డేసి వానిఁ దొ♦లంచి వేయి
నారసము లింద్రజితు మేన♦నాటనేయ, వాఁడు వడిఁ గ్రుచ్చె సౌమిత్రి♦ఫాలమందు.

తే॥నొవ్వ కించుకంతయు లక్ష్మ్మ♦ణుండు వాని, తొమ్మ్మ రంధ్రమ్ములడర నూ♦అమ్మ్మలేసి
నొంప మేఘనాదుఁడు మేను♦కంప మొంద, నొఱఁగెఁ దేరిపైసుంత వి♦ల్లూతగాఁగ.

తే॥కాలుఁడే యదాటునఁదూఁకు♦కరణితోఁప,హానుమపురణించియిద్రజి♦త్తరద మవనిఁ
గ్రుంగ వారువంబులు నలి♦గులిగఁ గూలఁ, దన్నె వాఁడును వేఱు స్యం♦దనముపైక్కి.

తే॥ ఇంద్రజితుఁడు పెక్కగు తేరు♦లెక్కచువడిఁ, గూల్చుకొనుచుండెఁ గాని యొ♦
క్కొంటియుఁ గాచి
కొనిరణంబు సేయఁగలేక♦కుములుచుండె, గడియలోవేయిరథములు♦మడఁగిపోయె.

క॥ దేవత లనుమని లక్ష్మణు, దీవించిరి విరులు గురిసి♦తేట మొగములఁ
బ్రోవయి రాడిరి పాడిరి, పైవస్త్రము లార్చి రధిక ♦ పరితోషమునఁ. ౧౪౨౩

తే॥ అంత నింద్రజిత్తునకు న♦త్యంత హితులు, సమసుఖాన్న పానులు వెస♦శత సహస్ర
సంఖ్యగల రక్కసులు మి త్తి♦సరన కీడ్వ, వచ్చి చేరి రచ్చటికిఁ గా♦వరముతోడ.

తే॥ హస్తివకులును రథికులు♦నాశ్వికులును, కాల్బలంబులు కేల ఖ♦డ్గములు గదలు
దాల్చి గర్జలతోడ వా♦ద్యములు నిగుడ, ఖడ్గదీప్తులు కెలఁకులఁ ♦ గ్రమ్మవచ్చె.

తే॥ శరభసింహ వారణ పిశా♦చముల ధ్వనులు, శింజినీ రవములు దెసల్ ♦చెలఁగఁబరవే
బుడమి శవముల మయమయి♦యడరు కతన, స్యందనములచేఁ బెంధూళి♦క్రందుకొనదు

తే॥ అపుడు రావణు కొడుకొక్క♦యరదమెక్కి, దిశలు నిండ నారసములు♦దివిరి కురిసె
సాంధ్యరాగంబు లలిని ల♦క్ష్మణుఁడు మెఱసి, వాని నన్నిటిఁ దొలఁగించి♦వైచియేచి.
తే॥ చుట్టుముట్టి రాకాసులు♦స్రుక్కవైచి, నవియు మోఁదినయవి యేసి♦నవియు నుగ్గు
నూచమయ్యెఁ బైపైలక్ష్మ♦ణునిశరములు, గుదులుగాదైత్యశిరములఁ♦గ్రుచ్చుచుండెఁ
తే॥ స్రేవులు భుజంగములు దంతి♦బృంద మగమ, లురలు తేరులు పగిలిన♦తరణి నికర
మాయుధీయులు వారిచ♦రావళులుగ, రణధరిత్రి యొప్పారె సం♦ద్రంబు పగిది.
తే॥ కంటసరులు కుండలములు♦కటకములును, కవచములు వీరఘంట లం♦గదచయంబు
లురలి విలయవాతమున నం♦బరమునుండి, దొరలు నక్షత్రములవలె♦ మెఱసిపడియె.
తే॥ లక్ష్మణుం డింద్రజిత్తు నా♦లంబులోన, నూపిరాడనీయక శర♦వ్యూహమమరఁ
జేసి దితిజుల మేనులఁ♦జించివైచెఁ, గుప్ప కుప్పలుగా నలుఁ♦గులను గూర్చి.
తే॥ లక్ష్మణుని వాహనంబు వా♦లమునఁ జుట్టి, నేలఁదాఁచును మెడనల్పుఁ♦గాలరాచుఁ
ద్రొక్కమింటికివైచును♦త్రోచుఁబొడుచు, విఱుచుఁగఱచును బెదరించి♦తఱుము రిపుల
తే॥ఉతిమిచూచునదల్చుఁబై♦కుఱుకుఁగొఱుకుఁ, గరులఁబట్టివిసరివైచుఁ♦గడలిఁబడఁగ
గుట్టముల పొట్ట లగులఁగాఁ♦గూలఁదన్నఁ, దేరు లొకటిపై నొకటి భే♦దిల్లఁద్రోచు:
క॥ హరులఁ గరుల నసురాళుల, విరులంబలె గిల్లు విఱుచు♦విటపములక్రియ
సరసర దూయును దళముల, వెరవునఁ బండ్లవలె రాల్చుఁ♦బిసుకుం బిండున్.
క॥ పన్నగములె దారములుగఁ, బన్నుగఁ గట్టంగఁబడిన ♦ పఱిపగు తేరుల్
క్రన్ననఁ గూల్చెను వేయిటి, నెన్నగఁ నొక గడియలో న♦హీనబలమునన్.
తే॥ విసము దిని మత్తుగొన్న మూ♦నిసులు పిదప, నుంచిమందుచే లేచిన♦మూడ్కిఁబెక్కు
చోట్లఁ బడియున్న వానర♦స్తోమ మపుడు, తేఱి లేచి ప్రకోపంబు♦మీఱిపోరె.
తే॥ ఉగ్రకోపుఁడై కవియుచు♦హుంకరించి, యింద్రజిత్తుపై శిలలు మ♦హీజనులును
గిరులు వందలు వేలుగాఁ♦దెరలవైచి, యార్చి రొక్కపెట్టున వ్యోమ♦మగలు పగిది.
తే॥ వేయ నవయవములు ఛిన్న♦భిన్నములయి, గంట లులియశీతాంగముల్♦కార్మికాళి
యఱిగొఱగఁ బనిచేసిన♦యరదములను, పోలి సంగ్రామమేదినిఁ♦గ్రాలుచుండె.
ఉ॥ అంగదుఁ డొక్క సాలము న♦హంకృతిఁ గైకొని తెచ్చి యింద్రజి
త్తుం గని చచ్చితోరి భుజ♦దుర్దమ సత్త్వము గల్గునేని క్రో
వం గలవాఁడ వంచు వడి♦వైవఁగ నయ్యది దైత్య గౌరవం
బుం గొఱసేయు భంగి రథ♦ముం దొరలించెను నుగ్గునూచగన్. ౧౪౩౮
చ॥ తలఁపున వేల్పు లుల్లసిలి ♦ తాతకుఁ గల్గిన బన్న మియ్యెడన్
దొలఁగఁగఁజేసెఁ బౌత్రుఁడని ♦ తోషము వొంగఁగ నార్చి రంత దో
ర్బలమున నుప్పరం బెగసి ♦ రావణి వేఁటొక తేరి మీఁదికిన్
జులుకఁగ దాఁటి నిల్వుమని♦చూఁడి యలుంగుల నేసె వానిపై. ౧౪౩౯

ఉ॥ జీవము గొందునంచు మొగి ♦ సేయఁగఁ దక్కిన వానరావళుల్
రావణిఁ జుట్టుముట్టి బవ ♦ రంబునఁ జచ్చిన వారి శీర్ష ముల్
వావురముల్ శతాంగములు ♦ వారణ తుండము లందినట్టి వే
వేవియొ తెచ్చి వైచి శర ♦ వృష్టి నడంచిరి మించి యార్చుచున్. ౧౮౨౦

ఉ॥ అంతటఁ బ్రౌఢ స్థితియు ♦ హర్మ్య నివాసము నిద్రవీడు ధీ
మంతుఁడు పోరుచున్న చెడు ♦ మానిసిదింపుల నొక్కఁడేని కా
న్పింతము యన్నఁ గాని కర ♦ ణిం బరిమార్తుపఁ నింద్రజిత్తు దు
ర్దాంత రుషా పరీతుఁడయి ♦ తారొక్కనె నోర్వఁగరాక గ్రక్కునన్.

తే॥ సేనలం జౌరుకొని యండ♦శిఖరమంటి, నట్టి రక్తజలధి యీడ్వ♦ననువు దప్పి
రక్షణము చేసికొను చక్ర♦రక్షకులను, ధూమ్రనేత్రు మహాపార్శ్వఁ♦దొడరి కాంచె.

తే॥ పీనుఁగులు కొండలంబలెఁ♦బెరిఁగియుండ,జలదములు దాఁటలేదు భా♦స్కరరథంబు
దాఁటలేదు పక్షులుగూడ♦దాఁటలేదు, నిలుచు నిల్వున వారలు♦నిలిచిరక్లి.

తే॥ వారిమోమ్ములఁ గాంచి రా♦వణియుఁ గదిసి, వింత! మనసేన నలువది♦వెల్లువలను
లక్ష్మణుం డింతలోన న♦గ్గలపుఁ గినుక, నాశ మొనరించుటలు కాంచి♦నారె మీరు.

తే॥ అనుడు వార లింద్రారి ! నీ♦వంతకంటె, నెక్కుడగు కపిసేన మీ♦యింపలేదె ?
సముఁడ వట్టి సంగ్రామమే♦సలిపితయ్య, చింతయేల యటంచు వ♦చించునంత.

తే॥ ఇంద్రజి ల్లక్ష్మణులు వెండి♦యేపుమీఱి, పోరఁదొడఁగిరి సౌమిత్రి♦మేరమీఱి
వేలకొలఁది శరములేయ♦విబుధవైరి, వేయుకొలఁదిఁ దున్మచునుండె♦వివిధగతుల.

తే॥ ఐదుపది నూఱు వేయు ప♦దాఱువేలు, మున్మరముగఁ గోలల నేసి♦మూర్ఛదేఱి
పోర వచ్చిన వానర♦వీరవరుల, మరల దశకంఠ సూనుండు♦ధరణిఁద్రోచె.

తే॥ వనచరేంద్రుండు మున్నగు♦వారు సోలి, పడఁగ నెదుట నిల్చిన సుర♦వైరితూల
వెదురుటడవిఁగాల్చెడి జాత♦వేదు కరణి, మండు శరముల గుప్పెల♦క్ష్మణుఁడు కడిమి.

తే॥ ఇంద్రజిత్తు మూర్ఛిల్లె స♦హింపలేక, కొమ్మలంబలె నిల్చుసో♦కులు నిరువురు
దాఁగియుండిన రాకాసి♦దళము కొంత, తోడుగాఁ బోరఁదొడఁగి రు♦త్సుకతవిడక.

తే॥ రథగజాదికములు లేని♦రాక్షసాలి, మీఱి త్రుటి మాత్రలోన సౌ♦మిత్రి కురియు
బాణవర్షంబున మునింగి♦ప్రాణములను, విడిచినారు కొందఱు పాఱఁ♦దొడఁగినారు.

తే॥ నీరువట్టుచేఁ గొందఱు♦నీరదముల, కెగసి నీర్దా)వి వ్రణములఁ♦దగిలి నీరు
చొరఁగఁ జచ్చిరి కొందఱు♦దొరకకుండ, నాల్క లెండంగఁ జచ్చిరి♦నవసి నవసి.

మ॥ శరసంఘాత విదారితాంగులగు దో ♦ షాచారులం గొంద ఱి
ప్పురముం జేర వికీర్ణ కేశలయి సౌ ♦ మ్యాల్ రాలఁ జింతా ర్తిమైఁ
బరిచర్యల్ పొనరించు కాంతలఁ బరి ♦ ష్వంగమ్ము గావించి త
ద్వర జీవమ్ములతోడఁ జేరి రమల ♦ స్వర్గీయ తల్పమ్ములన్. ౧౮౨౩

మ॥ శర నిర్ఘాత విశీర్ణ వక్షులు నిశా ♦ సంచారులం గొంద ఱు
ద్ధుర వేగంబున నిండ్లు సేరి హితులన్ ♦ దుఃఖంబుతోఁ గాంచి యా
చరణాబ్జంబులఁ జుట్టుగొన్న సుతులన్ ♦ సాఁకుండి యంచాండ్ర బా
లుర మోములో తనివారఁ గాంచుతఱిఁ గా ♦ లుం గాంచి రంత్యస్థితిన్.

శా॥ ఈసౌమిత్రి విజృంభణంబు ఘృణ మి ♦ ల్లేయున్న వెయ్యేల లం
కా సామ్రాజ్యము నాశమొందు నిజ మిం ♦ కన్ మేఘనాదుండు వి
శ్వాసుండౌటకు మున్నె డాఁగుఁడు గిరి ♦ ప్రాగ్భారమందంచు వి
శ్వాసాత్మీయుల కాడి కొందఱు గత ♦ శ్వాసాత్ములై రయ్యెడన్.

చ॥ నెఱికుల నాటియున్న శర ♦ నిర్గత శోణిత దిగ్ధ దేహు లు
క్కఱతి యిలుసేర బంధులు న ♦ యంబునఁ దూపుల నూడ్పఁబూన ని
ట్లురివినఁ జత్తుమంచుఁ గడు ♦ నూర్పులు పుచ్చుచు మూర్ఛచెంది చే
మిరి యిడుపాలఁ బోలె విర♦మించిరి సర్వము మానులంబలెన్. ౧౮౫౫

ఉ॥ తేరులపై వడిం జనక ♦ తేజులమీఁదన పోక కాల్నడం
బొఱిక దంతిమూఁపులను ♦ పాఱిక సిగ్గున లంకలోనికిం
జేరక యందు వెల్పుల వ ♦ సింపక ప్రాణములందు తీపిచే
దాఱిరి గొందఱా శవ వి ♦ తానము క్రింద నొదింగి యూర్చుచున్.

చ॥ కురిసిన చోటనే కురియు ♦ క్రొమ్మొగులుంబలె లక్ష్మణుండు దు
ర్భరముగ నాయముల్ నలఁచి ♦ రావణిఁ జంపుదు నంచుఁ గత్తళం
బరవరసేసి వాని వివ ♦ శాత్మునఁగఁ జేయఁగఁ దేఱుదాఁక సం
గర మొనరింత మంచుఁ గలు♦కావలి వారలు డాసి యుగ్రులై. ౧౮౫౨

చ॥ అరదములన్ గడించి పొలు ♦ పారి ప్రభంజన సూను లక్ష్మణుం
గుఱిగొని బాణజాలముల ♦ గుప్పఁగ లక్ష్మణుఁ డాగ్రహించి చి
చ్చుఱ పిడుగట్టి నారసము ♦ లొక్కట నూఱుల నేసి తేరుల
ఖరువులఁ దేరి చోదకుల♦ఖండము ఖండము సేయు నంతటన్. ౧౮౫౮

చ॥ విరథులు వారు పెన్ గదల ♦ వీఁకను కైకొని మారుతాత్మజున్
దరమిడి మోఁదఁబోవఁగ ను ♦ దగ్రత నాతఁడు వాని లాగుడున్
వెరవున వీన వీఁడు కడు ♦ వీఁగి వధించున యంచుఁ బాతి రి
ద్దఱుఁ దిను నన్న మేని యెడఁ♦దం దలపోయక ప్రాణ రక్షకై. ౧౮౫౯

ఉ॥ కాలము తీఱమిన్ మతియుఁ ♦ గాలున కింతయు జాడ లోఁపమిన్
గాలియుఁ జల్లఁగాఁగఁ దమ ♦ కాయములం జెనకంగ నిద్దురం
దేలి శ్రమంబునీఁగి మిహి ♦ రేఁకువ చేవయు నొంది వాలముల్
పోలఁగఁ ద్రిప్పుచుం గపులు♦మూర్ఛలఁ దేఱి లేచి రుద్ధతిన్. ౧౮౬౦

తే॥ గవయ గంధమూదన గజ♦ద్వివిద మైంద, పనస జాంబవ దంగద♦ప్రముఖులెల్ల
వేలుపులు భద్రవాక్కు♦లవినుతి సేయఁ, దరుల గిరుల మోచికొని తెఁ♦చ్చిరి కడంక.

తే॥ అంద ఱొక్క మొగినివై వ♦నసురవరుఁడు, ప్లవగ వీరులఁ గని కోప♦వివశుఁడగుచు
నింతయే గద మీచేవ♦లేపు లనుచు, నవ్వి ఖండ♦ఖండములుగఁ♦ద్రెవ్వ నేసె.

క॥ విసువక కోఁతులు తాలను, విసరుచు మునరుటను కాంచి♦విల్లును శరముల్
మసలని తోడుగ నిలిచిన, యసురుని యెడ సదయుపగిది♦నడఁగె నినుండున్.

క॥ శ్రుతులును స్మృతులును సత్యము, తత ధర్మము లెవని మహిమఁ♦దలపించునో త
త్పతి నెఱుఁగని వెడఁగుల యెద, వితమున నిరు లన్ని దెసల♦విరివిగఁ ద్రెవ్మొన్.

ఉ॥ పాతిక కాష్ఠలో నితని ♦ ప్రాణము తీసినఁ దీయవచ్చుఁ గా
కీతఁటి తప్ప దానవుల ♦ కిమ్మగు కాలము వచ్చు వచ్చుచో
నాతఁడు మింట సంచరిలు ♦ నట్లయినం గెలుపొందువాఁడు సు
మ్మా! తడవేల యంచనుగ♦మించి విభీషణుఁ డాడు నయ్యెడన్. 280

క॥ తనుచుట్టిన ప్లవగులపై, హనుమనిపై లెక్కలేని ♦ యంప గముల నే
సిన రావణిఁ దునుమఁగ స్యం, దన మొక నారసముతోడ♦ధరఁ బడఁగొట్టెన్.

—: ఇంద్రజిత్తు నాగపాశముచే లక్ష్మణాదుల బంధించుట :—

చ॥ రథమును లక్ష్మణుఁ డొక శ♦రమ్మునఁ గూలుచుఁ నంతలో వియ
త్పథమున కేగి వీరి నహి ♦ పాశముచేఁ బడఁద్రోయ జీవముల్
వ్యథగొని వీడు వారలని ♦ యూరసి రావణి మబ్బుఁ జేరె దు
ష్ప్రథితునిచే నిఁకెయ్యవి పో ♦ సంగునో యంచమరుల్ వడంకఁగన్.

క॥ విల్లును తూణీరంబులు, పెల్లగు కోపంబు శౌర్య ♦ విధులుం గల యా
ప్రల్లదుఁడు మింటఁ జీకటి, నల్లని మేఘములలోఁ గ♦నంబడకుండెన్. 287

తే॥ పంక్తికంధరసుతుఁడు త ♦ పఃఫలమున, వరబలంబునఁ గులగౌర ♦ వంబువలన
మంత్రబలముచేత నణువు♦మాడిక్ నూక్ష్మ, గాత్రుఁడై కానరాక మే♦ఘముల
నడఁగె. 290

తే॥ అబ్జభవుఁడైన హరిఁడైన, నభవుఁడైనఁ, గట్టిత్రోచిగా కూరక♦క్రమ్మఱిలని
భుజగపాశంబు నభిమంత్ర♦పూర్వకముగఁ, గేలఁగైకొని వంచనా♦శీలుఁడంత. 295

తే॥ అచటి వానరులును మాయ ♦ నరయలేక, కదనమున జంకి పాఱెన ♦ కాఁదలంచి
యుబ్బియూర్చి గంతులువై చి♦రుత్సహించి, లక్ష్మణుఁడు నల్లియెడఁదఁ ద♦లంచి నవ్వె.

తే॥ జరుగునది కనలేక ల♦క్ష్మణుఁడు హనుమ, మూఁపునుండి ధాత్రికి దిగి♦చాప మంగ
దునికరంబున నిడి మేనఁ♦దూత్రియున్న, శరము లూడఁగఁదీసి వి♦శ్రాంతిగొనియె.

క॥ రావణి నాగాస్త్రంబును, తీవరమున వదలె వదల ♦ దిశలెల్లను తే
జో విలసనముగఁజేయుచు, నోవగ వడిఁ జుట్టి లక్ష్మ ♦ ణుని బాహువులన్

మ॥ సకల ప్రాణు లెదిర్చినన్ మనమునన్ ♦ జంకింతయున్ లేని య
య్యకలంకాత్మునిఁదు లక్ష్మణుం డిటియఁ ప్రో ♦ యంగట్టు నిక్కట్టు నం
చకు మాయాబల మంచెఱుంగక యుదం ♦ చ త్సత్త్వ హీనస్థితిన్
నికటా భీల రణస్థలిన్ గగనమున్ ♦ వీక్షించె వే పల్మఱుల్. ౧౮౭౮

శా॥ ఈమాయల్ పొనరించు దొంగను ప్రతిన్ ♦ హింసించి బంధింతు వాఁ
డే మార్గంబునఁ బోవువాఁడనుచు ♦ ను ద్రేక్షుండు సామీరి వే
ల్యోమప్రేక్షణుఁడైన యంతట దశా ♦ స్యున్ వాలి వాలంబు ప్రో
ద్దామ ప్రక్రియఁ జుట్టినట్లులు తద♦ స్త్రంబంటి చుట్టెన్ వెసన్. ౧౮౭౫

తే॥ క్రూరదంష్ట్రలుగల పృదా♦కువులు తక్కి, వనచరులఁగూడ బంధించి♦వైచునంత
బాహుబలముక్కి యేమియుఁ♦బాలుపోక, భ్రాంతి నొందిరి సమర భూ♦భాగమందు

ఉ॥ బంధితులైన కీశులొక♦పట్టున లేచుచు వ్రాలు చుగ్గులై
కంధిని గాంచి కంధరముఁ ♦ గాఁచుచు వాలము నేలమోఁది పా
ణింధమమేచఁ గాంచుచు గ ♦ ణించుచు లక్ష్మణుతీరు దుఃఖులై
యంధుల పోలె నుండిరి ర♦ ణావని నేమియుఁ దోఁపకుండుటన్. ౧౮౭౭

క॥ ముడుఁగుదురు సత్త్వహీనత, నడుగుదురు విభీషణుఁ గని♦యరయఁ బ్రతిక్రియన్
మడుఁగుదురు నడుము నిలువక, యుడుగుదు రసువుల్ చలింప♦ను ద్రేక్షణులై.

ఆ॥ సంకటంబు దీర్చు ♦ చతురు లెవ్వరు గాలి, కన్న కొడుకు బదికి♦యున్నవాఁడె?
యనుచుఁ గలఁగి మలఁగి♦మనువంశ్యుఁ డీస్థితిఁ, గనిన నెంతచింత♦గాంచునొక్కొ?

ఆ॥ అనుచుఁ బనవుచుండ♦నంబరమున నింద్ర, జిత్తు నిలిచి చూచి♦శితశరముల
వైచి కట్టువడిన♦వానరవీరుల, నొంచి కూల్చె నేమి♦యెంచఁగలదు? ౧౮౭౦

ఆ॥ కరువపైన వ్రాలు♦కరిమొగుళులు మహా, వాతమునను వ్రీలు♦వైనమొప్పఁ
దూపులొడలఁ జొచ్చి♦దూసిపోవఁ బ్లవంగు, లురలి సోలి నేల♦దొరలి నారు

క॥ శరములు వేలకొలఁది తన, శిరమున నురమునను నాటఁ♦జింతింపక యా
కరువలి కొడుకు నుమిత్రా, వరపుత్రుని స్థితికిఁ జాల♦వగఁజెందె మదిన్. ౧౮౭౪

క॥ తక్కినవీరులు బాణము, లుక్కఱఁజేయుంగఁ గూలి ♦ రుర్విని గాత్రం
బొక్కెడ నమ్మ్లలు మిక్కిలి, ప్రుక్కించిన నంగదుండు ♦ సోలకయుండెన్. ౧౮౭౩

తే॥ గచ్చకాయలవలె మేను♦గదుములైనఁ, గారుచిచ్చునఁ గాలు కాం♦తారమట్లు
మనసు మేనును మండఁగా♦మలసెఁ బ్లవగ, రాజు రక్తాబ్ధిఁబొడము మా♦ర్తండుఁడనఁగ.

చ॥ అనము ఫణీంద్ర పాశమున ♦ నర్దితుఁడై యొడలెల్ల దొడ్డ నా
రసములు ప్రవ్వ నొచ్చియు భ ♦ రంబగు కష్టములోర్చి సంయతిన్

విసివియుఁ ద్రోవఁజాలిన వి ♦ వేకము దార్ఢ్యము గల్గి కర్మల్ వ
వసమయి యాత్మ చిక్కువడు ♦ బాగున లక్ష్మణుఁ డుండె నయ్యెడ.

సీ॥ శరములు కిరణ సం♦చయముగా సోలు మ్రై, యెడలఁ గాఁబెడి నెత్తు♦రెండగాఁగ
దెసలఁ బేర్చిన రా♦క్షసులను చీఁకట్లఁ, జెలఁగిన లక్ష్మణ ♦ జలజ హితుఁడు
ఉదయాచలేం(దంబు ♦ పదురున విలసిల్లు, సామీరి భుజ నభ ♦ స్థ్సలిని పోలిచి
విషధరాక్రాంత స♦ద్బింబంబుతో మింటి, నుండి మంటఁ బడిన♦యొఱపుదోఁచి

తే॥ సోలెఁ దక్కిన వీరులు ♦ స్రుక్కిపడిరి; యిషువు లొడలెల్లఁగప్పిన ♦ యిం(దజిత్తు
దున్నహంబైన బాధతోఁ♦దూలిపడుచు, నోట నెత్తురు (గక్కుచు♦నొచ్చి (కుస్సి.

ఉ॥ చెప్పిన యంతవట్టు పని ♦ చేకుఱె నామది సంకటంబు వో
జెప్పెడిదేమి రేపె యవ ♦ శిష్టము పూర్తి యొనర్తు నేఁటితోఁ
దప్పకతీఱె లక్ష్మణుఁడు ♦ తత్సృతనావళి మాసెనంచు నిం
పొప్పఁగ గెల్పు దెల్పు బవు ♦ ళోన్నత రావ మెదుర్కొనం జనెన్.

ఉ॥ ఈనెలు క్రమ్మిన ట్లతిశ♦యించిన యమ్మలవాన నించు రా
ట్సూనప యోదముం దతిమి♦చోక్కపు రావణియన్ విభుండు లం
కా నగరంబు సొచ్చి పుర ♦ కాంతల మేటి కటాక్ష వీక్షణా
నూన పయోజ తోరణ వి♦నూత్న కృతస్థలిఁ జేరె వెంబడిన్.

తే॥ రత్న దీపముల్ కైకొన్న♦ రాజముఖులు, స్వరయుతంబుగ విజయంబు♦ పాడుసఖులు
ముందు వెనుకల రా దశ♦ముఖునుతుండు, లోఁడియున్న శుద్ధాంత సౌ♦ధంబు సేరె.

తే॥ చేరి కై మోడ్చి జరిగిన♦తీరుదెలిపి, చింతవిడు మలసితి శ్రమ♦కొంత దీఱఁ
బిదప వచ్చి విశదరీతి ♦ విన్నవింతు, సెలవె యని వడివడిఁ దన♦నెలవుసేరె.

—: విభీషణుఁడు లక్ష్మణు నవస్థం గని దురపిల్లుట :—

మ॥ అటఁ జింతాకులుఁడై విభీషణుఁడు కా♦ర్యాలోచనంబంది చి
ల్కుటచే నైన దధింబలెం గలఁగి పో♦ల్పుం దెల్వియుం దక్కి య
క్కట క్రూరాత్ముఁడు చంపఁడయ్యె ననుల్ లో♦కంబందు దుఃఖంబు లా
రటపెట్టం గడు నిందపాలయితి నో♦రాయంచు దూపిల్లుచున్.

మ॥ చని కట్టంబడి యున్న లక్ష్మణుని రా ♦ జ (దాజభక్తి సమి
త్తున జీవంబుల నప్పగించు కపి సం ♦ దోహంబులం గాంచి యే
మన లోకుల్ననుఁ నేమిగాఁ దలఁతురో♦ (ప్రాణంబుల మేనఁ బూ
నిన పాపంబున నిందపాలయితిఁ జ♦న్నే? యంచుఁ గుందె న్మదిన్.

శా॥ చెంతన్ వర్తిలి సంచుపొంచి వధముం ♦ జేయించినాఁ డందురో?
వంతంగూర్చుఁగఁ దోడితెచ్చి వధియిం ♦ పంబూనెనా యందురో?

పొంతంజేరెఁ బ్రతారణంబు సలుపక ♦ ముఖ్యుండుగా నందురో?
చింతింపంగలవారు తోఁచు కరణిక ♦ జిత్తంబులక మానవుల్. ౧౪౯౩

శా॥ పోరంజొచ్చిన యింద్రజిత్తు సపుడే ♦ పొంగెల్ల వే తూలఁగక
దేరక సారథి గుఱ్ఱముల్ దొరలఁగాఁ ♦ దీండ్రించి మర్దించి శ్రీమ
ద్వీరత్వంబును చూపనైతి ననిమి ♦ త్తిం బొందఁగా నైతి. వే
సారం జింతిలి యేమి? నాకరణి ప♦శ్చాద్బుద్ధియుం గల్గునే? ౧౪౯౪

మ॥ దురమం దీ కపిసేనతోడ గెలుపో ♦ దుఃఖంబో చావో ముదం
బొ రహిం బొందుచు నా తలంపు విశదీ ♦ భూతంబు చేయింప కి
ట్లరికిం గాక శరణ్యమైన పతికిక ♦ వ్యర్థుండనై ధాత్రిలోఁ
గొఱవిం బోలిన వాఁడనైతి నిరు వాఁ ♦ గుల్ నష్టమై త్రుంగఁగక.

మ॥ అనుచుక వ్యాకులితాంతరంగుఁడయి శో ♦ కాక్రాంతుఁడై దిక్కుతోఁ
పని దీనస్థితు నవ్విభీషణుని తా ♦ పంజెంతయుం గాంచి వా
రని చింతం బరిహారపద్ధతుల నా ♦ రంజేయ సాధ్యంబె? యం
చనలుం డేగి వచించె రామునకు నా ♦ ద్యంతంబు వృత్తాంతముక

చ॥ కుమిలి తపించి లోన మఱో ♦ కొండు నెఱుంగక పల్క కక్షులక్
నిమిషము లేక చూడకయు ♦ నీరును కార్పక కిన్కతోడ లో
కములను కాల్ప కాద కలఁ ♦ గం బలవింపక రాఘవుండు చి
త్తమునఁ దలంచె లక్ష్మణుఁడు♦తప్పక జీవియె యంచు ధీరతక. ౧౪౯౭

చ॥ కలఁగక రామచంద్రుఁ డీఁకఁ ♦ గార్యము వేఱొకరుండు లేదటం
చలఘుమతిం దలంచుచు ర ♦ యంబున లేచి గమించి వేగ రే
వెలఁదుక నీలిచీర తడి ♦ వీడఁగఁ బిండఁగ నిండెనన్న యా
నలువునఁ గప్పు కప్పు కద ♦ న స్థలిఁ జేరె మనస్వి రీకృతిక. ౧౪౯౮

ఉ॥ చేరి యిరుల్ తొలంగి విల ♦ సిల్ల ధనంజయ కాండమేయ వే
దోరెను చీఁకటుల్ పగటి ♦ తోయదు నొండె రణస్థలంబు పెం
పార యుగాంతవేళ నిట ♦ లాక్షునిచే భువనంబులెల్ల నే
తీరు భజించు నట్టి పగి ♦ దిం గనుపట్టె సుదుస్సహంబుగక ౧౪౯౯

తే॥ దుర్గికావాస యోగ్యమై ♦ దుష్టగంధ, మైన రణరంగమునఁ గుణ♦పాద్రి పొంత
రుధిర పంకిలాంతర గతా♦యుధ పరీత, జేహుఁ దమ్మని కాంచె ధా♦త్రీ విభుండు

తే॥ కాంచి పైఁబడి తనదు వ♦క్షంబడంగఁ, గౌఁగిలింగొని నిట్టూర్చి♦కనుల నీరు
గార్చి రవియొద్ద జలధార♦గార్చు కారు, మొగులసఁగ నొప్పెరఘుకుల♦పుంగవుండు.

ఉ॥ పుట్టియుఁ బుట్టు వొందని ప్ర ♦ ఫుల్ల సరోజదళాక్షుఁ డూర్చు నీ
ర్వట్టఁగ నేడ్చుఁ గుందుఁ బ్రబ ♦ రంబుల నూడ్చును లక్ష్మణా యనుక

మట్టును ముక్కురంధ్రముల ♦ బుద్ధి కలంగఁగ సోలు దూపిలుఁ
గొట్టుచు నున్న విప్పుడును ♦ గుండె లటంచు ముదం బెదం గనుఁ.

ఉ॥ మేచక దేహుఁ డక్కునకు ♦ మేనొఱఁగించుచు దువ్వు వ్యోమమున్
జూచును నేలఁజూచు విలుఁ ♦ జూచు భుజంగమ పాశ బంధమున్
జూచు సురేంద్రవైరి చను ♦ చొప్పును చూచు జగంబుఁ గూల్పఁగాఁ
జూచుఁ గడింది నౌడు కటి ♦ చుఁ మహనీయుల పల్కులం గొనుఁ.

తే॥ నెఱిఁ బ్రబాణంబులం దాఁటి♦నిల్చినట్టి, రామవిభుఁడు వానర నిక♦రమును గాంచు
విధినిగాంచు నమ్మలఁ గాంచు♦వింటిఁగాంచుఁ, దహతహంబొందుఁ జిత్తంబు♦తత్తళింప.

ఉ॥ పిల్చి వచించియుండిన వి ♦ భీషణ! యప్పుడె నాగపాశమున్
దాల్చిన చేతులుఁ శిరము ♦ ధారణి దుల్లఁగ నేయకుందునే?
కాల్చితి నామనంబు పని ♦ గానక పాడొనరించి తివ్విధిఁ
నిల్చి ఫలంబె ప్రాణములు ♦ నీఁగిన పిమ్మట దేహ మూర్వరఁ. ౧౯౦౫

ఉ॥ రాముని పల్కులఁ విని క ♦ రంబు వడంకు విభీషణుండు సం
గ్రామ భయంకరా! వినుము ♦ రావణి పోరొనరించువేళ నీ
ప్రేముడి తమ్మునే గెలుపు ♦ వేఁడెన కాఁ దలపోయుచుంటి మీ
బూనియ నాగపాశ బల ♦ మున్ గొని పుట్టినదయ్య! వింటివే. ౧౯౦౬

సీ॥ అతికాయు మస్తక♦మట్టకు నెడఁబాపి, నట్టి లక్ష్మణుఁడు ద♦శాస్యుఁ డిటకు
పుత్ర కారణ రోష♦మున వచ్చువాఁడని, తలఁచి యిచ్చోటనే♦నిలుచునంత
నలువది వెల్వాల♦దళముతో నింద్రజి, యే తెంచి రణమున ♦ నేపు మీఱఁ
నలువది వెల్వాల♦బలిముఖ సైన్యంబు, గండించిత్రోచి ల♦క్ష్మణుని గదియ

తే॥ నతఁడు నల్వదివెల్వాల♦పృతనఁగూల్చి, వేయి తేరుల విఱిచి త♦ద్విక్రమంబు
చావు వఱకును తెచ్చి య♦స్త్రము లసంఖ్య, ములుగ గుప్పించి శోణిత♦మొలుకఁజేసె.

తే॥ దడము లవిసెను నొచ్చి యొ♦క్కఁడుగ నిలిచెఁ, దప్పెనేని మాయలు సేయు ♦
దనుజుఁ డనుచుఁ
దమ్ము నెచ్చరించితి నంతఁ♦దమ్ము నంటు, చరమగిరిఁ జేరె ననువుగా♦నిరులుమీఱె.

తే॥ మాయియగు నింద్రజిత్తు వ్యో♦మమున డాఁగి,నాగపాశంబుచేత సై ♦న్యములతోడ
లక్ష్మణుని కట్టివైచె జా♦లంబుచేసి,బద్ధులైనారు వీరు చా♦వంగ లేదు. ౧౯౦౯

తే॥ పెనచికొనియున్న పాశంబు♦వీడునేని, వీరు లేవఁగలరు స్వల్ప♦విశిఖములకు
జీవముల వీడువారె? రా♦జీవనేత్ర! పాపములు ధర్మమును గెలు♦వంగఁగలవె?

తే॥ అనుడు రాముఁడీ పాశంబు♦నరుదుగాఁగ, నెవ్వఁడిచ్చె దీనికిఁ బ్రతి♦కృతియుఁ గలదె?
తెలిసినంత తెల్పుమ యనఁ♦బలుకు నా వి, భీషణుండు సద్గుణ గణ♦భూషణుండు

తే॥ బ్రహ్మయాగఫలంబుగాఁ♦బడసె దీని, శంకరుఁడు కొని జగమున♦జయమునొందె
భవునిగూర్చి చేసిన తపఃఫలముగాఁగ, నతఁడె వీనికి నొసఁగె నె♦య్యంబుకతన.

తే॥ దీనిచేఁ దొల్లియింద్రు బం♦ధించివైచె, దీనిచేతనే మన హను♦మానుఁగట్టి
నిర్జరులు స్వర్గపాలన♦నీఁగినదియు, దీనివలనన సుమ్మి వై♦దేహినాథ! ౧౯౧౩

తే॥ పట్టినట్టి వారల ప్రాణ♦వాయువులను, వీల్చికొనికాక యూరక ♦ వీడిపోదు
అజ హరాదులకును త్రోవ♦నలవికాదు, తక్కువారల సంగతి♦తలఁపనేల? ౧౯౧౪

మ॥ అన నై రాశ్యముచెంది రాఘవుఁడు రో ♦ షాక్రాంత చేతస్కుఁడై
కని యీపాశము నిచ్చి నాతని శిరః ♦ ఖండంబు గావింతునా?
మును లోకంబులఁ గాల్చి బూది జలధిం ♦ బూడ్పింతునా? లంక నీ
వనధిక్ ముంతున? యేమిచేసినను పా ♦ పంబింత చేకూరునే? ౧౯౧౫

చ॥ వరముల నిచ్చి యీభుజగ ♦ పాశము నిచ్చిన వారె వచ్చి సం
బరమునఁ గాతురేని తగు ♦ మన్ననఁ గాంతురు కావరేని శం
కరుఁడు పురంబు లేర్చిన తొ ♦ గం ద్రిజగంబు లొనర్తు బూదిగాఁ
బురహరుఁ డడ్డమైన సుర ♦ పూజ్యుఁడు ధాతయు నడ్డు నిల్చినన్. ౧౯౧౬

శా॥ నాతమ్ముండె మృతిం భజించిన భువిక్ ♦ మన్నింప నాకేది? వి
ఖ్యాతిం గూర్చునదేది? నిందయని ప ♦ ల్కొందగ్గదేదీ? జగ
త్ఖ్యాతంబై తగు ధర్మ మేది? కన మ ♦ ర్త్యుల్ దివ్యులుక్ నాయెడన్
బ్రాఁతిం జేరి భజించుచున్న ప్లవగ ♦ వ్రాతంబుతో సాటియే? ౧౯౧౭

మ॥ అని రోషాకులితాత్ముఁడై పలికి మా ♦ యస్త్రీచుఁ డొక్కండు చిం
తను కల్గింపఁగ నాగ్రహించి జగముల్ ♦ నాశంబు గావించుటల్
మను వంశేంద్రులకుక్ హితంబె యని సం ♦ భావించి నిట్టూర్చు ముం
చున నూయిక్ వెను గోయి యయ్యె ననుచుం ♦ దూపిల్లు సందేహాల్క్.

తే॥ రెండు తుండంబు లున్న వే♦దండ మొండు, తోత్రమునకు భయంబండ♦తూలి తలరు
సరణి రాముఁడు ధర్మప ♦శమ్మొదడవి, నన్నుఁ జుపదో యిదియసి♦విన్ననొందె.

—: గరుడుఁడు రాఁగా నాగపాశము వీడుట :—

తే॥ ఈస్థితి యిఁకెట్టి పరిణతి♦నెనయునొక్కొ,యని వియచ్చరుల్ చింతించు♦నదనునందు
ప్రక్కనే యున్న గరుడుండు♦బ్రాఁతివలనఁ, గరఁగి చీఁకటిలో నటఁ♦గానవచ్చె.

సీ॥ కలఁగని హృదయంబు♦కలఁగుటచేఁ జింత, తగని డెందంబున ♦ నొగులువాఁడు
లంకేశుఁ గాంచిన ♦ లలి జగంబులఁ గాంచు, వడువున కారాట♦పడెడువాఁడు
పక్ష మారుత వేగ♦బలమున దిగ్గంతి, నేత్రముల్ మూయంగ♦నెగడువాఁడు
తన మేనికాంతి భూ♦తల వియత్తలములఁ, బట్ట పగలు చేయ♦వఱలువాఁడు

తే॥ దూరదర్శిచక్షువులతోఁ♦దోయజాక్షు, మేనుగాంచియుత్సాహంబు♦మీఱువాఁడు
కడలి తరఁగలు చెదరఁ జీఁ♦కటులు బెదర,వచ్చువాఁడు నభశ్చరుల్ ♦మెచ్చువాఁడు.

సీ॥ పాపజాతి కలఁగఁ♦బొఁపజాతి నలఁగ, దర్శన స్పర్శనో♦ద్ధతి గలాఁడు
అరులు గిరులఁ దూఱి♦నిరులు దరులఁ జేర, బలువు చెలువు మేనఁ♦గలుగువాఁడు
అలరు లత్తుక మేను♦వెలరు కుత్తుక జాను, గలుగు వెలుఁగుతోడఁ♦జెలఁగువాఁడు
గుణ భూషణముల భా♦షణ భూషణముల న, న్మణి భూషణవ్యుల♦మలయువాఁడు

తే॥ ఒడలివలన వెన్నెల లెండ♦లొలయుచుండఁ, గనకగిరిమీఁది భానుని♦కరణి నొప్పి
శీర్షమున రత్నమకుటమ్ము♦చెన్ను గులుక, నైన తేయుండు జానకీ♦జాని డాసె.

సీ॥ కాలమేఘములీలఁ♦గ్రాలు మేనినిగాంచి, చిరము నమస్కృతుల్ ♦సేయకుంట
ధ్వజమునై నుండి స♦ర్వ జగంబు లనువొందఁ, గావించు వినుతులు♦గానకుంట
వాహనమై లోక♦వంద్యత్వము చిరమ్ము, మఱచిపోవఁగఁజాలి♦నులయుచుంట
తల్లిని పాసిన♦పిల్లనై వడిఁ జాల, కాలంబు ప్రభుఁబాసి♦క్రాఁగుచుంట

తే॥ తలఁచి తలఁచి మెత్తనగఁ జి♦త్తంబుకరఁగ,లోక మూలకారణ రహా♦లోల! వరద!
బ్రహ్మరుద్రాది దేవతా♦వంద్యనామ! రామ! చింత యేలనుచుఁ జే♦రంగవచ్చె.

తే॥ మాయ జగమిది సర్వంబు♦మాయ నీవ్రు, మాయకాఁడవు నీదగు♦మాయ నెఱుఁగ
నెవరు వలఁతు లీమాయ ని♦న్నేమిసేయు? విశ్వజనక! విశ్వోదర! విశ్వసాక్షి!

సీ॥ ఆద్యవై కాంచి మ♦ధ్యమ్మయి పోషించి, యంత్యవై పరిమార్తు♦వరయ జగము
లన్నిట నుందు వి♦ష్టాప్తి యొసర్తువు, నరుఁడవై యొరులచే♦వరముగొందు
సీసములుగఁ గమ♦లాసన ర్షులఁ, జేసి వారలతోడఁ ♦ జెలఁగుచుందు
తలఁపున సృష్టింతు ♦ తలఁపున విలయంబు, నెసఁగింతు వీవు ల ♦ యింపకుందు

తే॥ విట్టి పద్ధతి యిసుమంత♦యెఱుఁగఁగోర, నంధులంజేసి చీఁకటి♦యందు నిలుతు
వహాహా! జాణతనంబొ? పి♦న్నాటయే మొ? యరసి పలుకంగ నేరికి♦నై తిగాదు.

సీ॥ జీవిత మొసఁగుదు ♦ చెడక నై జస్థితి భావియం దుందువు ♦ వాంఛగొనవు
దొరకనిత్తువు కొన్ని♦దొరకసీయవు కొన్ని, దొరకిన యవికూడ♦దోఁతు కొన్ని
పసిబిడ్డ నేడ్పించి♦పండిచ్చు కరణి దుఃఖింపఁజేయుదువు సు♦ఖింపనిత్తు
వాహారమగుదువు♦ప్రాణంబు నగుదు దో, బూచులాడుచునుందు♦తోఁచకుందు

తే॥ కానబవరూపుఁడనుచునే♦కంబయనుచు, నందరానివాఁడంచుమా♦యావియంచు
జ్యోతియంచు నానందమ ♦ యుండవంచు, శ్రుతులు బహువిధంబులుగ వా ♦
క్రుచ్చుచుండు. 17-36

సీ॥ ఆస్తికు లౌనన ♦ నాస్తికుల్ లేదన, నెసఁగు నేర్పులకు దా ♦ విత్తువేల?
బవళశంకలకుఁ దా ♦ వలమిత్తు వదియేల? మాయలతోడనే ♦ మలయుటేల?

పలువిధ మతములు ♦ ప్రబలనిచ్చుట యేల? జనులు తన్నుకలాడఁ♦గనుటయేల?
పాపంబులను తొల్తఁ ♦ బండనిచ్చుట యేల? మొలకలో గిల్లుట ♦ తెలియవేల?
ఆ॥ మొలవ నిచ్చు టేల? ముదుర నిలుపుటేల? శ్రమలఁబొంది తుదకుఁ♦జదుపనేల?
తెలిసి తెలియకుండు♦ తెరచాటు బ్రదుకేల? స్పష్టపఱుపకిట్లు♦చంపుటేల? ౧౯–౭౭
సీ॥ మఱచిన తెఱఁగేలఁ♦మఱవని వెరవేల? యెఱుగకుండుటయేల?♦యెఱుఁగుటేల?
వదలియుండుటయేల? వదలకుండుటయేల?♦యంటియుండుటయేల? యంటమేల?
ఒక్కరూపంబేల; పెక్కురూపములేల? తినుటేల తిండికై ♦ తిరుగుటేల?
పుట్టించు టదియేల? పొలియించు టదియేల? నడుమఁ జిక్కులు వెట్టి♦నలఁచుటేల?
తే॥ దేహమును పొందుటేల? యీ ♦త్రిప్పటేల? ధర్మ సంస్థాపనమునకో? ధరణిజనుల
కెల్ల నాదర్శనమునకో? యేమి తెలియు? నీదు మాయలు కల్లలో? నిక్కువనులొ?
సీ॥ కర్మఫలంబుల ♦ కై జన్మ మొసఁగెదు, కర్మల నంటక ♦ కదలువారి
కానంద మొసఁగి త♦న్మానసంబుల నుందు, మునులకు మొదలి ము♦మ్మూర్తులకును
జ్ఞానులౌ వారి క ♦ జ్ఞానులౌ వారికి, నెల్లవారికిఁ దెల్ల ♦ మెఱుఁగఁబఱవు
పెనఁగినవారు చ ♦ చ్చినవారు కని దుఃఖ, మొందువారలయందు ♦ నుందువనుట
తే॥ యిప్పు డిచ్చట నీయొద్ద♦నెఱుఁగనయ్యె, వెడఁగు వెడఁగు వివేకి వి♦వేకమీవు
నీది స్థిరగుణం బెయ్యదో? ♦ నిశ్చయముగ, నెఱిఁగి కొఱలేక యెఱిఁగింప ♦
నెవరి తరము? ౧౯–౭౯
తే॥ కార్తికేయకందము నొల్వఁ♦గడఁగునంత, లోన నేమియు లేకుండు♦జానుదోఁప
నీ వవతరించియును నిజ♦మెఱుఁగనీవు, నీదు మాయల్ఁ దెలియంగ♦నేరమయ్య!
తే॥ అని నుతించుచు గరుడుండు ♦ తనువుదీ ర్చిఁ, దమముఁ దోలుచు రాఁగాంచి ♦
దాశరథియు
వింతవాఁడొవఁ డని చూచు♦నంతలోన, వచ్చి చెంగట నిలిచె స♦ద్భక్తి తోలఁక.

†చ॥ నిలిచినయంత నాగములు ♦ నెమ్మదిగా ధనముఁ గుణంబు ని
ర్మల యశముఁ గలట్టి విభు ♦ మన్ననఁ జెందిన వారి యంగదల్
తోలఁగిన చందమై కలువ ♦ తూఁటికి నన్నని దారమంతయుం
దెలియఁగరాక మాయమయి ♦ తీఱె జగంబులు నంతసిల్లఁగన్. ౧౯–౭౯
క॥ ఎఱకల కరువలిచేఁ దమి, పఱచుటయేగాక మేనఁ♦బ్రబ్బిన యలుఁగుల్
తొఱఁగెను దద్దులతోడను, నెఱి తెలివరి కంటఁగట్టు♦నిందయుఁ బోలెన్
తే॥ క్రూరకర్మ లధర్మ లిం♦ద్రారులందు, మందునకు నొక్కఁడే నసు♦లొందలేదు
క్రొత్తసృష్టిలో జీవుల♦కొమరుదాల్చి, వానరులు లేచి యుత్సాహ♦వంతులైరి.

---

† ఇంద్రజిత్తు ప్రయోగించిన నాగములు తిరుకొణ్ణెయ్ నెల్లూరున నుదారుండగు జటప్ప తమ్ముని శరరామని గాంచిన యాచకులయు బంధులయు అఱలివలె తోలఁగినవి. అనిమూలము.

ఉ॥ నీతివిదుండు రాఘవుఁడు ♦ నెమ్మది లేచి నమస్కరించు వి
ఖ్యాత చరిత్రు లక్ష్మణుని ♦ గాటముగాఁగఁ బరిష్వజించి యు
ట్లీతఱి బాముగూర్చు విధి ♦ యే తొలఁగించె నటంచు వానర
వ్రాతముఁ బ్రౌణముం బలెఁ గ♦రంబున దువ్వుచుఁ బల్కఁ దార్క్ష్యతో.

మ॥ స్థిర దోషాకరు లీల నొప్పు నళ రా♦జింబొల్చు పుణ్యాత్మ! దు
ర్భర దుఃఖాంబుధినుండి తేల్చితి తపఃప్రాప్తోత్థ పుణ్యంబు నాఁ
గరుణామూర్తివి నీకుఁ బ్రత్యుపకృతిం ♦ గావింప నేముండు? స
త్పురుషుల్ ప్రత్యుపకారమున్ గొనఁగ సం♦తోషింతురే యెయ్యెడన్?

శా॥ ఏమిం దోఁపక వేఁగుచున్న యిటకీ ♦ వేతెంచి మాప్రాణముల్
పోమన వెండి యొసంగి కాచుటలతో ♦ విజ్ఞోపచాకోక్తు లి
ట్లామోదంబుగఁ బల్కుచుంటివి మహా ♦ త్మా! దీనికిన్ సాటిగా
మేమేకానుక లీయఁగాఁగలము? మా♦మేరల్ మహోల్వంబులౌ. ౧౯-32

శా॥ సందేహించుచునున్న ప్రాణముల ని ♦ చ్చంగూర్చు పూజ్యాశయా!
ముందెన్నండును చూడలేదు చెలిమిం ♦ బొల్పార దొక్కండు మా
యందుంగైకొనలేదు నీకుఁ గొఱయే ♦ యందంబునన్ లేదు మా
చందంబారసి తెల్పు చేయఁదగు క ♦ ర్జం బెద్దియే నున్నచో. ౧౯-3౮

మ॥ అను శ్రీరాముని ప్రేమపూర్ణ విమల ♦ వ్యాహార మాలించి య
వ్వినతాపుత్రుఁడు కేలుమోడ్చి యనఘా! విద్వ ద్వ్యధానంతరం
బున వర్తిల్ మన ప్రాఁత చుట్టఱికముల్ ♦ మోదంబుతోఁ బూర్తిగా
విన వాక్రుచ్చెద వీడుకోలె యనుచున్ ♦ విచ్చేయుడుం గాంచుచున్.

చ॥ పిలువక వచ్చి జీవములఁ ♦ బ్రీతి నొసంగెఁ నుదారుఁ డీతఁ డే
వలనను మాఱుమేలు మన ♦ పాల గ్రహింపఁడు లోకమందు పు
ణ్యులు తమయంత వచ్చి జని ♦ నొవ్వులఁ దీర్తురు గొప్పలాభముం
దలఁచియొ వారిదంబు జన ♦ తా ఘన తాపము పాపుచుండుటల్?

చ॥ అని రఘురాముఁ డాడఁగ మ ♦ హాబల నూనుఁడు దేవ! లక్ష్మణుం
డని మరణించె నంచు మిథి ♦ లాధిప నందన కుందు నొందుఁ గా
వున విజయోద్ధతి న్నిదురఁ ♦ బొందిన రక్కసిమూఁక భీతిలన్
గొనకొని సింహనాదము న ♦ కుంఠిత రీతి నొనర్తమా యనన్. ౧౯-౪౦

మ॥ ధరణీజాపతి మంచిదే యనఁగ స ♦ ప్తద్వీపముల్ స ప్త సా
గరముల్ స ప్త కులాచలంబులు కలం ♦ గన్ స ప్త మేఘుంబులున్
బరపై కాళ్ళుల రాల్ప దిక్కు లగలన్ ♦ బ్రహ్మాండ భాండంబు చిం
దఱగా వానరవీర సంతతి మహా ♦ ధ్వానంబు గావింపఁగన్. ౧౯-౪౧

మ॥ అకలంకాత్మ ధరాత్మజాత మదిలో ♦ నాకాటముం గూర్పఁ (ద్యం
బకు వక్షంబునఁ గాఁడు మారుశరముల్ ♦ వక్షంబుఁ దొల్వంగ స
జ్జక సెజ్జం బొరలాడు పంక్తిముఖుఁ డా ♦ శబ్దంబు నాలించి యిం
చుక యోచించి నిజస్థితిం దెలియఁగాఁ ♦ జూచెఁ వలోలాత్మ్నఁడై. ౧౯౮౩

మ॥ జనకాజ్ఞ జడలూని ధర్మమును సం ♦ స్థాపించి దుష్పాప వ
ర్తనులం గూల్పఁగఁ గంకణంబు గొను శ్రీ ♦ రాముఁ మనంబందు చిం
తన గావించుచు నున్న సీతయును సీ ♦ తాదేవిపైఁ (బేమ ని
ల్పిన మూఢుండును తక్క నిద్రిలని జీ ♦ విం గాన మాలంకలో. ౧౯౮౪

మ॥ ఆ శబ్దంబును విన్న రావణుఁడు కో ♦ పావిష్టుఁడై లేచి యా
కీశ(వాతము లక్ష్మణుండు ననిలోఁ ♦ గీడొంది రన్నట్టి సం
దేశం బెంతటి సత్యమో? యినకులా ♦ ధీశాన శింజాన మా
కాశం బంటెను వానరావళుల పె ♦ న్గర్జా నినాదంబుతో. ౧౯౮౫

తే॥ రామ కోదండ మొసఁగె ని♦ర్ఘాతరవము, లక్ష్మణుని ధను వండగో♦ళముఁబగిల్చె
హనుమ గర్జ శ్రవణభేరి♦యగలఁ జేసెఁ, దరణిసుతు గర్జనంబు రో♦దసిని నించె.

తే॥ అంగదుం డార్చుచుండె నీ♦లాది కేళు, లుత్సుకత్వంబుచేఁ జేయు♦నుగ్రరవము
(బహ్మగోళంబులోన వె♦ల్పులను నిండెఁ, బొళమున నుండి హారు వీ♦డ్వడిరినిజము.

క॥ అనిలేచి పంక్తి కంఠుఁడు, చనియెను వడి నిం(దజిత్తు ♦ నదనంబునకుఁ
మునువెనుకల ఖడ్గులు దీ, ప నికరములు వట్టి దనుజ♦వనితలు నడవఁ. ౧౯౮౭

తే॥ చేలములు జాఱుచుండఁగఁ♦ గేలఁబట్టి, నెఱి కురులు(వేల మత్తెక్కి♦నిదురకనులు
(వాలఁ దడఁబడు నడకతో♦వచ్చినారు, మధ్యమధ్యఁదూఁగుచుఁదటి♦న్మధ్యలపుడు.

తే॥ మద్యపానంబు కూర్కి నా♦మధ్యఁ గలఁకు, కనుల బరువును తోఁచితోఁ♦పనివిధమ్ము
పాట లండెల కొలఁది శ♦బ్దమ్మగలుగఁ, దడఁబడుచు నడచిరి దేవ♦తరుణులపుడు.

తే॥ మొగులునకునల్పుగల్పించి♦పొగలునించి, పూలుతుఱిమినట్లుండు కొ♦ప్పులును నీల
నయనములును కెంబెదవులు♦నోరు గలుగు, పడఁతు లూఁగుచుఁ దూఁగుచుఁ♦
బడుచుఁ జనిరి. ౧౯౮౯

సీ॥ మధురసాలామృత♦మాధుర్యములఁ జేర్చి, కలుకుల పలుకులు♦గాఁ గదించి
హరిణ మత్స్యాబ్జంబు♦లందలి సౌందర్య, ములఁ దీసి సోగ క♦న్నుల నమర్చి
తక్కు సుందర వస్తు♦తతినుండి కొన్నట్టి, మురువున నవయవ♦ములు సృజించి
చి(తసృష్టిగ (బహ్మ♦చేసిన చెలువలు, దశముఖు నిరుదెస♦దవిలి రాఁగఁ
తే॥ బ్లవగ భీకర రవములు♦చెవులఁబడుడుఁ, బిడుగు రొద విన్న భుజగుల♦వడువుగాఁగఁ
సింహ గర్జనమును విని♦చిదగొదవడుఁ, వారణముల చందము ద్రైత్య♦వరులు పొంద.

తే॥ త్వరగఁ జని పెద్దకొడుకు సౌధంబుచేరి, గాయములనుండి నీచూరఁగ్లమము సెంది
సింహభూతంబుచేఁ జేవచెడిన గజము, చెలువునను బెగ్గిలెడి యింద్రజితునిగాంచె.

ఉ॥ లేచి నమస్కరించు దిట లేక కరంబులు శక్తిహీనతం
దోఁచు విధంబునఁ వినతి తో మెలమెల్లన మొక్కు పుత్రకుఁ
జూచి యిదేమి చాల శ్రమ సుక్కితి? వేమి ఘటిల్లెఁ? జెప్పుమా
దాఁచక యంచుఁ బల్మఱు లె దంగొని వేఁడఁ గుమారుఁ డిట్లనున్.

చ॥ కవచము పట్టు వీడినది గాటపు బొమ్మునఁ జెప్పరాని లా
ఘవమున దూసిపోయినవి కాండచయమ్ములు మేరమీఱి దా
నవకుల చంద్ర! మిక్కిలిగ నల్లయు వెల్వడె మేనుసోలె మా
య వలన లక్ష్మణుండు మృతి నందకయుండిన నేమియాదునో? ౧౯౫౫

చ॥ హరిహాయుఁడుఁ హరుండు హరి యర్కుఁడు మున్నగువారు సేయు సం
గరముల నింతగా నలయి కం గొనలే దివు డాడునట్టి దీ
న రవము మున్నొకప్పుడుఁ గ నంబడ దమ్మనుజేంద్రు బల్మి య
జ్జరె! వివరించి తెల్ప నొక చాపముతోడిది గాదు నాయనా! ౧౯౫౬

చ॥ అనుజుని శక్తియిట్టి దగు నగ్రజు శక్తి తలంచి చూడఁగా
మనకది తెల్పఁగా వలఁతి మాత్రము గాదు పయిఁ మత్తేమిగాఁ
జనునొ వచింపఁగాఁ దలఁపు చాలదు చూచెదుగాక గెల్వమే
మనకగు నంచు నిక్కుటలు మా పొరపాటగు మాను నాయనా! ౧౯౫౭

ఉ॥ వానరవీరులం దునిమి వారక లక్ష్మణుఁ గూల్చి గెల్వముఁ
నేను గడించుటల్ వినుము నిక్కము మాయను నాగపాశముం
బూనుటచేతనే; యిఁకను భూమిజభర్త యొకండ నిల్చెఁ బై
గా నగు కార్యమెల్ల జరు గందగు నంచు వచించు నంతటఁ. ౧౯౫౮

ఉ॥ రావణుఁ డిట్లనుఁ గుణ విరావము లక్ష్మణు వింటినుండి పై
తావులు బ్రద్దలౌ నటులు త రొక్కునె వానర సింహనాదముల్
మేవుకొనెం దివంబు రణ మేదినిఁ బుట్టిన గొప్ప ఘోషముల్
నీవు వినంగలేదొ యన నివ్వోజఁగొంది కుమారుఁ డిట్లనున్. ౧౯౫౯

ఉ॥ వారలు నాగపాశమున బంధితులైరి మొగంబులందు తే
జో రమ డిందెఁ జావక య సువ్రజ మొందుట సత్యమౌనొకో?
యేరికి దానిఁ దప్పికొన నిమ్మగుఁ? దప్పిన దైవశక్తికిం
దూఱు ఘటిల్లదే? యనుచుఁ దూఱి తలంచుచు నుండు నంతటఁ.

ఆ॥ వేగు లరుగుదెంచి విభునకు మ్రొక్కంగ, నాతఁ డాత్రపడుచు నడుగునంత
వారలిట్టు లర్థవంతమౌ వాక్కులఁ, బలికి రధిక నయము భయము గదుర.

ఉ॥ పాశ నిబద్ధులై శర వి ♦ పాటిత దేహులునై రణంబునం
గీశులుఁ దమ్ముఁ డుండఁ బరి ♦ కించి యలంగి తపించి యేడ్చి సీ
తేశుఁడు మిక్కిలిం గినిసి ♦ యిత్తఱి లోకము లెల్ల నొక్కటన్
నాశ మొనర్తునంచు జత ♦ నం బొనరించుచు నుండునంతటన్. ౧౯౬౫

చ॥ గరుడుఁడువచ్చె వాని యెస ♦ కంబగు రాకను గాంచి నాగముల్
తురతురఁ గట్లువీడి చిఱు ♦ తున్కలుగా నశియించె వారి ము
మ్మరమగు మేనిగాయములు ♦ మాసెను మున్నటికంటెఁ దేటయుఁ
దిరము బలంబు గల్గి యటు ♦ తేకువ నార్చిరి వార లయ్యెడన్.

ఉ॥ నావుడు రావణుం డనియె ♦ నాదు కుమారుని నాగపాశ మీ
శేవను వైన తేయుఁడు ఘ ♦ టిల్లఁగ నాశిలెనేమి? వానికిం
గావర మింతగల్గెనె? వి ♦ కావిక లయ్యెను నాప్రయత్నముల్
నా విధులిట్టు లై వెలుఁగ ♦ నా గరువంబును మంటఁ గల్పనే? ౧౯౬౬

సీ॥ పదునాల్గు లోకంబు ♦ లుదరంబున నడంచి, వీడుచుండు ననెడి ♦ వెడ్డుకీర్తి
పడసిన వెన్నుండు ♦ బవరంబు నాతోడ, నొనరించు నాఁడు భీ ♦ తిని వహించి
జగములన్నియుఁ బెకుక ♦ సార్లు చుట్టిననాఁడు, డాఁగురించి కడలి ♦ డాఁగునాఁడు
అల్ల వైకుంఠంబు ♦ కొల్లవెట్టిననాఁడు, నాశరమ్ము లురమ్ము ♦ నాటునాఁడు
తే॥ బరియలును వీఁపు బావువుల్ ♦ నెఱిఁకులంటఁ, గ్రుచ్చి తఱిమిననాఁడు నీ ♦
గ్రుడ్డిగరుడి
చూడదో? శక్తిలేదో? పి ♦ చ్చుకలమీఁది, కేగెనో! నాఁటి కడిమి నేఁ ♦ డెఱుఁగ దే మెు?
తే॥ కాఁగలది కాకమానదు ♦ కడచి బ్రదుకు, వారి నెట్లయినం జంప ♦ వలయుఁగా దె?
యీవ తగుదు చేయుము తార్క్ష్యఁ ♦ డీలనొంద, ననుడు మేఘనాదుఁడు తండ్రి ♦
కనియె నిట్లు ౧౯౬౭

తే॥ నేఁడు మాత్రము శ్రమనీఁగ ♦ నిలిచి యెల్లి, వెడలి బ్రహ్మాస్త్రమున మనో ♦ వేదనంబు
నీకుఁ దొలఁగింతు ననిపల్క ♦ నిర్జరారి, మంచిదని చేరెఁ దన తల్ప ♦ మందిరంబు.

శ్రీ రా మ .

క ం బ రా మా య ణ ము .

యు ద్ధ కా ం డ ము :: ఉ త్త ర భా గ ము

౧౯ సేనానాయక వధ పటలము. (౧౦౨)

తే॥ మిన్న లము పెడబొబ్బలు♦విన్న దైత్యు, లడరి శంఖ భేర్యాది వా♦ద్యములు చెలఁగ
సమర కౌతూహలంబు డెం♦దములఁ బొడమ, నసురవిభుఁ జేరి యూనతి♦యడుగునంత.

తే॥బవరమునకీవునమ్మహా♦పార్శ్వతోడఁ, బొమ్ము ధూమ్రాక్షుయను దశ♦ముఖుని గాంచి
విన సహింపక దూతలు♦వీరుచేయు, చేత లించుక వినుఁడని♦చెప్పిరిట్లు. ౨

చ॥ రథములు ఓవ వారణ తు♦రంగము లెల్ల నశింప రాక్షసుల్
క్రుధగొని పోరునేసి యనిఁ ♦ గూలఁగ నింద్రజి యొంటి నిల్చుచో
వ్యథగొని లక్ష్మణాస్త్రములు ♦ వచ్చెనదో యిదో యంచుఁ గొంకుచున్
బథము దొలంగి వావిడిచి ♦ పాతినవారలు ధీరులే యనన్. 3

తే॥ క్రూరకర్మంబులను జంకు♦కొంకు లేక, చేసి యలవాటు పడినట్టి♦చేయిగాన
దశముఖుం డదివిని ఘోర♦దావవహ్ని, కరణి మండుచు వారలఁ♦గట్టఁబనిచి. ౪

—: రావణుం డింద్రజితునిచక్రరక్షకుల ముక్కులుగోయ నాజ్ఞాపించుట :—

తే॥ వీరిసేవ యిట్టిది యంచు♦నూరివార, లెఱుఁగ నాసికగోసి యూ♦రెల్లఁ ద్రిప్పి
విఱువుఁ డంతియచాలును♦వేఱువలదు, పొండనఁగఁ గింకరులు కోయఁ♦బూనునంత.

ఆ॥ వలదు వలదటంచు♦వారల కడ్డంబు, వచ్చి యూఁపి పం క్తి♦వదనుఁ గాంచి
యేమిసేయుఁదలఁచి♦తిది ధర్మమే? యంచు, మాల్యవంతుఁ డనియె♦మతియునిట్లు.

చ॥ గెలిచినవార లోడుటయు ♦ గెల్వనివారలు వెండి గెల్చుటల్
తలఁపఁగ నైజమై పొసఁగు ♦ ధారణియందు మగంటిమిక్ నదా
చలనములేక నిల్చుకొనఁ ♦ జాలినవాఁ డొకరుండు కల్గునే?
వలపులఁ గూర్చుచుండు జయ ♦ పంకజగేహిని దాంతచిత్త యే? ౭

తే॥ పరబలం బించుకేనియు♦నరయవలదె?, తొల్లి నిర్జరసేనలు♦వెల్లివిరిసి
వచ్చి యోడవె? యంతతో♦వాసవుండు, జితనమును మానుకొనియెనే♦జగమునందు?

చ॥ వరుణుఁడు కంపితాంగుఁడయి ♦ పార్థివ వీరుని చేరవచ్చి తా
శరణమునొంది జీవనుల ♦ జానుగ నిల్పుకొనంగఁజాలె నీ
పురువులు చూడ లెక్కకును ♦ పోల్పఁగఁజాలినవారె? ఘోర సం
గరమున వారితో నెదురఁ ♦ గా వశమే? యిది నీవెఱుంగవే? ౯

క॥ పొలిసె నలువది వెల్లువల్ ♦ కలనియందు, వీరు మువ్వురే ప్రాణమ్ము♦లార నిలుపు
కొన్న వారు గావున వీరి♦కన్న నెవరు, ప్రథన చాతుర్యమును బయ♦ల్పఱచినారు?

చ॥ చెడియెను నాగపాశమును ♦ చేడ్పడి యర్ధముకంటె హెచ్చుగా
మడిసె బలంబు నీవు నని ♦ మానవనాథుల నేర్పు పెంపు ను
గ్గడువుగఁ గాంచివచ్చితివి ♦ గాదె కుమారునితోడ నుండుమీ
జెడుగుగ నెంచి ముక్కలను ♦ చెక్కెదె? యియ్యది యుక్తకార్యమే?

తే॥ లక్ష్మణుని పేరు సెప్ప నీ♦లంకలోని, జనులు తమతలుపుల మూసి♦కొనెడివారు
ఎవరినాసిక గోసెదో♦యెంచిచూడు, జగము కలదాఁక గోసిన♦నమయునేమి? ౧౩

తే॥ దూతయై వచ్చినట్టి వా♦తూలసుతుని, ఢాకకోడి ప్రాయొక్కినవారు♦సోఁకులందు
పెక్కురున్నారు వాతలు♦ముక్కలొంది, యున్న వారలు కోయక♦యుంటివేల?

ఉ॥ సీతను వీడుమిం గలుగు ♦ చిక్కులచే మనవీఁగు లెందఱో
యీతల శత్రురాజి వధి ♦ యింపఁ బ్రతిజ్ఞలు చేసిపోయి రా
రీతిగఁ జేసివచ్చు నొక ♦ రిం గనమింతకు రామలక్ష్మణుల్
సీతలఁద్రొక్కి నిల్చి రిఁక ♦ నెవ్వడి నెల్లర ముక్కలూడ్చెదే? ౧౪

చ॥ అనవిని వారు డెందములు ♦ నంజిక యించుక మాని కేలు మో
డ్పును గదియించి దైత్యకుల ♦ ముఖ్యుని గాంచి క్షమింపుదేవ! మా
మనములు నొందు రోసినను ♦ మాయలు మోసము లేదు సంగరం
బున ఘటియించు దుస్థితులఁ ♦ బూర్తిగఁ దెల్పెద మాలకింపుమా. ౧౫

మ॥ విరథుండై తనయుండు శక్రజితుఁడే ♦ విస్ఫోథి కేతెంచి శం
బర మాయల్ పచరించి ప్రాణములతో ♦ బైల్పడ్డవాఁడయ్యె మా
తిరముల్ సెప్పఁగనేల? దేవ! యిఁక ధా ♦ త్రీనాథ శీర్షంబులక్
జరణాబ్జంబులచెంత నుంచెదము ని ♦ చ్చల్ నీవు మోడింపఁగన్. ౧౬

ఉ॥ పంపుము పంపితేని యన ♦ వద్య రణంబున నేఁట రేపటన్
చంపిర యంచొ చంపఁబడి ♦ చచ్చిర యంచునొ విందుగాని వం
శంపు గురుత్వమే చెడఁగ. ♦ జాటిరి తాటిరి పాటిరంచు నీ
చంపు వచస్సులన్ వినఁగఁ ♦ జాలవు మన్ననచేసి పంపవే. ౧౭

చ॥ అని శపథంబు సేయుటయు ♦ నాయుధపాణుల బంతి వెల్వలన్
దనుజ వరేణ్యుఁ డంపె రథ ♦ దంతి తురంగము లన్నితోడుగా

ననుపుచు యజ్ఞశత్రువు న ♦ హార్పతి శత్రుని మాల్యవంతుతో
ఘనుఁడగు వజ్రదంష్ట్రుని ని♦కాయముఁ గాయఁగఁ బంపు నంతటన్. 27

అ॥ నింగి వ్రయింగె ధూళి♦నిర్జరేంద్రులు కనుల్, గప్పుసేన మేర♦గాంచలేక
కనులు మూసికొనిరి♦కరముల నెవరికి, నైతిగాక యుండె♦నరసి తెలుప. 28

తే॥ కాళ్లు గలిగిన కొండల♦కరణినొప్పు, హస్తిఘటలపైఁ డెక్కెంబు♦లలల వీవఁ
గైదువులు జలచరముల♦గతిఁ జలింప, నేమి రవముతో సేన వా♦ర్నిధిని పోలె.

క॥ శరనిధికైవడి భేరులు, మొరసెను కరు లిరులతో స ♦ ముద్రముతో మ
చ్చరికముగొని గీపెట్టెను, హరులును సకిలించె మిత్తి♦యఱచినభంగిన్. 29

క॥ నడగండ్రు నడచు జడుమున, నడవక సిడి లెక్కగొనక ♦ నాగంబులు పై
జడదముల జలముఁ బీల్చుచు, నడుగిడకయె నిలుచు నడచు ♦ నామిక తోడన్.

తే॥ కైదువులకాంతి భూషణ♦కాంతితోడఁ, దురగ వారణ న్యందన♦స్తోమములకుఁ
గల యలంకార కాంతితోఁ♦గలిసి పరవి, దశదిశల నున్న యిరులను♦తఱిమి చంపె.

తే॥ వచ్చు సేననుగని ధరా♦వరుఁడు కినిసి, దనుజచమువుతో వచ్చెడు♦ఘనుఁడు శక్ర
జితుఁడో కాఁడో తెల్పుమ యన♦శిష్టగుణ వి, భూషణుఁడు విభీషణుఁడు రా♦
మునకు ననియె. 31

మ॥ గుహలోనుండి క్షుధాగ్ని రేఁపఁ బెలుచన్ ♦ ఘోషించుచున్ దుర్భయా
వహ రోషంబున నిప్పులం గురియుచున్ ♦ బాలేందురేఖా సమో
న్నహ దంష్ట్రా రుచులొప్పఁ దూణములు క్ర♦న్నందాల్చి కైవింటితో
బవళాభీలత వచ్చునాతఁడు మహా ♦ పార్శ్వుండు రాజోత్తమా!

క॥ జ్వాలాభీలములగు క్రూ, రాలస నేత్రములతోడ ♦ నలరారుచుఁ బె
న్నాలుక నార్చుచు వడి వా, తూలగతిన్ వచ్చువాఁడు ♦ ధూమ్రాక్షుఁడగున్.

ఆ॥ వదరుబోతు శూల♦పాణి! యీతల నీది, యీ యటంచు డాయ♦నరుగువాఁడు
కాళ్ళులొప్పు కొండ♦కరణి వచ్చెడువాఁడు, వజ్రదంష్ట్రుఁ డనఁగఁ♦బరఁగువాఁడు

క॥ పెదవులఁ గొఱికెడు నాతఁడు, నెద గాలిని గెలుచు తురగ♦మెక్కినవాఁ డు
న్మదుఁడు రణభయద రూపుఁడు, సదసద్జ్ఞ విహీనుఁడగు పి♦శాచుఁడు రాజా!

ఆ॥ వనధికంపె రవము♦వహ్నికంపెను వేఁడి, గలుగువాఁడు రథము♦గలుగువాఁడు
సూర్యశత్రు వనఁగ♦శోభిల్లువాఁడు త, త్పాంతగతుఁడు యజ్ఞ♦వైరి యధిప! 32

ఉ॥ ఎట్టని శాలి సస్యముల ♦ యెన్నులఁబోలు తురంగ సంఘముల్
బిట్టుగఁ గల్గువాఁడు రణ ♦ భీకర కర్ముఁడు నెట్టి కార్యముల్
వట్టుగఁ జేయఁగాఁ దగు త ♦ ప్తఫలయుక్తుఁడు దూరదర్శియున్
గొట్టిన శూలినెత్తెడి య♦కుంఠిత నత్త్వుఁడు మాల్యవంతుఁడౌ. 30

ఆ॥ అనుచుఁ దెలుపుచుండ♦నినకుల వరునకు, జయము జయ మటంచు♦సవ్వడించి
ప్లవగవరులు దనుజ♦బలములపై రాలు, తరులు గొనుచుఁ బోరఁ♦దఱిసినారు. 31

ఆ॥ ప్రళయజలధినుండి ♦ వడగండ్లు రాలిన, కరణి విండ్లనుండి ♦ శరచయమ్ము
వెడలుచుండ శిరము♦లెడలి కోఁతులు పెద, వులను కొఱుకుచట్టె♦యిలకుదొరలె:

ఆ॥ తరులు గిరులువై వఁ♦గరులును తురగంబు, లరదములును వీర♦వరుల శిరము
లాదిశేషు పడఁగ♦లడఁగంగఁ గుప్పలు, గూలిపడియెఁ గదన♦కువలయమున. 33

తే॥ అమరవైరులు వైచు చ♦క్రములు క్రేంపఁ, బొగరువులు పాదములు పెను ♦
వాలములును
విఱిగి మోచిన గిరులతోఁ♦దరులతోడ, నడఁగి గ్రుక్కుమిక్కురనక♦పడియె హరులు.

తే॥ పరువడిం దెసలకు దాఁటు♦పాటవంబు, నెలయు ఘోటకరాజి నా♦శ్వికులు వేఁచి
వీచినట్టి తోమరములు♦వీరవర శ, రీరములఁ గ్రొచ్చి పుడమిని♦క్రేంచి చొచ్చె.

తే॥ బిఱ్ఱుబిఱ్ఱున వనచరుల్ ♦ వీచు శిలలు, పడగ లురలంగ వోడల ♦ పండ్లురాలఁ
దలలు క్రీలఁ బాతకుల గొం♦తులును తునుఁగ, నేనుఁగులు పీనుఁగులుగాఁగ ♦
నిలను గూల్చె. 36

తే॥ కరక లురలంగ గుహలకుఁ♦బరుగులిడెడు, చిలువలంబోలియాశ్వికుల్ ♦చెలఁగవైచు
శూలములు కుంతములు వాన♦రాలి యొడళ్ళు, లందుచొచ్చి యుచ్చును సొమ్ము♦
యలఁత యెసఁగ. 32

తే॥ వారణములు తోఁకలమోఁదు♦వానరులను, దొలఁగివారలుకాళ్ళులఁ♦ద్రుంత్రువాని
కొండ ఱవ్వానినెత్తి ర♦క్షోగణంబు, చదియవైచి యార్తురు రణ♦క్ష్మాతలమున.

తే॥ ముందునకుఁ ద్రోచికొని వచ్చి♦పొందనేయు, కపుల రాలచే ననురలు♦కలనఁబడిరి
వారి విండ్లనుండి వెడలు♦నారసములఁ, దునిసి పండ్లిగిలించి కోఁ♦తులును కూలె. 37

మ॥ ధర నౌత్సుక్యముఁగూల్ప హేతువగు దు ♦ ర్దారిద్ర్య చింతా ప్తి యం
తరమం దెక్కుడుగల్గ వేదనను వం ♦ తంగుందు ఖిన్నాత్మ ము
క్కొరయంబట్టఁగ నూపి రూడునను లో♦కోక్తి క్రమంబంది వా
నర శైలంబుల స్యందనాక్షములు భి ♦ న్నంబొంద నిల్చెన్ హరుల్. 40

తే॥ మరణమొంద నాధ్వోరణుల్ ♦మత్తకరులు, రక్తనదములఁ డెక్కెమల్ ♦రాజిలంగఁ
దిరిగె మాలుము లందఱుఁ♦ద్రెళ్లునంతఁ, గడలి స్వేచ్ఛతోఁ దిరుగాడు♦కలములట్లు.

క॥ పోఁడిమి చెడి యాశ్వికతతి, పాడఱుఁ బంకమునఁ బడుచు ♦ వాంతుల రక్తం
బోడిగిలఁ గ్రక్కుచుండెడు, బొడబములు బొడబమ్ము ♦ పగిదిందోఁచెన్ 41

తే॥ వానరులు వైచు కొండల♦వలన నలఁగి, రూపుమాసిన దనుజుల♦కోపుచూడఁ
జిరము కూడిమాడిన వారి♦చెలులె వచ్చి, చూచి గుర్తింపరానట్టి♦చొప్పు గలిగె.

తే॥ హనుమ యెదిరించె ధూమ్రాక్షు♦నంగదుండు, మాఱుకొనియె మహోపార్శ్వ♦
మాల్యవంతుఁ
జెనకె నీలుండు పననుండు♦మొనసితాఁకి, మాయియగు పిశాచుని రణ♦క్ష్మాతలమున
తే॥ సూర్యశత్రుని మారొక్కనె♦సూర్యసుతుఁడు, యజ్ఞశత్రుఁ డీడాడె రా♦మానుజన్మ
వీరుఁడగు వజ్రదంష్ట్రుండు♦ భారిసమరు, చున్న ఋషభుని డీకొనె♦నుత్సహించి. ౪౫
ఆ॥ దనుజ నాయకులును♦వనచర నాయకుల్, కదనమంచు దాఁకి♦కసిమసంగి
యొకరి నొకరు గెలువ♦నుత్సహించుచుఁబోరి, రుగ్గతుల వేల్పు♦లుదరి బెదర.
ఆ॥ అట్లు పోరుచున్న♦యయ్యెడఁబదిలోన, నాఱువెల్లువలను♦హరిచయంబు
నలఁచె మిగిలినట్టి♦ నాలుగు వెల్వాల, వెదకి లక్ష్మణుండు♦ వేఁటలాడె. ౪౬
తే॥ కలిసినట్టి చందంబునఁ♦గాక యుదధి, రక్తజలధియే యిదియను♦రాణనొప్పె
ముత్తెములు గురిగింజల♦పొలుపుదాల్చె, మత్స్యములు పగడంబుల♦మాడ్కినలరె.
తే॥ జలధి మొల్లను రక్తమై♦వెలుఁగుచుండ, పలువిధంబుల రత్నముల్ ♦ పద్మరాగ
నరణిఁ గనుపట్టఁ గుంభిమ♦స్తముల శుక్తులందుగలముత్తెములునొక్క♦యంగమయ్యె.
తే॥ ముమ్మరంబగు పోరిట్లు♦మొనయుతజిని, మాఱుకొన్న చీఁకటులను♦మదగజములఁ
దునిమి నెత్తుటఁదోఁగి యె♦ఱ్ఱనయి లేచె, ననఁగ భానుండు తోఁచె బూ♦ర్వాద్రిమీఁద.
తే॥ రాక్షసాంధకారముఁదోలి♦రామరవిఁయు, నిరులఁ దోలిన తరణియు♦నిరువు రొప్ప
జగము తమమను పేరు నా♦శంబు నొంద, నుల్లసిల్లిన గతిఁ గాంతి♦యొప్పుమీఱె.
తే॥ తమము తొలఁగ రుధిర సాగ♦రమును కరులు, తెప్పఁదేలిన జలధియుఁ♦గుప్పలైన
కుణప గణములు మితిమీఱి♦రణతలమున, నచ్చెరువుగఁ దోఁచెను భీతి♦పిచ్చలింప.

చ॥ ఉదయ గిరీంద్రమందు రవి ♦ యొప్పఁగ నెత్తురు వెంచలందుసన్
మెదడుల పంకియం దొదిఁగి ♦ మిక్కిలి చుక్కలు తెక్కలున్న యా
ప్రదరములన్ శిలీముఖ వి ♦ వారము వ్రాలఁగఁ జచ్చువారివో
వదనములన్ జలేజములు ♦ వారక పూచిన చంద మేర్పడెన్. ౪౩

తే॥ కరులు హరులును తేరులు♦కలిసిపడిన, తలము విలయవాయువు వీవఁ♦గలఁగఁబోతి
యంబుదములు నక్షత్రంబు♦లమరరథము, లురలి ధరణిని కూలిన♦యొప్పుదోఁచె.
తే॥ విరియుకురులతోదనుజసుం♦దరులువచ్చి, యలమికొనఁ దమపతుల మే♦నులు రణోర్వి
వల్లులలమిన పెను వృక్ష♦వాటి కూలి, యున్న తెఱఁగునఁ గానంగ♦నొప్పెనపుడు.
తే॥ తమకు కౌనులు పీన స్త♦నములు రక్త, దీర్ఘ కుంతలములు గల♦తెఱవలు తమ
వరుల మస్తముల్ గొన కటఁ♦దిరుగుచుండు, భూతములఁబట్టి చీల్చిరి♦పొడము కినుక.
తే॥ ప్రియుని యవయవములఁ గూర్చి♦పెట్టి యొకతె, గుండెలను ప్రేవులను నక్క♦
గొనుచుఁబోవఁ
దటుము త్రాణయులేక సం♦తాపమంది, కూలి జీవంబులను వాసి♦కూడెఁ బతిని. ౪౭

చ॥ పతుల భుజంబులం గొనుచుఁ ♦ బాఁతెడు నక్కలఁ గాంచి దీన వా
క్పతుల వేఁడియుఁ విడక ♦ పర్విడ వెంబడినేగి కైదువుల్
కుతికిలఁగూలునట్లు వడిఁ ♦ గ్రుచ్చుకొనం గడునొచ్చి యేడ్చుచుఁ
వెతగొని ప్రాణముల్ తమకి ♦ వీడిరి చేడెలు కొంద అయ్యెడఁ. 2-17

తే॥ కుణపరాసులలోఁ దగు♦లొక్కన్న పతుల, గాత్రముల నెదకుచునుండు♦కలువకంటు
లడవులం దమనంటులు♦విడిచిచనఁగఁ, దిరుగులాడు నాఁడునెమిళ్లు♦కరణి నుండ్రి. 2-18

తే॥ మడిచియున్న యాడులతోడఁ♦గెడసియున్న, చెలువులంగనిజారత్వ♦చిహ్నములను
మఱుఁగుపఱుచుచున్నారను♦మూర్ఖబుద్ధిఁ, గినుకగొనిరి కొందఱు గోల♦వనితలచట. 2-19

తే॥ పతులమేనుల గుఱుతిడ♦వలనుగాక, జీర్ణ కవచంబులం దీసి♦చెట్టలపయిఁ
దమ నఖక్షతములఁ గని♦తలరి తలరి, పనవి కొందఱు జీవముల్♦పాసినారు. 2-20

తే॥ అశ్రుపూరిత నయనలై♦యంబుజాస్య, లొక్క కొందఱుపతుల రో♦యుచుఁగడంకఁ
బీనుఁగులనుండి వెలువడు♦వెల్లులందు, పడి మునింగి జీవంబులఁ♦బాసినారు. 2-21

—: ధూమ్రాక్షుండు హనుమంతునిచేఁ గూలుట :—

క॥ హనుమయు ధూమ్రాక్షుఁడు ముం, దునకువెనుక కడరి యడఁగి♦తూఁకొనుచును పై
కొనుచును నముల్లై పోగిరి, వినుద్రిమ్మరు లెల్లఁగాంచి♦విస్మయపడఁగన్. 2-22

క॥ అనురయు నిరువది తూపుల, వెస మారుతి మ్రొమ్మునాఁక♦వీడిన నతఁడున్
విసిగి కసిమనఁగి పైఁబడి, పసచెడ నద్దనుజు తేరు ♦ భగ్నము చేసెన్. 2-23

క॥ తే రవియ నింగి కెగసిన, వీరుని కైనున్న విల్లు ♦ విఱిచెను రామ
శ్రీ్మారమణు తమ్ముఁ డురవడి, మారుతియును వాని నీడ్చి♦మహికిం దార్చెన్. 2-24

తే॥ ఈడ్చి కడలి దాఁటినకాల ♦ నెగసి తన్ని, నిప్పు లుమిసెడు శిరమును♦త్రిప్పిత్రిప్పి
యూడ్చి కడలిలోఁబడనూకి♦యుబ్బరించి, యార్చె వానరావళులు మే♦లనుచుఁబొగడ. 2-25

—: మహాపార్శ్వుఁ డంగదునిచేఁ జచ్చుట :—

క॥ కోపము కన్నుల మిక్కిలి, దీపములవిధాన మండఁ♦దివిరిన సొగలున్
ధూపములఁబోల నొదవిన, తాపములను లెక్కగొనక♦దర్పితమతులై. 2-26

క॥ సాహసముమీఱి విజయో, త్సాహంబున నొకరికొకరు♦తగ్గక శర సం
దోహమున గిరుల నమర, ద్రోహి మహాపార్శ్వుఁ డంగ♦దుండును పోరన్. 2-27

క॥ కరిపై నుండ వినరుగతి, శరవింశతి నంగదుని భు♦జము నాట నిశా
చరుఁ డేయ రేఁగి రాక్షసు, నరదముఁ బైకెత్తి తిరుగ♦నవనికి వైచెన్ 2-28

తే॥ విరథుఁడై వింటి నావల♦విసరివైచి, మొనసి కుప్పించి పైత్యుఁ డ♦మోఘమైన
శూలముం గొని ప్లవగరా♦ట్సూనుఁ వక్షఁ, మునకు నూటిగా గుఱిచూచి♦వ్రేసియేసె. 2-29

క॥ మది సాధారణ శూలం, బిది గాడని యెంచి రామ♦నృపవరుఁడు మహా
ప్రదరంబునఁ దుత్తుమురై, చెదరిపడఁగ నేసె సురల♦చిత్తము లలరన్ 20

తే॥ శ్రీరఘుప్రవరునకు జే♦జే యటంచు, నంగదుండు మహాపార్శ్వ♦నడఁచి త్రొక్కి
పదములంబట్టి మిక్కిలి♦పంగటింపఁ, జెలఁగి నడిమికి రెండుగాఁ♦జీల్చివైచె. 21

—: నీల మాల్యవంతుల యుద్ధము :—

తే॥ మాల్యవంతుండు నీలుండు♦మాఱుపడక,కదన మొనరించుచుండంగఁ♦గాంచిసురలు
త్రొళ్లి యింద్రుఁడు పంక్తి వ♦క్త్రుండు పోరు, సరణి నున్నది యని విరుల్♦చల్లినారు.

తే॥ నీలుఁ డొక్క శైలము వైవ♦మాలియన్న, విల్లు విఱిగె వాఁడును విల్లు♦విడిచి వాలు
పలక గొని యదలించుచు♦నిలువుమనుచు, నేలకుం దాఁటి యుక్కున♦నీలుఁ దాఁకె.

ఆ॥ వారలట్లు పోరు♦వడిఁగాంచి యెడసొచ్చి, కుధర మొక్కఁడెత్తి♦కుమ్మదుఁడేసె
నుగ్గునూచ మగుచు ♦ భగ్గున మండుచు, నసుర తేరు గూలె ♦ నంతమీద. 22

తే॥ వృక్ష మొక్కండు నీలుండు♦విసర దాని, మాల్యవంతుండు వాలుస♦మాల్చివైచి
నీలు తలఁ(దెంప నెత్త నా♦కేలుతునిఁగి, నేలఁబడఁగూల్చె సౌమిత్రి♦నిశితశరము.

తే॥ శంపవంటి ఖడ్గముతో భు♦జంబు తెగియుఁ, (గమము చెడక దురము నేయు♦కఱకు
సోఁకుఁ
గాంచి యిది యర్ధరథుతోడి♦కయ్యమనుచు, నవలఁబోరక సౌమి(తి♦యవలికేగె. 23

తే॥ ఘనభుజుని రామునొద్దకుఁ♦జనుచునున్న, లచ్చుమనుఁ గాంచి యమరులు ♦
మెచ్చిపొగడి

రెవ్వ రీరీతి వీరత్వ♦మెసఁగియున్న, సమరధర్మంబు పాటించు♦చతురులనుచు. 24

తే॥ యజ్ఞశత్రుండు వచ్చిరా♦మానుజన్మ, నిలిపి పాఱకుమని శర♦నికర మేయ
నాతఁడొక వాఁడియమ్మిచే♦నక్కవగుల, నేసి, కూల్చి యవ్వల రామ♦నృపుని చేరె.

తే॥ యజ్ఞశత్రుఁడు విలుద్రీల ♦ నవనిఁగూలె, గండుమీఱి కాలంగేలఁ♦(గతువులందు
జార్చుశిలలు లేవయ్యె వై♦శ్వానరుండు, స్వేచ్ఛగాఁ గుండములయందు♦వెలుఁగసాగె.

తే॥ తనదు జనకుని మున్నొక♦తడవ యడ్డ, గించి పేరొందు రవిశ(తు♦గీటడంచి
తండ్రికిం దగు పుత్త్రుఁడ♦తరము గాంచె, సూర్యపుత్త్రకుఁ డారణ♦క్షోణియందు. 26

—: ఋషభ వజ్రదంష్ట్రుల సమరము :—

తే॥ అగ్గలంబుగఁ దనతోడ♦నని యెనర్చు, వజ్రదంష్ట్రుని పెను తేరు♦వసుధఁగూల
హరులు సారథియును చది♦యంగ నొక్క, భూధరేంద్రమ్మునొని ఋష♦భుండు వైచె.

తే॥ తెరుచదియఁ గార్ముకమును♦పాఱవైచి, దండముంగొని నేలకు♦దాఁటి పిడుగు
కరణి వజ్రదంష్ట్రుఁడు వాని♦శిరము మోఁదెఁ, జచ్చెఁ జచ్చెన యని కపుల్♦పిచ్చలింప

తే॥ వ్రేటుగొన్నట్టి బుషభుఁడు♦వీఁక చెడఁగ, మరణవేదన నొందుచు♦మఱుఁగుచుండ
హనుమఁ డెడసొచ్చి యాదైత్యు♦ననరులంటఁ, బొడువవాఁడునుదండానఁ♦బొదివికొట్టె.
తే॥ కొట్టి చను వజ్రదంష్ట్రుని♦గూర్చిపట్టి, దండమును లాగికొని వాని♦పండు లూడఁ
గొట్టి శిరమునమోఁది యా♦క్రూరుపేరు, వ్యర్థముగఁ జేసి శమనుని♦పాలికనిపె.

—: పిశాచుని యుద్ధము :—

తే॥ పనసుఁ డేయఁగ జీవ్వునఁ♦బలుకుఱాలు, మేనిఁజీఱఁ బిశాచుండు♦మిగులఁ గినిసి
తోమరముగొని వైవ ను♦త్తుంగభుజుఁడు, నెత్తు రొలుకుచుఁ బనసుండు♦నేలఁ బొరలె.
సీ॥ జలదమం దున్నాఁడొ ? జలధిపై నున్నాఁడొ ?, నేలపై నున్నాఁడొ? నింగిఁగలఁడొ?
వేలకొలంది గు♦ఱాలు పాఱెడి నన్న, వడువున వాని త♦త్తడియుఁ దిరిగె
నేలఁ గాలూనక♦తేలికఁ దిరుగాడుఁ, గంటిచూపులకంఱెఁ♦గ్రన్న నేగు
నెదకంఱె వడినేగు♦నెచటనో గలదను, నంతలో డాయుచుఁ♦జెంత నిలుచు
తే॥ గరుడుకన్నను వడినేగు♦తురగముపయిఁ, దిరుగుచున్న పిశాచుని♦తీవ్రశక్తి
నొఱగికూలెఁగుప్పగఁబ్లవం♦గోత్కరంబు,తత్కృతముగాంచియటసుమి♦త్రాసుతుండు
ఉ॥ చండతరోగ్రుఁడై యనల♦సాయకముల్ బలువింటఁ గూర్చి యు
ద్దండ భుజాబలంబు వెగఁ ♦ దార్చి పిశాచుని ఘోర శీర్షముం
జెండిన యంతఁ జేడ్పడక♦చేఁగల శూలము వీడకుండ నా
మొండెము మున్ను చేయు కొలఁ ♦ బూని నటించెను కొంతసేపట్ట.
తే॥ క్షేమవార్తలు సీతకుఁ♦జెప్పుకరణిఁ, దుమ్మెదలు రొదచేసెనుఁ♦దిమ్మిపుట్ట
ధర్మదూతలు చేరిరి♦దక్షిణమున, కసుర దూతలు లంకకు♦నరిగినారు. ౯౯
ఆ॥ అరిగి విభుని చేరి♦యంజలి ఘటియించి, విజయవార్త దెలుపు♦వీలులేమిఁ
జింతతోడ జవము♦చేవయుఁ గల మన, సేన మడిసె ననుచుఁ♦జెప్పినారు. ౯౦

—ం మకరాక్ష వధ పటలము. (౩౮)

క॥ చారుల వార్తలు విని లం, కా రమణుఁడు సంతపించి♦కాలాహి క్రియ్
దోరంపు టూర్పు పుచ్చఁగ, నారసి మకరాక్షుఁ డిట్టు♦లనియెం గడిమిన్. ౯౧
మ॥ అనిలోఁ దండి ఖరున్ వధించిన మహా ♦ హంకారులం ద్రుంపఁగా
నను పంపం దలపోయ కుంటివి తగ ♦ న్నాశౌర్యముం గాంచవో?
యనుపంగాఁ గలవంచు నోర్చితిని చిం ♦ తావాప్తి నీకేల? భూ
జనులా నన్నెదిరించువారు? సుమన ♦ స్సంఘంబులున్ లెక్కయే? ౯౨
ఉ॥ కన్నుల నీరు ధారలుగఁ ♦ గార్చుచు నేడ్చుచుఁ గన్నతల్లి దా
ఖిన్నత నొంది భర్త నడఁ ♦ గించిన వాని శిరమ్ము ద్రొక్క గా

కెన్నఁగ నూత్రముం దొఱఁగ ♦ నేనని పంతము పూనియున్న దా
జన్నియ పూర్తి గావలదె ? సాధ్వికి వీరకుమారుఁ డుండియుఁ. 53

చ॥ పనుపుము నన్ను పోరి కని♦ పాంజలియా మకరాక్షుఁ గాంచి యా
దనుజవరేణ్యుఁ డిట్టులను ♦ ధైర్యమె తోడగుఁగాక నీచిరం
తనమగు వైరముం దొలఁగ ♦ దానవవైరుల మస్తకంబులం
గొని యిటు తెమ్మ్ము పొమ్మ్మనుడుఁ ♦ గోరిక మీఱఁగ వాఁడు పొంగుచుఁ.

చ॥ విలుగొని తేరునెక్కి కడు ♦ వేడుక వాహిను లైదుకోట్లు చం
డ లలిత రీతిఁ దన్నొలయ ♦ డంబుగ దానవనాథుఁ డంపు వె
ల్వలు మఱి యిర్వదిం గదిసి ♦ వారిధి పొంగిన భంగి దోఁపఁ గా
హళములు దుందుభుల్ చెలఁగ ♦ నమ్మకరాక్షుఁడు పోయె నుద్ధతిఁ. 56

శా॥ రాజద్రీతిని చక్రరక్షకులుగా ♦ రక్తాక్షుఁడుఁ శంఖుఁడుఁ
దేజోవంతులు తోడరా నుడుగణా ♦ ధీశుంబలెఁ వాహినీ
రాజిం దన్మకరాక్షుఁ డొప్పెను రజో ♦ రాగంబు వర్ధిల్లె ది
గ్రాజు ల్గన్నులుమూయ వేలువుల మా♦ర్గంబు న్నిరోధించుచుఁ. 57

తే॥ ధ్వజపటంబులు రవి కర♦ప్రతతిఁ గప్ప, మదకరుల శీకరంబులు♦మలయుచుండఁ
గదలు దానవసేనచేఁ♦గపిచయంబు, శ్రమము పూర్తిగాఁ దొలఁగె నా♦సమయమందు.

తే॥ గీఁకలును నకిలింపులు♦ కేకలొలయఁ, బణవ కాహాళ దుందుభి♦స్వనము లులియ
సింహనాదంబు లెల్లెడఁ♦ జెలఁగి యండ, గోళములు నిండ జీవులు♦గొవరువోయె.

ఉ॥ వాఁడియు వేఁడియుం బొగడు ♦ పాడియుఁ బోఁడియుఁ గల్గు సైన్యముల్
వేడుక వాడుకల్ విడిచి ♦ బీరము చూపుచుఁ బోరు సేయుచుఁ
వీడక వాడుకఁ బఱపు ♦ విండ్లునుకండ్లును పూని యేయఁగా
నీడువ సాగె రక్తనదు ♦ లీడిగిలంబడు వారణంబులఁ. 59

ఉ॥ వానరులేయు శైలముల ♦ వారక చేతులఁబట్టి వెండియుఁ
దానవులేయ మేఘములు ♦ తారకలుఁ భువిరాల భూతముల్
పీనుఁగులఁ భుజించు పెను ♦ వీఁకను గేకలువెట్ట భూమిపై
వానర సైన్యముల్ తలలు ♦ వ్రయ్యఁగఁ గూలెను కుప్పతిప్పలై. 100

చ॥ దనుజుల కేలనున్న యడి ♦ దంబులు లాగి తదీయ శీర్షముల్
తునుమఁగ వారికేలఁగల ♦ తోరపు ప్రాఁకులఁ బర్వతంబులఁ
దనుజులు లాగికొంచు బెడి ♦ దంబుగ తివ్వునఁ బోవవైచుచుఁ
వనచర వార వక్షముల ♦ భగ్నము సేయుచుఁ బోరుచుండఁగఁ. 101

—: మకరాక్షుఁడు రామునితోఁబోరి మడియుట :—

మ॥ మకరాక్షుం డెదురైన వానరతతిఁ ♦ మాయించి తత్సైన్య నా
యక గాత్రంబుల యంత్ర నిర్గళిత ఘో ♦ రాశ్మంబులంబోలు సా
యక రాజంబుల డుల్చుచుఁ బవళిళ కో ♦ పాటోప మేపారఁ బా
వకులీలఁ రఘుచంద్రముం గదిసి గ ♦ ర్వస్ఫూర్తియై నిట్లనున్. ౧౦౩

చ॥ సమరమునందు నాజనకుఁ ♦ జంపిన యప్పటినుండి నీతలఁ
దుమురుగఁ జేసి నాకుఁగల ♦ దుర్దమకోప మడంపనుంటి; మా
నము చెడునంచు భీతిగొని ♦ నాయెడ వైరము ఫూనరైరి యా
సుమనసులుం ద్రిమూర్తులును ♦ నూటిగఁ బూసితి వీవు మానవా!

చ॥ అనవుడు మందహాసరుచి ♦ యాననమందునఁ దోఁప రాఘవుం
డనుఁ గసిదీర్చుకోఁ గడఁగి ♦ యక్కటితోడను వచ్చినాఁడవా?
జననముతోడ వీరులకు ♦ క్షాత్రము వచ్చుట సాజమేకదా!
మొనసితి యుక్తా క్తతులఁ ♦ బూర్వవిరోధము మాన్చుకొమ్మిన.

మ॥ అనలజ్వాలలు కన్నులం బఱవ నీ ♦ హంకారముఁ మాన్తుఁబో
మ్మని యంతఁ మకరాక్షుఁ డుగ్రుఁడగుచుఁ ♦ జ్యారావముంజేసి క్ర
న్నన నిన్నొక్కనిఁద్రుంచి కాక కసి మా ♦ నంబోవదంచుఁ మహా
శని కల్పాశుగ వర్షముం గురిసె ర ♦ క్షఃపాళి యగ్గింపఁగఁ. ౧౦౫

మ॥ జలజాతేక్షణుపై మరుత్సుతునిపై ♦ సౌమిత్రిపై మార్గణం
బులు నూఱాఱుల నేసి దుస్సహ తర ♦ ప్రోత్తేజుఁడై సంగర
స్థలి నారాచ మయంబుగాఁ బఱపి గ ♦ ర్జానాద గంభీరుఁడై
జలముం జేవయుఁ జూప రాముఁడు శరా ♦ సారంబుచే మాన్చుచుఁ.

చ॥ ఒక విశిఖమ్ము రాక్షసుని ♦ యుక్కటి నక్కున నాటనేయఁగాఁ
దకపికలాడి వాఁడు కను ♦ దమ్ముల నిప్పులు రాల్చి లోక పో
షక యశు రామచంద్రు కవ ♦ చమ్మునఁ దూటఁగఁ బెక్కు వాఁడి సా
యకముల నేసి యార్చెను వి ♦ యత్తలమందలి వేల్పు లల్కఁగఁ. ౧౦౭

ఉ॥ రాముఁడు మందహాస రుచి ♦ ర స్థితి మోమునఁదోఁప సంగరో
ద్దామ కరంబునం దిగిచి ♦ దారుణ బాణము లేసి సారథిఁ
నామ మడంచి రథ్య చర ♦ ణ స్థ ఖురంబులఁ ద్రెంచి చాపముఁ
సాముగఁజేసి వక్షమునఁ ♦ జయ్యన నాఁటగఁ జొన్పు నంతటఁ. ౧౦౮

చ॥ అరదము చాపముం ♦ జెడఁగ నమ్మకరాక్షుఁడు సొమ్మొకో క నె
త్తురు వడిఁ ద్రగ్గుచుఁ ధరణి ♦ దూఁకక మింటికినేగి మేఘ సం

వరణ శరీరుఁడై విలయ ♦ వర్షము దాపురమయ్యెనో యనఁ
విరివిగ రాల్చెఁ జిచ్చులుకు ♦ పిడ్గులు తాలును గాలి వానగ. ౧౮౯

చ॥ పిడుగులు లెక్కలేక పడ ♦ భీకర వాయువు వీవ మేఘముల్
మిడుకులఁ జిందఁగా సమర ♦ మేదినిలోఁ గల వానరావళుల్
మిడుకుచుఁ బోరలేక తమ ♦ మేనులు చిందఱి వందలై పడఁ
మడిసిరి తక్కువార లసి ♦ మాని పలాయితులైరి భీతులై. ౧౯౦

ఉ॥ పాతిన దిక్కులం బొగలు ♦ వాతి కనుంగవ గానరామి ను
క్కాఁఱఁగ మేఘముల్ గవిసి ♦ యంతట నిష్పలవాన తాలతో
మాఱఁగ వానరుల్ మడియ ♦ మేడ్పడ రాముఁడు కాంచి వీనికిఁ
తీరు వరమ్ముచేనొ? మతి ♦ తెక్కలిమాయనొ గల్లెఁ జెప్పవే! ౧౯౧

చ॥ అనుడు విభీషణుండు కరు ♦ ణాకరు రాముని గాంచి దేవ! యీ
దనుజున కీ బలంబు ఫల ♦ దంబుగ వాయు సముద్రరాజు లి
చ్చినయది యన్న రాఘవుఁడు ♦ చేడ్పడ దానిఁ దదస్త్రపాళిచేఁ
బొనుపడఁజేయ మాయలును ♦ పోయెను వార్ధిని వైచు నింగువై.

క॥ అదిగని మకరాక్షుఁడు తో, యదము నెనయు రూపుగొని వి ♦ యత్పథమందే
యొదిఁగి వనచర కదంబము, గుదిగ్రువ్వఁగ శూలములను ♦ గుములుగ నేసెన్.

చ॥ అగపడకుండ డాఁగు మక ♦ రాక్షుఁ గనుంగొను చొప్పుగాన కే
వగఁ దెలియంగ వచ్చునని ♦ వారిజనేత్రుఁడు చింతతో మదా
శుగ హతి నొల్క నెత్తు రొక ♦ చోఁ గనుపడ్డది యిద్ది మాయచే
గగనమునందు దానవుఁడు ♦ గల్గిన తావని నిశ్చయించుచున్. ౧౯౪

ఆ॥ ఒక్క వాఁడియమ్ము♦నొగిఁగూర్చి పటపటఁగా, వాని శిరము తునిఁగి♦వసుధఁ బడియె
నొడలు పుడమి దొరలు♦చుండిన యంత న, మ్మాయ స్వప్నమట్లు♦మాసిపోయె.

— : రక్తాక్షుఁడు శంఖుఁడు నల పనసులచే నంత మొందుట :—

తే॥ మకరనేత్రుండు తెగిపడి♦మడియఁగాంచి, రథముపై గ్రీష్మభానుని♦రాణనొప్పి
శరదముంబలె శరములఁ♦గురిసి గాలి, వీఁకవచ్చు రక్తాక్షుని♦దాఁకె నలుఁడు. ౧౯౫

ఉ॥ తాఁకి శరోత్కరంబులు వి ♦ తావితయై చన సాలసాలముం
గైకొనివీచి త్రోచుచును ♦ గ్రక్కున నేనుఁగు గాంచి యుర్వడిం
బైకొను సింగమో యనఁగ♦భాసిలి దూఁకఁగ దైత్యుఁ డుగ్రుఁడై
వీఁకను తుండ్లుచేసి పెను♦ వీకున నార్వ నలుం డదాటునన్. ౧౯౬

ఉ॥ తొమ్మును వంచి నక్క తల ♦ క్రుంచి గుభాలున రక్తనేత్రు శీ
ర్షమ్మున దూఁకి నాసికను ♦ చక్షువులం జెవులందు వేఁడి ర

క్తమ్మును క్రొవ్వు బైలుపడఁ ♦ గాఁ బెనుముష్టిని తాఁచి కాలితో
గ్రమ్మున ద్రొబ్బె నేలకుఁ బు ♦ రందర ముఖ్యులు మెచ్చి యుబ్బఁగన్.

ఆ॥ కొండమీఁదఁ బడిన ♦ కొరడు విధంబున, నలుఁడు రక్తనేత్రు ♦ తలను దుమికి
చదియఁబొడువఁగన్న ♦ శంఖుండు లయకాల, రుద్రుభంగిఁ బొంగి ♦ క్రుద్ధుఁడగుచు.

చ॥ నిలునిలుమం చదల్చి నలు ♦ నిక్కఁగ దాఁకఁగ నేగఁ గాంచి వే
రలుకను దాఁటుచుం బనసుఁ ♦ డా సురవిద్విషు నడ్డగించెఁ జే
యలుఁగులు తొమ్మిదింట సుడి ♦ యగ్గ వడి శంఖుఁడు గొట్ట నేతిచే
వెలిఁగెడి యగ్నివోలెఁ గపి ♦ వీరుఁడు మండి చనెం గుభాలునన్. ౧-౭౦

చ॥ పరుపిడి తేరితో నసుర ♦ బాధ బలంబున నెత్తి నెత్తినన్
సురుఁగక శంఖుఁ డిమ్మగ వ ♦ నుంధరకుం దిగునంత వానిపై
నరదమువైవ వాని యొడ ♦ లయ్యెడ ఫట్టని వ్రచ్చి క్రొత్త నె
త్తురు ప్రవహింపఁగా నసుఱు ♦ దోరెను వేలుపు లుబ్బి యార్వఁగన్.

ఆ॥ చక్రవర్తి సుతుల ♦ శరములచేతను, హరుల నఖర శైల ♦ తరులవలన
నసురబలము చెడ ని ♦ రాయుధులగు దూత, లరిగి రమరవైరి ♦ కంత దెలుప. ౧-౭౨

౨౧ బ్రహ్మాస్త్ర పటలము. (౨౬౧)

మ॥ అనితోనన్ ఖరపుత్రుఁ డీల్గుటయు ర ♦ క్తాక్షుండు శంఖాఖ్యుఁడున్
దనుజానీకముతోడఁ గూలుటయు నా ♦ దైత్యేంద్రుఁ డాలించి యిం
ద్రుని గర్వం బడఁగించు పుత్రు నిటకుం ♦ దోడ్తెండనన్ లెంక లు
వ్వున నేతెంచి తదాజ్ఞఁ దెల్ప నతఁడున్ ♦ బుద్ధిన్ విచారించుచున్. ౧-౭౩

ఉ॥ పోయినవార లాగతినె ♦ పోయిరొకో యనఁ జారు లోప్రభూ!
పోయిన వారలెల్ల మఱి ♦ పోయిన వారలె గాక నీవలెన్
గాయముతోడ లంకకును ♦ క్రమ్మఱి నట్టిరు లేరు నమ్మనన్
హా యని లేచి యింద్రజితుఁ ♦ డంతకుపోలిక వచ్చె నుగ్రుఁడై. ౧-౭౪

ఉ॥ వచ్చి దశాస్యుఁజేరి గరు ♦ వంబున వందన మాచరించి నీ
చెచ్చెర నంపు సేనలు న ♦ శించెన కాయని విన్నవాఁడ నా
మచ్చరులైన రాఘవుల ♦ మస్తకముల్ ప్లవగాళి శీర్ష ముల్
గ్రచ్చఱఁ దెత్తు మోదమును ♦ గాంచెదు నీవును సీత ముందటన్. ౧-౭౫

చ॥ అమరుల కోర్కులెల్లను హ ♦ తాశలు గావుత నేఁడు పోయెదన్
దమకక యుండుమా యనుచుఁ ♦ దండిరి యాజ్ఞను వూని వేయి సిం
గనులు వహించు తేరిపయిఁ ♦ గ్రాలుచు వెల్వడె వెంబడిం దురం
గమ రథ దంతి సద్భట ని ♦ కాయము లర్వది వెల్వ లేగఁగన్. ౧-౭౬

తే॥ పటహ కుంభికాముర జత♦మ్మట హుడుక్క,దుందుభులునుతుత్తుంభికల్ ♦తుడుముఢక్క
కొమ్మ్మలును తిమిలలును సం♦కులును కలిసి, చెలఁగ నెల్లవారి చెవులఁ♦జెవుము చేసె.

ఉత్సా॥ ద్వీరద చయము మీఁద నులియు ♦ భేరవముతోడుతఁ
బరఁగె వాని ఘీంకృతులును ♦ పట్టెడలను ఘంటికల్
తురగ హేషతోడ మొరసెఁ ♦ దోలుపట్టి గజ్జియల్
విరిసె నేమి రవముతోడ ♦ వీర కటక రావముల్. ౧౩౮

సీ॥ శంఖ కాహళ తూర్య♦శబ్దముల్ జలద ని, స్వనముతో డీకొని♦జయము నొందె
కరి హయ రథ సింహ♦గర్జనములు పిడు, గుల ఘోషమును మీఱి♦గెలుపునొందె
శ్రావ్యవాద్య ధ్వనుల్ ♦సంగీత రవములు, పీయూష రుచులపై♦విజయమందె
నారి రవంబులుఁ♦నవ్వు లదల్పులు, కడలి మ్రోఁతను క్రిందు♦పడఁగఁజేసె

తే॥ నాల్గు సంద్రంబులంబోలి♦నాల్గు తెగల, యెట్టపోగు లేపిన ధూళి♦యీడుకడచి
సైన్యవారాశిఁ గను సుర♦చంద్రముఖుల, యశ్రువారాశి నొక్కట♦నడఁచివైచె. ౧౩౯

తే॥ఇంద్ర సౌధము లనఁదగి♦యెసక మిసఁగు, నరదములు వేలకొలఁది త♦న్నలమిరాఁగ
గ్రహము లెల్లనుకొలువసా♦గరముమీఁదఁ, జెలఁగుగ్రహరాజునానింద్ర♦జితుఁడువెలసె. ౧౪౦

తే॥ మెడయు ముక్కును కన్నులు♦కడుపు కాళ్లు, తొక్కలును గోళ్లు తోఁకయుఁ♦
జొక్కపడఁగఁ
గొంచ మొగ్గరముం దీర్చి♦మించి ప్లవగ, సేన నొరయ రావణీయు సం♦సిద్ధుఁడయ్యె. ౧౪౧

తే॥ జంభభేది యిచ్చిన కల్ప♦జలదరవము, నెనయు వలమురి చిందంబు♦దనుజవిభుని
తనయుఁ డొత్తె సుపర్వులు♦తల్లడిల్లఁ, గలఁకనొంది ప్రాణులు కకావి♦కలు గాఁగ. ౧౪౨

తే॥ తద్రవము చెవిఁబడ నుప♦ద్రవమునొంది, సింహ గర్జన మాలించి♦చెదరి పాఱు
వారణంబులక్రియ ఱాత♦వై చినట్టి, కుండ పెంచిక లట్లయ్యెఁ♦గోతిమూఁక. ౧౪౩

తే॥ శింజినీరవమున వాని♦చెవులుబ్రీలె, మనసు కలఁగె నుత్సాహంబు♦మంటఁ గలిసెఁ
బరుగులిడఁ గాళ్లు తడఁబడెఁ♦గరములందు, పొదలు సాధనములు జాఱెఁ♦బెదవులెండె

కే॥ పవన సుతుఁ డంగదుఁడు రా, ఘవులు విభీషణుఁడు సైన్య♦గణ నాయకులుఁ
రవిసుతుఁడు తక్కఁ దక్కిన, ప్లవగులు తత్తఱిలి విఱుగఁ♦బాఱిరి భీతిఁ ౧౪౪

కే॥ సేనాపతులును రాక్షస, సేనలు ముందునకు సాఁగి ♦ జీమూతంబుల్
పూనిక నలమిన యనువున, వానరులం జుట్టి గడఁక♦వర్ధిల్లంగఁ ౧౪౫

కే॥ హనుమని భుజములపై శ్రీ, వనజదళాక్షుండు వాలి♦వరతనయునిపైఁ
గొనకొని లక్ష్మణుఁ డెక్కెను, ఘన సమరోత్సాహ విధము♦కడలుకొనంగఁ.

కే॥ వారల భుజములపై న, వ్వీరవరులు విండ్లుదాల్చి♦విశ్రుత ఖగరా
డ్రోరాజులపై రాజిలు, నారాయణ రుద్రులనఁ ద♦నర్చిరి కలనఁ. ౧౪౬

క॥ బలిముఖ సేనావీరులు, మలలు తరులు గొనుచు మాఱు♦మలయఁగ దారిం
దిలకించి రాఘవుఁడు వెను, కల నుండఁగఁగోరి పలికెఁ ♦ గారణఫణితిఁ. ౧౩౯

ఆ॥ క్రూరుఁ డింద్రజిత్తు ♦ ఘోరాస్త్రములు వీడ, సాగునేని మీర♦లాఁగ లేరు
చోటు మాకు విడిచి♦చూచుచునుండుఁడు, వినుత లొందుమార్పు♦వింటినేర్పు.

ఆ॥ అనిన రాము పలుకు ♦ లాలించి కపివరు, లచ్చినిలిచి రంత ♦ నధిపసుతులు
నిశిత విశిఖ నిచయ♦నిర్ఘాత వర్షంబు, కురిసి రమరవైరి♦కోటిమీఁద. ౧౪౦

మ॥ త్రుటిలోఁ దమ్ము గవించు నా దనుజ సం ♦ దోహమ్ము నాశమ్ము సెం
దుటకై చూపిన రామ లక్ష్మణ ధను ♦ ర్దోర్దండ పాండిత్య సం
ఘటనం బేమని చెప్పవచ్చుఁ గనక ♦ త్రస్మాభృ ద్ధనుర్ముక్త ధూ
ర్జటి బాణ త్రిపురాసురాలిక్రియ నా ♦ శంబయ్యెఁ దత్సైన్యముల్.

—: తన సైన్యముపాటు నింద్రజితుఁడు కాంచుట :—

చ॥ శవములు కుప్పలై పడెడు ♦ చందముఁ దెల్పఁగవచ్చుఁగాని వీ
రు వడిరి వారు కూలిరని ♦ రూఢిగఁ జెప్ప నశక్యమైన రా
ఘవుల పరాక్రమ క్రమము ♦ కంటికిఁజెప్పలు పెట్టకుండ నా
హవమునఁ గాంచుచుండె నమ ♦ రారి శరాసన మూని తేరిపై. ౧౪౩

చ॥ కరులు మరించె నంచుఁ దుర ♦ గంబులు గూలినవంచు స్యందనో
త్కరములు నుగ్గులయ్యెనని ♦ కర్బురవర్గము నీల్గెనంచు నా
యరదము పోవఁ ద్రోవ గన ♦ దంచు నభస్థలి నంటు ప్రేత భూ
ధరములఁగాంచి హా యని వి♦తాకు గడించుఁ దపించు దూపిలుఁ. ౧౪౪

చ॥ సమరము సేయుచున్న నెఱ ♦ బాణలో యిద్దఱె చచ్చువారొ ని
క్కముగ వచింప నాఱుపది ♦ కాఁదగు వెల్వలు; శాపశక్తిచే
నమరవిరోధి సేనల ల ♦ యంబొనరించిరి చాపశక్తిచేఁ
దుమురొనరింపలేద యిది♦దోర్బలమో? మఱి యింద్రజాలమో? ౧౪౫

మ॥ శరవర్షమ్మును గాంచు రక్తనదులం♦జిక్కంగఁ జూచుం గళ్ళే
బర శైలమ్ములఁ గాంచుఁ గూలిన కరి ♦ వ్రాతంబు నీక్షించు నొ
డ్డొఱకంబై పడు వాజిరాజిఁగని ని ♦ ట్టూర్చుక్ రఘుస్వామి సుం
దర బాహు ద్వయిఁ గాంచు దానవ మహాం♦తంబుక్ విలోకించుచుక్.

చ॥ శిరముల కొండలం గనును ♦ చెండిన ముండములక్ గణించుచుక్
గొఱివులపోల్కి నాల్కలిడు ♦ కోలలఁగాంచు మరించువారలం
బొరిపొరి గాంచుఁ దేరుల స ♦ ముద్ధత దంతుల వాజుల భటో
త్కరముల వేయిటిం దొలిచి ♦ దాఁటు శరాశుగ పద్ధతిం గనుక్. ౧౪౬

చ॥ అఱువది వెల్లువల్ వయిచు ♦ నమ్మ్మిలు చక్ర గదాసి కుంత తో
మరములు ఫెళ్లు ఫెళ్లుమని ♦ మ్రగ్గుచు వేణువనంబు గాలు వై
ఖరిగొని తారసిల్లకయె♦కాడ్పడుచుండుట దైత్య సైన్యముల్
ధరణిని వ్రాలుచుండుటయుఁ ♦ దక్కక రావణి కాంచె నాజిలో. ౧౪౮

చ॥ కడువులు మోఁదికొంచుఁ జని ♦ కాంతులపైఁ బడి దానవాంగనల్
తడఁబడ నేడ్చుచుండు సిన ♦ దంబు వినెక్ రదపంక్తి గీఁటుచుఁ
బుడమి శిరంబు లూడిపడ ♦ మొండెములాడుచు నుంటఁజేసి య
క్కడ దిగ వీలులేమిఁ బయిఁ ♦ గ్రాలు ఖగంబులఁ గాంచె నయ్యెడన్. ౧౪౯

ఉ॥ సింగము లెట్టు లట్టడరి ♦ చెచ్చెర నాజిఁ జరించుచుండు నా
యంగద మారుతాత్మజుల ♦ యాశుగపద్ధతిఁ గాంచలేమి నిం
దంగద వాయుజుల్ బవ్వు స ♦ హ్రసగణంబులు క్రుమ్మరంగ ని
ల్వంగను చోటులేదు నరు ♦ లం గన నిద్దఱొకో కలారనున్. ౧౫౦

ఉ॥ మోదరవంబు సేయు సుర ♦ ముఖ్యులఁ గాంచును వారికేల నిం
పాదిగనున్న పుష్పములు ♦ నారయు స్వీయ భుజంబులం గనున్
జాదుగఁ జూచుమేర గనఁ♦జాలిన పీనుఁగు తిప్పలం గనున్
వేదుఱుగన్న వానికియ ♦ వీక్షణసేయును దిక్కు లన్నిటిన్. ౧౫౧

తే॥ లెక్కకును మీఱి కూలిన♦రక్కసులను, కోరి కాంచియుఁ బొతిన♦కోఁతిమూఁక
శక్రజిద్భీతి కలఁకయు♦జూఱకునికి, దురము పొనరించు నాసతో♦మరలదయ్యె.

—: హనుమని సింహనాదము :—

ఉ॥ బృందములైన యాఱుపది ♦ వెల్వలు నాల్గువిధాల సైన్యముల్
క్రమ్మదఁగ రాఘవేంద్రుల ప ♦ రాక్రమ పద్ధతిఁ గాంచి యంజనా
నందనుఁ డుల్లసిల్లి జత ♦ నంబున బావువు లప్పళించి యా
నందముతోడ భీకర ని ♦ నాద మొనర్చె రిపుల్ దిగుల్గొనన్. ౧౫౩

ఉ॥ కొందఱి గుండియల్ వగులఁ ♦ కొందఱి గూబలు వ్రీల ధాత్రికిన్
స్యందనమందునుండి దిగఁ ♦ జాటిరి కొందఱు కేలఁ గైదువుల్
కిందికి జాఱ విహ్వలతఁ ♦ గీడ్పడి వ్రాలిరి లంకలోని వా
రెందఱో నెత్తురుగక్కి గతి ♦ యించిరి మారుతి సింహ గర్జనన్. ౧౫౪

ఉ॥ కోఁతి యొకండొనర్చు పెను♦కూఁతకు జంకిన పందలార! మీ
చేఁతలు తెల్లమయ్యె నిఁకఁ♦జెప్పెడిదేమి? నశించినారలే;
ఈఁతకు మించి లోఁతుగల ♦ దే? యని రావణి ముందువోవఁగా
బ్రాఁతిగలట్టి కొందఱొగిఁ ♦ బ్రాపుగ వచ్చిరి ధీర చిత్తులై. ౧౫౫

—: లక్ష్మణుఁడు రాము ననుజ్ఞ గొని యింద్రజితునితోఁ బోరుట :—

శా॥ కేలఁ నజ్య శరాసనంబు వెలయం ♦ గీలించి సౌమిత్రి య
వ్వేళఁ రాముని గాంచి మ్రొక్కి సురజి ♦ ద్వీగుండు ఘోరాహి సా
శాలిం గట్టుడు సత్త్వహీనతను సై ♦ న్యశ్రేణిఁ గావంగలే
కాలంబందున నోడినాఁడనను పే ♦ రయ్యెం ద్రిలోకంబులఁ. ౧౫౬

శా॥ ఈవే కన్గొనుచుండ నాశరముచే ♦ నీదైత్య మస్తంబు నీ
దేవవ్రాతము మెచ్చుఁ ద్రుంచి పెను ధా ♦ త్రిం జేర్పకున్నఁ భవ
త్సేవాకార్య మదెట్లు సార్థకమగున్? దీవ్యద్గతుల్ దక్కునే?
నా వంకం గల నిందయుం దొలఁగునే? నాణెంబు సిద్ధించునే? ౧౫౭

క॥ ఈ సోఁకుఁ జంపనేనిఁ, నీ సేవాఫలము నాకు ♦ నెగడదు నరకా
వాసంబు చెందువాఁడను, నీసదమల పదములాన ♦ నిక్కము రామా? ౧౫౮

తే॥ అనిన పల్కులు విని సుర♦లలరినారు, జగములెల్లను మిక్కిలి♦సంతసిల్లె
ధర్మదేవత మోదించె♦ధర్మరాజు, పొంచి మించి యదను పరీ♦ష్కించుచుండె.

చ॥ అనఘుఁడు సుందరస్మిత ము ♦ ఖాంబుజుఁడై తన తమ్ముఁగాంచి యీ
దనుజ వరేణ్య సూనుని వ ♦ ధంబునకుం దొరకొన్న వాఁడ వి
ప్పని కనువైన బుద్ధి బల♦భాగ్యము లందితి రక్షణంబు శి
క్షణ మొనరించు విష్ణువును ♦ శంభుఁడు నీకిల సాటి యీఁడురే? ౧౬౦

తే॥ నయము నీకగునట్ల యొ♦నర్పుమనుడుఁ, జెలఁగి సౌమిత్రి కడఁకతోఁ♦జిందమొత్తె
నంగదుఁడు రథ్య సింహంబు♦లడలిబడల, బొబ్బవెట్టి శంఖమ్ము రా♦ముండు నూఁదె.

తే॥ శూల కుంత గదా భిండి♦పాల ముసల, ముద్గరాదిక సాధన♦ములను వాన
కరణిఁ గురిసి దైత్యులు భూమి♦కళవళింప, ముసరికొని లక్ష్మణుని చుట్టు♦ముట్టినారు.

తే॥ లక్ష్మణుని శిత ఘోర భ♦ల్లములవలన, నింగినుండి రాలెడి బుక్క♦నికరమట్లు
పలపలన రాలి తునియలై♦పడ రణస్థ, లంబు సాధన ఖండ మ♦యంబ యయ్యె.

తే॥ ఒక్క తొడుగున నేయు శ♦రోత్కరమున, వేయి యరదంబు లిరుసులు♦విఱిగి కూలు
తురగములు చచ్చు సారథు♦లురలుచుండ్రు, రథికశిరములు నెవయు వా♦రణములవియు.

తే॥ విఱుగుఁజట్టముల్ చక్రముల్ ♦విఱుగువిండ్లు, విఱుగు సైంధవముల కాళ్లు♦విఱుగుడాళ్లు
విఱుగు గొడుగులు బొమిడికల్ ♦విఱుగు మురజ, భేరి కాహళాదికములు♦విఱుగుచుండు.

తే॥ ఇట్టి యరదంబు లివి వీరు♦లిట్టివారు, వాజులిట్టివి యిట్టివి♦వారణమ్ము
లనుచు నేర్పఱుపఁగ రాక♦యవని ఛిన్న, భిన్నములుగఁ దార్మాఱయి♦విఱిగి కూలె.

తే॥ తెగి శరంబులతో నింగి♦కెగసి చన్న, యువక శిరములు తండ్రుల♦యొడలయందు
పడియె జనకుల శిరములు♦కొడుకులున్న, యరదములయందు వినిమయ♦మందఁబడియె.

తే॥ శర శరాసన యుత హస్త♦సముదయంబు, త్రెవ్వి రక్త హ్రదంబులఁ♦దేలియాడ
శృంగములతో జలధి సంచ♦రించుచుండు, చొబ్బిమీలు ప్రకాశించు♦చొప్పుదోఁచె.
తే॥ క్రూర నారాచములు త్రుంచి♦త్రోయుచుండఁ, గెరలి పడు గొడుగులును కె♦
క్కెమ్ము లడిద
ములును రక్తవాహినిలోన♦మునుఁగుచుండు, పలు వగల జల పక్షుల♦పగిదిఁదోఁచె.
తే॥ కంబళమ్ము లమ్ములు విండ్లు♦కైదువులును, సిడము లింధనములుగాఁగఁ♦బడసి వీర
వర రుషా దృశాగ్ని నుడికి♦పక్వమైన, ప్రేతములఁ బ్రీతితోఁ దినె♦భూత గణము.
తే॥ కొన్ని చక్రముల్ విఱుగంగఁ♦గూలెఁగొన్ని, త్రాళ్లు తెగగుట్టములుజాతి♦రక్త పంక
మందు మునిఁగెను సారథుల్ ♦వ్రఁందఁ గొన్ని, పరుగులిడె నరదము లిచ్చ♦వచ్చు పగిది.
తే॥ మినుకుచుండు మణుల కాంతి♦నెనసి రక్త, పంకమునఁ బూఁడి యెట్టిని♦ప్రభలుచిమ్ము
రథ నికాయముల్ మారుతి♦రాఁజఁబెట్ట, మంకు లంకలో భర్మ హ♦ర్మ్యములఁబోలె.
క॥ శ్రీరాముఁడు హనుమంతుని, ప్రేరేఁచుచు నపుడు బాణ♦వృష్టిం గురియ్
దేరులు పొడిపొడియై భువిఁ, దీఱఁగ రావణికి నొక్క♦తేరే మిగిలెన్ ౧౨౩
క॥ పలు మెకములఁ బూన్చిన రథ, ములు రథికులతోడఁ గూడఁ♦బుయిలోడిన వా
రలఁ గని కుత్సించుచు నో, టిలక దనుజ విభు సుతుండు♦పెక్కునఁ బలికెన్ ౧౨౪
చ॥ ఇరువురు కూడి పోరెదరో? యేపున నొక్కరె పత్తురో? చమూ
త్కరములతోడుతం దొడరి ♦ కాలుని ప్రోలికిఁ బోవఁజూతురో?
యిరవుగ నిచ్చగించినది ♦ యేదియొ తెల్పిన నట్టి తీరున
దుర మొనరింతు నంచలుక ♦ తో నన లక్ష్మణుఁ డంత నిట్లనున్. ౧౨౫
చ॥ అడిద మొ కార్ముక మ్మొ మతి ♦ యాయుధ మెయ్యది యి మ్మొ దానినే
వడిఁగొనిరమ్ము నిన్నెదిరి ♦ ప్రాణము తీయఁ బ్రతిజ్ఞ చేసితిన్
జెడు తెరువైన మాయలిఁకఁ ♦ జెల్లవు నిక్కపు బీరమున్న చో
బడిబడి డాఁగ కెచ్చటికిఁ ♦ బాఱక నిల్వుము నీచ! నావుడున్. ౧౨౬
చ॥ జనకుని తమ్ములం దొలుతఁ ♦ జంపిన రాముసి వెన్కఁ జంపెదన్
దునిమెద నిన్ను మున్నుగనె ♦ దోర్బల సంపద మీఱి నట్టు లేఁ
జెనకి వధింపనేని దశ ♦ శీర్షుని పుత్రుఁడ నైతిసన్న యీ
ఘనతయు నాకుఁ దక్కునె? జ ♦ గంబులు దీనికి నమ్మతించునే?. ౧౨౭
క॥ లక్ష్మణ! నాశరములకున్, లక్ష్మణముగఁ జేసి నిన్ను♦లలిఁ గూల్చనిచో
లక్ష్మి వరించునె నన్నున్, లక్ష్మణ నామంబు సార్థ♦లక్ష్మం బగునే?. ౧౨౮
క॥ అఱువది వెల్వల సైన్యము, లటిమఱిఁ గావించు మీర♦లడలుచుఁ జూడన్
నుఱిమెద డెబ్బది వెల్వలఁ, గొఱవడు మీ జీవములను♦గ్రోలెద నవలన్.

ఉ॥ కాను ఖరుండ దూషణుఁడఁ ♦ గాను త్రిశీర్షుఁడఁ గుంభకర్ణుఁడక్
గాను జగంబు గెల్చు దశ ♦ కంఠుని పుత్త్రుఁడ వీరసింహుఁడక్
మానవులార! తమ్ముల్లకు ♦ మా పినతండ్రులకుఁ ద్వదీయమా
శోణితమందు తర్పణము ♦ సుద్దిగఁ జేయుఁగఁ బూని వచ్చితిక్. ౧౮౦

ఉ॥ నావుడు లక్ష్మణుం డను మ ♦ నంబునఁ దర్పణ చింత నూనితే?
చావఁగనున్నవారికిని ♦ చచ్చినవారికి నెల్లవారికిక్
నీవొనరించు వారలకు ♦ నీకు విభీషణుఁ డున్న వాఁడిటక్
జీవన తర్పణంబు దయ ♦ సేయుగఁ దద్వ్యసనంబు మానుమా. ౧౮౧

సీ॥ అమదు మనసు మండ♦నసురేంద్ర నూనుండు, పాలకడలిఁబోలి♦పరవియున్న
యుగచర వరులపై♦నంగదుపై మారు, తాత్మజుపై లెక్క♦కడఁగరాక
చిటచిటఁ బెటపెటఁ♦జిటిలుచుఁ బోవు మా, ర్గణముల నేసి సం ♦ గ్రామ భూమి
శరమయంబుగఁ జేసి♦సౌమిత్రిపై రామ, విభునిపై బెడిదంపు♦విశిఖ తతుల

తే॥ నాటనేసి గర్జించె న♦ప్పాట వాని, కార్ముకము మండలాకృతిఁ♦గాంచియుండెఁ
గేలుదోయి వడింగాంచి♦ఖేచరులును, అనిమిషాక్షంబులం గేల♦నదిమికొనిరి.

తే॥ లక్ష్మణుండు ప్రత్యస్త్ర బ ♦ లంబువలన, వాని శరవర్ష మడఁగించి♦వ్యర్థపఱిచె
వెడఁగువాని యసత్యవా♦గ్బృందములను, ప్రాడ్వివాకుండు నేర్పున♦వ్రాల్చు పగిది.

ఉ॥ ధర్మముకాని హేతువు ను ♦ దారుఁడు రాముఁడు గౌరవించుచుక్
గార్ముక మెత్తఁడయ్యె దశ ♦ కంఠకుమారుని పైని; లక్ష్మణుక్
వర్మముపోల్కిఁ గావ నెడఁ ♦ బాయక ప్రక్కన నిల్చియుండె దు
ష్కర్మము సాధుకర్మమును ♦ సంగరరంగము నాక్రమింపఁగక్. ౧౮౪

ఉ॥ వాఁడి శరంబు లొండొకటి ♦ వారక తాఁకి జ్వలించుచుండుటక్
మూఁడెను శైలవర్గములు ♦ మూఁడెను చాల్పుగఁ బైఁడి మేడలుక్
మూఁడెను సాగరంబులును ♦ మూఁడెఁ జరాచర జీవరాసులుక్
మూఁడెను దానవావళులు♦మూఁడెను వానర సైన్య సంతతుల్. ౧౮౫

మ॥ శరవర్షంబు నడంచి లక్ష్మణుఁడు పం ♦ చాస్యంబులక్ డొక్కుమ్ముక్
మురియల్ సేయఁ గళావిహీన రవినాఁ ♦ బొల్వొంది యింద్రారి య
య్యురదంబందున నిల్చి శత్రు బల సం ♦ హారంబు గావించుచుక్
మొరయించెం దన చింద మంగదు మరు ♦ త్పుత్త్రుక్ వెసారించుచుక్.

శా॥ చిందంబొత్తిన వాని కంకటము వి ♦ చ్ఛేదంబు గావించుచుక్
జందం బొప్పఁగ లక్ష్మణుండును ధను ♦ ష్టంకారముంజేయ నా
నందాశ్రుల్ తొలఁకాడఁ జిర్నగవునక్ ♦ గాకుత్థ్సవర్యుండు సై
గం దెల్పక్ భువనంబులెల్లఁ బగులం ♦ గర్జించి రవ్వానరుల్. ౧౮౭

శా॥ జీమూతంబుల డాఁగె రావణి కడుఁ ♦ శీఘ్రంబునఁ రాఘవ
స్వామిం గాంచి సుమిత్రపట్టి యితనిం♦జక్కాడకే వీడినఁ
నేమం బింతయులేక వానరతతిఁ ♦ నిర్మూలమే సేయు నీ
పాముం బోలిన క్రూరుఁ డ్రుంచెదను నా ♦ బ్రహ్మాస్త్ర యోగంబునఁ.

మ॥ అని పల్కఁ రఘురాముఁ డిట్టులను బ్ర♦హ్మాస్త్రంబు సంధించి యే
సిన లక్ష్యం బెదిలేమి లోకములు ని♦శ్శేషంబు గావించుఁ గా
వున నస్త్రేయుట పాడిగా దొకనికై ♦ పూన్కిఁ జగన్నాశముఁ
బొనరింపం దగునయ్య? మానుమన నా ♦ పుణ్యాత్ముఁడుఁ మానుడుఁ.

చ॥ మొఱఁగిన మేఘనాదుఁడును ♦ భూపతి పుత్రుల భావనంబు లో
నెఱిఁగి విరించనాస్త్రమునె ♦ యేయఁదలంచి యధర్మయుక్తిఁ జా
గఱి యొనరింప నీకరణి ♦ కాదని యచ్చటు వీడి లంకకుఁ
వెఱచిన చంద మొంది కపి ♦ వీరులు చూడఁగఁ బాఱె నెవ్వడిఁ.

చ॥ చదలఁ బురంబుత్రోవ వెన ♦ జాఱిన రావణిఁ గాంచి వానరుల్
కదనము సేయజంకి తన ♦ కాళ్లకు బుద్ధి వచించెనంచు స
మ్మదమునఁ గేక వెట్టి రప ♦ మార్గము వట్టిన కీశవర్గముఁ
బదపడి వచ్చి యాడుచును ♦ పాడుచు గెల్వి వహించె నుద్ధతిఁ. ౧౯౧

చ॥ చిలికిన పాలసందరము ♦ చెన్నునఁ జాలఁ గలంక నొంది కీ
శుల రఘువర్యులఁ దనుమఁ ♦ జూచి విధాతృశరంబు మున్నుగాఁ
దలపడి వీడఁగాఁ దలఁచి ♦ దైత్యుఁడు పోవు నెఱుంగలేక యా
జలజ హితాన్వయుల్ దనుజు♦సంగతి యేమఱి నంగరస్థలిఁ. ౧౯౨

తే॥ వాహనంబులపై నుండి♦వసుధకు దిగి, తూణ కార్ముక కవచముల్ ♦తోఁగి విశ్ర
మంబు గొనిరి వారల విక్ర♦మంబు మెచ్చి, చదలనుండి వేల్పులు పూలు♦చల్లినారు.

తే॥ కపుల కోలాహలము మింటిఁ♦గలఁతవెట్ట, నచట నుండుటకును నిర్జ♦రారి తొడఁగి
నలువశర మేయుటకు సహ♦నంబు సేయ, లేనివానికై వడిఁ గ్రుంకె♦భానుఁడపుడు.

తే॥ అగ్గలిక బవరము సేసి♦యలసియున్న, దడములకు వలసిన యంత♦కుడుపు లేదు
కణఁకఁ దెప్పింపుమా విభీ♦షణ ! యటంచు, జానకీజాని చేసె నా♦జ్ఞాపనంబు.

తే॥ చిత్తమని తగువారలఁ♦జేర్చికొనుచుఁ, గడలి దాఁటిచనియె నొక్క♦గడియలోన
ధాతృకుల కలశాబ్ధి చం♦ద్రముఁడు; పిదప, రామచంద్రుండు లక్ష్మణ♦స్వామిఁ గాంచి.

తే॥ ఒనర దివ్యాస్త్రములను వి♦ధ్యుక్తవిధుల, నర్చనము సేసి యేయుట♦యంచితమగు
నరిగి వచ్చెదఁ బూజకు♦నంతదనుక, సైన్యములఁ గావుమని రణ♦స్థలిని వీడె. ౧౯౩

తే॥ జనకుఁగని యింద్రజిత్తాజి♦జరగుటయును, వారు బ్రహ్మాస్త్రమును విడు♦వంగనుంట
దెలువ నిశ్చేష్టుఁడై చేయఁ♦దలఁచినట్టి, కార్యమెదియని తను దశ♦కంఠుఁ డడుగ.

తే॥ చంపనెంచిన శత్రులఁజంప వలను, గలుగ మానకుమంచు విజ్ఞులు వచింత్రు
అట్లుచేయుట మానవులరయరాక, నలువశర మేయఁబూనితినయముతోడ.

ఆ॥ వార లెఱిఁగిరేని ప్రత్యూహమున నడఁ, గింత్రు చంప నిచ్చగింత్రు వేల్మి
చేసి మఱుఁగునుండిచెడు తపోబలుల జీ, వముల క్షణములోనఁబాపు టురవు.

క॥ నను వారు మఱచునట్లుగ, దనుజ నికర మంపుదేనితరువాతనె నా
పని తడఁబడక ముగియునన, ననియె మహోదరునితో దశాస్యుండు వెసన్. 100

క॥ ఘోరాకారులు త్రిశూల, ధారు లకంపనుని దొట్టిదైత్యగణముతోఁ
బోరికిఁజని నరవానర, వీరుల జీవములఁ గొల్లవెట్టుము కడిమిన్. 101

తే॥ గొప్పమాయలు పన్ని రథక్రోగణమున, కిమ్మునుగాఁగ గాఢాంధకారమ్ముగూర్చి
సంగరస్థలి రామలక్ష్మణులఁ గూల్చి, నాకుఁ దోడ్పడి పెక్కుమన్ననలఁగొనుమ.

తే॥ అనుడుఁ దన్నెప్పుడంపునాయనుచునుత్స, హించుచున్న మహోదరుఁడెక్కెఁదీరు
కొండఁజుట్టిన గౌరులకొమరు దాల్చి; సోకుమూఁక దైత్యాన్వయుఁజుట్టి వెడలె.

—: మహోదరుని యుద్ధము :—

తే॥ కన్ను మేర దూరము కరిఘటలుపోయెఁ, బరుగువాఁజెఁ దేరులు లెక్కపక్కలేక
త్రోవ యశ్వమయంబయితోఁచె సుభట, వర్గమా నేలయూనినపగిది నుండెఁ. 102

తే॥ సాధనములును నిశితదంష్ట్రలును భూష, ణములు వెన్నెల లెండలుక్రమము చెడక
కాయఁ గోడెల గుంపులకరణి నడచె, దైత్యగణములు కలనికిధాతి యదర.

తే॥ క్రిక్కిఱిసిన పెక్కెంబులునిక్క గగన, మెల్లఁగప్పుచు గాలికిమెల్లఁ గదలి
జలదములు పలపల రాలఁగలఁచివైచె, నజుని కన్నులఁ గప్పెనురజము రేఁగి.

తే॥ద్విరదపర్వతములనుండిదిగుచునుండు, మదఝరంబులుహాయఘేనమహితములయి
వెడలి యడవుల తరుశిలావితతిఁ ద్రోచి, కొనుచుఁ బాఱి కలసిపోయెవనధియందు.

క॥ మెఱపులు మెఱసెను పెదవులు, గొఱుకు కఱకు సోకుమూఁకకుడిచేతులలో
నెఱసిన యాయుధములు నెఱిఁ, గఱికఱి మిడుఁగుఱుల రాల్చిక్రందుకొనంగన్.

తే॥ అసురవిభుఁడు పంపిన చతురంగ బల గ, ణంబు లంకాపురంబు ద్వారంబుమెల్ల
వెలివిడుట చూడఁ దొల్లి నబ్ధిజలమెల్లఁ, ద్రావి తఱిచూచి వీడినతపసిఁబోలె.

తే॥ శంఖ కాహళ భేరికాస్వనము వీర, నినదమును గుణరుతి రథనేమిరవము
గీఁకలును సకిలింపులుకెరలి లోక, గర్భువలె నడంచికొనె జగంబునెల్ల. 103

ఉత్సా॥ సేన ముమ్మరముగఁ గలను చేరెఁ బ్లవగబృందమున్
బూని యతిశయించి డాసెఁ బోరుసేయ దైత్య నం
కానమేయు నంపగములఁ దరుల గిరుల నడ్డుచున్
వానరాలి కినిసి కెరలి వారి కడఁక మానిచెన్. 104

ఉత్సా॥ శిలలను గుఱిచూచి వైచి ♦ చెలఁగు కపుల తాతికిఁ
నలుగు రైదుగురుగ నలఁగి ♦ నాశమైరి రక్కసుల్
కలభములు గుఱ్ఱాలు గూలెఁ ♦ గఱకుసోఁకు క్రైదువుల్
మలయదాఁకఁ గీశచయము ♦ మడిసి పడియెఁ గుప్పలై. —౨౧౨

ఉత్సా॥ పరశు శూల ముసల భింది ♦ పాల దండ వలయ ము
ద్గర ముసుండి కుంత ఘన గ ♦ దా పృషత్క పాశ తో
మర నికాయములును మించి ♦ మర్కటములు వైచు పెం
దరుల గిరుల నుగ్గుచేసి ♦ ధరణిఁ ద్రోచెఁ గీశులఁ. —౨౧౨

ఉత్సా॥ మెఱుఁగు టాయుధముల నొడువు ♦ మీఱి వైవఁ బ్లవగముల్
కఱకు సోఁకు మూఁక యెదుటఁ ♦ గడఁగి నిలువ నోపమిఁ
వెఱచి పాఱె రక్త నదులు ♦ పీన్గు తిప్ప లడ్డమై
తఱుమ వీలు గాకపోయె ♦ దైత్య జనుల కయ్యెడఁ. —౨౧౩

తే॥ సమర భూమిని మరణించి ♦ యమరభూమిఁ, జొచ్చి వేలుపులైన కీ♦శులను గూడి
చిర మభిలషించు కోర్కలు♦ చెల్లె ననుచు, నలమికొని తిరిగిరి మేన♦ కాదు లెలమి

తే॥ క్రూర హింసయే నై జవా♦గుణము గాఁగ, ధర్మమార్గంబు ద్రొక్కని♦దనుజవరుల
మేటి సురలుగఁ జేయు సా♦మిత్రిశరము, కంటెఁ బావన వస్తు వొ♦క్కండు కలదె?

తే॥ విక్రమంబున నూర్మి ళా♦విభుఁడు దురము, సలిపి యామ్యాస్త్రమున దైత్య♦సంఘ
స్వర్గమున కంప నచ్చట♦స్థలము లేక, నింగియెల్లను వారయై♦నిండినారు. [ములను

—: ఆంజనేయుండు కుంభకర్ణుని వజ్రదండము గొని దైత్యుల నుఱుమాడుట :—

క॥ అమరులఁ దఱిమిన యది లో, కములఁ నలఁచిసదియుఁ గుంభ♦కర్ణునిచేత
సమరముల వెలయునది యగు, సుమహిత దండమును వాయు♦నూనుఁడు గొనియెఁ.

ఉ॥ మేరు సమానధీరుడు స ♦ మీర కుమారుఁడు వజ్ర దండముఁ
దీరుగ హస్తమందున గ ♦ దించి మహోద్ధతి విక్రమించె దు
ర్వార కృశానుకేతుఁడొ ప్ర ♦ భంజనుఁడో లయకాల రుద్రుఁడో
వారని కోప భీకరత♦వచ్చిన కాలుఁడొ యన్న నైవడిఁ. —౨౧౦

క॥ వీరుల శీర్ష ంబులపై, వారణ కుంభముల మీఁద♦వారువములపైఁ
దేరులపైఁ జెలఁరేఁగెను, మారుతి యెల్లెడలఁ దాన ♦ మలసి హరిక్రియఁ. —౨౧౧

క॥ అడరిన వారల నగ్గము, పడువారల నలఁచి త్రొక్కి ♦ బవరపునేలఁ
గడు బీభత్సం బొనరిచి, పొడవడఁచెఁ ద్రివిక్రమేశు ♦ పోల్కిఁ జెలఁగుచుఁ. —౨౧౨

చ॥ కనుల శిరంబులం జెదరి ♦ కాంతులు చిందిన మూ క్తికంబులఁ
దిరమగు మేని కళ్కు వడి ♦ దేర నభంబును దాఁకు నున్నతిఁ

బరఁగె మరుత్సుతుండు లయ ♦ వాయువు వీవఁగ ఋక్షజాలముల్
తరణి విధుండు సంతతము♦తా రెడి మేరువుమూడ్క నొప్పుచుఁ. ౨౨౩

చ॥ బలితపుఁగేల దండమును ♦ బాఢముగా ధరియించి మేదినిఁ
బలముగ మోఁదు చాడ్పునను ♦ బాఁదుచు దైత్యులు చాఁపకట్టుగఁ
నలఁగి ధరిత్రిఁ దాఱఁగ గ ♦ ణంబులుగా రథ దంతి వాజులఁ
నలినలి నజ్జు నజ్జుగ నొ ♦ నర్చి చలం బెసలార గర్జిలెఁ. ౨౨౪

క॥ నదులైన శోణితంబున, మద గజముల బురదచేసి ♦ మారుతి కాలఁ
మదయుతులం దాటించుచు, మదమెత్తిన దిగ్గజంబు♦మాడ్కిం దిరిగెఁ. ౨౨౫

ఉ॥ కోడెల చందమొంది రథ ♦ కుంజర వాజుల మీఁద వచ్చుచుఁ
బోఁడిమి చూపి పెక్కురణ ♦ ముల్ పొనరించి జయేందిరా సతిం
గూడిన వారలఁ దనుజ ♦ కోటుల దండముతోడ మోఁది యిం
కేడది లంక లంకె యని ♦ యేడ్తెఱఁ బంపెను స్వర్గ సీమకుఁ. ౨౨౬

తే॥ భానుపుత్ర కుముద నీల ♦ పనస జాంబ, వర్దజాంగదాదులు రణా♦వనిని చొచ్చి
దైత్య సేనాపయోధిలోఁ♦దవిలి యీఁదు, చుండి రెఱుఁగక తమలోన♦నొకరి నొకరు.
తే॥ లెక్కలేని రక్కసులను ♦ చిక్కనంత, వఱుకు దుక్కిదుమారంబు ♦ నెఱయఁజేసి
యుగ్ర నరసింహక్రియ రేఁగి♦యున్న గాలి, పట్టి యారణస్థలి నకం♦పనుని గాంచె.

—: హనుమంతుఁ డకంపనుం జంపుట: —

తే॥ గాడిదలు వేయిపూన్చిన కనకరథము, పైని విలుపూని వెలుఁగొందు♦దానవుం డ
కంపనుఁడు పూర్వమున జగ♦త్కంటకుండు, తారకుండు కుమారుచే♦దోరినతఁడు.
తే॥ ముగురు మూర్తులు మఘవుండు♦ మొనసివచ్చి, తాఁకిననుప్రాణములఁగొను♦దంట
గలుగు నీకోతి కనుచు న♦కంపనుండు, వీనిఁ దెగటార్పఁగా నేది♦వెరవటంచు. [తనము
తే॥ అడ్డుపడకున్న చో రాక్ష♦సాంతకుఁడయి, వసుమతి నదైత్యముగఁజేయు♦వాఁడు
చంపవలయున యనుచు న♦కంపనుండు, దర్పమున నంపవానతోఁ♦దారసిల్లె. [వీఁడు
తే॥ మొగులుతో నగ్నియును గాలి♦తగులుపగిది, బలముతో నకంపనుఁడుత♦న్నలమునంత
వజ్రబాహుండు మారుతి♦వజ్రదండ, మమరఁద్రిప్పెను దనుజ ము♦ధ్యంబునందు.

ఆ॥ అసురు లేచి యేసి ♦ విసరి పొడిచి త్రెంచు, వీరసాధనములు ♦ విఱిగిరాల
దనుజ తనువు లురల♦దండంబు ద్రిప్పుట, హనుమ కపుఁడు చాల♦నలవుపడియె.
ఆ॥ విలయ పవన హతికి♦వీఁగని మేరువు, కరణి నిలుచు హనుమ ♦ కఱకుసోఁకు
మూఁక చూచుచుండఁ♦బోకార్చెఁ దుంగమా, ఱంగ తురగ రథ క♦దంబకముల.
ఆ॥ నేఁడు వీని సురల ♦ నెలవున కనిపి రా, ఘవుల నోర్చి పంక్తి ♦ కంధరునకు
జయము గూర్చి యమర ♦ జాల కష్టమ్ములఁ, నిలుపువాఁడ ననుచు♦నిక్క యసుర.

ఆ॥ కటము లదరఁ బండ్లు♦పటపటఁ గొఱుకుచుఁ, గనులఁ బొగలు నగ్ని♦కణము లురల
రథము తోలఁ బంచి♦రాక్షస వీరుండు, హనుమఁ జేరుచుండ♦నతఁడు డాసె.

ఆ॥ పిడుగు గముల యట్లు♦మిడుఁగుఱుల్ కెలఁకుల, రాల్చునవి సురాళి♦రక్తములను
చవి యెఱింగినట్టి♦శరరాజముల నకం, పనుఁడు హనుమ యురము ♦ వగులనేసె.

ఆ॥ వాతనెత్తు♦రొలుక వాయుపుత్త్రుఁడు సొమ్మ, సిల్లి యించుకంత♦సేపులోనఁ
దేఱి తేరితోడ♦సారథిఁ జదిపిఁ గా, డిదలఁ ద్రొక్కి త్రొక్కి♦ప్రిదుల నలఁచె.

ఆ॥ వీనితోడఁ బెనఁగి♦వింటితో గెలుచుట, కడిఁది యనుచు నయ్య♦కంపనుండు
విశ్వకర్మ యొనఁగు♦వీరదండము కేలఁ, గొనుచు దూఁకి డాసె♦హనుమపైకి.

క॥ ఇరువురుఁ గుడియెడమలుగాఁ, దిరుగుచు డాయుచును పొంచి♦తెగువకు వెరవుం
బరికించుచుఁ బొయుచు బడిఁ, దఱియుచు దండములతోడఁ♦దాఁకిరి పెలుచన్.

క॥ తడవిరి తట్టిరి నిక్కిరి, యడఁగిరి వ్రేసిరి తొలంగి♦రార్చిరి భుజముల్
మడిచిరి విడిచిరి పొడిచిరి, కడిమిని ప్రకటించి సమము♦గాఁ బోరిరొగిన్. ౩౮౧

తే॥ కల్ల తోవైరముంగొన్న ♦గాడ్పుపట్టి, యంజనాద్రితోఁబగగొన్న ♦యసురయురముఁ
దాఁప దండంబుతో దానిఁ♦దట్టివై చెఁ, గాని వల కేలు తునిఁగి రం♦గమునఁబడియె.

తే॥ తలరియును పిఱుతివియక ♦ ద్వైత్యుఁడంత, నెడమచేతఁ బావనిఁజొమ్మ్మఁ ♦
బొడిచెఁ బొడువఁ
బోటు వజ్రగిరిం దాఁకు♦వాటమగుచు, దనుజు కేలొన్ని చ్చె మారుతి♦కిసి రేఁగె.

ఉ॥ దండధరాభుఁడొ హనుమ ♦ దండధరుండయి విస్ఫుర ద్భుజా
దండ విహీనుఁడై కరము ♦ దండ విహీనత నుంటఁ జూచి యు
ద్దండ భుజాంతరంబు భుజ ♦ దండముచే వడిమోఁద ద్వైత్యుఁడున్
గండలతోడ శోణితము ♦ గ్రక్కెను త్రాగుచుఁ గ్రక్కు కైవడిన్.

తే॥ పిదప నాచేతితో గూబ ♦ లదరమోఁది, వాని వీరనాకమునకుఁ ♦ బంపునంత
హనుమనిం గని సింగముం♦గనిన హరిణ, వితతి యట్టు లసురసేన♦విరియఁ బాఱె.

పంచ॥ అకంపనుండు గూలఁగా సు ♦ రారిసేన భ్రమాలఁగా
నకాలకాలుఁ బోలి లక్ష్మ ♦ ణాఖ్యుఁడేయు తూపులన్
వికావికల్ గడించిపాఱె ♦ వీరదైత్య సంఘముల్. ౩౮౬

—: మారుతి లక్ష్మణుని వెదకుచుఁబోవుట :—

తే॥ ధీరుఁడగు లక్ష్మణుని వింటి♦నారిభ్రమోఁత, వినని కతన నెవ్వరికేమి♦పొనరెనొక్కొ
కదనరంగంబుసందని♦క్కిరువలి సుతుఁ, డెడఁదఁ దలఁచి కొందలమందె♦నింబ్రటపడియె.

తే॥ దితిజసేనలో నాగ్నేయ♦దిక్కునుండి, అంగదుం డేడు యోజనా♦లరిగియుండె
వాని కవ్వలనుండెను♦భానుసూనుఁ, డతని కాతల లక్ష్మణుఁ♦డడరుచుండె. ౨౮౮

తే॥ ఒకరికొకరికి నాల్గేసి♦యోజనములు, దూరమయ్యెను కపులకు♦దురమునందు
నీటిపైఁ బాఁచినా సేన♦నెగడ లక్ష్మ, ణునకు హనుమకు మూఁడు యో♦జనములుండె

తే॥ లక్ష్మణాఖ్యుని గను నభి♦లాష తన్ను, పురికొలుపఁ జండమారుత♦నరణిఁ జనుచుఁ
జింత వీడంగఁ దగు యుద్ధ♦చిహ్నములను, గొన్నిటిని గాంచి మారుతి♦కొంత తనిసె.

తే॥ దంతి దంతముల్ ఛత్రబృం♦దములు రత్న, హారములు మీలవలెఁ ద్రుళ్లు♦
నాయుధములు
కలిసి పరువిడుచుండు ర♦క్తప్రవాహ, ములను గాంచెను హనుమ యా♦స్థలములందు.

ఆ॥ ముట్టిపోరు పగఱ♦మూఁకపై వైచిన, శరచయంబు శీర్ష♦సమితితోడఁ
జదలఁజేరి మరలఁ♦జెదరి శిలావృష్టి, పగిదిఁబడుచు నుండు♦వానిఁగాంచె. ౨౫_౩

ఆ॥ దనుజులేయు నాయు♦ధములు లక్ష్మణశర, వితతి వలన విఱిగి♦పతతరవము
తోడ ఋక్షచయము♦దొరలిన చందానఁ, బ్రభలతోడ నురలి♦పడుటగాంచె.

తే॥ ఎడపడక సుమిత్రాసుతుఁ♦డేయు విశిఖ, బృందమెల్లెడఁ దామయై♦బేసికంటి
ఘన జటామండలంబనఁ♦గ్రాలువాని, నంజనాసూనుఁ డయ్యెడ♦నలరికాంచె. ౨౫_౪

తే॥ మేనిపై రక్తధారలు♦మేవుకొనఁగ, నంధతమసంబ రేయిరా♦జనియెఱింగి
కాలమొత్తిన దీపపుఁ♦గంబములనఁ, దనరి తిరుగుచున్న కబంధ♦వనముఁగాంచె.

ఆ॥ వీరవరులు మడియఁ♦దేరులు కరులును, హరులుఁ గాళ్లు నొవ్వఁ♦బరుగువాఁటి
రక్షలేని రాజు♦రాజ్యమందలి ప్రజ, వలె నశించుచుండు♦వానిఁగాంచె. ౨౫_౬

తే॥ అతిశయంబుగ లక్ష్మణుఁ♦డడరి పోరఁ, గలనఁ గూలిన క్రూరరా♦క్షసుల రక్త
సాధన శరీర తతులను♦సాగరవన, పర్వతంబులఁ బోవని♦పరఁగఁ గాంచె ౨౫_౭

తే॥ విలయవాయువువలె నేగి♦వెదకిరుధిర, వాహినుల దాఁటియండక♦టూహ మగలె
నగలె ననఁదగు సౌమిత్రి♦యల్లెనాదు, విని ముదంబున హనుమ గ♦ర్జనముసేసె.

ఆ॥ ఎల్లవారిసేమ♦మెఱుఁగంగ నగునని, హనుమ డాసి వినతుఁ♦డైనయంత
విజయశీలి రాజ♦వీరుండు సౌమిత్రి, యెలమిఁ గౌఁగిలించి♦యిట్టులనియె. ౨౫_౯

ఉ॥ ఎక్కడ నున్నవారు కపు ♦ లెక్కడ నుండె దినేశ పుత్రకుం
డెక్కడ వాలి ముద్దుకొడు ♦ కెక్కడ తక్కినవారు సేనలో
నొక్కటియేని యేనెఱుఁగ ♦ నొయ్యన మారుతి! తెల్పుమయ్య యె
య్యెక్కడ నేమియేమి ఘటి ♦ యించె వినంగఁదలంతు నెవ్వడిక్. ౨౬_౦

తే॥ రణముఁబోలెనై ంద్రవ్యూక♦రణముదనుజ, గణముభూవరణము మేర♦గాంచుహనుమ
యతని పలుకులు విని యిట్టు♦లను దురాన,నొకరి నొకరు గావరు నుంత♦యును నిజమ్ము.

తే॥ తెలియఁదగునుపాయంబొండు♦గలదునీవు, చేయఁదగుదురక్కసి మాయ♦చేత లెల్లఁ
దొడరి పాశుపతమ్మునఁ♦దొలఁగఁదోలఁ, నీదు సేవకు లెల్లరు♦నిన్ను గాంత్రు.

తే॥ అనుడు సౌమిత్రి లెస్సయా♦ననుచు రామ, విభునిమదిఁ మ్రొక్కి శరమును♦వింటఁగూర్చి
పాశుపత మంత్రము పఠించి♦పాపులపయి, నేయ నయ్యస్త్రరాజ మ♦జేయమగుచు.

తే॥ అడరి వెదుగుటడవిఁ గాల్చు♦నగ్గివోలె, నెదుటఁబడు వస్తువులతోడ♦నెల్ల దనుజ
గణము వీడక ఋణములోఁ♦గాల్చివైచెఁ, దొలఁగె నిరులును కపులకుఁ♦గలఁకువడఁగె.

తే॥ పాశుపతముచేఁ బెనుమాయ♦నాశమందు, ఒటిఁగి యమ్మహోదరుఁ డని♦మఱుఁగుపడియె
భ్రమము తొలఁగంగ సకల ప్లవ♦వంగు లలరి, పాడుచాడుచు లక్ష్మణుఁ♦గూడినారు.

తే॥ కపులలో నెవ్వరును నొవ్వి♦గాంచకునికి, శంకవీడి సౌమిత్రి హ♦ర్షమ్మునొందెఁ
జుట్టి యార్చిరి ప్లవగు లు♦త్సుకతమీఱి, సురలు విరులను కురిసిరి♦పొరపులేక.

క॥ దూతలు దశకంఠునకు వి, నీతులగుచుఁ దెలుప నతఁడు♦నిజమా? యన వి
ఖ్యాతమగు పాశుపతమున, నా తెఱఁగయ్యె ననిఫలుక♦నగుఁగాకనుచున్. —౯౬

క॥ తనయునకుఁ దెలుపుఁడన వే, చనివారలు తెలుప నతఁడు♦చకితుండగుచున్
హనుమఁడు విభీషణుఁడు గవి, తనయుం డినకులజు లెచటఁ♦దగిలిరనంగన్. —౯౭

ఉ॥ రాముఁడు సంగరస్థలికి ♦ రాఁడొకకొండను చేరినాఁడు మా
యా మహిమముండు నీదు పిన ♦ యయ్య వనాటుల కోగిరంబుకై
యీమహి దాఁటిపోయెఁ బర ♦ మేశ్వరు నస్త్రము వీడు మున్నుగా
వ్యోమమునందు డాఁగెను మ ♦ హోదరుఁ డియ్యది వార్త నావుడున్.

చ॥ ఇది యదనంచు నెంచి దను ♦ జేంద్రసుతుం డొకమట్టిఁ జేసి యా
పదపడి బ్రహ్మరక్షసులు ♦ పట్టుగఁ దోడ్పడఁ బూని వేలిమిన్
జిదుగులు నేయి నూవులును ♦ చియ్యయు నల్లనిమేఁక నెత్తురుం
జిదుముచు శాస్త్రయుక్తముగఁ ♦ జేసి ముగించెను శ్రద్ధపెంపునన్. —౯౯

తే॥ దహనకీలలు మంచిగం♦దంబుతోడ, నలదిరిగి శుభసూచన♦వలఁజేయ
సహజ దుర్గుణనిధి యగు♦శక్రజిత్తు, జయము మనదని కడు నంత♦సమున లేచె.

క॥ మాయావిమేటి శంబర, మాయం బచరించి గగన♦మార్గమ్మున నై
తేయులె కనరాకుండఁగఁ, బోయి యడఁగె మొగుళులందు♦పొంచి యదన్నై.

క॥ అత్తఱి మహోదరుం డొక, క్రొత్త మతక మూని యిం(దు♦కోలము గొని యు
న్మత్త చతుర్దంతి పయిన్, మొత్తము వేలుపులఁగూడి♦మొనసెను పోరన్. —౯౩

క॥ దనుజు లమర వేషంబుల, మనుజాశతో వనచరేంద్ర ♦ మండలములతో
ననిసేయఁ దొడఁగ భీతిలి, కనుకని సైన్యంబులెల్ల ♦ గడగడ వడఁకెన్. —౯౪

క। వెలిగారు నెక్కి- యింద్రుఁడు, వెలలె రణముసేయ మునులు♦వేల్పులు మనతోఁ
జలమూన హేతువేమని, మలఁగిరి వానరులు దిగ్భ♦మంబునఁ గలఁకన్ —౨౭౫

క॥ రాముని తమ్ముఁడు హనుమని, మోముంగని మునులు సురలు♦మోహరమున రా
నేమి కొఱగామి జరగెనో, సామీరీ! తెలుపఁగలవె ♦ శక్యంబేనిన్. —౨౭౬

—: ఇంద్రజిత్తు లక్ష్మణాదులపై బ్రహ్మాస్త్ర మేయుట :—

క॥ అని యడుగుచుండు తతి రా, వణి నిర్మానుషము నిష్ప్ల♦వంగం బగుఁ గా
కని బ్రహ్మాస్త్రం బేసెను, కని వేల్పులు మనములందు ♦ కళవళపడఁగన్. —౨౭౭

తే॥ పులుఁగులట్లులు వెలుఁగులఁ♦యలుఁగుగములు, లక్ష్మణునిమేననాట ని♦ల్వార మొతప్పి
తెలివి తొలఁగంగ మత్తేభ♦మిలను పడిన, చందమున సొమ్మసిల్లి భూ♦స్థలినిఁ వాలె.

తే॥ ఇంద్రుఁడిట్టి యకార్యంబు ♦ నేలచేసె, వీని నేనుఁగుతో నెత్తి ♦ విసరివైతు
ననుచు లేచిన హనుమపై ♦నలుఁగు లడర, నలుగులంపడి యాతండు♦నవనిఁ వాలె.

తే॥ కనకగిరియందు మోదుగు♦ననిచినట్లు, నెత్తు రొడలెల్లఁ బరవంగ♦నిశిత సాయ
కములు నాటుటచేఁ దెల్వి♦కలఁకవాఱి, నెలవు దప్పి భాస్కరనూతి♦నేలఁ వాలె.

తే॥ పిడుగుపాటుచే మగసింగ♦ముడిగినట్లు, పొలుపుచెడి వాలిసూనుండు♦పుడమిఁ వాలె
జాంబవంతుని కనుల వ♦క్షమునఁ బెక్కు-, కోలలంట నాతఁడు రణ♦క్షోణినొఱఁగె.

తే॥ వేయిశరము లురముచొచ్చి♦దూయునంత, నలుఁడుసమవ ర్తి ముఖదర్శ♦నంబుచేసె
ముదితుఁడై వచ్చి యముఁడు కు♦ముదుని పిల్వ, నాతఁ డాతని వెనువెంట♦నరిగినాఁడు.

సీ॥ ఋషభుండు స్వర్గపు♦రింజేరె నీలుండు, రంభతోఁగూడంగ♦రాణనేగెఁ
బెద్దనిద్దురచెందె ♦ పినతుండు మైంద ద్వి, విదులు నాకముచూడ♦వెడలినారు
కేసరి యిహమును ♦ వేసరి వీడెను, గవయుండు భూమిని ♦ కొఁగిలించె
శతబలి శతమఖు ♦ సన్నిధి కరిగె ను, షేణుండు కైలాస ♦ శిఖరిఁజేరె

తే॥ తొలఁగి తప్పించుకొన వీలు♦గలుగకునికిఁ, జాపకట్టుగ నా రణ♦స్థలిని పడిన
కపులు వెదవైచు నాఱు మొ♦ల్కలను పోలి, ధరణి సందులే కొత్తుగా♦నెఱసియుండ్రి.

తే॥ దేవసుందరుల్ వ్రాలి ని♦ద్రించుపోల్కి-, భూమిపైఁబడ్డ ప్లవగ స♦మూహమపుడు
క్రమ్మి ర క్తమెల్లెడలఁబ♦ర్వఁగఁ బ్రవాళ, వనముగల క్షీర వారాశి♦పగిదిఁదోఁచె.

తే॥ కపులు స్వర్గంబుచేర వే♦లుపులు గాంచి, యతిథిపూజ లొనర్చి య♦నామయంబు
లడిగి యలరించి పదపడి ♦ యవని కిపుడ, పదఁడనుచు వేగ బలవంత♦పఱిచినారు.

తే॥ అర్చనంబు చేసితిరి బ్ర♦హ్మాస్త్రమునకు, మీరు మరణింపఁదగినట్టి♦వారుకారు
రామదాస దాసులును క♦ర్మములఁగట్టు, పడక స్థిరము క్తి వరియించు♦వారు నిజము.

కా॥ మాకార్యం బొనరించుపొంచె భువి జ ♦ న్మంబందియున్నారు మీ
రా కాకుత్థ్సుని తోడు వీడకుఁడు మీ ♦ ప్రాణంబె మాప్రాణముల్

మీకే హానియులేదు రాముకొఱకై ♦ మీ జీవనుల్ వీడుటల్
మాకు న్యాయకులైతి రాకతన మా ♦ మర్యాదలం బొందుఁడీ. 3౮౮

మ॥ అనివారల్ పరిచర్యచేసి రిట జ ♦ న్యక్షోణి సౌమిత్రి కా
నన సంచారులతోడ నీగతి ధరజా ♦ నాథుండు రాఁడయ్యెఁ దా
మనఁగా నేర్చునెయంచు నింద్రజితుఁ డు♦న్మత్త ప్రలాపంబుతోఁ
జని లంకేశున కంతయుం దెలుప నా♦శంకించి వాఁడిట్లనున్. 3౮౯

ఉ॥ రాముఁడు చావలేదు గద ♦ రా జయమెట్లగు నీకు నన్న ను
ద్దాముఁడు మేఘనాదుఁ డనుఁ♦దండ్రి! భయంబున రాఘవుండు సం
గ్రామధరిత్రి వీడె నెటు♦గాంచినఁ దమ్ముఁడు మిత్రవర్గముల్
భూమిని కూలియుండఁ గని ♦ పోఁడిమి నిల్వఁగలాఁడె దిట్టయై? 3౯౦

తే॥ అని సమాధానపఱచి లం♦కాధిపతిని, తన గృహంబున కేగె రా♦వణి మహోద
రుండు తన యింటి కేగె వీ♦రుండు రామ, భూవరుఁడు వేఱుచోఁ బని♦పూనియుండి

—: శ్రీరాముఁడు మరలివచ్చి పొలికలనిం గాంచుట :—

మ॥ కరపంకేజము లెల్లవాఱి నిలుక ♦ గల్పోక్తరీతి మహా
శరజాలంబులఁ బూజసేసి యవలఁ ♦ సంగ్రామ రంగంబు గాం
చు రహిం జీఁకటిఁ దోలఁ జేకొఱవిగా ♦ శోభిల్లు నాగ్నేయమా
శరమున్ గైకొని వచ్చి కాంచెఁ గలనఁ ♦ సైన్యస్థితిం దత్తఱిఁ. 3౯౧

చ॥ శవమయమైన రంగమును ♦ సంశయ రోష విషాద దిగ్భ్రమల్
మివులఁగ నొక్కటొక్కటిగ ♦ మీఱఁగఁ గాంచుచు రక్షణంబునం
దవులక యప్రమత్తులయి ♦ తారియుఁ దాఁకిన కీశరాజి రా
ఘవుఁడట నొక్క నొక్కనిఁగఁ ♦ గాంచె మహాకులితేక్షణస్థితిఁ. 3౯౨

శా॥ సుగ్రీవుం దన కన్నుదామరల న ♦ శ్రుల్ గాఱ వీక్షించి యీ
ప్రగ్రీవంబిటు వ్రాలఁగాఁ దగినదే ♦ భావింపఁగా నంచు న
వ్యగ్ర స్వాంతముతోడ నవ్వలన వి ♦ ద్వద్వంద్య భక్తావస
ప్రాగ్రీయుఁ శ్వసనాత్మజుం గనియె నే♦త్రంబుల్ కుమారిల్లఁగన్. 3౯౩

మ॥ వనధిందాఁటి నిశాచరావళుల గ ♦ ర్భక్షోభముంజేసి యీ
జనక క్ష్మాన్వి భు పుత్రి నేమమును వి ♦ జ్ఞాపించి నాప్రాణముల్
తనియంజేయుట యిట్టులౌటకొ? మహా♦ధన్యాత్మ! నీవక్షముల్
దనుజ క్రూర శరంబు దూసి చనియెం♦ద్రాఁచోర్చె నాగాంతకున్. 3౯౪

మ॥ మును బ్రహ్మాద్యమరుల్ మునీశ్వరులు న ♦ మ్మోదంబుతో నిచ్చు దీ
వనలున్ జానకి యిచ్చు దీవనలు ని ♦ ర్వ్యర్థంబులై బీటఁబో

సిన బీజంబుల చందమై చెడియె నక్ ♦ సేవించి నాకొందు నిం
దను పాపంగలవాఁడవై పడితే నా ♦ దౌర్భాగ్య సంపత్తిచే? ౨౯౬

శా॥ రాజ్యంతే నరకంధ్రువ మ్మనెడి వా ♦ ర్తన్నేర్చియుఁ లోభినై
రాజ్యాకాంక్షను తండ్రిఁ జంపుకొని యా ♦ రణ్యంబులం జొచ్చియున్
బూజ్యుండైన జటాయు జీవముల నేఁ ♦ బోకార్చితిఁ బ్రాభవ
ప్రాజ్యశ్రీ నను పొందునే? యధిక దౌ♦ర్భాగ్యుండ నిక్కంబుగన్. ౨౯౭

ఉ॥ అన్నను చంపి తమ్మునకు ♦ నా కపిరాజ్య మొసంగినట్టి యే
నన్న సమస్తముం జెఱుప ♦ నెంచిన వాఁడన నైతి మీకిలన్
బన్నము గూర్చితిఁ భువన ♦ భారముగా బ్రదుకంగఁబుట్టితిఁ
బన్నుగ నంచు నవ్వలికిఁ♦బాఱఁగఁజూచె మనంబు కందఁగన్. ౨౯౮

మ॥ వృషవర్గంబునఁ గోడెమాడ్కిఁ దనుపై ♦ వీక్షింప నొప్పారు హ
ర్యృషభున్ వాలికుమారుఁ జూచి కడు ని♦ర్వేదించి డెందంబునన్
విషముం దిన్న విధిం దపించి యిఁక నే♦విల్లంది నిల్చుండి యి
వ్విషమావస్థను మాన్పలేనయితి నా ♦ విక్రాంతులం గాల్పనే? ౨౯౯

—: శ్రీరాముఁడు లక్ష్మణుం గని పరితపించుట :—

ఆ॥ అనుచు నవలికేగి♦యట నంపశయ్యపై, నీఁగ గములు మేన♦మూఁగు కరణి
విశిఖతతులు గ్రువ్వ♦వశమటి యహిశాయి, పగిదినున్న తమ్ము♦నొగిలికాంచె.

ఆ॥ ఎడఁద యుడికె నొడలు♦వడఁకెఁ బిడుగుపాటు, వలనఁగూలు తరువు♦పగిదిఁబడియె
గడియదాఁక నూర్పు♦విడువఁ డేమెఱుఁగఁడు, కాలుచేయి కనులు♦కదలలేదు.

ఉ॥ తమ్మని కౌఁగిలించికొని ♦ ధారణి ప్రాలిన తన్ను నెమ్మదిం
గొమ్మని పల్కువారలును ♦ కొందలమందకు మన్న వారలున్
లెమ్మని పల్కువారలును ♦ లేరొక మిత్రుఁడుఁ బ్రాణయుక్తుఁడై
యమ్మహి లేఁడ యెంటి జని ♦ యంగద నెవ్వఁడు తీర్చువాఁడొకో?

ఆ॥ మొండెములు పిశాచ♦ములు భూతములును న,క్కలును పతులవెదకు♦కామినులును
మిగిలియుండెఁ గాని♦మేనఁ బ్రాణములున్న, వాఁడొకండుఁ గాన♦రాఁడు కలన.

ఆ॥ అమరసతులు వగచి♦రమరులు నెగచిరి, మహితజగము విష్ణు♦మయముగాన
రాము చింత గని చ♦రాచర తతియేడ్చె, నేడ్వకుండు నెద్ది♦యిహమునందు? ౩౦౪

ఆ॥ నలువమోము వాడెఁ♦దలప్రాల్చెఁ బశుపతి, బంధుచింత దెలిపి♦ఫలముగలదె?
పగయు వెక్కియేడ్చెఁ♦బాపదేవత యేడ్చె, దుఃఖమయముగాఁగఁ♦దోఁచె జగము.

ఆ॥ ఇంచుకంత తెలివి♦నెనసి శ్రీరాముండు, కనులు దెఱచి యనుజుఁ♦గాంచి కాంచి
దివముఁజేరె నింకఁ♦దిరుగఁ డనుచు నెదఁ, బొగిలె నొగిలెఁ ప్రుంగె♦బ్రుంగె ప్రమంగె

చ॥ ధరణిఁ దృణంబుగాఁ దలఁచి ♦ తమ్ముని కిచ్చితిఁ దండ్రి మాలుచోఁ
దెరలకయుంటి జానకియు ♦ దెప్పరమందఁగ నోర్చియుంటి నో
క్కఁడవు నీవుగల్గిన సు♦ఖమ్ము సమస్తముఁ గల్గునంచు నీ
కరణిని నన్నువీడి చనఁ ♦ గాఁ దగవే? నిను వీడియుందునే? 30-౨

ఉ॥ తల్లియుఁ దండ్రియుం దపముఁ ♦ దమ్ముఁడు బుత్త్రుఁడు సంపదాలి నా
కెల్లను నీవకావె? యెది ♦ యేగిన నీవు కలాఁడవంచు నా
యుల్లమునం గుమారిలక ♦ యుంటి సమస్తము నేఁడువోయె న
న్నొల్లవ యేమి? కాదు కడు ♦ నుగ్ర శిలా కఠినాత్ముఁ డేనికా?

చ॥ వ్రణమయమైన కాయమునఁ ♦ బ్రాణముఁ గానము చావకుంటి నా
కణఁక యడెట్టిదైన నగుఁ ♦ గానల నన్నుభజించి కష్టముల్
తొణఁకక యోర్చి యోగిరము ♦ తూఁగును మానిన ధీరచిత్త! యీ
రణభువి నేఁటికిట్లు నిదు ♦ రం గొన నేటికి? లెమ్ము నాయనా! 30౯

ఉ॥ ఎండకు వానకోర్చి శ్రమ ♦ యింతయు లెక్క యొనర్పకుండఁ గో
దండము నూని కాచు గుణ ♦ ధామ! రణస్థలి నొంటివీడి తె
న్నుండుట నాయమేమి? ననుఁ♦నూల్కొని యెవ్వరుకాచువారు? నా
గుండియ లెట్టివంచుఁ గనఁ ♦ గోరితె? పంతములేల? నాయనా! 3౧0

చ॥ హృదయము జీవ మొక్కటని ♦ యెంచిన పల్కు నిరర్థమైనచో
నెద నెనరున్నదంట నిజ ♦ మే యగునేమి? విశుద్ధమూర్తి నీ
పిదపను జీవముల్ విడక ♦ వెక్కుచునుంటిని నీకుఁ జుట్టమై
వడలకయున్నదీ తనువొ? ప్రాణములో? కనరాదు నాయనా? 3౧౧

ఉ॥ యాగముగాచి శంకర శ ♦ రాసన మెక్కిడి వ్రీల్చి యచ్చట
భోగములొంద నొనను కు ♦ బుద్ధిని గొంటిని కాలకూటముఁ
రాగము దానిపై నునిచి ♦ రాజును బంధులనెల్లఁ గాల్చితిఁ
ద్యాగము లేమిచేసితిని? ♦ తక్కక మృత్యువు మీకుఁ గూర్చితిఁ. 3౧౨

ఉ॥ భూమిపయిఁ వహించు పెను ♦ మోహముచే ననలంబు పుంటిపైఁ
బ్రౌమినరీతిఁ దల్లికొక ♦ బాధను కూర్చితి నంతమాత్రమా?
రామపయిఁ వహించు ఘన ♦ రాగముచే నిటువంటి చెడ్డ పో
రాములు మీకుఁ గూర్చితిఁ గ ♦ రంబుగ నెల్లరబోంటి వాఁడనే?

చ॥ మరణము నొందితీవు కసు ♦ మాలపు మేసును నేను వీడెదఁ
భరతుఁడు రాజ్యమేలఁ డీక ♦ బంధులు తల్లులు దుఃఖవారిధిఁ
దరలి నశించువార లొక ♦ ధర్మముకై వెఱపొంది వీఁగఁగా
జరగిన దింత యొడ్డొఱవ ♦ జన్మము నాయది యెంత ధన్యమో? 3౧౪

౬॥ జననీ జనకుల బంధుల, ననుఁగుల నాకొఱకు విడిచి ♦ యడవుల వెంట
నను వీడకుండు తండ్రీ! నిను పాసియు నిలువఁగలనె♦నిమునంబేనిన్. ౩౧౫

ఉ॥ ఉత్తమ కామినిం బలిమి ♦ నొక్క మరాత్ముఁడు కారవై వఁగా
నత్తమ సన్నుతంబయిన ♦ చక్కటి వాని వశంబుచేరుచో
నిత్తఱి నూరకుంట తగ ♦ వే?త్రిజగంబుల వ్రాల్పకున్న నే
నెత్తిన జన్మమేల? ధరి ♦ యించిన చాపమునేల? కాల్పనే? ౩౧౬

౬॥ ఖరునకుఁ గాకాసురునకు, విరాధునకు సప్తసాల ♦ వృక్షమ్ములకున్
శరధికి వాలికి మాత్రమె, సరగున నా శరము తూఱి♦చనఁజాలినదో? ౩౧౭

చ॥ ప్రతినను నిర్వహింపుమని ♦ పంపితిఁ దోడుగ నుండనైతి నీ
జత విడకుందునేని దను ♦ జ్రభుపుత్త్రుని మేని రక్తముక్
క్షితిపయిఁ జిందఁజేసి నిను ♦ చేకొని రక్షణసేయకుందునే?
గతజల సేతుబంధనము ♦ గాఁ దలపోసిన నేమి యబ్బెడిన్? ౩౧౮

ఉ॥ తమ్ములు బంధులుం బ్రజలుఁ ♦ దల్లులునేగతి నున్నవారొ యం
చుమ్మలికించుచుందురు మ ♦ హోత్సుకతం గనఁబోదమయ్య లే
లెమ్మ యయోధ్యయందు బహు ♦ లీలల మన్మకుటాభిషేక మి
ష్టమ్మునఁ జేయువార లది ♦ నమ్మతమే కద రమ్ము చూడఁగన్. ౩౧౯

తే॥ నాగపాశంబుచేఁ గట్టి♦నలఁచినపుడు, ప్రాణముం దీసినపుడు నీ♦పజ్జలేక
హా! సుహృద్ద్రోహ పద్ధతి ♦ ననుసరించు, నన్ను గని లోకులెల్లరు♦నవ్వకుండ్రె?

శా॥ లంకారాజ్య రమన్ విభీషణుని కు ♦ ల్లాసంబుతో నిచ్చి ని
శ్శంకం దచ్ఛపథంబు దీర్ప కిపుడే ♦ చావంగనున్నాఁడ నే
వంకం గల్పితి నాదుకీర్తి మఱియున్ ♦ వంశంపు సత్కీర్తికే
యంకంబొండు గడించినాఁడ జను లా ♦ హా యంచు నిందింపఁగన్.

౬॥ అని పరిపరి విధముల వా, కొనుచు లోనఁ గుమిలి కుమిలి♦క్రుంగుచు నాలిం
గన మొనరిచి తను మఱచుచు, మునిఁగెన్ మైథిలి విభుండు♦మూర్ఛానిద్రన్.

—: వేలుపుల విలాపము :—

౬॥ ఇనకులుని గాంచి ఖచరులు, కనుఁగవఁ గరములఁ గదించి ♦ కళవళపడుచున్
గొనకేమి పరిణమించునొ? యని చింతాకులితు లగుచు ♦ నారటపడుచున్.

సీ॥ సుఖదుఃఖరహిత! నీ♦శుద్ధస్వరూపంబు, దెలియంగ శక్తిమం♦తులము గాము
నీ యుదరంబున ♦ నిఖిల జగంబులు, నమరియున్న తెఱంగు ♦ నరయలేము
జరిగిన యదియును ♦ జరుగుచున్నదియును♦జరుగనున్నది నుంత♦యెఱుఁగలేము
నిను వినుతించి నీ♦నిర్దేశపద్ధతి, మెలఁగుట దక్కొండు ♦ తెలియలేము

తే॥ దితిజవధచేసి దుఃఖముల్ ♦ తీర్పుమనుచు, వేఁడఁ గరుణించి యీరీతి♦వెలసితీవు
ధర్మమును కాచు పూన్కి-ని♦దాఁగి నిలిచి, మాయనాటక మాడుచు♦మమ్ముకలఁ తె!

ఉ॥ కందులమైన మాకొనరు ♦ కష్ట పరంపర దీర్తువంచు నా
నందము గూర్తువంచుఁ గడు♦నమ్మికతోడను గంపెఁడాసతో
సుందరరూప! నిన్నెపుడుఁ ♦ జూచుచునుందు మదేమి మాయ! నీ
చందము విన్నరింపఁ బెడ ♦ జాడలఁ ద్రిప్పఁగ నుత్సహించెదే? 3_౭౫

మ॥ పరమేష్ఠి! బహుళాండముల్ నిఖిల జీ♦వస్తోమముం జేసి యం
దిరవార- వెలి లోపల న్నిలిచి లో ♦ నిందించుచు- వీడుచు-
బరిపోషించుచు వేఱుగా నిలుచుచు- ♦ భావింప సాలీఁడు మై
నురవౌ నూలున గూఁడు గట్టు క్రియ సం ♦ యోజింతు సర్వేశ్వరా?

మ॥ ఇది దుఃఖంబులఁ గూర్చు లీల లనుచో ♦ నేచింత నిన్నంటు? ని
య్యది సమ్మోదనలీలలే యగును చు ♦ మ్మల్లంటకుం జాల మా
పద మేమొందిన నీదు ప్రేమయు దయా ♦ భాగ్యంబు నిండారు ధీ
యొదలు న్నీవయి తేఱకున్న నిట ని♦న్నోదార్పఁగా నేర్తుమే? 3_౭౨

చ॥ కనఁబడుపోల్కిఁ దోఁచి ♦ మఱి కానకయుండు నమేయరూప! మే
దిని నవతార మొందితని ♦ తేఁకువ నుంటిమి నీవు దుఃఖము-
మనమున నొందఁ దాళఁగల ♦ మా? జగదీశ్వర! నీవ మానఁగా
మొనయుదుగాక మే మొకట♦మోతు మొ? విత్తు మొ? నీదు మాయల-.

మ॥ అజసూను- ఘను నంబరీషు భవుఁ ద్రి♦ హ్లాదుం దశాస్యానుజు-
గజరాజుం గని కాచినట్టి కరుణా ♦ కల్యాణ దీక్షా రుచుల్
నిజ మీపాటికిఁ జూప కిట్టు లడల- ♦ నిశ్చింతమై నుందుమే?
భజనానందులమైన మాకు విమల ♦ ప్రజ్ఞాన మీయంగదే! 3_౭౯

క॥ పలువిధుల నిట్లు వేల్పులు, పలవించిరి మనుజభావ ♦ బంధురగుణుఁ డ
జ్జలజాక్షుఁడు తమ్ముని పైఁ, గల ప్రేమమువలన మూర్ఛ♦గని యట్లుండ-. 330

ఉ॥ చారులు గాంచి రావణుని ♦ సన్నిధికేగి యొఱంగి శ్రీకర
త్రిశరాలిచేఁ బ్లవగ ♦ కోటియుఁ దమ్ముఁడుఁ గూలియుండుటల్
వారక చూచి శోక వన ♦ వహ్ని దహింప గతించె రాఘవుం
డా రణభూమియుండె పగ ♦ యాఱెను సంతసమందుమా యన-.

౩_౭. మూర్ఛిత రామలక్ష్మణ సందర్శన పటలము. (3_౭)

ఉ॥ దూతలు కల్లలాడరని ♦ దుష్ట నిశాటుఁడు రావణుండు మో
ఘాతిశయంబుచేఁ బురము ♦ నందు జయంబును చాటఁబంచుచు-

నేతి వసంత మాడుఁడని ♦ నిచ్చలు ద్రవ్యముచల్లి దూతలం
బ్రీతులఁజేసి వేగ పిలి ♦ పించి మరుత్తుని గాంచి యిట్లనున్. 33౨

తే॥ కలనఁ జచ్చిన దనుజుల ♦ గాత్రములను, త్వరగ నంబుధిఁ బడవైచి ♦ మరలు దీని
నొరు లెఱిఁగిన నీతల♦ను త్తరింతు, ననుడు వాఁడట్లు కావించె♦నాక్షణమున. 333

చ॥ దురమున రామలక్ష్మణుల ♦ దుస్థితి మైథిలి కన్నులారఁగా
స్థిరముగఁ గాంచి కాక తన ♦ చిత్తము మార్చదు నమ్మదంచు నా
సుర వనితావళిం బనుపఁ ♦ జుట్టఱికంబున గేలిచేయుచున్
దురితముగా విమానమునఁ ♦ దోడ్కొనిపోయిరి వారు జానకిన్. 33౩

మ॥ పతి సౌందర్యముదక్క నొండొకటి భా ♦ వంబందు నెఱ్ఱొల్ప కీ
క్షితముం జేయని ధాత్రిజాత పతి ని ♦ స్థ్సేమస్థితిన్ సంగర
క్షితిఁ దార్మ్యాఱుగ నుండఁ గాంచి తనువుం ♦ జిత్తంబు విజ్ఞాన జీ
వితముల్ స్రుక్క జలేజ మగ్నఁబడు న♦వ్వీఁకం గుమారిల్లుచున్. 33౪

సీ॥ విలపింప వేల్పుల ♦ వెలఁదులేడ్చిరి హరు, సామేననున్న యీ ♦ శ్వరియునేడ్చెఁ
గమలవాసిని యేడ్చె♦గంగ బోరున నేడ్చె, బ్రాహ్మయేడ్చెను మని♦పత్ను లేడ్చి
రదయలౌ శోకుల ♦ యతివలు నేడ్చిరి, జనకజ జనని మే ♦ దినియునేడ్చె
శ్రుతులేడ్చె ధర్మదే♦వత యేడ్చెఁ బాపంబు, నెల్లవారలకంటె♦నెక్కుడేడ్చెఁ

తే॥ దక్కువారలయేడ్పులఁ ♦ దడవనేల? యెచటనుండిన వారచ్చ ♦ టచట నిలిచి
యేడ్చినారలు వైదేహి♦యేడ్చియేడ్చి, యుల్లమెరియ నిల్వక సొమ్మ♦సిల్లిరాలె.

ఉ॥ చేరువనున్న యద్దనుజ ♦ చేటిక లత్తఱి లేవనెత్తి ష
న్నీరు మొగంబునం జిలికి ♦ నేర్పుమెయిం జలినేవ సేయఁగా
ధారణిజాత కన్దెఱచి ♦ తల్లడమందుచుఁ గంప మొందుచున్
నీరద దేహుఁ గాంచి తన ♦ నేత్ర యుగంబును మోఁదెఁ బల్మఱుల్.

తే॥ వహ్నిఁబడిన వల్లికవలె♦వాడు నుడుకు, వడఁకు విహ్వలించును వెక్కు♦నడఁగు
మడఁగుఁ

ద్రుళ్లు గద్గదకంఠమై రోదనంబు, సేయు జీవంబు లురియాడఁ♦జిక్కు స్రుక్కు

తే॥ పడును పొరలుఁ జెమర్చు బె♦గ్గడిలుఁ నడలుఁ, దెలివిదప్పును లేచు వి♦దిర్చుఁ గేలు
దీనదృష్టుల దిక్కులు♦ తేఱిచూచుఁ, దలరు! దపియించు మొఱవెట్టుఁ♦బలవరించు.

ఉ॥ నీయెడఁ బ్రేమగల్గి నిను ♦ నిత్యము గొల్చెదువారిఁ గాచుచున్
నీయెడ వైరమూను రజ ♦ నీచరపాళులఁ ద్రుంచుచుండు మ
న్నాయకు నండనుండకిటు ♦ నాళము గోరినవారిఁ జేరితే!
నీ యవలక్షణంబు గమ ♦ నింపఁగ నిట్టిదె? ధర్మదేవతా! 3౪౦

తే॥ ధర్మపద్ధతులం గాక ♦ తక్కు త్రోవ, లందు పోసి యు త్తములక ♦ డిందిసేగి
చూడ నిచ్చగించితె? యిది♦వేడు కేమి? దుర్విధీ! నీవు దీనిచే♦దొడ్డవగుదె?

ఉ॥ పాపినినైన యేను నిటు ♦ వంటి పరిస్థితిఁ గాంచి సైఁపఁగా
నోపను ధర్మరాజ! దయ ♦ యుంచి ననుం గొని పొమ్ము పుణ్యమా
నాపతి నన్నుఁ బాపుటలు న్యాయమె? రావణుతోడఁ జేరితే?
పాపఫలంబు నాకుఁ గుడు ♦ పంగఁ దలంచిన త్రోవ యిద్దియే? 3౪౨

చ॥ తొలఁగని యంధకారమునఁ♦ద్రోచుట న్యాయమె? నాథ! యో కృపా
జలనిధి! నాతపఃఫలమ! సత్యదయాపర! యిన్ని నాళ్ళు లీ
సిలుగు సహించియుండినది ♦ చెన్నఱు నీస్థితి గాంచు కోసమా?
తలఁగని నా దురాగతమె ♦ తార్చెను నీకు నకాలమృత్యువున్

మ॥ అమరప్రార్థితజన్మ! అగమ నువే♦ద్యా! దేవ దేవేశ! జ
న్నము గావం జనుదెంచి యంత మిథిలా♦నాథానుదేశంబునన్
బ్రమథాధీశ్వరు చాపమున్ విఱిచి నా ♦పాపాలపుట్టిన హా
స్తమునఁ జేపట్టుట యిట్టి యాపదకు ల ♦క్ష్యంబౌటకా? రాఘవా!

మ॥ కడుపుం గాల్చెడువార్త కన్నకడుపొ ♦ కౌసల్య విన్నంతనే
విడుచుం ప్రాణము లంత నాయనుజులున్ ♦ వీక్షింతురే జీవికన్?
చెడుగుల్గోరిన నైక యియ్యదియె తాఁ ♦ జింతించి కావించెనో?
చెడితిన్ సర్వవిధంబులం జెడితి నిఁస్సీ! నా భవం బెట్టిదో? 3౪౫

మ॥ వలదన్నన్ వెనువెంట వచ్చితిని క్ర ♦ వ్యాదాలితో సూడు సా
వలనం గల్గెఁ బసిండి లేడికయి ని ♦ ర్బంధించి నిన్నంపితిన్
గెలన న్నిల్చిన లక్ష్మణుం గఱిన వా ♦ గ్గిద్ధంబులం గ్రుచ్చి యా
వలికిం బంపితి సర్వ మాపదలకే ♦ పాల్సేయనే యయ్యోఁగా? 3౪౬

ఉ॥ పాపఫలంబుచే నడవ ♦ భావ్యముగాని యరణ్యసీమకే
మోపిక నేగునాఁడు ప్రియ ♦ మొందగఁ బిల్చి కుమార! రాఘవుం
డాపదనొందునే నతని ♦ కన్నను మున్నె మరింపుమంచు నా
జ్ఞాపనసేయు తల్లి నుడి ♦ జాడనె కూలితె? తండ్రి! లక్ష్మణా! 3౪౭

చ॥ చివుళ్ళులు పువ్వులుం బఱిపి ♦ చెన్నరు తల్పమునందు నిద్దురం
దవిలి త్యజించినట్టి గుణ ♦ ధన్యుఁడ! లక్ష్మణ! నిత్యశీల! దా
నవ ధను రుగ్ర ముక్త శర ♦ నవ్య సుతల్పమునందు చల్లనన్
మివులఁగఁ గూర్కి సెంద మది ♦ మేకొని వ్రాలితి వేమి? నాయనా!

తే॥ మఖము లొనరించి నద్ధర్మ♦మార్గమునను, ధరణిపాలన మొనరింపఁ♦దగిన నీవు
నన్ను చేపట్టి సత్యవా♦క్పాయము ధర్మ, ఫలము కృశియింప వగలఁ బొ♦ల్పడితి నాథ!.

తే॥ కులిశమునన్నైనఁ బగులని♦గుండె గలిగి, పనవి ఫలమేమి ఖేదంబు♦పాయునట్లు
నీరజాక్షుపైఁబడి మర♦ణింతుఁగాక, యనుచుఁ బడఁబోవఁ ద్రిజట తా♦నడ్డువచ్చె.

—: త్రిజట సీత నూఱడించుట :—

తే॥ తన తపఃఫల రూపమై♦తనరు త్రిజట, సాంత్వనంబులు పలుకంగ♦సాహసించి
సకుల నవలికిఁ ద్రోసి జా♦నకిని డాసి, కౌఁగిలి నెపంబునం జెవి♦గఱచి పలికె.

తే॥ మాయజింకను పంపుట♦మాయ జనకు, ననుపుటయు నాగపాశ బం♦ధనవిముక్తి
యించుకేని విచారింప♦కిట్లు జీవ, ములను వీడఁ దలంచితే? ముద్దుతల్లి!. ౩౫౪

ఉ॥ గణ్యతపఃఫలంబు కల ♦ గన్న ఫలంబును మీరు దండకా
రణ్యమునం జరించుతఱి ♦ రాజిలు చేతలు ధర్మదేవతా
పుణ్యఫలంబునం బొడమ ♦ పూరుషవర్యుని రాము వీర్య సా
ద్గుణ్యములుం దలంప నొక ♦ దుర్మరణం బతనిఁ జయించునే?. ౩౫౩

మ॥ ముగుదా! రాముని మేన నొక్క విశిఖం ♦ బున్నాట కున్నట్టి యా
పగిదిం గానవొ? నీ మఱంది మొగముఁ ♦ భావింప మార్తాండు రీ
తిగ భాసిల్లుచునుండె లక్ష్మణుఁడు మి♦త్తిం బొందలేదమ్మ! రి
త్తగ దుఃఖమ్ముల నొందకమ్మ! యిది స ♦ త్యం; బేల సందేహముల్?

మ॥ మరణంబే భజియించునేని త్రిజగ ♦ న్మాన్యుండు రాముండు దు
ర్భరమై లోకము లన్నియుం జెడవె? భా ♦ స్వచ్ఛంద్ర బింబంబులుఁ
ధరణిఁ ద్రావలవె పట్టుదప్పి? పురజి ♦ ద్ధాత్రాదులు న్నిల్తురే?
స్థిరమై ధర్మము లోకముల్ నిలువఁగాఁ ♦ జింతింప నీకేటికిఁ? ౩౫౫

ఉ॥ నీవరశక్తిచే హానుమ ♦ నీరసజీవుఁడు గాఁడు వ్యర్థమై
పోవదు నీసతీత్వమున ♦ పోఁడిమి యూరక చింతసేఁతయుఁ
భావుకరీతిగాదు సుర ♦ వర్యుల కోర్కులు రిత్తగావు రా
జీవ భవాస్త్ర పీడయు వి♦శీర్ణము కాఁగలదమ్మ! జానకీ! ౩౫౬

చ॥ మునుల నిలింపులం గనఁ ద్రి ♦ మూర్తులఁ గాంచిన పోల్కి రామ ల
క్ష్మణులను కాంచి హస్తముల ♦ మస్తములం దొడవించి మోద భా
వనముల నున్నవారు భయ ♦ పద్ధతి మానుము సాగరంబు నూ
తను వడిఁజొచ్చి నీరములఁ ♦ ద్రావుట చూడము మేదినీసుతా! ౩౫౭

చ॥ పతి మరణింప సూత్రమును ♦ పాయఁగనున్న సతీ మతల్లులఁ
హితమతి! యీ విమానము వ ♦ హింపదు జార్చును తారకాణ లి
వ్వితమునఁ బెక్కు లున్నయవి ♦ వేఱిఁడి చందము నొందకమ్మ! నీ
పతి సుఖియయ్యెఁ గొందలము ♦ పాయుము నమ్ముము నన్ను తల్లిరో!

చ॥ అనుడు ధరాత్మజాత హృద ♦ యంబున నించుక తేఱి యాసతిం
గని నిను తల్లిగాఁ దలఁచి ♦ కాలము ద్రోచితి నీదుపల్కు లె
ప్పును వృథగావు నేఁటి నిసి ♦ పోయెడుదాఁక భరింతు జీవముల్
నిను మది తెప్పగాఁ దలఁచి ♦ నిల్చితినమ్మ! శుభమ్ము నీకగున్. 3౫౯

చ॥ సతులకు భూషణంబు లగు ♦ సాధుగుణంబుల నీటఁ గల్వియున్
బతి ముఖదర్శ నాశ నను ♦ బాధలఁ బెట్టఁగ జీవముల్ భరిం
చితి నెటులెట్టులో గురుత ♦ చెడ్డ శరీరము వీడుటన్నఁ గ
ష్టతరముగాదు తల్లి! త్రిజ ♦ టా! యని మైథిలి నెమ్మదిం గనెన్. 3౬౦

చ॥ స్థిరుఁడగు జీవు నివ్వసుమ ♦ తిన్ విడిపించి బలంబుచేత న
స్థిరమగు దేహముఁ ద్రిభమము ♦ చేఁగొని యంబరవీథిఁ గాల కిం
కరులు గమించులీల జన ♦ కప్రభు పుత్రిని రాక్షసాంగనల్
కరముల మోఁద నుంచికొని ♦ క్రమ్మఱినారు బిరాన లంకకున్. 3౬౧

౨3 సంజీవన శైల పటలము. (౧౧౭)

క॥ ఇనకులుని యాజ్ఞ వనులకుఁ, జనిన విభీషణుఁడు భోజ్య♦సామగ్రులు చే
కొని మరలి పాళెమునకుం, బనిచి యవల వచ్చి సమర♦వసుధం గాంచెన్ 3౬౩

తే॥ బ్రహ్మశాపంబుచే మృతిఁ ♦ బడసినట్లు, వనచరావలి యెల్లను♦వ్రాలి నేలఁ
జూపకట్టుగఁ బడియుండు♦సరణిఁ గాంచి, హా! యనుచు నేమిఁ దోఁచక♦యట్టి నిలిచె.

క॥ జరిగిన సంగతి సుంతయు, నరయని దనుజేంద్రుఁ డంత ♦ నటమట పడుచున్
బరుగునఁ జని లక్ష్మణుతో, ధరణిని వ్రాలిన నృపాల♦తనయుని గాంచెన్. 3౬౫

ఉ॥ ప్రేమకుఁ బ్రాణ మస్థులు శ ♦ రీరము ముఖ్యములంచుఁ గాదటం
చీ మహిఁ బల్కవచ్చు రహి ♦ యించు పదావలిఁ గూర్చి నేర్పుచేఁ
ప్రేమకు సాటియైన దొక ♦ పేర్మిగుణంబు జగానఁ గల్గునే?
ప్రేమగుణమ్ము మేర గని ♦ పెట్టిరె వేల్పులు నేటికేసియున్? 3౬౭

ఉ॥ ఓరువలేని సంకటము ♦ నొంది తపించియు నెమ్మనంబునన్
వీరికిఁ జేటు లేదను వి ♦ వేకము నమ్మక ముంటఁజేసియే
యూరక ప్రాణముల్ విడక ♦ యొప్పుగ శీలన మాచరించి కం
గారుపడంగఁ దగ్గ దొక ♦ కాతియ లేదని నిమ్మళించుచున్. 3౬౯

తే॥ అజ శరంబుచేఁ గలిగిన ♦ ధనియు నదియు, నింద్రజిత్తుచే సౌమిత్రి♦కినసె ననియు
నతనికై రాముఁ డీరీతి♦నడలి సోలె, ననియుఁ దలపోసి ప్రతికృతి♦యరయసాగె.

ఉ॥ శోక నిపీడితాంగుఁడయి♦శోషిలు రాముఁడు తేఱువెన్క న
స్తోకమతిం దలంతమనఁ ♦ దోడగు తమ్ముఁడు చావఁ బిమ్మటన్

జాక సహించి నిల్వఁ డటు ♦ సాగిన ధూర్తులకే జయంబిలఁ
జేకుఱునంచుఁ గన్నుఁగవ ♦ చిత్తడి నొందఁగ నించె నశ్రువుల్. 3౬౮

మ॥ ఫణిపాశంబు తొలంగినట్టి కరణిఁ ♦ బ్రహ్మాస్త్రముఁ వీడు ల
క్ష్మణ నాశంబును లేదు బ్రతెల్లిపడు నీ ♦ శాఖామృగ వ్రాతముఁ
బ్రణుతిఁ జీవము లొందు ధర్మము స్థిరఁ ♦ వర్ధిల్లు మాయావి రా
వణ దుర్మానికి రాక్షసాలికి జయ ♦ ప్రాశస్త్యముం గూడునే? 3౬౯

క॥ తేఱుటకు మున్నె యాపద, తీఱఁగఁ దోడ్పడెడి వారు ♦ బ్రతెల్లక యెవ రు
న్నారో వెదకెదఁగాకని, కోరికతో నెమకేఁ జేతఁ ♦ గొఱవిం గొనుచుఁ.

ఆ॥ పెదవి మడిచి కేలు♦పెనవైచికొని వేఁడి, వాఁడిచూపు జంకె♦పోఁడి మెఱయ
వారణముల కుప్ప♦పైఁబడియున్న సా, మిరిఁ గాంచి కనుల♦నీరునించి. 3౭౧

ఆ॥ అనువు లున్న వనుచు♦నరసి రక్తమువెల్చు, వ్రణములందు గ్రుచ్చు♦గొన్న శరము
లొక్కటొకటిగాఁగ♦నొయ్యన వెడలించి, మొగులు జలము చల్లె♦మొగముమీఁద.

ఆ॥ ఒడలు గగురు పొడిచె ♦ వెడవెడ నావియు, వచ్చె నావులింత ♦ వచ్చేఁగనులు
విచ్చేఁ దెలివివచ్చె♦నుచ్చరించెను రామ, రామ యనుచు మంత్ర♦రాజ మతఁడు.

చ॥ అలరును దుఃఖముం బెనఁగు ♦ లాడ విభీషణుఁ డంజనా సుతుం
జెలువుగఁ గౌఁగిలించికొన ♦ శ్రీరఘువీరుని యవ్యయంబు నిం
పెలయఁగఁ బ్రశ్నసేసి సుఖ ♦ యే యను వాక్యము వీనుదోయికిఁ
గెలివిడి గూర్ప జే యనుచుఁ ♦ గేలు మొగిడ్చె మరుత్సుతుం డటఁ.

ఉ॥ తమ్ముని మీఁది ప్రేమ బలి ♦ తమ్ముగు చింతఁ దపించి సోలినాఁ
డిమ్ముగఁ దేఱి రామవిభుఁ ♦ డేమగునో యని సంశయించెదం
జుమ్మని దైత్యనేత యనఁ ♦ జూచుచు మారుతి భల్లుకేశ్వరుం
డిమ్ముల నున్న వాఁడె యతఁ ♦ డెచ్చటనుండు వచింపవే యనఁ. 3౭౫

చ॥ అతనిని కాంచలేదు మృతి ♦ నందెనో యే మెయి యెఱుంగ జానకీ
పతి విషయంబు చూడుమనఁ ♦ బావని భల్లుకరాజు నిత్య జీ
వితుఁడు వివేకి మేలు నొద ♦ వింపను సేగిఁదొలంప దక్షుఁడౌ
బ్రతికితిమయ్య పోదమన ♦ వైళమ యిర్వురు చేరి రోయుచుఁ. 3౭౬

తే॥ పోవుచుండఁగ నొకచోట♦ముసలితనము, వలన సెలలునాటిన నొప్పి♦వలనఁగలఁక
వలన వైక మొందియు జాంబ♦వంతుఁ డిరువు, రరుగుదెంచుచుండుట నడి♦యరసి
యెటోఁగె.] | తిరిగిరారు

తే॥ రాముఁడో హనుమంతుఁడో♦రాక్షసుండో, సురలో మునులో పగఱు లోయి ♦
కాన వచ్చువారలు కావఁ♦గడఁగువారె, కావలయునని నెమ్మది♦గాంచె నతఁడు.

తే॥ వచ్చి చేరువ నిలిచిన♦వారిఁ గనులు, తెఱచి కనలేక యెవ్వరో♦ తెలుపుఁ డీర
లనుడు బతికితిమను విభీ♦షణుని పలుకు, సవ్వడింబట్టి యూగసి♦నంతసించి.
తే॥ అవలివాఁ డెవఁడని మారు♦తాత్మజుఁడను, నుత్తరము విని జయము మ♦రుత్తనూజ!
మంటిమిఁకఁ బునర్జన్మంబు♦గొంటిమయ్య, యనుచు మెల్లనఁ గనువిచ్చి♦యతనిఁగాంచి.

చ॥ ఒడలి శరంబు లూడ్చికొని ♦ యుబ్బి యెలుంగులఁజేఁదు పావనిం
గడుకొని కౌఁగిలించికొని ♦ కంజ భవాస్త్రమయయ్యు రాఘవుం
దొడరి కలంపఁజాల దని ♦ దొడ్డగ నమ్మగ గద్దునాకు నా
పుడమి కుమారిభర్త పని ♦ పూని యొనర్చినదేమి చెప్పుమా? 3౮౧

చ॥ అనుదు మరుత్సుతుండను మ ♦ హోత్మ్మేడు లక్ష్మణు పాటుగాంచి మూ
ర్ఛను మునిఁగెఁ స్మృతింగొనినఁ ♦ గ్రమ్మఱి నేమగు నో యెఱుంగఁజా
ల ననిన జాంబవంతుఁ డతఁడు♦లక్ష్మణుఁ దేర్పఁగ నే వచించు త్రో
వను చని మందు తెమ్మి కపి ♦ వర్గమె కాదు జగమ్మి నూల్కొనున్.

సీ॥ ఉదధిని దాఁటి తొ ♦ మ్మిదివేల యూమడ, లరిగినఁ గాంతు హి ♦ మాచలమ్మి
నొగి నది ద్విసహస్ర ♦ యోజనాయతినొప్పు, నదిదాఁటి యోజన♦మరుగునంత
హేమకూటము వచ్చు ♦ శ్రీ మహితంబది, వెసదాఁటి తొమ్మిది♦వేల యోజ
నము లేగ నిషధశై♦లము గల్గు దానిని, కడచి యవ్వల నంత ♦ నడవ చనిన
తే॥ కనకశైలంబుఁ గానంగఁ♦గలవు దాని, విరివియుండు ముప్పదిరెండు♦వేల యోజ
నాలు పిమ్మటఁ దొమ్మిది♦వేల యోజ, నములు కడచిన నీలశై♦లమును కాంతు.

సీ॥ ఆమల రెండువే♦లామడల పొడవు, విలసిల్లు దాని క ♦ వ్వలను నాల్గు
వేల యూమడలేగ♦లీలను కాంతువు, మందులుగల నల్ల♦మలను నీవు
కాంచినంతనె మన♦కడగండ్ల కడలికిఁ, బారంబు గాంతువు♦వాయుపుత్ర!
అందు ప్రాణము లిచ్చు♦మందొండు మఱియొండు, చెదరు సంగంబుల♦జేర్చునొండు
తే॥ చెడిన రూపంబుఁ గ్రొత్తగాఁ♦జేర్చునొండు, వికలమగు నస్థు లతుకు మూ♦లికయు
దనరు సంజీవకరణి సం ♦ ధానకరణి, శస్త్ర సౌవర్ణకరణి వి♦శల్యకరణి ననఁగఁ

చ॥ త్రిదశులు క్షీరవార్ధి మ ♦ థించిన యత్తఱిఁ బుట్టె నోషధుల్
పదిలము గాఁగ నుంచి రట♦ వారలు విష్ణువు ముఁ ద్రిలోకముల్
పదములఁ గొల్చునాఁడు కడు ♦ భక్తిఁ బ్రదక్షిణ మేనుసేయు న
య్యదనున దాని తత్త్వము మ ♦ హర్షులు తెల్ప నెఱింగితిఁ సఖా!

ఉ॥ వానిని కాచువారు సుర ♦ వర్యులు పెక్కురు వారిఁ జక్రముం
బూనికఁగాచు నీవరిగి ♦ ప్రొద్దుదయింపక మున్నె తెచ్చుచో
భానుకులేశులుం బ్లవగ ♦ వర్గము జీవములొందు ధర్మమున్
మానుగ నూల్కొనున్ జగతి ♦ మూఁడును దైత్యకులంబు నావుడున్.

—: ఆంజనేయుండు సంజీవనిం దేఁబోవుట :—

మ॥ ఇది కర్తవ్యమ యింతలో రఘుకులా ♦ ధీశుండు తబ్బిబ్బు నం
గదయుం బొందకయుండఁ దేరుపుఁ డుషఁ ♦ కాలంబు గాకుండఁ దె
చ్చెద దివ్యౌషధు లెట్టులేని యని పెం ♦ చెఁ దేహ మాకాశ మొ
ప్పిదమా శీర్ష కభాతి దోఁపఁగ జగ ♦ ద్వీరుండు సామీరి తాఁ. 3౮2

మ॥ గ్రహ ఋక్షంబులు తారహారముల వీఁ ♦ కందోఁచెఁ గ్రుంగా రెఁ బా
దహతిం భూమి భుజాంతర ప్రథిమ సా ♦ ధ్యంబే బ్రమాణింపఁగఁ?
గ్రహియింపందగె బావుఁవుల్ దిశల లం ♦ కాద్వీప మండింక నె
వ్వహిఁ దా రెండవ పాదముంపఁ దల మే♦పాటిం గనఁ లేదుగా! 3౮౮

ఉత్సా॥ వాలువంచి కేలుసాచి ♦ వాయు మడిచి పాదముఁ
నేలనూని యొమ్మ్రి వితిచి ♦ నిక్కఁవోడువ రోమముల్
లీల మెడను క్రుంచి రామ ♦ లీల సంస్తుతించుచుఁ
గాలి కొడుకు నింగి కెగసెఁ ♦ గామచారియై చనఁ. 3౮౯

ఉ॥ లంక పయోధి మున్గిన క ♦ లంబన నొప్పఁగ నుప్పరంబునఁ
వంకలు చిన్నతిప్పలును ♦ పాదపముల్ వడితోడ లేచె ని
ర్వంకలఁ దూలి సంద్రమునఁ ♦ బడ్డది దేవ విమాన పంక్తి య
భ్రంకషమై మహాబ్ధి దిగి ♦ భంబుల బోరుకులార్చె నత్తఱిఁ. 3౯0

చ॥ ఒఱిగిన వూరువేగమున ♦ నుత్తర దిక్కునకుఁ మహీధ్రములో
శరదములుం గలంగెఁ దరు ♦ జాలము కానల మండె రాపిడిఁ
గరునలియుం బయోధి వెను ♦ కంబడఁ జిత్తములుఁ వెనుంబడఁ
గురుగతి వాయుసూతి చనఁ♦గోయని యార్చిరి వేల్పు లుబ్బుచుఁ. 3౯౧

మ॥ జలముజ్మండలి దాఁటి చంద్రపథముఁ ♦ సంధించి యుగ్రాంశు మం
డలముఁ మీఱి తరించి బుక్షపథముఁ ♦ డాకొంచు దదోగ్ర భూ
ములతో నబ్జజు లోకముం గడచి చూ ♦ వుల్ పోవఁగారాని య
గ్గలికఁ మారుత నందనుండు చనియెఁ♦గాకుత్స్థ కార్యార్థియై. 3౯౨

సీ॥ వైన తేయుఁడు వడి♦వైకుంఠమున కేగు, వాఁడని కొంద♦ఱు పలికినారు
తెలిపిట్టపై నెక్కి♦నలువ స్వలోకంబు, నందువాఁడని కొంద♦ఱాడినారు
శూలిగాకున్న నీ♦లీల నెవ్వఁడు చనఁ, గలఁడని కొందఱు♦తలఁచినారు
తలఁచిన రూపంబు♦దాల్చి లీలలు సల్పు, వెన్నుఁడె యని కొంద♦ఱెన్నినారు

తే॥ బాగుగాఁ జూతమని కొంద♦ఱేగి వెంట, ననుసరింపఁజాలక వృథా♦యాసమంది
రమణఁజని పునరావృత్తి♦రహితమైన, మోక్షపద మందువాఁడని♦మొక్కినారు.

తే॥ రూపమున్నది యని జ్యోతి♦రూపమనుచు, జ్ఞానరూపుఁడనుచుఁ బర♦మానరూపుఁ
డనుచు సర్వకారణుఁడగు♦హరియటంచుఁ, బలువిధంబుల విజ్ఞులె♦తలఁచినారు.

తే॥ పరవి బ్రహ్మాండమెల్ల నం♦బరముగప్పి, నట్టి హనుమని వడిచేత♦నడరినట్టి
శబ్దయుత వాతమున దిగీ♦శాన శిరము, లల్లలాడె నజాండంబు♦తల్లడిల్లె. 3౯౫

క॥ బలి ధారవోయ జగములఁ, గొలువఁగ హరి గొప్పరూపు♦గొన మునులును వే
ల్పులు సంతసిలిన తెఱఁగున, నలరిరి హనుమని మహోద♦యాకృతివలన 3౯౬

క॥ సుర సిద్ధ కింపురుష కి, న్నర విద్యాధరులు చల్లు♦ననలును గందం
బిరవార నెఱయ విరిసిన, హరిచందన మట్టులొప్పె♦హనుమంతుఁ డటన 3౯౭

క॥ హిమవంతముఁ జేరఁగ నం, దమరిన తపసులును విబుధు♦లలరుచు నీకా
ర్యము ఫలియించుత మని రటఁ, బ్రమథవరుని నగముఁ గాంచి♦పావని యుబ్బెన్

క॥ ఈశాన్యాధీశుఁడు కై, లాసంబును గని కరంబు♦లను మొగిచిన యా
కేశవరుఁగాంచి ప్రేమా, వేశంబున నుమకుఁజూపె♦వేడుకపడుచున్.

క॥ ఇతఁడేగుఁటల యను నా, సతికి హరుఁడు రామ దూత ♦ సంజీవనికై
హితమతిఁ జనియెడు లంకా, పతి నాశము సేపుచూడఁ♦బదమా యనియెన్.

క॥ హరిచక్రమువలెఁ జనియెడి, కరువలికొడు కచటు కడచి ♦ క్రౌంచికంబగు కా
మ రతులఁ దనిసెడు సురగణ, మిరవుకొనిన హేమకూట ♦ శృంగము కాంచెన్.

క॥ మనమునకు జ్ఞాననేత్రం, బునకు విధికి నందకుండు♦పొలమునఁజను పా
వని కనియెఁ బైని భువనము, లను కొలిచెడి కల్పనా న♦లరు కనకాద్రిన్. ౪౦౨

క॥ అనిమిషులేమియుఁ దోఁపక, కనుచుండఁగఁ గీశవరుఁడు♦కాంచనగిరిపైఁ
జని కనె నీదీవికిఁ బే, రెనయించిన జంబువును స ♦ మీపస్థితమతియై ౪౦౩

ఆ॥ మేరుశిఖరమందు♦సారైన యజపురిఁ, గాంచి దాని నడుమఁ♦గనక పీఠి
నలరు నలువఁగాంచి♦యలరారు మనముతో, వందనంబు సేసె♦వాయు సుతుఁడు.

క॥ సురతరు వనమున భక్తులు, పరవశులై వినుతిసేయఁ♦బ్రణవ రవమునన్
హరి శ్రీభూ తరుణులతోఁ, దిరుఁడయి వేంచేయఁ గని ను♦తించుచు నవలన్.

తే॥ అంద యీశాన్యభాగంబు♦నందుకోటి, భానుసంకాశ ఘృణి భాస♦మానుఁడగుచు
భక్తు లర్చించు పూల కు♦ప్పలకు నడుమఁ, గ్రాలు భవ భవానులఁగాంచి♦కేలు మోడ్చి.

తే॥ చంద్రువలెవెలిగొడుగుశీ♦ర్ష మ్మునిమోద, వెలయ సుందరుల్ చామరల్ ♦వీచుచుండఁ
ద్రిదశు లలరి కొల్వఁగ నొప్పు♦దేవ విభుని, కాంచి ముదమంది కేల్మోడ్చి♦కడచిచనియె.

తే॥ విరిసియున్న కల్పకతరుల్♦వెలయ రుచిర, కాంతు లొప్పారు నిర్జరా♦గారమైన
కనకగిరి శిఖరమున ది♦క్పతులఁ గన్ను, లలరఁ గని యాంజనేయుండు♦హర్ష మందె

ఉ॥ మేరువుదాఁటి వైళమస ♦ మీర కుమారకుఁ డుత్తరస్థలిఁ
జేరి దినేశుఁ డస్తగతిఁ ♦ జెందమి నొక్కక్షణంబయేని రే
వాఱక యుంటఁజేసి యది ♦ భానుఁడు పుట్టినకాఁ దలంచి వై
వాఱిన చింత మున్గొఁ దన ♦ పట్టిన కార్యము భంగమాటకుఁ. ౩౦౯

ఉ॥ భూపతి మూర్ఛదేఱుటకు ♦ మున్నగ నోషధు లిచ్చి లక్ష్మణుఁ
లేపగ నెంచి వచ్చితి మ ♦ లీమస బుద్ధిని పాడుచేసితిఁ
రేపడు మున్ను హూరుతి జ ♦ రీలున వచ్చున యంచుఁ గాచువా
రేపగిదిం జరింతు? నిఁక ♦ నెయ్యదికార్యము? సర్వముం జెడెఁ. ౩౧౦

చ॥ అతుల వివేకశాలి యగు ♦ నాహనుమానుఁడు మానసంబునం
దతితర చింతనొందియు ర ♦ యంబునఁదేఱి యుదీచియం దహ
ర్పతి యుదయించునే? కనక ♦ పర్వతముఁ రవి చుట్టునంచుఁ బం
డితులు వచించు వారలని ♦ డెందము కుందు తొలంచె నత్తఱిఁ. ౩౧౧

చ॥ మరణములేక చింతయను ♦ మాటయులేక సతంబు భోగమే
యురవుగనొప్పి యాలుమగ ♦ లొక్కశరీరమ యొంది ప్రేమ మో
గిరముగ నిష్టగోష్ఠిఁ దిల ♦ కించుచు జీవులు సంచరించు ను
త్తర కురు భూములం గనుచు ♦ దాఁటె మరుత్సుతుఁ డుగ్రవేగుఁడై.

తే॥ అటఁగపర్వి యు హరికమ ♦ లాసనుండు, నెలవుకొన యోగ్యమై త్యాగి ♦ నిశ్చలుండు
నైన ధర్మప్రభుని రాజ ♦ ధానిఁబోలు, పట్టనములఁ గాంచుచుఁబోయెఁ ♦ బవనసుతుఁడు.

తే॥ మేరువునకంటెఁ బొడవుగ ♦ మీఱి యజుని, పట్టముం గొనువాఁడును ♦ భవము లేని
వాఁడు నగు కపివీరుండు ♦ సోఁడిమిని త్రి, విక్రమునిపోలు నీలాద్రి ♦ వెలయఁగాంచె.

తే॥ ఇరులజోతులు జిమ్ము న ♦ గ్గిరినిదాఁటి, జాంబవంతుఁడు తెలిపిన ♦ శైలమును మ
హౌషధీ దీప్తులను మింటి ♦ నధికకాంతి, మంతముగఁ జేయు చిన్నియం ♦ బట్టికాంచె

తే॥ కాంచిదిగె దిగినంత న ♦ క్కరువక్రుంగె, దానిఁగాచు దేవతలును ♦ తటమటపడి
నిలుకఁజెంది సన్నిధి నిల్చి ♦ నీనెవండ, విటకు వచ్చిన కారియ ♦ మేది? యనుడు.

ఉ॥ వచ్చిన కార్యముం ద్రిదశ ♦ వంద్యుఁడు మారుతి సాలుమూల వా
క్రుచ్చిన వారలుఁ మదిని ♦ కొంకక గైకొనిపోయి పిమ్మటఁ
దెచ్చి యథాస్థితి న్నిలుపు ♦ ధీవర! యంచు నదృశ్యులౌ తఱిఁ
దిచ్చు మొగంబు చెందెఁ బొడ ♦ తెంచి సుదర్శనముఁ రయంబునఁ.

చ॥ ఉడుగక యోషధుల్ వెదకు ♦ చుండినఁ గాలముమీఱుఁ గార్యముఁ
జెడు నటుగాన నీశిఖరిఁ ♦ జేకొని పోవుట యుక్తమంచు నె
వ్వఁడిఁ బెకలించి యెత్తికొని ♦ వాయుకుమారకుఁ డంబరస్థలిఁ
బెడిదపు టమ్మువోలెఁ గడు ♦ వేగమ జీవ్వున వచ్చుచుండఁగఁ. ౩౧౨

—: జాంబవ ద్విభీషణులఁ గాంచి రాముఁడు పరితపించుట :—

చ॥ వెరవరి జాంబవంతుఁడు వి ♦ వేకి విభీషణుఁ డేగుదెంచి దా
శరథి పదాంబుజంబు లెల ♦ సంబున నొత్త నెలర్చె భామినీ
వక హృదయాంబుజాత మధు ♦ పమ్ములు సత్కరుణా స్వరూపముల్
వరదములుం బవిత్రములు ♦ పంకజసామ్యములైన నేత్రముల్. ౪౧౪

చ॥ కనుగవ నీరునించుచు వ ♦ గర్చెడు వారలఁ గాంచి నీవు పో
యిన పనిమేలె? జీవము వ ♦ హించెనే? విభీషణ! బ్రహ్మపుత్ర! నీ
కును శుభమేకదా? సమసి ♦ కూలె నమ్మ్తబలంబు తమ్ముతో
నొనరుపఁ దగ్గదొండు తెరు♦వున్న వచింపుఁడు మీరు (కచ్చఱ్.

చ॥ పుడమికుమారి వల్ల మతి ♦ పోయిన నాస్థితి చెప్పనేల? యీ
పుడమి కలంతకాలమును ♦ పోవని నిందను మోచినాఁడఁ ద
మ్ముఁడు నను మాయజింక యిది ♦ పోవలదన్నను నాఁడుదాని ప
లెక్కడపక పోవుటం గద వ♦హించితిఁ గూర్చితి నిన్ని చెట్టలుఱ్. ౪౫౦

ఉ॥ రావణుఁగాంచి చేవను దు ♦ రం బొనరించితిఁ జంపనైతి నా
జీవములైన యిందఱకుఁ ♦ జేటొనఁగూర్చితి బొమ్మతూపుచే
రావణిఁ గూల్తునన్న సమ ♦ రస్థలి ధర్మముగాని పద్ధతిం
బోవకుమంచుఁ దమ్మునకుఁ ♦ బోయితి నడ్డము కీడు దెచ్చితిఱ్. ౪౫౧

ఉ॥ తమ్ముని తోడ నుండక వె ♦ తారము దుర్విధి గూర్పఁబోలు న
న్నమ్ముల పూజసేయ నెడ ♦ కంపెను సోదరులెల్ల రాజి రం
గమ్మునఁ గూలి రింద్రజితు ♦ గండడఁగింపక లక్ష్మణుండు నా
కమ్మును చేరె నావెడఁగు ♦ కర్జము కూర్చె మహార్తి వీరికిఱ్. ౪౫౨

ఉ॥ ఇచ్చట నిట్టి పల్కు వచి ♦ యించుచు నిల్చు టపేక్షణీయమే?
ముచ్చుల రావణాదులను ♦ పోర వధించి సురాలికిఱ్ ముదం
బచ్చుగఁ గూర్చి వారుకొను ♦ నయ్యది యెయ్యది లేదు వీరలఱ్
హెచ్చిన ప్రేమఁగూడ దివి ♦ కేగుటయే తగుత్రోవ నాకగుఱ్. ౪౫౩

ఉ॥ ఏటికి సీత? రాజ్యరమ ♦ యేటికి? నేఁటికిగీర్తి? ధర్మ మిం
కేటికి? బంధు లేమిటికి? నేటికి ♦ శౌర్యము? సత్య మేటి కి
ల్లేటికి? వాకి లేమిటికి? నేటికి ♦ సత్కృతు? లేల వైరముల్?
సాటి యొకింత లేని యను ♦ జన్ముఁడు స్వర్గము చేరు పిమ్మటఱ్. ౪౫౪

చ॥ నెనరు వినిష్కలంబు గన ♦ నెయ్యపుఁ దమ్ముఁడు లేని పిమ్మటఱ్
దనుజులనెల్లఁ బోకడచి ♦ దర్పము చూపుదునేని చౌర్య వం

చనములు గల్గువాఁడనై ని ♦ జం బగుదుఁ మతికాదయేని బ
చ్చెనబొమనౌదు ని త్తతిని ♦ జీవము వీడుఁటె యు క్తకార్యమా. ర-౨౫

ఉ॥ తండిరిఁ గోలుపోయి పెద ♦ తండ్రి యనందగు నజ్జటాయువుఁ
దండకయందు కోలుపడి ♦ తమ్ముని మిత్రుల నక్కవాతికిం
గండగ నిచ్చి సౌఖ్యములఁ ♦ గామినితోఁ గొనెనంచుఁ గర్ణముల్
పుండయి పుచ్చి విచ్చి పురు♦వుల్ వడఁ దిట్టదె సాధులోకముఁ. ర-౨౬

ఉ॥ తమ్ముఁడు లేక సీతఁ గొని ♦ ధారణినేల నయోధ్యకేగుచోఁ
దమ్ముని వీడివచ్చితె ను ♦ తా! యనుతల్లి సుమిత్ర మోము నే
నెమ్మొయిఁగాంచి యేమి వచి ♦ యింతును? రక్కసివాతఁ బెట్టితిం
బొమ్మని పల్కుకంటె నసు♦వుల్ విడుటెంతయు మేల కాదొకో? ర-౨౭

తే॥ అనుచుఁ బలువిధంబుల నిట్టు♦లడలుచున్న, పుండరీకాక్షు జాంబవం♦తుండు కాంచి
దేవ! విలపించుచుండినఁ♦దెలివి మాయుఁ, దెన్ను దోఁపదు వినుమొక్క♦విన్నపంబు,

—: జాంబవంతుఁడు రాముని తేర్చుట :—

తే॥ అరిది సద్గుణావళులకు ♦ నాటపట్ట, వైన నీవు నిన్నెఱుఁగవు ♦ గాని నేను
నిన్ను మున్నె యెఱుంగుదుఁ♦దెన్నుదప్పి, సంభ్రమించిన సురల యా♦సలు నశించు.

ఆ॥ కదనమందు కీశ♦గణములఁ దమ్మని, ప్రాణములను కొన్న♦ప్రదర మత్య
మోహమైన యజుని ♦ ముఖ్యాస్త్ర మనియెడు, నాతలంపు నిజము ♦ నలిననేత్ర!

తే॥ పరఁగ బ్రహ్మాస్త్రమే యేయఁ♦బడునయేని, సమరమున దేవదానవ♦సమితినేని
చెలగియే తీరు నిన్నేమి♦చేయలేక, వదలినది యింతకంటె మో♦దదము గలదె?

తే॥ ధీరుఁడగు హానుమానుండు♦ తెలివినంది, పనవుచో నది తగదని♦పంపినాఁడ
నోషధులు గొని తెచ్చుట♦కుత్తరమున, కాతఁడిప్పుడ వచ్చు నీ♦లాబ్ధిదేహ! ర౩-౨

తే॥ హిమగిరినిమేరువుం దాఁటి♦యేగియున్న, యాంజనేయుండు వచ్చిన♦యాక్షణమున
నీ మనశ్చింత లెల్లను♦నీఁగు నిజము, నిమున మూఁబిడుమా! జగ♦న్నియతచరిత!

ఉ॥ మార జితాంగ! యేను నజ ♦ మాధవ శంభులు తక్క నెవ్వరుఁ
దీరుగ నోషధి స్థితులఁ ♦ దెల్పఁగలేరు సుపర్వ దానవుల్
క్షీరపయోధిఁ బ్రచ్ఛతటిఁ ♦ జిక్కిన వానిని విష్ణుచక్రమే
వారక కాచుచుండు నని ♦ వర్ధిలు నక్కురుభూమి కవ్వలన్. ర౩౨

తే॥ ఇందనుక నేరిచే స్పృ శి♦యింపఁబడవు, నలువకై నఁ బ్రాణము లీయఁ♦గలిగినయవి
పరఁగు సంజీవకరణి సౌ♦వర్ణకరణి, యన విశల్య సంధాన క♦రణు లనంగ. ర౩౩

తే॥ ఓషధులు నిక్కముగ వచ్చు♦నుమ్మలికము, వదలు ధర్మమే త్రోవచూ♦పంగ హానుమ
వచ్చుఁ దేఁగలఁ డతనికి♦వలనుపడని, పనియుఁ గలదె? యోచింపుమా! భవవినాశ!

తే॥ అనుడు శ్రీరామభూపతి♦యతనిపలుకు, వినిముదంబందుచుండునం♦తనె మహోర
వం బుదీచిని పుట్టి సం♦భ్రదంబు పొరలెఁ, బండమారుత మేతెంచె♦జవము మెఱయ.

తే॥ ఉడుగణంబులు వడిదప్పి♦యురలె సూర్య,మండలము పోయి ద్విజరాజ♦మండలమును
చేర నందలి జింక కృ♦శించె దగను, మొగుళ్లు లొండొంటిఁ దేటుల♦మొగిని తాఁకె

తే॥ వేళ్లు వ్రూగుత్తులును విను♦వీథి కెగసె, భూధరమ్ములు భ్రమాకులఁ♦మునుపటివలెఁ
గడలి లోఁబడె మాగుతి గర్జనంబు, చేసె రామాదుల యెడంద♦చింత దొలఁగ.

ఆ॥ భువియు దివియు మేఘ♦ములు సాగరంబులు, తక్కినవియు నొక్క♦తరుణమందె
గొప్ప రవము చేయు♦కొమరున నుండెను, గాడ్పుపట్టి సేయు గర్జనంబు. ౪౪౦

ఆ॥ పాలవెల్లిఁ జిలుక♦వైకుంఠు నాజ్ఞ మం, దరముఁ దెచ్చుచున్న♦గరుడుకరణి
నొప్పె నురుజవమున♦నోషధీశైలంబుఁ, బరఁగఁ దెచ్చుచున్న♦వాయుసుతుఁడు.

ఆ॥ పవనుఁ డాప్తికూట♦పర్వతంబుఁ బెకల్చి, తెచ్చుకరణి హనుమ♦తెచ్చెఁదెచ్చె
ననుచునుండ నతఁడు♦నవనికి దిగియె న, మ్మ్రొల నభంబునంద♦నిలిచె దిగక. ౪౪౭

ఆ॥ ముంద మారుతమ్ము♦మందులతో వీచి, యెల్ల వారియెదలు♦పల్లవింప
భానుసుతునితోడ♦వానరావళి యార్చు, నట్లుచేసె విబుధు♦లలరుచుండ. ౪౪౩

ఆ॥ విబుధ వినుతు లగుచు♦వందుతై యుండిన, కపులు మందుగాలి♦కలయ వీవ
సాగసు చేవ దిటవు♦నెగడఁ గాలు జయించి, నక్కవాత మట్టి♦గుక్కినారు.

ఆ॥ అసుర తనువు లెల్ల♦నంబుధిఁబడుటచే, బ్రదుకవయ్యెఁ దక్కు♦పడవలును చి
గిర్చి ప్రాణమొందఁ♦గీశుల విషయంబు, విప్పి చెప్పవలెనె♦విశద ఫణితి! ౪౪౫

ఆ॥ అలుఁగు లూడె గాయ♦ములు చల్లనై పూఁడెఁ, గలయ నేత్రతార♦కలు చలించె
జగము వినుతిసేయ♦సౌమిత్రి తెలివందెఁ, గూర్కునుండి మేలు♦కొన్నమాడ్కి.

ఆ॥ సప్త సాగరములు♦సంక్షోభ మందంగఁ, గపులు సేయు వీర♦గర్జనముల
లేచె లక్ష్మణుండు♦లేఖుల భ్రద్రగీ, తముల లేచు శేష♦తల్పుభంగి. ౪౪౬

ఆ॥ లేచినట్టి యనుజు♦రేచిన భుజములఁ, గౌఁగిలించుకొన్న♦కంజ నయను
చింతతోడ సురల♦చింతయు జగముల, చింత తఱిగి విఱిగి♦చెదరిపోయె. ౪౪౪

క॥ చెన్నుగ నాడిరి వేలుపు, టన్నులు కిన్నరుల గీతి♦కా రవ మింపై
మిన్నలమె మునులు నిగమవుఁ, బన్నములు పఠించి రవని♦పండువు సేసెక ౪౪౯

క॥ వేదంబులు ఘోషించెను, వేదవిదుల విజ్ఞతయును♦వికసించెను స
మ్మోదము నొందె జగము నం, భోదము లంభోధు లుఱవి♦పొలుపుంబొందెక

క॥ కొల తొలఁగిన యాపిమ్మట, నలువశరము జానకీ మ♦న స్సదనునకుక
వలగొని కరుణించితివని, పలికి వినతిమై నదృశ్య♦భావమునందెక ౪౫౦

చ॥ ఎడఁద దురంత చింత నశి ♦ యింప ముదగ్రు పరీత నేత్రుఁడై
పుడమికుమారి భర్త కపి ♦ ముఖ్యుని వాయుతనూజుఁ గౌఁగిటన్
దడవి మదీయ వంశమును ♦ ధారణిలో యశసుంద నిల్పి నా
యొడలిని విక్రయించికొని ♦ యుంటివి వేఱొకఁ డున్నె చేయఁగన్.

ఉ॥ మా కుల పూర్వులెల్లరు క్ర ♦ మంబునఁ బెంచిన ధర్మపద్ధతుల్
నాకతన న్నశింప మర ♦ ణంబె భజించితి మేము నీవ యి
క్ష్వాకుకులంబు నిల్పితివి ♦ ప్రా క్తన ధర్మము లెల్ల నొక్కొనన్
నీ కరుణం బదంపడి జ ♦ నించిన వారము సుమ్ము పావనీ! ౪౫3

ఉ॥ ప్రాణము పోవువేళ నొద ♦ వంగల పుణ్యులు తామొసంగు నా
ప్రాణముతోడ వారలకుఁ ♦ బ్రత్యుపకారముచేత సామ్యమే?
ప్రాణము లిచ్చు మాత్ర మన ♦ భావ్యమె యిప్పని? ముందటన్ జగ
త్ప్రాణ కుమారకా! యరుల ♦ ప్రాణము లూడ్చితి దూఱు వోవఁగన్

ఉ॥ సోదరుమీఁది ప్రేమమున ♦ సుక్కితి లోక మెఱుంగ నిట్టి యా
మోదము నీవు గూర్చుటను ♦ ముందటి దుఃఖము మిక్కిలి సుఖ
శ్రీదముగాఁ దలంతుఁ జిర ♦ జీవివి సాయము యుక్తవేళ నా
కాదటఁ గూర్చినాఁడ వటు ♦ లౌటనె నిల్చె జగంబు మేలిమిన్. ౪౫౫

ఉ॥ ఎల్లరు ప్రాణముల్ విడక ♦ యిమ్మగు సౌఖ్యము ఁందునట్లు మే
లుల్లసిలంగఁ జేసి తొక ♦ యుమ్మల మందక శాశ్వతుండవై
చెల్లుమ యంచుఁ బల్కఁ గపి ♦ శేఖరు లుత్కట వీరనాద సో
ద్యల్లసితాస్యులై రి పవ ♦ నాత్మజుఁ డుబ్బున ప్రొక్కి యిట్లనున్. ౪౫౬

ఉ॥ తమ్ములవైరిఁ బిడ్చి యమృ ♦ తమ్మును తమ్మున కీయఁజాలనే?
క్రుమ్మి దివమ్ము నందమృత ♦ కుంభము దెచ్చి యొసంగఁజాలనే?
యిమ్మగఁ బాలవెల్లి మథి ♦ యించి సుధం గొని తేరఁజాలనే?
బమ్మను పట్టి తెచ్చి తల ♦ ప్రాతనె మార్వఁగఁజాలనే? ప్రభూ! ౪౫౭

చ॥ గురుతరమైన నీకరుణ ♦ గూడిన నియ్యది కార్యమే? యనఁ
నిరవధి నత్త్వసంయుత వ ♦ నేచర సింహమ! యెంతకెంతకే
నరువాఁడవైన నీవు కల ♦ యంతకు నాపద మమ్ము చేరునే?
బెరసితిమేము సౌఖ్యములు ♦ పేరిమితోనని రాముఁ డాడఁగన్. ౪౫౮

చ॥ అతులితశౌర్యశాలి! పవ ♦ నాత్మజ! యిమ్మల యింద యుండినన్
దితిజకులంబు చావదు వ ♦ ధింపనుచాలము కావునన్ యథా
స్థితి నట దీనినుంచి చను ♦ దేరుమ వైళమ యంచు భల్లుక
క్షితిపతి పల్కఁ బావని వి ♦ శిష్టమతిం గొనియేగె శైలమున్. ౪౫౯

36 హాలాపాన నటన పటలము (36)

క॥ ఇట నిట్లు జరుగుచుండఁగ, నట రావణుఁ డుబ్బి కుతుక♦మంది వినోద
స్ఫుట హాలా జనిత విశం, కట యువతీ నటన లీలఁ♦గాంచుచు నుండెన్ 360

తే॥ అమరకాంతలు విద్యాధ♦రాంగనలును, దైత్య వనితలు నాగ సుం♦దరులు యక్ష
మధురవాణులు సిద్ధ బం♦భర సువేణు, లెల్లఁ దెండేఁపలై వచ్చి♦రుల్లసిల్లి. 361

తే॥ రంభయును తిలో త్తమయు నూ♦ర్వశియు మేన, కయు ఘృతాచియు బహువిధ
♦క్రమ నినద
వాద్యములతోడ లయరాగ♦భావ సరణి, చెడక పాడుచు నాట్యంబు♦చేసినారు.

చ॥ ప్రచలిత కుండలంబులు ప్ర ♦ భా తిలకంబులు లోలనేత్రముల్
విచికిల దంతముల్ మధుర ♦ పేశల క్రమ సుధాధరంబులున్
ప్రచుర మనోహరాలక వి ♦ భాసిత తన్ముఖ చంద్రబింబముల్
రుచిరముగా వెలిందె ముఖ ♦ రోచులు రాగము నొందుచుండఁగన్.

ఉ॥ తేటలు నాఁటు చిర్నగవు ♦ తెమ్మును భూషల తేతయొండయున్
మాటలుగట్ట దీప గణ ♦ ముల్ వెలిఁగింపఁగఁ జాలు మేని డా
ల్పాటులు జీరువాఱఁ గను ♦ వారల తెల్విని పోలి మీటుచున్
బాటలుగా నిరుల్ మరుల ♦ పాలయి క్రుంగఁగసాగె నయ్యెడన్. 362

చ॥ చదువులచేత సత్పథిని ♦ చాఁగుచు భావి నెఱుంగు పెద్దలన్
ముదమున నాశ్రయింప గుణ ♦ ముల్ దెలివిం గడు విస్తరించు న
ప్పదురున మీఁదు గాన కిల ♦ బ్రక్కలఁబైఁ బ్రబలింపఁజేయు దు
ర్మదుల పరాక్రమంబు వలె ♦ మైకము నెవ్వడిఁ బర్వె నెల్లెడన్. 363

ఉ॥ నవ్వులు మించె దంతముల ♦ నాణెము వెల్వడె స్వేదబిందువుల్
మవ్వముగా నెలర్చె లఘి ♦ మంబుగ వాతెఱిలుం జలించె వే
నివ్వటిలెం గనుంగొనల ♦ నీటగు రక్తిమ నిక్కెఁ గన్బొమల్
కవ్వికొనన్ మొగంబులను ♦ గాటపుఁ దెల్లఁదనంబు వాసికిన్. 364

చ॥ తలముడు లెల్ల వీడుచు ని ♦ తంబములం దగదాఁటి వ్రేల మే
ఖలలు పటాలితోడుత ది ♦ గంబడ మానముఁగాచెఁ గేశముల్
తులువలు దుండగంబులకుఁ ♦ దూకొన నుత్తను లడ్డువచ్చి దీ
నుల కగు బన్నముల్ తొలఁగ ♦ నూకఁదలంచుట యుక్తమేకదా?.

తే॥ మదన మృగయుండు పొది నుంచు♦ప్రదరమనఁగఁ, దగిన కన్నులతో నున్న♦
మగువ లపుడు
ప్రసుతిని కలియక వెట్టిప♦ద్ధతులతోడఁ, బాడి రవ లయతో నప♦స్వరముతోడ.

తే॥ వేణునాదంబును జయించు♦విమలరవము, గలుగు చెలువలు పాటల♦గతులుదప్పి
కాకి యఱవుతో సుధయందు♦కల్లుచేర్చు, తీరు తోఁపంగఁ బాడిరి♦తెలివిచెడఁగ.

తే॥ కాంచ నింద్రజాలమె యను♦కరణిఁదోఁచు, భావ విన్యాస్తి నభినయ♦పద్ధతులను
తెలుపు జాణలు నోటితో♦ద్వీపముఁ బలికి, తేరు కరములతోఁ జూపు♦వారలైరి.

తే॥ ఆడుదురు పాడుదురు నవ్వి♦యేడుతురును, తూలుదురుసోలుదురుచాలఁ బ్రేలుదురును
నీలుగుదురు తూఁగుదురును♦మూలుగుదురు, మొక్కుదురు స్రుక్కుదురు మీఱి♦నిక్కుదురును.

తే॥ మదిని గలదాని సుంతయు♦మఱుఁగుపఱుప, లేక వెలిగ్రక్కినారలు♦లేమ లట్టి
తెఱఁగుఁగాంచి నిల్చిన జితేం♦ద్రియుల రోమ, కూపముల నెల్ల మదను ల♦కోరు లడరె.

చ॥ భ్రమరములంబలెం జలన ♦ భావము నొందెడు కన్ను లెఱ్ఱనై
యమరెను రక్తిమంబగు ము ♦ ఖాంబుజముల్ తెలుపొంద దైత్య వం
శమునకు భావినాశమును ♦ జాడఁగఁ దెల్పెడిపోల్కిఁ గన్పడెఁ
ద్రుమ మొకటైనఁ బువ్వ నికు ♦ రుంబను వేఱుగఁ బూచెనో యనఁ.

తే॥ యమని కుంతంబు మదనుని♦యలుఁగు నుపమ, గాఁగఁజెప్పిన నొప్పని♦కన్నులుగల
చెలులు హారంబులను రశ♦నలను వస్త్ర, ములను కొప్పులలోపల♦ముడిచికొనిరి.

తే॥ మందహాసరుచుల్ గల♦మందగమన, లిట్టి గతులొందఁ గని మోద♦మెనయుచున్న
రావణాసురు శ్రవణరం♦ధ్రములఁ జొచ్చెఁ, గపి సమూహంబు చేసిన కలకలంబు.

తే॥ పాట లాటలు కేకలు♦వాద్యరవము, లలుక లూఱటల్ కొతుకు మా♦టలు కటాక్ష
ములును తక్కుచేష్టలు బలి♦ముఖుల గర్జ, వలన వేఁడికిఁ బువులట్లు♦వాడిముడిఁగె

తే॥ కట్టుఁగంబములండె నా♦గములు సోల, వాజులుం దూల నసురుల♦పసిమి మూల
రామలక్ష్మణ శింజినీ♦రావ మడరె, వార్ధిఁ ద్రచ్చిన నాఁటి ర♦వంబుకరణి. ౪౭౭

చ॥ తరుణుల కూటముల్ కపి క ♦ దంబమువోలెఁ గనంబడంగ మం
దరము కలంప నొప్పు భయ ♦ దంబగు నంద్రమునాఁగ మానసం
బజీముజి సెంద న త్తతి ని ♦ శ్శాంతమ యయ్యు దశాస్యమోము చం
దురునకుఁ ద్రోవరానిదయి ♦ తోఁచెను పట్ట పగ ల్వీధంబునన్. ౪౭౮

చ॥ విసవిస బంభరాకృతిని ♦ వేగులు వచ్చి దశాస్య కంఠ పు
ష్ప నరము లందుచేరి పగ ♦ వారలు ప్రాణములొంది చాల సం
తసమున నున్నవా రన నె ♦ దం దిగులొంది లతాంత శయ్యపై
మసలుట మాని త త్తఱిను ♦ మంత్ర నిశాంతము చేరె ద్రక్కునన్. ౪౭౯

౩౫ మాయాసీతా పటలము (౯౭)

తే॥ చేరి వృద్ధులాప్తులు నింద్ర♦జితుఁడు సైన్య, పతులు విన జరిగినదెల్లఁ♦బలుకునంత
మాల్యవంతుండు చింతమై♦మనసువాడఁ, దెలిపె నిట్లు రావణునకు♦ధీరమతిని.

చ॥ చెడు తలఁపూని దానవులఁ♦జెచ్చెర నంబుధి వైవకున్న ని
య్యెడ ననువుల్ నిజంబుగ వ ♦ హించియె యుందుకు తప్పె నీదు దుం
దుడుకునఁ బంకజాసనుని ♦ తూపె నిరర్థకమాట వానరుల్
కడుఁకొని పైఁపయిం దొడరఁ ♦ గా నొకయడ్డును లేదు రావణా! ౪౮౧

చ॥ కలఁక యొకింత గానని జ ♦ గత్పరిపాలు కటాక్షదృష్టిచేఁ
జెలంగి క్షణంబులోనఁ జని♦చేవ మహౌషధి భూధ రేంద్రముఁ
బలిమిఁ బెకల్చి తెచ్చిన య ♦ వార్యబలుండు మరుత్సుతుండె కా
వలయును తక్కువారలకుఁ ♦ బల్కఁ దలంప నొనర్ప శక్యమే? ౪౮౨

చ॥ మలఁగొని పోయినట్టి యల ♦ మారుతి మేరు ధరాధరంబు ని
ట్టలముగఁ దెచ్చి వైచిన న ♦ డంగమె? లంకను కెల్లగించి భూ
స్థలిఁ దిరుగంగ వైచిన ని ♦ శాచర వర్గము నిల్వనేర్చునే?
ములుచఁదనంబు మాని తల ♦ పోయుట కార్యము నిర్జరాంతకా!. ౪౮౩

చ॥ జగముల నెల్ల నొక్కపరి ♦ చావఁగ మోఁదఁగఁ జాలువాఁడు సా
ధుగుణమునం ద్రిమూర్తులకుఁ ♦ దోడుగ నాల్గవమూర్తియంచు నెం
చఁగఁ దగువాఁడు మారుతి ని ♦ జంబిఁక జావకయున్నవారలఁ
నెగడఁగఁ జూచుటల్ తగవు ♦ నెమ్మది నీవ తలంచిచూడుమా. ౪౮౪

శా॥ వాలిం గూలఁగనేసి గొప్ప జలధిఁ ♦ బంధించి లంకాపురిఁ
గాలుంబోలిన కుంభకర్ణు ననిలో ♦ ఖండించు శ్రీరామ భూ
పాలుఁ బుద్బుద సన్నిభుల్ దనుజు ♦ లా? బాధించి చక్కాడు వా
రేలా యీ యడియాస? రాఘవునకుం ♦ బృథ్వీజ నర్పింపుమా. ౪౮౫

చ॥ పొలిసిరి వార్ధిద్రావి దివి ♦ భూమిని పేర్చి వహింపఁజాలు శూ
రులు; రణధాత్రినుండి యసు ♦ రుల్ చనుదెంచినవారు నీవు నీ
యెలమి సుతుండు దక్క మఱి ♦ యెవ్వరు? గెల్చుట సున్న! వట్టి యీ
సలఁబడి ప్రాణముల్ విడువఁ ♦ జాఁగుట యెన్నఁగ శూరకార్యమే?.

చ॥ అనుటయుఁ బంక్తికంఠుఁడు భ ♦ యంకరరీతి నదల్చి నీదు వి
న్ననువులు మేలుమేలు పలు ♦ కాడకు రాక్షసులెల్లఁ గూలిన
బనుపడకుండఁ గైదువులు ♦ వ్యర్థములైనను నాసికాగ్రమం
దనువుగ నావి యున్న వఱి ♦ కంబుజనేత్ర నొసంగ నెట్టులున్. ౪౮౭

ఉ॥ జీవితముల్ వినాశమొగిఁ ♦ జేసికొనన్ ధరణీతనూజ న
త్యావిలబుద్ధిఁ దేను మది ♦ నవ్యయ సౌఖ్యము లందఁగోరియే
యీవగఁ దెచ్చితిన్ బ్రదుక ♦ నిచ్చయె యున్న నిరర్థకంబులౌ
జీవితముల్ భరించుచు వ ♦ సింపుఁడు నేన జయింతు నెల్లరన్. ౪౮౮

చ॥ అనుడుఁ గుమారుఁ డిట్టులను ♦ నబ్జభవాన్వయ వార్ధిచంద్రమా!
విను మొకమాట యేను రఘు ♦ వీరుఁడు తక్కఁగఁ దక్కువారిపై
వనజభవాస్త్రముఁ విడుచు ♦ వాఁడను కానది వాని దేహముఁ
జెనకకయే తొలంగినది ♦ చిత్రము దీనిఁ దలంపఁగా నగుఁ. ౮౮

ఉ॥ తీరుగఁ జర్చసేయ నిది ♦ తేలికగాదు రఘుప్రభుం డసా
ధారణ మానవుండు పిన ♦ తండ్రి వచించిన గర్వ మోహ ని
స్తారులు యోగు లెల్లపుడు ♦ ధ్యానముసేయుచునుండు నా జగ
త్కారకుఁడే యటంచుఁ గొతు ♦ కం బనిలేక యెఱుంగనయ్యెడిఁ.

చ॥ అది యటులుండని మ్మారుగ ♦ నైనది యైనది చింతయేల? నీ
మది ప్రమదంబు నొంద నొక ♦ మార్గము చూతు నికుంభిలాస్థలిఁ
గుదిరిక నొక్కవేలిమిని ♦ కూరిచి పూర్తియొనర్తు దుర్గణా
స్పదుఁడు విభీషణుం డెఱుఁగ ♦ భంగము సేయున యంచుఁ గుందెదఁ.

సీ॥ ఐన విభీషణుఁ♦డరయకుండెడు భంగి, సీత యాకృతి యొండుఁ♦సృష్టిచేసి
యువతీస్థితిం గాంచి ♦ యున్నతి నందిన, హనుమంతు నెదుట దా ♦ నిని వధించి
పరఁగ నయోధ్యపై ♦కరుగుచుంటిన యని, పలుక వారలు భ్రమానుపడి యలంగు
వారు జానకి చచ్చె♦ఫలమేమి యిందని, తమ్ములు హితులు బాంధవులు పురము
తే॥ తెరలి నాశమొందున యని♦మరలువారు, మరలకున్నను హనుమంతుఁ♦బుడికిఁ బంపి
యెఱుఁగుదాఁక దుఃఖముభరి♦యింపలేర, యంతలో నాదు వేలిమి♦నట ముగింతు.

చ॥ ముగిసినయంత వచ్చి కపి ♦ ముఖ్యుల రాఘవులఁ వధించి నీ
కు గెలుపు గూర్తునంచుఁ దన ♦ కూరిమి పుత్రుఁడు పల్క సంతసం
బు గలుగఁ బంక్తికంఠుఁ డను ♦ మోదము చూపెను మేఘనాదుఁడుఁ
జిగమిష మాయసీతను సృ ♦ ంపఁగ నుత్తరువందె నంతటఁ. ౮౩

—: వానరులు లంకం గాల్చుట :—

మ॥ అట సుగ్రీవుఁడు రాఘవుం గని మహా ♦ త్మా! దైత్యు లున్నట్టి యీ
పుటభేదంబు దహింపఁగావలయు నా ♦ మోదంబు చూపింపవే
యటులైనఁ రిపురాజి వచ్చుననఁ గం ♦ జాక్షుండు మోచించి కా
ల్చుటయే యొప్పని యాజ్ఞయీయఁ బ్లవగుల్♦కోలాహలోత్సాహులై.

మ॥ కొఱివుల్ చేకొని తన్మయంబుగ రణ ♦ క్షోణీ తలంబెల్ల నొ
త్తరమై కన్పడనేగి దైత్యనగర ♦ ద్వారంబున న్నిల్చి వీ
చిరి శంపాలతపోల్కి నుల్కలటు ల ♦ చ్ఛిద్రంబులై యెల్లచో
వఱలెఁ దైత్య వినాశనూచకముగా ♦ వారింపరాకుండఁగఁ.

ఉ॥ లంకను కీశులేసిన య ♦ లాతము లెల్లెడఁబర్వి మున్ను నా
యంకుఁడు వార్ధిపైఁ బఱపు ♦ నగ్ని శరంబు విధాన రేఁగి న
ల్వంకలఁ గాల్చెఁ బక్షుల ర ♦ వంబులు దానవకోటి కూకలుఁ
సంకటపాటులుం దెలుప♦శక్యమె ? కోతులు పిక్కటిల్లె చనఁ. ౪౯౬

మ॥ ఒక ప్రమాద్రిమ్మరి మున్నువచ్చి యొగి ని ♦ య్యూరెల్ల దుర్వార వ
హ్నికి నాహారము సేసిపోయె నివుడో ♦ యిన్నంచుఁ దెల్పంగ లె
క్కకు రానట్టి వలీముఖావళులు లం ♦ కంజొచ్చె నింకెట్లు చా
వక జీవించెడు వారమంచు భయ ది ♦ గ్భ్రాంతాత్ము లైరందఱున్.

ఆ॥ లోక వినుతుఁడైన♦కాకుత్స్థ తిలకుండు, వహ్ను లుమియు బాణ♦పర్గమేయ
గోపురంబు విఱిగి ♦ కూలి త్రికూటంబు, పైనిఁబడియెఁ గపులు ♦ ప్రమదమంద.

తే॥ మందు మలఁ గొనిపోయిన ♦ మారుతి వడి, వచ్చి కంఠీరవ రవంబు♦ వఱలఁజేయ
విన్న లంక గరుడపక్షి ♦ భీషణరుతి, వినిన నాగలోకస్థితి.♦ నెనసె నపుడు. ౪౯౯

శా॥ మాయాకార్య విశారదుండు జనుతో ♦ మాఱొడ్డి గెల్వొందు దై
తేయేం(దాత్మజుఁ డుద్ధతుండయి మరు ♦ ద్వీథిక్ మహారంభుఁడై
మాయాజ్ఞాసకి కొప్పు వట్టికొని భీ ♦ మప్రౌఢి ఖడ్గంబుచే
వ్యాయామంబు వెలుంగఁ దిప్పుచు జగ ♦ త్ప్రాణాత్మజుఁ డాయుచున్.

శా॥ మీరీ జానకికై దురంబు కడుఁబే ♦ ర్మిం జేయుచున్నారు ర
క్షోరాజన్యుఁ డుపేక్షచే విడిన నీ ♦ క్రూరాత్మ నేఁజంపెదఁ
దీరున్ సర్వము మీకు మాకు నన భీ ♦ తిన్ వాయుపుత్రుండు మా
యారంభంబులు సర్వముం జెడియె నేఁ ♦ డంచున్ మదిన్ ప్రస్తుచున్.

శా॥ తప్పింపంగ నుపాయమేదియును చి ♦ త్తంబందు కన్పట్టమిన్
నిప్పుం ద్రొక్కిన రీతిఁ దత్తఱిలి న ♦ న్నీతిం బ్రశంసించుటే
యొప్పంబోలు నటంచు నిట్టులను గ ♦ ణ్యోదార ! యీపద్ధతుల్
మెప్పో! నీతియొ! యోగ్యమో! తగవొ! మే♦ల్మింగూర్చునో! తెల్పుమా!

మ॥ అరవిందాసన వంశ్యుఁడై సకల శా♦స్త్రార్థంబుల న్నేర్చి యీ
కరణిన్ స్త్రీని వధించుటల్ పరమ దు ♦ ష్కార్యంబుగా నేర్వవో!
ధరణీ వ్యోమములే వడంకునవి చి ♦ త్తంబందు భావింపవో!
కరుణన్ దీనిని మానితేని కని లో ♦ కంబెల్లఁ గీర్తింపదే! ౫౦3

మ॥ కరుణాదూరత యేల! వంశ గురుతల్ ♦ కాలుష్యముం జెందు దు
ర్భరమౌ నింద వహింతు నైచ్య మబలన్ ♦ బాధించి చక్కాడుటల్
స్థిరమౌ కీర్తి నశించు గౌరవము ప్రా ♦ప్తించున్ మహాపాతకం
బురవే నేయఁగ రాచపుట్టువునకున్ ♦ యోచింపుమా రావణీ! ౫౦౮

మ॥ అన నా రావణి నవ్వి యిట్టులనుఁ గ్రగ ♦ వ్యాదుల్ సుఖంబంద నొ
ప్పని పేరాసల నొందు దుర్మతులు గీ ♦ ర్వాణుల్ నిరాశం జనఁ
దనుజవ్రాతము తండ్రియుం జెడఁగ నా ♦ ద్యంబైన బీజంబు దీ
నిని వేఁటాడుటకంటె నన్నెమగు పు♦న్నెంబున్నె యొడ్డో యిలఁ.

శా॥ ఈ రీతెంచిన చేత క్రుల్లినది నేఁ ♦ డే మీ యయోధ్యేశ్వరుం
ర్వార క్రోధము మీఱఁ గాల్చెదను కా ♦ వఁ శక్యమైయున్న నా
నారాచంబుల పాలుగాక ధరణీ ♦ నాథానుజుల్ తల్లులుఁ
బొరుల్ జీవిత మందఁ జూచుకొనుఁడీ ♦ వాగ్వాద మింకేటికిఁ? ౫౦౬

:— ఇంద్రజిత్తు మాయాసీత తలఁదఱుఁగుట :—

తే॥ ఇపుడ యీపుష్పకంబున♦నేగువాఁడఁ, బ్రార్థనమున ఫలములేదు♦ప్లవగ! నీచ!
నకలలోకంబు లెదురై న♦స్రగ్గువాఁడ, నే? యనుచు సీత కంఠంబు♦నేయఁ దిరిగి.

క॥ కరుణింపుము నఱకకు మని, తరుణియుఁ బ్రార్థించుచుండ♦దయగొనక నిశా
చరుఁడు సరాలునఁ గైతవ, ధరణిజ శిర ముత్తరించి♦తటుకునఁ జనియెన్. ౫౦౭

తే॥ తెరలి పుష్పక మెక్కి♦యు♦దీచి దిశకు, నింద్రజితుఁ డరుగఁగఁ దపి♦యించి హానుమ
పృథివిఁ బడియెను వజ్ర ప్ర♦భిన్నశైల, లీల సర్వాచేష్ట లుడిగి♦తూలి సోలి. ౫౦౮

తే॥ పోయినట్టులె పోయి యా♦పుణ్యజనుఁడు, మరలి చేరె నికుంభిల♦మఖము సేయ
మనసు సురుఁగంగ మారుతి♦మాఁడి వాడి, కలఁగి మలఁగి నలఁగి తేటి♦పలవరించె.

మాలిని॥ బలముచెడఁ గృశించుఁ ♦ భామినీ దీపమంచుఁ
దలరి మదిఁ గలంచుఁ ♦ దైవమే లేదె యంచుఁ
తలఁచి తలఁచి యూర్చుం ♦ దల్లి యంచంగలార్చుఁ
అలఁగి దెసలఁ గాంచుఁ ♦ హా చెడెం గార్యమంచుఁ ౫౦౯

క॥ కింకగొని యసురపై బడ, నుంకించును వగపుత్రోవ♦నుర్విం గూలుఁ
శంకగొను జంకు వడఁకుఁ ద, లంకుం దలమోఁదికొను ని♦లంబడి పొరలుఁ.

తే॥మా కతలుమగిసినవి ము♦ల్లోకములకుఁ, దమము తొలఁగినదని మదిఁ♦దలఁచునంత
మరల నిసివచ్చె దుష్ట క♦ర్మములు ప్రబలెఁ, జెనఁటి కత్తిచే లక్ష్మ్మని♦తునిమె నకట!

శా॥ కారాగారమునం దగుల్వడిన లో ♦ క ప్రార్థ్య సౌజన్య లం
కా రక్షోధిపునుండి వీడ్వఱచు వీఁ ♦ కఁవచ్చి శోకంపుఁ గీ
కారణ్యంబున నేఁ దగుల్వడితిఁ బొ ♦ పాత్ముండు వై దేహి న
ట్లారాటింపఁగఁ జూచుచుండితిఁ గదా ♦ వ్యర్థుండనై బిమ్మటిఁ. ౫౧౪

చ॥ పరమ తపస్వినిఁ ముగుదఁ ♦ భావన నన్నులమిన్న జానకిఁ
జెఱ విడిపింపగా నిటకుఁ ♦ జేరినవాఁడను కాను దానవో

త్కరముల నాజిలోఁ దునుమఁ ♦ గాఁ జనుదెంచిన వాఁడఁగాను దు
ర్మరణము తల్లి యొంద బవ ♦ రంబున కిందఱఁ దోడితెచ్చితిఁ. 418
ఉ॥ జానకిఁ గానలందు కనఁ ♦ జాలక చింతిలుచున్న రామ భూ
జానికి లంకలో జనక ♦ జాతను జూచితినంచుఁ బల్కి స
మ్మానము నొందు నోటనె కు ♦ మార్గుఁడు రావణి చంపఁజెచ్చె నం
చేనె వచింపఁగా వలసె ♦ నేటికిఁ గాల్పనె నాదు జన్మముఁ!. 419
చ॥ కడలిని దాఁటి లంక నొగిఁ ♦ గాలిచి సేతువుగట్టి మేరువుం
గడచి మహౌషధీ శిఖరి ♦ గారవమారఁగఁ దెచ్చి నీసముల్
పుడమిని లేరు లేరనెడి ♦ భూరి యశంబు గడించినట్టి నా
యుడిగము బీఱు వోయెను ప ♦ యోనిధి నింగువ గల్సు కైవడిఁ. 420
ఉ॥ సీతను కత్తిచేఁ దునుము ♦ చెన్నటి నప్పుడ చంపనైతి న
జ్జాతముఖిఁ సమక్షమునఁ ♦ జంపుచునుండఁగఁ జూచుచుంటి నీ
పాతక జీవితంబు నెడఁ ♦ బాయఁగ జంకుచు నుంటి నింక నా
సీతకముల్ జగంబులు గ ♦ ణించి హసింపకయున్నె? యక్కటా!. 421
మ॥ అని చింతించుచు రావణాత్మజుఁ డయో ♦ ధ్యాపట్టణం బేర్చుఁగాఁ
జనియెఁ వానిని వెంబడించిన రఘు ♦ త్మ్రాత్మభర్త నాజాడ యే
మిని కాన్పింపమి నేమిగా వగచునో? మీఁదేమి కానున్నదో?
కనకున్నాఁడను తెల్పుఁగాఁజనుఁ డయో ♦ గ్యంబైన కార్యంబగున్. 422
చ॥ జరిగినదెల్లఁ దెల్పెదను ♦ జానకిభర్తకు నాతఁ డయ్యెడఁ
మరణము నొందునేని యట ♦ మాఁడెద నట్టులు కాక యూతఁడే
కరణి వచించు నానరణిఁ ♦ గార్య మొనర్చెద రిత్తచింత నే
నొరయుట యేల? యంచిన కు♦లోత్తము చెంగట వాలెగ్రక్కునఁ.
ఉ॥ వాలి తపించి మానసము ♦ ప్రాణము దేహము వాడ నూర్చుచుఁ
సోలుచుఁ దూలుచుఁ మిగుల ♦ నుక్కుచు వెక్కుచు నేలఁగూల సం
శీలుఁడు రాముఁ డాతనిని ♦ చేరఁగఁజీరి వచింపుమయ్య! యి
ట్లీల తపింప? హేతువది♦యెయ్యదొ గొప్పది యుండు మారుతీ! 423
చ॥ నుడువుమ యన్న నాతఁడు క ♦ నుంగవ నశ్రులు గ్రమ్మ మేఘు నా
దుఁడు జనకాత్మజ న్నఅకి ♦ త్రోచెన యంచు వచించి యాపయిఁ
నుడువ కొడల్ గదల్పక క ♦ నుంగవ యార్పక యూర్పుపుచ్చ కు
గ్గడువగు చింతనొంది యొక♦క్కైవడి మ్రాన్పడి యుండెనత్తఱిఁ. 424
ఉ॥ ఆ పలుకుల్ చెవింబడిన ♦ యంతనె కీశవరేణ్యు లెల్లరుఁ
రాపడి వాతహతమున ♦ మ్రాఁకులు గూలినయట్లు రామ రా

మా! పరమాత్మ! యేదిగతి ♦ మాకని రాముని పాదసన్నిధిం
దాపముచేత బెగ్గిలి వి ♦ తాకునఁ గూలిరి ధారణీస్థలిన్. ౫౯3

ఉ॥ చిత్రముపోలె సూర్యకుల ♦ శేఖరుఁ డొక్క క్షణంబు నిల్చి సౌ
మిత్రికి మాఱుపల్కఁడక ♦ మిత్రులఁ జూడక మత్తుఁడేనియున్
ధాత్రిని నుంతయైన మదిఁ ♦ దాళఁగలే నభిమాన మక్కునం
దోత్రము మాడ్కిఁగ్రుమ్మ నసి ♦ దూలి ధరాస్థలి వ్రాలె గ్రక్కునన్.

ఉ॥ అగ్రజు చింతఁగాంచి తమ ♦ కైన సుదుస్థితిఁ గాంచి కార్య మ
వ్యగ్రతనుండి యిమ్మువడి ♦ వచ్చియు నాశము చెందఁగాంచి వీ
రాగ్రణి లక్ష్మణుండు హృద ♦ యంబును మేనును వాడఁ దల్లి ప్ర
త్యగ్రత వీడు క్రేపువలె ♦ నారటమందుచు వ్రాలె మేదినిన్. ౫౯౫

చ॥ మదిని విమర్శపైఁ బ్రతి వి ♦ మర్శ యొనర్చు విభీషణుండు త
న్నెద కుదియింప నార్తిగొని ♦ యేమియుఁ దోఁపక గెల్పులేమి దు
ర్మదుఁడగు మేఘనాదుఁడు ధ ♦ రాసుతచే దనుజాళికెల్ల నా
పద ఘటియించె నంచుఁ గర ♦ వాలునఁ ద్రుంచెనో యంచు జంకుచున్.

ఉ॥ చల్లనినీరు మోమునపయిఁ ♦ జల్లి పదంబులు మేను నొత్తఁగా
మెల్లనఁ గన్నువిచ్చి రఘు ♦ మేదినినాథుఁడు చూచె లక్ష్మణుం
డుల్లము నంచలింప నన ♦ నొయ్యనఁ గాంచి యితండు జీవముల్
తెల్లము వీడుఁగా డనుచుఁ ♦ దేర్చఁదలంచి సహించి యిట్లనున్. ౫౯౭

ఉ॥ అల్పులు దెప్పరంబు తఱి ♦ నార్తిని క్రుంగి కృశించువార ల
య్యల్పవిధంబు నీకుఁ దగు ♦ నా? పగవారలు నవ్వఁ జిత్త సం
కల్పము మాని యన్యాయపు ♦ గౌరవముం దిగనాడి ధర్మపుం
బొల్పును వీడి యిట్లు దిట ♦ ముంజెడఁ జింతిలఁగాదు రాఘవా!. ౫౯౮

మ॥ అసహాయ బతిదేవత సుజన లో ♦ కారాధ్య వై దేహి నొ
క్కనురుం డంటి వధించె నంచు నిటు శో ♦ కాక్రాంత చిత్తుండవై
మసలంజెల్లునె? యజ్ఞ నాగ మఖభు ♦ జ్ఞానీంద్రు లై రేనియున్
వసుధన్ సజ్జన హింసనేయ వడి న ♦ వ్వారిన్ వధింపందగున్. ౫౯౯

మ॥ జగముల్ చేడ్పడకుండుటా? దనుజ దా ♦ రుణ్యంబు లిల్లేచుటా?
నిగమ వ్యాపృతి సాగుటా? తగవు వు ♦ న్నెంబుల్ ధర న్నిల్చుటా?
తెగి సాధుల్ నశియించుటా? మనము నా ♦ ర్తింగుంది శోకించుటా?
పగవారల్ బ్రదుకొందఁగా మన ధను ♦ ష్టాండిత్య ముక్కాఁటుటా?

మ॥ త్రుటిలో లంకను బూదిచేసి దనుజుల్ ♦ త్రోఁద్రోపుతోఁ బోవు ది
క్తటముల్ గాల్చి దివంబు గూల్చి మది శాం♦తంబందుటల్ మాని త్రో

కక్కటపాటొంది శిరంబు వ్రాల్చికొని దుగి ♦ ఖంబందుచుండేని యక్కట! యీవేదతనంబు వీరజగ ము ♦ ద్ఘాటించి యగ్గించునే? ౫౩౧

చ॥ పురమున నిట్టి ధర్మమును ♦ పూనియె రాజ్యముపీడి కానలం
జొరఁబడి దేవిఁ గోలుపడి ♦ క్రుక్కుచు లంకకుఁ జేరి యిందు దు
ర్భరమగు దుఃఖ మొంది వసి ♦ వాడుచు ధర్మము ధర్మమంచు ని
బ్బరికము గొందుమేని యుడి ♦ వంబున కీడ్వఁ కట్టి శత్రువుల్. ౫౩౨

చ॥ వగవు భరింపలేక మన ♦ ప్రాణము వీడితిమేని లోకముల్
పగతుఁడు పట్టి తెచ్చి తన ♦ భార్యను క్రమ్మోల వధింప రాముఁడా
పగతుని కొందికొంది కసి ♦ వాయఁగఁ జంపెడి శక్తిలేక సి
గ్గు గొని మరించె నంచు నిను ♦ గువ్వకరింగొని నిందనేయవే? ౫౩౩

మ॥ తగ సీవైఖరి వీరధర్మము సుమి ♦ త్రా పుత్రకుం డాడుచో
వగలో మున్గిన సూర్యసూతి యొక స్వ ♦ ప్నంబంది మేల్కన్న సో
యగవై లేచి పరాకులేల వడి దీ ♦ పాగ్నిం బతంగక్రియ
నెగయం జూచు దశాస్య మొమ్మొపయి లం ♦ ఘింపంగ రండో వెస.

శా॥ లంకా పట్టణముం బెకల్చి వడి నే ♦ లంగూల్చి యిల్లాండ్రతోఁ
జంకం బిడ్డలతో సుహృజ్జనులతోఁ ♦ జక్కాడి యన్యాయ మీ
పొంకంబంచు నిలింపు లడ్డుపడినం ♦ బొంగార్చి లోకం బదై
త్యాంకంబై చనఁజేసి తీఱవలెఁ గా ♦ ర్యంబిద్ది రండో వెస. ౫౩౪

శా॥ ధర్మంబే యగుఁగాక యారసిన దు ♦ ర్ధర్మంబె యౌఁగాక దు
ష్కర్మారంభుల దుంపఁ దెంప కిటు శో ♦ కస్వాంతులై యుంటన
త్కర్మం బెట్లును గాదు రండనుచు మా ♦ ర్తండాత్మజుం డాడఁగా
నిర్మ్లక్తంబులఁ బోలి లేచి రతనిన్ ♦ వెన్నంటి శాఖాచరుల్. ౫౩౫

శా॥ ఉత్సేకించుచు లేచు వానరుల యు ♦ ద్యోగంబు వీక్షించి సం
విత్సంయుక్తుఁడు వాయుసూతి యిఁక మీ ♦ విన్నాణముల్ చాలు దు
ర్మాత్సర్యంబునఁ గోసలంబు పయి కిం ♦ ద్రద్వేషి దండెత్తె మీ
యుత్సాహంబులు వ్యర్థమయ్యె ననిదై ♦ తోయ్దేశముం దెల్పుడు.

—: ఇంద్రజిత్తయోధ్య కేగెనని విని రాముఁడు చింతించుట :—

తే॥ తల్లులును తమ్ములు మహా ర్తిఁ ♦ దపముచేయు,చున్న కోసలంబునకు దై ♦ త్యుండుపోయె
ననెడు వార్త చెవింజొర ♦ ననఘు మనము, కలఁగినది మఱి మిక్కిలి ♦ కలఁగఁ బాతె.

శా॥ క్షీరాంభోనిధి యోగనిద్ర విడి వ ♦ చ్చెన్నాఁగఁ జింతా మహా
పారావారము తీర మొంది త్రుటియుం ♦ బంటింప కూటాడు సీ

తా తామా రసణుండు చిత్తమునఁ గాం ♦ తాళంబు కంపంబు దు
ర్వారంబై చన నిల్చె నంక్షుభిత వా ♦ రాశిక్రియ్ గాసిమై. 436

శా॥ నాయీ దుర్విధి సీతతోఁ గడచి యం ♦ తం దీఱదయ్యెం గదా?
మాయం జేయఁగఁ బూని మాకులము ని ♦ మ్మూలాన శాంతించునే?
యేయెవ్వారలఁజేరి యింకను మహిన్ ♦ హింసింపఁగా నున్నదో?
యీయార్తిం దొలఁగించు త్రోవ గలదే? యేమూఁగురో తమ్ములుల్?

శా॥ చేతోవేగ విమాన మెక్కిచను నా ♦ చెన్నంటి యొక్కింత కా
లాతీతం బొనరింపకుండ నవలీ ♦ లన్ సర్వ నాశంబుగా
భూతిం గల్పును దుర్భగుండ నగు నా ♦ భూభార జన్మంబుచే
సీతం గోల్పడి యిందునందు జన ని ♦ శ్శేషంబు గావించితిన్. 437

మ॥ మరణం బింకను నాకు రాదుగద నన్ ♦ మన్నించు నా తండ్రులుల్
ధరణీజాతయు రాక్షసాళివలనం ♦ దల్లుల్ సుహృద్బాంధవుల్
పురవాసుల్ మరణింపఁజూచినది యీ ♦ పుణ్యంపు జన్మంబు నా
కరణిన్ మున్నెవఁ డుద్భవించె కుల ని ♦ ర్ఘాతంబుగా మేదినిన్. 438

మ॥ ఇట వర్తిల్లిన దేదియుం దెలియలే ♦ కీండ్రంబుఁ బొందంగ వా
రట నాతమ్ము లెఱింగి తారసిలినన్ ♦ యామ్యాటుఁ డేపారి యు
త్కట దర్వీకర పాశబద్ధులనుగాఁ ♦ గావింపఁ బక్షీంద్రుఁడా
దట నే తెంచునె? మందుఁ దేరఁగ జగ ♦ త్ప్రాణాత్మజుం డుండునే?

మ॥ అనఘా! వ్యోమమునన్ వడిన్ జను నుపా♦యం బున్నచోఁ దెల్పుమా
కన నీ యున్నవి యుండనీ వదలనీ ♦ క్రవ్యాదయుద్ధంబు గం
గనె పోనిమ్ము దురాత్ము డింద్రజితు న ♦ క్షుంబుల్ చిరంజీవు లి
చ్చను చంచూపుటిఁ దోఁడి తిన్న యవలన్ ♦ సాధింతు నన్యేచ్ఛలన్.

మ॥ అన సౌమిత్రి నిరోధియై పలుకు నా ♦ ర్యా! సంగరంబందు మా
ర్కొని కైకేయి తనూజుఁ గట్టుటకు నా ♦ క్రూరాత్ముఁడౌ మేఘ న
ర్జసుఁడే కాదు త్రిలోకముల్ చెనకినన్ ♦ జాకుండఁగా నిల్చునే?
ననుగా నెంచితివేమి యాభరతు? న ♦ న్నా! బుద్ధి తార్క్ష్యాగ్రన్.

మ॥ యము నా రావణి తానె ప్రేమమున నా ♦ హ్వానించి కొంపోయి సై
న్యముతో ధారణిఁ ద్రెళ్లియుండుటయె నీ ♦ వచ్చోట వీక్షింతు ని
క్కము నందేహములేల చింత విడుమా ♦ కానున్న కార్యంబు పం
క్తిముఖున్ వాని కళత్రముల్ మిగుల దుఃఖంపంగఁ జెండాడుటే. 439

మ॥ అని సౌమిత్రి వచింప వాయుసుతుఁ డా ♦ హాపోహముల్ నేయఁగాఁ
బనియే? మద్భుజ పీఠినెక్కుఁడు మనో ♦ భావంబుతోఁ జేరెదన్

బనుఘ శాత్రవులఘ వధించి త్రుటిలో ♦ వత్తుఘ మహాసేనతో
డనె ధాత్రిం బెకలించికొంచుఁ జనువాఁ ♦ డం దెల్పుఁ డేదిష్టమో?

శా॥ చంపఘ వచ్చిన మేఘునాదునకు భూ ♦ సంజాత గిట్టింపు ద
ప్పింప స్నీతులు పల్కుచుంటి నవలఘ ♦ బిర్వీకునఘ గెల్చి బా
ధింపఘ మూర్ఛిలినాడఁ గాదయినచో ♦ దేవిఘ దురాత్ముండు దాఁ
జంపన్నేర్చునె? చంపి జీనములతో ♦ సాగంగ వాఁడోపునే? ॥౫౮॥

మ॥ కడఁకఘ వాయు మనో జవంబులు కలం ♦ కం బొంద వెన్నంటి యా
దుడుకం డీల్గఁగ నెత్తిపై దుమికెదఘ ♦ దుర్దాంత నిర్ఘాతమఘ
నడి ముందేగి యయోధ్యఁ జేరెదను సం ♦ భావింపుఁ డేదర్వాఁ మో
తడయఘ లాభమె? యన్న దాశరథు లు ♦ ద్దామక్రియన్ లేవఁగఘ

మ॥ కని ధైత్యేశ్వరుఁ డొక్కవిన్నపము ని ♦ ల్కుం బొందుఁడీ దుఃఖినై
మససేమాత్ర వశంబుగాక యపు డ ♦ మ్మాడిక్ఘ భ్రమం బొందితిఘ
దనుజుం డా ధరణీజఁ జంపుట యస ♦ త్యంబంచు నూహించెదఘ
జనసంస్తుత్యను తాఁకి వాఁడు బ్రతుకం ♦ జాలండు నిక్కంబుగఘ. ॥౫౯॥

—: విభీషణుఁడు తుమ్మెదయై జానకిం గాంచి వచ్చుట :—

చ॥ పరమ పతివ్రతం జెనక ♦ భస్మము గాదె జగత్త్రయంబు? ని
ష్ఠురమున నట్లయైన నొక ♦ పాట నయోధ్యకుఁ బోక చూడ న
చ్చెరువగు నన్నియుం జటిక ♦ సేపున సత్య మెఱింగివత్తుఁ జె
చ్చెరవులు మాని యుండుఁడని ♦ చివ్వునఁ దుమ్మెద రూపుతోఁ జనెఘ.

ఉ॥ తుమ్మెద రూపుగొంచు గుణ ♦ ధుర్యుని రాఘువవర్య ధీర చి
త్తమ్మువలెఘ వెనం బఱిచి ♦ తాల్మి నశోక వనంబుఁ జేరి చి
త్రమ్ము బలెఘ వినిశ్చలతఁ ♦ దాల్చి తపించెడు రాముదేవి నా
త్రమ్మునఁ గాంచెఁ గాంచఁ గను ♦ దమ్ములు హృజ్జలజమ్ము శాంతిలెఘ.

శా॥ నా దుఃఖమ్ములు మేనితోడనె తొలం ♦ గంబోలు నంచూర్చు రా
మా దీపాభము నోర్చునై త్రిజట స ♦ మ్మానోక్తులం దేర్పఁ జిం
తా దాహంబును మాని వానర మృగేం ♦ ద్ర ధ్వాన మాలించి స
మ్మోదం బందుచు జీవముల్ నిలుపు న ♦ మ్మున్మగ్ధం గనె భక్తియై ॥౬౩

తే॥ మాయయని దిగులునుచింత♦మానియవ్వి,భీషణుండు రావణి నికుం♦భిలక్రతువు
సేయఁ జనెనని బహుళ మై♦తేయసేన, లరుగుచుండుటయును మది♦నరసి కాంచె.

చ॥ క్రతువున యజ్ఞియంబులు క ♦ రంబుగఁ దృప్తి యొసంగు మాఱుగాఁ
గుతిల యొసంగఁ జేయునని ♦ కూర్చు నధోగతి నంచుఁ గుందుచుఘ

గ్రతుభుజులెల్ల గాసిలుట ♦ గాంచి విభీషణుఁ డింద్రజిత్తు కు
త్సితమది దొడ్డదంచుఁ జను ♦ దెంచి రఘూత్తముఁ గాంచి యిట్లనున్.

ఉ॥ దేవి సుఖాన నున్నయది ♦ తే ర్చెదు వారలు నున్న వారు ని
ర్జీవితగాదు క్రొత్తడికిఁ ♦ జేటును కల్లునె! మాయచేసి యా
రావణి శత్రు దుర్జయ క ♦ రంబగు వేలిమి సేయఁబోయినాఁ
డావిధిఁ బూర్తిచేసి మన ♦ యందఱఁ జంపఁ దలంచె రాఘవా! ౫౫౬

తే॥ అని విభీషణుఁ డాడిన♦యంత నేడు, జగము లేదుదీవులు నేడు♦సాగరములు
చేరి ఘోషించు చందాన ♦ నారవంబు, చేసి రాడిరి పాడిరి♦చెలఁగి కపులు.

౭౬ నికుంభిలా యాగ పటలము. (౧౮౩)

శా॥ శ్రీరాముండు విభీషణుం దడవి యా ♦ శ్లేషించి మిత్రంబ! యీ
మారామాల్ వివరించి కష్టముల నా ♦ మం బార్వ నీవుంటి ధీ
శూరుం డంజని పుత్రుఁ డుండెఁ బరమే ♦ శుం డుండెఁ గావించు పు
ణ్యాగంభంబును కద్దు తక్కు బల ధైర్య స్ఫూర్తి లున్నట్టివే. ౫౫౭

చ॥ అని వినుతింపఁగా శిరము ♦ నాతఁడు వంచి మహీశ! యాగ సి
ద్ధిని గొనునేని వానిని వ ♦ ధించుట దుష్కరమాను గెల్వియున్
దనుజులకే లభించు నట ♦ దక్షత లక్ష్మణుతోడ నేగి వే
ల్మిని చెడఁజేసి దైత్యు నవ ♦ లీల వధింతు మనుజ్ఞ యిమ్మనన్. ౫౫౮

ఉ॥ మంచిది యట్లు చేయుఁడని ♦ మన్నన చేసి సుమిత్ర పుత్రు వీ
క్షించి గరాను కైతవము ♦ చేసి విరించి శరంబు నేయఁ గో
పించి తొలంతు గాని ప్రతి ♦ భీషణభంగిఁ దదస్త్రమే ప్రయో
గించిన లోకజాలములు ♦ గీడ్పడు నవ్విధి చేయఁబోకుమా. ౫౫౯

ఉ॥ పాశుపతంబు వైష్ణవము ♦ పాయక యేయునయేని వానితో
నే శమియింపఁజేయు మరి ♦ నేర్పున మాయలు పన్ను నేని త
న్నాశము ధర్మపద్ధతి నొ ♦ నర్పుము ముమ్మరమైన పోరునన్
శ్లేషము దైత్యుఁడొందఁ బరి ♦ కించి వధింపుము లావు పెంపునన్. ౫౬౦

శా॥ రోసంభారఁగ బాణవృష్టి నొగి శ త్రుండొప్పఁ గుప్పింప బా
ణాసారంబునఁ ద్రోషఁజేసి యరి హ ♦ స్తాధిక్యముల్ తగ్గుచో
గాసింబొంద నెఱింకు లంట నిశితో ♦ గ్ర స్ఫార నారాచముల్
చేసుద్దిం జతగూర్చి యేసి శమనుం ♦ జేర్పింపుమా లక్ష్మణా! ౫౬౧

తే॥ ఎదిరి విడుచు దివ్యాస్త్రంబు♦లెఱిఁగి వాఁడు, విడుచుసంతలోఁ బ్రత్యస్త్ర♦వితతినేసి
యడ్డుపెట్టుము వాని యూ♦హముల నాస్య, చిహ్నములచేఁ బరీక్షించి♦చేయు పోరు.

తే॥అనుచుఁ బెక్కు పాయములువ్యూ♦హములమర్మ,ములను తెల్పిజగద్భ క్త♦సులభుఁడైన
విష్ణుచేతి కార్ముకమిది వేడ్క దీనిఁ, గొనుము శత్రులఁ గూల్పుమ♦యనుచు నొసఁగె.
తే॥దీనిఘనమహిమమగ ప్త్య♦మూనిమున్ను, తెలుపమనసుననాటంగఁ♦దెలియుదుకద!
ఈ సహస్రశీర్షుని యంబ♦కాసనము వి, రించనుఁడు తొల్లి వేల్మి కా♦వించిపొందె.
తే॥ తోయజాక్షుండు తాల్చిన♦తూణమిద్ది, యక్షయ శరంబు గొనుమని♦యలరనిచ్చి
యలమి యుత్సాహవాక్యంబు♦లెలమినాడి, సెల వొసంగెను జానకీ♦చిత్తహారి.
తే॥ మునులుఖేచరులుబ్బిదీ♦వనలు సేయ, సంగరోత్సాహుఁడగుచు ల♦క్ష్మణుఁడుత్రిపుర
ముల దహింప వెడలు రుద్ర♦మూర్తివోలెఁ, బ్లవగబలములతో నష్టు♦పయనమయ్యె.
తే॥ పవననూతి ప్రభృతి వీర♦వరులతోడ, వెడలు మనుచుండు శ్రీరామ♦విభునిపాద
జలజములు మదిలోన వె♦ల్పులను తోఁపఁ, దలను దాల్చి నడచె వీర♦ధర్మధనుఁడు.

ఉ॥ రాముఁ బ్రదక్షిణించి నమ ♦ రంబునకుం జను లక్ష్మణుండు ప్రో
ద్దామక వామహ స్తమున ♦ దార్ఢ్య శరాసనముఁ ధరించి సు
శ్రీమ భయాపహారియగు ♦ దక్షిణహ స్తమునఁ శరంబు సా
రై మెఱయంగఁ బట్టి పగ ♦ యాదలఁ దచ్చెద నంచు వెల్వడెఁ ౩౬౯

ఉ॥ తన్నిడఁ బాయకుండు తన ♦ తమ్ముఁడు వీడి చనంగఁ గాంచుచుఁ
మున్ను మునీంద్రుతోడ మఖ ♦ ముం బరిరక్షణసేయ నేగుచోఁ
దన్నును తమ్ముఁ బో విడిచి ♦ తాళక తండ్రి వహించు తల్లడఁ
గ్రన్ననొందె జీవములు ♦ కాయము వీడఁగ లేని కైవడిఁ. ౩౭౦

ఉ॥ కేల నలాతముల్ గొనుచుఁ ♦ గీశులు కొండలు కోనలుఁ వడిఁ
జాలుగ దాఁటి లోకముల ♦ జానుగఁ గద్దునఁ దాల్చుచుండు సం
శీలుఁడు మట్టియాకుపయిఁ ♦ జేరి యడంగిన వైనమొంది ధై
ర్యాలి రవంతచోట నడఁ ♦ గారు నికుంభిలఁ గాంచి రెల్లరుఁ. ౩౭౧

సీ॥ ఆ మేఘనాదుని ♦ హోమాగ్నికుండముఁ, జక్రాయుధము వరు ♦ సలుగఁ జుట్టి
కాపాడుచున్నట్టి♦యేపున బడబాగ్నిఁ, గడలిచుట్టిన యెస ♦ కమున సైన్య
సమితి వ్యూహమువన్ని♦చక్రవాళమునంటి, జగమెల్లఁ జుట్టంగఁ♦జాలియుండెఁ
బొడవైన నల్లని ♦ యొడళ్ళులపై నెట్టి, వెండ్రుకల్ మిన్నంది ♦ వెలుఁగుచుండ
తే॥ రామవిభుఁడు కోపమున వా♦రాశిమీఁద, వహ్నిసాయక మేయ నం♦బరమునంటి
కడలి మండుచుండినమాడ్కి♦గానఁబడుచు, నుండె దానవబలములు♦గండుమీఱి.
తే॥గుణరవము లేని విండ్లింద్ర♦ధనువుఁబోలెఁ,జిందములుసంద్రముననుండు♦చెన్ను దోఁచె
భేరు లులియని మబ్బుల♦తీరుదాల్చె, హరులుఁ గరులును చాంచల్య♦మరయకుండె.
క॥ చలియింపని జలధివలె, న్నిలిచి మొరయకుండు యామి ♦ నీచర సేనం
దిలకించి వనచరావళి, తులకించి రవించె మిన్ను ♦ తూంట్లు పడంగన్. ౩౭౪

క॥ గర్జించిన కపులకుఁ బ్రతి, గర్జన మొనరించె దనుజ♦గణములు భేరుల్
గర్జించె రెండు మొయిళులు, గర్జలతో జాల నంబ ♦ కంబులఁ గురిసెన్.

క॥ కొలఁకున హంసలు వ్రాలెడు, పొలుపునఁ దళతళల కైదు ♦ వులు వనచర సే
నలపైఁ బరవెను ధరపైఁ, బలపలమసి తలలుఁ గేలుఁ♦బదములు రాలెన్.

క॥ వానరులు జాలు వ్రాఁకు ల, నూనముగా మునర విసర ♦ నొత్తుగఁ దలలున్
మేనులు పండ్లును కైదువు, లానకములు తునిఁగి విఱిగి♦యవనిని రాలెన్ ౫౭౭

క॥ పరశు కరవాల తోమర, శర కుంత గదా ముసుండి ♦ సాధనముల ని
ర్జరవైరు లేయ వనచర, శిరములు కడుపులును వ్రస్సి ♦ చిందెను ధరపై. ౫౭౮

తే॥ ఎప్పుడీ సేన సమయుట!♦ యెపుడు వేల్మిఁ, జెఱుచు! టిప్పని యెడ సేయఁ♦ జెడుసమస్త
మని విభీషణుఁ డా రాము♦ననుజుఁ గాంచి, పలికి లెమ్మని తోందర♦పఱచె నపుడు.

తే॥ అచటి కింద్రాదులును చతు ♦ రాననుండు, యక్ష కిన్నర కింపురు ♦ షాదులెల్ల
వచ్చి నింగి నిండిరి రాని ♦ వారులేరు, లక్ష్మణేంద్రజిత్తుల నేర్పు ♦ లావు చూడ.

చ॥ రథముల గుంపు వారణ వ ♦ రంబుల పెంపు జ్వలించు దంష్ట్రికా
యుధముల పంపు వార్యముల ♦ యుద్ధతిసొంపును సోఁకు తెంపు సం
గ్రథితములైన భంగి మొగ ♦ రంబున నిల్చిన జంపు సంగర
క్రథనము సంపు వాద్యముల ♦ ఱంపును తెల్ప నశక్య మయ్యెడన్.

శా॥ నేనంజొచ్చి సుమిత్రపట్టి శర వృ ♦ ష్టిం గూర్చి యేపారఁగా
నానానేకప యూథముల్ రథ విమా ♦ న వ్రాతముల్ సుందరా
జానేయంబులు దానవ ప్రకరముల్ ♦ సంఘంబులై కూలి లం
కా గీవృత్పథమందయేగి యమ లో ♦ కంబందె నొక్కుమ్మడిన్. ౫౭౯

చ॥ శరములచేఁ దునింగిన గ ♦ జంబుల దేహ మహోదరంబు లా
దురమునఁ గొండలం దొనల ♦ తోయము తోఁపఁగఁజేసె రాక్షసో
త్కర శిరముల్ మదేభములు ♦ త్రవ్విన పల్లములందు గూలి ని
ర్జర రిపు యజ్ఞ కుండమున ♦ రాఁజిన ద్రవ్యములట్లు రాజిలెన్. ౫౮౩

శా॥ ధూళిం బ్రుంగిన హారి సన్నకుట నం ♦ దోహంబు భల్లూక దం
తాళుల్ క్రుమ్మఁగ మిన్కు-మిన్కు-మని రం ♦ గై వెల్గు వల్మీకముం
బోలెన్ గ్రువ్విన బాణజాలములతోఁ ♦ బొల్పారె రక్తాపగల్
వేలన్ మీఁతి నయోధిఁజేరెఁ గుణపా ♦ ణి ప్రపంచంబుతో. ౫౮౮

క॥ గొడుగులు కాఁడలు విఱుగం, బుడమిని రక్తప్రవాహ ♦ మున మునుఁగుటచే
నుడుపతి విథుంతుదునిచే, వడి మ్రింగంబడి పెలుంగు ♦ పగిదిం దోఁచెన్. ౫౮౯

క॥ తుండంబులతో మదగజ, తండంబులు త్రుంగి రుధిర ♦ తటినింబడి యు
ద్దండగతి నడచు నాకా, కాండంబుల పగిదిఁ దరలి♦కడలిం జేరెన్. ౫౯౦

తే॥ కుణపములఁ దినగోమాయు♦గణము నిండెఁ, గాకులును గ్రద్దలునుచేరెఁ♦గడుపునింప
బోరువలు వచ్చె రాబందు♦పులుఁగు లడరె, లక్ష్మణుని వీలువిద్దియ♦లావుమెచ్చి.

తే॥ చిచ్చులుమియు శరంబులు♦వ్రచ్చివండఁ, జేయఁ గప్పుడుబొంతలు♦చేర్చికాల్ప
వెదురుటడవులు మండిన♦విధము దనర, మండిచెడెఁ గొంత వేదండ♦తండమపుడు.

క॥ భల్లుక నఖములు రాఁకున, మల్లుర శిరములను గ్రొచ్చి ♦ మలయించుట పె
ద్దోళ్లం బుట్టల గములం, బెల్లగిలం ద్రోచు పగిది ♦ విలసిల్లె నటన్.

తే॥ సింహ విక్రములగు నింద్ర♦జితుని భటులు, రథికు లాధ్వోరణులును తౌ♦రంగికులును
క్రమ్మి వర్షమ్ములోలె నా♦యమ్ములందు, క్రుమ్మ నమ్ములతోడనే♦గూలె హారులు.

క॥ అటనటఁ దునిఁగిన యంగము, లటనటఁ దినఁగోరి వులుఁగు♦లటనట బెరయం
బోటబోటమని కాఱిన నె, త్తుటఁ బుటుకున ముంచి కడిగెఁ♦దుటువుల శిరముల్

క॥ ఒకటి వెనుక నొకటిగ నట, నకటావికటముగ వ్యూహ♦మమరిన సేనా
నికటమునఁ బెటిలఁ దేరులఁ, బికటంబుగఁ గూల్చె రాఘ♦వశ్రేష్ఠుఁ డొగిన్.

క॥ విలయానిల హతిచేఁ గొం, డలు మొయిళ్లులు పాటవముచె♦డం దుల్లిన యా
పొలుపునఁ దలలును మేనులు, గులగులలై నెగసి హోమ♦కుండమునఁ బడన్.

క॥ నక్తంచర శిరములు తను, ముక్తములై సంతతంబు♦మోఁదుటచే శా
స్త్రోక్తముగ నిలుపు కుంభ మ, లక్తిక ఘటమట్లు మురిసి♦లవలవ యయ్యెన్.

క॥ కరి తురగ భట శిరంబుల, నరుదారఁగ నీడ్చికొని ర♦యంబునఁ జని నె
త్తురుటేళ్లు యాగశాలం, బరవి మఖానలము చల్లఁ♦బడి చెడ ముంచెన్.

క॥ అడిదములతోడి కరములు, పిడుగులవడువునఁ బడంగఁ♦బీనుఁగు లయ్యెన్
దడఁబడి యెనుములు మేఁకలఁ, కడు నాహుతికొఱకుఁ గట్టు♦కంబంబులతోన్.

క॥ తమ మదగజములు గూలఁగఁ, దమ మేనులు చినుఁగకున్న ♦ దాశరథి మహా
స్త్రములకు జడిసి నిరుత్సా, హమున రుధిర తటినులంద♦యడఁగిరి సోకుల్.

క॥ పదములు శిరములు నొవ్వఁగఁ, బ్రదరంబులు గ్రువ్వ నిలిచి♦వడఁకెడువారున్
పిదపిద ప్రేవులు వెలివడ, నదవదలై సోలువారు ♦ నైరి సురారుల్.

క॥ కినుకగొని రణము సలుపుచుఁ, దనువులు ప్రీలంగ సోలు♦దనుజుల స్కంధం
బున మోచుచుఁ ప్రేవులు వీఁ, పున వెలివడఁ ద్రోచికొనుచుఁ♦బోయిరి దనుజుల్.

క॥ జన్నపుఁ బాత్రంబులు వి, చ్ఛిన్నములై వస్తువితతి ♦ చెదరఁగ నట్టల్
పన్నుగ నాడెను ద్రవ్యో, త్పన్నంబై యజ్ఞశాల♦సదమదమయ్యెన్.

క॥ గాలివలె విసమునై వడి, సాలింద్రుర కదురుగతి రు ♦ జా సన్నిభమై
పాలంబడు చేమిరివలె, నాలంబునఁ గలఁగి దాన♦వావలి సమసెన్.

ఆ॥ గొప్పగాలివలనఁ♦గూలిన వృక్షజా, లంబు గల వనంబు♦డంబు పంబి
కూలియున్న సైన్య♦కోటిని రావణి, పొగిలి నొగిలి ఖిన్నుఁ♦డగుచుఁ గాంచె.
ఆ॥ కరుల హరుల కుణప♦గిరులఁను విచ్ఛిన్న, రథచయంబు దనుజ♦రక్తనదులు
మృతభటాళి తక్క♦మేదిని వేఱొందు, బయలు గనఁడు పంక్తి♦వదన సుతుఁడు.
ఆ॥ వేలకొలఁది దనుజ♦వీరుల నొకమాన, వుని శరాలి పీఁచ♦మణఁచి త్రుంపఁ
గుప్పలైన పీన్గు♦తిప్పలు గాకుసు, ఱూనియున్న యొకనిఁ♦గానఁడయ్యె. ౬౦౪
ఆ॥ నాల్కలెండ మేను♦నడుఁకంగ నేతెంచి, కొంద ఱసురు లతనిఁ♦గూడినారు
నడవలేక తోడు♦పడయక కొందఱు, త్రోవలందె కూలి♦దోరినారు. ౬౦౫
ఆ॥ కుండమూఁతిపోవఁ♦గుండలు పగులంగ, నాఱుచుండ ధూమ♦మడరు నగ్ని
చెన్ను నంది యింద్ర♦జితుఁడు జపించు మం, త్రమ్ము మఱచివచ్చె♦రంగమునకు.
ఆ॥ అట్టివేళయందు♦హతశేషులైన రా, క్షసులు భీతులగుచు♦శక్రజితుని
డాయ వెంట మిత్తి♦డాసినపగిది వా, నరులు వెంబడించి♦యరిగినారు. ౬౦౭
ఆ॥ శతసహస్ర పద్మ ♦ సంఖ్యయౌ సైన్యంబు, నిమిషమాత్ర నీల్గి♦సమయునంత
లక్ష్మణుని ధనుర్వి♦లానంబు చింతయు, నలుక యతని మదిని♦కలఁతపఱచె.
ఆ॥ భూమి యొడలు వడఁకి♦పొగులు చందంబైన, రణ పరాక్రమంబు♦రాక్షసమృతి
కనిన సురలు మునులు♦కరములు తట్టుచు, నవ్వుచుంట గాంచి♦నానయొందె,
క॥ మానముచెడ యజ్ఞమ్మున, మానముచెడ మంత్రగతియు♦మాఁడగ సేనా
మానముచెడ వంశము న, మ్మానముచెడఁ గుంది పంక్తి♦మస్తకసుతుఁడుఁ.
క॥ సేనలు పోలిసెను మిగిలిన, దానవులుం బొలియ శంక♦దగులఁగనేలా?
వూనిక చెడె యాగము నిఁక, మానక నెఱవేర్ప మనుట♦మాంద్యమె కాదా?
ఆ॥ వేల్మికుండమందు ♦ వేల్చిన యగ్నియుఁ, బొగలతోడ నడఁగెఁ♦బోరుసేయ
వచ్చి యరులు దనుజ♦వరులను చంపిరి, తెల్లమయ్యెఁ జెడుగుఁ♦దెలుపు నన్న.
ఉ॥ ఎన్నఁగ వైరి దాపునకె ♦ యిట్లు మగంటిమి క్రుంచనేల! కా
నున్నది కాకమాన దిది ♦ యోధుల పద్ధతి గాదు తుచ్ఛలౌ
నిన్నర వానరావళుల ♦ నెక్కటి గెల్వఁగలేని దోర్బల
స్కన్నుఁడ నైతినే! పగఱఁ ♦ జంపఁ గడంగక క్రమంగి యుందునే!
ఉ॥ వేలిమి కోలుపోయె నని ♦ వేఁగుచు మూఁగుచు నుండ ఖేచరుల్
మేలిమి దూల్చి నీబలము ♦ మించుట యింద్రునియొద్దనే చుమీ!
మాలెనె యిందటంచు నవ ♦ మానవిధంబున గేలిసేయరే?
బాలిశులన్ వధింతునని ♦ పట్టుగ రావణి లేచునంతలో. ౬౧౪
క॥ మురిసిన కరి తురగంబులు, విరిసిన సైన్యములు నగుచు విటతాటముగా
ధరఁగూల్చి రగచరులు త, న్నొరసిన దనుజులును భీతి♦నొంది వడంకన్. ౬౧౫

క॥ తాఱుచు నొదుఁగుచుఁ గ్రిందికిఁ, దూఱుచు నడఁగిన సురారి♦తుటుములు వాఁడిం
దేఱిన లక్ష్మణశరముల, నాఁకొఁ జరములు వ్రస్సి♦యాంత్రము లురలన్. 316

క॥ నరవరు శరములతో వా, నరు లేసిన తరులు గిరులు ♦ నక్తంచర సా
గరమున గాలియు నుఱుములు, మెఱుములతో దిగిన మొగులు♦మెయివడిఁ దోఁచెన్.

క॥ చెల్లాచెదరై సేనలు, త్రుళ్లగఁ దరువొండు వీచి ♦ దుష్టుల యసువుల్
కొల్లగొను పవనసూనుం, డుల్లసమున నింద్రజితున ♦ కొగి నిట్లనియెన్. 318

—: హనుమంతుఁ డింద్రజితు నుపాలంభించుట :—

ఉ॥ మాయ లసత్యముల్ పెరుఁగ ♦ మాగిలియైన దురాత్మ! నీచ! నీ
మాయలు చెల్లెనేమి? జన ♦ మాన్యను చంపకు మన్నతోడనే
కోయుదువే శిరంబు? మఱి ♦ కోసలదేశము కొల్లలాడఁగాఁ
బోయితె పుష్పకంబుపయి? బొంకులమారి! నరాశనాధమా! 319

శా॥ చక్రవ్యూహముతో నికుంభిలను నీ ♦ చా! చొచ్చుటల్ కాంతుమే?
వక్ర క్రూరతఁ గోసలంబునకుఁ జా ♦ వం బోయితే? వారలన్
విక్రాంతిం బరిమార్చి వచ్చితివె? నీ ♦ వేల్మల్ కొనల్ సాగనే?
యక్రోధంబున బుద్ధిసెప్ప విను నా ♦ యంబేని లేదయ్యెనే? 320

మ॥ ఉరగాధీశుని మించి భూభరము ను ♦ ద్యోగించు సద్ధర్మ్మయా
భరతుం గాంచి బలంబు చూపి యతనిన్ ♦ బంధించితే? శంబరా
సురు నిర్జించిన చక్రవర్తి తనయున్ ♦ సుజ్ఞాని శత్రుఘ్ను ని
ర్భర ధైర్యంబునఁ జేరి నీదగు ధను ♦ ష్టాండిత్యముం జూపితే? 321

మ॥ అనల జ్వాలలఁ జిమ్మి చష్టదిశలన్ ♦ వ్యాపించు సౌమిత్రి మా
ర్గణముల్ నీయురమున్ శిరంబు బరులుం ♦ గంఠంబు లంఘ్రుల్ కటిన్
దునుమంగా నవరంధ్రముల్ రుధిర మే ♦ దో మాంసముల్ గ్రక్కఁ లం
కను డాకొంచు నొనర్చు జాలములు ని ♦ క్కం బేగెడి నేఁటితో.

మ॥ ఫణిపాశంబో యమోఘ పాశుపతమో ♦ బ్రహ్మాస్త్రమో మాయలన్
గనియా వెన్నుని చక్రమో యెదియొ మీ ♦ గౌరవ్య మద్దానిఁ గై
కొని వేంచేయుఁడి చేయుఁడీ యముఁడు మీ ♦ కోసంబు తా వేచియుం
డెను తట్టాడుచుఁ దామసించుటలు నాఁ ♦ డెంబోనె మీబోఁటికిన్?

చ॥ వరములు మాయలందు నెఱ ♦ వాదితనంబు బలాత్కరించి ని
ర్జరులకడం గ్రహించిన శ ♦ రమ్ములు దేహబలమ్ములున్ యథా
స్థిరముగ నున్న వేకద? గ్ర ♦ సింతము మింగుచు మున్న మాత్ర ని
వ్వీరగొని పాతినారమె? క ♦ వింపక ముక్కుడి ఫక్కు యేలరా?

మ॥ నిటలాక్షుండు విరించనుండు హరియుక్ ♦ నిర్భీతులై డాసి యొ
క్కట నిక్ గాచిననైన నచ్చుటయె ని ♦ క్కంబయ్యో నీనాఁడు డా
పటి ప్రక్కల్ చలియింపకున్నవియె? మీ ♦ ప్రాణాలకుక్ ముప్పు సం
కటపాటుం గొని తెచ్చుకొంటి రిఁక ద♦క్కంజూచినం దప్పునే? ౬౨

మ॥ నినుచంపక్ శపథంబు చేసె నిట ము ♦ న్నే లక్ష్మణార్యుండు డా
సెను నీసేనల వేఁటలాడె నిను పి ♦ ల్చెం గాచియున్నాఁడు నీ
వొనరింపంగల వేల్మికిక్ గుణరవం ♦ బోంకార మంత్రంబుగా
వినిపించెం దడవేల రమ్ము బలి గా ♦ వించుం దదీయాగ్నికై. ౬౯

మ॥ జగదీశుం డొనరించు ఘోర రణ య ♦ జ్ఞంబందు వేల్వంగ బా
గుగ యోచించియె ని న్ను పాకృతముగాఁ ♦ గొంపోవ సౌమిత్రి యూ
శుగుఁడై యాశుగపాణియై వెడలె న ♦ స్తోకానుమోదాత్ములై
నెగడం బర్వారి నిర్ని మేషులును మా ♦ నిశ్శేషులుక్ మింటిపై. ౬౨

—: మేఘనాదుఁడు హనుమనికిం బ్రత్యుత్తర మిచ్చుట :—

మ॥ అని సామీరి వచింప మండిపడి ధై ♦ ర్యాధీశ నూనుం డనుక్
హనుమా! నాకడ నిట్లు చప్పిడిగ వ్య ♦ ర్థాలాపముల్ సేయఁగాఁ
జనునే? సంగరమందు చచ్చి మరలక్ ♦ సాధించి ప్రాణంబులక్
మును చావొందుట విస్మరించితిరె? మీ ♦ ముగ్ధత్వ మిట్లుండునే?

శా॥ ఆ సౌమిత్రియె వచ్చుఁగాక ధరజా ♦ తాధీశుఁ డే వచ్చుఁగా
కే సంజీవనియేని మీకమరుఁ గా ♦ కే మైన నౌఁగాక నా
చే సంగ్రామమునందు వానర నర ♦ శ్రేణుల్ నిరుత్సాహులై
వేసారం బడుపాటులెల్ల నమరుల్ ♦ వీక్షింపకే యుందురే? ౬౭

శా॥ చేతం గార్ముక మొప్ప సుందర భుజ ♦ స్తేమంబు పొల్వార నీ
కోతుల్ మానవులుక్ మనోగతులు సం ♦ క్షోభింప నాకంబు దు
ర్భీతిం జొచ్చిన వెంబడించి బవళ్ళా ♦ ర్తిం గూర్చి హింసింతుఁ బై
పూతల్ మంచులు మాకులుక్ వితగఁ ♦ బోవ్రక్ జావు నిక్కంబగున్.

మ॥ ప్రతువిఘ్నం బొనరించి వీరజయము ♦ న్గైకొంటిమం చుబ్బుచుక్
బ్రతుకుం బొందితిమంచుఁ బేలు ఘన వీ ♦ రమ్మన్యులారా! వృథా
మతి రజ్జుల్ చదురాడుచుండుఁ డిదె మీ ♦ మస్తంబు లీ సంగర
క్షితిపై దుల్లఁగఁజేయు నాశరము లా ♦ శ్లేషించు వాక్యమ్ములై. ౬౯

ఉ॥ మీవలె నోటితో వదరి ♦ మించి జయించెదు వాఁడు గాఁడుసూ!
రావణి రెండు మాఱులు దు ♦ రంబున నోడితి రింత సంభ్రమం

బేవిధి గెల్పుగూర్చు ? నని ♦ నేతురో? నిల్తురో? చత్తురో? వడిం
జేవ దొఱంగి పాఱుదురో? ♦ చిందఱి నేఁ గొనునట్టి వేళకున్. ౬౩౨

చ॥ నిలువుఁడు నిల్వుఁడం చడరి ♦ నిప్పులు రాలఁగఁ జూచి కంకటం
బొలయ ధరించి తూణముల ♦ నొప్పుగఁ దాలిచి వీరకంకణం
బులు గల కేలఁ గార్ముకము ♦ పూని శతాంగమునెక్కి శింజినిం
బలువుగఁ గూర్చి టంకృతి ను ♦ పర్వ భయంకర లీలఁ జేయుచున్.

ఉ॥ చిందమునొ త్త ఖేచరులు ♦ చిత్తములన్ జడుపొంది గొప్పయా
క్రందు దురంబు నేఁటికి భ ♦ రంబుగఁ గల్గెను వేల్మి విఘ్నముం
బొందుటచేత లక్ష్మణుని ♦ భూరి శరంబున నింద్రజిత్తు నేఁ
డొందును చావు నంచు మది ♦ నుబ్బుచునుండిరి చూచువేడుకన్. ౬౩౩

ఉ॥ వాని గుణధ్వనిన్ విని ప్ల ♦ వంగులు లావును విస్మరించి చే
నూనిన పర్వతంబులు త ♦ రూత్కరముల్ దిగజాఱఁ దాలిమిన్
లేని కతంబునం బడుచు ♦ లేచుచుఁ బొఱిరి కల్పవేళ ఝం
ఝానిల వేగ ఘూతమున ♦ నంబుధి నీరము విచ్చుచందమై. ౬౩౪

ఉ॥ కాలుని జీవితంబునకుఁ ♦ గాలుఁడు రావణి లేచి యోరి వా
తూలసుతా ! ప్రతాపవిధి ♦ తోఁపఁగ నాడుచు దొడ్డచేతులన్
జాలు ధరించి నిల్చితి దు ♦ ర♦ బొనరింపఁగ మేలుమేలు నీ
చాలిక సాహసంబును ప్ర ♦ శంస్యము లోడక నిల్వుమీ వెసన్. ౬౩౫

ఉ॥ వీరుఁ డిటుల్ వచించి బలు ♦ విల్లు ధరించి యెసంగ నంజనీ
దారకుఁ డూనియున్న వసు ♦ ధాధరమున్ వడిఁద్రిప్పివైచె నిం
ద్రారి మహోజవంబున వి ♦ యత్స్థలి తివ్వున వచ్చు శైలమున్
దూరమునన్ విశీర్ణమయి ♦ తూలఁగఁ గొట్టును వాఁడి కోలలన్.

చ॥ మఱియొక శైలముం గొని య ♦ మానుష సత్త్వము వెల్లడించుచున్
గిరగిరఁ ద్రిప్పు మారుతిని ♦ కేలు పదంబు లురమ్ము కంఠమున్
శిరము శిలీముఖ ప్రతతి ♦ చే నొగిలించె వియచ్చరుల్ నిశా
చరు కర లాఘవంబు గనఁ ♦ జాలక యద్భుతమంద నయ్యెడన్. ౬౩౮

క॥ ధరణీధర నికటంబున, నిరులం దొలఁగించు నెత్రు♦టుటుపున బాణో
త్కర కిరణంబుల మారుతి, తరుణారుణ తరణి సరణిఁ♦దద్దయు వెలసెన్. ౬౩౯

క॥ హనుమఁడు సోలఁగఁ గినుకం, గొని యంగదముఖ్యు లెదురు♦కొనిరి వివస్వ
త్తనయుం డచటికిరా వ, చ్చిన వారలఁ గాంచి యసుర♦చిడిముడిపడుచున్. ౬౪౦

ఉ॥ శక్రజితుండు పల్కు నొగిఁ ♦ జావఁదలంచి యెదిర్చెనేనియున్
విక్రమధామమైన హరి ♦ వీరత దంతులఁ గూల్చుఁగాని దు

ర్వ్రక ముఖంబులో పిఱికి ♦ పందలఁ గోఁతులఁ జంపఁజూచునే ?
సకమ కీర్తిగల్గునొకో ♦ చంపియుఁ ? జావక తెండు లక్ష్మణుఁ. ౬౮౧

ఉ॥ పావని ధైర్యశౌర్య బల ♦ పారము లీర లెఱిఁగియుంటి ర
ప్పావని పడ్డపాటు గని ♦ వానికి మించిన వారిఁబోలె నీ
రావణి పైకి వత్తురె ? చి ♦ రంతన కీశులె కారె మీరు ? క్రొం
జేవ గడించి వచ్చితిరె ? ♦ చేరుఁడు కానల జీవితార్థులై. ౬౮౨

చ॥ మనుజుల నాకుఁ జూపి బవరు ♦ మానము లందుఁడి యంచుఁ బల్కి నా
దనుజ వనేచరుల్ కినిసి ♦ తారొక్కని భూధర భూజ బృందముఁ
గొని వయివంగ రావణి య ♦ కుంఠిత సాయక వృష్టిఁజేసి య
వ్వనచర వారముఁ బల జ ♦ వంబులు క్రుంగి ముడుంగ నేసినఁ. ౬౮౩

చ॥ బలిముఖ మేదినీధ్రముల ♦ పై దనుజాళిగ కల్పమేఘ మ
త్యలఘు తరంబుగాఁ గురియ ♦ నద్రిచర వ్రతతుల్ నశించె నా
బలియుని వేల్మియుం జెడియె ♦ వానిని వెండియుఁ బాఱిపోవ నీ
కొలసి వధింపుమా యని ర ♦ ఘూత్తముతోడ విభీషణుం డనెఁ. ౬౮౪

చ॥ వడివడి లక్ష్మణుండు దశ ♦ వక్త్రకుమారుని డాయునంత సొ
ల్మిడి విడఁదేఱి మారుతి సు ♦ మిత్రసుతుం గని నాభుజంబులం
దొడిఁబడకుండ నెక్కుమని ♦ తోడనె మూఁపునఁదాల్చి పేర్మిఁ బె
నొ్నడిదము బేడిదమ్ము వడి ♦ యుం గొనఁబేర్చె విచిత్రరీతులఁ ౬౮౫

—: ఇంద్రజి ల్లక్ష్మణుల యుద్ధము :—

ఉ॥ వేయి మొయిళ్లు లొక్కటగు ♦ వీఁక నెనంగిన మేఘనాదుఁడుఁ
వేయి గుఱాలఁ బూనిచిన ♦ పేరిమి గల్గిన తేరి నెక్కిఁగా
వేయి వెలుంగు పోఁడిమిని ♦ వీరుఁడు లక్ష్మణుఁ డాజి రాజిలెఁ
వేయి మొన ల్గ రాజి యన♦ వేడ్కఁ బ్రవర్తిలె నాంజనేయుఁడుఁ. ౬౮౬

చ॥ నిదుర తొఱఁగినట్టి గుణ ♦ నీరధి లక్ష్మణుఁ డగ్గు లమ్మ్మీచుఁ
భిదురములట్లు పోవునవి ♦ వీడని కర్మము లట్టు లేచు నం
గదయను రోగముం గలవి ♦ కంక నిభంబులు చిత్తవేగమై
పొదలెడు కొన్ని తూపులను♦పూనిక నేసె నురారి సూనుపై. ౬౮౭

ఉ॥ అట్టివ యన్ని యమ్ములన ♦ రాద సుతుం డరివోసి యేసి తా
నెట్టన సాగరంబు లవ ♦ నీధ్రము లంబరముఁ దిశాతటుల్
పట్టుగఁ గానరాక యిఁక ♦ బాణములే భువి లేవనంగ మే
ముట్టఁగ నంపవానఁ దగ ♦ ముంచి గుణధ్వనితోడ నార్వఁగఁ. ౬౮౮

ఉ॥ పిచ్చుక పింపులట్లు మొగి ♦ వెల్వడు తూపుల లక్ష్మణుండు తా
జెచ్చెరనేసి వాని నిర ♦ సించుచుఁ ద్రుంచె; శిలల్ మలల్ తరుల్
పచ్చడిగాఁగఁ ద్రొక్కి లయ ♦ వాయువుఁబోలిస భాసవాళ్లు పె
న్మచ్చరి స్యందనమ్మును స ♦ మంచిత మారుతి పాదయుగ్మముల్.

కం॥ ఇరువురు తమయెడఁ గొఱఁతల, నరయంగానీక సమత ♦ నందుచుఁ బోరన్
బెరలేరు లేరు వీరికి, దొర యని సిర్జరులు వెఱఁగు ♦ దొరసిరి తమలో. ౬౫౮

మ॥ శర సందోహము లంబర స్థలమునన్ ♦ జన్నుచ్నవో లేవొ ని
ర్జర నేత్రంబులు చూడవయ్యె మనసుల్ ♦ జడ్డయ్యె లెక్కింపఁగా
బరిమాణంబున కందవయ్యె నడుమన్ ♦ భంగించి యీఁదేనియన్
జొరదయ్యెన్ వ్రణరాజి దక్క నెదియుం ♦ జూపట్ట దమ్మేనులన్.

తే॥ నెఱసి శింజినీధ్వని నిండు ♦ నింగియందు, పిడుగులంబలె నెగడిన♦వేడివాఁడి
సెలలు దెసలెల్లఁ బొగ్గగ్రమ్మఁ♦జిమ్మి రేఁగెఁ, జుక్కలును మింట నల్లనై ♦సురిఁగి పోవ.

చ॥ దిశల దిశాంతరంబుల వి ♦ దీర్ణ మొనర్చుచు శింజినీ రుతం
బశనుల కైవడిన్ మొరసె♦నంచులుచేరిన విండ్లనుండి క
ర్కశ విశిఖమ్ము లుగ్రగతిఁ ♦ గ్రమ్మొడు నెవ్వడి వ్యోమభూమియున్
వశమఱఁగా మిడుంగుఱులు ♦ వర్తిలఁజేసె భయంకర స్థితిన్. ౬౫3

చ॥ శరధియు వట్టి తున్గిపడు ♦ సాయక బృందము నిండ నెండియున్
శరధియ యయ్యెఁ బ్రొద్దు శశి ♦ చందముతోఁచెను రక్తముం జెడెన్
తరువులు బొగ్గులయ్యె జల ♦ దంబులు మాఁడెను చుండు కంపు దు
ర్భరముగఁ బిక్కటిల్లె నిరు ♦ వాఁగుల సేనలు పాఱె భీతిమై. ౬౫౯

ఉ॥ పీనుఁగులయ్యె నేనుఁగులు ♦ ప్రేతములయ్యెఁ దురంగ జాతముల్
జానుతొఱంగి యంగములు♦స్రగ్గి మడంగె శతాంగ జాలముల్
మానము తగ్గఁ దగ్గ నను ♦ మానము వర్ధిల మానవాద సం
తానము ప్రాల్చె సాయక వి ♦ తాన మరుల్ విసుమాన మొందఁగన్

సీ॥ కొన్ని వంగుచుఁ బోయెఁ ♦ కొన్ని పొంగుచుఁ బోయెఁ, గొన్ని కూడుచుఁ
బోయెఁ ♦ గొన్ని మాఁడెఁ
గొన్ని వ్రాలుచుఁబోయెఁ ♦ గొన్ని వ్రేలుచుఁబోయెఁ, గొన్ని యెరిసిపోయెఁ ♦
గొన్ని విరిసెఁ
గొన్ని కుడికినేగెఁ ♦ గొన్ని యెడమకేగె, సామిత్రి యేసిన ♦ శరచయములు
కొన్ని యనిలుఁ బోలెఁ♦గొన్ని యనలుఁ బోలెఁ, బిడుగులఁ బోలెను♦జడధిఁబోలె
తే॥ కొన్ని ధారాధరంబును♦కొని ధరాధ, రంబుఁ గొన్ని రుద్రాట్టహా♦సంబుఁగొన్ని
స్వేదజలమును పోలెఁ ద్రగ♦వ్యాద సుతుఁడు, వైచు తూపులు రణభూమిఁ♦బరవు వేళ.

క॥ వెల ముగుదల కడచూవుల, వలె నుక్కు జిరాలమీఁద ♦ బొవ్వులపై మో
ములపైఁ బదములపై శర, ములు వ్రాలెం బీల్చి పిప్పి♦పొనరుచు నార్వన్. ౬౫౭

శా॥ లోకంబుల్ పరికంపమొందఁ గ్రతుభు ♦ గ్లోకంబు వీక్షించి యి
ట్లే కాలంబున దేవదానవ రణం ♦ బేచోట వర్తిల్లె? న
జ్యాకృష్టిధ్వని దిగ్గజంబుల వడం ♦ కాడించెఁ గల్పాంతమా
జోకల్ గానంగవచ్చెఁ దప్పిరి గతుల్ ♦ సూర్యుండు శుభ్రాంశుఁడున్.

చ॥ కులగిరులుఁ జలించె నని ♦ కుందుచు వేల్పులు చూచుచుండ సో
కుల యెకిమిూని పట్టి విలు ♦ కోపులు చేరఁగ లాగి కొన్ని య
మ్ములఁ రఘువర్యు వక్షమునఁ ♦ బూనిక నాటఁగనేయ నాతఁడున్
దలఁకక వాని బొందడము♦తచ్చన లాడుచుఁ జించె వ్రేల్మిడిన్. ౬౫౮

క॥ ఐరావతమును నిర్జర, వీరుల నేఁచిన నిశాత ♦ విశిఖమ్ములఁ న
మ్మారుతి భుజములఁ గ్రువ్వ బ, లారి జితుం డడరి యేసి♦యటమట పఱిచెన్.

క॥ హానుమానుఁ డస్తగిరిపై, దినకరువలెఁ గానిపింపఁ ♦ దెలిసి కినుక ల
క్ష్మణుఁ డెటుఁ బోనీయక మా, ర్గణములఁ బఱిపించి దైత్య♦రథముంగూల్చెన్

క॥ అమరులు ముమ్మార్తుఁ మో, దము నందిరి వేఱు తేరు♦దనుజుఁడు గొని రో
సమునఁ బది విశిఖములు మ, ర్మము లంటఁగనేసి సింహ♦రవ మొనరించెన్.

చ॥ వివశత నొంది యొక్కత్రుటి ♦ వీకునఁ దేఱిన లక్ష్మణుండు దా
నవు ననరుల్ చుఱుక్కుమన♦నారసముల్ వడినేసె నాఁతడుం
బొవరునఁ ద్రోవఁజూచియును ♦ పోతర మంది గిరీశు తన్నుచే
నవమతి నొందు కాలుగతి♦నక్కట! యక్కునఁ బోటు చేసొనెన్. ౬౬౩

మ॥ శిత నారాచ మొకండు వానిమఱువ్రక్ ♦ ఛేదించి వక్షంబు ను
ద్ధతిఁ దూఁటాడుచు దుస్సెఁ బృష్ఠమున ను ♦ ద్దం డాశుగం బొండు సం
గతిగా బొవ్వులు గ్రుచ్చె నొక్కఁడు పతా♦కం గూల్చె మూర్ఛాస్థితిన్
దితిజాధీశ కుమారుఁ డొండె క్షణ మా ♦ దిత్యుల్ ముదంబందఁగన్.

ఉ॥ శోణిత ధార లుప్పతిల ♦ శోణగిరిం బలెఁ గొంతసేపు గీ
ర్వాణ విరోధి యుండి పిద ♦ పం దగఁదేఱి రుషాతిశాయిత
ప్రాణయు నిన్మడింపఁ బ్రబ♦రంబు లనంఖ్యములేసి తత్తను
త్రాణముఁ జింపఁబూన నవి ♦ తాఁకుచు నెట్టిగయం గలంగుచున్.

చ॥ మఱియును కొన్ని బాణముల ♦ మారుతి నేయఁగ వాని లక్ష్మణుం
డతిమురితీసేసి రావణి వ ♦ రాంగము వక్షము నొవ్వనేసి బె
ట్టుఱ నొక కోలచే దనుజు ♦ నల్లెను ప్రేంచి మహోగ్రలీల బి
ట్టుఱుపుగ హుంకరించెఁ బురు ♦ హూత విరోధి మనంబు బెగ్గిలన్.

ఉ॥ మాన్యత వీఁడు దాల్చినది ♦ మాధవువిల్లో? గిరీశువిల్లో? సా
మాన్యుఁడు గాఁడు కత్తళము ♦ మ్రాలదు వీనిని గెల్వశక్యమే
జన్యమునందు నాకని వి ♦ శంకితుఁడై దనుజేంద్రసూతి నై
తన్యము దక్కి నిల్చుట యె ♦ దం దలపోసి విభీషణుం డనున్. ౬౬౭

చ॥ హరిహయు గెల్చి పొల్చిన ద ♦ శాస్య కుమారుని గెల్చితీవు చి
త్తరువుగ నిల్చెవాఁడు మది ♦ తల్లడమందె నిమేషమేని జా
పిర మొనరింప కియ్యడన ♦ పెంపరలాడుము యంచుఁబల్కి హే
చ్చరిక యొనర్ప లక్ష్మణుఁడు ♦ సమ్మతిఁజూపుచు నుండు నంతలో. ౬౬౮

సీ॥ కాలునిలీలఁ గాం♦తాళంబు గొనిరేఁగి, యసురపుత్రుం డని♦లాస్త్రమేసె
లక్ష్మణాఖ్యుండు చె♦లంగి నవ్వుచు వాయు, దేవతాక శరానఁ♦దిగిచె దాని
ననలాస్త్రమును దై♦త్యుఁ♦డరివోసి పరపంగ, దాని నాతండు న♦ద్దాన నడఁచె
వారుణాస్త్రంబు బ♦లారిజితుం డేయఁ, దచ్ఛరంబున దాని♦(తాణ నణఁచె

తే॥ భాస్కరాస్త్రంబు రావణు♦పట్టి విడువ, మిత్రశరముతో దాని సొ♦మిత్రిక్రుంచె
చచ్చితివ చచ్చితివ యని♦మచ్చరించి, దనుజనుతుఁడు బ్రహ్మాస్త్రంబు♦ మొనసియేసె

తే॥ భవుఁడుమఘవుఁడునలువతా♦పసులుసురలు,తలరిసౌమిత్రికిఁజిరాయు♦వొలయుఁగాత
మంచుఁ బలుక నాతఁడు విజృ♦భించిమిడుఁగు,లడరఁగుప్పుచువచ్చున♦య్యస్త్రముఁగని.

ఉ॥ చేవ తొఱంగి వీఁడు మును ♦ చేసిన పోరునఁ గంజజాస్త్రముఁ
ద్రోవఁ దొఱంగియేయఁ గడ ♦ ద్రోవఁగలేక యడంగె నంచు నీ
కైవడి నిప్పుడుం దొడఁగెఁ ♦ గావున నూరకయుంట పాడి గా
దీ వనజాస నాస్త్రమున ♦ నే యుపసంహరణంబు చేసెదఁ. ౬౬౯

చ॥ జగము సుఖించుఁగాక యెల ♦ సంబునఁ బోరొనరించు రావణిఁ
దిగువకయుండఁ గా కితని ♦ దివ్య శరం బుపశాంతి నొందుఁగా
కగుత జయంబు ధర్మమున ♦ కంచు నజాస్త్రము వీడె వేల్పులా
సుగుణ గణంబులం గుఱిచి ♦ శూరుని లక్ష్మణు సన్నుతించుచున్. ౬౭౦

చ॥ జగము సుఖించుఁగాక యని ♦ చాటి వచించె దురాత్ము రావణిఁ
దెగ వచియింపఁడయ్యె రణ ♦ ధీరుఁ డితండు విరించనాస్త్రముఁ
దగ నుపసంహరింపు మనెఁ ♦ దక్కెఁజి బుద్ధిని చూపఁడయ్యె నీ
సుగుణ గణంబు లెయ్యెడలఁ ♦ జూడమ యంచు నుతించుచుండఁగన్.

చ॥ అనలముతోడ డీకొనఁగ ♦ హ్రాదిని వచ్చినభంగి వచ్చి ల
క్ష్మణుని శరంబు దైత్యు విశి ♦ ఖంబు నడంచి నభంబు సర్వముఁ
బొనుపడ నొక్క జ్వాలగ స ♦ ముద్ధతి నేచిన వేఱుతూపుచే
నణఁచె విషాత్తవేదన వి ♦ షాంతరయుక్తి నడంచుకైవడిఁ. ౬౭౨

ఉ॥ లక్ష్మణు శౌర్య సాహస బ ♦ లంబులఁ గాంచి నిలింపు లప్డు ధీ
లక్ష్మీ యెలర్చు రాఘవుల ♦ లావు దలంప నశక్యముల్ భువిఁ
బక్ష్మము పాటియేని గల ♦ వా ? యన శంభుఁడు పల్కు మీరలుఁ
సూక్ష్మమతిఁ గణింప కిటు ♦ స్థూలమతిం దలపోయఁ జెల్లునే ? ౬౭౫

మ॥ నర నారాయణు లీ నరాకృతులు వి ♦ జ్ఞానేశ్వరుల్ దుష్ట సం
హరణార్థం బవతారమందిరి జగ ♦ ద్వ్యాపారు లాద్యుల్ జగ
ద్భరణ [పాభవు లవ్యయాత్ములు జగ ♦ త్కల్యాణ సంధాయకుల్
కరుణాపూర్ణులు వీరలం గలఁచునే ♦ కంజాసనా ద్యస్త్రముల్ ? ౬౭౬

శా॥ సామాన్యాకృతులొందియుం [బకృతి సం ♦ సర్గంబు లేకుండి మా
యామేయావరణాంతరస్థులయి వూ ♦ ర్వాకారముల్ తోఁప నీ
కీమాడ్కిం జరియించు వా రఖిల భూ ♦ తేశాను లీయర్థముఁ
మీమీ చిత్తములంద యుంచుకొనుఁడీ ♦ మీకయ్యెడ్ల భద్రముల్.

ఉ॥ చేమిరి పాలలోఁ గలియు ♦ చెల్వున జీవులయందు భక్తవ్యా
క్తామరసంబులే యవస ♦ థంబుగఁ గొన్న మృణాలభోజి ని
ష్కామల వూర్ణతత్త్వము ధ ♦ రాత్మజభర్త నిజమ్ము ధర్మముఁ
భూమిని కాచుపొంకె నిటు ♦ వుట్టె మహాత్ముల వేడికోలునఁ. ౬౭౮

చ॥ అని శశిమౌళి పల్కుఁగ వి ♦ యచ్చెరు లచ్చెరువంది శంకరా !
విని కని యుంటి మయ్యు నవి ♦ వేకమునం దన మాయచే నెఱుం
గని వహి నందియంబుగొని ♦ కానటబీసట నొందుచుందు మా
త్మను గల శంక లెల్లఁ గడు♦దవ్వుగఁ బోయిన వంచు నుండఁగఁ. ౬౭౯

శా॥ మాయాశీలుఁడు రావణాత్మజుఁడు దు ♦ ర్మానంబు పాటించి నీ
యాయుష్కాలము నేటితో ముగిసె నో ♦ య్యం బ్రోడవే యైనచో
నాయాఁ యేటును కాచికొమ్మ యనుచుఁ ♦ నారాయణాస్త్రంబు మం
త్రాయ స్తంబుగఁజేసి యేసె జగ మా ♦ హాకారముల్ సేయఁగఁ. ౬౮౦

చ॥ శిరములమీఁదఁ గేల్మొగిచి ♦ సిద్ధ మునీంద్ర సురాదు లెల్లరుఁ
హరిహరి యంచుఁ గాచికొన ♦ నారవముం బొనరించి రమ్మహా
శరము కరమ్మలఁ మొగుచు ♦ జంతు కదంబము నంటదన్న తీ
రరసిన లక్ష్మణుం డెదుర ♦ నచ్యుతుఁ డేనని నిల్చె నెంచుచుఁ. ౬౮౧

మ॥ జ్వలన జ్వాలల వెల్వరించుచు జగ ♦ జ్జాలంబులం గాల్చు మం
దల నే తెంచు మహాస్త్రముం దొలఁగి పోఁ ♦ దప్పించుకో నెంచ కం
చల నున్నట్టి నుమిత్ర పుత్రుఁగని వై ♦ ష్ణవ్యాంబకం బంటకే
తలఁగంబాఱి ప్రదక్షిణంబు గొని యం♦తర్ధాన మందెం ద్వరఁ. ౬౮౨

చ॥ వనచరు లుల్లసిల్లిరి త ♦ వస్వులు లోకము గాచితంచు మో
దనమున గంతులేసిరి ము ♦ దంబున వేల్పులు దేవ సుందరుల్
మనమున నుబ్బి గొబ్బున సు ♦ మంబులు చల్లిరి బ్రహ్మాయుఁ భవుం
డును వినుతించి రాడిరి క ♦ డుంగడు సంతసమంది రెల్లరుఁ. ౬౮3

మ॥ బలహీనంబయి వైష్ణవాస్త్ర మడఁగెఁ ♦ భావింప వీఁడెవ్వఁడో?
జలజాక్షుండొకొ? యెవ్వఁడేని యగుతఁ ♦ శంకింపనేలా? జగ
ద్వలయంబుం గలిగించు పాశుపతముఁ ♦ వేకూర్చి యీబాలిశుఁ
జలమూఱఁ వధియించువాఁడ నని యెం♦చం జిత్తమం దుద్ధతిఁ ౬౮౪

ఉ॥ రావణి నిశ్చయంబును స ♦ రాలున దివ్యలతింగి యేది రా
త్రోవ? జగంబు జీవ నికు ♦ రుంబముతో నశియించునేమొ నేఁ
డీవహి వీనిచేత? నెదు ♦ రెయ్యది? దీని సహించు వారలీ
దేనతలందు గల్గరని ♦ దీనత నొంది కలంగుచుండఁగఁ. ౬౮౫

చ॥ ఇతరు లెఱుంగకుండినది ♦ యీడును లేనిది మున్ను వానికిఁ
జితమదనుండు స త్తపము ♦ సేయఁగ మెచ్చి యొసంగు నయ్యమో
ఘ తర మహాస్త్రముఁ మది న ♦ ఖండితభక్తి భజించి లక్ష్మణుఁ
మృతునిగఁ జేసి బ్రహ్మఱుము ♦ మేవడి నంచు వచించి యేయుడుఁ.

సీ॥ అయ్యస్త్ర మంత గ ♦ దాసి తోమర కుంత, పరశు ముద్గర శూల♦వాల నాగ
గరళ భూత ప్రేత♦కాల నిర్ఘాతాది, బహుళ రూపంబులఁ ♦ బరఁగి విలయ
కాలాగ్ని స ప్త సా♦గరములు చండ మా, రుతమునుఁ తోడరా♦క్షితి మునుంగు
తఱిఁ గప్పు చీఁకట్లు♦ నెఱసిన వననొప్పి, సౌమిత్రి యురము ల♦క్ష్యంబుగాఁగఁ

తే॥ గెరలిలోకత్రయము గిర♦గిరనఁదిరుగు, కరణిఁ దోఁపంగ సుడియుచుఁ♦గడఁగిరాఁగ
వానరులు వేలుపులు ముని♦వరులు జడిసి, మొగిసి కనలేక కన్నులు♦మూసికొనిరి.

సీ॥ గడగడ వడఁకుచు♦నొడలు చెమర్పంగఁ, గని విభీషణుఁడు ల♦క్ష్మణ! యిదేమి?
దీనిఁ దొలంగించు♦ తెరువెయ్యదియు లేదె? యన నుత్తరముగ హా♦సంబొనర్చి
వానర వీరులు♦ పాదసన్నిధి డాసి, యభయ మభయ మంచు♦ నఱచునంత

నలుకకుఁ డలుకకుఁ♦డని చేయి వీచుచు, జగము లల్లలనాడు♦ చందముగని
తే॥ పాశుపతమును ధ్యానించి♦ భావమందు, దీని నడఁపుము వేఱొండు♦ తెగువ వలవ
దనుచు నొకశర మరివోసి♦ మొనసి విడిచి, త్రుటిని తన్మహాస్త్రముబలో♦ద్యోగమడఁచె.

మ॥ దివిఁ గోలాహలముల్ చెలంగె మొరసెఁ ♦ దివ్యానక స్తోమముల్
భువి శాఖామృగముల్ మదించె వెన నం ♦ భోరాసు లుప్పొంగె నా
ర్జవ ఘోషంబుల నించె మేఘములు ధ ♦ ర్మం బుబ్బె మోదించి రా
ఘవుఁ గాంచెఁ జయలక్ష్మి శిక్షిత కటా ♦ క్ష శ్రీల హేలాగతిఁ.

మ॥ లయకాలంబున సర్వలోకములు వై ♦ క్లబ్యంబుగా జీవ సం
చయము న్నాశము సేయు రుద్రుని మహా ♦ స్త్ర క్రూర వేగంబు నీ
రయమై వ్యర్థముగా నొనర్చిన నుమి ♦ త్రాపుత్రక ష్వైర్యముల్
దయివాఱం గని దిగ్భ్రమించి నిలిచెన్ ♦ వై త్యేంద్ర నూనుండటన్.

శా॥ దివ్యాస్త్రం బుడివోయె నంచు మది సం ♦ దేహంబు గైకోక యా
క్రవ్యాదుండు ప్రయోగ చాతురిమ ము ♦ గ్రంబై ప్రకాశింపఁగా
నే వ్యాపన్నత నొందనేల యని కై ♦ నేర్పొప్ప సౌమిత్రిపై
నవ్య స్థేమము మీఱనేసె నిభజి ♦ న్నాదంబు గావించుచున్. ౬౯౧

శా॥ సుగ్రీవాదులు వేసరిల్లక మహా ♦ క్షోణీధ్రముల్ దెచ్చి సం
వ్యగ్ర ప్రక్రియ నున్న రావణిపయిన్ ♦ వైరక్ విజృంభించి పం
క్తిగ్రీవాత్మజుఁ డంపఱుం గురిసి త ♦ ద్వేగంబు వారించి యు
త్యుగ్రుండై కని తత్పితృవ్యుఁ బలుకున్ ♦ సోత్ప్రాసిన వాక్యంబులన్.

—: మేఘనాదుఁడు విభీషణు నిందించుట :—

శా॥ జాతి భ్రష్టునిమాడ్కి నన్వయ యశ ♦ స్సౌశీల్యముల్ జార్చి దు
ర్భీతి ప్రీతిని మర్త్యమాత్రుల తదం ♦ ఘ్రుల్ వట్టి సేవించుచున్
ఖ్యాతిం దోరిచి వారి పాటలకు వె ♦ క్కం దాళముల్ వైచుచున్
నీతిన్ మాలి చరించు నీదుశిరమున్ ♦ నేలం బడం గూల్చెదన్. ౬౯౩

శా॥ వీక్షామాత్రన కంపమొంది క్రతుభు ♦ గ్బృందంబు సేవించినన్
నిక్షేపంబులు కూడినన్ భువన ని♦ర్ణేతృత్వమే యబ్బినన్
శిక్షామాన పరాక్రమ స్థిరగుణుల్ ♦ సీతాకరముల్సేయు నీ
కుక్షిక్షుద్భవ నీచ జీవితము నో ♦ క్రూరాత్మ! వాంఛింతురే? ౬౯౨

మ॥ జలముల్ గల్గిన చోటనే గలుగు మ ♦ త్స్యశ్రేణి వై త్యేశ్వరుం
డెలమిన్ భాసిలుచోటనే దనుజులున్ ♦ దృష్టింపఁగా నుండ్రు వా
రలు చేటొందిన వేళలన్ బ్రభునకై ♦ ప్రాణంబు లర్పింత్రు నీ
వలెఁ గాఁజాలరు; లంక నే యసురులం ♦ బాలింతువో మీఁదటన్?

ఉ॥ పూర్వము వేల్పుపెద్దఁ దన ♦ బొడ్డునఁ గాంచిన మాయి కేళవున్
గర్వము సర్వముంజెడ వ ♦ గర్చుచుఁ బాఱఁగఁదోలి యొక్కచే
శర్వుని పర్వతంబు గొనఁ ♦ జాలిన మత్పిత రాజ్యభారమున్
నిర్వహణంబు సేయుటలు ♦ నీవిటు కోరుటకా? కులాధమా? ౬౯౬

మ॥ అరవిందాసన వంశమందు జననం ♦ బందంబుగా నందుటన్
సురలు న్నిన్ను భజింత్రు పుణ్యజన దూ ♦ ష్యుండైన నీవిప్పుడో

నరులం గొల్చుచు నన్నసంపదల మ్రిం ♦ గం జూచుచున్నావు నీ
క్రరయ్ మానమసంగ నున్నదియె? మా ♦ యంబౌను మాతోడనే.

శా॥ నిందం గూరిచి నిందచేసి కులమున్ ♦ నీచెల్లెలింబట్టి యా
క్రందింపం దయమాలి ముక్కుసెవులన్ ♦ ఖండించు దుష్టాత్ములన్
సందేహింపక తెచ్చినాఁడ వీక జ్యే ♦ ష్ఠభ్రాతఁ జంపించి లం
కం ద్రైవాఱఁగ నేలుకొందువు గదా? కష్టాత్మ! వంశాదనా! ౬౯౪

చ॥ గురు హిత బంధుమిత్రులను ♦ కూలిచి కైకొను మేల్మికంటెఁ బే
దఱికమె మేలుకాదె? రణ ♦ ధారణిఁ గూలిన యన్నతోడనే
పొరలుచు నేడ్తువో? ముదముఁ ♦ బొంది బలే! యని కేకవెట్టెదో?
నరు గెలుపు న్నుతించెదవొ? ♦ నారక మందెదో? వంశ దూషణా!

మ॥ పరుగుల్ వాఱిన కాల కింకరుల గె ♦ ల్వంజేయువారా నరుల్?
తెరలక మందులచేత జీవములు సం ♦ ధిల్లంగ నిల్చుండు వా
రరయ్ గెల్తురె? యన్న సంపదల నీ ♦ వందంగ నర్హుండవే?
శిరముం ద్రుంపక వీడితిక్ జగము నక్ ♦ సెగ్గించునక్ శంకమై. ౭౦౦

శా॥ భ్రాతృద్రోహివి నీమొగంబు గనినం ♦ బాపంబు సిద్ధించు నీ
నేతృత్వంబు సహించునే జగము? నీ నీ ♦ తంబు లాలించునే?
రోఁతల్ చేత లటంచు దూఱు ప్రభువు ♦ త్రుం గాంచి చిర్నవ్వునక్
నీతి ప్రౌఢి విభీషణుండు పలికెక్ ♦ నిర్ణీత చిత్తస్థితిక్. ౭౦౧

ఉ॥ ధర్మమె తోడగుక్ మహి న ♦ ధర్మము తోడుగఁ గొంచుఁ బెక్కు దు
ష్కర్మము లాచరించి నర ♦ కంబునఁ గూలఁగ జాలకుంటి న
త్కర్మముఁ జిక్కఁబట్టితిని ♦ కల్లలు వీడితిఁ బంక్తిమస్తకుం
డర్మిలి నిందితంబులకు ♦ నాన వహించిన దాఁకఁ దమ్ముఁడా. ౭౧౭

మ॥ కలుద్రావక్ బరదారఁగోర గిలుబుక్ ♦ గ్రవ్యంబు నాశింప మూ
ర్ఖులఁ జేరక్ బెరసొత్తులం బలిమిఁ గై ♦ కోఁబోవ నత్కర్మ్ములక్
గలహింపక్ బరనిందనంబు తలఁపక్ ♦ గావింప నింద్యమ్ములక్
ఖలులక్ దుర్వ్యభిచారులక్ విడుచుటల్ ♦ కారాని కార్యంబొకో?

మ॥ త్రిజగంబుల్ వినుతించు తత్త్వమగు నా ♦ దేవేశు నర్ధాంగి పూ
త జగన్మాత పతివ్రతా తిలకమున్ ♦ ధర్షించి బాధించుటల్
త్యజియింపం దగునంటి దీననగు నా ♦ తప్పేమి? నీ తండ్రి య
ల్క జనింప న్నను వెళ్లఁగొట్ట నట ని ♦ ల్వంబోలునే తెల్పుమా?

ఉ॥ క్రొవ్వున ధర్మముం గనక ♦ కోపము కామము వేల్పుగా మదిక్
నివ్వటిలం దలంచు మిము ♦ నిత్య సుఖంబులె యొందనిమ్ము మ

మ్మెల్వివిధినేని నింద యెల ♦ యింపఁగ కౌరవ మందనిమ్మెలఁ
ద్రివ్వలు సాగు దుష్కృతము ♦ త్రెవ్వక యుండునె? ధర్మమోడునే?
ఉ॥ జ్ఞానులకుఁ సుగమ్యుఁడగు ♦ సత్యవిహారుని రాముఁ జేరితిఁ
మానుగ సర్వలోకములు ♦ మన్నన సేసెడుఁ గాక నిందయే
వూని యొనర్చుఁగాక భువిఁ ♦ బొందుఁడు మీరలు మేలునేని కీ
డేనియు నంచు మూలముడి ♦ యిట్టటు నార్చుచుఁ బల్కఁ బిమ్మటఁ.
ఉ॥ రావణి పల్కఁ నీతలఁచు ♦ రాజ్యము మేలుము లెల్ల నిల్చునే?
నా వలకేలనున్న యొక ♦ నారసమంటినఁ దీఱుఁగాక నేఁ
డావలి కెట్టులేగె దని ♦ యల్కను తార్క్ష్యుని పోలు బాణముఁ
జావుమ యంచు వీడుఁ దన ♦ చాపముఁ జక్రముఁ బోల లాగుచుఁ.
తే॥ కీలయనఁ బిడుగన భళు♦శూలమనఁగ, వచ్చుటను కాంచి మిత్రుండు♦చచ్చెఁ జచ్చె
ననుచుఁ బ్లవగు లాక్రోశింప♦సమరు లెన్న, మించి సౌమిత్రి సడుమనే♦త్రుంచె దాని
క॥ తన విశిఖము తునియఁగ రా, వణి వెండియు భల్ల మొండు♦వడినేయ విభీ
షణుఁ దాఁకనీక నడుమనె, తునుకలుగా లక్ష్మణుండు♦తుండించె వెసఁ. ౭౦౯
శా॥ తన్నుం జంపఁగ నుద్యమించె ననుఁ కాం♦తాళంబునఁ సత్య సం
పన్నుండైన విభీషణుండు ఘన భా♦స్వద్దండముం బూని యా
పన్నుండైన బలారి జిద్రథము న♦శ్వ్రశ్రేణితో సారథిఁ
ఛిన్నాభిన్నము చేసి యార్చెఁ బ్లవగ♦శ్రేష్ఠుల్ ప్రమోదింపఁగఁ.
చ॥ చెడిన రథంబుపై నిలిచి ♦ చిందఱగొన్న దశాస్యనూతి నె
వ్వడిని సుమిత్రపట్టి పయి ♦ వానరపాళిపయిం బిత్తృవ్యుపై
జడిగొను పోల్కి శాత శర ♦ సంఘములేసి రణస్థలంబు నె
య్యెడఁగన రక్తసిక్తముగ♦నేడ్తొఱఁజేసి మదించి యార్చుచుఁ. ౭౧౧
చ॥ మురియని తేరులేక వెన ♦ ముమ్మరమైన దురంబు నేయఁగా
నరిది యటంచు మానసము ♦ నందు దలంచి క్షణంబులోన నం
బరతల వీథికేగె ననుఁ ♦ వార్త కపీశ్వర వర్గమందు తీ
వరపడి పర్వఁ బంక్తిముఖు ♦ భర్మ గృహంబున కేగె నత్తఱిఁ. ౭౧౭

—౭౭ ఇంద్రజి ద్వధ పటలము (౭౧)

మ॥ గగనంబందు మొయిళ్లు డాఁగె ననుఁ శం ♦ కంబొంది మునోలెఁ బె
ల్లుగ మాయల్ పచరించు నంచుఁ బ్లవగుల్ ♦ మోమోడి కన్గొండ నా
శుగ వేగంబున మేను రక్తమయమై ♦ స్రుక్కింపఁగా వచ్చు మె
చ్చగు పుత్త్రుంగని రావణుండు చలిత ♦ వ్యాపారుఁడై యిట్లనున్. ౭౧౩

ఉ॥ పూనిన నీమఖంబు పరిపూర్తి వహించి యెనంగదంచు నీ
మేని వ్రణంబులే తెలిపె ♦ మిక్కిలి క్లాంతిని పొంది కంపమున్
బూని ఖగేంద్రుఁగన్న యహి ♦ పోలిక నుంటివి కారణంబు నా
వీనులు మానసంబు విన ♦ వేగిరపాటు వహించెఁ దెల్పవే. ౭౧౪

చ॥ అనవుడు నిట్లనున్ దశ ము ♦ ఖాత్మజుఁ డూనిన మాయలెల్ల నీ
యనుజుఁడు దెల్ప వారలొగి♦ యజ్ఞము విఘ్నము సేసి రంత నేఁ
గనలి పరాక్రమంబు నొడి ♦ కంబును తెంపును చూపి పోరితిన్
వనజజ విష్ణు రుద్ర శర ♦ వారము లక్ష్మణుఁ డోర్చె నేమనన్! ౭౧౫

చ॥ అతులిత వైష్ణవాస్త్ర మొగి♦నా రఘువర్యుఁ బదక్షిణించి కుం
చితగతి నేగెనన్న విర ♦ చింపఁగ వెండి మహాస్త్ర మొక్కఁ డం
చితముగ నున్న దేమి? కడు♦చేటు మనంబునఁ గోరి కోరి యీ
వితమునఁ దెచ్చికొంటి విది♦వీడున యెన్ని విధాలఁ జూచినన్? ౭౧౬

చ॥ కడఁగి విరించినాస్త్రము జ ♦ గమ్ము నశించున యన్న భీతిచేఁ
దొడుగఁడు దాన నే గెలుపు ♦ తోఁ జనుదెంచితి మున్ను నేఁడు నా
కడఁకలు సాగవయ్యెఁ జులు ♦ కన్ స్వబలంబున నన్ను గూల్పఁగాఁ
దొడఁగె జగంబు లొక్కరుఁడె ♦ దోరుష శక్తుఁడు లక్ష్మణుండనా!

ఉ॥ జంకితినంచు నెంచకుము ♦ జానకిపైఁ గల యాస వీడినన్
గింకను వీడి శాంతి నవ ♦ గీర్ణ చరిత్రులు రాఘవప్రభుల్
లంకను వీడువారు మన ♦ లన్ క్షమియించెడు వారు నీ సుహృ
త్కింకర పుత్రబంధు బల ♦ కీర్తులు మాయక నిల్చు నావుడున్. ౭౧౮

చ॥ భుజములు సంచలింప రద ♦ ముల్ నవచంద్రికలన్ వెలార్ప బే
రజముగ నవ్వి రావణుఁడు♦రాజన మొప్పఁగ నింక నీవు భూ
భుజుల పయిన్ దురంబునకుఁ♦బోనవు భీతియుఁ జింతయేల? యు
క్తిజముగ నేన యేగి యెన ♦ కంబున వారలఁ జంపి వచ్చెదన్. ౭౧౯

ఉ॥ ఉండినవారు గెల్తురని ♦ యుండెడువారు జయింతురంచు నీ
దండితనంబు నాకు నుచి ♦ తంబుగఁ దోడ్పడు నంచు నమ్మి యీ
కొండిక యొంటరమ్ము మది ♦ గోరి పొసంగ వహింప లేదు మ
చ్చండ భుజాబలంబు నెల ♦ సంబున నమ్మియె కొంటి నీపగన్. ౭౨౦

ఉ॥ వేదతనంబు తెల్పితివి ♦ వేరిమి వింతటి చండబాహు సం
పాదిత కీర్తి గేయములు ♦ పాదుకొనన్ జగమందు నిర్జరుల్
మోదిలి చూచుచుండ నని ♦ బుద్బుద దేహము పాతుఁగాక యీ
పైదలి వీడువాఁడ నను♦వార్తయుఁ బుట్టునె నోట! బాలకా! ౭౨౧

చ॥ ఇలను జయంబు నేను గడి ♦ యింపక పోయిన రామ నామముల్
నిలుచునయేని నాయభిధ ♦ నిల్వకపోవునె? యీల్లు పెన్నఁడేఁ
గలదియ కాదె? యెల్లరను ♦ కాలము మ్రింగుచు నున్న దే కదా?
కలదు లయంబు జీవులకుఁ ♦ గల్గదు కీర్తికి నాశ మెన్నఁడుఁ. ౭-౨౨

చ॥ విడిచితి సీతనన్న నుడి ♦ వీనులఁ బడ్డ క్షణంబులోపలం
బొడవునఁ గిట్టి కట్టి కొని ♦ పోదురుగాక నిలింపు లింతకుఁ
జడియుదురే? జగంబులఁ బ్ర ♦ శస్త బలంబున గెల్చి కీర్తిం
బడసిన యేను నప్పిటికి ♦ పందలు పొందెదు చావు చత్తునే? ౭-౨౩

ఉ॥ పెక్కు లిఁకేల? నీవరిగి ♦ వేళ్మముచేరి శరీర మెల్లెడం
దక్కక గ్రుచ్చుకొన్న నిశి ♦ త ప్రదరంబులఁ బుచ్చివైచి నీ
త్రొక్కుటపాటు దీర్చికొని ♦ దుఃఖము వోవఁగ నిద్రసేయు మే
నొక్కఁడ నేగువాఁడ నని ♦ యుగ్రత లేచుచుఁ దేరు తెమ్మనన్.

చ॥ జనకుని పాదపద్మములఁ♦జాఁగిలి చేతులు మోడ్చి నాపయిం
గనలకుమీ క్షమింపుమి జ ♦ గజ్జన విశ్రుత గేయ! యిప్పుడే
చనియెద సంగరంబునకు ♦ శాంతిలు మే మరణించు వెనుక నై
ననుఁ కలయూవు నాదు ♦ వచనంబుల నీకు నెఱుంగ నయ్యెదుఁ. ౭-౨౫

చ॥ అని రథమెక్కి పద్మజ భ ♦ వాదు లొసంగిన యాయుధంబులం
గొని తగ నర్థి కోటులకుఁ ♦ గోరిక లెల్ల నొసంగి భావ్యవా
క్కణములు నిండినట్టి కడ ♦ కన్నులఁ దండ్రిని చూచి చూచి నె
మ్మనము దృఢంబు చేసికొని ♦ మూర్తర మీఁదికిఁ బోవ వెల్వడిన్.

ఉ॥ లంకను గల్గు దైత్యులు క ♦ లంగుచు నిన్నెడఁ బాయలేము మ
మ్మంకిలి సేయఁబోకు మిదె ♦ యండనె వత్తును చత్తుమంచు న
ల్వంకలఁ జుట్టిరా జనకు ♦ వారక కన్నిడి కావుఁడీరు నా
యంకులతోడ శాత్రవుల ♦ నంతకు ప్రోలికి నంపి వచ్చెదన్. ౭-౨౭

మ॥ అని యూరార్వఁగ దైత్యకామినులు చిం ♦ తాక్రాంతలై కాంచి నా
యన! నీముద్దుమొగంబు చూడకెటులీ ♦ ప్రాణాలతో నుందుమో
చనుదెంచెం గద కాళరాత్రియయి యీ ♦ క్ష్మాపుత్రి యీలంకకుఁ
జనువారల్ చనువారలే గద! వినా ♦ శం బిట్లు రాఁగూడునే? ౭-౨౮

చ॥ అని విలసింప వారల క ♦ టాక్షపరంపర దాఁటిపోయెఁ; మా
యను గొని దాఁగి యింద్రజితుఁ ♦ డావలికేగెనొ? మోసచేయఁడే
మనెదు విభీషణా! యనుచు ♦ నాదుచు లక్ష్మణుఁడుండ వాని న్యం
దన విరవం బకాండ జల ♦ ద ధ్వనినాఁ గవిసెఁ శ్రవంబులన్. ౭-౨౯

సీ॥ పసిఁడి కంబములతో ♦ వలులు పెక్కొంబులు, పిడుగులఁబోలిన♦బిట్టు రవము
వరరత్న ఖచితమై♦మెఱపుల కిల్ల యి, ముల్లోకముల కేగ♦మొనయునదియు
జలధులు గలఁగంగ♦జగములు వడఁకంగ, దిగ్గజంబులు తెల్వి♦స్రగ్గి మ్రుగ్గఁ
బ్లవగబలము గుండె♦లవియఁ గులాద్రులూ, టాడ ధూళియు రేఁగ♦నవసి వీఁగ
తే॥ శేషు శిరములు చలియింపఁ♦జేరెరథము, రాక్షసులగర్జనంబు ఘోరముగఁ జెలఁగె
నింద్రజితుఁడు క్రూరాస్త్రంబు♦లేసి యార్చె, లక్ష్మణుండు ప్రత్యస్త్రంబు♦లం గవించెఁ.

ఉ॥ మాయలు దుస్తరంబు లతి ♦ మానుషముల్ గల వీని నిప్పుడే
మాయఁగఁజేయవేని జయ ♦ మార్గము నవ్వలఁ గాంచలేవు ను
మ్మాయను నవ్విభీషణుని ♦ మేలి వచస్సుల నాదరించి వై
తేయునిమోఁద లక్ష్మణుఁడు♦తేపలుగాఁ గురియించె బాణముల్. 236

చ॥ ఇరువురు నెచ్చుకుందు కన ♦ నేర్పడకుండఁగ దూపులేయఁగా
శరమయమయ్యె బెట్టిదపు ♦ శబ్దముతో రణరంగమెల్ల వా
నరులును దానవుల్ చెదరి♦నక్కిరి పల్లములందు మబ్బుల
ట్లిరువురు మోఁతి మోఁతి కురి ♦ యించిరి దొడ్డుగ బాణ వర్షముల్. 237

చ॥ నడుమన దానవాస్త్రములు ♦ నాశము సెందఁగ రాఘవాస్త్రముల్
తొడరి యతిక్రమించి కొని ♦ తూఱుచు రావణి మేనిరక్తముం
గుడిచెను దానవాస్త్రములు ♦ కొన్ని మరుత్సుతుమేనఁ బుట్టలో
నిడుపని పోల్కిఁ దూఱి గమ ♦ నింప కుపేక్ష యొనర్చె నాతఁడున్.

మ॥ విషముంబోలిన తూపులం బఱపి పృ ♦ థ్వీనాథపుత్త్రుండు రా
క్షసనాథాత్మజు బొందడంబు సురలెం ♦ చం ద్రుంచె వై తేయు నా
రసముల్ లక్ష్యము దప్పుచుఁ గుతికిఁ జే ♦ రంబోక క్రొంగారుచుఁ
బసమాలెం గ్రథనక్రియల్ చలుపు త్రో ♦ వఁ సత్త్వహీనంబులై.

మ॥ నిలువిద్దెం దన నేరుపుం బలము గా♦న్పింపంగ వీలుండమిఁ
బలభిద్ద్వేషి పులస్త్యమూని తనకుఁ ♦ వాత్సల్య సంపూర్ణుఁడై
కలనం దోడని యిచ్చు కుంతమును వీ ♦ కఁ వైవ మూనీంద్ర వా
గ్బల సంకాశ శిలీముఖంబున నడం ♦ గం ద్రుంచె సౌమిత్రియున్. 238

ఆ॥ మేకు లూన్చినట్లు♦మేన లక్ష్మణ శరా, వళులు పొడువ నింద్ర♦వైరి మరల
నలుఁగు లేయుచుండ♦నాతని తూణంబు, తునిఁగిపడఁగ రాము♦ననుజుఁడేసె

ఆ॥ తేరు గలుగ వీడు♦తెరలఁడు లొంగఁడు, ననుచు హరుల నేసి♦యడఁగకునికిఁ
బగ్గములును తెగమి♦పరికించి సారథి, శిరముద్రుంచి వైచెఁ♦జిత్రగతుల. 242

ఆ॥ ఇంద్రియములు కలఁచి♦యేఁపఁ దపించు త, పస్వి మనముపోలెఁ♦బడుపుఁజెలి ప
తివ్రతాత్వ నరణిఁ♦దీండ్రించి స్వేచ్ఛను పూనెఁ జోదకుండు♦లేసి తేరు. 243

తే॥ పరుగువాఱుహారులఁబట్టి♦పఱపి తా నె,తనయురంబెతూణముగఁ(గు♦చ్చినశరముల
వారివారి లక్ష్మణుపయి♦మారుతిపయిఁ, బెరలపై నేసి చేసెను♦వీర రవము. ౨౩౯

శా॥ వీరాగ్రేసరుఁ డీతఁ డీతని మహా ♦ వీరత్వ మెందేనియుం
బేరుం గాంచిన శూరవార విలస ♦ ద్వీరత్వ మాత్రంబొకో ?
పోర్ మృత్యువు డాసినన్ గడఁకయుం ♦ (బోద్ధత్వమున్ వీడ రె
వ్వారో వారలె శూరులంచు విరులన్ ♦ వర్షించి రాఖేచరుల్. ౨౪౮

శా॥ నాయమ్మల్ తనమేనఁ దీసి పఱపెన్ ♦ నామోఁదనే చెల్లరే !
యీయమ్మల్ మనమున్ గలంగువడి నా ♦ యమ్మల్ (ప్రసారించిన
గాయమ్మల్ గణియింపఁడున్ సురుఁగఁ డు♦త్కంపింపఁడున్ సోలఁడున్
మాయమ్మా గడ వీనితోఁ గడిమి సా ♦ మర్థ్యమ్మ లిబ్భూమిపై. ౨౪౯

మ॥ అని సౌమి(త్రియు మెచ్చి యూడఁ గని వీఁ ♦ డాకాశముం జేరునో
ఘనమాయల్ పచరించునో పగటనే ♦ ఖండింపు మీదైత్య దం
దన వల్దంచు విభీషణుండు పలుక ♦ దర్పంబు (క్రుంగారు నీ
దనుజుం డెక్కడి కేగువాఁడని నుమి ♦ (తాసూతి మందస్మితన్. ౨౫౭

చ॥ ఎచ్చటికేగినన్ విడక ♦ యేగి మదీయ శిలీముఖంబు లీ
(ముచ్చును (గుచ్చి చంపు? బల ♦ ముర్ జలముర్ దిగఁబాఱె వీఁడిరక్
జచ్చెడువాఁడ కాక మఱి ♦ చావక తప్పి చనంగ నేర్చునే?
చిచ్చుఱ పిడ్గులట్టి కడు ♦ చేవ చెలంగు నలుంగు లుండఁగన్. ౨౫౩

తే॥ అనెడు సంతట రక్తకా♦యంబుతోడ, శరము లను వేయి కరములు♦పరపుచుండఁ
గనకరథముపై నభమున♦జనఁగ లేచు, నింద్రజితుమాడ్కి రవి యుద♦యించె మింట.
తే॥ తెల్లవాఱె మింటను వెల్గెఁ♦దినకరుండు, రక్కసులఁబోలు జీఁకటుల్ ♦(నుక్కి సమ రె
వంచనము లెల్లఁ బొలియ రా♦వణియుఁ గూలె,ననుచు నఱచిరి వేలుపు♦లంబరమున.
తే॥ కీర్తికర భుజబలశూర ! కృత్తివాసుఁ, డొసఁగు తేఱుండఁ గేల వి♦ల్లెసఁగు చుండ
వీఁడు చావఁడయ్య! యని వి♦భీషణుండు, లక్ష్మణుని హెచ్చరించె నా♦లంబునందు.

మ॥ శర సంధాన చతుర్ముఖుండయిన యా ♦ సౌమిత్రి యీ పచ్చనా
కురువుల్ చావవు పల్లెమట్లుగల చ ♦ క్రంబుల్ తునాతున్కలై
మురియంబోవని నిశ్చయించి చణతన్ ♦ మూలంబు గుర్తించుచున్
విరియంగాఁ గడచీలలన్ విఱిచె వె ♦ వ్వేఱై పడం జక్రముల్. ౨౫౭

తే॥ చీలలూడఁ జక్రంబులు♦చెదరి వేఱు, పడగ సరదంబు చెడె వారు♦వములు తరువు
గొడ్డటం బడఁగొట్టఁ బ♦క్షులు కలంగు, కరణి సత్త్వహీనంబులై ♦ధరణి(వాలె.
క॥ రథ మవియఁగ నందలి యా, యుధముల నొండొండ వైచి♦యుడివోవ వియ
త్పథి కరిగి యసుర జగములు, నిధన భయం బంది కలఁగు♦నెతి గర్జించెన్. ౨౫౯

క॥ మేఘనిభ దేహుఁడగు నా, మేఘురవుఁడు పొంచి దొడ్డ♦మేఘములందే
మేఘముకైవడి శిలల న, మోఘముగా గురిసె వరము♦పోఁడిమివలనన్. ౭౫౦
తే॥ దిక్కు దోఁపక వానరుల్♦బ్రుక్కి శిరము, లురము లగలంగ ధారణి♦నురలఁ గాంచి
లక్ష్మణుఁడు బ్రతివిక్రము మేని♦లలి నభంబు, విశిఖ కాయమానంబు గా♦వించివైచె.
తే॥ వైశ్రవణి యెదిరించు స♦త్త్వము కృశించె, నల్లనైన యాకాశంబు♦నడుమ నొక్క
యెఱ్ఱ మొగులు నా నుండిన♦యింద్రజితుని, మేనిజాడ లక్ష్మించె నా♦మిత్ర యపుడు.
క॥ ధనువు తునుఁగకుండిన నా, ధనువుగొను కరంబు తునిఁగి ♦ ధరణిం బడఁదే
యని తలఁచి బ్రతెవ్వనేసెను, ఘనకరముల్ గంకణాది ♦కముతో నురలన్. ౭౫౩
ఆ॥ విలయ మారుతంబు ♦ వీవ మేఘుంబింద్ర, ధనువుతోడఁ బడిన♦యనువుదోఁప
వానిచేయి వడియె ♦ నూనిన ధనువుతో, మణి విభూషణములు♦మలసి వెలుఁగ.
తే॥ బాలచంద్ర శేషుఁడు పట్టు♦పగిది నొప్ప, బ్రవేల్లతోఁ జుట్టి పట్టిన ♦ వింటితోడఁ
దరులు శిలలు కపులు నల్గ ♦ దనుజుకరము, ఛాత్రిఁ బడి తకపికలాడి ♦ తల్లడిల్లె.
తే॥ సూర్యుఁ డురలక చంద్రుఁడు♦బ్రుక్కకుండఁ, మేరుగిరి దొరలక శక్ర♦వైరి కరము
పడుటగని యంత్రముంబోలు♦బ్రతుకునందు, మోహ మేలని విబుధ స♦మూహమనియె.
ఉ॥ అంచిత పుణ్య లక్ష్మణుని ♦ యస్త్రముచేత నసత్య మల్పమా
నంచుఁ దలంచు రావణుని ♦ యబ్రగసుతుండు కలంకచిత్తుఁడున్
వంచకుఁడైన యింద్రజితు ♦ బాహువు బ్రతెవ్వి ధరిత్రిఁగూల రా
త్రించరులెల్లఁ గాంచి తల ♦ బ్రదెవ్విన తీరునఁ గుంది రయ్యెడన్. ౭౫౨
ఉ॥ వాసరనాయకుల్ చెలఁగి ♦ వారక సింహారవంబుసేయుచున్
దానవసేనలం దతిమి ♦ దంత నఖావలిచేఁ బదాహతిన్
బీనుఁగు పెంటచేసి యల ♦ వేల్పుల లోకము క్రొత్త సంస్కృతుల్
జానుగ నిండి మెండుకొను ♦ చక్కటి తక్కక చేసి రత్తఱిన్. ౭౫౫
ఉ॥ నీలగళుండు మున్ను కరు ♦ ణించి యొసంగిన గొప్పశూలమున్
గేల ధరించి శత్రు నవ ♦ గీర్ణచరిత్ర మెఱుంగలేని నిన్
నేలకుఁ ద్రోచికాక మఱి ♦ నీలుగనంచు మహాసటుండనన్
గాలియనంగఁ జిచ్చనఁగఁ ♦ గ్రాలి దశాస్యకుమారుఁ డేఁచఁగన్. ౭౫౯
మ॥ పరమార్థం బగునేని రాఘవుఁడు స ♦ త్త్వం బూఁదియున్నేని యు
ర్వర ధర్మంబు జయించునేని బలభి ♦ త్ప్రత్యర్థి శీర్షం బిల
దొరలుంగాకని లక్ష్మణుండు విలస ♦ ద్ధోస్సార మేపారఁగా
శర మాకర్ణము లాగి వీడె జగముల్ ♦ సంతోషముం బొందఁగన్. ౭౬౦
తే॥చక్రశూలబ్రహ్మాస్త్ర వ♦జ్రములు సిగ్గు, నొందనమ్మహాశర మగ్ను♦లుమియుచుఁజని
యింద్రజితుని శిరము బ్రుంచి♦యిలను కూల్చి, వేలుపుల పూలవానలో♦వెలసిమలసె.

సీ॥ తెగిన శిరంబు పై♦కెగిరి పడకమున్నె, విలయ మారుతముచే♦విఱిగి పడిన
పిడుగులు మెఱుపులు♦బెడిదంబులగు కాల, మేఘమ్ముల్గైవడి ♦ మేఘనాదు

నొడలు శూలముతోడ♦బొడుచుకొన్నట్టి య, మ్మిలతోడ బరువయి♦పుడమిఁబడియె
దంష్ట్రలనెడు విధు♦ద్వయముతో గురు శుక్రు, లను కుండలములతో♦ఘన విశీర్ణ

తే॥ కేశ పాశమనెడి ర క్త♦కిరణవితతి, తోడ రవిమండలము కాల♦ధూతమగుచు
ధరణి కొఱిగిన తెఱఁగునఁ♦దనరి వాని, తలయు దబ్బునఁ బడియె ను♦ద్దండభంగి.

ఉ॥ జీవుఁడు దేహ సంస్థితిని ♦ చెందక యవ్వలి కేగినంత నా
త్రోవనె యంతరింద్రియ త ♦ తుల్ చనుగైవడి రాక్షసావళుల్
రావణి కూలునంత సమ ♦ రస్థలి నాయుధరాజి వీడుచున్
ద్రోవ యెఱుంగ రాక పలు ♦ త్రోవలఁబోయెను దిక్కు తోఁపమిన్ .

శా॥ అస్త్రాభ్యాస విశారదుండయిన హ ♦ ర్యశ్వారి యుక్కాఱిఁగా
నిస్త్రింశంబగు దైత్యపాలనము వ ♦ న్నెల్ మాసె వంచార్చుచున్
ఛస్త్రంబుల్ వెస వీచుచున్ సురలు వై ♦ వళ్యంబునన్ బేమమన్
శస్త్రం బూనిన జైనదేవతల యో ♦ జం బూని రప్పట్టునన్. 2౬౪

మ॥ అరవిందాసనుఁడున్ మహేశ్వరుఁడు కం ♦ జాక్షుండు నింద్రాది ని
ర్జరులున్ దిచ్చు మొగంబుగాక నర వ ♦ ర్గంబుల్ వనాటావలుల్
పెరిమం జూడఁగఁ జాలకాలము నభో ♦ వీథిన్ మనోమోద సం
భరిత ప్రేమను నిల్చినారలు మహా ♦ పర్వంబు నంధించుచున్. 2౬౫

మ॥ అనిలో రావణిచే నిశాచరులచే ♦ నంత్యస్థితిం బొంది మా
లిన కీశావలులెల్ల జీవముల నో ♦ లిం గాంచి పూర్వంబు కం
కెను సత్త్వం బొదవంగలేచిరి విరా ♦ డ్జేయాను కంపాప్తి స
ద్గుణులం బీడ లలంపవన్న సుజనో ♦ క్తుల్ కల్లలౌనే ధరన్ ? 2౬౬

తే॥ అసుర తలగొని ముంచుగ♦నంగదుండు, జరగె వేలుపు లొత్తుగఁ♦జల్లుచున్న
విరుల పందిరిఁకింద వా♦నరుల నడుమ, హనుమపైఁ జనె సౌమిత్రి♦యన్నకడకు.

క॥ పొనుపడు ఖేదంబును మతి, పెనుపడు మోదంబు గలుగ ♦ పృథ్వీపతి సం
తనపడఁ గేలం దలఁగొని, మునుపడ నరుదెంచు వాలి♦పుత్రుం గనియెన్ 2౬౭

క॥ చందురు కలఁకంబలె నా, కుం దనరిన నింద తోలఁగ♦గురుతర కీర్తిం
జెందితి ధర్మము కరుణిం, పం దలఁగని కీడు రాని♦భాగ్యముఁ గలదే? 2౬౮

క॥ లంకాధిపతి కుమారు వి, శంకటగతి లక్ష్మణుండు♦చంపఁగఁ గరమం
దంకించి శిరము దెచ్చితి, వింకే నెత్తితిని శిరము♦నెనసితి జయమున్ 2౬౯

సీ॥ వేలుపుల్ దలయెత్త♦వేదముల్ తలయెత్త, ధర్మంబు తలయెత్తఁ♦దపములెత్త
మఘవుండు తలయెత్త♦మానులు తలయెత్త, సత్యంబు తలయెత్త♦సత్త్వమెత్త
జగములు తలయెత్త♦జనములు తలయెత్త, దయయును తలయెత్త♦నయమునెత్తఁ
బేమంబు తలయెత్త♦నేమంబు తలయెత్త, శాంతియుఁ దలయెత్త♦దాంతి యెత్త

తే॥ సత్పథంబులు తలయెత్త♦సాధులెత్త, ముక్తిచింతయుఁ దలయెత్తఁ♦బుణ్యమెత్త
నంగదా ! తలడెచ్చితి♦వధిక ముదము, హత్తినాఁడవు నేఁ దల♦యెత్త ననుచు.

ఉ॥ ఏమగునో యటంచును జ ♦ యింపడె ధర్మమె యంచు లక్ష్మణ
స్వామియె గెల్చునంచు విసు ♦ వాసముతోఁ దనరాక సంతత
ప్రేమను వేచు నాభరతు ♦ వీఁకను తమ్మునిరాక వేచు నా
రామునిఁడు కన్నులార నెదు ♦ రం గనె డాయుచునున్న లక్ష్మణున్.

మ॥ పగవానిం దెగటార్చి వచ్చిన ప్రియ ♦ భ్రాతకఁ బ్రతీక్షించుచో
మిగులం గన్నుల రాలు నశ్రువులు నె ♦ మ్మిగ వచ్చెనో? నెమ్మదిం
బొగులక వచ్చెనో ? మోదధారలొగో ? యె♦మ్ములో నీరుగాఁజేయు జా
లి గదింపక వెలివడ్డ ధారలొగొ? శీ ♦ లింపక సుసాధ్యంబొగో ? 223

శా॥ సంతోషామృతధారలుఁ బ్రవిమలో ♦ త్సాహంబు నుత్కాంత వి
క్రాంత స్ఫూర్తి వెలుంగ నన్నిహితుఁడౌ ♦ రామాంఘ్రి సాన్నిధ్యమం
దంతర్గ్రీతి సమర్పణంబు సలిపెఁ ♦ బ్రాణాంతమందైన వి
క్లాంతిం బొందని వీర లక్షణ విధా ♦ క్రాంత ద్విష న్మస్తమున్. 22౫

మ॥ తలఁజూచుఁ జయలక్ష్మిఁ దాల్చిన భుజా ♦ స్తంభంబుఁ జూచుఁ మహా
బలసూనుం బరికించు లక్ష్మణ ధను ♦ ర్బాణంబులఁ గాంచు వే
ల్పుల చేష్టల్ దిలకించు లక్ష్మణుని తేం ♦ పుం దేఱి చూచుఁ ముదా
కలనఁ మీఱిన రాముఁ డేమియు నెఱుం ♦ గఁ లేక మూర్ఛ్యంబునఁ.

సీ॥ అసదృశుండును సుగు ♦ ణాంభోధి రాముఁడు, తనపాదములకు వం♦దన మొనర్చు
తమ్ముని కాలాంబు♦దమును సంధ్యారాగ, మెనసిన చందాన♦నిమ్మొ మెఱయ
నీలాచలమువిూఁద♦బాలభాను మయూఖ, ములు ప్రసరించిన♦పొలుపు వెలయ
మొమ్మున భుజమునఁ ♦ గ్రమ్మిన రుధిర క, ణమ్ములు తనమేనఁ ♦ బమ్మికొనగ

తే॥ గాటముగఁ గౌఁగిలించి నా♦కడకు జనక, పుత్రి వచ్చి చేరినదని♦ముదము గొంటి
ధరణిఁ దమ్ములఁ గలుగు వాఁ♦డరుల కలుకఁ, డనెడు వాక్యంబు నెలకొల్పి♦తయ్యనేఁడు.

తే॥ అనుచుఁ దమ్ముని భుజముల♦నలరుచున్న, తూణములఁ దీసిభుజ తను♦త్రాణములను
విడిచి వ్రణముల మెల్లనఁ♦దుడిచి యొత్తి, శ్రమముపోకార్చి తాను మో♦దము వహించె.

తే॥ పురుషపుంగవ! యీ గెల్పు♦పొరయుటరయ, నీవలనఁ గాదుహానుమంతు♦నేర్పువలనఁ
గాదు దైవంబుచేఁ గాదు♦కాదు నిజము, మన విభీషణుచే నని ♦ వినుతిచేసె.

౩౮. రావణ శోక పటలము. (౬౯)

తే॥ దరులు గల రక్త జలధిని♦దాఁటి దైత్య, దుఃఖసాగరమును దాఁటి♦దూత లపుడు
గుహను చొచ్చు మచ్చునఁ బెను♦గోపురంపు,ద్వారమునఁ జొచ్చి రావణు♦దరికిఁ జనుచు

క॥ ముంగిళ్లను నిలిచిన దై,త్యాంగన లతిదుఃఖజలధి♦యడుగునఁబడి క్రుం
గంగని నేఁటికి లంకయె, బ్రుంగె మహాంభోధి ననుచుఁ♦బోయిరి దూతల్.

ఆ॥ పండ్లు నోరు మనసు ♦ ప్రాణంబులును కాలుఁ, గేలు వడఁకుచుండ♦గిలి కుదింప
సీకుమారకుండు ♦ నేఁటికి లేఁడయ్యో, ననిరి చారు లా ద ♦ శాస్యుఁజేరి. ౭౮౧

ఆ॥ అచట నుండినట్టి♦యమరులు నమర మా, నినులుఁ దక్కువారు♦ నేఁడు జగమె
నాశమందు ననుచు♦నడుఁకుచు దెసలకుఁ, బరుగులిడిరి పంక్తి ♦ వదనుఁ బాసి.

ఆ॥ కినుకఁ గనులనుండి ♦ కిత్తి కణంబులు, రాల నుతీమిచూచి ♦ రావణుండు
కత్తిదూసి చరుల ♦ కంఠముల్ తెగనేసి, కేలు వడఁక నేలఁ ♦ గూలినాఁడు.

ఆ॥ పుత్రశోకవహ్ని ♦ ముఖములఁ బుట్టి సి, శ్వాసమునఁ బెరింగి ♦ చక్షులందు
వెలిఁగి దెసలఁ బరవి♦విలయాగ్ని యే దళ, వదనుఁ జేరె ననఁగఁ♦బ్రజ్వరిల్లె. ౭౮౪

ఆ॥ ఒడలు వడకఁ బుడమిఁ♦బడి యడలుటచేత, నవని శేషుఁ డదరి♦యలుగులపడ
వెలలు కోపవహ్ని♦వలన బాడబమె పై, కుబుక జడధి యుడుకు♦నోజ నుడికె.

తే॥ తాపవహ్నియుఁ బైపయిఁ♦దనరు ప్రేమ, వనట యడరఁగ నిరువది♦కనులనుండి
యురలు బాష్పప్రవాహంబు♦కరఁగి యుబికి, పరవి పరుగిడు తామ్రద♦వంబుఁబోలె.

క॥ కటకటపడి రదనంబులఁ, బటపట గీటుచును పిడుగు♦వలె బెడిదముగా
నటమటపడ నిల మోఁదెను, తటపటమని జీవతతి యె♦దల్ నుడివడఁగన్. ౭౮౭

ఉ॥ కాలిన వుంటిపైఁ గరఁగఁ ♦ గాఁచిన శూలముఁ దూర్చినట్లుగాఁ
దాళఁగలేక స్రుక్కు వసు ♦ ధంబడు సోలును లేచుఁ గ్రుంగుఁ జిం
తాలసుఁడై కలంగుఁ దన ♦ యా! యను హా! యను విహ్వలించు నిం
కేల జగంబు జీవధన ♦ మేగిన పిమ్మట దేహమేలనున్. ౭౮౮

ఉ॥ నాయన! యింత చెట్ట యగు ♦ నా యను నింద్రవిరోధ మింతయే
నాయను నన్నువీడఁదగు ♦ నాయను వేల్పులు సంతసింపఁ జ
న్నాయను నేను నిల్వఁగల ♦ నాయను శౌర్యము మంటిపాలు గా
నాయనుఁ బౌరుషం బడఁగె ♦ నాయను జీవము పాసెనాయనున్. ౭౮౯

క॥ శూలియుఁ గీలియు నవ్వన, మాలియు నెదిరింపలేక♦మలఁగినవారల్
లీలగ హేలగ గేలిగ, మేలుగ విహరించువారు♦మీఁద మదమునన్ ౭౯౦

క॥ ఖేచరుల విమానంబులు, గోచరమే కాకయుండుఁ♦గోటి కొకండున్
నీచుల రణ విజయంబున, నేచెల! యీలంక మీఁద♦నెగయవె యింకన్? ౭౯౧

క॥ దూతలు పలికిన తీరున, నాతులువ యొకండు తునుమ♦నడఁగితివే ? నీ
చేతలనే తలపోయఁ గి, రాతులు యమదూత లెగచి♦రా నిన్నలమ్ ? ౭౯౨

తే॥ అనుచు లేచును నాయనా♦యనుచుఁ బిలుచుఁ, బడును పలవించుఁ దూలును♦
పుడమిఁ బొరలు
నుడుకుఁ బరితపించుఁ జెమర్చు♦నుతెమిచూచుఁ,గనులుమూయునులోలోనఁ♦గళవళించు.

క॥ ఒకశిరము పుత్త్రకా! యను, నొకశిర మీక రాజ్యభార♦మోపుదునె కటా!
యకటా వికటంబగు ననుఁ, నొకశిర మరినోట నిన్ను♦నుంచితినె ? యనున్. ౭౯౭

క॥ ఒకశిరము పోయితే! యను, మొక మొకటి మృగేంద్రుఁ జంపి♦మించెనె యను వే
ఱొక శిరము రాఁగదే యను, సుకముగ ననుఁ తడవకున్న♦స్రుక్కరుగ దనున్.

క॥ ఒకశిరము హరి గిరీశ, స్వకరాయుధములకు నపయ♦శముగూర్చి వికా
వికనవ్వు నీమొగము చూ, పక పోయితె యింకఁజూడఁ♦బనుపడునె ? యనున్

క॥ ఒకశిరము నీవు చన్నం, గకవికయగు నామనంబు♦కష్టించుచుఁ దో
డొకయింతలేక మలఁగును, సుకుమారా! తండ్రిఁ దేర్పఁ♦జూడవొకొ ? యనున్

క॥ ఒకశిరము నిర్జరేంద్రుని, మకుటముఁ దివియుంగ నలరి♦మగువలు సుమముల్
ప్రకటించి చల్ల వెలసిన, మొకమును పొలికలనిఁ గాంతు♦మో? యని పొగులున్

క॥ ఒకశిరము యక్షవనితలు, వికట భవద్గుణ రవంబు♦విని తమతమ కు
త్తుకలఁ గల నూత్రములఁ దడ, వికొనుట నీకమోఁద లేక♦విహరింతు రనున్

క॥ ఒకశిర మపార బలద, ర్పక! నీ నన్నిధికి వచ్చి ♦ వైవస్వతుఁ డం
దిక ననువులు గొనఁజాలం, డిఁక ననువిడి యేజగమున♦కేగితివో! యనున్ ౭౦౦

క॥ అని యిటు పనవుచు రావణుఁ, డనిలజవంబునను సంజ ♦ యాకస మనఁగాఁ
జను పొలికలనికిఁ జని తన, తనయు కళేబరము నచటఁ ♦ దడవంజొచ్చెన్.

క॥ సేవకులగు సుర లసురలు, రావణుతోఁ బరుగులిడిరి ♦ రణరంగమునన్
భూవలయంబుఁ జరాచర, జీవవితతితోడ నేమి ♦ సేయునొ? యనుచున్. ౭౦౨

ఉ॥ క్రన్నన బంక్తికంఠుఁ గని ♦ కంక పిశాచ గణంబు లయ్యెడన్
ఖిన్నతనొందినట్లు పరి ♦ కించి ప్రలాపముసేసెఁ గొన్ని పెన్
విన్ననయొందెఁ గొన్ని పల ♦ వించి పదంబుల వ్రాలెఁ గొన్ని యా
పన్నతఁ గొన్ని చేరె శవ ♦ వారణ కాయ నికాయ మధ్యమున్. ౭౦౩

చ॥ కొడుకు కళేబరంబుఁ గనఁ ♦ గోట్లకొలందిగఁ జచ్చి కుప్పలై
పడిన తురంగ సంఘముల ♦ వారణవారములన్ భటాలి నం
గడముల శీర్ణమైన ఘన ♦ గాంగ శతాంగములందు నంతటన్
గడఁకను త్రోచిత్రోచి వెద♦కందొడఁగెన్ దినమెల్ల నయ్యెడన్. ౭౦౪

మ॥ హృదయావేగము నేయిచే నడరు వ ♦ హ్నింబోలి వర్ధిల్ల నం
గదచేఁ గన్నుల నీరుపొంగి పొరలఁ ♦ గ్రవ్యాదలోకేశుఁ డా
కదనక్షోణి బలిష్ఠ కార్ముక యుతో ♦ గ స్ఫార హీర ప్రభాం
గద విభ్రాజిత ఖండ దీర్ఘ కరముం ♦ గాంచె న్నెగుల్ దిగ్గనఁ. ౮౦౫

క॥ తూణీరము కేయూరము, బాణములును రాజిలంగఁ ♦ బన్నగమువలెఁ
రాణించు కరము స్వకర, శ్రేణిం గీలించుకొనియెఁ ♦ జిత్తము తలరఁ. ౮౦౬

క॥ తుది నిశ్వాసము గల దశ, వదనుఁడు కంఠమునఁ గనుల ♦ వక్షంబున నం
గదగొని యొత్తును మూర్ఛ్కును, బెదవులు చలియింప నేడ్చు ♦ విలవిలపోవ్ఁ.

చ॥ పదపడి వాని మేనుగని ♦ పట్టఁగరాని యలంత పెంపునఁ
బెదవులమీఁద వక్షమునఁ ♦ బీనుఁగుపైఁ బడ భాష్పవాహినుల్
పదరి శిరంబులేని కుణ ♦ పంబును పట్టి పరిష్వజించి మై
యదరఁగ వెక్కి వెక్కి యల♦యఁ విలపించు సురుంగు దూపిలుఁ. ౮౦౮

చ॥ కొడుకు నురంబు నాటిన ల ♦ కోరుల నూడ్చి యలంతి తుండ్లుగాఁ
జిడిముడి దీఱఁగా విఱుచుఁ ♦ జింతిలు మూర్ఛిలుఁ మేను మూర్ఛ్కునఁ
దడవుఁ జలించు లేచు భువ ♦ నంబుల నొక్కట ప్రింగనెంచు న
ప్పుడమిని గూలు వంత తల ♦ ముక్కలుగాఁ దపియించు ప్రాన్పడుఁ.

శా॥ ఈద్రై త్యేంద్రుని యల్క రాఘవులతో ♦ నే తీఱునో ? బ్రహ్మ రు
ద్రాదిత్యావలితోడఁ బోవునొకో ? లో ♦ కాంతంబె కావించునో ?
యేదారిం జనువారమంచు నుర మా ♦ నీంద్రాదులెల్లఁ మనఁగి
ఖేదోన్మాద విచేష్టితాంగు లగుచుఁ ♦ గీడ్పాటుమై నుండఁగఁ ౮౧౦

మ॥ దశకంఠుండు కుమార శీర్ష ము సమి ♦ ద్ధాతిఁ బరీక్షించి య
ప్పశువుల్ కైకొనిపోయిరంచు వెగచుఁ ♦ వక్షంబునం జేర్చుఁ బు
త్రశయంబుఁ మదివుచ్చిపూయము వెలా♦ర్పఁ మందుచుఁ మూఁదుచుఁ
దిశ లొక్కుమ్మడి బ్రద్దలై పగుల రో♦దించుం భువిం డొల్లుచుఁ. ౮౧౧

ఉ॥ దిక్కరులఁ గలంచి కడుఁ ♦ దేలిక శంకర శైలమెత్తి పెం
పెక్కఁ జగంబులం గెలిచి ♦ యేపు వహించిన యేను నాసుతుం
డిక్కడ నేడు క్రించు నరుఁ ♦ డొక్కటి కయ్యమునందు కూల్పఁగా
నుక్కఁతి దీనతం గలఁగు ♦ చుంటిని దిక్కఁతి బిక్కరించుచుఁ. ౮౧౨

చ॥ అలకను కాల్చి యింద్రపురి ♦ యందము ప్రాలఁగ బొగ్గుచేసి యి
య్యిల నెదురెందు లేక చరి ♦ యించి జగంబుల నేలు నే రణ
స్థలిఁ దలఁ గోల్పడఁ దనువు ♦ జంబుకముఁ గ్రసియింపఁ గూలు గా
దిలి సుతుఁ గాంచి యాపిదపఁ ♦ దిన్నది కుక్కలకూడు నానొకో ?

చ॥ కొమరునితోడ వచ్చిన య ♦ కుంఠిత విక్రమశాలు లాజి దు
ర్దములగు రాక్షసుల్ సమర ♦ రంగము నం దొకరేని లేక జీ
వములఁ ద్యజించినారు కపి ♦ వర్గమునం దొకఁడేని చావఁడీ
క్రమము విచిత్రమయ్యె నని ♦ కాంచుచు నూరకయుంటిఁ జెల్లరే!

మ॥ సుర్ గంధర్వ భుజంగ యక్ష హరిణా ♦ క్షుల్ సిద్ధ సాధ్యాంగనల్
వర విద్యాధర కీరవాణులగు నీ ♦ భార్యల్ ప్రలాపించుచుఁ
వరుఁడేడీ శిరమేది చూపుఁడనుచుం ♦ బ్రశ్నింపఁగా నంతకుఁ
దురమందోర్చిన యేను వారి నెటు గాం ♦ తుఁ? బల్కఁ నోరాడునే?

మ॥ జయలక్ష్మిం గొని యింద్రసంపదల ని ♦ చ్చం గోరినట్లిల్ల ని
శ్చయలీలం గొనిపొందితిం దుది మను ♦ ష్యస్త్రీకి నొక్కర్తుకై
యయయో! నీవొనరింపఁగాఁ దగిన యం ♦ త్యప్రక్రియల్ నీకు నే
నయి కావింపఁగఁజేసికొంటిఁగద క ♦ష్టాత్మ్మండ దౌర్భాగ్యుఁడఁ. 401

చ॥ అని బహుభంగులం బనవి ♦ యాత్మ్మజు దేహము నెత్తి నెత్తిపైఁ
గొని దనుజాంగనల్ గదిసి ♦ కొందలమందుచు నేడ్చుచుండ లం
కను వడిఁజేరెఁ గాంచిన ఖ ♦ గంబులు నేడ్వఁగఁ బత్తనంబె నె
క్కొనినది యాలగోడుగను ♦ గోలల గోడుగ బాల గోడుగఁ. 402

చ॥ కనులఁ బెకల్చికొంచుఁ దమ ♦ కంఠములఁ బడిఁ ద్రెంచికొంచుఁ గ
న్నన హృదయంబుఁ జీల్చికొని ♦ నాలుక లూడిచికొంచు శీర్షముల్
మొనసి పగిల్చికొం చనుర ♦ పుత్త్రుని భార్యలు పల్వ రయ్యెఁడఁ
మనసులు పుండ్లుగా సయిఁపు ♦ మాలి త్యజించిరి ప్రాణవర్గముఁ. 403

శా॥ తండ్రీ! యంచును దానవాంగనలు నా ♦ థా! యంచు ద్రై త్యేంద్రుకో
డండ్రుం గుంపులుగూడి కట్టుకొని యే ♦ డ్వం దక్కఁ చెల్లెండ్రు ని
ల్లాండ్రుం బిడ్డలు జీవితాశలను రో ♦ యఁ గుంపులై వచ్చి రె
వ్వాండ్రుం జూడఁగఁ దెచ్చె నంతిపురికిం ♦ బాలస్త్యుఁ డమ్మొండెముఁ.

సీ॥ పుట్టకోవలఁ బడ్మ♦ముల మోఁదుపగిది ను, రమ్మఁ గరమ్ములఁ♦గ్రుమ్మికొనుచు
రళనను మోవనే♦రని సన్నకౌను పా, లిండ్ల భారమ్మున♦నింత్రపడఁగ
ముడివీడి వేనలి♦మడమలఁ దడవంగఁ, గన్నీరు మున్నీరు♦గాఁగ నలమ
నిప్పు ద్రొక్కినగతి♦నేలఁ బదములానఁ, బుత్త్రదుఃఖము పొంగి♦పొగలి ముంప

తే॥ మృగయశరభిన్న హృదయయై♦మేదినీధ్ర, మందుపొరలుమయూరినాఁ♦గొందలించి
కొడుకుమేనిపైఁ ప్రాణముల్♦కుతిలపడఁగ, వ్రాలి మందోదరి మనంబు♦తూలసోలె.

తే॥ కొంతసేపు తెలివిదక్కి♦కూలియుండెఁ, గొంతసేపు నిశ్చేష్టయై♦కూరుచుండెఁ
గొంతసేపు మౌనంబునఁ♦గుందుచుండెఁ, గొంతసేపు వెక్కుచుఁ బల్కు♦కుదురకుండెం

చ॥ తరుణ శశాంకుఁబోలెఁ బమ్మి♦ దంబుగ వర్ధిలునాఁడె వాసవు్
గరువమడంచి తెచ్చుటను ♦ కాంచఁగ నోచిన యేను మొండెమ్ము
బరువుగఁ జూడఁ బొల్పడితిఁ ♦ పాప కలంకిత చిత్తఁ గావునఁ
మురువగు నీదు మోము గను ♦ పుణ్యము నుంతయు నోచనైతిగా!

ఉ॥ చక్రిని శంకరుం జెనకి ♦ సంకటపెట్టితి వల్లనాఁడె దో
ద్వ్రికమవర్య! నీయలరు ♦ విన్ననువొప్పు మొగంబుఁ జూడకే
శక్రభయంకరా! మనఁగఁ ♦ జాలుదునయ్య? యనంగరూప! నే
నీక్రియ వీరమాత నని ♦ యేడ్తెఱ నొంచుట దీనిఁజూడనే? ౮_౪౩

ఉ॥ కాళుల గల్లుగల్లుమని ♦ గజ్జెలు మ్రోయఁ జరించునాఁడె సిం
గాలను పట్టి యీడ్చికొని ♦ కాతియవెట్టుచు మేడ ముంగలఁ
లీలగఁ గట్టివైచి పలు ♦ లీలలఁ దేలుచు నుంటఁ జూడఁగాఁ
జాలుదునయ్య! యింక మరు ♦ జన్మము నెత్తిన నోము నోచినఁ. ౮_౪౪

ఉ॥ హస్తముచాఁచి పిల్వఁగ శ ♦ శాంకుఁడు భీతిలి వచ్చి నిల్వ నీ
శస్త కరంబుతో నతనిఁ ♦ జల్లగ దువ్వుచు భీతి మాన్చి నం
ప్రస్తుతమూ కలంకముఁ గు ♦ రంగముగాఁ దలపోసి పట్టఁగా
నిస్తుల హస్తముం బఱపు ♦ నీటు గనుంగొన నెంతు రాఁగదే!. ౮_౪౫

చ॥ స్కందునిబోలు సుందర! ని ♦ శాచర పన్నగ యక్ష దేవ శీ
తేందు ముఖుల్ విలాసముల ♦ హేలల లోఁగొననెంచి పుష్పశ
య్యాం దతివేచి నిల్వ శ్రమ ♦ నంది సుఖంబుగ నిద్ర సెందితో?
క్రందగు కయ్యమం దొనరు ♦ క్లాంతి తొలంగఁగ విశ్రమించితో! ౮_౪౬

క॥ ముల్లోకంబుల గెలిచిన, బల్లిదుఁడగు సుతుఁడు నేడు♦బవరంబున ని
ష్పల్లిదుఁడగు నొక మానవు, భల్లంబునఁ దెగియె నకట! పాపపు విధిచే.

ఉ॥ దూది వుతాశిలో వలెనె ♦ దుర్దమ మానవ భాణ వహ్నిఁ గ్ర
వ్యాదులు చన్న వారు చని ♦ నట్టుల చచ్చెడువార క్రమ్మఱఁ
లేదొకప్రాణియైనఁ గబ ♦ ళించె దశాస్యుఁడు ధాత్రిజాత యఁ
స్వాదు విషంబు రేపటికి ♦ సాధ్యమె యిట్టులు కాక తక్కఁగఁ? ౮_౪౮

మ॥ మది సంతాపము నిట్లు వెల్వఁజుచు న ♦ మ్మందోదరిం గ్రవ్యభు
క్సుదతుల్ చేతులమీఁద నెత్తుకొనుచుఁ ♦ శుద్ధాంతముఁ జేర నం
గద వర్ధిల్లఁగ రాతిగుండెగల యీ ♦ క్ష్మాజాతయే హేతువోఁ
గదయం చుగ్రగతి న్వధింపఁ జనె లం♦కానాథుఁ డత్యర్భటిఁ ౮_౪౯

మ॥ పరుగుల్ వాఱుచునున్న రావణుని భా ♦ వంబుఁ విమర్శించి ని
ల్వరమా కీర్తి నశించునే యనుచుఁ ద్రో ♦ వఁ దెంపు తోడఁ మహో

దరుఁ డడ్డంబయి చాఁగిలంబడి యనుఁ ♦ దైత్యేంద్ర! కోపంబుచే
స్థిర కీర్తిం గొనిపోయి గంగఁ గలుపం ♦ జింతించెదే తొందరఁ? ౮౩౦
ఉ॥ కీరితి మొత్తముం భువన ♦ గేయముగాఁ గొను రాక్షసేశ్వరా!
కోరితి లోకనాయకత ♦ గొంటివి కోరిన కోర్కి చెల్లఁగఁ
జేరితి చెందరాని సుర ♦ సిద్ధ పదంబులఁ బల్మి పెంపునఁ
మీఱితి వెల్లభోగముల ♦ మేకొనిదేలఁ స్థిరాపనిందకుఁ? ౮౩౧
మ॥ సురసంఘంబులపై దిగీశ్వరులపై ♦ సుత్రామునపై వాలిపై
వర దిగ్వారణరాజిపై ధనదునపై ♦ నర్తిల్లు యుష్మచ్చరా
చర భీతిప్రద చంద్రహాస మొక కం ♦ జాతాక్షిఁ దుండింపఁగాఁ
బరపన్ సిగ్గిలి క్రుంగుఁగాక వనితా ♦ ప్రాణంబులం గ్రోలునే? ౮౩౨
మ॥ అబలఁ గోల లతాంతకోమల నసూ ♦ ర్యంపశ్య వైదేహిఁ గో
ప బల స్ఫూర్తి గడల్కొనం దనుముచో ♦ బ్రహ్మాదు లింద్రాదు ల
ల్పబలుం డల్పగుణుండు నీచకులుఁడుఁ ♦ వ్రాత్యుండు భీతుండు మా
న బల స్థైర్య విహీనుఁడం చనరు లం ♦ టం గేలి గావింపరే? ౮౩౩
ఉ॥ కాదిది రాజనీతియును ♦ కాదు సురావళి ధర్మరీతియుఁ
గాదిది సాధుపద్ధతియుఁ ♦ గాదు జయాంకము కాదు మోదముఁ
గాదిది యిష్టసిద్ధియును ♦ కాదిది మేలిమి విక్రమస్థితిం
గాదు పులస్త్యవంశ్య! కొఱ ♦ గాని యపప్రథఁ దెచ్చికొందువే? ౮౩౪
ఉ॥ రామను కత్తితో నఱికి ♦ రాముని వెండి జయించి లంకకుఁ
రా మతియించెదో? చెలువ ♦ ప్రమందిన, వారలు చింతతోడ నం
గ్రామము మానువారలను ♦ కారణమో? యది వీరధర్మమో?
రాముని గెల్వలేకుడిగె ♦ రాక్షసరాజను గోసు మోసెదో?. ౮౩౫
ఉ॥ నావుసు రావణుండు లల ♦ నఁ వధియించుట మాని రోసి వా
లావలఁ బొఱవైచి తన ♦ యర్మిలి పుత్త్రు శిరంబుతోడ రా
జీవవినోది వంశజుల ♦ శీర్షములఁ గొని కాక క్రమ్మరఁ
రావణి గాత్ర మందనుక ♦ రంగఱి కుంచుఁడి తైలమం దనఁ. ౮౩౬

౭౯ సేనా సందర్శన పటలము. (౫౨)

చ॥ కొడుకు శవంబుఁ దైలమున ♦ గుప్తి యొనర్చిరి దైత్యవైద్య ల
య్యెడ దెనలెల్ల నిండి వసి ♦ యించుచు నుండిన రాక్షసావలిఁ
గడుకొని పిల్వఁగాఁ జనిన ♦ కర్బురదూతలు వచ్చి లంకలో
నెడ మొకయింత నిల్చుటకు ♦ నేని కనంబడ దయ్యె నాపుఁడుఁ. ౮౩౭

ఉ॥ ఎచ్చటనున్నదంచు దను ♦ జేకొనుఁడు ప్రశ్నయొనర్ప దేవరా!
అచ్చుపడంగ నిండె కల ♦ దంచు వచించుట కెట్లుచెల్లు? వా
తోచ్చలితాంబుధిప్రకర ♦ ముల్బణమంద జగంబు చాల కు
న్నచ్చున నెల్లెడం బరవి ♦ యార్చుచునున్నది సేన మత్ప్రభూ! ౮౩౮

శ॥ పదరజము నిండి యంబర, పదమునఁ గాలూని విబుధ♦వర్యులు నడవఁ
గదిరిచి మితిమీఱిన మన, చదలము గన నరుదుగాఁగఁ♦జనుదెంచె విభూ! ౮౩౯

సీ॥ కత్తులు మెఱుపుల♦కరణిఁ బ్రకాశింప, మేఘసందోహంబు♦మెఱయుమానె
భేరీరవమునకు♦మాఱొడ్డి జలదముల్, చెలఁగి యెక్కడను గ♦ర్జింపవయ్యె
నాసేనవలె నల్ల♦నై యుండలేమి జే, మూతముల్ వెల్లనై ♦ముడిఁగి యొదిఁగెఁ
జతురంగ బలమెల్ల♦జలధిపై నడతెంచె, నన నొక యుపమాన♦మరయఁగలదె?

తే॥ బలము మితిమీఱి పైపయిఁ♦బరవుచుండ, నూర్ధ్వజగము లొండొంటిలో ♦
నొదిఁగి తూఁగెఁ
జంద్ర తారకల్ నెలవుల♦జాఱి విడిచెఁ, దరణి విధిలేక తనతోవ♦దాఁటి చనియె.

చ॥ గగనము ముట్టి మేరుగిరి ♦ క్రైవడి వెల్గుచుఁ దీసియున్న నా
ల్లు గవఁకులందు చొచ్చిన య ♦ కుంఠితసైన్యముచూడఁ గాలుఁడే
జగము భరింపఁజాలదని ♦ సాగరనప్తకముల్ మఱొక్కచో
మొగపడి చేర్చుచుండె ననఁ ♦ బొల్పు వహించి రహించె నయ్యెడన్.

చ॥ గవఁకులయంద యిక్కటము ♦ గాఁ జొరఁగాఁ దడవౌన యంచు దా
నవ బలముల్ విలంఘన మొ ♦ నర్చుచుఁ గోటను దాఁటె నన్నఁ దా
దవిలి పయోధి సప్తకము ♦ ధారణి నొక్కటఁ జూడఁగోరు మా
నవులలె నెల్ల సేనలు గ ♦ నంబడ గోపురమెక్కెఁ జూడఁగన్. ౮౩౭

మ॥ పరమార్థంబును విస్తరించి నిగమ ♦ వ్రాతంబు భాషించు వై
ఖరి దూతల్ విభజించి పల్క రొక ది ♦ గ్భాగంబునందుండి యే
డ్తెఱ వేఱొక్క వలంకుదాఁకఁ బరివూ ♦ ర్తిం బొందు సంద్రంబునాఁ
బఱపై నట్టి చమూ సమూహముల నా♦పొలస్త్యుతో నిమ్మగన్. ౮౩౩

ఉత్సా॥ వీరు శూరకుదీవివారు ♦ వేల్మిఁ బుట్టినారు బృం
దారకులను మోహజలధిఁ ♦ దార్చి ముంచినారు పై
వారిదములఁ దాఁకు నంత ♦ వారు మేని పొడవునం
దారి తేఱినారు మాయ ♦ నాఱ్చు సంగరంబులన్. ౮౩౪

ఉత్సా॥ వీరు దబ్బదీవివారు ♦ విక్రమమున నంతకుం
గేరువారు విజయలక్ష్మిఁ ♦ గేలఁబట్టువార లీ

వీరివలన స్వర్గలక్ష్మి ♦ వీడినారు వేలుపుల్
శూరవరులు సమరమందు ♦ శూలికేని యోడరున్. 178

ఉత్సా॥ వీరు బూరుగనెడు దీవి ♦ వెలయువారు వాసవు
బోరఁ గెలిచి పాకవైరి ♦ పురము కొల్లగొట్టినా
రార భవుని వరబలమున ♦ నధికసత్త్వ గౌరవుల్
కారుచిచ్చువంటి కినుక ♦ కనలు గల్గు వారలుఁ. 179

ఉత్సా॥ వీరు కొంచదీవివారు ♦ వేల్పు కాణయూచియూ
మేరువును సముద్రమందు ♦ మించి త్రోయఁబూనఁ బా
కారి మొదలుగాఁగ నమరు ♦ లదరి బెదరి వీరలం
జేరి వేఁడికొనుచు నట్టి ♦ చేత మాస్చి రొక్కెడఁ. 180

తే॥ వీరలు ప్రవాళగిరి నుండు♦వారు శుక్రు, నికి నిశాచరాంగనకు జ♦నించినారు
కలశ వారాశి వరటిపోఁ♦గలఁచినారు, బలము పదికోట్లు లెక్కకుఁ♦గలుగువారు.

తే॥ వీరు చిఱుగాలి సతతంబు♦వీచుచుండు, గంధమాదన వాసంబు♦గలుగువారు
హాలహాలమున కీరులకు♦నన్నలనఁగ, నొప్పువారు లెక్కకు మీఱి♦యుండువారు.

తే॥ మలయమను గొప్ప మల జల♦మధ్యమందు, గలదు వీరలందలివారు♦నలువ వీరి
వలన జగములు నశియింపఁ♦గలవటంచుఁ, దలఁచి ప్రార్థించి యచ్చోట♦నిలిపినాఁడు.

తే॥ వీరు నప్తాంబుధుల కధి♦కారులైన, పుష్కరదీప్వవాసులు♦భూరి బలులు
సమ్మోటలు శూలములు గదల్♦చక్రములు ము, నుండులును విండ్లు ధరియించి ♦
యుండువారు. 181

తే॥ వీరు జువ్వీదీవిని కల♦వారలు తమ, తల్లిపనుపున ధారణి♦దాఁటి చక్ర
వాళగిరియందు జముగెల్చి♦బంధనమున, వైచి నలువ కోరికపయి♦వదలినారు.

తే॥ మీఱు వసియింప నవని వి♦స్తారమైన, చోటులేదు పాతాళంబుఁ♦జొరుఁడి యని వి
రించి పంపఁగ నందుండి♦ప్రేమచేత, వచ్చు బేతాళహస్తులౌ♦వారు వీరు. 183

తే॥ నిర్మితివంశజుల్ వీరలు♦నీకు హితులు, సురలతోనుండి ప్రాపకా♦త్తురులు లేమి
విసిగి వచ్చిరి నప్తపృ ♦ థ్వీధరముల, నెత్తువా రంబుధులఁ ద్రావ♦నెనఁగువారు.

ఉ॥ వీరలు తొల్లి క్రోడమయి ♦ వెన్నుఁడు కోఱల నెత్తునంత నీ
ధారణి మోహముంగొను క ♦ తంబున జాతిన శోణితంబు బం
గారముగాఁగ దానిఁగొని ♦ క్రచ్చఱఁజేసిన వీరఘంటికల్
సారుగఁ దాల్చి రష్టదిశ ♦ లఁ దమ గారుల నిల్పినారలుఁ. 184

క॥ ఈక్రవ్యాదులు భూరి ప, రాక్రమమునఁ గొఱఁతలేక ♦ రాజిలుదురు పా
దక్రాంతి శేషుఁడును ని, ద్రాక్రమమును వీడి యలయఁ♦గ్రాలెడువారల్. 185

ఉ॥ కాళిక యోడునట్లు కఱి ♦ కంఠుఁడు నృత్యముసేయుచుండఁ గాం
తాళమునొందు నామె కను ♦ దమ్ముల వెల్వాడు కోపవహ్నిలోఁ
గాలతరాకృతుల్ భవము ♦ గాంచి రపార బలాఢ్యులెన్న బే
తాళ సహోదరాళి యనఁ ♦ దగ్గ నిశాటులు వీరు రావణా! ౮౫౭

చ॥ ఉరవడి విండ్లు కేలఁగొని ♦ యుత్తరదిక్కునఁ జేరుచున్న యీ
వరబల శౌర్యవర్తనులు ♦ పాపము పుట్టిననాఁడె పుట్టి నా
రరయఁగ దివ్వె లుంచిన గు ♦ హా ద్వితయంబన నొప్పు కన్నులం
బెరసిన వార లల్లునెడ ♦ వీడరు చంపక తల్లినేనియున్. ౮౫౮

తే॥ వీర లుగ్ర నిటలనేత్ర♦వీతిహోత్రు, నుండి పుట్టినవారు మ♦హోగ్రగుణులు
వార లూఁతగా మృత్యుదే♦వతకు ముందు, పుట్టినట్టివారలు♦చండ భూరిబలులు.

ఉ॥ శూలములం ధరించి మును ♦ చొప్పడ నిల్చిన యీమినీచరుల్
శూలి పదమ్ము వక్షమున ♦ సోకఁ గృతాంతుఁడు క్రక్కునెత్తుటన్
బోలఁగఁ బుట్టినారలు న ♦ మూహ బలాఢ్యులు వీర లబ్ధిలో
హాలహలంబు పుట్టుతఱి ♦ నన్నలుగా జనియించు రాక్షసుల్. ౮౬౦

ఉ॥ వారలు వార్ధిఁద్రచ్చుతఱి ♦ వాసుకి క్రక్కు విసంబు నెత్తి నే
ర్పారఁగ నుంచు భాడబము ♦ నం దుదయించిన ఘోర దేహకుల్
వారిద మంటు నగ్నిశిఖ ♦ వంటి శిఖల్ గల వీరు శర్వ దు
ర్వార శరాగ్నికీలఁ ద్రిపు ♦ రంబులు గాలఁ జనించి రందుల్. ౮౬౧

ఉత్సా॥ ఇందఱిని గణించి తెలువ ♦ నిట్టి వార లనుటకున్
డెందమునకు నూహయే క ♦ డింది యగును మాయలున్
బొందు వర బలంబులున్ ద ♦ పోబలంబులెల్లఁ దె
ల్పం దలంప యుగములెన్ని ♦ పట్టునో? ప్రభూత్తమా! ౮౬౨

ఉ॥ ఒక్కఁడొకండె వానరుల ♦ నుర్వరనాథకుమారు లిర్వుర
జక్కఁగఁ జేయఁజాలుదురు ♦ సంఖ్య వచింపఁగఁబూనువారలున్
గ్రక్కున వేయివెల్వాలన ♦ గట్టిగ నవ్వరె విన్న వారలున్
లెక్కయొసర్వ మానమును ♦ లేదు జగంబున రాక్షసేశ్వరా!. ౮౬౩

మ॥ అని దూతల్ వచియింప రావణుఁడు నే ♦ త్రానంద సంపూర్ణుఁడై
కని నాదీవనలన్ వచించి తగు న ♦ త్కారంబులంజేసి యా
దనుజాధీశులఁ దోడితెండనఁగ దూ ♦ తల్దెల్ప సేనాను ల
త్యనురాగంబునఁ బూలు సల్లుచు తదీ♦యాంఘ్రిద్వయిన్ మ్రొక్కఁగన్.

మ॥ అనురాధీశ శిరస్తటీ మకుట ర ♦ త్నాంకూర రాగప్రభా
ప్రనర ద్దివ్య పదారవిందుఁడగు క్ర ♦ వ్యాద ప్రభుం డంతటం

గుశలప్రశ్నముచేసి మీకతన మా ♦ కోర్కుల్ ఫలంబందె సం
తసమయ్యెఁ భవదాగమంబు విజయో ♦ దర్కంబుగా నెంచెదన్. ౮౬౫

మ॥ అని వాక్రువ్వఁగ వారలుఁ దనుజ నా ♦ థా ! మాకు నీవుండఁగా
ఘన దోర్గర్వ్య తపోబలంబులును గ ♦ ల్గం బొందు దుస్సాధ మెం
దు నొకండేదియులేదు మీరలును వై ♦ త్యుల్ దార మిత్రాదులుఁ
మనముల్ వాడి తపింప నేదొసఁగు సం♦పాప్తించెనో తెల్పరే. ౮౬౬

మ॥ అన ధాత్రీజ నివిత్తమై తన కయో ♦ ధ్యాధీశుతో వైరముఁ
బెను కయ్యంబును తత్ఫలంబు తెలుపఁ ♦ బీభత్సగావించిరా
వసచారుల్ ? పదచారులైన మనుజుల్ ♦ భంజించిరా ? కుంభక
ర్ణుని వీరోత్తము నింద్రజిత్తు ననుచుఁ ♦ రోషోద్ధతిఁ నవ్వుచున్. ౮౬౭

మ॥ మము పిల్పించుట శేషునుండి ధరణిఁ ♦ మార్పింపఁ గా దబ్ధి నీ
రములం ద్రావఁగఁగాదు సప్తకుల భూ ♦ ధ్రంబుల్ విపాటించి మా
న్తములం దోర్బలఁగఁగాదు కాయ గసరుల్ ♦ సాపాటుగాఁ గానలఁ
దమి వర్తించు ప్లవంగకోటి దునుమఁ♦ దై త్యేంద్ర ! రప్పించితే ? ౮౬౮

ఉ॥ ఏవు విమర్శయేల యని ♦ యేచి కరంబులు తట్ట మేలుమే
లీపని మెచ్చువచ్చె ననిఁ ♦ హేలగ దైత్యులు నవ్వఁ బుష్కర
ద్వీప నిశాచరేంద్రుఁ డతి ♦ వీరుఁడు వహ్ని కరంబులెత్తి మీ
కైవులు కూడవం చడఁచి ♦ కర్బురనాథుని కాంచి నమ్రుఁడై. ౮౬౯

చ॥ దనుజవరేణ్య ! వీరల వి ♦ ధంబును సైఁపము శాంతమూను మా
మనుజ వరేణ్యులొందు బల ♦ మానములం దెలియంగ వేఁడెదఁ
జనవునఁ దెల్పుఁడీ యనుడుఁ♦ జక్కటి యంతయు మాల్యవంతుఁ డి
ట్లని వచియించెఁ దేటపడ ♦ నర్కకులేంద్రుల విక్రమంబులఁ. ౮౭౦

—: మాల్యవంతుఁడు సేనాపతులకు రామ విక్రమాదులు తెలుపుట :—

చ॥ మిగిలిన విక్రమాఢ్యులగు ♦ మీరలు వాలి నెఱింగియున్న వా
రు గద కులాచలంబుల ని ♦ రోధముగాఁ దనకాలఁ దన్ను న
న్నగచరు రామమార్గణ గ ♦ ణంబున నొక్కఁ డురంబుఁ జీల్చి యీ
శుగగతి జీవవాయువుల ♦ జుట్టుట యచ్చెరువందు రే కదా ?. ౮౭౧

మ॥ మడిసెం గాన విరాధుఁడుఁ గడచనిఁ ♦ మారీచుఁడుఁ బేరుమా
ల్పడ నండే ఖరదూషణ త్రిశిరులుఁ ♦ స్వర్గంబుఁ బ్రాపించి రొ
క్కఁడ యొక్కండగు వింటితోఁ గెడపె ర ♦ క్షస్సైన్య సంతానముఁ
గడెలోనఁ రఘువర్యు బాహుబల ము♦ద్ఘాటింపఁగా నేటికిఁ ?. ౮౭౨

చ॥ ఇచటికి వచ్చి మీరడుగ ♦ నేల? మహోదధి మండి మాఁడియుం
టచటనె త్రోవలోఁ గనరొ? ♦ యీరయరో? వినియుండరో? వృథా
వచనము లేల? పిన్నపుడె ♦ భర్గునిచాపము ద్రుంపఁ బుట్టు నా
ప్రచుర రవంబు మీచెవుల ♦ వ్రాలదొ? నిద్దుర వోయి యుంటిరో?

తే॥ లంక యెల్లలో దైత్యబ♦లంబు వేయి, వెల్వ లుండిన వాసేన♦వీరవరుల
రెండు విండ్లై సంయమనిని♦నిండునట్లు, చేసినవి వివరంబుగఁ♦జెప్పనేల? [యింద్ర

తే॥ కుంభకర్ణుండు మీప్రభు♦కొడుకులును ప్ర, హ స్త ముఖ్య నాయకులు మీ♦యీవి
జితుఁడు తక్కువీరులు మృతిఁ♦జెందినారు, నేటిదనుక నుంటి మిచట♦నేను నితఁడు.

ఆ॥ మూలబలము గలదు♦మునూఁ్నఱు వెల్లువల్, దానివంతు నేఁడు♦తనరుచుండెఁ
గాలవశత మీరుఁ ♦ గదలివచ్చితి రిఁక, వారి వీరవరుల♦బలము వినుఁడు. ౮౭౬

ఆ॥ ఒక్కకోఁతి వచ్చి♦ యొగి లంకఁగాల్చి దా, నవుల దునిమి యక్షు♦నవని రాచి
ధరణివిభుఁడు పంపు♦దౌత్యంబు నెఱవేర్చి, దంటయగుచు జలధి♦దాఁటిపోయె.

చ॥ కరువలఁ బేర్చి వారినిధిఁ ♦ గట్టి దశాస్యుని ప్రోలుసొచ్చి దు
ర్భరముగఁ బోరుసేయు కపి ♦ వారము గట్టిన కట్ట త్రోవలో
నరయరొ? మేరుశైలమున ♦ కవ్వల నొప్పెడు మందుకొండఁ జె
చ్చెర నొకకోఁతి తెచ్చెఁద్రుటి ♦ సేపున నట్టివి వారిసైన్యముల్ ౮౭౮

ఆ॥ ఈ దురంబు గలుగు♦హేతువు సీతనాఁ, బగఁగు గరితయగును♦పరమసాధ్వి
మీరె గెలిచి రండు♦వారె గెల్వఁగనిండు, వినిచినాఁడఁ గన్న ♦విన్న తెఱఁగు.

తే॥ అనుడు వహ్ని దశాస్యుని♦గని బలములు,మడియుచుండ నాజికిఁ బోవ♦మానుఁ లేల?
యనఁగ నది యెల్లిదంబని♦యరుగకుంటి, ననుచు దైత్యేశుఁ డాడంగ♦నతఁడు మఱియు.

మ॥ అది మాపాలికి నుంచినారలొకొ? వృ ♦ ద్ధాచార సంవేదియున్
ముదుకండొ మన మాల్యవంతు పలుకుల్ ♦ ముఖ్యంబుగా నెంచి యొ
ప్పిదమొ తద్విధి సంధిచేసికొనుచో ♦ బింకంబుగా నుండు న
య్యది మించెఁ జులుకందనం బగును చే♦యంబోవ నీమీఁదటన్. ౮౭౯

ఉ॥ జానకి వీడినంత ననిఁ ♦ జిచ్చిన యక్షుఁడు మేఘనాదుఁడున్
దానవవీరులున్ మనకు ♦ దక్కుడువారలె? యట్టిచేఁతయున్
మాన విహీనకార్యమగు ♦ మానక యుద్ధముచేసి యుద్ధతిన్
మానవవీరులం బిలుకు♦మార్చుట యుత్తమకార్య మియ్యెడన్. ౮౮౭

చ॥ అని వచియించి వహ్ని కల ♦ యం గని లేవఁగ రాక్షసాలి నీ
వనికిఁ జనంగనేల? చని♦యల్పుల రక్తము గ్రోలి క్రమ్మఱిన్
గనియెదమయ్య మి మ్మిటులు ♦ గాక దురంబున నోటగాంచుచోఁ
బినుఁగు కులంబునం బొడము ♦ పీన్గులమే యని బాన లాడఁగన్. ౮౮౩

30 మూల బల వధ పటలము. (తి3౫)

తే॥ నేను నొకప్రక్కనేగి యా♦నీచ కపుల, యావి ద్రావెద మీర లా♦యర్కకులుల
నొక్క మొగిఁగమ్మి జీవవా♦యువులఁ గోలి, శిరములం దెండనుచు దశ♦శీర్షుఁడనియె.
క॥ మొనగాండ్రు మొనలతో వెసఁ, జనుటంగని ముందుగాఁగఁ♦జనుఁడీ యనుచున్
దన మూలబలము నంపుచు, దనుజాధీశుండు లేచెఁ ♦ దమి మదిఁ బొదలన్.
క॥ పరికరములు నిండిన తన, యరదమ్మున నెక్కి మునులు♦సమరులు కలఁగన్
వనచరులమీఁది కొక ది, క్కున నేగెను యాతుధాన ♦ కుంజరుఁ డలుకన్.
తే॥ వీరవర్యులు ప్రస్థాన♦భేరి ప్రేయఁ, బనిచి కేకలువెట్ట మిం♦టను ధరిత్రి
దెనల నిండారియున్న య♦ద్దితిజ బలము, కలఁగి రేఁగిన జలనిధి♦కరణి నేగె.
క॥ పరమేష్ఠియండమున సా, గర భూ భూధర పయోద ♦ గగనచర చరా
చరకోటిఁబోలె సైన్యము, పురి యొప్పెను పొట్టివడుగు♦పోఁడిమివోలెన్.
తే॥ పాడిఁగబళించి కరుణను♦పంటఁగఱచి, క్రౌర్యమునఁ బాపముల నోడి♦గట్టుకొన్న
వారు రంగుచే నెడఁదచే వారిడములఁ, గేశములచేతఁ గీలలఁ గేరువారు.
తే॥ జలధి జలము పాఱఁగఁ జల్లి♦జలచరముల, మ్రింగి పిడుగులఁ గుండలా♦కృతిగఁదాల్చి
కంధరములొల్చి వలువలు♦గా ధరించి, తిరుగుక్రూరులు యమభయం♦కరులు వారు.
ఉ॥ కొండలు దమ్మి దాఁటుటకుఁ ♦ గ్రుక్కిన తాలుగ నొప్ప వారిము
క్తండము కాలియందెలుగ ♦ గజ్జెలుగాఁగ భుజంగబృంద ము
ద్దండతఁ జుట్టి వాయువును ♦ తార్క్ష్యుని చేరిచి కట్టికొంచు భే
రుండ పదక్రమంబు పదు ♦ రుంగొని యేగెడువారు ధీరతన్.
సీ॥ ఆఁకలివేళ కా♦హారంబు లేనిచోఁ, గ్రుంగ కేనుంగుల♦మ్రింగువారు
వేళకు నీరు ల♦భింపదేని మొయిళ్లఁ, బిడిచి జలంబులఁ♦గుడుచువారు
కొండ లెగురవైచి♦దండంబుతోఁ గొట్టి, యలపున గడిదేఱి♦నట్టివారు
జిల యెత్తైనేని క్రొ♦న్నెలఁ బట్టి తమమేని, దురద లోవంగ రు♦ద్దుకొనువారు
తే॥ శిలలఁ బొడిచి చేశక్తి వీ♦క్షించువారు, చెలఁగి పిడుగులఁబోలె గ♦ర్జించువారు
చక్రశూల దండ ప్రాస♦సాధనముల, హరిహరాంతకగుహుల గె♦ల్పందువారు.
తే॥ ఒక్క రొక్కరు జగముల♦నొడుచువారు, కలిసి రేని జగంబులఁ♦గలఁచువారు
తిరిగి రేనియు జగములు♦తిరుగుఁదోడ, నడతు రేనియు జలధులు♦నడచుఁదోడ.
తే॥ ఎన్ని మొగుళులు గలవన్ని ♦యేన్గులుండు, నెన్ని యేన్గులుండు రథమ్ము♦లన్ని యుండు
నెన్ని తేరులో గుఱ్ఱంబు♦లన్ని యుండు, నెన్ని గుఱ్ఱాలొ భటసంఖ్య♦యంతయుండు.
తే॥ గజ తురగ సేన మణిగణ♦ఖచిత కనక, భూష ణాలంకృతంబులై ♦పొలుపుమీఱుఁ
గాని కై సేయకున్న దొం♦డేనిలేదు, స్యందనములఁ దెల్పఁగ నవ♦సరమె లేదు.

తే॥ ఎట్టిధూళి యాకాశంబు♦నెల్లఁగప్ప, నీరదంబుల నల్పు గా♦న్పింపదయ్యె
కరుల మదజలధారలు♦గలియుకతన, జలధులందలి యుప్పన♦సమసిపోయె. ౯౯

ఉ॥ మూలబలంబు నొక్కపరి ♦ పూన్కి వెలార్చెడు కోట వాకిళుల్
పోల జగంబులెల్లఁ దన♦పొట్ట నడంచి యనంతర స్థితిఁ
గోళములోలి వెల్వఱుచు ♦ కొండిక యా వటపత్ర శాయి లీ
లా లసితాస్య పద్ధతిఁ జె ♦ లంగె మహాద్భుతరీతి నత్తఱిఁ. ౯౯౨

ఉ॥ ఆచతురంగ సైన్యముల ♦ హావడి సైఁపఁగ లేక శేషుఁడుఁ
మోచు భరంబు దొడ్డగుడు ♦ ప్రొగ్గెను వానరబృంద మప్డు దృ
గ్గోచరమైన సేనఁ గని ♦ కోయని భీతి నుదీచి వార్ధి వే
లాచల సీమఁ జేరె హల ♦ హాలము గన్న సురాలిఁ వడిఁ. ౯౯౩

తే॥ చక్రవాళ మెల్లగఁ గల♦జలధి తీర, భూమి వదిగాఁగ దుష్కర్మ♦ములును విధియుఁ
గాలుఁడును వేఁటరులుగ వై♦త్యాలి మృగమ, యంబుగా నొక వేఁట య♦య్యవని జరిగె.

ఉ॥ వీరుల సింహనాదములు ♦ వీరణముల్ రథనేమి రావముల్
వారణ ఘీంకృతుల్ తురగ ♦ వారము హేషలు విండ్ల ఘోషలుఁ
భేరుల భాంకృతుల్ చెలఁగి ♦ భీకరలీల జగ ల్లయంబు వే
శారవమట్లు పెంపెసఁగెఁ ♦ బ్రళయులు తల్లడమంది కుందఁగఁ. ౯౦౦

ఉ॥ ఆయుధ మత్స్యముల్ మద గ ♦ జాయుత నక్రము లశ్వవీచికల్
ప్రేయఁగ నూఁదఁగా నజిన ♦ వెల్వడు ఘోషము కోప దృప్తులఁ
ప్రాయపుఁ జొట్టివీలు రథ ♦ రాజి నగంబులు సారువీఁతె వై
తేయ గభీర మూల బల ♦ తీవ్ర మహాంబుధి లోక భీతిగఁ. ౯౦౧

చ॥ అసురబలంబు పచ్చిక బ ♦ యల్లను త్రొక్కుటచేత వారణ
ప్రసర మదాంబుపూరమున ♦ బంకగఁ బంకము గాఁగ లంక వె
క్కసముగ బ్రుంగుఁగాని యెస ♦ కంబునఁ బల్వురు నింగివీఁద నొ
ప్పెసఁగఁ జరించుచేత నెల ♦ యింపక క్రుంగక నిల్చె నత్తఱిఁ. ౯౦౨

—: వేలుపు లసురబలముఁ గాంచి శంకించుట :—

ఉ॥ కాంచిరి వేలుపుల్ ధరణిఁ ♦ గాంచిరి వారిధి మింటి యుచ్చియుం
గాంచిరి దిక్కు లెన్నిదియుఁ ♦ గాంచిరి పెల్లుగ నిండు టెక్కెముల్
గాంచిరి యెల్ల చోటులను ♦ గాంచరు బీదుగ నున్న కందువఁ
గొంచెమయేని భీతిలిరి ♦ కుందిరి కంపము నొంది రుక్కటఁ. ౯౦౩

చ॥ జగములనున్న యెల్లరు ని ♦ శ్చాచర రూపములంది క్రైదువుల్
మిగులఁగఁ దాల్చి సంగరము ♦ మేలొని వచ్చిరో? సాగరంబులే

యగణిత రూపధారణము ♦ నంది పితామహు నాజ్ఞచేత నీ
పగిది గదించెనో యని ను ♦ పర్వులు భావనసేసి జంకుచున్. ౯౦౪

ఉ॥ భర్తునిచేరి మేమొదుఁగఁ ♦ బాఱుచు నిల్వఁగఁ జోటులేదయో
నిర్గమనంబుసేయుటకు ♦ నేరము (ప్రాణము లింక నుండునే?
స్వర్గమునున్నె? యీభువన ♦ జాలము నిల్వఁగలేదు మాకు నీ
దుర్గతి వీడదేమి? కన ♦ దుర్భరమయ్యెడి నోర్చు టెట్టులో? ౯౦౫

ఉ॥ వేవురు రాము లొక్కటయి ♦ వేయి సమల్ సమరంబుసేసిన
రావణసేన చావ దొక ♦ రాముఁ డనిం బొనరింప నేనుగున్?
వావిరిఁ గాంచినంతఁ దమ ♦ (ప్రాణము లిక్కఁగఁ బట్టికొంచుఁ గీ
శావలి పాఱఁగాఁదొడఁగె ♦ నక్కట! తండ్రి! యిఁకేది (త్రోవయో?

తే॥ అనుడు శర్వుండు మీ రించు♦కైన శంక, నొందఁబనిలేదు వీరల♦నిందఱి విధి
యిటకుఁ దెచ్చె నాశంబు సే♦యించుకొఱకు, నని సమాధానపఱిచె న♦య్యమర వరుల.

—: వానరులు మూలబలముఁ గాంచి పాఱుట :—

ఉ॥ పుట్టలనుండి (తాఁచుల స ♦ మూహము వెల్వడఁగాంచి భీతిమ్రో
దిట్టలు తిట్టలై పరువు ♦ దేఱెడి మూషికరాజికైవడిన్
మిట్టి బలీముఖంబులు త ♦ మిన్ సృపవర్యుల లెక్కసేయ కే
పుట్టులు దోఁచె నట్టటు ల ♦ హీన భయంబునఁ బాఱె నెవ్వడిన్. ౯౦౭

ఉ॥ కొన్ని పయోధిలోఁ బడియెఁ ♦ గొన్ని ప్లవంబుల రోసె సేతువున్
గొన్ని తరించెఁ గందరలఁ ♦ గొన్ని యడంగెను కొన్ని యీఁదెఁ ది
మ్మన్నలు కొన్ని (మూఁకులకు ♦ హోవడి దాఁటెను కొన్ని నింగిపైఁ
బన్నుగ నేగెఁ గొన్ని వెసఁ ♦ బాఱఁగలేక యలంగి చేడ్పడెన్. ౯౦౮

ఉ॥ కట్టినసేతువే మనకు ♦ గండము దెచ్చును వెంబడింతు రి
క్కట్టుగ యామినీచరులు ♦ గావున దీనిని (తెంచిపోద మి
ప్పట్టున నంచుఁ గొన్నియనె ♦ వారలు మింటను కూడ వత్తు రిం
కెట్టని కొన్నిపల్కఁ గొని ♦ యెల్లెడ నిండిరి సోఁకులే యనెన్. ౯౧౦

తే॥ అర్కసుతుఁ డాంజనేయుండు♦నంగదుఁడును, రాము వీడకుండిరి తక్కఁ♦రాణువెల్ల
పఱివసాగెఁ బయోధియుఁ♦బల్లటిల్లె, నరసె నంతయు రామభూ♦వరుఁడు కనుల.

సీ॥ ఈగొప్ప కూటువ♦లింతకాలం బెట, నుండె నెప్పుడు వచ్చె♦నొదుఁగుబడిగ
వినిపింపుమని రామ♦విభుఁడు (పశ్నింప వి, భీషణుఁ డిట్లను♦వెరవుతోడ
నన్నిదిక్కులయందు♦నన్నిదీవులయందుఁ. (గిందిలోకములందుఁ♦(గిక్కిఱింది
నెలకొన్న దానవా♦నీకంబు దూతలు, చని తోడితెచ్చిరీ♦సైన్యమందు

తే॥ ముందువచ్చెడు మూఁకయే♦మూలబలము, వెనుక రాక్షసబృంద మ♦వ్వీటలేదు
దుష్కృతము ముందరికిఁ(దోవఁ♦దొడరివచ్చె,విధియుఁగాలంబునొనరించు♦ప్రేరణమున.

మ॥ అని నాచిత్తము తెల్పుచున్న దన న ♦ బ్జాక్షుండు చిర్నవ్వుతో
గనలుం గన్నుల కెంపు దోఁపఁ (దుటిలోఁ ♦ (గవ్యాద సందోహముల్
కను నప్పాటులఁ జూచుచుండుఁడు మఱే ♦ కార్యంబు చింతింపకుం
డని కీశాలికిఁ దెల్పి తోడుకొ ని ర ♦ మ్మా యంగదా! నావుడున్ ౯౧౩

మ॥ అతఁడున్ వారలఁ జేరి యో గిరసలా ♦ రా! నిల్చి నాపల్కులన్
(శుతులం జేర్పుఁడు వెండి పొండనినఁ గీ ♦ శుల్ కొందఱాలింప స
మ్మతి గాన్పింపక పాతి రవ్వలకు స ♦ మ్మానించుచుం గొంద ఱే
మతి బోధించెడువాఁడవంచు నిలువన్ ♦ మన్నించుచు న్నవ్వుచున్

ఉ॥ దేనికి జంకిపాఱెదరు ♦ తేఁకువ మీరలు దెల్పుఁడన్న న
మ్మానితుఁ గాంచి వారలును ♦ మన్నెఁడ! చూడవొ? సోఁకుమూఁకలన్
బూనికఁ బోరి చచ్చి మతి ♦ పొందెడి దెయ్యిది? యిం(దజిత్తుచే
నైన యవాంత్రములో తలఁప ♦ నైనను చాలుదుమేమి చెప్పుమా?

ఉ॥ వెన్నుఁడు గట్టువిల్తుఁడును ♦ వేల్పులు నోడిరి సోఁకుఁజేని య
ప్పిన్ననిచేత నాతనికి ♦ వీఁగినవారలె వీరు! వీరలన్
మన్నియ లిద్దఱేఁచి యని ♦ మార్కొని గెల్చెదువార లౌదురే?
తిన్నగఁ జూడుమీ యసుఱు ♦ తీపని మున్నినవేమి? యుంగదా! ౯౧౬

తే॥ చిలువతాలుపుతోఁ బచ్చ♦వలువతాల్పు, నలువతో నింతికౌపుంజు♦గలిసి దురము
సలిపి పెక్కువేలేండ్లొక్క♦పొలసుదిండి, గెల్వులేరైరి వీరలా♦గెలుచువారు? ౯౧౭

తే॥ కోఁతిగుంపు లన్నిటి నొక్క♦కూళ యెఱిచి, దిండి మ్రింగుటకుం జాల♦కుండు వీరి
కూటువుల నొకప్రొద్దెల్లఁ♦గూడియేని, పలుకువెలఁది మగండేని♦తెలుపఁగలఁడె?

తే॥ తలలు పది చేతు లిరువది♦కలవు పొలసు, దిండియొకివీనికని వెఱ♦తివుచుచుండె
నిచటఁ గల మన మగవారి♦కేమి వేయి, తలలు రెండువేల్చేతులఁ♦గలవెచెవుమ?

తే॥ కుంభకర్ణుని చేవిల్లు♦కూడియెత్తఁ, జేవ లేకుంటి మాతని♦చేత లీవు
నెఱుఁగుదువుకద పసివాఁడ♦విట్లువచ్చి, యుంటి వినుద్రిమ్మరులకంటె♦నోపఁగలమె?

తే॥ హనుమ బలిమియు సుగ్రీవు♦నలవు రామ, లక్ష్మణుల వింటినేర్పు త♦లంచి చూడఁ
దమ్ము తము♦గాచుకొనునంత♦తరముగావు, మనలఁగాచు నొక్కడిమాట! మఱువఁదగును

ఉ॥ రాముఁడె యేలనేమి? మఱి ♦ రావణుఁడేలిననేమి లోకముల్
తాము నశింపకున్నఁగద♦తక్కినవెల్లఁ; భుజించి డాఁగఁగా
భూమిధరంబులందు ఫల ♦ ముల్ జలముల్ గుహలుండె మమ్ము నీ
వేమిటి కింకఁ బిల్చెద వ ♦ హీనగుణాకర! యాజ్ఞ యీఁగదే! ౯౨౨

చ॥ విరవిరవోయి వార లిటు ♦ వేఁడఁగ నంగదుఁ డాలకించి యు
చ్చెరువున జాంబవంతుఁగని ♦ చెల్వుగ నిట్లను సూర్యునొద్ద వ్యా
కరణము నేర్చినట్టిఁడగు ♦ గాడుపుపట్టికి నుద్ధియైన నీ
వరయఁగ నిట్టులైన మతి ♦ యజ్ఞుల నంగతి చెప్పనేటికిఁ? ౯-౨౩

ఉ॥ పన్నగతల్పుఁడే భువన ♦ పావనుఁడౌ రఘురాముఁడంచు మా
కెన్నఁగ బోధసేసి వెల ♦ యించితి మున్నిపు డిట్టి మూర్ఖులఁ
దిన్నఁగఁ దెల్పి పోఁడిమిని ♦ దేర్పక భీతిలఁ తేని కీర్తియుఁ
విన్ననువేమగుఁ? గుదిసి ♦ బీరము మానుట వీరధర్మమే? ౯-౨౪

చ॥ అదరునఁ గీర్తి వోవిడిచి ♦ యూఁఱడిపాలయి యెందువోయినఁ
బదుకఁగనౌనె! కాలుఁ డెదు♦ర న్నిలువఁ? సుధయంచు నంజుదుఁ
విదితముగాఁగ నిచ్చినఁప ♦ వీనుల మోదుము నమ్మియున్న న
ద్వీదులను మోసపుచ్చి యని ♦ వీడిన నింతకుఁ జావుమేలుగా! ౯-౨౫

తే॥ దేవదానవుల్ చేరి మ ♦ థింపలేని, పాలవెల్లిని చిలికిన ♦ వాలి నొక్కఁ
గోలనేసిన బలము ల♦కోరివలనఁ, గడలిఁ గాల్చుట మఱచితో? ♦ కానవొక్కొ?

చ॥ దనుజ బలంబు లెన్నయిన ♦ ధర్మముఁలేనట ధర్మ మున్న చెం
తనె జయముండు నిశ్చయ మ ♦ ధర్మము ధర్మము నెందుగెల్వ లే
దనుట వినంగలేదొ? యిది ♦ యా మతిమంతునిరీతి? పిచ్చివా
నినిబలెఁ బందలం గలిసి ♦ నీవును పాఱుట యుక్తకార్యమే? ౯-౨౭

చ॥ అనుటయు సిగ్గుచే నవన ♦ తాననుఁడై యను జాంబవంతుఁ డీ
వను టుచితంబయైన నిపు ♦ డచ్చటఁజేరిన సోఁకుమూఁకలం
గనుటకునేని యాత్మ ధృతి ♦ గాంచుట కేని పినాకికేనియుఁ
జనునొకొ? యల్ప వానరుల ♦ సంగతి నెంచఁగ దోసమున్నదే?

ఉ॥ కాంచితి దేవదానవుల ♦ కయ్యము మాలిని మాల్యవంతు ముఁ
గాంచితిఁ గాలనేమి మధు ♦ కైటభులఁ గనకాక్షు సోదరుం
గాంచితి హాలహాలమును ♦ కాంచఁగలే దిటువంటివారలఁ
మించి యముండునే నధిగ ♦ మించి విరోధము గొన్నె వీరితో? ౯-౩౯

సీ॥ బలముకంటెను వర ♦ బలము గల్గినవారు, మాయల గడిదేఱి ♦ మలయువారు
కడలి యిసుకకంటెఁ♦గడుఁలెక్క గలవారు, కలికంటె నెద చెడ్డ ♦ గలుగువారు
కృత హస్తు లతితరా ♦ కృతులు వీరలఁగన్న, యమరవర్గమె భయ♦మందుచుండ
మనకు దిట్టతనంబు♦మఱివచ్చునేమి? యి, ట్లున్న నెట్లున్నఁ జా♦వున్నవాఁడ
తే॥ పోరునకు జంకిపాఱుట♦మేరగాదు, యశము తోలఁగును వైరవ♦మబ్బ నిక్క
మైన నొకమాట శ్రీరాము♦నాననంబు, నెదుట నిల్చుట యొట్లు? మో♦మెత్తుటట్లు?

తే॥ భల్లుకేంద్రుఁ డిట్లాడంగ ♦ వజ్రభిన్న, శైలవక్షుండు శ్వేతాద్రి ♦ ప్రాలినట్టి
కారుమబ్బునాఁ దెల్లని♦గౌరు మీఁద, వెలయువజ్రికి మనుమండు♦పలికెనిట్లు.

తే॥ జయము నోటమి యెదిరించు♦టయును చంపు,టరయ వీరుల కెన్నండు♦జరుగునదియ
నిలిచినార లిచ్చటనాదు♦పలుకుల విని, కాన మీరలును విమృశ్య♦కారులెచుమి.

చ॥ పదరకుఁడీ భయంబు మదిఁ ♦ బాయుఁడి యెల్లర మొక్కటయ్యు నె
య్యదియు నొనర్పలేము మన ♦ యజ్ఞతలెల్ల క్షమించు రాముఁడే
యెదిరిచి గెల్చెనేని జయ ♦ మేడ్తెఱఁ గాంతము కాదయేని పా
యుద మసువుల్ రణంబున ర ♦ ఘూద్వహు తోడనె రండు లెండన్.

ఉ॥ పాతినవారమైతిమి య ♦ ప్రపథమోచి జగంబు దూఱఁగాఁ
బాతిన వారలెల్లరు ని ♦ వర్తిలనిండని భల్లుకేశ్వరుం
దూఱటలాడ నెల్ల కపు ♦ లొయ్యన వచ్చిరి రామచంద్రుఁడున్
దారిన గొప్పసేనఁగని ♦ తమ్ముని మోమును కాంచి యిట్లనున్. ౬౩౪

చ॥ అసురబలంబు లెన్నయిన ♦ నంజిక లేదవి మచ్చరాగ్నుల
దున తుసఁ గాలిపోవునవి ♦ దూదివలెం బనిచేటులేదు నీ
ఎసమునఁ గాచుచుండుము వ ♦ నాటులనెల్లర నెచ్చరంబునన్
దెసలకుఁ బాతినారు గద ♦ దిక్కొకయింతయు లేని దీనతన్. ౬౩౫

శా॥ ఈసేనన్ మనమీఁదికంపి యసురా ♦ ధీశుండు వెన్నాటునన్
మోసల్ సేసి ప్లవంగులం దొడరి యే ♦ పుంజూపి వేఁటాడుచో
నీసామర్థ్యము చూపి నానిబలము ♦ న్నీ ర్చేసి యీసేనలన్
గాసిం బొందఁగనీక కావఁదగు నా♦కర్ణింపు మీ ప్రార్థనన్. ౬౩౬

ఉ॥ వీరలఁ గూర్చి నామది త ♦ పించుచునున్నది యెచ్చరింతతో
మారుతితోడఁ గీశకుల ♦ మాన్యునితో సిటనుండుఁ డందు నా
కేరును తోడు లేరనుచు ♦ నెంచి తపించిన మోసమబ్బు నా
శ్వేరము నోటముం గలుగు ♦ వెక్కసమౌ నన లక్ష్మణుండనున్. ౬౩౭

మ॥ అదియే యుక్తముకాక నీకడన మే ♦ మర్థించి నిల్చున్నచో
నిది రక్షోబల మిద్ధి కార్ముకబలం ♦ బిట్లుండెనంచున్ వియ
త్పదులంబోలెను చూచుచుం దమ ధను ♦ ష్టాండిత్యముల్ మెచ్చి మే
లదిరా యంటలు దక్క నీకగు నహా ♦ యత్వంబు వేఱుండునే? ౬౩౮

సీ॥ అనిపల్క సౌమిత్రి ♦ యటనుండిలేవ మా, రుతివచ్చి జానకీ♦పతికి ప్రొక్కి
యీసీచవానరు♦నెగ్గాడ కీభుజ, ములమీఁదఁ గూర్చుండి♦కలనుసేత
యుక్తంబు;-కాఁదేసి♦యొగిపెనక నిల్చిన, నాసేవ ఫలియించు♦వాసి ననుడు
నీకసాధ్యంబయి♦లోకసాధ్యంబైన, పనియొండు గలుగునే♦పవనపుత్ర!

తే॥ రావణుఁడు దాపునకు వచ్చి♦రణముచేసె, నేని యూర్మిళావిభునకు♦నీవుతోడు
పడకయున్న విజయమెట్లు♦పడయఁగలము? వనచరుల నెట్లు దక్కించు♦కొనఁగఁగలము?
తే॥ ఇంద్రజితుపైకి లక్ష్మణు♦నెచ్చరించి, పంపినదియు నీతోడనే♦వాని నతఁడు
గెలిచినదియు నీవల్లనే♦గెలువవలసి, యున్నదింకను తోడు నీ♦వున్నకతన. ౯౪౦

మ॥ అతులోత్సాహముతో స్వధర్మముగ సౌ ♦ ఖ్యంబుల్ విసర్జించి న
మ్మతి నాతోడనవచ్చు లక్ష్మణుని ప్రే ♦ మంగాచి సుగ్రీవు సం
గతి నీవుండి చరాచరప్రతతి దుగి ♦ ఖంబుల్ తొలంగించి స
న్మతి ధర్మంబును నిల్పుమా యని రఘు ♦ క్ష్మావల్లభుం డవ్వలన్. ౯౪౧

మ॥ నీవును తమ్ముతో నిలిచి ♦ నిర్జరవైరు లొనర్చు నీచ మా
యావిధులెల్ల నారసి ర ♦ యంబునఁ దెల్పకయున్న సాగునే?
రావణమర్దనంబు సమ ♦ రంబున నీవకదా విభీషణా!
భావి శుభప్రవృత్తి కిల ♦ బంధుర శక్తియు జీవగట్టియున్. ౯౪౨

తే॥ అనిన రాముని వాక్యంబు♦లాదరించి, పావనియు విభీషణుఁడు సు♦గ్రీవుఁ డధిక
మోదమంది వానరసైన్య♦ములను కావ, సమ్మతించిరి చనిరి ల♦క్ష్మణునితోడ.

మ॥ దనుజధ్వంసి నమస్క్రియల్ నలిపి కో ♦ దండమ్ము చేనంది శిం
జిని నెక్కించి విశాల వక్షమున ర ♦ క్షీభూతమా కంకటం
బును లీలన్ ధరియించి యక్షయ శర ♦ ప్రోద్దీప్త తూణీరమున్
వెనుకం దాల్చి రణాగ్రమందు నిలిచెన్ ♦ విక్రాంతి గంభీరుఁడై. ౯౪౪

ఆ॥ నూఱుయోజనముల♦దూరంబు నిండిన, సేన ముందు నిలుచు♦మానివీఁద
ననురసేనవైచు♦నాయుధ వితతు లా, కసముగప్ప సురలు ♦ కాంచి భీతి. ౯౪౫

శా॥ రామా! భక్తభయాపహారక తను ♦ త్రాణంబ! నీలాంబుద
శ్యామా! రాక్షసభీమ! ధార్మిక జగ ♦ త్సంస్థాపనా! నీవు గా
కీమానంబగు దైత్యసేన కెదురై ♦ యెవ్వాఁడు నిల్వంగ ని
చ్చామోదంబున నోపు? మాహృదయ వాం ♦ ఛాపూర్తి గావింపవే!

మ॥ అని ప్రార్థింపఁగ మానులుఁ సకల ధ ♦ ర్మాచార సంపన్నులుఁ
దనుజాధిక్యము రాము నొంటియు మహా♦దైన్యంబుతోఁ గాంచుచుఁ
గనులఁ బాష్పము లొడ్చుచుఁ మనము వై♦క్లబ్యంబు నొందంగ రా
మునకుఁ మంగళ మబ్బుఁగాతమని ప్రా ♦ పుంగోరి దీవింపఁగఁ. ౯౪౭

తే॥ తక్కు సిద్ధసాధ్యాదులు♦దాశరథికి, విజయమగుఁగాత దైత్యాలి♦విఱుగుఁగాత
నేఁటితోడఁ బాపమ్ములు♦నీఁగుఁగాత, మనిరి దనుజవీరులు కాంచి♦యచ్చెరువున.

చ॥ నిలుకడ తప్పి వానరులు ♦ నిల్వక పాఱిన శత్రుసేనలో
నిలిచి శరాసనంబుగొని ♦ నిశ్చలుఁడై మనమోఁది కెక్కుటిఁ

గెలువఁగ నెంచిరాక తన ♦ గెల్పునకంటెను దొడ్డకాదె? యి
ట్టలముగ మాల్యవంతుఁడు వి♦డంబన సేయునె? బొంకులాడునే? ౯౨౯

మ॥ మును దేవాలి పురారితో రథికులై ♦ మున్నాడిరాఁ దార్క్ష్యపై
మన సద్వంశవినాశకుండయిన య ♦ మ్మాయావి వైకుంఠుఁడున్
ఘనుఁడై వచ్చి యెదిర్చె; వీఁడొక ధను ♦ ష్కాండంబుతోఁ గాల్నడ
మనపై నెత్తెఁ జలంబు సాహసము సా ♦ మర్థ్యంబు మెచ్చొఁగదా!

మ॥ హరులుఁ దేరులు గారులుఁ శరభ సిం ♦ హ్రవాతముల్ క్షుబ్ధ సా
గర సంకాశములై యెలర్పఁ గనుచుఁ ♦ గాతూహల స్వాంతుఁడై
త్వరితోత్కంఠత రండురండనుచు నా ♦ హ్వానించుచున్నాఁడుగా!
ధర నిశ్శ్వాసుఁడు నిల్చి పిల్చి మరలెఁ ♦ దర్పించి ప్రాణాలతో. ౯౨౮

—: శ్రీరాముఁడు రాక్షస బలముల నుఱుమాడుట :—

మ॥ అనిగర్జించు చఖుర్వ గర్వమునఁ గు ♦ ష్యోర సింహంబు వా
రణ యూథంబులు చుట్టినట్లు బలద ♦ ర్ప్రభాంతులై రాక్షసుల్
తను ముట్టంగని మేలుమేలనుచుఁ గో ♦ దండంబునఁ శింజినీ
నినదంబుం బరఁగించె రాముఁడు లస ♦ న్నిర్ఘాత ఘోషక్రియన్. ౯౨౭

శా॥ మాఱెఁ సాగర ధారలొక్క మొగి న ♦ మ్మాతంగ యూథంబులఁ
దాఱెఁ వేగము వారువంబులకుఁ గ్రో ♦ ధంబుల్ దిగంబాఱఁగాఁ
దీఱెఁ వీరుల శౌర్యధైర్యములు భీ ♦ తిభ్రాంతి నిండారుటన్
మీఱెఁ దాహము నోళులెండె పనముల్ ♦ మేండ్రించె వైత్యాలికిన్. ౯౨౬

చ॥ తురగ పిశాచ సింహములు ♦ దుర్భ్రిమచే నడ తారుమాఱుగాఁ
బరుగులువాటి తేరులను ♦ పాడుగఁ గూల్చె మతంగజంబులున్
వెఱగొని మావటీండ్రఁ దమ ♦ భీకర హస్తముతోడ నీడ్చి యు
ర్వరఁ గొని మోఁది యిచ్చవడిఁ ♦ బాఱెను క్షోభము వుట్టె సేనలో. ౯౨౫

చ॥ ఖచరులు దుర్నిమిత్తములఁ ♦ గాంచి నిశాచర నాశ సూచక
ప్రచరములంచు నంతసిలి ♦ పాడిరి యాడిరి క్రూరరాక్షసుల్
విచలితులయ్యి రోషమున ♦ వీఁగక పైకొన రామభద్రుఁడున్
గుచరులమీఁద బాణముల ♦ గుప్పెను లెక్కకు మిక్కుటంబుగన్. ౯౨౪

సీ॥ హరులపైఁ గరులపై ♦ శరభ సింహములపై, వీరులపై వారి ♦ తేరులపయి
శరములపై శరా ♦ సనములపై భట, శిరములపై వారి ♦ యురములపయిఁ
గరములపైఁ బరం♦పరలుగా శరములు, గురియింప నురలెను♦కుంజరములు
దొరలెను వీరుల ♦ శిరముల కరణిని, తురగోత్కరంబులు ♦ దురమునందు

తే॥విఱిగి యతిముఱియైపడు♦విండ్లవలెనె, సిడములునుపొడిపొడి యయి♦పుడమిఁబడియె
చంద్రరేఖలవలె నిశా♦చరుల కోఱ, దంతములు పలపలఁగాలి ♦ ధరణిఁగూలెఁ.

సీ॥ సుడిగాలితో జడి ♦ వడియైన చందాన, రామ నిశాత మా♦ర్గణము లొలయఁ
దుంగ మాతంగ తు♦రంగ శతాంగ భ, టాంగ సంఘంబులు ♦ త్రుంగి పడియె
నోష్ఠంబు గొఱుకుచు ♦ నుండు దంతంబులు, కోపంపుఁ జూపులఁ ♦ గొఱలు కనులు
కరవాలు వీడని ♦ కరములు గర్జిల్లు, మూర్ధముల్ పరుగిడు ♦ మొండెములును

తే॥ పాఱుర క్తప్రవాహముల్♦మీఱితొనఁగి, పడెడి యవయంబులతోడఁ♦బ్రభసభూమి
చూడ బీభత్సమయ్యె ర♦క్షోగణముల, యాయుధము లొక పనియేని♦చేయవయ్యెఁ.

సీ॥ అమ్ములతోఁ గార్ము♦కమ్ములు తెగుమున్నె, కత్తులూనినకేలు♦కత్తిరిల్లుఁ
గేలకు మున్నుగాఁ♦గాళ్ళులు తెగుచుండ, నొకటిపై నూఱు సా♦యకము లరుగుఁ
దురగంబులకు మున్న♦ఖురములు తెగుచుండు, ఖురములతోడఁ జ♦క్షువులు పోవుఁ
జక్షువులకు మున్న♦వక్షముల్ వ్రీలును, వక్త్రాలతోఁ జీఁ♦వదనములును

తే॥ తప్పిపాఱినదొక్క- త♦త్తడియు లేదు, శ్వాసమార్చుటకేని రా♦క్షసుల కెడము
లేమిఁదబ్బిబ్బులై వారు♦రాము నొంచు, వెరవు దొరకక యూరక♦యురలుచుఁ బడి.

సీ॥ చనఁ దలఁపకమున్నె ♦ చచ్చి పడుచున్నఁ, శవ నివహము దాఁటి♦చనఁగలేక
చన్న వేలకువేలు♦శరములు తాఁక నొ, క్కరథంబు నూఱు మఁ♦క్కలుగ విఱుగు
నంబకంబులు పంబి ♦ యనరు లంటఁగ మున్న, చచ్చినపోల్కి గ♦జంబు లురలు
నెనిమిది దిక్కుల ♦ నెనసి యొక్కుమ్మడిఁ, బమ్మిన వీరులా ♦ వలికిఁ బోరు

తే॥ అరదములు బార దూరంబు♦నరుగలేదు, వారణంబు లూరక భ్రమిల♦వసుధఁగూలె
తురగసంఘంబులును పని♦తోఁచ కుడిగె, భటులు బలియైరి మిత్తికి♦బరువు తగ్గి.

మ॥ జలజాక్షుం డొకయస్త్రమేయ శతమై ♦ సాహస్రమై నూఱు కో
టుల ప్రాణంబులఁ దీయునన్న నుడి నాఁ ♦ డు న్నేఁడు సత్యంబుగాఁ
గలనం జచ్చినవారి నెంచి విధి లె ♦ క్కల్ తప్పు గావించెఁ బ్రా
ణులఁ గొంపోయెడి కాలుఁడింతపడెనో! ♦ నోవెంత దానొందెనో! ౯౬౦

శా॥ నీరంధ్రక్రియ వారిదౌఘ విగళ ♦ న్నిర్ఘాత సందోహముల్
జాఱుం గాలు నరణ్యలీల శర సం ♦ జాతానల జ్వాలల
సారంగంబులపై శతాంగములపై ♦జాల్వారు నెక్కొంబు లే
దారింబోయెనొ! బూదియై శ్వసనుఁ డు ♦ద్దండించి కొంపోవఁగన్.

చ॥ తునిఁగిన శూల కుంత శర ♦ తోమర సంఘము తూపుత్రోపుచే
వననిధిఁ జొచ్చి చుట్టిను ర ♦ వంబునఁ ద్రావఁగ నీరు వట్టి జీ
వనచరరాశి చచ్చె నట ♦ వండలిగట్టి పయోధి యెండఁగన్
వనజ హితాన్వయప్రభు న ♦ వారణ బాణ జవంబు నేమనన్? ౯౬౨

చ॥ అరి మద భంజనుండయిన ♦ యర్కకులేశు నిశాత సాయకో
త్కరము పురత్రయంబు వడి ♦ దాహ మొనర్చిన వైష్ణవాస్త్రమ
కరణిని పోయి దానవ ని ♦ కాయ శిరఃపద హస్త నంఘమ్ము
జాలిచుఱీ జూఁడఁజేసినది ♦ సుందర హేమ శతాంగపాళితో. ౯౬౩

చ॥ ద్విరదచయంబువిూఁది భట ♦ తీవ్రతరాయుధ శస్త హస్తముల్
ధరణిని త్రాఁచుఁబౌములవి ♦ ధంబునఁ గూలుచుఁ ద్రుళ్లె నోష్ఠముం
గఱిచిన శీర్ష వర్షము ల ♦ కాండ పయోద వహుతాశనాశనుల్
పఱిచిన తీరుగాఁ బడియె ♦ భాస్కరవంశ్య శరాసనోద్ధతిఁ. ౯౬౪

చ॥ విలయ పయోదముల్ గురియఁ♦ బేర్చిన వారిధియట్లు సంగర
స్థలము రహింప రక్తమునఁ ♦ దాఁతెను తేరులు మూవటీంద్రతోఁ
బొలుచు మతంగజంబులును ♦ పూఁడెఁ బదాతిచయంబు పూఁడెఁ దే
జులు పడి పూఁడెఁ గొన్నినుడి ♦ చుట్టి భ్రమించెను దిక్కుదోఁపమిఁ.

క॥ తెగి పై కెగిరిన శిరములు, తగులు ననెడి భీతి సురలు ♦ తలఁగిరి ధరకుఁ
దిగుతలలు శిలలపోలికిఁ, దగులుననుచు భూజనములు ♦ తాఁతిరి దెసలఁ. ౯౬౬

చ॥ ప్రళయ పయోదధారల తె ♦ అంగున రామ శరాళి పర్వ నా
కలఁకునఁ ద్రెవ్వు మస్తములు ♦ క్రాఁగిన కన్నులతోడ ఖేచరా
వళిఁగని మేఘమాలికల ♦ భంగిని నింగిని నిండుచుఁ మహా
నిల వాతిచే విమానములు ♦ నేలను కూలు విధంబునం బడుఁ. ౯౬౨

సీ॥ కొందఱు దివ్యాస్త్ర ♦ బృందంబుఁ గొందఱు, గదలను గొందఱు ♦ ఖడ్గములను
గొందఱు ప్రాసముల్ ♦కొందఱు తోమరాల్, కొందఱు ముద్గరాల్ ♦కూడివైవఁ
గొందఱు తాఁకిరి ♦ కొందఱు దుమికిరి, కొందఱు తిట్టిరి♦కొట్టినారు
కొందఱు పొడిచిరి ♦ కొందఱు విడిచిరి, కొందఱు విసరిరి ♦ కొంద ఱుగ్ర

తే॥ దృష్టిఁ జూచిరి కొందఱు♦ తెరలినారు, కొంద ఱార్చిరి డాఁగిరి♦కొంద ఱరుఁకఁ
గ్రమ్మ్ కారుమబ్బులవలెఁ♦గ్రమ్మి తుదకుఁ, బడిరి సమరస్థలము బట్టి♦బయలుగాఁగ.

సీ॥ వీసిన వేసిన ♦ యెత్తిన పట్టిన, యాయుధముల రామ ♦ సాయకములు
విఱుచుచుఁ బైపయి ♦ బెరసి గజావలి, నురలఁద్రోచు గుఱాల ♦ దొరలఁదాఁచు
శిరములగోయును ♦ శరములఁద్రోయును, విండ్లువిఱుచు మేలు♦గండ్లు పఱుచుఁ
గవచముల్ భేదించుఁ♦గరముల ఛేదించు, స్థైర్యంబుఁ బోకార్చు♦భ్రమముఁగూర్చు

తే॥ బలముఁదొలఁగించుశిలలను♦నలఁగ దంచుఁ, దరువులంద్రుంచు వైచిన♦గిరులఁద్రెంచు
అహహా! యేమందు రాఘవు♦నస్త్రలీల, బట్టబయలయ్యె రాక్షస♦ప్రధనభూమి.

లయగ్రాహి॥

కాలుతెగి కేలుతెగి♦వ్రేలుతెగి వాలుతెగి♦మేలుతెగి రాక్షస శ♦రాలి తెగిపోవ
గూలెఁ గరితండములు♦మూలె ఖరు సంఘములు♦తూలె భటబృందములు♦వ్రీలె
రథపాళుల్
వేలకొలఁదిగ విశిఖ♦జాలములు తక్కుఁగల♦కీల లెగఁజిమ్మెడి క♦రాళ పరిఘాదుల్
లీల నొకకేల ఘన♦ఖేల గొనునోలి బల♦శాలి వనమాలి తన♦కోలలఁ గవించెఁ.

తే॥ లెక్కలేని దోషాచరు♦లొక్కపెట్ట, నొక్క నరుపైన శరవృష్టి♦మిక్కుటముగఁ
గురిసి రామబాణములచేఁ♦గొండలట్లు, దొరలి పొరలిరి సురమున♦శిరములూడ.

తే॥ వేయికరుల చేవగల వైి♦తేయుల కొక, శరమువంతున శ్రీరామ♦చంద్రుఁడేసె
రక్తవాహినిఁ గూలి తి♦రములఁజేర, లేక పెక్కేనుఁగులు వార్ధి♦లీనమయ్యెఁ.

తే॥ తెగునుకొండలు వలయముల్♦తెగును గదలు, విఱుగుఁ గుంతముల్ దంతముల్♦
విఱుగుఁ గరులు
హరులుఁ దేరులు విఱుగు క్ష♦ణార్ధమందు, రామబాణ మొకొంటిచే♦రణమునందు.

తే॥ జగము లేక కాలంబునఁ♦జంపఁజాలు, జముఁడు మంత్రులు దూతలు♦చరణయుగము
గలుగువాఁడౌటఁ బరుగిడి♦యలసినారు, పొలియు నసురుల యుసుఱుల♦మోవలేక.

ఉ॥ కుప్పలు కుప్పలై కలనఁ♦గూలిన దంతులు తేరు లశ్వముల్
తిప్పలు తిప్పలై పెరిఁగి♦దివ్యులమార్గము నంటుచుండినన్
దెప్పిలినట్టు లట్టలొగిఁ♦దేలి నటింపఁగఁ జచ్చుపీనుఁగుల్
తెప్పునఁ బ్రాణమొందెనని♦దిగ్భ్రమఁబాఱెను జీవసంఘముల్. ౯౬౫

ఉ॥ నల్లనిభానుఁబోలి కిర♦ణంబులు చిందెడు రాఘవుండు పై
జల్లినయట్లు రక్తకణ♦జాలము పర్వ యుగాంతవేళ భా
సిల్లెడు భానుమూర్తియనఁ♦జిందిన శాత్రవరక్తమందు రం
జిల్ల మునింగి లేచు మని♦సేవ్యుని భార్గవుఁబోలె శోభిలెన్. ౯౬౬

ఉ॥ చిచ్చుఱ పిడ్గులట్టి రఘు♦శేఖరు తూపులు క్రమ్మ మస్తముల్
వ్రచ్చి నశించుచుండఁ దమ♦వారలు చచ్చుట చూడలేక వి
వ్వచ్చను నోర్చి యుత్సుకత♦వ్రాల్పక మూఁగిన సోఁకుమూఁకలున్
గ్రచ్చఱ నీఁగలట్లయిరి♦రాముఁడు కల్లునుపోలె నయ్యెడన్. ౯౬౭

ఉ॥ క్రమ్మిన దానవావళుల♦కంఠములం దెగనేసి వ్యోమ మం
గమ్మల యాటలాడెఁ దగ♦నచ్చనగండ్లను గ్రచ్చకాయలన్
జిమ్మెడిలీల శీర్షములఁ♦జిమ్ముచు నస్త్ర విధాన నైపుణిన్
బమ్మిన తేరులం గరుల♦భగ్న మొనర్చెను నుగ్గు నుగ్గుగన్. ౯౬౮

చ॥ పలువురుప్రాణముల్ విడిరి ♦ పల్వురు పాఱిరి నూటి తప్పఁగాఁ
బలువురు దాఁటుచుం బొరలి ♦ బన్నము నొందిరి కుంది కందిలోఁ
గలఁగిరి మండి మూఁడిరి పో♦కాలిరి నిక్కిరి ప్రక్కిరాంత్రముల్
వలనుగఁ జెక్కిరేడిచిరి ♦ వంది రొదిర్చిరి పోరి చచ్చిరిన్. ౯౭౯

తే॥ కవచ కుండల కేయూర♦కటక మకుట, కంఠికా హారవితతులు♦కలనఁ దునిఁగి
దొరలు వారిమేనులనుండి♦ప్రతుంగి యురలి, మొగులు గములందు మించుల♦పగిదిమెఱసె.

సీ॥ వెనుకనున్నాఁడు ముం♦దున నున్న వాఁడొగి, వదనమందున్నాఁడు♦హృదినిగలఁడు
తలలపై నున్నాఁడు♦మలలపై నున్నాఁడు, కెలఁకుల నున్నాఁడు♦క్రిందఁగలఁడు
మింటిపై నున్నాఁడు♦మంటిపై నున్నాఁడు, కత్తుల నున్నాఁడు♦కరులమీఁద
ఖరువులమీఁదను♦తరువుల మీఁద స్యం, దనములమీఁద నం♦తటను గలఁడు
తే॥ నాయెదుట నాయెదుట నిల్చి♦నాఁడు నీదు, కనులనున్నాఁడు కోదండ♦కరుఁడటంచు
కఱకుసోఁకులె బ్రమసి వా♦చఱిచునట్లు, మించి యెల్లయెడల సంచ♦రించె నతఁడు.

చ॥ జలధులయందు లోకముల ♦ శత్రు సమూహములందు పెక్కు మా
యలఁగొని కామయూపముల ♦ నందు నిశాచరరాజి చింతనం
బుల నెదలందు వెల్పులను ♦ పొల్పుగ నిల్చినవాఁడు మెల్పునన్
బళిబళియంచుఁ బల్కఁదగు ♦ పద్ధతినొప్పెను రాముఁ డెల్లెడన్. ౯౭౩

శా॥ నానానూన విధాన చారముల వి ♦ న్నాణంబుతో నుండె నీ
భూనాథుండను బుద్ధిలేక మఱుఁగై ♦ పోయెంగదాయంచు వి
జ్ఞానానంద మయాత్ముఁడై మఱచెఁ గ ♦ ర్జంబంచు గీర్వాణు ల
జ్ఞానావస్థ భజించి దిగ్భ్రమల నా ♦ శంకించి రప్పట్టునన్. ౯౭౩

క॥ చండానిల వేగంబున, ఖండిత తరుకాండమట్లు ♦ కర్బుర గణముల్
తుండములై దెసలం బడ, భండనమునఁ దిరిగె రామ ♦ భద్రుఁడు పెలుచన్.

క॥ హారులు కరులు వీరభటులు, నరదంబులు గిరులఁబోలె ♦ నవనిం బెరుఁగన్
గిరినుండి గిరికి దాఁటెడు, కరణిం దిరుగంగవలసెఁ ♦ గాకుత్స్థుఁ డటన్ ౯౭౩

క॥ అంబరమంటెడు ధ్వజ చీ, నాంబరములతోడ గొప్ప ♦ యంబారులతో
డం బూఁడి మునిఁగె గురు ర, క్తాంబుధిలోఁ గరి ఘటలు ప్ల ♦ వావలి కరణిన్.

క॥ తెగిన సురారుల శిరములు, నెగసి మరలఁ బుడమిఁ బడెడి ♦ నియతిం జూడన్
దగ విజయలక్ష్మి చేకొని, యెగురవయిచు జలజ వితతి♦కెనయై యుండెన్. ౯౭౨

క॥ వాలమ్ములఁ గరములతో, వాలమ్ములు గరము విజితిగె ♦ వాలెమ్ముగ జీ
వా లమ్ములుకుల కెరయై, వాలమ్ములఁ బోలు ♦ దైత్యవర్గను సమసెన్. ౯౭౭

క॥ ఖేటకములు తునిఁగిపడెన్, ఘోటకముల తలలతోడఁ ♦ గూటువ లగుచున్
బూటకముల కిమ్మయి చను, హాటక కోటీర మస్త ♦ కావలితోడన్. ౯౭౮

క॥ క్రూరుల దంష్ట్రిలు తెగి తమ, గౌరుల మేనులను చొచ్చి ♦ కారు మొగులునం
దూఱి లసద్బాల శశిం, గేరు లలిని తోఁచెఁ జూచు ♦ గీర్వాణులకున్. ౯౯౦

క॥ అక్కుటిలుల పెనుకోఱలు, మిక్కుటమగు కరి రదములు ♦ మేదిని నిండన్
బెక్కూరు కల్పాంబులఁ గల, పెక్కూరు నెల లొకటఁ చేరు♦ పేరిమినొప్పెన్. ౯౯౧

క॥ అనురుల తనుగిరులందున, విసరముగాఁ బొడమి దెసల ♦ విరిసిన రక్త
ప్రసరమున సచటి జనములు, పసరములును చనియె నెక్కి ♦ పర్వతములకున్.

క॥ నిండె దివి జీవతతిచే, నిండెం భువి దానవ శవ ♦ నివహముచేతన్
నిండె శరధి రక్తముచే, నిండె సురల కనులు రామ ♦ నిపుణత్వముచే. ౯౯౨

క॥ కయిదువులు రక్త నదముల, పయి వడివడిఁబోయి బవుళ ♦ వనచర వితతిన్
బయి దవిలి సరగఁ ద్రుంపఁగఁ, జెయిదంబులు తఱుఁగ విఱిగి♦ చేడ్పడి చచ్చెన్.

మ॥ బలహీనుండగు నొక్కమానవుఁడు పై ♦ పైఁ బేర్చి దోషాచరా
వలి కావించిన వ్యూహముం జెఱచి త ♦ త్కాండిత్యముం జూపి వై
త్యుల ఖండింపఁగఁ బండ్లు గీటుచును వ్య ♦ ర్థుంబోలె నిట్లుండుటా?
యలుచుం జంపెదనంచు వహ్ని కడు రో ♦ షాయత్తుఁడై లేచుచున్.

—: వహ్ని దానవసేనలఁ బ్రోత్సహించుట :—

చ॥ ములుకులు వచ్చి పైఁబడక ♦ మున్నె నిశాచరు లంద ఱొక్కపై
యలుగులపాటు నొంద కొగి ♦ నాతనిపైఁ బడ నల్గి చావఁడే?
జలధులపోల్కిఁ గానఁబడి ♦ చప్పిడి చేతలఁ జేయుచుందురే?
మలకలు మాని పైఁబడుఁడు ♦ ప్రాల్పుఁడు లెండని ప్రోత్సహింపఁగన్.

పంచచా॥ చలంబుతోడఁ గర్బురుల్ వి ♦ చారదూరులై వెసన్
బలంబు చూపి యొక్కకొండ ♦ పైని పెక్కు మేఘముల్
జలంబు చిందు భాతి నైక ♦ సాయకంబు లేసి తా
వలంబు తూలఁ దర్జనంబు ♦ భర్జనంబు సేయఁగన్ ౯౯౩

ఉ॥ జీవ్వున రామబాణములు ♦ రేగుచు శీర్ష ము లెన్నొ చెందుచున్
ద్రెవ్వగఁజేయ రాక్షసులు ♦ తీఱిరి కూలిరి చాఁపకట్టుగా
నువ్వున నాడిపాడెను మ ♦ హోద్ధతి నార్చెఁ బిశాచ సంఘముల్
కవ్వున నోటిలోఁ గొఱవి ♦ కట్టులు నావల దివ్వెలట్లుగాన్. ౯౯౪

తే॥ రక్తపంకిల వార్ధి వ ♦ స్త్రముగఁ దాల్చి, రక్తచందన మలఁది ధ♦రా పురంధ్రి
పెద్దపెండ్లిఁ జూడఁగ వచ్చు♦ పేరఁటాలి, కరణి నొప్పారె నారణ♦క్ష్మాస్థలమున.

తే॥ ఘృత సురాక్షీర దధి లవ ♦ ణేక్షు శుద్ధ, వననిధులు రక్తమయమయి♦ పరఁగు కతన
నప్తవారిధులను పేరు♦ జాఱవీడి, యొక్క రక్త తోయధి యన ♦ నొప్పె నపుడు.

క॥ తొడుగుట యొకపరియైనను, వెడలు శిలీముఖము లెన్న♦వేలకు వేలె
ప్పుడు వధము పూర్తియగు న, ప్పుడు లేనెలఁబోలు విల్లు♦పొడవయి నిలుచున్

సీ॥ ఎత్తినవారలు♦నేసిన వారు గ, ర్జించిన వా రెది ♦రించువారు
వడిగొను వా రోడి♦పాతినవారు కో, పించినవారు మ♦దించు వారు
తొడరిరి యడరిరి♦తొడఁకిరి వడఁకిరి, మడఁగిరి బెడిసిరి♦మడిసినారు
చూడ్కులు మనసులు♦చూడ నూహింపఁగఁ, దగిన యంతటి నమ♦ర్థములు కావు

తే॥ తొడిగినవి వేయియలుగులు♦వడిగఁబోయి, చంపుటయొనహ్రసముకాదు♦శతసహ్రస
మట్టిదే వడి యుద్దేశ♦మట్టిదె యగు, దానవ శరాళి తము గావ♦లేనివయ్యె.

సీ॥ ముందుభాగమ్మునఁ♦మొగమును రెండు వ, క్షములును పృష్ఠమ♦ధ్యములు గలుగు
ఘనశరవ్యూహమ్మున♦కాకుత్స్థకులజుండు, నూదియుఁ జొరలేని♦చొప్పు పన్నె
నాయమ్మ లొగినేగి♦యాయమ్మలల గ్రుచ్చు, వలఁకుల డుస్సి య♦వ్వలికి నేగు
నాయమ్మలకుగుతి♦యైనరక్కసులు చ, చ్చుటగాక యెదిరి గె♦ల్చుటయుఁగలదె?

తే॥ విలయకాలానలముఁబోలి♦యలుఁగు లడర, నెండుటడవులఁ బోలిరి♦యెడ్డి యసుర
వరులు; రామబాణములు వా♦గురనుపోల, దనుజగణములు తగులు మ♦త్స్యములఁబోలె.

తే॥ చండ మారుత మట్లు దా♦శరధి యొప్పఁ, జెదరు మలల కైవడి శుక్ర♦శిష్యు లుండ్రి
విలయ కాలసాగరమట్లు♦వీర రామ, భద్రుఁడుండఁ బ్రౌణులఁ బోలి♦వారలుండ్రి

మ॥ మొదలై సృష్టియొనర్చి మధ్యమగుచున్ ♦ బోషించి యంతంబునై
తుది గావించు పరాత్పరుండు దనుజ ♦ స్తోమంబుకై కల్పమై
పొదలన్ దారు చరాచరంబుల విధం ♦ బుం బొంది రా రాఘవుం
డుదధి ప్రోత్థ విషంబు గాఁ జనిరి మ♦త్సౌఖ్యంబుగా రాక్షసుల్ ౧౦౦౧

క॥ వంచనఁ గూటసాక్ష్యము న ♦ భం బలుకాడి ధనంబు గూర్చు నా
కుంచిత నీతివర్తనుని ♦ కుంఠిత వంశముఁ బోల రాక్షసుల్
ప్రాంచిత ధర్మముం జెనసె ♦ రాముఁడు; తాను విషాంబువై చన
గ్రంచర దాని హ్రామమునఁ ♦ ద్రావిన బీదలెయైరి దానవుల్. ౧౦౦౬

చ॥ ఒక శతవాహినుల్ నుగిసి ♦ యున్నతటిన్ జలరాశి లంకయున్
సకలము నొక్కనై సమ ర ♦ సంబుగఁ గన్పడ దానవాంగనల్
కకవికనొంది యేదియును ♦ కానక చిత్త కలంక మొంది కా
ల్లు కుదియ నెట్లుపోక దిగు♦లుం గొని కూలిరి మున్గి రందుల. ౧౦౦౭

తే॥ డాసిన సురారు లసువులఁ♦బాసినారు, కుప్పలై నింగి నంటెను♦కుణప చయము
ఎదిరి నెత్తుకు పోలేక♦యెదురు తిరిగె, వెనుకనున్న సైన్యంబు ముం♦దునకువచ్చె.

క॥ రేఁచిరి కరి శరభాదుల, వీచిరి తోమర గదాది ♦వివిధాయుధముల్
త్రోచిరి సేనల ముందున, కేచిరి ప్రాణంబు తీసి♦యెఱుఁగక వారల్

ఆ॥ రండిరండి మీవ♦రంబుల బలములఁ, దెండితెండి తెచ్చి ♦ యిండియిండి
నాశరముల కనుచు♦దాశరథి వచించి, వేర్చి శితశరంబు♦లేర్చి యేసె. ౧౦౧౦

చ॥ తమతమ సేన లవ్వలికిఁ ♦ దారఁగనీయక సైన్యనాథులే
తమకముతోడ నడ్డుపడి ♦ తార్చుచుఁ జచ్చినవారి దాఁటుచుఁ
దుములరణంబుకై యటేమి ♦ త్రోయుట డాయుట గాంచి నిర్జరుల్
కుమిలి త్రినేత్రుఁగాంచి యెద ♦ కూరిమితో వచియించి రివ్విధిఁ. ౧౦౧౧

ఉ॥ రాఘవలోన నొక్కొకరు ♦ రావణుకంటెను ముమ్మడుంగు వి
న్నాణులు వారిలెక్క గణ ♦ నంబునకందదు వంచి మించుచుఁ
జాణతనాన డాసి రిఁక ♦ జానకినాథుఁడొ యొక్కరుండు మా
పోణిమి మాల్చినట్టి బలఁ ♦ ప్రూర్ణులు దానవు లేమి మూఁడునో ? ౧౦౧౨

ఉ॥ రాఘవుఁ డేయునట్టి ప్రద ♦ రమ్ముల నంతరమంద త్రుంచుచుఁ
మేఘము లట్లు క్రమ్మికొని ♦ మించిరి ముంచిరి వీరలఁ మహా
మోఘముగా శపించి యసు ♦ వుంజము తీసినఁ దీయవచ్చు బా
ణౌఘముచే జయింపఁ దర ♦ మా మముబోఁటికి మీకుఁ దక్కఁగఁ ?

చ॥ అని వచియింప శూలి భయ ♦ మందకుఁడయ్య సురారు లెందత్రై
న నగిని దూదిఁగాల్చు వయి ♦ నంబున రామ శరాగ్ని కాల్చు నే
మునుపె వచింపనే ? యమృత ♦ ముఁ గరళం బపపాడి చక్కటిఁ
గొనకొని గెల్చెనేనియును ♦ క్రూరులు రాఘవు గెల్వనేర్తురే ? ౧౦౧౩

చ॥ తలఁచినచో విభీషణుఁడు ♦ తక్క జగంబున జీవయుక్తుఁడై
యలుచు నిశాటుఁడున్నె యొకఁ ♦ డాదట సత్కృపగల్గ ధర్మముఁ
బొలుచును మీరు దాఁగుటకు ♦ భూధర కందర లింక రోయఁగా
వలవదు నేటితో దనుజ ♦ వంశము మాయు నిబద్ధి నానుడుల్. ౧౦౧౪

చ॥ అని హరుఁడాడ బ్రహ్మయు య ♦ థార్థమ యంచు వచింప వేలుపుల్
మనమున నెమ్మదిం గొనిరి ♦ మానవనాథుఁడు మండలీకృత
స్వనిత ధనుర్గుణోదమున ♦ శాత శిలీముఖ వృష్టిగూర్చి వా
లిన దనుజోత్తమాంగక శి♦లీంధ సమూహము సృష్టిచేయఁగఁ. ౧౦౧౬

చ॥ అనఘుని చుట్టుకొన్న దను ♦ జావలి స్వర్గముచేరి యచ్చటఁ
మనుటకుఁ జోటులే కలయ ♦ వ్రాలిన మేనులు తత్తళింపఁగఁ
దునిఁగిన యాశ్వికప్రతతి ♦ తోడన దివ్య శరీరమంది మే
దినిఁ దమ గుట్టముల్ పొరలి ♦ త్రెళ్లుట గాంతురు మింట నిల్చుచుఁ.

ఉ॥ అంబుధులందు శైలముల ♦ యందు వనంబుల యం దెడారులఁ
బంబిన నాకమందు కను ♦ పాతెడు మేరకుఁ దేటిచూచినఁ

డంబుగ నట్టులక్ దలల ♦ డాఁచుచుఁ దేల్చుచుఁ గొంచుఁబోవు ర
క్తాంబు నదీనదంబు లుర ♦ వై కనుపట్టెను తొల్కరిం బలెక్. ౧౦౧

చ॥ ఎదిరిచినట్టి యోధవరు ♦ లేడ్తెఱి మాలి నశింప వాహినుల్
సడమదమంద వెక్కఁగల ♦ సైన్యము పాఱెడు ద్రోవఁజూడ నం
గదగొని వారినాయకులు ♦ కాంచి వివేక విహీనులార! పా
ఱెదరె? బిడెంబులేదె? యని ♦ కేఁపఁగ జేఁచులపోల్క వారల్క.

చ॥ చెవుడు పడంగ లోకము వి ♦ శీర్ణతనొంద మొయిళ్లు దేవతా
నివహ శిరంబు లూఁగ నవ ♦ నీధరముల్ చలియింప వైచు కై
దువులు మొఱుంగుపిడ్గు లను ♦ తోయముగొల్పఁ దమస్సమూహముల్
దవిలి యొదిర్చెనాఁగ బల ♦ దర్పములక్ దనుజాలి క్రమ్మఱెక్. ౧౦౨౦

ఉ॥ రాముఁడు రండురండని స ♦ రాగముతో నతిథి ప్రకాండమ్ము
ధామమునం దెదుర్కొను వి ♦ ధంబున నేగి పృషత్క వృష్టి గా
రాములు చూడఁ డెక్కెములు ♦ రాలె దిశాంతములందు వార్వముల్
భూమిని మొగ్గే గూలె రథ ♦ ముల్ పవి భిన్న మహాద్రులోయనన్.

సీ॥ శకలంబులై పడు♦స్యందనాంతరములఁ, దసియక కంకగృ♦ధ్రములు తూఁటి
బలితంబులగు కళే ♦ బరముల లాగంగ, భానుబింబము మాఱు ♦ పాటునొంద
గ్రహగతుల్ దప్పంగఁ♦గడలియు నుడియంగ, సారెకై వడి భూమి♦సరగఁ దిరుగ
ధర్మంబు నమవర్తి ♦ ధనువు పిశాచము, లట్టలు గదిసి నా♦ట్యంబు సేయ

తే॥ భవుడు నింద్రుండు పద్మసం ♦ భవుఁడు మునులు, విబుధులును దిక్పతులు మోద♦
వివశులగుచుఁ
బిల్లగంతులువై చి యా ♦ పింటి నేర్పు, దిట్టతనము సాహసము నఁ♦తించినారు.

తే॥ నమసి చతురంగబలముబు♦సాగరములఁ, జెదరుచుండ దుర్గ్గాంబుధిఁ♦జిలుకు దేవ
దానవుల చేతులంబలెఁ దటీమిపాఱు, కటకు సోఁకుల కాళ్ళులు ♦ గతులు దప్పి

తే॥ రథగజాశ్వ భటాది వ♦ర్గములయందు, గాయములఁ గలిగించు రా♦ఘవ కఠోర
సాయకంబు లాసేన నెం♦చంగఁజుక్క, లుంచు కరణినిచ్చో చ్చె న♦త్యుత్కటముగ.

తే॥ నమసైరాణువల్ మిగిలిన♦స్వల్పబలము,(నుక్క(ప్రక్కొందుఁగుడాఁగుఁ♦దక్కననుచు
వాగి నవలికిఁ బోసిక♦బాణచయము, వలన నొకకోట గట్టి మై♦థిలి విభుండు.

తే॥ బలియుర్వైన మాలిని మాల్య♦వంతునిమధు, కైటభులఁబోలి జగములఁ♦గలఁచినట్టి
కవచధారులు రాముఁడు♦కట్టిన శర, దుర్గమును దాఁటఁ జాలక♦(త్రొక్కువడిరి.

తే॥ చచ్చినట్టివార లెదుటఁ ♦ జచ్చుచుండ, రేఁపఁబడిన వారింబలె ♦ రేగి బడబ
(కాఁచఁదెరలిన శరనిధి ♦ కరణినొక్క, (ప్రక్కకేతెంచి వహ్నితోఁ ♦ బలికిరిట్లు.

తే॥ త్రిపురవైరి జనార్దన ♦ త్రిదశవిభులు, మనబలము క్రుంచలేకయే ♦ మరలినారు
ఒక్కమానవుఁ డీవేళ ♦ నుక్కుమీఱి, కలచుఁచున్నాడు రాక్షస ♦ గణమునెల్ల.

తే॥ ఒక్కఁడే జగముల గెల్వ♦నోపువాఁడు, వేయివెల్వాల తుఁటు మొక్క♦వేలుమిడిని
గెలిచె నేమనఁగలదింకఁ♦జెలఁగి యీఁగ, గరుడ వితతి జయించిన♦కరణియయ్యె

తే॥ బ్రహ్మతోడ భవుండు గీ♦ర్వాణచయము, వచ్చి నింగిని కనఁబడు♦వారుగాని
కానరాఁడు వెన్నుండందు♦గానఁజూడ, నతఁడె యితఁడగు నను సంశ♦యంబు పుట్టె

తే॥ పన్నసంఖ్య బలంబిల్డ ♦ పాడుపడియె, నొక్కవెల్లువ శేషించి ♦ యున్నదింక
నేమి చింతించి రాఁగల♦దేమిఫలము?, తలపుఁడన్న వహ్నియు నిట్లు♦పలుకఁదొడఁగె

చ॥ మృతికిఁ గలంగి క్రమ్మఱుదు♦మేని దశాననుఁ నాస్యపద్మ మే
గతిఁ దిలకించువారము? జ♦గంబున నెట్లపకీర్తి మోచి జీ
వితమును త్రోచువార మది ♦ వీడి యశస్కర మార్గమందు స
ద్గతి యొదవంగ నీభవము ♦ ధన్యముగా విడువంగ మేలగున్. 1031

ఉ॥ సంకటపాటునం దవల ♦ జూఁగి మెలంకువతో మెలంగఁగా
లంకను వీడిపోవఁగఁ ద ♦ లంచినఁ గోలలకోట దాఁటలే
ముంకున నెల్ల రేకమతి ♦ నొక్కట రాముని చుట్టు ముట్టుచున్
జంకెనతోడఁ జంపుదము ♦ చత్తము యోగ్యత యియ్యదేయనన్.

తే॥ అన్ని నదులు నముద్రంబు♦నందు లీల, శలభములు దీపమునఁబడు♦చందమునను
విధియె సిగఁబట్టి యీడ్వ వి♦ద్విడ్గణంబు, డాసి రాముని చుట్టుఁ గ♦డంకతోడ

తే॥ గోగణంబు నడుమనున్న ♦క్రోలుపులిని, పోలు రాఘవుపై సోఁకు♦మూఁకలపుడు
పరశు తోమర కుంత ము♦ద్గర ముసుండి, వాల శక్త్యాదులను పట్టి♦వైచినారు.

—: రాముండు గాంధర్వాస్త్రము సంధించి విడుచుట :—

క॥ గాంధర్వాస్త్రము రాముఁడు సంధించెఁ దదీయ దివ్య♦శరము ఫణీంద్రున్
గంధిని గరుడుని పావకు, గంధవహుని పోలి యడరి ♦ కడువడి నరిగెన్. 1035

ఉ॥ అక్షులుమూఁడు మోము లయి ♦ దగ్ని శరీరము గల్గుకోల ఫా
లాక్షుని మేనిఁబోలి యొక ♦ పైదయి యేఁబది నూఱు వేలునై
లక్షలు కోటులై పర బ ♦ లంబున నొక్కని కొక్క రాము రూ
పక్షిగతంబుగా నడరి ♦ యందఱిఁ గూలిచె నొక్కవ్రేల్మడిన్. 1036

సీ॥ ఏడుదీవులయందు♦నెనిమిది దిక్కులఁ, బాతాళమందును♦పర్వతములఁ
బంక్తికంధరునకుఁ♦బ్రతినిధులై ప్రేమ, పాత్రులై దిన నిశా♦పతులఁ గూర్చి
హారంబుగాఁ జేసి♦యక్కున ధరియింపఁ, జాలు సమర్థు ల♦చ్చటికి వచ్చి
మనలోన నొకని నీ♦మనుజుండు గెలిచిన, రావణుసైత మో♦ర్వంగఁగలఁడు

ఆ॥ కాన నొక్కఁడొకఁడె♦కాకుత్స్థతోడఁ గ, య్యంబుసేత మేలొ? యందఱొక్క
మొగినిక్రమ్మి వాని♦ముంచుకొనుట మేలొ? యనుచు వహ్ని నడుగ♦నాతఁడనియె.

ఉ॥ ఒక్కఁడొకండుగాఁ జని ర ♦ ణోత్కటు రాముని గెల్వలేము మీ
రెక్కడి వార్తలాడెదరొ? యిప్పటి సంస్థితిఁజూడరో? యనఁ
రక్కసులెల్లఁ గూడి బవ ♦ రం బొనరించుచె యుక్తమంచు విం
డ్లెక్కిడి నంకులొత్తి దెస ♦ లెల్లను బీఁటలువాఱ నార్చుచున్. ౧౦౩౯

చ॥ భుజములు దట్టుచు న్నిలువ ♦ భూరి భయంకర లీల రాక్షస
వ్రజములఁ జంపియున్ దనివి ♦ వారని రాముఁడు వారిఁగాంచి య
క్కజముగ శింజినీధ్వని జ ♦ గద్భయదంబుగఁ జేసె లోకముల్
నిజపదిఁ గొల్చు సూర్యశశి ♦ నేత్రుని శంఖవిరావమో యనఁ. ౧౦౪౦

ఉ॥ పెక్కురు శాస్త్రవిద్వరులు ♦ భీకర సత్రమ యుద్ధ కోవిదుల్
వెక్కురులై దివౌకసుల ♦ వెంటఁ జరించిన దైత్యబంధులఁ
ముక్కులఁ గోసినారలు ప్ర ♦ మోద మనస్కులు కాలకాలునే
లెక్కయొనర్పనట్టి మద ♦ లీలలఁ దేలెడివారు రాక్షసుల్. ౧౦౪౧

చ॥ పిడుగులు రేగినట్లు మద ♦ భీషణ హారణరాజి యేచిన
ట్లుడరి సమీకనైపుణి బ ♦ యల్పడఁ బెక్కువిధాల నయ్యెడఁ
నడచిరి వారి యాయుధ గ ♦ ణంబుల నేత్రములందు పెల్లుగా
మిడుఁగురు లుప్పతిల్లి గిలి ♦ మిక్కిలి కూర్చెను ఖేచరాలికిఁ. ౧౦౪౨

తే॥ నేమిరావంబు కింకిణీ♦నినదములును, సింహనాదంబు ఘీంకృతి♦శింజిని రుతి
హేమలును భుజాస్ఫాలన♦హేల లాయు, ధముల రవము లేచెను బెడి♦దంబుగాఁగ.

తే॥ వారు రావణుఁబోలిన♦వారు తాము, లీల గెలువని లోకంబు♦లేదు తత బ
లిష్ఠు లాదైత్యులను రణ♦నిష్ఠతోడ, జానకీజాని యెదిరించె♦సంగరమున. ౧౦౪౪

సీ॥ వారలు పెల్లేచి ♦ వైచు చక్రాది సా, ధనముల నడుమనే ♦ తునియఁజేసి
వారి తొమ్మ్ము లగల్చి ♦ తేరులతోడఁ బ, రిధి బింబములు నాధ♦రితిఁగూల్చెఁ
గైదువుల్ వట్టిన ♦ కరములు మేనులు, మిడుఁగులతోఁ బొల్చు ♦ మేఘములన
భువిఁ వాలెఁ దెగి శర♦ములతోడఁ బడు కేలు, ఫణులు కొమ్మలతోడఁ♦బడుటఁబోలె

తే॥ వార్ధిఁజేరె నెత్తుటియేట♦వారణములు, కొఱదలంబలె గుట్టముల్♦కొఱలుచుండె
నాయుధంబులు చోఱమూ♦లనఁ జలించె, ఖేటకంబులు తాఁ బేర్చ♦క్రియను పొరలె.

తే॥ వాతవాతిచేతఁ దెరల కం♦బములతోడఁ, గూలు పడవలవలె నేనుఁ♦గులు సిడంపుఁ
గంబములతోడ రుధిరాప♦గాప్రవాహ, మందు మునిఁగె హాహాకార మతిశయింప.

తే॥తునిఁగి రక్తవాహినియందు♦దొరలుచున్న, కరములందుశరములట్టి♦కవ్వియుండఁ
గమలనాళంబులను నోటఁ♦గవ్వికొన్న, పావురంబు కూటంబుల♦పగిదిఁ దోఁచె.

తే॥ పటికరాలతోఁ జేయంగఁబడి విఱిగిన, తేరిచక్రంబులు పయోధితెరల నడుమ
నురలఁబడు పూర్ణచంద్రబింబోత్కరంబు, నాఁగ నలరారెఁ గనులకునాణెమగుచు.

శా॥ మాయలచే జయంబుగొను ♦ మార్తుర ధర్మ నియుక్తిఁ జంపఁగా
నాయితపడ్డ రాఘవు శ ♦ రాసన మొక్కట వంగునంత వై
తేయ శిరోమహీధ్రములు ♦ తెట్టువలై గొనయమ్ము వంగఁగా
నీయక వచ్చివచ్చి పడి ♦ యిట్టటు లాడఁగనీయ వింతయున్. ౧౦౮౮

తే॥ వక్షములఁజొచ్చి రుధిరంబుఁవట్టఁ (దావు,పక్షయుతశిలీముఖములు♦(పనవములను
పక్షములు వెలినుండంగఁ♦గుక్షినిండ, మధువుగొను శిలీముఖముల♦మాడ్కినొప్పెం.

తే॥ యోజనాయతమగు సమ♦రాంగణమున,రమణ లోకైకవీరుఁడౌ♦రాముఁడొంటి
మెయిని పాదచారి యగుచు♦మృథము సేయు,చొక్కజాములోఁదిరుగంగ♦నోపెనతఁడు.

చ॥ నిలిచినవారి యెట్టెదుట ♦ నిల్చుచుఁ బోయెడు వారి ముంగలం
బొలుచుచు నెందుచొచ్చినను ♦ పొందుగ నడ్డముపోయి రాక్షసుల్
బెలుకుఱ నిల్చుచున్ విసుగు♦వేసటలేక వధించుచుండ వై
త్యులు వెఱఁగంది కంబమునఁ♦దోఁచు నృసింహుఁడె యంచు నెంచుచున్.

ఉ॥ ఇచ్చటనుండె నిందుగలఁ ♦ డిచ్చటఁ దోఁచె మలంగె నాకడన్
వచ్చెను వీఁడెయంచు భ్రమ ♦ వాఁతి శరంబులు కూర్చి యేరిపై
నెచ్చటనేని వైచి మతి ♦ యెద్దుచు దైత్యులు తమ్ముఁదామె పె
న్మచ్చరమూని చంపుకొని ♦ నూఁడిరి పెక్కుగు తద్రణస్థలిన్. ౧౦౮౩

ఉ॥ ఒక్కఁడు రాముఁడంట యది ♦ యొప్పునె? నూర్గురు కల్ల వేవురున్
నిక్కముకాదు లక్ష్మయన ♦ నేరము కోటియనంగ దబ్బతో
పెక్కురు పెక్కుకోట్లు రఘు ♦ వీరులు గల్లుదురంట సత్యమా
నిక్కడనంచు నేలయన? ♦ నెల్లెడ దానయి నిండెఁ జెల్లరే! ౧౦౮౪

ఉ॥ అంతట వీరరామమయ ♦ మై కనుపట్ట నిశాచరాలి ది
గ్భ్రాంతి వహించి యొక్కొకరు ♦ రాముఁడు నాకడఁ జిక్కినంచు దా
వంతము లీఁగె నంచెదురు ♦ పడ్డ సురారులఁ జంపుకొంటచేఁ
గొంత యలంత తగ్గెను క ♦ కుత్స్థ కులాబ్ధి సుధాంశుమూర్తికిన్.

చ॥ అరడములం గుఱాలపయి ♦ హస్తులపై వనరాశిమీఁద నం
బరమున నున్నవాఁడనుచు ♦ భ్రాంతిని యెందును పోవలేక ని
ర్వీరగొని నిల్చి చుట్టుచును ♦ (వేయుచు మించి పరాక్రమించు కం
ధర నిభ దేహు వేగ బల ♦ దర్పములం గనుచుండ్రి రక్కసుల్.

ఉ॥ నిండిన భండనస్థలిని ♦ నీరజనేత్రు బలిష్ఠ చండ కో
దండ విలగ్న ఘంటికలు ♦ దంధణ (మ్రోఁగిన యప్పుడెల్ల వే

దండ తురంగ సంఘములు ♦ ధారణిఁ గుప్పలు కూలుచుండు [బ
హ్మాండము దద్దఱిల్లు దను ♦ జాంగన పాళికి రాలు నశ్రువుల్. ౧౦౫-౭

ఉ॥ చచ్చినవారి తేరులను ♦ చావక పోరెడి వారి తేరులం
దచ్చుగలాగి వంచిన శ ♦ రాసముతో వడిఁగానవచ్చుటఁ
గ్రచ్చఱఁ బోరుసేయ నొడి ♦ కంబున రాఘవుఁ డొక్క తేరిపై
వచ్చిన చందమొంది కను ♦ వారికిఁ దోఁచె రణాంగణంబునన్. ౧౦౫-౮

మ॥ ఒకకోదండమ యున్నఁ దూణమొకఁడై ♦ యున్నన్ శరస్తోమమా?
తుకముక్ మీఱుచు వర్షబిందువుల సం ♦ దోహంబుకంటెన్ విశే
షకమయ్యెం దనకేలు వేయికరముల్ ♦ సాగించు కార్యంబు త
క్కక కావించె సహస్రసహస్తములు వీఁ♦కన్ రెండుగా నయ్యెనో? ౧౦౫-౯

మ॥ ఒకమోమై మనుజాకృతిం బొలుచు నీ ♦ యుగ్రంపు దృశ్యం బస
త్యకమూ నిక్కడ నిక్కమేర్పడె నసం ♦ ఖ్యాకంబులౌ దైత్యసై
నిక సంఘాతము చేసినట్టి దురముక్ ♦ నేర్వార సంపూర్తిగా
నొకమో మేవిధి గాంచఁగల్గుఁ? దలలె ♦ న్నో పద్మ సంఖ్యేయముల్!

మ॥ నిటలాక్షుండు చతుర్ముఖుండు శరముల్ ♦ నిర్ణీతి లెక్కించి యు
త్కటమూటక్ గణియింపలేక యిది శ ♦ క్యంబౌనె? యంచుక్ విశం
కట మోదాత్మకులై నిశాచరుల సం ♦ ఖ్యంగాంచి యీలెక్క వే
యుటయుం బోలద యంచు మానుకొని రా ♦ యుద్దేశ మప్పట్టునన్.

ఉ॥ సేనలు వేయి వెల్లువలు ♦ చెందిన దొక్కని కొక్క బాణ మం
చూని వచింప నైతియగు ♦ నో? యొకటొక్కటి నూఱు తున్కలై
మేనులు కూలియుంట గన ♦ మిక్కిలి పెక్కులు వాని జానకీ
జానియె యేసెనే? యని [ప♦శంస యొనర్చిరి వానవామరుల్. ౧౦౬-౨

చ॥ గొడుగులు నాయుధమ్ములును ♦ గుట్టము లేన్గులు రాక్షసావళుల్
సిడములు తేరులుం దెగి న♦శింపఁగ వైచిన బాణరాజి లె
క్కిడఁ దరమౌనె? యేటిపని? యీతని లాఘవలీల గాంచుటల్
విడిచి మఱొక్కచేత తగ♦వే? యని పల్కిరి తాపసోత్తముల్. ౧౦౬-౩

తే॥ కదనతలమెల్ల నవయవ♦ఖండసమితి, చెదరిపడియుంట యొప్పెను♦సృష్టికర్త
జగములను సృష్టిసేయఁగా♦జతనుపఱచి, వేఱువేఱ యుంచిన యంగ♦బృందమనఁగ.

తే॥ వీరవర్యులు పదికోట్లు♦ఘోరరీతి, నిధనమొంద సాధారణా♦యుధము లేసి
చావనేల దివ్యాస్త్రసం♦చయము విడిచి, కూల్తమని తక్కు రక్కసుల్♦కూడినారు.

తే॥ మొనసినారాయణాస్త్రంబు♦ మొదలుచేసి, యజుని యస్త్రంబుదనుకఁ గ♦లట్టిదివ్య
శరములేసిరి వారు దా♦శరథిమీఁద, నతఁడు వానిత్రోడన వాని♦నణఁచివైచె.

మ॥ కొని దివ్యాస్త్రము లేయుచో జగము సం ♦ క్షోభించి పుష్పంబు ల
గ్నిని పడ్డట్టులు నాశమై చనును వా ♦ నిం ద్రిప్పలే రీఖలుల్
కనుక శాత శిలీముఖంబులనె యీ ♦ క్రవ్యాదులం గూల్తు గా
కని సీతాపతి యట్టులే పఱపి మా ♦ యంజేసె నాదైత్యుల. ౧౦౬౭

తే॥ వేయివెల్లువలైన వి♦ద్వేషిసేన, మొత్తముగ రణమున జీవ♦ములను పాసె
బరువు తొలఁగ వసుంధర♦శరధినుండి, సరగఁ బైకుబ్బిలేచెను♦చాలవఱకు. ౧౦౬౮

సీ॥ వారణంబులు వేయి♦తేరులు పదివేలు, వారువంబులు కోటి♦వాహినీశు
లొక వేవురు నశింప♦నొక కబంధములేచి, రణరంగమందు న♦ర్తనము సేయు
వేయికోట్ల కబంధ♦వితతి యాడిన రామ, కార్ముకమున నున్న♦గంట మొరయు
నాగంట యొక యేడు♦నఱగడియలసేపు, ముగియక గణగణ♦మ్రోఁగుచుండె

తే॥ తలఁపు నెఱవేఱెనని సురల్♦కలఁక విడిరి, నిశ్చలత నండె ధర్మంబు♦నిశ్వసించెఁ
దలలు పైకెత్తె శేషుండు♦తాపసులును, మఘవుఁడును గుండెబరువును♦మాన్చికొనిరి.

ఉ॥ పొందిన కల్మి తమ్మునకుఁ ♦ బొల్పుగ నిమ్మన నిచ్చి వేలుపుల్
చెందిన పూర్వపుణ్యమునఁ ♦ జెచ్చెరఁ గానకు వచ్చి యందు వి
ల్లంది సమస్తజీవులకు ♦ నబ్బిన యాపద దీర్చినట్టి రా
జేందుని గాంచి నోరుగల ♦ యెల్లరు మ్రొక్కిరి జే యొనర్చుచున్.

తే॥ వేలుపులు పూలు నల్లుచు♦వినుతిసేయ, రాముఁ డొప్పారె నారణ♦రంగమందు
భూతములు నిండినక్కలు♦పొలయుచుండు, మసనమందొంటినిల్చి త్ర్యం♦బకునిపోల్కి.

మ॥ కదనక్రోణి విరించినాండముగ ర♦క్తశ్రేణి జీవాలిగాఁ
దుదికాలంబున నెల్లజీవులను సం ♦ తుష్టిం బునస్సృష్టికై
యుదరంబందున నుంచుకొన్న తన పూ♦ర్వోదార రూపంబునే
మదనాకారుఁడు పోలెనంచు వినుతిం♦పం బూని రిం ద్రామరుల్. ౧౦౭౨

మ॥ కలఁకన్ వీడి సురాలి చల్లిన దళత్ ♦ కల్ప ప్రసూనంబులన్
గలతావుల్ తన సేదదీర్ప్ ఁబబల ♦ క్రవ్యాద సంఘంబులన్
బొలియంజేసిన రామభద్రుఁడు సమి ♦ ద్భాభాగముల్ వీడి ని
ర్మలుఁడా ప్రేముడి తమ్ముఁజూచు తమి యా ♦ త్మం దన్ను ప్రేరేపఁగన్

తే॥ ఇచటనిట్లయ్యె నచటనా♦యనుజుతోడఁ, గవులతోరావణుఁడు వచ్చి♦కడఁకరణము
నేసెనే మొ? లక్ష్మణుఁడేమి♦చేయఁగలిగె?, ననుచుఁదొందరగా రాముఁ♦డరిగెనటకు.

ఉ॥ మర్కటనాయకుల్ రణము ♦ మానరు మిన్నక తక్కువారలా
యర్కజు నాజ్ఞమీఱి యిటు ♦ లాఱడి నొందుట భావ్యమే? సమి
త్కర్కశులై విరోధితతిఁ ♦ ద్రత్తము చత్తముగాక యూరకే
తర్కములేల యంచు వడిఁ ♦ దారొక్కని వచ్చిరి పోరొనర్పఁగన్. ౧౦౭౫

౩౧ రావణ శక్తి పటలము (౫౦)

తే॥ వేయి తురగంబులం బూన్చి♦వేవెలుంగు, మండలముఁగేరు తేరెక్కి♦భండనమున
సురలగెల్చిన విల్లును♦శరధిఁదాల్చి, రావణుఁడు చేరె వడి నము♦రస్థలంబు. ౧౦౭౬

తే॥ మనుజులం జుట్టి వధియింపుఁ♦డనుచు వేయి, వెల్లువల కాజ్ఞయిడి కపి♦మల్లురపయిఁ
దాన పోవ నిచ్ఛించి యా♦సేననంపి, వేఱు (కేవకు నరిగె న♦వ్వీరవరుఁడు ౧౦౭౭

తే॥ నూఱుకోట్ల రథంబు లి♦న్నూఱుకోట్ల, తురగములు పదికోటుల♦కరులఘటలు
నంత కినుమడియగు సుభ♦టాలితోడ, నాఁడు రావణుఁడేగె ర♦ణంబుసేయ

తే॥ త్రిజగములయందు నవలి (ప్ర♦దేశములను, కలఁకునకు రండురండని♦పిలుచునట్టి
భేరి కాహళ శంఖాది♦భీషణరుతి, మూఱు(మోఁగఁగ జెలరేఁగె ♦ మహితరీతి.

తే॥ వంచితామర విధి పరి♦పాక రూపుఁ, డసురనాథుఁడు దశకంఠుఁ♦డమిత చమువు
తోడ ధాత్రి యదర సమి♦ద్రోహలుఁడయి, వచ్చుచుండుట గాంచెను♦వానరాళి.

ఉ॥ కాంచి దురంబులోఁ దను ని ♦ కాయము వీడుచె వీరధర్మమూ
నంచుఁ గృతాంతుఁడుఁ వడఁకు ♦ నట్లు భుజంబుల నప్పళించి గ
ర్జించుచు (ప్రళాకులఁ గిరులఁ ♦ జేకొని వ్యూహము తీర్చిపేర్చి లం
ఘించుచు రండు రండనుచుఁ ♦ గేరుచుఁ గేకలు వైచె నుద్ధతిఁ. ౧౦౮౧

తే॥ ఉనుఱు లీయఁ గాఁబోలు న♦య్యసురసేన, వడివడిగ వచ్చి కాఁకిను♦వానరులను
ఉభయులకు మధ్య నిప్పుక♦లుప్పతిల్లె, వాని నడుమనె రక్తప్ర♦వాహ మడరె.

తే॥ తుండులైన మొండెంబుల♦నుండిలేచి, తలలు నింగికి నెగసె నా♦తలలనుండి
నెగయు నెత్తురు చుక్కలా♦నింగిఁ బరవ, నంబరంబెల్ల రణరంగ♦మట్లు తోఁచె.

చ॥ అదవదయైన రాక్షస బ ♦ లాంబుధి నంబులనెత్తు చేతులఁ
మదజల మానవచ్చిన (ప్ర ♦ మత్త శిలీముఖ కోటి (క్రమ్మఁగఁ
సదమదమంది భద్రగజ ♦ సంహాననంబులు (వస్సి(వస్సి పె
ల్లిదమగు నెత్తుటేళ్లఁ బడి ♦ లియ్యము లయ్యె మునింగి తేలుచుఁ.

చ॥ మగువలు తొల్లి నవ్వులను ♦ మన్ననలఁ సురతంపుఁ జిన్నెలఁ
దెగువయు దుఃఖముం దొడరఁ ♦ దేఱిక యెన్నువ చేసి పాడుచుఁ
దగవుగఁ గంకణ ధ్వనులు ♦ తాళము వైవఁగ నేడ్చియేడ్చి యా
పగ వలదంచుఁ (బ్రౌఢములఁ ♦ బాసిరి భర్తలఁజేరి రయ్యెడఁ. ౧౦౮౩

క॥ నాశము నొందెడు తుది తఱి, నాశిల్లు జగంబులట్లు ♦ నారక్షణచే
నాశము నందని సేనకు, నాశ మొదవె ననుచు దైత్య♦నాయకుఁ డడలెఁ

క॥ తరువులు శిలలే యసి ము, ద్గర శూలాదికము విఱిచి♦దనుజుల తలలఁ
దొరలించెఁ దాళ ఫలముల, కరణిని రావణుఁడు కాంచి♦కళవళమందఁ. ౧౦౮౪

క॥ పావనియును సౌమిత్రియుఁ, గ్రోవియుఁ గండెయునుపోలెఁగొఁఅలుచుఁ దునుమఁ
బేవుల ప్రోవులు వెలువడ, మూవులు రథపాళితోడఁ ప్రమగ్గుచుఁ బడియెఁ. గరుఁగ

క॥ విలుదాల్చిన కాలునివలె, విలసిల్లుచు లక్ష్మణుండు♦విరివిగఁ జదిపెఁ
బలయుత బలిముఖ నఖ రద, ముల వాఁడిమి దనుజసేన♦పోఁడిమి వీడెఁ. గంగ

క॥ ఇఁక నొక క్షణ మిట్లేయూ, రక చూచుచు నుంటినేని♦రాక్షస తతి నం
తకుఁడెల్లఁ గొల్లగొని పో, వక యుండునె యనుచుఁ బంక్తి♦వదనుఁడు కినుకన్.

చ॥ శ్వసనుని వేగముం బిడుగు ♦ వంటి బలంబును పర్వతంబులఁ
బనయఁగఁ దొల్చు శక్తియును ♦ పద్మభవాండము దాఁటు చేవయున్
దెనలను కొల్చు నేర్పు గడి ♦ దేతిన యంతక కింకరత్వముఁ
బొసఁగిన శాత సాయక స ♦ మూహ పరంపర లేసె గ్రక్కునన్. గంగ

ఆ॥ కినుక రేఁగి పోరు♦దనుజవిభుఁడు నడు, రేయి యడరు కాళి♦రీతినుండె
నెగచి వీచు గాలి♦కెగసిన దూది పిం, జల విధానఁ బ్లవగ♦చయము లయ్యెఁ.

ఆ॥ పాఱుచున్న కపుల♦భయమును సౌమిత్రి, తెలిసి భీతి నొంద♦వలదు వలదు
నిలువుఁ డనుచు నాంజ♦నేయుని భుజముల, నెక్కి పంక్తివదను♦నెదుటికేగె.

ఆ॥ ఎదిరి నిలువ దాన♦వేంద్రుండు వందలు, వేలుగాఁగ వాఁడి♦కోలలేసెఁ
బతిశరంబు లేసి♦రామానుజుఁడు వాని, నడుమఁ బొడిగఁ జేసి♦పుడమిరాల్చె.

తే॥ రాల్చు సౌమిత్రి భుజము లు♦రంబు నాటు, నట్లు దశవదనుండు పె♦క్కమ్ములేసె
గొన్ని డాసి మేనిని గ్రుచ్చెఁ♦గొన్ని దూసె, లక్ష్మణుండు కినిసి శర♦లాఘవమున.

ఆ॥ వానిఁ గలఁత పఱుప♦వైశ్రవనుండును, వీని గెలువ నరిది♦వింటిచేత
వీని విడిచి చూపు♦వీరత్వ మదియేది, వీడరాదు వీని వీడరాదు. గంగ

శా॥ దివ్యాస్త్రంబుల నేయ వ్రాల్చి సమవ ♦ ర్తిం బిల్చి చూపించుఁ గ
ర్తవ్యంబేది? తదగ్రజుంబలె జగ ♦ త్సర్వంబు బాణాగ్నికిఁ
హవ్యప్రాయముగా నొనర్పఁ గలవాఁ ♦ డర్ధక్షణంబండె ని
ష్క్రవ్యాదంబుగ భూమిఁ జేయఁ దలఁచెఁ ♦ సాధించు టేచందమో?

ఆ॥ మున్ను బ్రహ్మ పడయు♦మోహనాస్త్రం బొండు, కలదు భవునినేని♦గెలువఁగలది
దానివైచి సమర♦ధాత్రిని వీనిని, కూలఁ ద్రోతు ననుచుఁ♦గోరి తొడిగె. గంగ

మ॥ విడువం గాంచి విభీషణుండు రణహాం ♦ వీరా! మహాస్త్రంబుచే
నడుఁకం జేసెడి లోక మెల్ల నిది నీ ♦ నారాయణాస్త్రంబుచే
నడఁపం జొప్పడు నన్న లక్ష్మణుఁడు త ♦ ద్వ్యావృత్తిఁ దద్రీతిగా
నడఁపం గాంచి దశాననుం డనుజు వి ♦ న్నాణంబుకై మండుచున్.

మ॥ ఒగి వీఁడుండి నిశాచరావళుల మా ♦ యోపాయముల్ దెల్పుచున్
దగురీతి న్నడపింపఁగా మనకు నే ♦ తన్నాళ మిట్లబ్బె దు

ర్భగు దుష్టాత్ము గులాపకారకుఁ గుల ♦ భ్రష్టుఁ విశంసించి యిం .
బుగ మద్వంశ కలంకముం దుడిచెదం ♦ బో యంచుఁ గోపాత్ముఁడై.

చ॥ మయుఁడు కుమార్తె నిచ్చుతఱి ♦ మాన్యత నిచ్చిన శక్తిఁ గిన్కతో
రయమున వైచె నద్దియొక ♦ ప్రాణి నెదిర్చిన ఘాతనేని చం
పియె మరలంగఁ జాలినది ♦ భీకరమై యరుదేరఁ గాంచి దు
ర్భయమునఁ దప్పికో నొక యు♦పాయము లేదను నవ్విభీషణుఁ. ౧౧౦౧

చ॥ వెఱవకు మంచు లక్ష్మణుఁడు ♦ వేగమ యడ్డమువచ్చి వాఁడి యం
పఱు పఱుపఁ మునీంద్రునకుఁ ♦ బాపి యొసంగిన శాపమట్లు వీ
సరవడ వేలుపుల్ మునులు ♦ చచ్చెను చచ్చె విభీషణుండు దు
ర్భరమని పల్కుచుండ విని ♦ రాముని తమ్ముఁడు దుద్ధర వేగుఁడై.

చ॥ మరణము నొందినఁ యశము ♦ మూఁడదు ధర్మము నిల్చు నుత్తముల్
గురుసుఖ మందువారు తన ♦ కుఁ శరణంబని వచ్చువాని డె
ప్పరమున వీడరాదనుచు ♦ వక్షముఁ జూపుచు వచ్చె నడ్డుగఁ
వెఱగొని వానరుల్ విబుధ ♦ బృందము హా! యని పిచ్చలింపఁగఁ.

మ॥ అతనిం దాఁటి విభీషణుండు చనఁగా ♦ నయ్యుర్వరఁ మీఁతి వా
లి తనూజుండు దృఢాత్ముఁడై యెదుట ని ♦ ల్చెఁ వానిఁద్రోపాడి స
న్మతి సుగ్రీవుఁడు పోయె నాతనికి ము ♦ న్వాతాత్మజుం డేగె నీ
యతిశాయిత్వ మహత్త్వముం దెలుప శ ♦ క్యంబౌనె యెవ్వారికిఁ?

—: రావణ శక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట :—

ఉ॥ అండఱికంటె ముందునకు ♦ నార్యుఁడు లక్ష్మణుఁ డేగి దీని నే
గొండెద నుండుఁ డుండుఁ డని ♦ కూరిమి మిత్రుల మాన్చి శక్తియుఁ
దెందము గ్రుచ్చి దూయ గురు ♦ ధీరత వక్షము చూపి నిల్చె నా
చందము గాంచి వేల్పులును ♦ చయ్యనఁ గన్నులు మూసి రయ్యెడఁ.

తే॥ పదరి యెచటి కేగెదవని ♦ పట్టరాని, చండ కోపాన మండుచు ♦ దండము గొని
రావణుని రథ రథ్య సా ♦ రథులఁ జదియ, భీషణంబుగ మోఁదె వి ♦ భీషణుండు.

క॥ రోషమున రావణుండు వి, భీషణుపై మారుతిపయి ♦ వేఁడి యలుఁగు లా
ఘోషగతి నేసి బహు సం, తోషముతో మరలె విజయ ♦ ధూర్వహమతియై.

క॥ నే శరణొందిన యీ జగ. దీశుని తమ్ముండు సోల ♦ నీవెటకు ముదా
వేశమునఁ బోయెదని యా, క్రోశించి విభీషణుండు ♦ కోపమునఁ జనఁ. ౧౧౦౪

మ॥ వశమయ్యెఁ జయలక్ష్మి మోద భరిత ♦ స్వాంతుండనై మీఁద నీ
పశువుం జంపిన నేమిలాభమని సం ♦ భావించి పౌలస్త్యుఁ డ

ద్దిశ కన్నెత్తియుఁ జూడ కయ్యనుజు వి ♦ ద్వేషంబు లెక్కించి క
ర్కశతం జూపక వ్యోమ మార్గమున లం ♦ కంజొచ్చె సంరంభియై.

తే॥ పట్టరాని దుఃఖంబున♦ వాయివిడిచి, పనవి లక్ష్మణు పదముల♦పైని వ్రాలి
ఘోషణం బొనరించె వి♦భీషణుండు, వనచరులు దుఃఖ జలనిధి♦మునిఁగినారు.

తే॥ ఇతఁడు మరణింప జీవించి♦యేమిఫలము? విభుఁడు రాఘవుఁ డింక ♦ వింపలేడు
అనుచు నెద సుడివడ నేడ్చి♦దనుజరాజుఁ, గాంచి భల్లూకనాథుఁ డీ♦కరణిఁబలికె.

చ॥ తలఁచిన యంతలో సకల ♦ తామరసాండము చుట్టి యోషధుల్
సొలవక తెచ్చి యియ్యఁదగు ♦ శుద్ధమనస్కుఁడు మారుతాత్మజుం
డిల మనపాలనుండ నిటు ♦ లేడువ నేటికి? చూడు లక్ష్మణుం
డిలుగఁడు వంతయేటికి వ ♦ హింపుఁడు స్థైర్యము మేలుగల్లెడిన్. ౧౧౧౨

చ॥ అని యనిలాత్మజాతు నుర ♦ మందలి తూపుల నూడ్చివైచి యా
యనుజుఁడు మూర్ఛ మున్గినఁ ద ♦ ద్రగజుఁ డోర్చునె? కాంచికాంచి నే
మ్మనమున [మాని [డిమ్మరులు ♦ మ్రగ్గుచునుండుట చూచిచూచి యా
యనువున నూరకుంట తగు ♦ నా? సకలంబును మాకు నీవెకా? ౧౧౧౩

చ॥ అని వచియింప వాయుసుతుఁ ♦ డాతని యిచ్చ యెఱింగి యాక్షణం
బున గగనస్థలి న్నిగసి ♦ పోయెను వారల చూపుదాఁటి యా
పనియును పోవు మార్గమును ♦ [పాఁతవియౌటఁ జనంగ నోషధుల్
గొని చనుదేర నాతనికిఁ♦గూరునె తామసముల్ [శమంబులున్. ౧౧౧౪

చ॥ హానుమయు మందుదెచ్చె నొక ♦ యోటగ నోషధిమోఁది వాయువుల్
పనుపడఁ బాఱునంత స్మృతి ♦ వచ్చెను చచ్చినవారి జీవముల్
నునుపుగ నిచ్చుమందునకు ♦ నొచ్చిన వారల నొప్పి తీర్చుటల్
ఘనమగు కార్యమౌనె? ప్లవ♦గ వ్రజమెల్లను లేచె నెమ్మదిన్. ౧౧౧౫

చ॥ అమరులు వానరుల్ ముదము ♦ నందఁగ లక్ష్మణమూర్తి లేచి వే
గమున సమీరపుత్రకుని ♦ కౌఁగిలిఁ జేర్చి విభీషణుండు సే
మము భజియించునే యనుచు ♦ మన్నన నాతనిఁగాంచి మోద బా
ష్పము లురలంగ రావణుఁడు ♦ చచ్చె వధూనిక కబ్బె ముక్తియున్.

చ॥ [బదికితి మెల్లవారమును ♦ పాడియె యాచరణీయమంచు నో
ప్పిదమగు తారకాణఁ గపి ♦ వీరుఁడు మారుతి చూపె నన్న కో
య్యది యిఁక దుర్ఘటంబగు? ని ♦ హంబు పరంబును కూర్చు కర్మలం
దెదఁ దలపంగ ధర్మమె సు♦మీ జయముల్ సకలంబు నిచ్చెడిన్. ౧౧౧౭

మ॥ అని భాషించుచు నందఱుం గలిసి నం ♦ యద్యాగముం దాఁటి రా
ముని చేరం జని తత్పవిత్ర చరణాం ♦ భోజాతముల్ సోఁక [మొ

క్కిన నాతండును సంతసించి యటనా ♦ కృత్యంబుఁ బ్రశ్నింపఁగా
వినిచెం బూర్తిగ జాంబవంతుఁడు వినెఁ ♦ వీరుండు చోద్యంబుగఁ. ౧౧౧౨

ఉ॥ పావనిఁ జేరి గాటముగ ♦ బ్రాఁతిఁ గవుంగిలిఁ జేర్చి నాయనా!
యీవొకఁ డుండఁ గానిపని ♦ యేదియు మేదిని లేదు పోరిలో
రావణుఁడున్ గృతాంతుని పు ♦ రంబును చేరినవాఁడొ నీకు మో
దావహ జీవితంబును చి ♦ రాయు రుదంచిత కీర్తి లబ్బెడున్. ౧౧౧౩

శా॥ మోదముతోడ బాష్ప జల ♦ ములొ ప్రవహింపఁగ జీవుఁజేరు మై
ఖేదముతోడ దుఃఖము నొ ♦ సంగి దివింగను తండ్రిరాఁగ ను
త్పాదిలునంత సంతసము ♦ భావము చెందఁగ మ్రొక్కుతమ్ముఁ న
త్యాదర మూరఁగా వలమి ♦ యంగము దువ్వుచు రాముఁ డిట్లనున్. ౧౧౪

చ॥ శరణమునొందు ప్రాణికగు ♦ చావును మాసిచి కాచుపొంబె సం
గరమున నీదు ప్రాణములఁ ♦ గాంక్ష యొనర్పక యిచ్చినందుచే
బరమ పవిత్రమైన రవి ♦ వంశ గురుత్వము నిల్పితయ్య! యీ
తరుణమునందు నీకదియ ♦ తప్పని కర్జము వత్స! లక్ష్మణా! ౧౧౫

చ॥ కలఁగక పావురంబుకయి ♦ కాయము కోసి యొసంగినట్టి ని
ర్మలగుణి తాతయీ శిబిఁ గ ♦ రం బుపమింపఁగ నొప్పితయ్య! యు
ర్వరఁ గరుణామయాత్మకులు ♦ స్వాశ్రితపాళికిఁ జెట్ట యబ్బుచోఁ
గరఁగుదు రార్తి క్రేపునకుఁ ♦ గల్గిన ధేను వలంగుకైవడిన్. ౧౧౬

చ॥ అని వినుతించి సమ్మదము ♦ నంది రణంబునకై ధరించి యుం
డిన కవచాదు లొక్క టొక ♦ టిం గడుమెల్లనఁ దీసి యీంజనే
యుని కరమందు వెట్టి యొక ♦ యున్నత శైలమునందు విక్లమం
బును తొలఁగించు కొం చుబును ♦ పోకకు ముచ్చట లాడుచుండఁగన్.

—: ౩౨ వానర రణరంగ దర్శన పటలము :— (౩౯)

ఉ॥ సేనలతోఁ గపీంద్రుఁడును ♦ చేరిక నిల్చి భజించుచుండఁగా
వానరు లాదటన్ సమర ♦ భాగముఁ దక్కక కాంచి దిగ్భ్రమం
బూని వడంకఁజూచి బిడెము ♦ నొందిరి కీళ కులేశుఁ డీవ యీ
దానవ సైన్య మంతయు వి ♦ దారణ చేసితె యంచుఁ బల్కఁగన్.
ఉ॥ రాఘవుఁడున్ విభీషణుని ♦ బ్రాఁతిగఁ గాంచి దురంబునందు నై
శ్యోఘముఁ జూవుమన్నఁ గడు ♦ నుత్సుకులై ప్లవగాధ్యులెల్ల లెం
డో ఘనులార! చూతమని ♦ యుబ్బుచు లేచిరి రాముశౌర్య ధీ
లాఘవ లక్ష్యశుద్ధుల కొ♦లంది గనుంగొను వేడ్క సంధిలన్. ౧౧౯

ఉ॥ కాంచిరి బెగ్గడిల్లిరి వ♦గర్చిరి తూలిరి బెగ్గలించి రా
కుంచితులైరి గుండియలు ♦ కొట్టుకొనన్ దడియాతె నోష్ఠముల్
మించిన భీతి మెల్లనన ♦ మేను లధీనములయ్యె నంత మో
దించిరి పొంగి రుబ్బిరి మ ♦ దించిరి తత్ స్థితిఁ దెల్ప శక్యమే! ౧౧౨౬

ఉ॥ వీరశవ స్థితుల్ గనఁగ ♦ భీతికి సంఖ్యకుఁ జూచు నేతకున్
మేరకు మీఱి యున్న దిట ♦ మీఁదఁ విభీషణ! యగ్గగామివై
వీరల వుట్టు పూర్వములు ♦ విస్తరరీతి వచింపు మేము పెం
పారఁగ విన్పుఁ గాంచు చర♦మంగలవారము నా నతండనున్. ౧౧౨౭

తే॥ కాకములు పందిరింబోలెఁ♦గ్రమ్మియున్న, రక్తపంకమూ రణమున♦రామ బాణ
నిహతిఁ గుప్పలు తిప్పలై♦నీల్గియున్న, వారణంబులఁ జూడుఁ డ♦వారణగతి.

క॥ వడిగల రామశరంబుల, బెడిదులు ప్రాణముల వీడి♦పెంటలఁ గునుకం
బడిన వదువయ్యెఁ గనుఁడీ, పుడమిధరము మీఁది నాగ♦పుంజములక్రియన్.

క॥ కూలిన దనుజుల ముఖములు, వేలా పులినమ్ములందు♦విరిసిన రాజీ
వాలిం బోలుం గనుఁడీ, యేలా వర్ణింప రాఘు♦వేష్వాస విధుల్? ౧౧౩౦

క॥ శరసంఘాతముచేఁ బె, న్నరదంబులు విఱిగి శోణి♦తాపగలబడిన్
శరనిధుల కలములం బలె, జరగుచు నుండుటలు గనుఁడి♦సంతస మెనఁగన్. ౧౧౩౧

క॥ వారణములు ప్రాణంబుల, తో రుధిరాపగలఁ జిక్కి♦దొరలుచుఁ బారా
వారమునఁ దిమింగిలముల, తీరునఁ దేలాడుచుంట♦తేటగఁ గనుఁడీ ౧౧౩౨

క॥ నయగతుల నట్టలాడఁగ, లయగతులం దాళముల నె ♦ లర్చు పిశాచో
చ్చయగతులఁ జూడ నటనో, భయగతులం జెనయఁబోలు♦భరతాచార్యున్.

క॥ అరివీర సముదయంబుల, నరములు యంత్రములఁ బోలె♦నడచెడు కాళ్లం
బిరిగొని తగులం ద్రొచుచు, తిరుగు పిశాచములఁ గనులు♦తెఱచి కనుండీ. ౧౧౩౪

తే॥నగము తెగిన మేనులతోడ♦సామజమ్ము, లొఱవలై పడియొండొంటి♦నొంటికొనఁగఁ
గొన్ని పెనుగుండ్లవలెఁదోఁచెఁ♦గొన్ని యెన్న,నిరుదలలగౌరులం బలె♦మెఱి సెఁగనుడీ.

తే॥చండకోపము వికటహా♦సమునఁ జూపు,మొగము లెల్లనుపొగలతో♦సెగలు సెగయు
హోమకుండంబులం బోలి♦యొప్పుచుంట, కాంచినారలె శాఖామృ♦గంబులార!

తే॥ సమదగజములపై నుండి♦జాఱిపడిన, చామరంబులు వీరాస్య♦సరసిజముల
నొఱగి నిద్రనొందెడు మరా♦ళోత్కరంబు, చెలువు చెన్నారు వానిఁ గాం♦చితిరె చెపుఁడ

క॥ దంతంబులు రుధిరోద, న్వంతంబులఁ దడిసి సాంధ్య♦నభమునఁ దేజో
వంతములగు బాల కళా, వంతుని రేఖాచయంబు♦వడువునఁ దోఁచెన్. ౧౧౩౯

చ॥ శర ధనురాది సాధన వి ♦ శాలములైన రథోత్కరంబుపై
ద్విరదచయంబుపై నిలిగి ♦ త్రెల్లిన వీరుల కన్నుదోయి యం
దురలిన నిప్పుచే నుడికి ♦ యున్న పలాలము మొక్కి భూతముల్
హరువుగఁ ద్రేన్చుచుఁ ముసిసి ♦ యాడుచునుండుట తేటి కాంచుఁడీ !.

చ॥ దిగఁబడి పాటి సంద్రమునఁ ♦ దెర్లిన యాక్షతజ స్రవంతిలో
నెగఁబడి చొట్టివాలు తమ ♦ యిచ్చకొలందిని వచ్చి యాజి నే
నుఁగులను కాంచి యెందును క ♦ నుంగొన లేదివి త్రొత్తయయ్యె నే
మృగములొ యంచుఁ గ్రమ్మతి గ♦మించుచు నుండుట కాంచినారలే !

క॥ మింటం జచ్చిన శవములు, మఁటం జరియించు వారి♦మస్తకములపై
నొంటించి పడఁగ సోలుచు, నింటరపడు సతులఁ గంటి♦రే కవులారా ! ౧౧౪౧

తే॥ నింగియందు సారంగ తు♦రంగచయ శ, కాంగములయందు చచ్చిన♦యసురవరుల
యొడలి నల్లచుక్కలుపడ♦నడివిమింట, భానుఁడున్నను లేఁ బ్రొద్దు♦పగిదిఁదోచె.

తే॥ వాయు జవమునఁ జసిన వ్రై♦తేయులు తెగు, కతన మింటనంటిన ర క్త♦కణము లెల్ల
వెల్లువంబోలెఁ దోఁపంగఁ♦దెల్లనైన, విధుఁడు నూర్యునిపోలెఁగ♦న్పించుఁగనుఁడి!

క॥ దివి భువి జలనిధి రిక్కలు, పువులును మధుపములు కర్ణ♦ములు మాఱఁగ భూ
జ వితతి దళంబు లన్నియుఁ, జివుళులవలెఁ దోఁచుచున్న♦చిత్రము గనుఁడీ ! ౧౧౪౪

మ॥ కెరటంబుల్ గజదంత మౌక్తికములఁ ♦ గ్రేఁదొట్టి త్రోవంగఁ బెం
దరువుల్ గూలఁగఁ బక్షిసంఘములు సం ♦ తాపించి కూయంగఁ జా
మరముల్ మొక్కెము లాతపత్రములు క్ర ♦ మ్మఁ గ్రేన బృందంబుగా
దరులై పీనుఁగు లొప్పుఁగాఁ బఱచు ర ♦ క్తహ్రదినుల్ గాంచుఁడీ !

మ॥ కరి యూథంబులు తీరభూములు భుజా ♦ స్కంధాలు సర్పాలుగాఁ
దురగశ్రేణి తరంగపాళి కర సం ♦ దోహంబు నక్రాలిగా
నరి వీరాస్యము లంబుజాతములుగా ♦ నాంత్రంబులే నాచుగాఁ
బెరసుల్ వండలియైన నల్లమడువు ల్ ♦ వీక్షింపుఁ డిప్పట్టునన్. ౧౧౪౬

తరువోజ॥
కరవాలములను నా♦గల్లుగాదున్న, కరమొప్పఁ బలల పం♦కమ్మున నల్ల
విరవారు నీడను♦వేదండ మహిష, వితతి పొరలుచుండ♦వీరుల కృషిక
వరులు మస్తములను♦పద్మముల్ మొలవ, వరుసఁ గలుపు దీసి♦వైచిన పగిదిఁ
గెరలిన యీరణ♦క్షేత్రంబు గనుఁడి, కీశపర్గములార ! క్రేఁగంటనైన. ౧౧౪౭

తే॥ రాక్షసుల పెనుమేనులు♦రాలుచుండ, రామ కోదండ శింజినీ♦రావ మొప్ప
నవనిఁ బీటలు వాఱఁగా♦నందు చొచ్చు, శోణితాపగలం బుట్టు♦సుడులఁ గనుఁడు!

మ॥ భుజముల్ గ్రీవ లుగంబులుఁ గవునులుఁ ♦ ముంగాళ్లు ముంజేతులుఁ
గిజురుఁ నజ్జుగ దంచి త్రుంచి యట ది♦గ్వీథుల్ విదారించి యు
క్కజమై చొచ్చె రసాతలంబనుచుఁ బ♦ల్కఁ వచ్చు గాకీ మతం
గజ వాహాదుల రామ మార్గణము నొ ♦ క్కండేని వీక్షింతురే! గర్వ

సీ॥ అమృతంబుతో నుద♦యంబందు గజములు, పదికోట్లు మేఘముల్ ♦వారినిధులు
వట్టినను మదంబు♦వట్టని వజహోమ, కుండజ కరులు పం♦క్తిండుకోట్లు
ప్రాణముల్ పోయిన ♦ రక్తంబు వట్టినఁ, బొగరు మాననివియుఁ ♦ బూర్వచంతి
వంశంబు గలయవి ♦ పదునాల్గు కోట్లును, బ్రహ్మ కకుబ్భార ♦ వహనకార్య

తే॥ మునుపకుండుటచే నూర♦కున్న యవియు, నపర దిక్కరి వంశంబు♦నందు పొడము
పద్మసంఖ్య యింద్రుండిచ్చు♦వాసితోడ, వేయికోట్లు లెక్కకురావు♦పెరల యీవి.

సీ॥ కలశ వారాశిలోఁ ♦ గలిగిన వేలకొ, లందు లీగుట్టంబు ♦ లందు గలవి
పరుణుని గెల్చిన ♦ తరుణమందునఁ గొన్న, యవి నిధీశుఁడు పోవు♦నపుడు విడిచి
పోయిన యవి కోటి♦పొనర విద్యాధర, ప్రభుఁ డొసంగిన యవి♦పద్మ సంఖ్య
తక్కువార లొసంగు ♦ తత్తడులకు లెక్క, లేవు సైంధవముల♦ప్రోవు లివ్వి

తే॥ యెల్లలోకంబులందుండి ♦ యెల్ల దీవు, లందునుండి వచ్చినయది ♦ యసురసేన
మూలబలము వచ్చినయ♦ది♦ముగిసినదియు, నని విభీషణుఁ డనఁ బ్లవ♦గాలిచూచి.

ఉ॥ మిత్రవరేణ్య! యిట్టు లని ♦ మేషవిరోధి బలంబు చూపినఁ
బ్రత్రముగాఁగఁ జూచినను ♦ చెందదు దీనికి నంత మెన్నఁడుఁ
గోత్రవిభుం గనుంగొనెడి ♦ కోపుననున్నది చాలునిట్ట సా
మిత్రి ధరాత్మజావిభు స ♦ మీపము చేరఁగఁ బోదమా యనఁ.

చ॥ సరియన నందఱుం గలిసి ♦ సారసనేత్రుని చెంతఁ జేరి య
త్యురుతరభ క్తి ప్రమొక్క సమ ♦ రోర్విని రాముఁడు చూపు సాహస
స్ఫురదతి విక్రమంబులను ♦ చోద్యముగాఁ బలుమాఱు లెంచుచుఁ
జరుగగనున్న కార్యము♦చక్కటి యూరయుఁచుండి రచ్చటఁ. గగ్గి3

33. రావణ రణరంగ దర్శన పటలము. (-32)

తే॥ సురలుకష్టంబులొందవా♦నరులబలము, క్రుంగఁదటివిలక్ష్మణుఁగూల్చి♦పొంగివచ్చు
మోదమున రావణుఁడు తన♦పురము చేరి, యుత్సవముచేయ మదిలోన♦నుత్సహించె.

క॥ తనమీఁది ప్రేమచేతం, జనుదెంచి దురంబు సేయు ♦ సంగడికాండ్రం
దనుపఁగ వివిధ పదార్థము, లనువొందఁగ వండుఁడనుచు♦నాజ్ఞాపించెఁ. గగ్గి4

క॥ వేలుపుల వడిగ రండని, మీలోకమునందు గలుగు ♦ మేలి సుఖములఁ
గీలింపుం డీ లంకను, జాలము వలదనుచుఁ జండ ♦ శాసన మొసఁగెఁ. గగ్గి5

ఆ॥ మంచి కల్లు మంచి ♦ మాంసంబులును వస్త్ర, ములును చందనంబు ♦ పుష్ప వితతి
తానమునకు నీరు♦తల్పంబులును దశ, వదను నగరు చేర♦వచ్చి నిండెం.

తే॥ తావి సంపెఁగ తైలంబు♦తలలకంటి, తావినీట బోరాఁడించి♦తనియ భోజ్య
వస్తువులనిడి తల్పముల్ ♦ వలసినట్లు, సవరణలు నేయ వచ్చి ర ♦ ప్పరన లటకు.

క॥ పాడిరి కొందఱు పొలుపుగ, నాడిరి కొందఱు వలంతు ♦ లరుదని పొగడఁ
గూడిరి కొందఱు సెజ్జల, వేడిన సిద్ధులకుఁ బోలె ♦ వెలసిన వెల్లఁ. ౧౧౫౯

ఆ॥ రాజసుతులు మొదలు♦రాక్షసావళిదాఁకఁ, గొలువు సేయుచున్న♦కోడెకాండ్ర
కిందభోగ మప్పు ♦ డింపారఁ గలుగుట, వలనఁ గలుగు గెలివి ♦ కలవిలేదు.

తే॥ ఇట్టు లుల్లాసమున నున్న♦యింద్రవైరి, విభుని యెదుటికి వచ్చిన♦వేగులవుడు
కేలుమోడిచి చెవిడాసి♦మూలబలము, సమసిన విధంబు వాక్రువ్వ♦సాగినారు.

ఆ॥ వడఁకుచున్న మేలు♦వరటిన నాల్కలు, బెదరు చూపులెడఁద♦పిదపిదమనఁ
దక్కి తాఱి న త్తిఁ♦దడఁబడు పలుకులు, తోలఁక దూతలిట్లు♦పలికినారు. ౧౧౬—౭

ఆ॥ విజయశీల ! చనిన♦వేయి వెల్లువలును, రణమునందు నిలిచి♦రాము నేక
కార్ముకమున నేడు♦గడియలలో బ్రాలె, నిందు కుడుచు విందు♦లెవ్వరింక ?

చ॥ బలిమిని దేవభోగముల ♦ బ్రౌఢిగ దైత్యుల కిందు కూర్చఁగాఁ
దలఁచితి సీతలంపులు వృ ♦ థాచనె లంకను గల్గువారె యి
య్యిలఁ గల వార లౌదురు మ ♦ మెందును లేరెవరింక వీన నీ
బలముల కంతిమక్రియలు ♦ పాయక యీయెడఁ జేయఁగాఁ దగున్.

చ॥ మితి యెఱింగి పరాక యను ♦ మేయ ముదంబును పొందియున్న యా
దితిజవరేణ్యుఁ డా చరులు ♦ తెల్పిన పల్కులు విన్నయంతనే
యతిభయ దుఃఖ కోపముల ♦ నంది ప్రచండ తరోగ్ర దృష్టుల
బ్రతిమనుపోలి నిల్చి వెఱ ♦ పాఱఁగఁ గాంచుచు నుండి యవ్వలన్.

క॥ బలవంతులు నాకంటెను, పలువురు నరు నొకని ధనువు♦వలన నొకండున్
గలికమునకైన మిగులక, నలఁగిరె యిది నమ్మఁజాల♦నమ్మంజాలన్. ౧౧౬౬

చ॥ అనవిని మాల్యవంతుఁడను ♦ నయ్యది సంశయమందఁ దగ్గదే ?
పనిచిన దూతలే తసుకు ♦ పల్కుదురే ? నరుఁడొక్కఁ డిందఱిన్
దనుజుల నేలఁగూల్చు టది ♦ దబ్బఱగాదు సమస్త జీవులన్
బనిగొని కల్పవేళ బలి ♦ వారెడు రుద్రుఁడు నొక్కఁడే కదా?. ౧౧౬౭

శా॥ సంకల్పంబున సృష్టిచేసి జగముల్ ♦ సంరక్షయున్ నాశమున్
బొంకం బారఁగఁ జేయువాఁడు గుణ సం ♦ పూర్ణుండు సర్వేశ్వరుం
డింకన్ సందియమేల యీతఁడగుఁ జు ♦ మ్మీ యంచు నీతమ్మిఁ డా
తంకం బేమియులేక పల్కిన దస ♦ త్యంబౌనె ? లంకేశ్వరా ! ౧౧౬౮

ఉ॥ ప్రాణులు భోజ్యమైన యొక ♦ వస్తువు గైకొను నైజరీతి ; ని
ర్వాణము గూర్చి యన్నిటిని ♦ వహ్ని భుజించును మీఱుచో జగ
త్ప్రాణుఁడు కొండలం దృణము♦ప్రమోకులఁ ప్రాణులఁ గూలఁద్రోచు నా
ప్రాణకు నొక్క మేరగల ♦ దా వచియింపఁగ ? రాక్షసేశ్వరా ! 836

చ॥ చెలఁగుచు నింద్రభోగములఁ ♦ జెందిన కాలము కద్దు తత్పితుల్
తొలఁగిసదంట నిక్కమున ♦ దూరముగాదు ప్రతిక్రియా విధుల్
గలుగవు నీకునై లయము ♦ గాంచిరి బంధులు శిష్టవర్గముల్
మెలఁగెడి ప్రోవఁ బొమ్మనుడు ♦ మిక్కిలి కిన్క నిశాటరాజనున్. 832

శా॥ సౌమిత్రిం దెగటార్చితిం గలన నా ♦ శక్తిం బ్రయోగించి దు
ర్వ్యామోహంబున మగ్నుఁడై సమసెదున్ ♦ రాముండు శాఖామృగ
స్తోమంబుల్ నళియించు మూలబలముల్ ♦ శుష్కింపనీ యూడనీ
యేమైనం బనియేమి ? గెల్చు తుది నా ♦ దే యయ్యె నిన్నాళ్లకున్.

ఉ॥ తోషితదైత్య హృచ్ఛళి విధుంతుదు నట్టలు చారుఁడొక్కఁ డు
ద్దోషముతోడ మోఁకరిలి ♦ కొంకుచు వాయు కుమారకుండు ది
వ్యౌషధులోలిఁ దెచ్చి పొలు ♦ పొందఁగ నీయఁగ లక్ష్మణుండు త
ద్దోషజ శక్తి లేచెఁ దెలి ♦ విం గొనినారలు వానరోత్తముల్ 832

తే॥ అనుడు నమ్మిక పెనుసంది♦యంబు కలఁప, గోపురము మీఁదికిం జని♦దాపుగించు
సైన్యనాశంబు సత్యంబు♦సరగఁ గాంచె, వాడు కన్నులతో మది♦నూఁడుచుండ.

క॥ పోరున మరణించిన యా, వీరుల వనితలు సభాస్ప♦వీక్షణ లగుచున్
బోరున విలపించెడు దీ, నా రావము శ్రవము లగల♦నాతఁడు వినియె. 832

తే॥ ద్విరదముల నీడ్చుకొని పెను♦దరుల నొరసి, యేగు రక్తనదులలోన♦నీఁదులాడు
చుండు శాకినీ డాకినీ♦మండలులను, గుండె లగలంగ దశకంధ♦రుండు గాంచె.

తే॥ జంబుకంబుల రవము రా♦గంబుగాఁగ, భూత కరతలధ్వని తా♦ళములుగ రామ
బాణ నిహత కబంధముల్♦ప్రాణమున్న, నటుల పోల్కి నటించుచుం♦డుటను కాంచె.

చ॥ కవిసి పిశాచముల్ పతుల ♦ గాయములం దమ కేలు చొన్పి క్రొం
గవుచును వెల్కి నీడ్చుటను ♦ కాంచి రుషాభర చిత్తలై సతుల్
దివిభువి దిక్కులం దతివి ♦ దెత్తుల గ్రుడ్లను తీయుచుంట దా
నవకుల సార్వభౌముఁడు మ ♦ నంబు దిగాలనఁ గాంచెఁగన్నులన్.

శా॥ జాతీయంబులఁ బోలి లెక్కకును హే ♦ చ్చై యొప్పు రామాస్త్ర నం
జాత ప్రస్ఫుట దైత్యరక్తముఁ బిశా ♦ చశ్రేణి యుప్పొంగి యా
భూతిం ప్రాపుచుఁ గ్రక్కపోల్కిఁ దనకున్ ♦ మొగ్గైన వీచీముఖ
స్ఫీతిన్ ముందుగఁ ద్రోచు నాజలధిఁ గాం ♦ చెన్ రావణుం డయ్యెడన్.

సీ॥ దెసలు బీటలు వాఱఁ♦దివిరి మహోగ్రనా, దము సేయు కపి సము♦దయము గాంచెఁ
గువలయ మడఁగఁ♦ద్రొక్కుచున ర్తనము సేయు, దైత్య కబంధ బృం♦దంబుఁజూచెఁ
దనభీతి పొలివోవఁ ♦ గనులు పెద్దవి చేసి, కొన్న నిలింపుల ♦ గుంపు గనియె
గుండెలు పగుల నా ♦ క్రోశించి గోపుర, మందుండి వివశుఁడై ♦ క్రిందఁ బడియెఁ
తే॥ బిదప నట్టహాసంబుతోఁ బెదవులెండఁ, గినుకతో మిసుంగుటు లేచు♦కనులతోడ
కలుష హృదయంబుతో వచ్చి♦కొలువుచేసె, రావణుండు సంగర జితై♦రావణుండు.

3౪. రావణ రథారోహణ పటలము. (3౫)

తే॥ చేరి లంకయందిఁక నున్న♦సేనయెంత,యంత మొత్త మాయితము సే♦యుంగఁ బనుపు
వేగ ప్రోయింపు ప్రస్థాన♦భేరి యిపుడ, యని మహోదరు వీక్షించి♦యాజ్ఞయిడియె.
తే॥ భేరి విన్న వెంటనె రణ♦శూరులైన, సేన పదునాల్గు కోటులు♦చేరె నొకట
విజనమై కళా శూన్యమై♦పేదవడియెఁ, గాఁపురము లేని పగిది లం♦కాపురమ్ము.
తే॥ ఐహికాముష్మిక ఫలంబు ♦ లందఁజేయు, పూజనము పరమేశున♦కోజఁ జేసి
కోరువారల కర్థముల్ ♦ కోరినంత, యిచ్చి రావణు డనికి నా ♦ యిత్తపడియె.
చ॥ ఝుగములతోడి నీలగిరి ♦ సంగతి వేవ్వరు భాస్వరుల్ వెలుం
గు రహిని దాల్చె ప్రహ్మ మును ♦ కోరిన యింద్రున కీయఁ దాను సం
గరమునఁ దన్ను కట్టుతఱిఁ ♦ గానకఁగఁ బుత్రున కిచ్చినట్టి వ
జ్ర రుచిరమై యభేద్యమయి ♦ రాజిలు కత్తళ ముద్ధతంబుగన్. ౧౧౮-౫
తే॥ మందరమ్మున వాసుకి♦మలసినట్లు, పొలుచు దట్టివై నడిదంబు♦వెలయఁ జెరివి
కనకగిరిఁ జుట్టి వచ్చెడు♦గ్రహములట్లు, పొనరు రతనాల కటినూత్ర♦మును ధరించి.
తే॥ గరుడి ఱెక్కలు విరిసిన ♦ కరణినొప్పు, గులుకుఁ గుచ్చెళ్లు సవరించి♦మెలికవడిన
పట్టువస్త్రంబు విచ్చిన♦పగిదిఁ దనరు, రజత ఫణినాఁగఁ జను కాసె♦రమణఁజుట్టి.
తే॥ మెఱపులంబట్టి కూర్చిన♦తెఱఁగు సింహ, సముదయంబులు గర్జించు♦చందమునను
రవళిసేయుచు శత్రుల♦చెవులు ప్రచ్చ, గజ్జెలం గూర్చు నండెలఁ♦గాళ్లఁ దాల్చి.
ఆ॥ పిడుగు నులివు విన్న ♦ బెదరు సర్పంబుల, కరణి విన్నయంత♦నరులు సురలు
వెఱచి పాఱునట్టి♦భీషణ రవమొప్పు, వీరమద్దియలను♦వెలయఁ దాల్చి. ౧౧౮-౭
తే॥ నాలుకలు చాఁచు పాములఁ♦బోలియున్న, చేతు లిరువదింటికి నఱ♦చేతులకును
వ్రేళులకును గోధాచర్మ♦విస్ఫుటంబు, లైన కవచంబులను పొలు♦పందఁ దొడిగి.
తే॥ పాఁపరాజును పోలిన♦పాశములను, భుజములం దాల్చి కరసాన♦పొనరఁ బట్టు
తఱిని రవినుండి రాలిన♦కిరణరాశి, లలిని కాంతు లొలుకు కుండ♦లములఁదాల్చి.
తే॥ బాలభానుని కిరణముల్ ♦ప్రాగ్గిరిపయి, ప్రాలుతేఱఁగున నొప్పారు♦రక్తగంధ
మలఁదినట్టి బాహులమీఁద♦నర్కుఁబోలు, కుండలంబుల కాంతులు♦నిండి పరవ.

సీ॥ చంద్రునితోడి బుట్టువుల చందంబునఁ, దారహారంబు కంధరను గాల
ద్వాదశాదిత్యులువనధిపైఁ దోఁచిన, పగిది రత్నకిరీట పంక్తి తనరఁ
బెక్కుచంద్రుల పోల్కి విలసిల్లు ముత్యాల, గొడుగులు తలలపై బెడఁగునూప
సంజ పాలికలందు శశుల నుంచినలీల, గుహవంటి నోళులఁ గోఱలొప్ప లొలుకు
తే॥ ముత్తైములు కూర్చుటం జేసి మురువు దెలుపు, నుదుటి వీరపట్టంబులు మదము
దిగ్గజమ్ములపట్టంబు తెఱఁగు దాల్చి, ముందటికిఁ బక్కలకుఁ గాంతి మొనయుచుండ.
తే॥ పొలయలుకవహియించిన పూవుఁబోండ్లు, పదములకు మొక్కని కిరీట పంక్తి కాంతి
భాస్కరుని గెల్చి మించిన పగిది నిరుల, తోరపుం గుంపులను వెలి దోలుచుండ.
తే॥ స్వర్గ మర్త్య పాతాళముల్ సగవిగెలిచి, లీలఁదాల్చిన విజయమా లికలతోడ
చెలుల దృష్టులచేఁ జాల చెలువుగులుకు, తుమ్మి పూమాల యురమున నెమ్మిఁదాల్చి.
తే॥ పుడికి నగడితగా నున్న శరధి యిసుక, కాలమును మీనములు విద్య కలిమి యుపమ
పడవు పంచభూతమ్ములు చెడినఁ జెడని, యళముఁ బోలిన తూణీర మమరఁదాల్చి.
తే॥ఒక్కమొగిమూఁడులోకంబు లెక్కనవ, హింపఁగలయదితురగరా హిత్యమయ్యు
తలఁపు మాత్రానఁ బోవంగఁ దగిన తేరు, రమ్మనిన యంతవచ్చి యగ్రమున నిలిచె.

చ॥ అమృతముతోడఁ బుట్టినవి యర్క జవాశ్వ కులంబులోని వం
గముగ మరుత్తుచే బడబ గర్భమునం జనియించినట్టి వ
భ్రమున జలంబునం దనల వాయు పథంబులఁ బోవునట్టి వొ
చ్చెము గనరాని యశ్వములు చెల్వుగవేయి రథంబు లాగఁగన్.

సీ॥ కనక దిగ్గజ కంఠ ఘంటికా నిభములౌ, గంటలు వేకోట్లు గలిగినయది
అండంబులను విక్ర యమునకుఁ గొనఁజాలు, వెలలేని మణులచే వెలసినయది
మునులు సురలు యుద్ధ మున నోడువార లొ, సంగు కైదువుల నె సంగినయది
శూలి శూలంబు విష్ణుని చుట్టుకైదువు, విఱిగిన విఱుగని యొఱపుగలది
తే॥ విబుధులేనియు నూహించి విస్తరింప, లేని శిల్ప నైపుణిచే వె లింగినయది
సత్యముంబోలె మహిమకుఁ జాలినయది, విజయలక్ష్మికి నిలయ మా విభుని తేరు
తే॥ అట్టితేరిని వలగొని యసుర విభుఁడు, శాస్త్రరీతి నర్చించి యా చక కదంబ
మునకుఁ దృప్తి యా త్రాదాన మొనరఁజేసి, వంది మాగధుల్ సేవింప నందుచేరె.
తే॥ ఎదల దార్ఢ్యంబుగొనియున్న యింద్రముఖ్యు, లప్పు డదిగనిచాంచల్య మందినారు
ఇంద్రియములు గెల్చిన తాప సేంద్రులును స, మస్త జీవులు భీతిల్లి మలఁగినారు.

చ॥ సమరము సేయఁబూనితిని సర్వజగంబులు మెచ్చ నేటి కు
త్క్రమణము తప్పదింక రఘు రామునకో మఱి నాకొ ? ధారణిఁ
కుమిలి నశించుచెల్వ బుపి కూఁతురొ ? యమ్మయుకూఁతురో ? యటం
చమలిన మేఘభీషణ మ హాధ్వని రావణుఁ డాడె నత్తఱిఁ. ౧౨౦౦

సీ॥ పదికుత్తుకల మీఁదఁబదితలల్ బొమిడిక, ములతోడ రవుల చొ♦ప్పున వెలుంగ
నిరువది హస్తంబు♦లిరువది క్రైదువు, లలరంగఁ దాల్చి ని♦శ్చలత నెసఁగ
భూజనంబులు స్వర్గ♦మునవారు భీతిలఁ, బెకలి నభంబు చీ♦లికలుగాఁగ
శైలముల్ వగులంగ♦నేల బీటలు వాఱి, సూర్యుండు తన గతి♦సూటిదప్పఁ
తే॥ జంద్రుఁడమృతంబు చిందించి♦స్రగ్గి కుంద, వేలుపుల విమానంబులు♦వ్రీలి కూల
సింహానాదంబు గావించె♦సిద్ధ సాధ్య, గణము బెదరంగ నా జగ♦త్కంటకుండు.
క॥ ఘోర రణము గలిగినదను, ధీరతతో శింజినీ రు♦తిం గావించెన్
మీఱిన భయమున ఖేచర, దారలు దమ సూత్రములను♦తడవికొనంగన్.
సీ॥ ఇన శశాంకులు చలి♦యించెడు తెఱఁగు చూ, పించు పాథోరాశి♦మించిపొంగఁ
గల చరాచరములు♦గందరగోళంబు, నొంద ననంతుండు♦కుంది కుమిలి
శిరములు వే విది♦ర్చికొని భూమికి లేచి, వచ్చెనా నసురారి♦వచ్చె ననికిఁ
గన్నులు బడబాగ్ని♦కంఱె మిక్కిలి గ్రాల, వచ్చిన రావణు♦వైనమునకు
తే॥ ప్రాణివర్గంబు కలఁత ని♦ర్జరుల చింత, పర్వతావనీ గగన వి♦భ్రమణ రీతి
జలధి చలనంబు రవి సుతా♦దులు గ్రహించి, యేమి కారణమని శంక♦నెనసినారు.
తే॥ అండగోళమే పగిలిన♦దనఁగఁ దోఁచు, గొప్పళబ్దంబు తడఁబాటు♦కొంప లెరియు
కాలమునఁబుట్టు కలఁతయుఁ♦గలిగెననుచుఁ, గతము నెఱుఁగక లేచెన♦క్కపిచయంబు.
తే॥ సాగరములును శైలముల్♦జలదములును, స్వర్ణగిరియును నభమున♦జరుగు కరణిఁ
దోఁపఁ దేరెక్కి బంతి కు♦త్తుకల వాఁడు, బలముతో వచ్చు నాకల♦కలము గనిరి.

మ॥ కని భూనాయక లెమ్మొలెమ్మొ దనుజ ♦ శ్లాఘ్యాపాలవర్యుండు తా
ననిసేయం దమకించి వచ్చెఁ దన సై ♦ న్యాగ్రీయ భాగంబు డా
సెను శాఖామృగముల్ భయంబునఁ జలిం ♦ చెఁ వేలుపుల్ తెల్వి మా
లిన వారైరని య వ్విభీషణుఁడు తె ♦ ల్పెఁ రామ భూజానికిన్.

3౫. రామ రథారోహణ పటలము. (౨౭)

మ॥ కరముల్ మోడిచి నోళులెండఁ దనువుల్ ♦ కంపింప బెగ్గిల్లుచున్
వెరఁ దబ్బిబ్బును పొందు కీళచయముల్ ♦ వీక్షించి రాముండిఁకన్
వెరఁగుం బొందకుఁడంచు లేచె విబుధుల్ ♦ వేఁడంగ దుగ్ధాబ్ధిపై
నురగేశానుని సెజ్జ వీడు తఱి ను ♦ ద్యోతించు చందంబునన్. ౧౨౦౭
ఉ॥ లేచి కృతాంతు వాలమును ♦ లిక్కిగఁదెల్పు నరాజిఁ జెక్కి నా
ఖేచరపాళికిన్ భువన ♦ కీర్తిత పూతకు సీతకున్ నదా
యేచు మహార్తియున్ జలధి ♦ నీఁదఁగఁ దెప్ప లభించె నేఁటికిన్
జూచుచు నుండుఁడీ రణము ♦ శోభిలు పద్ధతి యంచుఁ బల్కుచున్.

ఉ॥ రాముని దేహముఁ గవచ ♦ రాజము గప్పినదంచుఁ జెప్పఁగా
నేమిఫలంబు? భావమున ♦ నెంచిన మాత్ర సమస్త వస్తువుల్
రామునిచేరు వేఱొకటి ♦ రాముఁడు లేనిది లేదు సర్వముఁ
రామఁడె కాఁగఁ గంకటము ♦ రాముఁడు కాదొకొ మాటలేటికిఁ?

తే॥ హస్తములకు నంగుళులకు♦నమరఁ గవచ, ములను తొడిగి జగమ్ములఁ♦గలుగు ద్రవ్య
ముల విధంబున మితిలేని♦యలుఁగులు గల, శరధి వీఁపునఁ దాల్చె దా♦శరథి యపుడు.

ఉ॥ నిర్జరులార! సంగరము♦నేఁటికిఁ బూర్తిని చెందు మీకు నా
దుర్జనుచే భయంబు నిఁక♦దోరెను రాక్షసు నోర్వఁ గయ్యపుం
గర్జునందు రామఁ డెస ♦ కంబున నుండఁగ మీరథంబు నిం
దూర్జిత సత్త్వఁ డాతనికి♦నొప్పుగ నంచు భవుండు తెల్పఁగఁ. ౯౩౧

చ॥ సురలును సమ్మతింప బల ♦ సూదనుఁ డయ్యెడ నారథంబు శ్రీ
వరునకు నాలయంబుగను ♦ భక్తి నొనర్చెదనంచు మాతలిఁ
బరఁగ నలంకృతుల్ సలిపి ♦ వైళమ తెమ్మనఁ దెచ్చె నాతఁడుఁ
బరమ శివుండు బ్రహ్మయును ♦ భావములం బ్రమదంబు నొందఁగఁ.

సీ॥ చందురు బింబంబు♦క్రింది పఱపుగాఁగ, నున్న చందంబున♦నుల్లసిల్లి
కులపర్వతముల యు♦క్కును గల శిఖరంబు, తక్కు నంగంబులు♦ద్రఢిమగలిగి
వర్షర్తు మాస ది♦వారాత్ర భూత భ, విష్య త్కృతాంగ నం♦వితతినొప్పి
తారకాహార యు♦క్తంబయి యష్ట మహా నాగ పాశ సం♦దానితమయి

తే॥ దెసలె ప్రక్కలుగా మేఘు♦వినరమే ప, తాకలుగఁ బంచభూత స♦త్త్వంబు నమరి
ప్రళయ జలధి ఘోష మె నేమి♦రవముగాఁగ, నడరు నింద్రుని తేరు పు♦ణ్యములసాగు.

సీ॥ నలువ పుట్టిన విష్ణు♦నాభి పద్మంబును, బోలిన నాణెంపు♦మొగ్గ లమరి
జగదుదరుని శేష♦శయ్య యంతటి పఱ, పంది వేదంబులు♦యజ్ఞములును
సాగరంబులు కుల♦శైలముల్ భువనముల్, ప్రేతాగ్నులును పంచ♦భూతములును
తపము లింద్రియములు♦దశదిశల్ రేయియుఁ, బగలు గుఱాలుగాఁ♦బరిఢవిల్లి

తే॥ నిలుచు తేరిని కని ప్రమొక్కి♦నిర్జరాలి, ప్రభుని యాజ్ఞను వచ్చితి♦రామ విభున
కని జయము గూర్చి మమ్మును♦మనువు మనుచుఁ, బ్రబలములు చల్లి పూజించి♦పంపిరంత.

చ॥ మాతలి చోదితంబయి వి♦మాన పథంబున నుండి కర్మ సం
ఘాత విరోధి జ్ఞానమనఁ ♦ గాలుచుఁ జిత్తముఁబోలి వేగ వి
ఖ్యాతి యెసంగు తేరు వడి ♦ గాఁ బఱతెంచి మహీజ చిత్త కం
జాత దినేశు నన్నిధిని ♦ చయ్యన వ్రాలె ఖగేంద్రు కైవడిఁ.

ఉ॥ అర్యము తేరుగాదు విల ♦ యానల కాంతియుఁగాదు భూమిభృ
ద్వర్యము గాదజాదుల న ♦ వ్వారణ మోయు విమానమే మొ? యే

కార్యముపొంచె నేరు కడఁ♦కం డగ నంపి రెవండవీవు? ప్ర
చుర్యము గాఁగఁ దెల్పుమనఁ ♦ జోదకుఁ డార్యున కంత నిట్లనున్.
ఉ॥ ఓమహనీయ భాస్కర కు ♦ లోదధి సోమ! గుణాభిరామ! శ్రీ
రామ! నిశాచరాన్వయ వి ♦ రామ! పురారియు ధాత తొల్లి సు
ప్రామున కిచ్చి రీ రథము ♦ దార్ఢ్యముచే జగమెల్ల మోచు ను
ద్దామ జవంబు నొందినది ♦ దాశరథీ! విహరింపు దీనిపై. ౧౨౧౨

సీ॥ కామ రూపంబును♦కామ సంచారంబు, గలయది వెన్నుని♦కడుపువంటి
పఱపయి నీతూపు♦వడిగల్గి యెద గాలి, కనులను మ్రింగఁ జా♦లినది దివియు
భువియను భేదంబు♦పొరయని దగ్గిని, జలమునందును పోవఁ ♦ జాలినయది
సాగరంబులు భూమి♦జగములు స్థితులలో, మార్పొందు నట్లిది♦మాఱకుండు
తే॥ నలువ చిలువ తాలుపు వేలు ♦ పులును మునులు, శ్రద్ధమెయిఁ దెల్ప మఘవుండు ♦
సాంద్రభక్తిఁ
బంపె నిందెక్కి నీ పగ♦వాని గెలుమ, యనుచు నళ్వ హృదయ చణుఁ♦డొనరఁ బలుక.

మ॥ దనుజాధీశ్వరు మాయయో యనుచుఁ జి♦త్తంబందు సీతేశ్వరుం
డనుమానింపఁగ రథ్యముల్ నిగమ వా ♦ క్యశ్రేణిఁ బ్రార్థించి యా
తని వాక్యంబుల నమ్మఁడీ యితఁడు వృ♦త్రద్వేషి మోఢ్యుండు నీ
యనుజన్మంబలె నుండు మాతలిచుమీ ♦ యంచుం బళంసింపఁగన్.

మ॥ అనుజుండున్ హనుమ ద్విభీషణులు స ♦ త్యంబిద్ది నిశ్శంకమా
నన దుష్కర్మము లెండ సత్కృతులు స ♦ మ్యగ్గీతి మిట్టాడఁ బొ
ల్పున నవ్వేల్పుల కేలు మోడ్పు లెసఁగన్ ♦ భూదారుఁ డాతేరు మె
ల్పున నారోహణ మాచరించె జగముల్ ♦ మోదంబునం బొందఁగన్.

3౬. రావణ వధ పటలము. (౨౫3)

భుజంగప్రయాతము॥

జగద్వీరుఁడౌ రామ♦చంద్రుండు ప్రీతిన్, నగరాతి తేరెక్కి♦నం గాంచి దివ్యుల్
ఖగాధీశ్వరు న్మాని♦కాకుత్స్థుపై నా, శుగాత్మాంశు పైనింబ♦నూనాలి చల్లన్.
ఆ॥ తేరు నడచుఁగాక ♦ దివ్యుల బలములు, రాముఁ జెందుఁగాక ♦ రావణుండు
చచ్చుఁగాక దనుజ ♦ జాయ లేడ్తురుగాక, యనుచు నమరవర్య ♦ లాడుచుండ.
ఉ॥ రాముఁడు తేరిపైఁ గదలె ♦ రావణుఁ డయ్యది గాంచి మండి సు
ప్రాముని మీఁది కిక్కసు ర ♦ దంబులు గీటుచుఁ దేరు సంగరో
ద్దామని మీఁదికిం జన న ♦ దల్చుచు సారథి రేపి ఘోర సం
గ్రామము సేయు కోర్కి తన ♦ రథ బఱపించెను గాలికైవడిన్. ౧౨౧౩

ఉ॥ ఇచ్చిరి తేరు వేల్పులు ది ♦ నేశ కులేశున కింక రాముఁడే
వచ్చు దశాస్యునంచు మును♦పాతిన కీశులు ధీరచిత్తులై
వచ్చి గిరీంద్రముల్ శిలలు ♦ వైచిరి రావణుమీఁద నాతఁడుఁ
జెచ్చెర వానిఁద్రుంచి యొక ♦ సింహరవం బొనరించు నంతటఁ.

చ॥ చెవులను చిల్లు లేర్పడఁగ ♦ శింజిని రావము సింహనాదముల్
దవులఁగ శంఖ దుందుభి మృ ♦ దంగ రవంబులు కాహళ ధ్వనుల్
వివిధములైన గర్జనలు ♦ వెల్వడ దిక్కులతో నజాండమే
పవిలిన చందమై స్వనము♦పర్వె జగంబులు చేష్ట దక్కఁగన్. ౧౨౨౫

తే॥ మాతలిం గాంచి రాముండు♦మహిత చరిత! యుత్సహించిన శాత్రవో♦ద్యోగవిధము
నదను నాయభిప్రాయంబు♦నల్ల నెఱిఁగి, తేరు నడవ్వుదు గాకని♦ తెలుప నతఁడు.

ఉ॥ నీతలఁగ్రక్కు దురంగముల ♦ నేర్పును శత్రుల చిత్తముఁ రణ
స్థితియుఁ దారతమ్యమును ♦ సంకటపాటనుకూలపాటు మీ
నీతియుఁ బట్టుపట్టు గమ ♦ నించి చరించినఁగాక నాదు వి
ద్యాతిశయంబు సార్థమగు ♦ నాఁ యని తృప్తుని చేసె రాఘవున్.

తే॥ ఇంద్ర రథముపై రాఘవుఁ♦డేగుదెంచె, నిరువురకు మీకు ఘోరసం♦గరము జరగు
నేను సాక్షినై యుండంగ♦నేల? యేమి, యాజ్ఞయని మహోదరుఁడు ద♦శాస్యు నడిగె.

ఉ॥ సింగము దంతిపై కుఱుకు ♦ చెల్వున దూఁకెద రాము మీఁదికిఁ
బొంగడఁగించెదఁ సురల ♦ పొంగును క్రుంగఁగ నీవు లక్ష్మణుం
సంగరమం దెదిర్చిన ని ♦ జంబుగ నాకు జయం బొసంగు దా
యంగునఁ జెంగనీక తెగ♦టార్చుము వాని ననంగ నాతఁడున్. ౧౨౨౯

—: రామునిచే మహోదరుండు కూలుట :—

చ॥ మరలి మహోదరుండు చను ♦ మార్గమునం దెదురైన రామ భూ
వరుఁగని యీనృపాలకుని ♦ పైకి రథంబును పోవనిమ్మనఁ
దెరవరియైన సారథియు ♦ వీఱిడియై చననేల? పంక్తి కం
ధరు లొక వేవురై చనిన ♦ దాశరథిం జెనకంగ నేర్తురే? ౧౨౩౦

ఉ॥ వాని గభీర ధైర్యమును ♦ వాసి ముఖస్థితి నుంత కాంచుచో
వానిఁ దొలంగిపోవుటయె ♦ వారని క్షేమ పథంబు నావుడున్
వాని మహోదరుండు గని ♦ ప్రల్లద మాడెద వోరి నాదు కో
పానకుఁ బాత్రమై బ్రదికి ♦ బట్టయుఁ గట్టిదవే దురాత్మకా! ౧౨౩౧

ఉ॥ నీదగు కుత్తుకం గొఱికి ♦ నెత్తురు ద్రావిన దోసమున్నదే?
పైదలిఁ భోలువాఁడవని ♦ పల్కిన వాఁడుఁ గిచుకుక్క నాక సీ

తా దయితుం గుఱించి యుర ♦ దంబును తోలెను వారికయ్యెడ్ల
మోదన ఖేదనమ్ములుగ ♦ ముమ్మరమైన దురంబు సంధిలెన్. ౧౨౩౨

తే॥ వారువంబులు తేరులు♦వారణములు, వీరభటులును గలసైన్య♦వారిరాశి
రామశర బడబా వహ్ని♦(గావిపై చెఁ,(దుటి మహోదరుఁ డొంటియై♦దొరయ నిలిచె.
తే॥ ధ్వజముపైఁ దేరిపై వాగె♦పట్టియున్న, యోధపై వాఁడు సాయక♦పూర మొదవఁ
జేసి దిక్కులు వ్రీల గ♦ర్జించె రామ, విభుఁడు మందహాసంబు గా♦వించె సరవి.

చ॥ భవ నముఁడొక్క బాణమున ♦ వాని శరాసముఁ (దుంచి రెంటిచేఁ
గనచముఁ జించి వెంట భుజ♦గంబులఁ బోలిన కేలుఁ (దెంచి దా
దవులఁ బడంగఁ దచ్ఛిరము ♦ దారుణరీతిగ ను త్తరించె దా
నవుని తలంపు లొండయిన ♦ నాశిల వేఱొకటయ్యె నయ్యెడన్. ౧౨౩౩

పంచచా॥ మహోదరుండు (తెవ్వఁ గాంచి ♦ మానవాదుఁ డుగ్రుఁడై
యహోయటంచుఁ దేరు ద్రోల ♦ నాజ్ఞచేయ రాఘవుం
డొహో సమస్తసేన చావ ♦ కున్న వాఁడు లొంగడం
చుహూకృతిం భజించునంత ♦ నుత్తరించె వారలన్. ౧౨౩౪

సీ॥ అత్తఱిఁ గలిగె లం♦కాధినాథునకు ను, త్పాతశకునముల్ గొన్నియు♦ల్సాహమడఁగ
నఁడంబులను ముంచు♦నట్టు లుప్పొంగెడు, వననిధు లెల్లను♦వట్టిపోవఁ
జండవాయువు వీవఁ♦జలియించు పర్వత, సరణి నా నెడమభు♦జంబు లదరెఁ
బిడుగులు రాలెను♦భీకరంబుగ రక్త, వర్షంబు గురిసె వా♦ర్వములు వడఁకె

తే॥ (ప్రభలు దక్కిన సూర్యుని♦పరిధి చుట్టె, నాల్క లెండెను వింటికో♦నలును విఱిగెఁ
బుష్పమాలిక లందుండి♦పొలచు వీచె, గృధ్రములు (వాలె వీణె చె♦క్కియము మ్రోఁత.
తే॥ తురగముల కన్ను లందుండి♦తొఱఁగె నీరు, కరులు బురదలో దిగఁబడు♦కరణి నొందె
మనుజులా గెల్చు వారని♦దనుజ విభుఁడు, వాని లెక్కింపఁడయ్యె గ♦ర్వంబు కలిమి.
తే॥ విలయ వాయువుచే జగ♦ద్వీథియందు, గలుగు వస్తువుల్ చెదరిన♦కరణి దనుజ
వరుని రథవేగమునకు వా♦నరులు చెదరి, విమతులై భీతిగొని (తోప♦విడిచినారు.

సీ॥ కర్మంబు జ్ఞానంబు♦కరణి నవిద్యయు, విద్యయు శేషుండు ♦ విహగరాజు
రాతియుఁ బవలు హి♦రణ్యకశిపు నృసిం, హులఁబోలె దిగ్గజ♦యుగళి యట్లు
ఎవఁ డాదిదేవుఁ డం♦చెదిరించి పోరిన, రుద్రాచ్యుతుల తేన♦రోషమడర
దశకంధరుండును♦దశరథసూనుండు, రణరంగమున మహా♦రంభులైరి

తే॥ కాంచుచున్నట్టి రుద్ర వి♦రించులకును, కరతలంబులు మిక్కిలి♦కంప మొంద
రావణుఁడు శంఖ మొత్తె ని♦ర్జరులు బెగడ, రాముఁడును పాంచజన్యంబు♦రమణనూఁదెం.
తే॥ శ్రీశు వంచాయుధంబులు♦సేవసేయఁ, గోరి రాముని సన్నిధిఁ♦గొఅలి నిలిచె
వేదములు తన్నె ఱుంగని♦విధిని రామ, చంద్రవిభుఁడును వానిఁగాం♦చకయ యుండెఁ.

తే॥ దిక్కులునుజలధులుధరి♦త్రియునభంబు, కులమహీధ్రములు బహ్మాండ♦గోళమదర
దాశరథికి సారథియయి♦తనరుచున్న, మాతలియు నింద్రు చింద మి♦మ్మడిగనొ త్తె

తే॥ రావణుఁడు వడినేయు నా♦రాచ వితతి, సోకుటకు మున్నె ఖేచర♦శ్రీకటాక్ష
చయ మనంతమై శ్రీరామ♦చంద్ర విభుని, భుజయుగళి సోఁకె నేమి కాఁ♦బోవు ననుచు.

క॥ ఇరు రథములందు పూన్చిన, తురగములు పరస్పరంబు♦తూఁకొని లోకో
త్కరముల మింగం జాలిన, సరభస కోపమునఁ జూచె♦సకిలింతలతోఁ. ౧౨౪౪

క॥ దానవ నాథుని వీణా, గాన చణతఁ దెలుపు క్రమ♦కలిత ధ్వజమున్
మానవనాథుని తేరునఁ, బూనుచు నింద్రధ్వజంబుఁ♦బొరిపొరి మోఁదెఁ.

క॥ దనుజవిభు శింజినీధ్వని, వననిధి సప్తకముఁ గలఁచి♦వైచినయది య
మ్మనుజ విభుని జ్యానినదము, వనజభవాండములఁ గలఁచి♦వైచెను తోడ్తోఁ.

క॥ హనుమంతుఁ డాదిగాఁ గల, వనచరు లెది సేయుటకును♦పాల్పోవక నె
గ్గొనిన యూరక నిశ్చేష్టత, గొని చూచుచునుండి వారి♦ఘోర రణంబున్.

క॥ వెరఁగంది విబుధ వరులె, వ్వరు గెల్తురో యనుచు నెఱుఁగ ♦ వలను పడక ని
బ్భరము చెడి యిందు నందుం, దిరుగుచు మీఁదెఱుఁగలేక ♦ తెరలిరి భీతిన్.

తే॥ రామ శరము లంబరమున♦రాణనిండ, వేలుపులు చల్లుచుండిన♦విరులచే న
లంకృతంబులై రాజిల్లు ♦ లలినితోఁచె, దుష్టులకుఁ దోడుపడునట్టి♦తుచ్ఛ లెవరు?

తే॥ వీరశేఖరుఁడగు రామ♦విభుని ధనువు, పరులు తాఁకఁగ లేని రా♦వణుని ధనువు
మింట నింద్ర చాపద్వయి♦మెఱసి యెదిరి, నిలుచు చందాన మిఱుమిట్లు♦గొలుపుచుండెఁ.

తే॥ నాఁడు లంకాధినాథుం డొ♦నర్చినట్టి, శింజినీ రావమును గొప్ప♦సింహారవము
నేఁటికిం దెల్పుఁ బో యను♦నియతినొంది, జలదములు జలధులును ఘో♦షణము నించు.

తే॥ దనుజనాథుని తీక్ష్ణంపుఁ♦గనులనుండి, చెదరి వెలువడి మిడుఁగుఱుల్ ♦చిటపటమని
నింగి కెగయంగ నందుండు♦నీరదములు, కరఁగి పలపల రాలెను♦ధరణిమీఁద.

తే॥ కలఁగె దిక్కులు జలధులు♦కలఁగె సురల, కాలు గేలును కలఁగె లం♦కయుఁ గలంగె
కలఁగ దయ్యెను రాముని♦కడఁక నుంత, రావణుని యట్టహాస దు♦ర్మలితచేష్ట.

తే॥ ధరణియందును మిఱుపులు♦పరవునట్లు, జలదములనుండి పిడుగులు♦జాఱునట్లు
కదనమున వైచు కైదువుల్♦కాంతి చయము, ప్రక్కలం జొరఁ బలపల♦రాలుచుండెఁ.

—: రామ రావణ సమరము :—

తే॥ విల్లుగొని చంపఁ గోరక♦తల్లడిల్ల, రాము రథముతోఁ బైకెత్తి♦బమయఁద్రిప్పి
భూమిపై మోఁదిమోఁది చం♦పుదునటంచు, దలఁచుఁబదరు నిదానించు♦దళముఖుండు.

క॥ మెఱపులవలె దళ దిశలన్, మెఱయుచు వడినేగు సెలల♦మెలపునఁ దేరిం
బరియలుగఁ జేసి వీనిం, జెఱగొందున యని తలంచుఁ♦జిత్తములోనన్. ౧౨౪౯

తే॥ పదరుచున్న మనస్సునఁ♦గొదరుచున్న, కనలు మిడుఁగుఱు ల్లేచెడు♦కనుల చూపు
లొలయ దనుజనాథుఁడు విల్లు♦వెలయ వంచి, పెక్కు మార్గణముల నేసి♦విన్నగప్పెం.

క॥ ఉఱుముల నిప్పులవలె జము, నెఱిఁకుల నాటినవి సురల♦నియమంబులఁ బెం
పఱఁ జేసినవి ఫణీంద్రుని, యొఱవుం బోలిన శరమ్ము♦లుక్కఱి నేసెన్.

క॥ మేగువును తొలిచి యంతన్, వారక యండములఁ జీల్చి♦పైకొను నంచా
ధ్వోరణి సుర లనుకొన్నవి, శ్రీరాముఁడు చెంగనీక♦చెలగె న్నడుమన్.

తే॥ బలయుతుని పని దుమ్మర్మ♦ఫలముచేత, నడుమఁ జెడినట్లు లంకాధి♦నాథు విశిఖ
వితతి నడుమన విఱుగంగ♦వినుగులేక, విలయ జలదంబు లలి శర♦వృష్టి గురిసె.

తే॥ కప్పె మింటిని దిక్కులఁ♦గప్పె గిరులఁ, గప్పెఁ గన్నులఁ గప్పెను♦కడలిఁ గప్పెఁ
బుడమిఁ గప్పె విజ్ఞానుల♦బుద్ధిఁగప్పె, నిరులు గప్పె ఖేచరులకు♦మరులు గప్పె.

తే॥ కాలగళుఁడు దక్కఁగఁ బెరల్♦కనులు మూసి, కొనిరి వజ్రభిన్నములగు♦కుధర సమితి
వ్రీలి చెదరుక్రేవడి వాన♦రాలి చెదరె, నపని విభుఁడు వారల భీతి♦నడఁపనెంచె.

క! రామ ధనుర్ముక్త శర, స్తోమమ్ములు పరఁగు టీవి♦తోయము పెరిఁగెన్
గామి దనుజ శరములు దు, ష్కామ కృతఫలంబు వోలెఁ♦గడపడి సమసెన్.

క॥ త్రుటిలో లక్షుల కొలఁదిగ, బటుతర శరములను విడిచెఁ♦బలలాశి యటం
దటుకున నడుమన విఱిచెను, చటులోద్ధత విశిఖ తతుల♦జలజాక్షుండున్. ౧౨౬౮

క॥ చండ సమర దక్షుండగు, గండఁడు రావణుఁడు ముసల♦ఖడ్గ ఘనగదా
దండ పరశు శూలాదులఁ, దండంబులు గాఁగఁ బఱపె♦దాశరథిపయిన్. ౧౨౬౯

క॥ మేఘ శ్యామల దేహు న, మోఘ శరము లొక్కటొకటి♦మొన వేయింటిన్
బ్రాఘోష మొనర విఱిచెను, శ్లాఘించుచు సురలు కరత♦లంబులఁ జఱవన్. ౧౨౭౦

ఆ॥ ఇట్లు పోరు సమత♦నెనయుచుండఁగ రేఁగి, యాఁకు పోటు గొన్న♦యేన్గు భంగిఁ
బంక్తిముఖుఁడు పట్టి♦పదికేలఁ బది విండ్లు, పదులు పదులుగాఁగఁ♦బఱపె సెలలు.

ఆ॥ రామ విశిఖ తతులు♦రావణ సాయక, తండ మెల్ల యెడల♦నిండుకతనఁ
బోరుగాంచు పంచ♦భూతంబు లాదిగాఁ, బ్రమదపాటు గగురు♦పాటు మానె

తే॥ అత్తఱిని దశకంఠుని♦స్యందనంబు, మందర మ్మొ మూరుతి తెచ్చు♦మందు మలయు
మొగిఁ ద్రిపురములో గంధర్వ♦నగర మొక్కొ, యనఁగ వ్యోమ పథంబున♦నలరినిలిచె

తే॥ తేరిపై మింట దనుజుండు♦తెఱపిలేని, బాణవర్షము గురియింపఁ♦బద్మమిత్ర
కులుఁడు చూచుచుండఁగనే♦కోతిమూఁక, చచ్చి చావక తెరలు ద♦శం భజించె

తే॥ రాముఁ డదిగని మనసేన♦వ్రమ్మలుచుండె, నింక నాలసించినఁ గార్య♦మిమ్మొదప్పు
వాని మకుట మస్తకముల♦వసుధఁ గూల్తుఁ, దేరు మింటి కరుగనిమ్ము♦సారథి! యన.

తే॥ చిత్తమని మాతలియు నట్లు♦చేయునంత, నలఘు రథమును చంద్ర మండలముపైకి
వచ్చు నినమండలము ఓలె♦వచ్చినిలిచెఁ, దేరు తేరెదురై చుట్టు♦దిక్కులందు.

తే॥ వారిదంబులు దెసలకుఁ♦బాఱిపోయె, రిక్కలును పలపల మని♦యుక్కిరాలె
శైలశిఖరము ల్వీఱిగె దా♦శరథి రథము, రావణ రథంబుఁ జుట్టు నా♦రభసమందు.

తే॥ తిరుగు నిలుచుఁబై కెక్కును♦దిగును తగ్గు, దాపలించి వలపలించి♦దాఁటుచుండ
నద్రి కూటముల్ జలధులు♦నండతండ, ములును కుమ్మరిసారె చో♦ప్పునఁ దిరిగెఁ.

తే॥ క్షణములో నెట కేనియు♦జరుగుచున్న, రథములం గాంచి సుర లది♦రాము నరద
మిద్ది రావణు రథమని♦మెఱుఁగ లేక, యొనరఁ దిరుగుచున్నవి తాఁకు♦చున్న వనిరి.

తే॥ చక్రములు తాఁకఁ, బడని ఱు♦క్కులు నిప్పు, చిందఁ గాలని శైలముల్♦చీలకుండు
దిశలు నెత్తురు గ్రక్కని♦దేహిచయము, కానరాకుండె నాయుద్ధ♦కాలమందు.

సీ॥ చూచుచున్నట్టి♦ఖేచరులును వారు, నాకలోకమున ను♦న్నార లండ్రు
చంద్రలోకంబునఁ ♦జరియించు వారండ్రు, మందర శైలంబు♦నంది రండ్రు
పాలసంద్రము మీఁదఁ♦బరఁగు వారందురు, జలధుల కవ్వల♦జరగి రండ్రు
ఉత్తర వనరాశి ♦ నున్న వా రందురు, ప్రాగ్దిశఁ జేరిన ♦ వార లండ్రు

తే॥ వారిదంబులయందున్న♦వారలండ్రు, నేఁడు లోక సంహారంబె♦నెగడునండ్రు
క్రమ్మఁబెనె తేరు లండ్రు తు♦రంగ తతులు, కావు నిక్కంబు కడనాఁటి♦గాడ్పులండ్రు.

క॥ సప్త ద్వీపములందును, సప్తగిరులయందు సప్త♦జలధులయందుఁ
సప్త జగంబులయందును, తృప్తి గొనక యనిలుఁబోలె♦దిరిగెం దేరుల్. ౧౨౮

క॥ పుడమికి వలువగ నొప్పిన, కడలులలో దీవులఁ జ♦గముల గిరుల ని
ల్లడ సొత్తులవలెఁ గైదువు, లడరిపడియె వానపోల్కి♦ననురుండేయఁ. ౧౨౯

తే॥ అవియు జగముల నలయించు♦నలవుగలిగి, మలసి రామసాయకముల♦వలననడుమఁ
దునిఁగి తునియలై ధరణిపై♦దొరలఁ గాక, వేఱుకార్యంబు గావింప♦నేరవయ్యె.

క॥ గిరులపయి శరనిధులపయి, శరదంబులపయిని సకల♦జగములలోనఁ
దిరిగిన యరదంబులు వడిఁ, దిరిగి యరిగె లంకపైకి♦దితిజులు బెగడఁ. ౧౩౧

క॥ సారథులు రేఁచి నడపిన, వారువములు సేదగొనవు♦వాడవు శ్రాంతిం
గూరవు నిలువవు మేఁతయు, గోరవు చెమరింప వడఁగి♦క్రుంగవు త్రుటియుఁ.

తే॥ భిదురకరుఁ డంపు తేరి న♦భేద్యగరిమ, వఱలు నశని కేతనమును♦పం క్తిముఖుఁడు
నిప్పు లురలెడి కన్నుల♦నెగడఁ జూచి, యర్ధ చంద్ర భల్లంబున♦నవనిఁ గూల్చె.

తే॥ ఆధ్వజంబు పిడుగువోలె♦నంబుధిఁ బడి, మునుఁగఁ గాఁచిన యినుపక♦డ్డిని జలమున
నద్ద నుడికిన వడువున♦నంబురాశి, యుడికి యింకి వట్టినయది♦యుత్కటముగ.

శా॥ నాద బ్రహ్మము కైవడిన్ సతతము♦న్నాశంబు లేకుండు శ్రీ
వైదేహీ విభు తేరి సారథిఁ దద ♦ శ్వ వ్రాతమున్ ప్రగ్వ్యభు
గ్భూదారుండు నిశాత సాయకములన్ ♦ గుప్పించి నొప్పింపఁగా
నాదిత్యాన్వయ వార్ధి సోముఁ డెడ న ♦ త్యంతాగ్రహోదగ్రుఁడై.

ఉ॥ తమ్మునిఁ వక్షమందు నిశి ♦ తమ్మగు నప్పులు నాటునాఁటి కం
దెమ్మడిఁ దాపమొందెను ప♦టిష్ఠత దైత్యుఁడు విల్లు వంచి క్రూ
రమ్మగ నారసమ్మలను ♦ క్రమ్మఁగ నేయఁగ రామచంద్రు చం
దమ్మును గానలేమిఁ బ్రమ ♦ దమ్మును వీడిరి వేల్పులయ్యెడన్ ౧౫౯

ఉ॥ క్రుంచెను కాంతు లగ్నులును ♦ కుంభిని నంచలనంబునందె స్తం
భించెను గాలి యొండినవి ♦ మేఘసమూహము లార్చి రెల్ల రా
త్రించరు లర్కచంద్రులకుఁ ♦ దెర్వులు దప్పెను దిగ్గజంబులున్
వంచెను శీర్షముల్ జగము ♦ వాడెను ఘోషము మానె నంబుధుల్.

ఉ॥ మేరువు సంచలించెను †ని ♦ మిత్తము దెల్ప విశాఖరిక్ష నం
గారకు డాక్రమించెఁ బ్లవ ♦ గ ప్రభు చంద్రుఁడు లక్ష్మణుండు సీ
తారమణున్ రహించి కను ♦ దమ్ములఁ గానమి దొడ్డ యూథపున్
జేరని దంతులట్లు వెతఁ ♦ జెందిరి కందిరి యుమ్మలించుచున్. ౧౫౭

చ॥ వనచర వర్గముం దలరి ♦ వారధి వారిధిఁ గూర్చి కట్టుచో
వనచర బృందముల్ కలఁగు ♦ వైనము నొందిరి రాముఁడంత హే
చ్చిన కినుకన్ నిశాత శర ♦ చిత్ర మహోత్కట వృష్టిఁ జేసి యా
దనుజుని సాయకంబుల వి ♦ దారణ చేసి వెలింగి యయ్యెడన్. ౧౫౮

చ॥ అమరులు నుల్లసిల్లఁ బ్లవ ♦ గావలి మోదిల జ్ఞానతత్త్వ వి
త్తమగు ధరాత్మజా విభుఁడు ♦ దానవనాథుని కేలనున్న చా
పములఁ బదింటిఁ దున్కలు న ♦భంబున కేగఁగఁ ద్రుంచె శాత భ
ల్లములు పదింబదిం బఱపి ♦ లస్తకముల్ మిగులంగఁ జేతులన్. ౧౫౯

తే॥ కడలిపోల్కి గంభీరుఁడౌ♦గరుడుఁడపుడు, దనుజవిభునికార్ముకములు♦తునుఁగుచుండ
నిర్జరుల దుగిఖ నికరములు♦నీఁగవచ్చి, తనరె సినవంశ్య తేరి కే♦తనముగాఁగ.

చ॥ క్షణమున లోకముల్ దిరుగఁ ♦ జాలిన తార్క్ష్యుఁడు రాము తేరిపైఁ
గణఁక వహించి కేతనము ♦ గా వెలయంగ నిఁకేల చింత లా

---

† కోసలానాంచ నక్షత్రం వ్యక్త మింద్రాగ్నిదైవతం
ఆక్రమ్యాంగారక స్తస్థౌ విశాఖామపి చాంబరే.
కోసలుల నక్షత్రము ఇంద్రాగ్నిదైవతము అగు విశాఖను అంగారకుఁ డాక్రమించెను అది
కోసలుల కరిష్ట దాయకము. (వాల్మీ. యుద్ధ. ౧౦3 సర్గము 33 శ్లో॥

చణుఁడై యపేక్షమై నిలుచు ♦ చందమె చాలదె? యంచు నిర్జరుల్
ప్రణుతి యొనర్చి నూనములు ♦ వర్షముగాఁ గురియించి రొప్పుగన్.

క॥ పటుశరముల సీతా హృ, త్పుటవాసి నురారి కవచ ♦ మున నచటచటం
బెటబెటఁ బెటులఁగ రక్తము, జొటజొట వెలువడఁగఁ గొట్టి♦సూటి శరములన్.

తే॥ దిశలఁ దాఁకుచు మేఘపం♦క్తిని చెదర్చు, శిఖర మొప్పు దైత్యుని వీణ♦సిడము రెండు
సాయకంబుల జానకీ♦జాని యేసి, నేల గూల్చెను నిర్జరుల్♦నెగడి పొగడ. ౧౨౯౨

ఉ॥ రావణుఁ డత్తఱిం గదిసి ♦ రాముఁడు తచ్ఛరరాజి నొవ్వమిన్
భావనసేసి యూరకొన ♦ భావ్యము గాదని యెంచి యంధకా
రావహమైన దివ్యశర ♦ మాత్మఁ దలంచి భజించి యెత్తి ధా
త్రీవరుపై వడిం బరపె ♦ దివ్యులు కాంచి వెఱం గలంగఁగన్. ౧౨౯౩

సీ॥ అందుండి వెలువడి♦నట్టి కొన్నిటి మొగం, బులు తీండ్ర చండ్ర ని♦ప్పులను క్రక్కఁ
గొన్నిటి మోములు♦క్రొన్నెత్తురు వెలార్చె, నురముఖములు మహో♦సుర ముఖములు
భూత ముఖంబులు♦భుజగ ముఖంబులు, విషము నించు ది♦గ్వీథులందు
తరణి చందు ల్రఁగప్పఁ♦దమమునుకల్పించు, నొకచోట నెండయు♦నొనరఁ గూర్చు

తే॥ జండమారుత మొక్కచో♦సరగవీచు, వర్ష మొక్కచోఁ గురియించు♦వఱిదలొక్క
దెసనుగల్పించుఁ బిడుగులఁ♦దివిరిరాల్చు, భ్రాంతిగలిగించిముంచు సం♦గ్రామభూమి.

చ॥ ఇరులు సమస్తముం బొదువ ♦ నెల్లరు పాపఫలంబుఁ బొందు వై
ఖరిని కలంకనొంద జన ♦ కాంతుఁడు పాశుపతంబు నేయ నా
యిరులు తొలంగె లోకముల♦కెల్లను స్వప్నమువో మెలంకువల్
పొరసిన చందమై వెలసెఁ ♦ బుణ్యఫలం బనుభూతియో గతిన్. ౧౨౯౭

ఉ॥ సత్యము నన్నిధిం జెడు న ♦ సత్యముకై వడి నమ్మహాస్త్ర మా
దిత్య కులేశుచేఁ జెడఁ బ్ర ♦ దీప్త రుషాప్తిని పండ్లు గీటుచున్
దైత్యవిభుండు రాముపయి ♦ దారుణ బాణము లేసి చేసె నా
దిత్యులు బెగ్గడిల్ల జల ♦ ధి ప్రతిమాన మృగేంద్ర నాదమున్. ౧౨౯౮

తే॥ నింగి వారల కీర్తుల♦మ్రింగినదియు, జముని కడుపు నింపినది వా♦సవున కడలు
గూర్చినదియు విద్విడ్భృశా♦ఘోరతరము, నైన యాసురాస్త్రము నేసె♦దానవుండు.

శా॥ ఆయస్త్రంబు మహోగ్ర రూపమునఁ ద ♦ న్నంకించు బాణౌఘముం
బాయం ద్రోచుచు రాముసన్నిధికిఁ బో ♦ వం జూచి గీర్వాణు లె
ట్లో యంచుం దపియింప రాఘవుఁడు నం ♦ యోజించి నిర్భీతి నా
గ్నేయాస్త్రంబున నాసురాస్త్రమును ద్రుం ♦ గించెం గపుల్ హోయనన్.

చ॥ శమనుఁడు జంకినన్ గడిమి ♦ జంకక వార్ధులఁ గ్రోలఁజాలి భూ
ధ్రములను నుగ్గుసేయుచు స ♦ ర్వగతి గెల్వఁగఁ జాలు నస్త్ర బృం

దములను దైత్యవల్లభుఁడు ♦ దాశరథిఁ వడిఁ గప్పివైచె నా
క్రమమును కాంచి వేల్పులు భ ♦ రమ్మగు భీతి భజించి రొక్కటఁ.

ఉ॥ కొందఱు హస్తలాఘవముఁ ♦ గొందఱు మాయబలంబు స్థైర్యముఁ
గొందఱు దైత్యకోపమును ♦ కోరి నుతింపఁగఁ గొందఱింక మా
యం చులకింప వీలు గల ♦ దా యని కొందఱు పూర్వమెన్నఁడుఁ
గ్రందగు నిట్టి కయ్యమును ♦ కానమ యంచు వచించుచుండఁగఁ.

క॥ ఇన కులజుఁడు గగనము గ, ప్పిన క్రూరాస్త్రంబులెల్ల♦భేదిల్ల వెసఁ
ఘన శరములఁ దునిమి వెలిం, గెను తమ మడఁచిన ప్రచండ♦కిరణునిపోలెఁ.

క॥ అధిక తపో బలయుత సుర, మథనుఁడు బహుసంగరముల♦మలసిన యమర
ప్రధనమున గెలువు నొసఁగిన, క్రధనాద్భుత శీలమయ శ♦రంబును పఱపెఁ.

క॥ నుక్కిరి త్రిదశులు లోకము, లుక్కఁబెనని చచ్చితిమని♦యూర్చుచుఁ బ్లవగుల్
మక్కఁ దెసలకుం బరుగిడి, ర క్కాకుత్థ్సుఁడును దాని♦యంతర మెఱిఁగెఁ. ౧౩౦౫

క॥ భూమిని రాముని జీవిత, మే మునిఁగిన దన్న పగిది♦నెనఁగిన శరముఁ
రాముఁడు గాంధర్వాస్త్రము, చే మాలిచి నడుమ ఁజీల్చి♦చిందఱచేసెఁ. ౧౩౦౬

క॥ వికటించిన మధుఁడు హిర, ణ్యకశిపుఁడు జగత్త్రయం బ♦ణంచినయది వూ
నిక నలువ యొసఁగినది యగు, ప్రకృష్ట దండంబు నెత్తి♦రావణుఁ డేసెఁ. ౧౩౦౭

తే॥ మునుపు తారకాసురుఁడు వే♦ల్పుల మొగములఁ, గుతిలపడ దానిచేతనే♦చితుకఁగొట్టఁ
గల్పకాలంబు దనుక జ♦గంబులెల్లఁ, జేరి దొరలింప దొరలని♦చేవగలది. ౧౩౦౮

క॥ అండము జలఘటముం బలె, ఖండములై కూలునని జ♦గంబులు కలఁగఁ
దండము చండగతిని కో, దండధరుని సన్నిధికిని♦దాయఁగవచ్చెఁ. ౧౩౦౯

క॥ కమలాక్షుఁడు కని యా దం, డము నింద్రుని వే గనుల క♦డంగక శత ప
త్త్రము మొగ్గను పోలిన య, స్త్రము వైచి యొనర్చె వేయి♦శకలంబులుగఁ.

క॥ చండతరంబుగఁ గార్ముక, పాండిత్యముఁ జూపు రాముఁ♦బరిమార్పని యా
దండాట లేల యసి పొల, దిండియు మాయాస్త్రమున వ♦ధింపఁ దలంచెఁ.

దండకము॥

పూజించి యుగ్రాక్షుఁ గీర్తించి చందంబు న్యాసంబు విధ్యుక్త ధర్మంబుతోఁ సేవ గా
వించి మాయాస్త్రముఁ వింట సంధించి శ్రీరాముపై నేయ నాయస్త్ర మాయా
విధిం జేసి పూర్వంబు శ్రీరామ సౌమిత్రి బాణంబులఁ ధారణిం గూలియున్నట్టి
దై తేయులుఁ లేచి హర్యక్ష నాదంబు గావించి రాయింద్ర జిత్తు న్నికుంభుండు
కుంభుండు సేనానులుఁ మిన్నుమన్నుఁ వెసంగప్పి రా కుంభకర్ణుండు గాన్పించి
బిట్టార్చె నంగ్రామ రంగంబునందుం దురంగ వ్రజంబుఁ శతాంగోచ్చయ శ్రేణి

సారంగ సంఘుంబులుం జేరి వేవెల్లువల్ శంభుచేత వరంబంది ప్రాణంబులం
బొంది యింబారఁగాలేచు చందంబున లేచి బృందారక వ్రాతముల్ చూడ
దిగ్భ్రాంతి గల్గించి ముగెల్చు నవ్వీరులం బిల్చి మాశక్తిఁ జూడుండు మమ్మేడ
యోడించి నారంచుఁ బేరెత్తి రారండు ఖండాలుగాఁ గోసి పిండాలుగాఁ జేసి
వేమ్రింగకే పోదుమే యంచు నిట్లార్భటింపంగ నాగంబులా భోగి లోకంబు
నందుండి భ్రాంతి విదారించు కొంచిట్టు లేతెంచె నా నొప్పి భూతంబులుఁ శాకినీ
డాకినీ ప్రేతరాసుల్ జనించెఁ దమంబందు జన్మించిధర్మంబులఁ ద్రాల్చు సత్త్వాఢ్యు
లుఁ ధామసత్త్రంబులౌ నాయుధస్తోమముం బట్టి చిత్రంబుగాఁ గ్రాల దంష్ట్రారుచుల్
బాలచంద్రాకృతిఁ ద్రాల దిగ్దేశముల్ నిండి సింగంబులం బోలి గర్జించి చౌగంటులం
బోలి వావిప్పి నానావిధాభీల జాజ్వల్య మానానల జ్వాలలం జింద వీక్షించుచుఁ
దూషణ ద్వేషణోద్భీషణ స్ఫార దుర్భాషణంబుల్ ప్రపంచించుచుండఁ రఘు
స్వామి వీక్షించి యేమాయయో నీకు భావంబునం దోఁచునేనిఁ విచారించి
వాక్రుత్తువే యన్న నవ్వోడయుఁ దేవదేవేశ! యీదేవ విద్వేషి కర్మారు
వేశ్మంబునఁ నూదు లమ్మంగ నేతెంచు వానిం బలెం బూని నీమీఁద
మాయాస్త్ర మిస్లేసి క్షోభింపఁగాఁ జేయ భావించియున్నాఁడు నీవేరు విన్నంత
నీనామ మన్నంత భావించి నంతం బటాపంచలై పోవుఁ బాపంబు లెల్లఁ
జగన్నాయకా! నిన్ను నీమాయ యేమేని కావింపఁగాఁ జాలునే? నీదుమాయం
దరింపంగ మానీంద్రులుఁ నేరరన్నఁ విదేహాత్మజానాథుఁ డౌఁగాక యీమాయ
యేదేని యూఁగాక యంచుఁ విచారించి జ్ఞానాస్త్రముఁ వింట సంధించి
యేయంగ ధర్మంబు త్రోవఁ జనఁ జ్ఞాన సంపత్తి నజ్ఞాన బంధంబుల న్నీఁగు
లాగై జగంబెల్ల విభ్రాంతిఁ బోనాడి స్వాస్థ్యంబు నొందెఁ. ౧౩౧౭

మ॥ గర కంఠుండు చతుర్ముఖుండును మదిం ♦ గాలుష్యముల్ తీఱి సం
గర మందియ్యెడ లోక కంటకులకుం ♦ గార్శ్యంబు నాశంబు చే
కుఱిఁ గాంక్షించుచు నుండ దైత్యుఁడు మహా ♦ క్రూర ప్రభావ స్ఫుర
ద్వర శూలంబును నూటిగా విసరె సీ ♦ తానాథుపై ప్రక్కునఁ.

తే॥ విబుధులకు నాకులత గూర్చి♦వేయిగంట, లొరసి మొరయ వీరుల బల♦యోగ్యతలను
విత యొనర్చు శూలము లోక♦భీకరముగఁ, దొడరి వచ్చుట రామభ♦ద్రుండుకాంచె.

తే॥నెఱసి ప్రతీతాగ్ను లనుమించి♦మెఱసిగాడ్పు, దెసలకొదుఁగంగజగములు♦దిగ్భ్రమింపఁ
గనులు మిఱుమిట్లు గొనవచ్చు♦కఠిన శూల, సాధనము గని సురలును♦సంచలించి.

తే॥నీ వినాశంబు మదిగోరి♦రావణుండు, వైచె శూలంబు దీనిని♦సైఁచి త్రోచు
శక్తి నీకుఁ గా కొరులకు♦జగతి లేదు, గెలుము గెలుమని తడఁబడఁ♦బలికినారు.

తే॥పిడుగులును వచ్చువడిఁగాంచి♦బిడియ పడఁగఁ, దన్ను మఱవక ధ్యానించు♦తత్పరులకు
నాస్తికులు సేయుచుండు వి♦ఘ్నంబులట్లు, రామశరములు వితయయి♦రాలుచుండ.

తే॥అరసిరాముఁడుదివ్యసా♦యకముఁలేయ,నవియుడాసిడాయకమున్నె♦యడఁగుచుండఁ
బుణ్యశాపముం బోలె న♦మోఘుగరిమ, శూల మరుదేర నాతఁడు♦చూచె నురక.
తే॥ వేలుపులు దిక్కు-తోఁపక♦వెననపడిరి, ధర్మదేవత కాళ్ళులు♦తడఁబడంగఁ
దన్ను మఱచె రాముఁడు భయ♦దంబుగాఁగ, నడరె శూలమనుచు లోన♦నాకులించె.

శా॥ సంహారోద్యమ మొప్ప శూలము జగ ♦ చ్చాంచల్యముం జేయుచున్
రంహోదగ్రత రామచంద్రు పయికిఁ ♦ రాఁజూచి రౌద్రస్థితిన్
సింహప్రక్రియ హుంకరింప నది వి ♦ చ్ఛిన్నంబుగాఁ దూలె దు
ర్వ్యంహో దూషితు యత్నముం బలె సురల్ ♦ బ్రహ్మాదులున్ మోదిలన్.

తే॥ పోయినట్టి ప్రాణంబులఁ♦బొందినక్రియ, నొంది రగచరుల్ ఖేచరు♦లున్మలంబు
విడిచి యాడిరి పాడిరి♦నిరులవాన, గురిసి వేఁడిరి రావణుఁ♦గూల్పు మనుచు.

మ॥ అనివార్యంబగు శూలమున్ దన మహా ♦ హంకార హుంకార భీ
షణ నాదంబున బీఱువో నడఁచె నీ ♦ సంగ్రామ భీమున్ దురం
బున సాధించుట డెప్పరంబను తలం ♦ పుం బొంది దేవారి త
మ్మని వాక్యంబుఁ దలంచె; దుర్మదమెకా ♦ పోకార్చు విజ్ఞానమున్ ?

మ॥ వరశక్తిన్ శరశక్తి నెల్ల నిచటన్ ♦ వ్యర్థంబు గావించె వీఁ
డరయన్ భర్గుఁడుకాఁడు విష్ణువును కాఁ ♦ డంభోజ సంభూతికాఁ
డిరవారంగఁ దపస్వి కాఁడు జనలో ♦ కే శానుఁడుం గాఁడు దు
స్తర సంసార భవాబ్ధి తారక మహా ♦ త్తత్త్వంబుగా నెంచెదన్. ౧౩-౭౩

మ॥ పరమాత్ముండగుఁగాక వేఱు మఱి యె ♦ వ్వాఁడైన నౌఁగాక ని
ర్భర శౌర్యంబున గెల్చితిన్ జగములన్ ♦ బ్రొంచ ద్యశం బందితిన్
బిఱుదీయం బనియేమి? గెల్చిన జగ ♦ ద్విఖ్యాతి సిద్ధించు సం
గర రంగంబున నీల్గినం దుదకు మో ♦ క్షంబబ్బు నేలా వెతల్? ౧౩-౭౪

మ॥ అని చింతించి కడంకతో నిర్మృతి ది ♦ వ్యాస్త్రంబు ధ్యానించి దా
నిని వింటం దెగఁదీసి రామునిపయిన్ ♦ వీడంగ దుర్వార ని
స్వన హాలాహాల భీకర జ్వలిత జి ♦ హ్వా దంష్ట్రి కోగ స్ఫటల్
పొనరన్ వెల్వడె సర్పజాలము నభో ♦ భూభాగముల్ గప్పుచున్.

ఉ॥ శేషునికంటె దొడ్డవియుఁ ♦ జేదఱి గొన్నవి లోకజాలమున్
శేషము లేక మ్రింగునవి ♦ చిల్మి ముఖంబులఁ గ్రక్కుచున్ మహా
భీషణ లీలఁ బర్వ నరి ♦ వీర భయంకరమూర్తి దానవ
ద్వేషి ఖగేంద్రసాయకము♦దీఁడుచు నేసె ఫణుల్ నశింపఁగన్. ౧౩-౭౬

ఉ॥ రావణు నస్త్రమాయ బవ ♦ రంబునఁ బర్విన యంతమాత్రకుం
జేవఁ దనర్చు పక్షములు ♦ చిన్నిదపుం బలువన్నె మేనులున్

లావగు చంచువుల్ నఖ బ ♦ లంబును శోభిలుచుండు నైనతే
యావలి నిండిపోయె నెట ♦ నారయఁ దార్క్ష్యమయంబుగా నటన్.

ఆ॥ లెక్కలేని గరుడి♦పక్కులు నోట ని, ప్పులు వెలుంగఁ బరవ♦మొనసి సురలు
పక్షులగుచు నోట ♦ వహ్నులఁ గొని లంకఁ, గాల్ప వచ్చినట్టి♦కరణి దోఁచె.

తే॥ ఫణి ఫణావళుల్ నిప్పుల♦పగిది వెలుఁగఁ, గమల నాళంబులను నోటఁ♦గవ్వికొన్న
కరణి నాగకులంబులఁ♦గాల్పఁ బట్టి, చంచు ఖర నఖరముల దా♦రించి వైచె.

ఆ॥ అట్టి తతిని వినత♦పట్టి పెక్కులగాలి, వలన భవుని మేన ♦ నలరుచున్న
మండనంబులెల్ల ♦ మటిమటి చలియించెఁ, దక్కు వానిఁ గూర్చి♦తడవనేల ?

ఆ॥ గండఁడైన రావ ♦ ణుండు మనంబున, మండి యూర్పుపుచ్చి♦భండనమునఁ
జండ విశిఖ తతుల ♦ దండిగాఁ గురిసి కో, దండి కూపిరాడ ♦ కుండఁ జేసె.

ఆ॥ రామ మార్గణములు ♦ రావణు శరముల, రాల్చి మీఁది యేగి ♦ రాక్షసేంద్రు
పుష్ట వక్షమందు ♦ పుంఖముల్ గనఁబడఁ, జొచ్చి పొడిచి యూనె♦శోణితంబు.

చ॥ ఇరువురు హెచ్చుతక్కువ లొ ♦ కింతయుఁ గన్పడనీక ఘోర సం
గర మొనరించుచుండ శితి ♦ కంఠ శిలోచ్చయ మెత్తినట్టి క
ర్బురపతి నేర్చియున్న రణ ♦ పుష్కల విద్యలు తోఁపవయ్యె భూ
వరునకు నంతకంతకును ♦ వర్ధిలె లాఘవ సత్త్వ సంపదల్, ౧౩౩౩

—: రాముఁడు రావణుని తలలఁ దెగనేయుట :—

తే॥ నిర్జరవిరోధి బలము క్షీ♦ణించు నదను, గాంచి యొక యుర్వచంద్రాశు♦గంబుచేత
రావణునియొక్కతలద్రెంచె♦రామవిభుఁడు, బాపపంక్తినొక్కటిఁగూల్చు♦పగిదిదోఁప.

తే॥ వాయుశేషుల పండెంపు♦బవరమందు, శ్వసనుచే మేరు శిఖరంబు♦జలధిఁగూలు
చందమున రావణుశిరంబు♦శరధిఁగూలె, రామచంద్రు నమోఘ శ♦రంబుచేత.

తే॥ అమరసంఘంబులు ప్రీతికూట♦మడఁగునట్లు, దుమికిగంతులు వైచుచుఁ♦దొక్కిరాడి
పాడి వినుతించి తలపాగ♦లూడఁదీసి, విసరి యొకరిపై నొక్కరు ♦ వేసికొనిరి.

తే॥ పాణి చచ్చియుఁ దనకర్మ♦బలముచేత, మరలఁ బుట్టిన చందాన♦మదువునోటి
తోడఁ దల యుదయించె న♦ద్భుతము గాఁగఁ, దపముచేఁ గాక యట్టిది♦తనరు టరిది.

క॥ తెగినవి తెగలేదని వగ, వఁగఁ దగి త్రుటిలోన మొలచి♦పార్థివ తిలకుఁ
దెగనాడుచుఁ బగ మూఁడుచు, వగఁ జూచుచుఁ బదరె వదరెఁ ♦ బండ్లం గొఱికెన్.

క॥ విషముం గ్రక్కుచుఁ జెచ్చెర, విషధిం బడి శీర్ణమవుదు ♦ విషధర శయనుం
డిషణమున నెత్తు మేదిని, మిషలేచి తదీయ విషము♦మేగొని త్రావెన్. ౧౩౩౯

క॥ అశని వశమగు పసం గొని, దశముఖముల వ్రుంకరించి♦దశముఖుఁడు వెసన్
దశరథ సూనునిపై దశ, విశిఖమ్ములు చొరఁగఁ గ్రోధ♦వివశత నేసెన్. ౧౩౪౦

ఆ॥ అక్షరముల కాద్య ♦ మైన యకారంబ, యైన రామవిభుఁడు ♦ వీని శిరము
తెగిన మొలచు ననుచు ♦ వగచి కరంబును, త్రుంచివైచె నధిక ♦ దోర్బలమున.
తే॥ బాణమునఁదునిఁగినచేయి♦పట్టియున్న,యాయుధములవేఱొకచేయి♦యందుకొన్న
పగిది మొలచిన హస్తంబు♦వట్టుకొనియెఁ, దెగుట మొలచుట కాంచిన♦ధీరులెవరు?
క॥ మాతలి బలమును క్రుంచం, జేతమునఁ దలంచి యమర♦జేత తెగిన యా
చేతిని మొలచిన చేఁగొని, భీతిని ఖేచరులు పఱువ ♦ బిట్టుగ విసరెన్ ౧౩౪౩.
ఆ॥ పంక్తివదను తెగిన ♦ బలితంపు బాహువు, బాధముగ నురంబు♦వగులఁదాఁక
నొచ్చి శోణితంబు ♦ నోరఁ గ్రక్కుచు రాము, తేరి చోదకుండు ♦ తెరలి సోలె
క॥ సొలసిన మాతలి యసువులఁ, దొలఁగింపఁ దలంచి యసుర ♦ తోమరమును డా
పలికేలఁ ద్రిప్పి వైవఁగ, జలజాక్షుఁడు నడుమ దానిఁ ♦ జదియఁగ నఱికెన్.
క॥ వెండియుఁ గరలాఘవ శర, చండతఁ జూపంగఁ దలఁచి ♦ చండాంశు కులీ
నుం డొక్కొక్క శిరంబును, ఖండించెను నూఱుమార్ల ♦ ఖండిత లీలన్.
క॥ శిరములు దిశాంతరంబుల, శరధుల ధరయందు గిరుల♦సానువులందున్
దొరలి దొరలి పిడుగుల క్రియ, గురు రవమునఁ బడియె లక్ష♦కోట్లుగఁదోడ్తో.
క॥ గోత్రంబుల ద్రీల్చెను న, క్షత్రంబుల మోఁదెఁ గడలి♦జలచరములకున్
జిత్రమగు చావు గలుగ, శ, రత్రుటిత శిరంబు లా శ♦రంబులఁ ద్రావెన్. ౧౩౬౪
తే॥ ధరణిఁ బుణ్య ఫలానుభూ♦తంబులైన, పిదప నాత్కృష్ట్య మెల్లను♦ద్రిదులుగాదె?
శవములం దినఁ దిరుగు పి♦శాచసమితి, తనయెదురఁ దనకన్నులఁ♦ద్రవ్వి తినియె.
క॥ ఇరువది కరములఁ బట్టిన, పరశు ముసల ఖడ్గ కుంత♦పట్టిస ఘన తో
మర దండాదుల రావణుఁ, డురవడిమై నేసె రాఘ♦వోర్వీశు వచ్చెన్. ౧౩౬౫
క॥ పురుషోత్తముఁడగు రాముఁ డ, సురవర్య దురాన గెలువఁ♦జొప్పడు వెరవే
కరణి యని యరసి వానిన్, శరరాజి నలంకరింపఁ♦జను ననుబుద్ధిన్. ౧౩౬౬
క॥ ఱొమ్మున భుజములపై నే, త్రమ్ముల జిహ్వాలను తగ నె♦ఱంకులలో ద
ట్టమ్ముగ నమ్ముల గ్రుచ్చి శ, రమ్ముల నిలయ మనఁజేసె♦రావణు మేనిన్. ౧౩౬౭
క॥ వదనములఁ గనుల భుజముల, నెదనాఁటిన శరము లచట ♦ నిష్టంబుగఁ బె
ల్లిదమగు రక్తము ద్రావక, వదరి యవల దూసి నెఱసె ♦ బ్రహ్మాండమునన్.
తే॥ రోమ కూపంబులందు శి♦రోధులందు, జీవములఁ గ్రుంగఁదీసి దూ♦సిన శరాళి
వలనఁ జలమును పగయును♦వట్రపడఁగ, విహ్వలించెను మిక్కిలి♦విబుధవైరి.

—: రావణుఁడు మూర్ఛిల్లుట :—

తే॥ అమరనగరి నూఁకేగిన♦యసురవిభుఁడు, వనధిలోనుండి యెదురీది♦వచ్చినట్టి
మత్స్యములు రక్తమును గ్రోల♦గ్రహానుపడుచుఁ, దేరిపై సోలిపడియెను♦తెలివిదప్పి.

తే॥ దుష్టకర్మము భువినుండి♦దోరెననుచుఁ, బొంగి గంతిరి కపులు వే♦ల్పులును మిగులఁ
బ్రభుఁడు మూర్ఛిల్లె ననుచు సా♦రథి రథంబు, నవ్వలికిఁ గొనిపోయె ర♦థ్యములఁద్రిప్పి.
తే॥ స్వర్గవాసుల నొప్పించు♦పద్ధతులను, నిశ్చయించి చేసెడు రజ♦నీచరాలిఁ
గూల్ప దీక్ష వహించు కా♦కుత్థ్స విభుఁడు, తెలివి దప్పిన రావణుఁ♦డెంపఁడయ్యెఁ.
తే॥ అరిదియగు తపోబలమున్న♦యసురవిభుని, తెలివి వచ్చిన పిమ్మటఁ♦ద్రెంప వలను
గాదు గావున నిప్పుడే♦కసిమసంగు, మనుచు మాతలి ప్రేరేఁప♦ననఘుఁడనియె.
తే॥ ఆయుధంబులు చే జాఱ♦నలసి సొలసి, యున్న శత్రుని రణధర్మ♦ముజ్జగించి
చిక్కెనని చంపరా దది♦శిష్టపథము, గాదు నాయెడఁదకు నిచ్చ♦కంబుఁ గాదు.
తే॥ అనిన యతని సత్ప్రద్ధతి♦కాత్మ నలరి, మెచ్చి పొగడెను మాతలి♦మెచ్చకుండు
విబుధు లెవ్వరు ? పదపడి♦వేల్పు లడల, సొమ్మ దేతి లేచెను దశా♦స్యుండు కడిమి.
క॥ అలుక తోలఁకు చూపులతో, సొలపు దెలిసి లేచి రాక్ష♦సుండు సకల ది
క్కులఁజూచి రాముఁ డెచటం, దెలియమి సారథిని చండ ♦ దృష్టిం జూచెన్.
శా॥ ఓరీ ! వంచక ! నీకు రక్షకుఁడనై ♦ యుత్కృష్టుఁగాఁ జేసి నిన్
గారామారఁగఁ జూచుచుండ ననులో ♦ కంబెల్ల భీతాత్మగా
దూఱంజేసితి వాలి గొంచు మన శ ♦ త్రుల్ నవ్వ దుష్కీర్తియుం
గూరంజేసితి నిన్ను ద్రుంతునని య♦ల్లుం దూయ నుంకింపఁగన్. ౧౩౬-౨
ఉ॥ సారథి దైత్యనాథు పద ♦ సన్నిధి వ్రాలి నమస్కరించి లం
కా రమణా ! మదీయ పథ ♦ కంబిది చెడ్డది గాదు దొడ్డగా
నారసి నీ యమర్ష హృద ♦ యంబున శాంతి వహింతు గాక నా
సారథి ధర్మముం దెలిసి ♦ నల్పితి దీన దోసంగు గల్గునే ? ౧౩౬-౩
ఉ॥ విక్రమ కార్యముల్ నెఱపి ♦ వీఁగితి సోలితి వండె నిల్పుచో
నక్రమ మొందు నాతగవు ♦ ప్రాణములుండవు నీకు నిక్కమీ
సక్రమపద్ధతుల్ జగతి ♦ సారథిజాతికి నిత్య ధర్మముల్
ప్రక్రమ భంగమేల యొక ♦ పాటి జయింపుము శత్రు నాజిలో. ౧౩౬-౪
ఉ॥ స్వామి ససత్త్వుఁడో విగత ♦ సత్త్వుఁడొ యారయుచుండి దొడ్డ కా
రామి ఘటించుచోఁ బ్రభుని ♦ ప్రాణ చయంబున కొక్కనేగి రా
రామి దలంచి కంచరముఁ ♦ గ్రంచరఁ గొంచుఁ దొలంగిపోక పో
రామియె ? నాదు దోసమన ♦ రాదు మదిం బరికించి చూడుమా !
ఆ॥ అనుచుఁ బలుక దాన♦వాధ్యుండు కరుణించి, తేరుద్రిప్పు మనఁగ♦సారథియును
రాము నెదుట నిల్పె♦రావణుఁ డంతట, రణము సేయ సాగి♦రాముమీఁద. ౧౩౬-౬
ఉ॥ వందలు వేలుగా విశిఖ ♦ వర్షము గూర్పఁగఁ జూచి తీచ్ఛమై
నందఱు వీఁడు క్రొత్త దను ♦ జాధివుఁడే యని పిచ్చలింప మే

ల్చందము లాఘవంబు గురు ♦ సత్త్వము సాహసముఁ బెలార్చి సం
క్రందన సన్నుతుండు రఘు ♦ రాముఁడు నొవ్వ దురంబు సేయుడుఁ.

చ॥ అనలము రాఁజుచుండఁ బొగ ♦ నార్చుట శక్యము గానికైవడిఁ
ధనువు కరంబునం దనర ♦ దానవనాథుని గెల్వ దుర్ఘటం
బని తలపోసి భాస్కర కు ♦ లాధ్యుఁడు రాముఁడు ఘోరసాయకం
బున దనుజేంద్రు విల్లు పరి ♦ భుగ్నముగా నొనరించె గ్రక్కునఁ. ౧౩౬౮

చ॥ నలువయొసంగు కార్ముకము ♦ నాశముగా దశకంఠుఁ డుగ్రుఁడై
బలువిడి విందు లొక్కొకటి ♦ పట్టుచునుండఁగఁ ద్రుంగుచుండఁగా
నలిగి జయేందిరా రమణి ♦ యవ్వలికేగ ముసుండి ముద్దరం
బులు గద తోమరాదులను ♦ భూరి బలంబున వైచె నొక్కటఁ. ౧౩౬౯

శా॥ వానిం ద్రుంచి నభోంతరంబునఁ దు ♦ ర్వార స్ఫుర ద్భావ సం
త్త్వానూనుండగు వీఁడలంతుల జనం ♦ డగ్గంబు గాఁడంచు వి
జ్ఞానశ్రేష్ఠుల కంటిపాపలను వి ♦ న్నాణంబుగాఁ దూఱి తా
నానారీతులఁ జిత్తమందు సురఁజి ♦ న్నాశంబు చర్చించుచున్. ౧౩౭౦

—: రాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణుం గూల్చుట :—

మ॥ తుది బ్రహ్మాస్త్రముచేత వీని యసువుల్ ♦ త్రుంగింతుఁ గాకంచు దా
మదిఁ దీర్మానము చేసి రాఘవుఁడు స ♦ మ్మానించి తన్మంత్రముఁ
బ్రబదరంబుం దరు భంజకంబు కపిరా ♦ డ్వక్షోమహీధ్ర చ్ఛిదా
భిదురంబుం గొని బిట్టుగాఁ దిగిచి యు ♦ ద్భీమంబుగా నేసినఁ. ౧౩౭౧

క॥ ఎరవలియును కరువలియును, దరి యరయఁగరాని శరము ♦ ధాతృ సబీజా
కరమై నలు మొగములతోఁ, బఱచె దరుల బెరయు నిరులు♦పఱవెలుఁగుచుఁ.

సీ॥ విలయ కాలంబున♦విలుసిల్లు భానుండు, మిడుగుఱుఁ బురువను♦పడువు దోఁప
ధరణియు దిశలు నం♦బరమును జగములు, దిట దప్పి దిర్దిరఁ♦దిరుగుచుండ
సర్వ లోకేశ్వరు♦చక్రంబుతోఁ జేరి, నలువ యస్త్రమధిక♦బలమునొంది
మూఁడు కోట్లాయువు♦మొనసి చేయు తపంబు, వనజాననుం డిచ్చు♦వరచయంబు
తోఁ॥ దిశల గెలిచిన తద్భుజో♦దీర్ణ బలము, శిథిల మొందంగ వక్షంబుఁ♦జించి చొచ్చి
ప్రాణవాయువులం గ్రోలి♦పఱఁగ నవల, డుండుకుని పెను వీ♦వున♦డుస్సిపోయె.

ఉ॥ ఆహవమందు దానవుఁ డ ♦ హంకృతి దూలఁగఁ గూలఁ గాంచి కో
లాహలముం బొనర్చి చద ♦ లం గల వేల్పులు చల్లు వూలతో
భూహితముఁ వచించి యటఁ ♦ బోయి పయో జలరాశిఁ దేలి వై
దేహి హృదీశు తూణమునఁ ♦ దేకువఁ జొచ్చెఁ దదంబకం బొగిఁ.

శా॥ శ్రీరామాస్త్ర విభిన్న వక్షుఁడయి య ♦ క్షీణ ప్రతాపుండు ర
క్షోరాజన్యుఁడు శీర్ణ భూషణ తతుల్ ♦ క్షోణిం బ్రకీర్ణంబుగాఁ
గ్రూరోగ్రాక్షుల మిడ్గుఱుల్ చెదరఁ బి ♦ డ్గుం బోలు ఘోషంబుతోఁ
తేరం జాటి యధోముఖుండగుచు ధా ♦ త్రిం గూలె దుష్కర్మచే.

ఉ॥ కోప మడంగ మానసము ♦ క్రుంగఁగ మాయ తొలంగ కామభృ
త్తాపము ప్రమంగ నత్త్వ సము ♦ దగ్రత చెంగ యశం బొదుంగ నా
లాపిత సుర్వచస్సులు క ♦ లంగ దశాస్య ముఖంబు లత్తెఱ
దాపనులం గలంచు బెడి ♦ దంబునకంపె వెలింగె ముమ్మడిఁ. ౧౩౭౬

చ॥ అరదము ధాత్రికిం దిగుచు ♦ నంబుద దేహుఁడు డిగ్గి క్రస్యభు
గ్వరుని శరీరముఁ డనివి ♦ పాఱఁగఁ గాంచఁ దలంచి డాసి కా
వరుని సుహృద్వరుం బలెనె ♦ భావనసేయుచుఁ జూచె; లోక భీ
కరుఁడగు శత్రువైన మృతి ♦ గాంచిన పిమ్మట మిత్రుఁడే కదా! ౧౩౭౭

—: రాముఁడు రావణుని వీఁపునందలి గాయములఁగాంచి శంకించుట :—

చ॥ మరలి దివంబు చేరుమని ♦ మాతలి నంపి సుమిత్రసూతియుఁ
దరణిసుతుండు మారుతియుఁ ♦ దక్కటి వీరులు చుట్టిరా వెసఁ
బరులకు వీఁపు చూపని సు ♦ పర్వవిరోధి గురు స్వరూపముఁ
బొరిపొరిఁ జూడసాగె సుర ♦ పుణ్య ఫలోదిత మూర్తి యింబుగఁ.

ఆ॥ రామ సాయకమున ♦ రణధాత్రిఁ గూలిన, రావణుని పది శి ♦ రంబులవయిఁ
బృథ్వభుజములందు ♦ వీకున నాడిరి, కపులు గిరులమీఁద ♦ గంతినట్లు
తే॥ వాని మొగులుఁ బోలిన పృష్ఠ♦భాగమందు, ద్విరద రదన ఖండంబులు♦విధుని లేఖ
లట్లు తొడవులై యొప్ప వ్ర♦ణాంకములు క, లంకముం బోలి గాన్పించు♦లలినిగాంచి.

ఉ॥ జానకికై జనించిన రు ♦ షా భరణంబు దురాత్ముఁడైన యా
దానవు రూపుతోఁ దటిగి ♦ తాఱఁగ రాముఁడు శత్రు పృష్ఠ భా
గాన స్ఫుటంబుగాఁ దెలియు ♦ గాయము కాయను గాంచి నా మహా
మాన పరాక్రమంబు వెలుఁ♦గొందదుగా! యనెఁ బిన్ననవ్వుతోఁ. ౧౩౮౧

చ॥ జగముల గెల్చి యేసరినఁ ♦ జచ్చు కతంబున రావణుండు తాఁ
బగతుర మున్నెదిర్చి పొల ♦ పంబుగఁ జేసిన పోర వీఁపునఁ
దగిలిన వుంటికాయలు వి ♦ తావిత చేసెను మద్బలిష్ఠ దో
ర్యుగళ పరాక్రమంబు నని ♦ రోధ కలంకముఁ గూర్చి చెల్లరే! ౧౩౮౨

తే॥ కార్తవీర్యునిచే వీఁడు ♦ కట్టువడిన, చరిత విని వీనితోడి మ ♦ చ్చరము నాకు
నొదవెఁగా యని లజ్జించు♦చుండ నివుడు, వీని వీఁపు గాయంబులు♦కానఁబడియెఁ

తే॥ మచ్చరుల గేలి యశమును ♦ మలినపఱుప, వెన్ను పగఱకుఁ జూపిన ♦ వీనివలన
గలుగు గెలుపు మెచ్చందగు ♦ గెలుపుగాదు, దీనివలనఁగీ_ర్తియురాదు ♦ తెగడు దక్క.
తే॥ అనినవినివిభీషణుఁడుదుఃఖా(శ్రుకణము, లొలుకఁబరిత_ప్తహృదయుఁడై ♦ పలికెనిట్లు
ప్రభువరా! యసమంజస ♦ వాక్యములను, నీవ పలుకంగ నేమన ♦ నేర్తునయ్య!

చ॥ భుజములు వేయిగల్గిన నృ ♦ వుండును వాలియు నొందినట్టి యా
విజయము నిక్క_మైనదియొ? వేల్పుల శాపముచేతఁ గల్గె నం
బుజదళనేత్ర! లోక పరి ♦ పూత పయింగల కామబాధచే
గజిబిజి చెంది దీల్పడియెఁ ♦ గాక యులంతులఁ బోవువాఁడొకో? ౧౩౮

చ॥ కడిమి నిర_స్త శాత్రవను ♦ గా భువనంబు లొనర్చి పేర్చి యె
య్యెడ నెదురేది లేక చరి ♦ యించుచు దిగ్గజ దంత సంఘముల్
తొడిఁబడి యాడ్వఁ గ్రుచ్చికొని ♦ తోఁచు కిణంబులుగాక శత్రు లె
క్కడ? యితనిం జయించి వెను ♦ గాయము నేయుట యేడ? భూవరా!

క॥ ఆయవి వక్షంబునకుం, జేయని తొడవులుగ యమునిఁ♦చేతి మహా దం
డాయుధము హానుమ ముష్టియు, నీయనువున వెలికిఁద్రోవ♦నిటు గన్పడియెన్.

చ॥ చెలసిన కాలకూట మొగిఁ ♦ జిచ్చుఅకంటిని మ్రింగినఁ మహా
బలయుత సర్పజాలములు ♦ పట్టులరాయని గెల్చినఁ జగం
బులఁ గల వీరవర్యుల ప్ర ♦ పుష్ట భుజాంతర సీమఁ బేర్చి య
గ్గలికను నాటు కైదువులు ♦ గాఁడఁగజాలవు వీని తొమ్మునఁ. ౧౩౯

మ॥ చతురంభోధి పరీత భూతలము దం ♦ భ్రం గ్రుచ్చి క్రోడంబు స
మ్మతితో నిల్పిన మీఁద లోకములు మా ♦ మండాటలుఁ ద్రిమ్మటల్
వెత లేనాఁటికిఁ దీఱునంచు మది నొ ♦ ప్పిం బొంది నీచేత నీ
గతి లంకేశుఁడు పొంద వీని మృతి నిం♦క న్నమ్మకుండెం గదా! ౧౩౧౦

మ॥ అన నౌఁగాకని రాఘవుండు మది న ♦ త్యంతంబు విశ్వాసముం
గొని నీయన్నకు సాంపరాయిక విధుల్ ♦ గూడంగఁ జేయించి ర
మ్మనుమానంబును వీడుమా ధరణి వై ♦ రాదుల్ మనుష్యుండు చే
తనుఁడై యుండెడు నంతదాఁక నె చుమీ ♦ ధర్మజ్ఞ! చింతింపుమీ!

ఆ॥ అనుచు నతని నంపి♦యడలు దీఱఁగ వచ్చి, మోదమంది తనకు♦(మ్రొక్కుచున్న
నిఖిల నిర్జరాది♦నిచయంబుఁ గనువేడ్క, నెదురుగాఁగ నడచె♦నినకులుండు. ౧౩౯-౨

—: విభీషణుని చింత :—

ఆ॥ అన్న దొనఁగులెల్ల♦మన్నింపఁదగినవి, పొమ్మనంగ నతఁడు♦పోయి యుగ్ర
జన్మునిఁగాంచి పట్టఁ♦జాలని పెనుచింత, లోన మునిఁగిపడియె♦వాని మీఁద. ౧౩౯-౩

ఆ॥ జగతి జీవులెల్ల♦జాలినొందఁగ ఖేచ, రులును మానులును క♦రుణ వహింప
రాలుఁ గరఁగ నేడ్చి♦రావణు పైఁబడి, పలవరించె నిట్లు♦బహు విధములఁ. ౧౩౯

సీ॥ హా లోకభీకర! హా మేరునిభ ధీర! అద్వంద్వ శూర! మా♦యా ప్రకార!
ఉండుచోఁ ద్రిదశ కు♦లోన్మూలి వైతివి, చచ్చుచో ననుర వం♦శమునఁ జెఱిచితి
మింగిన గరళంబు♦మేలొని చెఱిచు జా, నకి యను విసము కా♦నఁగనె చంపు
వలదని యానాఁడె♦పలుకంగ వినవైతి, వీక నేటికి వినం♦గ నిచ్చగింతె?

తే॥పర కళత్రంబుఁగొంట య♦భావ్యమంటిఁ,దొలఁగరాని యపఖ్యాతి♦దొరయునంటిఁ
గోరవలదంటి వైరంబు♦కూడదంటి, వంశము నశించునంటి నా♦పలుకువింటె?

శా॥ నాఁడగ్నిం బడినట్టి వేదవతి యీ ♦ నాఁ డుర్వరా జాతయై
యీడంబోవక దైత్యనాశమునకై ♦ యిచ్చోటికిం జేరె నీ
జాడ ల్వల్దని యెంతచెప్పినను రో ♦ షస్ఫూర్తి మన్నింప కీ
క్రీడాగోడము చేసికొంటి కుల శై♦ల్యేప్సా విభూత్యున్నతుల్. ౧౩౯

ఉ॥ కారుణికుండు రాముఁడని ♦ కామిని నిమ్మని సంధిమేలనం
గా రహి వీడకుంటి వర ♦ గౌరవముల్ పది శీర్షముల్ వృథా
ధారణిఁ బొర్లుచున్నయవి ♦ తప్పక నాపలుకిప్పుడైన సీ
తా రమణుం డనాది వర ♦ తత్త్వము చుమ్మని నమ్మితే దివిన్. ౧౩౮

శా॥ వీరస్వర్గము చేఁతో? నలువ మే ♦ ల్వీటం బ్రవేశించితో?
తారాద్రిం దగఁ జొచ్చితో? యెవఁడు నిన్♦దాకొంచు సీజీవ సం
చారంబుం గొనిపోయెఁ? కాలుఁడొ? లస ♦ చ్చంద్రాంశువుల్ నేఁడు చ
ల్లారం గల్గెనె? మారనాటకము నేఁ ♦ డైనం దుదిం బొందెనే? ౧౩౭

చ॥ మగనిని చంపుచేఁత తన ♦ మానసమందిడి చుప్పనాక యీ
పగ గొనితెచ్చి యిచ్చి తన ♦ పంతము నెగ్గఁగఁ జేసికొన్న దీ
పగిదిగ నారకానఁ గల ♦ పాపులు స్వన్నుళి మొందు పుణ్యులున్
బగలుగ నైరి యెల్లిదపుఁ ♦ బాటున నేరి యెగంబు గాంతురో?

మహాప్రసర్పిణి.

విజయశ్రీ పంకజాక్షిక ♦ విమలగుణయుతక ♦ విశ్వ సాహిత్య లక్ష్మిక
భుజమేధా శక్తి యుక్తిక ♦ భువన విజయ వి♦స్ఫూర్తి నాసించు చేతుల్
త్రిజగన్మాతక ప్రభూతక ♦ త్రిదశగణనుతక ♦ బృథ్వి సంజాత సీతక
బొజ్జగై స్పర్శించు నిచ్చక♦భువినె తడవఁగాఁ ♦ బూర్ణ సంసిద్ధి గంటే! ౧౨౦

తే॥ అనుచుఁ బనవు విభీషణు♦నవలికిడ్చి, విధి నెఱింగియు మతిచెడ♦వెగవనేల?
లెమ్ము కాఁగల పనుల నా♦లింపు మనుచు, భల్లుకేశుండు లేపి సాం♦త్వనముపలికె.

—: మండోదరి విలాపము :—

మ॥ విరియం బాతిన కేశపాశములతో ♦ వ్రేలాడు హారాలితో
సురుఁగం బాతిన ఘూర్ణ చిత్తములతో ♦ జొబ్బిల్లు కన్నీటితోఁ
గరముల్ ఱొమ్మున మోఁదికొంచు వడి లం ♦ కానాథు కాంతల్ పరా
మరిసల్ లేని విధంబునఁ జరగిరా ♦ మందోదరీ యుక్తులై. గరం॥

తే॥ పొలుచు నత్యంబు ధర్మంబు♦భూతదయయుఁ,గలుగుకులమునఁ బుట్టిన♦ఘనుఁడుసిగ్గు
వదలి చేయు కార్యమువలె♦వాయి విడిచి, యేడ్చు కాంతలరవ మెల్ల♦యెడలఁ బరవె.

తే॥ కాలియందెలు మొఱవెట్ట ♦ గజ్జెలేడ్వఁ, గొంద తేగుదెంచిరి రణ♦క్షోణి కవుడు
కొందఱు పురందరుని పగఁ♦గూలె ననుచు, నచటనే జీవముల వీడి♦రవని దొరలి

తే॥ ఘోర శోకంబు గందర♦గోళపఱుప, నందముం జెడఁ దొడవులు♦చిందుచుండఁ
గనుల నశ్రుజాలము మబ్బు♦కరణిఁ గురియ, వనరి వినుతోవఁ గొందఱు♦వచ్చినారు.

తే॥ తలలు మోఁదుకొనెడువారు♦తడవువారు, కనుల నీరూర నా దళ♦కంఠ బాహు
వీథముల మీఁదఁబడి నూత్న♦విగత భర్తృ, శోకమున నేమి యెఱుఁగక♦స్రుక్కినారు.

తే॥ పదములును ఱొమ్ము భుజములు♦వదనములును, తొడిఁబడఁగఁ బలుమాఱులు♦
తడవి తడవి
యేడ్చియేడిచి నాలుక♦లెండఁ బాఱి, తెలివి దప్పి ధారణిపయిఁ♦దెరలినారు.

శా॥ పొందరు మున్ను దుఃఖములఁ ♦ బొందిన నెప్పుడొ పొల్లయల్కయే
పొందుదు రద్దియుం దుదిని ♦ పూర్ణ సుఖప్రద మంచు నెమ్మదిం
గొందురు దైత్యకాంత లిటు ♦ గూరిన యార్తి భరింపలేక యా
డెందముపైని వ్రాలి రట♦డిందిన ప్రాణము రోయుకైవడిన్. గరం॥

తే॥ జక్కినులు రక్కసులు నాగ♦చంద్రముఖులు, సిద్ధ సఖులు విద్యాధర♦స్త్రీ లభేద
మోహముంచుటచే శోక♦మున మునింగి, తడవి తనివి సనక చాలఁ ♦ దల్లడిలిరి.

తే॥ ధర్మము నశింప నెదఁ జేర్చు♦ధరణిజాత, మీఁది మరులున మమ్ముఁ ప్రేమ♦మింపవైతి
దానిచేఁగాదె యీగతి♦తనకెనీకు? దాని వదలి మమ్మువుడైనఁ♦దనుపరాదె?

తే॥ అనుచు ఱోల మందోదరి♦యలమటించి, కడలిపై మించు ప్రాలిన♦కరణి విభుని
వక్షమున ప్రాలి శిలలును♦వృక్షములును, కరఁగి తోడన ఫలవింపఁ♦గనికరించె,

చ॥ అనుర విభుండు తా మరణ ♦ మందిన పిమ్మట నేను నందుటల్
దొనఁ గతి దుర్భరం బమిత ♦ దుర్భర మక్కట! నాదు సన్నిధిన్
బొసఁగిన యివ్వి నీమకుట ♦ భూషిత శీర్ష్ణములే? కదించి నా
వ్యసనము మాన్పవో? వదన ♦ పద్మ వికాసము చూపవో యికన్?

చ॥ ఎలరిచి వెండికొండ భరి ♦ యించిన నీ పెనుమేని లోపలన్
వెలుపల నూవుగింజ యెడ ♦ వీడక తొల్చి యసుప్రజంబు ని
ట్టలమున రోయుతీరొ? పద ♦ టంబున జానకిమీఁది ప్రేమ లో
పలఁ గలదంచు నారసిన ♦ పద్ధతియో? యిది రామభాణముల్!

చ॥ అలయక రాము తూపులు గు ♦ హాముఖముంబలె ఱొమ్ముఁదొల్చి య
వ్వలఁ జనియున్న వక్కట! త ♦ పంబును దార్ఢ్యము వీర్యముం జెడన్
బొలిసితివే? యిఁకేది గతి? భూ♦రితరోగ శరంబొకండు ని
మ్మళముగఁ గ్రోలె జీవముల ♦ మానుష శక్తియు నింత యెప్పునే?

మ॥ వనితాజాతికి భూషణంబయిన యీ ♦ వైదేహి యందంబు త
ద్ధన పత్నీత్వము దైత్య నాసికయు లం ♦ కారాజు కామంబు రా
ముని కాంతార నివాస నిర్ణయ విధం ♦ బుం గూడి జంభారి చే
సిన పుణ్యంబుగఁ బూర్తియై పరిణమిం ♦ చె న్నాకు నేఁడీగతిన్.

చ॥ అమరుల దిగ్గజంబుల ను ♦ మాపతి ధాతృ ముకుంద జిష్ణులన్
సమరమునందు మించిన య ♦ సాధ్య బలాఢ్యున కెచ్చటన్ వినా
శము కలదే యటంచు నెల ♦ సంబున నుండితి నీ మహాతపఃి
ప్రమ ఫల జీవితంబునకు ♦ రాముఁడు పుట్టెఁ గృతాంతుఁడై భువిన్.

చ॥ కొమరుగ నొందు మూఁడు నఱ ♦ కోటికి మేర వచింపరాని స
త్త్వమునకు జీవితానకుఁ ద ♦ పఃఫలరాశికి నింక నాశ మే
ప్రమమున వచ్చునంచు మది ♦ గాఢ తరంబుగ నమ్మియుంటి నీ
తమ యను ఘోర హాలహాల ♦ మక్కట యన్నిటి ప్రమింగె ప్రేల్మిడిన్!

చ॥ జగము స్వభావ మిట్టిదని ♦ నత్య మెఱుంగు సమర్థు లెవ్వ రీ
జగముల నెల్ల గెల్చిన ప్ర ♦ శస్త బలిష్ఠులు నిల్చి రేమి? యిం
చగు విలు తేటి నారి పువు ♦ టమ్ములు గల్గిన శంబరారికే
యగడుపడంగఁ జిక్కిన బ♦లాఢ్యుని నాశము చేయ రే నగుల్! ౧౪౧౧

తే॥ రాము నెంచితి నాది నా♦రాయణునిగఁ, దెలియ కిట్టు లుత్తముని ప♦త్నిని చెఱగొని
వచ్చితివి తత్ఫలం బను♦భావ్యమయ్యె, నిప్పుడైన నియ్యది నీకు♦నెఱుఁగరాదొ?

మ॥ అని చింతాకులి తాత్మయై పనవి య♦త్యంతంబు దుష్ప్రాప వే
దన నిండారఁగ శీర్ణ హారమగు త ♦ ద్వక్షంబు హస్తంబుతోఁ
దనియం జేరిచి తృప్తియై నతని నా ♦ థా! యంచుఁ బేర్వాడి యం
తన నిశ్వాసము నిల్పె జీవములు నం ♦ తర్లీనమై పోవఁగన్. ౧౪౨౦

తే॥ అమరకాంతలు విద్యాధ♦రాంగనలును, మునిసతులు నాగ తరుణులు♦మనుజ సఖులు
పెక్కుగతుల మందోదరి♦పెద్దతనము, వేయి నోళ్ల శ్లాఘించి ర♦వ్వేళయందు.

సీ॥ అంత విభీషణుఁ♦డంతరంగంబునఁ, జింతించి క్రమరీతిఁ♦జిచ్చుకొలిపి
నంస్కారముల నెల్ల♦శాస్త్రోక్తముగఁ జల్పి, శవముల నుంచెఁ గా♦ష్ఠములమీఁద
వాద్య స్వనము లెల్ల♦వారి రవంబుల, వినసీక మిక్కిలి♦విస్తరించె
సిడమును తెల్లని♦గొడుగును తోడరా, నతని పత్నులును వె♦న్నంటి నడవఁ

తే॥ జుట్టివచ్చి యిర్వురకుఁ జి♦చ్చును రగిల్చి, చేయఁదగు క్రియలెల్లను♦చేసి యవలఁ
దక్కువారికిఁ గూడ నా♦తండె యుక్త, కర్మము లొనర్చె బడి నుద♦కంబుతోడ.

ఆ॥ అవల వచ్చి రాము♦నంఘ్రి పద్మములకు, మ్రొక్కి నతఁడు నతని♦పొనుఁగు గాంచి
లోక సహజ మిద్ది♦నీకు నున్మలిక మి, ట్లొందు టుఱవె యనుచు♦నూఱడించె.

32 శ్రీరామ నివర్తన పటలము. (3౫౮)

తే॥ బహుళ శాస్త్ర మర్మంబులఁ♦బక్వతి నైజ, ధర్మముల నెఱిఁగించి యా♦దైత్యరాజు
నూఱడించి లక్ష్మణుఁ గసి♦యొప్పుమీఱి, నిట్టులనియె రాముఁడు ప్రేమ♦మెనకమెనఁగ.

ఆ॥ అర్కసుతుఁడు మారు♦తాత్మజుఁడును తక్కి, కపివరులును వెంటఁ♦గదల నేగి
నీతియుతుఁడు యామి♦నీచర విభునకుఁ, బట్టమొనర నీవు♦కట్టుమయ్య. ౧౪౯-౫౫

క॥ అని యాజ్ఞచేసి పంపఁగ, ననిమిషులు దిగీశు లప్పు♦డగునంతకుఁ బ్రే
మను శక్తి కొలఁదిఁ దోడ్పడి, పనులొనరించిరి విశేష♦పరతంత్రులుగన్. ౧౪౯-౫౬

ఆ॥ పుణ్య తీర్థములను♦మొగులు జలంబుల, జలధి జలము హార♦నమితి సింహ
పీఠి బొమిడికమ్ము♦ప్రీతితో వేల్పులు, తెచ్చి కొఱఁతలేక♦యిచ్చినారు. ౧౪౯-౫౭

ఆ॥ అజుని యాజ్ఞవలన♦హరిణముఖుండు మ, యుండు వచ్చి హరిహ♦యుఁడు భవుండు
పొగడఁదగిన పగిదిఁ♦బూజ్య విధంబుల, మంటపంబు గూర్చె♦మండనముల.

తే॥ విధియుతంబుగా బ్రహ్మాది♦విబుధవరులు, పుణ్యతీర్థాభిషేకంబు♦పొనఁగఁ జేయ
నన్న యాజ్ఞానుసారి రా♦మానుజుండు, ప్రీతి మకుటంబు వెట్టె వి♦భీషణునకు.

ఉ॥ నీలగిరీంద్ర శృంగమున ♦ నీరజ మిత్రుఁడు తోఁచు చందమై
నీలమణీ విభాసిత వి ♦ నిర్మల పీఠి విభీషణుండు మో
దాలనుఁడై కిరీటయుతుఁ ♦ డై తగు బంధువులైన పూర్వ దే
వాలి భజింప వానవుని ♦ యందమునఁ వెలుఁగొందె నత్తఱిఁ. ౧౪౯౦

తే॥ సురలు కల్పక సుమములఁ♦గురిసినారు, తావి పూవుల సిద్ధ సా♦ధ్యావలులును
చిందఁజేయఁ ద్రిమూర్తులు♦శిష్టమూని, జనము లాశీస్సుమంబులఁ♦జల్లినారు.

తే॥ నవ్యమకుట భూషణుఁడు దా♦నవవిభుండు, భక్తితోడను సౌమిత్రి♦పాదసరసి
జాతములకుఁ బ్రణామంబు♦సరవిఁజేసి, పలికె విశదఫణితి నెల్ల♦వారు వినఁగ.

తే॥ ఏను శ్రీరాము సన్నిధి♦కేగి మరలి, వచ్చునందాఁక నీలంకఁ♦బ్రాభవమునఁ
గొఱఁతలేక పాలింపంగఁ♦గోరినాఁడ, ననుచుఁ బ్రార్థించి యొప్పించి♦యచటి కరిగె.

తే॥ కపికులేం(దునితోడ నం♦గదునితోడ, వచ్చి పదముల కెఱఁగిన♦వాని ద్వైత్య
విభుని రామచం(దుండు సం♦ప్రీతితోడ, నలమి మృదు భాషణంబుల♦నల్లననియె.

చ॥ పనిగొని మూఁడు లోకముల ♦ వారు నుతింపఁగ దేవతాలికిఁ
జనులకు నీతిపద్ధతికిఁ ♦ జక్కఁటికిం దగురీతి నిల్చి శ్రీ
యును సుకృతంబు కీర్తియు స ♦ మున్నతి నొందఁగ రాజ్యభారమున్
గొని సుఖమందుమా యనుచుఁ ♦ గొన్ని హితోక్తులు పల్కి పిమ్మటన్.

—: హనుమంతుఁడు సీతకు రామ విజయము తెల్పుట :—

చ॥ హనుమనిఁ గాంచి నీవు జన ♦ కాత్మజ యున్న వనంబు చేరి యిం
దొనరిన యెల్ల సంగతుల ♦ నొప్పుగఁ దెల్పుమ యన్న నాతఁడున్
బనివిని వాయువేగమునఁ ♦ బోవని జానకి యున్న చోటికిఁ
జని వసి వాడియున్న విర ♦ జాజికి వర్షముఁబోలెఁ గన్పడెఁ.

చ॥ కనఁబడి (మొక్కి భానుకుల ♦ కాంతుని నామము నుచ్చరించుచున్
దనియక గంతులేయుచును ♦ తాళము వైచుచుఁ బాటపాడుచున్
జనకజ తన్ను గాంచియె ని ♦ జంబు గనుంగొనఁ బెక్కురీతులన్
గునియుచు నెట్టకేని సుమ ♦ కోమలి పాదము డాసి యిట్లనున్. ౮౬౩౭

చ॥ శుభము శుభమ్ము మంగళము ♦ శోభన దేవతకున్ జయమ్ము మే
ల్బుభములు తల్లికిఁ దనుజ ♦ నూదనజాయకు భద్రముల్ సుర
(ప్రభృతులు సంతసింప రఘు ♦ రామ మదేభము యామినీచర
వ్యభిజన సారసాకరము ♦ నంకిలి వీడి కలంచెఁ దల్లిరో! ౮౬౩౮

ఉ॥ రావణ మత్త నాగమును ♦ రామ మృగేం(దము చించిచెండె ర
క్షోవిభు మస్తకంబులు వ ♦ సుంధర దోర్లైను వాని బావురుల్
(వేవులు నక్కలీడ్చెను శ ♦ రీరముమీఁద నెఱింగె (గద్దలున్
గావరు కన్నులం బొడిచి ♦ కాకులు దిన్నవి సంగరస్థలిన్. ౮౬౩౯

క॥ తోషమతి రామునాజ్ఞ వి, భీషణు నియమమున లంక ♦ వీథుల సుర వి
ద్వేషుల కాంతలు దక్కఁగఁ, భాషింపఁగ నొక్క యనుర ♦ (బతుకండయ్యెన్.

క॥ అమృతము మించిన యూవా, క్యములన్ విని యొక్క కళను ♦ గల రేక (క్రమ
క్రమమున వర్ధిలి యంకము, సమసిన విధుఁబోలి జనక ♦ జాత వెలింగెన్

ఆ॥ రావా గళితమైన ♦ రాజ బింబమువలె, ధరణిజాత ముఖము ♦ తనరఁ గాలుఁ
గేలు తొమ్మ్ము మనము ♦ లీలఁ బూరించెను, మేరలేక ముదము♦మీఱుకతన.

ఆ॥ కార్శ్య మొందియున్న ♦కాంతయంగములెల్లఁ, బెద్దవగుచుమిగులఁ♦బెరుఁగఁజొచ్చె
వాడియున్న వల్లి♦వర్షంబుచేత నా, నా ముఖముల వెలసి ననుచు భంగి. ౮౬౬౩

చ॥ భ్రుకుటియు వంగెఁ జెల్వముగ♦ఱొమ్మి చెమర్చెఁ దలం పొకండుగా
నొకటి వచించునట్టిదిగ ♦ నొప్పె సముత్కముచేతఁ బక్వమై
రకమగు ప్రేమ కల్లువలె ♦ భ్రాంతిని గొల్పునఁ? యేమివింత? జా
నకి కెది పల్కఁ దోఁచక మ♦నంబున నూరక యుండె నివ్వెర॥. ౧౪౪౪

ఉ॥ నీతియుతుండు సద్గుణి మ ♦ నీషి మరుత్సుతుఁ డద్దికాంచి త
ల్లీ! తరమెంచరాని యెన ♦ లేని కుతూహలమొంది యుత్తరం
బీతని కేమి యిత్తునని ♦ యెంచఁగ లేకిటు లూరకుంటివో?
కోఁతి యసత్యమాడె నను ♦ కొంటివొ? యన్న వచించు నామెయు॥.

చ॥ అసదృశమైన యుత్కలిక ♦ యూదట యన్నియు రేఁగి నన్ను నా
వసమున నుండనీకిటులు ♦ పల్లటసేసెను పక్కణింప నే
దెనయును తోఁపనీయమిని ♦ తెప్పిఱికుంటిని నిబ్బరంపు సం
తస మది చిత్త విభ్రమము ♦ దారొక్కనఁ జేయదె? మారుతాత్మజా!

ఉ॥ నీ వలనాఁడు నాచెఱను ♦ నీఁగెద నంచభయం బొసంగి యా
కైవడి మన్మనో నిలయుఁ ♦ గచ్చఱఁదెచ్చి దురాన దైత్యులఁ
వావిరిఁ గూల్చి తద్విజయ ♦ వార్తను తెల్పిన పుణ్యమూర్తి ని
న్నేవిధి సత్కరింతునని ♦ యేమియుఁ దోఁచకయుంటిఁ బావనీ! ౧౪౪౫

మ॥ ఇన వంశోత్తముఁ దోడితెచ్చితివి నా ♦ హీనస్థితిం దెల్పి మ
ధ్యున దుగిఖంబులఁ బాపినాఁడవు త్రిలో ♦ కంబుల్ ప్రసాదించిన॥
తనయా! యస్థిర లక్ష్మి లవ్వి నత మ ♦ స్త ప్రాంజలుల్ దక్క నే
యనువుం దోఁచదు వాంఛయున్నను ప్రియం ♦ బారంగఁ దెల్పంగదే!

చ॥ అనవుడు వాయుజుండు హృద ♦ యంబున నుబ్బి నమస్కరించి మ
జ్జననివి నీముదంబె యగు ♦ జానగు నా యభివాంఛలెల్ల ని
న్మనుకులచంద్రు సన్నిధి స ♦ మర్పణసేయ మనంబుగోరు నే
వనమునకంటె మేలయిన ♦ భాగ్యము నాకొకటేని లేదిఁక॥. ౧౪౪౬

మ॥ త్రిజగ త్సన్నుత జాతిరత్నము క్రియ॥ ♦ దీపించు స్త్రీరత్నముఁ
ద్రిజటం దక్కఁగ నిన్నలంచి బహుళా ♦ ర్థం గూర్చు నీరాక్షసీ
వ్రజము న్నా కసిదీఱ దంచుటకు సం ♦ రంభించె డెందంబు బే
రజము ల్పల్కిన వీరి నాలుకల వై ♦ రంబూడఁగా నూడ్చెదఁ॥. ౧౪౪౭

చ॥ పలుకఁగరాని ప్రల్లదము ♦ పల్కుచుఁ బైఁబడి మ్రింగుహార మం
చులుకఁగఁజేసి చీల్తుమని ♦ యుత్తలపెట్టుచు నొంచుచుండు నీ
పలువల జాతి చెల్వాలను ♦ పాద నఖంబుల ఛిన్న భిన్నముల్
నలిపెద నీవరం బొసఁగు ♦ చాలు రహించెద నంచు వేడఁగ॥. ౧౪౪౮

చ॥ చెలువలు భీతిమైఁ జెదరి ♦ సీతపదంబుల వ్రాలి తల్లి! నీ
యలఘుపదంబులే శరణ ♦ మంచు విధేయత వేఁడ నంజికల్
వలదని మాటయిచ్చి కపి ♦ వర్యుని గాంచి విశుద్ధ మానసా!
తలఁపకు వీరిఁ జంపుటకుఁ ♦ దప్పులు వీరలయందు గల్గునే? ౧౪౫౬

ఉ॥ రావణు బోధచే నటులు ♦ రాయిడి చేసిరి కాని వీరికిఁ
భావములందు నాయెడల ♦ వైరము గల్గద యస్వతంత్రతల్
నావిధి యిట్లు న న్నకరు ♦ ణంబుగ నేఁచుచు నుండెఁగాక యో
పావని! వీరు కుబ్జవలెఁ ♦ బాపులు గారు సహింపఁగాఁ దగున్. ౧౪౫౩

ఉ॥ పాప కులంబునం బొడమి ♦ పాపములం దలవాటుపడ్డ దు
ర్లేపులె యైన నావలని ♦ ప్రేమను వీరి మనంబులందు సం
తాపము గూర్పఁ జూడకుము ♦ ధర్మగుణాలయ! పుణ్యమూర్తి! నా
ప్రాపును గోరి రియ్యది వ ♦ రంబుగ నాకొఱ కీయ వేఁడెదన్. ౧౪౫౪

చ॥ అనవుడు వేఁడుటేల? యిది ♦ యాజ్ఞయ కాదె? కృపానముద్రవౌ
జననివి! తల్లి పల్కఁ లెద ♦ జార్చు సుతుండు సుతుండె? మేలు! నీ
ఘనమతి నెంచి నట్ల యగుఁ ♦ గాకని పావని కేలుమోడ్చు నై
కొని యటనిల్చి జానకిక♦ కుంఠిత మోదముఁ గూర్చుచుండఁగన్. ౧౪౫౫

చ॥ అచట విభీషణుం బిలిచి ♦ యార్యుఁడు సీత నలంకరించి నీ
విచటికిఁ దోడితెమ్మన న ♦ భీష్టము నందినభంగిఁ బొంగి యు
బ్బుచు దనుజప్రభుం డరిగి ♦ భూసుత సన్నిధి శీర్ష క ప్రభల్
రుచిరముగా ధరం బరవ ♦ ప్రమొక్కి నయంబు భయంబు పెంపునన్.

శా॥ తల్లీ! కోరిన శత్రు వీర జయ మా ♦ స్తంబయ్యె రాముండు నిన్
వాల్లభ్యంబునఁ జూడఁగోరె దరిసిం ♦ పన్ వచ్చి రంగస్థలం
బెల్ల న్నిండిరి వేల్పు లచ్చటికి వే ♦ యింపారఁ దోడ్తేర న
న్నుల్లాసంబునఁ బంపె లెమ్ము లలి ను ♦ ద్యోగింపు నై సేతకున్. ౧౪౫౨

ఉ॥ నావుడు సీత యిట్టులను ♦ నాయిట నున్న విధంబు లెస్సగా
దేవతలున్ దినేంద్ర కుల ♦ దీపుఁడు మానులు నాకలోక రా
జీవ దళాక్షులుం గనుట ♦ సెబ్బఱి గాదది యింతలింత లే
నీవిధి నొందియుం దుదకు♦ నెట్లు రహింతు నలంకృతుల్ గొన. ౧౪౫౮

తే॥ అనుచు జానకి వచియింప♦ననురవిభుఁడు, తల్లిరో! రామునాజ్ఞ చం♦దంబు నిట్లు
విన్నవించితి నన నామె♦విభునియాజ్ఞ, యిట్టులేయైన సరియని♦యియ్యకొనియె.

—: అప్సరసలు సీత నలంకరించుట :—

తే॥ జనకజ నలంకరింప న♦ప్సరస లేగు, దెంచి తిరుమంజనము సేయఁ♦దివిరి తగిన
పునుఁగు కస్తురి గంధ చం♦దనము తావి, తైల జలములఁ జేకూర్చి♦దాసినారు.

ఉ॥ స్త్రీల సులక్షణంబులకు ♦ క్షేత్రము క్రొత్తడి జాతి సొమ్ము మే
ల్లీలల కెల్ల మచ్చు కడ ♦ లిఁ దెలిదేటిన వెన్నతోడు ధ
ర్మాలికిఁ దల్లియైన జన ♦ కాత్మజ యెంటి జడఁ దదల్చె రం
భా లలితాంగి వేదముల ♦ వ్యాసుఁడు నేర్పున విచ్చుకైవడిఁ. ౧౪౬-౧

చ॥ తరమగు దొండఁబోలుచు ను ♦ ధామధురోక్తుల నొయ్యనొయ్య వె
ల్వఱచెడు నోట ముత్తెముల ♦ వంటి రదంబులఁ దోమి నెత్తికిఁ
బరిమళ తైలమంటి మను ♦ వట్టిన రత్నము సానవట్టు న
ప్పరుసున గీత మంగళ ర ♦ వంబులతో జలమార్చి రచ్చెలుల్. ౧౪౬-౨

చ॥ పవడపుఁ దీవ నారజపుఁ ♦ బాల నురుంగున మూసియుంచు న
ప్పునిదిని చందనం బలఁది ♦ వక్షముపైఁ దగఁ జెందిరంబు సాం
కవమును మెత్తి మేల్కొనుమ ♦ కన్నియ వన్నియ పట్టుచీరయుఁ
సవరణచేసి మేఖలను ♦ సొరుగఁ దాల్చిరి సన్నకౌనుపై. ౧౪౬-౩

సీ॥ ఇంద్రాణి తాల్పుంగ♦నిమ్మగు రిక్కల, రహినొప్పు తారహా♦రంబుగూర్చి
విద్రుమోష్ఠమునకు♦విమలమౌ కుంకుమ, రసముఁబో ల్తాంబూల♦రసము దడవి
నంతనగాఁగ వ♦సంతంబు చుట్టి హా, రతి యెత్తి దేవతా♦రక్షచేసి
యజ్ఞమండలము నం♦దంకమృగంబన, హైమ విమానంబు♦నందు చేర్చి
తే॥ విబుధకాంతలుతనుచుట్టి♦వెలసియుండఁ, గపులుదైత్యులు గుంపులై ♦క్రందుకొనఁగ
వెడలఁ బాఱి నల్లల్ల వి♦భీషణుండు, నీరద శ్యామ గాత్రు స♦న్నిధికి వచ్చె.
తే॥ ఇవల మునులు సురలు వారి♦యింతులును ప్ర, మోదమున గుంపులై చేరి ♦
మురియుచుండఁ
దక్కువార లానంద వా♦ర్తలు వచించు, చింపుగాఁ జూచు వేడ్క వ♦హించి క్రమ్మ.

ఉ॥ ఉత్తమవంశ దీపిక య ♦ యోనిజ సాధ్వి పవిత్ర సద్గుణో
దాత్త చరిత్ర సీతను ము ♦ దంబునఁ జూడఁగఁ గోరి గుంపులై
యెత్తుగఁ గూడి త్రోవ యిడ ♦ కుండఁగ దైత్యులు దండపాణులై
మెత్తి యదల్చి త్రోచిరి ప్ర ♦ మోదుల మోములు నల్లఁ బాఱఁగ.

క॥ అత్తతి రాముఁడు నందియ, మెత్తిన చిత్తంబుతోడ♦నుద్యాగింతంబున్
దత్తఱియగు చేలన ముని, సత్తము లట జరుగు తీరు ♦ చయ్యనఁ దెలుపన్.

క॥ అది వినియు వినక మున్నే, పెదవులు చలియింప దైత్య ♦ విభుఁగని యీఁబె
ట్టిదముల నీవుండఁగఁ జే, యుదునే? తగునయ్య ప్రేమ ♦ యుతుల నలంపన్?

క॥ కదనంబుఁ జూచు వేడుకఁ, బదుపులుగా వచ్చియున్న ♦ వారి నురక యి
ట్లుదలించుచు దండింపం, బదరి యనుమతించు నతఁడు♦ప్రాజ్ఞుండగునే? ౧౪౯౯

ఉ॥ శూలియుఁ జక్రియు న్నలువ ♦ నుందరులఁ విడనాడి వచ్చుటల్
పోలునె; తక్కు వేలుపుల ♦ పొల్పులఁ దెల్పఁగనేల? తాపస
స్త్రీలును పూరుషుల్ ముదము ♦ చే నిటురా నదలించి మోఁదుచుం
దోలఁట క్రూరకృత్యమగు♦దోసము సుమ్మిటు సేయఁగూడునే? ౧౪౯౦

ఆ॥ సాధు జనుల నిట్లు ♦ నడ్డసేయక యడఁ, గించి తఱుమఁగొట్టు ♦ టించుగాదు
వలదటంచుఁ గినిసి ♦ పలుక విభీషణుఁ, డడలుతోడ నొడలు ♦ వడఁక నిలిచె.

శా॥ సీతాదేవి రణాంగణంబును సమీ ♦ చీనంబుగాఁ జూచి త
ద్భూతక్షోణిని కంకగృధ్ర బలి భు ♦ గ్భూతాలికిం బండువుల్
ప్రీతించేసిన రామభద్రు విలస ♦ ద్వీరాంక వేషంబు నెం
తో తృప్తింగనఁ దత్తఱించు హృదయాం ♦ దోళంబుతో వచ్చుచున్.

శా॥ నా పూతత్వము తేటగాఁ దెలిపి పై ♦ నా నాథు వీర్యంబు ను
ద్దీపింపం బొనరించి నాకులము కీ ♦ ర్తి న్నిల్పి యీలోకమున్
జూపం బూనిన మారుతాత్మజున కి ♦ చ్చో నా సతీత్వంబు సు
శ్రీ పెంపొందఁగ నిశ్చలంబగు చిరం ♦ జీవిత్వ మీఁ జాలునే? ౧౪౯౩

శా॥ నామేనిప్పు డశుద్ధమయ్యె నసువుల్ ♦ నాశిల్లి నట్లేయగున్
బ్రేమంబొక్కటి చూడ నాసగొని యు ♦ ర్వీన్నిల్చె; వేఱొండు చే
తో మోదంబును కూర్ప లేదనుచు సం ♦ తోషించి సౌదామినీ
జీమూతం బననొప్పు చాపయుత రా♦జీవాక్షు వీక్షించెఁ దా. ౧౪౯౪

చ॥ తొడరి సురాంగనామణులు ♦ తోడనురాఁగ విమానమందు వ
చ్చెడి జనకాత్మజాత తన ♦ జీవములఁ మరలఁ వహించు వ
వ్వడువున డిగ్గెఁ దన్ముఖము♦భానుకర వంశ పయోధి సోముఁ డ
య్యెడ హృదయాంబుజం బలర ♦ నిమ్ముగు సొమ్ముగఁ గాంచునట్లుగన్.

మ॥ ప్రతిజన్మంబున జీవితేశుఁడయి తో ♦ డ్పాటొంది దుర్జన్మ దుఃఖతతుల్ ద్రోచి ముదంబుగూర్చు నిజ హృ♦త్కాంతుఁ మనోమోదన
స్థితి వీక్షించి భజింపఁగంటి నిఁక నే ♦ జీవించియున్నఁ నరే
గతియింపఁ నరె యంచు వీడినది యా ♦ కంజాక్షి హృత్తాపమున్.

క॥ ప్రేమస్వరూపుఁడగు శ్రీ, రాముఁడు వీక్షించె జనక ♦ రాజ కుమారిఁ
రామాజన తిలకము సా, ధ్వీమణి సద్ధర్మకీర్తి ♦ దేవతను రహిఁ. ౧౪౯౨

క॥ గ్రీష్మలత పోల్కినున్న వ, పుష్మతి తనపాదములకు ♦ మ్రొక్కినఁ గని యా
యుష్మంతుఁడు గనెఁ గన్నుల, శుష్మ మురలఁ జూచు దంద♦శూకమువోలెఁ.

—: శ్రీరాముఁడు సీతను కఠినోక్తు లాడుట :—

మ॥ నియతిం దప్పిన దైత్యునింటఁ గుల హా ♦ నిం గూర్చి నీచాన్నముఁ
బ్రియమారఁ భుజియించి శీలమును బా ♦ వింద్రోచి యిన్నాళ్లు దు
ష్కీయలఁ లజ్జను వీడి చావక యిటుల్ ♦ జీవంబుతో నుండి యే
భయముఁ లేకిట కేల వచ్చితివి? సం♦భావింతు నంచెంచియో? ౧౪౭

చ॥ నిను చెఱ వీడ్చి చేకొనఁగ ♦ సీరధి గట్టి నిశాచరాన్వయం
బును మొదలంటఁ గూల్చి రణ ♦ భూమిని రావణు సంహరింపలే
దినకుల గౌరవంబు మఱి ♦ యేను వహించిన ఱట్టుచేఁ గలం
కను వహియించు నంచుఁ గడఁ ♦ కం జనుదెంచితి వైరిఁ గూల్చితిఁ.

చ॥ అమృతమువిూఁదికంచె నధి ♦ కాసను ప్రాణుల మేని మాంసముఁ
నమలుచు నాసవంబు వ్యస ♦ నంబుగ నానుచునుండి మాయెడఁ
సుముఖత చూపుచుండు టిఁకఁ ♦ జొప్పడునే మరణించుదాఁకఁ! బ్రే
మమున నొనర్చు విందు లవి ♦ మామది కెంత రుచించునో కదా! ౧౪౮

తే॥ పావన కులంబునం జనిం♦పక ధరిత్రిఁ, గీటకము వలె జన్మించి♦కీడుపడఁగ
నత్ప్రవర్తన మడుగంట♦జార్చి జన్మ, సంపదకుఁ దగువని పూర్తి♦సలిపినావు.

చ॥ ఇలువడి సత్ప్రవర్తన మ ♦ నీర్ష్య యసీచత శ్రీకరత్వముఁ
లలిత విచక్షణత్వము క ♦ లంకములేని మనంబు కీర్తియుఁ
గులసతి లక్షణంబు లవి ♦ కూల్చితి పట్టుగ నీదు పుట్టుచే
విలస దుదారతం గనని ♦ పృథ్వీపు కీర్తిని పోలె దుర్మతీ! ౧౪౯

ఉ॥ ఉత్తమ వంశజాతలు వి ♦ యోగము గల్గిన వేళ నింద్రియ
స్వత్త నడంచి శీలమున ♦ భంగము కాని దిటంబు గల్గి సం
పత్తను భోగహీనతఁ ద ♦ పం బొనరింతురు మాన రక్షకై
చత్తురు గాని నీకరణి ♦ సౌఖ్యము లందరు శీల నాశినీ! ౧౫౦

చ॥ నిలువక పొమ్మ్ని నామదిని ♦ నీదగు చేష్టలు జింపమట్లు గం
డలుగను కోయుచుండె నెద ♦ వ్రయ్యఁగఁ జావును కాదయేని నీ
వలచిన చోటికేగి సుఖ ♦ వర్తన నుండుము నిన్ను గైకొనం
గొలువదు బుద్ధి యంచుఁ గొఱుఁ ♦ గ్రుచ్చిన భంగి నదల్చి పల్కఁగన్.

చ॥ ఇనకులు పల్కఁగ విని య ♦ హీన గుణాత్మకులైన వేలుపుల్
మునులును వానరుల్ దనుజ ♦ ముఖ్యులుఁ దక్కఁ సభీ జనంబులుఁ
మనము కలంగఁబొఱ మఱు ♦ మాట వచింపఁగలేక బోరునఁ
బనవిరి విహ్వలించిరి ప్ర ♦ పాతము సెందిరి సోలి ధాత్రిపై. ౧౫౨

శా॥ నేలం జూచుచు నిల్చినట్టి కరుణా ♦ నిష్పంద వారాశి సం
శీలవ్రాతము కాణయాచి త్రిజగ ♦ చ్ఛీదాతి వై దేహి ని
ర్వేలా దుఃఖ పయోధి మున్గి వ్రణముల్ ♦ వేధింప బెగ్గిల్లు నా
లీలం గంపిలెఁ గుండె హా యనియె వా ♦ లెక్ ధాత్రిపై దబ్బునన్.

శా॥ రామ త్రస్నావిభు వాక్కు నెత్తిపయి ని ♦ ర్ఘాతంబునాఁ గ్రుమ్మఁగా
భూమిం గూలిన సీత కర్మ మట సం♦బోధింపఁగా లేచి వాఁ
త్రస్తామ త్రోణిఁ దపించు నేణి జల భృ ♦ త్కాసారముం గాంచి పో
నేమార్గంబును లేమిఁ దల్లడిలు న ♦ ట్లోగెం దలంకించుచున్ ౧౪౮

ఉ॥ నీరును నెత్తురుం గలిసి ♦ నేత్రములం దిగజాఱ నేడ్చుచున్
దోరక నేను ప్రాణముల ♦ తో మనినట్టి ఫలంబు తాళఁగా
నేరని యిట్టి వాక్యముల ♦ నే వినఁ గావలయున్ మదీయ దు
ర్భర దురంత దుష్కృతులు♦ పామఁగ నేరి మఱేమనందగున్? ౧౪౯

మ॥ కరుణా సాగర! మారుతాత్మజుఁడు లం ♦ కం జేరి వీక్షించి నీ
వర కారుణ్యముఁ గూర్చి పల్కుచు సమా ♦ శ్వాసించెఁ గాకున్న భూ
భరమై యే మనుదాననే? యతఁడు నా ♦ బన్నంబుల న్నీకు వి
స్తర ఫక్కిన్ వచియింపఁడో? వినుత దూ ♦ తత్వంబు తాఁ జేయఁడో?

మ॥ పురుషోత్తంనమ! యింతకాలము శ్రమం ♦ బుం గొంచుఁ గాపాడు ను
స్థిర చారిత్రము సత్తపస్స్నితియుఁ బా ♦ తివ్రత్యమున్ నర్వమున్
బర మర్మజ్ఞ విచక్షణం బయిన నీ ♦ భావంబు వీక్షింపమిన్
బరిసెన్ వీసరవోయె వీఱిఁడి ప్రలా ♦పం బట్లు వ్యర్థంబుగన్. ౧౪౯

మ॥ స్థిర పత్నీత్వము గల్గు దాన నన నా ♦ చిత్తంబె సాక్ష్యంబగున్
సరసీజాననుఁడేని నాదు హృదయ ♦ స్థైర్యంబు మార్పంగ లేఁ
డిరవారంగ రఘూద్వహుండె సభ న ♦ న్నిట్లాడుచో నింక మ
ద్వరు భావంబును మార్ప నేర్పుగల డై♦వ మొక్కఁ డున్నే యెటన్?

చ॥ అజ హర చక్రులుం గరత ♦ లామలకంబుగ సర్వ కార్యముల్
త్రిజగములం దెఱుంగుదురు ♦ తేఁకువఁ గాంతల చిత్త సంస్థితుల్
నిజముగఁ గాంచలేరు మఱి ♦ నిర్మల నిష్ఠఁ బతివ్రతాత్వ మ
క్కజముగ నెవ్వరింకఁ గనఁ ♦ గా నొనరింతు? ఫలంబు నేమగున్?

ఉ॥ కావునఁ గాయముం విడుతు ♦ కార్యమగున్ భవదాజ్ఞ యట్టి న
ద్భావయుతంబ కాన నెడఁ ♦ దం గొదుకం బనియేమి యుండు? నా
చావును గోరుచుండె విధి ♦ చక్కటి యంచు మఱందిఁ గాంచి య
న్నా! వనమందు వోలెనె యొ♦ నర్పుము ప్రస్తర మొండు వహ్నితో.

ఉ॥ నాయన! పుణ్యరూప! రఘు ♦ నాథుఁడు పల్కిన పల్కువించె! నా
కీ యవశిష్టకార్యము ర ♦ హిం బుయిలోటము మాని క్రచ్చఱిం
జేయుమ యన్న నాతఁడును ♦ చేడ్పడి దున్నహా వేపమాన చిం
తాయత నాంతరంగుఁడయి ♦ యన్న మొగంబును కాంచె నత్తఱిన్.

మ॥ జలజాతేక్షణు సమ్మతిం దెలుపు నం ♦ జ్ఞం గాంచి స్వప్రాణముల్
వలవంజాలని లక్ష్మణుండు వగతో ♦ వాపోవుచున్ వెక్కుచున్
బెలుచం గట్టలు తెచ్చి పేర్చి యనలున్ ♦ ప్రేరేచె వైదేహి ని
శ్చల చిత్తంబునఁ జేరవచ్చె జనముల్ ♦ సంతాపముం బొందఁగన్.

—: సీత యగ్నిం జొచ్చుట :—

సీ॥ లోకజనని వహ్ని ♦ లో డిగ డాయంగ, వేదంబులెల్ల వా♦విడిచి యేడ్చె
ధర్మదేవత యెదఁ♦దల్లడిల్లెను ప్రద, క్షిణము సేయఁగఁ ప్రాణి♦గణములేడ్చె
నమరకాంతలు బోరు♦మని విలపించిరి, బ్రహ్మయుఁ గూడని♦పగిది యనియె
హరుఁ డక్రమంబనె♦హరిరాజు బెగ్గిలె, భల్లుకేంద్రుఁడు పార♦వశ్య మొందె

తే॥ విన్నఁదన మొందె వెగచి వి♦భీషణుండు, క్రుక్కి- క్రుక్కి-సౌమిత్రియు♦సొమ్మువోయె
చెడితిరా యంచుహనుమ ప్ర్రూ♦న్నడియెరామ, విభుఁడునిర్విణ్ణుఁడై♦చాల♦వెగడుగుడిచె.

సీ॥ అనుచితంబని సుర♦లన్యాయమని సాధ్యు, లాగడంబని యక్షు♦లనుచునుండ
ఎడకడయని సిద్ధు♦లెగ్గని యురగులు, తగని పాడియని గం♦ధర్వు లనఁగ
గరుడు లాక్రందింప♦ఖగములు విలపింపఁ, బంచభూతంబులు♦పరితపింప
దనుజులు మిడుకంగ♦మనుజులు నడుకంగ, స్థావర జంగమ♦తతి గలంగ

తే॥ శేషుఁడొదుఁగంగలోకముల్ ♦శోషిలంగ, గ్రహచయంబులు తమతమ♦గతులుదప్ప
సాగరంబులు రోదన♦స్వనము నింప, ధారణీజాత యగ్నిం బ్ర♦దక్షిణించె. ౧౪౯

చ॥ వలగొని నిల్చి రామ పద ♦ వారిజముల్ మదినుంచి యో మహా
నల! నకల క్రియాధికర ♦ ణా! వినివారిత లోక కల్మషా!
చలమతినై మనంబున వ ♦ చన్ననఁ గర్మల నెన్నఁడేనియున్
గలఁక వహింతునేని ననుఁ♦కాల్పుము బూది యొనర్పు పావకా! ౧౫౦

తే॥ నియతి నిట్లు ప్రార్థించి యా♦నీరజాక్షి, తనదు కాణాచియైన చెం♦దమ్మియందు
చొచ్చునది యోలె జిచ్చునఁ♦జొచ్చి నిలిచె, సర్వ జీవులు మనములఁ♦సంతపింప.

చ॥ అవనిని సర్వభక్షకుఁడ ♦ నై యపవిత్రుఁడనైన యేను నీ
యవనిజ సోఁకుచేత విమ ♦ లాత్మునఁడ నయ్యెదనంచు నుబ్బు నా
పవన నఖుండు నగ్గరిత ♦ పావన పావక కీల మాఁడి రా
ఘవు కడ కేగుదెంచెఁ గర ♦ కంజములన్ వహియించి జానకిన్. ౧౫౧

మ॥ పతి వీక్షించిన కిన్కచే నయిన తా ♦ పస్వేద బిందు వ్రజ
స్థితి యొక్కింతయు మాఱలేదు జడలో ♦ జెల్వారు నవ్యాబ్జ సం
తతి సుంతేనియు వాడలేదు కనుమీ ♦ తాత్పర్య యుక్తుండవై
దితి వంశాంతక! నిష్పకం బెదలు ధా ♦ త్రిం దాఁకునే యెన్నఁడేఁ?

శా॥ నా దౌర్బల్యము సుంతయేని మది నె ♦ న్నంబోక కోపంబుతో
వైదేహిం గన నామె స్వీయ మహిమా ♦ వహ్నిం దగుల్వడ్డ నా
దా దార్ఢ్యభాగ్యము నేమియందు? మఱి నా ♦ యత్యాహితం బేదియున్
లేదే? నాపయిఁ గిన్క యేలొకో? జగ♦ల్లీలా మహానాటకా! 1103

మ॥ అని ప్రార్థింపఁగఁ గాంచి లోకములు స్వా ♦ స్థ్యంబొందె బెగ్గిల్లి సో
లిన ప్రాణంబులు నెమ్మదిం గొనియె వి ♦ క్లేశంబు సంధిల్లఁగా
ముని పత్నుల్ సురదైత్య కాంతలును స ♦ మ్మోదాత్మలై యేచి ల
జ్జను పాటింపక గంతులేసి రెవరా ♦ సంతోషముం బొందరో? 1104

మ॥ గురు మోదంబున వానరావళు లొగిన్ ♦ కోలాహల ధ్వానముల్
పరఁగం జేసెను రాముఁ డయ్యదనునన్ ♦ వైశ్వానరుం గాంచి దు
శ్చరితం దీని దహింపకిట్లు కరుణన్ ♦ శాంతుడవై కాచు టె
వ్వరి యాదేశము? నీవెవండ? వన భా ♦ స్వద్వహ్ని తా నిట్లనున్.

సీ॥ నే నగ్ని దేవుండ ♦ నీదేవి వైదేహి, తనదు పాతివ్రత్య ♦ దహనుచేత
దహియింప సహియింప ♦ దలము గాకిటు నిను, శరణంబు వేఁడితి ♦ సంశయింతు
వేలొకో యెఱిఁగియు ♦ నెఱుఁగనికై వడి, జగములయంగున ♦ సతులు పతుల
నెడసియుండిన సంశ ♦ యించుట సందేహా, ములఁ బలువిధములఁ♦గలఁక లేని

తే॥ కరణిఁ దొలఁగించుకొనుట నా♦కడన జరుగు, చుండుటయు లోక సహజమై ♦
యుండుఁగాని
యామెచే నేను శుద్ధుండ నగుచునుండ, నామె పరిశుద్ధురాలని♦యనఁగనేల?

సీ॥ సత్యశీలుండగు ♦ సామీరి పలుకుల, మన్నించి చేపట్ట ♦ కున్న నీవు
శంకానివృత్తి ని♦శ్చయరీతిఁ జూపు నా, నయ వాక్యముల నెంత♦నమ్మఁగలవొ?
అమరులు మునులు లో♦కములు హాహాకార, మొనరించుచుండుట♦వినఁగ రావొ?
ధర్మంబు వీడి య♦ధర్మంబుపై బుద్ధి, గూర్చు విధంబెందు♦నేర్చికొంటి?

తే॥ పూతచారిత్ర కోపంబె♦పూనునేని♦ మొగులు కురియునే? మేదిని♦పగులకున్నె?
తగవు నిలుచునె? జగములు♦తలరకున్నె?, అంబుజభవుండు గడగడ♦లాడకున్నె?.

తే॥ అనుచు వచియించి తపియించు♦నగ్ని విబుధ, వరులు గొనియాడ జీవులు♦వనటనీఁగ
సీతఁ గొని తెచ్చి రాముని♦చెంత నిలుప, నతఁడు కారుణ్య సహితుఁడై ♦యనియె నిట్లు.

ఉ॥ నీవు సమస్త జీవులకు ♦ నీతి తొలంగని సాక్షి వౌటచేఁ
బావని లోక నిందలకుఁ ♦ బాత్రముగానిది సీత యంచు సం
భావనసేసి పల్కితివి ♦ బంధురరీతిఁ బరిగ్రహించెదఁ
దేవిని వానరావళియు ♦ దేనతలుం బరితోషమందఁగఁ. ౧౫౦౯

మ॥ అని వాక్రువ్వ సమస్తలోకము లపా ♦ రానందమున్ బొందె బ్ర
హ్మాను గీర్వాణులు గాంచి తాన తన మా ♦ యన్నిల్చి సామాన్యుఁడౌ
జనునిం బోలెను తన్నుఁ దా నెఱుఁగకీ ♦ చందాన నున్నట్టి రా
ముని పూర్వస్థితిఁ దెల్పవే యనుడు వే ♦ ల్పుంబెద్ద తానిట్లనున్. ౧౫౧౦

—: రాముని పురుషోత్తమత్వమును నలువ వెల్లడించుట :—

శా॥ శ్రీరామా! పురుషోత్తమా! రవికుల ♦ శ్రేష్ఠుండవే నీవు! నా
మేర న్నిల్చిన యల్పబుద్ధి నగు స ♦ మ్మిశ్రోక్తి సైరింపు నీ
తీరుం దెల్పఁగ శక్తిలే దుపనిష ♦ త్సిద్ధాంత తత్త్వంబ వా
ధారాధేయము లీవ సర్వమును నీ ♦ తత్త్వంబ లోకేశ్వరా! ౧౫౧౧

మ॥ తొలి తత్త్వంబగు మాయయున్ మరల నం ♦ దుంబుట్టు తత్త్వంబు ల
వ్వలఁ బైనుండెడు జీవుఁడున్ దనకుఁ బై ♦ భాస్వత్ప్రభారాశియై
తలఁపం దెల్ప వచింపరాని పరమా ♦ ర్థం బీవ నీమాయచేఁ
గలుగు న్నిల్చు నశించు లోకములు సం ♦ కల్ప ప్రభావంబునన్.

చ॥ తొలిస్థితియైన సృష్టియును ♦ తుట్టతుదిం గల నాశమున్ సదా
చెలఁగని నీస్థితి న్నిగమ ♦ శీర్షములే పరమార్థమంచు ని
న్నొలసి వచించుఁగాని మఱి ♦ యొక్కరి నిక్కడ కేగుదెంచు వా
రలఁ గలవానిఁ దెల్పవు ప ♦ రాత్పర! సర్వ జగన్నియామకా! ౧౫౧౩

చ॥ శివునకు నాకు నింద్రునకు ♦ శిష్ట జనాళికి జీవరాశికిన్
దవిలియుఁ దౌలకుండు పర ♦ తత్త్వము నీవని కాంక్ష చేసి ని
క్కువము నెఱుంగు పుణ్యజన ♦ కోటి భవాంబుధి దాఁటి దేవతా
స్తవన విశేష పాత్రమగు ♦ సత్యపదంబును గొంద్రు రాఘవా! ౧౫౧౪

మ॥ తలిదండ్రుల్ తమ జన్మకారకులుగాఁ ♦ దర్కించు సజ్జుల్ ధరా
స్థలిలో సంసృతి పాశ బద్ధులయి సం ♦ తాపించి తత్త్వార్థమున్
దెలియంజాలక చావు వుట్టువుల యా ♦ ర్తిం గుందుచున్నారు వి
జ్ఞులు నీతత్త్వ మెఱింగి ముక్తులయి సం ♦ శోభింతు రెల్లప్పుడున్. ౧౫౧౫

చ॥ ఇరువది యైదు తత్త్వముల ♦ కేవలి తత్త్వము నీవుగాక వే
రొరువుఁడు లేఁడటంచు శ్రుతు ♦ లొక్కటఁ జాటుచునుండె నుత్తమున్

కరులగు వారు దీని కీకఁ ♦ గావలెనే వ్యవహార ధర్మమం
దొరిమిక సాక్షి నమ్మునకు ♦ నుత్తర సాక్షిని పోలె నిద్ధర ౧౫౬౯

మ॥ అనుమానాదిక సప్రమాణగతి నూ ♦ హాపోహముల్ నేత నిఁ
గన సాహాయ్యపడంగలేవు వనజా ♦ క్షా! వేద శీర్షంబులుఁ
నిను నీ డాపటికంబు పూర్తిగఁ గనఁ ♦ లేకున్న విజ్ఞాన వీ
క్షణచే జాడగ నిర్ణయించి తెలుపుఁ ♦ సర్వేశ! సర్వాత్మకా! ౧౫౬౨

ఉ॥ నీ కరుణా విశేషమును ♦ నెమ్మి వహింపని వారి కింద్రియో
ద్రేకము విఘ్న కారకము ♦ దివ్య భవద్గుణ రూపలక్ష్మి న
స్తోకముగా నెఱుంగుటకుఁ ♦ దూకొని యింద్రియ శక్తిఁ గ్రుంచ నీ
శ్రీ కమనీయ పాద సర ♦ సీరుహ చింతన దక్క నున్నదే? ౧౫౬౩

శా॥ నీకుం బుట్టువు లేదు మాయయుఁ దొలి ♦ న్నీనుండియే పుట్టి నీ
యాకాశాదిక పంచభూతములు త ♦ త్త్వాదుల్ ప్రపంచంబు మా
యాకార్యంబులు కల్పకాలమున మా ♦ యఁ డిందు సమ్మాయ నీ
యాకారంబున డిందు నీకు విలయం ♦ బా లేదు నిత్యాత్మకా! ౧౫౬౪

మ॥ మించుం బోలె క్షణంబులో నడఁగు ని ♦ మ్మిథ్యా ప్రపంచంబు సృ
ష్టించం బెంచఁగ ధర్మము న్నిలుప సు ♦ శ్రీసంప నేకాకివై
ప్రాంచద్రీతిని నన్ను వెల్వఱుతు వం ♦ త్యంబందు నాశంబు గ
ల్పించం బూనెదు డాఁగియుండవును తృ ♦ప్తిం గానరా వెన్నఁడున్.

శా॥ నారూపంబున సృష్టిచేసి జగముల్ ♦ నారాయ ణాఖ్యుండవై
యారం బోషణ చేసి శూలివయి సం ♦ హారంబు గావింతు వీ
వౌరా! రే పవళుల్ దినేశ్వరుఁడు ప్ర ♦ త్యక్షంబుగాఁ జేసి లో
కారాధ్యుండును లోకబంధుఁడగు చా ♦ యం బొంది నశ్వేశ్వరా!

శా॥ సంపన్నాంధత నొందు మా మదము నా ♦ శంబంద నక్తంచరుల్
చంపఁ యత్నముచేసి పాఱఁదఱుమఁ ♦ సంరక్షకై నిన్ను ప్రా
ర్థింపఁ మాకయి పెక్కుజన్మములు ప్రీ ♦ తిం బొందుచున్నావు నీ
కింపుం గూర్చెడి యాటలో విధులొకో ♦ యీకార్యముల్? రాఘవా!

మ॥ ప్రణవార్థంబు నెఱుంగువారె పరమా♦ర్థంబైన నీతత్త్వముఁ
గణనీయంబుగఁ గాంచువారలును ము ♦ క్తద్వేషులుఁ ముక్త బం
ధనులుఁ; దక్కినవారు సంచలిత త ♦ త్త్వజ్ఞానులై జన్మ కా
రణ మాయంబడి ముక్తి మార్గమును చే ♦ రం బోవ రెన్నాళ్లకుఁ.

క॥ నీయాప మిట్టిదయ్యెను, గారామున జగములెల్లఁ ♦ గాంచి పెనిచి ధ
ర్మారూఢిఁ జూపు జననిని, కారాని వచస్సులాడి ♦ కలఁపకు తండ్రీ. ౧౫౬౭

—: శంకరుఁడు దశరథు నటకుఁ బిలిపించుట :—

క॥ అని నలువ పలుకఁ బశుపతి, యను నీవు జగంబులకు న ♦ నాదివి త్రిజగ
జ్జననియగు సీత లక్ష్మియె, యనఘా! నీచరిత నీవ ♦ యరయఁగలేవో? ౧౫౨౫

మ॥ జనలోకేశ్వర! సీత వీడఁదగు దు ♦ శ్చారిత్రయే? లోక పా
వన చారిత్రను శంకచేసి విడువ ♦ భావింతువేనిఁ జగ
జ్జని సందోహము తల్లడిల్లి తుది నా ♦ శంబందు నట్లాట దే
విని నిందించుట మాని చేకొనుము మా ♦ వేఁడ్కొలునఁ రాఘువా!

చ॥ పశుపతి యిట్లు పల్కఁ నుత ♦ బాధ వియోగ మహోగ్ర వేదనా
వశమున జీవము ల్విడిచి ♦ వైష్ణవలోకము నొందియున్న యా
దశరథుఁ జేరి నీతనయు ♦ దండకు వచ్చి తదీయ చిత్తక
ర్కశతను మాన్పి మోదము జ♦గంబులకుం గలిగింపవే యనఁ. ౧౫౨౬

మ॥ భవు నాజ్ఞం గొని ప్రేమపాత్రమగు క్ర ♦ వ్యాదాన్వయధ్వంసి రా
ఘవు వీక్షించు కుతూహలంబు మది నూఁ ♦ గంజేయ నుత్కంఠయుం
దవులం బంక్తిరథుండు భూమికి దిగిఁ ♦ దండ్రిఁ నమీక్షించి దా
నవభీముండగు రామభద్రుఁ డెరఁగిఁ ♦ దత్పాద పద్మద్వయిఁ. ౧౫౨౭

చ॥ తెలచిన సూను బాహువులఁ ♦ దియ్యముతోఁ దగ ద్రుచ్చి యెత్తి కౌఁ
గిలిగొని బాష్పవారిఁ జిలి ♦ కించుచుఁ జిక్కఁగఁజేర్చి నా భవం
బిలఁ గడు ధన్యమయ్యెనని ♦ యింద్రియవారము తృప్తి సెందఁగాఁ
దొలఁగ వియోగవేదనయు♦దుర్భర మోదముతోడ నిట్లనున్. ౧౫౨౮

ఉ॥ కేకయరాజపుత్రి మది ♦ గీడ్పడఁ గోరు వరంబు శూలమై
యూఁకున నామదిం దొలుచు ♦ చుండెఁ గుమారక! నేటిదాఁక నీ
లోకహితంబు పేర్మి నత ♦ లోక జయేందిర చేరి మించు ను
శ్లోకనుసీయ వక్షమిటు ♦ చేరఁ దొలంగెను నేఁడు నాయనా! ౧౫౨౯

ఉ॥ ఉత్తమ పుత్త్రులం గని మ ♦ హోన్నతి నొందిన వారు మత్పదా
యత్త రజంబునేని సమ ♦ మందని యుద్ధుర గౌరవంబు నా
కిత్తఱిఁ గూర్చినాఁడవు మ ♦ హేచ్ఛను నీవలనఁ గడించితిఁ
సత్తమలోక సౌఖ్యమును ♦ శాశ్వతకీర్తి జగత్త్రయంబునఁ. ౧౫౩౦

మ॥ మును నాచేత నమస్కృతుల్ గొనిన వే ♦ ల్పుల్ తాపసశ్రేష్ఠులుఁ
నను నంస్తోత్రము సేయ నిప్పటి జగ ♦ న్మాన్యాంగముం జూడుమా
వనజాతాసను నుద్దిగా వినుత భా ♦ వస్ఫూర్తిఁ గల్పించి తీ
వని సంతోషము మీఱఁ బల్కి మిథిలా ♦ ధ్యక్షాత్మజం జూడఁగన్.

చ॥ జనకజయుక్త మహా వినయ ♦ సంగతయై పద పంకజాత వం
దన మొనరింప నామెను ము ♦ దంబున లేవఁగనెత్తి ప్రేమముక్
దనుక శిరంబు మూరుకొని ♦ తల్లిరో! నీవలనక నిజంబుగా
నినకుల ముజ్జ్వలించె లభి♦యించెను నాకును నిత్య సౌఖ్యముల్. 1763

శా పాతివ్రత్యబలంబు లోకులకుఁ దె ♦ ల్పంబూని నీభర్త యీ
రీతిక్ వీతియుతోగ్రవహ్ని ముముకం ♦ బేరేఁచు నవ్వార్త నీ
చేతంబందున నిల్పకమ్మ! జనముల్ ♦ చిత్తంబు శంకించుచో
హేతిన్నిల్పి పరీక్ష సేయుటలు బ్రొఁ ♦ తే! కోపము న్మానుమా!

ఉ॥ బంగరు నిప్పునం దిడుట ♦ వన్నియ హెచ్చొనరింపఁ జుమ్మ! సా
రంగ విలోచనా! సుగుణ ♦ రాజిత చిత్తుఁడు నీమగండు మీఁ
దం గొనరాదు అట్టు వసు ♦ ధాస్థలి నంచుఁ దలంచి యిప్పు డీ
యంగమునక్ విధించి వెల ♦ యంగ నొనర్చె భవన్మహత్వముక్.

చ॥ పరమ పతివ్రతా మణుల ♦ పాలి విభూషణమా! ధరిత్రియే
వరతర జన్మభూమి యగు ♦ వైష్ణవ లోకమునుండి ధారణీ
భరమును మాన్పుపొంచె ఖగ ♦ వాహనుతోడ జనించి తీవు నీ
యురు గుణరాశికిం గలఁక ♦ యొంటున నొక్కటి! లోకపావనీ! 1764

చ॥ అని వచియించి యించుకయు ♦ నల్క వహింపని శాంతచిత్త యీ
జనకజ యంచు డెందమున ♦ సంతసమంది యనంతరంబు నె
మ్మనమును ప్రేమ కట్టుటయు ♦ మచ్చికతోడ విభుండు తన్ను దా
ఘనముగఁ గౌఁగిలించుకొను ♦ కైవడి నక్కునఁ జేర్చె లక్ష్మణుక్,

మ॥ కనుల న్నీరు జటాభరంబుఁ దడుపక్ ♦గాటంబుగాఁ జేర్చి యో
తనయా! యన్నను వెంటనంటి సుఖ ని ♦ ద్రాభుక్తులం ద్రోచి యీ
తనిఁ గాపాడుచు లెక్కలేని భవ బం ♦ ధంబుల్ వెసంద్రోచి నా
ఘన చిత్తాధుల నీఁగినాఁడవు కదా ♦ కారుణ్య వారాన్నిధీ! 1765

మ॥ బలు మాయావిని మేఘనాదు ననిలో ♦ భంజించి గెల్వంబు నీ
బల చాతుర్యము లెల్ల వేళలను గీ ♦ ర్వాణుల్ ప్రశంసించు వా
రలు లోకంబుల గాసివెట్టు దనుజ ♦ వ్రాతంబుఁ జెండాడి ని
ర్మల ధర్మంబును నిల్పినాఁడవు జగ ♦ న్మాన్యుండవై పుత్రకా! 1766

చ॥ అని వచియించి రామ విభు ♦ నర్మిలిఁ గాంచి గుణప్రపూర్ణ! నీ
కొనరఁగ నీయ సాధ్యమగు ♦ నొండు వరంబును వేఁడుమన్న న
య్యనఘుఁడు పల్కఁ మిమ్ము మొగి ♦ నవ్వలి లోకమునందు గాంచి మ
న్మన దగ వేఁడనుంటి నది ♦ నాకు లభించె నిఁకేమి కోరుదున్?

చ॥ అయినను కోర్కి యొండు గల ♦ దయ్య! మనంబున దుష్ట శీలఁగాఁ
గయికొని చూడ రోఁతవడు♦కై కయుఁ ద త్తనుజుండు నాకుఁ ద
ల్లియు ననుజుండుగా నవఘు♦ళింప వరంబు ననుగ్రహింపుమీ
మెయికొని యన్న నెల్లరును ♦ మేలని మెచ్చిరి రాము చిత్తముక్.

మ॥ అకలంకుండగు తమ్ముఁ డట్టి యతఁడే ♦ యీఁ బట్టభంగబు త
క్కక కావించి తపస్వీరూపమును పైఁ ♦ గాంతారవాసంబు గొం
కక నీకిచ్చిన క్రూరదైత్యయగు నా ♦ కైకేయిపైఁ గోప మిం
చుకయుం దగ్గద యంచుఁ దండ్రి యన ర ♦ త్నోమర్దనుం డిట్లనున్.

మ॥ పొరపొచ్చెంబులు లేక యుండఁగఁ బ్రజన్ ♦ బోషింపఁగాఁ బూను నా
ధరణీభారము సర్వపాపములకున్ ♦ స్థానంబయీ నంచు వి
ద్వరులెల్లన్ వివరింపఁగా నెఱిఁగి త ♦ త్కార్యంబు నీకొంట నా
నెరనైయున్నది గాక తల్లియొడ మ ♦ న్నింపన్ దొసంగున్నదే? ౧౫౪౩

చ॥ వర బల మానముం గడచి ♦ వర్తిలు రాఘవుఁ డిట్లు వల్కఁ బం
క్తిరథుఁడు కిన్కమానెఁ బరి ♦ కించిన విన్న మునీంద్ర నిర్జరుల్
వరములు రెండు కోరె మును ♦ వారక కైకయు రాముఁ డిప్పుడున్
వరములు రెండె కోరెనని ♦ వందుల పోల్కి నుతించి రయ్యెడన్. ౧౫౪౪

మ॥ సకలామోదక సత్య రక్షణముకై ♦ శస్తంబుగాఁ గీర్తి వ
ర్ధక దేహంబును గొన్న భూ విభుఁడు నీ ♦ తారామ సౌమిత్రులన్
బ్రకటప్రేమను భూమిపై నిలువ నా ♦ జ్ఞాపించి యీ రెండు కో
రికలన్ వారల కిచ్చి తా మరలెఁ గీ ♦ ర్తింపంగ బృందారకుల్. ౧౫౪౫

—: వేలుపులు రాముని కోరిక లొనంగుట :—

ఉ॥ కూటువలైన ఖేచరులు ♦ కూర్మిని రాముని గాంచుచున్ నిరా
ఘాటముగాఁగ నీవలచు ♦ కార్యము కూర్తుము కోరుమన్న నీ
పోటునఁ గూలినట్టి కపి ♦ ముఖ్యులు ప్రాణములొంద వార లే
చోటునఁ జేరినన్ వలయు ♦ చొక్కపు టోగిర మొందఁ గోరుదున్.

చ॥ వరదులు బ్రహ్మరుద్రులు త ♦ పస్వులు నిర్జరులున్ గకుప్పతుల్
పరము ననంతు నవ్యయు భ ♦ వప్రకరంబులఁ ద్రుంచు నచ్యుతున్
పరిపరి రీతులం దనియఁ ♦ ప్రార్థనముల్ పొనరించి నీకృపా
నిరతిని పొందుఁగావుత వ ♦ నేచరవర్గము కోరినట్లనన్. ౧౫౪౬

చ॥ కదనము పూను నాటఁగొలె ♦ గండఱి నీల్గిన వానరావళుల్
ముదమున జీవముల్ గొని ప్ర ♦ పూర్ణబలంబున లేచి పోరికై

పొదలుచు హుంకృతుల్ సలిపి ♦ మోములు కన్నులు తృప్తినొంద శ్రీ
సదనుని గాంచి జే యనుచు ♦ నందడి సేయుచు డాయు నంతటన్. ౧౫౭౮

సీ॥ వేల్పులు రాముని♦వేడ్కతో గాంచి యి, ట్లనిరి వివేచించి♦యాదిదేవ!
వనచరసేనతో♦వచ్చి కృష్ణాష్టమి, వేళ సువేలపై♦విడిసి నాఁడె
పోరు ప్రారంభించి♦పౌలస్తుండులఁ గూల్చి, పౌలస్త్య నని నమా♦వాస్యఁదుంచి
లోకంబులకు మేలు♦జోకతోఁ జేసితి, విట్టులే పదునాలు♦గేండ్లు కడచె

తే॥ నేఁడు పంచమి నీవేగి♦నియతు భరతుఁ, జేరవేని యాతఁడు గూలుఁ♦జిచ్చునందు
సరగ నడువుమ యని పల్క♦సన్నుతించి, తమ నివాసంబులకు నాజ్ఞఁ♦దరలినారు.

—: సీతా రామ లక్ష్మణులు పుష్పకము నధిరోహించుట :—

తే॥ గడువు నేఁటితోఁ దీఱి త♦మ్ముఁడు గతింప, మా కులంబును నశియించు♦మాఱు లేదు
కాన నేఁడె చేరఁగఁదగు♦కర్జమునకు, వలయు సాధన మున్న దే♦తెలుపవయ్య!

సీ॥ రాముఁ డిట్లని త త్త♦ఱింపడఁగని విభీ, షణుఁడను దేవ పు♦ష్పకము కలదు
పౌలస్త్యుఁడు కుబేరు♦భంగించి కొన్నది, వానికిఁ బరమేష్ఠి♦దీని నొసఁగె
నుత్తమ జనముల ♦ చిత్తంబులంబలెఁ, బరిశుద్ధమైనది ♦ వనచరాళు
లెల్ల రెక్కినఁ జలి ♦ యింప దండేగినఁ, గోరి నేఁడె యయోధ్యఁ♦జేరవచ్చు

తే॥ ననుడు వడిగఁ దెప్పింపుమా♦యనుచు రామ
చంద్రుఁ డానతి యిడలోక♦చయ ముఁబోలు
పఱపు వేయి సూర్యులఁబోలు♦మెఱుపు గలుగు
పుష్పకంబు దై త్యేంద్రుఁడు♦పొసఁగఁ దెచ్చె.

తే॥ పుష్పకము ధారణికి డిగ్గ♦భూవరుండు, నేఁడు నిజముగ నాకోర్కి♦నెగ్గుననుచుఁ
దలఁచి దాని నధిష్ఠించెఁ♦దత్తఱమున, విరులు విచ్చల విడిగ ఖే♦చరులు చల్ల.

తే॥ త్రిజట కేలోడ్పుఁ గాంచి వై♦దేహి నీవు, లంక కధిదేవతంబోలి♦లలితరీతి
శుభము లొందుదు గాకని♦సుభగు పజ్జఁ, జేరె నూర్మిళేశుఁడు నధి♦ష్ఠించెనంత.

ఆ॥ విలయ వేళ నాఁటి♦వెన్నుని యుదరంబుఁ, బోలి గగనమందు♦పొలుపు గొలుపు
పుష్పకమున నున్న♦భూపాలచంద్రుండు, హితులఁగాంచి ప్రేమ♦నిట్టులనియె.

తే॥ నలువ వంశంబు నీదౌట♦తలఁపుమయ్య, నిన్ను చేరువారికి మేలె♦నించుమయ్య
మెంపు సొంపార లంకఁ బా♦లింపుమయ్య, యనుచు నవ్విభీషణునకు♦నాజ్ఞయొసఁగె.

తే॥ పంక్తికంధరు నీభుజ♦బలమువలనఁ, గూలిచితి దురమునఁ గ్లాంతి♦గూరియున్న
వానరులఁగొని నీపుర♦వరముఁజేరి, సుఖవి గమ్మని సుగ్రీవుఁ♦జూచి యనియె.

తే॥ మీమనోబలోత్సాహ స♦మ్మేళనమునఁ, గాక యేనింత పని సేయఁ♦గలనె! వాలి
తనయ! భల్లుకేశ్వర! నీల! పనస! యనుచు, ముదితుఁడై పల్క సామీరి♦ముదలయడిగె.

ఆ॥ వారు దిగులుతోడఁ♦బ్రాణంబులు నొడళ్లు, వడఁకఁ గనుల నీరు♦వుడమిఁ దడుప
నిన్ను వీడి జీవ♦నిచయంబు భరియింపఁ, జాలమనుచు మతియు♦జాలినొంది.

ఆ॥ కోసలంబు చేరి♦గురుతగ పట్టాభి, షేక వేషమందు♦స్మితముఁగాంచి
పరమ మోదమంది♦మరలునట్లుగఁ గృప, నేయవయ్య వేడ్క♦చెలఁగు ననుచు.

మ॥ విమల[ప్రేమ విభీషణాదులు కపుల్ ♦ వేడంగ శ్రీరాముఁ డ
ర్యమవంశాంబుధిసోముఁ డా హితుల చి ♦ త్తావేగముం గాంచి నం
[భమ మేపారఁ గలంగకుం డిదియె నా ♦ భావంబు మిమ్మిట్లు దుగి
ఖమునం [ద్రోచి గడించు భాగ్యమది యిం ♦ కఁండేని నాకుండునే?

మ॥ భరత[త్రాణము వేగిరింప నిటులే ♦ భాషించితిఁ మిమ్ములం
బరిశోధింపఁగఁ గాదనం గపులు భా ♦ స్వత్పుత్రుండుఁ దైత్య భూ
వరుఁడుఁ మారుతి బొందితో సురపురిం ♦ [బాపించు చందాన సం
బరముఁ మోదము నొంది [మ్రొక్కి రెలమిం ♦ బాటించి భూజానికిఁ.

తే॥ కపులతోడ సుగ్రీవుని♦గాడ్పుకొడుకు, నల విభీషణుఁ దక్కువా♦రలను వడిగ
నెక్కఁడీ విమానం బని♦యెలమి రామ, చం[ద్రముఁడు సెలవిచ్చెను♦నం[భమున.

తే॥ పలుకువార్తయే వెనుబడు♦పగిది నేడు, పదుల వెల్వాలు వానర♦పతి విభీష
ణుండు నంగదుఁ డాంజనే♦యుండు నిక్కి, యొక్క [ప్రక్కఁ జేరిరి చాల♦నుత్సహించి.

తే॥ పదియునాలుగుజగముల♦[ప్రాణులొక్క, మొగినికూర్చున్న నున్థలంబు♦మిగిలియుండు
దద్విమానమహిమ కర్మ♦తతి దహించు, జ్ఞానులకెగాక తెలుప భూ♦జనుల కరిది.

క॥ వనచరులు వనచ రేం[ద్రుఁడు, దనుజులు దనుజేం[ద్రుఁడును ము♦దంబునఁ గొలువఁ
జనకజతోఁ దమ్మునితో, మనుజేం[ద్రుఁడు వెలసె వేల్పు♦మన్నీని క్రియఁ.

తే॥ పుష్పకమ్ము గొప్ప జగమ్మునఁ♦బోలి వెలయ, రాముఁడయ్యోడ లోక కా♦రకుఁడు నిర్వి
కారుఁడు నిరంజనుఁడు స్వ[ప్ర♦కాశ పుంజ, మగు పరంజ్యోతి పరమాత్మునఁ♦డనఁగనొప్పె.

క॥ వానరనాథుండును లం, కానాథుఁడు దైత్యచయము ♦ కపి బృందంబుల్
మానవనాథుని యాజ్ఞను, మానవ రూపములఁ గొనిరి ♦ మక్కువతోడఁ.

తే॥ తూర్పు పడమరలకు నేగు♦తోయజహితుఁ, డప్పు డుత్తరమున కేగు♦ననువు మెఱసి
వెడల నవ్విమానము రామ♦విభుఁడు జనక, జాతఁ గని యిట్లు పలికెఁ♦[ప్రీతుఁడగుచు.

—: రాముఁడు సీతకు [త్రోవలోని చిత్రములఁ జూపుట :—

చ॥ మనము కలంకమాని కను ♦ మా యిది నే మది నెంచినట్టు లం
కను వలగొంచుఁ బోయెడిది ♦ కాంచుము తూరుపు వాకిలిఁ [బహా
స్తుని మన నీలుఁ డిచ్చటనె ♦ దోర్బల యుక్తి నడంచి కూల్చె ద
క్షినమున ద్వారమిద్ది పరి ♦ కింపు సుపార్శ్వుఁడు చచ్చె నిచ్చటఁ.

చ॥ ఇది పయిదిక్కు వాకి లిట ♦ నింద్రజిత్తు మన లక్ష్మణుండు పెం
పొదవ వధించె నియ్యదియె ♦ యుత్తర మార్గము రావణుండు బె
ట్టిదముగ పోరు సల్పి యిట ♦ డిందె శిరంబులు కేలు లెక్క లే
కెదుఁగఁగఁ దున్మి తున్మి మడి♦యించితిఁ దుట్టతుదిక్ వరాంగినీ! 1120

సీ॥ కపులు వారిధిఁ దాఁటఁ♦గడఁగి చిత్రంబుగాఁ, గట్టిన సేతువు ♦ కాంచు మబల!
తలిదండ్రులకు గురు♦వులకు బంధులకుఁ జే, సిన కీడు దీని ద♦ర్శింపఁ దొలఁగుఁ
దొల్లి యింద్రుస కంజి ♦ తోయధిం జొచ్చిన, గంధమాదన మదే♦కంబె సుదతి!
తత్పర్వతంబుతోఁ ♦ దవిలి యీవారధి, పొలుచుటచేఁ బరి ♦ పూతమయ్యె

తే॥ జాహ్నవీ గౌతమీ సర♦స్వతుల సింధు, యమున నర్మద కావేరు♦లందు మునుఁగు
వారి పాపముల్ తొలఁగు న♦ప్పగిది నిందు,మునిఁగి దీనిఁజూచినఁ బాప♦ములు తొలంగు.

సీ॥ పశుహంతకులు పితృ ♦ పంచక హంతలు, పసిబిడ్డలం జంపు ♦ పాప గుణులు
పడఁతుల నఱికిన ♦ పొడువలు తపసులఁ, దొడఁగి హింసించిన ♦ దుండగీండ్రు
శరణార్థులం ద్రుంచు ♦ నఱజాతి పలువలు, వచ్చి భ_క్తిని సేతు♦ వారి మునుఁగఁ
బాపంబులను వీడి ♦ పరిశుద్ధులై_ వేల్పు, లగుదురు పడవ లిం ♦ దరుగుకొఱకు

తే॥ వింటికొనచేత వంతెన ♦ విఱుచు చోటఁ, దానమాడిన పంచ పా♦తకము లీఁగి
యిరువదొక్క జన్మంబుల ♦ నింద్రభోగ, ములను పొంది సుఖంతురు ♦ జలజనేత్ర!

తే॥ నిటలనేత్రుని జటయందు♦నిలుచు గంగ, సేతువగు భాగ్యమును నేను♦చెందనైతి
నంచు గొప్ప తపంబు గా♦వించుచున్న, దనిన దీని గౌరవమున♦కలవియున్నె!

క॥ వరుణుం డిట నా పావక, శర వహ్నికి నోర్వలేక ♦ శరణము చొచ్చెన్
వరవర్ణిని! కాంచితె క్ర, మ్మఱి దీని నగస్త్యుఁ డుండు ♦ మలయాచలమున్.

చ॥ సురుచిరగాత్రి! చూడుమిది ♦ సుందరశైలము విష్ణువాసమున్
వరమతి వేంకటాచలము ♦ భ_క్తిని కాంచుము నీ మనంబు నే
నరసితి వాయుపుత్రుఁడు ప్రి ♦ యంబున నన్ దొలుదొల్తఁ జూచు చో
టరయుము ఋష్యమూక మిది♦యన్నులమిన్న! మనోహరంబుగన్.1123

తే॥ అమిత బలశాలి శత్రు భ♦యంకరుండు, శూలిభ_క్తుండు నగు వాలి♦కూలినట్టి
సీమ యిది యది చూడు కి♦ష్కింధ సూర్య, సుతుఁడు పాలించు నగరంబు♦శోభనాంగి.

చ॥ అనుటయు సీత సంతసిలి ♦ యార్య! కపీంద్రులు పెక్కు వెల్లువల్
మన మలరంగ గొప్ప బహు ♦ మానముతోఁ గొలువంగ నుండు ని
న్ననుసృతి సేయు నే నొకతె ♦ నై యరుదెంచుట లెస్సగాదు నీ
యనుఁగులు వారివారి లలి ♦ తాంగులతో నరుదేరఁ గోరెదన్. 1122

చ॥ పిలువుఁడి యన్న జానకి యఁ♦భీష్టము రామఁడు సూర్యసూతితోఁ
దెలుపఁగ నాతఁడుం బిలిచి ♦ తెమ్మని మారుతిఁ గాంచి పల్క నా

బలియుఁడు పూతమాననుఁడు ♦ భావ్యము యంచరుదెంచి వానరీ
కులములఁ దోడితెచ్చె రఘు ♦ కుంజరు పత్ని మనంబు పొంగఁగన్.

ఉ॥ పావని వెంట వచ్చిన వ్ల ♦ వంగసతుల్ తమజేనికిఁ ధరి
త్రీ వరపుత్రికిఁ రఘు వ ♦ ణ్యాలకుం దగ(మొక్కి తాము సం
భావన సేయఁ దెచ్చు శుభ ♦ వస్తువులెల్లను (మోలనుంచి సీ
తా పనితా లలామను ము♦దంబునఁ గొల్చుచు నిల్చి రయ్యెడన్ ౧౫౬

చ॥ నడచె విమాన మర్కకుల ♦ నాథుఁడు పిమ్మట సీత కిట్లనెన్
మడఁతిరో! కాంచితే భువన ♦ మాన్య జలాన్విత గౌతమీ నదిన్
జిడిముడినొంద వంచకపు ♦ జింక కనంబడి నిండె యందు నీ
యెడయిక దాపురింపఁ గృశి ♦ యించితి మత్త గజేంద్ర గామినీ! ౧౫౭

చ॥ ఇది తపనుల్ వసించి తపి ♦ యించెడు దండక చిత్రకూట మి
య్యది భరతుఁడు వచ్చి నను ♦ (ప్రార్థన సేసిన దింద.(పేముడిం
బొదలఁగ నీవు పెంచినవి ♦ పూ లత కూనలు మందహాస సం
పద చెలువొందఁ శాఖ లను ♦ బావులతో నిను పిల్చెఁ జూడుమా. ౧౫౮

ఉ॥ ఓ జనకేంద్ర పుత్రి! కను ♦ ముగ్ర తపోబల శాలియౌ భర
ద్వాజుఁడు శిష్యవర్గము ము ♦ దంబునఁ గొల్వఁ దపంబె రూప ము
త్తేజిత రీతి నొండె ననఁ♦దేఁకువఁ గేలను దండ కుండికల్
(భాజిల వచ్చుచుండె మన ♦ రాక యెఱింగి యెదుర్కొనన్ వడిన్. ౧౫౯

—: భరద్వాజుఁడు శ్రీరామాదులకు విందువెట్టుట :—

తే॥ అనుచుఁ దమ విమానము దిగ ♦ నాజ్ఞయిడఁగ, దేవలోకమే భూమికి♦దిగినవగిది
నిలువ రామచంద్రుఁడు ముని♦నేత కెదురు, చని తదీయాంఘ్రియుగము మ ♦
స్తమునఁ దడవె. ౧౬౦

తే॥ వత్సలత తొలఁకఁగ భర♦ద్వాజమౌని, దీవన లొసంగి రాముని♦తివిరి యెత్తి
యలమి శిరము మూర్కొనియ(శ్రు♦జలము చేతఁ, దోయజాక్షుని జటలలో♦ధూళిఁగడిగె. ౧౬౧

తే॥ సీతయును లక్ష్మణుండును♦చేరి కేలు, మోడ్చ నాతండు దీవించి♦ముదము వలన
మనసు కరఁగంగ నమృతంబు♦తనకుదొరకు, చందమున నుబ్బి తా వివ♦శత్వమంది. ౧౬౨

తే॥ దనుజపతి వనచరపతి♦తక్కువారు, చేరి చేమోడ్చ వారి నా♦శీర్వదించి
వేద ఘోషంబుతో శిష్య♦వితతితోడఁ, బర్ణశాలకుఁ గొనిపోయె♦వారి నతఁడు. ౧౬౩

తే॥ శాస్త్రయుతముగ నతిథి పూ♦జలను నలిపి,(శ్రమము పోకార్చి పదపడి♦(ప్రవిమలార్క
వంశదీపకు శ్రీరామ♦భద్రుఁ దనివి, సనక మఱిమఱి కని యిట్టు♦లనియెఁ దుదకు. ౧౬౪

క॥ మునులు నరులు సుమనసులును, ఘనముగ భీతిల్లఁ గూర♦కర్మంబులు నె
ట్టన సేయు దనుజ కులములఁ, దునిమితి లోకముల మేలు♦తోట్టఁగ రామా!

మ॥ ఖర మారీచ విరాధులన్ వనమునన్ ♦ ఖండించి సాలంబులన్
శర మొక్కింటను తొల్చి యింద్రతనుజుం ♦ జక్కాడి వారాశి దు
ర్భర కోపంబున మాడ్చి రావణుని త ♦ ద్వంశంబు నిర్వంశమై
పరఁగం గూల్చితి వెల్ల లోకములకున్ ♦ ప్రాపింపఁగా ప్రేయముల్.

తే॥ చిత్రకూటంబు వీడి ద♦క్షిణమునందు, గలుగు చెడుగుల నన్నిటిఁ♦దొలఁగఁజేసి
మరలి వచ్చెదు దనుక ని♦న్నఱవలేదు, వచ్చితివి నేఁడు విందవై ♦వఱలుమయ్యా!

చ॥ కరమున విల్లు దాల్చి జ ♦ గంబుల గాసిలఁజేయు దుష్టులన్
జెఱచితి వెల్ల జీవులకు ♦ సేమము సేకుఱె సర్వదా తపో
నిరతియు నిల్చె మాకుఁ గరు ♦ ణించితి నీశపథంబు చిత్త మా
భరతుని మీఁది వత్సలతఁ♦బర్వెడుచున్నది నీకు రాఘవా! ౧౫౯౧

చ॥ అతఁడును మైచెమర్వఁ గను ♦ లందున నశ్రులు రాల వంది ని
శ్చితమతి లేక వేగుటయుఁ ♦ జింతను దక్షిణ దిక్కు చూచుచున్
వితమఱి దుఃఖమే తనువు ♦ వీఁక భజించిన చంద మొంది నీ
కతయె తలంచుచున్ గడె యు ♦ గంబుగఁ ద్రోచెను నేఁడు రాఘవా!

చ॥ విసుగుచు నింద్రియావళుల ♦ వీఁక నడంచి దినంబుఁ గాయలన్
గనరులఁ దిన్చు సౌఖ్యములఁ ♦ గాంచక కృత్తృణ తల్పమందు దా
నినులఁ దొలంచుచున్ సతము ♦ నిన్నె జపించుచు రాజధానికిన్
వసిగొని పోక పల్లియను ♦ వాసము చేయుచునుండు రాఘవా! ౧౫౯౩

క॥ పదితల లిరువది కరములు, విదితంబుగ నేలఁగూల ♦ వింశతి బాహుం
గదనమునఁ గసిమసంగుచుఁ, జదిపిన రఘువీర! నిన్నె ♦ జపియింతు సదా.

క॥ ఆలీల మూని పలుకఁగ, శూలియు వనమాలి తమ్మి ♦ చూలి నుతింపం
జాలిన మీదయచే నేఁ, బోలఁగ ధన్యుండనైతిఁ ♦ బుణ్యచరిత్రా! ౧౫౯౫

మ॥ అని సీతాపతి తెల్ప మూనియును రా ♦ మా! నీయభీష్టంబు దీ
ర్పను నాచిత్తము తత్తఱించె నన శ్రీ ♦ రాముండు కీశవ్రజం
బునకున్ మీవనమందు కాయ గనరుల్ ♦ పుష్పానవంబుల్ జలం
బును నిండారఁగ నుండుఁగాక యన నా ♦ పుణ్యుండు సంతుష్టుఁడై.

శా॥ కాకుత్థాన్వయ! నీకు నీహితులకుం ♦ గావింతు నేవిందు నే
డీ కాంతారము దేవలోకమగు నా ♦ యిష్టంబు సంధిల్ల న
స్తోకప్రేమను పొందుఁ డంచొక హవి♦స్సున్ వేల్వఁగాఁ ప్రగ్గన
నాకం బచ్చటి కేగుదెంచెఁ గవులా ♦ నందంబునం బొందఁగన్. ౧౫౯౭

శా॥ సుగ్రీవాదులకున్ మహేంద్ర విభవ ♦ స్తోమంబు నిండార నూ
ర్యాగ్రీయాన్వయ మండనాకృతికి రా ♦ జాన్నంబు చేకూర్చి న
వ్యగ్రుండై రఘురామ భూపుఁడు జగ ♦ త్ప్రాణాత్మజుంగాంచి నం
దిగ్రామంబున కీవు మున్నచని మ ♦ ద్వృత్తాంతముం దెల్పుచున్.

చ॥ భరతుని శీలమున్ దలఁచు ♦ భావములెల్లను పోలఁగాంచి చె
చ్చెరఁ జనుదెంచు చున్నఁగ వి ♦ శిష్ట పథంబగుఁ బోయి రమ్మనన్
నరియని మారుతాత్మజుఁడు ♦ చయ్యన వాయుపథంబునందు తం
డిరి వడి చిత్తవేగమును ♦ డిందుపడం జని పోవు త్రోవలో. ౧౫౯౯

తే॥ గుహుని గని రాము సేమమ్ము♦కోర్కిఁదెల్పి, యవలి కేగెను రాఘవుఁ♦డసురవధము
సేయుపద్ధతిఁగంటిమి♦చిత్తమలర, భరతు వర్తనఁ గందమీ♦పట్టునందు. ౧౬౦౦

—: భరతుఁడు రాముని రామికిఁ బరితపించుట :—

సీ॥ ప్రతిదినంబును రామ♦పాదుక లర్చించి, యింద్రియంబు లడంచి♦యొరఁగువాఁడు
అన్ని చోటులఁ గల♦యనుకంప యొకచోటఁ, బూర్ణరూపము గొన్న♦పోల్కివాఁడు
కలిగీయు నొల్లక ♦ కాంతార వాసుల, యోరిమే భుజియించు♦చుండువాఁడు
చూచిన వెతతోడఁ♦జూచు దక్షిణదిక్కు, గాక వేఱొక దెస ♦ గననివాఁడు

తే॥ అన్న వాక్కు లెన్నటి కసత్యములుగావు, వచ్చునని జీవముల నిల్పు♦వలచువాఁడు
కుదుచు నీటికి జీవాత్మ♦కును నిజంబు, జీవ మా రాముఁడని చింత♦సేయువాఁడు.

తే॥ రామ పట్టాభిషేక సీ♦రంబు గాంచి, కాక బాష్పవాహిని దరి♦గాంచలేని
భరతుఁ డానాఁడు జానకీ♦వరుఁడు వచ్చు, దినముఁగూర్చి యాలోచింపఁ♦దివిరినాఁడు

తే॥ తానులెక్కించులెక్కలోఁ♦దప్పుగలదో, యనుచుగణకులఁబిలిపించి♦యడుగ వారు
తీఱు నేఁటితో వనవాస♦దీక్ష యనుచుఁ, బలుక భరతుఁడు మనమున♦భయము చెంది.

క॥ సంపద్భోగంబుల మది, నుంపని పుణ్యుండు నొచ్చి ♦ యుమ్మలికముతోఁ
గంపముతో ననుకంప జ, నింపఁగ నిట్టూర్చి తుదకు ♦ నేలఁ బ్రవాలెఁ.

శా॥ నామీఁదం గృపగల్గునో కలుగదో ♦ నాయార్తి లెక్కింపవో
నామాటల్ మదినుంతువో యనుపవో ♦ నాకీడు మన్నింపవో
నామోమును దిలకింపఁగాఁ దలఁపవో ♦ నాచిత్తముం గానవో
ప్రేమం దల్లులనైనఁ గాంచుటకు రా♦వే సత్కృపం జూపవే? ౧౬౦౫

శా॥ నాదౌర్భాగ్యము చేత నీకు నటవిఁ ♦ దాపించిరే శత్రువుల్?
నీదాయల్ హరి శంభులైన ననిలో ♦ నిల్వంగనే నోర్తురే?
కాదే నింకను గొన్నియేండ్లు భరత ♦ శ్లాఘాపాలుఁడే రాజ్యముఁ
మోదంబారఁగ నేలనిమ్మనుచు నా ♦ మోదించితే? యగ్రజా!

చ॥ అడవిని యుందుగాక మరి ♦ యూద నయోధ్యకి వత్తుగాక నీ
యెడఁద యడెట్టులుండె నటు ♦ లే జరపింతువుగాక యేదియున్
దడవక నాప్రతిజ్ఞ ఫల ♦ దంబు నొనర్చుకొ నాకుఁ గర్జమా
విడిచెద నగ్నిలోనఁ బరి ♦ వేదన దీఱి మదీయ జీవముల్. ౧౬౦౭

మ॥ అనుజన్మా! యిటురమ్ము చేరువకు ని ♦ న్నర్థింతు నొక్కండు నీ
వనుకంపంగొని యీ వరంబు దయచే ♦ యక్ష వేఁడెద రామచం
ద్రుని యేవార్తయు వీనులం బడదు నా ♦ దుష్కర్మ సంప్రాప్తి న
గ్నిని నేఁజొచ్చెద నన్న వచ్చుదనుక ♦ వీక్షింపు మీరాజ్యముల్.

మ॥ అన శత్రుఘ్నుఁడు విహ్వలించుచు హలా ♦ హాలంబు భక్షించు వి
న్ననువుం దోఁప వడంకి నేలఁబడి య ♦ న్నా! యేమి దోసంబు నీ
కొనరింపం దలపెట్టినాఁడ? మది ని ♦ ట్లూహింపఁగాఁ బోలునే?
నను శిక్షింపఁ దలంచితేల? యిదియున్ ♦ నాచేయు దుష్కర్మమో?

చ॥ జనకుని సత్యవాక్యునిఁగఁ ♦ జల్పఁగ నన్న వనిం బొరంగ నే
వన మొనరింపఁ గానలకు ♦ బ్రాఁతిగఁ దమ్ముఁడొకండు పోవ రా
ముని పునరాగమావధియుఁ ♦ బోవఁగఁ దమ్ముఁ డొకండు జీవముల్
తనుకఁగ వీడుచుండఁ గడ♦తమ్ముఁడు రాజ్యము సేయుఁ జెల్లఁ బే? ౧౬౧౦

చ॥ అడవుల నన్నయుండఁ బుర ♦ మందలి భోగములందెఁ దమ్ముఁడన్
నుడి జగమాడునంచు మది ♦ నొచ్చి తపించుచునుండి యగ్నిలోఁ
బడుచును పిన్నతమ్ముఁ డొద ♦ వంగలఁడంచుఁ దలంతుకాక యీ
యెడరు సహించి యేబ్రదికి♦ యేలఁగఁబోలునె యీ ధరాస్థలిన్? ౧౬౧౧

శా॥ శత్రుఘ్నుం డిటు పల్కఁగా భరతుఁ డి ♦ చ్చ నొచ్చి యస్లైన నే
ధాత్రిం బాలన సేయుచుంటి నని కా ♦ దా రామభద్రుండు తా
నీ త్రోకాటము గూర్చుచుం దడసె వ ♦ హ్నిం జొచ్చి యే నీల్గుచోఁ
బుత్రప్రేమను కావవచ్చు జనముల్ ♦ బుణ్యాత్మ! నిప్పుంపవే. ౧౬౧౨

—: కౌసల్య భరతు సమాధానపఱచుట :—

మ॥ భరతుం డిట్లు వచించు వార్త వడిగాఁ ♦ బ్రాఁకన్ జనంబెల్లఁ ద
త్తఱిపాటొందఁ బతివ్రతామణి కృపా ♦ ధౌరేయ కౌసల్య దు
స్తర తాపంబున సాహసంబు వలదో ♦ తండ్రీ! జగంబెల్ల ని
ర్భర దుఃఖంబునఁ గ్రుంగి కూలు ననుచున్ ♦ వచ్చెన్ విచారంబునన్.

చ॥ తలముడి వీడ మేన్వడఁకఁ ♦ దత్తఱిపాటున వచ్చు తల్లి న
య్యలఘుఁడు కాంచి యామె చర ♦ ణాంబుజముల్ తలసోక మ్రొక్కఁగాఁ

దలియుఁ గుమారు శీర్షమును ♦ తక్కక యక్కునఁజేర్చి నాయనా!
వలదిటు సాహసంబు మము ♦ వారక కాచు సుతుండ వీవెకా! ౧౬౭౫

ఉ॥ నీ జనకుం డొనర్చినది ♦ నీ పెదయన్న వనంబు చేరుటల్
నాజగజంపు దుష్కృత గ ♦ ణంబు ఫలంబగుఁ గ్రమ్మనిల్లమిన్
నాజనన ప్రభావమగు ♦ నాయన! నీదొసఁగేది యిందు? నీ
వీ జగ మీ విధాన నశి ♦ యింపఁగఁ జేయుట యుక్త కార్యమే? ౧౬౭౬

ఉ॥ నీవగినిం జొరం దలరి ♦ నీ ప్రజయుం బడు సేనయుం బడున్
జావక మేము నిల్తు మెకో? చానలు మమ్ముల వెంబడింపఁ దే?
చావదె ధర్మముఁ? జగము ♦ సర్వము కూలదె వీటతాటమై?
యీవిధి పాపకర్మమని ♦ యెంచవొ? యేమి తలంచి తివ్యెడన్? ౧౬౭౭

చ॥ ధర్మయుతంబులై తనరు ♦ దద్దయు నీపను లెల్ల కాలముఁ
ధర్మ విహీనపద్ధతిని ♦ తారుట గానమ యెన్నఁడేని నీ
ధర్మ గురుత్వ సంపదలఁ ♦ దక్కక నీవెఱుఁగంగ లేదు నీ
శర్మద నత్త్వధర్మములు ♦ శాశ్వతముల్ యుగపాళి మాఱినన్. ౧౬౭౮

ఉ॥ ఉత్తమ పుత్ర! రామవిభు ♦ లొక్కటఁ బెక్కగు కోట్లు కూడినన్
బొత్తిగ నిన్ను ప్రేమమయుఁ ♦ బోలఁగఁ జాలుదు రేమి? వుణ్యమే
యిత్తెగ రూప మొందిన ర ♦ హిన్ వహియించిన నీవు వోవఁగా
రుత్తయె కాదె ప్రాణి నికు ♦ రుంబముతోడ నజాండ మియ్యెడన్. ౧౬౭౯

ఆ॥ మాపు రాకయున్న ♦ రేపె రాఁగలఁడు నా, తలఁపు పొల్లుగాదు ♦ తప్పెనేని
రామవిభున కేదొ ♦ రారాని యెడరు ప్రా, ప్తించె నంచు నెడఁద ♦ నెంచవచ్చు.

తే॥ నీవె శాస్త్రధర్మంబులు ♦ నీవుతక్క, శాస్త్రధర్మంబు లొకఁడైన ♦ జగతి లేదు
ఒకఁడు మరణించె ననియెంచి ♦ యుర్విఁనున్న, ప్రాణికోటులఁ జంపఁ బొ ♦ ల్పడఁగఁదగునె?

ఉ॥ ఉర్విని చావు పుట్టుకలు ♦ యోగ వియోగములున్ సుఖాదులున్
సర్వము కర్మజాల ఫల ♦ సంభవమాటఁ దలంచి సాత్త్వికుల్
గర్వము మోహమున్ వదలి ♦ కాంతురు నిశ్చల సౌఖ్యమంచుఁ దా
నిర్వృతి గూర్చు రామ జన ♦ నిం గని కైక కుమారుఁ డిట్లనున్. ౧౬౭౧

తే॥ రాము సత్య వాక్యము దిన ♦ రాజవంశ, శీలమును చెడ జీవింపఁ ♦ జాల నాదు
ప్రతిన నెఱవేర్చుకొందు నీ ♦ పలుకువినని, దొసఁగుటుమియింపు మమ్మ ♦ రోవిసుగుగొనక.

ఉ॥ ఏనును సత్యపాలనకు ♦ నిమ్ముగ జీవము వీడు జేనికిన్
నూనుఁడనే కదా! జనకు ♦ నూక్తుల నౌదలఁ దాల్చి యెన్నఁగా
జానకిజానికే విధియొ? ♦ జానుగఁ దక్కినవారి కుర్వరన్
బూనిక నెగ్గఁ జేసికొనఁ ♦ బోలదొ? యెక్కడి పాడి? తల్లిరో! ౧౬౭౩

ఉ॥ తల్లి వచస్సు మీఱి యిటు లీ ♦ దండ్రి నుడుల్ జవదాటకుండుటల్
పెల్లుగ నింప బాత్రమగు ♦ ప్రేమ సమూలముగాఁగఁ ద్రుంచుటల్
చెల్లిన దొక్క రామునకె ♦ చెల్లదు నాకది చచ్చి నామదిన్
వెల్లడి చేసెదన్ గలుష ♦ బృందము బాసెద జూడుఁ డిందఱున్.

—: హనుమంతుఁడు భరతుని చేరుట :—

చ॥ అని భరతుండు చేరఁజని ♦ యగ్నిఁ బ్రదక్షిణ మాచరింపఁగా
జనముల గోడు క్రందుకొని ♦ చయ్యన వ్యోమము మ్రుట్టి నా ఘన
స్వనముల నాలకించి రభ ♦ సంబునఁ గార్యము మించెనంచు న
య్యనిల సుతుండు తత్తఱము ♦ నందుచు డాసె మహోగ్రవేగుఁడై.

ఉ॥ డాయుచు రామచంద్రుఁడు క ♦ డంకను వచ్చుచు నున్నవాఁడు న
త్యాయతనంబ యైన భవ ♦ దాయువు వోయెనయేని రాఘవుం
డీయిల నన్వలం బ్రదుక ♦ నీకొనునే ? యని పల్కి తూఱి యం
దాయితమైన యగ్ని నతఁ ♦ డాఱిచి బొగ్గులు చేసె వేల్మిడిన్. 16-1

చ॥ పదపడి వచ్చి యాభరతు ♦ పాద సరోజయుగంబు భక్తి నె
న్నుదురు స్పృశింప మ్రొక్కుచు న ♦ నుం బరివ్రూత చరిత్ర! దానుఁగా
మదిఁ దలఁపండగున్ సుజన ♦ మాన్యుని రాముని రాక కెన్న న
ల్వది గడ లింక నున్నయవి ♦ వారక మీరు గణించి చూడుఁడీ.

శా॥ నా వాక్యంబుల యం దనత్య మది యు ♦ న్నన్ మీకు నే ముందుగా
నీ వహ్నింబడి కూలువాఁడ ధరజా ♦ త్మోశుం డిదో వచ్చెఁ బ్రొ
ద్దావర్తించి జనించుదాఁక నిలుమా ♦ యామీఁద రాఁడేని నీ
వీ వైశ్వానరులోనఁ జేరుము మనో♦భీష్ట ప్రకారంబునన్. 16-2

తే॥ వచ్చుచోఁ బ్రేమమున భర♦ద్వాజమౌని, నిలిపి విందువెట్టఁగ వేఁడ♦నిలిచినాఁడు
తామసింపఁడు నీమీఁది♦తత్పరతను, నీరజాక్షుండు సంశీల♦నిరత! భరత! 16-3

—: భరతుఁడు రాముని రాక విని యానందించుట :—

[జూపఁ

తే॥ అతఁడు ప్రేమతోఁ బంపిన♦యానవాలు, కలదు చూడుమా యనుచు నుం♦గరముఁ
గాంచినంత నయ్యది వారి♦కనులఁ జొచ్చి, ప్రాణముల నిల్పె నమృతంబు♦పగిదినొప్పి.

తే॥ రోదనము వోయి యానంద♦రుతము చెలఁగె, వేఁడి కన్నీరు చల్లనై♦వెడలసాఁగె
వ్రాలియుండిన తలలెల్లఁ♦బైకిలేచెఁ, జేతులెల్లను హనుమ నా♦శీర్వదించె. 16-3

క॥ పలుమఱు హనుమకు మ్రొక్కుచుఁ, జెలఁగి నటన సేయు సుగుణ♦శీలుఁడు భరతుం
డలఘుని ముద్రిక నక్కున, నలమోఁ గనుల నద్దికొనియెఁ♦నానందించెన్. 16-4

తే॥ వేఱుదుగిళంబు లేనట్టి♦విమలగుణుఁడు, భరతుఁడవుదునిక్కముక్రొత్త♦భరతుఁడయ్యె
భుజము లుప్పొంగె మేనును♦బూరటిల్లె, నతని యానంద మదిచెప్ప♦నలవియగునె?

తే॥ నలువుగాఁ బ్రేమ మధికమై♦నవ్వు నేడ్చు, నిక్కు గంతులు వైచును♦నేలఁబడును
చేష్టదక్కఁ బూరించును♦చెమ్మరించు, మలసి తిరుగు మూరుతికి న♦మస్కరించు.

క॥ ఆడుం డాడుఁడు రాముని, గూడుఁడు కూడుండి యతని♦కొమరగు కీర్తిం
బాడుఁడు పాడుఁడు వెతలను, వీడుఁడు వీడుండి యితని♦వినుతింపుఁడనుచున్. ౧౬౩౫

తే॥ కఠినమానస యగు నైక♦కడుపునొచ్చు, ననుచుఁ బెద్దలకుఁ బ్రొక్కు♦నవనివులకు
ప్రొక్కుఁ జెలువలకును ప్రొక్కు♦ప్రొక్కికొనును, పృథివిఁ గల్లువంటిదె
నుమా ♦ ప్రేమగుణము. ౧౬౩౬

తే॥పిదప భరతుండు హానుమంతుఁ♦బ్రీతిఁగాంచి, యెవ్వఁడవు తెల్పుమా విన♦నిచ్చగింతు
విప్రవేషంబుతో వచ్చు♦విబుధపతివొ?, ముగురు మూర్తుల నొకఁడవై♦తగుదువనిన.

చ॥ అతనికి నాంజనేయుఁ డను ♦ నంజనివృత్త్రుఁడ వానరుండ మా
రుతిని దినేంద్రనందనుని ♦ రూఢిగఁ గొల్చుచునుందు జానకీ
పతికి హితంబు జీతమును ♦ బత్తెము గోరక కూర్చు దానుఁడన్
నుతగుణపూర్ణ! నీకడ క ♦ నుంగున వచ్చితిఁ గామరూపినై. ౧౬౩౭

క॥ నాయల్పరూపమును నీ, వీయెడఁ గన నిచ్చగింతు ♦ వే యని మార్చ్కొ
ంోయని నిర్జరు లార్వఁగ, భీయును మోదంబు నెడఁద♦వికవిక నేయన్. ౧౬౩౮

తే॥ పవనసూనుని దొడ్డరూ♦పంబుగాంచి, భరత శత్రుఘ్ను లతి మాత్ర♦బద్ధమనిరి
సకల జనములు నుడివడి♦చావకున్న, దిగ్భ్రమం జెంది పెల్లు భీ♦తిల్లినారు. ౧౬౩౯

తే॥ వాయుపుత్రక! మేమాడు♦వాక్కులెల్ల, నీచెవుల కందునంతటి♦నిన్వనంబు
కలవి కావు కావునఁ దొల్లి♦కరణి నిలిచి, నీ మహా రూప మడఁవుము♦నియతచరిత!

తే॥ అనుచుఁ బ్రార్థింపఁ దనవేడ్క♦ననుసరించి, పిన్నరూపంబు నైకొన్న♦విబుధనుతున
కమిత సంపదలను భూష♦ణాంబరముల, నుపదగాఁ నైకపుత్రకుఁ♦డొనఁగఁ బ్రీతి.

తే॥ మత్త గజము లుత్తమజాతి♦మణులు తురగ, చయములును పాఁడి గోవులు ♦
న్యందనములు
మంచి కేదారములను న♦మ్మాన పూర్వ, కముగ నొనఁగెను హానుమకుఁ♦నైకసుతుఁడు.

తే॥ తమ్ము నీక్షించి మన పౌర♦తతికి నెల్ల, రామవిభు నెదుర్కొన బంధు♦రాజితోడ
బయలు దేఱుఁడియనియన్ని♦వాడలందు, తెలియఁజాటింపఁ జేయుము♦తెఱఁగుఁగాఁగ.

తే॥ తోరణములు గట్టించి వీ♦థుల నలంక, రింప రథగజాశ్వంబుల♦రీతిగాఁగఁ
బొలుపు సేయింప మంగళ♦పూర్ణకుంభ, ములను పెట్టింప వలయు వా♦రలను పనుపు.

తే॥ క్రమముగాభరద్వాజునా♦శ్రమమువఱకు, ముత్తెములపందిరులమర్చి♦పురము నెల్లఁ
గ్రొత్తదగునట్లు సేయించి♦కొమరు మీఱ, మంగళారావములను చె♦లంగఁజేయు.

తే॥ అనుడు శత్రుఘ్నుఁ డప్పుడ ♦ యరుగుదెంచి, శుద్ధగుణయుతుఁడును బవు ♦
శ్రుతుఁడు హితుఁడు
మంత్రియును ప్రాజ్ఞుడైనసు♦మంత్రుఁ గాంచి, భరతునాజ్ఞను వివరించె♦బంధురముగ.

సీ॥ ఆవార్త చెవిఁజొచ్చి♦నంత సుమంత్రుఁ డ, త్యానందమునఁ దన్ను♦తాన మఱచి
భేరులు మ్రోగించి ♦ వీథివీథికిఁ జని, ఁకకుబంత విశ్రాంత♦కలిత కీర్తి
రావణ సమవర్తి♦రామమూర్తికి నెదు, ర్కోలు సేయుఁగ రాచ♦కొమరులు బల
వితతులు పురజనుల్♦వేడ్కతోఁ గై సేసి, కొని రండనుచు మీరు♦ఘోషణంబు

తే॥ నేసి రండని కింకర♦శ్రేణి నంప, వారు చాటించి రంత న♦ప్పలుకు విన్న
ప్రజలు కోలాహలము సేయఁ♦బత్తనంబు, పూర్ణ చంద్రోదయాంబుధి♦పొలుపునొందె.

సీ॥ రాము నెదుర్కొన♦రండను చాటింపు, వేదకుఁ బెన్నిధి♦విధమ యయ్యె
రాముపెండ్లికి మున్ను♦రండని చాటించు, కరణి నొప్పారెను♦మురజ రవము
అఱువదివేల య♦క్షౌహిణుల బలంబుఁ, బౌరకాంతామణుల్♦పౌరవరులు
రాజకుమారులు♦ప్రార్థించు సంపద, యెదురైన చందాన♦ముదమునొంది

తే॥ పొదలి సడచిరి తల్లులు♦ముగురు పసిఁడి, శిబికలందెక్కి వెడలిరి♦శిష్టజనులు
బంధువులు పరివేష్టింప♦భరతరాజు, లీలగా హనుమంతుని♦కేలువట్టి. 495

తే॥ రామభద్రు పాదుకలు శీ♦ర్షకముగాఁగ, నిరుగెలంకులఁ బైఁడిచా♦మరలు వీవ
గజఘటలు మున్నుగా నేగఁ♦గలితపాండు, రాతపత్త్రంబు నీడలో♦నరుగుదెంచె.

మ॥ కృప మమ్మేలిన రామచంద్రు నెదురం ♦ గేల్వట్టి సామీరితో
నృప సంపూజ్యుఁడు పాదచారియయి తా ♦ నే తెంచుచున్నాఁడు వ
చ్చు పథంబంచున రాలు వేఁడిగొని కా ♦ ల్చుం గోమలాంఘ్రిద్వయం
బపచారంబని దాఁచెనో యన నినుం♦డస్తాద్రిఁ జేర్చె వెసన్. 496

—: భరతున కాంజనేయుఁడు రాము నుదంతంబు దెల్పుట :—

తే॥ భరతుఁ డయ్యెడ మారుతి♦వదనము గని, రామచంద్రుఁ డిన్నాళ్లు గా♦రవముతోడ
నెచ్చ టెచ్చట నుండె? నే♦మేమిచేసె?, వివరముగఁ దెల్పవే యన♦వినిచె నతఁడు.

తే॥ పురమునందుండుటయుఁ దల్లి♦వరమువలన, వనులకేగుటయును నీవు♦వచ్చి యతని
వేఁడి పాదుకలం గొని♦వెడలుటయును, దెలుపనేటి కవ్వలి కథ♦దెలువువాఁడ.

ఉ॥ దండకయందు చేర ముని ♦ తండము గాఱున హింసఁ దెల్పి నీ
యండను చేరినార మిఁక ♦ నాపద దీరిచి కావుమన్నఁ గో

దండధరుండు రాక్షస వ ♦ ధం బొనరించె దశాస్యుఁగూల్చె ను
ద్దండ పరాక్రమంబున య ♦ థావిధిఁ దెల్పెద నాలకింపుమా. ౧౬౫౫

చ॥ తన యునికిఁ గ్రహించి రిఁకఁ ♦ దప్పక పోరులు మాటిమాటికిం
బనుపడ వచ్చివచ్చి తన ♦ భావము మార్చెదరంచు దండకా
వనమును చేరుచోఁ జెనక ♦ వచ్చు విరాధుని గూల్చి యవ్వలఁ
దనుజులఁ గూల్ప మౌనులకుఁ ♦ దా నభయం బొనఁగెఁ మహాత్మకా!

మ॥ పదియేం డ్లచ్చటనుండి రాఘవుఁడు త ♦ ద్వాక్యప్రకారంబుగా
నుదధిం ద్రావు నగస్త్యుఁ జూడఁ జని యా ♦ యుత్కృష్ట దేవర్షి కాం
క్షఁ దలిర్పంగ ముకుందు కార్మ్మికము న ♦ శ్రయ్యంపుఁ దూణీరముం
బ్రదరంబుల్ తరవారి బొందడము గా♦రంబార నీయం గొనెఁ. ౧౬౫౬

మ॥ అవలఁ వారు జటాయువుం గలిసి నె ♦ య్యంబార సేవించి పం
చవటిం జేరి కుటీరమందు దినము ♦ ల్సాగించుచుండంగ దా
నవి యొక్కర్తుక చుప్పనాక యెదురై ♦ నారీమణిఁ జానకిఁ
దవదాహంబును పోలె ముట్టి కొని పోఁ ♦ దర్కింప సౌమిత్రియుఁ.

మ॥ కని యా రక్కసి కర్ణనాసిక లొగిఁ ♦ ఖండింప నాదైత్యయుం
గినుకం బోయి ఖరాదులం గలిసి యా ♦ కీడ్పాటు దెల్పంగఁ ద
ద్దనుజుల్ కోప సమేతులై బలముతో ♦ దర్పించి శ్రీరామచం
ద్రునితోఁ గయ్యముసేసి మాఁడి రగినిం ♦ దూదింబలెం ద్రచ్చఁఱిఁ.

శా॥ లంకాద్వీపము చేరి శూర్పణఖ పౌల ♦ స్త్యుఁ సమీపించి తా
నంకెం బొందిన పద్ధతిం దెలిపి మీ ♦ నాంకధ్వజంబో యనం
బొంకం బారు విదేహకన్య చెలువం ♦ బుం దెల్పి ప్రేరేఁపఁగా
లంకేశుండును వచ్చె సీతఁ గొని పో ♦ లంకించి మారీచుతోఁ. ౧౬౫౯

శా॥ మారీచుఁ హరిణంబుగాఁ బనిపి తా ♦ మానేంద్రవేషంబుతో
శ్రీరామాంగన యున్నభూమిని పెక ♦ ల్చెం దేరిపైఁ బెట్టి నా
దారిం బోవఁగనీక యడ్డు విహగేం ♦ ద్రస్వామిఁ జక్కాడె లం
కారాజ్యంబునఁ గూర నుంచె జనక ♦ క్ష్మాపాల కన్యామణిఁ. ౧౬౬౦

మ॥ ఎలయింపం గమకించి దవ్వులకుఁ ద ♦ న్నీడ్పించు మారీచు రా
ట్కుల సింహుండగు రాఘవుండు విశిఖ ♦ క్రూరాహతిం గూల్చి య
వ్వల వైదేహిని రోయుచుఁ జనకుఁడో ♦ పక్షీంద్రు వీక్షించి కొం
దలపాటొంది సమాచరించె వడి నా♦ర్ధ్వ ప్రకియల్ భక్తిమై. ౧౬౬౧

సీ॥ పదపడి సీతను♦వెదకుచు దక్షిణ, దిశ కేగుదెంచుచుఁ♦దివిరి పట్టు
వికృత రూపుఁ గబంధు♦వికటశాపము మాన్పి, శబరి చేసిన యుప♦చారములను

[పేమను గైకొనియామె తెల్పిన త్రోవ, నిన సుతుఁ డేకి స్నేహించి వాలి
వలనఁ గల్గిన దుఃఖములఁ దీర్తునని యభ, యము దయచేసి సాలములఁ గూల్చి
తే॥ వాలి వక్షంబు భేదించిప్లవగ రాజ్య, మును దినేంద్రసూతికిఁ బ్రేమమున నొసంగి
వానకాలంబు కడచు నవ్వలనుతోడు, పడఁగ రమ్మనిపంపె నభ్యానుసుతుని.
సీ॥ గజుఁడును గవయుండుగంధమాదనుఁడును, పనసుండు నీలుండువాలిసుతుఁడు
శరభుండు ఋషభుండుశతబలి మైందుండు, ద్వివిద జాంబవదాదివీరవరులు
డబ్బది వెల్లువల్ప్రబ్బిన సేనతో, వానకాలము దాఁటఁబ్లవగ విభుఁడు
వచ్చి యచ్చట నన్నివలఁకుల సీతను, వెదకు పద్ధతులనువిశదపఱచి
తే॥ నాల్గుభాగము ల్గాఁగ సైన్యంబుచేసి, యొక్కొక విభాగ మొక్కొకదిక్కువెదకి
వడిగ నెలలోనఁ గ్రమ్మఁతీవచ్చునట్లు, కఠిన శాసన మొనరించికడఁక నంపె.

ఉ॥ అంగద జాంబవంతులు ర యంబున దక్షిణదిక్కుచేరి న
న్నంగనఁ గాంచి రమ్మనఁగ నంబుధి దాఁటితి లంకఁ జేరితిన్
రంగుగ సీతఁగాంచి రఘు రాముని వార్తల విన్నవించి యా
సంగతి రామచంద్రునకుఁ జక్కఁగఁ దెల్పితి నంత నండఱున్.

ఉ॥ దక్షిణవార్ధిఁ జేయుతఱిఁ దక్కక రాముని శౌర్యసంపదల్
రాక్షసరాజుతోఁ దెలిపి రామునికాంతను వీడకున్న నీ
యక్షయ లక్ష్మి నాశమగు నన్న వీభీషణుఁ దిట్టి దానవా
ధ్యక్షుఁడు వెళ్లఁగొట్ట నతఁ డార్యుని జేరఁగవచ్చెఁ బ్రీతిమై.

శా॥ కాకుత్థ్సుం డభయం బొసంగి వెస లం కారాజ్య మవ్వేళనే
వీఁకం బట్టము గట్టి శాంతియుతుఁడై వీరుండు ప్రార్థింపఁగా
నాకర్ణింపమి రోషభీషణ ముఖుం డై చూడ నప్తాంబుధుల్
చీకాకై జలమింకి మూఁడెను సుర శ్రేష్ఠుల్ వితాళొందఁగన్.

ఆ॥ శరణు శరణమంచువరుణుండు ప్రార్థించెఁ, దరులు గిరులు ప్లవగవరులుదెచ్చి
వనధిఁబూడ్చి దనుజవరుని లంకనుఁచుట్టి, చేసినారు వీరసింహారవము.

శా॥ కైలాసంబుఁ బెకల్చు బాహువులు ది క్కారంగ శృంగంబు లా
భీల ప్రక్రియ నాటినట్టి యురముల్ వీకైన శీర్షంబుల్
లీల స్నేలకు ప్రాల్చి వాని యనుజుల్ వేఁటాడి రాముండు ని
ర్మూలించెఁ దనుజాన్వయంబు ప్రమదం బుం బొంద బృందారకుల్.

ఆ॥ దనుజ యువక వరులుదనుజేంద్ర సుతులును, లక్ష్మణాస్త్రములకులక్ష్యమైరి
సంగరాంగణంబుశవమయమయ్యెను, సురలు మునులు ముదముచోద్యమంద.

ఆ॥ అమర సిద్ధ సాధ్యయక్ష గంధర్వాదు, లెలమి సతులతోడనిలకు వచ్చి
వినతి నిల్చి బహుళవినుతులు చేసిరి, తొలఁగె లోకములకుదొసఁగు లనుచు.

చ॥ అమరఁగ రావణాదులకు ♦ నంతిమకార్యములెల్ల సద్విధి
క్రమమునఁ జల్పుమం చసుర ♦ కాంతు విభీషణు నంపి జానకీ
రమణిని కోపగించి యెదు ♦ ర౯ శుచినిల్పి పరీక్షచేసి శాం
తము వహియించె రాఘవుఁడు ♦ ధాత్రీహ రేంద్రులు సంస్తుతింపఁగ౯.

చ॥ అసదృశ సత్యవాక్యుఁడగు ♦ నాజి విమానమునందు వచ్చి సం
తసమున మ్రొక్కు సూనులను ♦ తత్పరత౯ బిగి కౌఁగిలించి మె
చ్చి నడలు మోదవారి నభి ♦ షేకముచేసి విదేహకన్యక౯
గొసరని ప్రేమతోడఁ గయి ♦ కొమ్మున రాముఁడు సమ్మతించుచున్౯.

ఉ॥ పెంచిన తల్లి కైకపయిఁ ♦ బేరిమి నామె కుమారుఁపైని ము
న్నుంచిన నిష్కలంక లస ♦ దుత్కట భావము నుంచ వేఁడెదన్౯
గొంచక యీవరమ్ము నొనఁ ♦ గూర్పుమ యన్న నొసంగి సత్యస
త్త్వాంచితమూర్తి మీజనకుఁ♦డాదటఁ జేరె ముకుందలోకమున్. ౧౬-23

చ॥ పదపడి వేల్పులున్ మనను ♦ పాటిన పెక్కువరంబులీయ డె
బ్బదియగు వెల్లువల్ దనుజ ♦ బంధులు రాక్షస వీరనాథు ల
ర్వది యగు నేడుకోటు లల♦రంగ విభీషణుఁ డిచ్చోఁ బుష్పకం
బదియచుమీ వియత్పథము♦నందు జవంబున వచ్చుచుండెడిన్. ౧౬-24

ఆ॥ నెమ్మి రాఘవుండు ♦ నిన్ను దలంచుచుఁ, దమ్ముతోడ జనక ♦ తనయతోడ
సకల హితులతోడఁ ♦ జని భరద్వాజుని, యాశ్రమ స్థలంబు ♦ నందు చేర.

తే॥ ఆతఁ డాతిథ్య మీయంగ♦ననువుపఱుప, నిన్ను గాంచి యీముద్రిక♦నీకుఁ జూపి
యాఁతడింపంగ నన్నంపె♦నురవడి మెయి, రామచరిత మిదయ్యది మహా♦ రాజ తిలక!

మ॥ భరతుండంతయు సావధానమతియై ♦ పాటించి యాలించి ని
ర్భర మోదాద్భుత సంభ్రమంబు లెద నా ♦ రం గూరి మల్లాడ నా
దర పాత్రుండయి యొక్కతమ్ముఁడు నమి ♦ ద్ధాత్రిన్ సహాయుండుగా
వరసాహ్యంబు వినంగనోచితిని డా ♦ ర్చాగ్యుండ నేనియ్యెడన్. ౧౬-22

ఆ॥ అనుచుఁ బలికి భరతుఁ♦డధిక నిర్వేదంబు, తోడఁ గాలినడక♦తోడ హనుమ
తోడ నడచిచేరెఁ♦దోయజాప్తుఁడు తొలి, గట్టు నెక్కుమున్నె♦గంగ కడకు.

శా॥ ఘోరాకారుల రావణాదులను త్రెం ♦ కొక్కల్చేసి యుద్యజ్జయ
శ్రీరాజిల్లఁగ రాఘవుండు నగరిన్ ♦ శ్రీదేవి భూదేవి త
న్నారాధింప మహాభిషిక్తుఁడగు నం♦చానందుఁడై పూర్వ ది
గ్వీరుం డంపిన కాన్కయో యనులలిన్ ♦ విభ్రాజిలెన్ భానుఁడున్.

మ॥ అకలంకుం డటఁ గాలకృత్యములు నొ ♦ ప్పారంగఁ గావించి పా
దుకలన్ భక్తిని పూజచేసి మఱి వా ♦ తూలాత్మజుం గాంచి ధై

త్యకులాహివ్రజ పక్షిరాజ! రవితే ♦ జా! నీదు వాక్యావళుల్
వికటార్థంబును పొందఁగానగునె యీ ♦ విశ్వంభరన్? మారుతీ!
మ॥ కపిసైన్యంబులు దైత్యవాహిను లసం ♦ ఖ్యాకంబులై వచ్చుచో
విపులక్ష్మోణి భరింపలేక వెగడున్ ♦ వేపొంద ధూళి వ్రజం
బుపరి వ్యోమముఁ గప్పదే! యలబలం♦బుద్వేలమై లేచి స
ప్త పయోరాసుల ఘోషణంబు పగిదిన్ ♦వర్తిల్లదే? పావనీ! ౧౬౮౧

మ॥ పరివారంబులు నిండియుండెను భర ♦ ద్వాజాశ్రమం బింక ద
వ్వారయఁ లేదు ప్రశాంతమై యమరునే ♦ యీవీడుపట్టింతగా
బరువై నామది సంశయించెను జగ ♦ త్ప్రాణాత్మజా! జానకీ
శ్వరుఁ డెందుండెనో తెల్పరాదె! యనుచున్ ♦ సామీరి తానిట్లనున్.

మ॥ వ్రతసంపన్న! మునీశ్వరుండు నురలన్ ♦ ప్రార్థించి కల్పింప స
న్మతిఁ బుష్పానవ కందమూల ఫల సం ♦ పత్తిం బ్రసేవించి నో
ళ్లతిమాత్రంబుగ నార్పలేని గతిచే ♦ నట్లుండెఁ గాదేని సి
ద్రితమై యుండఁగఁబోలు నిక్కమిది చిం ♦ తింపంగ నీకేటికిన్? ౧౬౮౩

—: గుహుఁడు రాముం గానవచ్చుట :—

ఉ॥ కన్నులపండువై తనరఁ ♦ గాంచెదు రాముని రాక నిప్పుడే
పన్నుగ నంచు సాంత్వనము ♦ పల్కఁగ నచ్చట వానివిందు నా
పన్నజన ప్రసన్నమతి ♦ ప్రీతిగ మిత్రులతోడఁ దృప్తిమై
గొన్నతఱిన్ గుహుండు కను♦గోఁ జనుదెంచెను గొప్పసేనతో. ౧౬౮౪

ఉ॥ వచ్చి మనంబు కన్నులును ♦ వాఁచిన పోల్కిని గాంచి కాంచి పై
నిచ్చఁ బదక్షిణించి రహి ♦ యించి పదంబుల వ్రాలి రాముఁడున్
గుచ్చి కవుంగిలించుకొని ♦ కూరిమి మీఱఁగ క్షేమవార్తలన్
బెచ్చుగఁ బ్రశ్న సేయ రఘు♦వీరుని చూచి గుహుండు ప్రీతిమై. ౧౬౮౫

ఉ॥ వారక దాసుపై భవ ద ♦ పార కృపారస దృష్టి గల్గుచో
దార సుతాదు లౌదురె యు ♦ దార హితుల్? వెనువెంటనంటి నే
వారతి నున్న లక్ష్మణుని ♦ భాగ్యము నోచని దుర్భగుండ నా
కారయ క్షేమసంపదల ♦ కంతముగల్గునె? రాక్షసాంతకా! ౧౬౮౬

మ॥ అని చింతించు గుహుం గనుంగొని ఘన ♦ శ్యాముండు రాముండు తో
ట్టిన ప్రేమంబున నీవు నాభరతుకం ♦ టెక్ జూడ వేఱయ్యెదే?
ఘన సౌఖ్యంబులు గల్గుగాత మన నా ♦ కైవర్తకస్వామి భ
క్తిని భూజాతకు లక్ష్మణాఖ్యునకు ప్రేమ ♦ క్కొఱ వారు దీవింపఁగన్.

తే॥గుహుని రవిసుతాదులకుఁబె ♦ న్గూర్మిఁజూపి, యితఁడు మన స్నేహితుఁడు జీవ ♦ హితుఁడు గాంగ
భూములకు జేఁడు గుహుఁడను♦పుణ్యచరితుఁ, డనుచుఁదెలుప నెల్లరుగొని♦యాడిరతని.

క॥ ఎల్లరు నిష్టాగోష్ఠిగ, నుల్లానంబునను కలిసి♦యుండఁగ రవి రం
జిల్లెను పడమటికొండఁ, బుల్లాబ్జాక్షుఁడు స్వకృత్య♦ములఁ దీర్చికొనెన్. ౧౪౮౯

తే॥ సీతతో రామచంద్రుండు♦సెజ్జఁజేరె, గుహుఁడు సౌమిత్రియును కపి♦కోటి దనుజ
నికరమును పరివేష్టించి♦నియతినుండఁ, బెల్లు మాటల భల్లునఁ♦దెల్లవాతె. ౧౪౯౦

శా॥ పంకేజాక్షుఁడు కాల్యకృత్యముల ని ♦ ర్వర్తించి మౌనీంద్రు మో
దాంకంబైన యనుజ్ఞగైకొని విమా ♦ నారూఢుఁడై యోగి ని
శ్శంకప్రేమమయాంతరంగుఁడగుచున్ ♦ సాగింప వెన్నంట నా
తంకంబేమియు లేక వెల్వడియె మి ♦ త్రవ్రాతముల్ గొల్వఁగన్. ౧౪౯౧

తే॥ పుష్పకంబు శీఘ్రంబుగఁ♦బోవుచుండఁ, జందమైన శిల్పంబుల♦నంద మొంది
యింద్రపురి ధిక్కరించుచు♦నెసఁగు స్వపుర, దుర్గ కుడ్యముల్ కనులకుఁ♦దోఁచెఁదనియ.

తే॥ అనుఁగులంగని వర్ణింప♦నలవికాని, యశమునొందిన నూర్యాన్వ♦యాధిపతుల
రాజధాని కానఁగవచ్చె♦రాజిలంగఁ, గాంచుఁడన లేచి కేల్మోడ్చి♦కాంచినారు.

—: భరతుఁడు శ్రీరామాదులం గాంచుట :—

తే॥ గగనమందు పెక్కురు దివా♦కరులకాంతి, గలిగి వెలుఁగు విమానంబు♦కానఁబడఁగ
నదిగొ వచ్చె రాఘవుఁడని♦యాంజనేయుఁ, డలరి కేకలువైచి ప్ర♦క్కలకుఁ జూచి.

క॥ కమలాక్షుఁడు కపిసేనయుఁ, గమలవదన లక్ష్మణుండు♦కన్నులు తనియన్
బ్రమదమున నేగుదెంచిరి, తమిఁ గనుమని చూపె భరత♦ధాత్రీశునకున్. ౧౪౯౫

ఆ॥ ఎల్లలోక వాసు♦లెక్కినఁ జోటింత, యెయినరునదియు సాటి♦యెయినరనిదియు
జిగి దిశాంతములకుఁ♦జిమ్మునదియునైన, పుష్పకంబు గాంచె♦భూరియశుఁడు.

తే॥ మేరు గుహను మెఱుముతోడి♦మేఘభాతి, పుష్పకమున జానకితోడ♦భూవరుండు
కానరాఁ గాంచె భరతుండు ♦ కన్నవారి, కలకలము లేచి లంకను♦కడచిచనియె.

ఉ॥ స్నాయు వసా వికార మలి ♦ నమ్మగు దేహము వీడి సత్యముఁ
బాయక కోరి విష్ణు భువ ♦ నంబు భజించిన తండ్రిఁ గాంచు నా
తోయమునొంది కానలకుఁ ♦ దూలిన ప్రాణమువంటి యుల్లస
త్తోయజనేత్రుఁ గాంచె భర ♦ తుండు కుతూహలియై గహించుచున్.

తే॥ దోవుపోయిన వస్తువు♦దొరకినట్లు, వెతలు దొలఁగంగ సమ్మోద♦వివశుఁడగుచు
భువనవంద్యునకుం గేలు♦మోడ్చుఁదలఁచి, భరతుఁడప్పుడు పావని♦కరము వీడె.

కll హానుమంతుఁ డవుడు గగన, మ్మున వచ్చు విమానమునకు♦మున్నుగఁ జని రా
మునకుఁ బ్రియమ్ముగ వందన, మొనరిచి యిట్లనియెఁ బ్రేవ♦కొదిఁగి నిలుచుచుఁ.

ఆll వహ్నిఁబడఁగనున్న♦భరతుని చేరి మీ, జాడ దెలిపి సాహ♦సంబు మాన్పి
యెల్లరకును మోద♦మెసఁగించితిని వారు, వచ్చి రనుడు ధాత్రి♦వరుఁడు నలరి.

ఉll మారుతి! దుర్భరంబులగు ♦ మాయెడరుల్ బహుళంబులయ్యు నీ
వారని సత్కృపామతి ని ♦ వారణచేసెను మాతపఃఫలం
బీ రహి నీస్వరూపమున ♦ నేడ్తెఱవచ్చి తొలంగఁదోలె నీ
పారము లేని మేలునకుఁ ♦ బ్రత్యుపకార మొకండు కల్గునే? ౧౭౨౦

చll నిరతము తోడునీడయగు ♦ నిన్నును నాతలిదండ్రులం గృపా
శరధిని లక్ష్మణుఁ భరతుఁ ♦ జయ్యన నొక్కొకమాటలోనఁ ద
ద్గురుగుణ సంపదల్ దెలుపఁ ♦ గూడునె? సన్నుతశీల! దానవ
ద్విరద మృగేంద్ర! మేరు సమ ♦ ధీర! మదీయ తపఃఫలాకృతీ! ౧౭౨౩

తేll ప్రథితగుణుఁడు రాఘవుఁ డిట్లు♦పలుకుచుండఁ, బొదుకలఁ దలఁదాల్చిన♦పావనుండు
వ్రతములం గృశియించిన♦వాఁడు కేలు, మోడ్చుగలవాఁడు భరతుఁడు♦మొనసి డాసెఁ.

తేll తల్లి గుణములకుం బగ ♦ దాయ కోస, లమ్మునేలిన యేలిక ♦ తమ్ముగుఱ్ఱి
వచ్చెఁ గనుమని చూపె శ్రీ♦వల్లభునకు, ధర్మములకెల్ల సాక్షిగాఁ♦దనరు హానుమ

కll కాంచిన రాముఁడు దశరథుఁ, గాంచిన తతినొందు కౌతు♦కంబును పొందెఁ
మించి తనమేను పులకల, నించెఁ గనుదోయి జలము♦నించెను తోడ్తోఁ. ౧౭౨౬

కll కాంచెద జననులఁ బౌరుల, నంచితులఁ గురుల బాంధ ♦ వావలినెల్లఁ
గాంచెదఁగాకని మనమున, నెంచిన యంతన విమాన ♦ మిలకుం దిగియెఁ.

కll క్రిందికి దిగిన విమానం, బందఱుకును పుణ్యఫలము ♦ లందింపంగా
బృందారక లోకమునకు, నొందం గొని చను విమాన♦మో యన నొప్పెఁ.

సీll ఎడపడియున్న క్రే♦పెనయ గోవును డాయు, వలనుగాఁ గన్నత♦ల్లులకు నొప్పె
మాయ నీఁగిన వారి♦మనము లయించు జ్యోతి, రూపమునఁ దప♦స్సిద్ధులకు నొప్పె
వ్యాధిచే నీఁగిన ♦ ప్రాణముల్ మరల వ, చ్చినపోల్కి కోనల♦జనుల కొప్పెఁ
గన్నవారలకెల్లఁ ♦ గన్నతల్లిగ నొప్పె, మగువలకు మధువు♦పగిది నొప్పె

తేll భరత శత్రుఘ్నులకుఁ గను♦పాపలట్లు, ప్రేమగలవారలకు సురా♦మృతము కరణి
నొప్పె నప్పుడు తమువీడి♦యున్న రామ, భద్రు నాగమనము కను♦పండు వగుచు.

ఉll రాముఁడె జీవమై తనరు ♦ రాజ్యమునందు నయోధ్యయందు రా
మామణులుఁ జనంబులును ♦ మానిత శుద్ధ మనోజ్ఞ భావ సు
స్థేమము లొందినారు సుర ♦ సేవ్యుని రాకను హేమపుత్రికా
స్తోమము జీవమొందుక్రియ ♦ శోభిలినారు ముదంబు పెంపునఁ. ౧౭౩౦

తే॥చందనముగందవొడియుఁబు-ష్పములువెన్న,తురగ ఫేనంబుగజమద-తోయములును
మోద బాష్పముల్ గలిసి స♦ముద్రజలము, పగిది నుప్పొంగెఁ బ్రవహించె♦వనధిఁజేరె.

చ॥ ధరణికి డిగ్గఁ బుష్పకము ♦ తల్లులు తమ్ము లరుంధతీవిభుం
డురవుగ నెక్కునంతఁ బురు ♦ ష్టోత్తముఁ డడ్డ వసిష్ఠు పాద పం
కరుహము లంటఁ మొక్కఁ దమ ♦ కంబున నాతఁడు లేవనెత్తి యా
దరమునఁ బెక్కుమార్లు తన ♦ దప్పి యడంగఁ గవుంగిలింగొనెన్.

చ॥ పదపడి లక్ష్మణుండు పద ♦ వందనముం బొనరింప దీవనల్
ముదమునఁ జేయుచున్ శిరము ♦ మూర్కొనె జానకి వచ్చి మ్రొక్కఁగా
సదయుఁడు సర్వసౌఖ్యము లె ♦ సంగుతమంచు వచించెఁ బ్రీతి గ
ద్గదిక రవంబుతోడఁ బుల ♦ కమ్మలకుం గులకమ్మగా నొడల్. ౧౭౧౩

మ॥ తొలుతఁ రాముఁడు కైకయంఘ్రులకు సం ♦ తోషంబుతోఁ మొక్కి య
వ్వలఁ దక్కుంగల తల్లులం దెలవ న ♦ వ్వారల్ మహోత్కంఠతోఁ
బలుమాఱుల్ తల మూరుకొంచుఁ దనువుఁ ♦ బొడంబుగా దువ్వుచున్
జెలఁగఁ మోద జలాభిషేచనము తు ♦ ష్టిం జేసి రప్పట్టునన్. ౧౭౧౪

మ॥ పొలుపొందఁ ధరణీ తనూజయు యథా ♦ పూర్వంబుగా వారికిం
దెలవఁ మా కులదీపమంచుఁ బొదువఁ ♦ దీవించి రావెనుకఁ ద
ల్లులకుఁ లక్ష్మణుఁ డర్థి మ్రొక్కఁ దనువుల్ ♦ పూరింప నొక్కండవే
జలజాతేక్షణు తమ్ముఁడైతివని రా ♦ శంసించి దీవించుచున్. ౧౭౧౫

సీ॥ పాదుకలను తన ♦ భక్తిని గానుక, గా సమర్పించి త ♦ ద్ధున పదముల
వ్రాలిన భరతుని ♦ పోలంగఁ గని రామ, విభుఁడు మిక్కుటమగు♦వెత గడించి
నాల్కయొండఁగ నొక్క♦పల్కని వచియింప, నేరక నివ్వెఱ ♦ నిలిచి తనువు
ప్రాణంబు లొకటగు ♦ పగిది బిగ్గఁ గవుంగి, లించి మిక్కిలి పల ♦ వించి సోలి

తే॥ యశ్రుధారల లేత సొ♦రడఁగఁ దిరులు, గట్టి దూసి క్రమ్మిన జడల్♦వట్టితడవి
శిరము మూర్కొని క్రేపును♦చేరు మొదవు, చందముననుండెఁ దనియక♦చాలతడవు.

చ॥ వినుత మహేంద్ర భోగ పద ♦ విం దృణకల్పముగాఁ ద్యజించి న
న్మునివరవేష చర్యలను ♦ పూని యశంబు గడించు తత్పవి
త్రుని చరణాంబుజంబులకు ♦ మ్రొక్కును భక్తిని లక్ష్మణుండు త
ద్ధున పదరేణువుల్ శిరముఁ ♦ దాఁకి పవిత్రత గూర్ప నొయ్యనన్.

చ॥ వనముల నగ్రజన్మ పద ♦ వారిజముల్ భజియింపఁ దోడుగాఁ
జని శ్రమకోర్చి నిద్రయును ♦ చక్కియఁ జేరఁగ నీక త్రోచి జీ
వనముల నప్పగించి వసి ♦ వాడిన మేనిని దీర్ఘబాహులం
దనువుగఁ గాఁగిలించె భర♦తాఖ్యుఁడు దేహము పావనంబుగాన్. ౧౭౧౮

మ॥ దురితధ్వంసియుఁ బిన్నతమ్ముఁడగు శ ♦ త్రుఘ్నుండు సీతాహృదీ
శ్వర సౌమిత్రుల పాదపద్మములు శీ ♦ ర్షంబంటఁగా ప్రొక్కి వా
రరుదా ప్రేమను కౌఁగిలించికొని ♦ మి ప్రాస్రంబులం జార్చి ని
ర్భర మోదంబున నల్వురుం బొదలి రా ♦ ర్ద్రంబైన చిత్తంబులన్.

మ॥ జనకక్ష్మావిభు పుత్రికిన్ ♦ భరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ ప్రొక్కఁగాఁ
దనుఁ దావచ్చిన శీర్షకంబు లొలఁగం ♦ దాటించు శీర్షంబు నె
ట్టన ముల్లోకములం జయించు దనుజా ♦ ధ్య ప్రార్థనంద్రోచు కా
ళ్లు నొకొండొండు స్పృశించి పావనత పొ ♦ ల్పుం బొందె ధన్యంబులై.

చ॥ విమలుల నూర్యపుత్రక వి ♦ భీషణ జాంబవ దంగదాదులన్
క్రమముగఁ జూప వారలు భ ♦ రంబగు భక్తి నమస్కరించి రా
సుమహితచిత్తులన్ దనుజ ♦ నూదను తమ్ములు ప్రేమ మీఱఁగా
నముచిత రీతులం దనియ ♦ నత్కృతులం బొనరించి రత్తఱిన్. ౧౭-౭౧

చ॥ సచివులు దండనాథులును ♦ సంగడిరాజులు రా నుమంత్రకుం
డచటికి వచ్చి నమ్మ్రుదము ♦ నంగద పోరొనరింప ప్రొక్కి యా
యచలకు భారమై తొడరు ♦ నాపద లేదిఁక నంచుఁ బల్కఁగా
నుచిత విధమ్మున న్నరవ♦రోత్తముఁ డాదృతిఁ గాంచె వారలన్ ౧౭-౭౨

ఆ॥ సేనలెల్ల వచ్చి♦సేవింప నందఱిఁ, బుష్పకంబులోనఁ♦బొలుపుమీఱ
నిలువుఁడనఁగ వచ్చి♦నిలిచి లక్ష్మణునకు, భూమిదేవి సుతకు♦ప్రొక్కినారు.

చ॥ విరుల నరంబు లెల్లెడల ♦ ప్రేలు విమానము చూడఁ బంకజో
దరు నుదరంబొ వార్ధి యమ్మ ♦ తంబులఁ గ్రోలు నగస్త్య దొడ్డయా
కరతలమో సమానమగుఁ ♦ గాదని ఖేచరు లబ్రమందుచున్
విరులను చల్లినారు రఘు ♦ వీరుని కీరితి నుగ్గడించుచున్. ౧౭-౭౪

సీ॥ భేరి రావములు శం♦ఖారావములు ప్రొబ్బ్మ, ణాశీరవంబు గ♦జాశ్వరవము
కాహళధ్వనులు మం♦గళ నినాదంబులు, భూనభోంతరములు♦బోరు కలఁగ
నంబుధి ఘోషంబు♦డంబు విడంబించి, లేఖుల రవముతో♦లీనమయ్యె
మహిత విమానంబు♦రహి లేచి యటనుండి, సాకేతపథమున♦సాగుచుండి

తే॥ యవనితోడను భూజను♦లమరపురికిఁ, గదలు పగిది శక్రుండు స్వ♦ర్గంబుతోడ
నిలకు వచ్చుచందంబున♦నెనసి చెలసి, పొలుపుతోడ నందిగ్రామ♦మునకువచ్చె.

—: 3వ శ్రీరామ పట్టాభిషేక పటలము :— (౪౭)

మ॥ స్థిరశీలుండగు రామచంద్రముఁడు నం ♦ దిగ్రామముంజేరి ము
న్నుర వై యున్న జటాభరంబు లట నా ♦ యుష్కర్మచే నూడ్చి భూ

వర వేషోచిత మండనంబు లిరవొ ♦ ప్పం దాల్చి రత్నద్యుతిన్
బురుహూతుంబలెఁ బొల్చెఁ దమ్ములు లస ♦ ద్భూషాలిచే శోభిలన్.

శా॥ ఆకాశస్థలి నంటి నిక్కి ధ్వజ వ ♦ స్త్రోంచ త్కరాజ్జంబులన్
సాకేతంబున కేగుదెండనుచు నా ♦ సం బిల్చు చందాన న
స్తోక ప్రాభవ మండిత ప్రభలతో ♦ శోభిల్లు స్యాయోధ్యకున్
శ్రీకంజాక్షుఁడు చేర నెక్కి రథమున్ ♦ శ్వేతాశ్వ సంయుక్తమున్.

తే॥ కొమరుగాలక్ష్మణుఁడు తేల్ల ♦ గొడుగునూనఁ, జామరంబుశత్రుఘ్నుండు ♦ చాఁచివీవ
దివిరి భరతుఁడు బంగారు ♦ తేరు దోల, నుత్సుకుండయి రాముఁ డ ♦ యోధ్యకేగెన్.

ఉ॥ వానరనాథుఁడున్ దనుజ ♦ వర్యుఁడు భద్ర గజాలమీఁద స
మ్మానిత రీతి నెక్కి యిరు ♦ మైఁ జనుదేరఁగ నంగదుం డసం
ఖ్యాన జనంబు నందడుల ♦ నారఁగఁబొప్పుచు ముందుపో హనూ
మానుఁడు వెంబడించెను న ♦ మంచితభక్తి భజించి కొల్వఁగన్. 1221

చ॥ సమధిక గౌరవంబులకు ♦ స్థానములైన మనుష్య రూపముల్
శ్రమదవముతోడఁ గైగొని ♦ ను ♦ వాసిత చందన గంధ ఘుంఘుమల్
కమియఁగ వానరుల్ హరుల ♦ గంధగజంబుల మీఁదనెక్కి స
క్రమముగ ముందు వెనక్కలను ♦ ప్రక్కల నేగుచునుండి రొయ్యనన్.

చ॥ ద్వితతములన్ బసిండి మణి ♦ తేరులఁ దేజుల నెక్కి శత్రు చా
మర విభవంబుతోడ నృప ♦ మాన్య కిరీటముతోడ నొప్పు భూ
వరు లెనమండ్రు వండ్రుగురు ♦ భక్తిని నూరెల నిల్చి కొల్చుచున్
నరస మృదూక్తులన్ హిత య ♦ శస్కర వార్తలఁ బల్కుచుండఁగన్.

చ॥ కపికుల కామినుల్ విబుధ ♦ కాంతల రూపము లొంది నిశ్చల
చ్చపలలభంగి హస్తినులఁ ♦ జక్కని గోడిగ లెక్కి చుట్టి రా
విపులకుమారి రిక్కగమి ♦ వెల్లు నిశాకర బింబమో యనన్
దిశురులు గట్టు కాంతులను ♦ తేజిలి యేగె విమానమందునన్. 1223

చ॥ ఖచరులు మానులుం బరమ ♦ కౌతుకమందఁ బ్రసూన వర్షముల్
ప్రచురము గాఁగఁ జింద ధర ♦ స్వర్ణ లతాంత మయంబ యాట నా
యచల వసుంధరాఖ్య యట ♦ సార్థకమై తనరారె రాట్కృపా
విచలిత దృష్టి హేమమయ ♦ వృష్టిఁ బ్రపాతమొనర్చె నిట్లనన్. 1233

ఉ॥ వెన్నెల కాలమందొనరు ♦ వీత జలంబగు వారిదంబు నా
నెన్నఁగ నిన్నినాళ్లు మద ♦ మింతయుఁ గార్పని వారణావళుల్

మన్నని రాకఁగాంచి తమ ♦ మక్కువ లోపల నిల్వఁజాలమిన్
బ్రన్నఁగ ద్రోచికొంచు వెలి ♦ వచ్చెనొకో యనఁ గార్చె నత్తఱిన్.

ఉ॥ మూఁగలు మాటలాడుక్రియఁ ♦ బోఁడిమి హేషలొనర్చె వార్వముల్
బాగుగఁ బుష్పవాటికలు ♦ పల్లవితంబులు పుష్పితంబులై
మేఁగెను పువ్వుఁబోండ్ల యెల ♦ మేనులు బంగరు రంగుమీఱె రా
మాగమ మెప్పె ధాత్రిని చ ♦ రాచర కోటికి మోద దాయియై.

ఉ॥ రాజ్యము నేలఁగాఁ దగిన ♦ రాముఁ డయోధ్యను చేరి తల్లుల
బూజ్యుల మ్రొక్కి వేల్పులకుఁ ♦ బూజ లొనర్చి వసిష్ఠు నాజ్ఞమై
బ్రౌజ్య ధరాధిదేవియును ♦ పద్మ నివాసిని యుల్లసిల్లఁగా
భోజ్య పదాస్పదంబయిన ♦ భూపతి హర్మ్యముఁ గాంచె నయ్యెడన్.

చ॥ వలువలు వీడఁ జూడకయు ♦ భామలు ధీరులు జాఱుచున్న దు
వ్వలువల మాటిమాటికిని ♦ వారక వీడక చెక్కొనొంచు మే
నులు గమనింపనైరి తమి ♦ నూల్కొన నాసవమాని చొక్కుచున్
వలువలు జాఱఁగా జరగు ♦ బొగున నొప్పిరి చూచువేడుకన్. ౧౨౩౨

ఉ॥ తొందరచే భుజిష్యకల ♦ దువ్వలువల్ నృపతుల్ ధరించుచున్
జండనగంధ లుడ్పు తెలి ♦ చల్వలు పూరుషరాజి తాల్చుచున్
గ్రంచుగనున్న గుంపునఁ జొ ♦ రం గలపంబు లలందకున్న నం
దందొరయంగ నిమ్మడిగ ♦ నందె శరీరము లా జనావలిన్. ౧౨౩౩

ఉ॥ రామ వియోగమైన తఱి ♦ రాములు మోద విహీనలై సదా
నోములు నోచుచుం బతి వి ♦ నోదము లొందకయుండు వారలున్
రాముని రాకతో శుభ క ♦ రంబగు భూషలచేత మేనులన్
భామలు దాఁచినారు తమ ♦ భర్తల చిత్తము పల్లవింపఁగన్. ౧౨౩౪

తే॥ సుర కలాపంబుతో మను♦జుల కలాప, మొరసికొనుటచే నర దేవ♦తరుణులకును
పతులు డాసిన తఱినొక♦కతమ కనని, యలుక పొడమె భర్తలమీఁది♦యరమరికను.

చ॥ భరతుని గాంచి రాఘవుఁడు ♦ పావన శీలుని సూర్యపుత్రుఁ గ
ర్బురపతిఁ దక్కువారలను ♦ మోదముతోఁ గొనిపోయి యిందు చి
త్తరువులఁ జిత్రదృశ్యములఁ ♦ దన్పుగఁ జూపు మనంగ నాతఁ డ
త్యురుతర గౌరవంబున మ ♦ హోత్సుకతన్ గొనిపోయె లోనికిన్. ౧౨౩౫

—: సుగ్రీవాదులు నగరునందలి చిత్రదృశ్యములఁ గాంచుట :—

తే॥ మిత్రవర్గంబు వెంటరా♦మిహిరకులుఁడు, పెక్కు కట్యులు దాఁటి గం♦భీరమగుచు
మేరువుంబోలె విలసిల్లి♦శ్రీరహించు, సద్మమైన శుద్ధాంతంబు♦సరగఁ జొచ్చె.

చ॥ రవిజ విభీషణాదులు సు ♦ రత్న మయూఖచయంబు లెల్లెడ
బ్రవిమలకాంతులఁ జివిధ ♦ భంగులఁ జిమ్ముటచే భయంబునం
దవిలి మనంబు భావములు ♦ తత్తఱిలం దడఁబాటు నివ్వెర
మివుల భజించి మేడుపడి ♦ మేగలి తెప్పల నార్పురైరటన్. ౧౭౪౩

చ॥ హరియురమందు రాజిలు మ ♦ హామణియట్లు వెలుంగు సౌధమున్
వెరగొని కాంచి యెవ్వ రిది ♦ వేడ్క సృజించిరో తెల్పవే యనన్
భరతుఁడు కుక్షితండ్రికిఁ ద ♦ పగిఫలమై చన మున్ను మెప్పునన్
సరసిజ సంభవుం డొనఁగు ♦ సౌధ వరం బిది నాఁగ వారలున్. ౧౭౪౪

తే॥ కమలవాసిని కిది మేటి♦కాణయాచి, వర్ణనము సేయ మాబోఁటి♦వారు వలఁతు
లగుదురే ? యని కేల్మోడ్చి♦యవలనున్న, మండపము చూడఁ బోయిరి♦మందగతుల.

తే॥ రావణానుజాదులు సౌధ♦రాజ మహిమ, వినుతి సేయుచు నుండఁగ♦నిననుతుండు
శ్రీరఘూత్తము పట్టాభి♦షేక దినము, నరయకుండు చేలొకో యని♦భరతునడిగె.

తే॥ వార్ధుల జలంబు బహుపుణ్య♦తీర్థజలము, వచ్చి చేరుట యొక నాఁటి♦పనియె యనుచు
భరతుఁడాడఁ గపీంద్రుఁడు♦వాయుపుత్త్రు, మోము గాంచునంత నతండు♦భూమి దాఁకె.

తే॥ కులగురుని తక్కు ఋషులను♦పిలువుమనుచు, భరతుఁడనఁగ సుమంత్రుండు♦సరగనేగి
శిష్య మిత్రబృందముతో వ♦సిష్ఠుఁదోడఁ, బిలుచుకొనివచ్చెఁ దత్సభా♦నిలయమునకు.

శా॥ భక్తిం గైకసుతుండు మానికి నమో ♦ వాకంబు లర్పింప స
న్నుక్తుం డమ్మునిఁ బేమమై దిరముగా ♦ భూదేవి శ్రీదేవియున్
రక్తిఁజెంద మహేంద్రచందమున శ్రీ ♦ రాముండు పట్టంబు సం
సక్తిం బొందఁగ రేపె గల్గు శుభ మా♦సాదించు లగ్నంబునన్. ౧౭౪౯

క॥ సురగురు సములౌ తాపస, వరులును రామాభిషేక♦భాస్వల్లగ్నం
బిరవుగ స్వర్ణాక్షరముల, విరచించిర లేఖ లవని♦విభులకు నంపన్. ౧౭౫౦

క॥ దూతలు త్రిలోక వాసుల, కాతతమతిఁ దెల్ప విని♦యందఱు నిలువం
జేతము లొల్లమి వచ్చిరి, ప్రీతిన్ వారలను లెక్క♦పెట్టఁగ వశమే ? ౧౭౫౧

తే॥ అల వసిష్ఠుతో భరతుఁడు♦నడ్కనుతుఁడు, రావణానుజుఁ డంగద♦ప్రముఖ నిఖిల
దనుజ భల్లూక వానర♦మనుజవరులు, కలిసి శ్రీరాము నొద్దకుఁ♦గడఁకఁ జనిరి.

క॥ పట్టాభిషేకమునకున్, నెట్టన శుభదినము రేపె♦నియమిత విధులన్
బట్టుగఁ జేయుము దశరథ, పట్టీ! యని గురుఁడు తనదు♦భవనము చేరెన్.

క॥ నలువ పనుప మయుఁడు శుభా, కలనమునకు రామవేంద్రు♦గౌరవమునకున్
నలసినలలి లోకోత్తర, లలితచతుర మండపం బ♦లంకృతిసేసెన్. ౧౭౫౪

(ס) סמך

7600(b)



S. S. B

श्री राम राज तिलक

ఆ॥ సప్త సాగరముల♦జలములు పుణ్యతీ, ర్థముల జలముఁ దెచ్చి♦తగినచోట్లఁ
బవన తనయుఁడుంచె♦బంధుర పద్ధతి, నంద ఱరసి వెఱఁగు♦నందుకొనఁగ. ౧౭౫౫

తే॥ కువలయేశులు తెల్లని♦గొడుగుతోడ, భద్రకరులపై రత్నకుం ♦ భముల నునిచి
వివిధ వాద్య ధ్వనులు రేఁగి♦విస్తరింప, సరయు జలములఁ దెచ్చిరి♦సరభసమున.

తే॥ వజ్రపాదముల్ మాణిక్య♦ఫలక మమరు, పసిఁడిగద్దె స్ఫటిక మండ♦పమున నొనర
నుంచి రందుపై భుజకీర్తు♦లుల్లసిల్లు, బాహుటు వెలుంగ సీతతోఁ♦బ్రభుఁడుచేరె.

—: రాముఁడు పట్టాభిషిక్తుఁ డగుట :—

సీ॥ మంగళగీతంబు ♦ లంగు చెలంగ వే, ద ధ్వనులలర చిం♦దంబు లడర
బహువిధ వాద్యముల్ ♦ప్రబలంగఁ దాళ మృ, దంగ రావము లుదా♦త్తతఁ జెలంగ

సురలు ప్రొవ్వీరుల నొ♦త్తరముగఁ గురియంగ, మొదటి వేలుపు మొట్ట♦మొదట వచ్చి
యభిషేక మొనరించె♦నవ్వలఁ బశుపతి, మానులు విప్రులు♦మంత్రివరులు

తే॥ పౌరవృద్ధులు కపిరాజు♦వాయుజుఁడు వి, భీషణుండు మున్న గువారు♦పెరిమతోడ
వచ్చి యభిషేక కార్యంబు♦వాంఛితార్థ, సిద్ధిగాఁగ రాఘవునకుఁ ♦ జేసినారు.

శా॥ ఆనాఁ డొక్కపదంబునే కడుగు ది ♦ వ్యాంభఃప్రసారం బుమా
ధీనుం డెక్కువ మక్కువం గొనుచు నె ♦ త్తిం దాల్చె నాబ్రహ్మయే
యీనాఁ డంగము పూర్తిగాఁ గడుగఁగా ♦ నీనీర మేచోట నీ
శానుం డాదటఁ దాల్చునో యనుచుఁ గాం♦క్షం జూచి రింద్రామరుల్.

చ॥ మరకత పర్వతం బొకటి ♦ మానుగఁ దోయజరాజిఁ బూచి పెం
దరఁగల నాని రెండు కను ♦ దమ్ములు వీనుల నంటుచుండు నొ
ప్పురవగు నెమ్మితోఁ జెలఁగు ♦ నోజ భజించిన రాము నున్నత
స్ఫురదురు రూపముం గనిన ♦ పుణ్యులు ప్రతించిరి బంధ దుఃఖముల్.

మ॥ అభిషేక క్రియలెల్ల సక్రమముగా ♦ నారద మహాప్రేమ లో
లుభులై మానులు తోడ్పడ బనులు చా♦లుఁ మూలగా బ్రహ్మ స
న్నిభుఁడా శిష్ట వసిష్ఠమాని జరుపఁ♦నింపొఁ సుమంత్రుండు గో
ప్రభిదుం గొల్చి యొసంగు కల్పకము నా♦ద్రవ్యంబు లవ్వేళకుఁ. ౧౭౬౧

సీ॥ శ్రీరామ పాదుకా♦సేవాభి నిరతుండు, భరతుండు ఛత్రంబుఁ♦బట్టినిలువ
సౌభ్రాత్ర నిధులు ల♦క్ష్మణుఁడు శత్రుఘ్నుండు, వినతులై చామరాల్♦వీచుచుండ
నిత్యానపాయిని♦నిఖల జగన్మాత, సీత వామాంక సం♦స్థితి రహింప
శ్రీరామ ముద్రికా ♦ చిత్త సంధావని, పావని పదపీఠ♦మై రహింప

తే॥ హరి నిశాచర సామంత♦వరులు బలసి, రామకృత విక్రమములు కీ♦ర్తనము సలిపి
రొలువ రాముఁడు సకల స♦ద్గుణ గణాభి, రాముఁ డవ్వేళఁ బట్టాభి♦రాముఁడయ్యె.

ఉ॥ శ్రీయును భూమియుం జెలఁగు ♦ శ్రేష్ఠ భుజుండగు రాఘవుండు సం
శ్రేయము లుల్లసిల్లఁగ † వ ♦ సిష్ఠుఁడు దీవనతోడ నుంచు శో
భాయత రత్న శీర్షకము ♦ భవ్య ముహూర్తమునందు భద్ర సం
ధాయి ధరించె లోకము లు♦దార ముదంబునఁ దేలియాడఁగన్. ౧౨౬-౩

ఉ॥ శ్రీమకుట మ్మనోధ్యను వ ♦ సిష్ఠుఁడు మిక్కిలుచుండు మక్కువన్
రాము శిరమ్మునం దునుప ♦ రంజిలి మూఁడు జగంబులందు ని
ద్రా మది నెల్ల జీవులకుఁ ♦ దత్పరతం దమ నెత్తిమోఁద ను
ద్దామముగాఁగ నుంచిన వి ♦ ధమ్మునఁ బమ్మి ముదమ్ము సొమ్ముగన్.

ఉ॥ నోములు చాలకాలముగ ♦ నోచి పదంపడి కోరి యొందు ను
ద్దాము నెడఁ బాయఁ డయోగపడి ♦ తాపము చెంది కృశించి పిమ్మటన్
నేమము నొందు ధారణి వి ♦ శిష్టుని రాముని డాసినంతనే
పేమను దీర్ఘ బాహువుల ♦ బిగ్గఁ గవుంగిలిఁ జేర్చి వేడ్కమై. ౧౨౬-౫

తే॥ శాస్త్రముఖని వసిష్ఠుఁడు తెల్పు♦సరణి రామ, విభుఁడు భరతుని శిరమున♦విమలమకుట
మూరనిడి పాలనవిధంబు♦లప్పఁ జెప్పి, లీల నిత్య సుఖములఁ దాఁ♦దేలుచుండె.

౩౯. వీడుకోలు పటలము (౩౮)

తే॥ భూమిదేవికిఁ దొడవగు♦భూరి రత్న, ఖచిత హేమ మండపమున♦నుచిత పీఠ
మందు మెఱుపును మేఘుంబు♦చెందినట్లు, జానకీ రామచంద్రు లా♦సీనులైరి.

తే॥ పూర్వగిరిమీఁది రవివలె♦ముకుటమలర, మెఱుపుకరణిముక్తాహార♦ముతిది వెలుఁగ
భువన జీవనదాయి జీ♦మూత భాతి, సింహపీఠిపై వెలసెను♦శ్రీకరుండు.

తే॥ మరకతాద్రిపై వెన్నెల♦మూడిక్రి చెలుల, కరములందలి వెల్ల చా♦మరలు కదల
నమర నాగ విద్యాధర♦యక్ష సిద్ధ, సాధ్య గంధర్వ గణములు♦సన్నుతింప.

చ॥ తిలకము గల్గు నెన్నుదురు ♦ తీయని జాబిలి తేట వెన్నెలల్
జిలుకఁగ మింటనున్న చలి ♦ చీఁకటి గొంగ దినక్రమంబునన్
బొలుపటి రావణాద్యసుర ♦ ముఖ్య వినాశక కీర్తి రూపమన్
చెలువున వెల్లయెల్లి విల ♦ సిల్లి శిరంబుపయిన్ రహింపఁగన్. ౧౨౭౦

---

† తిరువిన్నాయ్ నెల్లూరి జటప్ప వంశీయులగు పూర్వ లంచీయం గైకొని వసిష్ఠుఁడు రత్న కిరీటము శ్రీరాముని శిరసున నుంచెనని మూలము.

ఉ॥ మంగళ గీతముల్ చెలఁగ ♦ మాన్యుల దీవన లెచ్చిరిల్లఁ ద
న్వంగులు పాటపాడుచు ర ♦ సానుగుణంబుగ నర్తిలంగ ని
స్సంగులు నుల్లసిల్ల గుణ ♦ సంగులు మోదమునొంద హాద్యముల్
రంగుగ మ్రోఁగఁ గాహళ వి ♦ రావము పైపయి మిన్ను ముట్టఁగన్.

చ॥ రవియును సిగ్గిలన్ వెలుఁగు ♦ రత్న కిరీట విభాసులైన మా
నవపతులెల్ల వచ్చి తమ ♦ నవ్య కిరీట చిరత్న రత్న ప
ల్లవ రుచు లంఘ్రి పంకజ వి ♦ లాస వికాసము వన్నె చిన్నెలం
దవిలి విలక్షణంబగు వి ♦ ధంబున మార్పడ (మొక్కఁ-చుండఁగన్. ౧౨౭

చ॥ సచివులు చేరికం గొలువ ♦ సైన్యపతుల్ జయశబ్దముల్ నచిం
చుచు వినుతింపఁ దమ్ములును ♦ నూరెల నుండఁగ వంది మాగధుల్
రుచిరముగా యశోబ్ధి లహ ♦ రుల్ విజయాంక వినూత్న గీతికా
ప్రచయముతో నుతింపఁ జెలు ♦ వల్ పఠియింపఁగ.మంగళ స్తుతుల్.

క॥ నృపవరులు దనుజవరులుం, గపివరులును పౌరవరులు♦కై వారంబుల్
నిపుణత నొనరింపఁగ రహి, విపంచికల వైణికులు (ప♦వీణత చూపన్. ౧౨౮

తే॥ దినకర సుతుండు దానవా♦ధీశ్వరుండు, డాసి సేవించి వహి సుచి♦తాసనములఁ
గూరుచుండ రాముఁడు నిండు♦కొలువు సేయు, చుండు తఱిచెచ్చె గువ్వఁడుసే ♦
మోత్క-మతిని.

తే॥ పులి కళానంబు దట్టిగాఁ♦బూని కత్తి, నడుమునం జెక్కి నావిక♦నాయకుండు
పరిజనంబుతో వచ్చి శ్రీ♦వరుఁ బ్రదక్షి, ణించి సేవించి యొకవంక♦నిలిచె నొదిఁగి.

క॥ కరుణామయుఁడగు శ్రీరఘు, వరుఁడు తనదిటంపుఁ బ్రేమ♦వారలపై సుం
దర సుస్మితవిధిఁ జూపుచు, నురవుగఁ బలుకాడి యొసఁగె♦నుచితాసనముల్.

తే॥ సత్ప్రవర్తనమున గుర♦జ్ఞానులైన, వార లుచిత వాక్యజ్ఞులు♦ధీరవరులు
నిఖిల కళలఁ బ్రవీణులు♦నీరజాక్షుఁ, గొలిచి తమతమ నేర్పుల♦వెలువరింప.

క॥ నరపతులును తక్కిన వన, చరపతులును దనుజపతులు♦సరసిజనేత్రున్
స్థిరభక్తిఁ గొలిచి యొఱుఁగక, జరపిరి తేలికగ వేడ్క-ఁజన రెండు నెలల్. ౧౨౯

ఉ॥ కారణజన్మఁడైన రఘు ♦ కాంతుఁడు లోకము సంతసింప నీ
తీరున గద్దెపైఁ గొలువు ♦ దీరి ప్రియంబున వచ్చియున్న య
వ్వారల గారవించి పను ♦ పం దలపోసి పశుప్రజంబు బం
గారము క్షేత్రముల్ మణి ని♦కాయ మొసంగెను విప్రకోటికిన్. ౧౩౦

క॥ వలసినవి వలసినంతగ, వలచిన యాచకజనంబు♦పరిమోదమునం
జెలఁగ నొసఁగి పదపడి భూ, వుల రమ్మనికోరె రాఘు♦వుఁడు ప్రియమార.

క॥ హారులును శిబికలు తేరులు, కరులును మాన్యములు రత్న♦కాంచన భూషాం
బరము లవారిగఁ గానక్కగఁ, బెరిమను మన్నించి పిదప♦వీడ్కొలొసఁగెఁ.

క॥ శంబర మర్దనునకుఁ దా, నింబుగ జనియించు వేళ♦నింద్రుఁ డొసఁగు ర
త్నంబుల కడెములతోఁ జీ, నాంబర తురగాదు లొసఁగె♦నర్క సుతునకుఁ.

క॥ మును కమలాసనుఁ డిక్ష్వా, కున కొసఁగిన యంగదములఁ♦గొమరుగఁ దనపే
రును సార్థపఱుప నెంచెనొ, యనఁగ నొసఁగె నంగదునకు♦నధికప్రేమ. ౧౭౮ర

క॥ మతియును ముక్తాహారము, కరి తురగ న్యందనములు♦కనకాంబరముల్
కరుణించి పిన్నతండ్రికి, నిరవుగఁ దోడగుమ యెల్ల♦యిమ్ములన నిడెఁ. ౧౭౮౫

మ॥ ప్రియమారంగఁ గటాక్ష వీక్షణములఁ ♦ వీక్షించి సామోరి న
వ్యయ సాహాయ్య మొనర్చినట్టి ఘను లె♦వ్వారయ్య నీశేవ! నే
దియుఁ గన్పింపదు నీకుఁ బ్రత్యుపకృతిం ♦ దిట్టంబుగాఁ జేయ న
క్షయకీర్తీ! నను గాఁగిలించికొనుమా ♦ గాటంబుగా మారుతీ! ౧౭౮౬

శా॥ మా దేహంబులు నీయవే యనుడు ♦ కై మాటించి వామూసి నీ
యా దేశంబె యుపాయనంబు మఱి యా ♦ లా? బిడ్డలా? నాకు నీ
పాద ద్వంద్వమె చాలునన్న రఘు భూ♦పాలుండు కేయూర హా
రాదుల్ దువ్వలువల్ మతంగజ తురం♦గాఢ్యంబు లర్పించుచున్.

మ॥ తలిరుంబోణి కనర్ఘమైన యొక ము ♦ క్తాదామ మిప్పించి యిం
దుల నెవ్వాని కొసంగ నీమనము నం♦తోషించు నవ్వానికే
లలి నీయం దగు దీవనన్ దన మనఁ ♦ క్లాంతిం బ్రమార్జించు క
ర్వలి పట్టింగని యిచ్చె జానకి దయా♦ర్ద్రి స్వాంతయై ప్రక్కునన్.

క॥ రిక్కల కాంతులఁ బైకొని, రిక్కల రాయనికి నుపమ ♦ రీతిఁ జెలఁగుచున్
పొక్కాంత యొసఁగు నాసర, మొక్కఁడు గాకొక్కఁ డొసఁగె♦నురు భూషణముల్.

క॥ కటకములు హారములు దు, ప్పటములు కేయూరములును♦పటు తురగ మదో
త్కట కరుల నరదముల ను, ద్భట వీరుని నలుని పిలిచి ♦ పార్థివుఁ డొసఁగెన్.

క॥ అతులిత భూషల నొసఁగెను, శతబలికి నమూల్యరత్న♦జవనాశ్వములన్
దతమతి కేసరి కొసఁగెను, ప్రతిలేని సువస్తువులను♦వారని కరుణన్.

ఆ॥ ద్వివిద తార సీల♦గవయ జాంబవదాది, వీరవరులఁ బిలిచి♦ప్రియములాడి
వలసినంత కనక♦వస్తు వాహనముల, నిచ్చనిడి కటాక్ష♦దృష్టిఁ జూచె. ౧౭౮౭

తే॥ గుణ గణాంచిత ఖని వి♦భీషణునిగాంచి, కలుషదూర ! నీసములు నీ♦కంచె లేరు
పసిఁడి కినుము సమంబగు♦పట్టునందు, నేని నీకు సమానులు♦గానరారు. ౧౭౯౩

తే॥ అనుచువినుతించిప్రియమున♦నమరులిచ్చు, కటకములుభద్రజాత్యనే♦కపచయంబు
కనక చేలముల్ కాంభోజ♦ఘనతురంగ, ములను కడు సుగంధ ద్రవ్య♦ముల నొసంగె.

తే॥ శృంగిబేర పురీశు నా♦రంగఁ గాంచి, నీకుఁ దెలుపంగ వలసిన♦నియతు లెవ్వి
యనుచు శ్వేతాశ్వ నికరముల్♦కనక రథ చ,యంబు పీతాంబరము లిచ్చె♦నింబుమీఱి

మ॥ హనుమ జ్జాంబవ దంగద ద్వివిద తా ♦ రాది ప్లవంగేశుల
దినరాజాత్మజుఁ గాంచి వీడుఁడనుచుం ♦ దెల్పం దలఁపంగనై
నను కారానిదె యైన మీపురముల ♦ నాణెంబుతో మేలు నం
తనగాఁ గాచుట నాకు ధర్మమగుఁ గా ♦ న వేఁడెద గావుఁడీ.

మ॥ దనుజాధ్యక్షున కాదట వెడలుఁటే ♦ ధర్మంబుగాఁ దెల్పి మీ
మనముల్ దూరము కావ యంచుఁ బలుక ♦ మన్నించి దై తేయ కీ
శ నిపాదాధిపు లెంతయుఁ విడువ ని ♦ చ్చ లేనివారయ్యు రా
ముని వాక్యంబులు మస్తమం దిడుటయే ♦ ముఖ్యంబుగా నెంచుచున్.

తే॥ భరత లక్ష్మణ శత్రుఘ్న ♦ ధరణిజాత, లను వసిష్ఠు ముగ్గురు తల్లు♦లను గుణాభి
రాము రాముని వలగొని♦ప్రణుతిచేసి, సెలవుగొని మరలిరి తమ♦నెలవు సేర.

తే॥ గుహుని శృంగిబేరమ్మునఁ♦గూర్మ విడిచి, యగచరేంద్రుని కిష్కింధ♦యంధు వదలి
కర్బురులు పరివేష్టింప♦గగనవీథి, దైత్యపాలుండు తనరాజ♦ధానిఁజేరె. ౧౭౯౯

సీ॥ మిత్రులఁ బంపి య♦మ్మిహిర కులేశుండు, తక్కు సుహృజ్జన♦తతులతోడ
నీతిమంతుండై య♦నీతిని సద్ధర్మ, హితుఁడయ్యు ధర్మంబు♦నెత్తకుండ
వర్ణాశ్రమాచార♦పరిపాలకుం డయ్యుఁ, దల్లి కూతుఁల నొక్క♦తమిని చూచి
తమ్ములు తన కను♦దమ్ములై వర్తిల్ల, జనులు తండ్రి యటంచు♦జనవుచూప

తే॥ క్షీరసాగరమందున ♦ శేషతల్ప, మందు యోగనిద్రను వీడి ♦ యవతరించి
చెడుగులం ద్రోచి మేలు ర♦క్షించు రామ, చంద్రుఁడేలె జగంబులు♦ చలువనొంద.

మ॥ జగదారాధ్యుఁడు రాముఁడై పుడమిలో ♦ జన్మించి దుష్టాత్ములన్
దగ ఖండించి ధరాతలంబున లస ♦ ద్ధర్మంబు నెగ్గొల్పి పూ
జ్యగతిం బొల్చిన జానకీ విభుని స ♦ చ్చారిత్రముఁ భక్తి యిం
దఁగఁ బల్కఁ వినన సుఖంచి యట మీఁ♦దం గాంత్రు కైవల్యమున్.

మంగళ మహా శ్రీ

మంగళము రామునకు ♦ మంగళము తమ్ములకు
మంగళము సంతతము ♦ మైథిలికి వేడ్కన్
మంగళము మారుతికి ♦ మంగళము భారతికి
మంగళము నీతికిని ♦ మానమున కెప్డున్
మంగళము భక్తికిని ♦ మంగళము ధాత్రికిని
మంగళము దీని విను ♦ మాన్యులకుఁ బేర్మిన్
మంగళము పాడికిని ♦ మంగళము ప్రేమకును
మంగళము మంగళము ♦ మంగళమహాశ్రీ.

క॥ శ్రీరామచంద్రు చరితము
శ్రీరామ కృపా కటాక్ష ♦ సేవధి బలిమిన్
శ్రీరామ సుకవి వర్యుఁడు
శ్రీరామార్పణముగా ర ♦ చించెను భక్తిన్.

శ్రీ విక్టోరియా జూబ్లి ముద్రాక్షరశాల, చిత్తూరు, 20-7-53, కా. 1000.

GSMBO2A351

508



	మువసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	GSMBOLA357
పుస్తకం పేరు	కొలిరామాయణం
తారీఖు	27/2024
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	557
పెద్ద సైజు పేజీలు	NO
బొమ్మ పేజీలు	1,B,C,iB,iib,iVia,XiVB,500a,507
లేని పేజీలు	NO
తయారు చేసినది	E.Mamatha
పేజీలు విడదీసినది	Rohith
బైండ్ చేసినది	Prasanthi
పరీక్ష చేసినది	prahbavathi
పేజీలు సరిచూసినది	
కైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
బైండ్ చెయ్యవిది	
తప్పులు	No
పరిస్థితి	good